Teared Pages Within The Book Only

UNIVERSAL
LIBRARY
OU_204475
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 81 V 39 A Accession No T2200

Author వాజిళ్ళ రామస్వామి శాస్త్రి

Title ఆంధ్రమహా భారతము.

This book should be returned on or before the date last marked below.

శ్రీ రస్తు.

శ్రీమదాంధ్ర భారతము.

యుద్ధపంచకము.



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే బ్రకటింపబడినది

All Rights Reserved.

"Vavilla" Press, Madras

వి ష య సూ చి క.

విషయము.		పుట.
భీష్మపర్వము - ప్రథమాశ్వాసము.		
ధృతరాష్ట్రునికడకు వేదవ్యాసుండు వచ్చుట	...	1
సంజయుఁడు ధృతరాష్ట్రునకు భూపరిమాణంబు సెప్పుట	...	3
సంజయుఁడు ధృతరాష్ట్రునకు భారతవర్షంబునంగలవిశేషంబులు సెప్పుట	...	5
ధృతరాష్ట్రుఁడు భీష్మమరణంబు విని విలపించుట	...	7
సంజయుఁడు ధృతరాష్ట్రునకు భారతయుద్ధంబు సెప్పఁ బూనుట	...	8
భీష్ముఁడు నిజమౌఢ్యులకెల్ల నుత్సాహంబుగాఁ దెగున సెప్పుట	...	11
పాండవమోఘులు యుద్ధంబునకు వెడలుట	...	12
ధర్మజునకు నర్జునుఁ డుత్సాహంబు గలిగించుట	...	15
ధర్మరాజు పాదచారియై భీష్మునియొద్దకుఁ బోవుట	...	17
ధర్మరాజు గురుకృపశల్యుల చేత యుద్ధమున కనుజ్ఞాతుం డగుట	...	19
అర్జునుఁడు స్వజనసంహారంబునకు శంకించి మోహావిష్టుం డగుట	...	21
శ్రీకృష్ణుఁ డర్జునునకుఁ దత్త్వజ్ఞానోపదేశంబు సేయుట	...	23
అర్జునుఁడు శ్రీకృష్ణునివిశ్వరూపంబు గనుంగొని స్తుతించుట	...	24
భీష్ముని ప్రథమదివసయుద్ధము	...	27
భీష్ముఁడు దుర్యోధనప్రేరితుం డై పాండవబీరుల నొప్పించుట	...	31
భీష్మపర్వము - ద్వితీయాశ్వాసము.		
ధర్మజుఁడు గోపాలదేవుపాలికిం జనుట	...	35
భీష్మనిద్వితీయదివసయుద్ధక్రమము	...	37
అర్జునుఁడు భీష్మనిమోఁదికి రథంబు దోలించి విజృంభించుట	...	38
ధృష్టద్యుమ్న ద్రోణాచార్యులయుద్ధము	...	40
భీమసేనునిచేత భానుమంతుండు చచ్చుట	...	41
భీష్మని తృతీయదివసయుద్ధము	...	44
దుర్యోధనుఁడు భీమునితో యుద్ధముసేసి మూర్ఛిల్లుట	...	46
అర్జునుఁడు శ్రీకృష్ణప్రేరితుఁడై భీష్మునిపైఁ గవియుట	...	48
శ్రీకృష్ణుఁడు చక్రంబు ధరించి భీష్మునిమోఁది కురుకుట	...	50
భీష్మని చతుర్థదివసయుద్ధము	...	52
శల్యనందనుఁడు ధృష్టద్యుమ్ననితో యుద్ధంబుసేసి చచ్చుట	...	53
దుర్యోధనుఁడు భీముని మార్కొని మూర్ఛఁ బొందించుట	...	57
ఘటోత్కచుండు మాయాబలంబున గౌరవసేనపై విజృంభించుట	...	58
భీష్మని పంచమదివసయుద్ధక్రమము	...	61
ద్రోణుండు దుర్యోధనప్రేరితుండై పాండవసైన్యంబుపైఁ గవియుట	...	61
అభిమన్యులక్ష్మణకుమారులయుద్ధము	...	64
భీష్మని షష్ఠదివసయుద్ధక్రమము	...	66
ధృష్టద్యుమ్నుఁడు భీమసేననుఁ దోడ్పడుట	...	68
ధృష్టద్యుమ్నుఁడు ద్రోణునితో యుద్ధముసేయుట	...	70
భీష్మపర్వము - తృతీయాశ్వాసము.		
భీష్మగాంధారేయులసంవాదము	...	73
భీష్మని సప్తమదివసయుద్ధక్రమము	...	73

విషయము.		పుట.
ధృష్టద్యుమ్నునిచే దుర్యోధనుఁడు విరథుఁ డై పోవుట	...	75
చేకితానకృపాచార్యులద్వంద్వయుద్ధము	...	77
భీష్ముని యష్టమదివసయుద్ధక్రమము	...	80
సునాభుఁడు మొదలగుకురుకుమారులు భీమునిచేఁ జచ్చుట	...	81
అలాఁబుసునిచేత నిరావంతుఁడు మృతుండగుట	...	83
ఘటోత్కచుఁడు ద్రోణాచార్యప్రభృతులతో యుద్ధంబుసేయుట	...	85
అర్జునుఁ డిరావంతునిచచ్చుట భీమునిచే విని దుఃఖించుట	...	87
భీష్మునినవమదివసయుద్ధము	...	90
అలంబుసుఁడు దుర్యోధనప్రేరితుఁడై యభిమన్యువైఁ గవియుట	...	92
అర్జునుఁడు ద్రోణాచార్యులతో యుద్ధముసేయుట	...	93
దుర్యోధనుఁడు శకునిదుశ్శాసనుల భీష్మునకు సహాయంబుగాఁ బంపుట	...	95
శ్రీకృష్ణుఁడు రథంబు డిగి భీష్మునివైకిఁ బోవుట	...	98
ధర్మరాజు రహస్యప్రకారంబున భీష్మునియొద్దకుఁ బోవుట	...	100
భీష్మునిదశమదివసయుద్ధానుక్రమము	...	102
అర్జునుఁడు శిఖండికిఁ బ్రోత్సాహంబు గలిగించి భీష్మువైఁ గవియించుట	...	104
ద్రోణాచార్య లశ్వత్థామను భీష్మునకు సహాయంబుగాఁ బంపుట	...	106
విరటుతమ్ముఁ డగుశతానీకుండు భీష్మునిచేఁ జచ్చుట	...	109
భీష్ముఁడు శరతల్పగతుఁ డగుట	...	111
కర్ణుఁడు భీష్మునియొద్దకుఁ బోయి వినతుఁ డగుట	...	114

ద్రోణపర్వము - ప్రథమాశ్వాసము.

సంజయుఁడు యుద్ధభూమికిఁ బోయి మరలివచ్చి యందలివృత్తాంతంబు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట		117
ద్రోణాచార్యులకు సర్వసేనాధిపత్యంబు నిర్ణయించుట	...	122
ద్రోణాచార్యునిమరణంబు విని ధృతరాష్ట్రుండు పరితపించుట	...	124
ద్రోణుఁడు దుర్యోధనునకు ధర్మరాజుం బట్టియిచ్చునట్లు వరం బిచ్చుట	...	126
అర్జునుఁడు ధర్మరాజుతో ద్రోణునిప్రతిజ్ఞకు వెఱపకుండునట్లు సెప్పుట	...	127
ద్రోణుఁడు పాండవసైన్యంబుపై రేఁగి దివ్యాస్త్రంబులశక్తి సూపుట	...	130
భీమసేనశల్యుల గదాయుద్ధము	...	133
ద్రోణాచార్యులు ధర్మరాజుతో యుద్ధంబుసేయుట	...	135
ద్రోణాచార్యుల రెండవనాటియుద్ధము	...	137
అర్జునుఁడు ధర్మరాజుచే ననుజ్ఞాతుం డై సంశప్తకులపైఁ బోవుట	...	138
సంశప్తకు లుదఱు నొక్క పెట్ట యర్జునురథంబుపైఁ బడుట	...	141
ద్రోణాచార్యునిచేత సత్యజిత్తు సచ్చుట	...	143
ద్రోణాచార్యునిచేత సూర్యదత్తుఁడు సచ్చుట	...	144
భగదత్తుఁడు సుప్రతీకముఁ బఱపి పాండవసైన్యంబులం గలంచుట	...	147
అర్జునుఁడు భగదత్తునిజైత్రరథంబు దోలు మని కృష్ణునితోఁ జెప్పుట	...	148
భగదత్తుండు సుప్రతీకంబుతోడ నర్జునుపైఁ జచ్చుట	...	151
కర్ణార్జునుల యుద్ధము	...	153

ద్రోణపర్వము - ద్వితీయాశ్వాసము

ద్రోణునిమూఁడవనాఁటియుద్ధము	...	157

విషయము.		పుట.
అభిమన్యుఁడు పద్మవ్యూహంబు భేదించుకొని చొచ్చుట	...	159
దుర్యోధనప్రభృతిమహారథికు లందఱు నొక్కుమ్మడి నభిమన్యునిపైఁ గవియుట	...	160
దుశ్శాసనుఁ డభిమన్యునితోడం బోరి పాఱిపోవుట	...	162
పద్మవ్యూహంబు సొచ్చుపాండవులకు సైంధవుం డడ్డపడుట	...	164
వృషసేనుం డభిమన్యుం దాఁకి మూర్ఛిల్లుట డగుట	...	166
దుర్యోధనపుత్రుం డగులక్ష్మణకుమారుం డభిమన్యునిచేఁ జచ్చుట	...	168
కర్ణుఁడు మొద లగుయోధులు వంచనచే నభిమన్యుని విరథుఁ జేయుట	...	170
అభిమన్యు దుశ్శాసనసుతు లిరువురుఁ జచ్చుట	...	172
అభిమన్యునిమరణమునకు ధర్మరాజు దుఃఖించుట	...	174
నారదుఁ డకంపనునకు మృత్యుదేవతా ప్రభావం బెఱిఁగించుట	...	176
వేదవ్యాసమునీంద్రుఁడు ధర్మజునకు సువర్ణష్ఠీవిచరిత్రంబు చెప్పుట	...	179
షోడశరాజచరిత్రము	...	180
అర్జునుఁడు శిబిరంబునకు వచ్చునెడ దుర్నిమిత్తంబులం గని కృష్ణునితోఁ జెప్పుట	...	184
అర్జునుఁడు ధర్మరాజు నభిమన్యుండు చచ్చినవిధంబు నడుగుట	...	186
ధర్మరా జర్జునుని కభిమన్యుండు చచ్చినవిధంబు చెప్పుట	...	188
అర్జునునిప్రతిజ్ఞ విని సైంధవుఁడు భయపడి దుర్యోధనునితోఁ జెప్పికొనుట	...	190
అర్జునుఁడు కృష్ణునితోఁ దనప్రతిజ్ఞావిషయంబు లైనవాక్యంబులు చెప్పుట	...	192
శ్రీకృష్ణుఁడు పుత్రశోకాతురు లైనసుభద్ర నూఱడించుట	...	194
శ్రీకృష్ణుఁడు దారుకుతో నర్జునప్రతిజ్ఞావిషయంబు లైనవాక్యంబులు గొన్ని చెప్పుట	...	196
కృష్ణార్జునులు స్వప్నమందుఁ గైలాసంబునకుఁ బోవుట	...	198
ద్రోణపర్వము - తృతీయాశ్వాసము		
అర్జునుఁడు నిజస్వప్నవృత్తంబు ధర్మరాజాదులతోఁ జెప్పుట	...	202
అర్జునుఁడు సాత్యకిని ధర్మరాజురక్షణంబునకు నియోగించుట	...	206
ద్రోణునినాలవనాఁటియుద్ధము	...	261
అర్జునుఁడు ద్రోణునిచే ననుజ్ఞాతుండై మొగ్గరంబు సొచ్చుట	...	208
అర్జునుఁడు ద్రోణాచార్యులనతిక్రమించి గురుసైన్యంబు సొచ్చుట	...	209
అర్జునుఁడు శ్రుతాయుధప్రముఖమహారథికులం జంపుట	...	211
దుర్యోధనుఁడు ద్రోణుని దూఱనాడుట	...	213
ధృష్టద్యుమ్నద్రోణాచార్యులయుద్ధము	...	215
విందానువిందు లర్జునుచేత మృతిఁబొందుట	...	217
కవచధారణంబున దుర్యోధనుం డర్జునుతోఁ దలపడుట	...	220
దుర్యోధనుఁ డర్జునుం దలపడి యధిక్షేపించుట	...	222
వృషసేనుండు లోనగునెనమండ్రు రథికు లొక్కపెట్ట యర్జునుపైఁ గవియుట	...	224
ధర్మరాజు ద్రోణునితో యుద్ధముచేసి యోడిపోవుట	...	226
అలంబుసుఁడు ఘటోత్కచునితో యుద్ధముసేసి చచ్చుట	...	228
ధర్మరాజు సాత్యకి నర్జునునకుఁ దోడ్పడఁ బొమ్మని ప్రార్థించుట	...	230
సాత్యకి ధర్మరాజు వేడిన-చొప్పున నర్జునుకడకుఁ బోవ సమ్మతించుట	...	232
ద్రోణపర్వము - చతుర్థాశ్వాసము.		
సాత్యకి మొగ్గరంబు సారం దొడంగుట	...	234

విషయము.		పుట.
జలసంధుఁ డనురాజు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట	...	237
సుదర్శనుఁ డనురాజు సాత్యకితో యుద్ధంబుసేసి చచ్చుట	...	239
దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి పాఱిపోవుట	...	241
దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి యోడుట	...	243
ధర్మరాజు భీముని నర్జునునకుఁ దోడ్పడఁ బుచ్చుట	...	245
భీముఁడు ద్రోణారథికుల నతిక్రమించి యర్జునుఁ జేరఁ బోవుట	...	247
దుర్యోధనుఁడు ద్రోణుని దూఱినాడుట	...	248
భీమసేనుచేత శత్రుంజయాదికురుకుమారులు చచ్చుట	...	253
కర్ణుండు భీమసేను నవమానించి నీచోక్తులు పలుకుట	...	255
భూరిశ్రవుఁడు సాత్యకితో యుద్ధంబుసేసి మడియుట	...	257
సంజయుఁడు ధృతరాష్ట్రునకు సాత్యకిపరాభవకారణంబు చెప్పుట	...	259
కర్ణుఁడు సాత్యకితో యుద్ధంబుసేసి యోడిపోవుట	...	261
కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము	...	262
ఆర్జునుఁడు సైంధవునితలఁ దునుముట	...	264

ద్రోణపర్వము - పంచమాశ్వాసము.

కృష్ణార్జునులు సల్లాపము లాడరించుచు ధర్మజునకడ కరుగుచుండుట	...	267
సైంధవుని సంహరించి కృష్ణార్జునులువచ్చి ధర్మజునకు నమస్కరించుట	...	268
ద్రోణుఁడు పాంచాలురఁ జంపక కవచంబు విడువ నని ప్రతిజ్ఞసేయుట	...	270
భీమసేనుఁడు దర్మదసుష్కర్ణులం జంపుట	...	272
ఆంజనపర్వం డశ్వత్థామతో యుద్ధంబుసేసి చచ్చుట	...	274
భీమసేనునిచేత బాహ్లికుఁడు చచ్చుట	...	276
కృపాచార్యుండు కర్ణు నుపాలంభించుట	...	277
సోమదత్తుఁడు సాత్యకితో యుద్ధంబుసేసి చచ్చుట	...	280
పాండవకౌరవపీరుల ద్వంద్వయుద్ధము	...	282
కర్ణుఁడు సహదేవుని వింటికోపునం బొడుచుచు నవమానించుట	...	284
కర్ణదుర్యోధనులు దురాలోచనచేసి సాత్యకిం దలపడుట	...	286
అలంబుసుండు ఘటోత్కచునిచేతఁ జచ్చుట	...	288
అలాయుధాసురుఁడు ఘటోత్కచునితో యుద్ధముచేసి చచ్చుట	...	290
కర్ణుఁ డింద్రదత్తంబైనశక్తిచేత ఘటోత్కచునిం జంపుట	...	292
విరాటద్రుపదులు ద్రోణునిచేతఁ జచ్చుట	...	298
ద్రోణార్జునుల ద్వంద్వయుద్ధము	...	299
ధర్మజుఁడు ద్రోణునితో నశ్వత్థామ చచ్చెనని యేనుఁగుసెపంబునఁ జెప్పుట	...	302
ధృష్టద్యుమ్నుఁడు మృతుం డైన ద్రోణునికంతంబుఁ దునుముట	...	303
అశ్వత్థామపూర్వికబలనఁ గౌరవయోధులు మరల ననికిఁ గడంగుట	...	305
ద్రోణుపరిభవంబునకుఁ గోపించి సాత్యకి ధృష్టద్యుమ్ను నాక్షేపించుట	...	307
నారాయణాస్త్రపీడితుం డగుభీముఁ గృష్ణార్జునులు రథంబు డిగ్గఁ జేయుట	...	310
అశ్వత్థామకు వ్యాసుఁడు కృష్ణార్జునులమహిమ చెప్పుట	...	312
వేదవ్యాసమునీంద్రుఁ డర్జునునకుఁ బరమేశ్వరమహిమ చెప్పుట	...	313

శ్రీ

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

భీష్మపర్వము, ప్రథమాశ్వాసము



సంపాదిపదాంబుజ
నాసాగ్రనివాసరసిక నాదామృతధా
రాసారరూప వేద
వ్యాసవ్యంజితవిహార హరిహరనాథా. 1

ధృతరాష్ట్రునికడకు వేదవ్యాసుండు వచ్చుట.

క. దేవా జనమేజయవసు,ధావల్లభుఁ డధికవినయతత్పరుఁ డై సం
భావించి కుతూహాలమునఁ, దా వైశంపాయనునకుఁ దగ ని ట్లనియెన్. 2

క. ఒండొరులఁ గెలుచుతలఁపునఁ, బొండవులును గౌరవులును బోరాగర్వో
ద్దండత నెట్లు దొడంగిరి, భండన మెప్పాటఁ జెల్లెఁ బరమమునీంద్రా. 3

క. అనుటయు వైశంపాయనుఁ, డనుమోదరసార్ద్రహృదయుఁ డై యి ట్లనియెన్
జనమేజకుమునమున సం,జనితం బగుకౌతుకంబు సఫలతఁ బొందన్. 4

వ. పుణ్యక్షేత్రోత్తమం బయినయాకుపక్షేత్రంబున నారెండుదెఱంగులవారికట
కంబులును విడిసి కయ్యంబునకుఁ గాలుద్రవ్వునట్టి సమయంబున ధృతరాష్ట్రుండు
గొడుకులదుర్వినయంబునకు నిర్వేదనంబు నొంది సంజయద్వితీయుం డై చి
తించుచున్న యెడకుం ద్రికాలవేది యగువేదవ్యాసుండు విజయంచేసి యమ్మ
హీపతి నేఁగునర్చనంబులం గైకొని యతని కి ట్లనియె. 5

క. కాలం బగుటయు నృపులకు, నాలము సమకూరె దీని కడలకు మది నీ
వాలోకింపఁగ వలసిన, [1]నే లోనికి దివ్యదృష్టి నిచ్చెదఁ బుత్రా 6

చ. అనుఁడు సతండు ఘోరముగ నన్నలుఁ దమ్ములు [2]బోరుక్రూరతం
గనుఁగొనఁ జాల నేను వినఁగా వలతుం దదనుగ్రహంబు నే
సినఁ గడు లెస్స యన్న మునిచిత్తమునం గరుణించి సంజయుం
బనిచె మహారణంబు పరిపాటి మెయిన్ సకలంబుఁ జెప్పఁగన్. 7

---

1 నీ లోనికి దివ్యదృష్టి నించెదఁ. 2 బోరఁ గ్రూరతం.

వ. ఇట్లు ధృతరాష్ట్రునకుం గయ్యంబు లెఱింగు వినిపింప నియోగించి యాసూత నందనునకు నా రెండు దెఱంగులవారిదివారాత్రప్రవర్తనంబులు గనునట్లును రహస్యప్రకారభాషణంబులు వినునట్లును మనోవృత్తంబు లెఱుంగునట్లునుం గా వరంబిచ్చి యతిశీఘ్రగమనంబు నొసంగి భారతసమగ్రధరణిం దిరిగినను శస్త్రాస్త్రంబు లెవ్వియుం దాక కుండునట్టిప్రభావంబుఁ బ్రసాదించి దివ్యలయాలాపంబులు రూపంబులుం దలంపులుం జేఁపడునట్టి మహనీయబోధంబును గలుగ ననుగ్రహించి యాచైత్రపీష్య నాలోకించి యిది ప్రాప్తకాలం బై వచ్చినభూప్రజాక్షయంబు దీనికి వగపం బనిలేదు ధర్మో జయతనుచు నిశ్చింతంబుననుండు మేనును గుపాండవులకీర్తి ప్రకటింపం గలవాఁడ ననియతని నాశ్వాసించి సాత్యవతేయుండు వెండియు. 8

క. మొగిళులు లేకయు నుఱుములు, గగనక్షోభంబు నేనెఁ గరిహాయతతిఁ బె
ల్లుగ నత్రులురులఁ బొంచెను, మృగములు పక్షులను బసులు మృగముల నీనెన్.

క. నలువురు నేవురు బిడ్డలు, గలిగెద రొకొక్కనితగర్భంబున వా
రలు పుట్టినపుడ యాడుచుఁ, గలకల నవ్వుచుఁ జెలంగఁ గనియెద మెందున్. 10

తే. అక్కనుదయాస్తమయములయందుఁ గృష్ణ
కాంతి భూరకబంధంబు గప్పఁ బొంచె
నిందులాంఛనస్థితి దలక్రిందు గాఁగఁ
దోఁచు చున్నది ప్రజ యెల్లఁ ద్రుంగ కున్నె. 11

వ. విశేషించియుం గౌరవనికేతనంబులఁ గేతనంబులఁ బొగలెగయుటయు నాయుధంబులు మండుటయు నివి మొదలుగా ననేకదుర్నిమిత్తంబుల పుట్టు చున్న యవి కులక్షయంబును నానాజనపదాశంబునకును సుపేక్షింపంగదు దుష్పథవర్తులగు దుర్యోధనాదినుమాపుల వారించి నీతిన్మునిపా లతనికొడుకుల కొసంగి శాంతిసేయుట మేలు మమబోంట్లకునంబులకుం బ్రియంబు గాని యీరాజ్యంబు నీకేటి కనిన విని యమ్మనుజేంద్రుం డమ్మునీంద్రున కిట్లనియె. 12

చ హితమును ధర్మముం దలఁచి యిమ్మెయిఁ జెప్పితి రిట్లు మున్ను నా
సుతుల నయంబుమై దలఁపి చూచితి [1]వారలఁ బంపు సేయ నేఁ
జతురుఁడఁ గాను బ్రాభవము సాలదు నాదెసఁ దప్పు లేమి మీ
మతిఁ దలపోసి యీపలుకు మానుఁడు పాకముఁ దప్పఁ గార్యముల్. 13

వ. అనిన విని పరాశరసూనుం డది య ట్లుండ ని మ్మింక నేమేనియుం జెప్పవలయు నని గలదే యని పలికిన నాంబికేయుండు గయ్యంబున గెలుపు దెలుపునిమిత్తంబు లడిగిన నమ్మునిన రేణ్యుండు వహ్నులు హోమకాలంబునం బుణ్యగంధంబులతోఁ బ్రదక్షిణార్చు లగుటయు భేరీప్రముఖంబులు గంభీరఘోషంబు లగుటయు

1 వారలు పంపు సేయ నేఁ.

వాయువు లనుకూలమృదుమనోహరప్రచారంబు లగుటయు నివి మొదలుగాఁ గొన్ని శుభసూచకంబులు నిర్దేశించి కొంచెంబు పెద్ద యన లేదు సమరంబున జయంబు దైవాధీనంబు గావునం బెద్దలు పెనఁగువ లొప్ప వని చెప్పుదు రేను బోయి వచ్చెద నని చెప్పి సముచితప్రకారంబున నంతర్ధానంబు నేసెఁ దదనంతరంబ యక్కారవేంద్రుండు గొండొకసేపు చింతించి నిట్టూర్పు నిగిడించి సంజయున కిట్లనియె. 14

ఉ. భూమికిఁ గాఁగఁ బ్రాణములపోక దలంపక రౌద్రభీకరం
గ్రామము సేయు చుండుదురు రాజులు వొల్లిరు నెంతదీపకో
భూమి మునీంద్రసంగతి సుబుద్ధము నీకు జగంబు నాకు నీ
భూమితెఱంగు సెప్పుము ప్రబోధనిరూఢముగా సమస్తమున్. 15

వ అనిన విని సంజయుం డతని కిట్లను నాయెఱింగినంతయు నెఱింగించెద భూతత్త్వ ప్రకారం బవధరింపుము. 16

సంజయుఁడు ధృతరాష్ట్రునకు భూపరిమాణంబు సెప్పుట.

తే. అధిప నానాప్రకారచరాచరంబు, లింద వేర్వేఱ జనియించు నింద పెరుఁగుఁ
బిదప నిందఁ యడంగు నీపృథ్వి దాన, సకలమునకుఁ బరాయణస్థాన మరయ. 17

వ. అదియునుం గాక వినుమాకాశంబునకు గుణంబు శబ్దంబు వాయువునకు శబ్ద స్పర్శంబులును దేజంబునకు శబ్దస్పర్శరూపంబులును నప్పులకు శబ్దస్పర్శరూప రసంబులును గుణంబులు పృథివికి శబ్దస్పర్శరూపరసగంధాత్మకం బైనగుణ సముదయం బంతయుం గలదు గావున నిమ్మహాభూతంబు లేనింటిలోనం బృథివి యెక్కుడు దీనియున్న విధంబు వివరించెద నాకర్ణింపుము. 18

సీ. ధాత్రీశ మేరువు దక్షిణంబున సుదర్శన మనునభిధానమునఁ బ్రభూత
విస్తార మై రెండువేలు నేనూఱుయోజనముల పొడవువ్రై సరసమధుర
విపులశాశ్వతఫలవితతిసమేత మై యొక్కజంబూతరు వొప్పి యుండు
దానిపండులు మహీస్థలి మహారవముగ ననిశంబుఁ బడి రాలి యవియు చుండు

ఆ. వానిరసము పొంగి వాహినీమూర్తి న, న్నగమునకుఁ బ్రదక్షిణంబు గాఁగ
నొరసికొనుచుఁ దిరిగి యుత్తరకురుభూము, లందుఁ జొచ్చి పాఱునంబుధికిని. 19

వ. జంబూనది యనం బరఁగినయాతరంగణినీరు సోకినచోట్లెల్లను సువర్ణం బగుటం జేసి కనకంబునకు జాంబూనదం బనునామంబునుం గలిగె దదీయజల పానంబు నేసినమానవులకు ముదిమియుం దెవులును డప్పియు లే దని చెప్పదు రయ్యేటిపడమటం బెరిఁగి పఱపు గలిగి శరనిధిచందంబున జంబూషండంబు గాఱుచొనుచుండు నింతటికిం గారణం బయినయాజంబూవృక్షంబువేర నీ ద్వీపంబు జంబూద్వీపంబును సుదర్శనద్వీపంబు నన నెగడి లవణసముద్రముద్రితం బయి పొలుచు నద్దీవియందు. 20

సీ. నిడుపునఁ దూర్పును బడమర నై రెండుగడలు నంభోనిధి గదిసి యుండు
రత్న మయంబులు రమణీయములు సాధ్య సిద్ధచారణగణ సేవితములు
నై హిమాచలమును నావల హేమకూటంబును నట నిషధంబు నొప్పు
లలితంబు లైననీలశ్వేతశృంగవంతంబులు గ్రమమునఁ దనరి పొలుచు

ఆ. [1]నివులమూఁటి కవల నవులయమ్మూఁటికి, నిపలఁ దేజరిల్లు దివిజగము
గమలకర్ణి కానుకారి యై కాంచన, మణిమయత్వమహిమ మహిత మగుచు. 21

తే. అతిదృఢం బగుపాఁతు పదాఱువేల, యోజనము లండ్రు దానికి రాజముఖ్య
విందు మెనుబదినాలుగు వేలయోజ,నంబు లని హేమథా త్రిధరంబుపొడువు.22

వ. ఇవ్విధంబున భూమధ్యంబున నున్న యమ్మేరుమహీధరంబున దేవతలును దేవ
మునులును గంధర్వకింపురుషాది దేవయోనులును దేవేంద్రప్రముఖదిక్పతు
లును బరమేష్ఠియుం దత్తత్స్వదేశంబులఁ బుణ్యావర్తనంబులం బరమసుఖంబు
లనుభవింతు రుత్తరతటంబునం గర్ణికారవనంబున గౌరీసమేతుం డై సిద్ధగణం
బులు పరివేష్టింప విశ్వేశ్వరుండు విహరించు చుండు. 23

క. తొమ్మిదిఖండము లై వ,ర్షము లనం జాల నొప్పెసఁగుజంబూద్వీ
పమ్మున జనపదములు విను, మమ్మహితాంశములు దెలియ ననుకర్ణింతున్. 24

వ. ఉత్తరసముద్రంబు శృంగవంతంబు మధ్యమం బై రావతవర్షం బనఁగొప్పు శ్వేత
పర్వతశృంగవంతంబులనడుము హైరణ్మయవర్షం బనం బొలుచు నీలశ్వేతో త్తర
దక్షిణదేశంబులు గ్రమంబున రమణకవర్షంబును నిలావృతవర్షంబును ననం
జెలు వమరు మేరువునకుం బ్రాచ్యప్రతీచ్యంబు లగుభాగంబులు వరుసన
భద్రాశ్వవర్షంబును కేతుమాలావర్షంబును ననంబొగడొందు హేమకూటో త్తర
భూమి హరివర్షం బన నెగడు హిమవంతంబు నక్కడయు నిక్కడయు నోలిన
కింపురుషవర్షంబును భారతవర్షంబును ననం జెంపారు నిట్లున్న దీనియందు. 25

క. భారతవర్షముఁ దొడఁగి మ,హీరమణ యుదీచ్యము లని యొక్కఁడు బలస
త్త్వారోగ్యాయుస్సుఖపు,ణ్యారంభగుణంబు లంత కంతకు నరయన్. 26

వ. అనిన విని వైచిత్రవీర్యుండు సమస్తద్వీపంబులు సకలజలనిధులు నున్నపరిపాటి
యుం బ్రమాణంబులుం బ్రకాశంబుగ నెఱిఁగింపు మనుటయు సూతసూనుండు
జంబూద్వీపవిష్కంభంబుకొలఁది యెనుబదివేలునాఱుయోజనంబులు దీని
కెం డంతలు దొడంగి లవణేక్షురససురాఘృతదధిక్షీరశుద్ధజలమయంబు లయిన
మహార్ణవంబులవిష్కంభంబులు గ్రమంబున నొకటి కొకటి రెట్టియై యుండుఁ
బ్లక్షద్వీపశాల్మలద్వీపక్రౌంచద్వీపకుశద్వీపశాకద్వీపపుష్కరద్వీపంబుల విష్కంభం
బులును జంబూద్వీపవిష్కంభద్విగుణప్రమాణంబు మొదలుగా నోలి నొకటి
కొకటి యినుమడియైయుండు నయ్యాయుదీవులును జంబూద్వీపంబుకంటె నెల్లదా

1 నివులమూఁటికివల నవులమూఁటికివలఁ, దేజరిల్లుచున్న దివిజ.

ననుబొగడ్తవడి యనేకపర్వతంబులను నానానదులను బహుజనపదంబులను నొప్పి వరుస కొండొంటికి గుణవిశేషంబుల నధికంబు లై యుండు నితకుం గర్తయు భర్తయు హర్తయునై దుగ్ధాంబుధియుత్తరంబునం గనకమయం బై యష్టచక్రం బును బ్రభూతభూతయుక్తంబును మనోజనంబును నగుమహనీయశకటంబున వినోదపరాయణుం డైననారాయణుండు వికుంఠనిధానుం డగుచు వైకుంఠాభి ధానంబున విఖ్యాతుం డై విహరించు చుండు నని చెప్పుటయు నతండు. 27

క. భారతవర్షమునకుఁ గాఁ, గౌరవులను బాండవులును గాంక్షం గడుఁ బె
ల్లై రాసి యొండొరులతోఁ, బోరం దెగి రిట్టిలుబ్ధబుద్ధులు గలరే. 28

వ. అనిన విని యమ్మనుజపతికి సంజయుం డి ట్లనియె 29

ఆ. అధిప పాండుసుతుల కరయంగ నతికాంక్ష, లేదు లుబ్ధబుద్ధి నీదుసుతుఁడు
శకునికఱపు విని యసన్మార్గవృత్తికిఁ, జొచ్చి యిట్టియెడరు దెచ్చికొనియె. 30

సంజయుండు ధృతరాష్ట్రునకు భారతవర్షంబునం గలవిశేషంబులు సెప్పుట.

క. తమతమదేశంబులకై, మిముఁ గొని పాండవుల గెలుచు మెయికోలున భూ
రమణులుఁ గొందఱు వచ్చిరి, సమగ్రసఖ్యమునఁ గూడుచందమునఁ దగన్. 31

తే. వారి నన నేల తొల్లియు వసుధకై య
నేకనృపతులు [1]పోరాడి రిట్లు నేల
వ్రాలి కాదె భగీరథరఘుయయాతి
నహుషముఖ్యులు విశ్రుతోన్నతులు గనిరి. 32

వ. భారతవర్షంబున యుదారవిభూతివిలాసంబున కాసపడి యీసునం బెనంగకుండు దురె దీనివిస్తారంబు వినుఁ వివరించెద. 33

ఆ. మలయ మనఁగ శుక్తిమంతంబు నావింధ్య
మనఁగఁ బారియాత్ర మన మహేంద్ర
మనఁగ ఋక్షవంత మన సహ్య మన నిందుఁ
గులనగంబు లేడు వొలుచు నధిప. 34

వ వీనియందు వివిధమణిగణంబులు సమకూర్ప వచ్చు ననిన ఖనివిశేషంబులు సెప్ప నేల మఱియు నుపమహీధరంబు లనేకంబులు గలిగి యుండు వానియందు. 35

క. ఇనుమును రాగియుఁ దగరంబును వెండియుఁ బసిఁడియుం బ్రభూతములై వే
ర్చినసిరిఁ జేయఁగ నొప్పెడు, ఖను లెడ నెడఁ బెక్కు గలవు కౌరవనాథా. 36

క. వెండియు ధనార్జనంబులు, గొండలవలనన ఘటించికొన నగు నేర్పుల్
దండితనంబును బొడియు, నొండొంటికి మిగులఁ గలిగి యున్న ట్లయినన్. 37

వ. గంగయుఁ దుంగభద్రయు వేత్రవతియు వేదవతియుఁ గృష్ణవేణియుఁ బెన్నయు యమునయుఁ దమసయు శరావతియుఁ గావేరియు గోదావరియు నర్మదయు

1 పోరాడ రెట్లు నేల, వ్రాలఁ గాదె భగీరథ.

బాహుదయును సరయువును శతద్రువును వితస్తయు విపాశయుఁ దామ్రపర్ణియు
ననుమహానదులు మఱియు ననేక సరిద్విశేషంబులునుం గలిగి వీనివలన నానా
ముఖంబుల ధనధాన్యాదిసంపదాగమంబులు సొంపు మిగిలి యుండు. 38

క. ఎడ నెడఁ బఱి పై యొప్పెడి, యడవు ల నేకములు వానియం దర్థము నే
రెడువెరవులు పెక్కులు సొ,ప్పడి యుండు నయంబుతోడిబలిమి గలిగినన్. 39

వ. పాంచాల పాండ్య బర్బర వత్స మత్స్య మగధ మళయాళ కళింగ కుళింగ కుకుర
కోంకణ చేంకణ త్రిగర్త సాముద్ర సాళ్వ శూరసేన సుదేష్ణ సుహ్మ కుర
కరూశ కాశ కోసల యవన యుగంధ రాంధ్రసింధు చేది చోళ ప్రుళింద పుండ్రక
పాం డ్యాభీర సౌవీర సౌరాష్ట్ర మహారాష్ట్ర విదేహ విదర్భ ద్రవిళ దశార్ణ
కర్ణాట గౌ ళాంగ వంగ మరాట లాట బాహ్లీక బహుదాన కిరాత కేక
యాశ్మంతక కాశ్మీర గాంధార కాంభోజ కేరళ మాళవ నేపాళ ఘూర్జర కుంత
లావంతికానూపాదిజనపదంబులు సమస్తవస్తుసంపత్సంపాదనంబు లయినగుణ
విశేషంబుల వెలసి పురుషార్థంబు లగుధర్మార్థకామంబులకుం గారణంబు లై
కమనీయంబు లగు చుండు. 40

క వినికి గలిగి రక్షించుచు, ననువున దయతోడిపాడి నాయతు లెల్లం
గొనుచుఁ దగ నేలి పొగ డొం,దినరాజున కుర్వి గామధేనువు గాదే. 41

ఆ. వెరవు లావుఁ గలుగు నరనాథు లింతదే,శంబు గలదు తమకుఁ జాలు ననరు
దండ్రి బిడ్డ యన్నదమ్ములు నాకొత్తి, పోయి పోటు లాడి పుడమిఁ గొండ్రు. 42

క. కాపునఁ గౌరవపాండవు, లీవసుధకు నై పెనంగు రొగ్గే దైవం
బేవంక వ్రాలె వారిక, పోవుం గా కిది నరేంద్ర పొగులకు మింకన్. 43

వ. అనిన విని యాంబికేయుండు సంజయుతో నీవింక సంగరంబుఁ జూడం బొమ్మని
సముచితంబుగ వీడుకొలిపినంబోయి భారతరణప్రకారం బనుసంధించి యతండు
కతిపయదినంబులకుం జనుదెంచి తగిన తెఱంగునం గాంచి 44

క. కొడుకులదెస నెవ్వగఁ జే,డ్పడి వందిరి యున్న యానృపాలునడుగులం
బడి భీష్మపాటు సెప్పుచు, నడలి కరుణనాద మెసఁగ నాక్రందించెన్. 45

వ. అయ్యెడ్డుపో నిట్లని విలాపంబు సేయు. 46

సీ. ఆత్మయోధుల కెల్ల నాధారమగునట్టి తనకు నస్త్రంబు లాధారమయ్యెఁ
బరశురామునకు మే ల్సరి యైనతనయుండుఁ గలిగె భంగంబు శిఖండిచేత
జనపతి దను నచ్చి మును జూడ మొనరించెఁ దాను గయ్యంపుజూదమునఁనోడెఁ
దనయార్పు లెలుఁగునఁ దలకువైరులు వొంగ నొఱలుచునేలకు నొఱగెనేఁడు
ఆ. తీవ్రబాణజాలదీప్తులు పరఁగించి, పాండుతనయసైన్యబలాళితమము
లీలఁ బదిదినంబు [1]లోలి వినోదించి, యధిప భీష్మభానుఁ డస్తమించె. 47

1 లోలి సై విరియించి.

క. పదివేవురు రాజులు దన, కెదిరి పొలిసి రాశిఖండి యేమిటివాఁ డై
తుదిఁ బోయి తన్ను నాజిం, గదియుచుఁ బొలియించె నియతిఁ గడవఁగవశమే
తే. చాపవక్త్రుండు భల్లదంష్ట్రావితాన, ఘోరమూర్తి నారాచనఖుండు ఖడ్గ
జిహ్వికాభీషణుండు నరసింహమూర్తి, గాక కేవలనరుఁడె గంగాసుతుండు. 49

ధృతరాష్ట్రుఁడు భీష్మమరణంబు విని పలవించుట.

వ. అని సంజయుండు పలవించుపలుకులకుఁ బిత్తంబు జల్లని యొల్లంబోయి మూర్ఛిల్లి
కొండొకసేపునకు శిశిరవిధానంబుల నేద దేఱి ధృతరాష్ట్రుండు గన్నీరు దొరంగ
గద్గదకంఠుం డై. 50
క. దేవాసురవరు లొక్కటి, యై వచ్చినఁ జిక్కువఱుచు నాహవమున నా
దేవవ్రతుఁడు శిఖండిశ, రావలిపా లయ్యె నేమి యనఁ గల దింకన్. 51
ఉ. అంచితతాలకేతుకిరణాళి మెఱుంగులు గాఁగ మార్వి మ్రో
యించుట గర్జచందముగ నేచి విరోధిదవానలంబు మా
యించు శితాస్త్రవర్షమున నిట్టిది భీష్మమహాభ్ర మెట్లడం
గించెనొకో శిఖండి యనుకృత్రిమవాయువు దాఁకి వైవమా. 52
తే. పెరిగి పాండవాంబుధి వెల్లివిరిసినపుడు, నిలువ నిమ్మగుదీవిగా నిన్నుఁ దలఁచి
గుండ నత్యంతతుచ్ఛశిఖండిపల్వ, లాక్రమంబున మునిఁగితే యకట తండ్రి. 53
ఉ. వీరరసాంబుపూరమును విశ్రుతబాహుమహోగ్రసత్త్వముం
జారుగదాధ్వజాచలవిశాలము నంబకజాలవీచికా
స్థారము నైనభీష్ముఁ డనుసాగరముం గడవంగ నీఁదఁగా
నేరిమి యెట్లొకో కలుగ నేర్చె శిఖండికి నేమి సేయుదున్. 54
తే. అంబకై పూని వచ్చి బలాధికుండు, జామదగ్న్యుండు సాధింపఁ జాలకున్న
వాని భీష్ముఁ బాండవులకై పూని వచ్చి, కడిమి సాధించి తొర శిఖండి పోలు. 55
క. ఆశౌర్యం బాసత్త్వం, బాశీలం బాపరాక్రమాభీలత్వం
బాశుద్ధవ్రత మొదు న,నాశము లని భీష్ముఁ బెద్ద నమ్మితిమి గదే. 56
వ. అని బహుప్రకారంబులం బలవించి యాసూతనందను చేనేతం గీలించి. 57
సీ. అతఁడు నొచ్చినతఱి నడ్డంబు [1]సొచ్చెద మని వచ్చువారు లేరై రె యచట
నడరి పోరాడక యన్నియఱొహిణు లొప్పరికించెనె యొకనిఁ గలన
నతని నోర్వఁగఁజాల వని నిశ్చయించితి మంతకు నోపెనే యరిబలములు
ద్రోణుండుఁ గృపుఁడును ద్రోణసుతుండును శల్యుండుఁ గ్రేడించి చనిరెయపుడు
తే. పాండుసుతులు శిఖండియుఁ జండశక్తి, మెఱయ నొక్కటఁబై బడ్డ వెఱచితాత
విడిచినాపుత్త్రు లందఱు విఱిగియడవి, గలిసిరొకో యాతనికిఁబడవలసె నకట. 58
వ. దేవవ్రతుండు దెగినయప్పుడ తక్కినయంతవట్టనుం [2]దెగియెన కాఁ దలంచెదనని
మఱియు ని ట్లనియె. 59

1 పచ్చెద మని. 2 దెగిన యదియ కాఁ,

సీ. కులగురు వృద్ధు నిర్మలచిత్తు గాంగేయుఁ జంపి రాజ్యము సేయ సమ్మతించి
తొడరినపాండుపుత్రులకును దైవంబుఁ దోడయ్యె ధర్మంబు గీడుపఱచి
పరఁగి యధర్మంబు పెరిఁగిన ట్లున్నది వార లాతనిఁ గూల్చి వసుధఁ గొనఁగ
నిశ్చయించుట గడు నిష్ఠురత్వముదానికంటెను బాపంబుగాదె మనకు
తే. సంగరంబున నాతండు సచ్చు టోర్చి, సంపదకుఁగాఁబెనంగినచంద మరయఁ
గులములం దెల్ల నీరాచకులము సాల, బెట్టిదం బిక్కులంబునఁ బుట్ట నగునె. 60
వ. అని పలుమాఱు లాడి వెండియు. 61

ఆ. మగఁడు లేనిమగువమాడ్కి గాకున్నె నా, సేన భీష్మలేమిఁజేసి నేఁడు
కుకుకుమారు లెంత గుందిరో యెవ్వరే, మైరొ యింక నెట్టులగుదు రొక్కొ. 62
క. రాజులు మంత్రులు ననియెడు, నాజూదరు లాత్మ నేమి యని తలఁచిరొ యే
యోజం [1]బలికిరొకో తమ, కాజికి నిట మీఁద నెవ్వ రాధారంబో. 63
వ. అని పలికి సంజయుకరంబు విడిచి కయ్యం బెయ్యెడం బొడిచిరి పదిదినంబులు
నుభయబలంబులవారలు నెవ్విధంబున మోహరించి రెవ్వ రెవ్వ రెప్పు డెప్పు
డేమి సేసి రిన్నాళ్లు గాంగేయుఁ డెబ్బంగులసంగరంబు నేసెఁ దుదినె త్తెఱంగునం
దెగియె నంతయు వివరించి పరిపాటిం దేటపడం జెప్పుము. 64

ఉ. నెట్టన యాపగాసుతుఁడు నేలకు వ్రాలె ననంగ విన్న నా
కట్టిఁడివీను లేమి వినుకాఱియ కోర్వపు దుర్వినీతికిం
బుట్టినయిల్ల నై వినక పోవఁగ వచ్చునె యింక నాకు నే
దిట్టఁడ నైతి నెల్లవియుఁ దెల్లముగా వినవే్తు సంజయా. 65
వ. అనిన విని సంజయుం డతని కిట్లనియె. 66
ఆ అధిప నీవు సెప్పినట్టిద నీయవి,నీతిఁజేసి ధర్మనిరతు లైన
పాండుసుతుల కన్ని పాటులు వాటిల్లె, నింత దెచ్చికొంటి వంత నేసి. 67
క. కీడొనరించినవారికిఁ, గీడగు టరుదయ్య మేలు గీ డేమియు నీ
వాడక విను ననుఁ గయ్యముఁ, జూడఁగఁ బుచ్చుట వినంగఁ జూచియ కాదే. 68
క. వేదవ్యాసముఁనీశ్వరు, పాదంబులు దలఁచి మ్రొక్కి భక్తికరమై కా
స్వాదనసుకరానందో,త్పాదనదివ్యమతి నగుచుఁ దగ నెఱిఁగింతున్. 69
వ. అనిన నాంబికేయుండు నట్ల కాక యెఱింగింపు మనుటయు సంజయుండు. 70

సంజయుఁడు ధృతరాష్ట్రునకు భారతయుద్ధంబు సెప్పఁ బూనుట.

ఉ. ప్రాంశుఁ బయోదనీలతనుభాసితు నుజ్జ్వలదండధారుఁ బిం
గాంశుజటాచ్ఛటాభరణు నాగమపుంజపదార్థతత్త్వని
స్సంశయకారుఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్యు భారతీ
వంశవివర్ధనుం ద్రిదశవందితు పాత్యవతేయుఁ గొల్చెదన్. 71

---

1 బోదురొకో తమ, రాజికి.

వ .అని పలికి పారాశర్యుం జిత్తంబున నిలిపి నమస్కరించి ధృతరాష్ట్రున కిట్లనియె.

క వినినదియును నెయ్యెడ నేఁ, గనినదియును మునికృపం బ్రకాశం బై తోఁ
చినయదియును విశదంబుగ, వినిపించెద మొదలుగొని సవిస్తారముగన్. 73

వ. ఆరాత్రి నిన్ను వీడుకొని మనదండునకుం జని నీకొడుకునగరు సముచితప్రకా
రంబునం బ్రవేశించునప్పు డతండు గాంగేయాదికారవులును దగురాజులును
బరివేష్టింపం బరిమితస్థానంబున నుండ నేనునుం బొడసూపి యతనియాదర
ణంబు వడసి కొలిచి దసుండితిం బదంపడి సమరవిషయంబు లైనసంభాషణం
బులసమయంబున నమ్మేదినీశ్వరుండు దుశ్శాసనుం గనుంగొని యి ట్లనియె. 74

ఆ. మనకుఁ బొండురాజతనయవర్ధమునకుఁ
గయ్య మయ్యెఁ బెద్దకాలమేని
నెదురుచూచు చుండ నొదవె నివ్విధ మిందుఁ
బూని చేయ వలయుదాని వినుము 75

క. కన్నాకు మనకు భీష్మం, డిన్నరవరుఁ గావవలయు నెమ్మెయి నైనం
దన్నుం గాచిన నితఁడు జ,గన్నుతముగ రణమునం బగఱ నడఁగించున్. 76

ఆ. ఎల్లవారిఁ గాచు నితఁ డని యెప్పుడుఁ, దలఁతు మితనిఁ గావవలయు కేమి
[1]యని తలంచెదేని విను మిందఱకు నిది, వినఁగ వలయునట్టిపని కుమార. 77

వ. సత్యవ్రతుం డగునిష్మహానుభావుండు. 78

క. వినుఁ డన్న లెవ్వరును నా,మునుమునఁ బడి బ్రదుక రాలమున నేను శిఖం
డిని నోర్వఁ జాలఁ జుండీ, యని మనయుద్యోగవేళయప్పుడ చెప్పెన్. 79

ఉ. ఏమఱి రక్షఁ సాలనిమృగేంద్రుని నక్కయుఁ గోలుపుచ్చు సం .
గ్రామములోనఁ గన్నకలిగి కానక తక్కిన నాశిఖండిచే
నీమనుజేంద్రుఁ గోల్పడమె యిట్టిది గోల్పులి నిద్రవోవ ను
ద్దామబలంబుమై గొఱియ దాఁకి వధించినయట్టు లుండదే. 80

క. కావున నీయుచ్చటరథి,కావలి నివ్విభునిఁ గాచునట్లుగఁ బనుపం
గావలయు మీర లందఱు, నేవలఁ జూచిన శిఖండి కెదురుం డెపుడున్. 81

వ అని నియమించి కొలువు విరిసి చని యుచితవిధంబున నుండె సంతఁ బ్రభాతం
బగుటయు నమ్మహీపతి పడవాళ్లం బనిచి బలుమానిసులను బలంబులను
బవరంబునకు వెడల నియోగించిన శంఖదుందుభిప్రముఖమంగళతూర్యనిస్వనం
బులను నయ్యసాధనంబులు సమకట్ట సముచితపరివారంబునకుం జెప్పెడు
దొరలపలుకులగంభీరనాదంబులను గట్టుఁబట్లకడలఁ దిగిచినం జెలంగుకరితురం
గంబులబృంహితహేషితఘోషరంబులను బూన్పం దగుచురథంబులనేమిస్వనం
బులను బెలుచ నొఁడొరులం బిలుచుపదాతులయొలుంగుల విపులధ్వనులనుం

1 యనియెదేని తెలియ వినుఁ.

బేర్చినమహారవంబున శిబిరంబు చంద్రోదయఘూర్ణమానమహార్ణవంబును గ్రేణి
సేయుచుండ సూర్యోదయం బైనసైన్యంబులు సెలంగుచు వెడలునప్పుడు. 82

తే కనకభూషణజాలంబుకతన గజము, [1]లెరవళులువోవుకొండల నెనసి యొప్పె
వల్గనంబుల హేషలవలన నబ్ధిఘనతరంగంబు లనఁ దురంగములు వొలిచె. 83

క. అరదములు సవరణలతోఁ, బర పై యొక్కొక్కయూరిపరపున నరిగెం
బరుసనిసలుకుల నాకృతి, పరుషత నసురాలివోలె భటతతి మెఱసెన్. 84

వ అట్టియెడ. 85

మ పరిథానంబును దేరు నశ్వములుఁ జాపంబుం బరిస్పీతవ
జ్రపవిన్యాస్తసువర్ణతాళమనుచంచత్కేతువుర్ వర్మము
గర మొప్పం దెలు పారు [2]వెల్గొడుగుతో గంగాసుతుం డాసుథా
కరుఁడుంబోలె వెలింగె దర్ప మెసఁగం గౌరవ్యసైన్యాబ్ధికిన్. 86

సీ. కాంచనమయవేదికాకనత్కేతనోజ్జ్వలవిభ్రమం బొప్పఁ గలశజుండు
గనకగోవృషసాంద్రకాంతికాంతధ్వజవిభవవిలాసంబు వెలయఁ గృపుఁడు
మణిసింహలాంగూలమహితకేతుప్రభాస్ఫురణంబు మెఱయంగ గురుసుతుండు
రత్నశిలారశ్మిరాజితకదళికామహిమ శోభిల్లంగ మద్రవిభుఁడు

తే. వెడలి తమతమచతురంగవితతు లెల్ల
నుచితగతి నూల్కొనంగఁ జేయుచుఁ గడంగి
సంగరోత్సవసంభృతోత్సాహు లగుచు
నగుచుఁ దగుమాటలాడుచు నడిచి రెలమి. 87

క. సమకక్రీడాసన్నాహము లొప్పఁగఁ దక్కుఁ గలుగునట్టిదొరలు ద
ర్పము పల్లవింప వెడలిరి, తమతమకేతువులు గ్రాల ధరణీనాథా. 88

వ. వా రెవ్వ రంచేని వినుము. 89

క. కల్పితదృఢచతురంగా,నల్పం బై గండు మిగిలి యాదవబల మా
కల్పోజ్జ్వలతఁ గొలువ నవి,కల్పుఁడు గృతవర్మ సనియె గాఢస్ఫూర్తిన్. 90

క. రథములు దఱుచై చెలు వగు, పృథులసైన్యముతోడ బంధుబృందముఁ దానుం
బ్రథనోత్సుకవృత్తి మహా,రథుఁడు జయద్రథుఁడు వొలిచెఁ బ్రస్ఫురితగతిన్. 91

మ. చలదుర్వీధరలీఁ గ్రాలుమదవతాస్తోమ మ
గ్గల మై యేచినసేన లొప్పఁగ దిశల్ గంపింప విందానువిం
దులుఁ గాళింగమహీవిభుండు భగదత్తుండుఁ భవత్సేనయో
ధులకుం గన్నులపండు వై నడచి రుత్తుంగాంగసంరంభు లై. 92

క. కొడుకులుఁ దమ్ములు గుట్టపు, దడములుఁ బైకైకనబలవితానముఁ దగుమై
నడపించుచు మెలుపున సం,గడములతో నరుగుసోకుని గడు నొప్పారెన్. 93

---

1 లెరవళుల ప్రోవు. 2 మే ల్గొడుగు.

మ. తనతోఁ గాల్వురు సాలఁ గల్గుబలసంతానంబుతోఁ బ్రీతిఁ బు
త్రుని వీరోత్తముఁ సోమదత్తు విలసద్దోర్దర్పహార్దంతుఁ బౌ
త్రుని భూరిశ్రవసుం గనుంగొనుచు నింద్రుం గ్రేణి సేయంగ నే
చినఁ బొప్పఁగ బాహ్లికుం డరిగె నిశ్చింతంబునం బోరికిన్. 94

వ. కాంభోజరా జగుసుదక్షిణుం డక్షౌణివిభవంబున వెడలె మఱియుం గోసలపతి యగుబృహద్బలుండును మాహిష్మతీపురనాథుం డగునీలుండును ద్రిగర్తేశ్వరుం డగుసుశర్మయు నసురేంద్రు లగునలంబసహలాయుధులును సాల్వసౌవీరశూరసే నాభీరయవనవసుధాధిపులును లోనుగా ననేక దేశాధీశు లాత్మీయచతురంగబల సమన్వితులును నిఱిధ్వజవిరాజమానులును నానాభరణోజ్జ్వలాంగులును నయి సంగరకౌతుకంబు మొగంబులం దొంగలింప నరిగి రివ్విధంబునం బదియక్షౌహి ణులు నడవం బదునొకండవయక్షౌహిణితోఁ గురుక్షోణీవల్లభుండు విస్ఫురిత భూషణభూషితం బైనగంధసింధురంబు నెక్కి- వెలిగొడుగులు మెఱయం దోడ వులం దఱుచైనవజ్రంబులయుద్దామంబు లగుదీధితిస్తోమంబులును జామరంబులుం గలయం బొలయ బహురత్నప్రభావిభాసితం బయినభుజంగకేతనంబు గ్రాలఁ గెలంకుల దుశ్శాసనదుర్మర్షణవివింశతివికర్ణాదు లగుసోదరులు వాహనవల్గనం బులు మెఱసి మెఱుఁగారుతమతమసిడంబు లుల్లసిల్లం జెలువు మిగిలి చనుదేరం జనియె నిట్లు కౌరవసైన్యంబు గూడికొని కోదండగదాదండకుంతశూరికాముసల ముద్గరతోమరపరశుభిందిపాలశూలప్రముఖనిఖిలహేతివ్రాతంబులను భర్మపరి కర్మనిర్మాణశోభితవర్మంబులును వివిధవర్ణవిచిత్రతనుత్రాణంబులును మణిగణో జ్జ్వలజ్వలాజటిలకేతనంబులం బరమాభీలసుందరసమ్మర్దం బయ్యె న ట్లున్న యప్పుడు. 95

తే. అమితతోడవులవజ్రాంసు లంచపిండు, కరణి హారినీలములఁ బేర్చుకాంతి యళుల
పగిది మాణిక్యరుచి పద్మభంగి మెఱయఁ, గురుబలంబు గెందామరకొలనిఁబోలె.

వ. అట్టియెడ భీష్ముండు భూవల్లభుల నెల్లం గూడం బిలిపించి వారలతో నిట్లనియె.

భీష్ముఁడు నిజయోధుల కెల్ల నుత్సాహంబుగా దెగువ సెప్పుట.

క. ఆరయ వివృతస్వర్గ,ద్వారము రాజులకు సాహవం బందు మహో
దారులు దొల్లియు నరిగిరి, మీ రీమార్గమున నడవ మెయికొనుఁ డోప్పున్. 98

క. ఇంటం దెవులునఁ జచ్చుట,కంటెను బాపంబు లొండు గలవె నృపులకుఁ
బంటకలను పొలిగల నిడి, గంట నిశానంబు గంట గాడే మనకున్. 99

తే. అనిన విని వార లందఱు నగ్గలికలు
నెఱయుమాటలఁ దనతనతెఱఁగు మెఱయ
బహువిధంబుల నతనికి బాస యిచ్చి
యేఁచి నిజసైన్యములలోని కేగి రధిప. 100

---

1 చ్ఛత్రంబుల మెఱసి. 2 బంటకలనఁ బొలిగల నిడి, బంటయి పొలిగలన దివిని గాడే.

వ. అయ్యవసరంబున గాంగేయుండు గాంధారేయు నాలోకించి మదీయసంగరసమయంబునఁ గర్ణుండు పుత్రమిత్రామాత్యబంధుసహితంబుగాఁ గయ్యంబునకు రాకుండం గలవాఁ డని తేటపడం బలికిన. 101

క. చలముకొని యొరుల నుడుపుట, బలియుం డై తెంపు నేసి బవరమునకుఁ దాఁ
[1]దెలియుటగాదే యని కురు,కులముఖ్యుఁడు వొంగి యతనిఁ గొనియాఁడెఁ దగన్.

వ. ఇట్లు పితామహుఁ డెత్తికోలునకుం జిత్తంబు వికసిల్ల నసుజసహితంబుగా నతనిం బరివేష్టించి యన్నరపతినిబిడచారుసన్నాహంబుగా నుచితవ్యూహంబమర్పుమని యతనికిం జెప్పిన నతండును బడమర మొగం బయి తానును ద్రోణుండును దాలధ్వజంబును వేదికాకేతనంబును గ్రాలుచుండ ముందఱ నిలిచి వలపటఁ గృపాశ్వత్థామలును దాపటం గృతవర్మ ద్రైశ్వరులును వెనుక బాహ్లికసోమదత్త భూరిశ్రవసులును నడుమం గురుకుమారసమేతంబుగా నమ్మహీనాథుండును నతని యగ్రభాగంబున నర్జునుఁ జంపుదుము చత్తు మింతియ కాని యొండు లేదని [2]శపథంబులు పలికి సంశప్తకు లనం బ్రఖ్యాతు లయిసుశర్మ మొదలుగాఁ గల పదివేవురురథికముఖ్యులునుగలయ నెడనెడందక్కినయోధవీరులును నిలుచునట్లుగా నియమించి తగ నయ్యెసైన్యంబుల కేనుంగులు నేనుంగుల కరదంబులు నరదంబులకుం దురంగంబులుఁ దురంగంబులకు విండ్లవాఁ విండ్లవారికి[3]నద్ధాయుధులు నడ్డం బగు తెఱంగున నిలువ నియోగించి మానుషవ్యూహంబు సమకట్టిన నెన్నండును నిట్టిదృఢవ్యూహంబు గనియును వినియు నెఱుంగమని యెల్ల వారు నచ్చెరువునం బొరయుచుఁ బ్రియంబందుచుండిరి బృందారకప్రముఖదేవయోనులును దివంబున నున్నపురాతనధారమణులును భారతరణంబు గనుంగొనుకుతూహలంబున వివిధవిమానారూఢు లై యేతెంచి రంతకు మున్న యక్కడ

పాండవయోధులు యుద్ధంబునకు వెడలుట.

సీ. ఏనికమదమున కెలయుతేఁటులమొ త్తములు వెలిగొడుగులచెలువు గొలుపఁ
దురగఖురోద్ధూతధూళి యప్సరసల [4]చిన్నిపువ్వులతోడఁ జెలిమి సేయఁ
గేతనంబులమణివ్రాతంబురోచులు రవికిరణంబుల నవలఁ ద్రోవ
జైత్రభేరులమహాస్వనములు సకలపర్వతములఁ బ్రతివిరావముల సీన
తే. నంబరము రథఘోషభీమాభిరామ, కింకిణీగణఝణఝణత్కృతిమయముగఁ
బటుపదాతిహేతిప్రభాపటలి యెల్ల, దిశలు వెలిగింప వెడలె యుధిష్ఠిరుండు.

మ. ప్రమదం బాననకాంతిఁ గ్రొత్తవఱుపం బొదాతిభూయిష్ఠసై
న్యముతో భీముఁడు భూషణద్యుతినికాయంబుఁ గదాద్యాయుధో
గ్రమరీచిప్రకరంబునుం గలిసి చిత్రస్ఫూర్తి శోభిల్లఁ గా

---

1 నెలయుట. 2 సంకాపంబులు. 3 నడ్డనాయఁకులును. 4 యలకలతోడుతఁ; యలకపువ్వులతోడఁ; యలకలచినిపువ్వుఁ.

సమరక్రీడకు వచ్చె జృంభితభుజాస్తంభోజ్జ్వలాకారుఁ డై. 105

సీ. దివ్యరథస్ఫారదీప్తిజాలంబులు పద్మరాగోజ్జ్వలప్రభలు గాఁగ
మహనీయరథ్యవిగ్రహములజిగిసొంపు ఘనవజ్రవసుసముత్కరము గాఁగ
నొగలపై నున్నకృష్ణునిమేనినునుఁజాయ హరినీలకాంతివిస్ఫురణ గాఁగఁ
బ్రస్ఫీతకేతనాగ్రస్థితకపిదేహరోచులు గరుడాశ్మరుచులు గాఁగ

ఆ. నంపపాదుల నిగుడునంశువితానంబు, దీప్రమరకతములదీధితులుగఁ
దాలిమియును బెంపుఁ దనకు నైజములుగ, విజయరోహిణాద్రి వెడలి వెలిఁగె.

క. అతులితరథప్రతానో,ద్ధతసైన్యము గొలువ దేవదత్తం బంగీ
కృతసకలతూర్యనాదో,ద్ధతి యగుచుఁ జెలంగఁ గ్రీడి గడు నొప్పారెన్. 107

తే. గాండివం బింద్రచాపంబుకరణి నొప్ప, మెఱసి దివ్యకిరీటంబు మెఱుఁగు లడర
జ్యానినాదంబు గర్జగా మేనికృష్ణ, కాంతిఁబొలిచెఁ గవ్వడి యనుకారు మొగులు.

మ. వివిధోద్దామహయావళీబహుళ మై విక్రాంతికేళీసము
త్సవకౌతూహలసుందరం బగుమహాసైన్యంబుతో మేదినీ
భవసందోహము ప్రీతిఁ బొంద మహిమోదాత్తోగ్రయానంబులం
గవ లేతెంచిరి వేడ్క నొండొరులకుం గయ్యంబుమై జెప్పుచున్. 109

మ. రభసక్షోభితమేదినీతలముపై రథ్యప్రచారంబు లొ
ప్ప భుజాగర్వము నెమ్మొగంబులఁ దలిర్పం గన్నెకయ్యంబున
ర్థి భవత్పుత్రులమీఁదికోపమున సుద్దీపింప నేతెంచి ర
య్యభిమన్యుండును ద్రౌపదేయులును మాద్యద్దంతియూథాకృతిన్. 110

వ. ఇవ్విధంబున బ్రలివింధ్యుండును శ్రుతసోముండును శ్రుతకీర్తియు శతానీకుండును
శ్రుతసేనుండును సౌభద్రుండును దమకుం గన్నకుఁగాఁ జెన్ను మిగిలి చనుదేరం
గనుంగొని కౌంతేయబలంబులు సంతసంబునం బొదలె నప్పుడు. 111

సీ. కరులసందడి నొప్పుఘనసేన దుర్దమలీలఁ దో నడవఁ బాంచాలవిభుఁడుఁ
దనుజులు ననుజులు దర్పదుర్జయసైన్యమహిమఁ దో నేతేర మత్స్యపతియు
యాదవానీకంబు లవని గ్రక్కదలఁ దోఁ జనుదేరఁ బొలుపారి సాత్యకియును
యోధవీరులు ప్రతాపోగ్రవాక్యములతోఁ దనుఁ జుట్టికొనఁ జేకితానవిభుఁడు

తే. [1]బాసలై వీరరథికులు బలసి యెలమి, నొండొరుల గరువంబుగ నుల్లసంబు
లాడుచును జేరి నడతేర నత్యుదార, గతి శిఖండియు నడచిరి కొరవేంద్ర. 112

చ. బధిరితదిఙ్ముఖం బగుచు బంధురతూర్యనికాయనాద మం
బుధియును బోలె సేనకు విభూతి యొనర్పఁగ నేఁగుదెంచె మా
గధసమాజేవ్యుఁ డప్రతి రణకౌతుక[2]సల్లపనంబు నుజ్జ్వలా
యుధవిభవంబుఁ జెన్నొసఁగ నొప్పెడుతమ్మునిఁ బ్రీతిఁ జూచుచున్. 113

---

1 బాసలిడి ; బాసపడి. 2 సంభ్రమ మొప్ప నుజ్జ్వలా.

ఉ. చండభుజాబలంబుఁ బటుశౌర్యసముల్లసనంబుఁ దోప ను
ద్దండత నాత్తసైనికుల దర్ప మెలర్పఁగ నెమ్మిఁ బల్కుచుం
బాండవకోటిచూపుల్కలకుఁ బండువుగాఁ జనుదెంచె ధృష్టకే
తుండు సహోదరుండు దనతో నడతేరఁ బరాక్రమోద్ధతిన్. 114

మ. విచలద్దండధరోపమాశ్రయపరిష్వీస్ఫార మైదానవ
ప్రచయం బుద్ధతలీలఁ గొల్వఁగఁ దమోరాశిప్రతీకాశఘో
రచలద్రూపముభంగికిం దగినదంష్ట్రాయుగ్మ మొప్పఁ ఘటో
త్కచుఁ డేతెంచెఁ గరస్థశూలరుచు లాకాశంబునం బర్వఁగన్. 115

వ. పాండ్యపతియును గేకయపంచకంబును శైబ్యుండును మఱియుం గాశకరూశాది
బహుదేశాధీశులును దమతమబలంబుల దళంబులసవరణలయొప్పను గయ్యంపుఁ
గడంకయుఁ నెఱయం గేతనంబులు మెఱయం దోఁతెంచి రిత్తెఱంగునం గూడి
సప్తాక్షౌహిణీబంధురంబుగాఁ బేర్చినపాండవసేనమొగంబునకుం దిలకం బై. 116

శా. పుష్టోదంచితసారవీరరససంపూర్ణాంగముఁ సంగరా
ఐష్టంభోజ్జ్వలవీరరేఖయును భాస్వద్వాహసంవల్గనో
త్కృష్టస్యందనముం గనద్ధనువు నుద్దీప్తధ్వజంబుం దగఁ
ధృష్టద్యుమ్నుఁడు వొల్చె నై జవిలసత్తేజోవిరాజద్గతిన్. 117

వ. ఇట్లొప్పి సేనాపతి యగునాద్రుపదసుతుండు ముంగలియై నడపించు చుండ. 118

సీ. ఇల ధూళి యెగసినఁ బలుచగా కుండంగ రాసినతొడవులపజము దోరఁగు
సమరవికాసంబు చెమట నొప్పఱకుండ హేతిదీధితులు రేయెండ[1] నొడుచు
భేరీధ్వనుల నింగి బీటలు వోకుండఁ గరికరశీకరోత్కరము దడుపు
దర్పంబు గనుఁజాటు దాక కుండఁగ గొడుగులపెల్లు ఖచరదృక్కోటి నాఁగు

తే. ననిన నిజ మైనయట్లుండె మనుజనాథ, ధరణి వడవడ వడఁకె దిక్తటము లద్రువ
భూరిచతురంగచండవిస్ఫూర్తి బొండు,నందనులసేన గలనికి నడచునపుడు. 119

వ. ఇట్లు నడచి కురుక్షేత్రంబులోన నుత్తమప్రదేశంబగు శమంతపంచక సమీపస్థలం
బు నేరుసమయంబున ధర్మనందనునకు దోచుదక్షిణాక్షిస్పందనాదిశుభసూచకం
బులకు మెఱుంగు వెట్టినచందంబున. 120

క. ఏనుఁగులమదముతావియు, సైనికనికరానులేపసౌరభ్యములుం
దా నుపలాలించుచుఁ బవ,మానుం డనుకూలమృదుగమనమునఁ [2]బొలసెన్.

వ. దాని కయ్యుధిష్ఠిరుండు ప్రముదితచిత్తుం డగుచుఁ బ్రీతచేతస్కు లగుతమ్ములుం
బాంచాలమాత్స్యాధిపతులును సకలజనంబులును బరివేష్టింపం దూర్పు మొగం
బై కౌరవు లున్న చక్కటికిం గక్కటికిం గెల్చివారిసైన్యంబులుంగ్రమం
బునఁ గొలంది వెట్టుకొనుచు నందఱకు సంజ్ఞలు నడియాలంబులుం గల్పించి

---

1 గాయు. 2 బొలిచెన్.

దొరలదెసం గనుంగొని మన మిూరణంబునందు ధరణీరాజ్యంబు వడసెద మొండెఁ బూజ్యం బగునాకలోకనివాసంబు గనియెద మొండె నని నిశ్చ యించి నాకెలంకుల నిలువుం డని పలికిన విని వారలు ధీరోత్తంబు లగు వివిధవాక్యంబులం బ్రతిజ్ఞలు నేసి నిజశంఖంబులు వూరించి తమతమబలంబుల లోనికిం జని రజ్జనపతియును దన కమర్చినకజ్జంబులును బుష్పఫలకర్పూర కస్తూరికాదులును వారలకుం బుచ్చుచుండె 122

క. అనిన విని యాంబికేయుఁడు, మన మొన గడుఁ బెద్ద దీని మార్కొనఁ గుంతీ
తనయులు గొంచెం బయ్యును, ననుమానింపక కడంగు టది యెట్లొక్కో. 123

వ. అనుటయు సంజయుం డడియునుం జెప్పెద విను మని యతని కిట్లనియెఁ గాంతే యాగ్రజుండు గుబలంబు గనుంగొని కొండొక విన్నవై విస్వచ్చునాలోకించి.

చ. ఘన మయి తోఁచుచున్న యది కౌరవసైన్యము చూడ్కి కందు శాం
తనవునితాలకేతన ముదగ్రత ముందటఁ బొల్చెఁ జూచితే
యనవుడుఁ బిన్నవుర్వ నగి యన్నరుఁ డన్న మొగంబుఁ జూచి నె
ట్టన బలుమాట లాడఁగఁ గడంగఁగ నొల్లక యత్యుదాత్తతన్. 125

ధర్మజునకు నర్జునుఁ డుత్సాహంబు గలిగించుట.

వ. అతనితో ని ట్లనియె. 126

చ. మునివరుఁ డైననారదుఁడు ము న్నొకయప్పుడు సెప్పె ధర్మనా
శను లగువారలం బ్రబలసైన్యము గల్గినయేనిఁ గొంచె మై
నను రిపుసేన గెల్చు ననినాకు గురుండును దేవతానదీ
తనయుఁడు నేర్పడఁ వినఁగఁ దాను బరాశరసూనుఁడుం గృపన్. 127

వ. అది య ట్లుండె నమానుషశక్తిసముద్దామం బగుభీముగదావిహారంబు వైరిదు స్సహంబు ధృష్టద్యుమ్నశిఖండిప్రముఖపాంచాలనర్గం బనర్గళవిక్రమంబు వికాట శంఖముఖ్యమాత్స్యనికరంబరిభయంకరంబుసాత్యకిచేకితానాది యాదవనివహంబు భవజ్జయావహం బభిమన్యు వైహాండింబప్రభృతికుమారలోకం బలోకసామా న్యబలశౌర్యధుర్యంబు నీకటాక్షంబును గృష్ణసంరక్షణంబునుం గలిగి గాండివం బనుపామునకు తొక్కలువచ్చినట్లున్న యది యట్లుంగాక యేనుఁగుంబోలె నీలావు నీ వెఱుంగవు దివిజులకు నజయ్యుండవు నీ వలిగిన నెవ్వ రె ట్లయ్యెదరో యటు సూడు మనినం దెలి వొంది సంక్రందననందనునకు ధర్మనందనుం డి ట్లనియె.

తే. కౌరవవ్యూహమునకుఁ దగంగ నొక్క
బంధురవ్యూహ మొనరింపఁ బంపు మనిన
నతఁడు ద్రుపదాత్మజుని నచలాఖ్య మైన
ఘనతరవ్యూహ మొనరింపఁ బనుచుటయును 129

వ. ఆధృష్టద్యుమ్నుండును గలయ మెలంగి మోహారం బమర్చె నయ్యచలవ్యూహం

బునందుఁ దా నగ్రభాగంబున నభిమన్యుప్రభృతికుమార నకులసహదేవసహితం
బుగా భీమసేనపరిపాలితుం డై నిలిచెఁ దమతమబంధువులకును బలంబులకును బలు
వు తోడిచెలువు గలుగఁ జేసి తాన సాత్యకిసమేతంబుగాఁ బాంచాలమాత్స్యది
పతులు దక్షిణోత్తరభాగంబుల నిలిచిరి నడుమ నడగొండగమియుంబోని
గజరాజితో రాజు రథారూఢుం డై ధవళచ్ఛత్రచామరంబులు మెఱయ విప్ర
వర్గంబునకు నంబరజాంబూనదంబు లొసంగుచు విజయాశీర్వాదంబు లాదరించు
చుండె ముందటఁ బురందరనందనసంరక్షితుం డై శిఖండి గాంగేయునకుఁ
గట్టెదురుగా నిలిచి గండు మిగిలి యొప్పె నపరభాగస్థు లై మాగధసహదేవధృష్ట
కేతు లవష్టంభవిజృంభణంబునఁ బొలిచి రివ్విధంబునం జారుభీషణం బై. 130

క. అరదములు దీవు లున్నత, కరులు గిరులు హరులు వీచికలు సుభటసము
త్కర ముగ్రసత్త్వములుగా, శరనిధిగతిఁ బొండుపుత్రసైన్యం బొప్పెన్. 131

క. ఉభయబలదీప్తకేతు, ప్రభలం గీడ్పఱచి కుసుధరావల్లభసై
న్యభయంకర మై శక్ర,ప్రభవుకపిధ్వజము వెలిఁగెఁ బ్రకటస్ఫురణన్. 132

తే. అర్ఘణములును సితంబులు నసితములును
సైనజోడులతో దొర లందు నిందు
నాలలోనియాఁబోతులఁ బోలి పొలిచి
రెసఁగుబెడిదంపుమూట లాకసము ముట్ట. 133

తే. కొన్ని భూములబలములు గురునృపాలుఁ, బొండవులఁగొన్ని భూములబలములీసు
గలిగిపాయ లైకొన్ని భూములబలములు, రెండుదిక్కులయందుఁ జేరినవి యధిప.

వ. కావున. 135

క. బాలురు వృద్ధులుఁ దక్కఁగ, వ్రాలి యిలం గలుగుపురుషవర్గంబు జయ
శ్రీలోలత నేతెంచుట, నేల యవిసి మూఁగినట్లు నెఱసె బలంబుల్. 136

వ. అనిన విని ధృతరాష్ట్రుం డప్పు డప్పాండవకౌరవసైన్యంబులలో నెయ్యది
యుబ్బు గలిగి యుండె నని యడిగిన సంజయుం డతని కి ట్లనియె. 137

క. రెండుబలంబులవారలు, నొండొరువులకంటెఁ జాల నుక్కు మిగిలి యొం
డొండ కడంగుచు నుజ్జ్వల, చండస్థితి నొప్పి రధుడు జగతీనాథా. 138

వ. అని వెండియు. 139

క. ఆరెండుబలములంగును, దోరం బై యున్న యట్లు దోఁచెం బొండు
క్ష్మారమణసుతుబలము నర,నారాయణు లునికిఁ జేసి నాకుం జూడన్. 140

క. [1]ఎలసి పయి వారిదంతిఘ,టలమదముల రాహు వెట్టుటయుఁ గౌరవసే
నలయేసుంగులమదథారలు డొంకెం బొలయుమధుకరము లు బ్బడఁగన్. 141

---

1 ఎలమి మెయి వారిదంతిఘటలు మదమున రాపు వెట్టు; ఎనసిపయిఁ బాటిదంతిఘ, టలు మదమున రాహువట్టు.

తే. అధిప నీతనయుండు గయ్యంబువొడుచు, తెంపు వడలక విభవంబు పెంపు మెఱసి
సారసానకు వచ్చినచందమునను, నెలమిఁ బొందిరి పాండవేయులును హరియు.

వ. అట్టియెడఁ గృష్ణార్జునులు పాంచజన్యదేవదత్తంబులు పూరించిన. 143

క. ఆనినదము విని పాండవసేన లలరె ధార్తరాష్ట్ర సేనాగతయో
ధానీక ములికె నెత్తురు,వాన గురిసె నంతఁ గౌరవవ్యూహమునన్. 144

వ. మఱియు ననేకదుర్నిమిత్తంబులు పుట్టెఁ బుట్టకేల తక్కు-దేవవ్రతుండును గురుం
డును గురునందనుండును గృపుండును నిచ్చలుఁ గయ్యంబునకు వెడలునప్పుడు
పాండవులకు జయం బవశ్యంబు నయ్యెడు మనుచు వెడలుదు రది యట్లుండె
నయ్యశుభసూచకంబులకు ధార్తరాష్ట్రులు దలంకక తూర్యంబులు మొరయింప
నియోగించిన. 145

ఉ. అప్పుడు రెండుసైన్యములు నాహవకేళికి నుత్సహించి పె
ల్లొప్పెఁ జెలంగి యుబ్బినసముద్ధతిఁ బొల్పగుతొంటిచందముల్
దప్పి యుగాంతకాలచలితత్వము నొంది పరస్పరాకృతుల్
గప్ప నెదుర్చునంబుధియుగంబుమహోగ్రతఁ గ్రేణి సేయుచున్. 146

వ. తదవసరంబున నుభయబలంబులవారును. 147

చ. బవరము సేయుచుండియును భాషణముల్ దగఁ బల్కుచుండఁగా
నవినయవృత్తిమై వలవ దాయుధ మార్చుటఁ దాఁకి పడ్డఁ గై
దువు వడినం దొలంగినను దోర్బల మేది భయంబుఁ బొందినం
గవియక బీఱువోయినను గాదు వధింపఁగ నెట్టిశత్రునిన్. 148

వ. అని సమయంబు నేసి రాసమయంబున. 149

క. పలుచాయల నొప్పినయా,బలము లొకటి కొకటి కెదురఁ బల్లవపుష్పా
వలి గలవనములక్రియ ని,శ్చలత నిలిచి పొలిచె నసమసమధైర్యములన్. 150

క. అత్తఱి సురఖచరాదుల, చిత్తము లనిఁ జూచువేడ్కఁ జిడిముడి వడఁగా
నొత్తొరవున నిరుదెఱఁగుల, యుత్తమవీరులును దాక సుంకింపంగన్. 151

ధర్మరాజు పాదచారి యై భీష్మునియొద్దకుఁ బోవుట.

తే. సమరకాతుకి యైనయజాతశత్రుఁ
డొప్పు మిగిలెడుమైమఱు పూడ్చి యాయు
ధములతోఁ గూడఁ దనయరదమునఁ బెట్టి
యిలకు డిగి మౌని యై కరంబులు మొగిడ్చి. 152

వ. భీష్మదెసకుం జనుచున్నం గనుంగొని యమ్మహీవల్లభుతమ్ములును శౌరిసాత్యకు
లును బరమాప్త లగుధరణీశులు నతనిచేతోవృత్తం బెఱుంగమి నుత్తలపడు
చిత్తంబులతో వాహనంబులు డిగ్గి యతనిం గూడం జని యప్పుడు. 153

సీ. ఏ మెల్ల నుండ నీ వి ట్లొంటి గాల్నడ నేఁగు చున్కిఁకిఁ గత మెద్దియొక్కొ-
పన్ని నపగఅపై సన్నాహ మంతయు నెడలించి నడచుట యొట్టులొక్కొ-
రిపులు దేఁకువ నెడఁ గృపణత దుర్బలు చాడ్పునఁ జను టేమిచందమొక్కొ-
యడరి పోరాటకు నద నైనచో నొప్పు పాలివోవఁ బోవుట వోలునొక్కొ-

తే. యని క్రమంబున నామరు త్తనయవిజయ
నకులసహదేవు లడుగ భూనాథుఁ డొక్క-
పలుకుఁ బలుకక యరుగంగఁ బద్మనాభుఁ
డక్కు-మారులతో నిట్లు లనియె నగుచు. 154

వ. ఇతనితలం పే నెఱిఁగితి నితండు భీష్మద్రోణకృపశల్యులకు నమస్కరించి వారల చేత ననుజ్ఞాతుం డై భండనంబు సేయువాఁడుగాఁ దలంచి చనియెడుఁ బెద్దల యనుజ్ఞ గొని కయ్యంబు సేసిన జయం బగుట నిశ్చయం బని యార్యులు సెప్పు దురు గావున నాసుకర్మం బాచరించుట మేలకాక యనిన విని యజాతశత్రు వెనుక నప్పు డరిగినవారలు పలుకు లుడిగి నిలిచి వెఱఁగుపడి చిత్రరూపంబుల చందం బై చూచు చుండిరి కృష్ణార్జునులును భీముండును గవలును దోడన చనం గొంతేయాగ్రజుండు గాంగేయుతేరు సేరం బోవం గౌరవసైన్యంబుజనంబు లేపు మిగిలి మెడ లెత్తి కనుంగొని రయ్యవసరంబున నందలియోధవీరు లితం డింత వెఱచునే యనువారును వెఱవ నిప్పు డితని కేమి వచ్చెనను వారును వృకోద రుండు విష్వక్సేనుండు గవలు సౌభద్రుండు సాత్యకి విరాటుండు ద్రుపదుండు ధృష్టద్యుమ్నుండు శిఖండియుం గలుగఁ దన కింత యేల యనువారును ధర్మతన యుండు భీతుండు గాఁ డేమితలంపున వచ్చెనో యనువారును మఱియు ననేక ప్రకారంబులం బలుకువారును నై యుండిరి పాండవసైనికులు మానధనుం డగు నిష్మానవనాథుండు నదీనందనుతో నేమనువాఁ డతం డితని నేమిభంగిసమ్మానించు మాధవధనంజయు లెట్లు వలుకువారు మారుతసుతుండును మాద్రీసూనులును నెత్తెఱంగున మాట లాడుదురు వీరేమిటి కివ్విధంబునకుం దొడంగి రనుచు వగచి వెండియు వివిధవచనముఖరు లగుచుండి రయ్యుదధిష్ఠిరుండు సముద్యతనానాయుధ బహుళం బైనకురువ్యూహంబు దఱిసి పితామహుపాలికిం బోయి తత్పాదయుగ్మ లకుఁ బ్రణామంబు సేసి సవినయంబుగా నతని కిట్లనియె. 155

ఆ. అనఘ నీ కెదిర్చి యని సేయువాఁడనై, మున్ననుజ్ఞ గొనఁగ నిన్నుఁ గాన
నెమ్మి వచ్చినాఁడ నీచేత దీవన, వడసి చనిన నేను బగఱ గెలుతు. 156

సీ. అన విని గాంగేయుఁ డక్కట నీ విట్లు సనుదేక తక్కిన శాప మిత్తు
వచ్చితి మే లయ్యె వైరుల నిర్జింపు మిది గాకయును వర మెద్ది యైన
నడుగుము నీకుఁ గా నని సేయు టొక్కటి దక్కంగ నావుడు ధర్మసుతుఁడు
ధారాజుపఱు మై రణము సేయుము నాకు హిత మగు కార్యంబు మతిఁ దలంపు

ఆ. మనుడను నట్ల కాక యట నీతలం పేమి, యనినభీష్ముతోడ నతఁడు నిన్నుఁ
బోర గెలుచువిధము బోధింపు మనుటయు, సస్మితాస్యుఁడగుచు శాంతనవుఁడు.

క. నను మారొక్కని గెలువఁగ నయ్యనిమిషులకు నరిది యనుడు న ట్లగుటఁగదా
నిను వేఁడెద నని కుంతీతనయుఁడు వలుకుటయుఁ దత్పితామహుఁడు గృపన్.

ఉ. చుట్టుటకంబుక మనసు సొచ్చి ననుం గరఁగించి వేఁడినఁ
దిట్టతనంబు వోవిడిచి తీవ్రరణంబుకడంక దక్కి నేఁ
బట్టినయాయుధంబు [1]పెడఁ బాసినఁ గాని వధింపఁ బోల ది
ట్టి ట్టన కేఁగు మిప్పరుస యింతక కాలము గాదు దానికిన్. 159

ధర్మరాజు గురుకృపశల్యులచేత యుద్ధమున కనుజ్ఞాతుం డగుట.

తే. క్రమ్మఱంగ నేతెంచెదు గాక యనుడు, నతిముదంబునఁ బ్రణమిల్లి యతనివాక్య
మపుడుదలనిడుకొనినవాఁడగుచునప్పి,తామహునినెమ్మివీడ్కొనిధర్మసుతుఁడు.

వ. కృష్ణార్జునాదులుం దోడన చనుదేర గురుకృపశల్యులకడకుం గ్రమంబున నరిగి పాదప్రణామంబు లాచరించి వారలచేత రణంబునకు ననుజ్ఞ వడసి యమ్మనుజపతి దనకు జయం బాశాసింపు మని యభ్యర్థించిననయ్యాచార్యుండు నీకుం గృష్ణుండు మంత్రి యై యుండ నొరుల జయం బాశాసింపు మన నేల ధర్మం బేవలనం గలుగు నవ్వలన కృష్ణుండు నైకొను నవ్వలనికి జయం బగు ననియె నిజవధోపా యంబు వేఁడిన నతండు నాచేత నాయుధం బున్నంతనేపు నన్నుం జంప నెట్టి వారికి నశక్యం బను బ్రాయోపవేశంబున సన్న్యస్తశస్త్రుండ నైనం జంపుటకు నోపునట్టివారికి నది దొరఁకొనుఁ బెద్దయు నమ్మఁ గలవాఁడు సెప్ప నత్యంతదుస్స హుం నైనకీడుమాట వింటినేని నట్టివాఁడ నగుదు నప్పు డట్టిపగఱకు నప్పని దీర్పు ననుఁ వై యుండు నని చెప్పినఁ గృపాచార్యునిం బరిమార్చుతెఱంగు నడుగం దొడంగి యేర్పడం బలుకనేరకున్న నతం డెఱింగి తాను వధ్యుండుగామి యెఱిం గించి గెలువు మని దీవించె మద్రపతితో నీవు రాధేయునకు సారథి వగుట సంభ వింప నోపు నని చెప్పి కయ్యంబునప్పుడు కర్ణుతేజంబు దూలం బలికి యతనిఁ జిక్కు వఱుపవలయు నని వరంబు గోరిన నతం డవ్విధంబు నీయుద్యోగసమయంబున నియ్యకొనినయ దిగాదే యట్ల చేయుదు నని పలికె నిత్తెఱంగున నందఱ వీడ్కొని యజాతశత్రుం డనుజవర్గానుగతుం డై మరలె నయ్యవసరంబున. 161

క. మొనలవినోదంబునకుం, గనుఁగొన నేతెంచి యున్న కర్ణునికడకుం
జని హరి యిట్లను నొండొరుఁ, గని యప్పటియుచితభంగి గడతేర్చి తగన్. 162

తే. అమరతటినీతనూజుఁ డై యలుకఁ జేసి, యనికిఁ జొర వలె యన్నైన నతఁడు సచ్చు
నంతదాఁకఁ బాండవులకై కొంత సమర, కేలి వేడుకఁ జలుపుట వోలదొక్కొ.

వ. అనిన విని దేవకీనందననుకు రాధానందనుం డి ట్లనియె. 164

---

1 పెడఁ బాసినఁ గాని వధింపఁ బోల ది, ట్టి ట్టన.

క. కినుక వొడమి గంగాపుత్త్రునికయ్యమునప్పు డనికిఁ దొలఁగితి నేనిం
జనుఁ గా కేఁ గురుపతి కి, చ్చినప్రాణం బొండువలనఁ జేర్పందగునే. 165

వ. అనవుడు నప్పలుకులకు సంతోషించినవాఁ డయి వాసుదేవుండు గౌంతేయులం
గూడఁ జనుదెంచె నివ్విధంబున ధర్మనందనుండు గౌరవసైన్యంబు వెడలి నిలిచి
యద్దిక్కు మొగంబు సేసి యెలుం గెత్తి యి ట్లనియె. 166

తే. మమ్ము నెమ్మిమీఁ గలయఁ జిత్తమ్ముగలుగు,వార లెవ్వరు గలిగిన వచ్చికలయుఁ
డట్టివారిని నాతమ్ములంతవారిఁ,గాఁగఁ బాటింతు నెంతయు గారవమున 167

వ. అనిన విని సీపుత్త్రుండు యుయుత్సుం డేను వచ్చెద నన్నుం గలపికొను మని
పలికిన దానికిం బొండవాగ్రజుండు ప్రియంబందినపలుకులు వలుకుటయును
నతండు దుర్యోధనాదులదుశ్చేష్టితంబు లుగ్గడించుచుఁ గౌంతేయులగుణంబు
లగ్గించుచు నిజసేనాసమేతంబుగా నిస్సాణాదిరావంబులు సెలంగం జని ధర్మనం
దనుబలంబులం గలసె నది యట్టిద కాక సహతాలిప్రజలు పొంద నేర్తురే యది
య ట్లుండె నిట్లు దన్నుం గలసిన సంతుష్టాంతరంగుం డగుచు నయ్యుధిష్ఠిరుండు
యుయుత్సునకు నత్యుపచార[1]సమాచారంబులం బ్రమోదం బొనరించి. 163

తే. రథములమీఁదికిఁ జనుదెంచి పృథులసైన్య
హర్ష భాషణధ్వనులుఁ దూర్యస్వనములు
నెగసి దివిముట్ట మైమఱు విడి[2]తలిర్చు
నెలమిఁ గోదండతూణీరములు ధరించె. 169

వ. తదవసరంబున నితనితమ్ములుం దక్కటివీరులును దమతమరథంబు లెక్కి యెప్పటి
నెలవుల నిలిచినం దదీయవ్యూహంబు పూర్వప్రకారసన్నాహం బై యొప్పె నట్టి
యెడ రెండుబలంబులవారును బొండవులు దొల్లి పడినపాట్లు సెప్పికొని వగ
చుచు వారు సంధికై చేసినయత్నంబు వాక్రుచ్చి మెచ్చుచు నప్పుడు గురుజనం
బులయెడఁ బాటించినవినయంబు వర్ణించి యనురాగించు చుండి రని చెప్పిన విని
ధృతరాష్ట్రుండు సంజయున కి ట్లనియె. 170

క. మానుగ ధర్మక్షేత్రం, బైనకురుక్షేత్రమున మహాహవమునకుం
బూని మనబలముఁ బొండవ,సేనయు నిటు వన్ని యేమి సేసెం జెపుమా. 171

వ. అనిన విని సంజయుం డతని కి ట్లను దుర్యోధనుండు పాండవవ్యూహంబు గనుం
గొని గురునికడకుం బోయి. 172

తే. చూడు మాచార్య నీదుశిష్యుండు ద్రుపద
సుతుఁ డమర్చినయది పాండుసుతుల సేన
పెంపు బలుపును గలిగి యొప్పినది యందు
భీము నర్జునుఁ బోలినబిరుదుమగలు. 173

వ. సాత్యకి విరాటుండు ద్రుపదుండు ధృష్టకేతుండు చేకితానుండు గాశిరాజు పురు

---

1 సహచరణరహులర. 2. తనర్చు.

జిత్తు కుంతిభోజుండు శైబ్యుండు యుధామన్యుండు నుత్తమౌజుండు సభి మన్యుండు ద్రౌపదేయులు వార లందఱుం జాలుమానిసుల యిట్లు గూడి భీమాభి రక్షితం బగునబ్బలంబు సాల సమర్థంబునుం బోలె మెఱసె [1]మనసేనానాయకు లం జెప్పెద నిన్నును భీష్ముని నెన్నఁ నేల కృపాచార్యుం డశ్వత్థామ శల్యుండు వికర్ణుండు భూరిశ్రవసుండు మఱియుం బెక్కండ్రు రథికులు గలరు నానాస్త్రశో విదులు వివిధయుద్ధవిశారదులు వీరలిందఱునాకై ప్రాణంబులు విడిచెదమనియు న్న వారిట్లు చెప్పి భీష్మపరిపాలితం బయిన యీసైన్యంబు పెద్ద యసమర్థంబై తోఁ చుచున్నయది మీరెల్లను వలయునెడల నిలిచి భీష్మునకుఁగావలి గావలయు ననిన ద్రోణుం డట్ల కాక యింత సెప్ప నేమిటి కనియె నప్పలుకులు విని యమ్మహీపతికిఁ బ్రియంబు వుట్ట శాంతనవుండు సింహనాదంబు సేసి శంఖంబు వూరించిన. 174

క. తనతనశంఖంబును ద,క్కును గలదోర లెల్ల నినికి గొనకొని వూరిం
చినవివిధతూర్యనాదం,బును జెలఁగె నభంబు దిశలుఁ బూర్ణంబులు గాన్. 175

వ. అప్పుడు కృష్ణార్జునులు పాంచజన్యదేవదత్తంబులును భీమసేనుండు పౌండ్రం బును యుధిష్ఠిరుం డనంతవిజయంబును నకులసహదేవులు సుఘోషమణిపుష్ప కంబులును పాంచాల విరాట సాత్యకి ధృష్టద్యుమ్న శిఖండి ప్రముఖదండ నాయకులు దమతమశంఖంబులుఁ బూరించిన. 176

క. అనయము నుగ్రంబగుతద్ధ్వని గాంధారేయహృదయదారణ మై పాం
డునరేంద్రపుత్త్రసైనిక,[2]మనోరమం బగుచుఁ జెలఁగె మనుజాధీశా. 177

వ. తదనంతరంబ శస్త్రసంపాతనంబునకు సమయం బగుటయుఁ గపిధ్వజుండు గాండీ వంబు వుచ్చికొని గుణంబు సారించి బాణపాణియై సీకొడుకులం జూచి కృష్ణునితో ని ట్లనియె. 178

తే. కారవులలోన నిప్పు డెవ్వారితోడ
ననికిఁ గడఁగుదునో చూచికొనఁగ వలయు
నరద మల్లన యుభయసైన్యములనడిమి
నేల కటు వోవఁగా నిచ్చి నిలుపు మచట. 179

అర్జునుఁడు స్వజనసంహారంబునకు శంకించి మోహావిష్టుం డగుట.

వ. అనినగుడాకేశుపలుకులకు హృషీకేశుండు భీష్మద్రోణప్రముఖయోధవీరులు గనుంగొనుచుండ నత్తెఱంగున రథోత్తమంబు నిలిపి యతనితో నీ వీకూడినకౌర వులం జూడు మనవుడు నప్పార్థుండు రెండుబలంబులయందు నున్న సోదరసుత మాతులాచార్యాదు లగుబంధుశిష్టజనంబుల నాలోకించి పరమకృపావేశంబున నత్యంతవిషాదంబు నొంది గోవిందుమొగంబు గనుంగొని దుర్మదాంధుం డయిన దుర్యోధనుదురున్వినయంబున నింత వుట్టెం జూచితే యని పలికి వెండియు. 180

1 మనసేనసనాయకులం. 2 మనోహరం బగుచుఁ.

చ. సరసిజనాభ బంధుజనసంతతిఁ గయ్యపునేలఁ జూడఁగా
విరవిరఁ బోయి మేను నిడువెండ్రుక వెట్టుచుఁ గంప మొందెఁ జే
నిరతము గాదు గాండివము నిల్వఁగ నోర్వవు గాళ్ళు నేను ని
ష్ఠురతకుఁ జాల నొల్ల నొకఁడుఁ మహిం యేలుట యేటిసౌఖ్యముల్. 181

తే. ఎవ్వరికిఁ గాఁగ ధరణియు నెల్లసుఖముఁ
గోరెదము వార లందఱు వీరె వచ్చి
ప్రాణములు నర్థములు నొల్లఁబాటు సేసి
కయ్యమునఁ జావ నఱుముట గంటి గాదె. 182

ఉ. తాతల మామలఁ సుతులఁ దండ్రులఁ దమ్ముల నన్నలఁ గురు
వ్రాతము శిష్టకోటి సఖవర్గము దుచ్ఛజనానురూపదు
ర్నీతి వధించి యేఁ[1]బడయునెత్తుటఁ దోఁగినరాజ్యభోగముల్
ప్రీతి యొనర్చునే యశము పెల్లొడఁగూర్చునె పెం పొనర్చునే. 183

క. అక్కఁడిబంధులఁ జంపుచు, నిక్కఁడిబాంధవులు సచ్చుటియ్యకొనుచు నిం
దెక్కఁడిపెం పొందెదఁ దుదిఁ, ద్రెక్కొక్కనుఁ బాపంబు రణము తెరు వేనొల్లన్. 184

ఆ. ఎల్లభువనములను నేలుట కైనను, నిట్టిక్రూరకర్మ మెట్లు సేయ
వచ్చుఁ గడఁగి యొదిరివా రేమి సేసిన, మాఱు సేయ నాకు మనసురాదు. 185

చ. అకట నితాంతలోభమున నావలఁ బాటిలుకీడు గానఁ జా
లక ధృతరాష్ట్రసూనులు కులక్షయ మయ్యెడుదాని కోర్చి పో
రికిఁ దెగి వచ్చి రన్నలుచ రెండు నెఱింగెడునీవు నేను దీ
నికిఁ జొర నేల వీరి నిటు నిర్దయఁ జంపిన నేమి యయ్యెడున్. 186

క. కులనాశము సేసినఁ ద,త్కులధర్మము లడఁగు నష్టకులధర్ములకుం
గలుగును దుస్సంకర మ,క్కులఘ్నుఁ లేఁగుదురు నరకకూపంబులకున్. 187

తే. ఇంతపాపంబు సేయంగ నెత్తికొందు
మయ్య రాజ్యలోభంబున సఖులబంధు
జనుల వధియింపఁ దొడఁగితి మని రథంబు
మీఁదఁ గూర్చుండఁ బడియెఁ జే యూఁదికొనుచు. 188

వ. ఇవ్విధంబున శోకసంవిగ్నమానసుండును విషాదవిహ్వలుండును బరమకరుణా
భరితుండును నై శరశరాసనంబులు విడిచి కన్నీరు దొరంగ నూర కున్నసవ్య
సాచిం జూచి మధుసూదనుం డి ట్లనియె. 189

క. దెప్పరపుఁజోట నీ కీ, యొప్పనివిధ మెచటనుండి యొదవెను వినుమీ
చొప్పివేకులయది యిది, దప్పించును సద్గతియు నుదాత్తయశంబున్. 190

వ. అని మఱియును. 191

---

1 బడయ నెత్తుటఁ.

తే. తగునె యర్జున [1]యీ పెంటితనము నీకు, దండివై లెమ్ము మనసు వేదఱిమి విడిచి
యనిన న ట్లున్న భంగిన యల్ల నిట్టు, లనియె నాతండు పుండరీకాక్షుతోడ. 192

సీ. అక్కట పూజార్హ్ లగు ద్రోణభీష్ముల నమ్ముల నొప్పింప నగునె చెప్పుమ
మాన్యులఁ జంపుట [2]మగపాడి గాదు భిక్షాశనం బైన నత్యంతసుఖము
కడఁగి యెవ్వారిఁ జంపఁగాఁ బెద్దబ్రదు కయ్యునూహింప బ్రదుకు గాకుండు నాకు
విను మట్టిధృతరాష్ట్రతనయులు గారె యీ యొడ్డిన మొనలలో నున్న వార
ఆ. లింద్రియములనెల్ల నివురంగఁ జేయుచు, నడరుశోకవహ్ని యాఱి నేర
దింద్రపదవి నేరె నేనియుఁ గావున, భండనంబు నేయ కుండువాఁడ. 193

వ. ఎల్లభంగుల గురుజనంబుల నొప్పించుటకుం జాల వారిని గెలిపించుటయును
మనము వారల గెలిచినవారల మగుటయు ననునీరెంటియందును బెద్ద మే
లెయ్యెది యేను గార్పణ్యదోషోపహతస్వభావుఁడను ధర్మసమ్మూఢచేతస్కుం
డను నై నిన్ను శరణు సొచ్చి యడిగెద నీశిష్యుండ నగునన్ను శాసింపు మనిన
విని కలకల నవ్వి నారాయణుండు నరున కి ట్లనియె. 194

చ. వగవఁగ నేమియుం దగనివారికి నై హృదయంబు గుందఁగా
వగచెదు బుద్ధిమాటలును వారిరి నాడెదు నీవు పండితుల్
వగతురె యున్న వారికి నవశ్యవిధేయతఁ జన్న వారికిం
దెగు వగ లెల్లఁ జిత్తము ప్రదీప్తవివేకమయత్వ మొందినన్. 195

వ. అని పలికి పార్థునిం బరమజ్ఞానంబునకుఁ గారణంబు లగువాక్యంబులు వినుటకుం
జొనిపి యిద్దేహంబునందు బాల్యంబు యౌవనంబు వార్ధకంబు ననం గలుగు
నవస్థలం బొందినట్లు జీర్ణంబు లైనవస్త్రంబులు విడిచి నూతనంబు లైనవానిం
గైకొనినచాడ్పుననుం గాని దేహాంతరగమనం బాత్మహానిం జేయ దనియుఁ
బుట్టువుఁ జావు ననునివి లేమిం జేసి శరీరంబువోలె శస్త్రచ్ఛేదనంబు మొద
లైనవికృతికారణంబులకు నాత్ముండు లోను గాఁ డనియు నప్పురుషుండు
నొప్పించువాఁడును నొప్పింపంబడియెడువాఁడును గాఁ డనియుం జెప్పి మఱి
యు ననేకవాక్యంబుల నాత్మకు నభావంబును శరీరంబునకు భావంబును గలుగమి
దెలిపి యాత్మతత్త్వంబు శాశ్వతం బగుట యెఱింగించి యి ట్లనియె. 196

శ్రీకృష్ణుఁ డర్జునునకుఁ దత్త్వజ్ఞానోపదేశంబు సేయుట.

ఆ. ఇట్టు లగుటఁ జేసి యెవ్వరిదెసకు శో,కంబు బొందఁ గారణంబు లేదు
జీవుఁ డెల్లభంగిఁ జెడియెడువాఁడుగాఁ, దలఁచితేని వగవవలదు మున్న. 197

క. పురుషుఁడు సెడు ననువాఁడును, బురుషుఁడు సెఱుచునని పలుకుపురుషుండును న
య్యిరువురు నవివేకుల య,ప్పురుషుఁడు సెఱుపండు సెడఁడు భుజవీర్యనిధీ. 198

క. పురుషుఁ డన వే ఱొకండే, పురుషోత్తముఁ డైనయేన పురుషోత్తమతా

---

1 యీ పేదతనము. 2 మానినఁ జాలు భిక్షా.

స్మరణకుఁ బురుషత్వం బను, మెర మెరగలదదియ కాదె మెయికొనుఁగ్రియకున్.
వ. అని వెండియు వివిధవాక్యంబుల నాత్మునకు బాధ్యబాధకత్వంబులు లే కునికి
వివరించి విష్వచ్చునకుం గృపాశోకంబులకు మూలంబు లగునహంకారంబులు
వారించి యతనికి రణోత్సాహంబునకుం గారణం బైనస్వకర్మావలంబనంబు పద
లం దగమి దెలియుటకు వలయువాక్యంబులు పెక్కు లుపన్యసించి. 200
క. సమరంబు రాజులకు ను,త్తమకర్మం బది యపావృతస్వర్గద్వా
రము సుమ్ము లెమ్ము దగఁ గ,య్యము సేయుము దీని కేల యనుమానింపన్.
క. ఫలములయెడ బ్రహ్మార్పణ, కలనపరుం డగుచుఁ గార్యకర్మము నడపఁ
వలయుం ద త్త్వజ్ఞానము, తలకొనినం గర్మశమము దానై కలుగున్. 202
వ. అని మఱియు నీదృశంబు లగువాక్యంబు లనేకంబు లనుగ్రహించుచు వివిధ
ప్రకారంబుల వికల్పించి విజయుం డడిగినవాని కెల్ల సదుత్తరంబు లిచ్చి సం దే
హంబు నాపుచు. 203
క. [1]వైరమున నులిచి త్రెంపక, కారాకులు డుల్లినట్లు కర్మము లెల్లం
దార పెడఁబాయవలయుట, సారకృపం దెలియఁ జెప్పె శౌరి యతనికిన్. 204
వ. ఇవ్విధంబునం జెప్పిన విని కవ్వడి సముత్థితుండై జగన్నాథున కిట్లనియె. 205
మ. అతిగుహ్యం బిది నీవు భూరికృప నీయథ్యాత్మముం గానఁ జే
సితి నా కిమ్మెయి విన్కిఁ గొంతభ్రమ వాసెఁ యోగిహృద్ధ్యేయ మై
యతులైశ్వర్యవిభూతి నొప్పుభవదీయం బైనరూపంబు సూ
చుతలం పెత్తెడు బోలునేని దయఁ జక్షుఃప్రీతిఁ గావింపవే. 206
వ అనిన విని యచ్యుతుం డతని కిట్లనియె. 207
క. నానాస్ఫుటవర్ణంబులు, నానాభంగులును గలుగునారూపములో
నానాశ్చర్యవిధంబులు, గానఁగ నగుఁ జూపెదం బ్రకాశస్ఫూర్తిన్. 208
క. వినుమానుషచక్షుర్గతి, గనుఁగొన శక్యంబు గాదు గావున దానిం
గనుట కయి దివ్యచక్షు, ర్జననం బొనరింతు నీకు శత్రువిచారీ. 209
వ. అని యతనికి దివ్యదృష్టి యొసంగి యోగీశ్వరేశ్వరుం డైనయాలక్ష్మీశ్వరుండు
దనదివ్యరూపంబుసూపె నావిశ్వరూపునిదివ్యతేజంబు సహస్రసూర్యప్రభానిభం
బనుటయుం జాల కుండుం గావున వాక్కుల్వం గొలఁది గా దట్టిమహామూర్తిఁ
గనుంగొని ధనంజయుండు విస్మయరోమహర్షణప్రహర్షోత్కర్షంబులతో దండ
ప్రణామంబులు సేసి నిలిచి కేలు మొగిడ్చి యి ట్లనియె. 210

అర్జునుఁడు శ్రీకృష్ణనివిశ్వరూపంబు గనుంగొని స్తుతించుట.

సీ దేవ నీ దగుదివ్యదేహంబునందు సురాసురగంధర్వ లాది గాఁగఁ
గలదేవయోనులుఁ గమలాసనుండును సచరాచరం బైనజగము నాకు

1 భారమున.

దోఁచె మొగంబులు దోర్దండములును బాదములుఁ గన్నులు ననేకములుగంటి మకుటాదిభూషణనికరంబుఁ జక్రగదాద్యాయుధములు మాల్యాంబరములుఁ

ఆ. బెక్కు గానవచ్చె నక్కజ మైయిది, నడుము మొదలు దుది యనంగరాదు
తేజ మప్రమేయ దేదీప్యమాననిర్వికృతిమహిమ దుర్నిరీక్ష్య మయ్యె. 211

క. జగములకు నాదికారణ, మగుపరమజ్ఞేయ మీవ యని కనియెద భూ
గగనదిగంతర మంతయు, నగణితమూర్తీ భవన్మయం బై తోఁచెన్. 212

వ. చంద్రార్కులు లోచనంబులుగాఁ గలిగి దంష్ట్రాకరాళంబు లైననీముఖంబులు ప్రజ్వరిల్లుచున్న యవి నిన్ను రుద్రాదిత్యమరుద్వసువులు ప్రవేశించెదరు సంఘంబు లై వచ్చి మహామునులు ప్రస్తుతించెదరు సిద్ధసాధ్యవియచ్చరులు వెఱఁగంది వీక్షించెద రిట్లు దీప్తోగ్రం బగుభవదీయదివ్యరూపంబు గనుంగొని నాకు విభ్రాంతి వొడమి ధృతి దూలి సుఖంబు వడయనేరక చిక్కువడి యున్న వాఁడఁ బ్రసన్నుండ వగుము రక్షింపుము. 213

మ అనలజ్వాలలు పర్వనీముఖములం దాథార్తరాష్ట్రీప్రజం
బును భీష్మాదులు నిద్దెసం గలుగునీభూపాలలోకంబు గ్ర
క్కున నొక్కుమ్మడి వచ్చి చొచ్చెదరు నాకుం జెప్పవే యెవ్వరో
యని శంకించెద నిన్ను భూరికరుణాయత్తైకచిత్తుండ వై. 214

వ అనవుడు నపరమేశ్వరుం డేనులోకక్షయకర్త యగుకాలుండ నిచ్చో జనసమాజ [1]సమాహరణంబునకుఁ బ్రవృత్తుండ నైతి నీవు సంపవలయు ననిలే దీగురు భీష్మాదు లెట్లును లేకుండువార నాచేతం జచ్చినవీరి నెల్లను జయించినవాఁడ వగుటకు నిమిత్తమాత్రమ్ము గమ్ము లెమ్ము రాజ్యమ్ము నైకొను మనిన విని వడవడ వడంకుచుం జేతులు మొగిడ్చి గద్గదకంఠంబుతో గాండీవి యిట్లనియె. 215

తే. అంబుపవమానసూర్యచంద్రానలాది, వివిధతత్త్వంబులును నీవ విశ్వలోక
సంప్రవర్తనకరుఁడవు శాశ్వతుండ, వచ్యుతుండవు పుండరీకాక్ష నీవు. 216

క. నిను నెఱుఁగ కుండి యాదవు, డని సఖుఁ డని మేనబావ యని[2]యే సభలో
జనములు సల్లాపంబులు, నొనరించుచు మేల మాడు చుండుదు నెపుడున్. 217

తే. మఱియుఁ బెక్కులు లోకసామాన్యభంగు, లాచరించితి నీదెస నంతవట్టు
దల్లిదండ్రులు ప్రజలకుఁ [3]దప్పుదారు, లెల్ల సైరించునట్లు సహింపవలయు. 218

వ. అని సంప్రార్థనంబు నేసి పార్థుండు వెండియు ని ట్లను నదృష్టపూర్వం బై నభవదీయరూపంబు గనుంగొనం బడయుటం బ్రమోదంబును బిట్టు చూచిన వెక్కసంబును హృదయవ్యథయునుం బుట్టి యున్న యది నీతోంటిసామ్యాకారంబు గైకొని నిలిచి నాకు నాహ్లాదంబు నేయుము. 219

---

1 సంహారంబునకుఁ. 2 యేను సభా, జనములు: యేను సభలో జనములు. 3 దప్పుదాల్చి, నెల్ల.

చ. అనుడు దయార్ద్రచిత్తుఁ డగునప్పరమేశ్వరుఁ డక్కిరీటి కి
ట్లనుఁ దప మాచరించి నిగమాధ్యయనం బొనరించి కానరా
దనఘ మదీయదివ్యపరమాకృతి వేర్చినయేకభ క్తిభా
వనమునఁ దోఁచు దీని జనవర్గము గానదు నీక చూపితిన్. 220

వ. నీకు హృదయవ్యథం బొంద నేల మూఢత్వంబు విడిచి విగతభయుండ వై సం
ప్రీతచేతస్కుండవు గ మ్మని చెప్పి పూర్వప్రకారరూపంబు దాల్చి నిల్చినం
గనుంగొని కాంతేయుం డాసామ్యరూపంబు సూచి సచేతనత్వంబు నొందితిఁ
బ్రకృతిస్థుండ నైతి నని పలుకుటయు వాసుదేవుండు మత్కర్మపరుండును మద్భ
క్తుండును నైనవానికి నన్నుఁ బడయ వచ్చు నని యతని నాశ్వాసించి. 221

తే. అతఁడు మఱియును బ్రహ్మవిద్యాన్వయమునఁ
దనకు సంసిద్ధ మైనట్టిదాని నెల్ల
నడుగఁగా నమ్మహాత్ముఁ డత్యంతకరుణఁ
దెలియఁ జెప్పుచు హృదయసంచలత మాన్పె. 222

వ. ఇవ్విధంబునఁ బార్థున కుపనిషద్గర్భితం బగుగీతంబు సేసి మనసుకపటు వాపి
వివేకంబునకుం జేర్చ గలిగించి కృష్ణుం డీగుహ్యాతిరహస్యజ్ఞానం బుపదేశించితి దీని
నెఱింగికొని నీ కెట్లు సూడం బోలె నట్లు ప్రవర్తింపు మనుపలుకు పలికి యింత
కంటెం బరమరహస్యం బొక్కటి నెప్పెద వినుమని యతని కిట్లనియె. 223

తే క్రందుకొనుసర్వధర్మవికల్పములను
నెడల విడిచి దృఢంబుగ నే కొకండ
శరణముగ నాశ్రయింపుము సకలదురిత
ములకుఁ దొలఁగింతు నిన్నుఁ బ్రమోద మొంద. 224

వ. ఇప్పరమోపాయంబు. 225

క. నియతియుఁ దపమును నీదెస, భయభక్తులుఁ గలిగి నాకు భక్తుం డై ని
శ్చయనిపుణుఁ డయినవానికిఁ, బ్రియమున నెఱిఁగింపు వలదు పెఱవారలకున్.

వ. అని వెండియుఁ బుండరీకాక్షుండు నాచెప్పినయది లెస్సగా నాకర్ణించితే నీ
యజ్ఞానసమ్మోహం బంతయుం బాసెనే యనవుడు నర్జునుండు. 227

ఉ. మోహతమంబు వాసెఁ దుది ముట్టిననీదు ప్రపత్తి వీతసం
దేహుఁడ నైతి గాఢపరిదీప్తమహాకృతిఁ గాంచి బోధస
న్నాహనిరామయస్థిరమనస్థితిఁ బొందితి సర్వలోకని
ర్వాహవినోద నీవిమలవాక్యముచొప్పున నెల్లఁ జేసెదన్. 228

వ. అని పలికి యప్పరమపురుషునకు సభక్తికసాష్టాంగదండప్రణామంబుసేసి పార్థుండు
కృతార్థుండై ధృతాయుధుం డయ్యె నని చెప్పి సంజయుండు వెండియు నిట్లనుం
గురుకులేశ్వరా యేను మునిగణేశ్వరుం డైనపారాశర్య కారుణ్యంబునఁగృష్ణారు

నులయద్భుతపుణ్యసంవాదంబు వినుటకు మహాయోగీంద్రహృదయానందకరుం
డైనయద్దేవునిదివ్యరూపంబు గనుటకుం బాత్రభూతుండ నైతి నమ్మహాత్ముండు
దనమధురవాక్యంబుల నుపదేశింప నత్యంతగుహ్యం బైనయోగప్రకారంబు
విశదంబుగా ననుసంధించితి నమ్మహానుభావులసంభాషణంబులు నవిశ్వేశ్వరూపుని
మహనీయాకారంబునుం దలంచి తలంచి యచ్చెరు వందుచుఁ బ్రియం బందుచు
నుండుదు నని మఱియును. 229

తే. అధిప యోగీశ్వ రేశ్వరుం డైనకృష్ణుఁడును ధనుర్ధరవర్యుఁ డర్జునుఁడు నెచట
నిలిచి రచ్చట విజయంబు నీతి సిరియు, భూతి నిత్యంబు లగు నిది నాతలంపు.

వ. అనిన విని ధృతరాష్ట్రుం డి ట్లనియె. 231

క. ఇవ్విధమున నాయితఁ మై, క్రొవ్వెలరారంగ నిలిచి కురుపాండవులం
దెవ్వరు మును గడఁగిరి రణ, మెవ్విధి నూలుకొని చెల్లె నెఱిఁగింపు తగన్. 232

భీష్ముని ప్రథమ దివసయుద్ధము.

వ. అనుటయు సంజయుం డతని కిట్లనియె భవదగ్రనందనుం[1]డత్యంతోదగ్రవ్యగ్రుం
డై యాగ్రహంబునం బనిచినం బ్రకటదోర్గర్వదుర్దముం డగుదుశ్శాసనుండు
పురికొలుపం గురుసైన్యంబులు శంఖభేరీమృదంగాదినిస్వనమ్ములు సెలంగ గాంగే
యుండు దొలుతం గదలఁ [2]గేతుశోభాభిరామం బగుచు నుద్దామగతిం గవిసినం
గనుంగొని. 233

ఉ. పాండునృపాలనందనులు పావని మున్నుగ నేచి యప్డు భీ
ష్ముండు గడంకమై నడచుచోటికిఁ జక్కటి గాఁగఁ ద్రోచి యొం
డొండ కడంగి నేన తమయబ్బున కుబ్బఁగ నన్యసైన్యవే
దండముఖాంగముల్ వ్యణవితోసముగాఁ గొని నిర్వికారు లై. 234

వ. ఉరవడించుసమయంబున. 235

క. ఘనతరగర్జాధ్వనులును, ఘనపథ మఖిలంబుఁ దూఁటుకట్టెడుతూర్య
స్వనములునుం గబళించుచు, ననిలతనయుసింహనాద మడరెం బెలుచన్. 236

వ. ఇట్లు ప్రతిభటకురంగమాతంగంబులగుండియ లవియ నందంద యార్చి పేర్చిన
భీము నెదిర్చి దుశ్శాసనుండును దుర్ముఖుండును దుష్ప్రధర్షణుం
డును వివింశతియు వృషసేనుండును చిత్రసేనుండును వికర్ణుండును బురుమిత్రుం
డును దుర్యోధనుచూడ్కికి వేడ్కసేయుచుం దాఁకిన. 237

క. ఉద్యతు లై కవలును ధృష్టద్యుమ్నుఁడుఁ గడఁగఁ దోన సౌభద్రుండుఁ
మాద్యద్గతిఁ గవియుడు నేకోదోద్యోగత ద్రౌపదీసుతోత్కర మడరెన్. 238

వ. ఇవ్విధంబున వృకోదరునకుం దలకడచి తాఁకి వజ్రనిభమ్ము లగువాలమ్ములు శైలో
పము లగుశరపవీరులపయిం గురియ నక్కుమారవర్గంబు ననర్గళప్రసారం బగు
శరాసారంబుల వారలఁ గప్పె నట్టియెడం గొండొకసేపు. 239

---

1 డత్యంతోదగ్రుండై దురాగ్రహంబునం. 2 గేతుశోభాభిరామంబుగా నుద్దామ.

క. ఆచ్చవడి యుభయబలములు, నచ్చెరువుగఁ జిత్రరూపుల ట్లుండ శర
ప్రోచ్చలితచండదీప్తిస,ముచ్చయములు పెలుచఁ బరఁగె ముసుఁగువడంగాన్.

క. పదపడి దుర్యోధనుఁ డు,న్మదుఁ డై తఱుమంగ ధర్మనందనుఁడు జయా
స్పదముగఁ బురికొల్పఁగ బె,ట్టిదముగ నొండొంటిఁ దలపడియె సైన్యంబుల్.

సీ. కప్పారు రేణువు గమలాప్తబింబంబు రాహుమండలమున రమణఁ గప్పుఁ
దెల్లనిరజము శోభిల్లు సంగ్రామరంగమునకుఁ దగుమేలుకట్టునట్లు
ఖచరకాంతలయలకములందుఁ గెందూళి యళులపై పుప్పొడి ననుకరించు
నడరి పచ్చనిపాంసు నమరు దిశాభిత్తి తలములఁ గనకంపుదగడుపగిదిఁ

తే. బొండవానీకమును గురుబలము నొక్క,పెట్ట రథగజహయభటాభీలచటుల
గతిఁ బరిచ్ఛిన్నసంగరక్షితితలముగ, వీఁక బెరసినయత్తోలుతాఁకునపుడు. 242

మ. కరిఘంటానిచయస్వనంబులుఁ దురంగస్ఫీతహేషాసము
త్కరనాదంబులు హేతిపంక్తిపటుసంఘట్టోత్థరావంబులున్
ధరణీభాగనభోంతరం బడరి యుద్యత్తూర్యనానాధ్వని
స్ఫురణం బేమియుఁ దోఁప నీవ మొనలఁ భూపాలచూడామణీ. 243

వ. తదనంతరంబ. 244

క. కరికరశీకరతురగో,త్కరలాలాజాలరక్తధారాఘటలీ
పరిషిక్తం బై సంగర,ధరణీరజ మడఁగె నద్భుతం బలరారన్. 245

క. కురుపాండవసైన్యంబుల, దోర లడియాలముల నొప్పుతో మెఱయుసము
ద్ధురవీరధ్వజములఁ బొలి,చిరి శౌర్యస్ఫూర్తి మూర్తి సేకొన్న క్రియన్. 246

వ. అట్టియెడ. 247

క. మీతండ్రి భవత్సుతులకుఁ, జేతోముద మొదవఁ గడఁగి సేన మిగిలి ప్ర
ద్యోతనుఁడు నభోమధ్యస్ఫీతుం డైనట్లు వెలిఁగె భీషణమూర్తిన్. 248

వ. ఇట్లు మెఱసిన. 249

ఉ. అర్జునుఁ డప్డు భీష్ముఁ గని యగ్గలికఁ గుణారావసంగమ
స్ఫూర్జితదేవదత్తరవ శోభితుఁ డై రణకేళికాతుకా
వర్జితచిత్తవృత్తి ననివార్యపరాక్రమలీలఁ దాఁక న
త్యుర్జితరౌద్ర మయ్యె బహుళోగ్రమహాస్త్రగతాగతంబులన్. 250

తే. తఱిమి సాత్యకి కృతవర్మఁ దాఁక నతఁడు
నేచి మార్కొన నిరుమేను పూచి యొప్పు
మిగులుమోదుగుమ్రాకులపగిది గాఁగ
నడరె మార్కొన్న రెండువాలంపగములు. 251

చ. మదమునఁ గోసలేంద్రు నభిమన్యుఁడు దాఁకిన నాబృహద్బలుం
డెదిరి కడంగి సూతుఁ బడ నేసి హయంబులఁ జంపఁ జూడ్కిఁ గెం

పొదవఁగఁ బార్థసూనుఁడు మహోగ్రత నట్టుల చేసి కేతనం
బు దునిమి విల్లు ద్రుంచి శరపూరితగాత్రునిఁ జేసె నాతనిన్. 252

తే. భీమసేనునిపై మనభీష్ముఁ డలుక, నడరె నక్కురుముఖ్యుల యస్త్రశస్త్ర
కాశలంబులు సూడ నక్కజము లైన, నచ్చెరువు నొంది సేనలు పిచ్చలింప. 253

సీ. వీఁకమై నకులునిఁ దాఁకి దుశ్శాసనుఁ డత్యుగ్రబాణచయమునఁ బొదివె
నక్కుమారుఁడు దరహాసాభిరాముఁడై భల్ల మొక్కటి దొడ్డి విల్లు దునిమి
యే డ్డెఱ నిరుపదియేనుదూపులు వడి నడరింప రయమున నతఁడు నొండు
విల్లెత్తికొని శరవితతి నంతంతన నఱికి పాండవకేతనంబు ద్రుంచె
తే. దుర్ముఖుఁడు సహదేవునితోడఁ దొడరి, మెఱుఁగువాలమ్ము లేసిన నుఱుక యాతఁ
డన్నియును మగిడించి రథ్యములనొంచి,యతనిసారథిఁ దెగటార్చి చూర్చిపేర్చె. 254

చ సరభసుఁ డై యుధిష్ఠిరుఁడు శల్యునిఁ దాఁకుడు నాతఁ డమ్మహీ
శ్వరుమహనీయచాప మనివారణఁ ద్రుంచిన నొండువిల్లు భీ
కరతరశీఘ్రలీలఁ గొని కన్నుల నవ్వుచుఁ బొండవాగ్రజుం
డరిబల ముక్కు దక్క వడి నాతనిపైఁ గురిసెఁ శితాస్త్రములన్. 255

సీ. ఏచి ధృష్టద్యుమ్నుఁ డేడ్డెఱ ద్రోణుపై నడరిన నవలీల నాతఁ డతని
ఘనశరాసనముఁ ద్రిఖండంబుగాఁ జేసి నారాచ మొక్కటి నాఁటి మేన
వేఱొక్కవి ల్లెత్తి వెసఁ బదునాలుగు శాతబాణములఁ బొంచాలసుతుఁడు
గలశజు నేసె మాగధసహదేవుండు భూరిశ్రవునిఁ దాఁకి భుజశిఖరము
తే. మెఱుఁగుటమ్ముల నొంచిన నుఱుక యతఁడు
వానియుర ముగ్రశరమున వ్రయ్యఁ జేయ
వార లిరువురు వృత్రుండు వాసవుండుఁ
బోలెఁ బోరిరి సేనలు వొగడుచుండ. 256

తే. ధృష్టకేతుండు కారవోత్కృష్టుఁ డైన
బాహ్లికుని మాఱుకొని తీవ్రబాణనవక
మేసె నాతండు లాఘవ మెసక మెసఁగ
ఘనశరంబులు పదినవకములు గురిసె. 257

క. అచలనిభుఁ డగునలంబసుఁ, బ్రచలితభూభాగుఁ డగుచుఁ బఱతెంచి ఘటో
త్కచుఁడు దలపడిన నారజ,నిచరేంద్రులపోరు కీర్తనీయం బయ్యెన్. 258

సీ. గర్వంబు మెఱయ శిఖండి యశ్వత్థాను నెదిరిన నాతండు మద మెలర్ప
నారాచ మురమున నాటింప నొచ్చియు ద్రుపదనందనుఁ డతిక్రూరశరము
దద్వక్షమునఁ గీలితము నేసె భగదత్తుఁ డుఱుక విరాటుపై నురవడించి
కదిసిన గగనంబు గప్పె బాణాసారయుగమును బెరసి మహోగ్రభంగిఁ

తే. నైకయూథీశుఁ డగుబృహత్క్షత్రవిభుఁడు
గృపుఁడుఁ దలపడి యొండొరుకేతనముల
హరుల ధనువులఁ దునిమి నిష్ఠురకృపాణ
దారుణాకారు లై యరదములు డిగిరి. 259

ఉ. అట్టియెడం గనుంగొని జయద్రథుఁడుఁ ద్రుపదుండు వచ్చి యా
కట్టుపఁకాసు లిద్దఱకు గ్రక్కున నడ్డము సొచ్చి యొండొరుఁ
బెట్టుగఁ దాఁకి తీవ్రశరపీడితదేహులఁ జేసి రెట్టిలా
వెట్టిపరాక్రమస్ఫురణ యెట్టిరయం బని పిచ్చలింపఁగన్. 260

ఉ. మన్యుసముజ్జ్వలుండు నభిమానియు నై నవికర్ణుఁడుఁ యుథా
మన్యుఁడు నేచి యొండొరుల మార్కొని రౌద్రరసం బలోకసా
మాన్యము గాఁగ నష్టశితమత్సరముల్ మెఱయంగఁ బోరి ర
న్యోన్యనిశాతసాయకనిరంతరవర్షములఁ ముసుంగుచున్. 261

ఆ. ధరణినాథ చేకితానుండు గడఁగి సుశర్మఁ బాద నిశితశరచయంబు
గురియ నితఁడు నతనిఁ గ్రూరాస్త్రనికరసం,పిహితగాత్రుఁ జేసి వేర్చి యార్చె

క. శకుని ప్రతివింధ్యుఁ దాకిన, బ్రకటబలుం డాయుధిష్ఠిరప్రియసుతుఁ డు
ద్భటకుటి యగుచుఁ గవిసెను సిం,హాకిశోరము గజముఁ బొదువున ట్లతనిపయిన్.

తే. భీమనందనుఁ డగుశ్రుతసోముఁ గడిమిఁ
దాఁకెఁ గాంభోజనృపతి సుదక్షిణుండు
వార లిరువురు నొండొరుం గ్రూరబాణ
జాలముల నెట్లుఁ దెరలుపఁ జాల రైరి. 264

ఉ. అంతకవిక్రముండు మహిమాస్పదమూర్తి భుజంగకన్యకా
సంతతకీర్తనీయబలశాలి గిరీటితనూభవుం డిరా
వంతుఁడు భానుగర్వధనవంతు శ్రుతాయువు దాఁకె వార ల
త్యంతరయంబునఁ విరథు లైరి పరస్పరబాణఘట్టనన్. 265

సీ. విందానువిందులు గ్రందుగ వెసఁ గుంతిభోజుని నాతనిపుత్త్రుఁ దాఁకి
రాపురజిత్తు బాణాసారమున విందుఁ బొదివె నుగ్రతఁ గుంతిభోజుఁ డేయు
తూపులు పెనుగద దొలఁగంగ జడియుచు ననువిందుఁ డతనిపై నడరెఁ బెలుచఁ
నైకేయు లేవురు గాంధారరాజు లేవురతోడఁ గ్రూరసంగర మొనర్చి

తే. రుత్తరునిమీఁద నీతనయుండు దీర్ఘ,బాహుఁ డురవడిఁ గదిసి యుత్సాహలీల
నెఱపె నకులాత్మజుఁడు శతానీకుఁ డేచి, వడి నులూకునిఁ దలపడి కడిమి మెఱసె.

వ ఇవ్విధంబున వెండియు రెండునేనలం జేయంగలదండిమగ లొండొరులం దాఁకిన నధికసంరంభద్వంద్వయుద్ధంబు సిద్ధచారణభేచరులుసూచి పొగడుచుండ నిగిడి చతురంగంబులుం దనతనజాతిం బదులు పదులును నూఱులు నూఱులును

వేలు వేలును బెక్కులు పెక్కులునుం దలపడి యొడనెడం గలయ్ బెరయం
గ్రమంబున సందడికయ్యంబు నూలుకొనినఁ గ్రందునం దమకించి యుభయ
సైనికు లున్మత్తులగతిం గవియ బాణంబులుఁ గృపాణంబులుఁ గరిదంతంబులు
నరదంబులనొగలు నొండొంటిం దాఁకి తుత్తుమురు లయినతుములంబుకతన
భయంకరం బగునతిసంకులంబున సామజవాజిరథంబులయుర్వడికి నోసరింపని
కాలుబలంబులు నుత్తుంగమాతంగస్యందనసందోహంబులపయిం బఱపు [1] రావు
తులును గరటిఘటావిఘటనంబుగావించురథికులును నిది యది యనక నెల్లబలం
బులం జొచ్చినమొగంబునఁ బిందఱవందఱ నేయుగజారోహకులు నగుచు నిర్మ
ర్యాదంబుగాఁ బెనంగుసైన్యద్వితయంబు మందరక్షుభితాంబుధిచందం బగు
టకుందగియుచ్చిపోయెడుశరంబులు నిరుమెయిఁ గెలిచినకుంతఋష్టికాదులును
బ్రవాళజాలంబులుంబోలెఁ బొలుపు మిగులుచుండ విశిఖంబులు ముఖంబులఁ
బెట్టు నాటిన జిట్టునం దిరుగుశుండాలంబులు ప్రళయకాలంబున సురగరువలిచే
దిర్దిరం దిరిగెడుకులనగంబులఁ గ్రేణిసేయఁ గరవాలగదాభల్లప్రముఖంబు లగు
శస్త్రాస్త్రంబులఁ గుంభికుంభతురంగముఖభటకపాలాదు లవియుచప్పళ్లును వివి
ధాయుధప్రహతుల నొఱలుహారినరనాగంబులరావంబులును దారుణప్రకా
రంబున దిక్తటదారణంబునేయుచుం జెలంగఁ జేయు దునిసినం దక్కటిచేతం
గైదువు గొని కవియువారును గాలు దునిసిన నెవిరిమీఁదికి లంఘించువారును
దలదునిసినం దారు మును గ న్నిడినవారిం బొడిచి పడువారును దెగిపడియు
నవ్వుగఱచుటయును బొమముడి వడుటయును సడలనితలల నొప్పువారును
మావంతులు నేనుంగులు వికలంబులై నసమీపనర్తులవాహనంబుల సనూహో
ణంబు నేసిపరాక్రమించువారును నొచ్చియు నీడంబోక చెలులకుం జుట్టంబులకు
నడ్డపడువారును మార్బలంబునం జేరి చుట్టం బని తప్పింపక నొప్పించువారును
సుభటులు సొచ్చి చెండిన వండం దఱిగిన ట్లుండువేదండహయచయంబులును
నాశ్వికులు [2]పైకొని మీఁదిమానిసులం దునిమిన మ్రోడుపడురథంబులును రథ
నేమిఘట్టనంబున దట్టంబు లగుపదాతిగాత్రంబులును నిభంబులు వొదివి నేలతో
వ్రేసియుఁ గాలం జమరియుఁ దూలవైచియుఁ గొమ్మల గ్రుచ్చి యొత్తియు బారి
సమరిన వికటాకారంబు లగుఘోటకంబులు నై ఘోరభంగి యగుసంగరంబు
సెల్లు చుండ మధ్యాహ్నసమయంబున. 267

భీష్ముఁడు దుర్యోధనప్రేరితుం డై విజృంభించి పాండవవీరుల నొప్పించుట.

సీ. మనుజేంద్ర వినుము నీతనయుండు వనుపంగ దుర్మఖకృపకృతవర్మద్ర
పతివివింశతులు విస్ఫారబాణార్చులఁ బంచాగ్ను లనుబోలెఁ బ్రజ్వరిల్ల
తనకైలంకులఁ గోలుతల సేసి తఱుమంగఁ దాలకేతువు మహోత్సాలమూర్తి

---

1 రాహుతులును. 2 పొదివికొని.

నాభీల మైక్రాల నడరి పాండవసేనఁ దఱిసి మందాకినీతనయుఁ డేచి
తే. చేదిపాంచాలకేకయు లాది గాఁగఁ, గల్గుభూపాలకోటిమొగ్గరము లెల్లఁ
గలఁగఁ దిరుగుడువడ[1]నోరగిలఁగఁ బెల్ల,గిల్లఁ దల్లడపడ రణక్రీడ సల్పె. 268
క. పాయ వడఁ [2]జొచ్చు గుంపులు, సేయును మలఁకలఁ జరించి చించును గోణ
వ్యాయామగతుల వలయము, లై యుండం దిరిగి కలఁచునరిసై న్యంబున్. 269
క. డొల్లెడుతలయును దునిసెడు, విల్లును ధర కొఱుగు మేను వెఱఁగెడుసిడముం
బెల్లు దొరఁగునెత్తురు నై, పల్లటిలం దొడఁగె నపుడు పాండవబలముల్. 270
వ. ఇట్లు ప్రళయకాలతాండవంబునం బ్రచండమూర్తి యగునట్టమూర్తియుంబోలె
విజృంభించినభీష్ము మార్కొనుమగలులేకపాండవసైన్యంబు బెండువడియున్నయె
డ నభిమన్యుండు గనకవర్ణతురంగంబులుం గర్ణికారధ్వజంబును మెఱయందాఁకి.
సీ. శల్యు నారాచపంచకమున నొప్పించి యొకకోలఁ గృతవర్మయురము నొంచి
క్రూరభల్లమున దుర్ముఖసూతుతల ద్రుంచి తఱిమి వివింశతిధనువుఁ దునిమి
వెడఁదయమ్మున నేసి వెండియు మూఁడువాలికయమ్ము లొడలఁ గీలించి కృపుని
హయముల శరచతుష్టయతాడనమున నుబ్బడఁగించి భీష్మునై నడరి మేన
తే. విశిఖనవకంబు నాటించి వెగడుపఱిచి, వేర్చి యార్చిన సురకోటి పిచ్చలించె
మెచ్చి భీష్మాదు లెల్ల వివ్వచ్చు బోలు, నెక్కుడగుఁగాని యసదుగాఁ డీతఁ డనిరి.
చ. అమరతరంగిణీతనయుఁ డర్జుననందనసూతుఁ గేతుదం
డము నిరుమూఁడుదూపులఁ బడం గడు బెట్టిద మేసి యుజ్జ్వలా
స్త్రము లడరింపఁ గూడికొని తక్కటియేవురుఁ బెక్కు లమ్ము లొ
క్కమొగి రయంబునం గుడియఁగా గిరివోలె నతం డుదగ్రుఁ డై. 273
క. వారలశరవర్షంబులు, వారించుచు వేఱువేఱ వాలంపగముల్
వారలపైఁ గురియుచుఁ గుపు,వీరునితాలధ్వజంబు విఱుగఁగ నేసెన్. 274
ఆ తాటిసిడము విఱిగి ధరణిపైఁ గూలినఁ, బొండురాజసుతులబలము లెల్ల
నొక్కపెట్ట యార్చె నుక్కుఱి కౌరవ,సేనభోదుపిండు చిన్నఁబోయె. 275
తే. సింహనాదంబుతో భీమసేనుఁ డప్పు, డనుజతనయునిఁ జేకొని యరిబలంబు
దరలఁ దాఁకిన నతనియుత్తాలసింహ,కేతనము గూల్చె సురనదీసూతి యలిగి. 276
క. పవనజుఁడు మూఁడుశరముల, దివిజనదీసూను నేసి దృఢగతిఁ గృపుమే
నవియ నొకటఁ గృతవర్మని, యవయవతతి నెనిమిదింట నార్చుచు నేసెన్. 277
వ. మఱియు నమ్మారుతతనయుండు. 278
శా. మద్రేశుఁ వెగ డొంద నేసె నతనిఁ మన్నించుజోదుల్ ప్రతా
పోద్రేకంబున నొక్కపెట్ట రథవేగోద్ధీప్తు లై తాఁకినఁ
రౌద్రం బాకృతిఁ బొంద సూతహయగాత్రంబుల్ వెసం ద్రుంచి చం
చద్రక్తోదకవీచులం దడిపె నాశ్చర్యంబుగా నందఱున్. 279

---

1 నొడ్డగిలఁగఁ. 2 జొచ్చి గుంపులు సేయుచు మలఁకలఁ జరించి చించుచు.

వ. తదనంతరంబ సాత్యకియు ధృష్టద్యుమ్నుండును నేకయపంచకంబును విరా
టుండు నతనికొడుకులం దలకడచి యురవడించిన. 280
క. అందఱ మేనుల గంగా,నందనుఁడు శరత్రయములు నాటించెను శ
ల్యుం డాఁకె ను త్తరుఁడు గరి, సందోహముతోడ నధికసంరంభమునన్. 281
క. నిజఘటకు మిగిలి యు త్తరు,గజ మమ్మద్రిశరథము గదిసి తురంగ
వ్రజముపయి కడరి కడున,క్కజముగ వెస నేలఁ బెట్టి కాలం జమరెన్. 282
తే. శల్యుఁ డుగ్రకోపంబునశ క్తి యె త్తి, రయము మెఱయ వైరాటియురస్థ్సలంబు
దూఱ వైచిన నంకుశతోమరములు, విడిచి నడుమన చచ్చుచుఁ బుడమిఁ బడియె
క. మద్రేశుఁ డంత నిలుచక, రౌద్రంబున వాలు వెఱికి రయము మెఱయ న
త్యుద్రేకత డాసి యుఱికి, భద్రకరిం గరముఁ దునిమి పడవైచె నిలన్. 284
క. తనవిక్రమంబు నేనలు, వినుతింపఁగ నిట్లు నేసి వేగమ కృతవ
ర్మునితేరిపైకి లంఘిం,చెను శల్యుఁడు గిరికి డాఁటుసింగముభంగిన్. 285
చ. అనుజుఁడు వడ్డ శంఖుఁడు మహోగ్రహవృత్తిఁ గడంగి శల్యుపైఁ
దనరథరాజితోఁ గవియుదారుణదర్పముఁ జూచి దంతి ము
ట్టినఁ బరికాఱమొత్తము వడిం బఱతెంచినమాడ్కి నాపగా
తనయుఁడు లోనుగా రథికదంబము బిట్టడరెఁ సముద్ధతిన్. 286
తే. భీష్మ నంపఱ కోర్వక పెల్లగిల్లి, శంఖుతోడిరథావళిజలదపంక్తి
భూరిమారుతహతిఁ దూల పోవునట్లు, వఱచెఁ గని క్రీడియడ్డంబు వఱపెఁదేరు.
క. కొఱవియుఁ గొఱవియుఁ దాకిన, లెఱిగునఁ నర్జునుఁడు సురనదీసూనుఁడుఁ జూ
పఱు వొగడఁ దాకుటయు ని,ద్దఱదిక్కులసైన్యములును దలపడియె వడిన్. 288
వ. అంత నపరాహ్ణం బయ్యె నట్టియెడ. 289
క. కృతవర్మరథము డిగి య,ద్దతుఁ డై మద్రపతి ఘనగదామండితహ
స్తత మెఱయఁ గవిసి రథ్య,ప్రతతిఁ ధరఁ గూల్చె శంఖుబలము దలంకన్. 290
క. విరథుఁ డయి మాత్స్యపుత్రుఁడు, గరవాలము గొని రథంబు గ్రక్కున డిగి యా
తురత సురరాజనందను, నరదముమాటునకు నతిరయంబున నరిగెన్. 291
క. దిక్కులఁ దనబాణంబులు, పిక్కటిలఁగ నుల్లసిల్లి భీష్ముఁడు నరుతే
రక్కడ డించి ద్రుపదవిభుఁ, డుక్కఱిఁ దల్వేనమీఁద నురవడిఁ గవిసెన్. 292
వ. ఇట్లు గవిసి. 293
క. ఎండినయడవిఁ దరిగొని, మండెడుకార్చిచ్చుమాడ్కి మారి మసఁగిన
ట్లొండొరుఁ డేచి[1] హయవే,దండస్యందనపదాతితతిఁ బొడవడఁచెన్. 294
క. కేయము లేవురబలములు, నాకులతం బొంద మార్గణాసారమునం
జీకాకుపఱిచె భీష్ముఁ డ,నేకగతులఁ దనరథంబు నే డ్తెఱ మెఱయన్. 295
క. ఉఱుక విరాటుబలమ్ముపై, గొఱియలపిండునకుఁ గవియుకోల్పులక్రియ బి

---

1 క్రేసి.

ట్టఱఁ గవిసి నదీసూనుఁడు, సుఱుమూఁడె వియచ్చరులు వినుతి సేయంగన్. 296

తే. ఇట్లు పాండవసైన్యంబులెల్లఁ గలఁగి, యిక్కడక్కడఁ బడుచుండ నక్కజంపుఁ
గడిమి కచ్చెరువడి యొక్కకడకు వచ్చి, పాండుసూనులు నివ్వెఱపాటు నొంద

క. శాంతనవుఁడు దేజోదు,ర్దాంతుం డై నావెలుంగు ధర కెల్లను జా
లింతు నినుఁ డస్తశై లో, పాంతమునకుఁ జనిన నేమి యనిన ట్లుండెన్. 298

క. సోమాన్వయప్రదీపకుఁ, డీమెయిఁ దేజోవిశేష మెసకం బెసఁగం
గా మెఱయుట గనుఁగొని సి,గ్గై మఱువడుమాఁడ్కిఁ గ్రుంకె నర్కుం డంతన్.

తే. జలరుహాంబులు పాండవసైనికుల మొ,గంబుఁట్టుల విన్నసై కాంతి దఱిఁగె
వారిమనముల భీత్యంధకార మడరు,కరణిఁ జీకటి యొడ నెడఁ గవియు దెంచె.

వ. అప్పుడు గయ్యంబు సాలించి. 301

తే. ఉభయసేనలుఁ దమతమయునికిపట్ల, కరిగెఁ బాతపరాక్రమస్ఫురణమునకుఁ
గురువిభుండును దమ్ములుఁ బరమహర్ష, భరితహృదయులై యుండిరి భరతముఖ్య.

వ. అని సంజయుండు భీష్మాటోపంబు సెప్పె నని పలుకుటయుఁ దొలునాఁటి
కయ్యంబున గాంగేయుచేత న ట్లయినఁ బొండునందనులు పదంపడి యేమి సేసి
రని యడిగిన. 303

చ. నిగమశిఖావిహారమహనీయ మునీశ్వరభావనీయ స
ర్వగురుమహానుభావ మధురప్రకటాప్రతిమస్వభావ దే
వగణనిషేవ్య వారిగిరివాసవినోదవిభావ్య విశ్వలో
కగతవపుర్విశేషస్వర వికారవిదూరవిలాసభాస్వరా. 304

క. దూరాంతికదుర్గమవి,స్తార [1]సుగమసన్ని వేశతావదచలస
ర్వారంభక నిష్క్రియ సం, స్కారోజ్జ్వలవిశ్వసంప్రకాశనమూర్తీ. 305

మాలిని. నిరతిశయమహత్త్వోన్మేష నిర్ధూతదోషా
విరతిహృదయరమ్యావేశ నిత్యప్రకాశా
భరితభువనతేజోభవ్య యోగానుభావ్యా
స్ఫురితగుణనమశ్రీపుణ్య నైర్గుణ్యగణ్యా. 306

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తక్కనసోమయాజి ప్రణీతం బయిన శ్రీమహాభారతంబున భీష్మపర్వంబునందుఁ
బ్రథమాశ్వాసము.

---

1 నిగమసన్ని వేశ సారామలస, ర్వా.

శ్రీ

శ్రీ గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

భీష్మపర్వము, ద్వితీయాశ్వాసము.



నిర్మాణవిచక్షణ
తానిష్ఠాపరకటాక్ష ధర్మసరోజా
సీన నిరంజన భక్తో
ద్యానవసంతాయమాన హరిహారనాథా. 1

ధర్మజుఁడు గోపాలదేవుపాలికిం జనుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కి ట్లనియె. 2

తే. అట్లు [1]దనవాపు మేలుచే రైనభంగి
వినినధృతరాష్ట్రుఁ డాసూతతనయుతోడ
నెలమి నటమీఁదివృత్తాంత మెట్లు సెప్పు
మనినఁ గురువంశవర్య యి ట్లనియె నతఁడు. 3

వ. ఆరాత్రి ధర్మతనయుండు విషణ్ణచిత్తుం డై తమ్ములం దగువారలం గూర్చికొని
గోపాలదేవుపాలికిం జని యతనితో ని ట్లనియె 4

చ. ఎరగలిచిచ్చు గాఱడవి యెల్లను బెల్లుగ నొక్కపాయగా
దరికొని రూపడంచినవిధంబున నిక్కడిసేన యంతయుం
దర మిడి చంపె భీష్మబలదర్పమహోగ్రత గంకె నింక నే
బిరుదొకొ నీలమేఘు మనఁ బేర్చి యనిం దెగటార్చు నాతనిన్. 5

చ. అలవి యెఱుంగ నేరక మహోత్ముని లోకముతోడిపాటిగాఁ
దలఁచితి బేల నైతి శరతాడనపీడితు లైరి సీమఱుం
దులు నమరాపగాతనయుతోడిరణంబునకుఁ దిశాధినా
థులు నఱుమంగఁ జాల రని తోఁచుచు నున్నది నామనంబునన్. 6

చ. అతని జయించు నంచు మన మర్జును నెంతయు నమ్మియుండఁగా
నితఁడును సంగరంబున నుపేక్షకుఁ డయ్యె వృకోదరుం డొకం

---

1 దనువాఁడు.

డ తఱికిఁ బొచ్చి దోర్బలము డాఁపక పోరెదు నేమి సేయు నా
కితనిని నీతనిం దడవ నేటికిఁ గయ్యపుజోలి మానెదన్. 7

క. నరపతుల నెల్ల భీష్మున, కెరగా నొప్పింపఁ జాల నే నడవులకుఁ
మరలం బోయెద నచటం, దిరిగెదఁ గూరాకు గోసి తినియెద ననఘా. 8

క. నీమాట మెయిన చేయుదు, మే మెయ్యది యైన నెందు నెప్పుడు మాకుఁ
దామోదర యశుభస్థితి, లేమి శుభము గలిమి నీదులీలయ కాదే. 9

వ. చేయం గలపని యెయ్యది పనుపు మనినం బద్మనాభుండు పాండవాగ్రజున
కిట్లనియె. 10

ఉ. నెవ్వగ యింత యేల విను నీకెదు రెవ్వరు నీదుతమ్ములం
దెవ్వరు సూచినఁ జగము లిన్నియు గెల్వఁ గలారు లావునం
గ్రొవ్వినభీష్ము నోర్చు రణకోవిదుఁ డైనశిఖండి యేను నీ
కొవ్వనివారి నెల్లఁ గ్రమయుక్తి లయుం బొనరింతు నెమ్మెయిన్. 11

క. సత్యపరాక్రముఁ డగునీ, సాత్యకిబాహాబలంబు సమరవిహారో
ద్ధత్యముఁ జూచెదు గాదే, యత్యాశ్చర్యంబు లీతనియస్త్రవిధంబుల్. 12

శా. ఉద్యద్విక్రము లైనయీద్రుపదమత్స్యక్ష్వీపతుల్ నిన్ను సం
పద్యోగోజ్జ్వలులుఁ జేయఁ బూని కడఁకం బ్రాణంబు లీ నున్న ని
ట్లుద్యోగం బెడలంగ నేమిటికి నీ కుర్వీశ వే యేల ధృ
ష్టద్యుమ్నుం డొకఁడుండ విద్విషదవష్టంభంబు మాన్పింపఁడే. 13

వ. అనవుడు ధర్మతనయుండు ధృష్టద్యుమ్ను నాలోకించి. 14

ఉ. పాండవసైన్యసంఘపరిపాలన సేయు నితండ యంచుఁ గృ
ష్ణుం డభిషేకసంపదుపశోభితుఁ జేయఁగ నాధిపత్య ము
ద్దండతఁ బూని తీనృపులుఁ దమ్ములు నేనును జుట్టి రాఁ జమూ
మండలి నూలుకొల్పికొని మార్తుర నోర్చినఁ గాక యొప్పునే. 15

వ. అసి యగ్గించినం బొంగి పృషతపౌత్రుండు గుంతీపుత్రున కిట్లనియె. 16

చ. జగ మెఱుఁగంగ ద్రోణు ననిఁ జంపుటకై సృజియించె ధాత న
న్మగటిమి గాఁగ దీనిఁ బలుమాఱు ననం బని లేదు భీష్ముఁ డా
దిగఁ గురుసేనలోన గణతింపఁగఁ బేర్చినయోధకోటి నా
మొగమునఁ బడ్డ నెట్లడరి ముక్కెదనో యటు సూచు చుండుమీ. 17

తే. పృషతకులముఖ్యుఁ డిమ్మెయిఁ బేర్చి పలుకు
సంగరోత్సాహకరవాక్యభంగి కపుడు
పాండుసుతులును సకలభూపతులు సంత
సంబు నొందిరి హరియుఁ బ్రియంబు నొందె 18

వ. తదనంతరంబ యుధిష్ఠిరుండు ధృష్టద్యుమ్నున కిట్లనియె. 19

ఉ. తొల్లి గురుండు దానవులతోడిరణంబున వజ్రపాణికిం
బెల్లమిగాఁగఁ జెప్పె నది దీప్తతరం బగునొడ్డనంబు శో
భిల్లుచు వైరిదృష్టులకు [1]భీకర మై చనుఁ గ్రౌంచనామకం
బెల్లి ఘటింపు నీదువెర వేర్పడ నమ్మొన యమ్మహితంబుగన్. 20

వ. అనిన విని యతం డట్ల చేయువాఁడ నని పలికె నట్లు గలంక దేఱి కృష్ణమీడ్కొని యెల్లవారల నిజనివాసంబులకుం బోవం బనిచి ధర్మతనయుం డభ్యంతరావాసంబున కరిగెఁ బ్రభాతం బగుటయుఁ బాండవసైనికుల డెందంబులతోడన యరవిందంబులు వికాసంబు నొందెం బదంపడి తదీయప్రతాపోదయసహవర్తి యగుచు మార్తాండోదయంబు వెలుంగుటయుం గాలోచితకృత్యంబులు నిర్వర్తించి కాంతే యాగ్రజుండు వెడలెఁ గ్రౌంచవ్యూహంబు సంఘటించునెడం జంచుత్వంబు భజించి ఫల్గునుండు గాండీవకపిధ్వజంబులు మెఱయంబొలిచి నిలిచెఁ గుంతిభోజుండును శైబ్యుండును జక్రుస్థానంబులం దేజరిల్లిరి ద్రుపదుండు శిఖకునమరె దశార్ణశూరసేనకిరాతదేశాధీశులు కంఠాకారంబుఁ దాల్చిరి భీమసేనుండును ధృష్టద్యుమ్నుండును దక్షిణవామపక్షంబు లయిరి సౌభద్రసాత్యకిద్రౌపదేయపాంచాలచోళపాండ్యులు భీమసేనువలను నకులసహదేవులైడింబశంబర వత్సమహీపతులు ధృష్టద్యుమ్నుదిక్కునం బన్నిరి కేకయకాశిరాజులతోడం[2]గూడి విరాటుండు జఘనభాగభంగికిం దగియుండె హూణపతిప్రముఖులు పరివేష్టింప వెన్నయి యుధిష్ఠిరుం డొప్పె నివ్విధంబున మోహరించినయప్పుడు. 21

భీష్మనిద్వితీయదివసయుద్ధక్రమము.

తే. పుండరీకంబు లుద్దండపుండరీక, చారుభంగి లేయెండ కెంజాయ నొప్పె
నంత నక్కడఁ గురుబల మధికరభస, తుములముగఁ ద్రోచినడతెంచెసమరమునకు.

వ. అయ్యవసరంబున దుర్యోధనుండు భీష్మద్రోణాశ్వత్థామకృపశల్యకృతవర్మలనాలోకించి. 23

క. ఒకఁ డొకఁడ పాండుపుత్త్రుల, సకలబలంబులను గెలువఁ జాలుదు రుగ్రాధికశౌర్యసత్త్వ లందఱు, నొకతల యగు మిమ్ము నోర్వనోపునె హరుఁడున్.

క. వినను గ్రౌంచవ్యూహవి, ధానంబున మోహరించి దారుణచారు
స్థానక మై కుంతీసుత, సేన వొలిచె మనము నిర్విశేషంబునకున్. 25

క. అనురూపము లగుమాఱో, డ్డనముల్ ప్రస్ఫురితములు దృఢంబులుగాఁ దీ
ర్చినఁ గాక తెఱం గగునే, యని మొన లేర్పఱిచెఁ గౌరవాన్వయముఖ్యా. 26

వ. దుశ్శాసనవికర్ణవిందానువిందులును శూరసేనయవనత్రిగర్తకురుదేశంబులవారు నొక్కవలనను ద్రోణాచార్యుండును గుంతలదశార్ణవిదర్భులునుగాంధారసింధుసౌవీరపతులు నొక్కదిక్కునను భీష్ముండు మహాసైన్యంబుతో నడుమనుం గా

1 భీషణ మై. 2 గూడఁగూడి.

[1]మూఁడుమోహారంబు లయ్యెఁ గృతవర్మయు శల్యుండును నశ్మంతకాశ్మీరులు గొందఱు దమ్ములుం దానును మానవేంద్రుండు వెనుకఁదెస నిలిచె ని త్తెఱంగున రెండుబలంబులు నాయితంబులై శంఖభేరీమృదంగాదితూర్యస్వనంబులు సెలంగ నొండొంటిం గదియ నడచె ననిన విని ధృతరాష్ట్రుం డివ్విధంబునం గదిసి యెవ్వ రెట్లు గయ్యంబు సేసి రని యడిగిన నతనికి సంజయుం డి ట్లనియె. 27

తే. ఏచి దుర్యోధనుండు చే వీచి యెలుఁగు, సూపి పురికొల్ప నెంతయు నేపుమిగిలి
మనబలంబులు పాండుకుమారసైన్యసమితితోఁ దాఁకె నత్యంతసంకులముగ.

వ. అట్టియెడ. 29

ఉ. తెక్కలు సించి కంఠమున తెకులు వాపి శిరంబు వ్రచ్చి పే
రుక్కునఁ గ్రొంచచంద మగునొడ్డు గలంగఁగఁ జేసి భీష్ముఁ డే
దిక్కునఁ దాన యై దిశలు దీటుకొనఁ [2]శరకోటి నింపఁ గెం
పెక్కినకంటికైవ చెలు వెక్కుడు నేయఁగఁ గ్రీడి కృష్ణతోన్. 30

అర్జునుఁడు భీష్మునిమీఁదికి రథంబు దోలించి విజృంభించుట.

మ. మనసేనం గలగంగఁ జేయుచు మదిఁ మండాకినీనందనుం
డు ననుం గైకొన కున్నవాఁ డితనియాటోపం బడంగించెదఁ
నిను మెప్పించెదఁ జూడు ఖేచరులు వర్ణింపఁ విజృంభించెదఁ
దనుజధ్వంసి రథంబు వే పఱపు ముద్యద్విక్రమప్రక్రియన్. 31

క. అనిన విని విష్ణుఁ డాజి,ష్ణునిఁ గనుఁగొని యేను నీమనోరథము తెఱం
గునకుఁ దగ రథము గడపెద, విను తిరమై నాదుపలుకు వీరవినోదీ. 32

చ. గడిబిడి లేక యుబ్బక యఖండితశౌర్యము నస్త్రవీర్యముఁ
భుజబలముం బొగడ్తవడ భూరిపరాక్రమశాలి భీష్ముఁ న
క్కజముగఁ దాఁకి యద్దెస నకంపితు లై నడతెంచుశల్యకుం
భజకురురాజు లచ్చెరువుపాటు భయంబును బొందఁ జేయుమీ. 33

వ. అని పలికి యచ్యుతుం డుచితరయంబున రథంబు నడప ధనంజయుండు దనకడ్డం బైనశూరసేనసేనాకాననంబు పటుబాణపరంపర యసుమహావాతవేగంబున బడలు పడం జేయుచుఁ గవిసినం గని గాండీయుం డెదిర్చి వేర్చి డెబ్బదేడు క్రూర నారాచంబు లేసిన నప్పుడు గూడుకొని ద్రోణుం డిసువదేనింటను శారద్వతుం డేనూటను వికర్ణుండు మూఁటను శల్యుండు తొమ్మిదింటను దుర్యోధనుం డఱు వదినాల్గింటను రభసోల్లాసంబున నేసిన. 34

క. అవి యెల్లను బైఁ గురియఁగ, నవికలమూర్తి యగుననిమిషాధిపతనయుం
డవిరళవర్షము మీఁదం, గవియంగా నొప్పునగముకరిణిం బొలిచెన్ 35

వ. ఇట్లు సుస్థిరుం డై. 36

---

1 మూఁడుమొగంబు లయ్యెఁ. 2 శరవృష్టి.

సీ. ఇరువదేనమ్ముల సురనదీనందను ద్రోణుని నఱువదిబాణములను
దొమ్మిదిసునిశితాస్త్రమ్ములఁ గృపుని వికర్ణశల్యుల విశిఖత్రయముల
రారాజు నైదునారసముల నొప్పించె నప్పుడు గడఁగి సాత్యకియు మత్స్య
జనపాలకుండు ధృష్టద్యుమ్నుఁడును ద్రౌపదీసూనులును సుభద్రాసుతుండు
తే. భీష్మునకుఁ దోడుపడువారి బెట్టుదాఁక, నతఁడు ఫల్గును నేఁబదిశితశరముల
నేసి వేర్చినఁ గౌరవు లెల్ల నార్వ, నుఱక యాతఁడు గుసనేనఁ దఱియఁజొచ్చె

వ. ఇట్లు క్రీడించి గాంగేయు డించి గాండీవి దనయరదంబు రయంబున. 38

క. పఱపి రథికులను సూతుల, నఱికిన మ్రోడుపడి యుండె నానారథముల్
వెఱచఱచిరి కురువీరులు, పఱిపఱి రైె మనబలంబు భయముం బొందెన్. 39

వ. అట్టియెడ నీకొడుకు నీతండ్రితో ని ట్లనియె. 40

చ. తనభుజసార మేర్పడఁగ దర్పితుఁ డై మనయందుఁ జేయఁ గ
ల్గినసృపకోటి నెల్ల నవలీలమెయిఁ ముసు మించి త్రుంచె న
ర్జునుఁ డదె నీవు సూడ ననురూపమె నీ కిది మున్ను కర్ణ భం
డనము దొలంగఁ జేసి తకటా యిటు లొప్పరికింపఁ బాడియే 41

వ. అనిన విని యనిమిషనదీనందనుం డితం డింత యొప్పనిపల్కు వల్కునే యని
మనంబునం గుత్సించుచు భీభత్సుదెసకు నడరుటయు దుర్యోధనవికర్ణులు వల
పటను గురుపుత్రుండు దాపటను గూడుకొని యాక్రీడిపైఁ బటుశరపరంపరలు
వరఁగించి రతనికి నన్నలుఁ దమ్ములు బాసట యయి కడంగి కవిసి రిట్లు దొరలు
దలపడిన నిరువాఁగును జిందమ్ములు గర్జిల్ల సందడికయ్యంబుగాఁ బెనంగిన గాం
డివిగాంగేయు లొండొరులచండబాణంబులఁ ద్రుంచుచు వర్ష్మంబులు సించుచు
నొకళ్లొకళ్ల వెలిమావులం బడగలం దాక నేయుచుం జేరి పోరుసమయంబున. 42

తే. ఆపగానందనుండు మురారియురము
బాణవితతిని భేదింప శోణితమునఁ
దోఁగి యతఁ డొప్పె దలిరాకు దుఱఁగలింప
మెఱయునవపారిజాతంబుతెఱఁగు దాల్చి. 43

క. కనుఁగొని కోపంబున న,ర్జునుఁ డమరనదీతనూజసూతుని నొప్పిం
చిన నాతఁ డతనియరదము, మునుఁగంగాఁ జేసె బాణములవెల్లువలన్. 44

క. ఆవెల్లున శరజిహ్వల, ద్రావి ధనంజయమహాగ్ని దరికొని కవియం
గా వెగ డొందెడుకురుబల,దావము శాంతనవుఁ డంబుదము క్రియఁ గాచెన్. 45

వ. ఇత్తెఱంగున నెక్కువదక్కువలు లేక యక్కజంబుగాఁ బోరువారిం జారణసిద్ధ
గంధర్వాదులు గనుంగొను చుండి తమలో ని ట్లనిరి. 46

ఉ. ఒండొరుచండవిక్రమము లోర్తురు వీరల కాక వీరితో

నొండొకరుండు మార్కొనఁగ నోపునె వాని కృతాంతుఁ డైననా
ఖండలుఁ డైన నివ్విధపుఁగయ్యము లెక్కఁడ నైనఁ గంటిమే
పాండవశౌర్యవోత్తములబాహువిలాసము లిట్టు లుండునే. 47

ధృష్టద్యుమ్న ద్రోణాచార్యులయుద్ధము.

ఉ అని యగ్గించి రంత మార్తాండుండు గగనమధ్యవర్తి యయ్యె నప్పుడు ధృష్టద్యు
మ్నుండు ద్రోణాచార్యుపయిం గవిసిన నతండు. 48

తే. సూతు నొక్కవాలమ్మున స్రుక్కనేసి, యశ్వముల నాలుగింట నుబ్బడఁగఁ జేసి
సిడము నడిమికివెసఁ ద్రుంచె వెడఁదవాతి, దొడ్డతూఁపునఁ గురుసేన దొంగలింప. 49

క. ఆధృష్టద్యుమ్నుఁడు స, క్రోధుం డై బాణవితతి గురిసిన దృఢ సం
వేధం బగునారస మ, య్యోధాగ్రణి యేసి నఱకె నుఱుక యతండున్. 50

క. ఆచార్యుఁ దీవ్రఘనసా, రాచము లేయంగఁ ద్రుంచె గ్రక్కున నవి వ
మ్మైచెడి పోయిన నార్చెం, జూచి భవద్బలముఁ బొండుసుతసైన్యంబున్. 51

వ. ద్రోణుం డలిగి శరాసనంబు ద్రుంచిన. 52

ఆ. పార్షతుండు శక్తిఁబరఁగింప నతఁడు ము, త్తునియఁజేసె మఱియు ద్రుపదసుతుఁడు
పెక్కుశక్తు లొక్క పెట్ట వైచినఁ దును,మాడె రయము మెఱయ నగ్గురుండు.

తే. పృషతపౌత్రుండు గద వైవఁ బిడుగుఁబోలె
నడరునెడఁ బొడిగాఁ జేసె నస్త్రగురుఁడు
భల్లముల గట్టిమైమఱు పెల్లఁ జించి
యతని నెత్తుటిలో ముంచె శితశరముల. 54

ఉ. ఒండొకచాప మెత్తికొని యుగ్రత నాపృషతాన్వయాగ్రగ
ణ్యుం డడరించునారసము లుచ్చి చనంగ గురుండు గ్రొవ్విరుల్
నిండినకింశుకంబురమణీయతఁ జూడఁగ నొప్పి వానివి
ల్వెండియు రెండు నేసి యవలీల హయంబుల సూతుఁ జంపినన్. 55

మ. విరథుండై పొలివోనిబంటుతనముఁ వేగంబు నొప్పంగ బి
ట్టరదంబుఁ డిగునప్డు చేతిగద నుగ్గై రాల నేసెఁ ధను
ర్ధరుఁ డవ్వీరుఁడు వాలునుం బలుకయ్యఁ ఘోరాకృతిం బుచ్చికొం
చు రయం బారఁ గడంగి బెట్టడర సంక్షోభించె నీసైన్యముల్. 56

క. గురుఁ డనునురుతరగిరి నిష్ఠురభంగిం బుట్టి వచ్చుసునిశితబాణో
త్కరచండవేగనదికి నెదురుచన రా దయ్యె నపుడు ద్రుపదసుతునకున్. 57

క. గతి గుందియఁ బైఁ దొరఁగెడు, శితశరములు పలక జడియఁజేయుచు ద్రుపద
క్షితిపతిసుతుండు మెఱయఁగ, నతిరయమున ననిలతనయుఁ డడ్డము సొచ్చెన్. 58

వ. ఇట్లు సొచ్చి వృకోదరుండు గురుం గ్రూరాస్త్రసప్తకంబున నొప్పించి పాంచాల
పతిసుతు నొండొకయరదం బెక్కించుటయుఁ గనుంగొని నీతండుకు కలింగపతికిం

జేయి వీచి వాయుతనయుం దలపడ నియోగించిన నతండు మహాసైన్యసహాయ
త్వంబునం బేర్చి భీమసేనుపై నురవడించి నడచెఁ గుంభసంభవుండును విజృంభి
తుం డై విరాట్ద్రుపదులం దాఁకె ధర్మతనయుండు ధృష్టద్యుమ్నుం గలిసికొని
వెన్ను దన్ని నిలిచెఁ జేదికరూశదేశంబులబలంబులు మహాబలనందనుముందటికి
వచ్చె నట్టియెడ. 59

తే. అడరెఁ గాళింగనాయకుం డగుశ్రుతాయు
వునకుఁ [1]దోడు డయి వీఁకమైఁ దననిషాద
సైన్యమును దాను భీమునిపై సరభసముగఁ
గేతుమంతుండు ఫణిరాజకేతుఁ డలర. 60

క. భీమునిముందటిబల ముద్దామతఁ గాళింగసేనఁ దలపడి హేతి
స్తోమావృత మై వ్రాలెను, భూమిపయిఁ సగము సగము పొలుపటి వెఱిగెన్.

ఆ. మదము మిగిలి కేతుమంతుఁడు గొంతేయు, వైకిఁ గవిసి యతనిబొణశిఖల
మ్రందిపోయెఁ గడఁగి మంటలో నుఱికిన, మిడుతవోలె మెలఁగమిడుకలేక. 62

చ పవనసుతుం గళింగనరపాలసుతుం డగుశక్రదేవుఁ డు
గ్రవిశిఖవృష్టిఁ దేల్చి తురగంబులఁ గూల్చినఁ గ్రోధదీప్తుఁ డై
యవిహతభంగి భూరిగద నాతఁడు వైచినఁ గూలె వాఁడు వ
జ్రవిహతిఁ గూలుశైల మన సారథికేతుయుతంబుగా నిలన్. 63

వ. ఇవ్విధంబున నద్భుతభయావహం బగుపరాక్రమంబునం బేర్చి భీమసేనుండు
ఘటితకాంచనబిందుసందోహసుందరంబును దృఢవిశాలంబును నగుపలకయుం
గల్పాంతకృతాంతజిహ్వాభీలం బగుకరవాలంబును బుచ్చికొని హతహయం బగు
నరదంబు డిగ్గిన. 64

ఆ. కొడుకుపాటుఁ జూచి కోపించి కాళింగపతి రయమునఁ దేరు వఱిపి భీముఁ
బొదివి పిడుగుఁగొదమవోనినారసము బి, ట్టేసె నది యతండు వేసెఁ దునియ. 65

క. మదమున శ్రుతాయు వొక్కటఁ, బదునాలుగుతోమరములు వరఁగించిన నే
ర్పొదవఁగఁ బవనజుఁ డన్నటిఁ, బిదురుపలుగఁ జేసె ఖడ్గచిత్రనిహతులన్. 66

భీమసేనునిచేత భానుమంతుండు సచ్చుట.

వ. అప్పుడాకళింగపతియనుజుం డగుభానుమంతుండు దంతినికరంబుతో నగ్రజునకుం
దల మిగిలి పవమానసూనుసైనడరి నిజఘటలకుం [2]దలకడచి యతనిమేన నారా
చంబులు నాటించుచుఁ గదిసి తనయెక్కినయేనుంగు నేపునం బురికొల్పిన. 67

శా. కుంతీసూనుఁడు సింహనాదమున దిక్కుల్ పిక్కటిల్లంగ దు
ర్దాంతస్ఫారగతిం గరిం గదిసి రౌద్రస్ఫూర్తి లంఘించి త
ద్దంతంబుల్ వెస నెక్కి త్రొక్కి తునిమెఁ ధారాశర క్తచ్ఛటా
క్రాంతం బై నభ మొప్ప వానిఁ బటుఖడ్గస్ఫారధారాహతిన్. 68

1 దోడుగ వీఁకమైఁ. 2 మిగిలి యతనిమేన.

వ. ఇట్లు భానుమంతు నంతకుపురికిం బనిచి. 69

తే. మలఁగి గజకంథరము ద్రుంచి తొలఁగ నుఱికి
కెంపు దళు కొ త్త వానితోఁ గ్రేళ్లువాఱు
నావృకోదరుపైఁ గవియంగఁ జేయి
వీచె సేనకుఁ గాళింగవిభుఁడు గడఁగి. 70

వ. ఇట్లు శ్రుతాయువు నేయి వీచినఁ దచ్చతురంగంబులు వొదివినం బవనతనయుండు నిజభుజశిఖరంబులు వెఱుగం దాను బొదచారి యగుటయు నొంటి యైనకెఱుం గునుం దలంపనిదర్పంబునం బేర్చి రణక్రీడకుం జొచ్చి కరవాలంబు శుండాల కుంభస్థలంబులు పగుల వ్రేసిన మెద డంటి మొదుక నైనం గేతుదండంబులు నఱికి చులుకం జేయుచు రథికసారథిసహితంబుగా నరదంబులు చక్కడంచి మొక్కలు వోయిన నస్థిసారంబు లగునశ్వశరీరంబులు గోసి పాఱవైచి వాఁడి నేయుచు నుబ్బున గుట్టంబుల కుఱికి బడలుపడ నఱిముఱి విసరిన [1]నోర వోయిన సురియం జెరివి యవలీలంగాలుబలంబులపైఁబడి చక్కంజేయుచు మఱియు నానాప్రకారంబు లగుచిత్రవధవిహారంబుల నమ్మోహారంబు విఘటితవిభ్రాంత పలాయితంబు గావించి యపరాహ్ణంబునం గళింగపతిం గవియునవసరంబున. 71

తే. వివిధసన్నాహయుతముగాఁ బవనతనయు
తేరు దగురథ్యములఁ బూన్చి తెచ్చి సూతుఁ
డతనిముందట నిలిపిన నతఁడు వాని
నాదరంబునఁ గనుఁగొని యరద మెక్కె. 72

ఉ. చాపము వేడ్కఁ బుచ్చికొని సజ్యము నేయునెడం గళింగుఁ డ
ట్లాపదదీప్తపుంఖనవశాతశరంబులు నాట నేసినం
గోపితుఁ డై కడంగి బరిగోలలపోటుల నుగ్రవారణా
టోపము వేర్చునట్లుగఁ గడుఁ వెస డగ్గఱి భీముఁ డుద్ధతిన్. 73

ఆ. అయిదునారసముల నాతనిఁ జదికిలఁ, బడఁగ నేసి మూర్ఛపాలు నేసి
యతనిచక్రరక్షు లైనసత్యుని సత్యదేవుఁ జంపి నభము దివుర నార్చె. 74

వ. అట్లు శ్రుతాయువు మూర్ఛిల్లినం దదీయసారథి రథంబు దొలంగం దోలికొని పోయినఁ గర్ణధారుండు లేనియానపాత్రంబుంబోలెఁ దద్బలంబు దిరుగుడు వడియె నప్పుడు కిమ్మీరవైరి శంఖంబు పూరించిన. 75

క. విని గాంగేయుం డడరినఁ, గని ధృష్టద్యుమ్నుఁడును శిఖండియు నరిభం
జనుఁ డగుసాత్యకియు మరు, త్తనయుఁ గడచి యతనిఁ దాఁకి దర్ప మెలర్పన్. 76

తే. బెడిదముగ నేయ రథములపిండు మఱియుఁ
గవిసి తోడ్పడ నతఁడు శిఖండి యొకఁడు

---

1 నొఱవలు వోయిన.

దక్క– నందఱుతనువులఁ బెక్కు–నిశిత
విశిఖములు నాటి యొకరిపు వెగడుపఱిచి. 77
వ. అతనియురదంబుగుఱ్ఱంబులం గూల నేసిన నతండు కోపించి. 78
క. ఘనశక్తి వైవ నది శాం,తనవ్రుఁడు ముత్తునియ నేయ దానం గోపం
బినుమడిగా నుజ్జ్వలగదఁ, గొని యరదము డిగ్గి కవిసె ఘోరాకృతి యై. 79
క. తదవసరంబున సాత్యకి, మదమునఁ గౌంతేయుఁ గడచి మంత్రంబున బె
ట్టిదముగఁ బడ వైచినయొ,ప్పిదమున నస్త్రమునఁ గూల్చె భీష్మునిసూతున్. 80
వ. ఇట్లు సారథి వడుటయు. 81
తే. వాయువేగంబు లైనతద్వాహనములు
భీష్మతే రెత్తికొని పాఱెఁ బృథివి యద్రువ
నపుడు మనసైనికులు గీచకారి నెదుర
పలికి [1]పాసిన బయ లయ్యె నతనిమునుము. 82
వ. అట్టియెడ ధృష్టద్యుమ్నుండు గారవంబున నమ్మారుతిం దనరథం బెక్కించుకొనియె
నంతఁ గృష్ణానుజుండు దన తేరు నేరం దెచ్చి యావృకోదరు నుపలక్షించి. 83
ఆ. ఒంటిమైఁ గలింగు నురవడిఁ దలపడి, పుత్రసోదరాప్తభూరిసైన్య
హీనుఁ జేసి కౌరవానీకములు సూడ, నుఱక భంగపెట్టి పఱపు టొప్పె. 84
వ. అని యగ్గించె నంతఁ గడంగి వచ్చుశల్యకృపాశ్వత్థామలం గని పార్షతుండు దన
యరదంబున నున్న భీమసేనుని నవినయంబుగా డించి నీవు నన్ను వెన్ను దన్ని
చూడు మని పలికి యద్దెసం దేరు వఱపి యశ్వత్థామరథ్యంబులఁ బదిబాణం
బులం బడ నేసిన నతండు శల్యునిరథంబుపైఁ కి బోయి పాంచాలపతిసూనుమేన
నిశితాస్త్రంబులు నినిచెఁ దక్కటియిరువురు నట్లచేసి రివ్విధంబున నమ్మువ్వుర
చేత నతం డొక్కరుండును బొదువంబడి యుంట దవ్వులం జూచి విజయనంద
నుండు నిజస్యందనంబు దోలికొని వచ్చి కృపాశ్వత్థామలం దొమ్మిదేసియమ్ముల
నొప్పించి మద్రపతియంగమునఁ బంచవింశతివిశిఖంబులు నాటించె వారును
నతనిఁ బండ్రెండు పండ్రెండుశరంబు లేసి రాసమయంబున భవదీయపౌత్రుం
డగులక్ష్మణకుమారుం డయ్యభిమన్యుం దలపడి మర్మభేదు లయిననారాచమ్ముల
నొప్పించిన నతం డక్కుమారుఁ బంచాశత్సాయకంబులం గప్పి తనహస్తలాఘు
వంబు ప్రకటించిన. 85
తే. [2]లస్తకంబునకొలఁదికి లక్ష్మణుండు, వెడఁదయమ్మున నభిమన్యువిల్లు దునియ
నేసి యార్చినఁ గౌరవు లెల్ల నార్భ, నతఁడు వేఱొకబలువింట నతని నొంచె. 86
క. తనయుఁడు నొచ్చిన దుర్యో,ధనుఁ డర్జునతనయుమీఁదఁ దనతే రలుకం
జన నిచ్చుట గనుఁగొని శాం,తనవద్రోణముఖరథికతతి వెసఁ గవిసెన్. 87
క. అటిమునుకొ నడరినరథికుల, తటిచునకు సుభద్రకొడుకు దలఁకక తా నం

---

1 పాఱిన. 2 లస్తకంబున్నకొలఁదికి.

దఱి కన్ని రూపు లైయే, డ్తెఱి నవ్వచు నేటు లాడె ధీరత మెఱయన్. 88

వ. తదవసరంబున. 89

మ. కని తే రుప్పరవీదిఁ దోలికొని యాకౌరవ్యసైన్యంబు న
జ్జననాథుం దటినీతనూజు గురుఁ జంచద్బాణవర్షంబులఁ
మునుఁగం జేయుచు దేవదత్తమెలమిఁ బ్రోయించుచుఁ సంగరా
వని యల్లాడ వియచ్చరుల్ వొగడ వివ్వచ్చుండు వచ్చెఁ వడిన్. 90

వ. అంతయుం గనుంగొని యుధిష్ఠిరుండు గడంగి సేనల కెల్లను జేయి వీచిన నొక్క
పెట్ట యురవడించి కురుసైన్యంబు దలంకం దలపడియె నప్పు డాదిత్యుం గప్పి
ధరణీరేణువులు చీఁకట్లు గవియింపం గరితురగనరగాత్రగళితరుధిరధారాసారం
బడియడంగునట్లు సేసె నంత నర్జునువివిధబాణపాతంబులఁ గౌరవానీకంబునం దుని
యలైనశరాసనశరకరవాలపరిఘపరశ్వధాదులును బఱియ లయినహరిశిరఃకుంభి
కుంభపదాతికపాలప్రభృతులును దుమురు లైనరథాంగధ్వజచ్ఛత్రచామర
ప్రముఖంబులుం గలిగి కయ్యంపునేల కరంబు ఘోరంబయ్యె నట్టియెడఁ దమ
మీఁదిమానుసులు వడినం జెడి తిరిగెడుహాయగజస్యందనంబులును దురంగ
మాతంగ స్యందనంబులు రూపఱిన నేపఱి మెలంగునయ్యెయారోహకులును
నై యాకులతంబొంది మనబలంబు దెరలి మరల వెఱచఱచి కనుకనిం బఱచినం
గృష్ణార్జునులు పాంచజన్యదేవదత్తంబులు వూరించిన మందాకినీనందనుండు
గుంభసంభవున కిట్లనియె. 91

తే. కృష్ణసారథ్యమున నొప్పు క్రీడి యిపుడు, [1]కౌరవానీకముల నెల్లఁ గసిమసంగి
కృష్ణసారథ్యమున నొప్పు క్రీడి యైన, నెట్లు సేయంగ వలయుఁదా నట్లు సేసె. 92

క. వినుఁ మలుక వొడమి మిక్కి-లి, కనుఁదెఱచిన త్రిపురవైరికైవడి యీయ
ర్జునునందుఁ దోఁచుచున్నది, మన మొనలుఁ వళము గావు మరలుపు మింకన్. 93

వ. పోక నిలిచిన బలుమానుసులుం బెద్దయు డస్సి మోహటించినయ ట్లున్న వారు
వారిజమిత్రుండు నపరగిరిశిఖరంబునకుం జేరె నేఁటికిఁ గయ్యంబు సాలింత
మని చెప్పి యతం డియ్యకొన నెల్ల వారలం దివియ నియమించి నడపించె
నప్పుడు పాండవులు పాంచాలమాత్స్యాదిపరివారసహితంబుగా నార్పులు
సెలంగి నింగిముట్ట మరలి రిట్లు రెండవనాఁటిసంధ్యాసమయంబున రెండుదెఱం
గులవారును దమతమశిబిరంబులకుం జనిరి మఱునాఁడు. 94

భీష్మనిర్యాణదివసయుద్ధము.

క. రేపకడ రభసమున గం,గాపుత్రుఁడు సేనఁ గూర్చి గరుడవ్యూహం
బేపారఁ దీర్చికొని ము,న్నైక్య పాలుపును బలుపు మెఱయునట్లుగ నిలిచెన్. 95

వ. దానికి ద్రోణకృతవర్మలు కన్ను లయిరి కృపాశ్వత్థామలు శిరం బయి నిలిచిరి త్రిగ
ర్తులతోఁ గూడి భూరిశ్రవశ్శల్యభగదత్తులును సౌవీరజయద్రథులును గంఠ

1 కౌర...కెల్లఁ...మసంగెఁ, గృష్ణ...క్రీడి దనకు, నెట్లు.

త్వంబు నొందిరి మనుజపతి యనుజులుం దానును వెన్నయ్యె విందానువిందు లుం గాంభోజుండును శూరసేనుఁడునుం బుచ్ఛం బైరి మాగధకళింగాదిగణం బులు దక్షిణపక్షం బయ్యును గర్ణాటకోసలప్రముఖనికాయంబులు వామపక్షం బయ్యును బొలిచిరి తక్కినుం గలవారలుఁ గలయం బన్నిరంతం బొండపబలం బులును భండనంబునకు వెడలె నయ్యవసరంబున నర్జునుండు. 96

క. మన మొనఁ గని ధృష్టద్యుమ్నున కిట్లనుఁ బన్నఁ బంపు మోహర మర్థిం
దనిచందంబున దుర్యోధనుసైన్యముఁ [1]బొదువుననువు దలకొనవలయున్. 97

వ. అనిన విని యతం డట్లు చేసినం బొండ్యమగధబలపరివృతుం డై భీమసేనుండు దక్షిణశృంగంబున నిలిచెఁ దదనంతరంబ విరాట్ద్రుపదులును మఱేయు నీలుం డును గాశకరూశగణసమేతుం డై ధృష్టకేతుండును నిలిచిరి శిఖండిసహితుం డగుధృష్టద్యుమ్ను మున్నిడికొని యుధిష్ఠిరుండు శుండాలమాలికాభీలంబుగా మధ్యప్రదేశం బలంకరించె నవ్వలన సాత్యకి మొదలుకొని యోలిన కవలును ద్రౌపదేయులు నభిమన్యుండు ఘటోత్కచుండుఁ గేకయపతులుం బన్నిరి సకల లోకంబులకు రక్షకుం డైన రాజీవాక్షుం డెవ్వానికి రక్షణం బొనర్చు నట్టిరథిక శ్రేష్ఠుండు డాపలికొమ్మునం బన్నెఁ దక్కటిదొరలుంగలయ మోహరించి రిట్లుభయసైన్యంబులు సన్నద్ధంబు లయి నడచి నిస్సాణాదులరావంబులు సెలంగ రౌద్రంబు దలకొనం దార్కొనియెఁ దత్సమయంబున ధనంజయుండు మనపదాతులు బడలువడం దనరథంబు వఱపించి శరంబులు నిగిడించి. 98

క. అరదములు రథికవరులును, హరిసారథి కేతుసహిత మై పొడిపొడిగాఁ
గరులును జోదులు డొల్లఁగఁ, దురగంబులు రావుతులును దత్తునియలుగాన్.

క. చేయఁ దొడంగిన గాంధా,రేయులు వెస నొక్కపెట్ట రేగి యతనిపైఁ
గో యని [2]కవిసినఁ గని కౌం,తేయులు నందఱుఁ గడంగి తేరులు వఱపన్. 100

వ. కని తమకించి బలంబులు రెండును గలయ బెరయఁ గెందూళి యెగసిన. 101

క. నామములఁ బితృపితామహ,నామంబుల నుగ్రబిరుదనామంబుల సాం
గ్రామికు లెఱిఁగింతురు దము, నా మొన నీ మొనను జూపు లడరిక యున్నన్.

తే. ఇవ్విధంబునఁ గ్రందుపా టింత యైన, భీష్ముకడఁక నీసైన్యంబు భీముబలిమిఁ
జేసి యాసేనయును నప్డు సిక్కువడక, పోరె నే మని చెప్పుదుఁ గౌరవేంద్ర!

క. శోణితము[3]వెల్లి గవిసిన, రేణు వడంగుటయు మొనలు ప్రియపడి వెస గీ
ర్వాణాసురసమరముక్రియ, బాణాదినిశాతహేతిపంక్తులు మెఱయన్. 104

వ. వెనంగునట్టియెడ గాంగేయుండును గురుండును బురుమిత్రుండును సైంధవుండును సౌబలుండును వికర్ణుండును బొండవసేనపయి నడరిన భీమసేనఘటోత్కచసాత్యకి శైబ్యచేకితానద్రౌపదేయులు వారిం దలపడినం బోరు ఘోరం బయ్యె నప్పుడు

1 బొదుచుననువు. 2 కవియఁగ నాఁగాం. 3 వెల్లి గురిసిన.

రథబృందంబులతో భవదగ్రనందనుండు వాయునందనతదీయనందను లున్న
యెడకు నురవడించినం గని భీష్మద్రోణు లతని మించి వారలం దాఁకినం జూచి
సవ్యసాచి యగ్రజునగ్రభాగంబునకు వచ్చి. 105

క భూరిశరాసారంబునఁ, గౌరవులకడంక యుడిపె గాంధారబలాం
భోరాశిఁ దఱియఁ జొచ్చిరి, వీరాగ్రణి సాత్యకియును విజయసుతుండున్. 106

క. పొదివికొని శకునిబల ము, న్మదగతి సాత్యకిరథంబు నఱికిన నాతం
డది దిగ్గ దాఁటి ధైర్యా, స్పదమతి నభిమన్యు తేరిపైకిం జనియెన్. 107

క. వా రిరువురుఁ జలమునఁ గాం,థారపతి ప్రముఖరథికతతులం జంచ
న్నా రాచతతుల నొంచిరి, క్రూరతఁ గవిసెఁ యుధిష్ఠిరుఁడు భీష్మాయిన్. 108

క. భూరిబలఘోర మగునా, భూరమణునికోలుతలకుఁ బోవక భీష్మ
స్వారబలము ద్రోణునిదో, స్వారంబును నచ్చి నీదుసైన్యము పెనఁగెన్. 109

దుర్యోధనుఁడు భీమునితో యుద్ధము సేసి మూర్ఛిల్లుట.

న. తదవసరంబునం బతి యుదగ్రత భీమునిఁ దాఁకి విస్ఫుర
త్ప్రదరము లేసినఁ నగుచుఁ బొండవవీరుఁడు రాజుమేన బె
ట్టిద మగుబొణ మొక్కటి వడిం గొని తూఱుగ నేయఁ దేరిపైఁ
జదికిలఁ బడ్డమూర్ఛ నృపసత్తము లేవఁగ నీక కప్పినన్. 110

ఆ. సంభ్రమమున నపుడు సారథి యచ్చోటు
దొలఁగ చెలుచఁ దేరు దోలుటయును
గని భయంబు నొంది కలఁగి యొక్కు-మ్మడి
బలము లెల్ల దెరలి పాఱఁ జొచ్చె. 111

క. వెనుకొని విజేగినసైన్యము, గనుకనిఁ బాఱంగఁ జేసి క్రౌర్యోద్రేకం
బున ధృష్టద్యుమ్నుండును, దనకెలనం దఱుమ వాయుతనయుం డెగిచెన్. 112

క. అదలించి ద్రోణుఁడు భీష్ముఁడు,మదమున నిలు నిలు మనంగ మఱియును మొగక
ట్టిద సేన భీమసేనుఁడు, గదిసి పిఱుఁద నఁట నార్వ్వ గౌరవనాథా. 113

క. సభయమయి శకునిసైన్యం, బభిమన్యుఁడు సాత్యకియు రయంబునఁ దోలం
బ్రభ సెడి పఱచుట గని యా,ప్రభువు చలం బెడలి విజేగె బంధులుఁ దానున్.

క. ఊర్జితశాత్రవసేనా, దుర్జయుఁ డగునర్జునుండు దోర్బలలీలా
స్ఫూర్జితుఁడై యొక్క-దెసఁ, గర్జారౌద్రముగఁ దోలెఁ గౌరవబలమున్. 115

తే. అంతఁ దెప్పిఱి నీకొడు కనికి రథము
దొలఁగఁ దెచ్చుట గనుఁగొని యలిగి సూతుఁ
బలికి సరభసముగ నడుకలని కేఁగి
యొలుఁగు సూపిన భలములు నిలిచి పొదివె. 116

తే. ఉన్న చోటన కదలక యున్న ద్రోణ, భీష్ములను గోలుతల నేయఁ జెఱిగి సేన

చంద్రుఁ డుదయింపఁ బెఱిగినశరధియట్లు, దోడుతోడుతఁ బొంగారిచూడనొప్పె.

వ. ఇట్లు బలంబుల నిలిపి సుయోధనుండు సత్వరంబుగా భీష్మద్రోణులపాలికిం జని వారలతో ని ట్లనియె. 118

ఉ. ఉక్కున మూఁడులోకములు నొక్కటఁ దాఁకెనయేనిఁ బోర మీ
[1]రొక్కఁ డొకండ గెల్చుటకు నోపుదు రక్షమపృత్తి నిట్టిమీ
ముక్కున నూర్పు గల్గ మనమోహర మీదురవస్థ బొందునే
యక్కట మున్న పాండవుల కల్గఁగ నొల్లమి సెప్ప వైతిరే. 119

వ. అని పలికి గాంగేయుం గనుంగొని. 120

ఆ. నాఁడె చెప్పఁ గన్న నాకు రాధేయున, కెట్లు సూడఁ బోలె [2]నట్లువోలెఁ
బడినపాటుఁ బడుదు మడియాస నీచేత, భంగపడితి మింకఁ బలుకు లేల 121

వ. అనిన విని చిఱునవ్వు నవ్వుచు మీతండ్రి నీకొడుకును బ్రియభాషణంబులం దేర్చి యి ట్లనియె. 122

క. పురుహూతసహిత మగుని,ర్జరబలమున కైన గెలువ శక్యమె సమర
స్థిరు లగుపాండుతనూజుల, నరనాయక నీకు ని ట్లనం దగ వగునే. 123

క. వృద్ధులు గతాయువులు దు, ర్బుద్ధులు నగువారిచేతఁ బోదురె శస్త్రా
స్త్రోద్ధతియు బాహుగర్వసి, మృద్ధియుఁ గలపాండుసుతు లమిత్రధ్వంసీ. 124

క. ఐనను నోపినభంగిని, భూనాయక పాండురాజపుత్రసముద్య
త్సేనలఁ గూల్చెదఁ గనుఁగొను,మీ నీవును బంధులును సమీపస్థుల రై. 125

వ. అని పలికి సంరంభంబున విజృంభించిన ధార్తరాష్ట్రులు ముదితమానసులై శంఖం
బులు పూరింప భేరీమృదంగాదితూర్యస్వనంబులు సెలంగుటయును. 126

క. విని పాండునందనులు శం,ఖనినాదము లుల్లసిల్లఁగా బహుతూర్య
ధ్వను లడరఁగఁ దిరమై తమ, మొన నిరతముగా నొనర్చి ముదము దలిర్పన్. 127

వ. నడచి రనిన విని సంజయునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె 128

క. దుర్యోధను మాటకు. భుజ, వీర్యోద్ధతి భీష్ముఁ డేచి విక్రమలీలా
ధుర్యతఁ గడఁగినఁ గయ్యం, బార్యస్తవనీయ యెట్టు లయ్యెం జెపుమా. 129

వ. అనిన విని సంజయుం డతని కి ట్లనియె నప్పుడు ప్రభాకరుండు నభోమధ్యంబు
నకు వచ్చి వెలుంగుచున్న నత్తనితోడిపురుడునం దేజోమహిమ దలకొన్న తెఱం
గునం దనమెఱుంగువాలమ్ము లనుకిరణమ్ములు వరఁగించుచుఁ బ్రతాపదీపితుం
డగు దేవవ్రతుండు దేవేంద్రసుతుం దాకిన. 130

చ. కడఁగి సుయోధనప్రభృతికౌరవవీరులు భీష్మతోన చె
ట్టడరిన భీమముఖ్యు లగునక్కడియోధులు నొక్కయుమ్మడిఁ
వడిఁ దలపడ్డసైన్యము లవారణ రెండును నేచి త్రోచి య

---

1 రొక్కొకరుండ ; రొక్కరొకండ. 2 నట్లు వారలి, పడిన.

ప్పుడు రభసంబునఁ బెరసి పోరె వియచ్చరకోటి మెచ్చఁగాన్. 131

వ. అట్టియెడ. 132

క. హుంకారములు నదల్పులు, జంకెలు ధిక్కరణములును సంస్తుతులును వీ
రాంకోక్తులు [1]నిస్సాణజ, ఢాంకృతులును గలసి యుద్భటంబుగఁ బెఱిగెన్. 133

క. తునిసినబాహాసక్తక, తనుచరణంబులును బాణతరవారిగదా
ధనువులుఁ గిరీటకంకణ, కనదంగదములును దఱుచుగా ధరఁ దొరఁగెన్. 134

తే. సగముసచ్చిన యొడళులుజలచరములు, రక్తపూరంబుదోయంబు ప్రచురమాంస
పటలి పంకంబుగాఁ గలబహునదీప్ర, వాహములు వాఱె సంగరావని నృపాల. 135

క. అఱుపఱు లైనరథంబులు, నెఱి దప్పఁగఁ బడినయశ్వనికరంబులు బెం
దఱుచుగఁ గూలినకరులు, న్నిరిగొనియెఁ సమరమేదినీతల మెల్లన్. 136

వ. ఇవ్విధంబున విషమం బగురణభూభాగంబునం జరియింపం జతురులు గాక రథిక
జను లంతంత గుంపులుగట్టిరి గాంగేయుండు ప్రతియోధులం బేరువేరం బిలు
చుచు నుక్కుమిగిలి దిక్కు లమ్ములం బిక్కటిల్లం జేయుచు నెక్కడఁ జూచినం
దానయై మెఱుంగు మెఱసిన తెఱంగునం గొఱవి ద్రిప్పినయొప్పున నింద్రజాలంబు
సూపిన చందంబునం దనరథంబు మెఱయ శక్తిశౌర్యంబులు నెఱయ నెవ్వరికి నిలు
వరింప రాకయెదిరినరూపంబులం బెక్కింటి నొక్కబాణంబునం బెక్కుబాణంబుల
నొక్కింటిఁ గూల్చి కేళిసలుపుచు నటమీఁ పయిం బడినవీరులం గీ లెడలినజంత్రం
బులుంబోలె నేలం గూలనేయుచు దృఢత్వలఘ్వశుద్ధిలాఘవంబులకువియచ్చరులు
పిచ్చలింప ననేకప్రకారంబు లగుక్రూరశరంబులఁ జతురంగంబులం దునియలుం
బఱియలుం దుమురులుం గుదులునై బడలువడం జేయుచుంగార్చిచ్చు పొదివిన
పోలిక మాయ గావించిన మాడ్కి మంత్రించి పడవైచినపగిదిం గసిమసంగి కాం
తేయసేనం గనుపుకొట్టుచుఁ బ్రళయకాలతాండవప్రవర్తి యైనఫాలలోచనులీల
నాజిరంగంబునం బరాక్రమనృత్యంబు నేయు చున్నం బొంచాలయాదవాది
యోధులు వెఱఁగుపడి చూచుచుండఁ బొండవులునుం జేయునది లేక చేష్టలు
దక్కినం దదీయసైన్యంబులు రూఢతో భయభ్రాంతంబు లై దీనదశకు వచ్చె
నప్పుడు శౌరి యుగ్యంబులపగ్గంబులఁ బట్టి పార్థుతో ని ట్లనియె. 137

చ. కృపగురుభీష్మయుక్తముగ నెల్లు సుయోధనుసేన నంచు నీ
వపరిమితోగ్రశక్తి మెఱయం దఱి గోరుచు నుండు దెప్పుడుం
గుపితయుగాంతరుద్రగతిఁ గోలుమసంగినవాఁడు భీష్ముఁ డే
చి పటుభుజాబలంబు విలసిల్లఁగ మార్కొన కున్కి యొప్పునే. 138

అర్జునుఁడు శ్రీకృష్ణప్రేరితుండై భీష్మునిపైఁ గవియుట.

క. అనిన విని యర్జునుం డి, ట్లను నీ విం తనఁగ నేల యాతనిమీఁదఁ

1 నిస్సాణధ, ణంకృతులును.

మనరథముఁ బఱపు మిప్పుడ, సునిశితబాణముల నతనిసొం పడఁగింతున్. 139

చ. అనుటయు నట్ల కాక యని యచ్యుతుఁ డుద్ధతిఁ దేరు వోవ ని
చ్చినఁ గని పొంగి యారథికసింహుఁ డుదంచితసింహనాదుఁ డై
నినిచెఁ దురంగదేహముల నీరజనాభునిమేనఁ బాండుసం
దనునొడలం బ్రదీప్తశునదారుణమార్గణపుంజముల్ వడిన్. 140

తే. తనదునొవ్వున కలుకక ధైర్యవృత్తి, నయ్యు పేంద్రుండు నొచ్చిన హాయచయంబుఁ
దడవి తేర్చి యుదగ్రతఁ దఱుముటయును, గురుపం బుల్లసిల్లఘల్గునుఁడుగడఁగి. 141

క. భల్లం బొకటఁ బితామహు, విల్లు దునుమ వే ఱొకండు వైస నెత్తిన న
వ్విల్లును దునిమిన లాఘవ, ముల్లంబునఁ బొగడి యేసె నొండొక వింటన్. 142

తే. ఇట్లు గాంగేయుఁ డేయునానేకవిశిఖ,వితతి యసురారి రథచిత్రగతులఁ దప్పి
పోవఁ జేయంగ నతఁ డంతఁ బోక నొంచె, నరునినారాయణునిబలునారసములు. 143

క. నొచ్చియు భీష్మునిపై వి,వ్వచ్చుఁడు చెడిదముగఁ గురిసె వాలమ్ము లతం
డచ్చెరువుతోడ వైసఁ గా,ర్చిచ్చు గవిసినట్లు పొదివె శితవిశిఖములన్. 144

వ. అంత నపరాహ్ణం బయ్యె నట్టియెడ 145

క. హరి దాను నొచ్చి నొచ్చిన, నరునితెఱుం గెఱిఁగి భీష్మనకు నించుకయుం
గరలాఘన మెడలమియుం, దిర మై పరికించి తనమదిం దలపోయున్. 146

ఉ పాండవసైన్యముల్ గలఁగి పాఱెడు సి గ్గజి వీరిలోన నొ
క్కండును భీష్ము మారొక్కని మగంటిమి సూపఁగ లేఁడ యింద్రపు
త్రుండును జాల నొ వ్వడరి తూఁగెడు నిట్టిద ర్థైన నేఁడ తీ
ర్పండె యితండు కౌరవనృపాలుసమస్తమనోరథంబులున్. 147

క. యాదవకేకయపాంచా,లాదులు వాఱుటలు సూచి యస మెక్కి జయో
న్మాదంబునఁ గురుసైన్యము, లేదిక్కునఁ దామ యగుచు నేఁ డ్రెఱుఁ బొదివెన్. 148

వ. ఇప్పుడే నూర కున్నం బోవ దీ దేవవ్రతుం జంపి ధర్మతనయు గెలిపింపవలయునని యిట్లు దలపోయునెడ మఱియు మందాకినీనందనుండు చెట్టిదమ్ము లగునారసమ్ము లు గురియం దేఱున సెడి క్రీడి యున్నం గని కృపకృతవర్మాశ్వత్థామలును భూరిశ్రవసైన్ధవవికర్ణులును నొక్క మొగం బై రథమ్ముల మొత్తమ్ములతోడం గడంగి వచ్చి కవ్వడిపయిం బడి రాసమయంబున సాత్యకి సామజఘటలతో నురవడించి యిరుగెలంకులయోధుల నాలోకించి. 149

క. మఱుతురె యాడినమాటలు, పిఱుసని పోఁ దగునె మీకు బెదరక యెదు రై
తఱుముఁడు భీష్ముని గీష్మని, నెఱుఁగరె మున్నేను గలుగ నేలా [1]వెఱవన్. 150

వ. అనుచు నేచి యెదిరినబలంబుల నిలు నిలు మని యదల్చుచు నర్జునుతేరికిం దల కడిచి వచ్చునతనికి దనుజాంతకుం డి ట్లనియె. 151

---

1 విఱుగన్.

క. తిరిగినపందల నేటికిఁ, బురికొల్పఁగ నున్న వారు వోదురు గా కేఁ
గురుపతి జయంబు గొని యి,ద్ధర యేలం జూడ నేర్చెదనె విను నన్నున్. 152

శా. గంగానందనుఁ గూల్చి ద్రోణుపని సక్కఁజేసి కౌరవ్య వీ
రాంగమ్ములో నుఱుమాడి తత్ప్రిబలసైన్యం బెల్ల మాయించి యి
త్తుం గౌంతేయుల కిమ్మహీవలయమున్ దుర్దాంతచంచద్భుజా
సంగస్ఫూర్జితచక్రవిక్రమకళాసంక్రీడనోన్మాది నై. 153

శ్రీకృష్ణుఁడు చక్రంబు ధరించి భీష్మునిమీఁది కురుకుట.

వ. అని పలికి సుదర్శనంబుం దలంచినం దత్క్షణంబ యది సన్నిహితం బగుటయుం
బద్మనాభుండు సునాభం బగునాచక్రంబు సైకొని దక్షిణకరంబున నమర్చి వేర్చి
యుగ్యంబులపగ్గంబులు నొగల ముడిచి యరదంబు డిగ్గ నుఱికి. 154

తే. అవని గంపింప లలితపీతాంబరంబు, చెఱఁగు దూలఁ జక్రాంశులు దఁఱఁగలింప
సింహనాదంబు క్రోధరంజితభయంక,రాననంబునఁ జెలఁగఁగం నడరుఁ జెలుచ. 155

శా. అంహోమర్దనుఁ డాజనార్దనుఁడు మాద్యద్భీష్మకుంభీంద్రుపై
సింహోల్లాసవిభాసి యై కవియు నుత్సేకంబు నాటోపముఁ
రంహస్ఫూర్తియు దీప్తమూర్తియును సంరంభంబుఁ జూడఁ జగ
త్సంహారోన్ముఖుఁ డైనరుద్రగతి రౌద్రప్రక్రియం బొల్చినన్. 156

చ. పులిఁ బొడగన్న లేళ్లగమిపోలె సుయోధనున గ్రసైనికుల్
దలఁకి కలంగి నివ్వెఱఁగు దన్కినఁ జేష్టలు దక్కి చిత్రరూ
పుల క్రియ నుండి రక్కురువిభుండును మాఱు దలంప లేనికొం
దలమునఁ బొందుడెందమునఁ దానును రూపఱి యుండె వెల్లనై. 157

ఉ. అప్పుడు భీష్ముఁ డెంతయుఁ బ్రియంబున ని ట్లను సంభ్రమంబు లే
కప్పరమేశుతో నిటు కృతార్థునిఁ జేయుదె నీవు వచ్చి న
న్నిప్పుడు నీకుఁ బోలినటు లెల్లను జేయుదు గాని వేగ ర
మ్మెప్పుడె నాకు నిట్టితెఱఁ గుజ్జ్వలపుల్లసరోజలోచనా. 158

వ. అను నట్టియెడ నర్జునుండు రయంబున రథంబు డిగ్గ నుఱికి పఱచి పురుషోత్తము
పిఱిందిదెసం గ్రుచ్చిపట్టిన నతండు దీర్ఘబాహుం డగునతని నాయతశాఖం
బగువిపులశాఖం గొనిపోవుమహావాతంబునుం బోలెఁ గొనిపోవ నాతండు
పదియడుగులకొలఁది నిలాతలంబు చిక్కఁ ద్రొక్కి యీడిగిలంబడి నిలువం బట్టి
యి ట్లనియె. 159

ఉ. కోపము సంహరింపు యదుకుంజర పాండవకోటి కెల్లనుం
దేపవు గావె నీ వితు లధీరతఁ బూనికి దప్పినం బ్రతి
జ్ఞాపరుఁ డైనధర్మసుతు శౌర్యము ధైర్యము బాహువీర్యముల్
[1]రూ పఱి పోక కాదె యనురూపమె నీ కిది లోకనాయకా. 160

---

1 రూ పడ లేక పోదె.

చ. ఇటు దగు నయ్య కృష్ణ శమియింపుము సాత్యకిఁ జంపినాఁడ విం
కట చనితేని నీ దగుసహాయతఁ గౌరవసేన రూపు మా
పుట యవలీల నాకు ననుఁ బొల్లుగఁ జేయుట నీకుఁ బాడియే
కటకట నాపరాక్రమము గాసిగఁ జక్రము చేత నంటితే. * 161

వ. అనిన సవ్యసాచిసమయనిష్ఠకు శౌరి సంతోషించి రోషం బుడిపికొని యతనికిం బ్రియంబుగా మగిడి నొగలపైకి వచ్చి దిక్కులు పిక్కటిల్లఁ బాంచజన్యంబు పూరింప నాధనంజయుండును దేవదత్తం బొత్తి గాండీవగుణచండనిస్వనం బొండొండ నిగిడించుటయుం గౌరవబలంబులు భేరీమృదంగాదితూర్యనాదంబులు సెలంగ మార్కొని కడంగిన. 162

క. అగ్గలిక దూది దరికొను, నగ్గిలెఱుం గమర సప్పు డర్జునుఁడు గడుఁ
డగ్గఱి మెఱుంగుటమ్ముల, మ్రగ్గించె వియచ్చరోత్కరం బగ్గింపన్. 163

వ. ఆసేనకుం దలకడచి భీష్మభూరిశ్రవశ్శల్యదుర్యోధను లడరి యర్జునునిపై శక్తిగదా స్పృనారాచతోమరంబులు ప్రయోగించిన నతండు శక్తియు గదయును దోమరంబును నొక్కొక్కభల్లంబునను నేడునారాచంబు లేడింటను దునిమి వేర్చి యైంద్రాస్త్రంబుప్రయోగించిన నది నానాప్రకారక్రూరశరకలాపరూపంబునంగవిసి కౌరవసైన్యంబు నొప్పింప మఱియును దాను మందాకినీనందను నిశితనారాచ జాలంబునం బొదివి భూరిశ్రవసునిచాపంబు ద్రుంచి తొమ్మిదివాలమ్ములు శల్యు మేనం గీలించి కురుపతివక్షంబు వెడందవాతియమ్మున భేదించె నప్పుడు పాంచాల పతివిరాట్ప్రముఖు లగుబోదులు గోలుతల నేసిరి మనబలంబులు గాండీవగుణ నిష్ఠురనినదంబునం జెడ్డపడి యెల్లంబోయి వెల్ల నయి యుండ భవదీయసుతులు శౌర్యోద్రేకంబున నాకేశనందనునరదంబుఁ బొదివి రట్టిసంకులసమరంబున మహేంద్ర బాణంబుచేత మనదిక్కున. 164

ఆ కెడసె హయము లొడ్డగెడ వయ్యె రథములు, చాపకట్టువడియె సామజములు
చదిసెఁ గాలుబలము చామరచ్ఛత్రకే,తువులు నాయుధములుఁ దునియ లయ్యె.

వ. అప్పు డర్జునుండు కేశకలాపంబు శైవాలంబును బ్రేవులప్రోవులు ఫేనపుంజం బులును మేదోమాంసమస్తిష్కపటలంబు పంకంబును నగురక్తనదీప్రవాహంబు భవదీయసేనామధ్యంబునం బఱపి బెఱాళక్రవ్యాదిభూతంబుల నోలలాడ్చె

---

* "చ. సరసిజనాభ నీ వలిగి చక్రముఁగ జూచిన నీయజాండక
ర్పరమునజంతుజాలములు భస్మమయంబులు గావె చక్రముం
గరమునఁ బేర్చి విట్టుఱుకఁ గౌరవసైన్యము లెంత బాహువి
స్ఫురణము సూప నేల యదుపుంగవ కోపము సంహరింపవే."

ఈపద్యము ప్రక్షిప్తము. ఇది ముద్రిత మైనయొక ప్రతియందు 161-వ పద్యమునకుఁ దర్వాత నున్నది గాని వ్రాతప్రతులయందుఁ జూపట్టదు.

నతండు దేవద త్తంబును దామోదరుండు పాంచజన్యంబును బూరించి సింహ నాదంబులు నేసి రంత నరుణగభ స్తి యు స్తగిరిమ స్తకాంతరితుం డయ్యె నాసంధ్యా సమయంబున నిజసైన్యంబులొవ్వనుం గవ్వడివెవ్వబొణజాలంబుల దుర్నివార త్వంబును విచారించి భీష్మద్రోణబాహ్లికదుర్యోధనులు బలంబులఁ దివియం బంచి మరలి కరదీపికలు వెలుంగ విడిదలకు వచ్చిరి పాండవులును గృష్ణసహి తంబుగా నుబ్బునం బొంగుచు వంచిజకీ ర్తనంబులు సెలంగ మగిడి శిబిరంబునకుం జని రమ్మాడవనాఁటిరా త్రి గుపతివీటిజనంబులు గిరీటిపరా క్రమప్ర కారంబులం దమదెప నానాదేశంబులచతురంగంబులు వొలిసినపెల్లును నంతంతం గములు గట్టి చెప్పికొనుచుండ 166

భీష్మని చతుర్థదివసయుద్ధము.

క. వేగుటయు సత్వరంబుగ, నాగాంగేయుండు మించి యనికి నడచినఁ
సాగరతరంగములగతి, వేగమ తరతరమ మొనలు వెడలఁ దొడంగెన్. 167

క. [1]అతిరయమున గురుఁడు భవ,త్సుతుఁడును బొబ్లికుఁడు నెయిది తోడ్తోబలసం
తతి గూడికొనఁగఁ బటుబృం,హిత హేషానేమిరవము లెసఁగెం దఱి చై. 168

క. కాపుకొని మేఘమాలా, కారంబున జూల నొప్పె గౌరవసైన్యం
బారూఢవీరరసవి,స్ఫారం బై యంతఁ దోఁచె బాండవబలమున్. 169

క. కుసేనఁ జూచి యప్పుడు, నరనారాయణులు దమమొనకు మిగిలి సము
ద్ధురలీల సూర్యచంద్ర,స్ఫుటకిరణము లొక్కెడన మెఱుఁగుపోలిక సమరన్. 170

క. వెలిఁగిరి బలములు దూర్యం,బులు నాప్పులుఁ జెలఁగ రెండుఁ బురికొని చతురం
గలసద్గతు లొప్పఁగ వడిఁ, దలపడిగొం గైదుఘుల నదరు లెగయంగాన్. 171

వ. ఇట్లు దాఁకి తోమరప్రాసప్రముఖంబులం డొల్లనై చుచుఁ గుంతశూరికాదులఁ గూలం బొడుచుచుం గరవాలపరశ్వధప్రభృతులం దునియ వ్రేయుచు గదా ముసలముద్గరంబులఁ జదియ మోదుచు నఖరప్రాసంబులం బగుల వ్రచ్చుచు.

క. పురికొనుచుం దెరలుచు నో,హరిసాహరి నొక్కచోట నలవడు నొకచో
విరియు నొకచోటఁ దిరుగుం, దిరుగక యొకచోట రెండు దెఱఁగులు నొచ్చున్.

క పలుచోటులఁ బలుభంగులఁ, బలుమొన లిమ్మాడ్కిఁ బోరఁ బార్థునిపై న
గ్గలిక నడరెఁ దాటిసిడము, తలతల మసి మెఱయఁ గురుపితామహుఁ డధిపా.

క పతియును ద్రోణుండు వివిం,శతియుం గృపసోమదత్తశల్యులు గంగా
సుతుతోడఁ గడఁగి రర్జున,సుతుఁ డయ్యెడ్వారను దాఁకె సురలు నుతింపన్.

క. వాకలశకనిచయము దు,ర్వారవిశిఖపంక్తి దునిమి వాసవపౌత్రుం
డారూఢతేజుఁ డై వెలుఁ,గారెను హుతవహ్ని క్రియ రణాంగణవేదిన్. 176

తే. భీష్ముఁ డభిమన్యుఁ గడచి యాభీలబాణ,జాలములు దీవ్రతరముగ సవ్యసాచి

---

1 అతిశయముగ.

మీఁదఁగురియంగ నాతఁ డమేయభల్ల,తతుల నన్నింటిఁదునుమాడెఁ దరతరంబ.

వ. ఇట్లు దొడంగి యుద్ధటప్రకారంబునఁ బెల్లు సెల్లుభీష్మార్జునులకయ్యం బయ్యిరు వాఁగును గొండొకనేపు నివ్వెఱపడి చూచుచుండె నశ్వత్థామభూరిశ్రవశ్శల్య పుత్రచిత్రసేనులు మత్తమాతంగంబులు సింగంబుకొదమం బొదువుపోలిక నభిమన్యుం బొదివిన నతండు. 178

క. కని యల్లన నవ్వుచు గురు,తనయునియుర మేసి శల్యతనయునిసిడముం
దునిమి వెస నీదుతనయుని, ధనువు నఱకి సోమదత్తతనయుని నొంచెన్. 179

క. వారును ముందటియార్వురు, నీరసమున నొక్క పెట్ట యేయఁగఁ బటుదో
స్సారుం డగుసౌభద్రుఁ డు,దారస్ఫురణమున నద్భుతంబుగఁ బోరెన్. 180

ఆ. హస్తలాఘవమున నతులబలంబున, శౌర్యమహిమ నధికధైర్యమునను
సవ్యసాచితనయుసరి గార యమ్మహా,వీరు లంతవట్టుఁ గౌరవేంద్ర. 181

వ. ఇట్లు పెక్కండ్రతోడం బెనంగుపుత్రుం గనుంగొని యర్జునుం డంట నార్చి యుడరి యందఱ కన్ని రూపు లై నొప్పించి చిక్కువఱిచె నప్పుడు నీకొడుకు పంపునం ద్రిగర్తులుఁ గృతవర్మయుఁ గేకయులును ముప్పదేనువేలరథంబుల వారును గవిసి కిరీటిం గొడుకునుం బొదివి రట్టియెడ. 182

మ తఱికిం జొచ్చి కడంగి పోరువిజయుఁ దొదవ్వులం జూచి యే
డ్తెఱఁ బాంచాలసుతుండు సత్వరగతిం దే రద్దెసఁ సారథిం
బఱపం బంచి నిశాతబాణపటలీపాతంబునఁ వైరు లు
క్కఱఁ దాఁకెం దమసైన్యముల్ సెలఁగ శౌర్యస్ఫూర్తి శోభిల్లఁగన్. 183

వ. ఇట్లు ధృష్టద్యుమ్నుండు పురందరనందనునకుం దలకడచి తాఁకి 184

క. శరములు మూఁటం గృపుఁ బది,శరముల మద్రేశు నొంచి శర మొక్కఁట ను
ద్ధురగతి యగుకృతవర్మని, యరదముఁ దురగముల నొకట నవనిం గూల్చెన్.

వ. అప్పుడు శల్యనందనుండు. 186

క. పదిటఁ ధృష్టద్యుమ్ను నిఁ, బదియమ్ముల నతనిసూతుఁ బటురయమున ను
న్మదుఁ డై నొప్పించినఁ గెం,పొదివినమో మలఁతినవ్వు నొప్పన నొప్పెన్. 187

క. ఆపృషతపౌత్రుఁ డుద్ధత,కోపానలుఁ డగుచు శల్యకొడుకుధనువు నా
టోపమునఁ దునిమి ఫణిరా,జోపమితీక్ష్ణంబు లతనియెడలం జొనిపెన్. 188

వ ఇవ్విధంబున. 189

క. నో నేసి సూతుహయసం,తానముఁ జంపుటయు శల్యతనయుఁడు విరథుం
డై నిరుపమాన మగుతన, మానమ వాహనము గాఁగ మఱి మెలరారన్. 190

శల్యనందనుఁడు ధృష్టద్యుమ్ననితో యుద్ధంబుసేసి చచ్చుట.

క. పలకయు వాలును గొని తెక్కలు గలపెనుఁబాముపగిదిఁ గవిసినఁ గొంతే
యులు సూచి వెఱఁగుపడి రా,బలమును నీబలముఁ బొగడెఁ బటుశౌర్యంబున్.

వ. ఇట్లు గవిసి. 192

క. వెరవున ధృష్టద్యుమ్నుని, శరనికరం బెల్లఁ బలక జడియుచుఁ గిరణ
స్ఫురణాతిభీషణం బై, కరవాలము మెఱయుఁ జిత్రగతులం గవిసెన్. 193

తే. కవిసి వ్రేసిన గ్రక్కున గద యమర్చి, యాఁగి వజ్రప్రహారంబు ననుకరింప
ద్రుపదనందనుఁ డడిచినఁ దునియ లయ్యెఁ, బలక రెండసహాటునఁ బగిలెశిరము.

క. తల ప్రయ్య లైనఁ బ్రాణం,బులును గృపాణంబు విడిచి భువిఁ ద్రెళ్లి నతం
డలు గొంది కురుబలం బొ,కుఁలతం బొందంగఁ గొండగూలినభంగిన్. 195

తే. ఇత్తెఱంగున నిజపుత్రుఁ డీల్గుటయును
గ్రోధదీప్తుఁ డై శల్యుండు ద్రుపదసూతి
మీఁదఁ గవిసిన నాతఁ డమేయబౌణ
పంక్తి వరఁగించె నుజ్జ్వలప్రభలు నిగుడ. 196

వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 197

క. మానుష మేటికి వైవా,ధీనము సర్వంబు నస్మదీయస్థాయ
త్తేనలఁ బాండునృపాలకసూ,నులు గెల్చెదరు కంఱె సూతతనూజా. 198

క. చావును నోవును మనయో,థావలికిఁ గెలుపు నుబ్బు [1]నావలికిని నీ
చే వినియెదఁ దుది నెట్టులు, శ్రీవిభవము పాండవులకుఁ జేపడునకదే. 199

వ. దుర్యోధనుదుర్నయంబున నేను దుర్వార్తలు వినుచు దుఃఖంబు లనుభవించు
వాఁడ నైతిఁ గౌంతేయుల గెలుచునుపాయం బెద్దియుం గన్నవారముగా మనిన
సంజయుం డది యట్టిద నీసైన్యంబుల సేనాంగంబు లనేకంబులు వాలిసె దొరలు
మడిసెదరు దిరమై విను మని యిట్లనియె నట్లు శల్యుచేత బహుబాణంబులం
బొదువంబడి పార్షతుం డతని నపరిమితనిశితశరంబులం బొదువ నతం డతనివిల్లు
దునిమి వివిధాస్త్రంబుల వెగడుపఱచిన నాధృష్టద్యుమ్నుండు నొచ్చుటయుఁ
జూచి సుభద్రాసూనుండు మద్రపతిం దాఁకె నప్పుడు కురుపతి పురికొల్పఁ దుర్ముఖుండును దుస్సహుండును దుర్మర్షణుండును సత్యవ్రతుండును చిత్రసేనుండును
బురుమిత్రుండును వివింశతియును వికర్ణుండును సయ్యభిమన్యు మారొక్కనుట
కలికి పాంచాలనందనుపై నడరి యొకొక్కఁడ పెక్కమ్ము లేసిన నాపృషత
పౌత్రుండు చలింపక యొకొక్కరునిం బెక్కమ్ము లేసి కరలాఘవంబు నెఱపి
యందఱకుం జాలి సమరంబు సేయు చుండె. 200

క. నకులుఁడు సహదేవుఁడు మా,మకు నచ్చెరువాటుఁ బ్రియము మదిఁ దలకొన నం
బకవృష్టి గురియ నస్త్ర,ప్రకరంబునఁ బొదివె మద్రపతియును వారిన్. 201

వ. వారికి బాసట యై పాంచాలమత్స్యపతులు సైన్యోపేతంబుగాఁ దఱిమిన మన
యందుఁ గలదండిమగలు శల్యునకు సాహాయ్యంబు సేసి రంత దినమణి యంబర
మధ్యం బలంకరించె నట్టియెడ. 202

---

1 నావలికిని.

తే. భీమసేనుండు నేఁడు సంగ్రామమునకుఁ, [1]దీఱుదల యగుఁ గా కని తీవ్రకోప
దీప్తుఁడై గద సూచుచుఁ దేరు నీదు,తనయునకు సమ్ముఖంబుగఁ దఱుముటయును.
క. నీకొడుకు లందఱును వెఱ, నాకులతం బొంది రప్ప డగ్రజుఁడు గజా
[2]సీకఘను మగధు వీరో,ద్రేకంబునఁ బనిచె మారుతిం దలపడఁగాన్. 204
వ. పనుచుటయు నతం డురవడించిన. 205
చ. గజఘటలం గనుంగొని వికాసము మోమునఁ బల్లవింపఁగా
భుజశిఖరంబునందు గద పూన్చి మదంబునఁ దేరు డిగ్గి వా
యుజుఁడు గడంగి భీషణసముద్ధతియైఁ దలపడ్డఁ బర్వత
వ్రజముపయిఁ వెసం గవియువాసపుచండము దోఁచె నత్తఱిన్ 206
క. నిజసింహానాదమునఁ న,గ్గజములు గుండియలు వగిలి కలగుండువడఁ
విజయాగ్రజుఁ డి ల్లేచి ది,విజవర్గము పిచ్చలింప విస్ఫురితగతిన్. 207
వ. విక్రమవిహారంబునకుం జొచ్చె నప్పుడు ద్రౌపదేయులు నభిమన్యుండును గవ
లును ధృష్టద్యుమ్నుండును గరిసముత్కరంబుపై శరనికరంబులు నిగిడించుచు
భీముని నిరుగెలంకులం జేరి కవిసి రందు నకులసహదేవులుం డగుశతానీకుండు
హస్తికులమస్తకంబులు భల్లంబుల డొల్ల నేయుచు నడరె నట్టియెడ 208
చ మగధమహీశుఁ డేచి యభిమన్యునిపైఁ గరిఁ గొల్ప నుజ్జ్వలం
బగునొకనారసంబు దొడి యాతఁ డుదగ్రత ఘాలకుంభసం
ధిగతము గాఁగ నేయ నది దీనత మ్రొగ్గఁగ నప్పు డక్కజం
బుగ వెస మాగధుం డునిచె భూస్థలి నయ్యరుపీనుఁగుం బడన్. 209
క. ధృష్టద్యుమ్నుఁడు నుజ్జ్వల, దష్టాపదపుంఖమార్గణావళి నయ్యా
తృష్టగజఘటలఁ గలఁచెఁ న,నష్టంభవిభృంభణంబు వైరులు వొగడన్ 210
ఉ. కొన్నిటి హస్తములో సవయఁ గొన్నిటఁ గొమ్ములు చమ్ము దూళిగాఁ
గొన్నిటిఁ గుంభముల్ వగులఁ గొన్నిటిఁ గాళ్ళులు నుగ్గునూచగాఁ
గొన్నిటి బొగ్గ్వముల్ నలియఁ గొన్నిటి వీపులు పిండుపీఁచుగా
నన్నిటి భీముఁ డుద్భటగదాహతి నే నికవేట లాడఁగన్. 211
క. అభిమన్యుద్రుపదసుత,ప్రభృతు లతనితోన మెలఁగి బడలువడఁగ న
య్యిభచయము నిశితవిశిఖ, క్షుభితముగాఁ జేసి రేపు సొం పారంగన్. 212
క. ద్విరదము [3]లొఱఁగెడివియు నెత్తురు గ్రక్కుచుఁ గూలెడివి గదుపులై కలయం
దిరుగుడు వడియెడివియు భువిఁ, బొరలెడివియు నయ్యెఁబవనపుత్రుమునుమునన్.
క. వీనుఁగునెత్తుట గదయుం, బానుఁ దడిసి విలయకాలదండధరునిచం
దానం బావని మాగధ, సేనం బీనుంగు పెంటఁ జేసి చెలంగెన్. 214
క. శరముల వేగంబున గద, పరుసఁదనంబునను గలఁగఁబడి చేడ్పడ నా

1 దీఱుగడ యగుఁ. 2 సీకపుగమిఁ గడు వీరో. 3 లొరలెడివియు.

కరులం దోలెను భీముఁడు, వెరవున గోపకుఁడు గదుపు వెలిచినమాడ్కిన్. 215
క. వెనుగాలిఁ దూలు మొగిళ్లలో, యన నిభములు విఱిగి నిజబలావలి సదియం
దనమీఁదఁ బాఱి దుర్యో,ధనుఁ డదలిచి సర్వసైన్యతతిఁ బురికొల్పెన్. 216
క. పతి పురికొలిపిన నమవస, నతిశయముగఁ బొంగుజలధి యనఁ గ్రమ్మినయు
ద్ధతబలము నిలిపె నమ్మా,రుతి సెలియలికట్టక్రియ నిరూఢస్థితి యై. 217
వ. ఇట్లు నిలిపి యార్చి తఱియం జొచ్చునృకోదరునకుం దోడయి ధృష్టద్యుమ్న
సౌభద్రప్రముఖు లగురథికజనంబులు. 218
క. విడువక దాపట వలపటఁ, గడిమి మెఱయ నిలిచి యభుడు కౌరవసేనం
గడుఁ జిక్కువఱచి రొక్కు,మ్మడి నమ్ములవానఁ గురిసి మఱ మెలఁకారన్. 219
క. అడవి దరికొనిపావకు, వడువున భీముండు గౌరవవ్యూహంబుం
బొడి సేయుచుఁ బేర్చెం దన,యొడలు మనము నంత కంత కుబ్బుచు నుండన్.
క. [1]ఉరమునఁ గటి మైఁ దొడలం, జరణములం గౌరవేంద్రుచతురంగంబుల్
ధరఁ జాఁపకట్టునడ నిష్ఠురగతిఁ దాకుచు సమీరసుతుఁడు చరించెన్. 221
తే. తుంగమడువున నాడుమాతంగవిభుని, భంగి భవదీయసైన్యంబు బడలువడఁగ
లీల నిస్సంభ్రముం డయి కేలి సలిపె, గాలిచూ లప్పు గగనచరాలి వొగడ. 222
క. వెఱచిఱుచి వెగడువడి ని, వ్వెఱఁ గందుచుఁ గురుబలంబువీరు లతనిడ
గ్గఱ కంత నంతఁ జూడఁగ, నుఱక నదీసుతుఁడు దాఁకె నుద్భటభంగిన్. 223
క. అరదంబురవము సెలఁగఁగ, శరములు వాయుజునిమీఁద సాంద్రముగ వెసం
గురియుచు నడరెడుభీష్ముని, సరభసముగ మాఱుకొనియె సాత్యకి గడిమిన్. 224
వ. ఇ ట్లెదిర్చినం జూచి. 225
క. అంబరము వగుల నార్చి జ,నంబు వొగడఁ గృష్ణుననుజునకు మార్కొని తీ
వ్రాంబకములు పదియింట న,లంబుసుఁడు దదంగకంబులం గీలించెన్. 226
వ ఇవ్విధంబునం దాఁకి బెట్టు నొప్పించినం గోపించి. 227
చ. శినిమనుమండు నద్దనుజ శీఘ్రమ నాలుగునారసంబులన్
వెనుక కొదుంగఁ జేసి పటువిక్రమ మొప్పఁగ నార్చి నార్చినన్
విని కనుఁగ్రేవఁ గెం పడర వీరరసోద్ధతిఁ జూచి సోమద
త్తునితనయుండు బి ట్టతనిలోఁ దలపడ్డ నుతించె సైన్యముల్. 228
వ. ఇ ట్తెఱుంగునం దలపడి. 229
క. భూరిశ్రవుండు దొమ్మిది, నారాచము లతనిమేన నాటించిన నా
కౌరవ్యునిఁ బటువిశిఖా,సారంబున ముంచి నొంచె శైనేయుండున్. 230
ఉ. ఈసునఁ దానుఁ దమ్ములు నరేంద్రుఁడు గ్రందుగ సోమదత్తికిన్
బాసటయై కడంగ నట పాండవులున్ హరితమ్మునూడి పె

1 ఉరమునను గటిఁ దొడలం,

ల్లేసిరి వారిపై నధిప యేడ్తెఱ మీఱి బకారి యప్డు సం
త్రాసనభాసురుం డగుచుఁ దాఁకి తెరల్చి భవత్సుమారులన్. 231

దుర్యోధనుఁడు భీముని మూర్ఖుని మూర్ఛ బొందించుట.

ఉ. తమ్ములు వీగినం బతి యుదగ్రత భీము నెదిర్చి యార్చుచుం
దొమ్మిదియమ్ములం దనువు దూటులు నేసిన సూతుఁ బిల్చి వే
గమ్మ రథమ్ముపై కరిగి కన్నుల నిప్పులు రాల నవ్వి యొ
క్కుమ్మడి నాతఁ డేసె నృపు నుగ్రగతిం బదినారసంబులన్. 232

సీ. అంతఁ బోపక సూతుఁ డగుసందకుని మూఁడుశరముల నేసిన ధరణినాథుఁ
డరువదియమ్ముల నతని నాతనిరథచోరకుం డైనవిశోకు మూఁట
నఱిముఱి నో నేసి మఱియు నొక్కమ్మున ఘనశరాసనము ద్రుంచినఁ బ్రదీప్త
కోపుఁ డై యొండొకచాపంబు నైకొని యుగ్రభల్లమున వృకోదరుండు

ఆ. విల్లు దునుముటయును వేఱొక్కవింట వ, జ్రంబుఁబోనినారసంబు దొడిగి
రాజరాజు [1]వెస నురం బాడ నేసిన, మూర్ఛ వచ్చి యతఁడు మ్రొగ్గె నధిప.* 233

క. కని కడు నలిగి సుభద్రాతనయుఁడుం బాంచాలరాజతనయుఁడు గృష్ణా
తనయులు నొక్కుమ్మడి నీతనయునిఁ బొదివిరి పటుప్రదరపుంజములన్. 234

ఉ. అంతకు నేద దేఱి విలయాంతకునాకృతి భీముఁ డేచి దు
ర్దాంతపరాక్రమస్ఫురణఁ దాఁకి నరేంద్రతనూజు శల్యు న
త్యంతరయంబునం బటుశరావలి నొంచిన సీదుసై నికుల్
సెంతలఁ జేరరైరి బలుసింగముఁ గన్నగజంబులట్ల యై. 235

వ. అప్పు డపరాహ్ణం బయ్యెఁ దత్సమయంబున భగదత్తానులు సేనాపతి సుషేణజల
సంధ సులోచనులు భీమభీమరథభీమబాహుదుష్పరిధర్ష దుర్ముఖులును వివిత్సు
వికటోగ్రాలోలుపసములు నీపదునలువురు బహుశరంబు లడరించుచు నతనిం
బొదివిన నజ్జరాసంధమర్దనుండు ఘనశార్దూలంబుశబాలమృగంబులం గని కవియు
చందంబున నెదుర్కొని సేనాపతిశిరంబు భల్లంబునం ద్రుంచి బాణత్రయంబున
జలసంధు నంతకాలయంబున కనిచి సుషేణువక్షస్థలంబున వలుదనారసంబునా
టించి పడవైచి భీమబాహుచోదితస్రపంచకంబునంజంపి నుగ్రసుత్తమాంగంబువెడఁ
దవాతియమ్మునం గుండలంబులతోఁ గూల్చి భీమభీమరథుల నొక్కుమ్మడిం బెక్క
మ్ములంగూలనేసి నగుచు మిక్కుటమ్మగునాలుగమ్ముల సులోచనుం గీటడంగించిన.

క. వెఱవార లధికభీతిఁ, బెఱిగిచనిరి భీష్ముఁ డేచి వీరరథికు లం

---

1 పేరురంబుఁ గాఁడఁగ నేయ.

*తే. "తలఁగి రచ్చట నున్నట్టిధరణిపతులు, తిరిగె సైన్యంబు లన్నియుదీర్ణవృత్తి
బరమసమ్మోద మందిరి భరితవినయు, లగుచు రారాజుఁ బొగడుచు ననుఁగు లెల్ల."

ఈపద్యము ప్రక్షిప్తము; వ్రాతప్రతలం జూపట్టదు. 233-వ పద్యమునకుఁ దర్వాతఁ బదువ పలయును. 2 వాలుమృగంబులం.

దఱఁ జూచి రాచకొడుకుల, నలుమూడెడు భీముఁ డిట్లు నడుఁకం దగునే. 237

వ. అని పురికొల్పికొని తొడరునట్టియెడ. 238

క. మిగిలి పవమానసుతుపై, భగదత్తుఁడు మత్తగజముఁ బఱపి యతని నా
శుగములఁ బొదవిన నమ్మెయి, మొగిళులు రవిఁ బొదువుదర్పముం దలఁపించెన్.

చ. కని యభిమన్యుముఖ్య లవికంపితవృత్తిఁ గడంగి యేసినం
దనువున నెల్లర క్తజలధారలు గ్రమ్మఁగ వారణేంద్రుఁ డే
ఘన సెలయేరు లొక్క-మొగి బోరనఁ బెక్క-డరంగ లీలఁ గై
కొని ఘనకేళి సల్పునడగొండగతిఁ సముదగ్రమూర్తి యై. 240

క. కవిసి బలముఁ జంపఁగఁ బాం,డవ మోహులు నిల్వరించుటకుఁ జాలక ఆ
చ్చ వడినఁ గని పెల్లుగఁ గౌ,రవసైన్యము లడరె నుద్ధురస్ఫురణమెయిన్. 241

తే. అప్పుడుబ్బి దుర్యోధనుఁ డతిరయమునఁ,దేరు వఱపించి మారుతిఁ దెగువతోడఁ
గదిసి బలునారసంబు వక్షమున నాట, నొల్లబోవుచు సిడమతఁ డూతగొనియె.

వ అయ్యనసరంబున 243

ఘటోత్కచుండు మాయాబలంబునఁ గౌరవసేనపై విజృంభించుట.

క. మనసేన వేర్చి పెల్లా,ర్చినఁ జూచి ఘటోత్కచుండు సెలఁగి జనకుఁ జే
కొని యిది మాయ ఘటింపఁగ, ననురూపం బైనవేళ యని తలఁచి వెసన్. 244

వ. కైలాసశైలాకారంబును జతుర్దంతసారోదారంబును నుద్దామగమనదుర్వారంబును
నగువారణంబు నెక్కి వజ్రజ్వాలాభీలబాహుదండుం డగుచు నయనసహస్రం
బొప్ప నప్పాండవులకుం దోడుపడ నైరావణారూఢుం డై యింద్రుండు చను
దెంచె ననుబుద్ధి వైరులకుం బుట్టునట్టుగా నంజనవామనాదిదిగ్గజంబు లెక్కిట్టివి
యని వినంబడునాభంగిమ త్తేభంబుల నెక్కి- తక్కటివిక్కాలురపోలికం దోడి
దానవులు గెలంకుల నేతేరం గురుపతిపైఁ దోఁతెంచి యతని కడ్డపడుభగదత్తు
దంతిం బొదవి. 245

క. అమ్ముల నేనుఁగుకొమ్ముల, నమ్మత్తగజమ్ము నొంచి యటిమునకే మనసై
న మ్మెల్లఁ జదియఁ బఱచె భ,యమ్మున మొగతిరిగి దిక్కు- లద్రున నొరలుచున్.

వ. ఇట్లాభీలంబుగా భగదత్తుశుండాలంబు దోలి యురవడించి. 247

క. దనుజపతి యేచి దుర్యో,ధనుదెస కడరుటయుఁ దత్పితామహుఁ డాచా
ర్యుని కిట్లను సైఁడింబుఁడు, దనమాయాగర్వమున నుదగ్రుం డయ్యెన్ 248

క. భగదత్తు నెగిచి కౌరవ, జగతీశ్వరుమీఁదఁ గవిసె సరభసవృత్తిం
దగ నడ్డపడక తడయుట, మగఁటిమిదే పాదువ వలయు మనుజాశనునిన్. 249

వ. తలఁకెడువాఁడు గాఁడు భగదత్తుఁడు భీమతనూజుతోడ ని
ట్టలముగఁ బోరఁ జాలు నకటా కరి యోరువ దేమి సేయు వి
చ్చలవిడి భూవిభుం గవిసె సామజముక్ వెస నేయుఁ డంచు భో

దులకును జేయ వీచి మును దోలె నతండు రథంబు బల్విడిన్. 250

వ. ఆచార్యప్రభృతు లగురథికవరులునుం గూడికొని కురుభూపతి కడ్డపడి హిడింబా నందనుపైఁ గ్రందుకొని వివిధాస్త్రంబులు వరఁగించి రంత నక్కడ నతనికిఁ దోడ్తై యుధిష్ఠిరాది పాండవులును బాంచాలమాత్స్యప్రముఖదండనాయకులును బ్రతివీరులపై ననేకవిశిఖంబులు గురియ నప్పుడు పోరు ఘోరం బయ్యె నందు మందాకినీసందనుం డమందపరాక్రమక్రీడం గౌంతేయబలంబులం గనుపుగొప్పె నట్టియెడ నాఘటోత్కచుం డుత్కటోద్దామవిక్రమాభిరాముం డగుచు సింహ నాదంబు సేయ బృంహితోదాత్తంబు లైనతదీయదంతావళంబులు నలిరేఁగి నీసైన్యంబుల బడలువడం జేసినం గని గాంగేయుండు గుంభసంభవున కిట్లనియె.

క. ఈయనతో రణ మిప్పుడు, సేయఁగ మది గొల్ప దస్తశిఖరికిఁ జేరెం
దోయజమిత్రుఁడు నేఁటికిఁ, బోయి మనము వత్త మెల్లి ప్రొద్దున ననికిన్. 252

ఆ. అనిన నట్లకాక యని ధనురాచార్యుఁ, డప్పు డాత్మపక్షు మైనరథిక
కోటి కెఱుఁగఁ జెప్పికొని యని సేయుట, నిలిపి తీవియఁ బంచె బలము నెల్ల.

వ. ఇవ్విధంబున. 254

క. కౌరవబలములు దిరిగిన, భేరీశంఖాదితూర్యభీషణరావో
దారపటుసింహనాద,స్ఫారవిలాసంబు లయ్యెఁ బాండవబలముల్. 255

తే. చిన్నఁబోయి నీకొడుకులు సేయఁ గలుగు, దొరలు విడిదల కరిగిరి పరఁగ భీమ
సేనుకొడుకు నగ్గించుచుఁ జెలఁగి వారు, చెన్ను సొంపారఁ జని రాత్మశిబిరములకు.

వ. అని యిట్లు నాలవనాఁడు థార్తరాష్ట్రులు దూలపోవుట సెప్పిన విని సంజయునకు నాంబికేయుం డి ట్లనియె. 257

చ. అనితల నీవుపాండుతనయావలి కెప్పుడు మేలుచేయు నా
తనయులకుం బరాక్రమము తక్కువయుం బ్రకటింప వింపు భీ
ష్మునిగురు శల్యుఁ దక్కుఁ గలశూరుల నెల్లను వారు సీరికిం
గొన కిటు లింతవా రగుటకుం గత మెయ్యది నాకుఁ జెప్పుమా. 258

క. అనుటయు నాతం డి ట్లను, విను మౌషధగుణము మంత్రవీర్యము మాయా
జనితసమగ్రోద్ధతి గా, దనఘూ,నీ కేను మున్న యది యెఱిఁగింతున్. 259

ఉ. పాడియు సత్యముం గలరు పాండుతనూజులు నీదుపుత్త్రు ల
ప్పాడికి నోడ రత్తెఱఁగు పాపము సేయఁగఁ జూచి తీవు న
క్కీడిటు సేయ కే లుడుగు గెల్వదె ధర్మపు వారిగెల్పు మీ
యోడుటయుక్ ధ్రువంబు విదురోక్తులు వింటిమి గాదె యేర్పడన్. 260

క. నీయడిగినభంగిన గాం,గేయు నడిగె నట్లు వారు గెలిచి చనినయా
రేయి కురునాథుఁ డాతని, కాయన సెప్పినవిధంబు నభివర్ణింతున్. 261

వ. భీష్ముండు దుర్యోధనున కి ట్లనియెఁ దొల్లియుం బలుమాఱుం జెప్పుదుఁ బొండ
వులకు వాసుదేవుండు సహాయుండై యుండు నట్లగుట నెయ్యదియు నసాధ్యంబులే
దప్పరమేశ్వరుమహా త్త్వం బున్న రూ పెఱిఁగెడువారు పెక్కండ్రులే రెఱిఁగిన
వాకల కాపదలు లేవు కౌంతేయు లతని నెఱిఁగి యాశ్రయింతురు నీవు
సరకునేయవు వినుము చెప్పెద మానససరస్సు నుత్తరపర్వతంబునగ్ర ప్రదేశంబున
దేవతాముని గంధర్వాప్సరోగణంబులు గొలువం గొలువుండి కమలసంభవుండు.

తే. మణిగణోజ్జ్వల మైనవిమాన మొకటి, యంబరంబునఁ గాంచి సర్వాత్ముఁ డందు
సన్నిహితుఁ డగు నెఱిఁగి హర్ష ంబు సంభ్రమంబుఁ దలకొనలేచి నమస్కరించి.

క. లోకోత్పత్తిస్థితివిల,యాకలనవినోద మునిగణార్చిత గుణక
ర్మాకల్ప నిర్గుణాత్మక, శోకభయాపహాపబాబ్జ శుభకరమూ ర్తీ. 264

వ. అని మఱియు ననేకప్రకారంబుల సంస్తుతించి యి ట్లని విన్న వించె. 265

క. నారాయణ నీకే గడు, గారవమునఁ బుట్టి యిజ్జగము లన్నింటిఁ
సారమతిం గావించితి, నీరజాక్ష వీని కెల్ల నిలు వై యుండున్. 266

క. ఇత్తఱి మనుష్యభువనం, బుత్తలపడు చున్నయది మహోగ్రాసురదు
ర్వృత్తముల నీవు కరుణా,యత్తమతిం బుట్టవయ్య యదువంశమునన్. 267

క. నరసఖుఁడ నీవు సఖుఁడును, నరలోకమునఁ జనించి నానాదైత్యే
శ్వరులదెసఁ బీడ లుడుపుము, ధరణీభారంబు వాయఁ దాత్పర్యమునన్. 268

వ. అని వేఁడికొని వినతుం డయి యద్దేవునితోడినీడయుం బోనిసరనామధేయుం
డగుమహాపురుషుం బ్రార్థించిన నన్నా రాయణుండునుం గారుణ్యార్ద్రకటాక్షంబున
వీక్షించి యట్ల యయ్యెడుం గాక యని యానతిచ్చి యంతర్ధానంబు నేసిన
నొక్కలువువా రెల్ల నచ్చెరు వంది. 269

క. పరమేష్ఠి నీవు గడుఁ దత్పరతను వినయంబు నేసి ప్రార్థించితి వె
వ్వరొకో వీరలు నావుడు, నరసిరుహాసనుఁడు నెప్పె సంప్రీతి మెయిన్ 270

క. పరమమును లాదిపురుషులు, నరనారాయణులు వీరు నా కారాధ్యుల్
నరహితముగఁ బ్రార్థించితి, ధరఁ బుట్టుం డనుచు దానిఁ దలకొనిరి దయన్. 271

క. ఇలఁ గ్రీడగఁ బుట్టినవీ,రలఁ గేవలమర్త్య లని సరకు సేయనివా
రలు నెమ్మది నెఱిఁగి భక్తిం, గొలిచినవారలకు శుభ మగును వినుఁ డెందున్.

వ. అని యెఱిఁగించి బ్రహ్మ దనలోకంబున కరిగెఁ గొలువువారలు నిజస్థానంబులకుం
జని రిక్కడ నీకథ నారదజామదగ్న్య వ్యాసాదులచేత వింటిం దొల్లియు మహా
మునులు నిన్ను నరనారాయణుతోడివైరంబు వలవ దని వారించిర కాదే నీవు
మదాంధుండవై మానవైతి వింకనైనను గృష్ణు నాశ్రయించి పాండవులతోడి
పాత్తున మెలంగి బ్రదుకు మని చెప్పి భీష్ముం డూర కుండెఁ గౌరవపతియు నప్పలు
కులు పెడచెవులం బెట్టి మీరు దగువారు నేయుపితోపదేశంబు లాదరించెదరె

యని పలికి సంజయుం డమ్మహీపతి కి ట్లనియె. 273

భీష్మనిపంచమదినసయుద్ధక్రమము.

క. వేగినఁ గౌరవసేనలు, వేగమ కై సేసి యనికి వెడలెం దీవో
ద్యోగత భీష్ముని ము న్నిడి, సాగరములు మేర దప్పుచందం బొందన్. 274

వ. ఇట్లు వెడలి మకరవ్యూహం బమర్చుకొని నిలిచె నంత బాండవులును శ్యేన వ్యూహంబుగా మోహరించి రందు ముఖంబున భీమసేనుండును నయనంబుల ధృష్టద్యుమ్న శిఖండులును శిరంబున సాత్యకియును గంఠంబునం గిరీటియు వామ పక్షంబున విరాటద్రుపదులును దక్షిణపక్షంబునఁ గేకయులును వీఁపున నభిమన్యు ద్రౌపదేయులును బుచ్ఛంబున నకులసహదేవసహితుం డయి యుధిష్ఠిరుండును నిలిచి రివ్విధంబున సన్నద్ధంబు లయినయుభయవ్యూహంబులు మేదురతూర్య నినాదంబులు రోదసీకుహరంబు నిండ నొండొంటిం గదిసిన. 275

క. మకరవ్యూహం బనియెడు, మకరాలయ మపుడు దర్పమహిమోజ్జ్వలుఁడై
మకరక్రీడం జండత, మకరాభీలముగఁ జొచ్చె మారుతి యధిపా. 276

ఉ. చొచ్చి పితామహుం గని యిషుప్రచయంబునఁ గప్పె నాతఁడుం
జిచ్చున నేయి వోసినవిశేషము దోఁపఁగ భీము నొంచి ము
చ్చిచ్చును నేర్చునట్టులుగఁ జేసె దదూర్జితసేన నంత వి
వ్వచ్చుఁడు వచ్చి దివ్యశరవర్షనిరర్గళవిక్రమంబునన్. 277

క. భీష్మునిగర్వం బుడిపి మహోష్మలుఁ డై కౌరవేంద్రయోధుల కెల్లన్
గ్రీష్మాదిత్యునిక్రియ నర్చిష్మత్త్వము సూపి యడరె సేనలు దెరలన్. 278

వ. అట్టియెడ నీకొడుకు గురునిం గదిసి యతని కి ట్లనియె. 279

తే. పట్టి పాలార్చెదరు మీరు పాండుసుతుల, నీవు భీష్ముండు నలిగిన దేవతలకు
నైన మార్కొనవచ్చునే సేన నరుఁడు, నొంపఁగా నిట్లు లొప్పరికింపఁ దగునె.280

వ. అనిన విని కుంభసంభవుండు గటకటంబడి యతనితో ని ట్లనియె. 281

తే. ఎన్నఁడును మున్ను వారలయేపు నోపఁగాన మెట్లు సముద్రంబులోన బుట్టి
వైవఁ గొన్నంత గొనుఁ గాక వారి గెల్వ,మాకు శక్యంబె చవి గానిమాటలేల.

క. అనుచు మొన గడచి నడచినఁ, గని పాండుతనూజసైనికవ్రాతంబుల్
గనుకని విచ్చిన సాత్యకి, యనిభజనం బెసఁగఁ దాఁకె నస్త్రాచార్యున్. 283

ద్రోణుండు దుర్యోధనప్రేరితుం డై పాండవసైన్యంబువైఁగవియుట.

సీ. తాఁకి యుజ్జ్వలబాణతతి గవియించిన నవ్వుచు బెడిదంపునారసములు
గురుఁడు శైనేయుపైఁ గురిసిన నొచ్చియుఁ దెరలక యాతండు తీవ్రభంగిఁ
బెనఁగంగఁ జూచి పావని యేచి గురునిపై నిశితాస్త్రసంతతి నించి నొంచె
నంత శల్యుండును శాంతనవుండును నతనికిఁ దోడ్పడి యడరి భీము

ఆ. నేయఁదొడఁగుటయును నేడ్తెఱ ద్రౌపదే,యులును దానుఁ గవిసి యుగ్రలీలఁ

బటుభయంబుమై సుభద్రాసుతుండు దు, ర్వారవిశిఖతతుల వారిఁ బొదివె. 284

చ. కడుపడితోడ నప్పుడు శిఖండి భగద్దత్తనిష్వరంబు నె
ల్లడరంగ బొణజాలము ని మ్మ ట్టడఁ గప్పఁగ సీడుస్సైన్యముల్
సుడివడ భీష్ముఁ దాకుటకుఁ జూచి మరంబున నాటవానితోఁ
బొడమటునె యంచు మారొక్కనక పోయెఁ దొలంగి యతండు భూవరా. 285

క. కనుఁగొని కురుపతి యాచా, ర్యునిఁ బురికొలుపుటయు నాతఁ డుద్దామగతిం
జని కడిమి మెఱయ సుజ్జ్వలఁ, ఘనమార్గణపుంజముల శిఖండిఁ దెరల్చెన్. 286

క. అమ్మెయిఁ గౌరవులును ద, ర్పమ్ములరఁగఁ జెలఁగుటయును బాండవబలముల్
సమ్ముఖమునఁ దలఁపడినను, సమ్మర్దం బుగ్ర మయ్యె సంగ్రామమునన్. 287

క. ధూళుల మేఘుంబులుఁ గర, వాలాదినిఘాతహేతివర్ణాంశుతటి
న్మాలయు గుణరవగర్జలుఁ, గీలాలపువృష్టికిం దగియె నట్టియెడన్. 288

క. ప్రోవులు గట్టినగుట్టలు, బ్రేవులు నేనుఁగులతఱుచుఁబీనుంగులు ర
క్తావిలత వెల్లచీరలు, గావులు నై భటనికాయకాయంబులు నై. 289

క. సమరాంగణంబు గడుఘో, రముగా నిరువాఁగుఁ బోరురభసంబున ది
క్సమితి వడఁకొడెఁ బొగడెడు, నమరులయులి వడరెఁ జదల నతినిబిడముగాన్. 290

క అనిలజభీష్ములు దమతమ, మొనలకుఁ గన్నాకు లగుచు మునుకొని వడిన
ర్జునకుంభసంభవులప్రా, ఫునఁ జూపిరి విక్రమంబు భూరిబలంబున్. 291

క. భీమునిదెసఁ గాళింగో, ద్దామగజానీకసంగతత్వస్ఫురణా
భీమగతిం దఱిమెం గుమ, భూమీశుఁడు భీష్మగురులు పోరెడుబలిమిన్. 292

చ. అఱిమఱి నీకుమారవరు లత్తఱి నందఱు నాబకారియై
నుఱుక రథంబులం బఱుప సుజ్జ్వలశైలము మేఘబృందముల్
గిఱిగొనఁ గప్పిన ట్లయినఁ గ్రీడి గుణస్వన ముల్లసిల్ల నే
డ్తెఱ విశిఖప్రతాన మనుతీవ్రసమీరము నేపు సూపినన్. 293

క. ఆరథనివహంబులు న, వ్వారణములుఁ దెరలి మరలి వడిఁ బఱచుటయుం
గౌరవబల మెల్లను రణ, శూరుఁడు గాంగేయుమఱువు సొచ్చె వికల మై. 294

వ. ఇట్లు సేన మొగతిరిగినం గని సుయోధనుండు బరవసంబునం బురికొల్పి చేయి
వీచుచు నగ్గలిక నడచినం గాంభోజగోపాలసింధుగాంధారసౌవీరత్రిగర్తకళింగ
ప్రముఖబలసంగతులై శకునిసైంధవులు దుశ్శాసనుంబుర స్కరించికొనియురవడించి
భీమపార్థులం బొదివిన ధర్మనందనుండు వెన్నుదన్ని యదల్చినం జేదికాశకరూశ
పాంచాలసైన్యంబులతో ధృష్టద్యుమ్ను పురోగము లగురథికముఖ్యులు గడంగ
కవిసి రప్పుడు విందానువిందులు గాశిరాజును సైంధవుండు భీమసేనుని వికర్ణుండు
సహదేవునిఁ జిత్రసేనుండు శిఖండిని దుర్యోధనుండు విరటునిఁ ద్రిగర్తులు నకు

లుని ద్రోణుండు చేకితానసాత్యకులను గృపహార్దిక్యులు ధృష్టద్యుమ్ను ని సౌభ
ద్రుండు సాల్వకేకయులను ధృష్టకేతుఘటోత్కచులు నీకొడుకులం దలపడిరి
యుధిష్ఠిరుండు దాను మద్రేశ్వరుం దాఁకె నిట్లు సంకులసమరం బైన నస్త్రశస్త్ర
సంఘట్టనంబున వెడలుమంటలు మింట నడరి మధ్యాహ్న ప్రచండంబు లై
యున్న చండకిరణుకిరణంబుల మగిడింప నరదంబులు దాఁకి పడి పోరలుకగు
లును గరిహస్తాకర్షణవిధ్వస్తంబు లగురథంబులును దురగఖురపుటవిఘట్టిత
గాత్ర లగుపదాతులును బడాతివర్గానర్గళప్రహారధారాళరక్తసిక్తంబు లగు
ఘోటకంబులు నై చూచుఖేచరులకు వెక్కసం బయ్యె నట్టియెడ. 295

క. భీమునిపోరుట గడు ను,ద్దామం బై మెఱయుటయుఁ బితామహుఁడు శర
స్తోమవిదారితుఁ జేసె మ,హామర్షోత్కర్షుఁ డగుచు నతనిం బెలుచన్. 296

క. కనుఁగొని సాత్యకి యేనుం,గునకు సిడులు సూపినట్లు కోపంబున భీ
ష్మునిమీఁదఁ గవిసి యుజ్జ్వల, సునిశితభల్లంబు లేసె సురలు నుతింపన్. 297

ఆ. అలిగి యతఁడు సూతుతలఁ దెగ నేసిన, నధిప వృష్ణివీరునరద మిట్టు
నట్టుఁ దిగిచె నప్పుడాకులగతి ఘోట,కములు దద్బలంబు గలఁగఁబడఁగ 298

క. మరలుపుఁడు పట్టుఁ డిట తెం, డరదమునకు వేగవేగ యడ్డము సనుఁ డా
తురుఁ డయ్యెను సాత్యకి సె,చ్చెరఁ జొరుఁ డనునులివు వారిసేనఁ జెలంగెన్. 299

తే. వికలరథుఁ డగునావృష్ణివీరుమీఁద, నేయ నొల్లక మీతండ్రియెసక మెసఁగ
బాహుబలమునఁ బాండవవ్యూహవిదళ,నంబు సేయఁదొడఁగెభూనాథముఖ్య 300

క అంత విరాటుఁడు లయకా,లాంతకుఁడుంబోలెఁ బేర్చి యతిరభసమునఁ
శాంతనవుఁ గదిసి యేసెం, గుంతీసుతు లలర మూఁడు క్రూరాస్త్రములన్. 301

క. ఏసి తురంగంబుల నో, నేసినఁ గోపించి భీష్ముఁ డిషుదశకమునం
జేసె నతని రక్తజలో,ద్భాసితగాత్రుఁడుగ రెండుబలములుఁ బొగడన్. 302

వ. అట్టియెడ. 303

శా. గంగానందనుఁ డాక నర్జునుఁడు వోఁగా నడ్డ మై రాజు మె
చ్చుం గేలీగతి యుల్లసిల్లఁ జని యశ్వత్థామ షడ్బాణని
ర్ధ్వాంగుం జేసెఁ గిరీటి నవ్వుచుఁ దదీయం బైనచాపంబు ద్రుం
చెం గోదండము వే ఱొకండు గొని యేసెన్ ద్రౌణి వెక్కస్ములన్. 304

క. గురుసుతు బెడిదపుటంపఱు, నసనారాయణులు నొచ్చినన్ నరుకడక
న్నరుణం బగుటయుఁ దద్రుచి, పరంపరలతోన నిగిడె బాణచయంబుల్. 305

క. ఉఱక నరుఁ డట్లు మైమఱు, వఱువుల్లుగఁ జేసి వీల నంగము నెల్లం
బఱియలుగఁ జేయ నాతం, [1]డఱు మెడలక మఱియు నేసె నధికరయమునన్.

క. నొచ్చియుఁ బెనఁగినఁ గృపయును, మెచ్చుగదిరి విప్రుతోడ మెయికొని పో రి

1 డఱుఁ దలఁకక.

ట్లచ్చుపడ నేటి కని వి,వ్వచ్చుడు గ్రేడించి యొండు వలనికి నడచెన్. 307

వ. తదనంతరంబ. 308

ఉ. భీముఁ డుదగ్రదర్పమున భీష్మునిపైఁ జన నడ్డ మై కురు
గ్రామణి భల్లపంచకయుగంబున నాతని మేను సించుడుఁ
భీమదృఢాస్త్రప్రచయభిన్న తనుండుగఁ జేసె నాతఁ డా
భూమిపు నిట్లు నీదుప్రియపుత్రకు లొండొరుతోడఁ బోరఁగాన్. 309

వ. కనుంగొనుజనంబులు. 310

క. చండవిరోధితిమిరమా,ర్తాండు లనఁగఁ దగినవీరు దమలో ని ట్లు
ద్దండతఁ జెనఁగుట ధృతరా,ష్ట్రుం డవినయలోభముష్కరుం డగుటఁ జుమీ. 312

వ. అని రట్టియెడ. 312

క. కురుపతికిఁ జిత్ర సేనుఁడుఁ, బురుమిత్రుండు వేల్పుకొటిపుత్రుండుఁ బ్రా పై
యురవడిఁ దఱిమిన వారికి, సరనందనుఁ డెదురుపడె గుణధ్వని సెలఁగన్. 313

క. పురుమిత్రుని నే డుజ్జ్వల, శరముల గంగాతనూజు స స్థతిబొణ
స్ఫురణమునఁ జిత్ర సేనుని, బరమాంబక[1]దశకమున విపాటితుఁ జేసెన్. 314

తే. ఎన్ని శరముల నభిమన్యుఁ డేసెఁ దమ్ముఁ, దారు నన్ని యు శరములఁ దరిమి చిత్ర
సేనపురుమిత్రు లతని నేసిరి నవోగ్ర, విశిఖములు నాఁకు భీష్ముఁ డవ్వీరుమేన. 315

ఉ. ఆతఁడు చిత్ర సేనునిశరాసన మే డ్తెఱఁ ద్రుంచి ఘూటక
వ్రాతము నొంచి మైమఱువు వ్రచ్చి శరంబులు మేనఁ గ్రుచ్చి యు
ద్యోతితుఁ డైనఁజూచి కర ముద్ధతి రాజతనూజపర్వముల్
వే తఱియంగఁ జొచ్చి పొదివెం బటుమూర్ఛనసృష్టి నాతనిన్. 316

క. ఆసౌభద్రుం డుగ్రపు, వేసవి దావాగ్ని శుష్కవిపినమ్ము నిరా
యాసంబుగ దరికొనుగతి, భాసితశరశిఖలు వారిపైఁ బరఁగించెన్. 317

క. రంగత్ప్రోథనస్తుత్యతు,రంగముఁ డై తాండవాభిరతుఁ డగుహకులీ
లం గడఁగి వీరనృత్యము, సంగరరంగమునఁ జేసె శత్రులు మెచ్చన్. 318

వ. ఇట్లు వేర్చి కురుబలంబు నేర్చునభిమన్యుఁ జూచి జనితమన్యుం డై శుభలక్షణుం
డగులక్ష్మణుండు 319

అభిమన్యులక్ష్మణకుమారులయుద్ధము.

క. తలపడి నానాస్త్రము ల,గ్గలికం గురియుటయు నతఁడు కాండము లా టి
ట్టల మైనయలుక నాతని, లలితోరస్థ్సలమునం గలయ నాటించెన్. 320

చ. తెరలక లక్ష్మణుండు దృఢదీప్తశరావలి పార్థుపట్టిపై
దొరఁగఁగఁ జేసినం గినిసి తొల్ల హయంబులఁ జంపి సారథిఁ
ధరఁ బడ నాతఁ డేసె విరథత్వము నొందియు నీదుమస్మ డు
ద్ధురగతి శక్తి వైవ నది ద్రుంచె మహేంద్రునిమస్మ డమ్ములన్ 321

1 దశకమునను బాధితుఁ జేసెన్.

ఆ. శక్తిఁ ద్రుంచి తీవ్రసాయకహతదేహుఁ, జేయఁ దొడఁగునతనిచేతిబలుపు
సూచి కృపుఁడు రాజసుతుఁ దనతేరిపైఁ, నిడి తొలంగఁ దెచ్చె [1]నెల్లఁ జూడ.
క. కురురాజు మోధవీరులఁ, బురికొలుపుచు భీష్మఁ డపుడు పోరికి నడరం
గరిహాయనరశరనిబిడత, ధరణి జలదనిబిడగగనతలముం బోలెన్. 323
ఉ. సాత్యకి యప్పు డేచి శరజాలము చిత్రలఘుస్ఫుటత్వసాం
గత్యవిరాజమానముగఁ గౌరవసేనఁ గలంగఁ జేసి యా
ధృత్యమునం దనర్చిన సుధా త్తమనస్కుఁడు సౌమదత్తి యా
హుత్యభిరామవహ్ని క్రియ నుజ్జ్వలుఁ డై వెసఁ దాఁకె నాతనిన్. 324
చ. తలపడి యంత్యకాలశిఖిదారుణభంగి నమేయమార్గణా
ర్చులు వరఁగించుచుండుఁ భయము సొచ్చి జనార్దనుతమ్ముతోడియో
ధులు పిఱుసన్నఁ దత్సుతులు దోర్బలదుర్దము లై పదుండ్రు న
గ్గలిక నెదిర్చి యి ట్లనిరి కారపసత్తముతో సుదగ్రతన్. 325
క. భూరిశ్రవసుఁడ యొక్కఁ టి, మీవినోదంబు సలుపవేడుక మెయి దు
ర్వారత వచ్చితి మొక్కఁ డుఁ, గోరికొనుము సంగరమునకుఁ మాలోనన్. 326
చ. అన విని నవ్వి యొక్కఁ డుమదస్త్రబలంబున కోర్వఁ డోపినఁ
సునిశితబాణముల్ వఱపి సూరెల నందఱు నొక్క-పెట్ట యే
పు నెఱపుఁ డన్న నారథికపుంగవు లేయ నతండు నమ్ము లె
ల్లను దునుమాడి వారిఁ జటులస్ఫురితాంబకవృష్టి ముంచినన్. 327
క. పొలివోనిశౌర్యరేఖం, జెలఁగుచు వార్ష్ణేయు లతనిఁ జేడ్పడఁ బెక్క-
మ్ముల నొవ్వ నేసినం గడు, నలిగి శరాసనము లెల్ల నాతఁడు ద్రుంచెన్. 328
క. కోదండదశకశీఘ్ర,చ్ఛేదం బొనరించి యపుడ శరములు పదియుఁ
భూదేవికి బలిగా ని,ష్పాదించెం గౌరవేంద్రుబలములు సెలఁగన్. 329
వ. ఇట్లు వడినకొడుకులం గని వృష్ణివీరుండు. 330
చ వగపును గోపముం గదుర వైరిబలంబు దలంకఁ దేరు పై
నొగ నొగ దాఁకఁగాఁ బఱపి నుగ్గుగఁ గౌరవసూతు నేసి బె
ట్టుగఁ దురగంబులం దునుముడుఁ వెస నాతఁడు నట్ల చేసెఁ బా
టిగఁ గరవాలముల్ గొని వడిఁ దిగి నేలకు దాఁటి రిద్దఱున్. 331
వ. అట్టి సమయంబున. 332
ఆ. వేగ మెయిది వృష్ణివీరు భీముఁడు గురు,వీరుఁ గురువిభుండు గారవమున
వెనుకఁ జనఁగఁ దివిచి తనతనరథమునైఁ, బెట్టికొనుచుఁ దొలఁగఁ బ్రీతిఁ జనిరి.
వ. అంత. 334
క. అపరాహ్ణసంగతుం డగు, తపనుం గని ప్రొద్దు గ్రుంకెఁ దడ వేఁగుదు రీ

---

1 నృపుఁడు సూడ. 2 హుత్యభిఖ్యా త్వాగ్నిక్రియ.

రిపు లని కడంగి నరుఁ డ,స్త్రపరంపర వఱపి నీదురథికుల నెల్లన్. 335

వ. నిహతులం జేయుచు విహరించు చున్న ం గనుంగొని. 336

క. సై రింపక యే డ్తెఱఁ గురు,వీరా గ్రణి యిరువదేను వేలరథంబుల్
పోరికిఁ బురికొలిపిన వి,స్ఫారగతిఁ గూడి కవిసెఁ బార్థునిమీఁదన్. 337

క. కడువెసఁ గవిసినయవి గ,వ్వడి బాణజ్వాల లడర వడి దావాగ్నిఁ
మిడుతలు వొలిసిన క్రియఁ బొడి,పొడి యయ్యెం గురుబలంబు పొం గడఁగంగన్. 338

క. కిరణంబు లడఁగి యంతకు, నరుణత్వము మెఱయఁ దరణి యపరాద్రిశిరగ
స్ఫురణను నధికరణాలం,కరణం బొనరించుటయును గాం గేయుఁ డెడన్. 339

క. శ్రాంతం బయ్యెను వాహన,సంతానం బెల్ల నిపుడు సంధ్యాసమయం
బింతట నేఁటికి నని సా,లింతము గా కింకఁ బోర లెస్సె ఁ గనుమ్మే. 340

వ. అని తలంచి కుంభసంభవాదియోధముఖ్యుల కెఱిఁగించి బలంబుఁ దివియ
నియమించి. 341

క. సమరక్రీడనలీలం, దమక తమక తనిసి మఱలి తమతమయూవా
సములకు నరిగి రుభయసై,న్యములజనంబులును దీవియలు వెలుఁగంగాన్. 342

తే. రెండుమీళ్లజనంబులు రేలు వివిధ,హృద్యసంగీతములను సాహిత్యమధుర
లలితగోష్ఠీవినోదంబులను బ్రమోద,భరితు లై ప్రొద్దు వుత్తురు భరతముఖ్య 343

భీష్ముని పద్మవ్యూహయుద్ధక్రమము.

వ. ఏనవనాఁటిరాత్రి సనుటయు దెలతెల వేగునప్పుడు ధనంజయుండు సేనాపతి
రావించి మకరవ్యూహంబు సంఘటింపు మని నియమించిన నఖిలజనంబులకుఁ
బ్రీతి నెక్కొన్న నతం డమ్మోహరంబు దీర్చునెడ దానికిఁ బార్థపాంచాలపతులు
శిరంబును గవలు గన్నులును భీమసేనుండు దుండంబును సౌభద్రద్రౌపదేయ
ఘటోత్కచులు గండస్థలంబులును సాత్యకిసహితుం డై యుధిష్ఠిరుండు గంఠం
బును ధృష్టద్యుమ్నపురస్సరంబుగా విరాటుండు వెన్నును గేకయులు వామ
పార్శ్వంబును ధృష్టకేతుండును గరూశపతియునుదక్షిణపార్శ్వంబును గుంతిభోజ
శతానీకులు జఘనంబును శిఖండియు నిరావంతుండును బుచ్ఛంబును నై పన్నిరి
భీష్ముండు దానికిఁ బ్రతివ్యూహం బూహించి క్రౌంచవ్యూహం బమర్చి యందుఁ
జంచువునం దాను గురుసహాయుం డై నిలిచె నేత్రంబులఁ గృపగురుపుత్త్రులను
మస్తకంబునఁ గృతవర్మయుఁ గాంభోజబాహ్లికులును గళంబున శూరసేనపరి
వృతుండై సుయోధనుండును నురంబున సౌవీరసమేతుం డై భగదత్తుండును
వీఁపున విందానువిందులును వామపక్షంబున సుశర్మయు దక్షిణపక్షంబున
యవనపతియు నపరభాగంబున శ్రుతాయురుపేతుం డై భూరిశ్రవసుండును
నిలిచి రి ట్లుభయసైన్యంబులు సన్నద్ధంబు లై నడచి శంఖభేరీప్రముఖతూర్య
నాదంబులు సెలంగం దలపడియె నట్టిసమయంబున. 344

క. తలకడచి నడచుద్రోణుని,యలవుఁ జలంబును సహింప కనిలతనయుఁ డి
ట్టల మగురోషంబునఁ ద,ద్బలముపయిం బఱపె రథముఁ బటువేగమునన్. 345

వ. ఇట్లు వఱపిన నతనికో ల్తలకుం గాక. 346

క. తనముందటియోధులు పిఱు,సనుటయుఁ గుంభజుఁడు గినిసి శరనవకము భీ
మునిమేన నాఁట నాతఁడు, సునిశితభల్లమున నతనిసూతుం దునిమెన్. 347

క. వాహనముఁ దాన నడపుచు, సాహసికత్వమున గురుఁడు సమరక్రీడో
త్సాహము వదలక వైరి,వ్యూహము దలఁకంగ భుజసముద్ధతిఁ గవిసెన్. 348

క. మీతండ్రి ద్రోణునకుఁ దో,డై తఱిమినఁ గేకయులు భయాకులత మరు
ద్ధూతాంబుదగతిఁ దెరలఁగ, నాతతసృంజయబలంబు లఱిముఱి విఱిగెన్. 349

ఆ అధిప భీమసేనుఁ డడరినఁ గౌరవ,సైన్య మతనిచేతఁ జూఁపకట్టు
పడియె నపుడు ధరణిపతు లిద్దఱును జెయి,వీచి తఱిమి రథికవిక్రమమున 350

వ. ఇవ్విధంబున ధర్మసందనదురోధ్యుఁడు లగ్గలికం బురికొలుప మొగ్గరంబులు రెండును గండు మిగిలి తలపడియె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కి ట్లనియె.

ఆ. మనబలంబునందు మంచిమగల్ సాల, గలిగి యాబలంబు గెలువ లేమి
వైవశ్యకృతముగాదె తలఁపఁ జోద్యముమున్న, యెఱుఁగఁజెప్పవిదురుఁ డిట్టులగుట.

క. అతఁ డెంత సాటి చెప్పిన, మతి హితముగఁ గొనఁడు కీడు మానఁడు కడుదు
ర్మతి యైననాతనూజుఁడు, మతి కర్మమువెనుకఁ జనక మానునె యెందున్. 353

వ. విధికృతం బెవ్వరికి నుడుప వచ్చునెట్లు గానున్నది య ట్లయ్యెడుం గాక యనిన సంజయుం డతని కి ట్లనియె. 354

ఆ. నీతనూభవుండు నెఱిగుటఁ బెఱుఁగమి, యెఱిఁగి దెఱిఁగి యతని నేల చెప్ప
మనయుపేక్షవలన విను నాటిజూదంబ, నేఁడు గయ్య మయ్యె నృపవరేణ్య.

వ. ఇంకఁ బళ్ళాత్తాపం బుడిగి ధీరుండ వై సమరప్రకారంబు విను మట్టియెడ భీమసేనుండు భవత్సేనాసాగరంబు పాయ వడం దఱిమి చొచ్చి దుశ్శాసనుండును దుర్విషహుండును దుర్మదుండును దుస్సహుండును జయుండును జయత్సేనుండును వికర్ణుండును జిత్రసేనుండును సుదర్శనుండును జారుచిత్రుండును సువర్మండును దుష్కర్ణుండును నొక్కచో నున్నం గనుంగొని యక్కుమాయలం దాఁకిన.

తే. వార లందఱు నొండొరుఁ బేరు వేఱ, బిలిచికొని వీఁడె జను దెంచె భీముఁ డీత
డొంటి యగపడ్డచోటన యుక్కడంగఁ, బొదివి చంపుద మని యతిస్ఫురణ సేసి.

క. ఉగ్రగ్రహములు లయకా,లగ్రహపతిఁ బొదువుక్రియ నలఘువిక్రమగ
ర్వాగ్రహమున ముట్టిరి రిపు,నిగ్రహలంపటుని భీమునిం జటులగతిన్. 358

వ. ఇట్లు నీకొడుకులు చతురంగబలంబులతోడం జుట్టు ముట్టిన వృకోదరుండు సంత సంబునం బొదలి సారథిం గనుంగొని నీ వీరథం బిచ్చట నిలిపికొని యుండు, నన్ని యొగించి గద వుచ్చికొని ధరణికి లంఘించి. 359

చ. కవిసి యుగాంతదండధరుకైవడిఁ గోలుమసంగి కుంభముల్
పవులఁగఁ దుండముల్ దునియఁ బ్రక్కలు వ్రక్కలు గాఁగ దర్పముం
జవము బలంబు నొప్పఁగ గజంబుల వ్రేసిన నెత్తు రొల్కఁగా
నవి వడె ధాతునిర్ఝరమయాచలపంక్తులఁ బోలి మేవినిన్. 360

క. అరదంబులు పొడిపొడి యై, హరులగములు నుగ్గునూచ యై మొత్తపుఁగా
ల్వురు సిదురుప లై పడ నిష్ఠురగతి విహరించె వాయుసూనుఁడు గదతోన్. 361

క. పెక్కండ్రతోడ నిమ్మెయి, నొక్కఁడుఁడ రథమ్ము డిగ్గి యురవడిఁ జని పే
రుక్కునఁ బోరుట సూడఁగ, నక్కజమై యుండెఁ గౌరవాన్వయముఖ్యా. 362

ఆ. భీమసేను నపుడు పెక్కుబలంబులు, పొదువు టెఱిఁగి ద్రుపదపుత్త్రకుండు
శస్త్రగురునితోడ సరభసవృత్తిమైఁ, బోరి పోరి యుడిగి బుద్ధి గలఁగ. 363

క. భూరిరయంబున నద్దెసఁ, దేరు వఱపఁ బనిచి యతని తేరిపయిం ద
ర్పాన్వితిన కాంచి శోకము, గూఁగ గర్దనికి నెలుఁగు గుత్తుకఁ దగులన్. 364

తే. ఆర్తుఁ డై యవ్విశోకుని నడిగె భీముఁ
డెచట నున్నాఁడు నాయెడ లెట్లు ప్రాణ
సహిత మై యుండు నతఁ డొకచంద మైన
నేమిగతిఁ బోదు నక్కట యెఱుఁగఁ జెప్పుము. 365

వ. అనిన విశోకుండు ధృష్టద్యుమ్నున కి ట్లనియె 366

చ. గొదగొని ధార్తరాష్ట్రి లతిఘోరవిధంబునఁ జుట్టు ముట్టిన
న్మదమునఁ దేరు డిగ్గి హరిణంబులపైఁ జనుసింహమో యనఁ
గదఁ గొని నన్ను నియ్యెడ నకంపితసుస్థితి నిల్వఁ బంచి చె
ట్టిదముగఁ జొచ్చె నాహవపటిష్ఠుఁడు భీముఁడు వారిసైన్యమున్. 367

ధృష్టద్యుమ్నుఁడు భీమసేనునకుఁ దోడ్పడుట.

వ. అని యవ్వల నెఱింగించిన నతండు. 368

క. కడువడిఁ జని యంతంతం, బుడమిఁబడిశకరులగములు వొరలుటకతనఁ
వడముడి యరిగినతెరు వే,ర్పడఁ గని వేవేగ రథము వఱపెం గదియన్. 369

వ. ఇట్లు భీమసేనుఁ జేరం బోయి. 370

క. ఇదె యేనుఁ గూడ వచ్చితిఁ, బదిలుఁడ వై పోరు మింక బకమర్దన యీ
కదిసినవీరుల నెల్లం, గుదియించెద నఁచుఁ గవిసె గురువితతిపయిన్. 371

క. అత్తఱి నీతనయుం డెలుఁ,గెత్తి రథికవరులతోడ నిట్లను నీదు
ర్వృత్తునిఁ బొదువుఁడు భీమని, [1]యుత్తలపాటుడుపుకడఁక నుడుపుఁడు గడిమిన్.

వ. అనిన విని యోధవీరులుం గుమారులు నొకపెట్ట ధృష్టద్యుమ్నుం బొదివిన
నతండు ద్రోణదత్తప్రమోహనబాణంబున వారి నందఱ నిశ్చేష్టితులం జేసిన న
వ్వుడు దప్పిదీర్చుకొన నెడ గని యనిలనందనుం డొక్కమడువున మధురశిశిరజలం

1. క్తలపా టుడిగికిడకయుడుపుఁడు.

బులఁ బొనంబు సేసి యుల్లసిల్లి యాద్రుపదపుత్త్రుం గూడికొనియె నట్టియెడ [1]నాచార్యుండు గయ్యంబు సేయుమునుమున ధృష్టద్యుమ్నుండు దొలంగిన తెఱ పిం గదియఁ బొంచాలపతి దఱిమిన నప్పు డగ్గురుండు నవ్వుచు. 373

తే. అస్త్రవర్షంబుఁ గురియంగ నతఁడు పూర్వ, వైరబంధంబుకతన దుర్వార మైన యతనిరోషంబు సైరింప నలవి గాక, జడిసి పోయిన నాతండు శంఖ మొత్తె.

వ. ఇట్లు ద్రోణుండు ద్రుపదుం దెరల్చి ధృష్టద్యుమ్ను చనినవల నరసి తదీయ ప్రమోహనమార్గణమూర్ఛితం బయినశూరలోకంబు నాలోకించి కరంబు రయంబునఁ బోయి. 375

క వినుతప్రజ్ఞాబాణం,బున మోహనబాణశక్తి వోఁ జేసిన సం
జనితప్రాణోజ్జ్వలు లై, యనికిం గ్రమ్మఱఁ గడంగి రయోధ్యధవరుల్. 376

వ. ఇవ్విధంబున నాచార్యప్రాపుసంజేసి యేచి నీకొడుకులు పవనద్రుపదులకొడు కులపై నడరినం గని యుధిష్ఠిరుండు గేకయు లేవురను ద్రౌపదేయులను ధృష్ట కేతునిం జూచి మీ రభిమన్యుండు ముంగలిగా రథంబులు వఱపి భీమసేన ధృష్టద్యుమ్నులకుఁ దోడుపడుం డని పంచిన. 377

క. ఆపన్నిద్దఱు సైన్యాటోపసమేతముగఁ గవియుడుసు బొంచాల
క్ష్మాపాలసుతుఁడు భీముఁడు, నేపారిరి నీదుసేనయెసకం బడఁగన్. 378

వ. తదవసరంబున. 379

తే. క్రందుఁగయ్యంబులోన నరాతిభయద, బొబ్బవిక్రమ నీ విట్లు పాదచారి
వగుట వల దని కేకయునరద మెక్కఁ, బనిచె భీమునిఁ బొంచాలపతిసుతుండు.

క. అప్పుడు మధ్యందినమున, నొప్పినయినుతోడఁ జాల నొర వచ్చి గుహం
డప్పాండవబలములపైఁ, దెప్పదెరలఁ గురిసె శరతతిం దీవ్రముగాన్. 381

చ. కనుఁగొని పార్షతుం [2]డపుడు గట్టుపకా సయి వీఁకఁ దాఁకినం
దునిమె నతండు తద్ధనువుఁ దోడన పెక్కుశరంబు లేసె నా
తనిమెయి నొండువిల్లు ద్రుపదక్షితిపాలసుతుండు గ్రక్కునం
గొని శరసంతతిం గురిసి కోపముఁ బెంచిన నాతఁ డుగ్రతన్. 382

క. ఆవిల్లు ద్రుంచి రౌద్రర,సావేశం బొప్ప నాలుగమ్ముల రథవా
హావలిని సూతు నొక్కట, దేవగణము వొగడ వసుమతిం బడ నేసెన్. 383

మ. విరథుం డై యభిమన్యు తేరిపయికిఁ వేగంబ పాంచాలభూ
వరసూనుం డరుగం దదీయబల మోర్వం జాల కొక్కుమ్మడిఁ
మరలం బాఁతె నతండు వాయుసుతుఁడుఁ మానింప మానింప న
ప్డు రథానీకముతోడ భీముఁ బొదివెఁ భూమీశ్వరుం డుద్ధతిన్. 384

1 నాచార్యకయ్యంబు. 2 డు గురు కట్టుప.

ధృష్టద్యుమ్నుఁడు ద్రోణునితో యుద్ధము సేయుట.

తే. అంత నొం డొకసారథి యతిరయమునఁ
జటులహయములఁ బూన్పఁ బొంచాలసుతుఁడు
దనరథమునకు గ్రక్కునఁ జని పరాక్ర
మాభిరాముఁ డై గురునిపై నడరెఁ బెలుచ. 385

వ. ఇట్లు ధృష్టద్యుమ్నుండు గడంగి యెప్పటియట్ల కుంభసంభవుతోడం బెనంగు
చుండ భీమసేనుండును. 386

క. తనయరదంబు విశోకుఁడు, గొని వచ్చిన నెలమి నెక్కి క్రూరోత్సాహం
బునఁ దనుఁ బొదివినదురో,ధనుమీఁద నిశాతవిశిఖతతి నిగిడించెన్. 387

క. కుపతి యొకనారాచం, బురమున నాఁటింప భీముఁ డుగ్రత నేసెఁ
గురుతరశరత్రయంబునఁ, గరములు వఱుమును నాఁటఁ గౌరవనాథున్. 388

వ దాని కతండు చలింపక వృకోదరుపై వివిధశరంబు లేసె నతనితమ్ములు దలకడచి
యాభీమసేనుం బట్టికొన సుత్సహించి యెప్పటియట్ల బెట్టిదంబుగాఁ గవిసినం గని
యక్కుమారుల నభిమన్యుద్రౌపదేయులును ధృష్టకేతుకేకయులునుం దాఁకి రట్లు
వారును నమ్మారుతియుం గూడి దారుణభంగిం దఱుముట సైరింపంజాలక. 389

క. విఱిగి భవత్సుతనివహం, బఱిమఱిఁ గనుకనిఁ జనంగ ననిలసుతుం డే
డ్తెఱ నెగచి వగచె వా రం,దఱుఁ దనచేఁ జచ్చు టపుడు దప్పటకుఁ గడున్. 390

క. తమ్ములఁ దోలిన నతిరౌ,ద్రమ్ముగఁ గోపించి యన్న దలపడియెను సై
న్యమ్ముఁ బురికొలిపికొని రభ,సమ్మున భీమాదియోధసంఘముతోడన్. 391

క. అపరాహ్ణసమయమున న,ట్లుపమాతీతాతిఘోరయుద్ధం బయ్యెఁ
రిపుభయదభుజుఁడు భీమున, కపరిమితబలుండు గురుధరాధీశునకున్. 392

సీ. తదవసరంబునఁ బొదివి వికర్ణుండుఁ జిత్రసేనుఁడుఁ బౌర్థపుత్త్రుమీఁదఁ
గవిసిన నతఁడు వికర్ణరథ్యంబులఁ గూల్చి యాతనిపయిఁ గుప్పెకోల
లిరువది నాఁటింప నరదంబు డిగి భీతియూన నాతఁడు చిత్రసేనురథము
పై కేఁగె ద్రౌపదిపట్టు లేవురు భీమునకు నడ్డపడి కురునాథుఁ బాఱి
తే. మేను నెత్తురు వఱ్ఱుగా మెఱుఁగుటమ్ము
లేయ వారలఁ దలపడి యేనునార
సముల రారాజు వో నేసి సరభసముగఁ
దఱిమె గాంగేయుఁ డరిసేనఁ దఱియఁ జొచ్చి 393

క. చొచ్చి చతురంగవితతులు, విచ్చునటులు సేయుటయును వివ్వచ్చుఁడు వే
వచ్చి తలపడినఁ బురికొని, యచ్చట నిరువాఁగు నట్ట లాడం బోరెన్. 394

ఆ. రక్తనదులలోన రథయోనపాత్రముల్, వఱపి యోధవరులు బాహుబలము
వెలయ సమరకేళి సలిపిరి శూరత, నేచి కడఁగి యోల రాచి రాచి. 395

వ. అంతనరుణకిరణుం డస్వస్థాభిధానుం డగుచు వచ్చినవేగిరపడి వాయునందనుండు సుయోధను నేఁడ సమయింతు ననుసంరంభంబున నతనికి సమ్ముఖంబుగాఁ దేరు వఱపించి కదిసి క్రోధమోదంబులు మనంబునం బెనంగొన నతనిం గనుంగొని.

సీ. కడుఁ బెద్దకాలంబు గాంక్షించి యున్నయత్నన మిప్డు సమకూర దైవ మిచ్చె
గొంతిసంకటపాటుఁ గోడలిబన్నంబుఁ దీర్చెదఁ గృష్ణుండు దెలుప నీవు
సరకు సేయమియును సభలో నులూకునిఁ బంచి యాడించిన [1]పరుసములును
గక్కించి బీరంబు దక్కించుకొన్న నీక తెగఁ జూడఁ గాంచితి మగతనంబు

తే. గలిగి మగుడక నిలుమని పలికి యుగ్రగతి నెదురొక్కని రథతురంగములసూతుఁ జంపి చాపంబు ద్రుంచి విస్ఫారకేతు, దండ మేడ్తెఱ నఱకె భీముండు సెలఁగి.

ఉ. వేఱొకవిల్లు పుచ్చికొను వేగములోనన కారవేంద్రు మైఁ
దూఱి వృకోదరుండు పదితూపులు పాములు పుట్టలోనికిం
దూఱినయట్లుగాఁ బ్రబలదోర్బల మేర్పడ నేయ నెమ్ములఁ
గీఱిన మూర్ఛ వచ్చి యొఱఁగెం దఱి చై రుధిరంబు గ్రమ్మఁగన్. 398

వ. అట్టియెడ జయద్రథుండు రథికవరులతోడం గడంగి వడముడిపై నడరె నప్పుడు కృపాచార్యుండు దురోదరునుఁ దనరథంబుమీఁదం బెట్టికొని తొలంగం గొని పోయె నభిమన్యుండును ద్రౌపదేయులును శేకయులును మారుతిని మీఱి సైంధవుం దలపడినఁ జిత్రసేనుండును జిత్రుండును జిత్రాక్షుండును జారుచిత్రుండును సులోచనుండును నందుండును సునందుండును రౌద్రంబుగా సౌభద్రుం బొదివిన. 399

క. బలియుఁ డగుపార్థపుత్త్రుఁడు, వల నేర్పడ నొకని నొకని వడి నైదైద
మ్ముల నేసి నొంప వారలు, దలఁకక వెస ముంచి రస్త్రధారల నతనిన్. 400

వ. సహోదరులకు సహాయత్వంబు సేయం బూని మున్ను విరథుం డై పోయినవాఁ డగుటం జేసి 401

చ. తఱిమి వికర్ణుఁ డప్పు తనుఁ దాఁకిన నాయభిమన్యుఁ డల్గి బి
ట్టఱి విలు ద్రుంచి సారథి వడం దురగంబులఁ జావ నేసి క్రొ
మ్మెఱుఁగులతోడఁ దద్ధ్వజము మేదినిఁ గూలఁగఁ జేసి యంగముల్
గీఱిగొన బాణముల్ నినిచెఁ గ్రేలిమెయిం బటుదర్ప మేర్పడన్. 402

వ. ఇట్లు నొచ్చినవికర్ణుం గనుంగొని కురుకుమారు లొక్కపెట్ట కవ్వడికొడుకుపై నురవడించిన. 403

ఉ. వీరుర ద్రౌపదేయులును నేఁడ్తెఱ నాతని కడ్డ మై తురం
గావళి నొంచియుం బడగ లన్నియుఁ ద్రుంచియు నంపవానలం
జేవ సెడంగ ముంచియునుఁ జేడ్పడఁ జేయఁగ నీతనూభవుల్

---

1 పరుసదదనము.

వోవక వారితో మఱియుఁ బోరిరి సిగ్గున బీర మెక్కఁగన్. 404

వ. అట్టియెడ నకులనందనుం డగుశతానీకుండు బహుప్రకారబాణంబుల వివిధ విక్రమక్రీడ సలుపుబలుపుఁ గనుంగొని కేకయపాంచాలపతులు బాసట యై చటులతరతురంగమాతంగస్యందనసందోహంబులం బఱపి కడిమి నెఱపి రిప్ప రునం బ్రతివీరుల నఱుముటయు నప్పుడు పతంగుండు పశ్చిమాచలశృంగంబు మఱుంగుపడుటయుం జూచి గాంగేయుం డంత్యకాలకాలాక్రతిం గడంగి పటు విశిఖవితానంబులవేడిమి సూపి యమ్మోహరంబు దెరల్చి తనమొనల మరల్చి కొని సమరంబు సాలించి శిబిరంబున కరిగె బాండుసూనులును మేనులు వెడ వెడ చెమర్పు విడిదలకుం జని రని యిట్లు సంజయుం డాఱవదివసంబునాహ్వానంబు తెఱం గెఱింగించె నప్పుడు. 405

క. కిమ్మీరమర్దనునిచే, నిమ్మెయి నో టూరఁ బెక్కు లేటులు వడి ద
ర్పమ్మెడలి మూర్ఛ మునిఁగియుఁ, గ్రమ్మఱఁ గురునాథుఁ డెట్లుగడఁ గెనొ యనికిన్.

వ. అని సకౌతుకంబుగాఁ బలికిన. 407

ఉ. భూరితపోవిశేషపరిపూరమృదుస్థిరహృత్కరండవి
స్తారనివాసతంత్ర ఘనసారవిధాపరమాభిరామరే
ఖారమణీయ లోకహితకారిమహాకరణీయ ఘోరసం
సారదురామయాపదవసాయక నిత్యఫలప్రదాయకా. 408

క. పారాశర్యప్రముఖో, దారమునీంద్రాంతరంగధామాంతర్వి
స్ఫార ప్రభాపటలవి, స్తారోజ్జ్వలదీపరూపతా స్తవనీయా. 409

మాలిని. ఉసురదళనలీలావ్యాప్తిదీప్తారశోచి
ర్లసితపరశుగాఢాలంకృతప్రౌఢముద్రా
[1]భ్యసనమహితబాహాప్రస్ఫురత్కాంతహృద్యా
హవనసురభివిద్యా వాంసనాద్వైకవేద్యా. 410

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తక్కన సోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున భీష్మపర్వంబునందు ద్వితీయాశ్వాసము.

---

1 వ్యసనమహితబాహుప్రస్ఫు.

శ్రీ

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

భీష్మపర్వము, తృతీయాశ్వాసము



విలసనత్వగురుగౌ
రీవిభ్రమరమ్యచాతురీస్వీకృతస
ద్భావన నిరుపాధికానం
దావహ కరుణానుభావ హరిహరనాథా. 1

భీష్మగాంధారేయులసంవాదము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కి ట్లనియె. 2

తే. భండనంబునఁ దనయుండు గం డడంగి,పోక విని తీవ్రఖేదంబుఁ బొంది యంబి
కాతనూభవుఁ డప్పు డాసూతపుత్త్రు, నడిగె సుత్తరవర్తన మాదరమున. 3

వ. అడుగుటయు నతం డతనికిట్లను నాఁటిరేయి గాంగేయతోడఁగాంధారేయుండు.

ఆ. మనము వూఁచి పట్టి మొన లేర్చికొని పోవఁ, బాండు రాజసుతులబలము గవిసి
గాసి చేయునదియుఁ గాక నీముందటఁ, బవనతనయుచేత భంగపడితి. 5

క. నినుఁ గొని గెలిచెదఁ గుంతీ,తనయుల నని యున్న తలఁపు దప్పించెదు నీ
వనిమిషుల నైనఁ జేకొన, వనిమొన వా రింతబలియు రగు టేమియొకో. 6

క. అనిన విని నవ్వి యతఁ డి, ట్లను నింతన నేల నన్ను ననినాయొడ లో
మినచోటుఁ గలదె పెఱయో,ధనికాయం బైన నకట [1]తలఁకదె చెపుమా. 7

వ. పాండవుల గెలువ నలవి గా దని యెప్పుడుం జెప్పదు నైన నఱ లేక నీకు
జయంబు గోరి పోరెద వగవ కుండుము. 8

భీష్మనిసృష్టదివసయుద్ధక్రమము.

క. అన విని యూఱడి నిద్రా,జనితసుఖం బంది రేపు జనపతి యనికిం
జనుటయు భీష్ముఁడు బల మె,ల్లను నెఱయఁగఁ దీర్చె మండలవ్యూహముగన్.

వ. అందు నడుమ నరనాథుం డొప్పి యుండెఁ దమ్ములుఁ జేయం గలదొరలును
సూరెల నిలిచి రంతం బాండవులును భండనంబునకు వెడలి రయ్యధిష్ఠిరుండు
మన మొనలం గనుంగొని వజ్రవ్యూహంబు గల్పింపు మని సేనాపతిం బనుప

1 తలఁకనె: తలఁపదె.

నతండును దత్ప్రకారంబున సైన్యంబు సన్నద్ధంబు సేసిన నది పరబలంబు మెచ్చుక
తతిమి తూర్యధ్వను లెసఁగం దాకె నప్పుడు ద్రోణుండు విరాటుని ద్రౌణి
శిఖండిని దుర్యోధనుండు ధృష్టద్యుమ్ను ని మద్రపతి గవలను విందానువిందులు
యుధామన్యునిఁ బెక్కండ్రు రాజులు బీభత్సుని మార్కొనిరి భీమసేనుండు గృత
వర్మను సౌభద్రుండు చిత్రసేనదుశ్శాసనవికర్ణులను ఘటోత్కచుండు భగదత్తుని
సాత్యకి యలంబుసుని ధృష్టకేతుండు భూరిశ్రవసునిఁ జేకితానుండు గృపాచా
ర్యుని ధర్మసూనుండు శ్రుతాయువును బలువురుభూపతులు భీష్మునిం దలపడి
రట్టిమొడఁ గృష్ణునితో జిష్ణుం డి ట్లనియె. 10

తే. భీష్మఁ డొడ్డున మేర్చినబెడఁగు సాల, నొప్పెఁ గౌరవయోధులయుబ్బు మెఱసె
నృపు లనేకులు నామీఁద నిగిడి రేను,జిక్కువటేచెదఁజూడుమీయుక్కు మడఁచి.

వ. అని పలికి గొనయంబు సారించి. 12

క. జననాథులపై బెల్లే,సిన వారలు నొక్కపెట్ట చెలఁగి ముకుందా
ర్జునులఁ బటుబాణవర్ష ం,బున ముంచిన నార్చె నీదుపుత్రబలంబుల్. 13

వ. అప్పు డింద్రనందనుండు గోపించి యైంద్రాస్త్రంబు ప్రయోగించిన. 14

మ అది యాబాణము లెల్ల మాన్చి నరనాథాంగంబులక్ గీతి యు
న్మదశోండాలహయాళిఁ గూల్చి రభసోన్మాదక్రియక్ సంభ్రమ
ప్రద మై మందర మంబుధిం గలఁచుదర్పం బొప్ప నొప్పించుడుం
దదనీకంబులు వాఱి భీష్మరథ మాధారంబుగా నిల్చినన్. 15

వ. త్రిగర్తపతి మొద లయినయమ్మహీపతులుం దెరలి తమతమసైన్యంబులు సన్న
నెలవులకుం జని యొదుంగుటయు గాంగేయుండు గడంగుటయుం గని రాజు
లతో రారా జి ట్లనియె. 16

క. సేనాసమేతుఁ డగునరు, పై నొక్కఁడ భీష్మఁ డడర బలువిడిమైఁ దో
డై నడవ వలదె యింతటి,మానిసులకు నేను జూడ మరలం దగునే. 17

వ. అనిన విని యాభూపాలనికరం బాలంబునకు నూలుకొని సురనదీసూను నిరు
గెలంకులం గూడికొనియె నప్పుడు. 18

సీ. గురుఁడు విరాటునికోదండకేతుదండంబులఁ ద్రుంచె రెం డంబకముల
నతఁడు వేఱొకవింట నాచార్యమేనును సూతుని మూఁడేసిసునిశితాస్త్ర
ముల నొంచి ఘోటకమ్ముల నాలుగింట నోనేసి చాపము సిడ మెడల రెంట
నేసిన నతఁడు ద న్నెనిమిదియమ్ముల విరథుఁ జేసిన సుతునరద మెక్కి

తే. యతఁడు దానును గూడి వాలంపవెల్లి
ముంచుటయుఁ గుంభజుండు గోపించి దొడ్డ
నారసం బేయ నమ్మత్స్యనాథతనయు
నురము వడిఁ గాఁడి వీఁపున నుచ్చిపోయె. 19

వ ఇట్లు క్రూరనారాచంబు వెట్టు దాఁకిన. 20

క. విల్లును నమ్ములు విడుచుచుఁ, దెల్లొటయును శంఖుఁ జూచి ధృతి గలఁగి జనం
బెల్లను జూడ విరాటుఁడు, దల్లడమునఁ బాఱి విచ్చెఁ దత్సైన్యంబుల్. 21

వ. అట్టిసమయంబున శిఖండి గురుపుత్త్రుఫాలంబునఁ బటునారాచత్రయంబు నాఁటించిన నతం డలిగి యొక్కపెట్ట పెక్కమ్ములఁ దురంగసూతకేతుచాపంబుల నుగ్గుసేసినం బలకయు వాలునుం గొని నేల కుఱికి పాంచాలనందనుండు సాళువంబుచందంబునం గవిసి యశ్వత్థామ యేయుబాణంబులు గృపాణంబునఁ ద్రుంచుచుం గదిసిన నతండు కోపించి. 22

తే. పలక పఱియలుగాఁ జేసి యలుఁగు దునిమి
యొడల వాలంపఁబోది నింప నొల్లఁబోక
ద్రుపదపుత్త్రుండు గరవాలు దునియ వైవ
నడుమఁ బొడి సేసె నాచార్యనందనుండు. 23

వ. శిఖండియు సాత్యకిరథం బెక్కిఁ దదవసరంబున ధృష్టద్యుమ్నుండు. 24

ధృష్టద్యుమ్నునిచే దుర్యోధనుండు విరథుఁ డై పోవుట.

క. శరములు కురుపతిమీఁదం, గురిసిన నతఁ డతనిమేనఁ గ్రూరాస్త్రంబుల్
సరభసమున నింపఁగ స,త్వరముగ నాద్రుపదసుతుఁడు దచ్చాపంబున్. 25

వ. తుండంబులు గావించి 26

క. మఱియు నొకవిల్లు గొనుచ, [1]త్తెఱపిన విరథుఁడుగఁ జేయ ధృతిఁ గరవాలం
బుఱుకఁ గొని విభుఁడు నేలకు, నుఱికి యతనిమీఁద నడరె నుగ్రాకృతియై. 27

వ అట్టియెడ సౌబలుండు రయంబున నెయిది యన్నరపతిం దనరథంబుమీఁదికిఁ దిగిచికొని పోయె సాత్యకి యలంబుసుని నలఘువిశిఖపృష్ఠిం బొదివిన నద్దనుజుం డర్ధచంద్రబాణంబున దద్బాణాసనంబు దుండంబులు నేసి యంగమ్ముల వాలమ్ములు గీలించి మాయ లొనర్చి యతిఘోరంబుగాఁ బేర్చిన నాశినివంశ వరుం డచలుం డై యైంద్రాస్త్రప్రయోగంబున నమ్మాయ మాయించి యతని వెగడుపఱుచిన నతఁడు వెఱచఱచి పఱుచిన నయ్యాదవసింహుండు సింహనాదంబు నేసి కురుబలంబులపయిం గవిసె నప్పుడు. 28

క. కృతవర్మ యేచి మారుత, సుతుపయిఁ దఱుముటయును నతఁడు సూతునిఁ దురగ
ప్రతతిం బడ నేసి మహో,ద్ధతి మార్గణమయము సేసెఁ దద్గాత్రంబున్. 29

వ. ఇట్లు విరథుండును విశిఖాహతదేహుండును నై యతం డేదు వెరిఁగినట్లు సీదు మఱుంది యగుపృషకునరదంబుమీఁది కరిగె ననిలతనయుండును మనగజఘటలపైఁ బటురయంబునం దనరథంబుఁ బఱపె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 30

---

1 త్తెఱపిం గని విరథుఁ జేయ.

క. విఱుగుట నొచ్చుట మనదెసఁ, దఱుచుగ నాడెదవు పాండుతనయులబల మే
డ్తెఱ దఱుఁగక పెనఁగుట పలు,మఱుఁ జెప్పెద వకట యేమిమాయయొ తలఁపన్.

వ. అనిన విని సంజయుం డతని కి ట్లను మనవారుఁ దా మోపినభంగి చెనంగుదురు సముద్రంబు సొచ్చినయేఱులుం బోలెఁ బొండవనేనం జొచ్చి తమదర్పంబులు మెఱయ లే రది దప్పుగాఁ గొనరాదు నీతప్పునఁ బాటిల్లినచేటునకు శోకింపం బనిలేదు సమరప్రకారం బవధరింపు మవంతిదేశాధీశు లగువిందానువిందులం బటుబాణపరంపరలం గప్పి యుధామన్యుం డేచి యనువిందు విరథుం జేసిన నతండు విందుస్యందనం చెక్కుటయు నప్పాంచాలవంశవరుండు. 32

క. విందునిసారథి నొకకో,లం దునిమిన వాహములు గలంగం బడి పా
తెం దేరు దిగిచికొని మగు,డం దద్భల మెల్లఁ దల్లడముఁ బొందె వడిన్. 33

వ. అట్టిసంకులసమరంబున. 34

క. భగదత్తునేనుఁ గడరిన, వెగడునఁ బొండవుల మొనలు విఱుగుటయు మహా
నగ మేటివేగ మాఁగిన, వగిది ఘటోత్కచుఁడు దానిపరు వుడిగించెన్. 35

సీ. దనుజేంద్రునిలుచుట గని సైన్య మెప్పటియట్టుల పురికొని యనికిఁ జొచ్చె
నాఘటోత్కచుఁడు బాణావళి వఱపిన భగదత్తుఁ డదియెల్ల మగుడఁ జేసి
ఘటితోమరంబులు పదునాలు గడరింప నవి ద్రుంచి డెబ్బదియమ్ము లేసి
యసుర యార్చినఁ బేర్చి యాతఁడు విరథుఁ జేసిన వాఁడు శక్తి వైచిన నతండు

తే. నడుమఁ దునుమాడి వడిఁ బెక్కునారసముల
నొంప దైత్యుండు నముచి నిలింపపతికిఁ
బాఱిన ట్లోడి పాఱె నబ్బలముఁ గడిమి
నెగచెఁ బ్రాగ్జ్యోతిషాధీశుఁ డిభముఁ బఱపి. 36

ఆ. శల్యమిత్రుఁదఁ గవలు శరవృష్టి గురిసిన, నగుచు విరథుఁ జేసె నకులు నతఁడు
వార లప్పు డొక్క తే రెక్కి యడరిన, రౌద్ర మెసఁగ నొంచె మద్రవిభుఁడు.

చ. ధృతిబలు పొప్ప నిల్చి సహదేవుఁడు వ్యేకనినారసంబుఁ గ్రూ
రత నుర మాడ నేయ నది రక్తము సోకక యుచ్చి పోవుడుఁ
మృతుఁడునుబోలెఁ దేరిపయి మేటిమగం డడగుమద్ర మేదినీ
పతి వడినం గలంగె నరపాలక కౌరవరాజసైన్యముల్. 38

వ. ఇట్లు మూర్ఛితుం డయినశల్యుం జూచి సారథి రథంబు దొలంగం దోలికొని పోయినం గనుంగొని కవలు సింహానాదంబులు సేసి శంఖంబులఁ బూరించి రంతం గమలబాంధవుండు [1]దివసమధ్యోపేతుం డయ్యె నట్టిసమయంబున యమ సూనుండు శ్రుతాయువ్వుపైఁ దొమ్మిది యమ్ములు నిగిడించిన నతండు వాని మగిడించి

1 దివసమధ్యోదితుం డయ్యె; దివసమధ్యోపహితుం డయ్యె.

నిశాతసాయకస్పృకంబు శరీరంబున గ్రుచ్చినం గోపించి యుధిష్ఠిరుండు వరాహ కర్ణమార్గణంబున వానినష్టోత్తరంబు వ్రచ్చి వెడందవాతియవ్యూహం గేతువుఁ దునిమిన నతండు. 39

ఉ. వెండియు నేడుబాణములు వే తొడి ధర్మజు నొవ్వ నేయ నా
తండు మహోగ్రకోపమునఁ దత్తురగంబులఁ జంపి తద్ధను
ర్దండముఁ ద్రుంచి తత్తనువు రక్తమయంబుగఁ జేయ వాఁడు భీ
తుం డయి పాఱె నీబలము దూలఁగ నబ్బల ముబ్బి క్రాలఁగాన్. 40

చేకితానకృపాచార్యులద్వంద్వయుద్ధము.

తే. చేకితానుండు గృపునిపై శితశరములు, గురిసె నాతండు విల్లును గుట్టములను
వ్రయ్యలుగఁ జేయ గద గొని రథము డిగ్గి, సరభసంబుగఁ జని కృపు విరథుఁజేసి

వ అయ్యాదవసింహుండు వెనుకకు లంఘించి పోయినం గృపాచార్యుండు పదాఱ్వమ్ము లెమ్ములం గీలించుటయు నతండు గదాదండంబు వైవ నగ్గోతముండు దుండంబులు నేసినం జేకితానుండు రయంబున రథంబుమీఁదికరవాలంబు గొని మెఱుంగు మెఱసినట్లు పఱుతెంచిన శారద్వతుండు నిశాతకృపాణపాణి యై ధరణి కెఱఁగి యేడ్తెఱ నతనిం గవిసి నొప్పించి యతనిచేత నొచ్చె నట్లిరువురు మూర్ఛిల్లి మేదిని వ్రాలిన. 42

క ఇద్దెస సుబలతనూజుఁడు, నద్దెసఁ గరకర్షణుఁడు రయం బెసఁగఁగ న
య్యిద్దఱుఁ దమరథములపై, గ్రద్దన నిడికొని తొలంగఁగా జని రధిపా. 43

వ. చేదిపతి యగుధృష్టకేతుండు భూరిశ్రవసునిం దొంబదితూఫుల నే పారి యేసిన నొచ్చి కోపించి యాసోమదత్తతనయుండు. 44

క. నానాస్త్రంబుల హయముల, మేనులు దునియలుగఁ జేసి మెయి నారసముల్
వే నాటించిన నతఁడు శ, తానీకునిరథముపైకి నరిగెం బెలుచన్. 45

వ. దుశ్శాసన వికర్ణ చిత్రసేనులతో సుభద్రాసూనునకు మహాయుద్ధం బయ్యె నందు వారల నందఱి నాసంక్రందనపౌత్త్రుండు విరథులం జేసి వృకోదరువచనంబులు దలంచి యలంచు చుండెం గాని సమయింపం డయ్యె నట్టిసమయంబున శాంత నవ్వుఁడు వారిం గైకొని యనేక రాజరథికులతోడం గూడ నన్నరనందనుపై నురవడించిన నాభూపతులు పలువురు ప్రౌఢు లగుటయు నయ్యభిమన్యుఁ డొక్కరుండు బాలుండు నగుటయుం జూచి సవ్యసాచి శౌరితో నిట్లనియె. 46

క ఉక్కు మిగిలి జగతీశులు, పెక్కండ్రు రయంబు మెఱయ భీష్మసహితులై
యొక్కటఁ దోఁతెంచెద రా,దిక్కునఁ బో నిమ్ము రథము దీవ్రస్ఫురణన్. 47

వ. అని వారలవలను సూప నచ్యుతుం డట్ల చేయం ద్రిగర్తపతి దనమొనలకుందల కడచి కవ్వడి మార్కొనుటయు నతండు 48

క. మీవీటి కెల్ల మేటివి, నీ విట్లు గడంగి తిచట నిక్కమ పోరం
గావలయుఁ జుమీ యనుచు శ, రావృతుఁగావించె సూతహయసహితముగాన్.

వ. అట్టియెడం గౌరవసైన్యంబు గాండీవిపై నొక్క పెట్ట యడరినం బొండవబలంబు లతనికిం దలకడచి తలపడిన సందడికయ్యం బయ్యె నాసంక్రందననందనుండు రాజులగములకుం గవిసి కేతనంబులు నఱికియు సారథిరథికరథ్యంబుల ప్రాణంబులు వెఱికియు నాతపత్రచామరంబులు పొడిసేసియుఁ జాపంబులు రూపఱఁజేసియుఁ జర్మంబులు వ్రచ్చియు మర్మంబుల మార్గణంబులు గ్రుచ్చియు సర్వాంగంబులు నొంచియుఁ దలలు ద్రుంచియు విహరించు చుండ నపరాహ్ణం బయ్యెఁ ద్రిగర్త నాథుండు వెండియుం బేర్చి యెదిర్చిన. 50

తే. అతనిరథరక్షకులు శక్రసుతునిమీఁదఁ
గడఁగి ముప్పదియిద్దఱు గవియుటయును
నవ్వి యఱువదినాలుగునారసముల
నక్కిరీటి యారథికుల నవనిఁ గూల్చె. 51

క. ఇలఁ బడినసహచరులఁ గని, యలిగి సుశర్ముండు దాఁకె నర్జును నతనిం
దలకడచి శిఖండిప్రభృతులు నిగిడిరి వారిమీఁద ద్రుపదజ్ఞాతుల్. 52

వ. ధనంజయుండును దనకు దుర్యోధనసైంధవు లగ్గం బై యున్నను గ్రేఁగంటం జూచుచు గాంగేయుపై నడరె నప్పుడు దన్నుఁ దొడర వచ్చుశల్యు నాదరింపక ధర్మతనయుం డనిలతనయమాద్రీతనయసహితుం డై పార్థునకు బాసట యై భీష్మునిదెసకు నడరె నిట్లు పాండవపంచకంబుతోఁ బెనంగుశాంతనవుం గనుంగొని కురుపతియును సింధురాజును బరవసంబు సేసి యప్పాండవేయులం దాఁకిన. 53

క. శలశల్యచిత్రసేనులు, బలియుం డగుకృపునిఁ గూడి పాండుకుమారా
వలిమీఁదఁ గవిసి వాలమ్ములు గురిసి రతండు [1]సూచి మోదం బందన్. 54

వ. తదవసరంబున శిఖండి దేవవ్రతున కెదిర్చిన నొండు సేయ నొల్లమి నాతండు కోదండంబు దుండంబులు సేసి పిఱుసనఁ జేయుటయుఁ బొండవాగ్రజుండు వాని ప్రతిజ్ఞావచనంబు లెత్తి చెప్పి మొగ మోడక యదల్చినంబురికొని యప్పాంచాల పతిసూనుండు సురనదీసూను మారొక్కనుటయు మద్రనాథుం డెడసొచ్చి మహిత లాస్త్రంబు ప్రయోగించిన దానికిం దలంకక యతండు వారుణాస్త్రంబేసిన నతండు తత్ప్రతిహతి గావించె గాంగేయుండును ధర్మతనయుకేతుచాపదండంబులు ద్రుంచి యార్చినం బేర్చి భీముండు గద గొని రథంబు డిగ్గి రారాజుపయిం గవియుటయుఁ దత్సమయంబునం దలమిగిలి జయద్రథుండు రౌద్రం బెసంగవేగంబు మెఱసి మెఱుంగుటమ్ము లేనూ ఱతనిపై నడరింప నతండు సరకుసేయక శరంబులు గదజడియుచుం గదిసి సింధురాజహయంబులం జదియమోదిన నాసైంధవుండు.

1 మోదమునఁ బొందంగన్.

క. ఉక్కఁజి యొండొకనిరథం, బెక్కుటయుఁ దొరలు దెరలి యేడ్తెఱ సెడి రా
దిక్కు ప్రజ విచ్చె నప్పుడు, గ్రక్కునఁ బతి భీముమీఁదఁ గవిసెం బెలుచన్. 56

క. ఎడఁ జొచ్చి చిత్రసేనుఁడు,వడముడిపై [1]నేయ నతఁడు వైచెం గోపం
బడరఁగ గద నది యుగ్రపు, బిడుగుక్రియఁ మెఱసి పఱచె బిట్టుగఁ జదలన్.

తే. అట్లు వచ్చునాగదఁ గని యచటియోధు
లలికి తమతమమీఁదన యడరు ననియుఁ
దలఁచి యొదిఁగిరి రారాజుఁ దలఁప వైరి
ప్రాణభయ మెట్టివారిఁ గీడ్పఱుప కున్నె. 58

క. అడిదముఁ బలకయునుం గొని, చిడిముడి వడ కపుడు చిత్రసేనుం డుఱికెం
బుడమికి రథహయసూతులఁ, బొడిపొడి గావించెఁ బవన పుత్రునిగదయున్. 59

వ. ఇట్లు చిత్రసేనుండు విరథుం డైనవికర్ణుం డతనిం దనరథం బెక్కించికొని పోయె నట్టియెడ. 60

శా. గంగాపుత్రుఁడు పాండవాగ్రజునియుగ్యంబుల్ మహిం గూల్చి స
ర్వాంగంబుల్ వెస నొంప నాతఁడు సముద్యత్కోపుఁ డై శక్తి వై
చెం గంపింపక త్రుంచెఁ దాత విభుఁడుఁ శీఘ్రంబ మాద్రీసుతో
త్తుంగస్యందన మెక్క నొంచెను సరిత్సూనుండు మాద్రేయులన్. 61

క. తమ్ముల నొంచిన నగ్రజుఁ, డుమ్మలికముతోడ బెరయునుత్సాహమునం
ద మ్మందఱుఁ బురికొలుపఁగ, న మ్మొన నృపు లెల్లఁ దాఁకి రప్పుడు భీష్మున్. 62

వ. ఇట్లు పలువురు ధరణీశు లురవడించినం బెక్కుమృగంబులు మార్కొనినం జెలంగుసింగంబుచందంబున నలిరేఁగి సురనదీసూనుండు వెరవు గలవనపాల కుండు తాళఫలంబులు దిగఁ ద్రోచుచందంబున మెఱుంగు లడరువెడందవాతి యమ్ముల నమ్మహీశులతలలు డొల్ల నేయుచు మండలచారియై విహరించుచున్న వెఱఁగుపడి పాండవులు సూచు చుండ శిఖండికోదండపాండిత్యంబు మెఱయుచుం గదిసినఁ గ్రేడించి యతండు సృంజయసైన్యంబుపయిం దఱిమి వైన్యంబు నొందించె నట్టిసమయంబున. 63

సీ. సాత్యకి యేచి ధృష్టద్యుమ్నుఁడును దానుఁ గురుసైన్యములఁ గలగుండువెట్ట
విందానువిందులు వెసఁ దాఁకి ద్రుపదునికొడుకుగుట్టంబులఁ గూల్చుటయును
విరథుఁ డై హరితమ్మునరదంబుపై కతఁ డేఁగిన ధర్మజుఁ డెల్లబలముఁ
గవియించి యిరువుర నైకొని తఱిమినఁ బ్రజకుఁ జే వీచి రారాజు గడఁగఁ

తే. దమ్ములును భీష్ముఁడును ధర్మతనయుసమద
సేనఁ బొదివిన వాసవసూనుఁ డమర

---

1 నతులశ క్తి వైచినఁ గోపం, బడర గద వ్రేయ నుగ్రపుఁ.

ద్రోణుఁ డాతని మార్కొని బాణజాల
పిహితముగఁ జేసె రోదసీకుహర మెల్ల. 64

వ. ఇవ్విధంబున నాచార్యుం డేచిన నతని ప్రాపున భవత్సేనలు సెలంగి పైకొనియె నయ్యవసరంబున ధర్మతనయుండు దనయెలుంగు సూపిన నగ్గలిక నాతని మొగ్గ రంబున మొనలు చెరసి పరుసఁదనంబు సూపి యేపునం బెనంగుచుండ నినుండు దర్శనీయమండలుం డగుచు నపరశైలశిఖరగతుం డయ్యె నయ్యెడ సంజ కెంజాయ నెఱయ నెత్తురు టేఱులపయి వడిం దేలిపోవుపీనుంగులం దివిచికొని చనుభూత బేతాళసమ్మర్దంబులను సమరతల ప్రాంతపతితంబులై నశవంబులం గైకొని చెలంగు సృగాలంబులరవంబులను దత్సమయం బతిఘోరం బగుటయుఁ ద్రిగ ర్తపతి ప్రముఖు లగుజగతీశుల వెగడుపఱచి మెఱచినసవ్యసాచియు సైంధవాది వసుంధరాపతులం బిక్కువడం జేసి యుక్కు మీఱినమారుతియుం దమ యన్నకుం బొడసూపి నిలిచిన నతండు సైన్యంబుల నివర్తింప నియమించి సమస్త పరిజనపరివృతుం డై. 65

తే. విడిదలకుఁ బోయె నపుడు నీకొడుకు లెల్ల, నాపగానందనునికడ కరుగుదెంచి
బలము లన్నింటిఁ దివియంగఁ బనిచి మరలి, రాత్మసన్నివేశంబుల కతఁడుఁ దారు.

వ. సప్తమదివసరజనీసమయావసానం బగుటయు. 67

భీష్మనియష్టమదివసయుద్ధక్రమము.

క. భూపోత్తమ వినుఁ పాండు,త్ప్రాపాలతనూభవులును గౌరవులును నా
టోపంబున సంగరకేళీపరు లై వెడలి రుగ్రలీలలు మెఱయన్. 68

వ. అట్టియెడం గురుపితామహుండు గూర్మవ్యూహంబు దీర్చినం గనుంగొని ధర్మ తనయుండు ధృష్టద్యుమ్ను నాలోకించి కౌరవవ్యూహంబు సూచితే దీనికిఁ బ్రతి వ్యూహంబెయ్యది దాని సఘటింపుమనిన నతండు శృంగాటకవ్యూహంబు వన్నె నిట్లు రెండుసైన్యంబులు మోహరించి యుత్సాహంబులు మెఱయ భేరీమృదం గాదితూర్యంబులు మొరయం దలపడినఁ బటుహేతివ్రాతపరస్పరసంఘట్టనంబులం బొగ లేనిమంట లెగయం జటులస్యందనమాతంగతురంగభటకదంబకంబుల గమనవేగంబున నెగయుపరాగపటలంబు లంబరంబునం బరఁగ నీక తత్త దనీకానేకరక్తధారాసారంబు లడరి యడంగించిన నతిరౌద్రంబునఁ బెనంగు నాసమయంబున. 69

క. మీతండ్రి సింహనాద, స్ఫీతముఖుం డగుచు నాత్మసేన గడచినఁ
భీతిం బొండవయోధ, వ్రాతము మార్కొనక యొదిఁగె వసుధాధీశా. 70

చ. అనిలతనూజుఁ డొక్కరుఁడు నార్చుచు భీష్మ నెదిర్చి సూతుఁ జం
పిన రథ మీడ్చికొంచుఁ గురుబృందము గొందల మంద నశ్వముల్
వెనుకకుఁ బాఁతె నప్పు పృథివీవర పాండవసేన యుబ్బె నీ
తనయుఁడు భీముకట్టెదురఁ దాఁకె సునాభుఁడు విక్రమోద్ధతిన్. 71

సునాభుఁడు మొదలగు కురుకుమారులు భీమునిచేఁ జచ్చుట.

ఆ. అట్లు దాఁకుటయు బకాంతకుఁ డంత్యకా,లాంతకుండువోలె నలిగి బొమలు
ముడి వడంగ నొక్క-వెడఁదయమ్మునఁ దల,నఱికి వైచి పెలుచ నవ్వె నధిప. 72

వ. ఇట్లు సునాభుండు వడుట గనుంగొని కోపాటోపంబునఁ దత్సోదరు లగునాదిత్యకేతుండును నపరాజితుండును బహ్వాశియుఁ బండితుండును గుండధారుండును విశాలాక్షుండును మహోదరుండును వృకోదరుపై నొక్క- పెట్ట కదిసి పెక్కు-విధమ్ము లగునమ్ములం బెక్కిఁంట నొప్పించిన నప్పాండవవీరుండు రోషాతిభీషణుండై యేరికిం దేఱి చూడ రాక పటుభల్లంబున నతనిశితక్షురప్రముఖంబున శిత ప్రదరంబున శాతక్షురికాముఖంబున దీప్తార్ధచంద్రాంబకంబున ఖరనారాచంబునఁ గ్రూరబాణంబున నక్కు-మారసప్తకంబు సమవర్తిసమీపంబున కనిచినం దక్కు-టి కుమారు లుక్కు- దక్కి- వెఱఁగుపడి యంతంత నొదిఁగిన. 73

తే. నాఁడు సభ నాడినంతయు నేఁడ చేయ
నట్లు లున్నాఁడు మొనతల ననిలసుతుఁడు
విదురుపలుకులు దలకూడె వేయు నేల
యనుచు వెఱఁ జూచు చుండిరి మనుజపతులు. 74

క. నీవుఁ దనూజుల దుర్విన,యావేశం బుడుపఁ వైతి వది దుర్దశలం
గావింప నింకఁ జావక, పో వచ్చునె వారి కనిలపుత్రునిచేతన్. 75

వ. అది యట్లుండె నప్పుడు సుయోధనుండు దనచుట్టు నున్న యోధవీరులం గలయం
గనుంగొని భీమసేను మార్కొనం బంచి భీష్మకడకుం జని శోకగద్గదకంఠుం
డగుచు నతనితో ని ట్లనియె. 76

ఉ. ఇమ్మెయిఁ గిట్టి వాయుసుతుఁ డేపునఁ గోలుమసంగి పొంగి నా
తమ్ములఁ జంపఁగా నకట తప్పక చూచెదు గాని రోషశో
కమ్ములు లేవు తోడుపడఁ గా దని నిల్చితొ యున్న వారు నొ
క్కు-మ్మడిఁ జావఁ గోరి యిటు లూరక యుండితొ కారవోత్తమా. 77

వ. అనిన విని నదీసూనుండు దాను నెదురు శోకించి యతని కి ట్లనియె. 78

క. ఇది మున్న యేను ద్రోణుఁడు, విదురుండును [1]జెప్పినదియ విన వప్పుడు బె
ట్టిదు లగుపాండుతనూజుల, కెదు రై నిర్జింప వశమె యీశునఁ గైనన్. 79

తే. మనకుమారులలోన నయ్యనిలతనయు,బారి కగపడువాని నెవ్వారి కైనఁ
గావఁ దలకొన శక్యంబు గాదు మనకు, నడలఁ బనిలేదు దీనికి నధిపతనయ. 80

క. వీరస్వర్గము ధనముగఁ, బోరుము నీ వింక నొండుబుద్ధి లుడుగు మేఁ
బోరెద నోపినమెయిఁ దెగి,పోరఁగ జయ మైన దానిఁ బోఁ ద్రోచెదమే. 81

వ. అనియె నని చెప్పిన విని వైచిత్రవీర్యుండు. 82

---

1 జూటి చెప్ప విన వప్పుడు.

తే. గురుఁడు భీష్ముండుఁ గలుగంగఁ గురుకుమారు
లిట్టు వొలిసెదరే మున్న యింతపట్టు
దల్లియును నేనుఁ జెప్పినఁ బొల్లసేసి
దానిఫల మిప్పు డాసుయోధనుఁడు గనియె. 83

వ. ఇంక నమ్మాట లాడుట గతజలసేతుబంధనంబు దానిం జాలింపు మట్లు కురు కుమారులచావు గనుంగొని గాంగేయకుంభసంభవులు పదంపడి యేమి సేసి రని యడుగుటయు సూతనందనుం డంబికానందనున కి ట్లను భీష్ముండు భయంకరా కారుం డై మారుతిపయిం దేసు వఱచె నతనిం గని ధర్మనందనుండు సేయివీచిన ధృష్టద్యుమ్న శిఖండిసాత్యకులు దలకడచి యతనితోఁ దలపడి రంతకు మున్న దురోధనుపనుపునఁ గవిసినరథికులమీఁదం జేకితాన ద్రౌపదేయసహితంబుగా సవ్యసాచి యడరె నభిమన్యుండును హైడింబుండును ఘాతరాష్ట్రులదెసం దఱిమి రిత్తెఱంగున మూఁడుగట్టి మొత్తములు చెట్టిదంబు సేయ మనబలంబులుం బోక పెనంగు చుండె నట్టియెడ. 84

క. ద్రోణాచార్యుఁడు ద్రుపద,క్షోణీశ్వరుమోహరంబు సుడివడి దివి గీ
ర్వాణులు గీర్తింపఁగఁ బటు,బాణపరంపర లనేకభంగులఁ బఱపెన్. 85

క. కరిఘటులు మీఁద భీముఁడు, సరభసముగ నేయునారసంబుల మ్రోడై
[1]ధరఁ బడి రూఢతినను దిన,కరుకరములఁ దమము విరియుగతి దోఁచె నృపా. 86

క. అతిముతి గుట్టపుదడముల, కుతికి కవలు రౌద్రరసమహోగ్రాకృతు లై
నఱికిన నచ్చట రథములు, వఱపఁగ రా దయ్యె నుభయబలయోధులకున్. 87

తే. నరుఁడు రథికజనంబుపై సరభసముగ, నేయఁ గేయూరవారతాక్కాయశకల
వితతి నిల యొప్పె రాలినవివిధపుష్ప,పుంజమునఁ బొల్చునుద్యానభూమివోలె.

వ. అప్పు డిరావంతుండు. 89

క. తురగనికరంబుతోడం, గురుసైన్యము దటియఁ జొచ్చుకోల్తల సూడం
గర మొప్పె ఘనవివాహాం,గోత్తరముపయిం గవియుడేగతండంబుగతిన్. 90

వ. ఇట్లుక్కు మిగిలి యొక్కినయర్జుననందనుం గనుంగొని శకునితమ్ములు శకుండును శర్మవంతుండును వృషకుండును నార్జవుండును గజుండును గవాక్షుండును గుట్టపు మొగ్గరంబులతో నగ్గలిక నతనిపై వాహనంబులం బఱపి పిఱుదివియక రాయిరాయి దాఁకినట్లు దాఁకి రయ్యిరువాఁగును విచిత్రంబుగాఁ బోర నయ్యార్వురు గాంధారకుమారులు నయ్యిరావంతుం బొదివి సెలకట్టలవాట్ల డొంకెన పోట్ల నొప్పించిన బరిగోలలపోటులు దాఁకినం గినిసినగంధగజంబుచందం బై. 91

ఆ. అతఁడు ధన్వి యగుట నశ్వంబు దొలఁగ దా,టించి తిరిగి యాకడించిదమగల
నారసములు పెక్కు నాఁటించి నొప్పించి,వెగడువఱచె సురలు వొగడు చుండ.

---

1 ధరణిం బడి రూఢతి దిన.

వ. అట్టియెడ. 93

క. మును పోటులఁ బడి నొచ్చుటఁ, దనగుట్టము వడినఁ బడక ధరణికి లంఘిం
చెను మఱిపు లేక వేరు,క్కునఁ బటుఖడ్గంబు వెఱికి కొనుచు రయమునన్. 94

వ. ఇట్లు భూచారి యయినభుజగదౌహిత్రుం జూచి యేచి యాసుబలసూనులు సుట్టు ముట్టి. 95

క. పొడువఁగ వ్రేయఁగ నతఁడుం, గడు నుఱ వగునేర్పు కడిమికలిమిం దనపైఁ
బడ కుండఁ గృపాణమ్మునఁ,గడుఁజిత్రపుగతుల జడిసెఁ గైదువు లెల్లన్. 96

వ. ఆరౌతులు వీఁడు గాలుమానిసి యగుటంజేసి మనకు నొప్పింప వెరవుగా దయ్యెడు ననుదుర్విచారంబున. 97

ఆ. ఆద్వారును గడంగి హాయముల డిగి పటు,ఖడ్గదీప్తి లడరఁ గదియుటయును
బ్రమరి తిరిగి వారిఁ బండ్రెండుమునియలు, నేసి క్రీడికొడుకు సెలఁగి యార్చె.

క. వెక్కసమందుచుఁ గురుపతి, రక్కసుతో ననియె 'నియ్యురగదౌహిత్రుం
డొక్కఁడ మనసైన్యంబు, ల్సక్కఁడఁచుచు నున్న వాఁ డలంబుస కంటే. 99

అలంబుసునిచేత నిరావంతుఁడు మృతుం డగుట.

వ. అని యాతనివలను సూపినం గని వై తేయనాథుండు. 100

ఆ కడఁగి నడచి మాయ గావింప నయ్యిరా,వంతునశ్వసేనయంతసేన
పుట్టి వారిమీఁదఁ బురికొని తలపడి,సమయఁ జేసె నదియు సమసె నధిప. 101

వ. అయ్యిరావంతుం డొక్కరుండును బొలివోనివిక్రమంబున నలంబుసునిమార్కొని రయంబు మెఱయ మెఱుంగు మెఱసినట్లు గవిసి కరవాలంబున విల్లు దునిమిన దనుజుండు వినువీథి కెగసి మాయాశరంబుల నతని నొప్పించినం గోపించి గగనం బునకు లంఘించి. 102

క. ఘనఖడ్గంబున వానిం, దునుమ నలంబుసుఁడు దోడుతో నుజ్జ్వలయా
వనరూపము గొత్తఁగఁ గై,కొని పెనఁగం బెనఁగఁ బార్థుకొడు కచలుం డై. 103

క. జననీవంశంబునఁ గల, యనుపమమాయానుభావ మాత్మఁ దలఁచి శే
షునిచందం బగురూపం,బునఁ బేర్చి యనేకనాగపుంజముతోడన్. 104

చ. అడరిన దానవుండు 1గరుడాకృతిఁ గైకొని మాయతోడ లో
పడ భుజగంబులం బొదివి పట్టి,రయంబున మ్రింగి యప్డు చే
డ్పడునరుపట్టికంఠము గృపాణమునం దెగ వైవ మేదినిం
బడి మొగ మొప్పఁ బూర్ణశశిభాతి వికారము లేనిచెన్నునన్. 105

వ. అంత వియత్తలం బుదాత్తమిహిరమండలమండితమధ్యం బయ్యె నని చెప్పిన విని ధృతరాష్ట్రుం డయ్యిరావంతుండు వడినం బొండవులును వారియోధవీరులును జేసినలెఱుంగు సెప్పు మనవుడు సంజయుం డతని కిట్లనియె. 106

1 గరుడాకృతి యై పెన మాయ.

శా. తోడంబుట్టువుపాటు సూచి యలుకన్ దుర్వారశుంభద్గతిన్
హైడింబుండు మహాసురేంద్రులు గజేంద్రారూఢు లై సంగర
క్రీడాలోలతఁ దన్ను మీఱి విలయాగ్నిం బోల దిక్కక్ర మ
ల్లాడన్ బెట్టుగ నార్చి చొచ్చె గురుసైన్యంబున్ మహోగ్రంబుగన్. 107

చ. కరమున నున్న శూలమునఁ గ్రమ్ము మెఱుంగులు శత్రుసైన్యభీ
కరములుగా గజాశ్వభటకాయములన్ గుది గ్రుచ్చినట్లుగాఁ
జెరువుచు వచ్చువానిఁ గురుసింహుఁడు సూచి మదాంధసింధురో
త్కరరభసాతిభీషణముగాఁ గవిసెం బటువిక్రమోద్ధతిన్. 108

క. వంగాధిపతియు శౌర్యో,త్తుంగతసుం డగుచు నీసుతుం డలరఁగ నై
త్యుం గదిసె గాఢమదమా,తంగఘటలతోడ నపుడు దారుణభంగిన్. 109

వ. ఇట్లు దన్ను చెట్టు గిట్టినకరినికరంబులం గని పొంగి కరవాలంబు గొని యడరి ఘటోత్కచుండు. 110

క. కరదంతకర్ణ మస్తక,చరణము లని తోఁపకుండుచందముగా ని
ష్ఠురవిక్రమకేలివి,స్ఫురణంబున రూపు మాపె సురలు నుతింపన్. 111

వ. ఇవ్విధంబున గజంబులు వొలిసిన గజపురనాథుండు రోషంబున నురవడించి నారా చవృష్టి ముంచి వేగవంతుండును విద్యుజ్జిహ్వుండును బహ్వాశియు ననుదనుజ ప్రధాననాయకు[1]లం బ్రేతపతిపురంబున [2]కనిచి యాభీమసేనతనయుతనుఁబున నిశాతశరములు నించినం గోదండపాణి యై క్రోధాగ్ని జ్వాలలు నిగుడువడుపునఁ బటుబాణజ్వాలలు నిగిడించి కదిసి కురుపతి నవలోకించి యతండు. 112

ఉ. పాడియు సత్యముం గలుగుపాండవకోటికి నీవు దొల్లి యె
ప్పాడిమెయిన్ సభం గరము భంగ మొనర్చితి నాఁటియందఱుం
జూడఁగ నేఁడు తత్ఫలము సూపెద నీ కని మూదలించి మై
నాడఁగ నేసెఁ గృష్ణభుజగావలిఁ బోలిననారసంబులన్. 113

క. దానికిఁ జల మెడలక నీ, సూనుం డాపవనసూనుసూనునిమేనం
దా నుగ్రశరము లిరువది,యేను వెసం గీలుగొలిపె నిభపురనాథా 114

తే. అసుర గినిసి కృతాంతజిహ్వాయునుబోని,శక్తి యెత్తిన సమ్మహీశ్వరున కిపుడు
వంగపతి యడ్డపడుటయు వానిగజముఁ, గూలవైచిన నాతండు నేలకుఱికె. 115

క. ఏనుంగు వడిన నచ్చటి,సేనలు దెరలుటయు రాజసింహుఁడు దన్నుం
దాన పురికొల్పికొని వెఱి, పూనక దానవునియెదుర నొక్కఁడ నిలిచెన్. 116

క. నిలిచి మహాస్త్రం బెఱిమం, టలు గ్రమ్మఁగఁ బెలుచ నేయుటయు నడుమన చె
క్కలు గాఁగ నేసి దిక్కులు, నలిగులిగా నతఁడు సింహనాదము సేసెన్. 117

ఇట్లు నేసిన విని గాంగేయుండు గురుపక్షయోధవీరులం గలయం గనుంగొని.

---

[1] ఘటోత్కచుఁడు కంబునఁ గదిసిన వారిం బ్రేతపతిపురంబున కనిచి రణప్రారంభంబునం గదిసి యాభీమ.

క. భీమునితనయుం డత్యు,ద్దామగతిఁ రాజుఁ దొడరి తక్కటఘటూ
స్తోమంబు గూల్చి యాతని, పై మారి మసంగినట్లు బలువిడిఁ గవిసెన్. 119

వ. ఆఘటోత్కచుండు దివిజులకు నజయ్యుండు మీరు వేవేగ రారాజుంగూడికొనుం డనిన సేనాపతిపలుకులకు గురుకృపాశ్వత్థామచిత్రసేనులు బృహద్బలబాహ్లికా వంతీనాథభూరిశ్రవసులును సైంధవసోమదత్తవివింశతివికర్ణులు నేకోద్యోగం బునం దమతమయనుచరు లైనయోధవీరసహస్రంబులతో రథంబులు దోలి కొని చని భవత్తనయుం బరివేష్టించి హిడింబాతనయుం బాకిన నతండును వైతేయబలంబులం గొని బలిమి మెఱసి నిలిచి మార్కొనియె నా రెండుసై న్యంబులు నొండొంటి కెదిర్చి పేర్చి పెనంగు చుండ నాభీమసేననందనుం డాచార్యప్రభృతు లగునాపన్నిద్దఱపై బహుప్రకారక్రూరబాణంబులు వరఁ గింప నందు. 120

ఘటోత్కచుండు ద్రోణాచార్యప్రభృతులతో యుద్ధంబు సేయుట.

క. కొందఱసూతులు వొలిసిరి, కొందఱచాపములు దునిసెఁ గొందఱచటుల
స్యందనహయాలి వడియెను,గొందఱయంగములు వ్రస్సెఁ గురుకులముఖ్యా. 121

వ. ఇట్లుతిరథమహారథులం జిక్కుపఱచినరక్కసున కలిగి రయంబున సాధనంబులు సమకట్టికొని రభసంబున నాకుంభసంభవాదిద్వాదశరథికవరులు నొక్కపెట్ట చుట్టు ముట్టి మహాస్త్రజ్వాలాజాలంబులం బొదివిన. 122

ఆ. ఓర్వ రాక దానవోత్తముఁ డంబర,వీథి కెగసి పోయి విపులరవము
సెలఁగఁ బెలుచ నడరి జీమూతభంగి దు, ర్దాంతుఁ డైనఁజూచి ధర్మసుతుఁడు. 123

వ. భీమసేనుతోని ట్లనియె నిక్కడ భీష్మబారిం బడినపాంచాలబలంబులఁ బరిపా లింపను నక్కడ నాచార్యాదుల కగపడ్డఘటోత్కచుం గావను వలసి యున్న యది యివ్వలనికిం గవ్వడి గలం డవ్వలనికి వేగంబ యరుగుమనిన సింహనా దంబు సేయుచు. 124

క కౌరవబలములు సుడివడ, మారుతి గవియుటయు మెఱసి మార్కొని కురుధా
త్రీరమణుఁ డర్ధచంద్రా,కారశరము దొడిగి ధనువు గ్రక్కునఁ దునిమెన్. 125

తే. తునిమి తోడన క్రొవ్వాఁడిదొడ్డనార
సంబు భీమునివక్షస్థ్సలంబు ధూఁఱి
నేయుటయు సోలఁ గని ద్రౌపదేయు లడరఁ
గడఁగె సౌభద్రుఁడును ఘటోత్కచుఁడుఁ గలసె. 126

వ. ఇట్లు దండ్రి నొచ్చినఁ బొండుపాత్రులు నీపుత్త్రునిపై నొక్కపెట్టమిక్కుటం బగు కోపంబునం గవిసిన. 127

చ. కని కృపబాహ్లికాదిరథికప్రకరంబు గడంగి వారి మా
ర్కొని పెనఁగంగఁ దేఱి కడుఁ గ్రూరత నేచినమారుతాత్మజుం

జెనసి గురుండు ర క్తపరిషి క్తునిఁ జేసిన నాతఁ డల్గి యా
తని నొకనారసంబున నుదగ్రత మూర్ఛ మునుంగ నేసినన్. 128

మ. ధనురాచార్యునిఁ జూచి తత్తనయుఁడుఁ ధాత్రీశుఁడుఁ భీము మా
ర్కొని రాతం డెలనవ్వు చెన్నుగ గదాఘోరాకృతిం దేరు డి
గ్గినయాలోనన తేఱి ద్రోణుఁడు గడంగెం జూచి తోడై కృపా
దినికాయంబుఁ గడంగి వాయుసుతుపైఁ దీవ్రాస్త్రముల్ నింపఁగన్. 129

క. ఏపున హిడింబసుతుఁడును, ద్రౌపదిపుత్రులు సుభద్రతనయుఁడుఁ గోపో
ద్దీపితు లై వారలయా,టోపముఁ గుదియించి రతిపటుప్రదరములన్. 130

వ. అప్పు డనూపభూపాలుండును భీమసేనసఖత్వలోలుండు నగునీలుండు నశ్వ
త్థామం దొడరి నొచ్చినం గని ఘటోత్కచుండు. 131

క. తలపడి యగ్గురునందనుఁ, జలమున నొప్పింప గురుఁడు సరభసముగ ను
జ్జ్వలబాణావృతుఁ జేసిన, బల మఱి దనుజుండు మాయఁ బన్నెఁ గుపితుఁ డై. 132

వ. ఇవ్విధంబున హిడింబాసూనుండు నేసినమాయం జేసి. 133

క. గురుఁడు మొద లై నయాపన్నిరువురుఁ గురుపతియు నొవ్వ నేటులఁ బడి నె
త్తురు దొరఁగ సోలి సంగర,ధరణిం బడినట్లు దోఁచెఁ దత్సేనలకున్. 134

చ. కనుఁగొని సైన్యములో విఱిగి క్రందుకొనఁ వెసఁ బాఱి నాపగా
తనయుఁడు సేన నాఁగి యివి దైత్యులమాయలు గాని బొంకు బొం
కని యెలుఁగెత్తి చెప్పఁగ భయంబున నమ్మక పోయె నట్లు వో
యినఁ జనుదెంచెఁ గౌరవమహీశుఁడు దీనత భీష్మపాలికిన్. 135

వ. వచ్చి యి ట్లనియె. 136

క. నీవును ద్రోణుఁడుఁ గలుగఁ, గా వైరులచేత నేను గష్టపడితిఁ గా
దే వారితోడఁ దలపడి, చా వొందెను విజయ మెండె సంపాదింతున్. 137

చ. అన విని నవ్వి పాండవులయంతటివారికిఁ గాక నీకు మా
ర్కొన నగు నయ్య [1]యిప్పరుసు కుత్సితవర్తన మిట్టిదు స్తరం
బునఁ దగులావు నేయ మముబోఁటులు లేరె చలంబు డింపు మీ
వని పతితోడఁ జెప్పి సరిదాత్మజుఁ డప్పుడు ప్రౌఢవంబునన్. 138

వ. భగదత్తు నాలోకించి. 139

క. దనుజు లొనరించుమాయలు, నినుఁ జేరవు వారి గెలుతు నీ విప్పుడ యీ
జనపతి మెచ్చఁగ నా దై,త్యుని గెలువుము నీదుసేనతో నడరి వడిన్. 140

వ. అని భీష్ముండు వలికినం బ్రాగ్జ్యోతిషపతి మేటిమగండు గావున నమ్మాటకుం బొంగి
సింగం బడరినచందంబున నార్చి సుప్రతీకంబు నెక్కి సేనాసమేతుం డై. 141

---

1 యిప్పుడుచు కుత్సిత.

తే. పరఁగి తోఁతెంచుపాండవబలముమీఁదఁ
గవియుటయు నంతఁ నంతఁ గౌరవులమూఁక
మరలి యేర్పడఁ జూచి యమ్మాట యపుడు
నిజముగాఁ గొని యాజికి నిగిడె మగుడ. 142

వ ఇ ట్లుభయసైన్యంబులుం దలపడినసందడికయ్యంబున నపరాహ్ణం బగుచునుండ. 143

క. నగపతియుఁ బోనిగజపతిఁ, దగ నేడ్తెఱ నెక్కి ప్రబలదైత్యబలముతో
నిగుడఁగ ఘటోత్కచుం డా, భగదత్తునిమీఁదఁ గవిసెఁ బార్థివముఖ్యా. 144

వ. తదవసరంబున వృకోదరుం డరదంబురయంబు మెఱయ నయ్యభిమన్యుద్రోహదేయ
ప్రముఖులుం దానును హైడింబునకుం దో డై కడంగె నట్టియెడ. 145

ఆ. పొదివి పలువు రేయఁ బొడువ వ్రేయఁగ భగ,దత్తుపంతిరక్తధార లొప్పెఁ
జెలువు రెట్టి గాఁగ జేరుఱుసెలయేఱు, లున్న తాచలమున నురులునట్లు. 146

క శూలంబున హైడింబుఁడు, గాలాకృతితోడ వైవఁ గా నది పొడి యై
రాలెఁనట్లుగ మగఁటిమి, వ్రాలినభగదత్తుఁ డేసె వడి భల్లమునన్. 147

వ. ఇట్లేసి యార్చి వెండియు. 148

ఆ. భీముహారులఁ గూల్చి పేర్చి సౌభద్రాది, యోధవరుల నెల్ల నుఱక తఱుచు
టంపవానఁ దడిపి హయరథభటసమూహంబుఁ జంపె సమదహస్తిఁ బఱపి. 149

క. మందరము మహాంభోనిధి, యందుఁ దిరుగునట్లు పాండవానీకములో
నం దిరిగి సుప్రతీక మ,మందగతిం జంపెఁ బెక్కుమాతంగములన్. 150

క. అలిగి దశార్ణాధీశుఁడు, గొలిపెను భగదత్తుమీఁదఁ గ్రూరజగము ను
జ్జ్వలము లగునతనితోమర,ములతాఁకున నది చలించి మొగతిరిగె వెసన్. 151

వ. ఇవ్విధంబునం బోరుభగదత్తుం గనుంగొని గండు మిగిలికురువిభుండు గురు
కృపాదియోధవీరసమేతంబుగాఁ దఱిమినం దనబలంబులు గోలాహలబహళంబు
లగుటయుఁ బాండవాగ్రజుండు పార్థపాంచాలపురస్సరుం డై యవ్వలనికిం
గ్రొవ్వలరం గోల్తల నేసె నట్టిసమయంబున. 152

ఆర్జునుఁ డిరావంతునిచచ్చుట భీమునిచే విని దుఃఖించుట.

క. నరుఁడు ధనుర్గుణరావ,స్ఫురణంబును దేవదత్తభూరిరవము నం
బరము పగిలింప నానా,శరములఁ గురుసైన్యసరభసత్వం బుడిపెన్. 153

ఆ. అపుడు నేరి భీముఁ డతనికి భుజగేంద్ర
కన్యకాసుతుండు గలనఁ బడుట
నల్లఁ జెప్పుటయును నడలి యొచ్చట నని
యడిగి యతఁడు సూప నచటి కరిగి. 154

వ. దనుజఖండితుం డయిపడి యున్న యయ్యిరావంతుశరీరంబు గనుంగొని యా
ధనంజయుండు. * 155

చ. ఘనతరశోకవేగమునఁ గన్నుల నీళులు నించి యాసుయో
ధనునవినీతియుం బిదప ధర్మతనూజుఁడు సంధి గోరి ప
ల్కినతగవుం గడంగి యనికిం దలకొన్ననిజోద్యమంబుఁ దో
చిన మదిఁ దిట్టుచుఁ వినుతి సేయుచు రోయుచు నుండె నయ్యెడన్. 156

వ. ఇట్లు పుత్రశోకానలసంతప్తచిత్తుం డగుసవ్యసాచిం జూచి గోవిందుండు మంద
స్మితంబు సేసిన. 157

క. కని యతఁడు దెలిసి నీచే, వినినది యిది మున్ను దీని విడిచితి నహితం
జన తేసు నడపు గురుబల, వినిపాతనపాటవమున విహరించుటకున్. 158

వ. అని పలికినం బద్మనాభుండు రథంబు రయంబున మనమొనపయిం బఱపం బార్థుండు
ఘటుబాణపరంపరలు వరఁగింప భగదత్తుండును గృపాచార్యుండును ద్రిగర్త
పతియును భీష్మం గూడుకొని యా క్రీడి నెదిర్చిరి సాత్యకి యడరినం గృతవర్మ
బాహ్లికులు మారొక్కనిరి మారుతి గవిసినం గుంభసంభవుండు దలపడియె నతని
ప్రాపున నేపు మిగిలి నీపుత్రకు లాబకమర్దను మర్దింపం గడంగి కవిసిన. 159

క. గురునంపవెల్లి నాఁగుచు, సరభసముగ వారిమీఁద శరవర్షంబుల్
గురియుచు వారలయమ్ములఁ, దెరలక భీముండు పటుగతిస్యందనుఁ డై. 160

వ. సమరక్రీడ సలుపుచుఁ గురుకుమారులు దొరఁగించునారాచధారల నొచ్చి
యాజ్యధారా క్రాంతుం డై నయర్చిష్మంతుండునుంబోలె మండి యుద్దండ
కోదండనైపుణ్యంబు సూపినం గుండభేదియు ననాధృష్యుండును గనకధ్వజుండును
విరావియు సుబాహుండును దీర్ఘబాహుండును దీర్ఘలోచనుండును దీర్ఘనిద్రం
బొందిరి పెఱవారు వెఱచఱచి విఱిగి పఱచిన నజంబుల వెనుకొనువృకంబు
విధంబున వృకోదరుండు దోర్విలాసంబు మెఱసె నప్పుడు ప్రాద్యుమ్నుంకు చుండ
నీపెద్దకొడుకు బలుమొనలం బురికొల్పికొని చలంబునం గోల్తల సేసినం గాం
తేయ వ్యూహంబులు నభినవోత్సాహంబునం బోక పెనంగిన. 161

తే. ధరణి నెత్తుటఁ దోఁగి యాభరణకాయ
శస్త్రఖండజాలంబులఁ జాల నొప్పెఁ
బలుచ గాకుండఁ గుంకుమ మలఁది పెక్కు
దెఱఁగుతోడవులు దొడిగినతెఱవపోలె. 162

---

* క. "నీ చెలువును నీబలువును, నీచతురత నీబలంబు నీసాహసమున్
నీచక్కఁదనము నే నే, రాచూలికిఁ గలుగఁ గందు రా రా కుట్టా.

వ. అని యంత నిలుపక.". ఈపద్యగద్యములు 155-వ దానికిఁ దర్వాత నచ్చుప్రతులలో ముద్రింపబడియున్నవి గాని వ్రాతప్రతులం జూపట్టవు.

వ. అంత. 163

క. తిమిరము గవిసినఁ బొండవ,సమితియుఁ గౌరవులు రణము సాలించి నివా
సములకుఁ దగఁ జని రయ్య,ష్టమయామిని నుచితపటువిషాదుం డగుచున్. 164

క. కురువిభుఁడు నగరు సొచ్చియుఁ, జొరమిన గాంధారవిభుని సూతతనూజుం
ద్వరితముగఁ బిలువు మని యా,తురతం బలుమాఱుఁ జెప్పె దుశ్శాసనుతోన్.

వ. చెప్పిన నతండు వారిం గూర్చికొని వచ్చుటయు నేకాంతంబున నమ్మహీకాంతుండు వారలతో నిట్లనియె గాంగేయగురుకృపాశ్వత్థామలు మధ్యస్థు లై పాండవబలం బులం జెఱుచునట్టిసంరంభంబునకుం జొరరు మనసేనలు నానాఁటికి సన్నంబులై సమయుచు వచ్చె నేమి సేయం గలవార మిన విని రాధేయుండు రణక్రీడా లంపటుం డై. 166

క. నరనాథ యింక భీష్ముని,దురమునకుం దేకు మేను దోర్బలవిభవో
ద్ధురతం బొండుకుమారో,త్కరముం దల్సేనలఁ మదం బడఁగిఁతున్. 167

క. అని పలికిన విని దుశ్శా,సనుఁ గనుఁగొని మనము వోయి శాంతనవునిభం
డన ముడిపి వత్త మని చె,ప్పి నరేంద్రుఁడు వీడుకొల్పఁ బెఱవారిఁ దగన్. 168

వ. ఇట్లు కర్ణసౌబలుల నిజనివాసంబులకుం బోవం బనిచి బహుప్రకారసౌరభసంవా
సితంబు లగుజలంబుల జలకం బాడి పరమసురభిచందనానులేపంబులను జీని
చీనాంబరపరిధానంబులను మహనీయమాల్యాభరణంబులను బ్రస్ఫీతమణిమయ
భూషణధారణంబులను దగ నలంకృతుండై తమ్ములుం దగువారలుం బరివేష్టింపఁ
బరిమళపరంపరాభాసితనూతనతైలధారాభిషేకప్రదీపితంబు లయినకరదీపికా
సహస్రంబులు వెలుంగ వేత్రహస్తులు దొలంగుఁ దొలంగుం డని సందడి నెడ
గలుగ జడియ వందిసందోహంబులు సంకీర్తనంబులు సేయ మాగధమంజుల
గానంబులు వీనులం బొరయఁ బాఠకపఠనరవంబుల మనంబు రంజిల్ల రమణీయ
రత్నఖచితం బగురథం బెక్కి మందమందగమనంబున మందాకినీనందనుమంది
రంబునేరం జని తదీయద్వారంబునం దేకు డిగ్గి దుశ్శాసనుముంజేయి కరతలం
బున నవలంబించి యల్లన నడచి యుచితప్రకారంబునం బ్రవేశించి యప్పితా
మహుపాదంబులకుం బ్రణామంబులు నేసి తత్పీఠసమీపంబున సమంచితకన
కాసనంబున నతం డనుప నాసీనుం డై చేతులు మొగిచి యమ్మనుజపతి యతని
తో ని ట్లనియె. 169

మ. నిను ము న్నెంతయు నమ్మి పాండవులయున్మేషంబు నేఁ జీరికిం
గొన సీపోరెడుచందముల్ దెలియఁ జెక్కుల్ సూచితిం జేరి చే
రి నయం బిచ్చుచు నొంప నూల్కొనక వారిం బట్టి పాలార్చె దొం
డన నేరం గురుముఖ్య యింక నిట నీవాలంబు సాలింపవే. 170

చ. అనిమొన దేవవ్రానవుల కైనను మార్కొన రాదు నిన్ను నేఁ

డెనిమిదినాళ్లు లయ్యె సమయింపవు నొంపవు సవ్యసాచి న
ప్పని యటు లుండ నిమ్ము నినుఁ బ్రార్థన నేసెద నింతవట్టు నా
చనవునఁ బోవ నిచ్చి నృపస త్తమ పోరికిఁ గర్ణుఁ బంపవే. 171

వ. అనవుడు. 172

క. అమ్మాట మనమునకు వా, లమ్మె తాఁకుటయు భీష్ముఁ డత్యంతవిషా
దమ్మున నించుకవడి మా,నమ్ము దగం దాల్చి యుండె నతవదనుం డై. 173

వ. పదంపడి నిట్టూర్పు నిగిడించి మొగం బెగయించి భూపాలు నాలోకించి. 174

క. తలకొని నీకుం బ్రాణం,బులు డాఁపక యొసపినట్లు వోరఁగ నిమ్మో
బలుకఁ దగునె యక్కటా నా,వలనం గలభ క్తి యెల్ల వమ్మునఁ గలయన్. 175

వ. అని పలికి యలుక వొడమి వెండియు. 176

సీ. కాల్పఁడే మహనీయఖాండవం బింద్రుని నమరగణంబుతో విముఖుఁ జేసి
బహుదివ్యశరములు వడయఁడే యెక్కటిబవరాన మెప్పించి శివునిచేత
గంధర్వులను నోడి కర్ణుండు నీతమ్ములను బాఱ విడిపించికొనఁడె నిన్ను
నిను నను ద్రోణు నాతనిపుత్రుఁ గృపుఁ గర్ణుఁగెలిచి విరాటుగోవులఁ గొనండె

ఆ. తక్కు-పెక్కు-లెడలఁ బెక్కండ్ర నేమేమి, నేసె వినమె యట్టిజెట్టి నిన్ని
దినము లిట్లు దొడరి పెనఁగియు నీచేత, నేఁడు వినఁగ వలసె వేఁడిపలుకు. 177

క. తగనిపని యని తలంపక, పగగొంటి వజయ్యు లైనపాండుసుతులతోఁ
దెగి యింక నీవు రణమున, మగఁటిమి వాటింపు రిత్తమాటల నగునే. 178

వ. అని మఱియును. 179

క. గాండీవి గెలువ రాదు శి,ఖండిని జంపంగ నాకుఁ గాదు వినుము న
న్నొండుమగలు మార్కొనినం, జెండుదు నుగ్రముగ మున్న చెప్పితి నీకున్. 180

క. *ఏనును నాదళమున ద్రుప,దానీకవిరాటసైన్యదపబలసం
తానములతోడఁ బెనఁగెదఁ, బూనుఁడు మీరెల్లఁ బాండుపుత్రుల గెలువన్. 181

ఆ. నడికిరేయి వచ్చినను నొవ్వఁ బలికినఁ, గలుగునయ్య జయము గడఁగి నీవు
నడవు మనికి నెల్లి నాచేతఁ బలుపు సూ,చెదవుగాక వేయిసెప్ప నేల. 182

క. అనినఁ బ్రియ మంది నగరికిఁ, జని పతి సుఖనిద్ర నేసి సముచితసమయం
బున మేలుకాంచి కయ్యం,బున కాయిత మయ్యె మేను వొంగారంగాన్. 183

వ. ఇట్లు సన్నద్ధుం డయి బలంబుతో వెడలి నీపుత్రుండు భీష్ము నుపలక్షించి భూపతి
ప్రకరంబులతో ని ట్లనియె. 184

భీష్మనిహతదివసయుద్ధము.

తే. ఇతఁడు పాంచాలు రాదిగ నెల్లబలముఁ
జంపి పాండుతనూజుల సమరభూమి

"* అహం తు సోమకాన్ సర్వాన్ పాంచాలాంశ్చ సమాగతాన్, నిహనిష్యే నరవ్యాఘ్ర వర్జయిత్వా శిఖండినం" అని మూలము. ఆదళ మునన్ = ఆపాండవసేనయందు.

గెలువఁ గల వాఁడ నని రాత్రి వలికె నేఁడు
దఱిమి మనలావుఁ జేవయు మెఱయ వలయు. 185

క. అని యాడుతులువమాటలు, విని భీభత్సంబు సిగ్గు విపులవిషాదం
బును నొక్కఁ బెట్ట వుట్టఁగ, ననిమిషతటినీతనూజుఁ డతిదుగ్ధతుఁ డై. 186

వ. తన్నుం దాన యుపశమించుకొని యున్నం గనుంగొని కారవేశ్వరుం డతని
కన్నెఱఁగినవాఁ డై దుశ్శాసనునితో ని ట్లనియె. 187

క. మన మెల్లఁ బితామహునొ,ద్దన యుండుద మదియుఁ గా కితనిముందట బె
ట్టిన వలయు శత్రుబలమ,ర్దను లిరువది రెండువేలరథములవారిన్. 188

వ. అని నియోగించిన నతం డట్ల చేసె నద్ధరణీశుండు గురుకృపాశ్వత్థామల నాలో
కించి గాంగేయుం జూపి సత్యవ్రతుం డగునీతండు శిఖండిసై నేయ నని మన
మెత్తి విడియునాఁడ చెప్పుట మీ రెఱుంగుదుర కాదె యన్నీచునకు గోచరంబు
గా కుండ నిమ్మహానుభావుం బొదివికొని రావలయు ననిన వారలు నట్ల కాక
యని రయ్యమనదీసూనుండు సర్వతోభద్రవ్యూహం బొనర్చె నందుఁ గృపా
చార్యకృతవర్మ శల్యశకునిసుదక్షిణసైంధవులును గురుకుమారులుం దానును
ముందట నిలిచెఁ దదనుమతిం గుంభసంభవభూరిశ్రవోభగదత్తులు వలపటను
సోమదత్తద్రోణపుత్రవిందానువిందులు దాపటను హలాయుధాలంబుసశ్రుతా
యువులు వెనుకను దిగ్గర్థప్రకరపరివృతుం డై జననాథుండు నడుమను నిలిచి
రంతకు మున్న కౌంతేయులు సైన్యసమేతంబుగా వెడలి రట్టియెడ నర్జునుండు
మనమొగ్గరంబు సూచి ధృష్టద్యుమ్ను న కి ట్లనియె. 189

తే. కంఱె గాంగేయు నతనిచక్కటి శిఖండిఁ, బెట్టు మీతని మన మెల్లఁ బిండుగట్టి
పొదివి కొనివ త్త మివ్విధంబునకుఁ దగ ద,ళంబుగా మోహరింపు బలంబునెల్ల.

వ. అనిన విని యతం డట్ల చేయుదు నని సాత్యకివిరాటులు వలపటను నభిమన్యు
పాంచాలకేకయులు దాపటను నకులసహదేవద్రౌపదేయపురస్సరుం డైన యుధి
ష్ఠిరుండు నడుమను జేకితానకుంతిభోజులు వెనుకనుంగా నొనర్చి యగ్రభాగం
బున శిఖండి ననిచి యతనికెలంకుల డాసి భీమసేనఘటోత్కచు లొక్కవలనను
బార్థుండుదాను నొక్కదిక్కునను నిలిచి తక్కినయోధవీరులం గలయం జేర్చిగట్టి
మొనగా నమర్చె ని ట్లుభయసైన్యంబులుం బన్ని భేరీభాంకారశంఖాదినిస్వనగ
ర్జాసూచ్ఛర్జితబహుళంబుగా నొండొంటిం దాఁకె నట్టిసమయంబున. 191

క. చెంగట నభిమన్యుండు పి,శంగతురంగప్రచారచంచద్రథుఁ డై
పొంగి మనదిక్కుప్రజమీఁ,దం గవిసెం జిచ్చు దూది దరిగొనుమాడ్కిన్. 192

వ. ఇట్లు గవిసి. 193

తే. మెఱసి మండలచారి యై గొఱవి ద్రిప్పి, నట్లు గరుకృపసింధురాజాదు లైన
యోధవీరులు వెగ డంద నులివు మిగిలి,తరువఁ బడునద్భిక్రియ సేనఁ దిరుగఁబడఁగ.

---

1 దిరుగువడఁగ.

వ. ఇట్లు మాఱు లేక తఱుము చున్న సౌభద్రుం గనుంగొని కౌరవపతి యలంబు సుతో ని ట్లనియె వీఁడు రెండవయర్జునుం డై మనబలంబులఁ గలంచు చున్న వాఁ డర్జుననందను నెదుర్కొ-న సీవ కాని మాఱు లే దేము పాండవుల కడ్డపడియె దము నీవు వీనిం బొడివి భంజింపుము. 195

ఆలంబుసుఁడు దుర్యోధనప్రేరితుం డై యభిమన్యువైఁ గవియుట.

క. అనవుడు నతండు దుర్దమ,దనుజావలి మున్ను గాఁగఁ దఱిమెం గుంతీ
తనయబలము గారాకులు, పెనుగాలిం దూలునట్లు భీతిం జెదరన్. 196

ఉ. అప్పుడు ద్రౌపదేయులు రయంబున నడ్డము వచ్చి దైత్యులం
గుప్పులుగా మహిం బెలుచఁ గూల్చిన దానవనాథుఁ డమ్ములం
గప్పఁ గడంగి వారల నఖండపరాక్రమలీల వారు వాఁ
డొ ప్పతి తేరికూబరమ యూఁతగ వ్రాలఁగ నేసి యార్చినన్. 197

క. ఆలోనన తెప్పిఱి లయ, కాలుండునుబోలె నసుర గన్నుల నిప్పుల్
రాలఁగ వారలసిడములు, నేలం బడ నేసి చాపనికరము ద్రుంచెన్. 198

వ. త్రుంచి నవ్వుచు. 199

తే. ఒకని నొకని నై దైదు మహోగ్రభాసు
రాస్త్రముల నేసి నొంచిన నతనినుదము
సొంపు సోదరవ్యథయును జూచి యడరె
నప్పు డాతనిపై సుభద్రాత్మజుండు. 200

వ. అప్పు డుభయసైన్యంబులవారును వెఱఁ గంది. 201

క. దనుజుఁడు మాయాధికుఁ డ,ర్జునతనయుఁడు దివ్యశరధరుం డె ట్లగునో
యను చుండఁగ నయ్యిరువురు, నని నేసిరి వృత్రవాసవాకృతి దోఁపన్. 202

క. ఇతరేతరశరకృతశో,ణితధారలు నిగుడ నపుడు నిర్ఝరదావ
ద్యుతు లడరఁ బొలుచునగముల,గతిఁ బొలిచిరి వార లప్రకంపోన్నతు లై. 203

క. దనుజేశ్వరుండు మాయం, బొనరించినఁ దమము గవిసె భూనాయక ఫ
ల్గునసుతుఁడు భాస్క-రాంబక,మున వెలుఁగొనరించె సురసమూహాము వొగడన్.

తే. అసుర వెండియుఁ బెక్కు-మాయలు ఘటింప
శక్రపౌత్రుండు దివ్యాస్త్రజాల మడరఁ
జేసి యన్నింటి నడఁగించి చెలఁగి నొంప
రథము డిగిపాఱెఁ బెలుచ నారాకసుండు. 205

క. రక్క-సుఁడు వితిగినం గడు, నుక్కు-న సౌభద్రు డడరునురవడి గని న
ల్దిక్కు-లఁ బఱచెం దమలో, జిక్కు-వడుచుఁ గౌరవేంద్రసేనలు భీతిన్. 206

వ. అప్పుడు పెక్కు-ండ్ర రథికులతోడం గూడి గాంగేయుం డభిమన్యుపయిం గవిసిన.

తే. అతఁడు దానికిఁ దలఁకక యందఱుకును, నన్ని రూపు లై పోరంగ నర్జునుండు

సరభసంబుగ భీష్మునైనురవడింపఁ, బొంగి యిరువాఁగు నిరువురఁ బొదివె బొరసి.

వ. అట్టిసంకులసమరంబున నభిమన్యునై నడరుకృపాచార్యుం దాఁకి సాత్యకి బెడిదం పునారసంబు లేసిన వాని నన్నింటిని నశ్వత్థామ దునిమి యతనివిల్లు ద్రుంచినం గోపించి. 209

క. ఆసాత్యకి వేఱొకవిల్లాసురగతి నెత్తి యుగ్ర మగునారాచం
బేసిన నాతఁడు కేతు,వ్యాసక్తుండయ్యె మూర్ఛ వచ్చి నరేంద్రా. 210

క. ఆలోనన తెలిసి మెఱుఁగు, వాలికతూ పాతఁ డతనివఱ్ఱమునడుమం
గీలించి సిడము గ్రక్కున, నేలం బడ నేసి యార్చె నింగి వడంకన్. 211

వ. దానికిం గినిసి శినిమనుమండు పొగరు మిగులునారాచ నిచయంబులం బొదివిన నశ్వత్థామ రావుగ్రస్తుం డగునుగ్రగభస్తియుంబోలె నైనం గనుంగొని. 212

క. ద్రోణాచార్యుండు సుత, త్రాణపరత్వమునఁ గృష్ణతమ్మునిపై న
ఖ్రోణోద్ధతిఁ గవియుడు గీ, ర్వాణాధిపసుతుఁడు వచ్చి వడి నెడఁ జొచ్చెన్. 213

చ. అనవుడు నాంబికేయవసుధాధిపుఁ డిట్లను ద్రోణుఁ డాత్మ న
ర్జునునకుఁ గూర్చు నాతఁడు గురుం గని యెంతయు భక్తిసేయు వా
రనిఁ దమలోన నట్లు వెస నప్పుడు దార్కొని యెట్లు వోరిరో
వినఁ గల దేర్పడం జెపుమ విశ్రుతభంగిగ నాకు సంజయా. 214

వ. అనిన నాసూతనందనుం డతని కిట్లనియె. 215

క. ఔత్రము దలకొని సంగర, ధాత్రికి నేతెంచి గురులు దండ్రులు దమ్ముల్
పౌత్రులు శిష్యులు మామలు, పుత్రులనం గలదె తొడరి పోరన వలయున్. 216

అర్జునుఁడు ద్రోణాచార్యులతో యుద్ధము సేయుట.

వ. వినుము. 217

సీ. అర్జునుం డడరి ద్రోణాచార్యుమూఁడునారసముల నేసి యుగ్రంపుటంప
వెల్లువ వఱిపిన వెగ డొంద కాతఁడాతనిమేనిఁ దూపులు దఱుచు గాఁగ
నాఁటించె నంత భూనాథుండు పురికొల్పఁ గాద్రిగ:ర్తులు గురుఁ గడచి కవియ
నరుఁ డేచి వాయుబాణమ్మున నమ్మొనఁ దూలింపఁ గుంభజుశ్శైలశరము

ఆ. వచ్చి యడుప నలిగి వాసవి నారాచవర్ష మునఁ ద్రిగర్తవరునిపుత్ర
చయముఁ [1]దెరలుచుటయు జనపతినృపశల్య, బాహ్లికులునుఁ దానుఁ బొర్థుఁదాఁకె.

వ. అట్లు దాఁకుటయు వారల నతండు గన్నె రాకమ్ములం జీకాకుపఱిచె నట్లు గురుండు మొద లైనయందఱికును నాథనంజయుపోరు దలమునుక లయ్యెఁ గురుపితా మహుండు ధర్మసూతి యున్నతిట్ట కుఱికి తలలు చెండాడె శకునిభూరిశ్రవసులు గవలం దలపడిరి కళింగపతియును భగదత్తుండును నిభసేనలతోడం దొడరి భీమసేనుం బొదివిన. 219

1 దెల్పుటయును.

క. గిరి డిగుకేసరిచాడ్పున, నరదము డిగి భ్రమితపటుగదాభీలత నా
కరువలిపట్టియుఁ గవిసినఁ, గరులుఁ దెరలెఁ బవనధూతఘనపంక్తిగతిన్. 220

తే. క్రందుకొని యిట్లు మాతంగఘటలు విఱుగ
నా శ్రుతాయువుఁ బ్రాగ్జ్యోతిషాధిపతియుఁ
బోక నిలిచి యమ్మారుతపుత్త్రు జోడుఁ
దనువుఁ జించిరి వివిధాస్త్రతతులు వఱపి. 221

వ. అప్పుడు గాంగేయుండు సేయుదారుణరణంబు ధర్మపుత్త్రునకు భరం బైన నతం
డెలుంగెత్తి వేరువేరం బిలిచి చేయి వీచిస నాకళింగనాథభగదత్తుల విడిచి
యవుడు గఱచుచు. 222

క. కలయఁగఁ గరములఁ జరణం,బుల నురమున శోణితంబు బోరనఁ దొరఁగం
దలి రెసఁగినసడమామిడి, చెలువునఁ బఱతెంచె భీమసేనుఁ డచటికిన్. 223

వ. అంతకు మున్న ధృష్టద్యుమ్నశిఖండివిరాట్ద్రుపదులు ధర్మనందనున కడ్డపడి
భీష్మునై నడరి బహుప్రకారవిశిఖంబుల వెగడుపఱచిన నతం డలిగి శిఖండి నేయ
నొల్లక యమ్మువ్వరను మూఁడేసివాఁడితూపుల నేసిన నావీరరథికులు వాతాగ్ని
త్రయంబునుంబోలెఁ బ్రజ్వలించి బాణజ్వాలలు నిగిడించి యతని నొప్పించిరి వృకో
దరుఁ డద్దెసం గవియుటం గనుంగొని కేకయగణశై నేయద్రౌపదేయులు గూడు
కొని కవిసినం గౌరవసేనం జేయం గలమేటిమగ లెల్లను మిన్నేటికొడుకునకుం
దలకడచి వారిం దలపడిన నిరుదెఱంగులదొరలును బలంబులును నొక్కుమ్మడిం
గ్రందుకొన బెరసి పోట్లాడు చుండం జండరశ్మి వినువీథిచక్క సగంబునకుం జను
దెంచె నట్టియెడ. 224

తే రథములను సామజములఁ దురంగమముల
నుఱుక [1]నెత్రుకోఱుల నీఁది తఱియ నడచి
పోరి రేటును వ్రేటును బోటు నొక్క
యలవిఁ జెలఁగంగ నుభయసైన్యములవారు. 225

వ. అప్పుడు మనబలంబులజనంబులు. 226

క. ధృతరాష్ట్రుండును బుత్త్రులు, నతిలోభంబునఁ బ్రజాక్షయము సేసిరి ధ
ర్మతనూజు గెలువ వచ్చునె, మతి లే రై రింక నేటిమాటలు మనకున్. 227

ఆ. అనుచు వగచుపలుకు లాలించుభీష్మాది, యోధవరులతోఁ సుయోధనుండు
చెనఁటిమాట లేమి వినియెద రనిన వా, రదియు నదియు వననియట్లపోలె. 228

వ. పరాక్రమక్రీడలు సలుపు చుండి రాసండడికయ్యంబునం గిమ్మీరమర్దనుండు గద
పండువు సేయు చుండె నప్పుడు. 229

---

1 నెత్తురు టేఱులఁ దటియ.

క. సరభసముగ సారథి దన, యరదముఁ దెచ్చుటయు నెక్కి యతినిశితశర
స్ఫురణాపరిణతి బాహ్లీకు, విరథుం గావించె సురలు వినుతింపంగన్. 230

తే. చిత్రసేనుండు సౌభద్రుఁజిత్రబాణ, పాతమున నొంచి యార్చినఁ బాండుపౌత్రుఁ
డతనిసారథిఁ బడ నేసి యంతఁ బోక, తురగములఁ జంపి యాతని త్రుళ్లడంచె.

వ. అక్కుమారుండును దుర్ముఖుని రథం బెక్కిఁ బొంచాలపతి గుంభసంభవుపై
నడరి యతనిమేన నానాస్త్రంబులు నించిన. 232

క. ద్రోణుఁడు గోపించి తను,త్రాణం బఱువుళ్లు నేసి తనువున రాజ
ద్బాణంబులు గ్రుచ్చిన సం,క్షీణబలుం డై యతండు సిగ్గఱి తొలఁగెన్. 233

సీ. తఱిమి సుశర్ముండు డాకి యర్జును నొంచి కృష్ణుపై నమ్ములు గీలుగొలుప
నలిగి యన్నరుఁడు వాలంపకాలున లోలి నడరించుటయు వానియశ్వబలముఁ
జేతిసమ్మెటలను చేరుకోలల వ్రేసి యంకుశంబుల నూఁటి యతిరయమున
వాహనంబులఁ దోలువారును విండ్లును బలకలు వైచుచుఁ బఱచువారు

తే. నైన మీతండ్రి క్రీడిపై నడర నడుమఁ, బొంచె సాత్యకి యన్న దీసుతుఁడు శక్తి
వైవ మెయి వాల్చి యదిపట్టి వైచె మగుడ, నాతఁడాభీష్ముఁడెడఁదనుమాడెనధిప.

వ. ఇట్లు ద్రుంచి. 235

క. ఆలోనన మెయిఁ దొమ్మిది, వాలమ్ములు నాఁటఁ బొండవవ్యూహము శుం
డాలరథభూటసుభటా,భీలతఁ దలకడచి పొదివె భీష్ముని నంతన్. 236

దుర్యోధనుఁడు శకునిదుశ్శాసనుల భీష్మునకు సహాయులుగాఁ బంపుట.

క. కని కౌరవపతి దుశ్శా,సనుతోఁ ని ట్లనియెఁ గంకె శాంతనవునిపై
ఘనసేన దోఁచెఁ జని క్రొ,మ్మనుఁ డీవును సౌబలుఁడు సకుంకితవృత్తిన్. 237

క. అనవుడు నయ్యిరువురు నే,ఘనుఁ గదియుడుఁ జూచి ధర్మపుత్రుఁడు మా ద్రీ
తనయులు నడరిన దుర్యో,ధనుఁ డపుడు తురంగమాయుతముఁ బురికొలిపెన్.

వ ఆపదివేవురు నెఱిరావుతులు నొక్కపెట్ట శకునిదుశ్శాసనులకుం దలకడచి యొక్కినం
బొండవబలంబు మహామత్స్యసమూహావిహారంబునం గలంగుమడువునుం బోలె
సంక్షోభించినం గోపించి కౌంతేయాగ్రజుండును గనలును వివిధవిశిఖపరంపరలు
వరఁగింప ముందటికాళ్లు దునిసిన మ్రొగ్గలిలంబడియును మోరలు పటియలైన
నెటే దప్పం గూలియు గుండియ లవిసిన నెగసి కెడసియు వాగెలు ద్రెవ్విన
[1]వలియం బాఱియు నాశ్వికుల్ నేల కొఱిగినం జెనటి దిరిగియు ననేకభూట
కంబులు రూపఱిన నేపటి యత్తురంగనికరంబు లేఁటమొగంబువడి చెదరి కనుకనిం
బఱచిన. 239

క. భేరీశంఖాదిరవ, స్ఫారత నప్పాండుపుత్రబల మేచుటయుం
గౌరవపతి శల్యునితో, గారవమున నిట్టులనియెఁ గడు దీనుం డై. 240

క. వెలివిరిసి వచ్చుజలనిధి, [2]పొలుపునఁ దోఁతెంచు ధర్మపుత్రునిబలుగో

1 గలయం బాఱియు. 2 పొలుపున నేతెంచు.

ల్తల నిలువరింప నీ వొక, చెలియలికట్ట వయి మమ్ముఁ జేకొను మిచటన్. 241

ఆ. అనుడు నతఁడు పాండవాగ్రజుఁ గవలను, దాఁకి విపులబాహుదర్ప మొప్ప
నారసములఁ బొదివి మారిమసంగిన, ట్లయినఁ జూచి నరుఁడు ననిలసుతుఁడు. 242

క. ఒక్కఁటఁ గడంగి శల్యునిఁ, జెక్కఁమ్ముల నొంచుటయును భీష్మద్రోణుల్
గ్రక్కునఁ దఱిమిన నయ్యిరు,దిక్కులసైన్యములు నత్యుదీర్ణత బెరసెన్. 243

వ. ఇట్లు గలయఁ బెరసి యపరాహ్ణంబున నుభయచతురంగమథనం బగుప్రథనంబు
సేసె నట్టియెడ భీష్మగీష్మాదిత్యుండు వేఁడి మిగిలి వాఁడిమెఱసినవారసంబులను
కిరణంబులు పరఁగించి. 244

సీ. పండ్రెంటఁ బండ్రెంటఁ బొండవాగ్రజునిభీమునిమూఁకొడుకులమూఁటమూఁట
నేడింట నేడింట నేచి సాత్యకిని ధృష్టద్యుమ్ను నొప్పించి సమదపృత్తి
నార్చిన మాత్స్యపాండ్యానీకములును సోమకవరూథినియును మగధబలముఁ
గాశసైన్యంబుఁ గరూశసేనయు నొక్కఁ బెట్ట రయంబున భీష్ముఁ డాఁద
తే. నురవడించినఁ బొండవోత్కరముఁ గృష్ణు
తమ్ముఁ బొంచాలనందను సమ్ముఖమున
కడర నీ కాఁగి యందఱి కన్నిరూపు
లై మహారణ మొనరించె నస్త్రగురుఁడు. 245

ఉ. శాంతనవుం డనేకబలసంతతి నుద్భటశౌర్యసారదు
ర్దాంతపరాక్రమస్ఫురణఁ దాఁకి సముజ్జ్వలశాతసాయక
క్రాంతపరీతనిర్మథితకంపితపాతితమూర్తిఁ జేసి య
త్యంతరయంబునం దనరథంబుగతుల్ మెఱయం బ్రదీప్తుఁ డై. 246

మ. గజరాజోజ్జ్వలఘంటికావళిఁ దురంగప్రస్ఫురత్కింకిణీ
వ్రజముం గాహళిదుందుభిప్రభృతితూర్యశ్రేణులఁ సుందర
ధ్వజఘంటాతతులఁ శరాసనగుణ[1]వ్రాతంబుఁ దున్తాడి ధ
ర్మజసేనాతతి ముంపఁ జేసెఁ బటుదోర్దర్పం బఖర్వంబుగాన్. 247

వ. ఇట్లు బల్లిదుం డయి మల్లడి గొని మార్కొను మగలు లేక మదంబునం బొంగి
గాంగేయుండు పాండవేయులు వెఱఁగుపడ మఱేయునుం గడంగి దుర్వారంబు
లగుదివ్యాస్త్రంబులు దీటుకొల్పి యేదిక్కు సూచినందానయై రథికులను హా స్తి
కులను నాశ్వికులనుం దునిమిన గంధసింధురక్రీడనంబున మ్రోడుపడినయుద్యా
నంబుచందంబున నగు చున్న చోట్లును గాలుబలంబులం గసుపుకొట్టినం గాలు
చేయి తల డొక్క [2]యని యేఱుపాటు లేక వండం దఱిగినయ ట్లున్న యెడలును
బెక్కుదెఱంగులచప్పళ్లు నిగుడ రథచయంబునవయవంబులుం గరిహయనికరం
బులయెమ్ములు విఱుగం గార్చిచ్చు పొదివిన వెదురుటడవిలెఱంగునం దోఁచు

1 వ్రాతంబులం ద్రుంచి. 2 యను టేఱుపాటు.

పట్లును దఱచుగొడుగులు విటతాటనంబు నేసినం బెనుగాలిం జిక్కువడినకుసు మితకాశవనంబునుం బోలుచక్కట్లును బహురత్నమయమకుటాదిభూషణవ్రజం బు వివిధవర్ణచామరజాతంబు నఱికి పడవైచినం బ్రబలోద్ధతలులాయలులితం బయి కమలకైరవోత్పలాకీర్ణం బగుకొలని నసుకరించుప్రదేశంబులును నై పాండవసైన్యంబులు వైన్యంబు నొందియుఁ గలగుండుగొనియు బెండు వడియుఁ గలంగం బాఱియుఁ దొలంగం దెరలియుం గోలాహలబహుళంబు లగుట గనుంగొని గోవిందుండు. 248

ఉ. అర్జున చూచితే మనబలావళి నెల్లఁ గలంచు చున్న వాఁ
డూర్జితశౌర్యసంపదయు నుగ్రభుజాబలనైభవంబు వి
స్ఫూర్జితవిక్రమోద్ధతియుఁ జూపె నదీసుతుఁ డిట్టిచోట నీ
దుర్జయదర్పవిభ్రమము దోఁపఁగఁ జేయకయున్కి యొప్పునే. 249

వ. అనిన విశ్వచ్ఛుండు విచారడోలాయత్తం బగుచిత్తంబుతోడ నిటుత్సాహుం డై యున్నంజూచి వెన్నుం డతని కి ట్లనియె. 250

క. మును మత్స్యనాథునగరంబున సంజయుతోడ నీవు పొంగుచు బెట్టా
డినమాట లెల్లమఱచిన, నిను నగరే రథికపరు లనింద్యచరిత్రా. 251

వ. అనుటయు నర్జునుండు 252

ఆ. సకలబంధుజనులఁ జంపి కౌరవహీన, మైన రాజ్య[1]మహిమ యేను బడసి
యనఘు యేమిసుకృతమాచరించినవాఁడ, నగుదు మనసు గొలుపదయ్యె ననికి.

వ. అయిన నీతో[2]నప్పటప్పటి కేటిమాటను గలవు మిన్నేటికొడుకుం బడవై చెదం దేరునడపు మనుటయు నారాయణుండు నదీనందనుస్యందనంబునకు సమ్ముఖంబుగా రథ్యమ్ములం ద్వరితగతి నడపినం దెరలినసైన్యంబులు గూడికొని గాండీవ యయిం గవియ నతండు సెలంగి మహాస్త్రనికరంబులు నిగిడించి యబ్బలంబు నిలువ రించి సింహనాదంబు నేసి. 254

మ. ఖరనారాచపరంపరోగ్రనిహతిఁ గాండీవియంగంబు లా
తురతం బొందఁగ నేసి బాణమయగాత్రుం జేసి గోవిందు ని
ష్ఠురలీలం దురగంబులం బటుశరస్యూతాస్యములో గాఁగ స
త్వరుఁ డై యేసి రథంబు గూడఁ బొదివెఁ వాలంపమొత్తంబునన్. 255

వ. అప్పుడు. 256

తే. బీఱువోయి రథ్యంబులు మాఱుమొగము
వడినఁ దా నొచ్చి యుండియుఁ దడవి శౌరి
నూలుకొనఁ జేసి తఱిమిన వ్రాలి తీవ్ర
భల్లమునఁ గ్రీడి భీష్మునివిల్లు దునిమె. 257

---

1 విభవ మేను. 2 నిప్పటి శేటి.

క. అతఁ డొండొకవి ల్లెత్తిన, నతిరయమున నదియుఁ దునుమ నాతం డౌరా
శతమఖనందన యనుచును, ధృతి వేఱొకవింట శరతతిం బరఁగించెన్. 258

క. ఆబెట్టిదంపుటంపఱ,చే బీభత్సుండు నొచ్చి చేడ్పడి మఱియుం
దా బంటుతనమ పటుబౌ,హాబలముగఁ బోరుచుండె నంగము దూలన్. 259

క. వివ్వచ్చునొవ్వు నెంతయుఁ, గ్రొవ్వున భీష్ముండు గడఁగుకో ల్తలయుం ద
క్కెవ్వరు నాతనిఁ జేరక, దవ్వుల నిల్చుటయుఁ జూచి తనచిత్తమునన్. 260

క. దారుణరోషం బడరఁగ, నారాయణుఁ డపుడు సైరణం దొఱఁగి వెసం
దేరినొగలఁ బగ్గము లిడి, క్రూరత[1]మునికోల యెత్తికొని యిల కుఱికెన్. 261

శ్రీకృష్ణుఁడు రథంబు డిగి భీష్మునిపైకిం బోవుట.

వ. ఇట్లు లంఘించి. 262

మ. ధరణీచక్రము గ్రక్కునం గదల దిగ్దంతావళశ్రేణికం
ధరముల్ మ్రొగ్గఁబడక్ దిశావలయ ముత్కంపంబు గా నీబలం
బురులం బౌఱఁగ భీష్ముపైఁ గవిసె రౌద్రోద్రేకముం జూచి భే
చరలోకంబును సంచలింప హరి చంచద్బాహుఘోరాకృతిన్. 263

తే. లలితపీతాంబరంబువిలాస మొప్ప
సింహనాదోద్భటం బగుచెలువుతోడ
మెఱుఁగువెలుఁగును గర్జయు మెఱయ వచ్చు
కారుమొగి లనఁ గృష్ణునాకార మొప్పె. 264

వ. అట్టియెడ. 265

క. బలుజీవము వోయిన వెలు,వెలఁ బాఱుచు నీదుయోధవీరులు పొలిసెం
బొలిసె నదె భీష్మఁ డనుచును, గలఁగం బడి యట్లు లెత్తి కనుఁగొనుచుండన్ 266

చ. కనుఁగొని భీష్మఁ డుల్లము వికాసము నొందఁగ నల్ల నవ్వి యి
ట్లనుఁ జనుదెమ్ము వేగమ మహాత్మ వికస్వరపుండరీకలో
చన యిది లెస్స నాకిచట శాశ్వత మైనయశంబు నచ్చట
న్వినుతికి నెక్కుసద్గతియు నీదయఁ జేకుఱుఁ జేయు మిష్టమున్. 267

వ. అని పలుకునంత జంభాంతకసూనుండు సరభసంబుగా రథంబు డిగ్గ నుఱికివెన్ను
వెనుక నెయిది కరంబులఁ గ్రుచ్చి పట్టిన నతండును దిగిచికొని వెండియుం
బోవం బోవఁ బదియడుగుల కొలంది నాకాంతేయుండు పదస్థైర్యంబును బాహు
వీర్యంబును మెఱయ మహీతలంబూనిమెట్టినిలువంబట్టి నిట్టూర్పు నిగిడించుచు
నద్దనుజమర్దనుతో ని ట్లనియె. 268

ఉ. కయ్యము సేయ నే నని యకల్మషబుద్ధిఁ బ్రతిజ్ఞ సేసి నీ
వియ్యెడఁ దప్పితేని జగ మే మను నించుకసేపు పోరులఁ

---

1 మొలుకోల. 2 బూఁది దొట్టి నిలువం.

డయ్యాట దప్పె నాపయిఁ గడంగినభీష్మునిపాటు సూతు రా
వయ్య రథంబుమీఁది కిటు లాశ్రితమానము వీటిఁ బుత్తురే. 269

వ. అని ప్రార్థించినం బార్థులకులకుం బ్రియం బంది ముకుందుం డూరక మరలె నయ్యిరువురు నెక్కి-నయరదంబు శిఖరద్వయసుందరం బైనశైలంబునుంబోలెఁ బొలిచి నిలిచినం బ్రళయకాలభైరవరవం బగువారిదంబుకరణి గర్జిల్లుచుఁ బటు నారాచపటలాసారంబు నిగిడించి వారల వెగడువఱిచి యచ్చట నొండొరుల మెచ్చక యఱిమి తఱిమిన వైరుల రూపుమాపి భీష్ముండు భీషణాకారుం డై పరిశ్రాంతు లయినకృష్ణార్జునులును భీతులగుభీమసేనప్రముఖులును జేయునది లేక చూచుచుండం బాంచాలబలంబుల బారిసమరునప్పుడు బలుమానిసి చలిచీమలం గాలం జమరుచందంబు దోఁచె నయ్యవసరంబున. 270

క. తా నస్తశిఖరి మఱువడఁ, [1]బోనియపుడు పాండురాజపుత్రవిరాజ
త్సేన పొడ వడఁగు ననుకృప, నో నలినాప్తుండు గ్రుంకె నుర్వీనాథా. 271

వ. అట్టియెడ ధర్మతనయుం డతిఘోరం బగుసంధ్యాసమయంబునం బంకనిర్మగ్న యైనగోవునుంబోలె నున్ననిజసేనం జూచి యొక్కింతసేపు చింతాక్రాంతుం డై యప్పటికిం దిగుచుటయ కర్జంబుగాఁదలంచి తగువారలనెల్లందివియనియమించి.

క. గాంగేయుచేత నెంతయు, భంగపడితి మనుచు వగచుపార్థాదులు ద
న్నుం గొలిచి చనఁగ విడిదల,కుం గడు విన్న నయి పోయెఁ గురువంశనిధీ. 273

వ. ఇట్లు పాండవవ్యూహంబు లోహటించి పోయినం దారును దమబలంబులఁ దివియ నియమించి. 274

చ. ఎలమి నమస్కరించుచు నహీనపరాక్రమభంగు లేర్పడం
బలికి యుదాత్తవాక్యములఁ బ్రస్తుతి సేయుచు భీష్ము నందఱు
న్బలసి భవత్తనూజులు మనంబులు నిండి ముదంబు మోములన్
వెలివిరియంగ నేఁగిరి నవీనవిభూతి నివాసభూమికిన్. 275

వ. ఇట్లు ధర్మతనయుండు దొమ్మిదవనాఁటిబవరంబున బెండుపడి యానిశాసమయం బునందు రహస్యపరాక్రమంబున. 276

క. మనమున విషాద మడరఁగ, ననుజులఁ గూర్చికొని దానవాంతకుసదనం
బునకుం జని యి ట్లను నా,తనితో నాత్మీయకార్యదశ [2]దెలియుటకున్. 277

క. కార్చిచ్చు గవిసి మృగతతి, నేర్చుకరణి నేఁడు భీష్ముఁ డేచినకడిమిం
బేర్చి మనసేనఁ బొడిచె శ,రార్చుల నివ్వీరుఁ గన్నులారం గంటే. 278

మ. మనవా రెవ్వరు నోర్వ రాతనికి దుర్వానంబునం జేసి యే
మును గార్యస్థితిఁ గాన నైతి విను నిర్మూలంబుగాఁ బోరఁ జ
చ్చిన సామ్రాజ్యము గొన్నయట్లగునె [3]నిశ్చింతంబునం గాననం

1 బోనాడును. 2 దెలియంగాన్. 3 నిశ్చింతంబుగాఁ గాననం.

బునకుం బోయెదఁ దమ్ములం గొని తపఃపూజ్యుండ నై యుండెదన్. 279

క. మున్నును నేఁ గారణము గ, నన్ని యిడుమ లనుభవించి రనుజులు వీరిం
గ న్నారఁ జూతుఁ గాని జ,గన్నుత భీష్మునకుఁ [1]గోలుగా నీఁ జాలన్ 280

వ. నీకు మాఁదెస ననుగ్రహంబు గలదేని కయ్యంబు దక్కి ధర్మవిరోధంబు గాకుండు నట్టియొక్క తెరువు సెప్పు మని సకరుణంబుగాఁ బలికిన విని శౌరి సాంత్వన వచనం బుల ననునయించి యతని కిట్లనియె. 231

క. సత్యప్రతిజ్ఞుఁడవు నీ, వత్యద్భుతబాహువీర్య లనుజస్తులు దొ
ర్తత్యము గల్గునె నీకు న,మాత్యుఁడనై యేను రాజ్యమహిమ నొనర్తున్. 282

క. వగవఁగ నేటికిఁ బార్థుఁడు, దెగువకుఁ జొరకున్న భీష్ముఁ దెగఁ జూచి వెసం
బగ యడఁగించెద నన్నున్, మగిడింపక చూచుచుండు మనుజాధీశా. 283

తే. సఖుఁడు సంబంధి శిష్యుండు సవ్యసాచి, నాకు నతనికి నై యేను నరవరేణ్య
కూర్మిపై నిత్తుఁ గండలు గోసి యైన, నరయ నాతండు నాయెడ నట్టివాఁడ. 284

వ. ఉపప్లావ్యంబున నతండు సంజయుతోఁ నాడినబలుమాటలకు నులూకుండు వచ్చి నప్పు డతనిపలుకులం బుట్టినచెట్టిదంపుఁదనంబునకుం దగినయంత నాకుం జేయ వలయు నేను నీరెండెడలం బెక్కులు పలికినవాఁడ మీ కిరువురకు నొండొరు వుల పలుకులు పరిపాలించుట సమయం బయి యుండు ననిన వసుదేవనందనునకు ధర్మనందనుం డి ట్లనియె. 285

క. కయ్యము సేయక తగుసా,హాయ్యము సేయఁ గలవాఁడ నని పలికితి ని
న్నియ్యెడ నేఁ బొంకింతునె, దయ్యము నా కేల యిట్టిదైన్యము దెచ్చెన్. 286

వ. నాకు దేవవ్రతునకు నొక్కసమయంబు గల దమ్మహాత్ముండు కౌరవులకు నయి కయ్యంబు సేయుటకును నాకు హితం బగుకార్యంబు బుద్ధిం దలకొనుటకుం బూనినవాఁ డతండు రాజ్యం బొసఁగు నని పలికి సఖేదంబుగా ని ట్లనియె. 287

ఆ. అకట తండ్రి సచ్చినంతనుండియు మము, నరసి ప్రోచినట్టియనుఁగుఁ దాతఁ
జంప మదిఁ దలంచు తెంపు సూచితె రాజ,ధర్మ మింతక్రూరకర్మ మగునె. 288

వ. అనవుడు. 289

తే. విని మురాంతకుఁ డితఁడు శాంతనవుకడకు
నరుగఁ జూచినవాఁ డని యాత్మ నెఱిఁగి
క్రమ్మఱంగ నేతెంచెదు గాక యనిన
యన్న దీసూనుతోఁ బంటివాగ్యములు దలఁచి. 290

వ. అజాతశత్రున కిట్లనియె. 291

ధర్మరాజు రహస్యప్రకారంబున భీష్మునియొద్దకుఁ బోవుట.

ఆ. నీతలంపు లెస్స నీవు మున్ననినట్ల, కాక భీష్ముఁ డలుక గదిరి పోరఁ

1 గొలుపు గా.

జక్కఁ జూచెనేని శత్రువుల్ వొలియరె, యిప్పు డతనిపాలికేఁగు మధిప. 292

సీ. నీవు దన్నడిగిన నిజవధోపాయం బవశ్యంబుఁ జెప్పు దేవవ్రతుండు
మనము రహస్యవర్తనమున నందఱమును జని యమ్మహాత్మునకు భక్తి
నెరఁగి తెల్లంబుగ హితకార్యగతి వినయంబుమైఁ బ్రార్థించి యడిగి యతని
సదయమంత్రోపదేశంబున నెగడుద మని యిట్లు హరి నిశ్చయంబు సేయ

ఆ. నయ్యజాతశత్రుఁ డనుజులు నతఁడును, దాను సౌమ్యవేషధరణ మొప్ప
నతనిగూఢవృత్తి నాపగాసుతుమంది,రమున కరిగి సముచితముగఁ జొచ్చి. 293

వ. అతనిం గాంచి యధికభక్తిం బ్రస్తవనపూర్వకంబుగాఁ దత్పాదంబులకుం బ్రణ
మిల్లిన నతం డత్యాదరంబునఁ బేరుపేర వారలందఱునేమంబు లడిగి యిట్లనియె. 294

క. ఇచ్చటికి మీర లందఱు, వచ్చినపనియేమి యేది వలసిన నడుగుం
డిచ్చెద దుష్కర మైనను, జెచ్చెరఁ దలకొని ఘటింపఁ జేసెదఁ బ్రీతిన్. 295

వ. అని తెలివొందినమొగంబుతో నడిగిన దీనాననుం డగుచు ధర్మసూనుం డతని
కిట్లనియె. 296

క. మా కెమ్మెయి సామ్రాజ్యము, సేకుఱు నెబ్బంగి బహుళసేనోత్సాద
వ్యాకులత రాక తక్కుఁ, జేకొని యత్తెఱఁగు కరుణఁ జెప్పఁగవలయున్. 297

క. అనవుడు నేఁ బెనఁగఁగ మీ, కనఘా సైన్యక్షయంబు నగు సామ్రాజ్యం
బును గా నేరదు గావున, ననుఁ నిర్జింపంగ శోభనము లెల్ల నగున్. 298

వ. అని పలికిన శాంతనవునకుం గౌంతేయాగ్రజుండు. 299

ఉ. చిచ్చుఱకన్ను మూసికొని చేతిత్రిశూలము డాఁచి లీలమై
వచ్చినరుద్రచందమున వ్రాలుదు వీ వనిలోనఁ నోర్వఁగా
వచ్చునె నిన్ను నెట్టిమగవారికి నీకృప నాశ్రయింపఁగా
వచ్చితి మెవ్విధిఁ గెలువ వచ్చు మహాత్మ యెఱుంగఁ జెప్పవే 300

క. అనుటయు ని ట్లను గంగా,తనయుఁడు నీ చెప్పినట్ల తథ్యం బది న
న్ననిమిషులు గెలుతురే చే, ధను వుండఁగ వినుము తద్విధము దేటపడన్. 301

తే. ఇట్టివానిఁ గ నన్ను మీ రెఱిఁగి యిచటి
కిందఱును వచ్చి యక్కటా యిట్టు లడుగ
మాకు ప్రియ మైనకార్యంబు ఘెయికొనంగఁ
గనుటకంటెను సుకృతంబు గలదె నాకు. 302

వ. ఏ నాయుధవ్యాపారంబువలన నుదాసీనత్వంబు నొందినను నన్ను జయింపసమకూ
రుఁజోడు వుచ్చినవానిని గైదువుఁ బెట్టినవానిని సిడంబు డించినవానిని నంగనను
నంగనాపూర్వుని నంగనాభిధానునిఁ దలచీర వీడినవానిని భ్రాతృహీనుని నపుత్ర
కునిం గని యేటుఁ బోటుఁ దక్కి సమరంబు సేయ మానుదు మతీయ నొక్క
వ్రతంబు వూనినవాఁడం బుట్టినప్పుడు లేక నడుమ దైవం బిచ్చినపురుషత్వంబు

గలవానితోడఁ గయ్యంబు సేయం గావున మీకు నుపాయంబు సెప్పెద ద్రుపదు
నపత్యం బై నశిఖండి యట్టివాఁడగుట మీ రెఱుంగుదురఁ కాదె విశేషించిముందటి
పుట్టువున నంగన యగుట వాని కెదు రేయ కుండుదు నర్జునుండు వానిం బుర
స్కరించుకొని వచ్చి యే నేయుట మానినయెడ నొప్పించి పడ వైచునది
పదంపడి బంధుమిత్ర లగుథార్తరాష్ట్రుల గెలుచుట సుకరం బగు నిది నాపను
వేను బనిచి నట్ల చేయుం డని సహృదయంబుగాఁ జెప్పిన నట్లు దేవవ్రతుచెత
ననుజ్ఞాతు లై వార లతనికి నమస్కరించి వీడ్కొని విడిదలకుం బోవుచున్న
సమయంబున బీభత్సుండు. 303

ఆ. సురనదీసుతుండు పరలోకగతి నిరీక్షించుటకును దాను గృతకవృత్తిఁ
జంప వలయుటకును సవిషాదమానసుం, డగుచు నిట్టు లనియె నచ్యుతునకు. 304

క. గురునిఁ గృతప్రజ్ఞుని ధర్మరతు వయోవృద్ధ లోకమాన్యు దయాళుఁ
సురతటినీసుతు వంచనఁ, బురుషోత్తమ చంప బుద్ధి పుట్టదు నాకున్. 305

ఆ. [1]నన్నుఁ బాంసుకేలి నున్న నర్మిలి నెత్తి, మేనిధూళి దనదుమేను వారయఁ
బ్రీతిఁ గౌఁగిలించి మాతండ్రిగుణము లగ్గించి కన్ను నీరు నించునతఁడు. 306

ఉ. అక్కట తండ్రి లేనిమము నమ్మెయిఁ బెంచినతాత నిమ్మెయిం
ద్రెక్కొనఁ గా దతండు సముదీర్ణ భుజాబలశౌర్యశాలి యై
యిక్కడిసేనఁ జక్కడిచె నేనియుఁ జూతున కాక ధర్మముం
దక్కుట కోర్వఁ జాలుదునె ధర్మజుతమ్ములు క్రూరకర్ములే. 307

వ. అనిన విని కృష్ణుం డాభిష్ణున కి ట్లనియె. 308

ఉ. క్రూరత కోర్చి యించుకయు రోయక పైకొని యెల్లభంగుల
వైరులఁ జంపి భూప్రజకు వర్ధనముం గలిగించి పాడిమైఁ
గోరి గొంచు [2]సద్వ్యయము గోరి యొనర్చుట రాజధర్మవి
స్తారము గా బలారికి వచస్పతి సెప్పుట యప్రసిద్ధ మే. 309

చ. అనిమొన నోర్తు భీష్మ ననియాడిననీదగుపూన్కి లోక మె
ల్లను విని యుండగాఁ నిటు చలం బెడలం జన దెట్టు లైనఁ జం
పన తగు రాజధర్మపరిపాలన గా కిది క్రూరకర్మ మే
నిను విధి పంచె శాంతనవునిం దెగటార్పఁగ వేయు నేటికిన్. 310

చ. అనుటయుఁ గ్రీడి యిట్టు లను నాద్రుపదాత్మజుజన్మ మాపఁగా
తనయవధార్థ మం ద్రదియుఁ దప్ప దతండును వాని నేయఁ జే
సి నతని నేయుచందమున నూల్కొని యన్యుల నేయు చుందు వా
డనితరపథ్యకాయుఁ డగు నాయనఁ బాఁ బడ నేయు నుగ్రతన్. 311

వ. అనవుడు నవ్వి కవ్వడికిం గమలనాభుం డి ట్లనియె. 312

---

1 నన్ను బాలకేళినున్న చో నర్మిలి, తోడ నెత్తి మేనిధూళి దొరయఁ. 2 సద్వ్యయము.

ఉ. నీ వొకరుండు దక్కఁగ ననింద్యపరాక్రమశాలి భీష్మునిం
జావఁగ నేయ నెవ్వఁడును జాలఁడు నీతలఁ బెన్ని భంగులఁ
దైవముపూఁపువోలెఁ దుది దాఁకునె యవ్విధ మిట్లు లుండఁగాఁ
ద్రోవఁగ వచ్చునే యెటులు ద్రోచినఁ బోవదు చూచి యుండుమీ. 313

వ. అని పలికిన విని యతం డట్ల కాక యప్పటికి నె ట్లయిన న ట్లయ్యెడు నని యర్జు
నుం డియ్యకొనిన గోవిందుండును ధర్మనందనాదులుం బ్రమోదంబు నొంది రివ్వి
ధంబున శిబిరంబున కరిగి పాండవులు పుండరీకాక్షుని నిజనివాసంబున కనిచి
తమతమనికేతనంబులకుం జని యారాత్రి సుఖనిద్ర నేసి రని చెప్పిన సంజయు
నకు ధృతరాష్ట్రుం డి ట్లనియె. 314

క. పాండుసుతు లేమిభంగి శి,ఖండిం గూర్చికొని యాపగాసుతుపై ను
ద్దండగతి నడచి రెట్లు ప్ర,[1]చండతతో సమరకేలి సలిపిరి చెపుమా. 315

భీష్ముని దశమదివస.ముద్ధానుక్రమము.

వ. అనుటయు నాసూతనందనుం డతని కి ట్లను సూర్యోదయసమయంబున బాండు
సూనులు సేనాసమేతు లై వెడలి మోహరించునప్పుడు ముందట శిఖండి నిలిపి
యతనికెలంకుల భీమార్జునులును వెనుక నభిమన్యుద్రౌపదేయులును వారియిరు
వంకలం జేకితానశైనేయులునునట పిఱుంద ధృష్టద్యుమ్నాదిపాంచాలకుమారు
లము న్నిడికొని కవల నుభయపార్శ్వంబులం బెట్టికొని యుధిష్ఠిరుండును వీరి
సూరెలం బొదివికొని విరాటద్రుపదముఖ్యు లగుపృథ్వీపతులును గేకయపంచక
ధృష్టకేతులును నిలిచి రిత్తెఱంగున గట్టిమోహరంబు దీర్చుకొని నడచి రంతకు
మున్న మనవారును వెడలి భీష్ముం డగ్రభాగంబున నుల్లసిల్ల నీకుమారు లమ్మ
హాత్ముం బరివేష్టింపఁ గుంభసంభవతత్సంభవులు దక్షిణవామభాగంబులను
గృపకృతవర్మభగదత్తపురస్సరుం డై కురురాజు మధ్యభాగంబుననను బృహద్బల
కాంభోజముఖ్యు లై నమహీపతు లమ్మనుజేంద్రు చుట్టును ద్రిగర్త లపరభాగంబు
నను బన్ని బలుమొన యమర్చికొని త్రోచి నడచి రి ట్లిరువాఁగునుం గవిసి వివిధ
తూర్యస్వనంబును నింగి ముట్ట నొండొంటిం దాఁకిన. 316

క. సమరం బప్పుడుఁ దనుజులు, నమరులునుం బెనఁగుచంద మై తోఁపఁగ భూ
రమణ వినుం మేమి సెప్పుదు, జముపురమున నగ్గలంపుసందడి యయ్యెన్. 317

వ. అట్టియెడ. 318

మ. కవ లుద్దామపరాక్రమస్ఫురణమైఁ గౌరవ్యసైన్యంబు సి
క్కువడం జేయఁగ భీమపార్థులును గో కొ మ్మంచు నొక్కుమ్మడిం
గవియం బాండవసేన యుబ్బి యడరంగాఁ జూచి కల్పాంతభై
రవభీమాకృతి నేచి భీష్ముఁడు శరవ్రాతంబు గుప్పించినన్. 319

1 చండనమరకేళి నెట్లు సలిపిరి.

ఆ. కాలు కాలు పెనఁగి కాలుబలంబులు, నొడ్డగెడవుగా రథోత్కరంబు
మ్రొగ్గతిలఁగ గుట్టములు నేల యద్రువ మా, తంగఘటలు గూలెఁ దత్క్షణంబ.

క. కనుగొని శిఖండి వెస మా,ర్కొని భీష్ముని నేసె మూఁడు క్రూరాస్త్రములం
గని యతఁడు మరలి చూడ క, తని నుద్దేశించి పలికె దరహాసముతోన్ 321

ఉ. ఎవ్వత నేని ధాత సృజియించెఁ దగన్ మగవానిఁ గాఁగ నా
[1]కొవ్విమిఁజేసి యట్టినిను నుగ్మలి నేయగ నొల్ల నాపయిం
గ్రొవ్వెసలార నీవు శరకోటి వెసం బరఁగించితేని నే
నవ్వుదుఁగాని కోపము మనంబునఁ బుట్టదు సూ శిఖండినీ. 322

వ. అనినం గోపించి శిఖండియు నతని కి ట్లనియె. 323

క. గెలిచితి రాజుల నెల్లను, బలియుం డగుపరశురాము ప్రతివీరుఁడ వై
యలఘుకలిమి నెఱిపిన నీ, చలము బలము నాకుఁ జూపఁ జాలవు కంటే. 324

క. ఏయు మొకనేర్పుమై ని, ర్లీయక క్రీడించి యరుగు మె ట్లయినను మ
త్సాయకముల నినుఁ గూల్చెదఁ, జూ డెవ్వత నైతి నేమి సూచెదు నన్నున్.

క నేఁ డెమ్మెయి నైనను నీ, పోడిమి నెడఁ దోన తవిలి పొదువుదు నిన్నున్
వాఁడిమగఁ డనుట యుడుపుదు, వేడిమిసాం పెసఁగ నస్త్రవిద్య మెఱియుదున్.

వ. అనుచు మఱియు నయిదమ్ము లేసె నప్పలుకులు విని ఫల్గునుం డాత్మగతంబున
నేఁడు శిఖండిచందంబు వింత యయి యున్నయది నదీనందనుండు సమయుటకు
సమయం బైనదైవదత్తోత్సాహంబున నేచి పలికెం గావలయు నని యూహించి
యుపోద్బలంబుగా నతని కిట్లనియె 327

అర్జునుఁడు శిఖండికిఁ బ్రోత్సాహంబు గలిగించి భీష్ముపైఁ గవియించుట.

ఆ. ఇట్టు లాడి పిదప నేమియుఁ జేయంగ
జాల కున్న మనల జగము నవ్వు
నేను గలుగ నిన్ను నెవ్వరి కేమియుఁ
జేయ రాదు భీష్ము నేయు మడరి. 328

వ. అనియె నప్పుడు గాంగేయుండు దొలంగి పాంచాలబలంబుపైఁ దఱిమినం
దెఱపి గని పాండవబలంబులు గాండీవి మున్నుగాఁ గవిసినం గౌరవసేన దెరలి
మరలినం జూచి కురురాజు సురనదీసూనుతోడ నీవు గలుగ మనసైన్యంబు
దైన్యంబు నొంద నగునే యనవుడు రారాజుతో నతండు. 329

క మును పదివేవురఁ జంపుదు, నని యిచ్చినబాస వచ్చె నవనీశ్వర నీ
మనిచినఋణంబు దీర్చితి, విను లా విట మీఁదఁ దఱుఁగువిధమై తోఁచెన్. 330

ఆ. నేటిభంగి సూడ నృపవర పాండవు, లొండె నన్ను వారి నొండె నేను
సమయఁ జేత గలుగు సమసెడ రే యొక్క, మర్త్యచేత వా రమర్త్యబలులు. 331

---

1 కొవ్వమిఁ జేయ నట్టినిను.

వ. ఐనను నాచేతిబలువు సూడుమీ యని పలికి వేర్చి పటుతరశరార్చులం బ్రచండ నరనాథయూథంబులం బొదివికొని పాండవులకుం దేఱి చూడరాక నిర్ధూమ దహనస్వభావుం డైనపితామహుప్రాపున భవత్పుత్రులు శత్రుబలంబుల బడలు వడంజేయం దొడంగిన వారిం గనుంగొని. 332

ఆ. పాండవేయమాత్స్యపాంచాలయాదవ, పాండ్యకేకయాదిబలము లొక్క-
మొగిన క్రోవనీదు మొనలు మూర్కొనుటయు,నపుడు పోరుఘోరమయ్యెనధిప.

వ. అట్టియెడ నర్జునుండు శిఖండి నాలోకించి. 334

తే. నీవు భీష్మున కలికినఁ బోవ దేను,గలుగ వెఱ వేల యతనిపైఁ గవియు మెయిది
కొని మదీయబాణంబులఁ గుప్పళింపఁ,బఱపి కూల్చెద నీతనిఁ బటురయమున.

వ అనిన నాతనిపలుకులు విని యెలుంగెత్తి ధృష్టద్యుమ్నుండు. 336

క. మనయోధు లఁదఱుమ భీష్ముం,తనవునిపైఁ దఱుముఁ డింద్రతనయుఁడు గలుగఁ
మన మతనికి శంకింపఁగఁ, బని లే దని పలికి యార్చి బలువిడి నడచెన్. 337

వ. అప్పుడు ధర్మజభీమనకులసహదేవులును సుభద్రాతనయద్రౌపదేయులును ద్రుపద విరాటులును సాత్యకిచేకితానధృష్టకేతుకేకయమాగధులును మఱియునుం జేయం గలరథికులు నొక్కపెట్ట బెట్టడరిన నిక్కడ గురుపుత్రభూరిశ్రవసులును గృతవర్మకృపకాలభోజపతులును వికర్ణదుర్ముఖవివింశతిచిత్రసేనులును లోనైన యోధులు దేవవ్రతునకుం దలకడచి వారిం దలపడి రిట్లు మందాకినీనందను పయిం గవియుపాండవసైనికులను నతని కడ్డపడుకౌరవ్యవీరులను జూచునెడ సురల కనిమిషత్వంబు సార్థకం బయ్యె నయ్యవసరంబున. 338

క. మొనసి శిఖండిని మున్నిడి,కొని యురవడిఁ దఱుమునసునకును వెస దుశ్శా
సనుఁ డడ్డపడియెఁ బొంగిన,వననిధికిని వేలవోలె వసుధాధీశా. 339

వ. ఇట్లు నిలువరించి. 340

క. ఇరువురఁ గృష్ణుల నాతం, డిరువదిబలునారసముల నేసెం గ్రోధ
స్ఫురితుఁ డయి నొంచెఁ గీడియు, నరనాయక యతని నూఱు నారాచములన్.

తే. అతఁడు నొచ్చియు నాఁటించె నైదుదూపు,లింద్రసుతుఫాలమునఁదాఁకెచిల్లు
దునిమి పెల్లేయఁ [1]దలఁకక దుస్సనేనుఁ, డన్యధనువున నిరువదేనమ్ము లేసె. 342

క. ఆతూపులు నఱికి పరి,స్ఫీతం బగునార్తసంబు పృథుతరవక్ష
స్స్థానంబు నేసి విజయుఁడు, నీతనయుని మూర్ఛవుచ్చె నిష్ఠురవృత్తిన్. 343

వ. ఇట్లు దుశ్శాసనుండు సోలి వ్రాలుటయు. 344

క. సారథి యరదము భీష్మని,తేరివెనుక [2]కెగిచె నంతఁ దెలి వొంది ధృతి
స్ఫారుఁ డగునక్రూరుఁ డు,దారగతిఁ మగిడి వచ్చి తాఁకెం గ్రీడిన్. 345

వ. తదవసరంబున సాత్యకితో నలంబుసభగదత్తులును నభిమన్యుతో సుదక్షిణుండును

---

1 దరలక; దెరలక. 2 కరి గి.

విరాటద్రుపదులతో నశ్వత్థామయు సహదేవునితోఁ గృపాచార్యుండును నకులు నితో వికర్ణుండును ధృష్టకేతునితో దుర్ముఖుండును భీమసేనుతో భూరిశ్ర వసుండును జేకితానుతోఁ జిత్రసేనుండును ధర్మనందనుతో నస్త్రగురుండును దల పడిన బెట్టిదం బగుబవరం బయ్యె నం దిరుదెఱంగులయోధులు ననోన్యధ్వజ భంజనంబును బరస్పరతురగహాననంబును నితరేతరసూతనిపాతనంబును మిథఁ గోదండఖండనంబును జేయుచుండం బటుతరశరసంపాతసంపాదితశోపాజాలకా భీలంబును భీషణగుణరణనగర్జాస్ఫూర్జితంబును రక్తధారాసారఘోరంబును నగునపూర్వపర్జన్యసమయంబు దోఁచె నప్పుడు గయ్యంబుకలరూ పంతయుం గనుంగొనుటకు మింటికేవ సున్న వెరవు గా దనుపగసున సవిత్రుండు చక్కని మింటికిం జనుదెంచె [1]నట్టియెడ. 346

మ. పటుదుశ్శాసనబాణపంక్తి నతిదర్పస్ఫూర్తిమైఁ ద్రుంచి యు
త్కటకోపానలదీప్తవక్త్రుఁ డగుచుఁ గాండీవి పె ల్లేయుడుం
ద్రుటితజ్యాలతికాధనుర్ధ్వజుఁడు నిర్లూనాక్షులాంగుండు నై
రటదశ్వం బగుతేరితో నతఁడు సంత్రాసంబునం బాఱినన్. 347

తే. ఫల్గునుఁడు భీష్ముముందటిబలము నెల్లఁ, జటులరథవల్గనుం డయి చంపుచున్నఁ
జూచిద్రోణుండు గురురవస్ఫురణఘూర్ణ, రోదసీభాగుఁడగుచుమార్కొనఁ గడంగి.

ద్రోణాచార్యు లశ్వత్థామను భీష్మునకు సహాయంబుగాఁ బంపుట.

వ. అక్కడ నడచినం గొంతేయాగ్రజుండు తోడన తవిలి సేనాసమేతంబుగా నడ్డ పడి పో నీక పెనంగు చుండ నక్కుంభసంభవుండు. 349

క. అప్పుడు [2]క్రోధమునం గను, నిప్పులు కాలంగఁ దనకు నెఱసంగడ మై
యొప్పినతనయున కి ట్లని, చెప్పెం దత్కాలగతివిశేషము లెల్లన్. 350

చ. తడఁబడె దివ్యబాణములతంత్రము మంత్రము దప్పెడుం గడు
న్వడఁ కెడుఁ జాపదండము మనంబును నాకు వశంబు గాదు వీ
డ్వడియెడుఁ జెయ్వు లంగము గడంక దొఱంగెడు నేఁటిభంగిఁ గ
వ్వడి తనపూన్కి దీర్పుట ధ్రువం బని బుద్ధి జనించెఁ బుత్రకా 351

వ. అతనిమును మటు తల యె త్తి చూడుము. 352

క. కూలెడుగుట్టంబులు ధర, వ్రాలెడు నేనుఁగులుఁ గెడయురథములు నై యా
భీలయుగాంతసముద్భట, కాలపురోభాగ రేఖ గానఁగ నయ్యెన్ 353

వ. అదియనుంగాక. 354

తే. అడరి కురుసేనపై గ్రద్ద లాడఁ జొచ్చెఁ,బడుచు నున్న వి యుల్కలిక్కడవినంగ
వచ్చె నతిరూక్షభంగి శివారుతంబు, లాపగానందనునకుఁ గీ డావహిల్లు. 355

---

1 నను కరణి ముఖ్యాహ్నం బయ్యె నట్టియెడ. 2 క్రోధము గన్నుల, నిప్పులు.

వ. యుధిష్ఠిరు మొగంబునం గ్రోధం బగ్గలంబై తోఁచుచున్నయది ద్రౌపదీసనకుల సహదేవసహితుం డయి తలుమునతని మిగిలి నాకు రా రాదు నీవు దేవవ్రతు పాలికిం బోయి యతనికి దాపట వలపటం బ్రాపై నిలువు మిది ప్రాణంబులు డాఁచుసమయంబుగా దని పలికి పనిచిన నశ్వత్థామ యుద్దామగతిం జనియె నక్కడ భీమసేనుండు. 356

క. నరుఁ డేచి శిఖండిఁ 1బుర,స్కరించుకొని యపుడు భీష్ము సమయింపఁగ స
త్వరుఁ డగుటకుఁ దగ రణత,త్పరుఁ డై కురుసేనమీఁదఁ దఱిమెం బెలుచన్. 357

వ. ఇట్లు దఱిమి గాంగేయముందటిబలంబుల బారిసమరం దొడంగిన భగదత్తకృప కృతవర్మశల్యసైంధవచిత్రసేనదుర్యోధనవిందానువిందకర్ణులు పదుండ్రు నొక్క-పెట్ట యతనిం బొదివి నానాస్త్రసంతానంబుల నొప్పించిన నొచ్చియుం జలింపక పోరునమ్మారుతిం గనుంగొని క్రీడి తోడై తఱియ నుఱికి ధనువులతునియలను బాణంబులపఱియలను గేతుచ్ఛత్రచామరంబులచెక్కలను భూషణంబులపొళ్లను బుడమిం గప్పినంజూచి సుయోధనుండు సుశర్మాదిభూపాలకుల నాలోకించి యాభీమార్జునులం దాక నియోగించిన. 358

క. ముందటిపదుండ్రు నాసృపు, లందఱునుం గూడి పెనఁగి యయ్యిరువురచే
తం దూలపోవఁ జొచ్చినఁ, గ్రందుగ బలుమొనల నెల్లఁ గవియం బనిచెన్. 359

వ. ఇవ్విధంబునం బెక్కు-మొనలు పయిం బడిన నయ్యిరువురకు బోరు భరం బగుట యెఱింగి సౌభద్రసాత్యకిప్రముఖు లగురథికజనంబులు సైన్యావేతంబుగాఁ ద్రోచి యేచిన. 360

క. పాండవబలములయత్యు,ద్దండపరాక్రమము సూచి దరోద్ధతవే
దండములఁ గనిరి కేసరి, చండత భీష్ముండు వొదివె శరనఖరములన్. 361

క. డొల్లెడుసూతులుఁ బెలుచం, ద్రెల్లెడుతురగములుఁగా నతిక్రూరగతిం
బెల్లేయుచు సత్వరముగ, నెల్లెడలం దాన యగుచు నేడ్తెఱఁ బొదివెన్ 362

వ. ఇట్లు పెద్దయుంబ్రొద్దు విహరించి యపరాహ్ణం బగుటయు నతం డాత్మగతంబున.

తే. ఉత్తమక్షత్త్రియుల నెల్ల నుగ్రవృత్తి, నేడు పదినాళు లేని నానిశితశరచ
యములఁ గూల్చితి వేసరినట్టు లయ్యె, మేనితోడిపొ త్తింకిట మానుటొప్పు. 364

వ. అని తలంచి తొలంగి బలంబులం దెరల్చికొనుచుం గయ్యంబు సేయుచందంబునం గౌంతేయాగ్రజుం గదిసి యల్లన యతనితో ని ట్లనియె. 365

క. జనియించినంతనుండియు, జనపతులం గ్రూరవృత్తిఁ జంపుచు నుండం
జనియెం గాలము వినివిత, నఘ మే నింకఁజాల నాసురవిధికిన్. 366

ఆ. మీరు నాహితంబు గోరుదురేని శిఖండి మున్ను గాఁగఁ గడిఁగి యంత
వట్టువారు నొక్క-పెట్టకాఁ బైఁబడి, యేయుఁ డింకఁ దడవు సేయ వలదు 367

---

1 బుర, స్కరుఁడుగఁ గొని.

వ. అని పలికి సమరప్రకారంబునం[1]దేరు గ్రేళ్లదోలి పాంచాలబలంబులపయి నడరె నప్పు డయ్యజాతశత్రుండు సమీపవర్తి యగుధృష్టద్యుమ్ను నాలోకించి. 368

క. దేవవ్రతుపలుకులు విం, కే వేగమ పనుపు మొక్కటిగఁ దఱుమఁగ యో
ధావళి నెల్లను భీముఁడు, నీవును నరుతోడఁ గూడి నిగుడుఁడు పెలుచన్. 369

వ. అనవుడు నతండు. 370

సీ. మాత్స్యకై కేయాది మనుజేంద్రులకుఁ జేయఁ గలయట్టియోధవీరులకుఁ జేయి
సూపి మపన్న దీసూనుపైఁ గవియింపఁ బవనజపార్థులప్రాపుకలిమి
వెఱవేది యందఱుఁ దఱుమఁ గౌరవపతి తమ్ములు దోరలును దానుఁ దాతఁ
గడచి తాఁకినఁ బోరు ఘనమయ్యె నప్పుడు సౌభద్రుఁ డమ్మహీశ్వరుని నొంచె

తే. ద్రోణతనయుండు శైనేయు బాణమయశ, రీరుఁ గావించె జేదీశపౌరవు లస
[2]మానఘోరాక్రమం బొప్పె మారుతాత్మ, జుండు రారాజు సేనికిపిండుఁ జదివె.

వ. మఱియు నంపు నింపును మందాకినినందనుపయిం ద్రోవను నతనిం గావను దలంచి కడంగినసైనికు లనేకులు నానాప్రకారంబుల వివిధాయుధంబులం బెనంగుచుండ. 372

క. మొనసి మృగేంద్రు మృగేంద్రుఁడు, చెనయం జనుపగిది నరుఁడు శీఘ్రగతిశౌం
తనవుపయిఁ గవియ దుశ్శాసనుఁ డడ్డము సొచ్చె దేవసంఘము వొగడన్. 373

ఆ. అతని కప్పు డెదుర నమ్మొన నెప్పరుఁ, జాలరైరి సవ్యసాచి యొకఁడ
నిశితవిశిఖపంక్తి నిగిడించి నొప్పించి, యొత్తి భీష్మువెనుక కొడుఁగఁ జేసె. 374

వ. తదవసరంబున సరభసంబున. 375

క. భగదత్తుని నాకవ్వడి, వెగ డొందఁగఁ జేసి యతని వెల్లేనుఁగుఁ గెం
పుగఁ జేసిన నాతండును, నిగిడెం బొంచాలమేదినీపతిమీఁదన్. 376

వ. ఆఖండలనందనుండును శిఖండిం దఱిమి తెఱపి సూపి దేవవ్రతు నేయు మని పురికొలిపె నంత. 377

క. మనయోధప్రకరము శౌం,తనవుం దలకడచి యత్యుదగ్రత నయ్యా
ర్జునుఁ బొదివె నతం డలిగినఁ, బెనుగాలిం దూలు మొగిలుపిడుపును బోలెన్. 378

ఆ. అట్టియెడ శిఖండి యాపగాసుతుమీఁద, వాలుటమ్ము లేయ వాని నేయ
నొల్ల కతఁడు గెలనియోధవీరావళి, నేయు చుండె శౌర్య మెసక మెసఁగ. 379

క. నరుఁడు శిఖండిం దఱిమిన, శరము లతఁడు భీష్మునురుభుజామధ్యమునం
గురియఁగ నవ్వచు నుండెం, గరి యంత్రజలంబు దోరఁగఁ గానున్నక్రియన్. 380

వ. ఇట్లు దేవవ్రతుండు శిఖండి యేయుట సరకు సేయక యతం డగ్గమైన నేయక సాయకంబులు సవ్యసాచిపయి నిగిడింప మగిడి దుశ్శాసనుండు గడింగి కవ్వడి వెగడుపడునంతకయ్యంబు సేసి నొచ్చి పాసినం గౌరవపతి గనుంగొని యిట్లుంగు

---

1 దేరు గ్రేళ్లు దోలి. 2 మానవిక్రము లై యొప్ప మారు.

సూపి చేయి వీచి పురికొల్పినం గళింగమాళవబాహ్లీకవిదేహకూరసేనప్రముఖ
బలంబులు బలమర్దనుతనయుదెసకుం గవిసిన. 381

తే. అతఁడు దివ్యాస్త్రజాలంబు నతిశయంబు, సూపి చతురంగబలముల రూపుమాపి
యుఱక తఱిమి శిఖండికిఁ దెఱపి సూప, వాఁడితూపులు భీష్మునై వాఁడు నిసిచె.

వ. ఆసమయంబునం గృప శల్య వివింశతి వికర్ణులం గూర్చికొని పేర్చి దుశ్శాసనుండు
శాంతనవున కడ్డపడినం బార్థుం డయ్యేపురను విరథులం జేసిన. 383

క. కురుపతియు ననుజసర్దమూ, బరమక్రోధమునఁ దెంపు బలుపును మెఱయ్
సురనాథనందనునిపై, నురవడిఁ ద్రోచుటయు సేన లుగ్రత నడరెన్. 384

క. పాండవబలములు దలపడి, భండన మొనరింప నగ్రభాగంబున ను
ద్దండతఁ బోరెడుమనుమల, తండము గని మెచ్చి యప్పితామహుఁడు వెసన్. 385

తే. అరిబలంబు పై నొక్కదివ్యాస్త్ర మేయఁ
దలఁచి యరిఁబోసి తిగిచి యుదగ్రవృత్తిఁ
గవిసి ముందట నున్న శిఖండిచూడ్కి-
దొడరుటయుఁ దాల్మిమైఁ దెగ [1]యుడిపె నధిప. 386

వ. అంత. 387

క. సోమకమాత్స్యప్రముఖో, ద్దామబలము లేచి పెలుచఁ దఱుముటయును సం
గ్రామతలము సేనాంగ, స్తోమాంగమయంబు సేసె దుర్దాంతగతిన్. 388

క. సేనల నిమ్మెయి భీష్ముఁడు, దీనతఁ బొందింప [2]నలిగి ధీరత్వము వీ
రానీకం బగ్గింప శ, ఖానీకుఁ డెదిర్చె నతని నాసురభంగిన్. 389

విరటుకమ్ముఁ డగుశఖానీకుండు భీష్మునిచేఁ జచ్చుట.

వ. ఇట్లు దాఁకి విరటుతమ్ముండు వాలమ్ముల నొప్పించినం గోపించి. 390

శా. విల్లుం గేతువుఁ ద్రుంచి సూతు వెస నుర్విం గూల్చి రథ్యంబులన్
డొల్లం దీవ్రత నేసి యాతఁడు భుజాటోపంబు శౌర్యంబు శో
భిల్లన్ వైచిన శక్తియుం దునిసి యాభీలద్యుతిప్రస్ఫుర
ద్ఫల్లం బొక్కటి భీష్ముఁ డేసి నఱకెం దన్మస్తకం బుగ్రతన్. 391

వ. ఇవ్విధంబున శఖానీకుం జంపిన. 392

క. మొన లెల్ల విఱుగ మథ్యం,దినమునయినుమాడ్కి- బయలఁ దేజోనిధి శం
తనుసూనుఁ డొప్పె నప్పుడు, గనుఁగొని యిట్లనియె శౌరి గాండివితోడన్. 393

క. మనమోహారములు సెడి కను,కనిఁ బాతెడు నిప్పు డాపగాసుతునకు గ్ర
క్కున నీవు మార్కొనక త,క్కినఁ గార్యము దప్పుఁ బొదివిగెలువుము కడఁకన్.

వ. అనిన విని యతండు రథరథ్యసారథిసహితంబుగా సురనదీనందను నమందమార్గణ
పుంజంబునం బొదివె శిఖండియుం జేరి నారాచంబుల నొప్పించిన దేవవ్రతుండు

1 యుడిపె నధిప. 2 గడఁగి.

వాని నేయ నొల్లనిసందున నాసవ్యసాచి యతనివిల్లు దునిమి వెల్లేయుచున్నం
జూచి సైరింపక శల శల్యకృప కృతవర్మచిత్రసేనభూరిశ్రవగ ప్రభృతివీరలోకం
బతీలోకంబుగ దివ్యాస్త్రజాలంబులు నెఱపుచు [1]నేయుచు భీష్మున కడ్డపడుండు
దలకడవుం డనునెలుంగులు నింగి ముట్ట బలసమేతంబుగా నడరినం గని సమీర
నందనసాత్యకిసౌభద్రవిరాటద్రుపదఘటోత్కచప్రముఖయోధవర్గం బనర్గళభంగిం
దఱుమం దత్తైన్యంబులు గూడుకొని కవిసిన దివిజదానవసంపాతసమయసమరం
బయ్యె నందుఁ బురందరనందనుండు మనసైనికులకండఱ కన్ని రూపులయి యైంద్ర
వారుణాగ్నేయాదిమహాశరంబులం దెరల్చుచు సురఱితుం డైన శిఖండిం బురి
కొల్పికొని మీతండ్రి నేయించుచు సతం డెన్నివిండ్లెత్తిన నన్నిటిం దోడ్తోన
తునుమాడుచుండె నా క్రీడిపై సతం డుగ్రశక్తి ప్రయోగింప నదియునుం ద్రుంచి
సూతునిం గేతనంబునుం గూల్చిన. 395

సీ. మనమున భీష్ముఁ డిట్లని వితర్కించుఁ బొండవుల నాయొక్కవింటన కడంగి
గెలువనే వీరికిఁ గృష్ణుండు ప్రాపు గాకున్న నిం కది యట్లు లుండనిమ్ము
కృష్ణుఁ దోడుగఁ గొని కీడ్పడి వీరలు వచ్చినఁ జెప్పితి వధవిధంబు
సమర ముపేక్షించి శాంతిమై నుండెద నడిచిపా టేటికి ననఁగ నెఱఁగి

తే. చదల సుర లిట్లు మే లిది సమ్మతంబు, మాకు నని ప్రీతిమైఁ జెప్పుమాట లాతఁ
డొక్కరుండును వినియె నేనొకఁడు వింటి,మునిమహానుభావంబున మనుజనాథ. 397

వ తదవసరంబున సూక్ష్మజలశీకరశిశిరం బగుమారుతంబు మరుత్తటినీతనయుమీఁద
సుడిసె సురదుందుభులు మ్రోసెఁ గుసుమవర్షంబులు గురిసె నవియు ననన్య
గోచరంబు లయ్యె నిట్లు నిశ్చయించియు నమ్మహాత్ముం డూన కున్నం గెలనికొక
భంగి యై తోఁచు నని తలంచి. 398

తే. ఒక్క విల్లెక్కువెట్టంగ నుఱక వెస శి,ఖండిపటుమార్గణంబులఁ గడఁగి దెమ్మ
నతఁడుమిసిమింతుఁడును గామి కల్లనవ్వి, పఱపెఁదనయమ్ము లతనిపై ఫల్గునుండు. 399

వ. శాంతనవుండును సముల్లాసంబున నేసిన.

క. నరుఁడు దనమీఁదఁ దొరఁగెడు, శరములు వారించి యతనిచాపం బధిక
త్వరితగతిఁ ద్రుంచి యతిని,ష్టురనారాచంబు దనువు సొర నేయుటయున్. 400

వ. తమకుం దమయోధవరులకుఁ వారింపం జేరం జెనయం గొలఁది కాక వెల్లివిరి
సినశరనిధిభంగిం బొంగినవివ్వచ్చు వెఱఁగుపడి చూచుచుం దన్ను విడువక
కెలంకుల నున్నకొడుకులం గనుంగొని మీతండ్రి రారాజుతో ని ట్లనియె. 401

మ. అని దేవాసురకోటి కైనను నశక్యం బిమ్మహావీరు మా
ర్కొన వీఁ డల్గిన మర్త్య లేయెదు రుదాగుం డైనయీ క్రీడి ద
క్కిన నిప్పాండవసైన్య మింతయును మ్రగ్గింపంగ నేఁ జాలుదుఁ

1 నేయుండు భీష్ముఁ.

వినుఁ సత్యం బిది వీనివింటి కెమరక విల్లెత్తలేఁ డెవ్వఁడున్. 402

క. అనునెడ శిఖండిచాపము, వెనుకం దనవిల్లు నిల్పి వెస నాతం డే
సినభంగిగ నరుఁడేసెను, జననాయక దొడ్డనారసంబుల భీష్మున్. 403

వ. అప్పుడు దేవవ్రతుండు దుశ్శాసను నాలోకించి. 404

సీ. అశనికల్పము లివి యర్జును బాణముల్ గాని శిఖండివి గావు సుమ్ము
కర్కటిగర్భంబు కరణి గాత్రమువ్రచ్చె నిట్టివి వీనికి నెంచుగలవు
బ్రహ్మదండంబులపాటి యై మర్మంబు లిట్టునోనాటునే యితనిచేత
జముదూత లట్ల ప్రాణముల వెలార్పంగ నీద్రువదాత్మజుఁ డెన్నఁ డేసె

ఆ దృఢ[1]విముక్తములును దీప్తాకృతులు లక్ష్య, శుద్ధిమంతములును సునిశితములు
నైనసారసంబు లతనివి గాక యీతనివి యగునె యెవ్విధమునఁ జూడ. 405

క. అనుచుఁ బటుశక్తి నప్పార్థుని వైచిన నది యతండు దునుమాడుచు శాం
తనవుఁడు వాలుం బలకయుఁ, గొని యరదము డిగ్గఁజూచుకొలఁదిం బెలుచన్.

తే. ఏసి యా రెంటిఁ దునియలు సేసి యెలుఁగు
సూపి యే నుండ వెఱవేల నాపగాత
నూఁజు బొదువుఁడు మీ రని యోజఁ జెప్పె
శక్రతనయుండు దనసోదరజనుల కెల్ల. 407

వ. అప్పలుకు లాకర్ణించి. 408

క. ఏయుఁడు పొడువుం డడువుఁడు, వ్రేయుఁ డనుచువాసజాహ్నవీతనయుఁగడుఁ
డాయుడు మనసైనికులుం, గోయని తలపడ్డఁ బోరు ఘోరం బయ్యెన్. 409

వ. అప్పుడు. 410

తే. ఏసి గాండీవి కురుసేన నెగువ నతని, వారు వెఱపక భీష్మునిఁ జేరి యొడల
వ్రేలెఁ డెడ లేనియట్లుగ వివిధభంగి, నిష్ఠురాస్త్రశస్త్రంబుల నినిచి రధిప. 411

భీష్ముఁడు శరతల్పగతుఁ డగుట.

వ అంత నంశుమంతుండు శాంతుం డగుచు వచ్చె నట్టియెడం గదిసి కవ్వడి గాంగే
యుపైఁ గ్రూరనారాచనికరంబులు నిగిడించి పడంద్రోచిన. 412

క. తూర్పుతల గాఁగ నీసుతు, లేర్పడఁ గనుఁగొనుచు నుండ నిల గంపింపఁ
దర్పోజ్జ్వలుఁ డాభీష్ముఁ డ,హార్పతి యస్తాద్రి సేరునట్లుగఁ బడియెన్. 413

తే. తనువు ధరఁ బొందకుండఁగఁ దల్పభంగి
శరము లూత యై పాలు పారె నరవరేణ్య
యట్లు శరతల్పగతుఁ డగునమ్మహాను
భావు దేవవ్రతుని దేవభావ మొందె. 414

చ అనిమిషు లద్భు సూచి మృతుఁ డయ్యెడు నక్కట దక్షిణాయనం

---

1 సుముక్తములును; సముక్తములును.

బునఁ గృతపుణ్యుఁ డంచు వగఁ బొందిన భీష్ముఁ డెఱింగి వారికి
ట్లను సురలార కాలగతి నాత్మదలంచియ కాదె మేనిలో
నునిచినవాఁడఁ బ్రాణముల నుమ్మలికింపకుఁ డించుకేనియున్. 415

వ. సత్యవతీవివాహం బొనర్చుటకు మాతండ్రి మెచ్చి యవధ్యత్వంబును స్వచ్ఛంద మరణంబును నిచ్చినవాఁడు గావునఁ దద్వర ప్రభావంబున నావధంబున కేనొడం బడక కానేరదయ్యెఁ బ్రాణంబులు నావశంబ యనిన విని వారలు సంతోషించి రాసమయంబున భాగీరథిపుపునం గొందఱు మునివరులు హంసరూపంబుల న మ్మహాత్మునకు దక్షిణాయనం బెఱింగింపం జనుదెంచి యతండు దెలిసియునికి నతని చేత నెఱింగి ప్రియం బంది యేఁగి రట్టియెడ దుర్యోధనుండు వుచ్చిన దుశ్శాస నుండు గుంభసంభవుపాలికిం బోయి భీష్మపాటు సెప్పిన నతండు మూర్ఛిల్లి యొక్కింత దేఱి దీనాననుం డగుచు నమ్మహీనాథుకడకుం జనియె నయ్యవస రంబున. 416

సీ. పాండవేయులు మాత్స్యపాంచాలయాదవసహితంబుగా సంతసమునఁ బొదలి
రాచెన బొబ్బలు నార్పులు బహుతూర్యకోటియుఁ జెలఁగె నీకొడుకుగమియు
నీదిక్కుదోరలును నెలుఁగెత్తి యేడ్వంగ నంబరచరులహాహారవంబు
లులియంగ రోదసి గలయంతవట్టును ఘనశబ్దమయ మయ్యె మనుజనాథ

తే. కాలు సే యార్పుటలు లేక కన్నుఁగవల
నశ్రు లొలుకంగఁ జిత్తంబు లడలఁ బొండు
సూనుతతిఁ జూచుచుండిరి గాని యించు
కయును గడఁగరు మనవారు గయ్యమునకు. 417

వ. తదవసరంబున నంబరమణి యపరరత్నాకరంబు సొచ్చె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కి ట్లనియె. 418

క. నాయుల్ల మరయ నిసుమో, తాయో కాకిట్లు రూపఱుక విన [1]నేర్చెఁ
సాయకసముదయఖరభవ,దీయవచనచయము గవియు దేరం దిరమై. 419

వ. యింక నేమేనియుం జెప్పఁ గొఱంత గలదే యనుటయు నాసూతనందనుం డిట్లను నప్పుడు కౌరవులుం దారును దమవారును మైమఱువ లూడ్చి యాయుధంబులు వెట్టి గాంగేయుకడకుం బోయిరి కౌంతేయులు నట బంధుమిత్రసహితు లయి యచటికిం జనిరి ధనంజయుం డొక్కరుండును ధనుష్పాణియై యరిగె నిట్లయ్యిరు దెఱంగుల వారలుం దత్కాలప్రశాంతస్వాంతులై యన్యోన్యవిషయరోషంబులు దక్కి తన్నుం బరివేష్టించినం గులగురుం డగునమ్మందాకినీనందనుండు వారి నభినందించి కొలిపించికొని యుండె. 420

తే. తనకుఁ గ్రీడల యని భవత్తనయులకు నె
ఱుంగఁ జెప్పిన వారు గడంగి మెత్తఁ

---

1 నేర్చెఁ.

దనము గలతలగడలు దే బనుచుటయును
జూచి చిఱునవ్వుతో సవ్యసాచి బిలిచె. 421

క. పిలుచుటయు నతఁడు బొప్పము, లొలుకఁగ గాండివము వెట్టి యొయ్యన చనినం
దలగడతూపులు సెజ్జకు, నలవడఁ జెట్టు మని భీష్ముఁ డాతనిఁ బనిచెన్. 422

వ. ఇట్లు పనిచినం బార్థుం డట్ల చేయుదు నని గాండివంబు వుచ్చికొని మఱియు ననుజ్ఞ! గొని మూఁడువాలమ్ము లభిమంత్రించి పెడతలఁ దాఁకి యొత్తి పట్టుకొని ఫుంఖంబులు భూమి మోచి నిలుచునట్లుగా నేసినం దాత ప్రీతుం డై తల్పంబు నకుం దగినయుపధానంబు [1]వెట్టి తని యతనిం గొనియాడి సకలపౌత్రులను ధాత్రీపతులను నవలోకించి 423

క. రవిఁ గొల్చి యుత్తరాయణ, మవునంతకు నంపపాన్పునం దిట్లు మహో
త్సవలీల నిలుతు నా కీ, దివసంబులఁ జేయవలయుఁ దృఢరథ! దగన్. 424

క. అలయ కరయ నోపినవా,రలు గ్రక్కునఁ బరిఘతోడిప్రాకారం బి
ట్టలముగఁ గావింపుఁ డనుడుఁ, దలకొని నీసుతులుఁ బొండుతనయులు భళిన్.

వ. అత్తెఱుం గాచరింపనుం దాత్పర్యంబున రక్షింపనుం దమతమయందుఁ దగిన వారల నియోగించి రంతఁ జికిత్సకులు వచ్చి శల్యచికిత్స నేసెద మని తోడంగిన గాంగేయుండు వారించి వారి కభిమతార్థంబు లొసంగి వీడుకొల్పె గీతవాద్య నృత్తప్రవీణంబు లగుపాత్రంబు లమ్మహాత్మునకు వినోదంబు సలుపు చుండె నట్టి యెడ నాదేవవ్రతుండు నీళ్లు ద్రావ నడిగినం దనుపారునీ రనేకులు గొనివచ్చిన నతండు. 426

తే. వినుఁడు శరతల్పగతుఁడ నై యునికిఁజేసి, యన్యసలిలంబు సేవింప ననుచితంబు
నాకుఁ దేజోమయాస్త్రవిన్యాసవిధిస,ముత్థితం బైన భూజల మొకఁడు దక్క.

వ. అనుటయుఁ గౌరవులును దక్కటి రాజులును వెఱఁగుపడి యున్నం గవ్వడిం గనుంగొని గాంగేయుండు. 428

క. శరవేదన సర్వాంగము, నెరియఁగ నా కిపుడు పెదవు లెండెడుఁ దృష్ణా
భర ముడుపఁ [2]దగిననీళులు, వెరవునఁ దే.నేర్తు వీవ వే తెమ్మనఘా. 429

వ. అనిన నట్లకాక యని యతం డతనికిం బ్రదక్షిణంబు నేసి తేజోమయం బయిన మార్గణంబు పర్జన్యమంత్రాభిమంత్రితంబుఁ గావించి మహీతలంబు గాఁడ నేసిన భాసురచ్ఛాయం బగుతోయంబు ధారారూపంబున దివ్యగంధరసోపేతం బయి యెగసిన. 430

ఆ. కౌరవులు ప్రకంపగాఢవిస్మయు లైరి, పాండుసుతులు వారిబలము నుబ్బి
యార్చి సంకు లొత్తి రాజలంబుల నమ్మహాత్ముఁ దృప్తు జేసె నర్జునుండు. 431

వ. ఇట్లు తృప్తిఁ బొంది మందాకినీనందనుండు పురందరనందనున కిట్లనియె. 432

---

1 వెట్టుమనిన నట్లచేయ నతనిం. 2 దగినజలములు.

ఉ. నారదుచేత నిన్ను మునినాథునిఁ గాఁగ నెఱింగి యుండుదుఁ
శౌరియు నీవుఁ గూడిన నసాధ్యము లెవ్వియు లేవు దర్పదు
ర్వారుఁడ వైననీవలనివైరము గీ డని చెప్పఁ జెప్ప నీ
కౌరవరాజు మానఁడు దెగం జెడుఁ గా కిట మీఁద భీముచేన్. 433

వ. అని పలికి దీనమానసుం డగు చున్న భవత్సూనుతో ని ట్లనియె. 434

మ. నరుఁ డత్యద్భుతవిక్రముం డతని కానారాయణుం డాప్తుఁ డె
వ్వరికిఁ వీరి జయింపరాదు సమరావష్టంభముం దక్కి ధ
ర్మరతుం డైనయజాతశత్రునకు నింద్రప్రస్థ మి మ్మర్థరా
జ్యరమం బొంపుము మీరు గొంద అయినం జాకున్ననీ కొప్పదే. 435

వ. అని పలికి యూరకుండినం గౌరవపాండవులును మాఱు పలుకక యతనికి నమ
స్కరించి నిజనివాసంబులకుం జని రట్లు సనునెడ గోవిందుండు గాంతేయాగ్ర
జుం గనుంగొని. 436

క. సురలకు నజయ్యుఁ డగునీ, సురసరిదాత్మజుని గెలువఁ జొప్పడునే యె
వ్వరి కైన నద్భుతావహ, పరికరు లగుమీకుఁ దక్కఁ బౌరవముఖ్యా. 437

క. అనుటయు నతఁ డిట్లను నే, మనఁగా నొకమానిసులమె యప్రతిహతవీ
రుని నిన్నుఁ బడసి యింతటి, పనులకుఁ జాలితిమి గాక భక్తాధీనా. 438

కర్ణుఁడు భీష్మునియొద్దకుఁ బోయి వినతుం డగుట.

వ. అని యిట్లయ్యిరువురు నొండొరులం బ్రశంసించుచు నఖిలజనపరివృతులై శిబి
రంబుల కరిగిరి తదనంతరంబ కర్ణుండు గాంగేయుకడకుం బోయి భక్తివినయం
బులు దోఁపం బాదప్రణామం బాచరించి. 439

ఆ. అలుక దక్కి నన్ను నధికవాత్సల్యశీ,తలము గాఁగఁ జూచి తగినమాట
లాడవే మహాత్మ యనుటయు నాతండు, గారవమున నతనిఁ జేరఁ బిలిచి. 440

వ. ఒక్క[1]కరంబు మలంచి కౌఁగిలించుకొని యచ్చట నున్నరఘుకాదిజనంబుల నవులం
బోవం బనిచి యతనితో ని ట్లనియె. 441

క. నీదెసఁ గోపింతునె కుల, భేదముగాఁ బలుకుటయును బిడ్డల జెఱుపం
గా దని కినియుదు లే దన, [2]రా దలఁతును నిన్ను నిష్ఠురంపుఁబలుకులన్. 442

వ. అది శిక్షగాని రోషంబు గా దట్లుం గాక. 443

క. నీయుదయము దైవికగ, ర్భ్యత్తము నీకు మర్త్య లసదృక్షులు గాం
తేయుఁడవు గాని విను రా, ధేయుండవు గావు నీవు ధీరవిచారా. 444

వ. ఇది కృష్ణద్వైపాయనుండు నాకు నేకాంతంబున నెఱింగించె నేనును భవదీయ
తేజోవిశేషంబువలననుం గనుంగొనియుండుటఁ బాండుతనయుండ వగుటంజేసి
నీయెడ వాత్సల్యంబ కాని మాత్సర్యంబు లే దొక్కటి నెప్పెద విను మేను

1 కరం బక్కలి మలంచి. 2 రా దదలుతు.

గురుపాండవులవైరం బుడిపి పుచ్చితి నప్పాండవేయు లజాయ్యు లప్రమేయుం
డగుకృష్ణుండు వారికి విధేయుండు గావున వారలతోడివిరోధం బొప్పను నీవును
నొండుదలంపుదక్కి యకౌంతేయులం గలిసి యుండు మనినఁ గర్ణుం డతని
కి ట్లనియె. 445

క. కౌంతేయుండ నగుదు నిది, యంతయుఁ దొల్లియును వింటి నార్యులచే ని
ట్లింతయు నెఱిఁగినఁ గుంతీ,సంతానము[1]తోడిపొత్తు సనునే నాకున్. 446

ఉ. వారు మహాబలుల్ హరియు వారికిఁ బ్రాపు గలండు వారలం
బోర జయింపరామియును బుద్ధి నెఱుంగుదు నైనఁ గౌరవ
త్త్రారమణుండు నేయుతగుమన్నన లెల్లఁ దలంచి చూచినఁ
భూరివివేక యే విడిచి పోవుట ధర్మ మె వీరకర్మ మే. 447

వ. అదియునుం గాక. 448

ఉ. మాటలు పెక్కు లాడి యనుమానము లేక సభం గడంగి ప
ల్లాటుఁ బరాభవించితిఁ జలంబునఁ బొండపకోటి కెప్పుడుం
జేటు దలంచి యే బలువు నేసితి వైరము నాకు నింక నీ
వీటికి వారివీటికిని వెక్కస మయ్యెడు కయ్య మొప్పగున్. 449

శా. దైవాధీనము సర్వముఁ మనమతిం దప్పింపఁగా వచ్చునే
నీవింకఁ ననుఁ నొండు వల్కఁక పరానీకంబుపైఁ బంపు మ
త్సేవాధర్మము నిర్వహించెద బలోత్సేకంబు లోకంబునం
భావింపఁ విహరించెదఁ మురరిపుం బార్థుం దలంకించెదన్. 150

చ. అన విని భీష్ముఁ డిట్టు లను నంతకుఁ జాలు ఱొఱుంగనే సుయో
ధనునకు నెప్డు నీదుభుజదర్పమ కాదె సహాయ మెద్ది యా
తనికిఁ బ్రియంబు దానిన యుదాత్తమతిం దగ నాచరింపు నీ
మనమున సంతసిల్లు మనుమానము దక్కు మనుజ్ఞ యిచ్చితిన్. 451

వ. అని తెలి వొంది పలికిన దేవవ్రతుబంధుభావంబునకుం బరమానందంబు నొంది
రాధేయుండును నిజనివాసంబునకుం జనియె నని సంజయుండు ధృతరాష్ట్రునకుం
జెప్పె నని జనమేజయునకు వైశంపాయనుండు సెప్పుటయు. 452

ఉ. మర్దితతాపసంకలనమంజులనామ, దురంతదుర్దశా
కర్దమలేపనిర్హరణకారికృపామృతపూరకగ్మసం
మర్దనిరాసకర్మఠ సమత్వపరిస్ఫుటరూపభావనా
నిర్దళితారివర్గమహనీయమనోరమణీయవైభవా. 453

క. భసితపరభాగహేలా, లసితశ్రీవత్సలలితలాంఛన పింఛ
ప్రసృమరరుచిశబలోరగ, విసృమరదీధితికలావివేష్టితమాలీ. 454

---

1 తోడిపొందు. 2 పూర్వకర్మ. 3 పరిభాగలీలా. 4 కలాపవేష్టిత.

మాలిని.—

తూరణరహితవృత్తి గ్రాహ్య [1]భ క్తిప్రవృత్తి
కరణగమనలీలా గాఢకారుణ్యశీలా
స్మరణభయదమూ ర్తి మధ్యరశ్మిప్రవ ర్తీ
చరణవినమదిం ద్రా సంతతానందసాం ద్రా. 455

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున భీష్మపర్వంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

శ్రీ మ దా ం ధ్ర మ హా భా ర త ము న ం ద లి

భీష్మపర్వము సమా ప్తము.

---

1 భ క్తి ప్రవృత్తి, గరుడగమనలీలా.

శ్రీ

గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ద్రోణపర్వము, ప్రథమాశ్వాసము.



సంశ్రయమంగళగౌ
రీసంగమవిభవపుణ్యరేఖాసంప
ద్భాసితవక్షోవామాం
గాసూత్రితచిత్రమహిమ హరిహరనాథా. 1

{ సంజయుఁడు యుద్ధభూమికిఁ బోయి మరలి వచ్చి
యందలివృత్తాంతంబు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట. }

వ. దేవా వైశంపాయనునకు జనమేజయుం డి ట్లనియె. 2

క. మునిజనవల్లభ యివ్విధ,మున దేవవ్రతుఁడు శాంతిఁ బొందినక్రమ మె
ల్లను ధృతరాష్ట్రమహీశుఁడు, విని యెయ్యది యాచరించె వినిపింపు తగన్. 3

వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డి ట్లనియె. 4

క. అనిమిషనదీతనూజుఁడు, సనుటయు విని యవ్విభుండు సంజయుఁ బోవం
బనిచెను దనయనికడకు న,తనివిజయము కాంక్ష దనహృదయమున మొలవన్. 5

క. పనిచి కృతపడినగాంగే,యునిదెసయుమ్మలిక నాతఁ డుల్లము నానా
ఘనతరచింతాభర మొం,దినఁ గుందుచు నుండఁ గొన్ని దివసంబులకున్. 6

క. వ్యాసప్రసాదమహిమం, జేసి యుభయసైన్యగతవిశేషజ్ఞుం డై
యాసంజయుఁ డొకనాఁటిని,శాసమయమునందుఁ గడు వెసం జనుదెంచెన్. 7

వ. ఇట్లు శిబిరంబుననుండి సూతనందనుండు గరినగరంబునకు వచ్చి యంతఃపురం
బున నున్న ధృతరాష్ట్రు సుచితప్రకారంబునం గనిన నమ్మనుజవల్లభుం డతనిం
దనచేరువ నునిచికొని యాదరించి. 8

చ. అమరనదీతనూజు సమరావనిఁ గోల్పడి నాడు మొదలు
ర్గము మఱి యెవ్వరిం గొని పరాక్రమదుర్దమపాండుపుత్రసై

న్యమునకు మారొక్కానం దలఁచె నక్కట కారవు లేమి నేసి రా
సమయమునక్ బలప్రచయసంఘటనం బెటులయ్యె సంజయా. 9

క. అనిన విని సూతసుతుఁ డి, ట్లను నక్కురునాథుతోడ నవహితమతి వై
విను మంతయుఁ జెప్పెదఁ గ్రమ,మున నీయఁడిగినటెఱుంగు భూవర తెలియన్. 10

వ. దేవవ్రతుండు దేవభావంబు నొందినయప్పుడు కురుపాండవు లతనికడకు వచ్చు
టయు నాసమయంబునఁ బుట్టినవిశేషంబులు నాఁడు నీ కెఱింగించితి శరతల్ప
గతుం డైనశాంతనవుండు సెప్పినహితవచనంబు లాదరింపక రోషసంరక్తనయను
లగుచు నతని వీడ్కొని యట్లు సనినకారవులు నాటివేకువ నీకడనుండి యేను
బోయి శిబిరంబు సొచ్చునవసరంబున. 11

మ. సమరోద్యోగము వీటికిం దెలుపునిస్సాణాదితూర్యంబు లొ
క్క మొగిఁ మ్రోయఁగ వారణాదిచతురంగస్ఫారసన్నాహసం
గమనాటోపము మిక్కుటంబుగఁ గడంకఁ వీరనైపథ్యవి
భ్రమలోలాకృతు లైరి మోముల వివర్ణత్వంబు సంధిల్లఁగాన్. 12

వ. ఇట్లు సన్నద్ధు లై వెడలి యస మెడలినబలంబులం గూర్చికొనుచుండి. 13

ఉ. అప్పుడు భీష్ములేమి హృదయంబుల నుష్మలికంబు గూరఁగా
నెప్పటిచందముల్ విడిచి యే డ్తెఱఁ దక్కినచూడ్కు లొండొరు
న్రెప్పలమాటునం బొలయ నీసుతుపాలికి వచ్చురాజులం
దిప్పు డతండు రా వలవదే యని కర్ణుఁ దలంచి రందఱున్. 14

వ. అట్టియెడ. 15

చ. పతిరహితాత్మ యైనసతిభంగియు గోపకహీన మైనగో
ప్రతతివిధంబు సస్యవిధురస్థితి యైనధరిత్రిచాడ్పు ను
ద్ధతహరిశూన్య మైనవసుధాధరకందరభూమిచందముఁ
మతి మనసేనఁ దోఁచె బుధమాన్యుఁడు భీష్ముఁడు [1]లేక యుండుటన్. 16

ఉ. అంగద నాథు మ్రింగినవృకావలి దఁ వెస ముట్టికొన్న స
ర్వాంగములుం జలింప వెగ డందుచు దిక్కులు సూచు చున్న సా
రంగియపోలె నుండెఁ గురురాజ భవత్సుతుసేన భీష్ము నా
ఱిం గబళించి పాండవులు జృంభితవిక్రమలీలఁ బొల్చుటన్. 17

ఆ. కర్ణ కర్ణ వచ్చి కావు మనాథుల, మైతి మను నెలుంగు లగ్గలముగ
బలములోన నెల్లఁ గలయంగ వీతెంచె, నార్తి దెల్లముగ జనాధినాథ. 18

వ. తదనంతరంబున. 19

క. పిలువుఁడు దడయక కర్ణుని, బలవిక్రమశాలి యతఁడు [2]పదిదివసములుం
గలనికి రాఁడు నదీసుతు, పలుకులకుం గనలి సచివబంధుయుతముగాన్. 20

---

1 లేని పిమ్మటఁ: లేక యుండినఁ. 2 పదిదివసంబులఁ.

వ అని కౌరవులును దక్కటిజనపతులును నతని నాసపడి పలుకు చుండి రాతని తెఱంగు దొల్లియు నీ వాకర్ణించి తది యెయ్యది యనిన. 21

చ. అనఘు సరిత్సుతుండు దను నర్థరథుం డని పల్కినఁ మనం
బునఁ గడు నొచ్చి నీ వనికిఁ బోయిన నద్దెస రాను నీజయం
బున వనవాసి నయ్యెద రిపుల్ నిను నోర్చిన వారి నోర్చెదఁ
ఘనభుజశక్తి నే[1]ననియెఁ గాదె నృపుల్ విన నమ్మహత్తుతోన్. 22

వ కావున నతం డంతకు మున్ను కయ్యంబునకుం దొలంగి యుండె నాఁ డట్లు [2]మనవారిమనంబు లెల్ల నాసూతనందను దెసకుం బాతె ననిన విని యూంబికే యుండు సంజయున కిట్లనియె 23

క. తను నిమ్మెయిఁ దలఁచినయ, మ్మనుజేంద్రులఁ గౌరవులను మనమూఁకల న
య్యనిఁ గర్ణుఁడు గాచెనె తన, మనోరథము లెల్ల ఫలసమగ్రతఁ బొందన్ 24

వ. అనవుడు నమ్మనుజపతికి నతం డిట్లనియె. 25

క. వననిధి నడునీటఁ గలము, మునిఁగిన చెగ డందుచిత్తములు గలిగినత
జ్జనులక్రియ నున్న సేనలు, గనుఁగొన దీవిగతిఁ దోఁచెఁ గర్ణుం డంతన్. 26

వ. ఇట్లు పురంబు వెడలి యతండు కురుపతికడ కేతెంచి ప్రీతుం డగునతనిచేత నభి
నందితుం డై రాజలోకంబు నాలోకించి. 27

చ. దమమును సత్యముం దపము దానము శీలము [3]నస్త్రవీర్యశౌ
ర్యములును భీష్మనంద కల వట్టిమహత్తుఁడు పోర నీల్గె నిం
క మనకు నేటిబాహుబలగర్వము లెక్కడిసేన లక్కటా
సమసెనె కౌరవేశ్వరునిసంపద యంచు విషణ్ణమూర్తి యై 28

క. కన్నీ రొలుకఁగ వగచిన, నన్నరపతు లెల్ల నేడ్చి రార్తరవంబుల్
మిన్నంద నశ్రుజలములు, విన్ననివదనంబులందు వెల్లిగొనంగన్. 29

వ. అప్పుడు దన్నుం దాన యుపశమించుకొని యందఱడెందంబుల యుమ్మలికంబులు
వాయ రాధేయుం డిట్లనియె. 30

క. మీరెల్లఁ జూచు చుండఁగఁ, గౌరవనికురుంబమునకుఁ గన్నాఁ డై యొ
ప్పారినభీష్ముఁడు వడియెను, మేరు వొఱిగినట్టు లసము మిగుల నరునకున్. 31

వ. నాతెఱంగు వినుండు. 32

క. కలఁగినసేనలఁ గాచెద, నిలిపెద నర్జునునికడఁక నెఱపెద బాహా
బల మాభీష్ముం డెట్లగ్గలిక మెఱసె నట్ల మీకుఁ గన్నులు దనియన్. 33

ఉ ధర్మజభీమపార్థులును దమ్ములు నుద్భటసంగరక్రియా
కర్మఠు లచ్యుతానుజనిగర్వము దుర్విషహంబు వారి మ
ర్మాకర్మకము క్షచండశరఖండితదేహులఁ జేసి యిత్తు నేఁ

---

1 ననియ రాదు. 2 మామనంబు. 3 నస్త్రశస్త్రవీర్యములును.

భేర్మిగఁ గౌరవేంద్రున కభీష్టత రాజ్యరమావిలాసమున్. 34

క. కాదేని గాండివజ్యా,నాదము సురదుందుభిప్రణాదంబును నిగ
ళేదుఁడ నై వించు నధిక, మోదంబున నిత్యసౌఖ్యముం గైకొందున్. 35

క. కౌరవులం గాచుచు రణ,శూరులఁ బాండవుల నోర్చుచుం గీర్తికర
స్ఫారవివారత భీష్మునిఁ, జేరం జనుకంటె నొప్పు సెప్పం గలదే. 36

వ. అని పలికి తనసారథిం గనుంగొని. 37

సీ. మణిగణోజ్జ్వల మైన మనయరదంబున జవనాశ్వములఁ బూన్పు చాపబాణ
ఖడ్గాదిసాధనోత్కర మొడఁగూర్పుము రత్నధ్వజం బెత్తు రశ్ములడర
శంఖమృదంగనిస్వానాదితూర్యముల్ సంఘటింపుము రభసమున ననుడు
వాఁ డట్ల చేయ దుర్వారగరోద్ధతి నగ్నిప్రభం బగునారథంబు
తే పటురయంబున నెక్కి భూపతికి మ్రొక్కి
యాతఁ డెల్లకౌరవులును నఖలనృపులుఁ
దన్నుఁ గొనియాడఁ గర్ణుఁ డుత్సాహలీల
నిజబలాభీలసుందరధ్వజము లొప్ప. 38

వ. నడచి నదీనందనుఁ డున్నయెడకుఁ జేరంబోయి శోషించినసముద్రంబుచందం
బున విమానంబు విటేగిపడినదివ్యునిలెఱుంగున భూతలపతితుం డయినపతంగుభం
గిని భగ్నపక్షుం బైనమైనాకంబుమాడ్కిం బొలుచునతనికడకుం బాదచారి యై
యరిగి యాఫల్గునునారాచనిచయంబునం బొదువంబడి యమునానదీహ్రదస్థి
తంబును[1]మదనిమీలితంబును నై శోభిల్లుశుండాలంబుననుకరించుచు వీరశయన
మహనీయుండైన యమ్మహానుభావునియడుగులపైఁ గన్నీరు దొరఁగం బ్రణ
మిల్లి కేలు మొగిడ్చి వినయవినమితశరీరుం డై. 39

క. వచ్చితి రాధేయుఁడఁ గను,విచ్చి ననుం జూడు భరతవీరాగ్రణి [2]నీ
సచ్చరితముఖల మే య్యిట్లిచ్చట [3]నీయునికి ధాత నే మన నేర్తున్. 40

ఆ. పావనంబు లయినపలుకులు నాచెవు, లార నెమ్మి నన్ను నాదరింపు
మయ్య ధర్మనిత్య యంచితసత్య శం,తనుకుమార గాఢధైర్యసార. 41

ఉ. వేర్చినమూఁకఁ గూడ నడపింపఁగఁ గోల్తల నేయఁ దీవ్రబా
ణార్చుల మార్చలంబుల రయంబున నీఱుగఁ గాల్పఁ నాజి నీ
నేర్చినభంగి నొం డొకఁడు నేర్చునె పాండవబాహుసంపదల్
వేర్చు నెలర్చు నింకఁ గురుబృందము లెల్లను దల్లడిల్లఁగన్. 42

క. శరజిహ్వాభీకరుఁ డగు, నరుఁ డనుశిఖి నిగుడఁ జేసి నారాయణదు
ర్భరపవనుఁ డింక బంధుర, కురుసేనాకాననంబు క్రొవ్వడఁగించున్. 43

మ. భరితాశాంతరపాంచజన్యరవదృప్తద్దేవదత్తధ్వని

---

1 మదనిమీలితాతుంబును. 2 యీ, సచ్చరితము. 3 నీపడుట.

స్ఫురణఁ బీనులు వ్రయ్యఁ గేతనకపి[1]స్ఫూర్జత్ప్రభం జూడ్కు లా
తురతం బొందఁగఁ జండగాండివసముద్భూతాస్త్రజాలంబు లె
వ్వరు సైరింతురు నీవు దక్క భుజగర్వస్ఫూర్తినిర్వాహకా. 44

ఆ. మెయిమెయిం బెనంగి మెచ్చించి ముక్కంటి,చే వరంబు గొని విశిష్టదివ్య
కర్మదీప్తుఁ డైనగాండీవి నొరుఁ డాజిఁ, జెనయఁజాల కునికి సెప్ప నేల. 45

క. అని పెక్కుమాట లాడిన, విని యాదరభరితనేత్రవిస్తారుం డై
యనిమిషనదీతనూజుఁడు, గనుఁగొనుటయు మఱియు మ్రొక్కి కర్ణుఁడు వలికెన్. 46

ఉ. ఆనరు నే నొకండన విషానలదుస్సహదృష్టిభీషణం
బైనమహాభుజంగమము నద్భుతమంత్రనికస్తదర్పముం
గా నొనరించునట్లు భుజగర్వ మడంచెద నస్త్రశస్త్రవి
ద్యానిపుణత్వసంపద నుదాత్తగుణోత్తర నీవు పంపఁగాన్. 47

వ. అనిన గాంగేయుండు రాధేయున కిట్లనియె. 48

మ. తగఁ బర్జన్యునిసాంపునఁ బ్రతుకుభూతవ్రాతముఁ వార్ధి సా
చ్చి గరిష్ఠస్థితి నుండునేఱులును సంక్షీణంబు లై యుర్వి ని
ల్చి గుణాధిక్యముఁ బొందుబీజములుఁబోలెం గౌరవుల్ విశ్రుతం
బగునీప్రోపును బ్రాపుఁ గాపుఁ గని సౌఖ్యం బొందు టొప్పుం గడున్. 49

చ. అరయఁగ బంధుకోటులకు నక్కఱునాథునియట్ల కావె నీ
వరిబలభేది జన్మమున నయ్యెడుచుట్టఁతికంబుకంకెఁ సు
స్థిరతర మైన[2]సంగడముచే నగుబాంధవ మెక్కు డందు రా
నరపతిరాజ్యభారము మనంబున నీయదిగాఁ దలంపుమీ. 50

వ. అంబష్ఠవిదేహపౌండ్రాదిదేశాధీశులఁ గెల్చి దురోర్వీధనాధీనవర్తులంగా నిర్వర్తించిన నీకు నిట్లు సెప్పనలయునే యండజంబులు పండినవృక్షంబు నుపజీవించుచందంబున నిన్నుం జెంది బంధువులు సుఖు లై యుండువారుగాక నాకు నీవును సుయోధను నట్ల కావున మే లాడెదఁ గౌరవుల నడపికొని యమ్మహీవిభునకు విజయంబు గావింపుము పొమ్మని సమ్మదంబునం బలికిన సూతనందనుండు ప్రీతుండై యద్దేవ వ్రతుచరణంబులు శిరంబు సోఁక వినతుం డై వీడ్కొని యరదం బెక్కి యరుగు దెంచి భవదీయసైన్యంబుదై న్యంబు నాపి యే పగ్గలించి కలయం గనుంగొని. 51

క. నరపతి యలరఁగ రథకరి, తురగసుభటసముదయముల దోర్గర్వధురం
ధరలీల మెఱయ నతిబం,ధురములు గా సంఘటించె దురమునకుఁ దగన్. 52

వ. అట్టియెడ. 53

క. అరుణాశ్వములు రుచిరరు,క్మరథంబుఁ బ్రదీప్తవేదికాధ్వజమును సు
ద్ధురగాత్రకలితసితభా,సురబంధురకంకటంబు శోభిల్లంగన్. 54

---

1 స్ఫూర్తిప్రభం. 2 సంగరము; సంగమము.

క. మొగమునఁ గయ్యపువేడుక, చిగు రొ త్త నుదా త్తమూ ర్తిఁ జెలువొందుగురుం
దగురాజులుఁ గౌరవులును, బొగడి రులివు మిగులఁ బ్రమదపూర్ణ హృదయులై.

తే. అపుడు నీయగ్రనందనుం డల్లఁ దనదు, తేరు రాధేయునరదంబు సేరఁ బోవ
నిచ్చి మనమున సంతస మెసక మెసఁగ, నాదరంబున నిట్లను నతనితోడ. 56

క. నీవలన సనాథం బై, యీవీ డెంతయును మెఱసె నిం కిట మనకుం
గావింప వలయుకార్యము, నీ వెఱిఁగింపంగ వలయు నెయ్యమెలర్పన్. 57

క. అనిన నతం డిట్లను బహు, జనరక్షకు లైననృపులు సద్బుద్ధులు గా
వున నీవు నెప్పఁగా నే, వినియెద నెయ్యది దలంపు వివరింపు తగన్. 58

ఉ. నావుడుఁ గర్ణుతోడ నరనాయకుఁ డిట్లను సర్వయోధసం
భావితుఁ డైనశాంతనవుబాహులమాటున నస్మదీయసే
నావిభవంబు సెల్లెఁ బదినాల్గులను నీమది కెక్క నాదుయో
ధావలిలోన నింకఁ బృతనాధిపుఁగాఁ గొన నెవ్వఁ డర్హుఁడో. 59

ద్రోణాచార్యులకు సర్వసేనాధిపత్యంబు నిర్ణయించుట.

క. సేనాపతిత్వమునకుం, బూని యొకఁడు నడప కున్నఁ బొడవడఁగదె యా
సేన యనిఁ గర్ణధారవిహీనం బగుకలము జలధినెడలినభంగిన్. 60

వ. కావున నొక్కరు నిరూపింపు మనవుడు గాంధారేయునకు రాధేయుం డిట్లనియె.

సీ. అధిప నీయోధులయందు సేనాపతిత్వమునకుఁ జాలనివారుఁ గలరె
యందఱు నయవిక్రమాదిగుణంబుల [1]మాననీయుల యట్టులైన నెల్ల
వారి ముఖ్యులఁ జేయవచ్చునే యొక్కరు గైకొన్న మత్సరగ్రస్తబుద్ధి
నన్యులు విపరీతు లై కలంగక యుండు వారు గావలయు నెవ్వరును ద్రోణుఁ

తే. డనినఁ గా రన రాతండ యర్హుఁ డాధి
పత్యమునకు నాచార్యుండు బ్రాహ్మణుండు
వివిధరణకోవిదుఁడు వయోవృద్ధుఁ డధిక
బలుఁడు శూరుండు గట్టుము పట్ట మతని. 62

వ. అనుటయుం గురురాజు దగురాజులం గూర్చుకొని గురుం డున్నయెడకుం జని
సవినయంబుగా నతని కిట్లనియె. 63

ఉ. ప్రాయముకల్మి నొక్కటన భవ్యధృతిక్ మహనీయశీలతక్
సాయకసంపదం బటుభుజావిభవంబునఁ గార్యతంత్రశి
క్షాయతబుద్ధి వృద్ధుఁడవు గావె ధరాసురవర్య మున్ను గాం
గేయుఁడు మాకు నెల్ల నెఱిఁగింపఁడె నీదుమహానుభావమున్. 64

వ. అని వెండియు. 65

క. కనువెలుఁగు నీవు గా నీ, వెనుక భవన్మతమ యూఁది వీరలు నేనుం
జనుదెంచెద మూఱుట నెల,కొన వృషభముపజ్ఞ నడచుగోవులపగిదిన్. 66

---

1 మాననీయు లరయ నైన.

ఆ. అనుచు నచట నున్న యవనీపతులఁ జూపి, మఱియు నిట్టులనియె మనుజనిభుఁడు
దేవసేన నడపి దితిజుల గెలిచిన, షణ్ముఖుండు నీవు సరియ కాదె. 67

వ. కావున. 68

తే. సర్వసేనాధిపత్యంబు నిర్వహింప,వలయు ననవుడు నమ్మహీశ్వరులు నట్ల
చెప్పి గెలువుము నీవని చెలఁగి యతనిఁ,బ్రస్తుతించి ప్రార్థించిరి భరతముఖ్య. 69

వ. మఱియు నమ్మహీశ్వరుండు. 70

క. సేనాసముదయ[1]వర్తకుఁ, గా నిను నేఁ బడసినపుడ కౌంతేయులు నా
చే నడఁగ రెట్లు భీష్మవి,హీనుల మగుమఁమ్ముఁ గావు మెల్లవిధములన్. 71

వ. అని వేఁడికొనిన నయ్యందఱుం గలయం గనుంగొని యాచార్యుం డిట్లనియె. 72

ఉ. వేదములుం దదంగములు వింతలుగా నొకకొంత నేర్తు ధై
ర్యాదిగుణంబు లెందుఁ గల వైనను నింతటివానిఁ గాఁగ న
త్యాదరవృత్తి మీరు విజయాశ ననుం గొనియాఁటఁ జేసి యా:
గా దన కియ్యకొంటిఁ దగఁ గౌరవనాథునికోర్కి దీర్పఁగాన్. 73

శా. భవ్యం బైనబలాధిపత్యమునకుం బట్టంబు గట్టుండు న
న్న వ్యాకీర్ణగజాది యై మెఱయుసైన్యశ్రేణిఁ బాలించి కౌ
రవోత్సాహముఁ బెంచి మారొక్కనివీరవ్రాతముం ద్రుంచి నా
దివ్యాస్త్రంబులఁ బంచి [2]పాండవులదీప్తిఁ మాయఁ జేయించెదన్. 74

వ అని పలికినం బ్రీతచేతస్కుండయి నీతనూభవుండు గనకకలశంబులం బావన
జలంబులు దెప్పించి మంగళోపకరణశోభితంబు గావించి పుణ్యాహనాదంబులుం
బరమాశీర్వాదంబులుఁ మాగధగీతంబులుఁ వందిజనస్తుతివ్రాతంబులుం జెలంగఁ
బ్రభూతభూపతులుం దానును ద్రోణాచార్యునకు సేనాధిపత్యాభిషేకపట్టబంధం
బొనర్చి వేర్చినం గని రథికవరు లార్చి నిజశంఖంబులు పూరించిన నఖలసైన్యంబు
లందును భేరీమృదంగపణవాదితూర్యనినాదంబులు నిగిడి నింగి ముట్టె నిట్లు సకల
చమూపతిత్వపదభాసితుం డై భారద్వాజుండు. 75

సీ. కౌరవసేనాముఖంబునఁ దిలక మై యొప్పి రాధేయాదియోధవరులఁ
గొనిపాండురాజనందనులసైన్యములతోఁ దొడరి ధైర్యంబు నద్భుతమహాస్త్ర
వీర్యంబు ననివార్యశౌర్యంబు దోర్బలౌదార్యంబు మెఱయ నీతనయువలని
కూరిమి వెలయ నత్యోహిణిసైఁ గొంత బలమును దోర లనేకులను గూల్చి

తే. చామరచ్ఛత్రకేతుభూషణతురంగ
దంతిరథహేతివర్మ యోధవ్రజంబు
తునియ లీల నించి కతిపయదినము లరులు

---

1 రక్షకుఁ గా. 2 పాండవబలో ద్రేకంబు మాయించెదన్. 3 పాండురాజనందనులతోఁ దొడరి ధైర్యంబు నద్భుతవిక్రమంబు నస్త్ర, వీర్యంబు.

సురలు వినుతింప విహరించె ధరణినాథ. 76

క. అడవుల దవశిఖ దరిగొను,చడువున ని ట్లరిబలం బవారణఁ బొడిగా
నడరి యతఁ డాతె ద్రుపదుని,కొడు కార్వ సుభయజనములకుఁ వగ మిగులన్

క. దుష్టమనస్కుం డగునా, ధృష్టద్యుమ్నుండు దక్క దేవా సుజనో
త్కృష్టుం డగుగురునితెగుటకు, నిష్టాపముఁ బొందె భూతనికరము లెల్లన్. 78

వ. అనిన విని యాంబికేయుండు హృదయంబు జల్లనఁ జెదర వదనంబు వెల్ల నయి మొగుడ నివ్వెఱఁ గంది కొండొకసేపు నిశ్చేష్టితుం డైయుండి గద్గదవికలకంఠుం డగుచు సంజయుతో ని ట్లనియె. 79

ద్రోణాచార్యునిమరణంబు విని ధృతరాష్ట్రుండు పరితపించుట.

సీ. అస్త్రశస్త్రంబుల నధికుండు వెరవరి భుజబలవిక్రమంబుల ఘనుండు
గురుఁ డట్టివానిఁ దేకువ లేక కడిసిరే పాంచాలు రతనిచాపంబు దునిసె
నో తేరు విఱిగెనో సూతుండు వడియెనో యేమఱి యలసత నెదిరి సరకు
సేయమి మఱి పాత్మఁ జెందెనో హీనాత్ముఁ డైనధృష్టద్యుమ్నుఁ డతనిఁ జంపె
తే. నట్టి యచ్చెరు విది దైవ మగ్గలంబు, పౌరుషముకంటె ద్రోణునిపాటు వినియు
వేయిపఱిఁయలై పోవదు ఱాయిగాఁగ, నోపు నాగుండె యేమని యుమ్మలింతు
వ. అని యడ లూని పొగిలి వెండియు. 81

తే. మేరు వొఅగుట యినుఁ డిలమీఁదఁ బడుట
యబ్ధి యింకుట గాదె ధైర్యమునఁ బేర్చి
ప్రభ వెలింగి గభీరత రాశి కెక్కి
యొందుఁ బొగ డొందునాచార్యుఁ డిట్టు లగుట. 82

క. అతిలోకపరాక్రమనిధి, మతి సురగురు మిగులుఁ గురుకుమారగురుఁడు దు
ర్మతు లగుమత్సుతులకుఁ గా, మృతుఁ డయ్యెఁ బరోపకారమృతి యొప్పుఁ గదా.

తే. విల్లు వట్టెడువా రెల్ల వెరవు గఱచి, పోవ నెల వైన ద్రోణునిభుజము నిలువ
రించి పాంచాలనందనుఁ బంచి పార్థుఁ, డిట్లు సేయించెఁగా కొరుఁ డేల చాలు.

క. పాముఁ బొదివి పడఁ దిగిచిన, చీమలగమియట్ల ద్రోణుఁ జిక్కువటించెఁ గా
కేమి బహుదేశైన్యము, లే మనఁ గల దింక నూత యొవ్వరు మనకున్. 85

వ. అని పలుమాట లాడి యొల్లంబోయి యాలోనన కొంత దెప్పిఱి యంగంబులు వడంకుచుండ మఱియు నమ్మానవేశ్వరుండు సూతనందనున కి ట్లనియె. 86

తే. ప్రథమగిరిమీఁదఁ దోఁతెంచుభానుఁ బోలి
ధర్మపుత్రుండు దోఁచినఁ దమము విరియు
నట్లు విరియఁగ గురునకు నడ్డపడఁగ
వచ్చునే తమ్ము మెఱసి యొవ్వరికి నైన. 87

క. సింధురము మహోద్రేకమ,దాంధం బై వచ్చులీల నాచార్యునిపై
గంధవహసుతుఁడు [1]గవియ న,మంథరగతి నెవ్వఁ డాఁగు మనయోధులలోన్.

చ. ఉఱుముచు నెల్లెడం బిఱుగు లుగ్రగతిం బడ ఘోరమూ ర్తి యై
యటిముటిఁ గప్పు దెంచువిలయాభ్రముచాడ్పున మార్వినాద మే
డ్తెఱఁ జెలఁగఁ వడిం దొరఁగుదివ్యశరంబులు ద్రోణు తేరిపైఁ
బఱపుకిరీటి మీఁదరణిపాలకుజోదులచేత నిల్చునే. 89

క. ఎవ్వఁడు దెరలెనొ తిరుగక, యెవ్వఁడు నిల్చెనొ కడంగి యెవ్వఁడు బిరుదై
క్రొవ్వునఁ జచ్చెనొ కుంభజు, నెవ్వఁడు గావంగ లేఁడ యెయ్యది దుడియో. 90

ఆ. గురుఁడు వడినయపుడ కురుసైన్యములఁ గల, వారణాశ్వసుభటనర్గములను
బడియెఁ గాక యేల పడకుండు నాధర్మ,పుత్త్రుభాగ్య మలఁతిఁ బోవు నెట్లు. 91

చ. నడిఁకెడువాఁడు గాఁడు గురునందనుఁ డక్కట తండ్రిచావున
ప్పుడు మొగ తప్పి యొండుగటఁ బోరుచు నుండెనొ యడ్డపాటు క
వ్వడికతనఁ ఫలింపమి నవారణ నాద్రుపదాత్మజుండు బె
ట్టడరి వధింపఁగా వికలుఁ డై దురపిల్లుచుఁ జూచుచుండెనో. 92

క. అని పనవి వనట నలఁదురి, నిను నెద్దియు నడుగ నాకు నీవేమియుఁ జె
ప్పను వలవదు సంజయ మఱి, వినియెద మది గలఁగె ననుచు వివశాత్మకుఁ డై.

వ. [2]తనకొడుకులగెలుపునెడ నాసమాలుటం జేసి. 94

ఆ. సొమ్మవోయిపడిన సుదతు లాక్రందన,రవముతోడ సత్వరముగ నెత్తి
యానృపాలు సెజ్జయం దిడి మెలపున, శిశిరవిధులు సేయ నేదతేఱి. 95

వ. ఆసీనుం డై యాతండు సూతసుతున కిట్లనియె నరనారాయణులు రథిసారథు లైనయారథం బెందు సిద్ధమనోరథం బగుఁ గవలు గడిందిమగలు సాత్యకి సత్యపరాక్రముండు పాంచాలోత్తముండగునుత్తమౌజుం డుదాత్తబలుండు శిశుపాలతనయుం డగుధృష్టకేతుండు ధీరుండు భీష్మపాతనహేతు వయినశిఖండి యఖండపరాక్రముండు సౌభద్రుండు రెండవరుద్రుండు యాదవశ్రేష్ఠుండగుచేకితానుండు మానధనుండు ద్రౌపదేయు లజేయులగేకయులేవురువేవుర పెట్టు యుయుత్సుండు బహుళమత్సరుండు ద్రోణవధంబ పనిగాఁ బుట్టినధృష్టద్యుమ్నుండు భుజసారద్యుమ్నుండు ఘటోత్కచుండు ఘనఘోరమూర్తి కృష్ణాశ్రితంబైనవృష్టికుమారలోకం [3]బలోకమాన్యం బన మిగిలినబిరుదుతనంబునం బేర్చినయది భీమగదాభీషణుం డైనభీమసేనుం డెవ్వరికి నలవిగాక యుండుఁ బొండవసేనం గావను గౌరవసైన్యంబు సమయింపను దాన చాలు నట్టిపరికరంబును గల దనుకొలంది గాదు కార్యవివేకశౌర్యోద్రేకధుర్యుండు ధర్మదేవతకొడుకు ధార్మికత్వసత్యాది మహాగుణగరిష్ఠుండు యుధిష్ఠిరుం డతని గెలువ దేవతలకు నశక్యంబు మఱియు

1 గవియఁ, బంథరగతి. 2 తనకొడుకులదెస గెల్చునాన. 3 బు లోకంబునకు మిగిలిన.

నొక్కవిశేషంబు సెప్పెద నాకర్ణింపుము. 96

మ. యదువంశంబున లోకరక్షణపరుం డై పుట్టి వ్యోపల్లె ను
న్మదబాల్యంబు నటించి కంసముఖనానాదైత్యులం ద్రుంచి బ
ల్లిదుఁ డాయింద్రునిపారిజాత మిలకుఁ లీలాగతిం దెచ్చి శి
ష్టదయాళుత్వము పూని యున్నహరి నిష్ఠం జెంది రప్పాండవుల్. 97

వ. కావున వారల గెలుచు టరిది యట్లుం గాక. 98

క. హరియాత్మ యర్జునున కా, హరి కర్జునుఁ డాత్మ హరియు నర్జునుఁడును నా
నిరువు రగుట క్రీడార్థం, బరయఁగ నదియొక్క వెలుఁగ యతులం బెందున్. 99

క. ఆవెలుఁగు గనువెలుంగు గ,దా వెలసినపుణ్యమూ ర్తి ధర్మసుతుం డే
లా వెఱచు రణమునకు నా,చే వచ్చెం గౌరవులకుఁ జే కే మందున్. 100

వ. అని వెచ్చనూర్చి యూర కుండి వెండియు. 101

చ. గురుఁడును భీష్ముఁడుం గలనఁ గూలుదు రట్టి కిరీటి కింక నె
వ్వ రెదురు కౌరవక్షయ మవశ్యము నయ్యెడు వార్త లేమిగా
బురపురఁ బొక్కుచుఁ వినఁగ బుద్ధి దలంచెద నైన ద్రోణుసం
గరపరిపాటి యెల్ల వినఁగా వలతుఁ వివరించి చెప్పుమా. 102

తే. అనిన సంజయుఁ డిట్లను నాంబికేయు,తోడ నేను దెల్లంబుగ ద్రోణుసమర
మెఱిఁగి వచ్చితిఁ జెప్పెద నెల్లఁ దెలియ,వినుము[1]దిరమయి మాటలు వేయు నేల.

ద్రోణుఁడు దుర్యోధనునకు ధర్మరాజుం బట్టి యిచ్చునట్లు వరం బిచ్చుట.

వ. అట్లు సేనాధిపత్యంబు వూని కుంభసంభవుండు ముదితమనస్కుం డై గారవంబు
నం గౌరవేంద్రునకు నరేంద్రులు విన ని ట్లనియె. 104

క. నను భీష్మునిపిదప బలం,బున కెల్లను ముఖ్యుఁ జేసి వూజించితి వీ
వినుతాచరణఫలంబును, గనువాఁడవు వరము గోరు కౌరవనాథా. 105

వ. అనిన విని యతండు కర్ణదుశ్శాసనాదిసుహృజ్జనంబులతో నాలోచనంబు నేసి
సవినయంబుగా గురున కి ట్లనియె. 106

క. వర మిచ్చెదనిఁ గోరెదఁ, బరమహితమ ధర్మపుత్రుఁ బ్రాణముతోడన్
దురమునఁ బట్టి భుజాభీ,కర కొని రావలయు మత్సకాశంబునకున్. 107

వ. అని కోరుటయు భారద్వాజుండు నీకొడుకుపదనం బవలోకించి. 108

చ. అకట యజాతశత్రుఁ డనునప్పలు కిప్పుడు నిక్క మయ్యె వా
నికిఁ గురునాథ యిట్టు లతనిం దెగఁజూచుట గోర కాజిఁ బ
ట్టికొనుట గోరి తివ్విధము డెప్పర మెంతయు నిత్తెఱంగుగో
ర్కికిఁ గత మేమి పాండవుల గెల్చి ధరఁ సగ మిూఁ దలంచితే. 109

వ. నీదునిశ్చయం బెట్టిది యతనిం బట్టి తెచ్చిన నేమి నేయం గలవాఁడ వని యడిగిన

1 దీనపుమాటలు ; దీఱుమిమాటలు. 2 పీ, వినుతాచరణఫలమును.

నమ్మనుజవరుం డుప్పొంగి తనమనంబున నున్న కార్యం బాచార్యునకుం దక్కటి వారికిం దేటపడ ని ట్లనియె. 110

సీ. ఆధర్మసూనుఁ గయ్యంబునఁ జంపినఁ గోపించి గాండీవి కురుబలంబు
సమయించు మన మోపి సర్వపాండవులను జంపితి మేనిఁ బ్రచండచక్ర
ధారఁ గౌరవకోటితల లేఱి రాజ్యంబు గోవిందుఁ డీకున్నె గొంతి కయినఁ
గాన యుధిష్ఠిరుఁ గాయంబు నొంపక తెచ్చి జూదం బాడు తెఱఁ గొనర్చి

తే. మగుడ నడవికి[1]నడిచినఁ దగిలి యతని, తోడఁ దమ్ములుఁ బోనంతతోన యెల్ల
దొసఁగు మాలు నప్రతిహతదోర్విభూతిఁ, బెద్దకాల మే నేలుదుఁ బృథివియెల్ల.

వ. అనిన విని కుటిలం బగునతనియభిప్రాయంబునకు రోసి యస్త్రగురుం డవ్వరంబునకు నేమేనియ నెడ వెట్టి యిచ్చువాఁడుగా నూహించి యొక్కతెఱంగుఁ గాంచి యన్నరనాథున కి ట్లనియె. 112

చ. నరుఁ డెడ సొచ్చెనేని విను నా కది దుష్కర మే నొకండనే
సురగణ మైన వేగిలిఁ గొని చూపఁగఁ జాలరు వాఁడు లేనిచోఁ
దిర మయి పోర నిల్చిన యుధిష్ఠిరుఁ ద్రౌపదిపుట్టినింటివే
వురు వెఱఁ గంది చూడ నలవుం జలముం జెడఁ బట్టి తెచ్చెదన్. 113

తే. అనుడు బాలిశు లైనసీతనయు లెల్లఁ, ధర్మజుఁడు పట్టువడునకాఁ దలఁచి రపుడు
పాండుసుతులకు మొగ మోడకుండగురుని, ప్రతినయెల్లెడఁ జాటించె రాజరాజు.

వ. ఇట్లు శిబిరంబునను సేనాస్థానంబునను గలయ నాఘోషణంబు సేయించినంజెలంగి సకలసైనికులును సింహనాదంబులు సేయ శంఖభేరీరవంబు లుల్లసిల్లం గౌరవ సైన్యంబు వొంగెనది యంతయుం గొంతేమాగ్రజుండు దనచారులచేత విని యనుజులం గూర్చి వినిపించి వివ్వచ్చు నాలోకించి. 115

ఆ. గురునిప్రతిన వింటె వెరవున లావునఁ, జేసి దీని బొంకు సేయవలయు
నెఱుఁగు నతఁడు నిన్ను నెడ వెట్టి పలికిన, వాఁడు గానఁ జెప్పవలసె నీకు. 116

క. నాయున్న చోట నెప్పుడుఁ, బాయక కను గలిగి నిలిచి భండనము దగం
జేయంగ వలయు నక్కటఁ,నాయకు[2]కోరికి ఫలంబునకు విముఖముగాన్. 117

అర్జునుఁడు ధర్మరాజుతో ద్రోణునిప్రతిజ్ఞకు వెఱవకుండునట్లు సెప్పుట.

వ. అనుటయు నర్జునుం డతని కి ట్లనియె. 118

క. గురుని వధియించుటయు భూ,వర నీవని నొవ్వ నొండువలను సనుటయుం
బరికింప నొక్కరూ పవి, దురితంబులు [3]వీనిఁ జేయుదునె యే నెందున్. 119

క. ద్రోణీవల్లభ విను మేఁ, బ్రాణముతో నుండ నిన్నుఁ బట్టికొనఁగ నా
ద్రోణునకఁ గాదు సగణ, స్థాణున కైనను వశంబె తలఁ కేమిటికిన్. 120

చ. అలవి యెఱుంగ కిమ్మెయి దురాశఁ దలంచిరి గాక ధార్తరా

1 నని చినఁ. 2 కోరినఫలంబునకు విఫలతగాక. 3 నివియుఁ; వినియుఁ.

ష్ట్రులు ద్రిజగంబులుం గొని పటుస్ఫురణం జనుదెంచి రేనియున్
బలవద్రాతిపుంజమదభంజన నీ వని భంగపడ్డ నీ
యిల శకలంబు లై చెడదె యింకదె వారిధి నింగి గూలదే. 121

ఆ. వారితలఁపు వొసఁగనేరదు పోరఁ బ,రాభవంబు మనకు రా దెఱుంగు
కలుగ దద్దురాత్మకులచేత నాతలం, పిట్టు లున్న యది నరేంద్రముఖ్య. 122

వ. అని పలికిన విని యుధిష్ఠిరుండు నంతుష్టాంతరంగుం డై శంఖభేరీమృదంగాది
మంగళతూర్యస్వనంబులు సెలంగ సకలసైన్యసమేతంబుగా వెడలి నడచి మొగంబున
నెలమి నెలకొనం గ్రౌంచవ్యూహం బమర్చె నం దగ్రభాగంబున. 123

మ. ధవళాశ్వంబులఁ బూని కేతనకపీంద్రస్ఫూర్తి మార్తాండమూ
ర్తి విడంబింపఁగఁ జక్రగాండివధరుల్ దేజోమయాకారవై
భవ మారం దనపై వెలుంగ నతిదీప్తం బైనతే రొప్పె శా
త్రవసంఘుంబుమనంబునన్ భయము గూరం గాలచక్రాకృతిన్. 124

క. ఆరథము కెలన నుజ్జ్వల,ధీరోద్భటరేఖ మెఱసె ధృష్టద్యుమ్నా
దారస్యందన ముద్ధత,సారథికముఁ జారురంగచటులాశ్వము నై. 125

వ మఱియు వృకోదరాదిసోదరులను నభిమన్యుప్రభృతికుమారులను బాంచాల
పతిప్రముఖబాంధవులను ధృష్టకేతుముఖ్యదండనాయకులను దక్కునుం గలపరి
వారంబును దగ నయ్యె యెడల బలుపును బొలుపును గలుగ నిలిపి యుధిష్ఠిరుం
డమ్మోహరంబునడుమ సుచాత్తసన్నాహంబునను గంభీరోత్సాహంబునను బొలిచి
నిలిచె నంతకు మున్న యక్కడ. 126

క. మనవారును రణకౌతుక, జనితోద్యమతీవ్రి లగుచు శకటవ్యూహం
బొనరించిరి యొప్పును బెం,పును దర్పము నుల్లసిల్ల భూవరముఖ్యా. 127

వ. అందు వలపట సింధురాజకళింగపతిసంగతుం డయినవికర్ణుండును నతనికి బాసటయై
చటులమాయబహుళం బగుబలంబులలో నక్కలన సౌబలుండును డాపటఁ
గృతనర్మవివింశతిచిత్రసేనసమేతుం డై దుశ్శాసనుండును నతనికిఁ బ్రాపై తత్పా
ర్శ్వంబునఁ గాంభోజశకయవనమహీశ్వరులును నడుమం ద్రిగర్తమద్రశిబిసూత
సేనదేశాధీశపరివృతుండును గుంభసంభవపురస్సరుండును నై కురువిభుండును
నాముందట నంగజనపదచతురంగప్రధానసేనాసముదీర్ణుం డై కర్ణుండును నిలిచిరి
వెండియుం గలవార లెడ నెడం బన్ని రట్టియెడ 128

తే. దర్పదుస్సహతేజు రాధాతనూజుఁ
దిలక మై సైన్యముఖమునఁ బొలుచువాని
సైనికులు సూచి కడు సంతసమున నేచి
యెలుఁగు లడరంగఁ దమలోన నిట్టు లనిరి. 129

మ. అని రాధేయుఁడు పాండునందనులబాహాశక్తి మాయించు నీ
తని దేవావలి యైన మార్కొనునె దుర్దాంతుండు భీష్ముండు పో
రినయన్నాళ్లును బక్షపాతమున వారిం బట్టి పాలార్చెఁ గా
క నిజం బల్ల నితండు ధీరు లగు టింకం జెల్లునే వారికిన్. 130

వ. అని యుబ్బుచుండి రివ్విధంబున సన్నాహంబు సువిహితం బైనయనంతరంబ. 131

చ. తగ మనసైన్యముఁ గురుఁ డుదగ్రగతిఁ నడపింపఁ జొచ్చుడుఁ
గగనతలంబు నెత్తుకులుఁ గండలు నెమ్ములు నొక్కయుమ్మడిఁ
మొగిళ్లులు లేకయుం గురిసె మొత్తమ్ములై పెనుగ్రద్ద లాడె బె
ట్టుగ వినిచెఁ శివారుతము డుల్లెఁ గడుఁ వడి నుల్క లెల్లెడన్. 132

తే. అమ్మహోత్పాతములకు భయంబు గొనక
కౌరవులు శంఖములు మ్రోయ భేరు లులియ
నగ్గలిక సేన నడపించి రంత సుమద
గమనమున వారి[1]సేనయుఁ గదియ నడచె. 133

వ. అప్పుడు. 134

క. నరుఁడును రాధేయుఁడు నొం,డొరువులతోఁ బెనఁగువేడ్క లుల్లంబులలో
గురువులు వాఱఁగ నిలిచిరి, యిరుదెఱఁగుల సైనికులకు నేడ్తెఱ మిగులన్. 135

తే. ఇట్టు లొండొంటిఁ గదియంగ నెలమి నడచి
బలము లొక్కింతసేపు నిశ్చలతఁ బొలిచె
మవ్వ మెసఁగుపనంబులు మావు లెంత
యైనఁ జెలు వార సొగసి యున్నట్లపోలె. 136

క. తదనంతరంబ ద్రోణుం, డుదితార్కునిఁ గ్రేణిసేయునుజ్జ్వలరథ మె
ల్లడిశేలు వెలిఁగింపఁగ బెట్టిదముగ మును గవిసె మొన గడిమితోఁ గదియన్. 137

క. మనబలము గదియుబలువిడిఁ, గనుఁగొని యర్జునుఁడు దొలుతఁ గవియఁగఁ బేరు
బ్బునఁ దాఁకె వారిసైన్యము, వినువీథి నమర్త్యగణము వేడుకఁ జూడన్ 138

సీ. రథకరితురగోత్థపృథినీపరాగంబు దెసల నాకసమున దీటుకొనఁగ
బాణాదిహేతిసంపాతజాతము లగుమంట లర్కాంశుల మరలఁ ద్రోవ
హస్తికపాలరథావయవములు భగ్నము లగురవము లుగ్రముగఁ జెలఁగ
వివిధసేనాంగాంగవిదళనంబునఁ గ్రమ్ము రక్తపూరములు ఘోరంబు గాఁగఁ

తే. గలయ చెరసినపాండవకౌరవప్ర,చండసైన్యద్వయంబు నుద్దండసమర
గతులు వెక్కస మొనరించె ఖచరసాధ్య, సిద్ధులకు ననుబోంట్లకుఁ జెప్పనేల. 139

వ. ఇవ్విధంబునం దొడంగి చెల్లుసంకులసమరంబునం దనకనకరథం బరుణతురంగం
బులచటులచిత్రసంచారంబులం గొఱవి ద్రిప్పినతెఱంగున నేదిక్కు సూచినం

---

1. మొనయును.

దాన రై పెక్కురథంబు లనుబుద్ధి పాండవపాంచాలయోధులకుఁ బుట్టునట్లుగా
విహరించి వివిధవిశిఖనియమంబులు నిగిడించుచుఁ గుంభసంభవుండు. 140

క కూల్చుచు గజముల నెత్తుటఁ, దేల్చుచుఁ దురగముల వీఁకఁ [1]దేరులు మరలఁ
వెల్చుచుఁ గాల్బలములఁ బొరి, మాల్చుచు రౌద్రముగ మారిమసఁగినభంగిన్. 141

వ. సంగరక్రీడ సలుపునయ్యవసరంబున. 142

క. పాయవడు రథచయంబులు, సాయకహతిఁ జెదరుఁ బ్రళయజలధరపటుగ
ర్జాయతతర్జనలీలఁ బ,లాయిత మగుపాండుసుతబలంబు నరేంద్రా. 143

క. పొదువుచు విచ్చుచు బలువిడి, నెదురుచుఁ బొసుచును మఱి మహీభాగము గ్ర
క్కదలం గార్తుకవిద్యా, విదుఁ డగుగురుతోడఁ బోరె వివిధబలంబుల్. 144

ద్రోణుఁడు పాండవసైన్యంబుపై రేఁగి దివ్యాస్త్రంబులశక్తి సూపుట.

వ. అట్టియెడ నాచార్యుం డసమానశౌర్యంబును మాననీయదోస్సారంబును దివ్యా
స్త్రప్రభావంబును జూపినం గౌంతేయసైన్యంబునందు. 145

సీ. తఱుచుగాఁ దెగిపడ్డధ్వజచామరములు డిండీరములయొప్పుఁ బుండరీక
ములు మరాళంబులపాలుపును గరవాలములు మీనభంగియుఁ దలలు శిలల
చాడ్పును గేశముల్ శైవాలరేఖయు మాంసంబు పంకసమానతయును
దాల్ప భటాశ్వమాతంగాంగభగ్నరథములతిట్టలు [2]సైకతములు గాఁగఁ
తే. ధీరవరకోటి ద్రెల్లినవీరతతికి, సంభ్రమము వుట్ట సంభృతోత్సాహలీల
నుబ్బి భూతబేతాళంబు లోలలాడ, నిట్టలం బగునెత్తురుఁ బేరు వఱపె. 146

వ. అప్పుడు. 147

తే. గగనమధ్యంబునకు వచ్చి ఖరకరుండు
దేఱి చూడంగ రాక యుద్దీప్తుఁ డగుచు
నెట్లు వెలుఁగొందు ద్రోణుండు నట్ల వెలుఁగు
చున్నఁ గనుఁగొని ధర్మజుం డురవడించి. 148

వ ధనంజయధృష్టద్యుమ్నుల నాలోకించి యమ్మహావీరు వారించుటకు నియోగించిన. 149

శా. చంచత్తుంగతురంగసత్వరగతిస్ఫారీభవత్కేతనో
దంచద్దీప్తులు ప్రజ్వరిల్ల నతిసాంద్రం బై శరశ్రేణికా
సంచారంబు నితాంతఘోరముగ నాచార్యుఁ వడిం దాఁకె న
ప్పాంచాలకృతిపాలనందనుఁడు శుంభద్వీర్యసంరంభుఁ డై. 150

వ. తదనంతరంబ. 151

క. నరుఁ డగ్గలికం దఱుముచుఁ, బురికొలిపిన గండు మిగిలి భూరిబలంబుల్
గుసునిఁ బొదివె నప్పార్షతు, నరదమునకు మించి రభస మత్యుగ్రము గాన్. 152

క. పొదువుటయుం గనుఁగవఁ గెం,పొదవఁగ మెయి వొంగి ద్రోణుఁ డున్న త్తుగతిం

---

1 దెరలుచు. 2 పులినములు.

దదనీకములఁ [1]గలంచుచు, ముదుకం డయ్యును గుమారమూ ర్తిం బొలిచెన్. 153

క. వినుమప్పుడు కులశ క్తుల,కనురూపము గాఁగ నిలిచి యద్దెసవీరుల్
పెనఁగిరి రథ్యంబులు నా,తనిసూతునిమేను శోణితంబునఁ దోఁగన్. 154

క. గురుఁ డలిగి పెలుచ నడరినఁ, గరిఘోటకభటనికాయకాయముల సమి
ద్ధరిణి వొలిచె నరుణపయో,[2]ధరసంవృత మైనగగనతలముచెలువునన్. 155

క. అప్పుడు ధృష్టద్యుమ్నుఁడు, నిప్పు లురులుచూపు లడర నిశితాస్త్రములం
గప్పె గురునిఁ దలైన్యం, బొప్పఁజే తనబెట్టిదంపుటురవడిఁ దెరలన్. 156

క. ద్రోణునిశరములు నిలుపుచు, బాణవితతి సేనమీఁదఁ బరఁగించుచు గీ
ర్వాణనుతు లెసఁగ నతఁ డ,క్షీణోద్ధతి నట్లు సమరకేళి సలుపఁగన్. 157

క. ఏచినరథికవరులు ధను,రాచార్యునియిరుగెలంకులందుఁ దఱిమినం
జూచి వడి సవ్యసాచి శ,రాచితదేహంబులుగఁ జేసె నందఱఁ గడిమిన్. 158

వ. ద్రోణుండు పదిబాణములు ద్రుపదసూనుమేనం గీలించినం దూలక యతం డతనిపై
నిశితవిశిఖవర్ష ంబు గురిసె నయ్యిరువురశరనికరంబు లంబరంబు గప్పె నట్టియెడఁ
బాండవాగ్రజపురోగము లగువారలు గడంగి కుంభసంభవు దెసకుం దఱిమిన
మనవలనిఘనయోధవరులు వారిం దలపడి రందు శకుని సహదేవుం డాఁకి. 159

మ. తురగవ్రాతము నొంచి కేతువు వెసం ద్రుంపంగ నాతండు గో
ధరసం బుగ్రము గాక యుండియును గాంధారేశు పీతధ్వజా
విరథుఁ విస్ఫురితాస్త్రఘట్టితునిఁ గావింపఁ గదాభీలమూ
ర్తి రథం బుద్ధతి డిగ్గి పాఱి యతఁ డుర్విం గూల్చెఁ దత్సారథిన్. 160

క. సహదేవుండును గదగొని, మహి కెరఁగినయప్పు డొప్పె మనుజేశ్వర య
మ్మహితసుభటయుగము శిఖర, సహితమహాశైలయుగ్మసదృశాకృతి యై. 161

క. వింశతిశరముల నేసె వి,వింశతి [3]ననిలజుఁ డతండు వీఁక నగుచుఁ ద
త్త్రింశద్ధనుర్దండము రెం,డంశములుగ నేసె వెడఁదయమ్మునఁ బెలుచన్. 162

సీ. మనబల మార్చినఁ గినిసి భీముఁడు గద నతనియశ్వంబుల నవనిఁ గూల్చె
భూరిశ్రవుఁడు పొలుపాఱ ధృష్టద్యుమ్నుఁ గప్పె నస్త్రముల శిఖండి యేచి
యాతని నిలు నిలు మని తాఁకి శరవృష్టిఁ బొదివె పిశాచములు పూనుతేరు
లెక్కి కప్పారెడునెలువుచర్మపుఁగత్తళములతో ఖనిస్వనములు సెలఁగ

తే. నసురవల్లభు లగునలంబుసఘటోత్క,చులు సముద్ధతిఁ దొడరి మాయలువొనర్చి
వేర్చి యొండొరు నొంచుచు బెనఁగిబెనఁగి, తెల్లముగఁజూడఁజూడనదృశ్యులైరి.

వ. అయ్యవసరంబున. 164

సీ. ఉత్తరదేవుండు లక్ష్మణుతోడ సమరంబు సేసె నుగ్రంబుగఁ జేకితానుఁ
డనువిందుఁ దలపడి యద్భుతగతిఁ బోరె శల్యుండు నవ్వుచు శరచయముల

---

1 గలంచెను...మూర్తియుఁబోలెన్. 2 ధరసంభృతమైన. 3 ననిలజు నకతండు.

నకులు నొంచినఁ గేతనము నాతపత్రంబు వెసఁ ద్రుంచి యాతని విరథుఁజేసి
శంఖంబు వూరించె శారద్వతునిమీఁద ధృష్టకేతుఁడు సప్తతీవ్రదీప్త
తే. విశిఖములు నింప నతఁ డస్త్రవృష్టి[1] పెల్లు, గురిసె సాత్యకి కృతవర్మ యురమునార
సముల నొప్పించి డెబ్బదిసాయకంబు, లేయ డెబ్బదియే డమ్ము లేసె నతఁడు. 165
క. సేనాపతి యగుద్రుపద, క్ష్మౌనాథతనూభవుఁడు సుశర్మనిమర్మ
స్థానముల నొంచె నాతఁ డ,దీనుం డై యతనిజత్రుదేశం బేసెన్. 166
చ. బలమును దాను మత్స్యనరపాలుఁడు గర్ణునిఁ దాఁకి రెండుసే
నలు వినుతింప సుద్భటరణం బొనరించినఁ గంటి కేవఁ గెం
పొలయఁగ నీతనూభవుల కుబ్బుగఁ దద్రథ[2]దంతిఘోటకం
బుల నుఱుమాడె నారథికపుంగవుఁ డంబరచారు లార్వఁగన్. 167
క. వేడుకమైఁ దలపడి పో,రాడిరి ద్రుపదభగదత్తు లస్త్రబలము శౌ
ర్యాడంబరమును నెలుఁగులుఁ, జూడను వినఁ జిత్రములుగ శుంభద్భంగిన్. 168
సీ. పౌరవుం డభిమన్యు బలువిడిఁ దాఁకి బాణాసారమున ముంప నతఁడు గినిసి
యతనిధనుఃకేతనాతపత్రంబులు ద్రుంచి యేనింటఁ దత్తురగములను
సారథి నొప్పించి శరము లేడిట స్రుక్కఁ జేసి దర్పంబున శరము ద్రుంచు
టకు శర మరిఁబోయుటయుఁ గృతవర్మ రెండమ్ముల విల్లు నయ్యమ్ము దునిమెఁ
తే. బలుకయును వాలుఁ గొని నరుపట్టి గవిసి, పౌరవునిరథ్యముల నేలపాలు సేసి
యుఱికికిసూతునిఁ బడఁదన్ని యురగవిభునిఁ,బట్టుగరుడునిక్రియఁదలవట్టికొనియె. 169
వ. ఆలోన సైంధవుండు సంభ్రమంబున శాతకృపాణచర్మంబులు గొని రథంబు
డిగ్గ నుఱికి రయంబున నెయిది యదల్చినంగని జరాకద్వేషి యగునతనివలనిరోషం
బగ్గలింప నాపురందరపౌత్రుండు పౌరవుని విడిచి యద్దెసకు లంఘించి కవిసె
నప్పుడు. 170
తే. వికటవిస్ఫురదసిచర్మవివిధచిత్ర,గతులు చూఁపఱియెడఁద కద్భుతము సేయ
నార్జునియు సింధురాజుఁ బఱిపొఖిరామ, సింహశార్దూలగతి విలసిల్లి రథిప 171
వ. అట్టియెడ. 172
క. ఆతీముఱి వ్రేసినఁ బలకం, గఱచినసైంధవునియలుఁగు గని నరసుతుఁ డే
డ్తెఱ ముఱిసిన నది రూఢిఁ, బిఱుగుటయును వెస నతండు వెనుకకు విఱిగెన్.
క. విఱిగినచో నిలువక వె, ఱి, నుఱికెం దనరథముమీఁది కోడితి పోపో
పిఱికి యని పలికి నుఱుముగ, నఱికెం దత్సేనఁ బార్థనందనుఁడు వడిన్. 174
క. తెఱలినసైంధవుఁ గని నృప,వరులు పలువు రొక్కపెట్ట వాసవిసుతు పై
నురవడిఁ దఱిమిరి మద్రే,శ్వరుఁడు గదిసి దీప్తశక్తి వై చెం బెలుచన్. 175
క. ఉరగాంగన నలిఁ బట్టెడు, గరుడునిక్రియ శక్తి వట్టి క్రమ్మఱ వై చెఁ

1 వెలుచఁ, కొదివె...వర్షమొదవునూర. 2 సూతఘోట.

నరసుతుఁడు శల్యసూతునిఁ, బొరివోవఁగ నార్చెఁ బాండుపుత్రబలంబుల్. 176

వ. అయ్యవసరంబున విరాటుఁడును ద్రుపదుండును ధృష్టకేతుండును యుధిష్ఠిరుండును సాత్యకియును గేకయపతులును భీమసేనుండును ధృష్టద్యుమ్నుండును శిఖండియుం గవలును ద్రౌపదేయులును సౌభద్రుం బొగడునెలుంగులు సింహనాదంబులు నింగి ముట్ట నతనికి నుల్లాసంబును నీకొడుకులకు రోసంబును జనియింప నతనిం బరిపేష్టించిన నవ్విజయంబు సైరింపక కూడుకొని సీకొడుకు లతనిపైఁ బటుశరంబులు గురియ నక్కుమారసంతతికి సంతసంబుగా శల్యుండు గద గొని యభిమన్యున కభిముఖుండై కవిసె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 177

తే. ఎక్కటొక్కటి పెనఁగిన నింతపట్టు, పెనఁకువలు నిట్టు లేచునే పృథివి నింక
జనము లీకురుపాండవసంగరంబు, సెప్పికొండ్రు మనంబు లచ్చెరువు నొంద. 178

క. అనిసొంపు వినియు నాకుం, దనివి సనదు శల్యపార్థతనయులసమరం
బున లెఱుఁగు సెప్పు మేర్పడ, ననవుడు సూతసుతుఁ డిట్టు లనుఁ బతితోడన్. 179

భీమసేనశల్యులగదాయుద్ధము.

ఉ. అమ్మెయి సూతుఁ డీల్గుటయు నగ్గలికఁ గద వుచ్చికొంచు రా
ద్రమ్మున వచ్చుశల్యుఁ గని తానును జండగదావిలాసనో
గ్రమ్మగ లీల మార్కొనియె రమ్మిట రమ్మనుచుఁ సమస్తసై
న్యమ్ములుఁ బిచ్చలింపఁగ సురాధిపపౌత్రుఁడు దీప్తగాత్రుఁడై. 180

ఉ. అంతకు భీమసేనుఁడు రయం బెసఁగం దగ నెద్ది పట్టి య
త్యంతరయంబుమైఁ బిఱిఁది కాతనిఁ ద్రోచి కనద్గదాపరి
భ్రాంతి వెలుంగ నిల్చినఁ దిరం బయి శల్యుఁ డుదాత్తరేఖ గా
లాంతకదీప్తమూర్తి యగునాతనిఁ దాఁకె బలంబు లార్వఁగన్. 181

వ. అట్టియెడ. 182

క. ఇతనికి నితండ యితనికి, నితఁడ యెదురుఁగాక యొకుల కీయిరువురయు
ద్ధతి కెదుర వశే మె యనువా, క్కతియును దూర్యస్వనములు గడుఁ బెల్లెసఁగెన్.

వ. ఇట్లు దలపడి శల్యసమీరనందనులు మండలప్రచారంబులను విచిత్రగదా
[1]ప్రసారణంబులను మెఱయుచు. 184

మ. గద లన్యోన్యసమాహతిఁ మిడుఁగుఱుల్ గ్రక్కంగ సారించుచుం
గదియం [2]బాయఁగ వ్రేటు దప్ప నుసులంగా నేర్పు లంగంబులం
దొడవఁ ఘోరపరస్పరప్రహతు లత్యుగ్రంబుగా నెత్తుఱల్
సెదరింపం బదశబ్దహుంకృతులు దిక్సీమంబులఁ డాఁటఁగన్. 185

క. పోరెడునప్పుడు లావును, వీరోద్రేకంబుఁ జలము వెరవును సరియై

---

1 ప్రహరణంబులను. 2 బోయిన; బాయుచు.

మారుతియు మద్రపతియు ను,దారగతుల మెఱసి రమరతతి వినుతింపన్. 186

వ. ఇట్లు పెద్దయుం బ్రొద్దు పెనంగి. 187

క. అఱిముఱి కొండొరు వ్రేసిన, నెఱకులు దాఁకుటయు నొచ్చి నేల కొఱగె బి
ట్టటే యాసుభటద్వితయము, వెఱచఱచి బలద్వయంబు వెగ డందంగన్. 188

వ. అయ్యవసరంబున. 189

క. కృతవర్తుఁడు మద్రమహీ, పతి గ్రక్కునఁ గ్రుచ్చియెత్తి పాయం గొని యు
ద్ధతి వాయఁ జనియె మారుత,సుతుఁ డాలోఁ దెలిసి లేచి శోభిల్లఁ గడున్. 190

క. గద సారించుచు జయమునఁ, బొదలునతనిఁ జూచి నీదుపుత్త్రులు గోపం
బొదవ నడరి రుద్భటగతి, మదనత్క_రిచటులరథసమాజంబులతోన్. 191

వ. ఇట్లడరి వివిధాస్త్రశస్త్రంబు లేయుచుం బొదివిన 192

మ. కవలుం దానును నేచి యుద్ధురగతిం గౌంతేయముఖ్యుండు వీ
రవరానీకము వీకఁ గూడికొని సంరంభంబు శోభిల్లఁ గౌ
రవసంఘంబుఁ గలంచినఁ విఱిగె దర్పం బేది నీసేన య
బ్బవితానంబు మహాసమీరణనిర స్తం బైనచందంబునన్. 193

వ. అంత నపరాహ్ణం బయ్యె నప్పుడు శంఖభేరీమృదంగాదితూర్యస్వనంబులు సెలంగ
సింహనాదంబులం బేర్చినపాండవసేనం జూచి వృషసేనుండు రోషావేశభీషణుండై
మారొ_ని మార్గణనికరంబులు నిగిడించిన. 194

మ. కరిగాత్రంబుల ఘోటకాంగకములం గప్పెఁ సమిద్భూమి య
చ్చెరువై యుండఁగ రథ్యసూతరథికశ్రేణీవపుర్గిఖండముల్
దొరఁగెం దుత్తుము రయ్యెఁ గాల్బలము లస్తోక ప్రవాహంబు లై
పరఁగెఁ ర క్తనదుల్ పిశాచకుల మంభగకేలిలోలంబుగన్. 195

తే. కర్ణనందనుఁ డిట్లత్యుదీర్ణభంగిఁ, బొండురాజతనూజులబలమునెల్లఁ
గనుపుగొట్టంగఁ జూచినఁ గినిసి నకులు,నాత్మజుండు శతానీకుఁ డతనిఁ దాఁకి.

క. వాలమ్ములు పది మేనం, గీలించిన నాతఁ డతనికేతనము ధరం
గూలిచి చాపముఁ ద్రుంచిన, నాలోనన ద్రౌపదేయు లందఱుఁ బెలుచన్. 197

వ. తోడంబుట్టువునకుం దలకడచి వివిధవిశిఖంబుల వృషసేనుం గప్పిన నశ్వత్థామ
ప్రముఖం బై కదిసి కౌరవానీకంబు శతానీకునిం దత్సోదరుల ననేకక్రూరాస్త్ర
నిచయావృతులం జేసినం గని కౌంతేయాగ్రజుండు గడంగి కేకయమాత్స్య
పాంచాలప్రభృతిబలంబులతో నురవడించిన సురాసురసంగ్రామసదృశసమరం
బయ్యె నందు భీమకర్ణకృపద్రోణద్రౌణిధృష్టద్యుమ్నవిరాటులు ప్రతాపదీపితులై
మార్తాండుండు సప్తమూర్తులు దాల్చి ధరణి విహరించినట్లు వెలింగిరి కొండొక
సేపునకుఁ బొండవసేనాసంరంభంబు సహింపఁజాలక మనమొన దెరలి మరలినం
జూచి యాచార్యుండు గోపాటోపంబును బటువిక్రమంబును నావేశింప నీసైని

కుల నిలు నిలు మని యదల్చి తూణీరంబు బిగియించి గుణంబు సారించి సార
థితో ని ట్లనియె. 198

సీ. చల మేది కౌరవసైన్యముల్ వాతెఱు ధర్మనందనునియుద్దండనృత్తిఁ
గంటి యీతనిఁ దాఁకి గర్వంబు మాన్పక నిలిచిన నిమ్మూఁక నిలుచు నెట్లు
ధర్మజభీమసాత్యకిమాత్స్యపాంచాల తత్తనూజులు నాకుఁ దరమె క్రీడి
చాపంబువెరవు నాచూపినయది గాదె విను మట్లు గాకయుఁ దనువు దాఁచు

తే. సమయమే యిది సంభృతోత్సాహలీల
జయముఁ గీర్తియుఁ గోరి యస్ఖలితభంగిఁ
దేసు నడపుము చేతులతీట వోవ
నడరి రథికజనంబు వేటాడవలయు. 199

ద్రోణాచార్యులు ధర్మరాజుతో యుద్ధంబు సేయుట.

చ అన విని మేను వెంచి రయ మారఁగ సూతుఁడు దేసు వోవ ని
చ్చినఁ గని వారిసైన్యములు చెచ్చెర ధర్మజు మించి త్రోవఁ బే
ర్చినభుజసంపదం గడఁగి సింధురలీలఁ దెరల్చి తాఁకె న
మ్మనుజవిభుఁ గురుండు పటుమార్గణసంపిహితాంబరంబుగాన్. 200

క. తాఁకినఁ బొగడం దగియెడు, వీఁకం బతి ద్రోణు బాణవృతుఁ జేయ నతం
డాఁకగొనక యతనిధనువు, వ్రేఁకని భల్లమునఁ ద్రుంచి వెస డగ్గఱియెన్. 201

వ ఇ ట్లుద్ధతుం డై యగ్గురుండు పొంగినజలధియుంబోలెం గవిసిన ధర్మనందను
చక్రరక్షకుం డగుసుకుమారుండు చెలియలికట్టతెఱంగున నిలువరించి నిశిత
శరం బతనియురంబున నాటించిన నప్పాంచాలవరుం బ్రశంసించునెలుంగులు
సెలంగఁ బాండవబలంబులు వేర్చి యార్చిన. 202

క. పెనుగాలిఁ బెఱుగుకార్చిచ్చునుబోలెం బొదలి గురుఁడు సుకుమారునిఁ గాం
చనపుంఖశరజ్వాలా, వినిపాతితుఁ జేసి తఱిమి విభునిం గదిసెన్. 203

వ. అప్పుడు పాండవయోధు లొండొరుల మీఱి యుధిష్ఠిరుముందటికి వచ్చి
యాచార్యుం బొదివిన నతండు నలిఁగేగి. 204

సీ. నకులుని నైదుసాయకముల స్రుక్కించి సహదేవు నేడింట సాధుఁ జేసి
నవవిశిఖముల మాత్స్యవరేణ్యు నడఁగించి యేడింట సాత్యకియేపు మాపి
ద్రౌపదేయుల శరత్రయములఁ గలఁచి వింశతి నుత్తమాజునిచలము మాన్పి
పండ్రెండుపండ్రెండు పటుమార్గణంబులఁ బొండవాగ్రజుని శిఖండి నొంచి

తే. మఱియు మారొక్కన్న రథికుల మదము సెఱచి
మెఱుఁగుఁదూపు లాధర్మజు [1]మేన నిగుడ
నడర నతఁడు యుగంధరుఁ డడ్డపడిన

1 మీఁద...నడరఁ దఱిమి - నడయనడుమ.

నవ్వి యవ్విభుఁ దెగటార్చె నారసమున. 205

వ. అట్టియెడఁ గేకయపతులును బొంచాలనాథుండును దదీయజ్ఞాతు లగుసింహసేన వ్యాఘ్రదత్తులు లో నైనయోధు లనేకు లాచార్యుం బొదివి శౌర్యభావు వీర్యంబులు నెఱపి రందు సింహసేనుండును వ్యాఘ్రదత్తుండును నెట్టన నానా స్త్రంబుల నొప్పించిన నాధనుర్ధరగురుండు. 206

తే. కన్నుఁగవఁ గెంపు గదురంగఁ గౌరవులకుఁ
బిత్త మలరంగ నావ్యాఘ్రదత్తసింహ
సేనమస్తకములు రెండు శితశరములఁ
గుండలంబులతో నేలఁ గూల నేసి. 207

క. తక్కటిరథికుల నెల్లను, బిక్కటిలడం జేసి పురుషసింహుండు మదం
బెక్కి యుధిష్ఠిరుఁ బొదివెడు, నెక్కడుతమకమునఁ గదిసె నే డ్తొఱ మెఱయన్. 208

వ. అయ్యవసరంబున నాసైన్యంబులజనంబులు 209

క. అదె పట్టు వడియె ధర్మజు, డదయుం డగుద్రోణుచేత నక్కట నేఁ డు
న్నదుఁ డై సుయోధనుఁడ్డు దంఁడ్రి దలిర్పఁగ నేఁగుఁ గరిపురికిఁ గొని యెలమిన్. 210

వ. అనుచు సంభ్రమాకులచిత్తు లగుచు నున్నంత. 211

మ. ధరణీభాగము గ్రక్కునం గదల రథ్యవ్రాతచంచద్గతి
స్ఫురణం బొప్పఁగ బాణజాలము నభంబుం గప్ప నత్యంతని
ష్ఠురసంతర్జనఘోషభీషణమహాటోపంబు [1]దిగ్దంతు లా
తురతం బొందఁగఁ జేయ వచ్చి వడిఁ బార్థుం డగ్గరుం దాఁకినన్. 212

వ. కారవయోధపరు లొక్కపెట్ట భారద్వాజునకు బాసటయై ససైన్యంబుగా సవ్యసాచిం బొదివిన నవ్వీరుండు ఘోరాకారుం డయి గాండీవచండనిస్వనంబు లొండొండ నిగుడ నిశితసాయకపరంపరలు గురిసి కపాలోపలంబును మేదో మాంసపంకంబును నస్థిచూర్ణసికతంబును నగుశోణితనదీప్రకరంబును బఱపె నంత గభస్తిమంతుం డస్తశైలాంతరితుండయినఁ బార్థుబాణాంధకారంబునకుఁ దోడు సంధ్యాసమయంబు గవిసినం గురుసైనికులకుఁ దమవార లెదిరివార లని నిరూపింప నశక్యం బగుటయు ద్రోణదుర్యోధనులు సమరంబు సాలించి వాహినులఁ దివియించినం దిరం బై ధనంజయుండును జయతూర్యస్వనంబులును బొంచాలకేకయాదిబంధుమిత్రప్రశంసావచనంబులును వీనులం బొలయఁ దనబలంబుల మరల్చి ధర్మనందనుం గొలిచి చనియె నిత్తెఱంగున రెండుసేనలుఁ దమతమవిడిదల కరిగి యథోచితవ్యాపారంబుల నుండి నాఁటిరాత్రి సనిన మఱునాఁడు. 213

క. రేపకడ యుభయబలములు, నేపును నెలమియును నెసకమెసఁగ వెడలి యా
టోపంబున రణసన్నా, హోపక్రమలీల మెఱయ నుజ్జ్వలభంగిన్. 214

---

1 దిగ్భిత్తులాతుర.

వ. ఉన్న సమయంబున లజ్జావిషాదంబులు మొగంబునం దోఁప ద్రోణుండు దుర్యోధనున కి ట్లనియె 215

చ. నరవర మున్న చెప్పితి రణంబున నర్జునుఁ డొద్ద నున్న నె
వ్వరికిని ధర్మసూనుఁ బొడువంగ నశక్య మొకండు పార్థ ను
ద్ధురుఁ డయి నేల వాపికొని దోర్బల మొప్పఁగఁ బోవఁ జాలినఁ
వెరవునఁ బట్టెదం బరులు వేవురు మార్కొనినం గలంచెదన్. 216

ద్రోణాచార్యులకొండవశాటిపుద్ధము.

ఆ. నరుఁడు లేనిచోట ననుఁ గని వెన్నిచ్చి, పాఱి కున్నఁ బట్టువడియెఁ గాఁగఁ
దలఁపు ధర్మపుత్రు ధరణీశ పాఱుట, గలిగెనేని నంతకంటె మేలు. 217

వ. అనిన విని సుశర్మ దుర్యోధనున కి ట్లనియె. 218

క. ఆనరుఁ డెప్పుడు మము నవమానించుచు ననికిఁ జేసి మనుజేశ్వర కో
పానలము సంతతము మా, మానసములఁ బొదువ నతని మార్కొనుకడఁకన్.

వ. తమకించుచుందుము నీకు బాస యిచ్చి పెద్దకాలం బయ్యె నేఁడు రణభూమియందు నర్జునుం డొండెఁ ద్రిగర్తు లొండెం గా వలయు నే మతనిఁ బెద్దకయ్యంబు లోనం బాపికొనిపోవుట నీచిత్తంబునకు వచ్చున కాదె యనవుడు నతనితమ్ములు సత్యవ్రతుండును సత్యకర్ముండును సత్యవర్ముండును నిబ్బంగిన పలికిరి వారలపక్షం బైనరథికవర్గంబు నిత్తెఱంగున నియ్యకొని యుల్లసిల్లె నిమ్మెయిం ద్రిగర్తులు పది వేవురు దొరలు గడంగినం గని తుండకేరళమాళవశిలింధ్రమగధమచ్చిల్లికాదిదేశాధీశులును బంధుమిత్రసహితంబుగా నివ్విధంబువారితోడివా రై పంతంబులు వలికి యుబ్బునం బొంగి రి ట్లప్పరుసున నగణ్యరథికోత్తము లుత్సహించి కృతస్నానులై యగ్నులం బూజించి తత్సన్నిధి సర్వదోషులు నాకర్ణింప నందఱు నిట్లనిరి. 220

సీ. అర్జునుఁ జంపుము మతని కోడితి మేని గోవధంబును వనితావధంబు
బ్రహ్మవధంబును బరదారగమనంబు బ్రహ్మస్వహరణంబుఁ బరధనాప
హరణంబు గురుజనత్యాగంబు శరణాగతారక్షణము నన్యతాభిరతియు
మద్యపానము నర్థిమానవవై ముఖ్యమును గృహదాహంబు జనుల నెట్టి

ఆ. గతులఁ బుచ్చు నట్టిగతులు వాటిలు నక్కి,రీటికోలుతలకు నోట లేక
దుష్కరంబు సేసి తుది గన్నపుణ్యాత్మ, కలితగతుల మేలు గలుగు మాకు. 221

వ. అని సంశాపంబులు పలికి సంశప్తకులనేకరథికముఖ్యులు బహుళచతురంగబల పరివృతులై కురురాజు సంతసిల్ల నుల్లాసంబునం జనిరి గురుండును గరుడవ్యూహంబు సమకట్టి దానికిఁ జంచు వై తాను నిలిచె దుర్యోధనుండును దమ్ములుం దలయును గృపకృతవర్మలు గన్నులును సింహశాభీరశూరసేనకేకయప్రముఖులు మెడయును బాహ్లికభూరిశ్రవస్సోమదత్తశలశల్యులు వలపలితొక్కయు సశ్వత్థామ సుదక్షిణవిందానువిందులు డాపలితొక్కయు శకునిపౌండ్రకళింగాంబష్ఠ

మాగధులు వెన్నుఁ నానాజనపదసేనాసమన్వితుం డై సూతపుత్రుండు పుచ్ఛం
బును సైంధవాదివివిధదేశాధీశులు నెడ నెడం గలయఁ బెరసి యొడలిపాలు
పును బలుపును నైనిలువ నియోగించిన నమ్మోహరంబు మహాపవనసముద్ధూత
సాగరాకారం బై యుత్సాహనృత్యంబు సేయుచందంబునం జూడ నొప్పె నందు
మధ్యమప్రదేశంబున భగదత్తుండు గజారూఢుం డై యుదయాచలంబుపైఁ
బొలుచుభానుండునుంబోలెఁ దేజరిల్లుచు నుండె నంత నక్కడం ద్రిగర్తాదులు
పాండవసేనదక్షిణదిక్కునకుం జని సమరంబునకు సవ్యసాచిం దొలంగం బిలుచు
టయు నన్నరశార్దూలుం డున్నతో నిట్లనియె. 222

చ. తఱిమి సుశర్మ దమ్ములును దానును నాజికి నన్నుఁ బిల్వ నే
నెఱుఁగనియట్లు లుండు టిదియే పురుషార్థము వారి నెల్ల నే
డ్తెఱ నుఱుమాడఁ బంపుము కడింది గఁ జూడకు నీకు నేమిఁయుం
గఱగొఱ గాదు పోమి గడుఁగష్టము నాకు నుదాత్తమానసా. 223

వ. అనుటయు నయ్యధిష్ఠిరుండు. 224

తే. గురునిబలశౌర్యములు నెఱుంగుదుము మనకు
నతనిపూనికి బొంకు సేయంగ వలయు
దీని కెయ్యది కార్యంబు దాని నీవు
బుద్ధి నుచితంబుగాఁ దలపోయు మనుడు. 225

వ. ధనంజయుం డతని కిట్లనియె. 226

చ. పిలిచినఁ బోవ కుండు టిది [1]బీదతనం బగుఁ గాన నేర్పుగాఁ
దలఁపదు లోక మే నరివధం బొనరింపఁగ నెట్లుఁ బోయెదం
జలము బలంబు ధైర్యమును శౌర్యమునుం గలవాఁడు వీఁడు నేఁ
డలఘుఁడు గుంభసంభవుని నాఁగు భవత్పరిరక్షణార్థి యై. 227

వ. అని పాంచాలవరుం డగుసత్యజిత్తుం జూపి. 228

క. ఇతఁ డున్న యంతసేపును, మతి నేమియు వెఱవ వలదు మార్తురచేతఁ
హతుఁ డయ్యెనేని నిలుచుట, చతురత గా దనికిఁ దొలఁగి చనవలయు నృపా.

అర్జునుఁడు ధర్మజుచే ననుజ్ఞాతుం డై సంశప్తకులపైఁ బోవుట.

తే. అనిన నొడఁబడి యట్ల కా కనుఁడు నన్న
రేంద్రునకు భక్తి మ్రొక్కి సురేంద్రపుత్రుఁ
డతనిచేత దీవన గొని యవ్విరోధు
లున్న దెస కేఁగె సంతోష ముత్కటముగ. 230

వ. ఇట్లు ధర్మజునియొద్ద వాసి విజయుండు చనుటకు నుబ్బినమనసై న్యంబులంగనుం
గొని యమ్మహీపతి ధృష్టద్యుమ్నుతోఁ గౌరవులు గరుడవ్యూహంబుగా మోహ

1 బెట్టతనం; బెంటతనం; బెండుతనం.

రించినవారు దీనికి నీవుం దగ మండలార్ధవ్యూహంబు సమకట్టు మని పనిచిన నతం డట్లు చేసె నివ్విధంబున నుభయవ్యూహంబులును గాఢసన్నాహంబు లై శంఖ భేరీప్రముఖతూర్యస్వనంబులు సెలంగ నడువానకాలంబునం బొంగినగంగా యమునలుంబోలె నొండొంటిం దార్కొనుసమయంబున నయ్యజాతశత్రుండు ద్రుపదపుత్రు నాలోకించి గురుం జూపి. 231

క. నేఁ డీ బ్రాహ్మణుచేతం, బోఁడిమి సెడి యేను జిక్కి పోవక యుండన్
వేఁడిమి మెఱయుశరంబుల, వాఁడిమిసొం పెల్లఁ జూపవలయుం జుమ్మీ. 232

క. అనుడు నతఁడు నవ్వుచు ని, ట్లను నే నాఁగంగ ద్రోణుఁ డని నినుఁ గదియం
జనువాఁడె యింత యేటికి, ననుఁ నీతఁడు గెలువ లేఁడు నమ్ము మధీశా. 233

వ. అని పలికి పారావతవర్ణాశ్వవర్ణనీయరథుండగునయ్యతిరథుండు గుంభసంభవునకు సమ్ముఖంబుగా నడచుటయు నాదృష్టద్యుమ్నుదర్శనంబు దనకు నరిష్టంబగుటయు నగ్గురుం డొక్కింత విన్నన్నై యతనిదిక్కు దేఱిచూడం జాలక క్రీడించి పాంచాల బలంబుపై నిశితవిశిఖంబులు పరఁగించుచుం బొయవడనడరె నంత నక్కడ. 234

సీ. క్రీడి యాఁకొని యున్న కేసరి హరిణచయముమీఁదఁ జనునట్లు లాత్రిగర్త పరులపై నరుగంగ వా రట ము న్నర్ధచంద్రాకృతిగ నొడ్డు సంఘటించి కొని యుండి యాతనిఁ గని ప్రీతినార్పులు బొబ్బలుఁ జెలఁగంగఁ బొంగుటయును జూచుచు నాసవ్యసాచి మందస్మితుఁ డై కృష్ణుతోడ ని ట్లనియెఁ జూడు

ఆ. [1]మెక్కు డైనరవము నెసకంపుటబ్బునఁ, బొదలు చున్న వారు ముదముకతన
నెదిరిఁ దమ్ము నించు కేనియు నెఱుఁగరు, వీరు క్రొవ్వి చావ వేఁడి రకట. 235

వ. అని మఱియును. 236

క. తగు సంతసింపఁ గుజనుల, కగపడనివిశిష్టగతికి నస్మద్విద్యా
శుగములచేఁ బోఁ గనుటకు, విగతభయత్వంబు సమరవిధి కొప్పుఁ గదా. 237

వ. అనుచుం జేర నడచి దేవదత్తంబు పూరించిన. 238

ఉ. ఆనినదంబు సాంద్రముగ నాకస మంతయు నిండఁ బర్వుడుఁ
మానసముల్ గలంగి యభిమానము ధైర్యముఁ దూల విద్విష
త్సేన నితాంతనిశ్చలతఁ జిత్రసమర్పితమూర్తియో యనం
గా నులి వేది యుండియును గ్రమ్మఱఁ దేఱె రవంబు [2]మానఁగాన్. 239

వ. ఇట్లు దెలివొంది యొండొరులం బురికొలిపికొని సంశప్తకు లొక్కపెట్ట ఫల్గును పయిం బటుశరపరంపరలు గురిసి రతండు దవ్వుదవ్వులఁ బడియేనువేలరథంబుల వారిం గూల్చినం బెలుచ నడరి. 240

క. శరము లొకఁడొకఁడు పదిపది, పరఁగింపఁగ మూఁటమూఁటఁ బార్థుఁడునొంచెన్
సరి నై దై దేయఁగ న, న్నరుఁ డందఱి రెంట రెంట నలి నొప్పించెన్. 241

---

1 మిక్కుడేమికతము. 2 మాఱుఁగాన్.

వ. అట్టియెడ సుబాహుండు గ్రీడికిరీటంబు దశవిశిఖంబుల నేయ నతం డతనిపై ననేకశరంబులు పరఁగించిన సుశర్ముండును సురథుండును సుధన్వుండును బాసట యై యప్పార్థుం దాఁకిన. 242

ఆ వారికేతనములు వడిఁ ద్రుంచి యవ్వీరుఁ, డాసుధన్వాహయశరాసనముల
తునియ లవనిమీఁదఁ దొరగించి తన్మ స్తకంబుఁ దునిమె లేరుగముల కుటికి. 243

క. ఇరువే యుద్భటరథములఁ, బొరిగొనుటయుఁ బెఱుబలంబు పురికొనక వెఱం
దెరలుచు గుంపులు గట్టుచుఁ, గురుపతిసైన్యంబుపాంతకుం జనుచుండెన్. 244

వ. ఇట్లు భయభ్రాంతు లైనసైనికులం గనుంగొని సుశర్మ యెలుం గెత్తి. 245

క. వెఱవకుఁ డిట మరలుఁడు ము, న్నెఱుఁగరె యర్జునునిఁ గురుమహీపతికడ నే
డ్తెఱఁ బలికినపంతంబులు, మఱతురె నో రెద్ది రిత్త మరలిన మనకున్. 246

వ. అని బరవసంబు సేసిన నాసైనికులు గోల్తల నేసి రప్పుడు నారాయణగోపాలు రెక్కఁడెక్కఁడ యని వారిం గూడి కడంగిన నిస్సాణాదితూర్యరావంబులు సెలం గుటయు వాసవి వాసుదేవు నాలోకించి. 247

చ. ఒడలను బ్రాణముల్ గలుగ నూరక యుండుదురే త్రిగర్తు లి
ప్పుడ నుఱుమాడి పోద మటు వోవఁగ నిమ్ము రథమ్ము నావుడుం
గడు వెస నాధనంజయునికాంక్షిత మెక్కఁడ నక్కఁడెల్ల నె
క్కుఁడుముద మొప్పఁ జేరు రథకోటులపైఁ బఱపెఁ ముకుందుఁడున్. 248

క. విమలాంబుదములు పూనిన, విమానమో నాఁగ మెఱసె వెలిమావులచే
గమసొంపున సయ్యరదం, బమరేంద్రునిలీలఁ బొలిచె నతనిసుతుండున్. 249

వ. ఇట్లు మండలప్రచారగతప్రత్యాగతాదివివిధగతులం జేరు సంచరింపం జేయుచు నిలింపకోటికిం గన్నులపండువు సేయం బుండరీకాక్షుం గనుంగొని నారాయణ గోపాలురు గుపితాత్ము లై యర్జునదుర్యోధనులు ద్వారకానగరంబునకుం బోయిననాఁడు కృష్ణుతోడినరిగా దుర్యోధనుఁడు దమ్ముఁ గోరికొనినవాఁ డగుటం జేసి యీసునం బేర్చి యన్నరనారాయణుల మేనుల నానాస్త్రంబులు నించిన నరుండు దేవదత్తంబు పూరించి యవష్టంభంబునం ద్వష్ట యిచ్చినమహాస్త్రంబు ప్రయోగించినం దత్ప్రభావంబున. 250

క. గాండీవి [1]చంద మయి వా, రొండొరులకుఁ దోఁచి యొకళు లొకళుల నానా
చండాస్త్రశస్త్రసముదయ, ఖండితులుగఁ జేసి పడిరి కలనం గలయన్. 251

వ. ఇమ్మెయిఁ గృతార్థం బయినదివ్యాస్త్రంబు పదంపడి శాంతం బగుటయు హత శేషులు వోక పోదివి [2]రథరథ్యకేతుసహితంబుగా సవ్యసాచి నాభీల శరజాలసంవృతుం జేసిన. 252

క. ఆపార్థుఁడు గోపానల,దీపితుఁ డై విశిఖశిఖలతీవ్రనిహతి న
త్తూపులగమి నేర్చి జమునిఁ, బ్రోపు గడువఁ బుచ్చె వారిఁ బురువంశనిధీ. 253

---

1 చందమున వారొం. 2 రథరథ్యకేతుసహితంబుగా.

వ ఇవ్విధంబున విజృంభించి యట్టహాసంబు సేయుటయుం దుండిమగధకేరళమచ్చిల్లి కాదు లడరి సాయకనికాయంబులం గప్పిన. 254

క. నానాస్త్రంబుల నాతఁడు, పీనుఁగుపెంటలుగఁ జేయఁ బిఱుసనక మహా
సేనలు దోడ్తో డగ్గఱి, యానరుపైఁ బెల్లు గురిసె నమ్ములవానల్. 255

క. కరితురగరథపదాతులు, చెరసి కదిసి చుట్టు ముట్టి భీషణహేతి
స్ఫురణ మెఱయఁ జేరిన న,చ్చెరువుగ విజయుండు సించి చెండాడె వడిన్. 256

వ. సంశప్తకులు మఱియును. 257

క. పెరయూఁగలగతిఁ గవియుచుఁ, బొరిఁబొరిఁ గడుఁదురులపగిదిఁ బొదువుచు[1]నెరకై
వెరవునఁ గాకులుఁ గ్రోతులుఁ, బరువడిఁ జీకాకుపఱుచుభంగి నలఁచుచున్. 258

వ. పెనంగి రంతఁ గొందఱు వీరావేశంబున. 259

సంశప్తకులందఱు నొక్క- పెట్ట యర్జునురథంబుపైఁ బడుట.

క. అరదంబులు మొద లగునున్,ధ్వరవాహనకోటి డిగ్గి దుర్దాంతగతిం
దురగంబులపై హరిపై, నరుపై [2]నూడుకొనఁ బడిరి నలి నార్పులతోన్. 260

వ. ఇత్తెఱంగునం జేయి గా లార్పునుం జూడ్క- వఱపను రా కుండునట్లుగా గుంపులు గొనం బైపయిఁ దొరంగినం గృష్ణు లగపడిరి తెగిరి మడిసిరి మ్రగ్గి రనుమాట లతోఁ దత్సైన్యంబుల సింహనాదంబులుఁ దూర్యనినదంబులుఁ జెలంగె నప్పుడు సెమర్చి చేడ్పడి వసుదేవనందనుండు. 261

ఆ ఎచట నున్న వాఁడ వే మైతి ప్రాణానఁ, గలవె యేను నిన్నుఁ గాన కునికిఁ
దలఁకు చున్నా వాఁడ వైర్యధౌరేయ నీ, యెలుఁగు సూపవే సురేంద్రతనయ. 263

వ. అనిన విని యతండు ముకుందునిమానుషభావం బూహించుచు నుత్సాహంబు వాటించి. 263

క. అనిలాస్త్రంబు ప్రయోగిం,చిన సంశప్తకులు దెసలఁ జెదరి చొరువుచా
డ్పునఁ దూలఁగ బహువిధశర, వినిహతి బడలుపడఁ జేసె వెన్నుఁడు మెచ్చన్. 264

క. శిరము లురంబులు గరములు, చరణంబులు రూపు మాయ శకలము లై సం
గరధరఁ దొరఁగిరి యోధులు, గరితురగరథాస్త్రశస్త్రఖండంబులతోన్. 265

వ. అట్లు గసి మసంగి కిరీటి కల్పాంతపురాంతకుండునుం బోలె బారిసమరు చుండ వెండియు వెఱచఱవక తఱిమి పెనంగునబ్బలంబు లతనిబాణపరంపరలబలితంపుఁ బరపునం జేసి. 266

ఆ. కూలురూపుఁ దన్ని కొనియెడిరూపును, నొఱలురూపు [3]నేల కొఱగురూపుఁ
బొరలురూపు నయ్యె నరవాజిగజములు, ప్రధనభూమి ఘోరభంగి గాఁగ. 267

వ. ఇవ్విధంబున నసమసమరతత్పరులై తనవలన నేమఱి యామఱందియు భావయు నట్లుండ [4](నిక్క-డ ధర్మజుండు పురికొల్పు నుద గ్రసైన్యంబులు మన మొనలు దలం

---

1 నరుపై; నెరపై. 2 నూఁదికొనఁ. 3 నల్లకొఱగు. 4 ఈకుండలీకరణములోనిపాఠము వ్రాత ప్రతులందు లేదు.

కం దఱిమె) నాచార్యుండును ధర్మసూనుసైన్యంబులు దలంకఁ దఱిమె నప్పుడు
నీకొడుకు దుర్ముఖుం డతనికిఁ బ్రియంబుగా ధృష్టద్యుమ్నుం దలపడినం గురు
పాంచాలకుమారవర్గంబు లగ్గలికం గవిసి పోరె నట్టియెడ. 268

చ. గురుఁ డనుతీవ్రమారుతముకోలల కోర్వక ధర్మపుత్రబం
ధురబలవారిదోత్కరము దూలుడు నాతఁ డదల్చి వీసుం
దరముగఁ జేయి వీచిన నుదగ్రగతిం బురికొన్నఁ గౌరవ
స్ఫురణము నుద్భటం బగుడు సూర్యుని మ్రింగె ధరాపరాగముల్. 269

వ. ఇబ్భంగి నుభయసైనికులును గలయఁ బెరసిన మణిభూషణకిరణజాలంబుల
కతంబున ధూళికృతంబు లగుతిమిరంబుల గెలిచి పోరు చుండ ధారాళరక్త
సిక్తం బై యారజగపటలం బడంగుటయు. 270

క. ఇరువాఁగును దారొక్కని విస్ఫురణ మెఱయ నాయుధములపొగ లేనిశిఖల్
దరతరమ యెగయఁ బోరఁగ, ధరఁ జతురంగములు నద్భుతంబుగఁ గెడసెన్. 271

క. కరిఘటలు దురగములదళ, మరదంబుల మొత్త మనక యడరి వడిం గా
ల్వురు మ్రగ్గఁ జేయుచును మ్రగ్గిరి విస్మయ మొలయఁ జూచుఖేచరతతికిన్. 272

ఉ. తేరులయొప్పు మ్రోడుపడఁ దేఁకువ లేనిపదాతికోటి ను
గ్గై రుధిరంబులో మునుఁగ నానినయేనికపిండు పఱిముల్
ఘోరము గాఁగఁ దివ్వి వెసఁ గూలుకులాద్రులఁ బోలు నాశ్వికుల్
వీరవినోదముల్ సలుపు వేడుకసొంపునఁ గూడి యెక్కినన్. 273

చ. నిలిచినరూపు డొల్ల ధరణిం బడి యున్న శరీర మింత లిం
తలు శకలంబు లై నెఱయ దందడిమూఁక గలంగ నొంటి గుం
పులు పఱవోవ రక్తజలపూరములొంపులు ధూళిగా రథం
బులు రభసంబునం బఱపి పోరిరి యోధులు గ్రోధదీప్త లై. 274

క. కొమ్మలఁ గ్రుమ్మియుఁ బొదత, లమ్మలఁ జమరియును గరములం బఱిపఱి యై
యి మ్మెడలఁగఁ దిగిచియు నర,దమ్ముల నేనుఁగులు వీటతాటము సేసెన్. 275

క తురగమున నరుని వ్రేయుచుఁ, గరిదంతము వెఱికి యన్యకరి వై చుచు ను
ద్ధురరథము చదలఁ ద్రిప్పుచుఁ, గరులు వినోదంబు సేసెఁ గనుఁగొను ప్రజకున్.

వ. ఒకొక్కచోట. 277

చ. మెఱుఁగులు గర్జితంబులును మిక్కిలిసోనయుఁ గల్గుమేఘము
ల్గిజిగొన నొప్పునాకసములీల రణక్షితి సూడఁ బొ ల్పగుం
దఱి చగుభూషణద్యుతివితానము పర్వ గజవ్రజంబు పె
ల్లాఱులుచు నెత్తురుల్ దొరఁగుచుండ నొగిం బడి యున్కి న త్తఱిన్. 278

ఆ. అశ్వసుభటతతులయంగఖండంబులు, రుధిరకర్దమమున బ్రుంగి యున్న
పెల్లు చూడ రౌద్రబీభత్సకరుణభ,యానకైకహేతు వయ్యె నధిప. 279

వ. అట్టిసమయంబున నారోహకులు వడినం దెరలం బాఱువారణహయంబులును వాహనంబులు నిహతంబు లయిన వెడవెడ మెలంగువివిధయోధులును రుధిర మాంసమస్థిమ్ర్కమయమహాపంకంబునం గలయ మునింగియుం గాళ్ళు వెఱుక రా కుండియు గొరిజ దిగంబడియును రథకరిహయోటకంబులు సంచరింప నేర కునికి వెడంగు వడుచుం బెనంగుకడిందిమగలును రక్తాంబుతుర్గావర్తకరిగిరికలితంబైన సమరాంగణసాగరంబు నానావిధవాహనయానపాత్రగతులం దఱియంజొచ్చి తమయట్టివారు గొందఱు మునింగినను వెండియు విజయధనవాంఛజేసి వెఱవేది వర్తించువీరవ్యవహారులు నయి యెయ్యది సూచిన నెత్తుటం గెం పెక్క సైనికు లుక్కనం బొంపిరి వోవు చున్న సంకులసంగ్రామంబునఁ జెక్కు సెమర్పక దర్పం బునం జెలంగుచు ద్రోణుం డెలుంగు సూపి కడంగి. 280

క. కరియూథనాథుఁ బొదువం, ద్వరితోద్ధతియానదుర్నివారం బై కే
సరి సనియెడుపగిది యుధిష్ఠిరు దెసకుం జనియె నతనిసేన దలంకన్. 281

క. అతికోలాహలవికల, [1]స్థితి యగుతనబలము మిగిలి ధీరత్వమహో
న్నతుఁ డగునతండు విశిఖ,ప్రతతి వఱపె గురునిపై నరాతులు వొగడన్. 282

ద్రోణాచార్యునిచేత సత్యజిత్తు సచ్చుట.

చ. కని ద్రుపదాన్వయోత్తముఁ డకంపితశౌర్యుఁడు సత్యవిక్రముం
డనుపమధైర్యధుర్యుఁడు మహాబలదీప్తుఁడు సత్యజిత్తు ద్రో
ణుని వెసఁ దాఁకి తత్తనువు నొవ్వ దశోగ్రశరంబు లేసి సూ
తునిమెయిఁ గ్రుచ్చెఁ బేర్చి పదితూపులు ధర్మజుఁ డుల్లసిల్లఁగన్. 283

ఆ. గురుఁడు సత్యజిత్తు కోదండదండంబు, దునుముటయును వేఱుధనువు వుచ్చి
కొని యుదాత్తరేఖఁ గ్రూరభల్లంబులు, ముప్పదింట నతనిఁ గప్పె నతఁడు. 284

వ. తదవసరంబున సత్యజిత్తుం గూడికొని. 285

క. వృకుఁ డనుపాంచాలకుమా,రకుఁ డఱువదితూపులం గరం బరుదుగ న
స్త్రకళాచార్యుం బొదివిన, వికాసముం బొందెఁ బొండవేయబలంబుల్. 286

చ. ఘనతరకోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల సత్యజి
త్తనువు వృకాంగముఁ విశిఖధారల ముంచె గురుండు వార లా
తనివడి కోర్చి మై గలయఁ దాఁకఁగ సారథియు బ్బడంగ వా
హనములు బీఱువోవ సిడ మల్లల నాడఁగ నేసి రుద్ధతిన్. 287

ఆ. సత్యజిత్తుమేన సాయకదశకంబు, నాఁటి కుంభజుండు నగుచు విల్లు
దునుమ నొండువింట ద్రోణుని నొప్పించె, నతఁడు వృకుఁడుఁ బెలుచ నడరియేసె.

క. కినిసి వెస సత్యజిత్తుని, ధనువు నఱికి గురుఁడు వృకునితల దునియఁగ నా
తనిహయములు సారథిఁయును, మును డొల్లఁగ నాఱుబాణములఁ బిట్టేసెన్. 289

ఆ. అన్యచాపహస్తుఁ డై సత్యజిత్తు సం,రంభజృంభణమునఁ గుంభజస్తుఁ

1 స్థితమగుతన.

దలర నేయుటయు నతండు గెంపారెడు, నాననంబుతోడ నవ్వుడు గఱచి. 290

ఉ. ఖండము లై పడం ధనువు గ్రక్కున నేయుడు సత్యజిత్తు వి
ల్లొండు గొనం గొనం దునియ నుద్ధతి నేయుచుఁ బెక్కువిండు లు
ద్దండత నుగ్గు నేసి భుజదర్పధురంధరుఁ [1]డీతఁ డింత ద
క్కం డని యర్ధచంద్రవిశిఖప్రహతిం దల డొల్ల నేసినన్. 291

క. సాహం కారుం డగుగురు, బాహుబలంబునకు నులికి పాఱఁ దొలంగెఁ
వాహములఁ దోలుకొని యు,త్సాహంబుఁ జలంబు నెడల ధర్మజుఁ డధిపా. 292

ద్రోణాచార్యునిచేత సూర్యదత్తుఁడు సచ్చుట.

సీ. ఆతని వెనుకొన నాచార్యునకు నడ్డపడి వారిమొన లెల్లఁ గడక నొక్క
పెట్ట త్రోచిన దూదితిట్టలపైఁ బ్రాఁకు నగ్నిచందంబున మ్రగ్గఁ జేయు
నగ్గురుఁ దాఁకి మాత్స్యానుజుఁ డాఱుదూపుల నొంచి యార్చిన నలిగి యతని
తల కుండలములతో నిలఁ బడ నతఁ డేసె ధరణినాయక సూర్యదత్తుఁ డిట్లు
ఆ. వడినఁ జూచి మత్స్యబలకోటి విచ్చినఁ, జేదిమగధ కేకయాదినేన
లెల్లఁ జెదరఁ [2]దరలఁ దల్లడపడఁ గల,గుండుకొనఁగఁ జేసెఁ గుంభజుండు. 293

క. మెఱుమ ధనుర్దండము గుణ,ముఱుమఁగ విశిఖతతి దొరుఁగ నొక్కటఁ దఱుచై
పఱవ రుధిరంపుఁగాలువ, లఱిముఱి ఘనభుజుఁడు ద్రోణుఁ డడరె నరేంద్రా. 294

క. వీరాస్థిశర్కరాఘన,భేరీమండూకకచపృథులోర్మిరథ
స్థారావర్తగజమకర,ఘోరమహిమ రక్తనదులకుం దగియె నృపా. 295

వ. ఇవ్విధంబునం బొండవాగ్రజుం బట్టికొన నప్పళించి తఱుమునమ్మహావీరు మా
ర్కొని యుత్తమన్యుండును నుత్తమౌజుండును వసుదానుండును శిఖండియు
నై దై దుశరంబు లేసిరి సాత్యకిపుత్రధర్మలు వరుసన నూటయిరువదింటఁ బదింటం
గప్పి రయ్యధిష్ఠిరుండునుమరలి బాణశతత్రయప్రయోగతీవ్రలగుతృష్టద్యుమ్న
చేకితానుల మున్నిడికొని పొంగి తానును బండ్రెంట నొప్పించె నప్పు డాభార
ద్వాజుని మఱియునుం బలువురు పాండవపక్షయోధవీరులు నొదివినం గని సీ
మన్నించురాజులు రాజకుమారులు నతనికి బాసట యై కవిసి రతండు వసుదాను
నసుధం గూల్చి భీముఁ జముకడ కనిచి యుత్తమన్యుని నుత్తమౌజుని శిఖండిని
సాత్యకిని బెక్కుమ్ము లెమ్ములం గీలించి తన్నుం గదిసినం గని యయ్యాచార్యత్రుండు
వెండియుఁ గైతవంబున రణంబునకుం దొలంగం బాఱిన. 296

క. గురు దృఢనేనుఁడు దాకిన, హరిసారథికేతురథశరాసనశకలో
త్కరములతోడ నతండును, దొరఁగించెఁ దదీయతనువుదునియలు ధరణిన్. 297

వ. ఇత్తెఱంగునం దునిమి తఱుమునతనిదోర్విలాసంబు దుస్సహం బగుటయుం
బొండవబలంబులు దెరలినం గురుసైనికులు నలుగడలకు నెగచి రట్లు విజృం

1 డింతతోడ. 2 దరల.

భించినకుంభసంభవు నెదుర్కొని వార్ధకేమియుఁ జిత్రసేనుండును సేనాబిందుం
డును సువర్చసుండును ధృష్టద్యుమ్నుండును జేకితానుండును శిఖండియు సాత్యకి
యును సుమిత్రుండును సాయకజాలంబులు నిగిడించిన. 298

తే. అందఱకు నన్నిరూపు లై యతఁడు వోరి
యాసుమిత్రునిఁ గూల్చిన నతనిఁ గేక
యులును మాత్స్యపాంచాలురు నొక్కపెట్ట
కవిసి [1]విరిసిరి తచ్ఛరాఘాతభీతి. 299

వ. ధృష్టద్యుమ్న సాత్యకిసేనాబిందుప్రముఖరథికవరులును [2]వస మఱి యుండి రనిన
విని ధృతరాష్ట్రుం డచ్చెరువడి యిట్లు వేర్చినయాచార్యశౌర్యభుజవీర్యంబులు
సైరింప నక్కడ నెవ్వరు లేరైరి గదే యనుటయు సంజయుం డది సెప్పెద నా
కర్ణింపు మని యిట్లను నట్లు గలంగినకౌంతేయసేనం గనుంగొని కలకల నవ్వుచుఁ
గురువిభుండు గర్ణునితో నిట్లనియె 300

క. పెనుగాలిని వెసఁ గూలిన, వనమ్ క్రియం బడినపాండవబలముఁ గంటే
వినుమింక నెన్నఁడును మొగఁ,గొన రీయోడిచనువారు గురుకోల్లలకున్. 301

చ. పవనతనూజుఁ గంటె నిజపార్శ్వములం దనవారు లేక కా
రవులు మహోగ్రభంగి నడరం గడుదైన్యముఁ బొంది యున్న వాఁ
డవిరళదివ్యమార్గణదురాసదు ద్రోణునిఁ జూచి వీఁడు రా
జ్యవిభవకాంక్ష యెల్లఁ దెగటాఱఁగఁ బాఱెడు నట్లు సూడుమీ. 302

వ. అనిన విని కర్ణుం డతని కిట్లనియె. 303

ఉ. భీముఁడు నట్టివాఁడె యరిభీషణవిక్రముఁ డస్మదీయసం
గ్రామజయంబు ప్రాణములు గల్గఁగ సైఁచునె పాండవేయు లు
ద్దామబలాఢ్యు లాహవము దక్కుదురే యది గాక వారు నీ
చే మును పడ్డపాట్లు దమచిత్తములఁ మఱవంగ నేర్తురే. 304

చ. వినుము తదీయయోధులను వీరగుణాఢ్యులు భీము మున్నుగాఁ
గొని గురుఁ డాక కుండుదురె కూడుద మీతఁడు నొవ్వ కుండఁగా
మనమును నీతనిఁ బలసమగ్రుల మై యటు గాక యోడి రం
చునికి ప్రమాద మేను మొగమోడక చెప్పితిఁ గౌరవేశ్వరా. 305

వ. అని పలుకునంతకుం గూడుకొని. 306

సీ. హంసగౌరము లఘుహయములు నమృతాంశు కేతువు మెఱయ నభాతరిపుఁడు
రురునిభాశ్వంబులు హరికేతనంబును బ్రస్ఫురితములుగఁ బవనసుతుఁడు
శుకవర్ణహరులు ప్రస్తుతశరభధ్వజంబును నొప్పి సహదేవపూర్వజుండు
నంబుదచ్ఛాయరథ్యములు శుండాలపతాకయు శోభిల్లఁ దదనుజుండుఁ

---

1 విఱిగిరి. 2 నిశ్చేష్టితు లై యుండి.

తే. గడఁగి తమతమసిడములు గ్రాల ద్రుపద
మాత్స్యసాత్యకిముఖయోధమండలములు
దారుణాటోపవిక్రమోత్సాహలీలఁ
దోడు నడవంగ నడరిరి ద్రోణుమీఁద. 307

వ. ఇట్లు పాండవబలంబులు జలధరంబులు శైలంబు గప్పుకరణిం గుంభసంభవుం బొది విన దృష్టిపథం బవరుద్ధం బగుటయు నతండు దెగియె ననుదిగులు మనవారికిం బుట్టె నట్టియెడ నీకొడుకు గడంగి సేనలకుం జేయి వీచి యందు ముంగలియై నడచు వడముడిం దాఁకినం దమకించి సాత్యకిని గృతవర్మయు శ్రుత్రధర్మని సైంధవుండును యుయుత్సుని సుబాహుండును నకులుని దుశ్శాసనుండును సహదేవునిఁ జిత్రవర్మండును ధర్మనందను శల్యుండును ద్రుపదుని బౌష్లికుండును విరాటుని విందానువిందులును శ్రుతకీర్తిని వివింశతియు శ్రుతసేనుని సాల్వుండును శ్రుతసోమునిఁ జిత్రసేనుండును శకునీకుని శ్రుతవర్మయుఁ బ్రతివింధ్యుని నశ్వత్థామయు సౌభద్రుని లక్ష్మణుండును శిఖండిని వికర్ణుండును గుంతిభోజుని దుర్ముఖుండును గేకయపంచకంబును గర్ణుండును గాశీశ్వరుని జయుండును బాండ్యుని జయత్సేనుండును ధృష్టద్యుమ్ను పుత్రుల బృహద్ధనుర్జయమిత్రులును వార్ధక్షేమిని గృపాచార్యుండును మణిమంతుని భూరిశ్రవుండును ఘటోత్కచుని నలంబుసుండును దలపడి రెన్నం గొలఁదిగాదుగాని మఱియు ననేకు లనేకుల మార్కొని రిబ్భంగి భారద్వాజునిం బరిమార్పను గావను బూని [1]యక్కడియక్కడివీరులుక్కుమిగిలి యొండొరుల కేతనంబులు గూల్చియు ఘోటకంబుల ప్రాణంబులఁ బీల్చియు సారథుల రూపుమాపియు నరదంబులు పటియలువాపియు నాతపత్ర చామరంబుల బడలువఱిచియుఁ జాపంబులు విఱిచియుఁ గత్తళంబుల తునియలు ధరఁ [2]దొరలించియు నెత్తు రురిలించియు నిత్తెఱంగున ఘోరసంగ్రామంబు సేయుచుండ మధ్యాహ్నం బయ్యె నప్పుడు దన్నుం గవిసినధృష్టద్యుమ్ను సమ్ముల నవలీలం గుదియించి యగ్గురుండు వెండియుం గొందఱం జిక్కువఱిచె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 308

క. వీ రిచట నివ్విధంబునఁ, బోరఁగ నర్జునునితోడఁ బోక పెనఁగున
వీరులు సంశ్రుతు లె, క్కొరొకొ యాతనిపరాక్రమాతిశయమునన్. 309

చ. అనవుడు నాతఁ డిట్టులను నవ్విభుతో నది వెండి చెప్పెదఁ
వినుము నరేంద్ర యట్టియెడ వీరరసస్ఫురణంబునఁ భవ
త్తనయుఁడు గంధసింధురవితానము పై నడరించి భీమసే
నునిఁ గినియించె నాతఁడు గనుంగవ నిప్పులు రాలుచుండఁగన్. 310

1 యిక్కడక్కడివీరు. 2 దొరఁగించియు.

క. శరజాలమహావాత,స్ఫురణంబున నుగ్రదంతిభూరిఘటాబం
ధురవారివాహపటలము, విరియించుచు బెట్టు గవిసి విభు నొప్పించెన్. 311
వ. అట్లు కురురాజు నొచ్చిన నడ్డంబు సొచ్చి. 312
శా. వంగాధీశ్వరుఁ డేనుఁగుం గొలిపి గర్వస్ఫూర్తిఁ [1]దీవ్రాస్త్రవి
ద్ధాంగుం జేసె మరుత్తనూజు నతఁ డుద్యత్కోపిధుఁ డై వానిమా
తంగంబుం బడ నేసి వాఁ డొఱగుచోఁ దన్మస్తకం బుర్వి డొ
ల్లం గేలీవిధ మొప్ప నేయ బల మెల్లం బెల్లగిల్లెన్ వడిన్. 313
వ. ఆసమయంబున. 314

భగదత్తుడు సుప్రతీకముఁ బఱపి పాండవసైన్యంబులం గలంచుట.

క. బానవజయ మింద్రున కెద్దానివలనఁ గలిగె మున్ను దానోగ్రము న
య్యేనుఁగు భగదత్తుఁడు పవ,మానతనయు దెసకుఁ గొలిపె మదమెలరారన్. 315
వ. ఇట్లు మనసైన్యంబు దైన్యంబు వాయుం గొలుపుటయు నగ్గజంబు. 316
సీ. కినుకమై నిగిడినకనుఁగవ మెఱుఁగుల [2]గములుముందటఁ గెంపు గడలుకొలుపఁ
జెవులు మ్రోగించి వ్రూఁచినరొ ద్రతరరేఖ వినువీథిఁ జూపఱు వేడ్కఁ జెనుప
గండునఁ జాగినతొండంబు లయసమవర్తిదండములీలఁ బట్టువఱుపఁ
గడుఁ బెట్టిదపుటురవడిఁ బదన్యాస మిలాస్థలి గ్రక్కదలంగఁ జేయ
ఆ. ననిలపుత్రు దెసకు నడరినఁ గని ధర్మ,తనయుసేన జనులు దల్లడిల్లి
చంపెఁ జంపె భీము సామజం బనియెడుఁ,నులివు గలయఁ జెలఁగఁ గలఁగిరధిప. 317
వ. తదనసరంబున యుధిష్ఠిరుండు. 318
క. అలుకొందుమనముతోఁ దన,బలముం బురికొలిపి పొదివి భగదత్తుని న
మ్ములఁ గప్పె నతఁడు వానిఁ, బిలసిల్లుమహాంకుశమున విరియ జడియుచున్. 319
క. గజముఁ గొలిపి యాదిక్కున, గజఘోటకభటనికాయకాయములు రథ
వ్రజములుఁ బొడి పొడి గా న,క్కజముగ విహరించె బాహుగర్వస్ఫూర్తిన్. 320
వ. అప్పు డాలోకించి. 321
చ. అలిగి దశార్ణభూరమణుఁ డాతనిఁ దాఁకినఁ జూడ నొప్పె జె
క్కలు గలపర్వతద్వయముకైవడి వారలదంతియుగ్మ మి
ట్టల మగువీఁకఁ దక్కరిఁ బడం బొడిచెఁ వడి సుప్రతీక ము
త్తలపడువానిఁ జంపె భగదత్తుఁడు దోమరసప్తకంబునన్. 322
ఆ. చంపి విక్రమంబు సొంపారఁ బొండవ,బలము బడలుపడఁగ భద్రదంతిఁ
జటులగతులఁ బఱుప సాత్యకి యడ్డంబు, నడచి యేసె దొడ్డనారసమున. 323
చ. కరిపతి జిట్టినం దిరిగి క్రమ్మఱ నూల్కొని వృష్ణివీరు ను
ద్ధురరథ ముద్ధతిం బెనఁచి తొండమునఁ వెస నెత్తి వీచి వై

1 దివ్యాస్త్ర. 2 గజములుముందటఁ గెంపుఁ గడలుకొనఁగఁ.

చె రయముమై నతం డిలకుఁ జిత్రముగా నెడ దాఁటి పోయెఁ జె
చ్చెర గజ మొండుమైఁ గవిసి చిందఱవందఱ నేసె మూఁకలన్. 324

క. సారథి తురంగముల మెలు,పారంగాఁ బూన్చి తేర్చి యవికల మగునా
తే రల్లఁ దేర సాత్యకి, బీరము వాలివోవకుండఁ బ్రియమున నెక్కెన్. 325

ఉ. భీముఁ డుదగ్రతం గవియఁ బెల్లగునాకరిచేతిశీకర
స్తోమమునం దురంగములు దోఁగి కడుఁ బెగడొంది యొడ్చె సం
గ్రామవినోదలీలకు విభూతము గాఁగ రథంబు నప్పు డు
ద్దామపరాక్రమస్ఫురణఁ దాఁకి సుపర్వుఁడు సచ్చె హస్తిచేన్. 326

వ. అతనిపడుట గనుంగొని సౌభద్రుండును ద్రౌపదేయపంచకంబును జేకితానుం
డును ధృష్టకేతుండును యుయుత్సుండును గడంగి సామజంబుపై శరవర్షంబులు
గురిసిన నది కోపించి యురపడించి 327

క. పదముల రథవాహంబులఁ, జదుపుచుఁ బై కొని యుయుత్సుసారథిఁ జంపఁ
బెదరక యభిమన్యునితే, రొదవిన నది యెక్కి యాతఁ డుద్ధతి నేసెన్. 328

క. నరతనయప్రముఖరథిక,వరులు నిభముమీఁద నేయువాలమ్ములు ని
ష్ఠురగతి శరదభ్రముపై, బరఁగుతరణికిరణచయముపగిదిం బొలిచెన్. 329

క. రభసంబునఁ బ్రాగ్జ్యోతిష, విభుఁడు గరిం గొలుపుటయును వెస నది యరివీ
రభయంకరముగ వారల, ప్రభ నెడ నరదములు వైచె బలుదెసలఁ బడన్. 330

ఆ. ఇట్లు భీమసేనునేపు నర్జునసుత, ప్రముఖు లైనయలఘురథికవరుల
జృంభణంబు జెడినఁ జేడ్పడి చెడి పాఱఁ, జొచ్చెఁ బాండురాజసుతులసేన. 331

క. నలి భగదత్తుఁడు గదుఫుల, వెలుచుపసులవానియట్ల విలసద్గతి న
బ్బలము నెగవ ధూళియు నా,కులసంరావంబు గగనకుహరము నిండెన్. 332

క. అని చెప్పి సంజయుఁడు గురు,జననాయక యపుడు సవ్యసాచిరణముది
క్కునఁ జిత్తం బిడి యడిగితి, విను మయ్యోధవరు లెఱఁగు విస్పష్టముగాన్. 333

వ. అనవుడు నాంబికేయుం డాకర్ణనవాంఛ మిగుల నది సెప్పు మనుటయు నాతనికి
నాసూతనందనుం డి ట్లనియె. 334

అర్జునుఁడు భగదత్తునిదెస రథంబు దోలుమని కృష్ణునితోఁ జెప్పుట.

క. అంతకుమును భగదత్తుని, దంతి యసమసమరకేళిఁ దా గని హరితోఁ
గుంతీసుతుఁ డిట్లను మన, మెంతయు వెస బలములోని కేఁగఁగ వలయున్. 335

వ. అది యెట్లంటేని. 336

చ. బిరుదు జితశ్రమంబు బలభేదనశాలి మహాస్త్రశస్త్రపా
తరయము సైఁప నోపుభగదత్తునియేనుఁగు దానిపొల్లలం
దిరుగక పోర నెవ్వరికిఁ దీఱదు నీవును నేను లేనిచో

భర మగు నేఁడు రాజునకుఁ బావనికిం దలఁగొందెడుఁ మదిన్. 337

ఆ. అనిన నట్ల కాక యని శౌరి యరదంబు, ద్రిప్పి యాత్మసేనదిక్కు వోవ
నిచ్చుటయును వెనుక నెయిది సంశప్తకు, లార్చి వేర్చి కురిసి రస్త్రసమితి. 338

వ. ఇట్లు చతుర్దశసహస్రరథికముఖ్యులు బెట్టు ముట్టిన. 339

క. బలములఁ గావఁగఁ జనుటయు, నలవు మెఱయ మగిడి వీరి నడఁగించుటయుఁ
వలయుపనులయం దిప్పుడు, దలఁగొని యెద్దానిఁ జేయఁ దగవో నాకున్. 340

వ. అని వితర్కించి విష్వక్సేనుండు సంశప్తకవధంబ యుచితంబుగా నిశ్చయించి మరలి గాండీవగుణక్వణనమేదురరోదసీకుహరుండును దేవదత్తధ్వానవిదళితదశదిశాసందోహుండును నైదివ్యబాణంబులు పరఁగించినం గేతనాతపత్రచామరవ్యజనంబులును భేరీశంఖకాహళమృదంగంబులును యుగాక్షరథాంగకూబరంబులును దంతశుండాకుంభవంశదండంబులును ఖురస్కంధవాలంబులును ధనుశ్శరముసలముద్గరశుండికాకుంతంబులును దనుత్రాణకంకటమస్తకచ్ఛదంబులును మకుటకేయూరహారకంకణాంగుళీయకంబులును శిరఃకరపక్షపుచ్ఛకుక్షికటిచరణంబులును దునియలుం బఱియలుం దుములోలం బొల్లునై రాలిన నన్నెల ఘోరంబును నభిరామంబు నై యుండె సర్వభూతంబులును భీభత్సుం బ్రశంసించెఁ గంసారి విస్మయప్రమదమగ్నమానసుం డయి కిరీటిం గరతలంబున నప్పళించి యగ్గించె నివ్విధంబున నవ్వీరరథికులం బిలుకుమార్చి వేర్చి రథాంగపాణిం జూచి రథం బింక రయంబున నక్కడకు నడపు మనుటయు. 341

ఆ. ఆతఁ డట్ల చేయ నరవాయి గొనక సుశర్మదాను ననుజచయముఁ బిలుచ
నెయిది పార్థ పార్థ యిట్లు వోఁ దగునె యే,మనికిఁ బిలువఁ బిలువ ననిన నతఁడు. 342

క. పిలిచిన మరలమి దగ ద,బ్బలములఁ గాచుటయు నలయుపని యైనది నీ
వలసినవిధంబు సేసెదఁ, దలకొను మొకతెఱఁగు దైత్యదర్పధ్వంసీ. 343

చ. అనుచు మురారిఁ జూచుటయు నాతఁడు దేరు మరల్ప మోమునం
గినుక మునుంగునం వ్రాలయఁ గ్రీడి త్రిగర్తనిచాపదండకే
తనములు ద్రుంచి పైపడినతమ్ముల నంతకుఁ బ్రోలి కన్ని యా
తని నవలీల నొంచిన నతండు వెసం బడి మూర్ఛ వోవుడున్. 344

వ. మగిడి యట నిరూపించి నారాయణు సుద్దేశించి. 345

సీ. పాతెఱు మనసేన పరఁగెడుఁ బెందూళి నభము గోలాహలక్షుభితమయ్యె
భగదత్తశుండాల మెగచుచు నున్నది పఱపుము వెస దానిపై రథంబు
నావుడు నతఁడు మహావేగమున రథ్యములఁ దోలఁగఁ గిరీటి యలవ్రుఁ జలము
మెఱయంగ నీమొన మెఱుఁగువాలమ్ముల నఱుముసేయుచు సింహనాదమునకుఁ

తే. బ్రాపులై దేవదత్తంబురవము గుణము, రావమును దిక్తటంబుల వ్రయ్యఁజేయ
వచ్చి విష్వక్సుఁ డద్దంబు సొచ్చె వీఁక, జండచేష్టితోద్దండవేదండమునకు. 346

క. అన విని ధృతరాష్ట్రుం డి, ట్లను సంజయుతోడ భీషణాటోపత న
ర్జనుఁ డిక్లెయిదిన భగదత్తుని కతనికి నేమిభంగి దుర మయ్యెనొకో. 347

ఉ. నావుడు నాతఁ డాధరణినాథున కి ట్లను నట్లు చాఁకినం
జేవ దలిర్ప విక్రమవిశేృంఖలుఁ డై భగదత్తుఁ డుగ్ర బా
ణావలిఁ బార్థుపైఁ బఱపె నన్నియు నవ్వుచుఁ ద్రుంచి వైచి య
ద్దేవసముండు నొంచె దృఢదీప్తశరంబుల దంతి నాతనిన్. 348

తే. అలుఁగుటమ్ములుచాఁకిన నలిగి భద్ర, [1]కుంభిరౌద్రంబు సొంపారఁగొలిపె నతఁడు
వారిసేనల గోపికావరుఁడు నరుఁడుఁ, దెగిరి తెగి రనుపలుకుల దిగులు వుట్ట. 349

క. బలువిడిఁ గరి గవియుఁడు వెసఁ, దొలఁగించె రథంబు వెరవుతో హరి యది యి
ట్టల మగురయమునఁ జని త,ద్బలము బడల్పడఁగఁ జేసెఁ బార్థివముఖ్యా. 350

క. హరి నేమియు నన నేరక, కరిదెసఁ గనుఁగొనుచు నవుడుగఱుచుచుఁ బో ని
ష్ఠురద మని పలికెఁ గవ్వడి, హరులను సమ్ముఖము సేసె నతఁడుఁ గరటికిన్. 351

క. శౌరిమెయిని భగదత్తుఁడు, నారసములు నినిచి యేసె నరుఁ డల్లి మహో
దారోద్ధతిఁ దచ్ఛాపవి,దారణ మొనరించి గ్రుచ్చెఁ దనువునఁ దూఫుల్. 352

సీ. కోపంబు గదిరి ప్రాగ్జ్యోతిషపతి చతుర్దశతోమరము లింద్రతనయుమీఁద
నడరించుటయు [2]నవి పొడిసేసి క్రీడి యేనుంగుపక్కెర చిఱునగ్గు సేయ
నది గప్పి యున్న మేఘావలి విచ్చిన కొండచందంబున నుండె శక్తి
గొని భగదత్తుండు దనుజభంజను వైవ, నడుమ ముత్తునియగా నఱికిఁ బార్థుఁ
తే. డాతపత్రంబు దునిమిన నతనిమకుట,మతఁడు ఘనతోమరంబున నగలఁజేయ
మెచ్చుఁ గినుకయుఁ బొడమ వివ్వచ్చుఁ డుగ్ర,విశిఖసప్తతిఁ జొనిపె నవ్వీరుమేన. 353

మ. రభసోద్యద్గ్రతఁ బూన్చి దీప్తు లడరం బ్రాగ్జ్యోతిషాధీశ్వరుం
డభిమంత్రించి నిజాంకుశంబు దివిజేంద్రాపత్యవక్షుంబు సూ
చి భుజోల్లాసివిభాసి యై పెలుచ వైచెం దద్బలం బెల్ల భూ
రిభయోద్రేకతరంగితం బగుచు ఘూర్ణిల్లంగ రౌద్రాకృతిన్. 354

ఉ. అప్పుడు శౌరి పార్థునకు నడ్డముగాఁ [3]దనమే నమర్చి ను
న్నప్పెసలారుపేరురమునఁ ధరియించిన నమ్మహాస్త్రమం
దొప్పె నవారుణాంబుజకృతోజ్జ్వలమాలిక యై చిరస్థితిం
జొప్పడి నూతనాభ్రతలశోభిత మైనమెఱుంగుచాడ్పునన్. 355

చ. కనుఁగొని ఫల్గునుండు మురభుస్త్ర యిట్లగునయ్య సొంపు నొం
దినకరుణావిశేషమునఁ దేరికి సారథి వైతి గాక యే
పనులును బూసి చేయు టిది పాడియె తేజము నీవు దప్పఁ జూ
చినఁ జెడదే ననుం జులుకఁ జేసితి మాటలు వేయు నేటికిన్. 356

---

1 దంతిరౌద్ర.....దలిమె నతఁడు. 2 నొడఁ బొడి. 3 దన మేసుసేర్చిన, న్నప్పెసలారు.

వ. అని దూఱినం గృష్ణుండు దొల్లి భూమిదేవి గామించి యోగనిద్రాసమయావ
సానసుప్రబుద్ధుం డై యున్న విష్ణుకడకుం జనుటయు నతండు తత్సంగతిం బ్రీతుండై
యన్నాలికి వరంబిచ్చుటయు నవ్వరంబున నవ్వెలందియం దుదయించిన నరకునకు
వైష్ణవాస్త్రంబు విధేయం బగుటయు నది భగదత్తాయత్తం బై యునికియుం
దద్ఘోరసాధనంబు దనకుఁ దక్క నొరులకు నోర్వ రామియు నెఱింగించి యిది యట్ల
కాక దీన నేమి యని మఱియుం దగుమాటలం గిరీటి ననునయించి విరోధిం జూపి
వీఁ డిప్పరమసాధనంబు వృథ యగుటం జేసి వెఱఁగు పడియున్న వాఁడు వీనితండ్రిని
నేను దెగఁ జూచిన ట్లీక్రూరకర్మునిఁ బిలుకుమార్పు మనినఁ గొండొక దేఱి
యాతండు గాండీవగుణంబు సారించి దృఢముష్టి నేయుటయు. 357

భగదత్తుండు సుప్రతీకంబుతోడ నర్జునుఁ జేఁ జచ్చుట.

ఉ. వాలికదొడ్డనారసము వజ్రము శైలము దాఁకునాకృతిఁ
ఫాలముమీఁదఁ దాఁకిన నిభంబు వెసం బడి కొమ్ము లూఁతగా
వ్రాలుడు నర్ధచంద్రరుచిరప్రదరంబునఁ ద్రుంచె బొణవి
ద్యాలసితుండు గ్రీడి భగదత్తునికంత మకుంఠితోద్ధతిన్. 358

వ. ఇట్లు దంతిని భగదత్తునిం [1]బరిమార్చి మాఱు లేక మలయుమధ్యమపాండవునిం
గనుంగొని శకునితమ్ములు వృషకుండును నచలుండును దాఁకిన నతండు వృష
కుని రథరథ్యసూతధ్వజచ్ఛత్రచామరంబులు రూ పఱి నఱుకుటయు నాతండు
సోదరునరదం బెక్కి నప్పుడు వారి కడ్డపడినగాంధారవీరరథికపంచశతంబుఁ
బంచత్వంబునొందించిన సంక్రందననందసునురవడికిం దెరలక యేకరథస్థ లగు
నయ్యిరువురుం బరాక్రమించిన. 359

తే. చేరి యుండుట నను వైనవారి నొక్క
నారసంబునఁ బడ నేనె నరుఁడు దానిఁ
జూచి కన్నీరు నించి నీసుతులు సాలఁ
గుంది రర్జును నపుడు మార్కొనియె శకుని. 360

వ. అతండు మాయావి యగుట ననేకమాయలు గల్పించిన మొగిళ్లు వరఁగి పాషాణ
వృక్షవివిధాయుధంబులు వివ్వచ్చుపైఁ గురిసెం బదంపడి తమం బడరెఁ బిదప
నీళ్లు వెల్లిగొనియె మఱియు మహోరగశార్దూలాదిక్రూరసత్త్వంబులు గవిసె
వాని నెల్లను దోడ్తోన దివ్యాస్త్రవేది యగునాసవ్యసాచి యడంగించి యల్లని
నగవుతోఁ ని ట్లనియె. 361

క. మాయలు జూదముతోడన, పోయెం గా కింక నిచటఁ బొసఁగునె యవి మ
ర్తాయకము లడ్డసాల్లే, నీయాచవి లేదు పొమ్ము నిలువక మామా. 362

క. అని పలికి వాలుటమ్ములు, తనువున నినుచుటయుఁ గలఁగి ధైర్యము మానం
బును వీటిఁబోవఁ బాఱెను, జననాయక నీమఱంది సరివారు నగన్. 363

1 బిలుకు మార్చి.

ఉ. ఆతఁడు వాఁతెనం దెరలు నచ్చటిసేనలఁ గాల్కొనంగ నీ
కాతతబాహువీర్యులు బకారియు సాత్యకియుం గడంగి తో
డై తనపార్శ్వభాగముల నార్చుచుఁ దోలఁగఁ దోలె ఖేచర
వ్రాతము మెచ్చుఁ గ్రీడి కురురాజును ద్రోణుఁడు నున్న నేలకున్. 364

ఆ. బలము విఱిగి రెండుపాయ లై యిట్టు ల,మ్మనుజవిభుని గురునిమఱువు సొచ్చె
ద్రోణుఁ బొదువుఁ డనుచు దుర్దమలీల నా, దిక్కు-వారు గవిసి రుక్కు- మిగిలి. 365

క. చనుఁ డడ్డం బొచారుర్యున, కనునెలుఁగులతోడ నీసుతావలి వెస మా
ర్కొ-నుటయు మనసేనలు పురి,కొని పాండవబలముఁ దాఁకె గురువంశనిధీ. 366

క. గురుఁ డొడ్డుగఁ దమకంబునఁ, గురువీరులుఁ బొండుపుత్రకులయోధులు ని
ర్భరసమరద్యూతకళా,నిరతిం గ్రీడించి రుగ్రవిఘ్నత మెఱయన్. 367

క. శరగురుఁ డెచటికిఁ దఱిమిన, వెరవున నచ్చటికి నెల్ల విక్రాంతిధురం
ధరుఁ డగుధృష్టద్యుమ్నుఁ డు, బరవసము దలిర్ప నడ్డపడి పోరాడెన్. 368

చ. కురుపతి ధర్మనందను లకుంఠితవిక్రమకౌతుకంబునం
బురికొలుపంగ సైన్యములు వోక పెనంగెడురౌద్రభంగి క
చ్చెరువడి యున్కి- నిట్టులని చెప్పఁగ నిప్పుడు నేర నయ్యెదం
గరిపురనాథ చూడ వినఁ గల్గునె యమ్మెయికయ్య మెయ్యెడన్. 369

వ. అట్టియెడ. 370

క. నీలుఁ డనురాజు గురుసుతు, పై లీలం దేఱు వఱుపఁ బటువిశిఖమునం
గీ లెడపినజంత్రముక్రియ, నేలం బడ నేసె నతఁడు నృపుఁ డగ్గింపన్. 371

క. చచ్చిననీలునిఁ గనుఁగొని, విచ్చినసైన్యంబు గురుఁడు వెనుకొనుటయు వే
వచ్చిన ధృష్టద్యుమ్నుని, నచ్చినయబ్బలము మగిడినం బో రొప్పెన్. 372

వ. అప్పుడు సంశప్తకులు నారాయణగోపాలబలంబులం గూడికొని పఱతెంచి. 373

క. ఓడితిమె మేము రణమునఁ, గ్రీడికిఁ గ్రేడించి రాక గెలువే [1]యతఁ డే
డీ డాఁగి పొయెనొకో మా, తోడిబవర మిట్లు రాను దొలఁగినఁ దెగునే. 374

వ. అనునెలుంగులు నింగి ముట్ట దక్షిణభాగంబునం గవిసినం గ్రవ్వడి యట నడచి
వారికిం గయ్యం బిచ్చిన నత్తెఱపి గని తఱుముకొరవయోధులకోలుతలకుంగాక
దమసేనలు దెరలిన భీమసేనుం డడల్చి మార్కొని 375

క. తలమిగిలి వచ్చుబాహ్లీకు, నిలుమని విశిఖముల నొంచె నృపతియు గురుక
ర్ణులు నశ్వత్థామయు న,మ్ములవానలు గురిసి రొక్కమొగి నతనిపయిన్. 376

వ. అతం డందఱి కన్నిరూపు లై యార్చుచు నేల్లాడె నిట్లొక్కనిం బెక్కండ్రు
వొదివినం గనుంగొని కౌంతేయాగ్రజుండు పురికొలుప నకులసహదేవసాత్యకి
సౌభద్ర లాసమీరపుత్రునకు బాసట యై దుర్యోధనాదులం దలపడుటయు

1 యతఁడుఁ, వేడీ డాఁగెనొకో మా; యతఁడుఁ, వేడిం దాఁకెనొకో మా.

రెండుసేనలు గలయక బెరసె ని ట్లుపరాహ్ణంబునం గ్రందుకయ్యం బయ్యె నం
దరదంబులు దాఁకుపెల్లున డొల్లుకరులును గరవాలధారలఁ గాన నగుకుంభి
కుంభమా క్తికంబులును దురగఖురంబులం గరటిరదంబులను బెనంగొనుచు
వ్రేలుప్రేవులును దెగిపడియు నంకుశంబులు విడువక మిట్టి మిట్టిపడుబాహువు
లును దొండంబులం బెనఁచి యెత్తినం దారును హయంబులు వ్రేలురావుతు
లును ముందటికాళ్లు దెగ వ్రేసినఁ గూలుశుండాలంబులును సామజంబు లడరి
రథ్యసారథిరథికసహితంబుగా మ్రల్లడిగొనం ద్రొక్కిన నేలం గలసినరథంబులును
నాశ్వికు లొక్కమొగిఁ జెక్కినం దునిసి పడి యేమిటియంగంబులో యను
సందేహంబునకుం బట్టయి యున్న పదాతిగాత్రఖండంబులును జూచుఖేచరులకు
వెక్కసం బొనర్చె నట్టి సంకులసమరంబున ధృష్టద్యుమ్నుండు. 377

క. మన కిది సమయము సుండీ
యని ద్రోణునిఁ జూపి తఱుమ నమ్మిన రథికుల్
గని పొదువుఁడు సంపుఁడు పొరి
గొనుఁడు దునుముఁ డనుచుఁ గూడుకొని యతనిపయిన్. 378

చ. కవిసిన నమ్మహాభుజుఁడు గన్నుల దట్టపుఁగెం పెలర్ప భై
రవముగ దివ్యబాణనికరం బడరించినఁ దేఱి చూడ రా
క వెఱఁగు నొంది చిత్రములకైవడి నాఘనయోధు లుండ నీ
రవుతులు జోదులుక రథికరాజియు వారిమొనల్ గలంపఁగాన్. 379

మ. తను నత్యుద్ధతిఁ బిల్చి దుర్దమభుజాదర్పంబు శోభిల్లఁ దాఁ
కినసంశ్లిష్టకిరీటి నొంచి సమరక్రీడాకళాకౌతుకం
బున నాభీలకపీంద్రకేతనపరిస్ఫూర్జత్ప్రభాజాలముల్
వినువీథిం బరఁగంగ వచ్చె మగుడఁ బ్రవ్వచ్చుఁ డచ్చోటికిన్. 380

క. చిచ్చునకుఁ దోడు గరువలి, వచ్చినక్రియ భీముకడకు వాసవి యిమ్మై
వచ్చిన మనయోధావళి, యిచ్చవడియె వారిమొన దఱిమికొని వచ్చెన్. 381

ఉ. బాసట యై వృకోదరుఁడు పార్శ్వమునం దఱుమంగ వైరిసం
త్రాసనమూర్తి వాసవి శరప్రతతిం దొరఁగించి ద్రోణును
ల్లాసము మాన్పి కౌరవబలంబులు నెత్తురువెల్లిఁ దేలఁగాఁ
జేసినఁ గర్ణ కర్ణ మముఁ జేకొనవే యనుచుఁ భయంబునన్. 382

కర్ణార్జునులయుద్ధము.

క తనవెనుక కొడి పాఱిన, ఘనయోధులఁ జూచి బాహుగర్వస్ఫూర్తిం
దనరుచు నోడకుఁ డోడకుఁ, డని పలుకుచుఁ దాఁకెఁ గర్ణుఁ డమరేంద్రసుతున్.

వ. ఇట్లు దాఁకి యతనిపై నాగ్నేయాస్త్రంబు ప్రయోగించిన నతండు వారుణ

బాణంబున వారించి వాలమ్ములుగురియం గూడుకొని భీమసాత్యకిధృష్టద్యుమ్నులు శరత్రయంబులు సూతసూనుమేన నాఁటించిన నతండు గాండీవనిర్గతచండమార్గణంబుల మగిడించుచు నమ్ములవ్వురచాపంబులు నవ్వుచుం ద్రుంచి వారలు శక్తులు వైవ వానిం దునిమి వేర్చి యార్చిన నర్జునుండు నారాచస్తకంబున నవ్వీరు నొప్పించి యతనిం దలకడచి తన్నుఁ దలపడినయతనితమ్ములతలలు మూఁడును భూమిదేవికి బలి నేసె నంత భీముండు రథంబు డిగ్గి వచ్చి గదాదండంబునఁ గర్ణబంధువులం బదివేవురం బడలువఱచి మరలి రథస్థుఁడై వేఱొక్కవిల్లుగొని విశిఖంబులు వఱపి యంగపతియంగంబులం దురంగశరీరంబులను నొప్పించె నాలోనన యప్పాంచాలవరసుతుండును శైనేయుండును నొండువిండ్లు గొని యతని సారథి యొఱగను జూపంబు విఱుగను నేసి రాసమయంబున దుర్యోధనుండును ద్రోణ జయద్రథులును నెయిది శాత్రవసముద్రంబున మునుంగ కుండ నారాధేయు నుద్ధరించి రట్టియెడ. 384

క. ఉభయబలంబులుఁ బురికొని, యిభరథతురగభటతతి మహిం గూలఁగ నం
తుభితములై పోరాడెం, బ్రభువులు వెను దన్ని చూడఁ బార్థివముఖ్యా. 385

సీ. కాలువ లై పాఱుకీలాలజలములఁ దేలి పోయెడుమృతదేహములును
బ్రేవులప్రోవులపెల్లునఁ బిత్రత చ్ఛాయంబు లగుమాంససంచయములుఁ
గరిహయంబులకళేబరముల క్రిందఁ గొండొకతోఁచుభటగాత్రనికరములును
దలలపెందఱిచులో మిలమిల మెదలెడు కరపదంబులనవఖండములును

తే. రౌద్రబీభత్సనర్తనరంగభంగి
నపుడు సమరాంగణము ఘోర మయ్యెఁ జూడ
ద్రోణఫల్గుననిష్ఠురోద్ధురనిపాత
జాత మగునమ్మహోద్భటసంకులమున. 386

వ అంతం బతండుండు పశ్చిమాచలంబునవ్రులకుం జనిన సంధ్యారాగంబు సోంపునఁ గెం పినుమడించునెత్తురుమడువుల నోలలాడుభూతబేతాళంబులను శవకబళనలోలంబు లగుసృగాలంబులను మాంసచర్వణాలోలాహలబహుళంబులగు కంకగృధ్రాదిపక్షికులంబులనుం జూచియుఁ బాండవబలంబు సమయసముచితం బగుసమరవిరామంబునకు నుస్తుళం బగుట యెఱింగియు మున్ను సవ్యసాచియురవడికిం గాక తమమొన దెరలు చునికించేసియు నదియు మెయిగా నాచార్యుండు దొరలకుం జెప్పి సేనలఁ దివియ నియోగించెఁ బాండవసైన్యంబులును మరలె నివ్విధంబున నుభయసైన్యంబులు నిజస్కంధావారంబులకుం జనునవసరంబున మనజనంబులు ద్రోణుప్రతిజ్ఞాభంగంబును ఫల్గునుపరాక్రమస్ఫురణంబును నతని యొడ నచ్యుతునకుం గలసాహార్దవిశేషంబును నుగ్గడించుచు విన్న నై పోయిరి వేగుటయుఁ గయ్యంబునకు వెడలునప్పుడు విషాదవివర్ణ వదనుండగుచు నీతనయుఁ

డెల్ల యోధులు వినం గుంభసంభవున కి ట్లనియె. 387

మ. పెనుపారక వరమిచ్చి తట్లు గడిమిక భీమాగ్రజుం డాజిఁ గి
ట్టినఁ బట్టం గడు నగ్గ మైనయెడఁ గ్రేడిం బెద్ద నిశ్చినఁ జా
లనివాఁ డందురు నిన్ను నన్నుఁ గుటిలాలాపంబులక వెట్టేఁ జే
సిన నీ కైనది యేమి యాశ్రితగుణశ్రేష్ఠుండు వంచించునే. 388

వ. అనిన విని గురుం డప్రీతుం డయ్యును గటకటంబడక యతనితో నిట్లనియె. 389

ఆ. నరునివిక్రమంబు నారాయణునిమహా
త్త్వంబు నెఱిఁగి యెఱిఁగి తగునె యిట్లు
వలుక ధర్మపుత్రునైఁ జేయి వదలక
వారు రారె పెక్కువరుస లధిప. 390

ఉ. ఎవ్వరి నెట్లు సేసెదనొ యేర్పడఁ జూడుము నేఁడు పోరికిం
గవ్వడి రాక యుండఁ దొలఁగం గొనిపోవఁగఁ జాలువారి నీ
వెవ్వరి నైనఁ బంపు మిది యేటికి నొండొకబుద్ధి నేసెదే
నవ్వుచుఁ బల్కినఁ ధరణినాథ యసత్యము గల్గ నేర్చునే. 391

వ. అనవుడు. 392

మ. విని సంశప్తకు లేము దక్క నొరు లావివ్వచ్చు భంగించి బె
ట్టనికిం బాపి యలంప నేర్పు గలరే యంచక వెసం బోయి పి
ల్చిన నప్పార్థుడు నుద్ధతిం జనుడు నక్షీణోగ్రశస్త్రాస్త్రవ
ర్తనఘోరం బగుసంగరం బచట రౌద్ర [1]స్ఫూర్తిమైఁ జెల్లఁగాన్. 393

వ. ఇక్కడ భారద్వాజుండు పద్మవ్యూహంబు గావించినం గౌంతేయాగ్రజు ననుమతి నభిమన్యుం డయ్యిద్దు భేదించి బృహద్బలలక్ష్మణప్రభృతు లగుభూపతులను భూపకుమారులను బెక్కండ్రం బారిసమరి యనేకయోధవీరవిక్రమసంకులం బునం జిక్కువడి యుక్కుమురిసినట్లు సమసిన మన మొనలు సెలంగుచుం బొండవబలంబులు పొగులుచుం దమతమ యునికిపట్లకుం జనియె నని సంజ యుండు ధృతరాష్ట్రునకు సౌభద్రుండు వడుట సెప్పె ననిన విని నాఁటి కయ్యంబుకల రూపంతయు నేర్పడ నెఱింగింపు మనుటయు. 394

ఉ. సాత్త్వతవేద్యవాజ్మయవిశాలగృహస్ఫురితప్రదీపికా
ప్రత్యయగోచరా విహృతిభగ్ననిశాచర శాంత బోధసం
పత్త్యవినాభవన్మహిమభాసుర సంభృతభూసురాళిసాం
గత్త్య వివిక్తయుక్తజనకౌశలభావిత దేవసేవితా. 395

క. వేదశిరోమణిచరణా, నాదాంతస్సారకరణ నైష్ఠికతరణా
భేదరహితప్రకారా, వాదవిదూరా విరించి [2]వర్ణ్యవిహారా. 396

---

1 స్ఫీతమైఁ. 2 వర్ణ్య.

మాలిని:—

అనుపమహితవిద్యావ్యక్తయోగానురక్తా
దనుజమథనలీలాస్తవ్య శాంతానుభావ్యా
జననమరణదుఃఖోత్తారి సర్వోపకారీ
సనకముఖయతీంద్రాసన్న నిత్యప్రసన్నా. 397

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున ద్రోణపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ద్రోణపర్వము, ద్వితీయాశ్వాసము.



కర భక్తాంభోధిసు
ధాకర చక్రత్రిశూలధారణచణో
భీకర నిర్భరతరకరు
ణాకరదృగ్దీప్తినికర హరిహరనాథా. 1

ద్రోణుని మూఁడవనాఁటియుద్ధము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు దనమనుమండు మృతిం
బొందుట విని ధృతరాష్ట్రుండు. 2

ఉ. చిత్తము వొక్కెడుం బురుషసింహునిఁ బౌత్రకులాగ్రగణ్యు న
త్యుత్తమతేజు భూరిగుణు నొప్పెడుమెత్తనిమేనివాని నె
ట్లుత్తలపెట్టిరో పలువు రుగ్రమనస్కులు గూడి యక్కటా
యత్తెఱఁ గెల్లఁ దేటపడునట్లుగా వివరించి చెప్పుమా. 3

వ. అనుటయు నమ్మానవపతికి సూతసూనుం డిట్లను నట్లు భారద్వాజుండు పద్మవ్యూ
హంబు సంఘటించునెడ వివిధదేశంబులరాజులు దళంబులును రాజకుమారులు
గేసరంబులును గర్ణదుశ్శాసనబహుళసేనాపరివృతుం డయి కురువిభుండు గర్ణిక
యునుం గా నభేద్యభంగి నొనర్చిన నది వలయాకారం బగుటంజేసి చక్రవ్యూ
హంబు ననం జను నమ్మొగ్గరంబు మొగంబునం దాను దర్పంబు మెఱయ నెఱ
యం బూలిచి నిలిచె మఱియు వలయునెడలకు లావై జయద్రథగురుపుత్రకృప
శకునికృతవర్మభూరిశ్రవశ్శల్యులును సీకొడుకులును మనుమలును రక్తమా
ల్యానులేపనాంబరాభరణంబులు శోభిల్లం బూలిచి నిలిచి రంత భీమసేనప్రముఖం
బైనపాండవబలంబును గదియ నడచె నందు సాత్యకిధృష్టద్యుమ్నకుంతిభోజు
లును జేకితానక్షత్రధర్మక్షత్రవర్మలును ధృష్టకేతు నకులసహదేవులును నుత్త
మౌజశ్శిఖండియుధామన్యులును ఘటోత్కచవిరాటద్రుపదులును ద్రౌపదేయ
కేకయ సృంజయసముదయంబును నుక్కునం దఱిమి యక్కుంభసంభవుం దల

పడిన నవ్వి యవ్వీరుండు వాఁడి మిగులుబలుతూపులం దనవేడిమి సూపిన నమ్మేటివిలుకాని మొగంబున నిలువ నోర్వక యాసైనికప్రకరంబు దిరుగుడువడిన వెక్కసంబును వెఱఁగుపాటును వెల్లఁదనంబునుం గదురఁ గాంతేయాగ్రజుం డూరకుండి కర్ణికారకేతుస్ఫీతుండును నుత్సాహశౌర్యసంపద్దుర్నిరీక్ష్యుండును నగుసౌభద్రుం గనుంగొని వీఁడు దక్క నొరు లీదృఢవ్యూహంబు భేదింపం జాల రని మనంబున నిశ్చయించి యక్కుమారు నుద్దేశించి. 4

సీ. ఈయొడ్డు భేదింప నే మెచ్చరము నేరమర్జునుండును నీవు నచ్యుతుండుఁ బ్రద్యుమ్నుఁడును దక్కఁ బార్థుండు మనల నుల్లస మాడకుండ నీలావుమెఱసి భేదించి మాకెల్లఁ బ్రియమొనర్పు కుమార యనవుడు నతఁ డాననాబ్జ మలర దీనిముఖంబు భేదించు తెఱంగు నా కెఱిఁగించె మాతండ్రి యేను దెఱపి

ఆ. నేయ నేర్తుఁ జొచ్చి చించి చెండాడెద, మూక లెల్లఁ జుట్టు ముట్టినపుడు వెడలు నట్టివెరవు విన దాని కేమి నా, చొచ్చు నేర్పు బలువుఁ జూడుమధిప. 5

వ. అనిన విని ధర్మనందనుండు ధనంజయనందనున కిట్లనియె. 6

క. తెఱపి గొని నీవు సొచ్చినఁ, బిఱుఁదన చొచ్చెదము రిపులు పెల్లగిలఁగ నం దఱమును మా కిది యెంతయు, నుఱుటిపరంబు దీని నొసఁగుము పుత్రా. 7

చ. అనవుడు భీముఁ డిట్టులను నర్జుననందన నీవు ముంద రి మ్మొన యొకయింత సించిన నమోఘరయంబునఁ బార్ష్ణతుండు నే నును ద్రుపదుండు సత్యకతనూభవుఁడుఁ విరటుండు నంత నం త నడరి చింతు మెల్లెడలు దారుణవిక్రమణక్రమంబునన్. 8

వ. అనిన విని యభిమన్యుం డాతనియాననం బాలోకించి. 9

చ. నను వినుఁ కీచకాంతక మనంబున ద్రోణుఁడు మెచ్చఁ జొచ్చి య మ్మొనఁ గలఁగింప కిట్లు కురుముఖ్యుఁడు ధర్మసుతుండు గారవిం చినజతనంబు నిష్ఫలము సేయుదు నే నరుఁడుఁ సుభద్రయుం దనయునిఁ గాంచి సంతసము దాల్చుట యంతయు రిత్తఁ బుత్తునే. 10

చ. ఇదె యొకపిన్న వాఁ డడరి యొక్కఁడుమూఁకలక్రందు దోలెడుం గదుపుల వెల్చుగోపకునికైవడి నంచు జనుల్ నుతింపఁ జే సెద విని మామప్రీతి విలసిల్లఁగఁ దండ్రియు సంతసిల్ల బె ట్టిదుఁ డగుకౌరవేంద్రునకు డెప్పర మయ్యెడుభంగిఁ బేర్చెదన్. 11

క. అనిన విని ధర్మసూనుఁడు, దనుఁ బ్రీతిం జూచి నీదుధైర్యము శౌర్యం బును బలమును గీర్తియు వర్ధన మొందెడు మనుడుఁ బార్థతనయుం డెలమిన్.

వ. తనసారథిం గనుంగొని మనయరదంబు ద్రోణానీకంబుపైఁ బఱపు మనుటయు నాసుమిత్రుం డర్జునపుత్రున కిట్లనియె. 13

తే. బాలుఁడవు నీవు కుంభజప్రముఖసైన్య
పతులు ప్రౌఢులు పెక్కులు బవరములకుఁ
జొచ్చి యెయ్యుఁగనిసీచేతఁ జచ్చువారు
గారు బహువిధసమరకర్కశులు వారు. 14

చ అనవుడు నల్ల నవ్వి యతఁ డాతని కిట్లను దేవయుక్తుఁ డై
యనికి బలారి వచ్చినఁ బురారిగణంబులుఁ దానుఁ బన్నినం
గినిసి కడంగి క్రీడియును గృష్ణుఁడుఁ దాఁకిన నే జయింతు మా
ర్కొని యనుచుండుదుఁ సరకుగొందునె ద్రోణునిఁ దోడియోధులన్ 15

వ. అని పలికి వానియాలాపంబు నాలంబు నేసి యభిమన్యుండు పెలుచం దతీమిన వాఁ డనుమానించుచు మనసైన్యంబునకు సమ్ముఖంబుగాఁ దేరు నడపుటయు వారిసేనయుం దోడన కడంగుటయుం గనుంగొని భారద్వాజప్రముఖయోధు లొండొరులకుం దలమిగిలి యేచి యెదుర్కొని పెలుచ నిలిచిన సంకులసమరం బయ్యె నట్టియెడ. 16

అభిమన్యుఁడు పద్మవ్యూహంబు భేదించుకొని చొచ్చుట.

ఆ. మెఱుగు మెఱిచినట్లు మెఱియంగ నరదంబు, కర్ణికారకేతుకాంతి వెలుఁగ
నంపగముల గురుని నలయించి కడచి యింద్రజునికొడుకు మొగ్గరంబు సొచ్చె.

వ. ఇ ట్లనన్యభేద్యం బగునాపద్మవ్యూహంబు భేదించి సొచ్చి సౌభద్రుండు రౌద్ర రసోల్లసితమూర్తి యై యందు మహార్ణవంబునం దిరుగుమందరనగంబుచందం బునం గాననంబునం జరియించుతీవ్రానలంబు తెఱంగునం గాలపక్వజన[1]సమాజ సంహరణక్రీడనంబు సలుపుకొలిపోలికం గేలిగతుల మెలంగి యమ్మెయి నమ్మో హరంబు ద్రిప్పుకొలిపియుం బొడిసేసియు రూపుమాపియు రణవిహారం బొన రింప నవ్వీరవరునారాచాదినానావిధవిశిఖవ్రాతంబులు హేతిసంఘట్టనంబున మండుచుఁ గరుల నుచ్చి పోవుచుఁ దేరుల విఱుచుచు హయంబుల[2]ధట్టంబుల నుఱుముసేయుచుఁ గాల్బలంబులఁ జదుపుచుఁ గేతువులం ద్రుంచుచు నాతపత్త్రం బుల నుఱుమాడుచు రథ్యంబులం గూల్చుచు సూతుల గీటడంగించుచు ధను వులఁ దునుముచు మైమఱువుల వ్రచ్చుచు భూషణంబుల డుల్చుచుఁ గరవా లంబులఁ ద్రోయుచు మేనులు సించుచుఁ దూపులు దూలించుచుఁ జేతులు నఱ కుచు సబళంబులు జడియుచుఁ దలలు చిదుముచు నంకుశంబులు రాల్చుచు నెత్తురు లురిలించుచు గండలు పెక్కుచు నెమ్ములు నలఁచుచుం బరఁగిన నమ్మొన చిక్కువడియును సుడివడియును గలంగియుఁ దొలంగియు వెఱచఱచియు విచ్చి పఱచియు దీనదశకు వచ్చినం గనుంగొని. 18

క. వీఁడ మెయిఁ గ్రీడికొడుకుం, దాఁకఁగ నీకొడుకు తలఁచి తఱిమి కవిసెఁ బే

1 సమూహంబున సంక్రీడనంబునం శ్రేణిసలుపు కూలి. 2 దట్టంబుసేయుచు.

రాకలితో నున్నహరిం, దేకువ సెడి చేరుకరిగతిం గురుముఖ్యా. 19

వ. ఇట్లు సౌభద్రుఁ జెనయం జూచుసుయోధనుం జూచి శరాసనగురుండు సైనికవరులకుం జేయి వీచి యెలుం గెత్తి. 20

క. నరసుతుఁన కర్ణ మయ్యెం, గురుధరణీవల్లభుం డకుంఠితగతి మీ
రరుగుం డేయుం డడ్డము, చొరుఁడు వెరవు లావు నెఱయ శూరత మెఱయన్.

వ. అనుచుఁ దనయరదం బద్దెస మొగంబు నేసి పురికొల్పిన. 22

ఆ. కృపుఁడు గురుసుతుండు గృతవర్మ గర్ణుండు, సౌమదత్తి శలుఁడు సౌబలుండు
పౌరవుండు మద్రపతి వృషసేనుండు, గౌరవేశ్వరుండుఁ గడఁగి రపుడు. 23

వ. అట్లు గడంగి. 24

చ. ప్రకటబలాఢ్యు లొక్కఁటఁ దిరంబయి పల్వురు వీక భూమిపా
లకునకు నడ్డ మైనఁ దవులం బడి హుమ్మని నోరికండ నాఁ
చికొనిన మ్రోఁగుచెబ్బులివిశేషము దోఁపఁగఁ బార్థుపట్టి సా
యకముల నొంచినం దెరలి రందఱు లేళులపిండునాకృతిన్. 25

వ ఇవ్విధంబున నయోధ్యవరులు విచ్చిన విల్వచ్చుకొడుకు వేర్చి యార్చిన నాచార్యుండు వీరిచేత నిలువం డని తా నరిగి యన్నరనందను నెదుర్కొనిన వారును గూడుకొని పొదివిన. 26

క. అతఁ డందఱుమార్గణములు, నతిరయమునఁ ద్రుంచుచుం దదంగముల శర
ప్రతతులు నించుచుఁ బోరఁగఁ, బతి సేనకుఁ జేయి వీచెఁ బరవస మలరన్. 27

క. మనసేన పెలుచఁ గడఁగిన, వననిధి వొంగెడువిధంబు వాసవిసుతుఁ డే
చినఁ జెలియలికట్ట లెఱుం,గును గానఁగ నయ్యె నపుడు కురువంశనిధీ. 28

వ. ఆసమయంబున. 29

సీ. రాజు గృపుఁడును భూరిశ్రవుండు మూఁడేసియమ్ములు పదియేడు గురుఁడు
వినుము వివింశతి వింశతివిశిఖంబు లాచార్యసుతుఁడు బృహద్బలుండు
నైదు నెన్మిదియును నాఱు శల్యుఁడు సప్తశరములు గృతవర్మ సౌబలుండు
రెండుబాణములు పండ్రెండుఁ దొమ్మిదియును దుశ్శాసనుండును దుస్సహుండు
తే. నేసి రర్జునసుతుమీఁద నెల్ల వారి, తనువులందును సాయకత్రయము లతఁడు
గ్రుచ్చె నశ్మకుఁ డడరినఁ గూల నేసెఁ, దురగసూతకేతనములతోడఁ గూడ. 30

దుర్యోధనప్రభృతిమహారథులు లందఱు నొక్కమ్మడి నభిమన్యువై గవియుట.

వ. ఇవ్విధంబున నశ్మకుండు వడినఁ దెరలుబలంబుల మరల నీక పురికొల్పుకొని యప్పటియాచార్యప్రభృతియోధులును నీకొడుకులలోనఁ గొందఱును గ్రందుగం దతేమి యనేకాస్త్రశస్త్రపరంపరలం బొదివిన నొదివినకినుకం గిరీటినందనుం డందఱి మేనులు నానానిశితవిశిఖవేగంబున నెత్తుట జొత్తిల్లం జేసి కర్ణుపయింగవిసి.

తే. కంకటము దూఱి యంగంబు గాఁడి పోవఁ, గూరనారాచ మేసిన గ్రుక్కె నతఁడు
లీల నట్టివ పఱపి భూపాల నీదు, సుతులవెనుకకుఁ బఱవె నుద్ధతి దలిర్ప. 32

చ. అడరి నరేంద్రకోటి నుఱుమాడఁగ నత్తఱి శల్యుఁ డెంతయుఁ
వడిఁ దనుఁ దాఁకినఁ మెఱుఁగువాలికతూపుల మార్చ వుచ్చి క
వ్వడికొడు కేచి యుద్భటరవంబున నార్చినఁ బెల్లగిల్లి న
ల్లడలకుఁ బాఱె నిల్వక బలంబులు ద్రోణుఁ డెలుంగు సూపఁగాన్. 33

వ. అప్పుడు. 34

క. సురలును సిద్ధులు విద్యా, ధరులుఁ బొగడునులివ్వఁ జూచుధరణీశులబం
ధురనుతినాదంబులు నం, బరధరణీమధ్యభాగభరితము లయ్యెన్. 35

చ. అన విని యాంబికేయుఁడు మహోద్భతవిక్రమశాలిఁ బార్థునం
దను మఱి యెవ్వ రట్టియెడఁ దాఁకిరొ నావుడు సూతపుత్రుఁ డి
ట్లను నటు లైన శల్యుఁ గని యాతనితమ్ముఁడు మేను వెంచి మా
ర్కొని పదితీవ్ర బాణములు గ్రుచ్చెఁ దదంగములం జెలంగుచున్. 36

వ. అట్లు బె ట్టేసిన వాసవికొడుకు కోపించి. 37

చ హయములఁ జంపి సూతుఁ దెగటార్చి పతాక ధరిత్రిఁ గూల్చి చా
పయుతము గాఁగ వానిఘనబాహులు రెండును ద్రుంచి యెంతయుఁ
రయమునఁ దేరు చక్కడిచి రాజులురాజతనూజులుం గడుఁ
భయమునఁ దూలిపోవఁ బటుభల్లహతిం దల డొల్ల నేసినన్. 38

వ. ద్రోణకృపద్రౌణికృతవర్మ బృహద్బలకర్ణప్రముఖయోధవరు లొండొరులఁ బోరు
వేరం బిలిచి బలంబులం బురికొలిపిన రథనేమిగజఘంటాతురంగకింకిణీస్వన
సింహనాదమేదురరోదోంతరరౌద్రంబు గా సౌభద్రుం జుట్టు ముట్టిన నతం డట్ట
హసంబు నేసి లాఘవలక్ష్యశుద్ధిచిత్రత్వదృఢత్వంబులు మెఱయఁ గృష్ణార్జునులు
గావించునేర్పు మెఱయం బోరునవసరంబున మండలీకృతకోదండుండును [1]బటు
సంధానస్ఫురితశరనికరుండును నై పరివేషవలయంబులోనం గిరణస్ఫురణదుర్ని
రీక్ష్యుండగుతపను ననుకరించుచు గుణఘోషభీషణంబుగా బెడిదంపునారసంబులు
వరఁగించి యార్చి యూర్జితగర్జితం బగుచుఁ బలుపిడుగులు దొరఁగించు
విలయకాలవలాహకంబు విడంబించుచు విజృంభించి భల్లాంజలికర్ణుర ప్రకీర్ణ
నఖర ప్రభృతిబాణవేణికావితానంబుల వెగడుపఱిచిన విచ్చినవాహినుల నిలువ
రింపనేరక నివ్వెఱపడి యాచార్యుండు సూచు చుండె నపుడు ధృతరాష్ట్రుండు
సంజయున కి ట్లనియె. 39

క. మనమున ఖేదము మోదము, వెనఁగొనియెడు మద్బలంబుఁ బీడించెడు నా
మనుమఁ డని వినికి నాతని, యనిపని యటమీఁద నెట్టు లయ్యెం జెపుమా. 40

1 బటుశరసంధానస్ఫురితకరుండును ; బటుశరసంధానస్ఫురితదశశతకరుండును.

క. అనుటయు సంజయుఁ డిట్లను, వినుము జనాధీశ యిట్లు విఱిగినసేనం
గనుఁగొని పోవఁగ నీ క,ర్జునతనయుఁడు దనరథంబు [1]చుట్లం బఱవన్ 41

వ. కొఱవి ద్రిప్పినలెఱుంగు దోఁప బొదివి పోనీక పీనుంగుపెంటలు నేసిన నప్పు డక్కుమారు నాలోకించి విశాసభాసితవదనుం డగుచు గురుండు [2]గురుపతినెఱును దాఁకఁ బలుకవలయు ననుతలంపున నతండు వినుచుండం గృపాచార్యుతో ని ట్లనియె. 42

ఉ. తమ్ములు నన్నలుం జెలులుఁ దండ్రులు మామలు భృత్యులుం బ్రమో
దమ్మునఁ దేల నిట్లు వడిఁ దాఁకెదునే విజయాత్మజుండు ఘో
టమ్ములుఁ గుంజరమ్ములు బడల్పడఁ దేరులు నుగ్గు గాఁగ నా
నమ్మినయోధవీరులు వినాశము భంగము నొంద నొక్కఁడున్. 43

ఆ. అనిన వెలుకఁ బొఱి యతిదీన మగునాన,నమున నవ్వు గానినవ్వు నెఱయ
సౌమదత్తికిర్ణశల్యాదు లగుయోధ,జనులతోడ నిట్టు లనియె విభుఁడు. 44

చ. పలుకులు వింటిరే ధనువు వట్టెడివారికి నెల్ల నొజ్జ దో
ర్బలవిదితుండు గుంభజుఁడు బాలుని నొక్కరుఁ జంచలాత్ము వెం
గలిఁ గడుఁ బెద్దఁ జేయుచుఁ బొగ డ్తకుఁ జొచ్చె నితండు నొంపఁగాఁ
దలఁపఁడు వీనిఁ బొర్థునకుఁ దాఁ గడుఁ గూర్చుట నెంత త్రుల్లినన్. 45

చ. గురునియుపేక్షఁజేసి తనకుఁ [3] సమరోద్ధతి సెల్లె దాని నీ
వెరవిఁడి గాన లేఁడు దనవీరమ కాఁ గొని విష్టపీఁగెడుం
బొరిగొనుఁ డందఱుం గడఁగి పోవఁగ నీక దృఢాస్త్రశస్త్రని
ష్ఠురపరిపాతనోగ్రముగఁ జుట్టును ముట్టి చలం బెలర్పఁగన్. 46

వ. అనిన విని వార లందఱు నవ్వాసపౌత్రుం బొదువం బోవ నవ్వీరుల వారించి దుశ్శాసనుం డి ట్లనియె. 47

చ. ఇనుఁ గబళించురాహుక్రియ నే నొకరుండన పోయి పార్థపు
త్రునిఁ బరిమార్తు నీతఁడు మృతుం డగు టెప్పుడ విన్న ఁగేశవా
ర్జునులును బిట్టు సత్తు రతిశోకభరంబునఁ జేసి యంతతో
మనపగ దీఱు: దీవ్ర మగుమద్బుజదర్పముసొంపు సూడుఁడీ. 48

దుశ్శాసనుఁ డభిమన్యుతోడం బోరి పాఱి పోవుట.

వ. అని పలికి యార్చి యమ్ములు నిగిడించుచు ధనంజయతనయుం దాఁకిన నతండు షడ్వింశతిసాయకంబులు దనువునం జొనిపినం గనలి దుశ్శాసనుండు శరాసార ఘోరంబుగాఁ గవిసినం గిరీటికొడుకునుం బేర్చి పెనంగ నయ్యిరువురకరలాఘవ శరలాఘవప్రకారంబులు రథచిత్రప్రచారంబులుఁ జూప అగ్గించి రప్పు డగ్గలిక సొంపున సుభద్రాసూనుండు నీసుతువిల్లు ద్రుంచి భల్లంబుల మేను సెక్కి-

1 చుట్టుం బఱపున్. 2 గురుపతికి నెఱును.

స్రుక్కించి యతనితో ని ట్లనియె. 49

చ. అనఘుని ధర్మనందనుని నాసభ నమ్మెయి నీవు నొవ్వఁ బ
ల్కిన ఫల మందఁ జేసెదఁ జలింపక యించుకసేపు నిల్వుమీ
నిను లఘుచిత్తుఁ గూరు నవినీతు మదాంధునిఁ ద్రుంచి నన్నుఁ బెం
చినగరువంపువాఁడండ్రులకుఁ జిత్త మెలర్ప ఋణంబు దీర్చెదన్. 50

క. అని యతనిజత్రుదేశం,బున నొకవాలమ్ము వఱిమునఁ బెక్కును గ్రు
చ్చినఁ దెల్లియెన్నఁడో చ,చ్చినయట్లు రథంబుమీఁదఁ జేడ్పడియుండెన్. 51

వ. ఇట్లు మూర్ఛిల్లిన దుశ్శాసను తేరు సారథి దొలంగఁ దోలుకొనిపోయె నంతకుమున్న
కౌంతేయులు సౌభద్రుండు సొచ్చినపథంబున నాపద్మవ్యూహంబు సేనాసందోహ
సహితులై చొచ్చి యెడనెడ నడ్డపడుసైన్యంబులతో సంగరంబుసేయుచు నక్కు-
మారుం దల లెత్తి చూచుచు నతం డరిబలంబులం గలంచుటకు సంప్రీతు
లగుచుఁ దోఁతెంచువారు ముందట దుశ్శాసనుండు భంగపడుట గనుంగొని
పొంగి యార్పులు నింగి ముట్ట నయ్యభిమన్యు ననేకభంగులం బ్రశంసించుచుం
దఱిమి రట్టియెడ. 52

సీ. రాధేయుఁ జూచి రారాజు దుశ్శాసనుఁ డభిమన్యుచే నొచ్చె నకట కంటె
యనవుడు నతఁడు సేనాన్వితంబుగ నక్కుమారుపై నడర నవ్వీరుఁ డేచి
ముందటిమూఁకల ద్రుందించి కదిసి డెబ్బదిమూఁడుదూపులఁ బటురయమున
నొంచిన రక్తాననుం డయి దివ్యాస్త్రజాలంబు వఱపునాజామదగ్న్య
తే. శిష్యుభుజవీర్యశౌర్యవిశేషభంగి, సరకుగొనక యబ్బాలుండు సమదలీలఁ
బెనఁగ నయ్యంగరాజు డస్సిన నెఱింగి, యతనితమ్ముఁ డయ్యర్జునసుతుని దాఁకి.

చ. హయములమీఁద సూతులయి నాతనియంగములందు నస్త్రసం
చయ మడరించినం గమలచారుముఖంబున నెట్టనవ్వు చె
న్నయి విలసిల్ల భల్లమున నన్నరసూనుఁడు ద్రుంచె విద్విష
ద్భయదవిలాస[1]బాహుసముదగ్రత వానిశిరంబు గ్రక్కునన్. 54

ఉ. ఇమ్మెయిఁ దమ్మునిం దునుముసేపు గనుంగొని మోహటించి శీ
ఘ్రమ్మునఁ బెంపఱిం దోలఁగఁ గర్ణుఁడు పెక్కుబలంబు లప్పుడో
క్కుమ్మడిఁ ద్రోచి యుద్ధతమహోదధిఁ బోలఁగ మందరమ్ముచం
దమ్మున నొప్పె నుద్భటవిధస్ఫుటణుం డగుపార్థపుత్రుఁడున్. 55

వ. ఇట్లు మూఁకలం గలంచి. 56

క. పెస రాధేయునితోలఁగిన, దెసకుం జనుటయు నతండు ధృతిసెడి వికిఁగెం
[2]బస పొడవడఁగఁగఁ బెఱయో,ధసమూహము వాతె ధరణితల మద్రువంగాన్.

వ. ఇవ్విధంబున సైన్యంబులుం దారును బఱచుదోరలం జూచి యాచార్యుండు. 58

1] శేఖగముదగ్రత. 2 పస మఱి పడఁకఁగ నెఱయో.

చ. నిలు నిలు కర్ణ యోకృపుఁడ నీ విటు లేల [1]కడంక దక్క సౌ
బల ధృతి దూల నేమిటికి బాష్లిక యి త్తఱిఁ గౌరవేంద్ర నీ
బలముఁ జలంబుఁ జూపి నిలుపం దగు నేనల నంచుఁ బెక్కు భం
గులఁ బురికొల్ప నెవ్వరును గో ల్తల నేయర యేమి సెప్పుదున్. 59

వ. ఇట్లు ప్రళయసమయధారాధరస్ఫీతనిర్ఘాతచ్ఛటాభీలం బగునబ్బాలునిబెడిదంపు టంపఱ సైరింపం జాలక నీబలంబులు వాఱిన నక్కుమారకంఠీరవుండు సింహ నాదంబు నేసి శంఖంబు వూరించి గుణంబు సారించి యనికిం దనివి సనక వెనుకం దవిలి వట్టియడవి ముట్టి యేర్చుకార్చిచ్చుచందంబునం జతురంగబలంబులం బారి సమరినం దేరులు నలియం ద్రెళ్లినశుండాలంబులును గాలుబలంబుల పీనుంగు పెంటలమీఁద [2]నూఁదుకొనం గూలినఘోటకంబులును గుట్టపుటట్టల రాసులు మూసికొని యఱవఱ లైనయరదంబులును గరటికళేబరంబులు వొదవినం గాలుగాలం బెనఁచుకొని పడి యున్నసుభటసమూహంబులును గంకణాంగద కాంతంబు లైనకరకాండంబులగములును ముసుంగువడ డొల్లిన సకుండలమస్త కంబులును వీరకటకంబులు మెఱయఁ జిక్కువడి యున్న చరణంబులును గ్రిందు పడం దొరఁగినగాత్రఖండంబులును దునియ లైనధను రాదిహేతివ్రాతంబులపైఁ బొడవు సెడక బాహువులతోడం బొలుచుకృపాణప్రముఖప్రహరణంబులును గొడుగులకుప్పలును జామరంబులప్రోవులును సిడంబులతిట్టలును నయి సంగరాం గణంబు ఘోరభంగి యయ్యెనప్పుడు గగనమధ్యభాగంబున భాసమానుం డయిన మార్తాండు రెండవమూర్తియుంబోలె నయ్యేకవీరుండు వెలిం గె ననవుడు నాంబికేయుండు సంజయున కి ట్లనియె. 60

ఆ. పోలుఁ డొంటి యిట్లు పలువురతోడఁ బో, రంగఁ జూచుపాండురాజతనయు
లందుఁ దోడుపడుటకై యొకరుండును, గడఁగ కునికి కేమి కారణంబు? 61

వ. అనవుడు సంజయుండు. 62

పద్మవ్యూహంబు సొచ్చుపాండవులకు సైంధవుం డడ్డపడుట.

చ వినుము నరేంద్ర పాండవులు విక్రమదుర్దముఁ డైనపార్థనం
దనునకుఁ దోడ్పడం గడఁగి దంతితురంగరథోత్కరంబులం
దునుముచు సత్వరస్ఫురణఁ ద్రోచిన సీపెనుమూక పాయవి
[3]చ్చి నిలిచి చూచుచుండె నవిచేష్టితు లైరి బలాధినాథులున్. 63

వ. పాంచాల యాదవ పాండ్య కేకయ మాత్స్యప్రముఖమహానీయసైన్యంబులతో న ట్లురవడించిన నయ్యుధిష్ఠిరుం డనుమహావాయువునకు జయద్రథుం డద్రియ పోలె నడ్డపడియె నని చెప్పుటయు విస్మితుం డగుచు వైచిత్రవీర్యుం డతని కి ట్లనియె. 64

చ. తనయునిమీఁదికూరిమి నుదగ్రత సేనలతోడఁ బాండునం

1 కలంకె దిందు సౌ, బల. 2 నూఁడుకొనం. 3 చ్చిన నలిఁ బొచ్చి రప్పు డవిచేష్టితు.

దనులు రయంబుమై నడరఁ దా నొకరుండ భుజాబలంబు నే
ఘనఁ గుదియించెనే యతఁడ పో కురుసేనకు మేటి సింధురా
జున కది యేమహాతపముసొంపున నత్తఱి సంభవించెనో. 65

వ. అనిన విని సూతసూనుఁ డమ్మానవపతి కి ట్లనుఁ బొండవు లరణ్యంబున నున్నఁ డతండు ద్రౌపదికితంబున భీమసేనుచేత భంగపడి సంతప్తచిత్తుం డై చిత్త జారాతి నారాధించిన నతనిగరిష్ఠనిష్ఠాతిశయంబునకు భక్తవత్సలుం డగునప్పర మేశ్వరుండు ప్రీతుం డై పొడసూపిన జయద్రథుండును గౌంతేయుల నివారించునట్లుగా వరం బొసంగవలయు నని విన్నవించిన నద్దేవుండు (నర్జునుండు దక్కఁ దక్కినవులవురు) పాండవులు సీచేత నివారితు లగుట యొక్కదివసంబునం గలుగుఁగాక యని పలికి యంతర్హితుం డయ్యె నది కారణంబుగా నట్టిగౌరవం బారథికవరునకు దొరకొనియెఁ దత్పరాక్రమంబు తెఱుం గెఱింగించెద నాకర్ణింపుము. 66

సీ. సింధుదేశోద్భవస్థిరవాహనంబులఁ బూనినయరదంబు పొలుపు మిగుల
రత్నమయోగ్రవరాహధ్వజంబు నభస్థలిఁ జంచలప్రభల మెఱయ
సాంద్రచంద్రాతపసదృశ మై యుజ్జ్వల చ్ఛత్రచామరములచాయ నిగుడ
వజ్రముక్తాఫలవ్రజకిరణావళి కలితభూషణములు వెలుఁగుచుండఁ
తే. జిత్తమున వరగర్వంబు చిగురులొత్తఁ, బొండుపుత్రులదుర్దాంతబాహుబలము
మొనలపెల్లును సరనుగాఁ గొనక యేచి, యార్చి వారికి నీయల్లుఁ డడ్డపడియె. 67

వ. ఇవ్విధంబున నడ్డపడి సాత్యకిని సాయకత్రయంబుననుు భీమసేనుని బాణాష్టకంబునను ధృష్టద్యుమ్ను ని నిరువదియమ్ములను విరాటుని శిఖండిని బదిపదితూపులను బొంచాలపతి నేడింటను ద్రౌపదేయులం బదియేనింటను గేకయుల నిరువదేనింటను ధర్మసూను సప్తతిశరంబులను నేసి యాసేన నానాస్త్రంబులం గప్పె నప్పు డప్పాండవాగ్రజుం డతనికోదండంబు దుండంబులు సేసిన నాసైంధవుం డొండువింట మంటలుం బోనిమార్గణము లమ్మనుజపతిమీఁదను దదనుచరుల యంగంబులందును బరఁగించినం బవనతనయుండు దలకడచి రభసంబున. 68

క. భల్లములు మూఁట గొడుగును, విల్లును బడగయును ద్రుంప వేఱొకవిలు నీ
యల్లుఁడు గొని భీముగొడుగు, విల్లును బడగయును ద్రుంచి విరథుం జేసెన్. 69

వ. ఇట్లు వికలసాధనుం డై. 70

సీ. అనిలసుతుండు సాత్యకితేరిమీఁదికిఁ నరిగిన నీసేన యార్చుటయును
సైంధవుపై వారిసైనికో త్తము లనేకాస్త్రముల్ వఱపిన నతఁడు వాని
మరలింప మున్న భీమన్యుచేఁ గూలినరథదంతిహయభటరాజికతన
నతివిషమం బైనయానేల నవిహతగతి నరదంబులు [1]గ్రందు పఱపి

ఆ. వారు సేసి రాహవము దాని కోర్చి యం,దఱును దమక తమక తనిసి వెనుక

1 గ్రందఁ బఱపి.

కొదుఁగునట్లు గాఁగ నుజ్జ్వలశరనికా,యములు గురిసె నాజయద్రథుండు. 71

వ. ఇత్తెఱంగున సింధురాజు పాండవుల వేడిమి యుడిపిన నుభయపార్శ్వంబులకు మున్ను దొలంగి యున్ననీబలంబులు గోల్తలసేసి యక్కాంతేయసైన్యసంతానంబుతోఁ దలపడినం బోరు ఘోరం బయ్యె నక్కడఁ గుంభసంభవప్రయత్న విశేషంబునం జేసి వాహిని మగుడ నడరి యభిమన్యుం బొదివిన నక్కుమారుండు నుక్కునం గడంగి. 72

క. అభిముఖసంపృక్తము లగు, నిభతురగస్యందనంబు లిలఁ గూలఁగ నం
క్షుభితుం డగువృషసేనుఁడు, రభసంబున నతనిఁ బటుశరంబుల నొంచెన్. 73

వృషసేనుం డభిమన్యుం దాఁకి మూర్ఛితుం డగుట.

ఉ. నొంచినఁ గెంపుసొంపునఁ గనుంగవ యొప్పఁగ సూతుఁ ద్రుంచి విల్
ద్రుంచి తురంగవక్త్రములఁ దూపులు నించి యలంచి మేను నొ
ప్పించినఁ దేరితోడ నఱపీనుఁగు నీడిచికొంచుఁ బాఱె నే
నాంచలభూమికిం బెలుచ నత్తురగంబులు విహ్వలంబు లై. 74

వ. ఇట్లు వృషసేనునరదంబు పఱచినతెఱపిన యభిమన్యుండు నిజస్యందనంబు పఱపించినం బటుసంరంభంబున నెదురొక్కని. 75

ఆ. శౌర్యధుర్యుఁ డగునసాతిభూపతి పట్టి,శితశరంబులేయ నతఁడు దొడ్డ
నారసమున వాని [1]నలిఁ దూల నేసినఁ, గూలి పెలుచఁ దన్ని కొనుచుఁ జచ్చె. 76

క. చచ్చినవసాతిఁ గనుఁగొని, యచ్చటిభూపతులు పెలుచ నడరుటయును వి
వ్వచ్చుకొడుకు కోపించినఁ, జిచ్చు మిడుతపిండు నేర్చుచెలువము దోఁచెన్. 77

వ ఆసమయంబునం జేడ్పడి నీసేనలు దీనదశకు వచ్చిన నానాదేశాధీశులు పరస్పరాహ్వాననాదంబులు సింహనాదంబులు శింజినీస్వనంబులుం జెలంగ ధనంజయతనయుపై నొక్కుమ్మడి నురవడించిన నయ్యతిరథవర్యుండు లేళ్లగమిం గనిన బెబ్బులియుబ్బు దోపఁ నలిరేగి యందఱ నుఱుమాడిన నంగకంబుల వివిధఖండంబుల కేంపునను గరితురగనరశవంబులవికృతాకారంబుల నాయుధంబుల మెఱుంగుల నాభరణంబులతఱచునం దత్ప్రదేశంబు దారుణప్రియదర్శనం బయ్యె నప్పుడు దెరలిన మూకలు దన్నుఁ జేజే చూడనుం జాలక యంతంత వెచ్చవడిన నాగుంపులకుం గవిసి నిలింపపతిమనుమండు సత్యశ్రవగ్ప్రభృతిభూపాలలోకంబు జములోకంబున కనిచినం జుట్లనుండి చూచుమానధను లగుమానవపతులు నేన నేన యని కడంగి యక్కుమారునిమీఁద నుఱికి పెను జోఱు మొగంబునం బడిన చిఱుచేపతండంబులచందంబున దావానలంబు దఱియం బొఱిసమృగకులంబు చాడ్పున సముద్రంబు సొచ్చినయేఱులచందంబున నతనియంద డిందిన. 78

ఉ. అచ్చట సైన్య మంతయు భయాకులతన్ నలుదిక్కులన్ వెస

1 నట్టఱ్ఱు నేసినఁ; నదరంట నేసినఁ; నాఁటంగ నేసినఁ.

విచ్చిన శల్యనందనుఁడు వీనికి నోడఁగ నేల మీకు నే
వచ్చితిఁ బట్టి తెచ్చెద నవారణ బెట్టు పెనంగెనేనియుం
జచ్చు మదీయభూరిభుజశక్తి గనుంగొనుఁ డంచు నుద్ధతిన్. 79

వ. రుక్మరథుం డనువాఁడు పాండుపౌత్త్రుం దలపడి తొమ్మిదియమ్ము లురమ్మున భుజ
మ్ముల రెండును నాఁటించి వెండియు నేయం గడంగునెడ నాసుభద్రాసూనుండు.

ఆ. శరముతోడనొక్కకరము చాపముతోడ, నొకటి బొమలు గదిసియున్న యుగ్ర
రేఖతోడఁ దల ధరిత్రిపైఁ బడ నేసె, రయము మెఱయుఁ బటుశరత్రయమున 81

వ. ఇట్లర్జునపుత్త్రుండు చిత్రకౌశలంబు సూపిన. 82

ఆ. రుక్మరథుఁడు వడిన రోషాత్తచిత్తుఁ లై, యతనిచెలులు పలువు రవనిపతులు
గవిసి రపుడు తేరుగములతోఁ వడి భవత్పౌత్రుమీఁద నీదుపుత్రు లలర. 83

క. అమ్మనుజవిభులబహుళశ, రమ్ములచే సూతకేతురథరథ్యసమే
తమ్ముగఁ బొదువం బడుతన,తమ్మునిసుతుఁ జూచి పతి ముదమ్మునఁ దేలెన్. 84

వ. ఇట్లభిమన్యుండు మడిసెనకాఁదలంచి దుర్యోధనుండు సంతోషింప నాసౌభద్రుండు
భద్రగజంబు బరిగోలలపోట్లం గనలుకైవడిం గినిసి గాంధర్వి యైనమాయ
గావించె నది దొల్లి ధనంజయుతపంబునకుం బ్రియం బంది తుంబురుప్రభృతు
లొసంగినట్టిది దానంజేసి యమ్మానవనాథులయాలోకనంబులకుం బెక్కురథమ్ముల
వారు దమ్ముఁ బొదివికొని యనేకాస్త్రశస్త్రంబులు ప్రయోగించినచందంబు దోఁ
చిన వారు వెగడుపడి చూచుచుండ నతండు మండలప్రచారంబులం దేరు మెఱ
య మెఱుంగువాలమ్ములం గూలనేసియు వెడందతూపులం ద్రుంచిపడవైచియు
బడలువఱచిన నన్నరపతులు నఱుకుడు వడినయెలమావిజొంపంబులచందంబగు
టయు నుబ్బు దక్కి నెక్కసంబును వెల్లఁబొటునుం గదిరి యక్కురువిభుండు దన
కొడుకు కడిమి సైరింపం జాలక యతనిపై నడరి కొండొకసేపు గన్ను లపండు
వుగా భండనంబు నేసి సంరంభవిజృంభితుం డగునవ్వీరవరువిశిఖవేగంబునకుం
గాక విముఖుం డయ్యె ననిన విని యాంబికేయుండు సంజయున కిట్లనియె. 85

ఉ. ఇమ్మెయి బాలుఁ డొక్కరుఁడ యిందఱఁ దోలి వధించె నన్న నే
నమ్మగ నేర నయ్యెద వినం గడు నక్కజ [1]మట్టు లేల చి
త్తమ్మున సంశయింప విను ధర్మమధర్మము నోర్వ కున్నె క
య్యమ్ము తెఱంగు సెప్పు మెటు లయ్యెఁ బదంపడి సూతనందనా. 86

వ. అనిన నమ్మనుజవల్లభునకు సంజయుం డిట్లను నట్లు వెక్కండ్రు రాజులు సచ్చుట
యును సుయోధనుండు దెరులుటయును గని భవత్కుమారవర్గంబును దోడి
యోధవరులును మేనులు సెమర్ప మొగంబులు వెలువెలంబోఁ నోల్లెండం
గాళ్లు వడంక నలుదిక్కులుం జూచుచు ధృతి[2] పెరిగి పోయిన వెఱచఱచి వితేగి

1 మంతవట్టు చి, త్తమ్మున. 2 దఱిగిపోయి వెఱచఱచి పఱచి రప్పుడు.

రప్పుడు మగుడం గొల్తల నేసి కురువిభుండు గురుపుత్రకృపకర్ణకృతవర్మబృహద్బలసౌబలసమేతంబుగా సౌభద్రు నెదురొక్కినన నతండు గెలుపునుబ్బునం గొండుక పెద్ద యనక పిడుగుచందంబునఁ గర్జిలి యుఱికిన నయ్యురదంబుల తండంబులు లేటమొగంబు వడియె నట్టియెడ. 87

దుర్యోధనపుత్రుం డగులక్ష్మణకుమారుం డభిమన్యునిచేఁ జచ్చుట.

చ. అదలిచి లక్ష్మణుండు విజయాత్మజుఁ దాఁకినఁ జూచి యుమ్మలం
బొదవఁగఁ బుత్రుఁ బెట్టి చన నోపక క్రమ్మఱురాజుఁ గాంచి యం
బుదములు గొండవై నడరుపోలిక నన్నరుపట్టి నందఱుం
బొదువ నతండు ఘోరశరభూరిసమీరమునం దెరల్చుచున్. 88

క. కదిసినలక్ష్మణునిం బులి,కొదమను సింగంపుఁగొదుమ గొదగొనులీలం
బొదువుగతిఁ గిట్టి మోదము, మదము నెలర్పంగ నింద్రుమనుమఁడు గడిమిన్. 89

చ. ఉఱక యురంబు బాహువులు నొక్కొకయమ్మున నొవ్వ నేసి నీ
వెఱఁగి యెఱింగినఁ దొడరి తెక్కఁడ బోవఁగ వచ్చు నంచు నే
డ్రెఱుఁ దలఁ గుండలస్ఫురితదీప్తులతో నిల డొల్ల నేసె నం
దఱుఁ బతియుం గనుంగొనఁగ ధైర్యరవంబు సెలంగ నేసలన్. 90

తే. మిడుకఁ మిడుక నిత్తెఱఁగునఁ గొడుకుఁ దునిమి
యక్కుమారుండు మెఱయుట నడలుఁ గనలుఁ
గడలుకొనుమదితోడ నీకొడుకు వీని
నొంపుఁ డందఱుఁ బైపడి చంపుఁ డనుడు. 91

క. కృతవర్మయుఁగృపుఁడు గురుఁడు,నతనిసుతుఁడుఁగర్ణుఁడును బృహద్బలుఁడునుభా
సితశరములు గురియుచు న,చ్యుతునల్లునిఁ బొదివి రొక్కయుమ్మడిఁ బెలుచన్. 92

క. అతఁ డందఱవిశిఖంబులు, వితథమ్ములు నేసి వారి వెగడుపఱిచి యు
ద్ధతి సైంధవుపోరెడునెడ, కతిరయమునఁ దేరునడపునాసమయమునన్. 93

వ. నిషాదులు గళింగులు గజబృందంబులతో నడ్డపడిన నయ్యతిరథసింహుండు దరువాయి గొని తునుమాడ నెప్పటియోధవీరు లెయిది పెక్కాఁబోతు లొక్కపులిం జుట్టుముట్టినచందంబునం బొదివి పెనంగ నాజయద్రథుండును బొండవబలంబులం ద్రోచి రాసీక రభసాతిశయఘోరంబుగాఁ బోరు చుండె నక్కుమారుండు గురుం బంచాశద్బాణంబులను గృతవర్మ నశీతిసాయకంబులను గురుతనయుదశ విశిఖంబులను గర్ణు నొక్కబలునారసంబునను స్రుక్కించి కృపుని విరథుంజేసి బృహద్బలుమేన ముప్పదినారసంబులు నాటించి వారలకు బొసట యయి కదిసిన సైనికులం జెక్కుతెఱంగులతూపులఁ బెక్కువఱిచి యుక్కునం గ్రోధలిప్తబృందారకు లనురాజులను రూపడంచె నప్పుడు శారద్వతుండు దేరాయితంబు నేసి

కొని కడంగి తోడియేవురం గూడుకొని యాక్రీడికొడుకుమీఁద మార్గణపరం పరలు వరఁగింపం బెరిఁగినదర్పంబునం గసిమసంగి యతండు నొప్పింపం బెఱ వారు బీఱువోవ బృహద్బలుండు బిట్టు గవిసి నిశితశరంబులు నిగిడించిన నన్నర నందనుండు. 94

ఉ. చాపముఁ గేతువుం దనిమి సారథి నశ్వములక్ వధించుడుం
గోపమెలర్ప ఖేటకముఁ గ్రూరకృపాణముఁ గొంచుఁ దేరు సా
టోపత డిగ్గి వే కవియుడుం బటుభల్లహతిం గృతాంతనే
వాపరుఁ జేసె హృత్పుటము వ్రచ్చి బృహద్బలు భూరిదోర్బలున్. 95

వ. ఇ ట్లింద్రపౌత్రుండు గోసలేంద్రునిం దెగఁ జూచినఁ జూచి యేచి తదీయబంధు భూపతు లొక్కమొగి నురవడించిన నతండు వారలయేపు మాపి కర్ణుండు డాసినం గర్ణోపాంతంబు గర్ణికానారాచంబుల నొప్పించె నయ్యిరువురు నొండొరుల మేనులు నెత్తురుల జొత్తిల్లం జేసిన సంధ్యాసమయసూర్యబింబప్రతి బింబంబులుం బోలెఁ బొలిచి రాసమయంబున సూతనందసునాయంకు లార్వురు గర్వంబునఁ దన్నుం గదిసినం గవ్వడికొడుకు చిత్రవధవిహారంబు సలుపునప్పుడు కుంభసంభవప్రభృతిరథికవరులశరంబులు మగిడించుచు వారిపైఁ దూపులు నిగి డించు చునికి యద్భుతం బయ్యె నట్టియెడ. 96

తే. మగధపతిసూనుఁ డైనయశ్మంతకుండు
బాలుఁ డయ్యును బ్రౌఢదోర్బలము మెఱయఁ
దాఁకుటయు సూతుతలయు రథ్యములతలలు
నతనితలతోన యభిమన్యుఁ డవనిఁ గూల్చె. 97

వ. ఇట్లు పూర్వవైరంబు దలంచి తలపడినమాగధకుమారు నవలీల నేలం గలిపి సింహ నాదంబు నేసినం దత్సంరంభంబు సైరింపం జాలక దుశ్శాసనసూనుండు సరభ సంబుగాఁ గవిసి ఘోటకంబుల నంబకచతుష్టయంబునను సారథి నొక్కనార సంబుననుం దదీయతనువు పదిబాణంబులను బెలుచ నొప్పించినం జంచదరుణ కమలచారువిలోచనుం డగుచు సౌభద్రుం డతనిఁ బ్రదీప్తసప్తనారాచనిపాత పీడితుం జేసి డగ్గఱి. 98

ఉ. ఇంతకు మున్న సీజనకుఁ డెంతయు నోటఱి పాఱె నీవు నా
పొంతకు వచ్చి తింక నెట వో నగు నం చొకదొడ్డనారసం
బెంతయు బెట్టిదంపునడి నేయుడు ద్రోణసుతుండు దాని నిం
తింతలు సెక్కఁ జై యిలపయిం దొరఁగఁ వెస నేసె నేసినన్. 99

తే. అతనిదిక్కును జూడక యతఁడు రయము
మెఱసి నీపౌత్రుచాపంబు నఱికి సూతుఁ
గూల్చి యాఅమ్ము లురమున గ్రుచ్చుటయును

నొండుదేరిపై కబ్బాలుఁ డుఱికె నధిప. 100

వ. అంత నపరాహ్ణం బయ్యె నాసమయంబున శత్రుంజయుండును జంద్రకేతుండును సువర్చసుండును సూర్యభానుండును మేఘవేగుండును మొత్తం బై తాఁకిన ధనం జయతనయుండు మేటిమగ లగునమ్మహీశులమేనులు నానాస్త్రంబుల ననేకఖండం బులు గావించి గాంధారపతి సేరినం గ్రూరనారాచజాలంబుల జర్జరితశరీరుం జేసి దుర్యోధనుదెసకు నడరుటయు నంగపతి యాచార్యున కిట్లనియె. 101

క. చండగతి వీరరథికులఁ, జెండుచు నేతెంచి రాజుఁ జేరెడు సౌభ
ద్రుం డిట్టులు నీ కూరక, యుండ నగునె ప్రతివిధాన మొనరింపు తగన్. 102

క. అని పలికి పతికి నడ్డము, సనుటయు గురుఁ డచటియోధచయముం గలయం
గనుఁగొని యభిమన్యుఁడు న,ర్జునుఁడును నని నొక్కరూప చుండీ తలఁపన్. 103

వ. చూడం బిన్నవాఁడు గాని యలంతులం బోయెడువాఁడు గాఁడు మన మంద అముం గూడికొని యొక్కపెట్ట యక్కుమారుపై నురవడింప వలయు నని పురి కొలిపి బరవసంబునేసె నప్పు డప్పాండుపౌత్రుబాణంబులం బీడితుం డై సూత పుత్రుండు గుంభసంభవు నాలోకించి నాదెస సూడుము వీడు నొప్పించె నిలువం దగు నెల వగుట నసము డింపక [1]యీల గఱచుకొని యున్నవాఁడ గాండీవిఁ గలనం గదిసి యెఱుంగుదుమకాదె యతనిచే యింతబెట్టిదంబు గా దని చెప్పిన విని యల్లన నగి యతం డతని కిట్లనియె. 104

సీ. కవచధారణ మనుఘనవిద్య గవ్వడి కే నెఱింగించితి నితఁడు దాని
నేర్చుట నీతని నెట్టన నొప్పింప శక్యంబుగాదు వంచన గుణంబు
నఱికంగఁజాపంబు విఱుగనేయఁగ ఘోటకములఁజంపఁగసూతు సమయఁజేయ
నగుఁ జాలు దేని నీ వట్లు నేయుము చేతధనువుండ నవ్వీరుఁ జెనయ వశ మె

ఆ. దేవతలకు నైనఁ గావున నొక్కఁ డై, విల్లు ద్రుంచి తఱిమి విరథుఁ జేసి
చూచికొంద మలవుచొప్పునఁ దెగునె యీ, రథికవరునిపటుపరాక్రమంబు. 105

కర్ణుడు మొదలగుయోధులు వంచనచే నభిమన్యుని విరథుఁ జేయుట.

చ. అన విని సూతసూనుఁడు భయం బెదఁ గూరినవాఁడపోలె నై
వెనుక కొదింగి యారథికవీరుపిఱందికిఁ జుట్టి వచ్చి వం
చనకు సహాయు లై యచటిసైనికు లన్నరపుత్రు బిట్టు మా
ర్కొని పెనఁగంగఁ జేరి యలఘుప్రదరంబున విల్లు ద్రుంచినన్. 106

వ. ఆలోన. 107

క. గురుఁ డశ్వంబులఁ గూల్చెను, సరభసముగఁ గృష్ణుఁడు సంపె సారథి నమ్మై
నరసుతుఁ డనాయుధుండును, విరథుండును నగుట సూచి వెఱవేది వడిన్. 108

క. శకుని కృతవర్మ శల బా,హ్లీక గురుసుతు లాదిగా ననేకు లడరి య

1 యీలు గఱచుకొని; యవుడు గఱచుకొని.

స్త్రకలాపంబుల శస్త్ర,ప్రకరంబుల నొంచి చిక్కువఱచి యలఁచినన్. 109

క. వాలును బలకయుఁ గొని య,బ్బాలుఁడు రయమార గగనభాగంబున కు
స్మీలితధృతిసారుం డై, లీల నెగసి పోయె మండలీభూతగతిన్. 110

క. తనవిద్యకలిమి వినతా,తనయునిభంగిం జరింపఁ దమతమ యైఁ దెం
పున నుఱుకు ననుతలంపున, మనయోధులు భయముగొనిరి మనుజాధీశా. 111

చ. ఎడగని వాలు బల్లెమున నేసె నెసం దునియంగ ద్రోణుఁ డ
ప్పుడు శకలంబు లై పలక భూమిపయిం దొరఁగంగఁ జేసె నె
క్కుడుపడిఁ గర్ణుఁ డాశిశు వకుంఠగతిం దనతేరిమీఁద నొ
ప్పెడుఘనచక్రముం గొని యుపేంద్రుఁడు లీల నటించుచాడ్పునన్. 112

వ. సంరంభవిజృంభితుం డై. 113

సీ. నెత్తుట జొత్తిల్లి నెఱసినయలుక నుగ్రం బైనవదనంబు కాంతి పరఁగఁ
గౌరవసైనికోత్కరమున కతిభయదం బగుసింహనాదంబు సెలఁగ
నింగికి నిగుడురథాంగరోచులు మణికింకణద్యుతులతోఁ గలసి వెలుఁగ
సిళ్లు సూపినగంధసింధురం బనురేఖ దలఁపించుపటుగతి చెలువు మెఱయఁ

తే. గుంభసంభవుఁ డున్నదిక్కునకుఁ గవిసి, యడ్డపడునేనఁ జించిచెండాడునక్కు
మారవరు మేనియొప్పును మగతనంబుఁ, జలము బలముఁ గీర్తించె నిర్జరగణంబు. 114

వ. అట్టియెడ. 115

తే. శకునికృతవర్మకృపకర్ణశల్యముఖ్యు, లైనయోధులు పెక్కండ్రు రక్షలదిశలఁ
బొదివి యతనికరంబునఁబొలుచుచక్ర, మలఁతితునియలుగానేసిరాగ్రహమున. 116

వ. ఏసిన నతండు రయంబున. 117

క. గదగొని యశ్వత్థామం, గదియుడు దంభోళికోదమగైవడి మెఱుఁగుల్
వొదలించుచానిఁ గని కడు, బెదరి యతఁడు రథము డిగ్గి పిఱిఁదికిఁ జనియెన్. 118

వ. సుభద్రాతనయుం డతనిరథ్యంబులను సారథినిం జదియ మోఁది మనజోదుల
యమ్ముల నేదు వెఱిగినచందంబున సొబలునిదెసకు నడచి యాతనికి నడ్డపడిన
గాంధారుల సప్తవింశతిరథికులం బొరిగొనుటయుం బురికొని తన్ను మార్కొ-
నిన వసాతీయులం బదుండ్ర నేనుంగులతోడన పీనుంగులఁ గావించి యందంద
తటిమిన కేకయసప్తకంబు రథసహితంబుగా నగ్గలిక నుగ్గు నేసి డస్సి తూఁగా
డుచుఁ దొలంగినయోధుల నుల్లసం బొడుచు నటిమినవారి నుఱుమాడుచు
వీరవ్రతంబు ధీరత్వనిష్ఠం జలుపుచుండె. 119

ఉ. ఆసమయంబునం గడఁగి యాయిత మైనరథంబుతోడ దా
శ్వాసని రా నతం డడరి సారథిఁ జంపి హయంబులం బడఁ
ద్రోసిన నాతఁ డల్గి గద వోని యుద్ధతిఁ దేరు డిగ్గ ను
ద్భాసితమూర్తులం బొలిచె భ్రాతృకుమారయుగం బుదాత్తమై. 120

ఆభిమన్యుదుశ్శాసనసుతు లిరువురుఁ జచ్చుట.

తే. ఇవ్విధంబునఁ గదిసి నరేంద్రముఖ్య, నీదుమనుమలు సూపఱు నెమ్మనముల
కద్భుతంబును శోకంబు నావహిల్ల, లావు వెరవును మెఱయఁ జలంబు నెఱయ.

ఉ. ఒండొరు [1]మీఁదికోపమున నుగ్రతఁ బోరి రుదగ్రు లై గదల్
మండఁగ నెత్తురుల్ నెదర మాంసము పిండిగ నెంపనుగ్గు లొం
డొండ ధరిత్రిపైఁ దొరఁగ నొప్పెడుమేనులు వ్రాల వానిలో
నుండక ప్రాణముల్ వెడలె నుబ్బునఁ గ్రాలఁగ దేవకామినుల్. 122

వ. ఇత్తెఱంగున. 123

చ. వనగజ మంబుజాకర మవారణఁ బొచ్చి కలంచి యాడఁగా
మనమునఁ గొంకు లేక కృపమాలినబోయలు ముట్టి చంపుచా
డ్పున భవదీయసేన పొరిపుచ్చుఁగఁ జుట్టును ముట్టి పార్థనం
దను నలయించి నిర్దయవిధంబునఁ జంపి రనేకసైనికుల్. 124

వ. అట్టియెడ. 125

సీ. జగము లన్నియును దేజంబున వెలిఁగించి యపరాద్రి నేరినతపనుమాడ్కిఁ
దఱుసైనకానలు దరికొని నివ్వుఱుగాఁ జేసి యూఁతెనపశిఖివిధమున
గగనంబుతో రాయు[2]కరడులు గలజలం [3]బివురఁ బొతేనమహార్ణవముకరణి
నున్నతగతి నెడి యుర్విపైఁ గడువిన్న నై పడియున్న సుధాంశుభంగి

తే. బీరమునఁ దమవారికిఁ బెం పొనర్చి
యరుల సమయించి వస మతి యనువు దప్పి
తెగియుఁ జూడ్కికిఁ జాల వ్రేఁగగుచుఁ బొలిచె
మహితమూర్తిశోభితుఁ డభిమన్యుఁ డధిప. 126

ఉ. నెత్తుటఁ దోఁగి నేల యెఱనింగితెఱంగున నుండె నక్కుమా
రోత్తముఁ డందుఁ జంద్రుక్రియ నొప్పె సితాయుధఖండభూషణో
దాత్తమణిప్రతానములు తారలచందము నొంది యందమై
యత్తఱి నుల్లసిల్లె వసుధాధిప చూపఱుపిండుచూడ్కికిన్. 127

సీ. కరికళేబరములు ధరణీధరములు దురంగగాత్రములు గ్రాహసమితి
నరశరీరములు మీనములు గొఱియక తురికాదిశస్త్రంబు లురగకులము
రుధిరార్ద్రశరీరములు రుచిరప్రవాళముల్ ప్రేవులప్రోవులు ఫేనతతులు
నెత్తురువెల్లువ నీళులు భూషణస్తోమాస్థిచయములతుమురు లిసుక

ఆ. గాఁగ నంబురాశికరణి సంగ్రామభూ,భాగ మొప్పు మిగుల భవ్యయోగ
నిద్ర నున్న విష్ణునికిఁ బాటి యగుచు శో,భిల్లె నమ్మురారియల్లుఁ డందు. 128

వ. అబ్బాలుండు. 129

1. మీఱుకోపముల. 2. కరళులు; కడళులు. 3. బివిరి పాడలీనయర్ణవము.

తే. మహితలావణ్యమున సుకుమారమైన, యంగమును బూర్ణచంద్రనిభాననంబుఁ
[1]గ్రొత్త పెంపుగ నెంతయుఁ గొమరుమిగిలి, చెన్నుఁదలకట్టునై పడియున్నఁజూచి.

క. నీసైనికు లెంతయు సం,తోసిల్లుచు నార్చి రపుడు దుఃఖితు లై కుం
తీసుతులవారు దీనద,శాసంగతు లైరి బాష్పజలములు దొరఁగన్. 131

క. నెఱి దప్పంబడి పెల్లుగ, నొఱలెడినరవాజికరులయులి వభిమన్యుం
డఱిముఱిఁ బడుటకు వగ మది, బఱిగొన నిల పెలుచ నఱచుభంగిఁ జెలంగెన్. 132

వ. ఆసమయంబున. 133

క. పెక్కండ్రు గూడి యిమ్మెయి, నొక్కనిఁ జంపుట యధర్మమోహో యని న
ల్దిక్కులను బెద్దయెలుఁగున, నక్కజముగ భూతసంచయంబులు వలికెన్. 134

వ. ఇట్లు శౌర్యసారసంపాదితరౌద్రుండైన సౌభద్రుండు వడుటయు వారిబలంబులు
ఱేచ్చవడి భండనంబు దక్కి తలరిన ధర్మపుత్రుండు ప్రబలయోధవీరలోకంబు
నాలోకించి యి ట్లనియె. 135

సీ. మార్బలంబులుసొచ్చి మాతంగములఁగూల్చి రథరాజిఁ గలఁచి తురంగమములఁ
ద్రుంచి పదాతులఁ దునుమాడి పెక్కండ్రు సైనికప్రవరుల సమయఁ జూచి
మూఁకల విరియించి వీఁక నాచార్యాదియోధుల నెల్లను నొక్కదెసకు
వెలిచి వియచ్చరుల్ వినుతింప నాకంబు చూఱ గొన్నట్టి యర్జునతనూజుఁ

ఆ. జూచి మనకు నేల శోకింప వైరుల, గం డడంచి గెలుపు గంద ముచిత
భంగిఁ బ్రొద్దుకొలఁది పరికించి మనసైన్యముల మర ల్త మెలమి దలకొనంగ 136

వ. అని పలికి బరవసంబు నేసి సేనలం బురికొల్పికొని యవష్టంభవిజృంభితుం డయి
నిలిచెఁ బదంపడి యరుణకిరణుం డపరమహీధరంబుమాళికి సరసీరుహశేఖరం బై
చెలువారం దదనంతరంబ రిత్తచోట్లును నెత్తుటఁ జొ త్తిల్లుచున్నట్లుండెఁ బిండు
గట్టి పిశాచనిశాచరులు నలరేఁగి రక్తపానంబును మాంసభక్షణంబునుం జేయుచు
మోదంబునం బొందుచు నాడుచుం బాడు చుండుకలకలంబునను గుణపభక్షణ
వ్యగ్రవిహంగసముదయతుములంబునను [2]బలలభక్షణసంరంభశివానివహకోలా
హలంబునను బరమాభీలం బైనసంధ్యాకాలంబు నిరూపించి నిజశిబిరంబులకు
నుభయబలంబులుం బోయె నప్పుడు నీకొడుకు లుబ్బునం గొమరు మిగిలి యరిగిరి
కౌంతేయులు చిన్నఁబోవునాననరబులతో శోకసంతప్తచిత్తులయి చని రివ్విధంబున
ధర్మతనయుండు దననికేతనంబున కరిగి యచట నిఖిలపరిజనంబులుం దానును
సన్నాహంబు లెడలించి శూన్యాకారులైయున్న సమయంబునం దమ్మునిదెస
కూరిమి నారం గూరినవగ పెంపున ధైర్యంబుసొం పఱి వివర్ణవదనుం డగుచు
ని ట్లనియె. 137

---

1 గ్రొత్త పెనుపఁగ; గ్రొత్త పెంపున. 2 బలలకబళనసంరంభ.

ఆభిమన్యునివరణమునకు ధర్మరాజు దుఃఖించుట.

మ. గురుశారద్వతముఖ్యయోధవరసంగుప్తంబు నిర్భేద్య ము
ద్ధుర మాసైన్యము దానిఁ జొచ్చి ననుఁ బ్రీతుం జేయఁగాఁ బూని యొ
క్కఁడుఁ గోవులలోను చొచ్చుబలుసింగంబొక్కొ నా నట్లు సొ
చ్చి రయం బార నసేకవీరశిరముల్ చెండాడె నుద్దండుఁ డై. 138

క. ఈసును రోసముఁ గల దు,శ్శాసను నొప్పించి పఱపి చతురంగములఁ
గాసిలఁ జేయుచు న ట్లు,ల్లాసముతో మెలఁగఁగాఁ దలంచె నొరులకున్. 139

తే. కొడుకుఁ బొడగాన కర్జునుఁ డడిగెనేని, వానితో నింక నేమనువాఁడ హరికి
నతనిగారాబుచెలియలి కధికదుగిఖ, మేన చేసితి [1]పగవంగ నేమి గలదు. 140

క. బాలుఁడు సుకుమారుఁడు పె, క్కాలములం జొచ్చియెఱుఁగఁ డనక మొనసొరం
జాలుదు చొరు మని పనిచితి, నేలా నన్నాస దోస మెఱుఁగఁగ నిచ్చున్. 141

క. కుడువను గట్టను బూయను, దొడువను బోఁ బనిచి కాక తొలుత మొనసొరం
గొడుకుం బనుచుట కెవ్వఁడుఁ, గడఁగునె నాయట్టిపాపకర్ముఁడు దక్కన్. 142

తే. వానితోడిద లోక మై యేను బోవ, నైతిఁ బోఁ గన్నఁ బుత్రశోకాతురత్వ
మున నితాంతవివర్ణతఁ బొందుచుండఁ, జూడ కుండెడివాఁడ సర్జును మొగంబు.

ఉ. వాసవునంతవానికిని వచ్చినయాపగ దీర్చుఁ గాలకే
యాసురలట్టిబల్పగఱు నైనను వేర్మిడిఁ ద్రుంచు నాజి న
వ్వాసవి [2]యాత్మజుండు పగవారలచే హతుఁ డైనదుర్దశం
జేసి యలంతఁ జేఁప్పడఁగఁ జేసె విధాతృని నేమి సెప్పుదున్. 144

చ. కొడుకు వధించి రన్నఁ గురుకోటిని నెట్టన యల్గి రూపు మా
పెడున కడంగి పార్థుఁ డెదఁ బేర్చినశోకము నార్పఁ జాలునే
పుడమిధనంబు నాకమువిభూతియుఁ జేరెనయేని నల్ల న
వ్వెడునభిమన్యునెమ్మొగము వేయగుపాలును బోల నేర్చునే. 145

వ. అని మఱియు ననేకప్రకారంబులం బలవించు చున్నసమయమునం గృష్ణుండై
పాయనముసీంద్రుం డయ్యెడకు విజయంచేయుటయు నవ్విభుండు ప్రత్యుత్థా
నంబు సేసి దండప్రణామం బాచరించి యాసనవిన్యాసనప్రముఖపూజావిశేషం
బుల నారాధించి యమ్మహాత్ముతో ని ట్లనియె. 146

సీ. పరసేన భేదింపఁ బనిచితి నేను సౌభద్రుని వాఁడు నబ్బలము సొచ్చె
వెనుక నేమును జొచ్చి చనఁగ సైంధవుఁడు మమ్మాఁగినఁ దోడ్పడ ననువు దప్పె
నప్పుడు పెక్కండ్రు రప్పాడి నవ్వీరుఁ బొదివిన నాఱుడిఁ బోయె నట్లు
సుకుమారమూర్తిఁ బుత్రకు నొంటిమైఁ బిన్న పాపని నలుఁగులపాలుపడఁగఁ

ఆ. బనిచి తాను బ్రదుకుపాపాత్ముఁ డెందును, గలఁడె విపులశోకజలధి మునిఁగి

1 పనరంగ. 2 నాత్మజుండు; శాత్మజుండు.

పేర్చుతల్లడమున బిమ్మిటికొనియెడుఁ, జిత్త మింక నేమి సేయువాఁడ. 147

వ. అనిన విని మునీశ్వరుం డమ్మనుజేశ్వరున కిట్లనియె. 148

చ. పలువురు రాజులం దునిమె బల్లిదుఁ డాతఁడు పిన్న పాపఁడే
యలుఁగులపాలు సేయ కభియాతులు పువ్వులకోల సాతు రే
కలఁగుదు రే విపద్దశల కాతియ నార్యులు సావు లింతవిం
తలె గరుడోరగద్యుచరదానవకోటులచావుఁ జూడమే 149

క. ఎప్పాట నెవ్వరికి విధి, దప్పింప వశంబె ధైర్యధనఘనుఁడవు నీ
విప్పురుసున నడలుట గడు, నొప్పదు శమియింపవలయు నుర్వీనాథా. 150

వ. అనిన సాత్యవతేయునకుం గొంతేయాగ్రజుం డిట్లనియె. 151

చ. వెరపును లావునుం గలిగి విక్రమసంపద నొప్పి ధీరు లై
పరఁగిర కాని తమ్ము మృతభావవికారము వొందకుండ సు
స్థిరముగఁ బ్రాణరక్షణము సేయఁగ రాజులు సాల [1]రై రె యె
వ్వరుఁ దలపోయ మృత్యు వనివార్యమె తాపసముఖ్య యిమ్మెయిన్. 152

వ. అనుటయుఁ బారాశర్యుండు పాండవాగ్రజున కిట్లనుఁ దొల్లి యిట్లు పుత్రమరణ శోకాతురుం డైనయకంపనుం డనురాజు నారదమునిచేత మృత్యుప్రకారంబు దెల్లంబుగా విని యుపశమితశోకుం డయ్యె ననివిందు మయ్యితిహాసంబు తెఱుం గెఱింగించెద నది నీయంతఃకరణంబుసంతాపంబు మాన్పి శాంతి యొనర్చు నవ హితుండ వై యాకర్ణింపుము. 153

సీ. పగతు రకంపనుపై నెత్తి వచ్చి క్రయ్యము సేసి యాతని నడఁగఁ బట్టి
కొనుటయుఁ జూచి తత్తనయుండు [2]హరి యనువాఁడు దోర్దర్పదుర్వారమూర్తి
యవ్విరోధులమీఁద నడరి బల్విడిఁ దండ్రి విడిపించి విక్రమవిహరణమునఁ
దనివోక మఱియు నుద్ధతిఁ గరిరథహయోట భటనికాయంబుల బడలుపఱుప

ఆ. నుగ్రు లగుననేక యోధులు చలమునఁ, గూడుకొని మహాస్త్రశూరశస్త్ర
తతుల నక్కుమారు మృతుఁ జేసి రప్పుడు, గనలి రభసమున నకంపనుండు. 154

క. విపినంబు నడఁచుదవశిఖి, [3]కుపమాస్థాన మయి పగఱయొప్పు నెఱిచి యా
త్మపురము సొత్తెంచెం దూర్యపటుధ్వను లెసఁగ ననిమిషాధిపుభంగిన్. 155

వ. ఇట్లు గెలిచి వచ్చియు. 156

ఆ. పుత్రుఁ దలఁచి తలఁచి పొగులుచు నున్నయన్నరవరేణ్యకడకు నారదుండు
నెమ్మి వచ్చుటయును నిభృతుఁడై యాసనార్ఘ్యాదిపూజనంబు లాచరించి. 157

వ. అతనికడనుండి యమ్మహీపతి యత్తాపసముఖ్యునకు నిజవృత్తాంతం బెఱింగించి కొడుకుగుణంబు లగ్గించి వానిం గోలుపోవుటం జేసి విజయంబు ప్రియంబు సేయకున్న దని తనవగపును దెలిపి మఱియును. 158

---

1 రైరి. 2 ధృతి యను. 3 కుపమానం బగుచుఁ బగఱ.

క. మునినాయక మృత్యువు ప్రభు, వని విందుము లోకమునకు నది యెట్లొకొ త
జ్జననంబుఁ దత్ప్రభావము, వినఁ దలఁచెద నుచితమేని వినిపింపు తగన్. 159

నారదుఁ డకంపనునకు మృత్యుదేవతా ప్రభావం బెఱిఁగించుట.

వ. అనిన విని యమ్మహాత్ముండు గరుణాయత్తచిత్తుం డై యతని కిట్లను బంధుమరణ శోకం బుడుపం జాలెడుమృత్యుప్రకారకథ వినుట మేలు నీ వవధానపరుండ వై వినుము సెప్పెదం బ్రజాపతి ప్రజల సృజియించి పదంపడి సంహారంబు లేమిం జేసి భూమికిఁ దదీయభారంబు దుర్భరం బగుటయు ననుసంధించి చింతాక్రాంతుం డై తత్సంహారంబునకు నుపకరణంబు గానక కటకటంబడిన నతనియింద్రియంబులవలన మహాజ్వలనంబు జనియించి యెల్లదిక్కులం బరఁగి చరాచరాత్మకం బైన భూతవ్రాతంబు దహింపం గడంగుటయు భువనహితార్థంబుగా భవుండు సని కమలభవు శరణు సొచ్చినం బ్రజ్వరిల్లు చున్నయమ్మహానుభావుం డద్దేవు నాలోకించి యాదరభరితుం డై. 160

క. నీకోరికి యప్రతిహత, మేకార్యము గోరి వచ్చి తెఱిఁగింపు మమే
యాకార కామహర యది, సేకొని యీక్షణమ యేను జేసెద ననుడున్. 161

ఆ. అభవుఁ డిట్టు లనియె నఖిలసృష్టిక్రియా, కర్మ వగుట నీవ కలుగఁ జేయఁ
గలిగి భూతకోటి యెలమిఁ బొందఁగఁ గోప, మెత్తి రూపుమాప నేల యిపుడు.

వ. నాకుం గా లోకంబులం గరుణాలోకంబున నాదరింపు మనిన విని యంబుజాసనుండు నాయందుఁ గోపంబును గామంబును లేవు వినుము ప్రజాభారపీడిత యైన భూమిదేవి దనడప్పి యెఱిఁగించినం దదీయహితంబు నేయం బూని సంహారంబు గావించువాఁడ నై దానికి నుపాయంబు విచారించి యెద్దియుం గాన నైతి నది కారణంబుగా నన్నుఁ గ్రోధంబు వొందె ననవుడు భూతనాథుండు. 163

చ. అనఘవిచార నీ వరయ మన్నఁ దగం గడునిష్ఠ లోకపా
లన మెసరింతుఁ గాన యనలం బయి నీ దగునల్క లోకము
న్నునుమిడి కాల్పఁ జొచ్చినఁ గనుంగొని యేఁ గృప పుట్టి చెప్పెదం
జనునె మహోగ్రకోపవిషశత్వము నీకుఁ ద్రిలోకనాయకా. 164

వ. చరాచరంబు లన్నియు నొక్కపెట్ట భస్మీభూతంబులు నేయనేల ధరణీభారంబు వాయుట కై యుచితసంహారంబు గలుగునట్లుగ నొండుదెఱంగు దలంపుము కోపం బుపసంహరింపు మివ్వరంబు నా కొసంగు మనవుడు నిహతపాపకళంకుం డైనయాశంకరుపలుకులకు నతం డయ్యలుక నడంచిన నయ్యనలం బాఱుటయును భువనంబులు ప్రమోదంబు నొంది యాశంకరశతానందుల నభినందించె నట్లు క్రోధోపశమనం బాచరించుసమయంబున. 165

సీ. కమలాసనునియింద్రియముల రక్తాస్యయు నసితాంగియును నరుణాంబరయును

నగునింతి జనియించి యల్లన నగుచుఁ గెంజాయ రంజిల్లులోచనము లలర
నాజగన్నాథుల నలవోకవోలెఁ గన్గొని దక్షిణమునకుఁ జన నజుండు
మెలుపుతోమృత్యువమృత్యువయెటవోయెదనిపలుమాఱుసాంత్వనముదోఁపఁ
తే. బిలిచి సంహారబుద్ధి నా కొలయఁ బొడము, కనలునం దుద్భవించితి గాన నీవు
దొడరి వాసి లే కెల్లజంతువుల సంహారింపు నాపంపుమై నీకుఁ బెంపు గలదు.

వ. అనిన విని మృత్యుదేవత దుగ్ధత యయినం గన్నీరు దొరంగె నయ్యశ్రుబిందు వులు పద్మజుండు పాణిపుటంబులం బట్టి లోకహితార్థంబుగా ననేకభంగుల ననునయించిన నక్కాంత గాడ్పున నల్లాడుతీఁగ లెఱుంగునం జలించి యంజలి ఘటించి యవ్విరించి కిట్లనియె. 167

తే. నీవు సృజియించి తఱి నన్ను దేవదేవ, యేను స్మారకర్మమునకు నెట్టు లోర్తు
బంధుమరణశోకార్తు లై పనవుజనుల, వివిధభంగులయెలుఁగులు వినఁగఁ జాల.

వ. ఈయధర్మంబునకు వెఱతు నీవు నామీఁదఁ గృప సేయు మిట్లు నన్నుం బనుపక తపశ్చరణంబునకుం బనుప వలయు నివ్వరం బిమ్ము భవదనుజ్ఞ వడసి ధేను కాశ్రమంబునకుం జనియెద ననిపలికినం బరమేష్ఠి యస్మీరజాక్షీ నిరీక్షించి. 169

సీ నినుఁ బ్రజాసంహారమునకు నై కల్పించినాఁడఁ గావున నీమనంబునందుఁ
బొడమువిచారంబు నుడిగింపు మిట్లు గాఁ గలయది యైనయిక్కార్యమునకు
నన్యథాత్వం బేల యగుఁ బ్రజాసంహరణము ననిందితసమయముగఁ జేయు
మీ వవశ్యంబును నావుడుఁ గడు భయంబున నప్పటికి నియ్యకొని మృగాక్షీ
తే. నలువవదనంబు సూచుచు నిలిచె నతఁడు
ప్రీతుఁ డై లోకములఁ గృపఁ బెంపుతోడి
దృష్టిఁ గనుగొన నవి పరితుష్టిఁ బొందెఁ
జంద్ర మాళియుఁ దనయిచ్చఁ జనియెఁ బ్రీతి 170

వ. మృత్యుదేవియుం బరమేష్ఠికిం బ్రణమిల్లి. 171

తే. అచటు వాసి రయంబున నరిగి ధేను
కాశ్రమంబున నియమంబు లాచరించి
నంద కౌశికి యనియెడునదులఁ బెక్కు
వ్రతము లొనరించి మఱియుఁ దీర్థముల నెల్ల. 172

వ. అద్దేవు నుద్దేశించి పెద్దకాలం బనేకవిధంబుల దుష్కరంబు లగుతపంబులు సేయుచుం బోయి హిమశైలశిఖరంబున సంయతాత్మయై యున్నఁ జతురాననుం డమ్మానినికిం బొడసూపి మృత్యువ నీ వత్యంతనిష్ఠురనియమంబు లేల యనుష్ఠించెద వనిన నయ్యంగన సమాధానంబున నున్న ప్రజలమెడలు నులిచి చంపం జాల సీపనికిం బంపకు మధర్మభయంబున ని న్నాశ్రయించెద నార్త నైననాకు శరణంబ వగు మని ప్రణమిల్లిన నతం డిట్లనియె. 173

ఆ. ఇంతి నీ కథర్మ మేల యయ్యెడు నాదు,పనుపు సేయ నిన్నుఁ బరమధర్మ
మొందు విమలకీర్తియును జెందునట్లుగా, వరము లిత్తు మేను హరుఁడు నీకు.174

వ. ఏ మనుసంధించినపనికి నీకు భయం బేల చతుర్విధభూతకోట్ల నుపసంహరింపు మనిన నత్తన్వి దేవా దేవరయాజ్ఞ దలమోచిచేయుదానంగాక యొక్కవిన్నపం బవధరింపుము లోభంబును క్రోధంబును నీర్ష్యయు నసూయయు జంతువుల శరీరంబుల వికృతిం బొందింప వలయు ననవుడు నతం డట్ల యయ్యెడు మది యునుం గాక నీయశ్రుబిందువు లెన్ని యన్నియు రోగంబు లై జనంబులం జానం జేయంగల యవి దానంజేసి యథర్మంబు నిన్నుం బొరయనేరదు ప్రాణి ప్రాణమారణంబు నీకుం బరమధర్మం బగు భవదీయశుభం బేనుగోరెద నీవు ధర్మస్వరూపంబ వీవిశ్వంబునకు నీశ్వరి వట్లు గావునఁ బ్రాణసంయమనంబు భవ దధీనంబు సర్వజీవులయెడం గామరోషంబు లుడిగి జీవంబుల నాకర్షింపుము తత్ప్రకారంబు ధర్మతత్వంబు నీకు భయంబేమి మిథ్యావర్తనుల నధర్మంబ సమయించుఁ బొమ్మనిన నమ్మానిని శాపభీతిని దన్ను నధర్మంబు వొంద దనుమా టను దన్ని యోగం బంగీకరించె నవ్విరించివచనంబులతెఱంగున నాధివ్యాధులు గాత్రహానిం జేయ నామృత్యుదేవత ప్రాణాపహారిణి యగుటం బ్రాణంబులు దేహంబులం బాసి దేవాదిభావంబులం బొందుచు మగుడ మనుష్యత్వంబు నొందుచుండు. 175

తే. భీమనాదుండు భీముఁ డుద్దాముఁ డప్ర
తర్క్యతేజోమయుఁడు జగత్ప్రాణుఁ డొడలు
మనుపఁ జెఱుపంగ నొడయండు సనుట మగుడ
నరుగుదెంచుట వింత గా దతని కెందు. 176

క. నరు లమరు లగుదు రమరులు, నరు లగుదురు గాన నీదునందనునకు భూ
వర వగవ నేల యతనికిఁ, జిరవీరస్వర్గసుఖము సేకుఱి యుండున్. 177

క. అగణితదుఃఖాత్మక మి, జ్జగ మాతఁడు దీనిఁ దొఱఁగి సౌఖ్యాత్మక మై
వగ చెంతలఁ జేరనియ,జ్జగమునఁ బుణ్యాత్మపురుషసంగతి వడసెన్. 178

వ. నీకు వగవ బని లేదు బ్రహ్మకల్పితం బైనయీనిశ్చయంబు నిరూపించి ధీరులు దెగినవారలకు వగవ రని చెప్పిన నారదునకు నయ్యకంపనుం డిట్లనియె. 179

క. మునినాథ నీవు సెప్పఁగ, నసఘుం బగునీసమంచితాఖ్యానం బే
విని గతశోకుఁడ నైతిని, మనము ప్రియం బందె నతిసమాధానమునన్. 180

వ. అనుచు వినతుం డగుటయు నమ్ముని దన కైనయశోకవనంబునకుం జనియె నని పలికి పారాశర్యుండు. 181

క. ఈయితిహాసం బాయువు, శ్రీయును నారోగ్యమును విశిష్టగుణంబుం
జేయు జనములకు జగతీ,నాయక వ్రాసినఁ బఠించినం దగ వినినన్. 182

వ. అభిమన్యుండును భండనంబునఁ బిఱుసనక శరశరాసనాదివివిధాయుధంబులఁ బరబలంబుల బడలువఱచి చిరవీరస్వర్గసౌఖ్యంబును బ్రఖ్యాతియుం బడసె నీకు నడలం బని లే దని చెప్పిన విని ధర్తతనయుండు దనమనంబున నుత్తమక్షత్రధర్మంబుతెఱం గిట్టిద యగుట దలపోసియు శూరులు పుణ్యలోకంబున సుఖం బుండుటయుం దెలిసియు నెవ్వగ విడిచి పెండియు వేదవ్యాసమునీశ్వరుతో ని ట్లనియె. 183

ఆ. మును ప్రసిద్ధిఁ బొంది చనినభూపాలక, శ్రేష్ఠం లెవ్వియధమునఁ జేసిరొక్కొ క్రతువు లవ్వీశిష్టకర్మజాతముఁ దెలియంగఁ జెప్పి నన్ను నాదరింపు. 184

వ. అనిన విని యమ్మనుజపతితలంపు గనుంగొని కృష్ణద్వైపాయనుండు నీ వి ట్లడుగుట నీకొడుకు దొంటిమహారాజులయట్టివాఁడు గావున నక్కుమారులకు వార లకుం బుణ్యగతిదారతమ్యం బెట్టిదియో యని[1]యరయుట గా నోపు నని యూహించెద ననవుడు నతండు మీవివ్యచిత్తంబున నవధరించినదానిం గా దన నెట్లు వచ్చు నవ్వానిని విన వలతు నానతి యిండు. 185

చ. అనుటయు నమ్మునిప్రవరుఁ డాతని కి ట్లను నధ్వరప్రవ
ర్తనులుఁ దపఃప్రదీప్తులును దానసమగ్రు లుదాత్తశీలురుం
జనియెడునట్టిచోటు లొకసంపదయే రణశూరకోటి క
ర్జునసుతుఁ డత్యుదాత్త మగుచోట సుఖస్థితి నుండు భూపరా. 186

వ. అది యట్లుండె మహితాత్తు లయినమహీపతులవరిష్టకర్తానుష్ఠానంబులతెఱం గెఱుంగుట మేల కాదె యంత లంతలు మానుసులు మడిసిరి గాని పుడమి నిత్యులై నిలువం బడ రది వినుటయు నీమనోరోగశమనంబు సేయుం జెప్పెద నాకర్ణింపుము. 187

వేదవ్యాసమునీంద్రుఁడు ధర్మజునకు సువర్ణష్ఠీవిచరిత్రంబు నెప్పుట.

క. జనపాలక సృంజయుఁ డను, మనుజేంద్రుఁడు పుణ్యమూర్తి మహిమాస్పదుఁ డి
వ్వాననిధివలయములోనియ,వని నొక్కఁడ యేలు దుర్నివారస్ఫురణన్. 188

వ. సంతానార్థి యయి సంతతంబును భూసురపూజనంబులు నేయుచుండు నానర పతికి నారదుండు సఖుం డగుట నతనిపాలికిఁ బలుమాఱు నరుగుదెంచుచుండు నొక్కనాఁడు విప్రవరు లతిప్రయత్నంబునం గూడికొని యమ్మునివరునితో నిమ్మహీపతికోర్కి దీర్ప వలదే యని చెప్పిన. 189

క. అతఁ డతనితోడ భవదీ,ప్సిత మెయ్యది నాకు నేల చెప్ప వనుడు నం
చితగుణుఁడు రూపసియు నగు, సుతుఁ గోరుదు నెపుడు నేను సురగణవంద్యా.

వ. అక్కుమారుండును మూత్రపురీషలాలాశ్రుస్వేదంబులు సువర్ణంబు లగునట్టి వాఁడు గావలయు ననిన నమ్మహీపతికి నమ్మహాత్ముం డవ్వరం బిచ్చె నాసృంజ

1 యరయుటయుం గా నోపు. 2 ఎం ప్రతియే.

యుండు నత్తెఱుంగుతనయుం బడసి సువర్ణష్ఠీవి యనుపేరిడి ప్రియంబునం బెను
చుచు వానివలనం గనకంబనుదినంబు నుత్తరో త్తరాభివృద్ధి యగుచుండ సమృద్ధి
నొంది శయనాసనసదన ప్రాకార ప్రభృతిసమ స్తవస్తువులును గాంచనమయంబులు
గావించికొని యసమానమహిమానందంబునం బ్రకాశుం డై. 191

క. విలసిల్లుచు నుండఁగ మ్రుచ్చిలి పట్టి కుమారునోరఁ జీర దఱిమి వెం
గలు లగుక్రూరులు గొందఱు, వెలువడఁ గొనిపోయి యొక్కవిపినములోనన్.

ఆ. కడుపు వ్రచ్చి యొడలు గలయంగ జల్లించి, పాపి పాపి చూచి పసిఁడి గాన
కచట శవమువైచి యరుగుచు నుండి త,త్కర్మఫలముఁ దమ్ము గలఁచుటయును.

వ. ఆపాపాత్ములు దమలోనం గలహించి యొండొరుల వధియించి యందఱు నధో
గతిం బొందిరి సృంజయుండును గొడుకుం గానక వెదకి తత్కళేబరంబు గని పర
లోకక్రియలు నిర్వర్తించి శోకంబునం బలవించు చున్న నన్న రేంద్రుకడకు
నారదుం డరుగుదెంచి యతనిచేత నర్చితుం డై. 194

క. జననాథ యిట్లు శోకం,బునఁ గుందినఁ దనువు విడిచి పోదె యుసుఱు స
చ్చినవారలు వత్తురె యే,డ్చినఁ జెలిమిం జేసి హితము సెప్పెద నీకున్. 195

← పోడశరాజచరిత్రము. →

వ. అవధానాయత్తం బగుచిత్తంబుతో వినుమని యిట్లనియె. 196

సీ. సంవర్తుఁ డనుమహాసంయమి దేవతా గురుతోడియాసున నరుగుదెంచి
వూని యుపద్రష్ట యై నడపంగ హిమాచలపాదంబునందు శక్ర
వరుణప్రభృతు లైనసురలు మహామునీంద్రులును సహాయు లై మెలఁగుచుండ
శాలాప్రముఖభవ్యసాధనంబులు గనకమయంబులుగ వస్త్రకాంచనాజ్య

ఆ. దధిపయోగుళాదితర్పణద్రవ్యస,మృద్ధి సకల జనులు మెచ్చు చెక్కు
లధ్వరములు సేసె నట్టిమరుత్తుండు, నిత్యపదవి నుండ నేర్చె నయ్యె. 197

సీ. సన్నార్గమున రాజ్యసంపద నొంది భూసురపూజ లొనరించి సుమ్రతముల
బృందారకులఁ బ్రీతిఁ బొందించెఁ దన కర్థిఁ బర్జన్యుఁ డేఁకోటఁ బసిఁడివాన
కనకమయము లైనకర్కటరుషనక్రకూర్మచయముతోడఁ గురియు చుండ
నయ్యర్థ మెల్ల ధనార్థుల కిచ్చుచుఁ గురుజాంగలంబున బరమనిష్ఠ

ఆ. నశ్వమేధముఖము లైనరాజార్హ్యజ్ఞములు పెక్కుసేసె సకలజనులుఁ
బొగడునట్టిపాట నెగడె సుహోత్రుఁ డ,ప్రతిభుఁడు దెగిదెయె ననఁగ వినమె యధిప.

సీ కాంచనాలంకారకాంతంబు లై రూఢి కెక్కినగజములు పెక్కువేలు
జవసత్వరూపాదిసకలగుణములఁ బెం పెసఁగినహయము లనేకలక్ష
లమలసువర్ణమయము లగుకొమ్ములం గోమరారుపశువులు గోటు లూర్జి
తాంగకవిలసదజావికంబులు గణనాతీతములు గన్య లప్రమేయ

ఆ. లక్షలరత్నవిరచితాభరణంబు ల,నల్పములు మహీసురావళులకు

నిచ్చి చేసెఁ గ్రతువు లెన్ని యేనియు నంగుఁ, డతఁడు నన్యలోకగతుఁడు గాఁడె.

సీ. ఏడుదీవులయందుఁ గ్రీడాగతులఁ దన రథము చరింప నశాతు లనఁగ
వినియు నెఱుంగక విభవమార్జించుచోఁ బ్రజల నొప్పింపనిపరమపుణ్య
కర్మంబునకు మెచ్చి గారవంబునఁ దన కమ్మియధనము ఫాలాక్షుఁ డొసఁగ
నశ్వమేధములు జాహ్నవిపొంత శిష్టజనాకీర్ణములుగఁ బె ట్కాఁచరించెఁ

ఆ. దారకములు వృష్టిధారలు లెక్కింప, వచ్చుఁ గాని యతనియిచ్చుగోవు
లెన్నఁ గొలఁది గాదు సన్నుతిపాత్రమా, శిబికి నుర్వి నునికి సెల్లె నెట్లు. 200

సీ. యౌవనంబునఁ దప మాచరింపఁగఁ దండ్రి పంపున నరిగిన పెంపుకలిమి
సేతువు జలధిఁ బ్రఖ్యాతంబుగా నొనర్చినమర్త్యలోకపావనవిభూతి
త్రైలోక్యకంటకు దశముఖు బంధుయుక్తంబుగాఁ జంపినకలితనమ్ము
బాలురమరణంబు వాటిల్ల కుండంగఁజేసినయత్యంతచిత్రమహిమ

ఆ. గలిగి యశ్వమేధములు మున్ను గా ననే,కాధ్వరము లొనర్చి యఖిలజనులఁ
దల్లి వోలె నరసి దశరథరాముండు, గాలవశత నొందెఁ గాదె యధిప. 201

సీ వూర్వవంశ్యులఁ గావఁ బూని వియద్గంగ నవని భాగీరథి యనఁగఁ బఱపి
శక్రుండు మెచ్చఁ బరాక్రమంబునఁ బోర్చి యప్రతిహతముగ నశ్వమేధ
యాగంబు లొనరించునప్పుడు వేయువే లరదంబులందుఁ గన్యల నలంకృ
తలఁ జే యునిచి రథంబు రథంబున కిభములు నూఱునూ[1]తేసి యేనుఁ

తే. గేనుఁగునకుగుజ్జములు వేయేసిపాటి, హయము హయమునకట్లగోచయమమర్చి
భూరిభూరియుతంబుగ భూసురులకు, నొసఁగినట్టిభగీరథుం డున్న వాఁడె. 202

సీ. అర్థివిశ్వావసుండాదిగాఁ గలుగుగంధర్వులు హృద్యవాదన మొనర్ప
నప్సరోనికురుంబ మాటలుఁ బాటలు నై వినోదింపంగ నమరగణము
బహువిథాలంకారభంగుల విన్నాణములు సూప దివ్యమునులు నుతింప
మనుజలోకం బెల్లఁ గనకాన్న వస్త్రభూషణదానములఁ దృప్తి సనఁగ నశ్వ

ఆ. మేధసమితిఁ జేసి మెప్పించె నింద్రుని, శతమాధ్వరమున నతఁడు హయము
నాస పడిన నిచ్చె నాదిలీపునిఁ జూపు,మా ధరిత్రినిపుడు మనుజనాథ. 203

సీ. జనన మాదిగఁ బాకశాసనుకరమునఁ బ్రభవించునేయును బాలుఁ ద్రావి
ద్వాదశదినము లాతఁడు గారవింపంగ [2]వర్ధిల్లి పండ్రెండువత్సరముల
ప్రాయమై రాజ్యసంప్రాప్తికి నేతెంచి యర్కనియుదయంబు నస్తమయము
నగుపట్లు పొలిమేర లైనమహాక్షేత్ర మంతయు నొక్కండ యనుభవించి

ఆ. యన్నపర్వతముల నాజ్యనదుల విప్రభోజనము లొనర్చి రాజసూయ
ములును నశ్వమేధములుఁ జేసి మాంధాతృఁ, డింద నిలిచెనే నరేంద్రముఖ్య.

సీ. అనిమిషాసురయుద్ధమున నసురావళి సమయించి వర్ణాశ్రమముల నేర్ప

---

1 తోర్పు; 2 వర్ధించి.

రించి భూమి యలంకరించి యగ్నిష్టోమ హాయమేధవాజపేయాతిరాత్ర
పౌండరీకము లనఁ బరఁగినయధ్వరంబు లనేకములు నేసి భూసురులకు
నఖలభూములఁ గలయర్థంబు లెల్లను దన కని యేమియు ననుప కిచ్చె
ఆ. శుక్రునల్లుఁ డనఁగ శోభిల్లుతనయందు, ధర్మ త త్త్వ మూర్జితముగ నియమ
నిష్ఠుఁ డైయయాతి నెగడె శాశ్వతుఁ డయ్యె, నే నృపాల యమ్మహీశ్వరుండు.

సీ. ఓర్వక పెక్కండ్రు రుర్వీశు లొక్కటఁ బై నెత్తివచ్చిన భండనమున
వారిహేతిచ్ఛత్రవాహనధ్వజములు నఱికిన నడునడు నడిఁకి వార
లభయంబు వేఁడిన నందఱఁ గృపఁ గాచి యేలె నీపెన్నేల యెల్లఁ దాన
కొని యధ్వరములు పెక్కులొనర్చి వేడుకఁ బాయసమ్ములు నపూపములుమోద
ఆ. కములు లోను గాఁగఁ గలవంటకముల ను,ర్వీసురావళులకుఁ బ్రీతి జేసిఁ
దక్షిణలుగ మణివితానంబు లిచ్చిన, యంబరీషుఁ డేమి యయ్యెఁ జెపుమ. 206

సీ. లక్షభార్యల నుపలాలించి యొకొక్కఁ వెలఁదికి వేవురు వేవు రాత్మ
జులుగాఁగఁబదిగోటులలఘుమూర్తులఁగాంచెవారునుదోర్బలోజ్జ్వలులునార్య
చరితులు నై వేర్చి తురగమేధంబు లందఱు బహుదక్షిణోదా త్తభంగిఁ
జేయుచుఁ దనపంపు సేసి వ ర్తింపంగఁ దానును విశ్రుతాధ్వరము లొప్పఁ
తే. బెంపు సొంపును సువ్రతసంపదయును
నిర్మలశ్రద్ధయును గర్మనిపుణతయును
నెఱయ శశిబిందుఁ డొనరించి నెగడె నతఁడు
వడయఁ జాలెనె యెన్నఁడుఁ జెడనియెడలు. 207

సీ. అధికతపంబున నగ్ని నారాధించి ప్రత్యక్ష మగుటయు బ్రహ్మచర్య
వృత్తంబుదమమును వేదవిత్త్వమునహింసయు బాత్రదానంబుశమము వరము
గాఁ గోరికొని వేదికాస్థలి మణికన కాత్మిక యై ముప్పదాఱుయోజ
నముల దైర్ఘ్యము నంత కమరువిస్తారంబుఁ గలుగంగ నొనరించి క్రతువు నేసి
తే. విప్రతతులకు దాని నతిప్రియముగ
నిచ్చి తనవేఁగ గయ నుతి కెక్క వటము
పొగడు వడయంగఁ బుణ్యుఁ డై నెగడె గయుఁడు
భూవరోత్తమ యతఁ డెందుఁ బోయెఁ జెపుమ. 208

సీ. ఇరువదివేవురు పరిణతపాచకు లభ్యాగతులకును నతిథులకును
బాటించి క్రొత్తగాఁ బవలును రేలును వలయునన్నము లిడ వెలసెఁ బశువు
లర్థి నుత్తమగతికై తామ చనుదేర విశసించు నమరులు వేడ్క తోడఁ
బొడసూపి కడు పారఁ గుడవ హవిర్భాగములు వెట్టు నివ్విధమున మహోద్ధ
తే. తముగ నొనరించె సత్క్రియాగము దదుత్సవంబు గొనియాడవచ్చినవార లెల్లఁ
బ్రకటపుణ్యాత్ముఁ డననొప్పరంతిదేవుఁ, డవ్విభునకును వలసె లోకాంతరంబు.

సీ. శరభ సింహవ్యాఘ్రసత్త్వచయంబుల నేడిక లె ట్లట్ల యెక్కి-యాడి
కట్టుచు విడుచుచుఁ గణ్వాశ్రమంబున దమియింపఁగా సర్వదమననామ
మిడియె నమ్మని పదంపడి మహారాజ్యపదస్థుఁ డై కాళిందితటమునందు
భాగీరథీతీరభాగంబునను సరస్వతిసమీపంబున వాజిమేధ

తే. రాజసూయాదివివిధాధ్వరము లొనర్చి, కనకనిర్మితకరితురంగమరథంబు
లసదృశప్రీతి విప్రుల కొసఁగె భరతుఁ, డన్న రేంద్రచంద్రుండును జన్న వాఁడ.

సీ. మిట్టుఁ బల్లంబు నై మెలఁగంగఁ దనరథప్రముఖవాహనములఁ బఱపఁ ననువు
గా కున్న మేదినిఁ గడు సమస్థలి గాఁగ వెరవున నొనరించి విశ్రుతముగఁ
దనపేరఁ బృథివి నాఁ జనఁ జేసి గోరూప యైనయవ్వసుమతి నమరగణముఁ
బనిచి యౌషధులునుబహురత్నములుఁ బిసికించి జగంబుఁ బోషించెఁ బృథుఁడు

తే. నేనె నానాధ్వరము లవి నెప్పనేల, సకలధాత్రియు బ్రాహ్మణసమితి కిచ్చె
నమ్మహానుభావునకును నతులయశమ, కాక సుస్థిర మయ్యె నే కాయ మనఘ.

సీ. బ్రహ్మవిద్వేషంబు పరికించి కోపించి యవిధేయుఁ డై నసహస్రబాహుఁ
బరిమార్చి నృపతులఁ దర మిడి తునుమాడె నిరువదియొక్కమా ఱెల్లచోట
నందఱయేలెడునన్ని భూములుఁ దాన యేలె ధర్మోజ్జ్వలపాలనమున
రాజయోగ్యములు ధరాసురార్హంబులు నగునధ్వరములు పె క్కాచరించెఁ

ఆ. గశ్యపునకు నిచ్చి కాశ్యపి యనుపేరఁ, జనఁగఁ జేసె నుర్వి జామదగ్న్య
వినమె యమ్మహాత్ముఁడును బరితోషవి, భ్రాంతి గలిగెనేని బ్రదుక లేఁడు. 212

చ. నలుమడి నీకు నమ్మనుజనాయకు లేమిటఁ జూడ వచ్చినం
దలఁప భవత్సుతుండును నుదాత్తుఁడు వారలకంటె నెందునుం
గలయది దీనికేల యధికం బగునెవ్వగ నింత నొవ్వ ని
క్తెలివి మనంబునం జొనుపు ధీరతసారత గూర్పు నేర్పునన్. 213

వ. అని నారదుండు. 214

తే. ఆయువును బుణ్యమును జిరశ్రీయుఁ జేయఁ, జాలుపోడశ రాజన్యచరిత మిట్లు
నెప్ప నేర్పడఁగా విని సృంజయుండు, పాండవాగ్రజ యేమియుఁ బలుకకుండె.

చ. పలుకక యున్న యద్ధరణిపాలుఁ గనుంగొని యమ్మునీంద్రుఁ డే
దెలియఁగఁ జెప్పినంతయు నతిస్థిరమై భవదీయబుద్ధియం
దొలసెనొ బూదిలోనఁ గ్రమ మొందఁగ వేల్చిననేయివోలె ని
ష్ఫల మయి పోయెనో యనుడుఁ బ్రాంజలి యై తగ నాతఁ డి ట్లనున్. 216

తే. పుత్రశోకాపహంబును బుణ్యతమము, నైనయాఖ్యానమున నాదుమానసంబు
కలఁక యంతయుఁ బాసె నిష్కల్మషుండ, నైతి నీదయఁ జేసి సంయమివరేణ్య.

వ. అనిన విని యత్తపోధనుండు ప్రీతుండై నీ కెద్ది వలయు నడుగు మిచ్చెదననుటయు
సృంజయుండును దేవా నీవు ప్రసన్నుండ వగునంతకంటె మిక్కిలివలయునది

యెయ్యది భవత్ప్రసాదభాజనంబు లయినవారికి దుర్లభంబు లగువస్తువులుంగలవే యనుటయు నమ్మునివరుండు.

క. మ్రుచ్చులమూఢత్వమునం, జచ్చి నరకవాసమునకుఁ జనినతనయు నేఁ
దెచ్చెద మగుడఁగ వే నీ, కిచ్చెద వగ పుడుగు మింక నేనియు నధిపా. 219

వ. అని చెప్పిన. 220

క. దేవముని యిమ్మెయిం దగు, దీవన యిచ్చుటయు నరుగుదెంచె సువర్ణ
ష్ఠీవి గడు నద్భుతంబుగ, నావిభుఁడు ప్రమోదసంభృతాత్ముం డయ్యెన్. 221

వ. ఇవ్విధంబున నత్తపస్వి యిచ్చినయక్షమారునకు స్మరణంబుం డస్త్రశిక్ష గావించి వివాహంబొనరించి యతండు యాగంబులఁ ద్యాగంబుల భోగంబులం దనమనంబునకు ప్రియంబు సేయుచు సంతానవంతుం డై నెగడిన నతం డత్యంతసంతోషంబునం బొడలె ని ట్లాసువర్ణష్ఠీవి యశిక్షితాస్త్రుండును నకృతవివాహుండును నయాగకర్తయు నత్యాగవిదితుండును నభోగభాగియు నసంతానవంతుండును నగుసమయంబున సమయుట కారణంబు గా నన్నారదుండు గారుణ్యంబునం గ్రమ్మఱ వానిం గలిగించె నది య ట్లుండె నవ్విశేషంబు లన్నియు సంపన్నంబు లయి శౌర్యంబున శత్రుధైర్యంబు దూలించి మేలిమి వడసి నాకలోకసౌఖ్యంబునం బొందినవాసవపౌత్రునకు వగచుట వివేకంబు తెరువు గాదు విను మీలోకంబు దుఃఖబహుళం బగుటఁ దపోదానాద్యనుష్ఠానంబుల మానవులు సుర లోకసుఖంబు సాధింపం జూచుట సుప్రసిద్ధంబు గాదె నీ వయ్యర్జునునందనుఁ డెట్టి పుణ్యపరులకుం బడయ నరిది యగుపదంబున నునికి దెలియుటకును బావనంబు లైనపలువురభూపతులవృత్తాంతంబులు వినుటకును ఫలం బయినపరిజ్ఞానంబున సమాధానసుస్థిరుండ వై యుండుము పోయి వచ్చెద నని పలికి పారాశర్యుం డంతర్ధానంబు నేయుటయు ధర్మసూనుం డుపశమితశోకుం డయ్యును విప్ర చ్ఛండువచ్చినవానితో నే మనువాఁడ ననుతలంపు వుట్ట నూర కుండె ని సంజయుండు సెప్పుటయు. 222

తే. అతనితో ధృతరాష్ట్రుఁ డి ట్లనియెఁ గ్రీడి, సంగరమున సంశ్లిష్టకసమితి నేమి
నేసె సుతువార్తయెవ్వరు సెప్పి రాతఁ, డట్లు దెగుటయెఱింగి యెట్లయ్యెఁజెపుమ.

క. అనిన విని సూతసుతుఁ డి, ట్లనుఁ బేరడవులు దహించుననలముచందం
బున సంశ్లిష్టకసేనల, ననిమిషపతిసుతుఁడు దీవ్రుఁ డై పొరి వుచ్చెన్. 224

అర్జునుఁడు శిబిరంబునకు వచ్చుచెడ దుర్నిమిత్తంబులం గని కృష్ణునితోఁ జెప్పుట.

వ. అట్లు మర్దించి మగుడునప్పుడు మాధవు నాలోకించి. 225

చ. కలయఁగ దుర్నిమిత్తములు గానఁగ నయ్యె మదీయచిత్తముం
గలఁగెడు మేను వ్రాణువడఁగాఁ దొడఁగెఁ గురుఁ డారయంగఁ గే
వలుఁడె నృపాలుఁ డేదెసకు వచ్చెనొ యన్న నతండు రాజుఁ ద
మ్ములు సుఖు లొండుమై నశుభముం గల దిప్పు డెఱుంగ నయ్యెడున్. 226

హ. అని పలికెఁ దదనంతరంబ యద్దామోదరధనంజయులు సంధ్యాసమయసముచిత కరణీయంబు లాచరించి యరుగుదెంచి నిజశిబిరంబు సొత్తెంచి రది చిట్లిన చిత్ర రూపంబులు గలకుడ్యంబునుం బోలె వివర్ణాకారు లైనజనులవలనం బాడఱి యున్నం దత్ప్రకారం బనుసంధించి యన్నరుండు నారాయణున కిట్లనియె. 227

క. సైనికులు నన్నుఁ గనుఁగొని, యాననములు వాంచి తొలఁగి యరిగెద రది యే మో నేఁడు వేణువీణా, గానస్వనములును వీటఁ గలుగవు కృష్ణా. 228

క. ఈమేలు ప్రజ కొనర్చిన, యీమహిమకు నెలవు గొంతియగ్రతనయుఁడో భీముఁడొకొ తమ్ముఁగుఱ్ఱలొ,కో మఱి యెవ్వరొకొ తలఁపు గొలఁదికి మీఱెన్.

ఆ అలరు మొగముతోడ నభిమన్యుఁ డేలొకో, యెదురు రాఁడు నాకు నెట్టివార్త చెప్పలు సోకునొక్కొ చే వెట్టికలఁచిన, భంగిఁ ద్రిప్పికొనఁ దొడంగె మనము.230

క. పలుమాటల కిటు మఱుమాఁటలు వలుకనికృష్ణుతో నడలు మది మెలవం బలుకుచు ధర్మసుతునివిడి,దల కరిగెను మోము వెల్లఁదనమునఁ గదురన్. 231

వ ఇవ్విధంబున నరిగి యన్నరపతి బంధుమిత్రులును మాన్యరాజన్యులుం దానును నొక్కయెడ నున్నం దత్ప్రదేశంబునకుం గేశవుండును దోడన చనం జని వారుమ్మలించి యునికియు వారలలోన సుభద్రాసూనుండు లేమియుం జూచి సవ్యసాచి యడుగులు దొట్రుపడ సక్కొలువులోనికిం బోయి కలయం గనుంగొని యెలుంగు రాల్పడ నిట్లనియె. 232

క. ఆననములు వెలువెల్లం, గా నడ లొదవినది మీకుఁ గానఁ [1]దడవ మీ లో నభిమన్యుఁడు లేఁ డే,మో నాకుం జెప్పుఁ డేల యూరక యుండన్. 233

క. ధనురాచార్యుఁడు దగఁ బ,న్నినపద్మవ్యూహ మెరుగు నేరదు చొరు మం చనుమానింప కతనిఁ జొరు, మనరు గదా మీరుపాయ మాఱిడిబోవన్. 234

ఉ. అమ్మెన సొచ్చుచొప్పు దెలియన్ వినె నంతియ కాని యిమ్ములం
గ్రమ్మఱుభంగి వాఁడు వినఁగానఁడు దీని నెఱుంగ కున్కిఁ బొ
పమ్మునఁ బోయి మీరు సొరఁ బంచిన నుక్కునఁ జొచ్చి యోధబృం
దమ్ములచేత మ్రగ్గఁడు గదా కురువీరులు సుట్టు ముట్టినన్. 235

మ. హరిమేనల్లుఁడు గొంతికూర్చుమనుమం డస్త్రత్తనూజుండు సం
గరకేళీనిపుణుండు దివ్యశరశిక్షాశాలి యవ్వీరు నె
వ్వరొకో నేలకుఁ దెచ్చి రొక్కరునిచే వాఁ డేల చిక్కుం బొరిం
బొరిఁ బెక్కండ్రురు విచ్చుచుం బొదువుచుం బోరాట గల్గెం జుమీ. 236

క. గురులకు భక్తుఁ డుదారుఁడు, గరుణ గలఁడు శౌర్యధైర్యగాంభీర్యధురం
ధరుఁడు [2]మొగ మోడు నాసుర,వరపౌత్రుఁడు లేమి కోర్వ వచ్చునె చెపుఁడా.

క. అన్న గుమోమును నత్తెలి,గన్నులు నవ్వెడఁదయురముఁ గన్నారంగాఁ

---

1 బడఁడు. 2 మొగమోడునే సుర.

గన్నను బ్రదుకుదుఁ గానక, యున్నను బ్రాణంబు లెట్టు లుండఁగ నేర్చున్. 238

సీ. హంసతూలికపాన్పునందుఁ [1]బొండెడుమేను కఠినంపునేలతోఁ గదిసె నేఁడు
గొడుగులనీడ సై నడరఁ జెన్నగుమోము పొరిఁ బర్వు పెందూళి బ్రుంగె నేఁడు
లలనలు లీలమైఁ గొలువ నుండెడుభోగి వఱుళులలో నున్న వాఁడు నేఁడు
నానాజనములకు నాథుఁ డై శోభిల్లుదొర యనాథత్వంబుఁ బొరసె నేఁడు
ఆ. వినయరతుఁడు హృదయవిదుఁడు సుభద్ర గా, రాబుపట్టి మగలరాజు మాన
ధనుఁడు దివిజరాజుమనుమఁడు సాచెలి, కాఁడు ముద్దులాఁడు లేఁడు నేఁడు. 239

ఉ. అక్కట మందభాగ్యునకు నట్టితసూభవరత్న మెవ్విధిఁ
డక్కు విధాత నిర్దయుఁ డొడంబడునే కడు మేలివస్తువుల్
వెక్కుదినంబు లున్కి యరిబృందము పిల్చినఁ బోటుబంట నై
యక్కడ కేల పోయితి మహాగుణభూషణుఁ గోలుపోయితిన్. 240

వ. అనుచుఁ జదికిలంబడి ఘల్లునుండు. 241

ఉ. హా యను ధర్మరాజతనయా యను న న్నెడఁబాయ నీకుఁ జ
న్నే యనుఁ దల్లి నేఁపఁ జనునే యనుఁ గృష్ణుఁడు వీఁడె వచ్చె రా
వే యను నొంటి వోకఁ దగవే యను నేగతిఁ బోవువాఁడ నే
నో యభిమన్యుఁడా యనుఁ బ్రియోక్తుల నుత్తరఁ దేర్పవే యసున్. 242

వ. అని మఱియు ననేకప్రకారంబులం బలవించి యుధిష్ఠిరునాననం బాలోకించి 243

ఉ. పావని నేరి యుండఁడొకొ పార్షతుఁ డచ్చట లేఁడె యొండుమైఁ
బోవఁగఁ బంచితే ద్రుపదుఁ బోరికి సాత్యకి రాక తక్కినే
భూవర మత్స్యనాథుఁ డెటవోయెనొ డెప్పర మైన నీతనుం
గావఁగ రాక తక్కినొ తెగం గత మేమి సుభద్రపట్టికిన్. 244

అర్జునుఁడు ధర్మరాజు నభిమన్యుండు సచ్చినవిధంబు నడుగుట.

క. పడుఁగాక యేమి పగఱుం, గడిమి మెఱసి చంప నొంపఁ గనియెనె నృప నీ
కొడు కిట యట సూడక యె,క్కుడుమగఁటిమి నుఱికి వేరు గొనియెనె పోరన్. 246

వ. అని పలికి నిట్టూర్పు నిగిడించి చింతించి 246

చ. పలువురు సుట్టు ముట్టికొని బాణకృపాణముఖాస్త్రశస్త్రపం
క్తులఁ గడు నొంపఁగాఁ దనకుఁ దోడ్పడువారలు లేక నఁ మదిం
[3]దలఁపఁడ యత్తఱిఁ రిపువధంబున కెద్దుము తండ్రి యేను గొం
దలమునఁ బొంద కుండ నని తాఁ బలుమాఱును జీర కుండునే. 247

క. అక్కట తప్పఁ దలంచితి, నక్కొలఁదులవాఁడె కృష్ణునల్లుఁడు పోరఁ
గ్రుక్కునె బాహాగర్వము, దక్కునె నాకొడుకు మిన్ను [3]దలపై బడినన్. 248

ఆ. పిన్ననగవుతోడఁ జెన్నెసలారుసొ, భద్రు మొగము సూడఁ బడయకున్న

1 బండెడు మేను. 2 దలఁపఁడె. 3 దనపై బడినన్.

హాఁడ నామనంబు వ్రయ్య లై పో దిది, ఱాతఁ జేసినది యొకో తలంప. 249

క. పలువురు క్రూరత బాలునిఁ, జలముకొని వధించునపుడు శౌరిని నన్నుం
దలఁపరొకో మనముల వా,గలు దానికి [1]నేమి నీఁగ రాదయ్యెడినో. 250

క. కటకట పేరిన పెన్నె,త్తుట జొ త్తిల్లి యున్న మేనితోఁ గొడు కేచ
క్కటిఁ బడి యున్నాఁడో య,చ్చెటు సూపెడువారు లేరె చూచెద వానిన్.

సీ. పడి యుండి వాఁ డిలఁ బొడిచినచందురు క్రియఁ దత్తలము వెలిఁగింప కున్నె
యే మని నాతోడఁ బ్రేముడించునొకో సుభద్ర పుత్రునిఁ జూడఁబడయ కున్కిఁ
బగతుర నిర్జించి మొగముపోటుల నొచ్చి,పొడసూపరాఁ డయ్యెఁ గొడుకు నాకు
నడలునఁ దల్లడపడియెడు ద్రౌపది వంత మాన్పింప నెవ్వరికి వశ మె

తే. యని యలంతమైఁ బలుమాట లాడుచుండి
తలఁచి మఱియును ధర్మనందనునియాన
నంబు వీఱ్ఱించి నిర్జరనాథతనయుఁ
డెలుఁగు గుత్తుకఁ దగులంగ నిట్టు లనియె. 252

వ. సంశ్లథకసమితితోడం దమకించి పోరి పోరి కౌరవసైనికులసింహనాదంబుల వింటి
నప్పు డెలుం గెత్తి యుయుత్సుం డాడినమాటల నాకర్ణించితి. 253

సీ. పెనఁగంగఁ జాలరు బీభత్సుతో మీరు బాలుని నొక్కరుఁ బలువు రిట్లు
సంపితి రిది మీకు సంతోషకాలమే యేడ్తురు గా కార్వ నేల చెపుఁడ
హరికి నర్జునునకు నప్రియం బొనరించి బ్రదుకంగ వచ్చునే భవున కైన
నది యట్లు లుండె నీయధికపాపముఫలం బెట్లును జెఱుపక యేల తక్కు

ఆ. ననియె నివ్విధమున నరిసేన యోధుల, నతఁడు వలుక వీనులార వినియుఁ
దెలియ నైతి వాసుదేవుండు [2]వినియెన, యని తలంచి దానినంత గొనక. 254

క. మనుజాధిప తగుసమయం,బున నీ వెఱిఁగింపఁ గన్న ఁ బొరిపుచ్చనె వే
చనుదెంచి నీసుతుం బొ,దివినయెడఁ దత్క్రూరయోధవీరుల నెల్లన్. 255

క. అని పలికి మఱియుఁ గొడుకుం, బనవుచు శోకమున మునుఁగుఫల్గుననిఁ దగం
దనకరములఁ బొదువుచు నిట్లను హరి చిత్తంబులోన నడ లూనంగాన్. 256

చ ఇటు దగునయ్య శూరులకు నెల్లను బోకడ యిట్ల కాదె యే
మిటికి నలందురక్ మొనలు మేకొని యాయుధజీవనంబు నూఁ
దుటయు నెఱుంగవే రిపులఁ ద్రుంచి యశం బిల నించి పుత్రుఁ డె
క్కటి దివిచూఱకోఁ ప్రియమ కా కిది యప్రియమే తలంపఁగాన్. 257

ఆ. ఎఱుఁగ వలయుదాని నెఱిఁగి కోవిదుఁ డగు, నట్టినీకు వగవ నగునె పార్థ
నీదువంత సూచి నీవార లందఱు, దీను లైరి వీరిఁ దేర్పవలదె. 258

వ. వీరలం జూచి తగుమాట లాడు మనిన నత్యంతశోకాక్రాంతస్వాంతుం డగుచు

1 నేమి యెఱుఁగ రాద. 2 వినియెనే, యని.....నంత గొనన.

సుభద్రా కాంతుండు గద్గదకంఠంబుతోడం దోడంబుట్టువుల కి ట్లనియె. 259

చ. మనసిజమూ ర్తి యైనయభిమన్యునిమాటలు వీనులార నే
వినఁ వలతుం దదీయమృతి వేడ్క- నొనర్చినవారు గ్రక్కునం
జని తగ వానిఁ గాంచి సుఖసంగతిమైఁ జరియించునట్లుగా
ననిచెద నేటిపోరు దెలియం గలభంగియు మీరు సెప్పఁడా. 260

వ. అని మఱియును. 261

చ. అలవుఁ జలంబు శౌర్యమును నస్త్రమహా త్వముఁ గల్గునిందఱుం
గలుగఁగ నెట్లు సచ్చు బలభుస్మరుచే నయినం బ్రచండదో
ర్బలవిభవాభిరాముఁడు సుభద్రసుతుం డిది యెన్నిభంగులం
దలఁచిన బోల దేమిటికతంబున నామన మిట్టు లయ్యెనో. 262

క. మిమ్మును బొంచాలురఁ గడు, నమ్మి చెడితి వానిరణమ్మునఁ బ్రౌఢ
త్వ మ్మిట్లు లేమి యెఱఁగిన, నెమ్మెయిఁ గాచికొన నేఁ నే యబ్బాలున్. 263

క. రథవితతి వఱపి మీ రవి,తథముగఁ గవియంగ మిమ్ముఁ దాఁకి కలఁచి యే
రథికులు సమయించిరి యరి, మథనభుజావిభవు నక్కుమారోత్తమునిన్. 264

వ. అని యంత కంత కగ్గలించునుష్మలికంబునం గలంగి యంత నిలువక. 265

క. ఉక్కును నస్త్రబలము మీ-, కెక్కడియది సాల నైతి రిందఱు నని న
య్యొక్కరుఁ గావఁగ మీ రీ, తక్కువ కోర్చితిరి మిమ్ముఁ ద క్కన నేలా. 266

క. బలహీనులు సంగరభీ,తులు నగుమి మ్మెఱఁగి యెఱఁగి తొలఁగి తనూజుం
దలఁపక యొంటి మెలఁగుచెం,గలి నగునను దూఱుకొంపఁ గా కేమందున్. 267

తే. మానుసులువోలె నున్నార లేను లేని
తఱి మహాగుణశాలి నాతనయుఁ గాచి
కొనఁ గడంగర సింగారమునకుఁ గాక
మఱువులును నైదువులు మీకు మానమునకె. 268

వ. అని భంగించి యూర్పులు సందడింప మొగంబు బిగు వాపం గ్రోధశోకంబులు మనంబున[1]ఁ బెనంగొనం గన్నీ రొలుక నూర కున్న నెల్లవారు నతనికి మాఱు పలుకను దేఱి చూడను వెఱచి యుండి రప్పు డచ్యుతుం డొక్కరుండు ననునయాలాపంబులం దేర్పుచుండం బొండవాగ్రజుండు గుపితౌఖండలనిభుం డగు నాసవ్యసాచితో సాంత్వనస్వరంబున ని ట్లనియె. 269

ధర్మరా జర్జునుని కభిమన్యుండు సచ్చినవిధంబు సెప్పుట.

సీ. అనఘ సంశ్ప్తకహాననంబునకు నీవు సనిన నొడ్డన మేర్చికొని కడంగి
నడచి ద్రోణునిఁ దలఁపడితి మవ్వీరుమోహారమేము సారఁజాల మైతి మనఁగ
నేల తద్బాణార్చు లేర్చిన నక్కడఁ దేఱి చూడను లేక త్రిప్పికొంటి
మమ్మెన భేదింప నభిమన్యుఁ డొప్పుఁ బొ మ్మనియెడుశీతలఁపు నా కపుడు పుట్టి

1 ముప్పిరిగొనం. 2 బుద్ధి నా కపుడు.

ఆ. వానిఁ బిలిచి నీవు వాకిలిఁ బుచ్చు మం,దఱము మొగ్గరంబు దఱియఁ జొచ్చె
దము వడిని భవత్పథంబున ననుడు నం,భోధి [1]సొచ్చుకరటిపోల్కిఁ జొచ్చి. 270

క. నీయుపదేశము దనచే, దోయిబలువ్రు దోఁడు గాఁగ ద్రోణుఁ గడచి వే
పోయి మొనఁ జొచ్చి సైన్యము,పాయపడఁగఁ గలఁగఁ జెదరఁ బఱవఁగఁజేసెన్.

క. కని కుంభజముఖ్యులు వా,నిన పొదువఁగ నేముఁ జొచ్చి నిరతిశయరయం
బున వానికిఁ దోడ్పడుటకు, జనఁ జన మా కడ్డపడిరొ సైంధవుఁడు వడిన్. 272

వ. అతండు రుద్రవరానుభావంబునం జేసి యక్షుద్రబలుం డగుట నే మతని మిగు
లం జాలక చిక్కితి మాసౌభద్రుం జుట్టు ముట్టి గురుకర్ణకృతవర్మకృపగురుపుత్రాది
యోధవీరులు పెక్కండ్రు సిక్కువఱుపం జేవ సెడక వాఁడు బలంబు మెఱయఁ
జలంబు నెఱయ నారాధేయప్రముఖులం బఱపియు బృహద్బలలక్ష్మణప్రభృతు
లగురాజుల రాజకుమారులఁ బలుపురం జంపియు సొంపారెం బదంపడి పదా
తియు గదాపాణియు నై రథాంగపాణియల్లుండు దూఁగాడుచుం బోరాడునెడ
దుశ్శాసనతనయుండు దాఁకి వానిచే విరథుం డై తానును గద గొని పెలుచం
దలఁపడియె నత్తెఱంగున నైనగదారణంబున వారిరువురుం బరస్పరనిహతు లై
పడి రివ్విధంబున నక్కుమారుండు దనతండ్రులకును మామలకును రూఢి యగు
రణక్రీడం గీర్తిపరిస్ఫూర్తియు నాకలోకసుఖంబునుం జేకొనియె నని చెప్పుటయు.

క. తెల్లముగ సుతుపడుట విని, జల్లని డెందంబు సెదర సంధులు ప్రిదులం
దల్లడ మగ్గల మై మూర్ఛిల్లె నరుఁడు బంధు లెల్లఁ జేష్టలు దక్కన్. 274

వ. ఇట్లు పరవశుం డైనఁ గృష్ణయుధిష్ఠిరులు గరతలంబుల నెత్త నొక్కింతసేపునకు
నేదదేఱి సైంధవుం దలంచి యతండు. 275

ఆ. అవుడు గఱచి యెట్టనగునాననంబుతో,బొమలు ముడిచి చెమట పొడమ మేను
కంప మొందఁ గనలు గదిరినకటికిన, వ్వెసక మెసఁగ నన్న కిట్టు లనియె. 276

మ. వినుఁడీ నాదుప్రతిజ్ఞ నీవు నిఖలోర్వీనాథులుఁ సింధురా
జు నవశ్యంబును నెల్లి సంపుదు భయస్థుం డై నినుం జొచ్చినఁ
వనజాక్షుఁ శరణంబు వేడినను గర్వం బేది నన్నుం దగం
గనినం బోరు దొఱంగి పోయిన నెఱుంగం గాని సత్యవ్రతా. 277

క. బాలధ్వంసకు నాదు,శ్శీలుం గాచుటకు నన్నుఁ జెనకిన నస్త్ర
జ్వాలలఁ గౌరవయోధులఁ, దూలించుచు వానిఁ గవియుదుం జటులగతిన్. 278

ఆ. ఇట్లు నేయ నైతినేని గురుద్రోహి, గతికి బ్రహ్మహూతిగతికి మద్య
పానరతునిగతికి మానార్షజనపరి,వాదిగతికిఁ బోవువాఁడ నధిప. 279

వ. మఱియు నొక్కప్రతిన యవధరింపుము. 280

చ. అనిమిషదైత్యకింపురుషు లాదిగ నెవ్వరు వచ్చి కాచినం

---

1 సొచ్చు గరుడు పోల్కిఁ.

దునుముదు నెల్లి సైంధవునిఁ దోయజమిత్రుఁడు గ్రుంక కుండుము
న్న నరవరేణ్య యిత్తెఱఁగు నా కొనరింపఁగ రాక యున్న నే
ననలము సొచ్చువాఁడ నృపు లందఱుఁ జూడఁగ గాండివంబుతోన్. 281

వ అని పెలుచం బలికి యప్పరమఘోరదండంబు దెప్పించి సజ్యంబు గావించి గుణ ధ్వని నిగుడం జేయుటయుఁ బద్మనాభుండు పాంచజన్యంబు పూరించె దేవేంద్ర పుత్రుండు దేవదత్తం బొత్తె నన్నాదంబులును దత్సైన్యసింహనాదంబులును దూర్యనినదంబులును నింగి యొంగం జెలంగె నగ్గాండీవంబును నృత్తంబు నేసిన చందంబు నొందె నస్త్రంబులు గవదోనలు వెలువడి వెలిం గె నయ్యవసరంబునం గొండొక దెలివొంది పవననందనుం డప్పరందరనందనువదనంబు వీక్షించి. 282

క అతితీవ్రమైన నీదగు, ప్రతిన కుపోద్బలము గాఁగఁ బరఁగినధీరో
ద్ధతపాంచజన్యరవమున, ధృతి దూలకయున్నె కురుపతికి నిద్రసుతా. 283

వ. అని యగ్గించె నాసమయంబునం గోపంబు పెంపునను బూనికిపైభరంబునను భీమసేనునిసల్లాపసౌహార్దంబునను దనడెందంబుశోకంబు డిందువడం గలయం గనుంగొని విజయుని వందిమాగధసందోహంబులు సంస్తుతించె నట్టియెడ నిక్కడ. 284

క. జననాథ పాంచజన్య,ధ్వనిఁ గూడి చెలంగుదేవదత్తరవంబున్
విని భీతిసంభ్రమంబుల, మనసైన్యము లెల్ల ఘూర్ణమానము లయ్యెన్. 285

క. అప్పుడు వేగపుఁజారులు, సెప్పిన నంతయు నెఱిఁగి సింధువిభుఁడు దగ్
గఁ బ్పెడునెవ్వగఁ బెల్లున, నిప్పులఁ బడినట్లు గాలు నిలువఁగ లేమిన్. 286

అర్జునుని ప్రతిజ్ఞ విని సైంధవుఁడు భయపడి దుర్యోధనునితోఁ జెప్పుకొనుట.

క. చని యాప్తు లైనబలవ, న్నసుజేంద్రులు గొలువ నున్న మానవనాథుం
గని యి ట్లను [1]సిగ్గు గడచి, తనయుల్లముఁ గలఁచి పెఱపు దల్లడవెట్టన్. 287

ఉ. ఏ నొకరుండనే తనకు నెగ్గొసరించితి నేల నాపయిం
బూనినవాఁడు ఫల్గునుఁడు పోర వధింపఁగ [2]నక్టి పాడి మీ
కేనెఱసంతసంబు వగపేటికి నా కెట యేని పోయెదన్
వానిప్రతిజ్ఞ కడ్డపడువారె సురాసురసిద్ధసాధ్యులున్. 288

వ. అనుచుం గొలువు గలయం గనుంగొని. 289

ఆ. ద్రోణకర్ణశల్యదుర్యోధనులుఁ గృప, బాహ్లికులును జముఁడు వట్టికొన్న
వాని నైనఁ గావ వలతురు వలచిన, నొల్ల కున్న నెట్టులొకో యెఱుంగ. 290

వ. అని వెండియు. 291

క. పెదవులు దడుపుచుఁ గాళ్లెన్, గుదివడ వడఁకుచు మనంబు గొందలపడఁగా
నిదియేటిమాట లాడెర, దుదిఁ బార్థుఁడు గానకుండఁ దొలఁగన వలయున్. 292

---

1 సెఱుకగడచి. 2 నేటిపాడి; నెట్టిపాడి; నిట్టిపాడి; నట్టిపాడి యిం, నేనెరి సంతసంబె.

వ. మీ యందఱచేత ననుజ్ఞాతుండన కదా పోయి వచ్చెద ననవుడు నిజకార్య ధురంధరుం డగునకుఁ-రుధరణీవరుం డతని కి ట్లనియె. 293

మ. మును నీ వెన్నితి విక్రమాఢ్యులని మమ్ముం గొందఱఁ ద్రోణిపెం
పును వార్ధిక్యబలంబు సొబలునియేపుం జేసయఁ సోమద
త్తునిధైర్యంబును శౌర్యముఁ శలుమహాదోర్దర్పముం గూడ నె
న్నిన నీ కె ట్లగుఁ జూడు మిట్టిమగలు [1]న్వే యేల ని న్నిత్తురే. 294

క. నమ్ముము వెఱవకు మేనును, దమ్ములునుం గోట నీకుఁ దాత్పర్యము మై
నిమ్మేటిమగలు సూరెల, నెమ్మి నిలువ నింద్రుఁ డైన నీకెదు రగునే. 295

వ. అని చుట్ల నున్నరాజులం జూపిన నూఱడిల్లి యంత నిలువక నీకొడుకుం దోడ్కొని ద్రోణునికడకుం జని జయద్రథుండు దనకు నర్జునునకు ధనుర్విద్యా విభవంబునందలివాసి యెట్టి దని యడిగిన నతండు నీకు నతనికి నాచార్యకంబు సమప్రకారంబ యవ్వీరుండు వివిధశ్రమంబులయలజడి కోర్చి యలఘుప్రయోగంబులు వెక్కులు సాధించుటం జేసి నీకంటె నధికుం డైయుండు నది యట్లుండె నేను గలుగ నీ వాసవ్యసాచికి వెఱవ వలదు మద్బాణంబులమఱువున నున్న నిన్ను దేవతలకుం దేఱి చూడ వచ్చునే విష్వచ్చునకుం బ్రవేశింపరాని బంధురవ్యూహంబు వన్నించెదఁ గులధర్మంబు శిథిలంబు గా కుండ సమరంబు సేయు మని చెప్పి వెండియు. 296

క. శ్రుతు లభ్యసించి తతుల, క్రతువులు నేసితి కులంబు రక్షించితి నీ
వితరులక్రియ మృత్యుభయా,న్వితుఁడవు గాఁ దగునె మేదినీవర యింకన్. 297

క. యాదవకౌరవపాండవు, లాదిగఁ గల యఖలనృపులు నవ్యయవృత్తిఁ
మేదిని నిలుతురె క్రమమున, బోదురుగా కెల్లజనులుఁ బోవుదెరువునన్. 298

కి. తపములు దానంబులుఁ జే,సి పడయలోకంబు లెల్లఁ జేయలఁతులుభూ
మిపులకు సంగరవిద్యా, నిపుణతఁ దలఁ కుడిగి పోర [2]నేనియుఁ జాలున్ 299

క. అని యూఱడిల్లఁ బలికిన,విని యతఁడు గలంకు జేఱి విభుఁడుం దానుం
జని సంగ్రామోత్సాహం,బునఁ బొదలిరి తూర్యఘోషములు దివి ముట్టన్. 300

వ. సర్వసైన్యంబులును ధైన్యంబు ,వాసి కయ్యంబుకడంక నుల్లసిల్లెసైనికోత్తముల సింహనాదంబులు సెలంగె నిత్తెఱంగున భవత్తనయుశిబిరంబు సముద్యమసుము ఖంబయ్యె నంత నక్కడఁ బొండవాగ్రజుండు పాంచాలమాత్స్యపాండ్యయానవ కేకయాదిరాజలోకంబుశోకంబు దగుమాటల మలుఁగం జేసి విడిదలకుం జన నియమించి యనుజుల నచ్యుతునిం బెట్టికొనియున్న యెడ నగ్గోవిందుండు గాం డీవి కి ట్లనియె. 301

---

1 న్నేనుండ ని న్నిత్తురే. 2 నేర్చినఁ జాలున్; నిల్చినఁ జాలున్.

క నాతోఁ దలపోయక రో,షాతురతం బ్రతినపట్టి తవనీనాథ
వ్రాతంబు వినఁగ నిట్టులు, చేతాఁకున డెప్పరంబు నేసితి కంటే. 302

క. అ స్తమయమునకు మును రిపు,మ స్తకముం దునుమవలయు మన కిది సాల
1దు స్తరమును నగు న స్త, వ్య స్తం బగునేని నాకు వగపు గదిరెడున్. 303

వ. మనవేగులవారు వచ్చిరి వారు చెప్పిన తెఱంగు వినుము నీవు ప్రతిజ్ఞ నేసిన మ్రోసినచందంబుల పెల్లున బెదరి యవ్వీటివారు గవ్వడి కొడుకుచావునకుం గోపించి యిప్పుడ యెత్తివచ్చునని రథకరితురంగంబుల నాయితంబు నేయుచుండ సైంధవుండు దనచారులచేత నీయాడినమాటలు విని వెఱచిఱచి కురురాజు గొలు వున్న చోటికిం జని సిగ్గఱి నిన్ను నగ్గించి నీప్రతిన యెఱిఁగించి యతండలిగిన మీరు గావ లేరని పలికి తా నెందేనియుం బోయెద ననిన నమ్మనుజపతి గురు కృతవర్మకృపకర్ణశల్యాశ్వత్థామప్రభృతు లగుమేటిమగలం బేర్కొని వీరును నా తమ్ములును గలుగ నరునకు నిన్ను జుట్టనవ్రేలనుం జూప వచ్చునే యని భయంబు వాపె భారద్వాజుండును మహోత్సాహుం డై దురవగాహవ్యూహవిధానం బున జయద్రథుం జేర కుండ నిన్ను నిలువరించువాఁ డయ్యె నది యట్టిద వా రొక్కొక్కరుండు గెలువ రానియట్టిజెట్టిజోదు లందఱు నొక్కపనికిం దలకొని నిలిచిన గెలుచుట యశక్యంబు గాదె యిక్కార్యం బార్య లగునా ప్తజనం బులం గూర్చికొని విచారింపవలయు ననవుడు వివ్వచ్చుండు నవ్వచు నిట్లనియె.

అర్జునుఁడు కృష్ణునితోఁ దనప్రతిజ్ఞావిషయంబు లైనవాక్యంబులు చెప్పుట.

క. వారి నెఱుంగుదు నేనును, వారలు న న్నెఱుఁగుదురు భవత్సాహాయ్య
స్ఫారబలోద్ధతి గలుగఁగ, వారే తప్పింపఁ జాలువా రీపూన్కిన్. 305

వ. ఏను జయద్రథుం జంపుటకుం దమకించి తఱుమునప్పుడు నాకు నెవ్వ రడ్డంబు సొచ్చి రేనియు. 306

మ. పటునారాచపరంపరా ప్రసరదర్పం బేర్పడం బేర్చి త
ద్భటసంఘంబును ఘోటకవ్రజము శుంభత్స్యందనౌఘంబు ను
ద్భటకుంభిప్రకరంబునుం బొదివి విధ్వంసంబు గావించె నె
త్తుట జొత్తిల్లెడునట్లు నేయుదు సమిద్భాభాగ మత్యుగ్రతన్. 307

క. కౌరవసైన్యంబులఁ గల, వీరులయస్త్రములు నాదువివిధాస్త్రగతి
క్రూరప్రవాహముల కెదు,రే రాజీవాక్ష యాదరింపకు వారిన్. 308

క. వెఱఁగుపడి కుంభభవుఁడుం, బెఱరథికులుఁ జూచుచుండ బీరము లావ్ర
మెఱయఁ జలము నెఱయఁగఁ దల, దటిఁగెద సైంధవుని నేల తలఁకెదు కృష్ణా.

క. కురుపతిబలముల యేలా, చరాచరము లైనభూతజాలము లెల్లం
దరతరమ యడ్డపడినం, దెరలిచి పడ వైతు సింధుదేశాధీశున్. 310

---

1 దు స్తరమగుపని య స్త.

ఆ. గురునియలవుఁ జలము వెరవును గలఁచి నీ, యాన గాండివంబునాన దివ్య
శరములాన యెల్లి సైంధవుతల యెల్ల, భంగిఁ దునిమి వైతుఁ బగఱు దలఁక.311

చ. కనియెదు సైంధవుం గడచి క్రందుగ నాకు నెదుర్చురాజులం
దునుమఁగ భూషణోత్కరముతోఁ బదహస్తశిరంబు లుర్వియై
చెనఁగొని చారుభంగియును భీషణరేఖయుఁ దాల్ప నెత్తురుఁ
నెనడును గ్రోలి భూతములు నిక్కుచు నీల్గుచుఁ జొక్కుచుండఁగాన్. 312

క. అవ్వలిసైనికు లడలఁగ, నవ్వచు మనవార లార్వ నారాయణ న
న్నెవ్వరు మార్కొన లేమికి, నొవ్వం గురురాజు నేఁ దునుముదును ద్రోహిన్.

తే. సాధనము గాండివం బలె సమరకర్త, యర్జునుం డలె సారథి యబ్జనాభుఁ
డలె మరల్వఁగ నచ్చునే యారభంబు, హరున కైనను నెఱుఁగక యంటిగాక.

క. వూనఁగ రాదే నా కె,ద్దానిం బూనినను నీవు దలకొని తీర్పం
గా నునికి గలుగ నే నీ,చే నుండఁగ నిట్టు లేల చెప్పెదు చెపుమా. 315

క. ఈప్రతిన యెట్టిలెఱుఁగున,న్నప్రతిహతవృత్తి నెగడునట్టి లెఱుఁగు లో
కప్రభువ నీవ చేయ న,తిప్రకటపరాక్రమప్రదీప్తుఁడ నగుదున్. 316

క. మమ్ము నరయుభరమున నీ, విమ్మెయిఁ దలపోసి తింక నిచ్చట నేలా
నెమ్మది నింద్రింపంగాఁ, బొమ్ము ప్రభాతమున రథముఁ బూన్పఁగ వలయున్. 317

వ. అని యివ్విధంబున సల్లాపంబులు సేయుచు నరనారాయణు లత్యంతకుపితాంతఃకరణు లగుచుఁ బాములు రోఁజుపోల్కి నిట్టూర్పులు నిగిడించుచున్నం బురంద రాదిబృందారకులు భయంబు గొని దీన నేమి వుట్టునో యని చింతాక్రాంతు లైరి వారిధులు సంక్షోభించె సరిత్ప్రవాహంబులు ప్రతిగమనవ్యాకులంబులయ్యెఁ గాననశైలసహితంబుగా మహి సంచలించె మఱియు మాతంగతురంగనరనికరం బులనాశంబులు దెలుపునుత్పాతంబు లనేకంబులు దోఁచె విశేషించి కారవ స్కంధావారంబున దారుణవాయువులు విషమగతులం జరించుటయు శుష్క నిష్ఠాతంబులు నలుగడలం బడుటయుఁ గరిహారినికరంబులు బహుళంబు లగు బాష్పంబులు విడుచుటయు మొదలుగాఁ జెక్కుదుర్నిమిత్తంబులు వుట్టినం బోటుమగ లగుభూపతులు లోనుగా నెల్లజనంబులుం బుల్లపడి యుండి రనవుడు సంజయునకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 318

తే. అట్లు దమలోనఁ దగుమాట లాడి యాడి
కోపరసవేగమునఁ గుంది కుంది వగలఁ
బొంది పొంది పురందరనందనుండు
నచ్యుతుండు నారాత్రి యొ క్కైరి చెపుమ 319

శ్రీకృష్ణుండు పుత్రశోకాతుర యైనసుభద్ర నూఱడించుట.

వ. అని యడిగిన నాసూతసూనుం డంబికాసూనున కిట్లను నమ్మురారిచిత్తం బాఁగా
ధించి యర్జునుం డట మున్న యొక్కనాఁడు శిబిరంబునకు సుభద్రయుం బాం
చాలియు నుత్తరయును వచ్చి యచ్చటన యునికిం జేసి యచ్చెలువలశోకాన
లంబు [1]లుడుగునట్టిమాట లాడ నతనిం బ్రార్థించి పంచిన. 320

తే. అమ్ముకుందుండు గ్రొత్త యై యడలు దనదు
డెంద మలఁపంగఁ జెలియలిమందిరమున
కరిగి పురపురఁ బొక్కెడునాసుభద్రఁ
గాంచి యిట్లను నెంతయు గారవమున. 321

క. రాచూలికి నుచితం బగు, నాచారము గాదె రణమునం దరులఁ దెగం
జూచుచుఁ దిరుగని[2]నడపున, నేచి యమరలోకమునకు నేఁగుట తరుణీ. 322

క. నీకొడుకు తుచ్ఛ మగునీ,లోకంబు దొరంగి పుణ్యలోకమ్మునకుం
బోకను నిట్లధికం బగు, శోకముఁ బొందంగ నగునె సుచతీ నీకున్. 323

ఆ. బ్రహ్మచర్యమునఁ దపంబున నుత్తమ,దానములను బడయఁ దలఁచునట్టి
గతులకంటె సౌఖ్యకారిణి యగుగతిఁ, బొందె నీసుతుండు [3]గుంద నేల. 324

ఉ. క్షత్రియకాంత పుత్రకునిఁ గాంచుట వాఁ డతిలోకవీరుఁ డై
ధాత్రిఁ బ్రసిద్ధి [4]కెక్కుటకుఁ దా నది గాకయు వీరపత్ని నా
నీత్రయి నెందునుం బ్రణుతి కెక్కెననీవు తనూజుబీరముఁ
శత్రుసపథోత్సవంబు విని సంతస మందక కుందఁ బాడియే. 325

వ. అట్లుం గాక. 326

క. కాలం బైనం బోవక, యీలోకమునందు నిలువ నెవ్వరివశే మి
ష్టేల యవివేకజనముల, పోలిక శోకానలమునఁ బొగులుచు నుండన్. 327

క. తగుమాట లాడి కోడలి,వగ పుడుపుము నీవు ధైర్యవతి వి ట్లడలం
దగునె నినుఁ జూచి కాదే, మగుడుం జిత్తములవగలు మా కందఱికున్. 328

ఉ. నీమగఁ డెల్లి సైంధవు ననిం దెగటార్చి శిరంబు దెచ్చినం
గోమలి నీదుపాదములకుం దగుపీఠము సేయు మాతఁ డు
ద్దామభుజాబలాఢ్యుఁ డది దప్పదు వానిప్రతిజ్ఞ దప్పినన్
భూమి పడంకదే తరణిపొల్పు వొలంకదె వార్ధి యింకదే. 329

క. నాపలుకు నమ్ము మర్జును, డాపాపాత్మకుని నెల్లి యనిఁ జంపి ముదం
బాపాదించుం గులమున, కీపెంపున కెలమి వొందుఁ డీవును నతఁడున్. 330

వ. అనియె నప్పు డగ్గోవిందుం గనుంగొనుట నుత్కటం బయినశోకంబున సుభద్ర
యాకులతం బొంది. 331

---

1 లు మలుఁగుమాట. 2 మగఁటిమి. 3 వంద. 4 కెక్కుట కదా.

ఉ. అక్కట పుత్ర నిన్నుఁ గనినంతియపుణ్యమ కాని నాకు నీ
వెక్కుడుభక్తి నేసి నను నెప్పుడు నారయ నీకుమారకు
ల్మక్కువ నాకడం దిరుగ లాలన నేయుచు నుండునట్టియా
మిక్కిలినోము లేద యిటమీఁదికి నెవ్వరు దిక్కు నెప్పుమా. 332

ఉ. బాలుఁడ వైననీ వరిదిబంటుతనంబునఁ బ్రౌఢవీరభూ
పాలురఁ గుంభజప్రభృతిబాహుబలాఢ్యులఁ గిట్టి నేలకుం
గోలకుఁ దెచ్చి యి ట్లగుటకుఁ వెఱఁ గందుచు వంతఁ బొందుచుఁ
లోలతఁ జూడ కున్నె జనలోకము నీ దగురూపు రేఖయున్. 333

తే. మేను మృదుశయ్య సగము నా మేనిమీఁద
సగముఁ గాఁ జేర్చికొని ముద్దు మిగుల నిద్ర
నేయునట్టినీ విప్పుడు చెనటినేలఁ
దనువు వొందుట కోర్చితే తండ్రి చెపుము. 334

క. వందిజనంబులు మాగధ,బృందంబులు సంస్తుతింపఁ బెంపొందుదు మో!
లం దిరిగెడుక్రవ్యాదుల, క్రందున నీవీను లిపుడు కటకటఁబడవే. 335

చ. అనిలతనూజు లావు గలఁ డందురు సాత్యకి శౌర్యశాలి నాఁ
జను ద్రుపదుండు సంగరవిశారదభావము వూని యుండు మా
త్స్యునిఁ బటువిక్రమాఢ్యుఁ డని చూతురు పాండవు లింద [1]ఱుండి యొ
క్కనికిఁ గడంగ లేక నినుఁ గావఁగ నే మన నేర్తుఁ బుత్రకా. 336

సీ. ఈలోక మెల్లఁ బా డిల్లునుబోలె నై యున్నది నీవు లేకునికిఁ జేసి
నీవు వేగమ గండు నెఱసి బంధులఁ బ్రీతిఁ బొందఁ జేయుట గలవోలె నయ్యె
జిష్ణునికొడుకవు కృష్ణునల్లుండ వీ వరులచేఁ బడుట చోద్యంబు గాదె
చెలువంపుమేనును జెన్ను మొగంబు నై యెప్పుడు పొడసూపె దింకఁ గుట్టి

తే. యకట యుత్తర యొయెప్పెడునది మనంబు, దీని కెంతయు మెత్తన యేను నిన్ను
వేడికొనియెద వచ్చి యివ్వెలఁదివంత, దీపి దళుకొత్తుపలుకులఁ దేర్పవన్న. 337

ఉ. అలఘుతపంబులం బ్రకటయాగములఁ మునిచోదితవ్రతం
బుల మహనీయదానములఁ బుణ్యచరిత్రములఁ మహోత్సు లెం
తలు రమణీయవిశ్రుతపదంబుల కేగుదు రంతకంటె ను
జ్జ్వల మగుసద్గతిం బడయు వాసవపౌత్ర పవిత్రవర్తనా. 338

వ. అని బవరుప్రకారంబులం బలవించు చున్నసమయంబునం బాంచాలి యేతెంచి యిరుగేల నుత్తరాసుభద్రలం బొదివి తానును వారును నడ లూని పుడమిం బడి విపశతం బొంది వికలాక్రందనంబు సేయు చున్న నన్నారాయణుండును శోక సంతాపితాంతఃకరణుం డగుచు నుచితవచనంబుల నయ్యువిదల నెట్టకేలకు

1 ఱుండి రొ, క్కనికిఁ గడంగ లేద.

సూతార్చి మగిడి పాండవులపాలికిం జనుదెంచె నప్పుడు ధర్మతనయుం డమ్మాధవ ధనంజయులను భీమసేనునిం గవలను నితరపరిజనంబులను నిజనివాసంబులకుం బోవం బనిచి తాను సభ్యంతరమందిరంబునకు నరిగెఁ గృష్ణుండును జిష్ణుతోన తదీయసదనంబునకుం జని విమలజలంబులం గృతాచమనుం డయి యొక్క-వివిక్తప్రదేశంబున దర్భశయ్య గావించి దాని నఖతగంధపుష్పంబుల నలంకరించి యాయుధంబు లర్చించి చుట్టు నిడి కవ్వడి నం దుండు మని నియోగించి నీవు నిశాసమయంబునం జేయుదేవపూజ యింతకు మున్న చేయ వని తలంపించిన నతండును బాదప్రక్షాళనంబు నుపస్పర్శనంబును నాచరించి తాను నిత్యంబును నడపుత్ర్యంబకపూజనంబు లెఱుంగున మూల్యానులేపనధూపదీపనై వేద్యంబు జనార్దనునకు సమర్పించిన నమ్మహాత్ముండు సంభావించి యాప్త లగు దౌవారిక జనంబుల శస్త్రహస్తు లై కొలిచి యుండునట్లుగా సంఘటించి యాసవ్యసాచిం జూచి నీవు సుఖనిద్ర సేయు మేను నీకు శుభంబు గోరియుండెదఁ బోయి వచ్చెద నని పలికి దారుకుండు దోడ నరుగుదేర నాత్మ గేహంబునకుం బోయి. 339

ఆ. సెజ్జయందు మేను సేర్చి యర్జునకార్య,చింతఁ బలుక కుండి కొంతవడికిఁ
బవ్వళించెఁ గురునృపాలక జలశాయి, దారుకుండు గొలిచి యూరకుండ. 340

వ. ఆసమయంబున నవ్వీటివా రెల్లను దమయుల్లంబుల నెవ్వగలు నివ్వటిల్లం గన్ను మూయక విన్ననయి యుండి 341

సీ. అభిమన్యుఁ డీల్గిన నర్జునుఁ డధికశోకావేశ మొంది సాహసికవృత్తి
నతిదుర్ఘటం బైనప్రతిన యిట్టులు వట్టునే కౌరవులు దీని నెట్టు లైనఁ
దప్పింపఁ జూతురు దర్పంబు వెరవును గలవాసు వారి కగ్గలము గలరు
కడుదెప్పరం బైనకార్యంబు వాటిల్లె నెమ్మెయి నిది నిర్వహించువాఁడో
ఆ. యకట దివములోన నాసైంధవునిఁ జంప, నబ్బ కున్న నతని కన్ని పొరఁగ
వలయునాతఁ డనృతవాదిగాఁ డిక్కార్య,మెట్టు లగునో మనకు నేది గతియొ.

వ. అని వెండియు. 343

క. మనచేసినసుకృతంబుల, వినుతఫలము లెల్ల నెల్లి వివ్వచ్చుఁడు సిం
ధునరేంద్రుఁ జంపునట్లుగ, నొనరి యొదవవలయు నని దృఢోక్తిఁ బలుకుచున్.

ఆ. అగ్రపుస్తకంబు లర్చించి చూచుచుఁ, బరమనియతియై నుపశ్రుతులకుఁ
బోవుచునుశుభంబులాపహించుటఁగాంచి,చెలఁగియొండొరులకుఁ జెప్పికొనుచు.

క. గురునట్టివారు పదివే,వురు గాచిన నెల్లి సైంధవుని బగలిటిలోఁ
బొరిగొనునట్లుగ నరునకు, వర మిండీ వేల్పులార వారనికరుణన్. 346

వ. అని ప్రార్థించుచు దైవంబుల కేటికోళ్లు నిరూపించుచు మఱియు బహుప్ర

కారంబులం బలుకుచుండిరి రాత్రి సాలం జనిన మేలుకని దామోదరుండు దారుకు నాలోకించి. 347

శ్రీకృష్ణుడు దారుకుతో నర్జునప్రతిజ్ఞావిషయంబులైనవాక్యంబులు గొన్ని చెప్పుట.

చ. నరుఁ డిటు లాడునే నృపగణంబు వినంగ జయింప వచ్చునే
గురుకురుసేనలం దరణి గ్రుంకక మున్న తలంపఁ జాల దు
స్తర మిది యాతఁ డీప్రతిన దప్పక యుండఁగఁ దీర్చునట్లుగాఁ
బొరయక యున్న దుర్దశలఁ బొందనె పాయనినిందఁ గుందనే. 348

క. కడుఁ గూర్తుఁ గవ్వడికి న,య్యిడలు గలుగ నేను బ్రదికి యుండుదుఁ గా కె
క్కడిబ్రదుకు నాకు నాతం, డెడలిన నప్పార్థుఁ గాతు నెల్లవిధములన్. 349

క. నాలో సగ మర్జునుఁ డే, నాలమునం దతని కగుట యరుదే యెమ్మె
వ్రాలెదనో రిపు లెట్టులు, గూలెదరో చూడు నాకుఁ గురుబల మెదురే. 350

తే. ఎల్లి సచరాచరము లగునెల్లభూత,ములును నాదగునేర్పును బలముఁ బాండు
తనయులకు నేను గూర్చుటయును నెఱుంగ,వలయు దారుకయేచెదఁ గలనిలోన.

క. ఇనుఁ డస్తమింప కుండఁగ,మును సైంధవుఁ జంపువాఁడ మునుకొని పరు లే
చినఁ జిత్రవధవిహారం,బున నప్పుడు రౌద్రరసముపొడ వేర్పఱతున్. 352

ఉ. సైంధవుఁ డొక్కఁ డేల యనిఁ జావక పోవఁగ నేర్తు రెట్లు గ
ర్వాంధుఁడు గౌరవేశ్వరుఁడు నందఱు దమ్ములు నెల్లమిత్రులుఁ
బంధులుఁ దోడు వచ్చిననృపాలురుఁ బాండవకీర్తి సర్వది
క్సింధురదంతకాండములఁ జెందఁగఁ జేయుట కేను బూనఁగాన్. 353

వ. అది క్రమంబునం జూచెద వెల్లి నీవు మనయరదంబు వన్ని శైబ్యసుగ్రీవమేఘ
పుష్పవలాహకంబులను గనకమణిమాలికాలంకృతంబులం జేసి వూన్చి గరుడ
ధ్వజంబు సంఘటించి చక్రగదాప్రముఖాస్త్రశస్త్రంబులు దగుతెఱంగున నునిచి
కొని మైమఱువు దొడిగి రథ్యు పాంచజన్యరవం బాకర్ణించినప్పుడ వేగంబ
యెయిదికొను మనిన విని దారుకుండు. 354

చ. అలఘువిచార యట్ల తగునప్పని నేసెద నంత నేయఁగా
వలయునె యెవ్వ రక్కడ నవార్యులు గ్రీడికి సారథిత్వముం
దలకొని నీ వసూనశుభదం బగువర్తన మాచరింప నీ
నిలుపును బార్థుచాలుటయు నేఁడు గదా భువనం బెఱుంగెడున్. 355

వ. అని సవినయంబుగాఁ బలికి దనుజమర్దనుతమకంబు వారించె నంతఁ బాంచజన్య
రవాభిజ్ఞానంబు సవిశేషంబుగా నతనిచేత వినికొని తత్కాలంబున నాలంబు
లోనికి నరదంబు గొని వచ్చెద ననియె వెండియు వాసుదేవుండు సూతునితోడ
సముచితసల్లాపంబులు సేయుచుండె నంత నట భీభత్సుండు ప్రతిజ్ఞోత్సాహంబు
నిర్వహించుతెఱంగు దలంచుచు దామోదరకృతస్థండిలశయనంబున నుండి శోక

నిద్రావిహీనుం డయ్యె నయ్యవసరంబునం గలలోనం గృష్ణుం డతనిపాలికిం బో
యిననాతండు భ క్తిం బ్రత్యుత్థానంబు నేసి తనయున్న సెజ్జ యిచ్చి తొలంగి నిలు
చుండ నమ్ముారి యాసీనుం డై యుండి యతని కి ట్లనియె. 356

క. వగపున కెడ యీకుము నెప్పగఁ గుందిన మానవుండు వైరులచేతం
దెగుఁ గాని తనదుకార్యముఁ, దగ నొనరింపంగ లేడు తగునే వగవన్. 357

వ. అనిన విని యతం డతని కి ట్లనియె. 358

క. వగ పింక నెన్నఁటికిఁ దెగు, మిగిలి ప్రతిన పూరగింప మేలొని చనునా
మగఁటిమియు లావు మాన్చుట, తగవే గురునకు సతండు [1]దానికిఁ బూనన్. 359

క. ఇనతనయసహిత మడ్డము, సనుదెంచుజనంబు పెల్లు సైంధవుఁడు బలం
బున కెల్ల వెనుక మనికియ, మనమునఁ [2]దలపోయ వగపు మానునె నాకున్.

కృష్ణార్జునులు స్వప్నమందుఁ గైలాసంబునకుఁ బోవుట.

వ. అనిన నచ్యుతుం డది యట్టిద కాదె యని పలికి తదీయహితార్థియై యుపాయంబు
విచారించి యుపస్పర్శనం బాచరించి తూర్పు మొగం బై యుండి యవ్విజయు
వీక్షించి శూలపాణికిం బరమసాధనం బైనపాశుపతంబు నీకుం బ్రస్ఫుటపరిజ్ఞానం
బయిన నీవు జయద్రథవధం బవశ్యంబును జేయుదు వమ్మహాస్త్రంబుకలిమి సమం
త్రకముష్టికస్థానకవిజ్ఞానంబుగాఁ గ్రొత్తసేసికొనుట మేలు తదర్థంబుగా నద్దేవుఁ
డిత్తంబున నిలిపి సభక్తికథ్యానంబు సేయుమనవుడుఁ గిరీటియుం గృతాచమనుం
డును భూసమాసీనుండును నై పరమేశ్వరస్మరణతత్పరత్వంబున నుండి కృష్ణుం
డును దానును గగనంబున కెగయుటయు నతండు దనవలచేయి వట్టికొని చను
దేరం దారిరువురు నుత్తరాభిముఖులై పోవుటయుం గాంచె నవ్విధంబున వారలు
చారణసిద్ధగంధర్వసేవితం బైనపథంబున వివిధవిశేషంబు లాలోకించుచుం బోయి
కైలాసంబు గని యందు సరిత్సరోవరసుందరంబును బుష్పలతాభూషితంబును
రమ్యతరుసంతానకాంతంబును నయినకుబేరవిహారస్థానంబు సూచుచుం జని చని
దాని కనతిదూరంబున మహానీయమణిమయం బయి తేజరిల్లుమహామందిరంబు
సొచ్చి యచ్చటఁ బ్రమథగణపరివృతుండును బార్వతీసహితుండును బ్రద్యోతన
సహప్రభావిభాసమానుండును దివ్యోత్తమసేవ్యమానుండును మహాముని
స్తూయమానుండును నప్సరోజనసంగీతమంగళమహితపురోభాగుండును నై
వేరొలగంబున నుండి శోభిల్లుశంకరు దర్శించి సప్రణామోచ్చారణంబుగా దండ
ప్రణామంబు లాచరించి యున్న నన్నరనారాయణులదెసం బ్రసాదమందస్మిత
సుందరవిలోకనంబు లొలయ నయ్యిందుధరుండు మధురస్వరంబున ని ట్లనియె.

క. స్వాగతమే మీయిద్దఱి, యాగమనంబునకు హేతు వగుకోర్కి యను
ద్వేగంబున నెఱిఁగింపుఁడు, వేగమ యొడఁగూర్తు నెల్లవిధముల దానిన్. 362

---

1 దా నిఁక బూనన్. 2 బెట్టుగ వగలు.

వ. అనినం బ్రీతచేతస్కు లగుచు నుత్థితు లై లలాటంబుల నంజలిపుటంబులు ఘటించి నిలిచి వాసుదేవార్జునులు దమచిత్తంబులు భక్తిరసంబున జొత్తిల్లు చుండ. 363

చ. రవిశశివహ్ని లోచన సురప్రతివీరవిమర్దనక్రమా
భువనమయాత్మకా భుజగభూషణ పోషితభక్త సంయమి
స్తవనకథావధానపర దర్పకదర్పహరా నిరస్తసం
భవమరణాదివైకృత యపారగుణాగుణదోషవర్జితా. 364

క. జగములు గలిగింపఁగ నవి, దగువర్తన మొంద నిలుపఁ దలతో వానిం
దెగఁ జేయ నీవ నేర్పరి, వగుట శ్రుతులు సెప్పు నిర్మలాద్భుతమూర్తి. 365

క. ప్రకృతి యనఁ బురుషుఁ డనఁగా, వికృతు లనం బరఁగు చున్న వీనికి నెల్లన్
సకలాత్మక నీవిభవమ, యకృత్రిమాధారభూత మై యుండు శివా. 366

క. అవ్యక్త మప్రమేయము, సువ్యక్త మనాదిభక్తిసుగమ మగమ్యం
బవ్యయము త్రిలోచన నీ, దివ్యమహిమ యాగమోపదేశము రుద్రా. 367

వ. అని మఱియు ననేకప్రకారంబుల నవాఙ్మనసగోచరుం డగునప్పరమేశ్వరుం బ్రస్తుతించి రప్పు డచ్యుతుండు పార్థునిం బోశుపతం బర్థింపు మని కఱపిన నతం డవ్వరంబు వేఁడుటకై విశ్వేశ్వరుం దప్పక చూచి తాను మున్ను ముకుందునందు సమర్పించిననిశాసమయపూజాద్రవ్యంబు లగుమాల్యానులేపనంబు లద్దేవుని దివ్యదేహంబునం గాంచి యచ్చెరు వంది యమ్మురహరపురహరులయేకత్వంబు మనంబునం గొనియాడి దేవా భవదీయదివ్యాస్త్రంబు దయ సేయు మని విన్న వించుటయు భక్తవత్సలుం డగుశక్తినాథుండు గృష్ణ లిరువురను దరహాసం బుతో నవలోకించి. 368

తే. అమృతమయ మగునుల్లపద్మాకరమున, నాపుబొణాసనంబు బొణములు నున్న
యవి దృఢవ్రతులార మీ రచటి కరిగి, వానిఁ దెం డిచ్చుటికి నని యానతిచ్చె.

వ. అ ట్లనుగ్రహించినఁ జిత్తానువర్తనతత్పరు లగుతత్పరిసరవర్తులు గొందఱు దో డ్కొని పోవం బోయి పరమమును లగునన్నరనారాయణులు త్రిణయననిర్దిష్టం బైనయద్దివ్యసరస్సునందు. 370

క. నాలుకలు గ్రోయుచు విష,జ్వాలలు నిగుడంగ నుగ్రసర్పద్వయ మా
భీలాకృతి నుండఁగ బి, ట్టాలోకించి జనితాద్భుతాత్మకు లగుచున్. 371

వ. అవ్విధం బద్దివ్యాస్త్రవిలాసంబుగా నెఱింగి పాదప్రణామోపస్పర్శనంబు లాచ రించి యమ్మహోరగంబుల కుపస్థానంబు నేసి వేదవిదు లగునమ్మహాత్ములు శత రుద్రీయంబు జపియించుచు నప్రమేయప్రభావుం డగుభవునిం దమభావంబులలో నిలిపికొని యుండం దదీయానుభావంబునం జేసి యాదందశూకంబులు ముందటి చందంబు విడిచి విల్లును నమ్ములు నై యున్నం జూచి యాసవ్యసాచియు శౌరి

యు సమ్మదంబునం బొడలి వానిం బుచ్చికొని వచ్చి శంభుసన్నిధిం బెట్టుటయు.

తే. నీలలోహితవర్ణుండు బాలుఁ డొక్క-,బ్రహ్మచారి మహాబలభవ్యమూ ర్తి
హరునిపార్శ్వంబునందుండి యరిగి యాశ,రాసనము వుచ్చికొని శర మరి నమర్చి.

వ. తెగ వాపుటయుం దదీయస్థానకంబును ముష్టిప్రకారంబును నేకాగ్రదృష్టిం గనుంగొనుగాండివికి మన్మథమథనుండు మంత్రస్వరూపం బనుగ్రహించినం బరిగ్రహించి. 374

క. పురహరుఁ డనుమతి నేయఁగ, శరము శరాసనము దివ్యసరసిన యిడి య
న్నరుఁడు సనుదెంచి యాశం,కరుముఖకమలంబు తెలివి గాంచి ముదమునన్. 375

వ. తనకు నరణ్యంబున నయ్యాశానుం డిచ్చినవరంబును దత్కాలసందర్శనప్రకారం బునుం దలంపించిన నెఱింగి యప్పశుపతి యతనిపైఁ గరుణార్ద్రం బగుకటాక్ష వీక్షణం బొలయ నది యట్ల కాక దానికి నన్యథాత్వంబు గలదే యనియె నప్పు డప్పాశుపతాస్త్రంబుఁ బ్రస్ఫుటంబుగాఁ బడసినవాఁడై పార్థుండు పులకపటల పరికలితదేహుం డగుచుం దనయుత్సాహం బప్రతిహతం బయ్యె నని మనం బున నిశ్చయించెఁ దదనంతరంబ. 376

తే. భవునిచే సాదరానుజ్ఞ వడసి శౌరి
ఫల్గునులు పలుమాఱుఁ దత్పదయుగంబు
ఫాలములు సోఁక ప్రణమిల్లి బహులరోమ
హర్షసంభృతగాత్రు లై యరుగుదెంచి. 377

వ. నిజశిబిరంబు సొత్తెంచి రవ్విధంబున నర్జునుండు గల గాంచెఁ గృష్ణుండు దారుకు తోడం దగుమాటలాడు చుండఁ దెలతెల వేగె నది యాధనంజయస్వప్నాంత సమయం బై సంఘటించె ననె యిట్లు సంజయుండు సవ్యసాచి [1]వర్తనంబు తెఱంగు ధృతరాష్ట్రున కెఱింగించె ననుటయు. 378

క. మునినాథ దేవకీసుతుఁ,డును సంక్రందనతనూజుఁడుం బూనినయా
పని యెమ్మెయిఁ గడతేఱెనొ, వినవలతుం దేటపఱుపవే పరిపాటిన్. 379

వ. అని యడుగుటయును. 380

చ లలితచతుర్దళాధ్యకమలప్రసవప్రసరత్పరస్వతీ
విలసనసౌరభోద్గమనివిష్ట మహామహిమాభిరామకే
వలసుఖతానుభూతిమయవై భవసార జగజ్జనిస్థితి
ప్రళయవిధానకేళిపరిపాటివికస్వర నిత్యభాస్వరా. 381

క. హృదయసరసిరుహామధుపా, స్పదవిహృతివిశేష నిహతపాపోన్మేషా
వదనసముత్థితవేదా, మదవదసురహరణకరణమంత్రవినోదా. 382

---

1 యంతర్వర్తనంబు. 2 ధామ.

మాలిని.—

మునిసముదయహృద్యా మూలవిద్యానవద్యా
వినమదమృతవృష్టీ విశ్వలోకైకదృష్టీ
మననసుగమమూర్తీ మంత్రరూపప్రకీర్తీ
జనిమృతిభిషగాత్మా శశ్వదావ్లోదవర్మా. 383

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర ఖొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున ద్రోణపర్వంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీ

గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ద్రోణపర్వము, తృతీయాశ్వాసము.



రమ్యశైలాద్రివరపు
శ్రీరమణీయత్వసుభగదివ్యవిలాసో
దార వనమాలికోరగ
హారపరిష్కారసార హరిహరనాథా. 1

అర్జునుఁడు నిజస్వప్నవృత్తంబు ధర్మజాదులతోఁ జెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

ఆ. పార్థుఁ డిట్లు ప్రతిన పట్టిన నది నిర్వహించుపనికిఁ గృష్ణుఁ డివ్విధమునఁ
బూని రాత్రి యన్ని పోకలఁ బోవుట, విని విచిత్రవీర్యతనయుఁ డులికి. 3

క. ఇమ్మెయి వేగినఁ బొండవు, లెమ్మెయిఁ గార్యంబు నడపి రెఱిఁగింపుము చి
త్తమ్ము గలంగెడు సంజయ, నమ్మితి నగ్గురుఁడు గాచెనా మిమ్ము ననిన్. 4

వ. అని యడిగిన నమ్మహీశ్వరునకు సూతసూనుం డిట్లను నట్లు ప్రభాతం బగుటయు.

క. వందిజనతుములముల యానందితమాగధసుగీతనాదంబుల ప్ర
స్పందితపాఠకరవముల, క్రందున ధర్మజుఁడు మేలుకనియెు నరేంద్రా. 6

వ. ఇట్లు మేలుకని తగు తెఱంగున మజ్జనశాలకుం జని మంత్రపూతంబు లగుజలంబులు సముచితపరిచారికాజనంబులు గనకకలధౌతకలశంబులం దేరఁ గృతస్నానుం డయి లఘుధౌతాంబరపరిధానంబును బరిమళబహుళాంగరాగానులేపనంబును [1]సురభికుసుమమాలికాభరణధారణంబును నాచరించి దేవార్చనంబు దీర్చి యగ్నికార్యంబునిర్వర్తించి [2]కక్ష్యాంతరంబునకు వెడలి విప్రనికరంబులకు ధేనుప్రకరంబులుఁ గాంచనసంచయంబులు వస్త్రవిసరంబులు మణిభూషణపుంజంబులుం బిత్తంబురంబిల్ల నొసంగి తదాశీర్వాదంబులు గైకొనుచు నేనుంగు మొగసాల గడచి యాస్థాన మండపంబునకు వచ్చి. 7

తే. ఉదయధరణీధరంబుపై నొప్పుదివస,నాథు నెనయుచు సింహాసనంబుమీఁదఁ
బొలిచె లీలావతీకరకలితచామ,రములు వాలయంగ నుచితజనములు గొలువ. 8

---

1 సురభికుసుమమాలికాచరణంబును. 2 కక్ష్యాంతరంబులు గడచి.

వ. కొలువున్నసమయంబున దౌవారికుండు వచ్చి దామోదరుండు వచ్చెనని యెఱిం
గించిన నవ్విభుండు వేగంబ తత్ప్రవేశంబు నడపు మనిన వాఁ డట్ల చేయ నమ్ము
హాత్ముండు ప్రీతి నేతెంచుటయు నుచితాసనవిన్యాసంబున నత్యాదరముఖవికా
సంబున నతనికి సత్కారంబు నేసి గారవించి తదాననం బాలోకించి యిట్లనియె.

క. జ్ఞానమ్ములు దెలి వొందం, గా నత్యంతంబు సుఖముగా నింద్రియసం
తానంబు ప్రసన్న ముగా, నీనిశ శుభవృత్తిఁ గడపితే మధుమథనా. 10

క. అనుటయు హరి ధర్మతనూ,జున కిట్లనుఁ బ్రీతి నిన్నుఁ జూడఁగ నెపుడుఁ
జననుత శోభనములు నా, కనూనముల కాదె దీని నడుగఁగ నేలా. 11

వ. అని పలికె నట్టియెడ భీమనకులసహాదేవులును సాత్యకిద్రౌపదేయఘటోత్క
చులును బాంచాలమాత్స్యకేకయులును మఱియుం దగువారుం జనుదెంచి
తంబుగాఁ బ్రవేశించి యుధిష్ఠిరునకుం బొడసూపి యతండు నియోగింప నుచితా
సనంబుల నుండిరి సాత్యకిం గృష్ణుండు నిజాసనంబున నునిచికొనియుం దదనంతరంబ
వారలు వినుచుండ నన్నరపతి నారాయణున కిట్లనియె. 12

ఉ. పంకజనాభ మాపడినపాటులు రాజ్యము గోలుపోకయుం
గింకకు మూలమై కడఁగి గెల్పు కిరీటికి నీఁ దలంచి యీ
వంకకు వ్రాలి భక్తజనవత్సలతన్ రథచోదకుండ వై
తిం కిట మమ్ముఁ గావు మని యేటికిఁ జెప్పఁగ మాటిమాటికిన్. 13

వ. అర్జునుప్రతిన చిత్తంబున నిలుపుము దుఃఖామర్షమహార్ణవమగ్నుల మైనమమ్ముం
దీరంబునేరుపం దేపవు నీవ కావె యనిన విని యచ్యుతుం డతని కిట్లనియె. 14

మ. వినుఁ డేఁ డర్జునుఁ డన్యసైన్యముల నుర్విం గూల్చుచుం బ్రేతభూ
తనికాయంబులు మాంసభక్షణము రక్తస్వైరపానంబుఁ జే
సి నలిం గ్రాలఁగఁ గ్రీడ సల్పు నిను మెచ్చించుం దుదిన్ సైంధవుం
డనువానిం దెగటార్చి వేర్చు రిపుధైర్యక్షోపణాటోపతన్. 15

వ. క్రోధశోకజ్వరవిముక్తుండ వై కొంతిం బొందు మనునవసరంబున ధనంజయుండు
వచ్చి ధర్మనందనునకు మ్రొక్కి నిలిచినం జూచి యతండు సంతసంబున సముత్థి
తుం డై కౌఁగిలించుకొని దీవించి దరస్మితరుచిరాననుం డై.

క. గెలుపు ధ్రువము నీకును మెయిఁ,దలతల మనుచాయ దోఁచె దైత్యాంతకుఁడుం
దెలివొంది యున్న వాఁ డని, పలికిన నావిభునితోడఁ బార్థుఁడు నెమ్మిన్. 17

క. దేవరకు నధికభద్రమ, యీవసుదేవసుతుకరుణ నే సత్యాశ్చ
ర్యావహముఁ గంటి నది విన,ఁగా వలయును బంధుమిత్రగణసహితముగాన్. 18

వ. అని పలికి స్వప్నంబున ఫాలలోచనువలనం బరమోత్కర్షంబు వడసినతెఱిం
గేర్పడం జెప్పిన నతండును గొలువువారును విస్మయప్రమోదంబులతో వృషభ

ధ్వజు నుద్దేశించి నమస్కరించిరి తదనంతరంబ యన్నరపతిచేత ననుజ్ఞాతు లయి యాసకలయోధులుం బొంగి సంగరసన్నాహంబులు మెఱయ వెడలిరి కృష్ణార్జున సాత్యకులు నతనికి నభివాదనంబులు సేసి సహర్షంబుగా వెలువడి యర్జునావా సంబున కరిగి రందుఁ గృష్ణుండు రథంబు వన్ని జైత్రంబు లగుమంత్రంబులు ప్రయోగించి యుజ్జ్వలంబు సేసిన నది బాలభానుండునుంబోలెఁ దేజోమయం బై వెలుంగుచుండ సమరసన్నద్ధుం డై ధనుర్బాణపాణి యై యర్జునుండు విప్రాశీ ర్వాదనాదంబులతో నమ్మహనీయస్యందనంబునకుం బ్రదక్షిణంబును బ్రణామం బునుం జేసి యారోహణం బాచరించి మేరుశిఖరంబునం బొలుచుభాస్కరునిభంగి శోభిల్లెఁ గృష్ణసాత్యకులు నొగలను నతనిపిఱుందను గూర్చున్న నాఫల్గునుండు బుధశుక్రసమేతుం డగుచంద్రుచందంబున నొప్పె న ట్లొప్పి వారు పుణ్యాహక రవంబులును వందిమాగధధ్వనులును వినుచుం జని రప్పుడు దమకు విజయ ప్రదంబులుఁ గౌరవులకు విపరీతంబులు నైనగంధవాహాదినానానిమిత్తంబు లను సంధించి యాసవ్యసాచి సాత్యకితో ని ట్లనియె. 19

ఆర్జునుఁడు సాత్యకిని ధర్మరాజురక్షణంబునకు నియోగించుట.

క. మనకు నిమిత్తము లెంతయు, ననుకూలములయ్యె నెలుఁత మాహావమున కేఁ
జనియెదఁ బ్రతిజ్ఞ దీర్పఁగ, ననఘా ధర్మసుతురక్ష కరుగుము నీవున్. 20

క. విను సింధురాజవధయును, మనుజాధిపరక్షణంబు మనకు సరియ కా
వున నేనొకపని నీ వొక,పని మేకొని చేఁయు టరయఁ బొడియ కాదే. 21

ఆ. ఏను నిలిచినట్ల కా నూఱడిల్లు నీ, వున్న నన్న రేశ్వరోత్తముండు
నిర్భరుండ వగుము నీవు నాదెస నాకు, హరి గలండు గలఁడె యచట నితఁడు.

వ. ఎల్లభంగుల రాజరక్షణార్థంబుగా నీకుం బోవలయును బరాక్రమధుర్యుం డగు నాచార్యుప్రతిన యెఱుంగవే యనుటయు నట్లకాక యని యతండు ధర్మనంద నుపాలికిం జనియె నజ్జననాథుండు సమరోత్సాహసముజ్జ్వలుం డయి వచ్చి నిజ సైన్యంబు నలంకరించి చిహ్నంబులు మెఱయ నెఱయం బొలిచి నిలిచె ననిన విని సంజయునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె. 23

సీ. పుత్రశోకానలంబును క్రోధవహ్నియు మనమున ముప్పిరిగొనఁగ మృత్యు
భంగి నేతెంచుబీభత్సునిఁ గౌరవుల్ సెనకఁ జాలర యేమిచేటు మూఁడె
నో పురిలో నొక్కయుమ్మడి నిం టింట నార్తనాదములు పెక్కయ్యె నెల్ల
రవముల మిగిలి సైంధవునింటిదిక్కున నాక్రందనధ్వను లతిశయిల్లె

తే. నేను ద్రోణుండు భీష్ముండుఁ బూని చెప్ప, శౌరిమాటలు మీరాజు సరకుగొనఁడ
సంధి గా నీక కర్ణుండు సొబలుండు, దుస్సనేనుండు నందఱు ద్రుంచికొనిరి. 24

ఉ. ఎక్కటి పోరె రుద్రునకు నేమిటఁ దక్కువ ఫల్గునుండు వాఁ
డొక్కఁడ యయ్యెనే జగము లొక్కట మ్రింగఁగఁ జాలు కేశవుం

దెక్కినవాఁడు వానినొగలేల చలం బని యెంత సెప్పినం
దక్కఁడు రాజ్యలోభము మదంబున నాకొడు కేమి సేయుదున్. 25

వ ఆది య ట్లుండె. 26

తే. క్రీడి యమ్మెయి వచ్చినఁ గూడఁబోఁజి, [1]యెడలు గలఁగంగఁ గౌరవు లేమి సేసి
[2]రది యెఱుంగఁగఁ జెప్పవేయనఘ నీతి,యయ్యె నేమి దా[3]దుర్ణయ మయ్యెనేమి. 27

వ. అనుటయు నాసూతసందనుం డంబికానందనున కి ట్లనియె. 28

సీ. అధిప చెప్పెద నీకు నంతయు నివ్విలాపము గతజలస్నేహబంధనంబు
మాయజూదము మున్ను మాస్పన పదపడి సంధి గావింపవ సకలజనులు
నిను లుబ్ధుఁడు నధర్మనిరతుండు నని దూఱుదురు దూఱకేలుండుదురు నరేంద్ర
పాండుఁ డవ్విధమునఁ బాలించె రాజ్యంబు పాండవు లెక్కుఁడు ప్రబ్బి యశము

తే. లాభమును భరతాన్వయోల్లాస మెసఁగఁ, దగ నొనర్చిరి వారలఁ దగునె వారి
తండ్రిపా లైనసిరి వాపఁ దనయుమీఁదఁ, బెట్టి దేల నీదుర్నీతి ముట్టవచ్చె. 29

ఉ. కౌరవు లేమి సేయుదురు గాండివహుంకృతమున్ బాంచజన్యతీ
వ్రారవమున్ సహింప దివిజావలికిన్ వశమే వియచ్చరుల్
పేరుకొనంగ నాదృఢకపిధ్వజ మైనరథంబుతోడనుం
బోరిరి పోరుభంగి విను భూవర శోకము దక్కి ధీరతన్. 30

వ. అని పలికి యి ట్లనియె నాచేపకడ గురుండు సంగరోత్సాహదీప్తుం డయి వెడలి శంఖంబు పూరించి సైన్యంబులోనం గలయ మెలంగునప్పుడు మనమోహు లాయుధంబు లంకించుచు నొండొరులతోడ బిరుదులు వలుకుచు నిది యేమి యర్జునుండు దడసె గోవిందుండు దటిమికొని రాఁడు భీమసేనుండు గడంగి పొడసూపం డనుచు సింహనాదశంఖరవజ్యాహుంకారంబులు సెలంగం బొంగుచున్న సమయంబున నాకుంభసంభవుండు సైంధవుం గనుంగొని నీవును భూరిశ్రవుండును గర్ణుండును శల్యుండును నశ్వత్థామయు వృషసేనుండును కృపాచార్యుండునుం గూడుకొని యుండుండు మనబలంబులలో మేలేటి పదునాలుగువే లేనుంగులను నఱువదివేలు రథంబులను లక్షగుఱ్ఱంబులను బదిలక్షలుపదాతులను గైకొనుండు నాతీర్పు మోహరంబుసకు యోజనత్రయమాత్రప్రదేశంబునం బిటీందిదెస బలసి నిలువుం డక్కొన నిన్ను దేవతలకుం దేటిచూడ రాదు పాండవు లెంతటివా రనిన విని యతండు పెద్దయు నూఱడిల్లి యారథికవరులు పరివేష్టింపనరిగె భారద్వాజుం డును ద్వాదశగవ్యూతిదీర్ఘంబును బంచగవ్యూతివిస్తృతంబును గా శకటవ్యూ హంబు సమకట్టి దానికిఁ బశ్చిమార్ధంబున గర్భవ్యూహంబుగాఁ బద్మవ్యూహంబు వన్నించి తన్మధ్యంబు మొదలుకొని యొలిన సేనాముఖంబు దెసకుం జాలి

1 యెడఁద. 2 రట యెఱుంగఁగ. 3 దుర్నీతియయ్యె.

నిగుడునట్లుగా సూచీవ్యూహంబు గావించి సూచీముఖంబునం గృతవర్మయు నట పిఱుందం గాంభోజరాజును మఱియుఁ బిఱుసన నాప్తులైనశతసహస్రయోధుల మున్నిడికొని కురురాజును సూచీమూలస్థానంబునఁ బూర్వోక్తప్రకారంబున నాజయద్రథుండును నిలుచునట్లుగా నొనర్చిన నమ్మహావ్యూహంబు వేడుకం జూచి ఖేచరులు మెచ్చి రట్టియెడ. 31

ద్రోణుని నాలవనాఁటి యుద్ధము.

క. మొనలోన నిలువ నొల్లక, తనచతురంగములతోఁ నుదగ్రుం డై య
ర్జును నాఁగుడు నే నొకఁడన, యని దుర్మర్షణుఁడు సనియె నార్పులు నిగుడన్.

వ. చని యయ్యొడ్డనంబునకు వేయునేనూఱువిండ్లపెట్టుదవ్వున ముందటం బన్నె దుశ్శాసనవికర్ణులు సింధురాజరథిణకార్యార్థు లై నిజబలంబులతో నమ్మెయి నచ్చేరువకుం బోయి సన్నద్ధులైరి ద్రోణాచార్యుం డభేద్యం బగునాళికటవ్యూహంబు ముఖంబున నిలిచి ధవళవస్త్రంబులు సితోష్ణీషంబును శ్వేతవర్మంబును నరుణాశ్వంబులును వేదికాధ్వజంబును వెలయ నుద్దండకోదండుండై దండధరుఁడై వడిం బొలిచె నట్లు కుంభసంభవసంరక్షితం బయినయాసైన్యంబు సాగరగిరిగహన సహితంబుగా మహియెల్ల మ్రింగ నప్పళించున ట్లున్నం గనుంగొని కౌరవులును గురుపతియును బ్రముదితహృదయు లై రాసమయంబున. 33

క. చూపులు మిఱుమిట్లు గొనఁగ, నే పారిన వానరేంద్రునెసకంబున ను
ద్దీపిత మగుపడగ భయద,రూపంబునఁ గ్రాలఁగా నరుఁడు దోఁతెంచెన్. 34

సీ. అమ్మహావీరున కనతిదూరంబున బిరుదుమూఁకల నడపించి ద్రుపద
సూతియు నకులునిసుతుఁడు శకాసీకుఁడును మొగ్గరం బమర్చిన మృదంగ
శంఖభేరీధ్వానసంగమమేదురసింహనాదంబులు సెలఁగ నొప్పె
నప్పార్థు డొడ్డరయం బెట్టుకొలఁది నబ్బలముముందటఁ దేరు నిలిపి యొత్తు

తే. దేవన త్తంబురవముతోఁ దీవ్రపాంచ,జన్యనినదంబు భూరినిస్వనయుతముగ
నిగుడువానరరావంబు నింగిముట్టి, నపుడు మనసేన బెగ్గల మగ్గలించె. 35

ఆ. మొరపవానపెల్లు గురిసె నుల్కాతతి, డొల్లెఁ బడియెఁ బిడుగు లెల్లకడల
నస్మదీయబలమునందుఁ బదంపడి, యధిప తూర్యనినద మతిశయిల్లె. 36

వ. అయ్యవసరంబున నీయోధు లొండొరులం బిలిచికొని పురికొలిపి కొనుచు సింహనాదంబులతోడం జెలంగి రంత. 37

క. చెలియలికట్ట సముద్రము, నిలిపినక్రియ నేన పార్థు నిలిపెద ననుచుం
దల మిగిలి వెడలె మొనకును, బలువిడి దుర్మర్షణుండు పార్థివముఖ్యా. 38

క. కని విజయుఁ డలరి హరి కి, ట్లను నేనికగములతోడ నడరెదుఁ గడఁకన్
మును దుర్మర్షణుఁ డిదె యిం,దు నడపు మరదంబు వీడు దొలుముద్ద యగున్.

ఆ. అనిన నట్లచేసె నతఁ డాధనంజయుఁ, డగ్గజేంద్రరాజు నస్త్రసమితిఁ

బొదివెఁ గారు మొగులు భూధరనికరంబు, బహులవృష్టిఁ గప్పుభంగి దోఁప. 40

క. ఒక్కఁ డని కడఁగి రథికులు, పెక్కండ్రు నిశాతవిశిఖభీమాకృతిఁ బే
రుక్కునఁ బొదివిరి నరు నతఁ, డెక్కుడుమద మొలయఁ జేతియే డ్తెఱ సూపెన్.

వ. అప్పుడు. 42

క. పలుతలలు ముఖవికాసము, వొలియక పడి యున్న సమరభూభాగము పె
ల్లలరినతామరకొలనిం, దలఁపించెఁ గగనచరవితతి పులకింపన్. 43

తే. తొడవు లొప్పార నెత్తుటఁ దోఁగి పెక్కు
గజము లొక్కయెడన పడి కరము వొలిచె
జంటమెఱుఁగులతో నెఱిసంజకెంపు
గదురఁ జెలువొందు మొగిళులగమియుఁ బోలె. 44

వ. ఇట్లు గనుపుకొట్టుకవ్వడికి నోహాటింపక నీసైనికులు పైపయిం గ్రమ్మి వివిధాస్త్ర శస్త్రంబు లతనిపైఁ గురియ నతండు హస్తిహస్తంబుల నశ్వశిరంబుల రథిక సారథిరథావయవంబులఁ బదాతిగాత్రఖండంబులం బ్రథనభూమిం గప్పె నట్టి యెడ మఱియును. 45

క. పార్థుఁడు వేఁడి పొదువుడుఁ, బార్థుఁడ యెట వోయె దింకఁ బార్థుఁడ రావే
పార్థుడ [1]యిక్కడ నెయ్దుము, పార్థునిఁ బట్టుఁ డనునులివు బహుళం బయ్యెన్.

వ. ఇవ్విధంబున సంకులసమరంబుగాఁ బెక్కులట్టలాడ నమ్మోహారంబువోక పెనంగిన.

సీ. అలిగినగాండీవియమ్ము లొక్కుమ్మడి ముందటిదెసను బిఱిందివలన
వలపట దాపట సెలలు పెక్కువిసినతెఱఁగునఁ గవిసిన విఱుగువిల్లుఁ
దునియుఖడ్గంబును దొరఁగునెత్తురుమ్మెక్గు నేనుంగుఁ బడుకాలుమానిసియును
డొల్లుగుట్టంబును ద్రెళ్లుతేరును గూలు రథికుండు నొఱగుసారథియు నైన
తే. మరలె దుర్ధర్షణుఁడు ద్రోన తెరలె నేన, యపుడు సమ్మెటకోలల నంకుశముల
జేఱుకోలలవేఁటుల నీఱుతాఱు, యదలుపుల వాహనంబులు సెదరి కఱచె. 48

క. అనుటయు ధృతరాష్ట్రుం డి, ట్లను సూతతనూజుతోడ నప్పుడు నరు మా
ర్కొన నెవ్వఁ డేనిఁ గలిగెకొ, చనిరో యందఱును ద్రోణుజంటకు భీతిన్. 49

ఉ. నావుడు నాతఁ డమ్మనుజనాథున కిట్లను నట్టిచోట దం
తావళరాజి మున్నుగ నుదాత్తగుణస్వనఘంటికామహా
రావము లుల్లసిల్ల సమరప్రియుఁ బొండవసింహుఁ డాఁకి య
స్త్రావళిఁ గప్పె దీప్తముఖుఁ డై యువరాజు మహాద్భుతంబుగన్. 50

వ. ఇట్లు దుశ్శాసనుండు దలపడినం గ్రోధావేశంబునం జెలుచ నవ్వి కవ్వడి దేవదత్తం బొత్తి గాండీవజ్యానినాదంబు రోదసీకుహరంబున మేదురంబుగాఁ జిత్రంబు లగు

1 నిలువుము తునిమెద; యిక్కడఁ దునిమెద.

రథయాతాయాతంబులనుం బటుభీణపాతంబులను నగ్గజంబులు వెగడుపడి పంక నిమగ్నంబులుంబోలె నిశ్చేష్టితంబులుగాఁ దదాకోహకులతలలు డొల్లుచప్పళ్లు మహావాతపతితంబు లగుతాళఫలంబులరవంబు ననుకరింప మఱియును గరవాల గదాధనుస్సాయకసహితంబు లగుబాహువులు బహువిధమహానాగంబులభంగి రణభూమి నభిరామఘోరంబుగా ననేకప్రకారక్రూరశరంబులు దాఁకి తునియ రూపును రుధిరంబు దొరఁగురూపును నొఱలురూపును ద్రుళ్లి కెడయురూపును దూఁగురూపును బడి పొరలురూపును నెత్తురు గ్రక్కురూపును జిక్కురూపును రూపు వెడురూపును నై కరితురగనరనికరంబులు వికలంబులుగా విజృంభించిన నతనిసంరంభంబు సైరింపఁజాలక సబలంబుగా నయ్యవరాజు వాఁడిన వెనుకొని యప్పాండవమధ్యముండు. 51

చ. నిలు నిలు మెందుఁ బోఁగలవు నీ వీటు వాఁడినఁ జావు దప్పునే
యలవుఁ జలంబుఁ బో విడిచి యాసభ నించుకశంక లేక నీ
పలికినయన్నియుఁ మఱచి భంగపుఁజచ్చుట దెచ్చికొంటి వె
ర్రిదలు వగఁ బొంద నన్నకును దమ్ములకుం దలవంపుగా నిసీ. 52

వ. అని పలుకుచు నీకొడుకు పెడతలయు వెన్నునుబదితూపుల నేపారియేసిన నతండు మరలియుం జూడక ద్రోణాచార్యుం జూచుచుంబాఁతె బీభత్సుండును సైంధవుని దెసకు మనసు నిగుడ మనమొనపయి నడచి యగ్రభాగంబున నున్నయగ్గురుం గనుంగొని యనతిదూరంబున నిలిచి నమస్కరించి కృష్ణుం డనుమతి నేయఁ జేతులు మొగిచి యిట్లనియె. 53

అర్జునుఁడు ద్రోణుచేత ననుజ్ఞాతుఁ డై మొగ్గరంబు సొచ్చుట.

ఉ. మేలు దలంపు శోభనము మేకొని చేయుము నాకుఁ బాండుభూ
పాలుని ధర్మనందనుని పంకజనాభునియట్ల కావె మ
త్పాలనవృత్తి కీవు నినుఁ బ్రార్థన సేసి భవత్ప్రసాదలీ
లాలసితుండ నై మొన దలంకఁగఁ జొచ్చెద భూసురోత్తమా. 54

క. నను నశ్వత్థామను నీ, వసఘా సరికూర్మిఁ బెనిచి తట్లగుటను ద్రో
హిని సైంధవుఁ జంపఁగఁ బూ,నిన నాయుచితప్రతిజ్ఞ నెఱపుము కరుణన్. 55

తే. అనుడుఁ బిన్నన వ్వొలయంగ నస్త్రగురుఁడు
నరునిపైఁ జూడ్కి నాటించి నన్ను గెలువ
కెట్లు సైంధవుఁ జేరె దం చేసె రథ్య
ములును హరియును నతఁడు నమ్ముల మునుంగ. 56

వ. ఇత్తెఱంగున నేయుటయు నని నేయుటకై యమ్మహాత్మునకు విజ్ఞాపనంబు సేసి. 57

క. అనుమతుఁ డై విజయుం డా, తనిమీఁద నిశాతవిశిఖతతి వఱపి రయం
బున నవనారాచము లే,సిన నడుమన నఱకె నతఁడు శీఘ్రుత మెఱయన్. 58

తే. నఱకి తోడన హరిమేను నరునియొడలు
నేయ గురువిల్లు విఱుగంగ నేయఁ దలఁచె
నక్కిరీటి యాలోనన యతనివార్వి
వికలముగఁ జేసె నాథను శ్వేదవిదుఁడు. 59

క. రహితగుణచాపుఁ డగునయ్యహితాంతకుఁ బొదివెఁ గేశవాశ్వపతాకా
సహితంబుగ రుచిరస్మిత, మహితుఁ డగుచు నగ్గురుండు మార్గణవితతిన్. 60

వ. ఇవ్విధంబునం గుంభసంభవుండు విజృంభించిన విష్వక్సేనుండలిగి సజ్యశరాసనుం
డై యాథనురాచార్యం బటుబాణవిసరవేగంబున నతిక్రమించి కెలంకుల
బలంబుల నాక్రమించిన. 61

సీ. కులిశంబుతాఁకునఁ గూలినకులపర్వతంబులకరణి మత్తద్విపములు
బలుగాలిఁ దూలిన జలధరపంక్తులచాడ్పున నుద్భటస్యందనములుఁ
గీలుకాఁ డెడలింపఁ గెడసినబొమ్మలకైవడిఁ బటుతురంగవ్రజంబు
బెడిదంపువట్టోడిఁ బడినవేరడవిచందంబున బహులపదాతిచయము

తే. వికటముగఁ ద్రెళ్లె నలుగడ విచ్చె నొక్క, పెట్టవెసఁ డొల్లె నిలఁ జాపకట్టుపడియెఁ
జండగాండీవనిర్ముక్తశాతవివిధ, కాండదారుణప్రహతులఁ గౌరవేంద్ర. 62

ఆ. అడ్డపడి గురుండు దొడ్డనారసము వ, క్కింబు దూఱి నేయ సవ్యసాచి
యొల్లఁబోయి తెలిసి పెల్లేసె నక్కుంభ, జస్తుమిాఁద నిశితసాయకములు. 63

వ. అతండును. 64

క. హరి నైదువిశిఖముల న,న్నరు డెబ్బదిమూఁటఁ గేతనము మూఁటను స
త్వరుఁ డై యేయుచు శితశర,పరంపరలు తద్రథంబుపైఁ బరఁగించెన్. 65

క. కరములు నిగుడఁగ నొప్పెడు, తరణిఁ బొదువువర్షదంబుదముక్రియ న ట్లా
స్ఫురితాస్త్రుఁ బార్థు నత్యు, ద్ధురబాణసమగ్రుఁ డైనద్రోణుఁడు వొదివెన్. 66

వ. పొదివినయగ్గురుప్రాపున భవదీయసైనికులు గొంద ఱాకృష్ణులం జేరి పరాక్ర
మించుట గుండ్లు దేలి బెండ్లు మునింగిన ట్లయ్యె నిబ్భంగి నక్కిరీటి గుమారుం
డయ్యును వృద్ధుం డగుకలశభవునిం గడవం జాలక చిక్కువడి యున్నం జూచి
విచారించి యచ్యుతుం డతని కిట్లనియె. 67

క. రిత్త దడవు గా కుండఁగ, నిత్తఱి నాచార్యుతోడి యీ సుడిగి వెసం
జొ త్తము శకటవ్యూహము, చిత్తంబున నొండుదలఁపు సేర్పకు మింకన్. 68

ఆర్జునుఁడు ద్రోణాచార్యుల నతిక్రమించి తురుసైన్యంబు సొచ్చుట.

చ అనవుడుఁ గ్రీడి నీదుహృదయంబున నెయ్యది దోఁచెఁ గృష్ణ దా
నిన తగఁ జేయువాఁడ నని నెమ్మిగఁ బల్కినఁ బ్రీతిఁ గుంభజ
స్తనకుఁ బ్రదక్షిణంబుగ సముద్ధతి నాతఁడు దేరు వోవ ని
చ్చిన శరజాలముల్ వరఁగఁ జేయుచుఁ బార్థుఁడు వోవుచుండఁగాన్. 69

వ. కనుంగొని నవ్వుచు భారద్వాజుండు. 70

క. కలవే యొందును నిట్టివి, బలసూదనతనయ పగఱఁ బరిమార్పక వి
చ్చలవిడిఁ బ్రతిష్ఠితుఁడవుగఁ,దలఁచెదు పోలునొకొ యనుచుఁ దగిలెఁ బిఱుందన్.

వ. ధనంజయుండును. 72

క. గురుఁడవు గాక పగతుఁడ వె, దురమునఁ గుపితుఁ డగుని న్నెదుర్కొన నా కొ
క్కఁ డునకు శక్యమె యాపుర, హరున కగుం గాక యనుచు నరుగుచు నుండెన్.

వ. ఇవ్విధంబున సైన్యంబు సొచ్చునాసవ్యసాచిచక్రరక్షకు లగుపాంచాలకుమారులు యుధామన్యుండును నుత్తమౌజుండును దోడన వచ్చి చొచ్చి రప్పుడు కృతవర్మ యుం గాంభోజుండును, శ్రుతాయువుఁ దమతమయున్న చోట్లన యుండి తల లెత్తి చూచి కపిధ్వజవేదికాకేతనంబులకతంబునఁ గవ్వడివెనుకం గలశ్వభవు రాకయుం గని యుత్సాహంబు మిగిలి తగులు వడ నడ్డపడుటకు నప్పళించుచుండ నప్పు డప్పాండవవీరునిం గేకయప్రభద్రకనారాయణగోపాలప్రభృతులు వొదివి రెవ్వ రెట్లు వొదివినం బ్రతిజ్ఞాతత్పరుం డగునన్నరుండు సామజంబు సరోవరంబు దఱి యంజొచ్చు లెఱుంగున నబ్బలప్రకరంబు బడలువడం జేయుచుం బోవం బోవ.

క. కదిసి శరాసనగురుఁ డిరు,వదియేనుశరంబు లేయఁ బార్థుఁడు వానిం
గుదియించి విశాలాస్య,ప్రదరము లడరింపఁ గుంభభవుఁ డెడఁ ద్రుంచెన్. 75

క. విజయుం డనుశైలముఁ గల,శేజధారాధరము గప్పె శరవృష్టి మహా
ద్విజు నతఁ డేయక కడున,క్కఁజముగ నయ్యంపసోన గ్రక్కున మాన్పెన్. 76

ఆ. మఱియు నిరువదేను మార్గణంబుల నరు
డెబ్బదింటఁ గృష్ణ నుబ్బి యేసి
గురుఁడు నారసములఁ గురియంగ నవి యాఁగ
నలవి గామి నతఁడు నతఁడు నొచ్చి. 77

వ. అమ్మేటివిలుకాని వంచించి కృతవర్తునిసైన్యంబు సొచ్చుటయు నగ్గురుండు సేయు నది లేక సేనాముఖరక్షణంబునకుం జనియె నప్పార్థు మార్కొని కృతవర్మ పదియమ్ము లేసిన నక్కిరీటి యొక్కవాల మ్మురమ్మున నాటించి మఱియును నారాచత్రయంబున నొప్పించె నాభోజపతి యన్నరనారాయణులం గనుంగొని నవ్వుచు నిరువదేనేసితూపులేపునం బరంగించిన ధనంజయుం డతనిధనువు దునిమి యేకవింశతివిశిఖంబుల నొప్పించిన నొండుకోదండంబు గొని హార్దిక్యుండు బాణపంచకయుగంబు విచ్చుపఱఁపుంబునఁ గ్రుచ్చె నవ్వీరుండును దదీయస్త నాంతరంబునఁ దొమ్మిది యంబకంబులు దూర్చె నప్పు డాసవ్యసాచిం జూచి యితండు దవులువడియె నిది గా దని తలంచి దామోదరుండు. 78

క. తడవయ్యె నితఁడు మన కె,క్కఁడిబంధుం డేల కృప డెగం బాఱుము నా
వుడుఁ గీ లెడపినజంత్రము, వడువునఁ బడ నేసె నతని వాసవి యధిపా. 79

వ. ఇట్లు భోజపతిం గ్రూరనారాచంబుల మూర్ఛితుం జేసి. 80

తే. [1]కడచి కాంభోజసైన్యంబు గలఁగఁ జెలుచఁ
జొచ్చువివ్వచ్చు వెనుకన చొరక యుండ
ముట్టి యాఁగె నాకృతవర్మ మూర్ఛ దేఱి
వచ్చి రథచక్రరక్షకద్వయముఁ గడిమి. 81

వ. ఇవ్విధంబున నుత్తమాజుని యుథామన్యునిం బోసీక భోజపతి శరచతుష్టయం
బును సాయకత్రయంబును దనువులం గీలించిన నయ్యిరువురుం బదేసిబాణం
బుల నతనినేసి తత్కోదండంబు దుండంబులు నేసిన నతండు. 82

ఉ. వే లొకవిల్లు వుచ్చుకొని విండులు రెండును ద్రుంచి మేనులం
దూఱఁగ నేసె బెట్టిదపుఁదూపుల వారును [2]వానియమ్ములఁ
గీఱఁగ నొండువిండ్లు గొని కిక్కఁ యెలర్పఁగ నేసి రెమ్మెయిం
దీఱుద గండి గాంచి నరుతేరిపథంబునఁ బోవ వారికిన్. 83

అర్జునుఁడు శ్రుతాయుధప్రముఖమహారథికులం జంపుట.

వ. అట్లు చొచ్చువివ్వచ్చుం జూచి శ్రుతాయుధుం డనురాజు రథసంబున నెదిర్చి
మార్గణత్రయంబున నేసి వాసుదేవునిపై సప్తతిప్రదరంబులు నిగిడించి. 84

తే వెడఁదతూపునఁ గేతువు వ్రేయఁ గ్రీడి, నవలివిశిఖంబు లేయ నన్నరవరుండు
డెబ్బదేనమ్ము లడరింప నుబ్బి విల్లు,ద్రుంచి యుర మేడుశరముల నొంచె నరుఁడు.

క. కోపించి యాతఁ డొండొక, చాపము గొని నవనిశాతసాయకములు బా
హోపరితలముల నురమున, నేపున నాటుటయుఁ బార్థుఁడెలన వ్వాలయన్. 86

ఉ. సారథిఁ గూల్చి యశ్వములఁ జంపి తదంగములందు సప్తతి
క్రూరశిలీముఖంబు లతిఘోరముగాఁ దొరఁగింపఁ బ్రస్ఫుర
ద్భూరిగదాభిరాముఁ డయి దుర్దమలీల రథంబు డిగ్గి యా
ధీరగుణోత్తరుం డతనితేరిదెసం గవిసెఁ రయంబునన్. 87

వ. ఆరాజు వరుణతనయుం డనియు నగ్గద వరుణువరంబున వచ్చిన దనియును వరుణుం
డతనికి దాని నిచ్చునప్పుడు దీని ధరించినవాఁడు రిపుల కజయ్యుం డగుఁ బో
కొక్కించుకొననివానిమీఁదం బ్రయోగించిన వానిన మరలి వధియించు నని
చెప్పె ననియును బెద్దలవలన వింటిమి. 88

ఉ. కాలము ప్రాప్త మైన మదిఁ గానఁడ యన్నియమంబు మేదినీ
పాలకుఁ డప్పు డట్లగుటఁ బంకజనాభుని వైచె నాతఁ డా
భీలగదం దదంసమునఁ బెట్టిన నూతనపుష్పమాలయుం
బోలి వెలింగెఁ గాని యది భూవర నొంపద యించు కేనియున్. 89

---

1 కడఁగి. 2 వానియంగములన్ ; వానియెమ్ములఁ.

వ. ఇట్లు గోవిందునకుఁ గుసుమాభరణం బై పొలిచి యాఁటణంబ. 90

ఆ. అరినికరణి వచ్చి యాశ్రుతాయుధునిపై, నమ్మహోజ్జ్వలాయుధమ్ము వడినఁ
బార్థుచేత మున్ను బాహులు దెగిపడ్డ, యతఁడు గొండ గూలినట్ల కూలె. 91

వ. ఇట్లు వరుణతనయుఁడు వడినం గనుంగొని 92

క. అచ్చటిబలములుఁ బ్రభువులు, నచ్చెరువును భయము మనములం దడరంగా
విచ్చిన నట చనియెడువి,వ్వచ్చునిఁ గాంభోజనిభుఁడు వడి మార్కొనియెన్. 93

వ. ఇట్లు మార్కొనుటయును. 94

సీ. అర్జునుం డతని నేడమ్ముల నేసినఁ బదియేను శరములఁ బార్థుఁ గృష్ణు
విశిఖత్రయమున నవ్విభుఁ జేయ నాతని విజయుఁ డస్త్రద్వయవిహతుఁ జేయ
బాణముల్ మూఁటను బటుశక్తిఁ గ్రీడి నొప్పించి కాంభోజుండు వేర్చి యార్చి
నరుఁ డల్లి వెసఁ బదునాలుగుదూపుల సూతాశ్వకోదండకేతనములఁ

తే. గూల్చి దొడ్డనారసమున గుండెకాయ
వగుల బెట్టేయుటయు నతిప్రబలపవన
భూరిరయమునఁ గూలుమహీరుహంబు
తెఱఁగు దోప సుదక్షిణుఁ డొఱలి కెడసె. 95

వ. ఇట్లు కాంభోజపతి వడుటయు శూరసేనశిబిసాత్యాదిప్రముఖానేక దేశంబులబలంబు లబ్బలమర్దననందనుం జుట్టు ముట్టిన నతండు దఱుచువాలంపగముల నాఁటవేల రథంబుల రూపుమాపినం గనుకనిం దెరలినం గని శ్రుతాయువు నయుతాయువును గాండీవి రెండుగెలంకుల సాయకసహస్రంబులు నిగిడించుచుం గవిసి రప్పుడు శ్రుతాయువుచేతితోమరంబున నొచ్చినవివ్వచ్చుం బిడుగువడినవానిం గోవిదూఁడినతెఱంగున నయుతాయువు నాలోనన శూలంబు వైచి సోలం జేసిన విషాదంబున గరుడధ్వజుండు సాగయ నాకపిధ్వజుండు నిజధ్వజదండం బొక్కింత యూఁత గొనిన నక్కుఱుసైన్యంబుల సింహనాదంబులుం దూర్య నినదంబులుం జెలంగె నంత శౌరి ప్రబోధింపం దేఱి ధనంజయుం డైంద్రాస్త్రంబు ప్రయోగింపుటయు నది వివిధాయుధాకారంబునం గవిసి యయ్యిరువురహస్తస్థశకలంబులు ధరం దొరంగించి తదనుచరులం బంచశతరథిక వీరయోధుల వధియించి చూపఱకు విస్మయం బాపాదింప నిలింపపతిసుతుండు దఱిమికొనిపోవుతఱి నయ్యిద్దఱికొడుకులు నియుతాయువు దీర్ఘాయువును [1]శోకవేగంబున నరవాయిగొనక పయిం బడిన నుద్ధవిడిఁ గవ్వడి వారలం దండ్రులం [2]గూడ ననిచి మహార్ణవంబు గలంచుమందరంబుచందంబున నీబలంబులం దిరుగుడువడం జేయుచు నురవడించుసమయంబున. 96

ఆ. కురునరేశ్వరుండు పురికొల్పఁ బ్రాచ్యక,ళింగదాక్షిణాత్య లంగబలము

1 పితృమరణశోకవ్యాకులవేగంబున. 2 గూడ సూతరథరథ్యంబులతోడ ననిచి.

ప్లేచ్ఛతతియు చెరయ మెయికొని తాఁకిరి, గజఘటా[1]సమృద్ధిఁ గారుకొనుచు. 97

వ. అట్టియెడ గాండీవము క్తమార్గణవర్గంబు వేగంబున. 98

క. చేతులుఁ దొండములు శిరో,వ్రాతముఁ గుంభస్థలములు వడిఁ దొరఁగఁ ధరి
త్రీతలమున నంకుళబహు,హేతిశకలసహితముగ మహీవరముఖ్యా. 99

తే. ఇవ్విధంబున నుఱుమాడ నీడఁబోక
యవనపారదశకబర్బరాదు లైన
ప్లేచ్ఛబలములు ధైర్యంబు మిక్కుటముగఁ
బొదివి పోరెను గ్రీడి యద్భుతము నొంద. 100

క. తుంగమడువుఁ జొచ్చినమా,తంగమునకు మిగిలి యడవి దరికొనుకార్చి
చ్చుం గడచి యబ్బలంబుల, భంగించె నతండు ఘోరబహువిధగతులన్. 101

వ. ఇట్లు నారాయణమారుతప్రేరితం బగునరజ్వలనంబు శరజ్వాలాజాలంబున భవ
త్సేనాకాననంబు రూపుమాపె నప్పుడు. 102

తే. అర్జునుం డనుపర్జన్యు నస్త్రవృష్టిఁ, బల్లమును మిట్టు నని యేఱుపఱుపరాక
యుండ నెత్తురువెల్లు లొండొండ పెరిగె, నుబ్బి భూతబేతాళంబు లోలలాడ. 103

వ. ఇమ్మెయి నద్భుతవిక్రమంబున నతిక్రమించి కడంగుకవ్వడి నంబష్ఠపతి యగు
శ్రుతాయువు మార్కొని నొగ నొగం దాక నరదంబు వఱపుటయు. 104

చ. అతనిశాసనంబును హయంబులఁ ద్రుంచిన నాశ్రుతాయు వు
ద్యతగద నొప్పఁ బట్టి దనుజాంతకు వ్రేసె నరుండు దద్గదా
హతి యొనరించె నొండుగద నాతఁడు వెండియు విక్రమించినఁ
శతమఖసూతి యాతనిభుజంబులుఁ గంఠముఁ ద్రుంచె వ్రేల్మిడిన్. 105

వ. ఇత్తెఱంగున ద్రోణాచార్యుం గడచి కృతవర్మని బెట్టుపఱిచి శ్రుతాయుధునిం
గూల్చి కాంభోజపతిం బడఁజేసి శ్రుతాయుగ్రప్రభృతుల నులిపి తఱిమి భవదీయ
సైన్యంబు సొచ్చి బహువిధయోధప్రాణంబుల బొణనాళంబులం బీల్చికొనుచుం
బెలుచ నడరుషల్లునుం గనుంగొని నీకొడుకు దేరు దోలుకొని యొంటిమై
నక్కుంభసంభవుకడకుం జని కటకటం బడుచు నతని కిట్లనియె. 106

దుర్యోధనుఁడు ద్రోణుని దూఱి నాడుట.

చ. నిను నవలీల దాఁటి ప్రజనేలకుఁ, గొలకుఁ దెచ్చుచున్న య
ర్జునుఁ దలయెత్తి యైన నటుసూడవు పాండవపక్షపాతి నీ
మన మటు గాన యెప్పుడును మాదెసఁ గప్పయెలుంగుఁ బామ వై
యునికి యొఱుంగ వచ్చె [2]నటు లూఱట గా వర మిచ్చినాఁడవో. 107

క. నిను నమ్మి యొండువలనికిఁ, జనక జయద్రథుఁడు నిలిచె సైన్యములో నా
తనిఁ జంపెడు దేనియ పూ,సినక త్తివి గాక మానిసివె యూహింపన్. 108

---

1 సమృద్ధిఁ గారుకొనఁగ. 2 నెటు లూ.

వ. అని పలికి కార్యదాహంబునం జేసి తన రాజసం బడంచుకొని యతండు. 109

తే. సైంధవున కడ్డమున్న రాజవ్రజంబు, పార్థురాకకు వెలువెలఁ బాఱఁ జొచ్చె
నా ర్తిఁ బలుకునామాటల కలుగ కకట,చావ కుండంగ నాతనిఁ గావవయ్య.

వ. అనిన విని యాచార్యుం డతని కి ట్లనియె. 111

క. నీమాటకు మాయశ్వత్థామవచనములకు నేఁ బదరుదునె విను మా
దామోదరుమతి ముంగలి, గా మారుతవేగహూటకస్ఫురణమెయిన్. 112

క. చనునప్పు డతనియమ్ములు, వెనుకఁ బ్రజం దాఁకుచుండు వివ్వచ్చుని నేఁ
జన నీక యాఁగువాఁడనె, కని కని యిటు లేల పలుకఁ గౌరవనాథా. 113

వ. అది య ట్లుండె నొక్కహితంబు సెప్పెద నాకర్ణింపుము సేనాముఖంబు విడిచి యే నర్జునువెనుకం బోయినం బాండవబలంబు లురులం దోఁతెంచు మన యొడ్డు గలంగినసైంధవుం గాచు టరిది యట్లుంగాక రాజమధ్యంబున ధర్మరాజుం బట్టెద నని యాడిననాకు నప్పని యేమఱిం దగునే యతనిన వేచి నిలిచెద విశే షించి వృద్ధ నగుటం జేసి శీఘ్రయానం బశక్యం బయి యుండు గాండీవియు నీవును దుల్యవయోవర్తనులరు శంక లేక వానితో విరోధంబు గొన్న వాఁడవు తగుసహాయులం గూర్చికొని యడ్డపడుము చయ్యనం జనుమని పలికిన నతండు.

చ. నినుఁ గృతవర్మ [1]గెల్చి యవనీపవరప్రకరంబు నోర్చి వే
ర్చిననరు నేన కాదు సురసేనయు నింద్రుఁడు నైనఁ దాక నే
ర్చునె యది కార్యతంత్రముగఁ జూచితయేని భవన్ని యోగముఁ
గొనకొని చేసెదఁ యశము గోల్పడ కుండఁగఁ జూడు మెమ్మెయిన్. 115

వ. అనుటయు నగ్గురుం డక్కురపతిఁ గనుంగొని నీవు నిక్కంబ పలికితి కిరీటి యట్టి వాఁడ నేఁ డొక్కయద్భుతంబు సూపెద నిక్కవచధారణంబుచేత రక్షితుండవై యతనిం దలపడుము కృష్ణుండును సమస్తజనంబులు వెఱఁగుపడం దదీయశరం బులు నీతనువుదాఁక కుండం గలయవి యని చెప్పి యొక్కపసిండిక త్తళంబునం దాళ క్తి యావహించి యిచ్చినం బుచ్చుకొని ప్రీతుం డగుచు నియతాత్ముం డై దానిం దొడుగు నప్పు డాచార్యుం డిది దొల్లి దేవసంరక్షణార్థంబుగా నజుండు దేవేంద్రున కిచ్చె నది యతం డంగిరసునకు నంగిరసుండు బృహస్పతికి బృహస్పతి యగ్నివైశ్యునకు నగ్నివైశ్యుండు నాకును దీని నొసంగి రని యెఱిఁగించి సమంత్రకంబుగాఁ [2]దొడిగి నానావిధవాక్యంబులం దీవన లిచ్చి పొమ్మని యనుజ్ఞ సేసిన నమ్మహీపతి యుబ్బి యరదంబు సత్వరంబు సేసి యనేకరథకరితురగనరనిక రంబులు దన్నుం బరివేష్టింప వివిధతూర్యనినాదంబులు నింగి ముట్ట వివ్వచ్చు వెనుకొనియె నట్టియెడ నిక్కడ. 116

---

1 సేచినయ సేకనృపప్రకరంబు. 2 దొడివి; దొడిపి.

చ. సరభసవృత్తిఁ బాండుసుత సైన్యము లొక్కటఁ నేచినం గడుం
దిరమయి నీబలంబులు నుదీర్ణత సూపిన జాహ్నవీసము
ద్ధురయమునాభిఘట్టనముతో నెన వచ్చె నరేంద్ర యప్డు సం
గర మతిఘోర మయ్యె నొక కాలము నట్టివి సూడ మేయ్యెడన్. 117

వ. అయ్యవసరంబున. 118

ఆ. నడుమ భానుఁ దాల్చునభముఁ గనుంగొని, దాని మిగులుబుద్ధి ధరణి భాను
యుగముఁ దాల్చె ననఁగ నొప్పిరి తీవ్ర తేజమున గురుఁడు ద్రుపదసంభవుండు.

వ. ఇట్లు ద్రోణధృష్టద్యుమ్నులు మెఱసి సోరి రప్పు డప్పాంచాలవరుండు గురునిశర వర్షంబులు వారించుచు మిగిలి మనవాహినిపై నడరి నేల నెత్తుటం దోఁచిన నతనికొలులకుం గాక యొడిఁగి యచ్చటిప్రజ మూఁడుగుంపు లయ్యె నప్పుడు ద్రోణుండు గినిసినం బాంచాలకేకయప్రముఖబలంబులు గలంగం బడిన మగుడ నస్తమై సైన్యంబు పురికొనుటయు ధర్మసూనుండు సోదరాది యోధవీరసహితంబుగా నురవడించినం గని వికర్ణవివింశతిచిత్రసేనులు భీమసేనుని బాష్లీకుండు ద్రౌప దేయులను దుశ్శాసనుండు సాత్యకిని శకుని నకులసహదేవులను సోమదత్తుండు శిఖండిని నలంబుసుండు ఘటోత్కచునిం దలపడిరి శల్యుండు సింధురాజుకడ నుండియు నగ్గలిక నమ్మొగ్గరంబు మొగంబునకుం జనుచు మరలు చునికిం జేసి తత్కాలసన్నిహితుం డయినయధిష్ఠిరుం డాఁకె నివ్విధంబునం దారొక్కనినయ ద్దారలు నానాప్రకారదారుణవిచిత్రసంగరంబులు నేసి పల్లవితాశోకపుష్పిత కింశుకవనంబులం బోలి పొలిచి శాసమయంబున దుస్సహసేనుండు సైనేయుని మూర్ఛితుం జేసిన నాలోనన తెలిసి యతండు ప్రచండభంగిం బెనంగెఁ గవల యమ్ముల కోహటించి గాంధారరాజు ద్రోణుదెసకుం బాఱె నట్టియెడ. 120

క. మనమూఁక యొడిఁగి గుంపులు,గొని యొప్పటియట్ల యగుడు గురుఁ డతిరభసం
బున ధృష్టద్యుమ్నుని భీ,మును ధర్మజుఁ బొదివి యుగ్రముగ నేసె నృపా. 121

వ. అయ్యవసరంబున. 122

క. ఉభయబలంబులుఁ బురికొని, యిభతురగస్యందనంబు లిలఁ బ్రోవులు గా
సభయాశ్చర్యాత్మకు లై, సభశ్చరులు వొగడ నీసునం బోరాడెన్. 123

ధృష్టద్యుమ్న ద్రోణాచార్యుల యుద్ధము

వ. అట్టిసంకులసమరంబున సుస్థిరోత్సాహుం డై నిజవ్యూహం బభేద్యం బగునట్లుగా శుంభదవష్టంభంబునం బేర్చి కుంభసంభవుండు ధృష్టద్యుమ్ను మిగిలి పాండవ సైన్యంబు దైన్యంబునొందించుచున్న నప్పాంచాలకులప్రదీపకుండు గోపోద్దీపితుం డయి పారావతవర్ణంబు లగుతనరథ్యంబుల నగ్గురునకుణాశ్వంబులఁ బెరయ నరదంబు వఱపించి పలకయు వాలునుం దొని సాహసికత్వంబున నతనితేరికడ నొగఁ ద్రొక్కి యొక్కి కాఁడిపయిం జిత్రగతులు మెఱసి తఱచై తొరఁగుతదీయ

శరంబులు నిజశరీరంబుఁ జోఁకనీ కుండెడునాలోఁ జే యార్ప రాకుండియుఁ
దమకంబునం గృపాణంబు విసరినం దద్రథతురంగంబులయంగంబులు వెడవెడ
తాఁకుకొలఁది నయ్యాచార్యుండు రయంబున. 124

తే. అలుఁగు చెక్కలుగాఁ జేసి హరుల సూతుఁ
దునిమి సిడమును బలకయుఁ ద్రుంచి వైచి
మేను లఱిఁచి కులిశంబుఁబోనిదొడ్డ
నారసం బేయ సాత్యకి నడుమ నఱకె. 125

వ. ఇట్లు శినిపుంగవుండు సింగంబు వోదివినకురంగంబుఁ గాచుచందంబున ధృష్ట
ద్యుమ్ను రక్షించి తొలంగం గొనిపోయె ననిన విని యాంబికేయుండు సంజ
యున కిట్లనియె. 126

క. పులివాతికండఁ గొనుగతి, నలవునఁ బొంచాలతనయు నయ్యెడరునకుం
దొలఁగించిన సాత్యకిపై, నలుక వొడమ కుండు నెట్లు లాచార్యునకున్. 127

వ అనుటయు నమ్మానవపతికి సూతసూనుం డిట్లను నట్లు సేసినం గినిసి గురుండు
తొక్కలు గలపెనుఁబాముకైవడి సాత్యకిపైఁ గవియుటయు నతండు నిజసారథి
నాలోకించి యివ్విప్రుండు ధర్మతనయభయంకరుం డితని మారొక్కన వలయు
నని పలికి దేరు సమ్ముఖంబు సేయించె నిత్తెఱంగున. 128

క. తలపడి చాపరుచులు మెఱుఁగులగములుగ గుణనిఘాంతఘోషంబులు గ
ర్జలుగా నారథికోత్తమ, జలదయుగము మెఱసి సాంద్రశరవర్షములన్. 129

వ. అంతకంతకుం గదిసి భల్లంబుల నేట్లాడం దొడంగిన 130

చ. గొడుగులుఁ గేతనంబులును గూలెఁ దనూద్గతరక్తధార లా
లెక్కడుగజదానతోయములలీల వహించె బలద్వయంబు న
ప్పుడు వెఱఁగందె నచ్చెరువుఁ బొందె వియచ్చరకోటి యిట్లు పో
రెడునెడ ద్రోణువిల్లు వెస రెండుగ సాత్యకి ద్రుంచెఁ ద్రుంచినన్. 131

క. గురుఁ డొండొకవి ల్లెత్తిన, సరభసముగ నదియుఁ దునిమె సాత్యకి మఱియుం
ద్వరితముగ నెక్కు వెట్టఁగ, శరాసనము లెన్ని యేనిఁ జక్కడిచె వడిన్. 132

వ. అట్టియెడ నాచార్యుం డాత్మగతంబున. 133

తే. రామునందును గార్తవీర్యార్జితేశునందు నరునందు భీష్మునియందుఁ దక్కఁ
గలుగునే యెందు నీయస్త్రబలము వీని,యాశువిక్రమ మద్భుతం బయ్యెఁ జూడ

వ. అని యద్గించెఁ జారణసిద్ధసాధ్యులు సంకీర్తనంబులు నేసిరి వెండియు నొండుకోదం
డంబు గొని యగ్గురుండు దొరంగించినశరంబులు శైనేయుండు దుత్తుమురునేసిన.

క. ఏవీరుని శైనను నిది, భావారూఢంబు గానిపనియే యనుచుఁ
మీవా రెల్లను బెలుచం, గైవారము నేసి రతనిఁ గౌరవనాథా. 136

వ. అప్పలుకులు సహింపక. 137

శా. ఆగ్నేయాస్త్రము ద్రోణుఁ డేసిన సముద్యజ్జ్వాలికామాలికో
ద్విగ్నం బయ్యె నభంబు వారుణశరావిర్భావముంజేసఁ గ్రో
ధాగ్నిస్ఫూర్తి వెలుంగ నాశినివరుం డబ్బాణముల్ ద్రాసని
ర్మగ్నవ్యోమచరంబు లై తొడరి పోరంబొచ్చె నొండొంటితోన్. 138

క. ఘోరంబు గాఁగ హాహా,కారము లెసఁగంగ బలయుగంబును డయ్యం
బోరి పెడఁబాసి శాంతము, లై రెండును నిలిచె నమ్మహాస్త్రము లధిపా. 139

వ. ఆసమయంబున ధర్మజభీమసకులసహాదేవులు శైనేయునకు బాసట యై తఱిమిన ధృష్టద్యుమ్నప్రముఖరథికవరులుం దలకడచి భారద్వాజుం దాఁకుటయు దుశ్శాసను మున్నిడికొని మనదిక్కు రాజకుమారవర్గంబు వారలతోఁ దలపడిన నుభయ బలంబులుం బురికొని యోహారిసాహారిం బెనంగు చుండె నప్పు డక్కడ. 140

క. నరుఁడు దనతేరు వోయెడు, తెరువున [1]కైనంతసేనఁ దీవ్రాస్త్రములన్
ధరఁ గూల్పఁగ నయ్యెడ న, య్యరదముఁ గృష్ణుండు వఱపుటద్భుత మయ్యెన్ 141

వ. ఇవ్విధంబున రౌద్రరసంబు దళుకొత్త దర్పంబున సైంధవుం డున్నదిక్కునకుం బోవంబోవ 142

విందానువిందు లర్జునుచేత మృతిఁ బొందుట.

క. విందానువిందు లేక, స్యందనగతు లై కడంగి సైన్యంబులుఁ దా
రుం దెప్పదెరల నాస్యం,క్రందననందనునిమీఁదఁ గవిసిరి గడిమిన్. 143

వ. ఇ ట్లవంతీశ్వరు లురవడించి. 144

చ. హరులపయిన్ మురారిపయి నాతనిమేనను బాణవర్షముల్
గురిసి రతండు వారి నతిఘోరశరంబుల నొంప ధీరతం
దెరలక వారుఁ దద్రథముఁ దేల్చిరి తూపులవెల్లి నల్లి య
య్యిరువురవిండ్లుం దునిమి యేపున మూఁకల పెల్లడంచుచున్. 145

క. తోడన కడువేగంబునఁ, గ్రీడి తురంగముల సూతుఁ గేతనమును దు
న్మాడుచు విందునితల యిల,పై డొల్లఁగ నేసెఁ దీవ్రభల్లప్రహతిన్. 146

వ. ఇట్లు దల దునుముటయు బలుగాలిం [2]గూలుతరువుపోలికం బడినయగ్రజు నాలో
కించి యనువిందుం డలుకయు నుమ్మలికంబు నుల్లంబుసం బెనంగొన గదగొని
సంరంభంబున. 147

చ. అరదము డిగ్గి తీవ్రగమనాతిశయంబునఁ గిట్టి బాహువి
స్ఫురణ దలిర్ప దానవనిషూదనుఫాలము వ్రేసి యార్వ ను
ద్దురరభసం బెలర్ప గదఁ ద్రుంచి పదంబులు బాహుశాఖలున్
శిరమును ద్రెంచి వాని బలిసేసె ధనంజయుఁ డాజిభూమికిన్. 148

ఆ. దొరలు వడిన సేనదూలక యవ్వీరుఁ, జుట్టు ముట్టుటయును బెట్టు గవియు

---

1 నున్నంతసేనఁ. 2 దూలుతరువు.

కాఱుచిచ్చు దఱుచుఁ[1]గానల నీఱుగఁ, జేయుపగిదిఁ దోఁపఁజేసె నతఁడు. 149

వ. ఇవ్విధంబున. 150

సీ. అచ్చోటు గదలి విచ్చ్చుండు సనఁ జన నతనిమైవాఁడును హయచయంబు
డప్పియు నతనికి నప్పుడు సైంధవుఁ డున్నెడ దూర మై యుండుటయును
గని సంతసము నొంది కౌరవయోధులు సింహనాదంబులు నేసి తఱుమ
నారథికోత్తముఁ డచ్యుతుఁ జూచి రథ్యమ్ములు మేనుల నలుఁగు లుండ
తే. నురవడింపవు వీరల సరకు గొనక
వీని నిప్పుడ యట్టులు విడిచి తడవు
మనుడు నతఁ డిది వోలున యనుడుఁ దేరు
డిగ్గి సారించెఁ గ్రీడి గాండివగుణంబు. 151

చ. ఎడ గని యబ్బలంబు గడునే డ్డెఱఁ గిట్టి మహాస్త్రశస్త్రము
ల్లడువడిఁ గుప్పఁగూరగఁ జలంబునఁ బైఁ దొరఁగింప నేచి క
వ్వడి వివిధోజ్జ్వలాస్త్రముల వాని వెసఁ మగిడించి తాఁకుపె
ల్లడరఁగఁ జేసె మింటికలయంతయుఁ [2]జిట్టలు గట్టుమంటలన్. 152

వ. ఇ త్తెఱంగున. 153

క. లావును వెరవును మెఱయఁగ, నీవీరులు పాండుపుత్రునిం బొదివిన చో
నావీరునియక్కఁజ మగు, లావు వెరవుఁ గరతలామలక మై తోఁచెన్. 154

వ. అట్టియెడఁ జతురంగంబులు. 155

క. నొచ్చినఁ జచ్చినఁ దెరలిన, విచ్చిన నయ్యెడను సూచివిసువక పైపైఁ
బొచ్చినఁ గడుఁ గ్రిక్కిఱిసిన, నచ్చట మనసేనలోన నార్పులు వెడలెన్. 156

వ. ఆపల్లనుండు పాదచారియై యునికిం దేఱువ సెడియును గెలుపున కాసపడి
యును నిట్లు గ్రమ్మినకౌరవసైన్యంబు పొంగినసముద్రంబుపోలిక యగుటకుం
దగినతరంగంబులచందంబున నిగుడుశరపరంపరలవలనను ఘోషంబుచాడ్పునం
జెలంగుతూర్యనాదంబులవలనను వివిధసత్త్వంబులవిధంబున నుల్లసిల్లుమాతంగ
తురంగసుభటస్యందనసందోహంబులవలనను జలియింపక చెలియలికట్టయుం
బోలె నవి నిలువరించి యవ్విక్రమకుతూహలి విజృంభించిన. 157

సీ. పటుభల్లనికరంబు పరఁగినఁ బఱియ లై యఱవఱి లయ్యెడునరదములును
నానార్ధచంద్రబాణవ్రాత మడరినఁ దునియ లై మేదినిఁ దొరఁగుకరులు
శాతనారాచపుంజంబులు నిగిడినఁ గుదురు లైకూలెడుఘోటకములు
వివిధాస్త్రతతులు పర్వినఁ గండ లై పండఁ దఱిగిన ట్లుండుపదాతిచయము
తే. నగుచు బీభత్సరౌద్ర మహాద్భుతములు

---

1 గాననీఱుగఁ జేయు, పగిదిఁ దోఁపఁజేసి నిగిడె నతఁడు. 2 జిట్టలుగట్ట; జంటలుగట్ట.

మూర్తిమంతంబులుగ మనమొనలు రక్త
మాంసమేదోస్థిమస్తిష్కమయతఁ జూడ
ఘోరరూపంబు లై పరిక్షోభ మొందె. 158

వ. ఇవ్విధంబునఁ గురుసేనం గనుపుకొట్టి నవ్వు చున్నకవ్వడిం గనుంగొని కమల నాభుండు. 159

క. పెఱికితి నలుఁగులు మేనులు, నెఱిఁ బడ నెల్లెడలఁ గలయ నివిరితి హారు లి
త్తఱి నీళులు ద్రావక లెప్పిఱి వెట్లొకొ శత్రుసైన్యభీకరమూర్తీ. 160

క. వెన్ను మునుఁగఁ దివియఁగ లే,కున్న ను ద్రావఁ దగునీళు లొదవిన హయముల్
నిన్ను గెలిపించు ననవుడుఁ, గన్నుల నగి యర్జునుండు గల వివె యనుచున్. 161

మ. ధర దివ్యాస్త్రహతిం బగిల్చి కొల నుత్పాదించి వే దానికి
స్మరజాలంబుల నిల్లు గట్ట మనసై న్యంబుల్ వెఱం బొందె న
చ్చెరు వందెఁ సురసంఘముల్ హరి నుతించెం బొంగి యప్పార్థు భూ
వర ము న్నిట్టివి సూడరుఁ వినరు నెవ్వారుం ద్రిలోకంబులన్. 162

తే. హర్షమందస్మితముతోడ నమ్ముఁరారి
యపుడ హయముల మెయి వెట్టునట్లు సేసి
తఱిమి నీళులు ద్రావించి తడవి మగుడఁ
దెచ్చె మనయోధు లెల్లను బిచ్చలింప. 163

వ. ఇట్లు సేద దేర్చి. 164

క. మును దివ్యాస్త్రబలంబున, జనియించిననీరితోన సంభూతం బై
యొనరినఖాణము మేపెం,[1]దనివు సనం దురగములకు దర్భ మెలర్పన్. 165

వ. మేపి కట్టాయితం బయి మనమూఁకలనడుమం బడంతులపిండులోనం గ్రాలెడు విలాసియుంబోలె విలసిల్లుచు నమ్మహనీయరథ్యంబులం బూన్చినఁ బొండవ మధ్యముం డారథం బల్లన యెక్కి నాతడవున దుర్యోధనుం డనతిదూరవర్తియై వారలం గని వేగంబున వచ్చుచుండె వార లక్కడ చూడ రయ్యవసరంబున నచ్చటిభూవల్లభు లెల్ల వెల్ల నైన మొగంబులతోడ వెఱఁ గంది డెందంబులు గుందుచుండం దమలో ని ట్లనిరి. 166

మ. చతురంగంబులు నొక్కఁ బెట్ట వివిధాస్త్రజ్వాలలం గప్పఁగా
నతివేగంబున[2]మ్రింగఁ గ్రోలె ఘనమాయఁ రూ పడంగించె నా
నితఁ డన్నింటిని రిత్త వుచ్చుచు మదం బేపార నిమ్మై రణ
క్షితియుం బీనుఁగు పెంటఁ జేసెఁ జెనయం జిట్టాడఁగా శక్యమే. 167

సీ. కురుసేన వైఁబడ్డ సరకు సేయక మంచు విరియించుభానునివెరవు మెఱసి
యిది నడుగల నని యించుక గొంకక తనమోటకంబులఁ దడవఁ బనిచి

---

1 దనివుగ నత్తురగ. 2 మ్రింగఁ గోరి.

కొల నక్కజంబుగ నలుఁగులమొన ఘటియించి యమ్ముల దానికిల్లు గట్టి
సారథి లీల నశ్వములకార్యము దీర్చు నంతకు నవ్వుచు నవుల నిలిచి

ఆ. గారవమునఁ దానుగానివాఁడును బోలె, నరద మెక్కె నింక నడ్డపడఁగ
నలవియే పురారికైనను వీనిచేఁ, జచ్చువాఁడు గాక సైంధవుండు. 168

వ. అనుచు నీయోధవీరు లందఱును బెండువడి యుండిరి గాని యందు నొకం
డేనియు నుక్కున మారొక్కనువాఁడు లేఁ డయ్యె నట్లు గోపాలదేవుండును
గ్రీడియు బాలక్రీడవిధంబుగా విహరించి యనాయాసగమనవిలాసంబు మెఱయం
జని చని ప్రొద్దు వాలుట గనుంగొని పాంచజన్యదేవదత్తంబు లొత్తి రయంబు
గైకొనియరిగి రాచక్కటిం గొందఱు నరపతు లొండొరులం బురికొల్పికొని యడ్డ
పడి[1]తవులు వెట్టి బెట్టు వెనంగి సముద్రంబు సొచ్చినయేఱులుంబోలె నడంగి రట్లు
సైన్యంబు గడచి బలితంపువల వ్రచ్చికొని వెలువడినమహామత్స్యంబులును
రాహుముఖంబు వెడలినచంద్రార్కులుంబోలెఁ బొలిచి యట వోవు చుండ
నయ్యెడ సైనికులు సింధురాజుపని సాలించి తొలంగి రిత్తెఱంగున దుస్తరంబులగు
బవాళబలంబుల నిస్తరించి యయ్యిరువురుం దల లెత్తి చూచి తమలో నిట్లనిరి.

ఆ. వీఁడె సైంధవుండు వీనిచుట్టును గృపశల్యగురుతనూజసౌమదత్తి
కర్ణకర్ణసుతులు గావలి యున్నారు, పోటుమగలు గానఫూఁచి పట్టి. 170

వ. అని పలికి వారలలో నాజయద్రథుం దప్పక చూచి వెండియు. 171

క. వీరేమి గాచెదరు తా, నేరూపున బ్రదుకు వీర లేల సురలు జం
భారియుఁ గాచినఁ దన్నును, బారిసమరి కాక నింగిఁ బడ నిచ్చెదమే. 172

క. అనుపలుకులు నీయోధులుఁ, దనయులు వినుచుండ ఘోరతరదుర్గము లె
ల్లను గడచి లాభదేశము, సనఁ జొచ్చినవణిజులట్ల సమ్మదలీలన్. 173

వ. ఒప్పినయప్పురుషసత్తములుం గనుంగొని యారథికజనంబులు విస్మయంబునం
దమలో నిట్లనిరి. 174

తే. పెక్కునదు లీఁది వెడలుట వేప్పుదావ, శిఖలు గడచుట దారుణాశీవిషముల
బారి దప్పుట గాదె కుంభజముఖోగ్ర,శూరయోధుల మిగిలి వచ్చుట దలంప. 176

వ. అనుచు నాకృష్ణుల సుపలఱించి. 176

క. గురుముఖబవారథికశరో, త్కరములచే నైన్యకోత్తగంట్లను సుమనో
భరితనవకర్ణికార, స్ఫురితాచలయుగముభంగిఁ బొలిచిరి చూడన్. 177

క. అని యగ్గించుచు సింధువి,భునిదెస విగతాశు లైరి భూవల్లభ య
వ్వనజాతు లెట్టనెర లొ,ప్ప నతని వీఱించి యార్చి బరవస మలరన్. 178

కవచధారణంబున దుర్యోధనుం డర్జునుతోఁ దలపడుట.

వ. కడంగి రంతఁ గురుపతి గూడ వచ్చి కుంభసంభవకృతం బగుకవచంబుకతంబున

1 తవులువడ వెనఁగి; తడవు వెనఁగి.

భయంబు దక్కి బలంబునకుం దలకడచి తనరథంబు జయద్రథుం డున్న దిక్కున కడ్డంబుగాఁ జొచ్చిన నతనిసూరెల నున్నవీరలోకంబు ముదంబున సింహనాదంబులు సేయ శంఖభేరీస్వనంబులు సెలంగం దమతేరికిం గట్టెదురై నిలిచినం గని కృష్ణుండు గ్రీడి కి ట్లనియె. 179

క: ఆపద ముట్టినయెడ ని, ష్లేపారఁగ వలదె రథికుఁ డీతఁడు శశ్వ
త్కోపోద్దీప్తుఁడు మాదెసఁ, జూపకళావేది దర్పసంపన్నుండున్. 180

క. గోమునఁ బెరిఁగినవాఁడు మ,[1]హామానోదగ్రచిత్తుఁ డట్లగుటను సం
గ్రామంబున కలుకం డు,ద్దామభుజావీర్యదుర్మదస్ఫురితుండున్. 181

క. మనకును నితనికి సైంధవు, డనునొడ్డున నయ్యె జూద మధికౌద్ధత్యం
బున గెలువుము చిరకాలము, మనమున రారాజునలుక మ్రందింపు తగన్. 182

ఉ. ఈతఁడు మీకు నాపదల కెల్లను మూలము ధర్మపుత్రు దు
ర్దాంతమునం బరాభవము నొందఁగఁ జేసినపాపనిశ్చయుం
డాతరుణీలలామమున కమ్మెయి భంగ మొనర్చె వీఁడు నీ
చేతులలా వెఱుంగఁడు విశిష్టశుభం బిది నీకు ఫల్గునా. 183

క. ఎఱిఁగినఁ జేరఁడు చేరుట, యెఱుకువమై మనకు వైవ మిచ్చినసిరి యి
ట్లఱిమినయీలో గ్రక్కున, నఱుకు మితఁడు దెగిన మనమనగపీడ దెగున్. 184

మ. వెరవే సంపదఁ గోరి గాండివగుణావిర్భూతబాణాలి కి
ష్లేర యై వచ్చుట యిమ్మహీపతి కితం డే లొక్కొ యత్యంతని
ష్ఠురశౌర్యోన్నతి నిన్నుఁ దాఁకఁ దలఁపం జోద్యంబు వీఁ డగ్గ మై
దొరకో లర్జున నీకుఁ దొంటిసుకృతస్తోమంబుకల్మిం జుమీ. 185

క. ఇతఁడు వడినఁ బ్రజ విచ్చును, ధృతి సైంధవుఁ డఱిమెనేనిఁ దెగు నాతం డు
ద్ధతి విడిచి [2]పాఱిపోయినఁ, బ్రతిన కదియ చాలుఁ గడఁగు పటుశౌర్యనిధీ. 186

వ అని పెక్కుభంగులం జెప్పిన విని విశ్వచ్ఛుం డచ్యుతు నాలోకించి. 187

ఉ. ద్రౌపది వడ్డబన్నము లుదగ్రత మేదినిఁ బెద్దకాల మి
చ్చాపరతంత్రుఁ డై తనవశంబుగఁ జేసినవీనిగర్వముం
గోపము వెంపదే మనము గుందఁగఁ జేయదె యింత సెప్ప నే
లా పొరిగొందు సీతనిఁ జలంబు బలంబును నీవు మెచ్చఁగానన్. 188

ఆ. ఒరులదిక్కు సనక యరదంబు సీతని, యున్నయెడకు నడపుమన్న నతఁడు
నట్ల చేయఁ దనకు నభిముఖు లై వచ్చు, వారిఁ జూచి మనఁజవల్లభుండు. 189

క. మనమునఁ గొంకక యెదురుగఁ, జనియెం నిజోద్ధతికి మెచ్చి జనపాలకు లె
ల్లను బిచ్చలింప సేనా, నినదం బెసఁగంగ ఘోరనిష్ఠురవృత్తిన్. 190

క. తముఁ బిలుచుచు నివ్విథమున, సమదాటోపగతి నడరుజనపతిఁ గని చి

---

1 హామానోదగ్రచిత్తుఁ. 2 డాఁగిపోయినఁ.

త్తము లలర నార్చి నిజశం,ఖము లొ త్తిరి ఖార్జ్జధరుఁడు గాండివధరుఁడున్. 191

చ. ఎలమిఁ జెలంగుకృష్ణులయహీనసముద్ధతిఁ జూచి శోకవి
హ్వలు లయి మానవేంద్రు దెస నాసలు మాని మృగంబు భ్రాంతి ను
జ్జ్వలదనలంబులో నుఱుకుచందముగాఁ గొని నీపుయోధవీ
రు లకట చచ్చేఁ జచ్చె నని మ్రొయఁగ నాతఁడు వారి కి ట్లనున్. 192

క. భయ మేటికి వినుఁడు ధనం,జయునిం గేశవుని నాదుశరకీలాసం
చయమున నేర్చెదఁ బేర్చెద, నయనానందంబు మీ కొనర్చెదఁ గడిమిన్. 193

వ. అని పలికి పార్థుం గనుంగొని యవష్టంభంబున. 194

దుర్యోధనుఁ డర్జునుం దలపడి యధిక్షేపించుట.

చ. వినుము కిరీటి దివ్యశరవేదివి నాఁ జను దేను లేనిచో
టను ముసు సెల్లె నీకు నిచటం జన నిత్తునె యిప్పు నీబలం
బును హరినేర్పుఁ జూచుటకుఁ బోరికి వచ్చితి వీవు పాండురా
జునకు జనించితేనిఁ దెగి చూపుము శౌర్యము నస్త్రవీర్యమున్. 195

వ. అనుచుఁ గ్రూరంబు లగుమూఁడునారాచంబుల నన్నరు నేసి శరచతుష్టయం
బున హయంబులు నొప్పించి పదిబాణంబులు పద్మనాభునురంబునం గ్రుచ్చి
మునిగోల యొక్కకోలం దునిమినం గినిసి క్రీడి యాతనిపైఁ జతుర్దశనిశిత
ప్రదరంబులు వరఁగించిన నవి యమ్మహీపతిమైమఱువు దాఁకి మిట్టిపడుటయుం
జూచి తొమ్మిదిబాణంబులతోడం బంచాశుగంబులు నిగిడించిన నవియు నిష్ప
లంబు లగుటయు నిరువదెనిమిదిబాణంబు లడరించె నవ్వాలమ్ములు నమ్మెయిన
వమ్మైన విషాదంబున వాసుదేవుండు వాసవి కి ట్లనియె. 196

క. మున్నెన్నఁడు నివ్విధ మేఁ, గన్నది గా దమ్ము లెడలె గాండీవములా
వు న్నీ భుజములశక్తియు, మిన్నక పో జిత్ర మిది యమిత్రధ్వంసీ. 197

ఆ. నీకుఁ జూడ ముట్టినెలవు నాకర్షణ, గాఢతయును బాణగతియుఁ దొంటి
యట్లొ యొండుభంగి యై తోఁచెనో నాకు, నున్నరూపు సెప్పవన్న పార్థ. 198

చ. పిడుగులయట్ల తాఁకి రిపుబృందములం దెగటార్చు నాజి నె
ప్పుడు భవదీయదివ్యశరపుంజము [1]లొక్కట నిప్పు పొల్లు వో
యెడు నిది నీవు నిమ్మలివిహీనపజుంతువు [2]నేమిసేట్లకుం
జెడుటకు నొక్కొ విస్మయము సెందెడు డెంద మలంతఁ బొందెడున్. 199

వ. అని యిట్లు దన్ను నిందించుకొనుచు గోవిందుం డడిగినం బురందరనందనుం
డతని కి ట్లనియె నిది యొక్కకపచధారణంబు మున్ను ద్రోణుఁ డొక్కరుండ
యెఱుంగుఁ బదంపడి నాకు నెఱిఁగించె నిప్పుడు సుయోధనుండును నెఱుంగుఁ
తెఱుంగు గావించెంగావలయునిమ్మెయిమైమఱువు త్రిలోకంబుల కభేద్యంబగుట

1 లక్కట యిట్లు. 2 నేమిసేతఁటుం.

యు నీవు నెఱుంగుదు వెఱంగియు న న్నడుగ నేల భువనత్రయంబునందును వస్తుప్రకారంబులు నీయెఱుంగనియవియుం గలవే యది యట్లుండె నితండు దీని నగ్గురుకరుణం బడసినవాఁడై. 200

క. విను మాఁటదివోఁ దన, తనువున కడ్డంబు గాఁగఁ దగిలిచికొన్నాఁ
డనఘు యిటులైన నెట్లగు, నని యెఱుఁగఁడు దీనివిధము లన్నియుఁ దెలియెన్ 202

క. నావింటిబలువుఁ జేతుల, లావును జూడు మిచె నీతలం కుడుగఁగ నే
నీవిభునిఁ గవచరక్షితుఁ, డై విలసిల్లంగ నీక యలఁచెదఁ గృష్ణా. 202

వ. అంగిరసుం డమరపతికి నొక్కమహాస్త్రం బిచ్చె దాని నతండు నా కొసంగె నది నిఖిలకవచనిర్భేదనశీలం బై యుండు దాన నిమ్మెయిమఱు వఱువుళ్లు సేసెద. 203

క. అని వెస నాదివ్యశరం, బనూనమంత్రప్రకాశ మగునట్టులు గా
గొనయమునఁ జేర్చి తిగిచినఁ, గని యశ్వత్థామ బాహుగర్వం బలరన్. 204

తే. అధిప సరాస్త్రఘాతి యై యతిశయిల్లు
నస్త్రమునఁ జిత్రముగఁ [1]దెగ యంద తునిమె
నమ్మహాస్త్రంబు నట్లది వమ్ము గాఁగ
నెఱిఁగి వెఱఁ గంది హరికతఁ డిట్టులనియె. 205

వ. ఆచార్యపుత్రునస్త్రప్రభావంబున నవ్విశిఖంబు వినిహతం బయ్యెఁ బునఁగప్రయోగంబు సేసిన నది యొప్పమి సేయు నని వింటి నావింటిబలిమిన సాధించెదం జూడు మనునవసరంబున నయ్యిరువుర నురోధనుండు 206

క. తొమ్మిదితొమ్మిదివాలిక, యమ్ముల ము న్నేసి పటుశరాసారము పై
గ్రమ్మించిన మనదెసఁదూ,ర్యమ్ములనుం గీర్తనములు నార్పులుఁ జెలఁగెన్. 207

ఆ. అలిగి యవుడు గఱచియన్నరుఁ డానృపు, తురగములను సూతుఁ దునిమివైచి
రథము నఱకి యధికరయమునఁ దఱచుగ, నాఁటెఁ గరతలముల నారసములు

వ. ఇట్లు విరథుండును వికలహస్తుండును నై విషణ్ణుం డగునన్నరనాథుండు వెడం గగుటం గటకటంబడి యాకంకటంబు నిష్ఫలం బనుబుద్ధి బుచ్చి వైచి యొం డొకకవచంబు దొడిగె నయ్యెడరు గనుంగొని శీఘ్రంబునం దత్తెనికోత్తములు చతురంగబలంబులతోఁ గవిసి కవ్వడిం జుట్టి ముట్టి యలుఁగులసోనలు గురిసిన నతండు సంరంభవిజృంభితుం డగుటయు 209

చ. అటేమఱఁ దెర్లెఁ దేరులు గజావళి గూలెఁ దురంగమాంగము
ల్లిటిగొనియెఁ మహిఁ భటులు లెక్కకు మిక్కిలి సేన పాడుగా
నటు మయి రప్పు కృష్ణుఁడు నినాదము భూగగనాంతరంబునం
దఱచు గ నొత్తె నిర్మథితదానవసైన్యముఁ బొంచజన్యమున్. 210

తే. అట్లు భీషణ మగునర్జునాక్రమంబు, ఘోర మైనముఁ గారిశేంఖారవంబు
నధికభయసంభ్రమంబులనావహింప, నధిప నలుగడఁ బఱచె సైన్యంబు గలఁగి. 211

---

1 నెఱయంగఁ.

వ. ఇ ట్లెఱింగిన. 212

క. మును సంకటపడి మూఁకలు, గనుకని విచ్చుటయుఁ బిదప గాండివి మెఱసెం
బొనుఁగుపడి యుండి తగుగా,డ్పున మండుమహానలంబుపోల్కి మహీశా. 213

వ. అయ్యవసరంబున సింధు రాజరథికం బైనబలంబు సంక్షోభసహితం బగునుత్సా
హంబునం బొదలి శంఖభేరీపణవాదిక్వణనమేదురసింహనాదభరితరోదసీకుహరం
బయ్యె నచ్చిడిముడిపడుట యవలోకించి. 214

క. మందస్మితసుందరవద, నేందు లగుచు హరియు నరుఁడు నేడ్తెఱఁ బ్రియముల్
డెందములం బొంద భవ, న్నందనుపై సురవడించినం గని కడఁకన్. 215

వృషసేనుండు లోనగునెనమండ్రు రథికు లొక్క పెట్ట యర్జునుపైఁ గవియుట.

క. వారలఁ బొదువ నడరుబలు, తేరుల మొత్తముల మిగిలి దీప్తపటురథో
దారు లగుచు నెనమండ్రురు, వీరులు దటమిరి నితాంతవేగోజ్జ్వలు లై. 216

వ. వా రెవ్వ రెవ్వ రంటేని. 217

క. దండిమగ లైనవృషసే,నుండు శలుఁడు సైంధవుండునుం గృపుఁడును గ
ర్ణుండు గురునందనుఁడు శ,ల్యుండును భూరిశ్రవుండు నుర్వీనాథా. 218

వ. అందఱు నొక్కమొగం బై. 219

క. తన పైనప్రతిన నెఱపుట, కును ముఖ్యోపాయ మది యగుట నట్లు సుయో
ధనుఁ బరిమార్పఁ గడఁగుఘ,ల్లునుఁ దలపడి రాత్మశంఖభూషంబులతోన్. 220

క. అట్టియెడ దేవదత్తము, బి ట్టొత్తె నరుండు పెక్కుపిడుగులమ్రోతఁ
బెట్టు వఱచుతన్నినదము, పుట్టించెను దిగులు సీదుపుత్రకుసేనన్. 221

తే. చెవులు బీటలువాఱంగఁ జెలఁగునమ్మ, వారవమ్మున కులుకక యతనిమ్రోఁత
విభుఁడుఁగర్ణాదులును శరవృష్టి గురిసి, రడరి సైంధవుదిక్కున కడ్డపడుచు. 222

వ. ఆసమయంబున నశ్వత్థామ యుబ్బి డెబ్బదిమూఁడుమార్గణంబుల మురవైరిని
భల్లత్రయంబునం బార్థుని నైదుశరంబులం దురంగంబులం గేతువు నేసిన నవ్వా
సవి యతని సూటయాఁటంటను గర్ణునిఁ బదింటను వృషసేనుని మూఁటను
నొప్పించి యొక్కకత్తివాతియమ్మున శల్యుచాపంబు ముష్టికిం ద్రుంచిన. 223

సీ. వేగంబ వే ఱొక్కవిలు గొని మద్రేశుఁ డతనిపైఁ దొమ్మిదియమ్ము లేయ
ముప్పదిరెంటను మూఁట నేనింటను బదియింట నఱువదిబాణములను
గర్ణభూరిశ్రవఃకర్ణనందనకృపగురుపుత్రు లేసి రన్నరుని మఱియు
నాతనిమీఁద దివ్యాస్త్రంబు లైదు గోవిందుమై సప్తతివిశిఖములును

తే. డాగి నిగిడించె నట్టిసందడి జయద్రథుండు వారలమఱువున నుండి పఱపె
సరభసముగఁ ద్రిసప్తతిసాయకంబు, లమ్మహాబాహుదెసఁ గౌరవాధినాథ. 224

వ. ఇట్లు పెక్కుం డ్రొక్కపెట్ట పె ల్లేసినం గినుక నూనిననవ్వు రౌద్రరసంబు
నలంకరింప. 225

క. వడి రాధేయుని నాతని, కొడుకును బండ్రెంట మూఁటఁ గుదియించుచుఁ గ
వ్వడి యొకబలుతూపున నె,క్కుడురయమునఁ దునిమె శల్యకోదండంబున్.

ఆ. తునిమి తోన యతనిఁ దొమ్మిదియమ్ములఁ, గ్రుక్కఁ జేసి మూఁట సోమదత్త
తనయు నెనిమిదింట దొ్రణిని నిరువదే,నింటఁ గృపుని నొంచి నిలువరించె. 227

వ. మఱియు నిరువదిమెఱుంగువాలమ్ము లశ్వత్థామయంగంబునం గ్రుచ్చె ని ట్లందఱి తోడను గ్రందుకయ్యంబు సేయుసమయంబున నొక్కొక్కమరి వారిపిఱుంద 1నోర వాఱిం దోఁచుజయద్రథు నేయం దీఱి కున్నం దమకంబున నెడనెడ నతి ముఖిం దద్రథంబు దెసకు నతఁడు వాఱ విడిచినవిశిఖంబులు నూఱు గల వప్పుడు భూరిశ్రవుండు వాసుదేవునిచేతిమునికోల నొకకోలం దునిమి కదిసి క్రీడిమేనం ద్రిసప్తతిశరంబులు వరఁగించెం దక్కటివారును నొక్కమొగిం గ్రూరనారాచం బులు గుప్పించి నొప్పించిన 228

శా. కోపాటోపమహోగ్రమూర్తి యగుచుం గోదండటంకారలీ
లాపూర్ణంబుగ భూనభోంతర మతం డయ్యోధులక్ బాణజా
లాపాతంబునఁ దూల నేసి చటులవ్యాపారఘోరానిలా
తోపఘోభితవారివాహచయభంగిం జూపె నే పారఁగాన్. 229

వ. అట్లు విచ్చియుం గూడికొని మూఁకలం గూర్చికొని యొండొరులం బురికొల్పికొని.

క. ఆరథికు లొక్కమొగి న,వ్వీరునిపైఁ గవియుటయును విస్ఫురితశరా
సార మతఁడు నిగిడించిన, వారిబలము లెల్ల రక్తవారిం దేలెన్. 231

వ. ఇత్తెఱుంగునం దెరలుచుం బొదువుచు భవదీయసైనికలోకంబు వోక పెనంగె ననిన విని యప్పు డేమేమియడిగాలంబులతో నెవ్వరెవ్వరిసిడంబులు మెఱసి యుండె నని యాంబికేయుం డడిగిన సంజయుం డి ట్లనియె. 232

సీ. ప్రస్ఫురద్వానరపతియును సింహలాంగూలంబు నుజ్జ్వలగోవృషంబు
వారణకక్ష్యయు భూరిమయూరంబు సీతయుఁ గాంచనసింధురంబు
రత్నయూపంబును రజతవరాహంబు నుద్దీప్యమానమహోరగంబుఁ
గేతనంబుల నొప్పుఁ గ్రీడికి నాచార్యసుతునకుఁ గృపునకు సూతజునకు

తే. నతనినందనునకును మద్రావనీశ్వ,రునకు శలునకు భూరిశ్రవునకు సైంధ
వునకు రారాజునకు నిట్లుదనరి మెఱయుఁ,బదిసిడంబులునభమునఁ బ్రభలునిగుడ.

క. మనతొమ్మిదిసిడములకం, కెను నుజ్జ్వల మగుచు నొక్కటియ పెనైక్యం
దును దాన తోఁచు నయ్యర్జునసిడము మహోగ్రతం గురుతీతినాథా. 234

తే. అనుడు నమ్మేదినీశుఁ డి ట్లనియె నట్లు, క్రీడి విస్మయావహరణక్రీడ సలుప
గురునిదర్పంబుచే నాఁకగొనినధర్మ, సూనుసైన్యంబు లెట్లయ్యె సూతతనయ.

వ. అనుటయు సంజయుం డతనిం కి ట్లనియె. 236

---

1 నరవాఱిం.

క. అయ్యెడ [1]శ్వేచరులకు వెఱఁగయ్యెడుచందమున నట్టియవసరమున బ
ల్కయ్యము గురునిబలముతో, నయ్యె యుధిష్ఠిరబలోచ్ఛయంబున కధిపా. 237

వ. ఆసంకులసమరంబున బృహత్క్షత్త్రుని శ్రేమధూర్తియు ధృష్టకేతుని వీరధన్వుం
డును నకులుని వికర్ణుండును సహదేవుని దుర్ముఖుండును సాత్యకిని వ్యాఘ్ర
దత్తుండును దలపడిరి శల్యుండు సేనాముఖంబునకు వచ్చుచుం బోవుచున్న వాఁ
డగుట నుచితంబుమెయి నచ్చటియనికిఁ జొచ్చి ద్రౌపదేయులం దాఁకె భీమ
సేనుని నలంబుసుండును ధర్మనందను నాచార్యుండును మార్కొని రప్పు
డయ్యుధిష్ఠిరుండు. 238

ధర్మరాజు ద్రోణునితో యుద్ధము సేసి యోడిపోవుట.

క. గురుమెయిఁ దొమ్మిది సునిశిత,శరముల నినుచుటయు నతఁడు సక్రోధుం డై
యిరువదియేనిట నాతని, యురస్థ్సలము నొంచి పొదివె నుగ్రాస్త్రములన్. 239

క. రథమును నశ్వమ్ముల సా,రథిఁ దన్నును గప్పుశరపరంపర లెల్లన్
వృథ సేసెం గరలఘుతా, ప్రథితుం డగుధర్మసుతుఁడు బాణౌఘములన్. 240

చ. అలిగి గురుండు ధర్మజుశరాసన మేడ్తెఱఁ ద్రుంచి వెక్కు ల
మ్ముల సతురంగసూతముగ ముంచె రథం బది యెల్లఁ జూచి సే
న లతఁడు వేర్వే నిమ్మనుజనాథుఁడు సచ్చునొ యోడి పాఱునో
బలిమిఁ దొఱంగి పట్టువడి పా డఱతో పోవునొ యంచు నున్నెడన్. 241

క. ఒండొకవిలు గొని ధర్మసు,తుం డానిబిడాస్త్రసంతతులు రయమునెయిన్
ఖండించి తీవ్రశస్త్రుల, మండెడుఘనశక్తి వైచె మార్తురు దలఁకన్. 242

సీ. శక్తి యాచార్యునిశక్తి మాయించుఁ బొమ్మని చూపఱెల్లను నట్టు లెత్తి
రక్కుంభసంభవుఁ డపుడు బ్రహ్మాస్త్రప్రయోగంబు నేసిన నుగ్రభంగి
నయ్యస్త్ర మాశక్తి నద్భుతంబుగ నేలఁ గలపి యుధిష్ఠిరువలను నిగుడ
నమ్మహీవిభుఁడు బ్రహ్మాస్త్రంబునన యది, యడఁగునట్లుగఁ జేసి యతనిమేన
తే. నైదుదూపులు నాఁటి శరాసనంబు, దునుమ గద గొని వైచె నుద్ధురత నతఁడు
పతియు గద వైవఁ దత్సన్నిపాతజాత, చటులపావకజ్వాలలు చదల నిగుడ. 243

వ. ద్రోణుండు కోపించి. 244

తే. ధర్మతనయురథ్యంబుల ధరణిఁ గూల్చి
ధనువుఁ గేతువుఁ దనుమాడి తనువు నొంప
నాతఁ డరదంబు డిగ్గి నిరాయుధుండు
నూర్ధ్వబాహుండఁ యై యూరకుండె నధిప. 245

క. కనుఁగొని గురుఁ డవ్విభు నే,యను బొడువను జేతు లాడ కట పార్శ్వములం
దనచూడ్కిఁ బడినహాయర,థ, మనుజద్విపసముదయముల మడియించె వెసన్.

---

1 నభశ్చరుల వెఱఁ.

క. పోసీడు పొదువుఁ గుంతీ,సూనుని గురుఁడనుచు నుండఁ జూపఱుగము ల
మ్మానవపతి యతిరయమునఁ, దా నెక్కెం బాఱి పిన్న తమ్మునిరథమున్. 247

వ. ఇట్లు పాండవాగ్రజుండు సహదేవునిరథం బెక్కి తొలంగం దోలుకొని పోయె
నట్టియెడ. 248

తే. క్షేమధూర్తి బృహత్క్షత్ర శితశరముల
నొంచి విలు ద్రుంప నొండుధనువు [1]రయంబు
వఱలఁ గొని హయసారథిధ్వజయుతముగ
నతనిమస్తక మిలఁ గూల్చి యార్చె నతఁడు. 249

చ. కడువడి వీరథస్వాఁడు ద్రిగర్తులు వొంగఁగ ధృష్టకేతువిల్
నడిమికిఁ ద్రుంచినఁ మొగమునం దళుకొత్తెడు కెంపుసొంపుతోఁ
బిడిముడిపాటు లేక యతిశీఘ్రమునఁ ఘనశక్తి నాతఁ డె
క్కుడుముద మొప్ప నానృపతిఁ గూలఁగ వైచె సురల్ నుతింపఁగాన్. 250

వ. సహదేవుండును మగిడి వచ్చి దుర్ముఖునిం దలపడి దోర్విలాసంబు మెఱయం
బోరి పోరి. 251

ఉ. కేతువుఁ గూల్చి రథ్యముల గీటడఁగించి శరాసనంబుతో
సూతునికంఠముం దునిమి స్రుక్కఁగ నంగము బాణపంచక
స్యూతము సేయ నీదుతనయుం డరిగెఁ నిరమిత్రుతేరిపై
కాతతసంభ్రముం డయి రయంబునఁ బొండవసైన్య ముబ్బఁగాన్. 252

వ. అంత నిలువక. 253

తే. తఱిమి సహదేవుఁ డాత్రిగర్తశీతిశ
తనయుఁ డగునిరమిత్రునిఁ దునిమి యొప్పె
ఖరునితలఁ ద్రెవ్వనేసి రాఘవుఁడు మెఱయు
తెఱఁగు దోఁప నీసేనకు వెఱపు గదుర. 254

క. నకులునిఁ దాఁకి వికర్ణుం, డొకపరి యైనను బెనంగ నోపక తిరిగెఁ
సకలబలముఁ జూడఁగ ఱాతికిఁ బైఁకొని యడరి తగరు దెరలినమాడ్కిన్. 255

తే. వ్యాఘ్రదత్తుండు సాత్యకినస్త్రవృష్టి, శిముంచె ముంచిన నతఁడు కోపించి సూతుఁ
జదిపి హయములఁ బొరిగొని చటులవృత్తి, జంపె నస్మగధశీతీశ్వరకుమారు.256

వ. శల్యుండును ద్రౌపదీపుత్రుల నేవుర నైదైదుబాణంబుల నేసి మఱియును మార్గ
ణనికరంబులు నిగిడింపం జలింపక వా రాసోమదత్తి నొక్కుమ్మడిం జుట్టుముట్టిన
నతం డందఱ కన్నిరూపు లై యేపునం బెనంగు చుండ. 257

చ. హరిసుతసూతి మావుల బకాంతకసూనుఁడు చాపముఁ యుధి
ష్ఠిరతనయుండు గేతువుఁ గడిందిమగంటిమిఁ ద్రుంప సూతునిం

---

1 రయమునఁ, గొనుచు హయరథసూతకేతనయుతముగ. 2 ముంచుటయును నకులుఁడు కోపించి.

బొరిగొనియెఁ వెస నకులపుత్రకుఁ డిమ్మెయిఁ బిక్కు వడ్డఁ జె
చ్చెర సహదేవనందనుఁడు సేసె శిరంబును మేను వేఱుగాన్. 258

సీ. వెస మారుతియు నలంబుసుఁడును బోరుచో నద్దానవేంద్రునియంపబలువు
చేత నతండు మూర్ఛిల్లి యాలోనన తెలిసి కాటుకకొండపాలుపు గెలుచు
నాతనిమేను పె ల్లలరినమోదువు తెఱఁగుగాఁ జేసిన నుఱక వాఁడు
మాయావిలాసోగ్రకాయంబు గైకొని యఖిలదిక్కులఁ దోఁచి నిఖలబలము

తే. నుఱిపి నెత్తురుఁబఱులు వఱపి భీమసేన మాయన్న బకుని నా లేనిచోట
నట్లు సేసితి గాక నీయలవుఁ జలము, నింక మెఱయంగ వచ్చునె యేను గలుగ.

తే. అనిన విని కెంపు గనుఁగవ నడరఁ గినిసి
యుజ్జ్వలత్పట్టబాణప్రయోగమునఁ బ్ర
భంజనాత్మజుఁ డమ్మాయ వాయఁ జేసి
[1]తటిమి యేసి యారక్కసుఁ బఱపె నధిప 260

వ. ఇవ్విధంబున మనదిక్కునఁ జేయం గలదొరలచావును నోటమియుం జూచి మూకలు గలంగినం గుంభసంభవుండు రోషసంరక్తలోచనుం డయి తలకడచి సాత్యకిప్రముఖపాండవపటువీరులఁ స్మరనారాచనిచయంబుల నిలువరించి నెఱయం బొలిచి నిలిచి మెఱయుటయును. 261

చ. తటిమి ఘటోత్కచుండు బలదర్పము లేర్పడ ద్రోణుమీఁద నే
డ్తెఱ నడతేరఁ గాంచి చనుదెంచి యలంబుసుఁ డమ్మహాసురుం
గుటిలయుఁగఁ జేసె శాతశరకోటికి నడ్డము సొచ్చుసాత్యకిం
బిటదికిఁ ద్రోచి యద్దనుజ భీమతనూజుఁడు ముంచె నమ్ములన్. 262

అలంబుసుండు ఘటోత్కచునితో యుద్ధంబుసేసి చచ్చుట.

తే. భూరిచక్రంబు వెస నలంబుసుఁడు వైవఁ
బెలుచ గద వైచి పొడిసేసె భీమసుతుఁడు
కడుఁదురులు గవిసి కఱచుకరణి యయ్యె
మూక నత్తునియలు వెసఁ దాకునపుడు. 263

క. ఆచక్రం బట్లయిన ని, శాచరపతి వివిధశక్తిజాలము వఱపం
జూచి ఘటోత్కచుఁ డది వ, మ్మై చెడ నర్ధేందుశరచయం బడరించెన్. 264

వ. ఇట్లు దొడంగి యయ్యిరువురు దానవేశ్వరులును. 265

మ. బహుహేతిప్రకరంబులక్ బహువిధోపాయంబులక్ విస్ఫుర
ద్బహుమాయాకృతరూపజాలముల శుంభద్వీరసంరూఢి మై
మహి యల్లాడఁగఁ బోరఁ బాండుతనయుల్ మాత్సర్యధుర్యాత్ము లై
సహితోద్యోగత నయ్యలంబుసు శరచ్ఛన్నాంగునిం జేసినన్. 266

---

1 తటిమిమీఁద నడరక్కసుఁ.

సీ. అతఁడు మాయాబలోద్ధతి నాశరావలి మొఱఁగి దావానలముక్త మైన
కరివిధంబున మ్రోఁగి యిరువదేనమ్ముల ననిలజు ధర్మనందనుని మూఁటఁ
సహదేవు ద్రౌపదీసంభవులను హిడింబాసుతు నైదైదు బాణములను
నకులు డెబ్బదిమూఁటఁ బ్రకటవిక్రమ మొప్ప నేసి యార్చిన నగ్గియింతపట్టు

తే రథికవరులును గిట్టి మార్గణచయంబు
లొక్కమొగిఁ దొరఁగింప వాఁ డుఱుక యేటు
లాడఁ గదిసి ఘటోత్కచుఁ డతనిసూతుఁ
ద్రుంచి యరదంబు రూపడఁగించె నధిప. 267

వ. ఇట్లు విరథుం డయి యలంబుసుం డిలకు లంఘించి మాయ నైకొని సాయకా
సారంబు ఘోరంబుగాఁ గురిసిన నమ్మారుతిసుతుండును దేరు డిగ్గి యగ్గలం బగు
మాయాకృతమార్గణజాలంబున నది దూలించి గదనైచిన నక్కిమ్మీరానుజుండు
పీడితుం డయి ఖడ్గంబు గొని గగనతలంబున కెగయుటయు హిడింబకొడుకును
గృపాణపాణి యై తోడన యెగసె నయ్యిరువురును సుడిగాడ్పునం దొడరి తిరు
గుడువడు మొగిళ్లచాడ్పున నొప్పి యొరకుఁ బెనంగుడేగలచందంబునఁ బిత్రగ
తులం బోరి పోరి భూతలగతు లై యబ్బునం దలపడిన బెబ్బులులకరణి నొండొ
రుల మేనులు నెత్తుట జొ ల్తిల్లం జేసి పాసి యొకళ్లొ కళ్లకంఠంబులు లక్ష్యంబులు
గాఁ గరవాలంబులు వైవ నవి యొండొంటిం దాకి మండుచు మహిం బడిన
మల్లయుద్ధసన్నద్ధు లై కిట్టుచుం బట్టుచుఁ బాయుచు వ్రేయుచు నొడుచుచుం
బొడుచుచు మఱేయు ననేకప్రకారంబుల వీరత్వంబును విశారదత్వంబు సేనలకు
వెఱఁగు పుట్టింపం బోరాడి రట్టియెడఁ బ్రకావరజాండు డస్సినం బవమానపౌత్రుం
డు పడవైచి తాను మీఁ దై జానుకూర్పరముష్టిఘాతంబులు నిర్ఘాతపాతంబు
లుంబోలెఁ బ్రయోగించి నొప్పించి యతనితొడలు నెమ్ములు నొక్కమ్మడిం
బొడిపొడిసేసి నుఱిపిడికిం జొచ్చినప్రబలహాలికునిలీల నేలం బెట్టి కాలం జమరి
చంపి పాంపిరివోవు మగంటిమిం బేర్చి యార్చినం బాండవబలంబుల సింహనాదం
బులుఁ దూర్యనినదంబులుం జెలఁగఁ గప్పు డాఘటోత్కచుండు ధర్మనందనున
కభివందనంబు సేసిన నతండు సంతుష్టాంతరంగుం డై యాలింగనంబును మూర్ధా
ఘ్రాణంబును జేసి యగ్గించె ననిన విని యాంబికేయుండు సంజయున కిట్లనియె 268

ఉ. అంతకు ముఁ ఘటోత్కచున కడ్డము సాత్యకి సొచ్చె నంటి వాఁ
డంతకసన్నిభుండు గురుఁ డద్భుతవిక్రముఁ డద్దైవఁ సమున్
ద్దాంతతఁ బేర్చి వార లటు దారొక్కని మిన్నక పోవ నేర్తు రే
కొం తయినఁ రణంబు గలుగుం గలభంగి యెఱుంగఁ జెప్పుమా. 269

వ. అనవుడు నాసూతనందనుం డతని కిట్లను సాత్యకి దటేమి మనమొన నుఱుము
సేయం దొడ్డంగిన ద్రోణుండు మారొక్కని యిరువదేనుకుప్పెకోలల నతనిచేత

నేటులు వడి మూఁడునారసంబుల నతని నొప్పించె నయ్యాదవవీరుండు పంచాళ
ద్బాణంబుల నొంచిన ధనుర్ధరుండు దొమ్మిదియమ్ము లెమ్ములం గీలించి. 270

క. మఱియును శరశతకము మెయిఁ, గిఱిగొలిపిన వృష్ణివరుఁడు గినియఁగ లే కే
పఱి యున్నఁ జూచి యార్చుచు, మెఱసిరి నీతనయు లుబ్బు మిగిలి నరేంద్రా.

వ. అప్పుడు వినియును గనియును ధర్మతనయుండు ధృష్టద్యుమ్నాదియోధవరుల
నాలోకించి. 272

ఆ. పులుఁగుఁ ద్రాటఁ బట్టి యలయించి యాడెడు, బాలునట్లపోలె బాణగురుఁడు
గడఁగి కృష్ణుననుజుఁ గారించు చున్న వాఁ, డతనిఁ బొదువఁ డితని కడ్డపడుఁడు.

వ. భీమసేనపురస్సరు లై కవియుం డనుచుం దానును దఱుముటయు నాసైనికో త్త
ములు సాత్యకిం గడచి యాచార్యుం గదిసిన. 274

క. విందులఁ గనిన ట్లాతఁడు, మందస్మితుఁ డై యెదిర్చి మార్గణజాల
స్పందితులఁ జేసె వారల, నందఱ కవ్విధము రోమ హర్షణ మయ్యెన్. 275

వ. అట్టియెడ. 276

క. ఇరువదియేవురుపాంచా,లురు నూర్వురు కేకయులును లూనాంగకు లై
ధరఁ దొరఁగిరి పెఱమొత్తము, కరినికరము రొంపిఁ బడినగతి నుండె నృపా. 277

వ. ఇట్లు ద్రోణుండు బరవసంబు సేసినం బాండవయోధులు పైఁ బెట్టం జాలక సొలసి
యున్న సమయంబునం బొంచజన్యధ్వని విని యుధిష్ఠిరుం డక్కడ నాలించి
గాండీవగుణఘోషంబు గర్ణగోచరంబు గామికి మనంబు గలంగ నెలుంగు గుత్తు
కం దగుల సాత్యకితో ని ట్లనియె 278

ధర్మరాజు సాత్యకి నర్జునునకుఁ దోడ్పడఁ బొమ్మని ప్రార్థించుట.

చ. ఒక్కఁడ చన్న వాఁడు విజయుండు మహీరజ మెక్కుఁడయ్యె న
ద్దిక్కునఁ బొంచజన్యమ యుదీర్ణత మ్రోయఁ దొడంగె నక్కటా
చిక్కెనొ కౌరవాధములచే నతఁ డియ్యెడ నీవ యొక్కఁడుం
డక్క నొరుండు దీర్పఁగ నుదగ్రుఁడు బంధుఁడు లేమి వేఁడెదన్. 279

క. త్వరితముగఁ జనుము సఖుఁడు,న్గురుఁడుఁ గదా నీకు నర్జునుం డుపకృతిత
త్పరు లై నెగడెడు ను త్తమ,పురుషులు వేచుతఱి వచ్చె భుజవీర్యనిధీ. 280

చ. దురమున బంధుమిత్రులకుఁ దోడ్పడు లెంపును ధాత్రి యెల్ల భూ
సురులకు నర్థి నిచ్చుటయు సూరిజనుల్ సుకృతంబు లెన్నఁ జో
సరియుఁగఁ జేసి చెప్పదురు శాశ్వతకీర్తియు నిన్ను నొందు నా
హరి నను నాసుహృజ్జనుల నందఱఁ గాచుటఁ గ్రీడిఁ గావవే. 281

క. గురుపుత్రకర్ణమద్రే,శ్వరకృపభూరిశ్రవసులు శత్రుజనభయం
కరులు జయద్రథునకు నై, నరుఁ బొదివిన నతఁడు నొచ్చె నాకుం జూడన్. 282

క. ఆమోము నాథజంబులు, నామేనుం గలదె కేశవానుజ యిచ్చో

నేమగలకు నమ్మూర్తికి, [1]నేమిదలంచునొకొ దైవ మెయ్యది దుదియో. 283

ఉ. దైవ్వతపసంబునందు [2]గుణధన్యుఁడు గాండివి నాకుఁ జెప్పె ని
ర్ధూతవిరోధి సత్యకసుతుండు సహాయుఁడు గా జయింతుఁ బ్ర
ఖ్యాతిగ ధార్తరాష్ట్రబల మంతయు నే నని దానికిం దగం
బ్రీతి యొనర్పవే నరవరేణ్య రయంబునఁ బోయి వానికిన్. 284

క. హరి యొకఁడు నీ వొకండవ్వఁ, బరమాప్తులు గలిమి నరుఁడు భారపుఁబనికిం
జొర నలుకఁడు నీకూరిమి, పొరపొచ్చెము గాక యుండఁ బోవఁగ వలదే. 285

ఆ. పరమకరుణ నైన బంధుభావంబున, నైన భుజబలంబునతిశయమున
నైన నెల్లభంగి నర్జును రక్షింపఁ, బోవఁ దగు మహానుభావ నీకు. 286

క. అతఁ డొకటి యైన నేనే, గతిఁ బోదుం జెప్పుమ యెల్ల కార్యంబులలో
నతనికిఁ దోడ్పడఁ బోవ్వుట, యతిముఖ్యము దానిఁ జేయుమనఘవిచారా. 287

క. అలఘుబలుఁడు శైనేయుఁడు, గలుగఁగఁ బాండవుల గెలువఁగా వచ్చునె వా
రల కతఁడు గోట యండ్రు ర,పులు దానికిఁ దగఁగ నెఱపు భుజగర్వంబున్. 288

క. హరి గురుఁడు నీకుఁ గ్రీడియు, గురుఁ డిరువురయెడరు దీర్పఁ గోరి గురులకుఁ
గురుఁడ నగునేన చేసెదఁ, బరమప్రార్థనము దీనిఁ బాటింపు తగన్. 289

క. కురుబలము సొచ్చి నీ దగు, శరములదర్పంబు సూపి చయ్యనఁ జని య
న్నరుఁ గైకొని నాయుల్లము, పరితాపము దీర్పవే నృపాలుఁడు మెచ్చున్. 290

వ. అనిన విని సాత్యకి ధర్మనందనున కిట్లను నీపచనంబు లుచితంబు లేను నప్పార్థనకు
రణంబునం బ్రాణంబులు దాఁప విశేషించి నీ వింత ప్రార్థించి పనుప నూరకుండు
దునే యతండు సైంధవవధార్థంబుగా నట సను చుండి కృష్ణుఁడు వినుచుండ
నాతోఁ జెప్పినతెఱంగు విన్నవించెద నవధరింపుము. 291

క. మనకు నిమిత్తము లెంతయు, ననుకూలము లయ్యె గెలుతు మాహవమున [3]నేఁ
జనియెదఁ బ్రతిజ్ఞ దీర్పఁగ, నన ధర్మసుతుఁడు కరుగుము నీవున్. 292

క. విను సింధురాజువధమును, మనుజాధిపరక్షణంబు మనకు సరియ కా
వున నే నొకపని నీ వొక,పని మోఁకొని చేయు టరయఁ బొడియ గాదే. 293

ఆ. ఏను నిలిచినట్ల కా నూఱడిల్లు నీ, వున్న నన్న రేవ్వరో త్తముండు
నిర్భరుండ వగుము నీవు నాదెస నాకు, హరి గలండు గలఁడె యచట నితఁడు.

వ. ఎల్లభంగుల రాజరక్షణార్థంబుగా నీకుం బోవ వలయుఁ బరాక్రమధుర్యుం డగు
నాచార్యుప్రతిన యెఱుంగవె యని చెప్పిన నట్లకాక యనినిన్నతనిచే నిశ్చేపంబు
గాఁ గైకొని యేను నీకడకుం జనుదెంచితి గురుండు ప్రతిననెఱపునేని విజయుం
డు జయద్రథుం జంపుట యప్రయోజనంబకాదే యది యట్లుండ నిమ్ము నీచిత్త
మ్మున వలవనివెఱపు గట్టుకొనియెదవు కృష్ణసారథికం బగుజిష్ణురథం బ్రతిహత

1 నేమి దలఁచు నొకొ? దైవ. 2 గుణవర్యుఁడు. 3 కేఁ.

మనోరథం బగుట యెఱుంగ వలవదే యనుటయు నక్షుహీషతి యతని కిట్లనియె

క. అది యగు నైనను నినుఁ బెం, పొదవఁగఁ గాచికొని యిచట నుండుటకంటెఁ
మది నధికం బై తోఁచిన, యది నీ వర్జునునిపాలి కరుగుట నాకున్. 296

క. కడువడి నీ వరుగఁగ వడ, ముడియును నీవెనుక శీఘ్రమున నెయిదుం గ
వ్వడి కుశలి యైన విజయం, బొడఁగూడును మనకు దీని కొడఁబడు మనఘా.

చ. ద్రుపదవిరాటకేకయులు దోర్బలధుర్యులు ధార్తరాష్ట్రులే
గ్రపుబిరుదుల్ ఘటోత్కచుఁ డరాతివిదారి శిఖండి ధైర్యసా
రపరుషమూర్తి సంగరధురంధరు లిద్దెసఁ దక్కఁగల్గువా
రపరిమితుల్ గొనండు ద్రుపదాత్మజుఁ డగ్గురు బోరఁ జీరికిన్. 298

క. విను మాధృష్టద్యుమ్నుం, డనలంబునఁ గుంభ భవవథార్థముగాఁ బు
ట్టినవాఁడు గాఁడె నాదెస, ననుమానం బేల యోర్చు నాతం డతనిన్. 299

వ. అనవుడు శినిపుంగవుం డొక్కింత చింతించి పార్థపజ్ఞ బోవుట బంటుతనంబున
కూనంబు గా దితండునుం బెద్దయుం దఱిమి పలికెడుఁ బోదున కాక యని మనం
బున నిశ్చయించి యధిసతియాననం బాలోకించి. 300

సాత్యకి ధర్మరాజు వేడినచొప్పున నర్జునుకడకుఁ బోవ సమ్మతించుట.

క. భవదీయరథ్యు యిమ్మెయి, సువిహిత మగునేని మేలు సొచ్చెద భేరీ
రవబృంహిత హేషాశ్వ, రవకారవసేనఁ గలఁగి క్రందుకొనంగన్. 301

శా. వైరం బాత్మల నిండి యుండ భుజగర్వంబుల్ దలిర్పంగ దు
ర్వారోత్సాహులు వీరె కొందఱు నృపుల్ రాజాకార్యంబు వి
స్తారోదగ్రము సేయఁ బూని విలసత్సంరంభు లై పన్ని యు
న్నా రీదట్టపుమూఁక లెట్టు లగునో నాకోల్తలం జూడుమీ. 302

క. ఈసేనలు భేదించి భు, జాసంపద వెలయఁ బార్థసాహాయ్యం బే
జేసెద నీపం పనియెడు, భాసురదీపమున కన్యబలతమ మెదురే. 303

క. దవ్వని చూడకు మార్తుర, క్రొవ్వడఁచెద సింధువిభునిఁ గూల్పఁ గడఁగునా
విన్వచ్చు మెచ్చు లెఱుఁగుదు, నవ్వుచుఁ గవిసెద మరుద్గణంబులు వొగడన్. 304

వ. రథ్యంబులదగ యుడుపను సారథిదప్పియుం దీర్పను రథంబు సవిశేషసన్నాహంబు
సేయను వలయు ననినం బ్రీతి నొంది యప్పాండవాగ్రజుండు వనుపం దజ్ఞులైన
పరిచారకు లత్తురంగంబుల నీరికిం దిగిచి ఖాణం బెత్తితడవి దారుకానుజుం డగు
నాసూతు నుపయుక్తాహారుం జేయుటయు వాఁడును విశిష్టాయుధసమేతంబుగా
నయ్యరదంబు [1]సుకల్పితంబు నేసి సింహధ్వజంబు గ్రాలం దెచ్చె నంతకు మున్ను

1 సవిశేషకల్పితంబు.

సాత్యకియుఁ గృతస్నానుం డై యాప్యాయనమధుపానంబున నెలమిం బొంది యమ్మహీపతిపాదంబులకుం బ్రణతుం డైనం గౌఁగిలించికొని యతండు దీవించినం బెండ్లికిఁ బోవులీలం దేరెక్కి యొక్కొడినవిల్లును మెచ్చు వచ్చునమ్ములును దొడల పైఁ బెట్టికొని కదలి చనుసమయంబున భీమసేనుండును నగ్రజునకుం బ్రణామంబు సేసి తనతోడన రాఁ గదలినం గని యాశినిపుంగవుం డతని కిట్లనియె. 305

క. అక్కట రా వలవదనా, [1]కెక్కటి యీసేన దఱిసి యేఁగుట భరమే
యిక్కడన నిలువు ద్రోణుని, యుక్కునఁ బతి కెడరు పుట్ట కుండఁగ వలయున్.

వ. అనవుడు నతం డట్లకాక యేను రాజకృణంబునకు నిలిచెద నీ వప్రమత్తుండ వయి యరుగు మనిన వదనంబు వికసింప నీయట్టి పెనుఁ బ్రాపు గలుగ నా కెదు రెవ్వరు సవ్యసాచి సైంధవుం డెగటార్చినఁ బేర్చినకౌతుకంబున వచ్చి నిన్నును మీయన్ననుం గౌఁగిలించుకొనియెద నని పలికి యవ్వీరుని నిలిపి లేళ్లగమిఁ గనుం గొనుచెబ్బులియుం బోలె నీసేనం జూచుచు నడచె నని యిట్లు సంజయుండు సాత్యకిసంరంభంబు ధృతరాష్ట్రునకుం జెప్పె నని చెప్పిన వేడ్క యుల్లంబున నివ్వటిల్లఁ బదంపడి చెల్లినభండనంబువిధంబు వినిపింపు మనుటయు. 307

ఉ. నిర్మలచిత్తభృంగరమణీయవికస్వరపుండరీకతా
ధర్మనిరూఢ సంసరణతాపనిరాకరణప్రగాఢస
త్కర్మఫలాకృతీ భువనతాపిభవప్రకృతీ తపఃక్రియా
కర్మశసంయమీశ్వరసఖా సమతాసమవేతచిత్సఖా. 308

క. పరిధానప్రావరణీ, కరణాదృతపీతవసనగజచర్మ సము
ద్ధురవాహసీకృతోజ్జ్వల, గరుడవృషభ పరమమోక్షకర దురితహరా. 309

మాలిని —

నిరుపమగుణరాశీ నిర్గుణత్వప్రకాశీ
భరితభువనకార్యా భవ్యనైష్కర్మ్యధుర్యా
వితతనిగతిభావ్యా విశ్వలోకైకసేవ్యా
స్ఫురితబహుశరీరా శుద్ధనైరూప్యసారా. 310

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున ద్రోణపర్వంబునందుఁ దృతీయాశ్వాసము.

---

1 కెక్కడియీసేన; కెక్కడ నీసేన. 2 విభవప్రకృతీ.

శ్రీ

గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ద్రోణపర్వము, చతుర్థాశ్వాసము.



మత్త్వాయుష్మత్త్వసు
ధీమత్త్వప్రదకటాక్ష దీపితభక్త
స్తోమారామవసంతా
వ్యామోహప్రశమకరణ హరిహరనాథా. 1

సాత్యకి మొగ్గరంబు సారం దొడంగుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. ధర్మపుత్రుండు వనుప సాత్యకి గడంగి, తనబలము దెస నడచుట వినినయాంబి
కేయుఁ డర్జునుఁ గలయ శైనేయుఁబోవ, విడిచిరే మనవారని యడుగుటయును.3

వ. సంజయుం డతని కిట్లను నట్లు మఱుదిం బనిచి యుధిష్ఠిరుం డాచార్యవల నవ
లోకించి యాశినివరుపిఱుందన తఱిమె నప్పుడు ధృష్టద్యుమ్నుం డవష్టంభంబున
నెలుం గెత్తి పురికొల్పఁ బొండపసైనికులు గవిసిన మనవారును మార్కొనిరి
తదనంతరంబ. 4

క. తలలను గరముల వక్షస్థ్సలముల జఘనములఁ దొడలఁ జరణంబుల న
య్యిలఁ గప్పెడుసాత్యకికో, ల్తల కోర్వక నీబలము గలంగం బడియెన్. 5

క. విచ్చినమూకల కడ్డము, సొచ్చిననేడ్వీరు నృపాలశూరోత్తములం
బుచ్చె జముం గొలువఁగ వి,వ్వచ్చుమఱిది పెఱనృపాలవర్గము దెరలన్. 6

సీ. ఆసమయంబున నతని మార్కొని కుంభభవుఁ డేడుదూపులు వఱపె మేన
నతఁ డస్త్రసప్తకహతుఁ జేసె నాతని నగ్గురుఁ డాతింట నశ్వములను
సూతు నాతని నొంచె నాతఁడయ్యాచార్యునేపుమై బదియును నేడు నాఱు
నెనిమిదియును బదునెనిమిదియును శాతశరముల నొప్పించి తురగచయము

ఆ. నాల్గుసాయకముల నడికించి సారథి, నొక్కమార్గణమున ను బ్బడించి
యార్చుటయును ద్రోణుఁ డలిగి వాలమ్ములఁ, బొదివెఁ దద్రథంబుమదమెలర్ప.7

వ ఇట్లు బాణజాలంబులం గప్పి గురుండు సాత్యకి నుపలక్షించి, 8

క. నాచేతిబలువు గని నీ, యాచార్యుం డోడి తొలఁగి యరిగెను నీవే
త్రోచి యట వోవువాఁడవు, సూచెదు గా కెట్లు నిన్ను స్రుక్కించెదనో. 9

క. అనవుడు ధర్మాత్మజుపను,పున నే గాండీవికడకుఁ బోయెద న న్నిం
తన నేటికిఁ దడ వయ్యెడు, ననుగ్రహము సేయు మర్మమది పెద్దలకున్. 10

క. అని పలికి తొలఁగి పోవుట, మనమున నూహించి వైత్యమర్దనుతత్ముం
డను సూతుతోడ ద్రోణుఁడు, మనలం బోసీక పెనఁగు మాత్సర్యమునన్. 11

వ. తడసినఁ గర్జంబు దప్పి నితనికి నోసరించి పోవ వలయు విను మిదియె బాహ్లికబలం
బడె యంగసైన్యం బల్లడె దాక్షిణాత్యసేన వీనియం దొక్కసందున వెడలుద
మివి గడంగి యడ్డపడిన నొప్పించి చిక్కువఱచి పోవ మనిన నట్ల కాక యని
యద్దారుకానుజుండు ద్రోణునకుం దొలంగించి లేరు దోలం దీవ్రబాణంబులు
గురియుచు నగ్గుసుండు వెనుతవుల నయ్యాదవసింహుండు సింహావిక్రమంబున
[1]నంగచమూచ్ఛేదనంబు సేసి చనునెడఁ గృతవర్మ యాతనిం దాఁకి. 12

క. ఆఱమ్ము లతనిమేనం, దూఱం గా నేసి నాల్గు తురగాంగములన్
[2]గిఱాఁచినఁ గని ద్రోణుం, డూఱడి ధర్మజునిదెసకు నుస్సుఱుఁ డయ్యెన్. 13

వ. అక్కడ మొగ మయ్యి నిక్కడ నేమఱిక యుండె నప్పుడు. 14

క. కృతవర్మయొడల సాత్యకి, శితసాయకములు పదాఱు సెరివినఁ గోపో
ద్ధతి మెఱయఁగ బుఱుదూపుల, నతఁ డాతని నుచ్చి పోవునట్లుగ నేసెన్. 15

వ. వెండియు. 16

చ. విలు దనుమాడి వక్షమున వే పదియఁ్మ ్ నాఁట నాతఁ డు
జ్జ్వలఘనశక్తి వైచి కృతవర్మనిబాహువు నొంచు వైర్యళి
శ్చలమతి నొండువిల్లు గొని సారథిఁ జంపిన సూతకృత్యఁ్
వలనుగఁ బూని యారథికవర్యుఁడు నిల్చె నితాంతధీరతన్. 17

వ. నిలిచియు సాత్యకిదెసం దఱుమక భీమసేనపురస్సరం బైనబలంబున ్డ
ధంబున నతని బెట్టు వఱచి యాశై నేయుం డచటు గడచి చనియె నసిన పీని
ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 18

చ. గురుకృతవర్మముఖ్యు లతిఘోరపరాక్రమశీలు రట్టినా
దొరలను సైన్యసాగరము దోర్బలసంపద గాసి నేసె న
న్నరుఁ డదిగాక క్రమ్మఱ వినం గడు విస్మయ మిట్లజయ్యుఁ డై
వెరవున లావునం బరిభవించుచు సాత్యకి యేపు సూపెనే. 19

మ. హరియుం బార్థుఁడు నట్లు నేర్పు గలబాహాశక్తిమైఁ జూచ్చుచో
దొరలుఁ సేనలుఁ బెల్లు గూలుటకు నాదుర్యోధనుం డెంతయా
తురతం బొందెనొ దంతిఘోటకపదాతుల్ సాత్యకిస్ఫారదో

1 నంగచమూభేదంబు. 2 బాఱించినఁ.

స్ఫురణన్ ప్రగ్గుట కెట్లు దాను ననుజుల్ [1]శోకించెనో యక్కటా. 20

వ. అనవుడు సూతసూనుం డమ్మాననపతి కి ట్లనియె. 21

క. నీయవినయంబు పెంపున, నీయాపద సంభవించె నింక వగచినం
బాయునె యితరులక్రియ శో, కాయత్తుఁడ వగుట నీకు నర్హ మె యధిపా. 22

వ. సుస్థిరుండ వై సమరప్రకారంబు వినుము సాత్యకి యత్తెఱంగునం జని కాంభోజ
సేనఁ జొచ్చిన నందలి మేటిమగలు దలపడి రట్టియెడం గుంభసంభవుండు. 23

క. కని కృతవర్మకు సారథి, నొనర్చి తనకృత్యమునకు ననిచి కడఁగి యా
శినివరు వెనుకొన ధర్మసుతునిదొర లయ్యస్త్రగురునిఁ దొడర నడరినన్. 24

క. వారిఁ గృతవర్మ మార్కొని, దారుణశరశిఖల నేర్చి తల్లడపఱుపం
గా రయము గుంది నిలిచిరి, వా రొండొరుఁ జూచుచును వివర్ణాకృతు లై. 25

వ. ఇట్లు హార్దిక్యబలువిడి కోహటించినరథికులం బురికొలిపికొని వృకోదరుండు
సోదరపుత్రమిత్రసహితంబుగా నతనిపైఁ గవిసె నట్టిసమయంబున నయ్యనిల
జుండును ధృష్టద్యుమ్నుండును శరత్రయంబులను ధర్మనందనద్రుపదులు బాణ
పంచకంబులను హైడింబుం డేఁబమ్ములను మత్స్యపతి పదియేనింటను సహదేవుం
డిరువదేనింటను శిఖండి యిరువదింటను ద్రౌపదేయులు డెబ్బదిదూపులను
నకులుండు సాయకశతంబునను నొక్కుమ్మడి నమ్మేటివిలుకానిం బొదివిన నతండు.

సీ. ఐదైదుశరముల నందఱ స్రుక్కించి భీముని నేడింట బెట్టు వఱిచి
ధనువుఁ గేతనమును దునిమి డెబ్బదిదూపు లతిరయంబున నురమాడ నేయ
సోలినయమ్మరుత్సుతుఁ జూచి యందఱు నాకృతవర్మపై నడరి రంతఁ
దెలిసి వృకోదరుం డ్కలఘుదారుణసముజ్జ్వలశక్తి నాతని వైవ నతఁడు
[illegible]
.. ఁడుమూఁడమ్ము లేసి యవ్వాఁడిమగఁడు. 27

తే. అందఱును జుట్టు ముట్టి తీవ్రాస్త్ర[2]జాల,కములఁగృతవర్మ నొంప శిఖండి గదిసి
యాక్రమించిన విలు ద్రుంచె నాతఁడప్పు,డతనిచాపంబు దునిమె నుగ్రాసి వైచి.

క. ఆలోనన భోజపతిక్, వాలమ్ములఁ బొదివి రెల్ల వారలు దానం
దూల కతఁడు బలువిలు గొని, క్రాలుచు నాభీమముఖ్యరథికుల నొంచెన్. 29

వ. అప్పుడు. 30

ఉ ఒండొకచాప మెత్తికొని యుగ్రత శాంతనవాంతకుండు వే
దండముఁబోలెఁ గిట్టిన సుదగ్రత సింహనఖోపమస్ఫుర
త్కాండములం దదంగము రథంబుపయిం బడ నేసె భోజనా

---

1 శోకించిరో. 2. స్త్ర,కమునఁ.

థుం డది యాజికిం దొలఁగఁ దోలె రయంబున సూతుఁ డార్తుఁ డై. 31

వ. ఇట్లు శిఖండి గం డడంగి పోయినం గని మత్స్యకేకయాదిసైన్యంబులు బరవసంబు నేసి యురవడించిన కృతవర్మ మర్మభేదనస్ఫారనారాచపరంపరా ప్రవాహంబుల వానినెల్లం గలంచెఁ దక్కలకలం బొలించి సాత్యకి యట్లబ్ధ లంబులు వికలంబు లగుట యాలోకించి విజయునకుం దోడ్పడం బదంపడి పోఁ దగు రాజువల నారాయవలయు నని యూహించి తనకు నడ్డపడిన భారద్వా జునితోడి సమరంబు సాలించి మరలి యరదంబు దోలుకొని యరుగుదెంచి కృత వర్మనిం దాఁకి యేసిన నతండునుం బొగలేనిమంటచందంబున నుద్దీపించి [1]సాయక జ్వాలలు నిగిడించిన నవి మగిడించి యాశై నేయుండు. 32

శా. భల్లం బొక్కఁట విల్లు ద్రుంచి రయమొప్పన్ నాల్గిటన్ వాజులం
ద్రెళ్లన్ బెట్టుగ నేసి సూతుతల సందీప్తైకబాణాహతిన్
డొల్లం జేసి యదల్చి యిట్లతనియాటోపంబు మాన్పించి యు
త్ఫుల్లాస్యం డయి పోవ నడ్డపడినం ద్రుంచెం ద్రిగర్తావళిన్. 33

వ. ఇట్లు కృతవర్మ విరథుం డైన రయంబునం బురికొని యురవడించినపాండవ సైన్యంబులం గని కుంభసంభవుం డాశినివరువిక్రమవిహారంబున కడ్డపడం గడంగక యాసైన్యంబులసంరంభంబు దనవిజృంభణంబున వారించి నిలిచె నిత్తెఱంగునం బ్లగ నసేనఁ జిక్కువఱచి తఱిమి చనునయ్యాదవవర్తన్బుప్రయత్నంబునకు దేశంబులభ్యు నుత్తుంగమాతంగకుంభమును గొలిపి జలసంధుండు మదాంధుం డయి మూర్కొనుటయు. 34

సీసి చచ్చుట. ● జలసంధుం డనురాజు సాత్యకితో యుద్ధంబు

క. ప్రదరప్రవాహమున న, మ్మదనద్విరదంబుపటుగమన
బొదవిన సాత్యకి విలు వె,ట్టు దునిమె నమ్మగధనాథుఁడు 35

తే. తునిమి నవ్వచు నేఁబదిదూపు లురము, నందు నాఁటిన శై నై
దంపువిలు గొని యాతనిధనువు నటుకి,యటుక యటువదియమ్ములఁ

వ. దానికిం జలింపక జలసంధుండు.

చ. పటుగతి నాశినిప్రవరుబాహువు దోమరకీలితంబు నే
యుటయును గాక త్రుంచె ధను వుగ్రకృపాణము వైచి యాతఁ డు
త్కటమగునల్క నొండువిలు గైకొని వాని నికృత్తహస్తునిం
ద్రుటితశిరస్కునిం బ్రదరధూతమదావళుఁ జేసి యార్చినన్. 38

క. పెలుకుఱి యచ్చటిమూకలు, గలఁగినఁ గని తనముఖంబు కయ్యంబునకున్
బలియురఁ గృతవర్తాదుల, నిలిపి గురుఁడు వచ్చి యాశినిప్రభుఁ దాఁకెన్. 39

వ. ఇవ్విధంబునం గడంగినకుంభసంభవుం జూచి యతనిప్రాపున దుర్మర్షణ దుస్సహ వికర్ణ దుర్ముఖ దుశ్శాసన చిత్రసేనప్రముఖు లగుకురుకుమారు లొక్కపెట్టు కవిసి

1 సాయకజ్వాలంబులు నిగిడించిన.

మిక్కుటం బగుతూర్యరవంబులతోఁ బెక్కమ్ముల సాత్యకిం బొదువ నత్తములం బునకు దుర్యోధనుం డేతెంచి తమ్ములం గలసినం గనుంగొని గురుండు వార లతనికోపుదు రనుబుద్ధిఁ బాండవసేనాముఖంబునకుం జనుదెంచిన నయ్యచ్యుతా సుజుం డారథికు లందఱి కన్నిరూపు లయి వారలశరాసారంబులు నివారించు చు నొకని నానేకబాణజాలంబుల నొప్పించు చుండ నక్కరవేష్వరుం డుద్దామ గతిని గవిసి వాలమ్ము లాతనితనువునం జొనిపిన నతండు. 40

క. నగుచు విలు దునిమి తీవ్రాశుగముల నొంచుటయు సీదసుతు లెల్లను నా
మృగపతివిక్రముపైఁ దఱుచుగ నిగిడించిరి ప్రదీప్తసునిశితశరముల్. 41

క. చిక్కువడక సాత్యకి యొక్కొక్కని నయి దయిదు దృఢమహోగ్రాస్త్రములన్
స్రుక్కించి యొనిమిదిటఁ బేపుక్కున నక్కురునృపాలునొడలం గ్రుచ్చెన్. 42

ఉ. అంతటఁ బోక రత్నమయ మైనభుజంగపతాక మూల్చి య
త్యంతరయంబుమై ధనువు నశ్వచయంబును సూతుమేను నిం
తింతలు వ్రయ్య లై పడఁగ నేసిన చెగ్గిలి తేరు డిగ్గి భూ
కాంతుఁడు వాఁ తెనఁ కలఁగంబడి మ్రొగ్గె నతండు నవ్వఁగాన్. 43

వ. ఇట్లు వాఁటి చిత్రసేనునరదం బెక్కి నక్కోలాహలం బాలించి కృతవర్మ దన రథంబు రయంబున నద్దెసకుం బఱపం బనిచి యురవడి నరుగుదెంచినం గని శిని పుంగవుండును నిజసారథిం బనిచి యొక్కరథంబు సమ్ముఖంబు చేయ్యుచ్చి నయ్యుగ్రప్రభుం గోఱివి గోఱివిం దాఁకిన తెఱంగునం బఱపడి యొండొరులపైఁ బ్రచండబాణంబులు నర్సఁగించుచుం బోరునెడ జన్నార్దనానుజుండు హార్దిక్యు నతిక్రమించి. 44

దెలిసి వృకోదరుం స్రుంచి శరాసనంబుఁ
[illegible] వెరిఁగిన దొడ్డనార
[illegible] నేయఁ జచ్చినట్ల
[illegible] మోఁకాళులు మోవఁ బడియె. 45

[illegible]డునం దెరిపయిఁ గూలినకృతవర్మం [2]దెగిదొనకాఁ దలంచి ధనంజయుం
తే. లియం దమకించి సాత్యకి యక్కడఁ బోవ నాభోజపతి దెప్పిఱి సన్నద్ధుం డై
మరలి చని యొప్పటినెలవున నిలిచి యనిలతనయప్రముఖుల కడ్డపడినం జూచి
యాచార్యుం డచ్చోటి కతనిం జాలించి శౌర్యధుర్యుం డగునాశినివరుం డట
సనుట సైరింపం జాలక రయంబున. 46

క. [3]మగుడఁ జని యాఁగి నిశితము, లగునారాచములు, మూఁట నతనినుమట బె
ట్టుగ నాఁటినఁ ద్రిశిఖరయుత, నగముక్రియం బొలిచె నతఁడు నరవరముఖ్యా.

వ. ఆరథికవరుండును గురునిపైఁ గ్రూరనారాచంబులు నిగిడించె నిట్లు దొడంగి యయ్యిరువురు నొండొరులశరజాలంబులు వారించుచుఁ దురంగంబులయంగం

---

1 గితిగొనుదొడ్డ. 2 దెగినవానినకాఁ. 3 ఎగువఁ.

బుల రుధిరంబులు వూరించుచు సారథుల నొప్పించుచు మేనుల వాలమ్ములు
గుప్పించుచు నసదృశంబులగుకరలాఘవంబులు సదృశంబులుగాఁ బోరునప్పుడు. 48

మ. ధనురాచార్యుఁడు గేశవానుజుధనుర్దండంబు ద్రుంచెఁ గదం
గొని వైచెఁ వడి నాతఁ డగ్గురుఁ డెడం గ్రూరంపుభల్లంబునం
దునుమం గ్రక్కున నొండువిల్లు గొని యాదోర్దర్పదుర్దాంతుమై
ఘనబాణంబుల నొంచె నించె నతఁ డాకాశంబు గర్జాధ్వనిన్. 49

ఆ. అలిగి గురుఁడు శక్తి నడరింప నది విధి, ప్రేరణమునఁజేసి తేసు దాఁకెఁ
గాని యతనిఁ దాఁకఁ గానద యతఁడు త,ద్బాహుశాఖ నొంచెఁ బటుశరమున 50

వ. నొంచినం గోపించి. 51

క. చాపాచార్యుఁడు సాత్యకి, చాపము దునుమాడి సూతు సమ్మూర్ఛితుఁగా
నేపారి యేయ రథ్య,వ్యాపారము దాన నడపి యతఁ డని సేసెన్. 52

వ. ఆలోన నతనిరథచోదకుండు దెలిసిన నెలమిం బొంది. 53

క. బలువిడి బహుభంగుల ను,జ్జ్వలశరములఁ బోరి పోరి శైనేయుఁడు చె
ట్టిలఁ బడ సారథి నేసినఁ, దొలఁగంగాఁ బఱచె ద్రోణుతురగములు వెసన్. 54

ఆ. అచటిరాజలోక మగ్గురునరదంబు, సనినిదిక్కు సనుచు సంభ్రమమున
నాఁగిరొనుఁడు పట్టుఁడదలుపుఁ డేయుఁ డ,శ్వముల ననఁగఁ దెరలె సైన్యసమితి. 55

వ. ఇవ్విధంబున నిజరథంబు విఫలమన [illegible] రథం బై పోయిన నదియ పోకగాఁ బోయి
సన్నద్ధుం డై సముద్ధతం బైనపాంచాలబలంబుచే [illegible] నఁ సేనాముఖంబునఁ
గొలిపిగొని కుంభసంభవుం డవష్టంభవిజృంభణంబు [illegible]
నిలిచె ని త్తెఱంగున ద్రోణకృతవర్మదుర్యోధనాదులఁ
చిఱున వ్వాలయ సాత్యకి సారథితో నిట్లనియె. 57

క. ఇక్కడఁ గృష్ణులతేజము, నక్కడ బవమాననందనాదిజనులపే
రుక్కును గెలిపించె మనలఁ, జిక్కక వెడలితిమి శత్రుసేనలచేతన్

వ. అని పలికి యర్జునుం డున్న దిక్కునకు రథంబు రయంబునం బఱ[illegible]
వాఁడును నట్ల చేయ విమలాశ్వవేగంబునం జారుభీషణం బగున త్తేరు సం[illegible]
దుర్నిరీక్ష్యం బై నభంబున భానురథంబు ననుచందంబున. 58

సుదర్శనుఁ డనురాజు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట.

క. అరుగఁగ సుదర్శనుం డను, ధరణీపతి యడ్డపడి[1]యె దర్ప మలర న
య్యిరువురుఁ బెనంగుటయు న,చ్చెరువుం గావించె నచటి సేనల కెల్లన్. 59

వ. అట్టియెడ నమ్మహీనాథుండు. 60

క. పలుదునియలు సేయుచుఁ దూ,పులు దనదెసఁ [2]జేరనీక పోర శినివరుం
డలిగి తురగముల సారథి, నిలఁ గూల్చి తదుత్తమాంగ మేడ్డెఱ నఱికెన్. 61

1 యదల్చెఁ బెలుచ నయ్యిరు. 2 బెరయనీక.

వ. నఱకి నిజసారథిం జూచి. 62

క. గురుఁ డనుజలనిధిఁ గడచితి, నొరులు దలంపంగ నాకు నులిగాలువ లీ
నరపతుల సరకుగొన నీ, వరదము సననిమ్ము నేటియని కలయకుమీ. 63

వ. అనవుడు వాఁడు నగుచు నీవిక్రమంబునకు నావెరవు సంగడంబు గాదె సంగ
రంబున నేమి నేయుదు నెవ్వనిపై దేరు నడపుదు ననిన విని శినివరుండు
విచ్చుచేతం జచ్చినకరితురగనరనికాయంబులతిట్టలు సూపి యజ్జాడం దేరు
వఱపు మదె గాండీవగుణచండనాదంబు వీతెంచుచున్నయది నేఁడు పాండవ
మధ్యముం డిచ్చిన ధనుర్విద్యావిలాసంబు మెఱయను బాండుసూనుల కేను
జేయుభక్తిన్నేహంబులు నెఱపను వలయు నాకడంక గని కురువిభుం డిరువురు
ఫల్గును లనుబుద్ధిఁ గలంగునట్లు నేనెద నని పలుకునవసరంబున నద్దెసం గాంభోజ
యవనసైన్యంబు లతని కడ్డపడం గడంగిన నవ్వీరుండు గుణంబు సారించి
యబ్బలంబువలనికిఁ దేరు వఱపించి. 64

క. నానాస్త్రంబులు ముందఱ, వే నిగుడఁ బడలు వడినవీరభటులపై
నేనుంగుల గుట్టంబుల, పీనుంగులమీఁదఁ దేరు పెలుచం బఱపెన్. 65

వ. ఇవ్విధంబున వెండియుం గిరాత శక బర్బర పారద యవన ప్రముఖ్లేచ్ఛసేనల
రూపడంచి నీమూఁకలు గలఁగం దఱిసి చిత్రవర్మంబు మైచాయగా నారాచం
బులు నఖంబులును విల్లు బలుమొగంబును నై బెబ్బులివోలెం బోవ బోవ
దుర్యోధన దుశ్శాసన చిత్రసేన వివింశతి శకుని దుస్సహ దుర్ధర్షణ కృప ప్రభృతి
రథికనికరంబు రభసంబునం బోకు పోకు మనునెలుంగులతోఁ బిఱిందిదెసం
[illegible] దక్కలకలం బు విని యతండు సూతు నాలోకించి. 66

నావెనుకం దగిలెడునై న్యజలధి గ్రక్కున శోషిం
నం, దంద వడిం బఱపి నగుచు నరుగుద మనినన్. 67

బు నబ్బల, మతిరయమున నెయిది పొదువ నరిగి కరిచతు
యత్రిశతియు వసుమతిఁ గూల్చెను శినివరుండు మద మెలరారన్. 68

నలువక చలంబున నానేన శై నేయుపై చెట్టు గిట్టె నట్టియెడ. 69

వ. నరతురగద్విరదరథో, త్కరములలో నతనిశరము దాకనిరూపుం
బరికించియుఁ గానం ద, త్త్వరితత్వంబునకు వేఱ వర్ణన యేలా. 70

క. నరుబాహాస్ఫురణమునకు, సరి యగు నెక్కు డగుఁ గాని సాత్యకిభుజవి
స్ఫురణం బల్పము గా దని, సురనికురుంబంబు పొగడుచుం జూచె నృపా. 71

మ. కురుముఖ్యుండును దోడిసైనికులుఁ జెక్కుల్ దూఱు లొక్కుమ్మడిం
గురియం బిన్నటినవ్వుతో నతఁడు తత్కోదండసూతాశ్వ కే
తురథంబుల్ వికలత్వముం బొరయఁగా దోర్దర్పదుర్దాంతుఁ డై
వెరవుం జేయము లావునుం దెలిపె నుర్వీనాథ యాసేనకున్. 72

---

1 దీవ్రతరశరార్చుల, నందఱి పడిఁ బఱపి.

క. కడిసి నశేంద్రుడు సూతుని, మదమును దురగములఁగుబ్బ మానిచి నిశిత
ప్రదరముల నతనియంగము, పొదివె శకుని దోడుపడఁగ భుజబల మలరన్. 74

వ. పొదివిన నొదవిన కోపంబునాటోపంబున. 75

మ. ధరణీనాథ మురాంతకానుజుఁడు గాంధారేశుచాపంబునుం
గురువంశాగ్రణిసూతుకంఠము నతిక్రూరాస్త్రపాతంబునం
గరమాశ్చర్యము గాఁగఁ ద్రుంచినఁ దురంగస్తోమ మామేదినీ
శ్వరుతే రచ్చటు వాయ నీడ్చికొని పెల్చం బాతె దుర్వార మై. 76

వ. ఱ్తెఅంగునం బాతిన. 77

క. తమ్ములు దొరలును నేపఱి, యమ్మనుజాధిపునిపజ్జ కరుగుటయును సై
న్యమ్ము వెఱచటఱి విచ్చిన, నెమ్మదిఁ దనయరుగుదెస శినిప్రభుఁ డరిగెన్. 78

వ. అనిన విని యాంబికేయుండు సంజయున కిట్లనియె. 79

క. పులికిఁ బసులు వాతినక్రియ, నలవుఁ జలము సిగ్గు విడిచి య ట్లొక్కనికొ
ల్లల కోర్వక విఱిగిన పు,త్రుల నే మని విందు నేను కోయక యింకన్. 80

క. అనుడు నతఁ డవ్విభుని కి, ట్లను నీవును నగ్గసుతుఁడు నవినయములు సే
సినఁ బాటిల్లినయాపద, విన కుండఁగ వశమె మీఁదు వినుఁ తెలియంగాన్. 81

వ. అట్లు గాసి యై కోపించి నీకొడుకు పురికొల్ప నంబష్ఠకేంకణపారదప్రముఖ
దేశంబులబలంబులు దుశ్శాసనపురస్సరంబుగా రయంబునం జని సాత్యకిం జుట్టు
ముట్టిన నాజెట్టిమగండు నిజభుజవిక్రమ [illegible] శుండాలముల్

మ. విఱిగెం బెక్కురథంబు లొక్కమొగి నుర్విం గూలె
దఱిసై రాలెఁ దురంగమావయవసంతానంబు లింతింత
కుఱుకుల్ గట్టె భటాంగకంబులు రణక్షోణిం బ్రవాహంబు
పఱిచెఁ నెత్తురు భూతకోటి విహరింపం బ్రస్తుతింపఁ సురల.

దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి పాఱి పోవుట. 84

క. రోషమున దుస్సనేనుఁడు, పాషాణప్రదరనిపుణపార్వతికతతిక్
భీషణముగఁ గవియింప బి,గీషం బొదువుటయుఁ జూడ్కిఁ గెం పారంగాసి.

క. శినివరుఁ డాతా లెల్లను, దునియలుగా నేయ మగిడి తోరఁగుచు నవి వై
చినవారిన నొప్పింపఁగఁ, గనుకని నమ్మూఁక విచ్చెఁ గౌరవనాథా. 85

తే. విచ్చుటయు నంటఁ దాఁకి యవ్వీరుఁ డంప
వెల్లిఁ దేల్చిన వెగ డంది వెల్లగిల్లి
యధిప దుశ్శాసనుఁడు మొదలై నయోధ
గణము లెల్లను ద్రోణునికడకుఁ బఱచె. 86

వ. అవ్విభుంబునఁ దనచేరువకుం జనినయాదుశ్శాసనునిం గనుంగొని మున్ను సై నేయు
చున్న దెసం బుట్టినయక్కోలాహలం బాకర్ణించు చున్నయగ్గురుం డిట్లనియె. 87

క. ఏమి యువరాజవిభునకు, నేమమె సైంధవుని నేమి నేసెనరుండు నీ
వేమిటి కి ట్లీరథిక, స్తోమముతో విఱిగి తెందుఁ జొచ్చెద వింకన్ 88

క. అడుకులు దిన్న ట్లగునే, కడుపునఁ గు ట్టెత్తినపుడు గడుఁ బఱచితి నాఁ
డొడ లెఱుఁగక పాండుసుతుల, నుడిగి మడుఁగ వలసె నిప్పు డొకసాత్యకిచేన్. 89

వ. భీమార్జునుల బారిం బడి యేమి గాఁ గలవాఁడ వని పలికి యలుక వొడమిన నంత
నిలువక. 90

చ. మఱచితె యాసభ భువనమాన్య గుణోత్తర యాజ్ఞసేని నీ
పఱచినపాటుఁ బాండవులఁ బల్కిన పల్కులు నాటికొవ్వు నే
డ్డెఱయును నెందుఁ బోయె రణధీరుల వారల నల్గఁ జేసి సి
గ్గఱి తుది నిట్టు లైతి తగునక్కట తియ్యన గావె ప్రాణముల్. 91

ఆ. బ్రదుకఁ దలఁచితేనిఁ బాండునందనులకు, నింక నైనఁ బుడమి యిచ్చునట్లు
గాఁగ నన్నతోడఁ గార్యంబుఁ జెప్పు మ, వ్వెడఁగు భీష్మబుద్ధి వినక చెడియె. 92

వ. ఇట్లు నేయఁ జాల వై లేని. 93

క. ఎట వోవ వచ్చు నిను ముం,దట నిడుకొని పోర నున్న తగురాజుల నె
క్కట దోలెడిసాత్యకి నీ, వట దఱుముదు గాక యొదుఁగ నగునే నీకున్. 94

క. అనుటయు నతండు వినియును, వినఁనిచెవులు సేసి మగుడ విక్రమమునకున్
గొనకొని యేమియుఁ బలుకక, చనియె శినిప్రవరు [1]పజ్ఞ సమఱింబునకున్. 95

వ. తదనంతరంబ యాచార్యుం డవార్వదోగ్రీవ్యగ్రవ్యాఘ్రి మేఘసుం దజిమి మెఱుంగు
వాలమ్ములవేడిమి సూపిన. 96

ఉ. ఖండపరశ్వధాసనసైన్యములు దర్పం బెదుడుఁ వీరకే
దాఁకి యగ్గురుని సూతుఁ నొంచి యేనమ్ము లు
ము వాడ నేయుటయు నాతం డల్లి దీప్తోజ్వల
బుఁనఁ గూల్చె నాద్రుపదసంజాతుఁ మహోదగ్రతన్. 97

ఉ. [2]సంకేతుండు వడినం గినిసి యతనియన్నలుం దమ్ములు [2]నగుచిత్ర కేతుండును
[2]నుష్ణుండును జిత్రవర్మయుఁ జిత్రరథుండును ద్రోణురథంబు బాణమయంబు
నేసిన నతండు. 98

క. వారలరథ్యంబులఁ ద,త్సారథులం బొడపడంచి ధరఁ దొరఁగించెఁ
వారిశిరంబులు పువ్వు ల, వారణమెయి డుల్లుగంధవహుఁడుం బోలెన్. 99

వ. అప్పు డాలోకించి ధృష్టద్యుమ్నుండు గెంజాయ రంజిల్లుకన్నులం గన్నీ రొలుకం
గవిసి కుంభసంభవునురంబునం గ్రూరనారాచంబులు సొనిపిన మనమూఁకలు
హాహాకారంబు లెసఁగ నతండు మూర్ఛిల్లిన నప్పాంచాలవరుండు. 100

తే. పలకయును వాలునుం గొని యలఘుజవము

---

1 చెపక సైన్యయుతుండై. 2 దలమిగిలి చిత్ర.

మేఱయ నేలకు లంఘించి మెఱుఁగు మెఱచి
నట్లు సని తల గోయుట కప్పళించి
యొగిరె నగ్గురు తేరిపై కేపు మెఱయ. 101

వ. అంతటం దెలిసి యాచార్యుండు ధైర్యధురంధరుం డై యెదురు గదియం బడి నప్పటికి సాధనంబు లగు జేనఁగొలందితూపుల నతని నొప్పించినం గడుఁదురులు గఱుచిన వెగడుపడునట్లు మొగతిరిగి యాద్రుపదనందనుండు నిజస్యందనంబునకు వచ్చి విల్లు గొని పె ల్లేసిన. 102

క. గురుఁ డతనిసూతుఁ దునుముడుఁ,దురగములు రథంబు ననిఁ దొలఁగఁదిగువ నా
భరణీసురోత్తముఁడు బం,ధురపాండవసైన్యసమితిఁ దోలెం బెలుచన్. 103

క. కలశోజనితెంపుఁ బెంపును, బలిమియునుం జూచి యపుడు పాండునృపతనూ
[1]జులదెస సైనికు లెవ్వరు, నలవు మెఱసి కడఁగఁ జాల రైరి నరేంద్రా. 104

వ. అట్టియెడ. 105

ఆ. అవ్విధమునఁ బల్కి యాచార్యుఁ డట పుచ్చ, నరిగి దుస్ససేనుఁ డాశినిప్ర
వీరుఁ దాఁకుటయును గౌరవపతి ద్రిగ,ర్తునిబలంబుఁ బనిచెఁ దోడువడఁగ. 106

వ. ఆసంశప్తకులలో దండిమగలు మూఁడువేలరథంబులవారు చెట్టు గిట్టిన నావృష్ణి వీరుండు పంచశతముఖ్యరథికులం బంచత్వంబు నొందించి పెఱచతురంగబలంబుల నెత్తుట జొత్తిల్లం జేసిన నాత్రిగర్తసైన్యంబు దైన్యంబు నొంది ద్రోణు దెసకుం బఱచెం బఱచినం బోవక యువరాజు శైనేయుతోడ నానానిశితశరంబులం దురంబు సేయ నతండు. 107

కొడుట. ❧

❧ దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి శకు యది ప

క. ధనువు దునిమి నవ్విశ నీ,తనయుఁడు పటుశక్తివై చెఁ ది
ల్తునియలుగఁ జేసె సాత్యకి, వినుమాతం డతని నొండువిల్
ఆ. అలిగి కృష్ణుతమ్ముఁ డతనిచాపంబును, సూతుఁ దురగములను
దునిమి సాగయనేసియును [2]భీమసేను,ప్రతిజ్ఞ దలఁచి చంపఁ దొ,

వ. అట ధర్మజభీమనకులసహాదేవులు సాత్యకి సేనం దటియం జొచ్చి సై న్యంబులం బురికొల్పిరొని ధృష్టద్యుమ్నాదియోధుల మున్నిడికొని మనవారును మార్కొని పెనంగి రాశై నేయుండును నీసేన బడలువడం జేయుచు మున్నీటం బెనుఁబోఁ దడిసి పోవు తెఱంగునం బోవుచుండెనంత నక్కడఁ గవ్వడి యును యుగాంతకాలరుద్రునికైవడి రౌద్రరసమయమూర్తి యై తనమునుము మొనల బారి సమరుచుండె మోహారంబు మొగంబున గురుండునుం గౌంతేయ బలంబులం బొరిగొను చుండె నివ్విధంబున సమ్మువ్వరచేతను బ్రజాక్షయం బగు చుండం గురుపతి భారద్వాజునాజి యరసి పోవ వచ్చి యచ్చటం బొండవసైనికుల సంరంభంబుఁ జూచి యేచి యొక్కరుండును దలకడచి య మ్మైన వనజవనంబు

1 జులసైనికులం దెవ్వరు. 2 భీమసేనుని, ప్రతిన దలఁచి చంపకాక చనియె.

సొచ్చువారణంబునుంబోలెఁ దఱియం బొచ్చి భీమసేనుం బదిబాణంబులను నకుల సహదేవద్రుపదవిరాటద్రౌపదేయుల సాయకత్రయంబులను గేకయు లేవురను శరద్వయంబులను ధృష్టద్యుమ్నుని నిరువదింటను శిఖండిని మూఁటను ధర్మ నందనుని నైదుదూపులను నేసి మఱియు ననేకనరతురగద్విరదరథనికరంబులం బటుప్రదరశకలంబుల నొప్పించె నప్పుడు. 110

తే. అతనిచాపంబుఁ గుంతీసుతాగ్రజుండు,నఱకఁ బెఱవారు వొడివిన నుఱక వారి
నెల్లఁ గుంభజుఁ డమ్ములవెల్లిఁ దేల్చి, యురవడించి యాసైన్యంబు నుబ్బడంచె.

వ. కౌరవపతియు మగిడి యా సైంధవుకడకుం జనియెఁ దదనంతరంబ కేకయమహీ నాథుండు మారొక్కఁ.ని. 112

క. గురుఁ డెన్నిశరము లేసిన, వెరవున నన్నింటి నన్నివిశిఖంబులఁ దా
మరలిచి బ్రహ్మాస్త్రపరిస్ఫురణము సూపినఁ దదస్త్రమునన యడంచెన్. 113

క. మఱియు నతనిమెయి బాణము, లఱువది [1]గిఱిగొలుప నాబృహత్ఖడ్గంబే
డ్డెఱ సూతు నొంప నాతం, డటమీఁదటి నారాచతతుల నవ్విభుఁ బొదివెన్. 114

తే. చిక్కువడఁ జేసి చనుమఱి యొక్కదొడ్డ,నారసమ్మున బిట్టేయ నరవరుండు
ద్రెళ్లి శిశుపాలతనయుండు ధృష్టకేతుఁ, డమ్మహాపీరుపై వీఁక నడరి యపుడు.115

క. పెనుమంట నుఱుకుశలభం,బునుబోలెం గవిసి కోలుపులిఁ గోలఁ వ్రే
సినమాడ్కి నేసె నఱువది, సునిశితబాణముల నశ్వసూతధ్వజముగన్. 116

తే. బాణఘట్టనఁ గటకటఁ బడి గుఱుండు,విల్లు గ్రుంచిన నొండొకవింట నొంచె
నాతఁ డక్కుంభసంభవుఁ [illegible] 117

గదవెచిన నది [illegible] డతని విరిథుఁ, జెసి యాపలు దునిమినఁ జం [illegible]
ఎని, ప్రదరంబుల నడఁగఁ దోమరము శక్తియు బె
డరించిన, మదమున నయోధ్యవరుఁడు మడియించె నెడన్. 118
119
ధనుం జేసి.
ఎఱుఁగా రెడు, వాలికనారసము చేదివరుహృదయమునం
బొడ వెగయుచు, నేలం బడి తన్నిఁ గొని చనియె జముకడకున్. 120
యాతనికొడు కడలుం, గనలుం బిరికొనఁగఁ దన్నుఁ గవిసినఁ బొదివెన్
ధనురాచార్యుఁడు శీఘ్రం,బున బెబ్బులికొదమ లేఁడిఁ బొదివినమాడ్కిన్. 121

తే. పొదివి యవలీల నాతనిఁ బొలియఁ జేయ
సమదగతి మాఱుగొని జరాసంధతనయుఁ
డస్త్రగురు నొంచుటయు నతఁ డల్గి యతనిఁ
గూల్చెఁ దత్సైనికులు గనుంగొనుచు నుండ. 122

వ. అట్టియెడ వడమిడి ధృష్టద్యుమ్నుండు విన నివ్విప్రవరుం డప్రతిహతతపస్తీవ్రుం
డు గాకేమి చూపులన దహించునట్ల తూపులవేడిమిం బగఱరూపడంచుచున్న వాఁ

1 గిఱ్ఱాలుపగా. 2 బొడవు నెగసి; బోడిమి నెడి.

డనిన నాద్రుపదనందనుఁ డతని మారొక్కానం గడంగునెడ నాతనిం దలకడచి.

ఆ. ఓ త్రవర్మ గురునిచాపంబు ద్రుంచిన, వేఱ యొక్కదొడ్డవిల్లు రయము
మెఱయఁ గొనియతండు మెఱుఁగులు గిఱిగొను,నారసమున వానినామమడఁచె.

ఉ. అప్పుడు చేకితానుఁడు శతాశుగముల్ గురుమేనఁ గ్రుచ్చి తే
రొ ప్పఱ సూతు నొంచి తురగోద్ధతి మాన్ప నతండు గన్నులఁ
నిప్పులు రాలఁ దద్భుజము నిష్కరబాణహతంబు సేసి వే
కప్పె శరాళి సూతుఁడు దెగఁ బారు లోటఱి గ్రేళ్లు వాఱఁగాన్. 125

వ. ఇట్లు విరథుం డై చేకితానుం డోటమిఁ గోర్చి యమ్మెయిన తొలంగె నిత్తెఱంగున.

క. వెక్కండ్రుదొరలు దనపే, రుక్కున రూపఱఁగ ద్రోణుఁ డుద్ధతిఁ దోడ్తో
నెక్కఁగ నితఁడు కుమారుండొక్కొయనఁగ ముదుకఁడయ్యు నుగ్రతమెఱసెన్.

వ. ఆసమయంబునం బొంచాలపతి యాబ్రాహ్మణుండు వృషభంబులుంబోనిభూమి
లుర నెల్లను సృగాలంబుల కాహారంబు సేయుచున్న వాఁడు వారింపవలదే
యని కడంగి మొనలం బురికొలిపికొనుచు నక్కజం బగుకయ్యంబు సేయుచుండం
బాండవాగ్రజుం డాత్మగతంబున.

ధర్మరాజు భీముని నర్జునునకుఁ దోడ్పడఁ బుచ్చుట.

ఉ. అర్జునుఁ డొంటి వోయె ననియక్కడఁ బుచ్చితి [illegible]
స్ఫూర్జితు సాత్యకిం బెలుచఁ బోవుటయ
దుర్జయశత్రుసైన్యముల దొంగి
వర్జితవైరి భీముఁడున్న
క. [illegible]
[illegible]
తత్క్షమునిఁ దలఁపఁడ ధర్మ
తే. వెక్కు చోటుల నెఱిఁగిన
యితఁడుగలయనయ్యెడు
వ. అని బహువిధంబుల విచ
ఆ. భీముఁ జేర నరిగి బీభత్సు
ననియొలుంగు గళమున
నశ్రులూలుక మాటయా
డార్తి సూచి యిట్లు
క. ఏము గలంగినయప్పుడ
భూమీశ తగునె యి
చ. అనవుడు నాతఁ డిట్లని
స్వనము వినంగ నైన
యనుఁవెత నిప్పు డడ్డె

1 వెఱ. 2 బుడిసింపఁ

ర్థునిఁ గని సింహానాదమున రోదసి నింపుము మాకు నింపుగన్. 135

క. నీతమ్ముఁగుఱ్ఱి రూపసి, నీతివిదుఁడు సకలసుగుణనిధి మద్భక్తుం
డాతని కెడ రగునో యను, చేతోగతి పల్లటిల్లఁ జేయఁదె తాల్మిన్. 136

ఆ. అనిన భీముఁ డిట్టు లనియెఁ దద్రథము రథ్యముల సారథిని శరాసనంబు
నెఱుఁగు దతనికొలఁది యెఱిఁగినయదియ నీ, కేల వగవ నిపుడ యేను బోదు.

వ. దేవరయాజ్ఞఁ దల నిడికొని చని యాకృష్ణులఁ గృష్ణానుజునిం గలసి యిక్కడ
కెఱుక సేయుదు నని పలికి పాంచాలనందనుం గనుంగొని కుంభసంభవు బలి
మియు నతనిప్రతిజ్ఞ తెఱుంగును నెఱుంగుదు వేమఱ కుండుము నాకుం బోక
గర్జంబు గాదు గాకున్న నేలినవానియానతి నడప వలయు ననవుడు నతండు.138

క. వినుము భవత్సేనాపతి, తనువునఁ బ్రాణములు గలుగ ధర్మజుదెసకుం
జనుదెంచువాఁడె ద్రోణుం, డనుమానము దక్కి యరుగు మర్జునుకడకున్. 139

వ. అనిన ధృష్టద్యుమ్ను పలుకుల కూఱడిల్లి యనిలతనయుం డన్న చరణంబులకుం
బ్రణతుం డై యాలింగనంబును నాశీర్వాదంబునుం బడసియున్న యప్పుడు శౌరి
నంబు వీతెంచిన నవ్విభుం డప్పీరున కిట్లనియె. 140

నిస్సీన మదె యిది మఱఁది యెడరు సైరింపక కృ
తలఁచెద నెద్దు మెద్దు మధికరయమునన్. 141

గంబును దూర్యనినదంబును దనసింహా
నంబున రథ్యంబులు నెఱయ
లోకించుచు నడరు
దుర్ముఖ
బాహసుదర్శనబృందారకు
సుశర్మదుర్విమోచనులును
చి పొంగుసింగంబుచందం
గదిసి బృందారకుం దెగఁ
ర మూఁడువెడందదూపులం
142

ననువిందసుశ
నేసె నరేంద్రా. 143
ర్చి పఱపె రథం బా
కప్పె నుగ్రాస్త్రములన్.
యక్కుంభసంభవుండు దన
డని తలంచి యప్పవన
145

క. నను గెలిచి కాక సీ కి,మ్మైన సొరఁగా నెట్లు వచ్చు మును నీతమ్ముం
డనుమతుఁ డై కాదే చొరఁ, గనియె ననుడు నతఁడు గన్నుఁగవఁ గెంపారన్.

క. నగుఁ డొకరథికునియనుమతిఁ, జొరఁ దలఁచునె మనుజసేన సురబల మైనం
దెకలిచికొని విచ్చలవిడి, నకుగుం దనవలచినెడకు నది య ట్లుండెన్. 147

చ. ప్రియములు వల్కి ని న్ననుసరింపఁగఁ బార్థుఁడు గాఁడు సుమ్ము దు
ర్జయభుజశక్తినిర్మథితశత్రుఁడు భీముఁడు గాని సీవు దం
డ్రియు గురుఁడుం బ్రియుం[1]డు నని ప్రీతి యొనర్చెదఁ బూని వైరికిఁ
జయ మొనరింతు గాక యని సైఁతునె దర్పము సూప కుందునే. 148

వ. అని పలికి. 149

మ. గద సారించి చెలంగి వైచిన భుజాగర్వంబు సాలించి య
మ్ముదుకం డుర్వికి దాఁటి పోయె నది రశ్ముల్ మింటఁ బర్వంగ బె
ట్టిద మై మ్రోయుచు వచ్చి బల్పిడుగుమాడ్కిం దాకుడుఁ గుట్టముల్
సదిసెఁ సారథి మ్రగ్గెఁ దేరు వొలిసెఁ సైన్యంబు భీతిల్లఁగాన్. 150

వ. అప్పు డమ్మేటిమగండు. 151

క. మనమూఁక దఱిసి యుద్ధతిఁ, జనఁ జన నీనందనులు వెసం దాఁకియు ను
బ్బినయతనివీఁక కోర్వక, కనుకని సిగ్గు సెడి పాఱఁగా సురుఁ డంతన్. 152

క. ఒండొకతే రెక్కి సముద్దండతఁ జని భీమసేనుఁ దాఁకి శరము లొం
డొండ నిగిడించి నొంచిన, గం డడఁగక యతఁడు గనలు గదిరినమదితోన్. 153

చ. అరదము డిగ్గి యప్పటుశరావళి కోర్చి మొగంబు వాంచి స
త్వరుఁ డయి వాన వైఁ గురియ వంచినమస్తక మొప్పఁ బోభసుం
దరవృషభంబులీలఁ జని దర్ప మెలర్పఁగ నొక్కచే నొగల్.
వెరవునఁ బట్టి తేరు ప్రజ విస్మయ మందఁగ వీఁచి వైచినన్.

భీముఁడు ద్రోణాదిరథికుల నతిక్రమించి యర్జునుఁ జేరఁ బోవుట.

ఆ. నుగ్గునూచమైన నగ్గురుఁ డొండొక, యరద మెక్కి యల్ల నరిగె సేన
మొగమునకు రయంబు మిగుల విశోకుఁడు, దేర భీముఁ డెక్కెఁ దేరు ప్రీత

వ. ఇవ్విధంబున ధనురాచార్య్య చెట్టు వఱచి బిట్టు సనునాజెట్టిబిరుదున
జాలక భోజబలంబును గాంభోజానీకంబును యవనాదిమ్లేచ్ఛసై
బసులు పులికిం బాఱుతెఱంగునం గలంగి పఱచె న ట్లప్రతిహ
సాత్యకిసమరోల్లాసంబు గనుంగొనుచు నట్ల కడిచి యవ
మెఱయఁ గౌరవ్యసైన్యులతోడం బెనంగుసవ్యసాచిం
నతనిం గనుంగొని ప్రియంబున నయ్యర్జునుండు
గగనంబు నినిచి రమ్మహారావంబు లాకర్ణించి

1 యొనర్చినఁ...గాక నిను సైఁతునె; యొ...

నకు సంతుష్టాంతరంగుం డై తనలోనన యతని నగ్గించి యన్నరనారాయణుల యెలుంగులు వినం గనుటకుం బొంగుచు నప్పార్థుండు దనప్రతిజ్ఞ నెఱపి వచ్చి తన్నుం గౌగిలించికొనుటం గోరుచుం గౌరవపతి యిమ్మెయిం దమ్ములు బంధులుం చెగం బొలియుట దెలిసి యయినను దీరునకుం జొచ్చి యున్నవారి నైనం గాచికొనునొకో యని యూహించుచుఁ గయ్యంబు సేయు చుండె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 156

ఆ. ఇట్లు సింహనాద మిచ్చిన భీమునిఁ, మార్కొనంగ మగఁడు మనబలమునఁ
గలిగెనే మదాత్మజులఁ గాల్పఁ బుట్టిన, చిచ్చు వాఁడు వానిఁ జెనయు టరిది. 157

చ. అనవుడు నాతఁ డిట్టు లను నమ్మనుజేంద్రున కప్డు కర్ణుఁ డ
య్యనిలతనూజు మార్కొని రయంబున వింశతిసాయకంబులే
సిన నతఁ డేడుతొమ్మిదులు చెచ్చెర నేసి సిడం బొకంట నే
పునఁ గుదియించె నారథికపుంగవు లట్లు దొడంగి యుద్ధతిన్. 158

వ. వెనంగునెడ భీమసేనుండు. 159

క సూతసుతువిల్లు ద్రుంచిన, నాతఁడు బలువింట నొంచె నతని వెస మరు
త్సూతి యదియుఁ ద్రుంచుచుఁ ద,త్సూతునిఁ దురగములఁ ద్రుంచె దుర్దమలీలన్.

ఆ. విరథుఁ డై యతండు వృషసేనురథ మెక్కఁ,బొమటయును గలఁగఁబాఱె నేన
లట్టియెడ నృపాలుఁ డాచార్యపాలికిఁ, జనియెఁ దేపు దోలికొని రయమున. 161

దుర్యోధనుఁడు ద్రోణుని దూఱి నాడుట.

వ. చని యడిచిపాటు గదుర నతనితో ని ట్లనియె. 162

క. నరుఁడును సాత్యకియు వృకో,దరుఁడును మనసేనఁ గలఁచెదరు సైంధవుఁ జే
[illegible] దగునె నరునిం, జొర నిచ్చితయేని వారిఁ జొర నీ ననఘా. 163

[illegible]ున నీ వోడుట, సముద్ర మింకుట జయించె సాత్యకి గురుఁ గ
[illegible]మున నని యెసఁగుజనవా,దమ మేలుగఁ దలఁచితొక్క ధనురాచార్యా. 164

ఈభంగి నీ వడంగుట, మాభాగ్యము గాక యింక మాటలు వల దీ
[illegible]భం బెట్టు లుడుగుఁ జెపు,మా భవదీయబలశౌర్యమతులకుఁ దగఁగాన్. 165

[illegible] నాతఁ డిట్టు లను నక్కడ నిక్కడ నొక్కరూపునఁ
[illegible]నయొడరు మాన్పఁగ నోపినయంత మాన్చెద
[illegible]ర్య మపనీవర సైంధవుఁ గాచికోల య
[illegible]గె జూడుము నాఁ డధికంపుటొడ్డుగాన్. 166

[illegible]నయది యస్థిరపుగెలుపు సెడ కీజూదం
[illegible]వెరవును లావుకలిమి మనుజాధీశా. 167

సాహాయ్యంబునకు నద్దెస నున్నకర్ణాదులం

గొని కవ్వడి మొదలగునమ్మువ్వురకుం జాలి [1]సింధురాజరక్షణంబు నిర్వహింపు మేను సేనాముఖంబున నిలిచి తక్కిన యందఱు నిలువరించుట మేలు నీతోవచ్చుట కర్జంబు గాదు పొమ్మనుటయు నతండు మరలి తన్నుం దాన పురికొలిపికొనుచు నట సనియె నప్పుడు యుథామన్యుండును సుత్తమౌజుండును మున్ను కృతవర్మచేత నివారితులై నరునితోడ [2]నటుమం జనక కెలని కుఱికి యఱిముఱి మనమొన దెరల్చికొని బయలికి వెడలి కపిధ్వజగాండీవగుణారావంబులకతంబున నతనియున్న యెడ యుపలక్షించి తిరిగి వచ్చి బలువున మనబలంబు వాయఁ బొపికొని చొచ్చి విప్పచ్చుం జేర వచ్చుచున్నం గని యక్కుఱవిభుండు వారల వారింపం గడంగిన.

క. ఆయిరువురతో నజ్జన,నాయకునకు నయ్యె దారుణం బగురణ మం
దాయతనృపచాపము రో,సాయత్తత సుత్తమౌజుఁ డార్చుచుఁ దునిమెన్. 169

తే. తునిమి తోడన యుర మూడ సునిశితాస్త్ర
చయము నిగిడింప రా జొండు చాప మెత్తి
యతనిహాయముల సారథి నవనిఁ గూల్చె
నాతఁ డరిగె యుథామన్యునరదమునకు. 170

క. అరిగి తురగముల సూతుం, బొరిగొన విరథుఁ డయి నృపతి పొలివోవక యు
ద్ధురగతి గద గొని చని త, త్తురగంబుల సారథిని జిదుర్పలు నేసెన్. 171

తే. రథము డిగ్గి తొలంగి రారథికు లమ్మహీశుఁ డేలెంచి యెక్కె మద్రేశుతేరు
వారు నీయొద్ధు లిరువుర బొరిసమరి, యారథము లెక్కి యర్జునుఁ జేరఁ జనిరి.

వ. అనుటయు నాంబికేయుండు సంజయున కిట్లను మనవారెల్లం గర్ణుండు గొంతే యుల గెలుచునని యాసపడుదు రాధర్మతనయుం డాతనియాటోపంబు దలంచి రేలెల్లను గన్ను మూయండు. 173

ఆ. అట్టిజెట్టి యనిలుపట్టిచే విరథుఁ డై, పోయి పోయినట్ల పోయె గాని
మరలి కయ్యమునకుఁ జొరఁ డెట్టు లాతని, లెఱుఁగు సెప్పు నాకు.

చ. అనవుడు నాతఁ డిట్టులను నన్నరనాథున కట్లు సూతనం
దనుఁ బొరిపుచ్చి భీముఁడు మదంబున నర్జునుదిక్కు వోవఁగాఁ
గని యతఁ డాయితం బయి తగం దనపేరెలుఁ గెత్తి పిల్చె నా
ధ్వని విని యావృకోదరుఁ డుదగ్రగతిఁ మరలెఁ మహీశ్వరా.

వ. అట్లు దారొక్కని యక్కప్రతాపు లగునయ్యిరువురు నొండొరుశరఁ
చుచుఁ దురంగంబులయంగంబులం దూపులఁ గీలించుచు నా
చుచుఁ జాపంబులు విఱుచుచు మైమఱపు లఱువుళ్లు నే
జొత్తిల్లఁ జేయుచు నొండొరులకు వేడిమి సూపి
నిలతనయుండు.

---

1 సింధురాజుప్రాణములు నిర్వ. 2 నరుగంబ

క. విలు దురుము సేసి గుట్టం,బుల సూతునిఁ బిలుకుమార్చి భుజగనిభశరం
బులఁ జెడ్పఁజిచిన సి గ్గఁటి, కలఁగి పఱచి యొండురథముఁ గర్ణుం డెక్కెన్. 177

క. అన విని ధృతరాష్ట్రుం డి, ట్లను నమ్మినబంటు పిఱికి యై యిటు పఱవం
గని మందబుద్ధి దుర్యో,ధనుఁ జేమని తలఁచె నొక్కొ తనచిత్తమునన్. 178

వ. అది య ట్లుండె నాకర్ణునిబింకంబు పిదప నె ట్లయ్యె ననవుడు సంజయుం డతని
కి ట్లనియె. 179

తే. ఆననంబునఁ గ్రోధమహానలంబు, భీషణముగ రాధేయుండు భీముఁ దెసకు
మరలి యురవడిఁ గవియ నయ్యిరువురకు మ, హాద్భుతం బగుసం గ్రామమయ్యెనధిప. 180

క. బలుడేగలకైవడి చె,బ్బులులపగిది మత్తకరులపోలిక దర్పో
జ్జ్వలసింహంబులచాడ్పున, నలవుఁ జలము మెఱయఁ బెనఁగి రారథికవరుల్. 181

క. పెనఁగునెడం గర్ణునిది,క్కునఁ జతురంగములు చెట్టుగొల్తల నాభీ
మునిమీఁదఁ గవిసి మంత్రిం,చినయట్టులు గూలె నతనిచేతిబలుపునన్. 182

వ. అనవుఁడు నాంబికేయుండు. 183

క. తొడరెడుగొలఁదియె వానికి, వడముడిభుజవిక్రమంబు వానల మన మె
ప్పుడు వినమె కర్ణు వినమో, యడిబీకపుఁదులువ గెలుచు నఱె పాండవులన్.

ఉ. సూతసుతుండు పాండునృపసూనులఁ బోర జయించునంచు గ
ర్వాతిశయంబునఁ మనమదాంధుఁడు కృష్ణుఁ దృణీకరించి సం
ప్రీతిగ సంధి సేయఁడ యవేతకళంకులు వారు వారికే
లా తగ వేది దైవము దలంచు రణంబునఁ జేటు సంజయా. 185

వ. తానును తమ్ములుం జెడుదు రింతియ కాక యొండు గలదే యది య ట్లుండె
భండనంబు తెఱఁ గెప్పుమనిన నమ్మనుజపతికి నాసూతసంభవుం డిట్లనియె 186

[illegible]చినసేనఁ [illegible]చి రభసంబునఁ గర్ణుఁడు భీముఁ గిట్టి ద
[illegible]రొత్త ముప్పదిశరంబుల నొంచినఁ గెంపుసొంపు వ
[illegible]కు నొప్పు సేయఁగ నతండు వెసఁ విలు ద్రుంచి సూతుప్రా
[illegible]ణం గొనియం జలం బెదఁ బెనంగొన వాహనచోదకుండు నై. 187

[illegible]తండు శక్తి వైచిన. 188

[illegible]తునియలుగా నది, దునిమి మరున్నందనుండు తొమ్మిదిశరముల్
[illegible]నేయ బలువిలు, గొని యన్నియ కర్ణుఁ డేసెఁ గ్రూరాస్త్రంబుల్. 189

[illegible]యప్పవ,మానతనూభవుఁడు నిశితమార్గణములు పై
[illegible]సూనుండును సాయకముల [1]సోనలు గురిసెన్. 190

[illegible]లు అంకెలు గాఁగ వారు పొలిచిరి వృషభం
[illegible]ర్మలయుచుఁ దాఁకుచు నుదాత్తరభసోజ్జ్వలులై.

ఉ. ఆత్తతఁ గర్ణువిల్లును నాయంబులు నుగ్గుగ నేసి నెత్తుటఁ
జొత్తిల మేన బాణములు సొన్పి మహత్తుతుఁ డార్చె నార్చినం
జిత్తము దల్లడిల్లఁ గుసుసింహుఁడు దుర్జయుఁ బన్న నాతఁ డ
త్యుత్తమసాహసప్రకటితోద్ధతి నాజగజెట్టిఁ దాఁకినన్. 192

తే. బలము లచ్చెరువంద నట్లలవు మెఱయ, నీసుతుఁ డనిలసుతుఁ దాఁకి నిశితసాయ
కములనొప్పించి రథతురంగముల నొంచి, సూతునోనేయఁ గ్రోధవిస్ఫూర్తినతఁడు.

క. తురగములతలలు సూతుని, శిరము నతనిమస్తకంబు శితశరషట్క-
స్ఫురణమున ధరణిమీఁదం, దొరఁగించెం గర్ణుఁ డేడ్పుతోఁ గనుఁగొనఁగాన్. 194

వ. ఆలోనన సూతసూనుండు రథంబు సన్నద్ధంబు సేసికొనినవాఁ డగుట నప్పాండు
తనయుం దలపడియె నప్తేటిమగలు కోపంబులు నాటోపంబులు బలంబులుఁ జలం
బులు శౌర్యంబులు ధైర్యంబులు మెఱయ లెఱుంగునం బెనంగి రట్టియెడ. 195

మ. ఖరనారాచము భీమునక్షమున నాకర్ణుండు బాహాబలా
భరణుం డై నిగిడింప నుచ్చి చని భూభాగంబు నాటంగ నా
తురతం బొంద కతండు నిష్ఠురగదం ద్రుంచెం దురంగంబులఁ
ధరణిం గూల్చె ధనుర్విలాస మలరం దత్సూతునిం గేతువున్. 196

మ. విరథుం డయ్యును రాధనందనుఁడు దోర్వీర్యం బవార్యంబుగా
శరజాలంబుల భీముఁ గప్పుట మహాశ్చర్యంబు గావించె భూ
వరుఁ డంతం దనతమ్ము నారథికుఁ గావం బంచె నాహర్ముఖుం
డు రయం బారఁగఁ దాఁకె భీమునకు నాటోపంబు దీపింపఁగన్. 197

క. అయ్యంగరాజుతోడం, గయ్యము సేయుచును దుర్ముఖప్రాణంబుల్
సయ్యనఁ దొమ్మిదియమ్ములఁ, గ్రుయ్యక డయ్యక యతండు గొనియె నరేంద్రా.

వ. ఇట్లు భవదాత్మజుండు వడుటయు 199

ఉ. ఆతనిఁ జూచి కన్నుఁగవ నశ్రులు గ్రమ్మఁగ సూతసూతి శో
కాతురుఁ డై తదీయరథ మల్లన యెక్కఁగ భీమసేనుఁ డు
ద్యోతితహేమభూషితచతుర్దశమార్గణవిద్ధుఁ జేయుడుం
నాతశరంబు లన్ని వెస నాఁటు నతండును దచ్ఛజంబులన్.

వ. దానం గనలి యనిలతనయుండు

ఆ. వాఁడినారసములు మూఁడు కర్ణునిఱొమ్ము, గాఁడ నేయ నాన గడ్డ
భయముఁగదురఁజేయ రయమున నరదంబు,దోలికొని యతండు

వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కి ట్లనియె.

క. వినుఁ పౌరుషము నిరర్థక, మనుమానము లేదు దైవ
తనయునిచే నారాధా,తనయుం డి ట్లగుట నిల్లు

క. అ ట్టన నేల మహాబలు,పట్టికి సురఖచరదనుజు

రెట్ట రనినఁ గర్ణాదుల, కెట్టు నిలువ వచ్చు వాని యెదురం దిర మై. 205

క. పాండవుల గెలుచు నాజి నిశితం డని యగ్గించు సూతతనయుని మత్పు
త్రుం డతఁడు భీమునేపున, గం డడఁగినఁ జూచి మనసు గందక యున్నే. 206

క. వినఁడె జరాసంధాదులఁ, దునుముట మనదుర్జయుండు దుర్ముఖుఁడునొ భీ
ముని తోడఁ బెనఁగువా రే,మని కర్ణునిఁ గావఁ బనిచె నబ్బాలకులన్. 207

క. పవనజుఁ డొక్కఁడె పెఱపాం,డవులను సాత్యకియు హరియు డాఁతురె యుగ్రా
హవమునఁ [1]బ్రాణము లావున, నవిజయ్యులు వారిఁ దొడర నగునే తనకున్. 208

చ. అని పలుమాట లాడుటయు నవ్వనుజేం ద్రునితోడ నాతఁ డి
ట్లను విష మెత్తి క్రోలి యది యంగము నారటపెట్ట నన్యులం
గినిసిన యట్ల మీఁదు పరికింపక యమ్మెయి నీవు పాండునం
దనులకుఁ జెట్ట వై హృదయతాపము వచ్చినఁ[2] బల్కఁ దొండులన్. 209

వ. ఊరక బవరంబు లెఱుంగు వినుము నీతనయులు దుర్మర్షణుండును దుర్ముఖుం
డును దుస్సహుండును విజయుండును విచిత్రుండును గర్ణునోటమి సయిరింపం
జాలక వడముడిం దొడరి తూపు లడరించినం జూచి యాసూతసూనుండు దానును
నతనిపయిం గవిసి యేసినఁ దద్విశిఖంబుల వారించుచు మారుతనందనుండు. 210

ఆ. ఏచి కురుకుమారు లేవురఁ దురగసా,రథులతోడఁ గూడ రయము మెఱయ
వసుధఁ గూల్చె మెఱుఁగు వాలారుతూపు లా,టాఱు నిగుడఁజేసి యద్భుతముగ. 211

క. అనిఁ బడినరాచకొడుకులఁ, గని కర్ణుం డేటి బ్రదుకు గా బ్రదికెద నే
నని యింక నెన్నఁటికి [3]లా, వని భీముని నొంపవలదె యని తెం పెసఁగన్. 212

ఆ. కదిసి డెబ్బదేను కాండంబు లాతని, మేనఁ బఱపి యబ్బు మిగిలి నవ్వ
నతఁడు నూటయేను శితవిశిఖంబుల, నతని నేసి చాపయష్టిఁ ద్రుంచె. 213

మ. రయమారఁ బలువిల్లు పుచ్చుకొని యా రాధాసుతుఁ డేయ దు
ర్వయుఁ డమ్మారుతి వొంగి సూతుని వెసం జా నేసి విల్ ద్రుంచుచున్
గోహముఁ గూల్చి [4]హాస్యమునకున్ హాసంబు నేయఁ గద
కాకత నై చె నాతఁ డది భగ్నం బయ్యె నాభీముచేన్. 214

[5]గద ద్రుంచి పైపై నేయుపావనిబరవసంబునకుం దెరలక యొండు కోదం
డంబు గొని కర్ణుం డతనితనుత్రాణంబు దునియలు నేసి వెల్లేసిన నతండును
యకంకటంబును భుజంబును భేదించె నిప్పరుసునఁ బొదచారి యై పెనంగు
గవరుం జూచి భూవరుండు సత్వరుం డై పనుపం జిత్రవిచిత్రచిత్రాక్ష
ును జిత్రధ్వజచిత్రాయుధచిత్రకర్ములును ధర్మపుత్రానుజుం దాఁకిన
పతితభూరుహప్రతతిభంగి దోప నక్కుమారస్ఫకంబును
గాఁ బొడవడంగం జేసె నాసందునఁ గల్పితస్యందనుం

---

[1] డ్లఁ బల్కుఁ. [2] డీ. 3 రా, నన 4 యాస్యమునకుఁ హాస్యంబు.

డై యాసూతనందనుం డప్పాండునందనునిపై నురవడించిన. 215

క. అతిముఖ నిరువురశరములు, తటుచుగ నొండొరుల బెట్టు దాకిన సయ్యి
ద్దటు నెత్తుటఁ దోఁగి కడుఁ, బటలిరి కల్పాంతనవదివాకరుల క్రియన్. 216

క అరదములు చిత్రగతులం, జరియింపఁగ ధైర్యములును శౌర్యంబులు సు
ద్ధురబాహావీర్యంబులు, సరి యై మెఱయంగ నధికసంరంభములన్ 217

ఉ. ఒండొరుమీఁద సాయకము లొక్క మొగిం బరఁగింతు రేపుమై
నొండొరుబాణముల్ నటకి యుర్విపయిఁ నెఱయింతు రుగ్రులై
యొండొరుమేనులఁ శరము లుచ్చి చనఁ నిగిడింతు రిట్టు లు
ద్దండతఁ బోరి రాఱనిమదంబుల నొండొరు మీఱునాసలన్. 218

క. మరుదాత్మజుఁ డేచిన నన్నరుఁడు హరిఁకు సంతసంబునం బొదలుదు రు
ద్ధురతం గర్ణుఁడు మిగిలినఁ, గర ముబ్బు విభుండు దమ్ముగమియుం దానున్. 219

తే. సూతనందనునకు నెడ సొచ్చి చొచ్చి, సమదుఁ డగుభీమసేనుచేఁ జచ్చి చచ్చి
బలములఱుగనాకర్ణుండు దొలఁగిపోవఁ, [1]జూచుఁ దెగిపోఁడుపడినసీసుతులఁజూచి. 220

వ. శోకంబునం గోపంబునం గర్ణువిక్రమాటోపంబు దీపించిన. 221

క. గొడుగునను వింటికొమ్ముల, సిడమున నరదంబునందు సెల లవిసి కడుఁ
వడి నిగిడెడుచాడ్పున, న్వడముడి దెస నమ్ము లడరె వసుధాధీశా. 222

క దానికి మనమున నించుక, యైనను దలఁకక సమీరణాత్మజుఁ డవి సై
రానీక నిలిపి యతనిం, దా నిరువదినారసములఁ దలరఁగఁ జేసెన్. 223

వ. అప్పుడు. 224

క. మనవారు వారివారలు, ననిలతనయవిక్రమంబు నగ్గింప సుయో
ధనుఁడు దనయొద్దియోధుల, ననుజులనుం గర్ణుఁ గావ్వుఁడని సనుచుటయున్. 225

భీమసేనుచేత శత్రుంజయాదికురుకుమారులు చచ్చుట.

వ. అప్పుడు శత్రుంజయుండును శత్రుసహుండును సుదేవుండును
చిత్రుముండును జిత్రబాహుండును వికర్ణుండును గర్ణరక్షణపరు
వెలయఁ దలకడచి యొక్కట భీమసేనుం దాకి [2]ధారాధరంబు నంబుధార
జలధరంబులచందంబున నతని 'నతినిబిడశరపరంపరలం బొదివిన
దర్పంబునం బొదలి యతండు దృఢైకముష్టినిర్ముక్తమార్గణస్పృకంబున
బిలుకుమార్చి యార్చిన నాసింహనాదంబు విని ధర్మతనయుం డా
జుండు నిజవిజయం బెఱింగించుటగా నెఱింగి మనంబునం బొ
దటిమి కయ్యంబు సేసె నట్లు పలువురుదమ్ములు వాలిసి
మనంబున జూదంబునప్పుడు విదురుండు సెప్పినట్లు ఁ

1 చూచి తెగి మ్రొగుపడిన. 2. ధారాధరంబులు.

నొంది యాసభ నమ్మెయిఁ బొండవులం బఱిచినపాపఫలం బనుభవించె ననవుడు వైచిత్రవీర్యుండు. 226

క. గతవృత్తములకు వగవం, గత మేమి యతండు వెట్టికార్యము నాదు
ర్మతిఁ దప్పి నోర్చి కొడుకుల,కత వినియెదఁ జెప్పు చెప్పఁగలయది యెల్లన్. 227

వ. అనిన నతనికి సంజయుం డిట్లను న ట్లనిలజుం డూర్చినం దేర్చి కర్ణుం డతనిపయిం గవిసి ఘోరసంగ్రామంబు సేయుచుండ నీసేన భీమసేనుఁ జుట్టుముట్టిన నతండు వెట్టిదంబులగు భల్లప్రముఖబాణంబులఁ గేతుచ్ఛత్రచామరంబులు సూతరథ రథ్యరథికావయవంబులుఁ దురంగమాతంగ సుభటాంగంబులుఁ దునియ లై తోరఁగి పెరుఁగు నెత్తురుఁటేఱులవెంబడిం బాఱుం జేయుటయుఁ బతితశేషం బగుసబ్బలం బిరుగెలంకులం దొలంగి[1]యంపఁ బెట్టునేల కవుల సని చూచుచుండె వెండియు రాధేయుండు రయంబున నతనిం దాఁకి పోరె నట్టియెడ నమ్మారుత నందనుండు. 228

క. ఆభీలతఁ గర్ణునిక,ర్ణాభరణము చుక్కవడినయట్లు వడఁగ సం
శోభితశరమున నేసి మ,హాభల్ల మురస్థ్సలమ్ము నాడఁగ నేసెన్. 229

క. ఆలోనన యారథికుని, ఫాలస్థలి నోలి నెనయఁ బదినారసముల్
గీలించిన నవి యచ్చట, నీలోత్పలమాలవోలె నెఱయం బొలిచెన్. 230

తే. అలిగి బాణశతంబున నాతఁ డతని, నొంచె నవ్వీరుచాపంబు ద్రుంచె నతఁడ
ఱఱి పెబలువింటఁగర్ణుండు పటుశరములఁ,బట్టపవలింటిసూర్యునిప్రభలు వోలయ.

వ. ఇ ట్లేయునాసూతనందనువిల్లు[2]విదురు దోఁపక గుడుసువడుటఁ జక్రాకృతిం బొలుచుననలశిఖలచెలువు దాల్చె నట్టిరయంబునకు భయంబు గొనక భీముండు నిగిడించు హేమలిప్తనారాచధారలు గగనలక్ష్మి కనకాభరణంబులచెన్ను చెఱొనియె నప్పుడ శోపంబు రూపంబుగై కొన్నకైవడి నుదీర్ణుం డై యక్కర్ణుండు.

చ. పవనజుచాపముఁ హారులపగ్గములుం దునుమాడి కాడితో
[illegible] పెనఁగఁడఁగా వెడఁదయమ్మునఁ గేతువు గూల్చి సూతుమే
నేసినం బఱచె నాతఁడు ఫల్గునుచక్రదక్షుతే
[illegible]క కుగ్రశక్తి యడరించెఁ జలింపక భీముఁ డత్తఱిన్. 233

సూతనందనుఁడు దొ,మ్మిదిశరములఁ దునుముటయు సమీరసుతుఁడు బె
[illegible]వాలుఁ బలుకయు, న్మదమునఁ గొన నతఁడు పలక నఱకె నఱికినన్. 234

[illegible]లంబున వైచి యారథికువిల్ ఖండింప నొండొక్కని
బతఁ డెత్తునంతకు జవాటోపంబుఁ గోపంబు మ
[illegible]డక వియచ్చరులు మెచ్చఁ భీముఁ డాసూతసూ
[illegible]నిపయికిం దెం పొప్ప లంఘించినన్. 235

[illegible]దురుగాఁ బెను పొనరం గావించినపీఠంబు [3]నడుగున

---

1 కవుల. 2 నిడుపు; నిలువు. 3 నొడుఁగునఁ; నొడుకున.

నొదింగినం దేరిపయి నతనిం గానక భీమసేనుండు నలుదిక్కులుం బరికించి యతని పాఱుటయు లేకున్న నయ్యరదంబు క్రిందఁ దూఁతె నసుతలంపున నతనిం బట్టికొనువాఁడై డిగ్గ నుఱుకుటయుం దోడన తోఁచి రాధేయుండు రథచిత్ర గతులు మెఱయ రయంబారఁ బెక్కునారాచంబు లొక్కమొగిం దనువునఁ జొనుపుచు నేచిన నయ్యనిలతనయుండు సాధనవైకల్యంబున వెడంగుపడియును వెన్నికమున్ను విప్పచ్చుచేతం జచ్చినసామజంబులహాయంబులఁ బుచ్చికొని డాచేత నొడ్డుకొనుచు వలచేత వైచుచుఁ బెనంగె నవియను వివిధవిశిఖంబులఁ దునియలు నేయుచు నెఱుకులు నోనేయుచుఁ గర్ణుండు గదిసి తఱుమఁ దదీయ స్యందనంబునకు దుర్గమం బగునని యతం డర్జునాస్త్రపతితంబు లైనచతురం గంబుల తిట్టలమొలంబు సొచ్చిన. 236

తే. మొనలతోడను దనతోడ మున్ను పెనఁగి
శ్రమము వొందియు న ట్లరదమున కరిగి
వెడియును బోరి కడు డస్సి చెండువడిన
యన్ని రాయుధుఁ జూచి సూతాత్మజుండు 237

క. మనమునఁ గుంతీవాక్యంబును నొలసిన నేఁ టుడిగి పోయి కదిసి న
వ్వున మో మొప్ప నతని కి, ట్లను వింటం గడుపు లీల నల్లఁ బొడుచుచున్. 238

కర్ణుఁడు భీమసేను నవమానించి నీచోక్తులు పలుకుట.

ఆ. తిండిపోత నీకు భండనం బేటికిఁ, గడవఁ జేరి మనసు కాంక్ష దీఱ
నోపుకొలఁది మ్రింగి యూరక నీ వింటి, కడన యుండు మింక నడిచిపడక. 239

వ. అని మఱియును. 240

క. వనమున ఫలమూలంబులు, దిని ముని వై యుండఁ గాక ధీరోద్ధతిమై
నని నేయ నీకు వచ్చునె, చను మచటికి నుడిఁగి మడిఁగి శాంతుఁడపోలెన్. 241

వ. అట్లు నీయెడ లుండఁదేని. 242

క. చేయలఁతిం గని సమరము, నేయము ననుబోఁటితోడఁ జెనయకు నరనా
రాయణులు వారె యచటికిఁ బోయుదవే బోయి బ్రదుకుపొంక ముడుగుమీ. 243

క. అని పలికె నట్టియెడఁ గృష్ణునిపనుపున నర్జునుండు సునిశితనారా
చనికాంతపాతముల నా,తనిఁ బిఱుసనఁ జేసి భీము డైన్యము వాపెన్. 244

క. మండెడుబలునారసముల, వెండియు నారజ్జులాని విప్పచ్చుం డు
ద్దండత నేసినయెడ నవి, ఖండించెను గుపసుతుండు గర్వం బలరన్. 245

వ. అప్పు డశ్వత్థామ యఱువదినాల్గునారసంబుల నొప్పించిన నన్నరుండు నిలు నిలు మని యదలించినం దెరలి యతండు కరులగమిఁ జొచ్చె నాలోనన యమ్మాపతి సారథియగు విశోకుండు తే రాయితంబు నేసి తెచ్చిన నెక్కి యాతండు విన్నని మొగంబుతోడఁ గవ్వడికడకుఁ జనియె నప్పుడు సాత్యకియు నద్దిక్కునకు సగర్వ

గమనంబునం బోయె ననిన విని వైచిత్రవీర్యుండు సంజయునితో నిట్లనియె. 246

క బలియురతోఁ బగ గొనినం, గలుగునె మే లెల్లభంగిఁ గౌంతేయులకుం
గలపాలీఁ దగుఁ దోడ్తోఁ, గలిమిఁయుఁ గీ ర్తియును బొలియఁగా విన వశమే. 247

క. విను మడుగులపైఁ బడి యై,ననుఁ నెంగిలి గుడిచి యైన నరులకుఁ బగ లోఁ
గొని యరుల[1]కినుపడఁచి బ్రదు,కనవలయు నిహమ్ముఁబరముఁ గలుగునె చెడినన్. 248

క. తా నెఱుఁగఁ డొరుల నెప్పిన, నైనను వినఁనేరఁ డట్టి యతిబాలిశు నిం
కే నే మందుఁ గొడుకు దు,ర్మాని గనునె బ్రదుకుపోక రాకలు దెలియన్. 249

వ. అది య ట్లుండె. 250

ఆ గురునిఁ గడచి నరుఁడు గురునేన సొచ్చిన,యపుడ తెగియెఁ గార్యమదియుఁగాక
కలసి రట్టిబల్లిదులు భీమసాత్యకు, లకట సైంధవుండు హతుఁడ కాఁడె. 251

వ. సమరవిశేషంబు తెఱం గెఱింగింపు మనిన యమ్మహీపతి కతం డి ట్లను నట్లు శైనే
యుండు గౌంతేయులఁ గూడంబోవ నలంబుసుం డనురాజు బలంబు మెఱయ
నతని మార్కొనిన నయ్యిరువురకుఁ బరస్పరబాణభంజనంబును వర్మవిదారణం
బును మర్మభేదనంబును ధనుర్ధళనంబును భూచరఖేచరవిస్మయకరంబును నగు
సంగరంబయ్యె నొక్కింత సేపునకు నాశినిపుంగవుండు. 252

క [2]తురగములఁ జంపి సారథి,శిరము దునిమి కుండలములఁ జెలువారెడున
న్నరపతితల యిలఁ బడ ను,ద్ధురభంగి వెడందవాతితూఫుల నేసెన్. 253

క. ఏసి యెలమి నగుగ గ దు,ర్మాసనుఁడు మొగంబుగా వెసఁ నీకొడుకుల్
డాసిన నవ్వీరుఁ డనా,యాసంబున దుస్సహేనుహాయములఁ జంపెన్. 254

వ. చంపి యతనిరథంబునకు గవియుఁడుఁ ద్రిగర్త లనేకు లడ్డంబు సొచ్చిన నతండు
నేయం గలవారిం బంచశతరథికులం బంచత్వంబు నొందించి బలంబుల బడలు
వడం జేయఁ బెఱవారు వీఱిగిన నాసత్యకసుతుండును మెఱసి చన శూరసేన
సైనికులు దొడరుటయు దోర్విలాసంబు నెఱపి పఱపి కలింగులు గవిసినఁ గం
డడంచి కడచి గాండీవిం గనుంగొని జలాశయంబు [3]వెలువడి సుస్థ
లంబు సేరిన ట్లాశ్వాసించుచున్న నచ్యుతుం డయ్యోధవరు నాలోకించి నరు
నుద్దేశించి. 255

మ కృతగర్మాదులఁ జెప్ప నేల గురునక్షీణప్రభావంబు మ
న్నితఁ డెబ్బంగి నడంచె నొక్కొ యొకరుం డిప్లేపుమై రాకకుం
గత మాధర్మజుపంపు నీదెస సమగ్రస్నేహముం జూపె జూ
చితె నీశిష్యుని సాత్యకిం బటుభుజశ్రీగర్వనిర్వాహకున్. 256

---

1 పెను పడఁచి. 2 హరులఁ బడనేసి సారథి. 3 వెలువడి సింధురంబు సుస్థలంబు సేరిన ట్లాశ్వాసితుండుగా నచ్యుతుఁడు.

వ. మన కింత ప్రియం బగునే యనిన నతనికి నయ్యింద్రనందనుం డిట్లను నితనికాక నాకప్రియంబై తోఁచె నెట్లుం కొని ధర్మరాజరక్షణంబున కితనిం జాలించి వచ్చితి మీరథికుం డచ్చట లేమి నతం డే మగునో యెఱుంగ మాభూపతియును భార ద్వాజుఁ బారి నున్న వాఁడు సైంధవుండును నేలకు వ్రాలండు ప్రొద్దునుం బెద్దయు వ్రాలె నది య ట్లుండె బలసారోదారు లైనగురుకృతవర్మాదు లగునసేకయోధ వీరులతోడం బోరి రథ్యసారథిసహితంబుగా నిష్పరుషార్థపరుండు డప్పిం బడి తెప్పిఱుం గాననియాలోనన కయ్యంబున డయ్యనివాఁడును సహాయసంపన్నుం డును నగుభూరిశ్రవుం డడరె తలపడఁ గడంగెడు నక్కురసింహుండు శక్తి చాతుర్యశౌర్యధైర్యాస్త్రవీర్యసమగ్రుండునుం గావున నిది సాత్యకికిఁ జాల డెప్పరం బైనతెఱంగు వాటిల్లెఁ బాండవాగ్రజుం డీయన నిక్కడ కేల పుత్తెంచె గురుం డామిషంబునకు వేచుడేగచందంబునఁ దనకు వేచుట దలంప వలవదే యనుచున్న సమయంబున నాసోమదత్తసూనుండు శైనేయున కడ్డంబు వచ్చి నిలు నిలు మని యదల్చి వెండియు. 257

భూరిశ్రవుండు సాత్యకితో యుద్ధంబుచేసి మడియుట.

సీ. తేకువ లేక పుత్తెంచిన [1]యప్పాండవజ్యేష్ఠునకుఁ దలవంపు గాఁగ
వచ్చుచో మొగొక్కాని చచ్చినవారల బంధులోకమునకుఁ బ్రమద మెసఁగ
నంతంతఁ జనుదేర నాదటఁ గనుఁగొను శౌరికిఁ బ్రాణంబు జల్లనంగఁ
బెనఁగించి గెలిపింతు ననియాస సేయుకిరీటికి నాలావు దేటపడఁగ

తే. నాయుధంబులఁ దునిమి రథ్యములఁ గూల్చి
సూతుఁ దెగటార్చి తనువునశోణితంబు
వఱపి పఱుపుదు నిలిచిన సుఱక పట్టి
వ్రచ్చి పడవైతు [2]నెందుఁ బోవచ్చు నీకు. 258

క. అనిన విని నవ్వి నాతో, నని నేతకుఁ దెంపుసేసి యడరెదురథికుం
గనుట యది నాకుఁ బండువు, వినవే మీ కెల్ల వేరువిత్తని నన్నున్. 259

వ. అని పలికి సాత్యకి మఱియును. 260

ఆ. ఎదుర సుండ వెఱచి మద మఱి దవ్వగా, వచ్చి యొడిగి తేల పెచ్చువెఱిగి
ప్రేలె దిపుడ పట్టి నాలుక గోసెద, మాను మాను రిత్తమాట లేల. 261

వ. అనియె న ట్లయ్యిరువురు నొండొరులఁ బరుసంబులు వలుకుచుఁ దలపడి పలు దెఱంగులమెఱుంగుటమ్ము లొండొరులపై నిగిడించుచు నొకళ్లొకళ్లమార్గణం బులు మగిడించుచు వర్మంబులు వ్రయ్య నేయుచుఁ దనువులు నెత్తుట జొత్తిల్లం జేయుచుఁ దమ్ము సేన లేనికపోరు సూచునట్లు సూడం బోరి బోరి పరస్పర తురంగదారణంబును మిథస్సూతమారణంబును ననోన్యధ్వజపాతనంబును నిత

1 పాండవాగ్రజునకుఁ దలవంపు గాఁగ మఱియును. 2 నెందు బోవచ్చు.

రేతరథనుష్ఠాతనంబునుం జేసి యీసునం గరవాలంబులుఁ బలకలుం గొని పాదచారులై చేరి వివిధచిత్రగతులం బెనంగి పాసి యించుకసేపు డప్పి దీర్చి కొని క్రమ్మఱంగడిసి పలకలు పఱియలు గావించి యలుఁగుల నొడ్డనంబుల నంగ పంచనంబులను వ్రేటుపోటుల సవదరింప కుండం గాచికొనునోజ మెఱయు చుండి విన్నాణంబుతగులున మేనులు బెరసిన మల్లయుద్ధప్రకారం బగుపెనంకు వకుఁ జొచ్చి రప్పు డాభూరిశ్రవుండు [1]మేలుచే యయి పోరుట గనుంగొని కృష్ణుండు జిష్ణున కిట్లనియె. 262

చ. పెనుమొనతోడ ముఖ పెనఁగి పెద్దయు డయ్యుటఁజేసి సోమద
త్తునిసుతుచేతఁ జిక్కి కడు దుర్దశఁ బొందె శినిప్రవీరుఁ డా
తనిఁ దగుఁ గావ నీకయి కదా యిట రాక మృగేంద్రుబారిఁ జొ
చ్చినకరివోలె నయ్యె వెసఁ జేకొని కావుము పాండవోత్తమా. 263

క. అనునెడ భూరిశ్రవసుం, డనూనబల మొప్ప దానవాంతకుననుజ
స్తునిఁ బట్టి పుడమిపై వైచినఁ గ్రింపై యోపినంత నేయుచు నుండెన్. 264

వ. అమ్మురహరుండు మఱియుం దఱిమి ధనంజయుతో నీకుం దోడ్పడ వచ్చి నీ శిష్యుం డొరులచేత దురవస్థం బొంద నూర కునికి యుచితం బగునే యనిన నతం డతని కిట్లనియె. 265

తే. ఒండుదెసఁ జక్కఁ జూడరాకుండునట్లు, గాఁగ రథములు పయిపయిఁ గ్రమ్మెవార
లెక్క లెక్కటి పోరుద రిపుడు నాకు, నేయఁగాఁ దగ దీరెండు నిట్టు లుండ.

వ. నెచ్చెలిచావునుం జూడం జాల నీరథికులను వారించెద నయ్యోధవరునిం గాచెద ననియె నప్పుడు సాత్యకి చాల డస్సిన సోమదత్తి యతిక్రమించి యెగసి పడ వైచి వానివలచేయు నురంబును నిరుగాలం ద్రొక్కి యెక్కుడుమదంబున మణి కంకణకిరణస్ఫురణసుందరం బగుకరంబు మెఱయం గృపాణం బెత్తి గళంబు దునియ వ్రేయువాఁ డై వూఁచిన నాభుజం బింద్రధ్వజంబునుంబోలే బొలిచి నీసైనికులచూడ్కులకు వేడ్కలు సేయ వాసుదేవుండు వేగిరపడి యేయు మేయు మని పలికినఁ బార్థుం డక్కార్వోత్తముం జిత్తంబున నగ్గించుచు వెడంద వాతియమ్ము గ్రక్కునం దొడిగి గాఢాకర్షణంబును దీవ్రతేజంబును[2]రయంబునుం బరఁగం జేసి యేసినం దునిసి పడి యబ్బాహువు మహాభుజంగంబుచందంబున శోభిల్లె నిచ్చటిసేన లెల్ల దురపిల్లె నాభూరిశ్రవుండు దన్ను సఫలితప్రయత్నుం జేసినవాఁడు గాండీవి యగు నెఱింగి యాఁటనికోపంబున గర్వించుమనంబుతో నతనిదిక్కుఁ జూచి తగునెలుంగున నిట్లనియె. 267

ఉ. నీదెసఁ జూడ నొండొకరునిం దగ మార్కొని పోరుచుండఁ జెం
పేది వినీచకర్మమున కియ్యకొనం దగునే భవాదృశుం

---

1 మేలుచేయి గైకొని కదియంబోరుట. 2 రయంబునం జేసి యేసినం.

డీదురుపాయ మగ్గురుఁడొ యింద్రుఁడొ రుద్రుఁడొ నీకుఁ జెప్పె దా
మోదరుఁ డింతపాపమున కోర్వఁగఁ జేయునె నిన్ను నర్జునా. 268

వ. అనిన విని యతం డబ్బాహ్లికపౌత్రు నాలోకించి. 269

చ. నృపతులు సొచ్చి పోరునెడ నెయ్యురు బంధులుఁ దోడుపాటు నీ
చపుఁబనియే నినుం బగఱు సంపఁగఁ గావఁగ లేనిమాబలా
ధిపతుల మూఱు సాత్యకి యతిశ్రమ మొందినచోటఁ దాఁకి క
ష్టపఱిచి చంపె దీ వతఁడు సచ్చునె యాఱడి యేను గల్గఁగాన్. 270

వ. మీ రందఱు నట్ల కాదే యధర్మపరు లయి యభిమన్యు ననుచితంపుఁజంపు చంపితి రని నిరుత్తరుం జేసి యప్పుడు దన్ను నీకొడుకులుం గొందఱు రాజులును నిందించిన నత్తెఱంగునన పలికి వారలపలుకుల నుడిపి యాసౌమదత్తి నుప లక్షించి శోకించి యతనికుందు మాన్పం దలంచి. 271

తే. ఓ పుత్రధర్మంబుకీడునఁ గటకటా మహాత్మ నీయట్టివాని కిట్లధికపీడ
నేయవలసె నా ప్రతినచర్చింపు మెల్లపసులకును మూలమాసుయోధనుఁడచూవె. 272

వ. అన్నరపతి నరకంబునం బడం గలవాఁడు నీవు సద్గతిం బొందు మనవుడు నతండు శైనేయు విడిచి యపసవ్యకరంబున శరంబులు వఱుచుకొని ప్రాయోపవేశనమతి నుండి ప్రాణాయామపరాయణుండై యోగయుక్తుండయ్యె నంత నొడలి కుత్సాహంబు వచ్చి లేచి సాత్యకి గరవాలం బమర్చికొని మాధవధనంజయభీమాశ్వత్థామకృపకర్ణులు వలదు వల దని యెలుంగెత్తి వారింపఁ గ్రోధోన్మాదంబున శిరశ్ఛేదనంబు సేసిన భూరిశ్రవుండు సిద్ధచారణగణాభినందితుం డగుచుఁ బుణ్యలోకంబున కరిగె నాశినివరుండు దన్ను వారించిన వారల నుద్దేశించి యభిమన్యువధప్రకారం బుపన్యసించె నప్పుడు మనసైనికు లిట్టు దగునే యనువారును గోపంబెమినేయింప దనువారును నతనిచేతఁ బడినవాఁ డుడుగునే యనువారును నిది విధివశంబు పొమ్మనువారును నైరనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 273

క. గుణకృతవర్తాదిరథిక,వరులకు నవిజయ్యుఁ డైనవాఁడు శినివరుం
డరయఁగ మహాద్భుతం బ,క్కురువరుచే నాతఁ డిట్లగుట సూతసుతా. 274

సంజయుఁడు ధృతరాష్ట్రునకు సాత్యకిపరాభవకారణంబు చెప్పుట.

వ. అనవుడు నతఁ డమ్మహీపతి కిట్లను దీనికిం గారణంబు గల దాకర్ణింపుము సోమవంశవరుం డగుయయాతినందనుం డయినయదునికులంబున జనియించినదేవమీఢునకుఁ బుట్టినశూరునికొడుకు వసుదేవుండు రూపగుణంబులం బ్రసిద్ధుం డై పెరుఁగుచుండ దేవకుం డనుభూవల్లభుండు దనపుత్రికి దేవకికి స్వయంవర మహోత్సవం బొచరించిన నవ్వసుదేవునకై యయ్యాదవాన్వయజాతుం డగుశిని యవ్వనితఁ బరాక్రమంబునఁ దేరంగూడిన రాజలోకంబుఁ దొడరి పోరంజాలక నిలి

చిన సోమదత్తుం డొక్కరుండునుం బోక పెనంగె నయ్యిరువురు నొండొరుల చేత విరథు లై కృపాణంబులు గొని ధరణికి లంఘించి పోరునెడ నయ్యదువీరుం డాక్రమించి బాహ్లికతనయుం గొప్పవట్టి యొఱగం డిగిచి యనుకంపఁ బెంపునం జంప నొల్లక తన్ని విడిచినం బోయి సిగ్గునఁ దల యెత్తి తిరుగ నేరక వనంబున కరిగి హరు నుద్దేశించి పెద్దకాలంబు దపంబుసేసిన నప్పరమేశ్వరుండు ప్రత్యక్షుంబై వరంబు వేఁడు మనిన దత్కాలంబునకు శినియును దదీయసుతుండును గడ చనుటంజేసి శినిమనుమని ననిం బడ వైచి తన్నం జాలుతనయు నీ వలయు నని యడిగిన నద్దేవుం డట్ల యగుంగాక యని యానతిచ్చి యంతర్హితుం డయ్యెఁ దద్వరప్రభావంబున భూరిశ్రవుండు సాత్యకి నిట్లు సేసె నని చెప్పిన నాంబికేయుండు గయ్యం బటమీఁద నెట్లు సెల్లె ననుటయు సంజయుం డతని కిట్లనియె.

ఆ. సోమదత్తి యిట్లు సచ్చిన దదనంతరంబ రథము సింధురాజు దెసకు
నరుఁడు నడపఁ బంచె నారాయణు నపుడు, గురుసుతాదిరథికవరులు నృపుఁడు.

వ. బరవసంబు సేసి యడ్డపడి రట్టియెడఁ గర్ణసాత్యకులకుఁ గయ్యం బయ్యె నత్తెఱుంగు వివరించెద వినుము కృష్ణుండు త్రికాలవేది యగుటఁ దనతమ్మునికి భూరిశ్రవునివలనం బుట్టునెడరు తెఱుం గెఱింగి తొలునాఁటిరాత్రి నిజసారథి యగు దారుకునితోడఁ బార్థునిప్రతిన నెరపం బూని పలుకునెపంబున మనయరదం బాయితంబు సేసికొని యెల్లి గయ్యంబునకుం గొని రమ్మని చెప్పి నప్పుడెట్టియడియాలంబులతోఁ బాంచజన్యంబు పూరింపంగలవాఁ డై పలికె నాచందంబున నంతకు మున్న యాసూతునకు నేతేరవలయుతడవు గనుంగొని శంఖంబు పూరించిన వాఁడును శైబ్యసుగ్రీవమేఘపుష్పవలాహకంబు లనువాహంబులవేగంబు నెఱయ మెఱయం బొలుచుగరుడకేతనంబు గ్రాలఁ దేరు తత్కాలంబున కొదవం దెచ్చిన నయ్యచ్యుతుండు మెచ్చుచు నాశై నేయున కిచ్చినం జూచి కాంతేయుం డచ్చెరు వందిన నతనికి నవ్విధంబు గొంత సూచించె నిట్లు సాత్యకి సన్నద్ధుండై.

తే ఏచి నరునకు సాహాయ్య మాచరించు, కౌతుకంబున నేతేరఁ గర్ణుఁ డతని
నధికసంరంభమునఁ దాఁకె నక్కిరీటి, కని జనార్దనుతోడ ని ట్లనియె నగుచు. 278

క. భూరిశ్రవుండు సచ్చుట, సైరింపక సూతసుతుఁడు సాత్యకితోడం
బోరం దొడంగె మనము వి,చారింపక యెయ్దువలయ సరిగొన కుండన్. 279

ఆ. అనుడు నతఁడు సాలు నతనికి నాచక్ర,రక్షకులు గడంగి రయము మెఱయఁ
గదిసి తోడుపడిరి కావున నక్కడి, చింత వలవ దని మురాంతకుండు. 280

వ. తేరు సైంధవునిదెసకుం దఱిమె నప్పుడు శైనేయ రాధేయులపోరెల్ల వారును వెఱఁగుపడి చూచుచుండి రత్తెఱంగుసంగరంబు సురాసురగంధర్వులయందునుం గలుగదు వినుమట్లు పోరి పోరి యన్నారాయణానుజుండు. 281

కర్ణుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి యోడి పోవుట.

చ. నిరుపమశక్తిఁ గర్ణుమెయి నెత్తురు వట్టుగఁ జేసి సూతునిం
దురగములఁ సిడంబు వెసఁ ద్రుంచి రథంబును నాతపత్రముం
దరమిడి నుగ్గుసేసె వసుధావర తమ్ములు రాజుఁ జూడ న
ప్పురుషత సూచి చేయఁ గలపార్థివు లాతనిఁ జుట్టు ముట్టినన్. 282

క. శరవేగము రథగమన, స్ఫురణవిచిత్రతయు మెఱయఁ బోరి యతం డ
య్యరదములగములు సుడిపడఁ, దెరల మరలఁ బఱపఁ జేసి దీపించె నృపా. 283

క. అనుటయు ధృతరాష్ట్రుఁడు గృష్ణనిరథమును రథ్యములును సూతుఁడు నగుటఁ
శినివరునకు నుత్సాహం, బనూన మయి చూవె యంతయధికుం డయ్యెన్. 284

వ. అనిన విని సంజయుం డతని కిట్లను నట్టియెడ మున్ను దారుకుండు దేరు దెచ్చు సంరంభంబు సూచి యది కృష్ణునిపను పని యెఱుంగనివాఁ డగుటఁ గయ్యంబు గజిబిజిగాఁ దలంచుచు వానిపిన్నతమ్ముండు మేలిమిరథంబునం దగు తురంగంబులం బూన్చి కొని వివిధాయుధంబు లమర్చికొని కేతనోద్యోతితంబు సేసి యారథంబు వచ్చినజాడ నేఁ తెంచి సన్నిహితుం డగుటయు సాత్యకి సము చితంబుగా నయ్యరదం బెక్కి విక్రమాటోపంబు సూపుచుండ రథాంగధరుని సారథి రథసహితంబుగా నతనికడకుం జనియె నీకొడుకులు కర్ణుం గల్పితరథో దీర్ణుం గావించి రనవుడు నాంబికేయుం డట్లు కిరీటిం గలసి భీముం డేమి సేసె నని యడిగిన. 285

తే. ఆతనికి సంజయుం డిట్టు లనియెఁ గర్ణు, చేత నవమానితుం డయి చిన్నఁబోయి
పార్థసాలికి నరిగియుఁ బఱుకకుండెఁ, గినుక నెరియుమనంబుతో మనుజనాథ. 286

వ. పదంపడి త న్నా సూతపుత్రుండు పలికిన పలుకు లాఫల్గునితో నుగ్గడించి వానిం దొడరి యే నెల్ల భంగులం బరిమార్తు ననిన నాతం డవి నాచెవి సోక నాడుట నన్నుఁ బలుకుట గాక నీకుం బనియేమి నీ వటుండు మని పలికి రాధేయురథం బున కభిముఖుం డై. 287

ఉ. ఏమిర కర్ణ భీము నటు లేటికిఁ దిట్టి తతండు దోల సి
గ్గేమియు లేక పాఱునెడ నెవ్వరు దిట్టిరి నిన్ను గెల్పు సం
గ్రామములోనఁ దప్పిదము గల్గినయంతన యింతగర్వ మే
లా మును నిన్నెఱుంగమె చలంబును సాత్యకి యిట్లు గెల్వఁడే. 288

క. గెలుపును నోటమియును ననిఁ, గలుగవె యెడపెట్ట యెట్టిఘనులకు నిమ్మో
బలుకుదురే తగువారిం, దులువా నీకులము గుణముఁ దోఁచెం బ్రజకున్. 289

వ. ఇంతపట్టును వెలారింతు నీమాటలు మఱుపకుండు మిడియకునుం గాక నాయసన్ని ధి నధర్మంబున నభిమన్యువిల్లు దునిమితివి దానికి నీవు గనుంగొనుచుండ ధర్మ ప్రకారంబున వృషసేనుతల దునుముదు మఱియు నీతోడం గూడ నప్పు డప్పా పం బాచరించినవారిని నిన్నును నెట్లు సేసెదనో యటు సూడు మని పలికి తఱిమిన

మనసైన్యంబు లతీముతీ నతనిపైఁ గవిసినఁ దత్సమరవిహారంబు దారుణప్రకారం
బయ్యె మిహిరుండును మందరశ్రీ యగుచు వచ్చె నాసమయంబున సుయోధ
నుండు రాధేయున కిట్లనియె. 290

సీ. శైనేయుఁడును భీమసేనుండు నిరుదెస రా నర్జునుఁడు సింధురాజు దెసకు
నేడ్తెఱఁ దఱిమెడు నింక నొక్కించుక ప్రొద్దాఁగి పెనఁగినఁ బ్రొద్దు దాను
న స్తమించెడును నీయట్టిజోదునకు శల్యుండును గురునందనుండుఁ గృపుఁడు
దుశ్శాసనుఁడు నేనుఁ దోడ్పడ నతనికిఁ జే యార్పవచ్చునె చేటుకాల

ఆ. మైనఁ బ్రతిన వట్టి నంతియ తనతోడి,వార సోదరులును వీరు సనిన
నేల యెల్ల మనమ యేలుద మిత్తఱి, నలవుఁ జలముఁ జూపవలయు నీవు. 291

వ. అనిన సూతనందనుం డమ్మానవపతి నాలోకించి. 292

చ. అనిలతనూజుబాణముల నంగము లెల్లను జాల నొచ్చి నై
నను నను మీఱి వచ్చునె రణంబునఁ గ్రీడికి మేదినీశుమ
న్ననఁ గల మేటిబంటు ప్రథనంబున [1]నింతలు సేయ కున్న నొ
ప్పునె యని బేర్చువాఁడ నట భూవర దైవమ నేర్చు నావుడున్. 293

వ. ఆతండు ప్రీతుం డయ్యె నయ్యవసరంబున భీమసాత్యకిసహాయుం డగునాసవ్య
సాచి గాడ్పుతోడు గలయగ్ని దెవుండనుం బోలెం దేజరిల్లి భల్లాదిబాణంబులు
నీబలంబులపై నిగిడింపఁ జతురంగంబులయవయవంబులుఁ జామరచ్ఛత్రకేతు
శకలంబులుఁ గోదండగదాదండాది హేతిఖండంబులుం గిడ్బరిసి పాఱునెత్తురు
టేఱులఁ దెట్టువలు గట్టి నట్టియెడ దుర్యోధనకర్ణవృషసేనశల్యకృపాశ్వత్థా
మలు గడంగి తమితోడన తఱుముజయద్రథుం బితఱిందికిఁ ద్రోచుకొని ప్రొద్దు
లావునం జేవయొక్కి యక్కిరీటిం దాఁకి తీవ్రశరంబులు వరఁగించిన నవి యతం
డొక్కొక్కటిం బెక్కుతునియలు నేయం దఱిమి యందఱు నొక్కుమ్మడి
నొక్కొక్కరుండు పెక్కుమ్ము లమ్మధుసూదనధనంజయులతనువులం బఱపిన
నన్నరుండుఱుక యొక్కొక్కరునిం బెక్కునారాచంబుల స్రుక్కించి. 294

కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము.

క. సింధుపతి దెసకు మదవ, త్సింధురగతిఁ గవియఁ జూచి ధీరోద్ధతిఁ గో
పాంధమతి నడ్డపడియె వ,సుంధర గ్రక్కదల సూతసూనుం డధిపా 295

వ. అప్పుడు. 296

ఆ. పదియు నేను నిశితబాణంబు లర్జును, డనిలనందనుండు శినివరుండు
మూఁడుమూఁడు మెఱుఁగుహాఁటితూపులు మేను,గాఁడ నేయ నొచ్చి కర్ణుఁ డలిగి.

క అఱువదియఱువదియమ్ముల, నెఱఁకులు నో నాడ నేసి నిలిపి తనరయం
బెఱిఁగించె మువ్వురకు న, త్తెఱఁ గద్భుతరసమువెల్లిఁ దేల్చె జనములన్. 298

1 వింతలు. 2 దనుట.

ఆ. నరుఁడు నూఱుతీవ్రశరముల నయోధ్యవరునితనువు గక్తవారిఁ దోఁప
నాతఁ డట్టినూఱులై పడరించె న, వ్వేగమునకు రోషవివశుఁ డగుచు. 299

క. ఆవిజయుఁడు గర్ణునివిలు, వావిరిఁ దునుమాడి విపులవక్షము నవబా
ణావిద్ధముసేసి యతని, జీవము గొనునట్టిఘనవిశిఖ మేసె వడిన్. 300

వ. అది యర్ధచంద్రసాయకంబున నశ్వత్థామ త్రుంచె నంతం గాంచనభాసితం బగు
శరాసనంబు గొని రాధేయుండు రయంబునఁ దీవ్రశరంబులు వరఁగింప నర్జు
నుండు నిలు నిలు కర్ణ యర్జును నెఱుంగవే యనుచు ననేక చండకాండంబులం
గప్పినఁ గర్ణుండు నిలు నిలు మర్జున కర్ణు నెఱుంగవే యనుచు నతని బహుపటు
ప్రదరంబులం బొదివె న ట్లయ్యిరువురు నొండొరుల కదృశ్యమూర్తు లై సుర
లద్రింపం బోరుచుండం గౌరవపతి తనవారి నెలుంగెత్తి కర్ణునకుఁ దోడ్పడుం
డని వనిచె నక్కొలందికిం గిరీటి గోపాటోపంబున. 301

మ. తురగవ్రాతముఁ గూల్చి సూతుతనువుం దున్మాడి విద్వేషిభీ
కరనారాచపరంపరానిహతి నంగం బార్తి నొందింప నా
తురుఁ డై కర్ణుఁడు దర్పహీనుఁ డగుచున్ ద్రోణాత్మజుం డెద్దియు యా
త్మరథస్థుండుగఁ జేసి యేసె విజయున్ మద్రేశుఁడుం దోడ్పడన్. 302

తే. కృపుఁడు వృషసేనుఁడును వారిగెడన కూడి,పార్థుతనువునఁ దూపులు వఱపిరట్లు
పొదువునలువురపిఱుఁదను బొంచిసింధు,వరుఁడు నిగిడించె నమ్ములు నరునిమీఁద.

క. గురుతనయప్రముఖరథిక, వరులభుజావిక్రమంబు వారించుచు ని
ర్భరరోషమునం బార్థుఁడు, శరంబు లతిమురి నిగిడ్చె సైంధవుమీఁదన్. 304

వ. ఆసమయంబున సుయోధనుండు సేనలకుం జేయివీచిన నొక్కుమ్మడిం గవ్వడిఁ
గదిసి వివిధహేతివ్రాతంబులు మేన నించినఁ గలంక లేక కడంగి. 305

శా. గాండీవంబుగుణంబు ఘోరరవ మాకాశంబునం బర్వ వే
దండస్యందనఘోటకంబులు మహోగ్రక్రూరపాతంబుల
ఖండీభూతములుఁ విదారితములు నభ్రగ్నంబులుం గా సము
ద్దండుం డై యడరం గలంగి పఱచెం దత్సైన్యసంతానముల్. 306

వ. ఇట్లు ప్రచండమూర్తి యై మధ్యందినమార్తాండుండునుంబోలె వెలింగి విశ్వ
చ్ఛుండు వియచ్చరుల కచ్చెరు వందించె వెండియు దొర లందఱు నొక్కటఁ
దఱుమ నతం డదల్చి యమ్ములవెల్లిం దేల్చి తెరల్చి దీప్తబాణపాతపూర్వకంబుగా
జయద్రథునకుం గవిసిన నమ్మహారథుండు. 307

క. పోవక హయకేతనగాం,డీవములం బార్థుమీఁద గడిందివడిఁ సై
న్యావళియు దేవతలు నా,నావిధములఁ బొగడ నాఁటె నారాచంబుల్. 308

క. విజయుం డతనివరాహ,ధ్వజమును సారథిశిరంబు ధర నొక్కట న

క్కజముగఁ బడ నేసిన నీప్రజ దామరపాకునీటిభంగిం దలఁకెన్. 309

క. ప్రాణములు గలుగునంతకుఁ, ద్రాణపరాయణత నీదురథికోత్తము ల
క్షీణజవమునఁ బ్రసారిత,బాణు లగుచు నతని కడ్డపడిరి నరేంద్రా. 310

వ. ఇవ్విధంబునఁ గృపాశ్వత్థామశల్యవృషసేనులు దెంపుసేసి సైంధవున కడ్డం బైనం జూచి యాసవ్యసాచి యతనిఁ దెగఁజూడ నెడ గానక యవుడు గఱిచుచుఁ బ్రొద్దు దిక్కు గనుంగొనినఁ గేశవుం డిట్లనియె. 311

ఆ. చక్కఁ[1]జలము పెనఁగఁ జన దింక నినుఁడు ప,శ్చిమధరాధరంబు సేరఁ బోయె
దీని కొకయుపాయ మేను గల్పించెద, దానఁజేసి కాని దాయ వడఁడు. 312

వ. అది యెయ్యది యంచేని. 313

క. ఇనమండలంబు మఱువడ, నొనరించెదఁ దమము పాండవోత్తమ యది గ్రుం
కిన చంద మైన సైంధవు,డును గౌరవయోధులుం గడుం బ్రమదమునన్. 314

వ. ప్రతిజ్ఞాభంగం బయ్యె ననికయ్యంబుకడంక దక్కి విచ్చలవిడి నొండొరుల మెచ్చుచుఁ బొంగి చెలంగుదు రప్పుడు నీవూనిక్కి దీర్చికొమ్మని పలికినం బగా క్రమంబు సవ్యాజం బయ్యె నని మనోవ్యథం జెందు సవ్యసాచిం గనుంగొనుచు నిమ్మాధవుండు మాయాతిమిరంబునఁ దిమిరవైరిం గప్పిన. 315

క. అది రవి గ్రుంకుటగాఁ గొని, మద మెసకం బెసఁగ నార్చి మనసైన్యంబుల్
వొదలెఁ దలయెత్తి హర్షా,స్పదమతి సింధుపతి యప్పుడు పడమరసూచెన్. 316

వ. తదవసరంబున. 317

ఆ. ఎలమిఁ దేరిమీఁద నిలుచుండి పడమ ర,త్రైత్తి చూచుచున్న యిద్దురాత్ము
మస్తకంబు దునుము మసలక యని యర్జు,నునకుఁ జూపె సైంధవుని మురారి. 318

ఆర్జునుఁడు సైంధవునితల దునుముట.

క. అతఁడు గని గంధమాల్యా,ర్చిత మై దొన మెఱయుచున్న శితశర ముగ్రో
ద్ధతి నేయ డేగ పులుఁగును,గతిఁ గొనుక్రియ నది వారించెగ్రక్కున శిరమున్.

వ. అప్పుడు సత్వరుం డై. 320

ఆ. శౌరి పార్థ పార్థ సైంధవుతల యిలఁ, బడిన నొప్ప దది నభంబునంద
నిలువఁ జేయు మేను నీ కెఱింగించెద, నత్తెఱంగు దెలియ ననిన నతఁడు. 321

క. పటుశరముల మీఁదికి డా,పటికిఁ బలపటికి నపరభాగమునకు ముం
దటికిఁ జదల నడపెఁ[2]సము,క్కటరయమున శిరముఁ గందుకక్రీడగతిన్. 322

వ. అట్టియెడ. 323

క. మాయపుఁజీకటి విరియుడుఁ, దోయజమిత్రుండు మగుడఁ దోఁచెఁ బ్రజకుఁ గో
పాయత్తు లై [3]బలంబులఁ, జేయం గలవారు గడఁగి [4]శితబాణములన్. 324

క. నరుఁ బొదివి రతఁడు వారల, యురవడి వివిధాస్త్రతతుల నుడుపుచు నింగిం

1 జాఁగి పెనఁగఁ. 2 నను,క్కట. 3 చలంబునఁ. 4 చేపారి వెసన్; చెడిపాళిపెసన్,

దిరుగ మును నడపుచుండెడు, శిరమును నేమఱక యుండెఁ బిత్రస్ఫురణన్. 325

వ. ఇట్లత్యాశ్చర్యకరణపరిణతభావుఁడీర్ష్యం డై విక్రమవిహారంబు సలుపుచుండి.

ఆ. దనుజవైరి యెంతదడ వింక నిలుపంగ, వలయు సింధురాజుతల నభమున
నెచట వైచువాఁడ నేమిటి కివ్విధ, మాచరింపవలసె ననిన నతఁడు. 327

వ. వినుము వృద్ధక్షత్త్రుం డనుసింధుదేశాధీశుండు సంతానకరణతపోవిశేషంబున నీ జయద్రథుం బడసె నితండు కుమారుం డై వర్తిల్లుసమయంబున నొక్కనాఁ డశరీరవాణి వీఁడు సంగ్రామంబున నేమఱి తలదానుమం బడునని యాదేశించిన నతం డెల్లవారును విన వీనిమస్తకంబు మహిం బడ నెవ్వఁ డేసె వానిశిరంబు శకలశతం బయ్యెడు మని తనతపంబుబలిమిం బలికి యతనిఁ బట్టంబు గట్టి వనంబునకు నియతుం డై యరిగె నట్లు గావున. 328

క. ఈతల పుడమిం బడ నీ, కాతనితోడమీఁద వైచునది యాపని వి
ఖ్యాతం బగుపాశుపతము, చేతన యగుఁ గాక యొంటఁ జెల్లునె మనకున్. 329

వ. ఆ వృద్ధక్షత్త్రుండు శమంతపంచకసమీపంబున నుండు నీ వమ్మహనీయాస్త్రంబు నాశ్రయింపు మనవుడు నర్జునుం డట్లకాక యని భక్తియుక్తంబుగా నియతమతిం దత్ప్రయోగం బాచరించిన నద్దివ్యసాధనంబు సాయకపరంపరాకారం బయి యాశరం బట గొని చని తదాశ్రమద్వారంబు సొచ్చునప్పు డజ్జనపతి జపయుక్తుం డై యుండ నమ్మహాస్త్రంబుమాహాత్మ్యంబున నమ్మస్తకం బతనితోడమీఁదఁ బడిన నతండు తదీయస్పర్శనంబున నెఱింగి దిగ్గన లేచుచుం ద్రోచిన నది భూతల పతితం బగుటయు. 330

తే. పగిలి యాతనితలనూఁ[1]పటీయ లయ్యె, శౌరి విజయుని నగ్గించె సకలభూత
ములు మహాద్భుతసమునమునిఁ గొనపుడు, సంహరించెనయ్యస్త్రమాసవ్యసాచి. 331

క. ఇవ్విధమున సైంధవుతలఁ, గవ్వడి యట నడపుశక్తి గనుఁగొని సేనల్
నివ్వెఱఁ గంది మనంబుల, క్రొవ్వడఁగెను దొరల కెల్ల గురువంశనిధీ 332

సీ. సైంధవుఘోరకబంధంబు దల యిలఁ బడునంతకును దేరిపైన నిలిచి
మఱికూలుటయును విస్మయము గావించె జూఁడఱి కట్లు పార్థుండు ప్రతినఁబూని
నీతనూభవులు గన్నీళ్లలు దొరఁగ నత్యంతశోకముఁ బొంది రచ్యుతుండు
నన్నరుండును బరమానందకందళితాత్ములై రత్తఱి ననిలసుతుండు

ఆ. నలిఁ జెలంగి సింహనాదంబు నేసిన, విని యుధిష్ఠిరుండు విజయుఁబొగ్కి-
నెఱయు నెఱఁగి హర్ష నిర్భరాకృతి యయ్యె, నుల్లసిల్లి రతనిదోధులెల్ల. 333

వ. అచ్చట నార్పులుఁ దూర్యనినదంబులుఁ జెలంగెఁ దద్బలంబులుఁ బరమప్రమో దంబునం బొందె ననిసంజయుండు సైంధవవధప్రకారంబు ధృతరాష్ట్రున కెఱిం

1 ద్రయ్య లయ్యె.

గించె నని చెప్పినఁ జి త్తంబు గొతుకాయ త్తం బగుచుండ నటమీఁదివృత్తాంతం
[1] బెఱిఁగింపు మనుటయు. 334

ఉ. బిందుచిదాత్మనాదమయపీఠ చతుష్కలసద్విహార ని
ష్పందిసుధాకృతీ పరమసౌఖ్య[2]విధాయక చిత్స్వరూప ని
ష్పందనిరంజనాస్ఖలితశాశ్వతనిర్మలవైభవా మహా
నందరసైక[3]తాత్మలయనక్రమ నిష్కల బోధపుష్కలా. 335

క. ఆస్తికచేతస్సహితా, కౌస్తుభరత్నాస్థిమాలికాశబలితవ
క్షస్థల సుమహితనిగమ,ప్రస్తవనీయప్రకాశ పరమోదారా. 336

మాలిని.—

శ్రుతిఫలరసభావస్తుత్యమూర్తీ నతార్తి
ప్రతిహనన నితాంతప్రౌఢహేలావినోదా
యితభువనవితానాహీన[4]నిర్వాహమోహా
వ్యతికరతిమిరప్రధ్వంసనాదీపరూపా. 337

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున ద్రోణపర్వంబునందుఁ
జతుర్థాశ్వాసము.

---

1 ము వివరింపు. 2 విధాయి తపస్స్వరూప. 3 తాంతలయ. 4 నిర్వాణమోహా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః

శ్రీమదాంధ్రమహాభారతము

ద్రోణపర్వము, పంచమాశ్వాసము.



ధామలసదపాంగ
వ్యాధూతప్రణతదురితవర్గ[1]నిరోహా
ద్బోధాత్మకదేహా జగ
దాధారవిహారనిపుణ హరిహరనాథా. 1

కృష్ణార్జునులు సల్లాపము లొనరించుచు ధర్మజుకడ కరుగుచుండుట.

వ దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లద్భుతోదారం బగునర
నారాయణులవిక్రమవిహారంబు విని వెఱఁ గంది యాంబికేయుండు సంజయు
దిక్కు మొగం బై. 2

క. ఇవ్విధమున సైంధవుఁ డా, కవ్వడిచేఁ బడినపిదపఁ గౌరవు లెట్లో
రవ్వార్త నెప్పు మనవుడు, నవ్విభునకు నాతఁ డిట్టు లనియె నరేంద్రా. 3

వ. అట్లు పాండవబలంబులు పొంగి కడంగి కుంభసంభవుమీఁదం గవిసి కయ్యంబు
సేసె నాసమయంబున నిక్కడ. 4

చ. కృపుఁడును ద్రౌణియుం గడఁగి క్రీడిపయిఁ శరవర్షముల్ మహో
గ్రప్రభసంబునం గురియఁగా నవి మాన్చి యతండు వారలం
గపితుఁడు గాకయుఁ విశిఖకోటుల నల్లన కప్పు పెల్లునం
గృపునిశరీర మెయ్య నొఱఁగె రుధిరచ్యుతి మూర్ఛ వచ్చినన్. 5

వ. ఇట్లు కృపాచార్యుండు రథంబుమీఁదం బడినఁ దత్సారథి దేరు దొలంగం దోలు
కొని పోయె నశ్వత్థామయు నోహటించి తొలంగెఁ దక్కటిరథికులు పైఁబెట్టం
జాలక యంతంత నిలిచి రంత శారద్వతుండు దనయమ్ముల మూర్ఛిల్లుట సూచి
సవ్యసాచి వగచె నప్పు డన్నరునిఁ గొఁగిలించుకొని నారాయణుం డిట్లనియె. 6

---

1 నిరీహ, ద్బోధాత్మక; నిరాసో, ద్బోధాత్మక; నిరోధా, బోధాత్మక.

క. కురుబలముఁ దొడరి గెలువఁగ, సురగణముల కైన నరిది శూరోత్తమ నీ
పురవడి గెలిచితి భాగ్యస్ఫురణంబును బాహుబలముఁ బొగడం దగదే. 7

క. ఆపృథ్వీక్షిత్ప్రతపము, వావిరి నోర్వంగ నీకు వచ్చినటుల వీ
రావహునిఁ గర్ణు నోర్వం, గా వచ్చినఁ గాదె నాకుఁ గడుఁ బ్రీతి యగున్. 8

చ. అనవుడు నాతఁ డి ట్లను మహాత్మ భవత్కరుణం బ్రతిజ్ఞ యే
ను నెఱవేఁ గంటిఁ బాండవమనోరథసిద్ధి భవద్దయాసమృ
ద్ధి నగుట వింతయే భవదధీసులకుఁ విజయంబు బ్రాఁతె నీ
పను పొనరించువార మట భారము నీయది గాదె [1]యెప్పుడున్. 9

తే. అనుడు సుద్గతమందస్మి తాస్యుఁ డగుచు, దనుజమర్దనుఁ డతనితో [2]ధర్మతనయుఁ
గానఁ బోవంగ వలయు భాస్కరుఁడు గ్రుంకు,చున్న వాఁడని పలికిన నన్నరుండు.

వ. అట్లు కాక యనుటయుఁ గదలి భీమసేనుండును సాత్యకియును యుధామన్యుం
డును నుత్తమౌజుండును సముచితసల్లాపంబులు [3]సేయుచుఁ దోనేతేర సాంద్ర
శోణితపూరసేకంబున ఘోరం బైనసంగ్రామతలంబునం జని చని శౌరి సవ్యసాచి
నాలోకించి. 11

చ. కరులు రథంబు లశ్వములు గాలుబలంబు చమూపతుల్ మహీ
శ్వరు లఖిలాస్త్రశస్త్రములు చామరముల్ గొడుగుల్ సిడంబు లా
భరణము లిత్తెఱంగునను బార్థ కడుం జెలువొందఁ జూడ సం
గరమహిఁ జిత్రవస్త్రమునఁ గప్పినచందముఁ దోఁచఁ జేయుచున్. 12

వ భవదీయబాహావిహారంబునుచారత్వం బి ట్లుండునే యని యగ్గించుచు నరిగి సమ
యోచితం బగుటయును బ్రతియోధులు లేచ్చవడి యు నికిం జేసియు సమరంబు
సాలించి తమరాక కెదురుచూచుచుం గూడికొని యున్న యుధిష్ఠిరాదుల
సమీపం బగుటయుం బొంచజన్యంబు పూరించినం బొండవాగ్రజుండు. 13

సైంధవుని సంహరించి కృష్ణార్జునులు వచ్చి ధర్మజునకు నమస్కరించుట.

తే రథముడిగి హర్షాశ్రులు గ్రమ్ముదేర, నెదురుకొనుటయు సంభ్రమమెసక మెసఁగఁ
బార్థుఁడును గేశవుండును బాదచారు,లై రయంబునఁ జని మ్రొక్కి రవ్విభునకు.

వ. ఇట్లు ప్రణమిల్లిన. 15

క. నరపతి యానందాశ్రులు, గరసరసిరుహాముల నొత్తి కను దనియఁగ న
య్యిరువురఁ జూచుచు మేనులు,గరుపాఱఁగఁ గ్రుచ్చి యొక్కకౌఁగిటఁ జేర్చెన్. 17

వ. ఇవ్విధంబున నాలింగనంబు సేసి యర్జునుతో నతం డి ట్లనియె. 17

క. చే నెత్తురు గా కుండం, గా నాసైంధవునిఁ జంపి క్రమ్మఱి మీరల్
రా నోచితి నాభాగ్యం, బేన పొగడునట్టి దయ్యె నీతని [4]కరుణన్. 18

---

1 యెయ్యెడన్. 2 మనము ధర్మ,తనయుఁ గానఁ బో వలవదే యినుఁడు గ్రుంకు. 3 సే
య సాంద్రశోణితపూరసిక్తం బైనసంగ్రామ. 4 కతనన్.

క. అని వాసుదేవుఁ జూపిన, విని యాతఁడు నీదుకోపవేగంబున ధ
ర్జసుఁ డాజయద్రథుఁడు వొలిసిన నెవ్వరి కెట్లు సేయఁ జెల్లదె యనినన్. 19

వ. అమ్మహీపతి యమ్మహాత్ము నుద్దేశించి 20

క. దేవాసురసంఘంబులు, నీ వలిగిన రూ పడంగు నీకూరిమి సౌ
ఖ్యావహ మఖలజగములకు, దేవ భవద్భక్తు లరుల఼ఁ దీర్చుట యరుదే. 21

వ. అని మఱియు ననేకప్రకారంబులం బ్రస్తుతించి భీష్మాదు లతనికతన మడియుట
యుగ్గడించి నీవు కోపించినట్లు వర్తించుటఁ గౌరవులు నెడిర కాఁ దలంచెద
ననుటయు నచ్యుతుం డాభూపాలు నాలోకించి ధర్మోత్కృష్టుండ వగునీకు
నరిష్టం బొచరించినవారికిఁ జెడకుండ వచ్చునే యనునెడ ననిలసుతుండును
సాత్యకియును దనువులఁ గ్రొత్తగంట్లు గొమరార నద్ధరణీపతిచరణంబులకుఁ
బ్రణతు లైన నతం డెత్తి కౌఁగిలించికొని వారలు కుంభసంభవకృతవర్మాదుల
సంరంభంబు మర్దించుట వేర్కొని యభినందించె యుథామన్యుండు నుత్త
మాజుండును దగిన తెఱంగునం గాంచినవారి నుచితవచనంబుల సంభావించెఁ
దదీయసైన్యంబెల్లను బ్రమోదభరితం బై కయ్యంబునకుం గాలు ద్రవ్వుచుండె
నాసమయంబున శోకవిస్తయవివశుం డగుచు దుర్యోధనుం డంతర్గతంబున. 22

ఉ. ద్రోణుఁడుఁ గర్ణుఁడుం గృపుఁడు ద్రోణసుతుండును నేల వాని నీ
ర్వాణుల కైనను జెనయవచ్చునె యెవ్వరు నాజిఁ గౌరవ
త్రాణపరాయణత్వమున దర్పము సూపఁగ లేమి దెల్ల మ
క్షీణపరాక్రమం డయినక్రీడికి నిక్కపుటల్క వచ్చినన్ 23

వ. అనుచు నుత్సాహరహితం బైనచిత్తం బుత్తలపడఁ గుంభసంభవుపాలికిం
బోయి పరులజయంబును దమవారు సమయుటయు నుగ్గడించి మఱియును. 24

సీ. బల్లిదుఁ డగుభీష్ముఁ బడ వైచి సోదరవర్గంబుఁ దాను ననర్గళముగఁ
గ్రాలెడు నేచి శిఖండి యింతకు మున్న పొలిసె నేడఱొహిణులు గిరీటి
చెత సైంధవుపాటు సెప్ప [1]జిట్టలు నాకుఁబూని యే తెంచి కాంభోజవిభుఁడు
జలసంభుఁడును సుదర్శనుఁడును లోనుగాఁ గలుగుభూపతులు పెక్కండ్రు నేఁడు

తే. గలనఁ గూలిరి వీరిలోకంబ రైన, నొండె బొంచాలబలమును బొండవులను
దండి నై తెగఁజూచిన నొండెఁగాక, యెట్లు వాయు నా కిందఱుఋణము సెపుమ. 25

క. నరుఁ డనుఁగుబంటు గావునఁ, బొరిగొనఁ జూర వీవు సూతపుత్రుఁ డొకఁడ మా
ర్తర మార్కొనియెడు నతనికి, వెరవును గఱతలును లేవు వీరుం డగుటన్. 26

వ. అతఁడునుం బోరి పోరి చేడ్పడి సైంధవుం గోలుపోయె ననవుడుఁ గటకటం
బడి యాచార్యుం డతని కిట్లనియె. 27

చ. నను మదిదూఁటువోవువచనంబుల నేటికి నిట్లు నొంప న

---

1 జెట్టలు.

ర్జునుని జయింప రామి పలుచోటులఁ జెప్పనె దేవకోటికై
నను నవిజయ్యు భీష్ముఁ బ్రథనంబున నాతఁడు సంపఁ గౌరవుల్
మన రని తోఁచె నాకు నభిమానముఁ గాచుట కై పెనంగెదన్. 28

ఆ శకునిచేతియడ్డసాళ్లులు నేఁడు గాం,డీవము క్తబహుపటిష్ఠబాణ
మూ ర్తిఁ గవిసి నీకు నా ర్తి యొనర్పంగ, [1]నాఁకగొనఁగ నెట్టులగుఁ గుమార. 29

క. భూరమణ విదురుఁ డమ్మెయి, వారింపఁగ నతులపుణ్యవతిఁ గృష్ణను మీ
వా రెల్లఁ జూడఁ బఱచిన, క్రూరప్రుఁబాపపుఫలంబు గుడుపక యున్నే. 30

క. ఆసభ నీవును మీదు,శ్శాసనుఁడును గర్ణుఁడును బ్రశ స్తచరిత్రో
ద్భాసితు లగుపాండవులకుఁ, జేసినకీ డెల్లభంగిఁ జెఱుపఁదె మిమ్మున్. 31

ఉ. అన్ని విధంబులం బఱిచియైనను నక్క-టికంబు లేక వా
రి న్నెఱి మాలి కానలఁ జరింపఁగఁ బంచినఁ బోయి వచ్చి య
య్యన్నయుఁ దమ్ములుం దమకు నయ్యసగం బిల వేఁడి కాన కి
ట్లున్నను వారి మార్కొ-నుట కోర్చితి నే నొక బ్రాహ్మణుండనే. 32

క. నీవును నచ్చటఁ బన్నిన, నీవారును సైంధవుని ననిం బడ కుండం
గావఁగఁ జాలర యేనును, నీవాఁడన కానె యేల నిందింపంగన్. 33

వ. అని నీడ నాడి వెండియు. 34

క. పాంచాలురుఁ బాండవులు ను,దంచితగర్వమున ననికిఁ దఱిమి యొడలు మం
డించుచు నుండఁగ ని ట్లుడి,కించెద వొకవలన నీవుఁ గీడుపలుకులన్. 35

ద్రోణుఁడు పాంచాలురఁ జంపక కవచంబు విడువ నని ప్రతిజ్ఞ సేయుట.

వ. అని పగతురయుత్సాహం బుపన్యసించి. 36

క. పలుకులఁ బనిలే దీరే, తలపెట్టక పోరువా రుదగ్రత నేనుం
జలము మెఱయఁ బాంచాలురఁ, బొలియింపక కత్తళంబు పుచ్చ నరేంద్రా. 37

క. కావున మనసైన్యంబులు, సేవ సెడక సంగరంబు సేయునటులుగా
నీ వుత్సహించి నిజబా,హావిభవము సూపు శక్తి కనురూపముగాన్. 38

వ. అని తెంపు సేసి. 39

క. భూసురభక్తియు వృద్ధో,పాసనముం గలిగి ధర్మపథవర్తనని
ర్వ్యాసక్తుఁడ వగు మనఘూ, నాసుతు బోధింపు వగపునకుఁ జొరకుండన్. 40

వ. నాచేతఁ దెగనిపాంచాలురు గలిగి రేనియు వారిం బో నీక పొదివి తెగఁజూచు
నది యని చెప్పుము. 41

క. అని పలికి గాఢనిశ్చయ,మున వదనం బెలమిఁ బొంద మును [2]కలఁగిననీ
మొనలెల్ల నొక్క-మొగముగ, నొనరిచి తలకొలిపె భూసురోత్తముఁ డనికిన్.

---

1 నాఁక గొలుప నెట్టు లగుఁ గుమార; మాన్ప నెట్టులగుఁ గుమార నాకు. 2 కలఁగి కలం, గని మొన లొక్క- మొగముగా.

వ. అట్లాచార్యుండు పురికొల్పినం గౌరవపతి సమరసముత్సాహరహితం బగు మనంబుతో సూతనందనుఁ జేర నరిగి యి ట్లనియె. 43

క. అరుల కభేద్యం బగునప్పరుసున బలుమోహరంబు వన్నించి తుదిం
జొర విడిచెఁ గాని గురుఁ డన్నరు నాఁగఁడ యతఁడు గీడు నాకుం జూడన్. 44

క. ఒకఁ డట్లు సొచ్చి భూప,ప్రకరంబులఁ గూల్చి సింధురాజుఁ దునిమె నె
ట్లొకో యతనికడిమి కుంభజు,నికి వారింపంగ రామి నిక్కం బరయన్. 45

క. తనమాట నమ్మి సైంధవు, మొనకుం దెచ్చితిమి గాక మున్నెఱిఁగిన నా
తని నింటఁ జెట్టి వత్తుము,మనసేనయు నివ్విధమున మడియక యుండున్. 46

క. మన మెంతసెట్టలమొ ఫల్గునుపై నాతనికి నంత గూర్మి గలిగె నే
మనఁ గల దింక నతనిఁ గొని, యని సేయుదమనుట కార్యమగునే మనకున్. 47

చ. అన విని కర్ణుఁ డి ట్లనియె నగ్గురు దూఱఁగ నేల యాతఁ డో
పినటుల పోరుఁ గాక నపబీరము లావును నెక్కు డైన వా
ని నుడుప వచ్చునే విధియ నేర్చు విషం బిడి యిల్లు గాల్చి కా
ననమున కేఁగఁ జేసి యొక నాశముఁ గంటిమె గొంతిసంతతిన్. 48

క. కావున మనసైంధవునిన్, దైవము లెఁగటూర్చె వంతఁ దలరి మనమునం
జేవ సెడ నేల పోరం,గా విధి [1]పంచినటు లయ్యెఁ గడఁగన వలయున్. 49

క. అనునెడఁ బాండవసేనలు, మొనసి కదియ నడచె నీదుమొనలుం దగ మా
ర్కొనియె నిటులుభయబలములు, ననిమిషులకు వేడ్క వుట్టునట్లుగఁదాఁకెన్ 50

క. తురగము తురగముఁ గరి కరి, నరుఁడు నరుఁడు దేరు తేరు నలిఁ దాఁకినయ
ప్పరుసఁదన మేమి సెప్పుదుఁ, బొరి మిడుఁగుఱు లెగసి కైదువుల పొడి రాలెన్.

వ. అట్టియెడ నీరొడుకు సైంధవునిచావునకు దుఃఖితుం డగుటఁ బ్రాణంబులదెస నిరపేక్షుం డయి కడంగినం గని ద్రోణకృపకర్ణులు వారింపం ద్రోచి తలకడచి దర్పప్రచండగతిం బాండవసైన్యంబు సొచ్చి నిశితవివిధవిశిఖపరంపరలు పరఁ గించినఁ జతురంగంబులయంగంబులు ధరం దొరఁగి చిక్కువడి మదకలమాతంగంబు గలంచినకమలాకరంబుచందం బయ్యె నప్పు డందుఁ జేయం గలబలు మగ లెల్ల నొక్కమొగిం గవిసి యమ్మహీపతిం బొదివిన నతండు భీమసేనుఁ బది బాణంబులను నకులసహదేవద్రుపదవిరాటద్రౌపదేయుల మూఁడుమూఁడు మార్గణంబులను శిఖండిని నూటను ధృష్టద్యుమ్నుఁ డెబ్బదింటను ధర్మపుత్రసాత్యకుల నైదైదమ్ములను ఘటోత్కచు నఱువదినాలుగింటను నొప్పించి కేకయచేది ప్రముఖయోధవరుల ననేకసాయకంబుల చెట్టువఱిచి సింహనాదంబు నేసిన. 52

క. ఆధర్మనందనుఁడు స,క్రోధాత్ముం డగుచు నేసెఁ గోదండము ను
ద్ధ ధరఁ దొరఁగఁగ నాతఁ డ,బోధంబునఁ దేరిమీఁదఁ బొలుపతి వ్రాలెన్. 53

---

1 ఱొట్టు పంచె నట్లు గడఁగన; ఱొట్లు ..గడపఁగ.

తే. ఇట్లు మూర్ఛిల్లుటయుఁ గౌరవేశ్వరుండు, సచ్చెననియెడు నెలుఁగులు శంఖకాహ
ళారవంబులు సెలఁగఁ బ్రియంబు నొందె,వారిబలములు ద్రోణుఁ డేపారి కదిసె
వ. అంత. 55

క. తెలివొంది యుధిష్ఠిర నిలు,నిలు మని రభసమునఁ దాఁకు సీసుతుఁగని యా
బల మేచిన నీబలముం, బెలుచ నిగుడ నప్పుడు రణము భీషణ మయ్యెన్. 56

వ. అనిన విని ధృతరాష్ట్రుం డట్టియెడ నాచార్యుం డెవ్విధంబున నరివధంబు నేసె
నిందలియందలిచేయంగలసైనికోత్తము లెత్తెఱంగునం బెనంగిరి చెప్పు మన
వుడు సంజయుం డి ట్లను న ట్లుభయబలంబులుఁ బురికొని పోరుచు నుద్దండ
రయంబు మెఱసి యుధిష్ఠిరప్రముఖపాండవులును శైనేయాదియాదవులును
ద్రుపదప్రభృతిపాంచాలురును విరాటపురస్సరమాత్స్యులును గుమారవర్ధంబును
మఱియు ననేకదండనాయకులును సాయకాసారంబు పరఁగించుచు భారద్వాజు
పై నడరిన నతం డత్యుదీర్ణుం డయి కర్ణుండు మొదలుగాఁ గలబలుమగ లిరు
గెలంకుల సంరంభంబునం దఱుమ విజృంభించె నయ్యవసరంబున నెగసినధరణీ
పరాగంబు జనంబులచూడ్కులు నిగుడ నీక యుండె నాలోనన శుండాలసుభట
ఘోటకంబులయంగంబులం గ్రమ్మెదెంచురుధిరం బది యడంచిన నమ్మొనల
కడంక రెట్టించె నప్పుడు కౌరవులదిక్కున ఘూకసృగాలరవంబులు సెలంగ వా
రది సరకునేయక సమరోన్మత్తు లై నెత్తురుఁటేఱులు వాఱఁ గేలి సలిపి రాసమ
యంబునఁ గేకయరథికులును ధృష్టద్యుమ్ను తనయులును లోనగువారిం బెక్కుం
డ్ర సక్కుంభసంభవుండు నుఱిపియు మఱియుఁ బలువురఁ బఱిపియుఁ గడిమి
నెఱసం బ్రతాపశీలుం డగుశిబి సాహసరసికుం డై. 57

క. ఉరవడిఁ దాఁకుటయును బది,శరము లతనిమేనఁ గ్రుచ్చె సాయకగురుఁ డ
చ్చెరు వగుమగఁటిమి నతఁ డు,ద్ధురుఁ డై తత్సూతుశిరము ద్రుంచెం బెలుచన్.58

తే. త్రుంచి తోడన ముప్పది తూపు లతని
యొడల నాఁటుడు హయములమెడలు సూతు
గళము నజ్జనపతికుత్తుకయును దునిమె
ఘోరభల్లప్రపట్కమ్మునఁ గుంభభవుఁడు. 59

వ. అప్పుడు. 60

తే. భానుమంతునిఁ జంపినపగ మనమునఁ, బెట్టికొని యుండి యాతనిపట్టి భీమ
సేనుపై వడిఁ గాలింగసేనతోడఁ, గవిసి నారాచధారలఁ గప్పి యొప్పె 61

క. కినిసి బకపర్ధనుఁడు వెసఁ, దనయరదము వానితేరు దాఁక బఱిపి యా
తనిమీఁద నుఱికి క్రుమ్మెం, గనుకని నెంపలపొడి సెదరఁ గాలం గేలన్. 62

భీమసేనుఁడు దుర్మదదుష్కర్ణులం జంపుట.

వ. ఆమ్మహోగ్రసముద్ధతిం జూచి పాంచాలసైనికులు సింహనాదంబులు సేసిన

సహింపక సూతసుతుండును దత్సోదరులును నవ్వీరుం బొదివిన నతం డద్భు తంబుగా [1]ద్రుమునరదంబుమీఁదికి లంఘించి వానిఁ బిడికిటిపోటునఁ జావం బొడిచి జయరాతునిపైఁ గవిసి యాతని నతనిసూతునిఁ గాళ్లు లిరుగేలం బట్టి [2]బెట్టిలపై వ్రేసి గతాసులం జేసిన నలిగి కర్ణుండు శక్తి నైవ మలంగి వెరవున నొడిసి కొని దానిని యవ్వడముడి యతనిపై వైచినం గని గాంధారమహీపల్లభుండు భల్లంబున నడుమన నఱకె నంతఁ గురుకుమారు లమ్మారుతిం జుట్టు ముట్టి [3]విశిఖంబులు నిగిడించినం గోపించి దుర్మదునితేరి కురవడించి తురంగంబులం బొరివుచ్చి సారథిం జదిపిన నాతుండు దుష్కర్ణస్యందనం బెక్కి నయ్యిరువురు నప్పాండుతనయయుతనువున మెఱుంగుటమ్ములు గిఱిగొలుపం గిట్టి యారథంబు గూల నవలీలం దన్ని దుర్యోధనదౌర్జనికృపకృతవర్మకర్ణశల్యబాహ్లికులు సూచుచుండ నక్కుమారుల నిద్దఱం గాల నొక్కనిం గేల నొక్కనింగా సమయించె నివ్విధం బునం బిత్రవధవిహారంబున విజృంభించునాభీమసేనుం జూచి రుద్రుండు రభసో ద్రేకంబునం బొండవేయులకుఁ దోడ్పడం జనుదెంచెం గాక మానవు లిట్టివారునుం గలరే యనుచు నీవారెల్లను వెఱచఱచి యిద్ద ఱొక్క తెరువునం బోక పఱచి రక్కుమారకంఠీరవుం డుక్కునం దమసేనదిక్కు సూచి యెట్టివిరిదామ రలం దెగడుకన్నులం గౌంతేయాగ్రజు నుపలక్షించి కేలు మొగిచి ఫాలంబునం జేర్చునప్పుడు తన్మూర్తి నతండును నకులసహదేవ ద్రుపదవిరాటులును దేఱి చూడ శంకించి మాఱుమొగంబులతో నగ్గించి రాసమయంబున. 63

క కడువడి గుడుఁ డనిలజుపై, నడరిన రాధాతసూభవాదులు దో డై
కడఁగుటయుఁ గనుంగొని నీ,కొడుకుగమిఁదఁగదిసె నుదితకోపస్ఫురణన్. 64

తే. వారుఁ దలపడి పోరిరి దారుణముగ, ధర్మసుతుఁడును గవలు నుద్దండవృత్తిఁ
దఱుమ ద్రుపదవిరాటసాత్యకులుమఱియుఁ, జేయఁగలయట్టిమేదినీనాయకులును.

వ. అయ్యవసరంబున సోమదత్తుండు దనకు సాత్యకి సన్నిహితుం డగుటయు నతని తో ని ట్లనుఁ బ్రాయోపవిష్టుం డగుభూరిశ్రవుఁ జంపి తది బోయచందంబు గాక రాజధర్మం బగునే యీరేయి నీవు నాచేత బ్రదికిపోవువాఁడవే యని పలికి సింహనాదంబు నేసి శంఖంబు వూరించిన నాశై నేయుండు భూరిశ్రవుండు సచ్చుట యొప్పదేని ని న్నొ ప్పెడునట్లు సం పెద నిట్లు రమ్ము శలునిచా వొప్పు నొప్ప దని యుగ్గడింప వది యేమి నీ కెట్లయినం గాని కా దని భంగించె ని త్తెఱంగున నొండొరుల నో నాడి యేటు లాడం దొడంగి రప్పుడు నీకొడుకు భూటక స్యందనసందోహసమేతంబుగా నక్కొఱవునకుం దోడ్పడియె శకునియుఁ దన బలంబునుం దానును నాతనిం గూడుకొనియె నవ్విధంబునం బలువు రొక్కనిపైఁ గవిసినం గని ధృష్టద్యుమ్నుండు భూరిసైన్యసమేతుం డై వారల నెదుర్కొనినం

1 ద్రుమునరదంబు. 2 బెట్టిలతో నేసి; బెట్టిల వ్రేసి. 3 విశిఖశిఖులఁ గోపించి; గుప్పిన విశిఖం బులు గుప్పించినం గోపించి.

బోరు ఘోరం బయ్యె నట్టియెడ. 66

తే. సోమదత్తుండు తొమ్మిది సునిశితాస్త్రములఁ శినిప్రభు నేసిన నలిగి యతఁడు
నతని[1]నన్నియమ్ములనమార్చితునిఁజేయ, రథముదొలఁగంగఁదోలెసారథి గలంగి.

మ. కని ద్రోణాత్మజుఁ డేచి సాత్యకిభుజాగర్వంబు మాన్పింతుఁ బొ
మ్మని పోఁ బో నడుమఁ ఘటోత్కచుఁడు ఘోరాకారదైత్యవ్రజం
బును దానుం బటుభంగిఁ దాఁకుటయు నీపుత్రుండుఁ గర్ణుండుఁ ద
క్కినవారుఁ [2]వెఱ వానిచోడియనికిం గ్రేడించి పర్వీశ్వరా. 68

వ. ఇట్లు సంధ్యాసమయసంవర్ధితబలుం డగునవ్వారగీర్వాణునికోల్తల కోర్వక మేటిమగ లెల్లం దొలంగిన. 69

క. గురుసుతుఁ డొక్కఁడుండును సుస్థిరుఁ డై తద్బాణనిహతిఁ దెరలక యతిని
ష్ఠురనారాచంబులు పది, యురమున నాఁటింప దానవోత్తముఁ డలుకన్. 70

క. వడిఁ జక్రంబున వైచిన, నడుమన గురునందనుండు నఱకెం బుణ్యాం
బెడలిన నరుసంకల్పము,చడువున నది వమ్ము గాఁగ వసుధాధీశా. 71

అంజనపర్వం డశ్వత్థామతో యుద్ధంబు సేసి చచ్చుట.

వ. అప్పు డద్దనుజునితనయుం డంజనపర్వం డశ్వత్థామం దలపడి బలుతూపులం బొది విన దెదరక యతం డయ్యసురవీరునివిల్లు ద్రుంచి విరథుం జేయుటయు వాఁడు కరవాలంబు గొనినం దునిమె గద వైచినం దుమురు సేసె నింగి కెగసి మ్రోఁ గుచుం బాషాణవర్షంబు గురియ నదియును వారించి యమ్మాయావిమేన మేఘుంబున గిఱిగొనుతరణికిరణంబులం గ్రేణిసేయుపటుబాణంబుల నిగిడించె మగిడి యొడురథంబున నరుదెంచినఁ దలద్రెంచె నిట్లు గురుపుత్రుండు వానిం బరిమార్చి పేర్చి పాండవబలంబులఁ బరిమార్పం దొడంగినం గని కడంగి హిడిం బానందనుండు నిలు నిలు నాబారిం బడి యెందుఁ బో వచ్చు ననవుడు నారథికుం డతని నవలోకించి. 72

ఆ. వలదు రన్న పిన్నవాఁడవు దండ్రి నే, నకట నిన్నుఁ జూచి [3]యలుగ రాదు
పెనఁగు మొరులతోడ ననవుడుఁ బుత్రశో,కాభితప్తుఁ డైన యతఁడు గనలి. 73

క. ఎక్కడితండ్రివి నీ వే, నక్కాంతేయులకుఁ గొడుకవై పగతురపే
రుక్కు సహింతునె తనయుం, గ్రక్కించెద నిపుడ పట్టి కండలు దిందున్. 74

క. [4]అని పలికి యిరుసులంతలు, సునిశితబాణమ్ము లేయుచుం దటిమిన ద్రో
ణునికొడుకు వాని నన్నటిఁ, దునుమ నసుర మాయఁ బెఱిగి దుర్దాంతగతిన్ 75

క. గిరియై పఱతేర నశని, శరమును మేఘుత్వ మొంది సాయకవృష్టిం
గురిసినఁ బవనాస్త్రంబును, బరువడి నిగిడించి గురునిపట్టి దెరల్చెన్. 76

సీ. హైడింబుఁ డల్లి యుగ్రాకృతిఁ గవిసిన దనుజగణంబు మాతంగతురగ

1 బదిసాయకముల మార్చి. 2 బెఱవారితోడి. 3 యలుక. 4 ఆని పలుఱుసు దానవపతి.

రథనివహంబుతో రారాజు మొన నెల్ల [1]నొక్కెత్తుగాఁ బ్రేల్చి యురవడింప
నన్నరనాథుండు విన్నఁబోయిన గురు తనయుండు నీకు నీయనికి నేమి
పని నీవు సంభ్రమింపకుము దానవుల నక్కడిమానవులను వ్రేల్మిడి నడంతు

ఆ. ననిన సంతసిల్లి యతఁడు సౌబలుఁ జూచి, వీరె ద్రౌణిబాణదారితాంగు
లైరి పాండుసుతులు దేరిగములతోడ, సత్వరముగ నరిగి జయము గొనుము. 77

వ. అని యవ్వలను సూపి కృపకృతవర్మకర్ణవృషసేనులను దుశ్శాసనప్రముఖు లైన
కొందఱు దమ్ములను నిరూపించి వీరును నీవును గూడుకొని కవిఁయుం డని పని
చిన నతండును బింకంబుతోడం బోయె నశ్వత్థామభీమనందనులసంగ్రామంబు
భీమం బయ్యె నట్టియెడ నాఘటోత్కచుండు. 78

మ. పటుబాణాహతి ద్రౌణియంగము చలింపంజేసి తచ్చాప ము
త్కటవేగంబునఁ ద్రుంచినం గినిసి యాతం డొండువిల్లెత్తి యు
ద్భటబాహాబలశౌర్యముల్ నెఱపె నాదైత్యుండు సైన్యంబు నొ
చ్చుటయుం జచ్చుటయున్ మహీపతికి మెచ్చుం బ్రీతియుం జేయఁగాన్. 79

వ. ఖిట్లసురబలంబు నశ్వత్థామ సించి చెండాడం బొండవబలంబులు దర్పం బెది
మార్పెట్ట లేక చూచు చుండ నుద్దండపరాక్రముం డగునాఘటోత్కచుండు
దర్పంబున నెక్కి కెక్కటి తలపడి పరిఘుంబున వైచినం బట్టుకొని యతండు దానిన
యద్దానవుపై వైచుటయు వాఁడు దొలంగ నుఱికి ద్రుపదనందనస్యందనంబున
కుం బోయె నయ్యుగ్రసాధనం బతనితురంగసారథిరథంబుల రూపడంచిన. 80

ఆ ఒక్కతేరిమీఁద నుండి ధృష్టద్యుమ్ను, భీమసేనసుతులు పెనఁగి రస్త్ర
గురుతనూజు వీక్ష డెరలక యంత నుద్దామసేనతోడ భీముఁ డడరె. 81

వ. అప్పు డశ్వత్థామ నవ్వుచు నమ్మువ్వురం గ్రొవ్వి నేసి భాసమానమార్గణంబులు
నిగిడించిన. 82

మ. భటగాత్రంబుల ఘోటకాంగముల శుంభత్కుంభికాయంబులం
జటులస్యందనఖండసంచయముల సంగ్రామరంగంబు గ
ప్పుట చూడఁ వెఱఁ గయ్యె నబ్బలములుం బో [2]కేచి క్రమ్మంగ నె
త్తుటఁ దేల్చెం బొరిమార్చె నాతఁ డడరం ద్రుంచెఁ మథించెం గడున్. 83

వ. ఇట్లేకాక్షౌహిణీబలక్షయం బొప్పాదించి యాతపత్రశతపత్త్రంబును జామరమరా
ళంబును గేశశైవాలంబు నాయుధమీనంబును మాంసమేదోమస్తిష్కపంకం
బును రక్తజలోద్రిక్తంబును నగునదీప్రవాహంబు నుత్పాదించె నప్పుడు దర్పం
బున సురథుండును శత్రుంజయుండును బలానీకుండును జయానీకుండును జయుం
డును బృషధ్వుండును జంద్రసేనుండును జండరయంబునం గదిసి బాణంబులు
వరఁగించిన నప్పాంచాలకుమారుల సమానుషవిక్రమంబున సమయించినం

1 నువ్వొత్తుగాఁ బ్రేల్చి; నువ్వొత్తుగాఁగాని. 2 కేచినం బేర్మి నె, త్తుటఁ.

గోపించి కుంతిభోజతనూజు లొక్కపెట్ట పదుమువ్వు రతనిం బొడివినఁ బదు మూఁడుమేటితూపులం గీటడంచి కెకలి జముచందంబున గర్జిల్లి ఘటోత్కచుం గాలదండంబుఁ బోనికోలం దేరిపైఁ ద్రెళ్లి మూర్ఛిల్ల నేసిన నోసరిల నయ్యెర దంబుఁ దోఁడన ధృష్టద్యుమ్నుండు గొనివోపుటయుఁ బొంగి సింగంబుచాడ్పున గర్జిల్లిన నిర్జరు లగ్గురునందను నగ్గించి రంతయుం గనుంగొని. 84

ఆ. పాండవాగ్రజుండు పవనాత్మజునిఁ గూడి, తఱిమి సాత్యకియును దాను గవిసె
నంత మూర్ఛ దేఱి హైడింబుఁ డొక్కతే, రనువు గాఁగఁ జేసికొని కడంగె 85

వ. తోడన ధృష్టద్యుమ్నుండును బరవసంబు నేసిను దత్సైన్యంబు లొక్కమొగిన మొనయుటయును మనమూఁకలును సోమదత్తబాహ్లికపురస్సరంబుగా నురవడించిన సందడికయ్యం బయ్యె నందు సంజచీఁకటి చూపునకుఁ జొరవ యీకున్నను సైనికనికరవివిధాభరణమణికిరణకలాపంబులుఁ జర్మవర్మాతపత్ర కేతుకీలితరత్న రశ్మిజాలంబులు నాలోకనంబు నాపాదించె న ట్టిరువాగును గలయ చెరసి పోరునప్పుడు. 86

భీమసేనునిచేత బాహ్లికుఁడు సచ్చుట.

క. శినివరుఁడు సోమదత్తుడుఁ, బెనఁగఁగఁగ దోడ్పడియె వచ్చి భీముఁడు గడఁకం
దనమఱఁదికి నక్కొఱవుఁ, డెనయే యని బిరుదు [1]వాడి యేడ్తెఱ నొంచెన్. 87

వ. అట్టియెడ. 88

క. అనలశిఖవోనినారస,మున సాత్యకి యేయునెడను ముద్గరమున భీ
మునికొడుకు వైచె రెంటం, దనువున నొవ్వఁడరి సోమదత్తుఁడు సోలన్. 89

చ. తనయుఁడు మూర్ఛవోయిన సుదగ్రత బాహ్లికుఁ డచ్యుతానుజ
[2]న్మిని దలపడ్డ నాతనికి మించి వృకోదరుఁ డన్న రేంద్రు నే
సిన నతఁ డుగ్రశక్తి [3]వయిచెఁ మెయి నాఁటుడు సొలి యంతలో
నన తెలి వొంది ముద్గరమునం బవనాత్మజుఁ డేచి వైచినన్. 90

క. తల వ్రయ్య లైన నిష్ఠుర,కులిశగతిం బగిలి కూలుకులపర్వతముం
దలఁపించుచుఁ గురుపృద్ధుం, డిలఁ గూలెం బ్రతిబలంబు లేపారంగాన్. 91

వ. అయ్యవసరంబున దశరథసుతసన్నిభం బగుభవత్కుమారదశకం బాకిమ్మిరవైరిం బొదువుటయు దశనిశితబాణంబులం బ్రాణంబులుగొనియెఁ గర్ణానుజుం డగువృక రథుండు గడంగి వచ్చినం బొరివుచ్చె సౌబలసోదరులు పన్నిరువురు బరవసంబు నేసినం బడ నేసె నిట్లు పరాక్రమంబునం బేర్చినభీమసేనుమీఁద శూరసేనవసాతి మాళవత్రిగర్తబాహ్లికప్రముఖంబు లగుదేశంబులబలంబులు బలువిడిం గవిసినం గని కౌంతేయాగ్రజుండు సైన్యసంతానసమేతంబుగా నురవడించి భుజాటోపంబు సూపిన నవి మడిసియుఁ జడిసియుఁ జిక్కువడియు నుక్కుమడిగియు వెఱంగుపడి

1 ఁవాడి...నొర్చెన్. 2 న్మునిం...మించి వృకో. 3 ఁగొని చెచ్చెర; మెయిఁ జేఁగొని.

చూచుచుండ నాచార్యుని దురోధనుండు పురికొల్పిన నతం డుత్సాహ దీప్తుం డై యాథర్వతనయుఁ దాఁకి వాయవ్యమ్యవారుణాగ్నేయత్వాష్ట్ర సావిత్రంబు లగుసాయకంబులు వరుస నేయ నయ్యైయస్త్రంబుల నవ్విభుండు ప్రత్యస్త్రంబుల వారించిన నతం డైంద్రాస్త్రంబున నిజప్రతిజ్ఞ నెఱపం జూచిన నదియు నట్లు యడంగుటయుం గోపించి సకలభూతభయంకరం బగుబ్రహ్మాస్త్రంబు ప్రయోగించిన నమ్మహీపతియు నమ్మహనీయాస్త్రంబునన సమయించె నంత ధృష్ట ద్యుమ్నుం డతని కడ్డపడిన నారథికుతోడియనికిం గ్రేడించి కుంభసంభవుండు. 92

చ. ద్రుపదునిసేనపై నడరి తోలినఁ జూచి వృకోదరుండు దే
వపతిసుతుండుఁ దాఁకి యనివారణ నగ్గురు నొంప నేచి యు
గ్రపువడి మాత్స్యకేకయముఖం బగుపాండవసైన్య మొక్కఁ బె
ట్ట పరఁగి నీబలంబులకడంక యడంచి మదించి వేర్చినన్. 93

వ. కనుంగొని కౌరవేశ్వరుండు కర్ణుని కిట్లనియె. 94

క. పాండవపాంచాలాదులు, గండు మిగిలి చెట్టు దఱుమఁ గౌరవబల మొం
డొండ కలంగెడు నీదగు, దండితనము సూపి కావఁ దగుతఱి వచ్చెన్. 95

వ. అనవుడు. 96

శా. చంపం జాలుదు నే నొకండఁట భుజాశక్తిఁ నరుఁ వెండి మ
ర్దింపం జుల్కఁన భీమముఖ్యుల భవత్తేజంబు రాజ్యంబుఁ బా
లింపం బూనినయేను గల్గఁగ రిపు ల్జృంభింతు రే చూడు నా
తెంపుం బెంపును నంచుఁ గర్ణుఁడు మహోదీర్ణాకృతిం బొల్చినన్. 97

కృపాచార్యుండు కర్ణు ననునయించుట.

వ. కనుంగొని కృపాచార్యుం డలంతినవ్వుతోఁ నతని కిట్లనియె. 98

చ. అగు నగు మేలుమేలు మనుజాధిపుఁడుఁ మహిఁ యేలుమాటల
న్మగఁటిమి యిమ్మెయిఁ నెఱపినం జెడుఁ బొండుతనూజకోటియుం
దగు మును ఘోషయాత్రను బదంపడి గోగ్రహణంబునందుఁ బే
రుగొనిననీకు ని ట్లనుట [1]క్రొవ్వులు దక్కుము సాలు నిన్నియున్. 99

వ. అని వెండియు. 100

క. నిన్నును బొండుతనూజుల, నెన్నండును బోర జూచి యెఱుఁగనివారిం
గన్నట్లు వలుక నేటికి, [2]నిన్ని సెనఁటిరజ్జు లనికి నివి దోడ్పడునే. 101

క. క్రీడికి మును మన మందఱు, నోడు టెఱుఁగు దన్నలును ఘటోత్కచుఁడుఁ దగం
దోడుపడ బంధునృపతులుఁ, గూడి నడవ మనకు గెలుపుగొన నెట్లు లగున్. 102

చ. అనవుడుఁ గర్ణుఁ డి ట్లనియె నాడినయంతయుఁ జేయఁ జాలుబం
టున కెటు లన్న నే మగుఁ గడుం బెలుచఁ మును మ్రొగసి కాదె పృ

1 క్రొవ్వులు వలఁకు. 2 నెన్నఁగ నీరజ్జు లనికి.

ష్టి నిగుడఁజేయు నంబుదము సెల్లదు నీపలు కింతవట్టు సై
పన తగు నింక నే మనినఁ బొ॥డ నాలుక గోయుదుం జుమీ. 103

వ. అని పలికి మఱేయును. 104

క. నరు నద్దెసఁ గలవారిని, గురుబల ముబ్బు సెడఁ [1]బొగడి కొఱకొఱఁగాఁగఁ
గురుని గురుతనయు మద్రే,శ్వరు నను నేమిటికిఁ గానివారిం జేయన్. 105

క. అని మామఁ బలుకుపలుకులు, విని యశ్వత్థామ క్రోధవివశుం డయి గ్ర
క్కున వాలు వెఱికికొని క,ర్ణునిదెసకుం గవియ భూవరుం డెడ సొచ్చెన్. 106

ఆ. నృపతితోడఁ గూడి కృపుఁడును నెడ సొచ్చె,వార లతనిఁ బట్టి వలదు రోష
ముడుగ వలయు ననిన సుగ్రత నాతఁడు, పెనఁగఁ గర్ణుఁ డిట్టు లనియెఁ గనలి.

క. విడు విడు మాతం డిమ్మెయి, నడిచిపడఁగ నేల పట్టె దవనీశ్వర నీ
వుడిపెడు లెఱుఁగున నాబిసు, దుడుగునె నాచేయి దాఁకి యుడిగినభంగిన్. 108

క. అనుడుఁ గృపాచార్యుం డి,జ్జనపతికిం గాఁగ నేను సైరించిన నే
మని పలికితేని నీకుం, జనియెం బొమ్మింక వలదు సంభ్రమ మనియెన్. 109

వ. అప్పు డక్కురుపతి గురుపుత్రు నుద్దేశించి. 110

క. గురుఁడును నీవును మద్రే,శ్వరుఁడును గర్ణుండుఁ గృపుఁడు సౌబలుఁడు ననుఁ
ధర యేలింపఁగ నున్నా,రరు మీకుం దగునె సంగరములోఁ గలఁగన్. 111

క. ఈమియింపు మనుడు నతఁ డురు,శ్రమ మొందినఁ గర్ణుఁడుం బ్రశాంతుం డై వి
క్రమకేలి సలుపఁ బ్రతిసై,న్యముదెస మొగ మయ్యెఁ బటుగుణధ్వని సెలఁగన్.

వ. ఇట్లు గడంగినం బ్రత్యర్థిపార్థివు లయోధనపు నాలోకించి పాండవులకుఁ
బాటిల్లినయనర్థంబుల కెల్లను మూలంబు వీఁడ కాఁడే వీనిం బొదువుఁడు పోనీ
కుఁడు పడవైపుం డనుచుఁ దలపడిన నాసూతసూనుండు నిజనామాంకితంబు
లగునాఁచాచంబుల నన్న రపతులఁ గరుల నరులఁ దురంగంబుల నరదంబుల
రూపుమాపి యేపునఁ దదీయాంగంబులు రుధిరంబున మునుంగునట్లు నేసినం
జూచి సవ్యసాచి సాయకజాలంబులు నిగిడించుచు గవిసిన నతండు మూఁడు
మార్గణంబులు దన తనువునఁ జొనుపుటయుం గినిసి యక్కఱిటి ముప్పదిశరం
బుల నొప్పించి భుజశిఖరంబున బలునారసంబులు నాటించినం జేతివిల్లు వడియెం
బడుటకుఁ దలంకక యక్కర్ణుం డాశీణంబ విల్లు వుచ్చుకొని విష్వచ్చుండు
వెడంగుపడునట్టివేగంబున వివిధవిశిఖంబులు నిగిడించిన. 113

మ. కడక న్నెట్టనిచెల్వో దాల్పు నతఁ డుగ్రస్ఫూర్తి విల్ ద్రుంచి యొ
క్కుఁడువేగంబున సూతుమస్తకముతోఁ గూడం దురంగాంగముల్
గడికండంబులు సేసి యారథికుమై గాఁడంగఁ బెక్కమ్ము లే
యుడు నొవ్వారినఁ బాఱి యొక్కెఁ గృపుతే రుర్వీశ నిర్లజ్జు డై. 114

---

1 బొగడి గొనకొని యిచటఁ.

వ. ఇవ్విధంబున రాధేయుం డోడి పాఱిన నీడం బోవు మనసైనికులం గనుంగొని కురువిభుండు. 115

క. నిలువుఁడు వెఱి వేటికి నేఁ, గలుగఁగ గాండీవిఁ దక్కఁ గలపాండవులన్
గెలిచెద నిదె చూడుఁడు నా,యలవుఁ జలము ననుచు నడచె నన్నరుమీఁదన్. 116

వ. అప్పుడు కృపాచార్యుం డాచార్యనందనున కిట్లనియె 117

చ. శలభము వహ్నిమీఁదఁ జనుచందము గాఁదె నృపాలుఁ డర్జునుం
దలపడఁ బోక యాతని శితప్రదరంబులఁబారి కగ్గ మై
యెలసినఁ గావఁగా వశమె యీతని నీవును నేను నుండి మొ
క్కలమునఁ బోవ నీఁ దగదు గ్రమ్మన నెయ్దుము నిల్పు మవ్విభున్. 118

క. అనుటయు గురునందనుఁ డ,మ్మనుజాధిపు నెయిది యేను మాన్పెద బీభ
త్సునికడఁక యేమి మూఁడినఁ, జనియెదు తలకడచి సాహసక్రియ ననుడున్. 119

ఆ. గురుఁడు పాండవులకుఁ గూర్చు నీవును దాని, నెఱిఁగి బవరమున నుపేక్షసేయు
దిది మదీయభాగ్యహీనత గాక నీ, వేచితేని నెవ్వ రెదురు సెపుము. 120

క. పలువురు బంధులు నాకై, పొలిసిరి మీ రింకఁ బొండుపుత్రులదెస రా
వలవదు పాంచాలాదుల, నలన నిలిచి గెలువుఁ డేను వారలఁ దీర్తున్. 121

వ. అనిన విని యశ్వత్థామ భూమీశ్వరున కిట్లనియె. 122

క. గురునకు నాకును బొండవు, లరయఁగఁ గూరిమికిఁ బాత్ర మగుదుర యైనన్
దురమునఁ జుట్టఱికం బను, గరు సిడికొను కేల కలుగుఁ గౌరవనాథా. 123

ఉ. పెక్కుఱణంబులం గనియుఁ బెద్దయు నమ్మవు నన్ను మద్గురుం
దక్కినవారు మేము విను దాఁపము ప్రాణము లోపినట్లు వే
రుక్కునఁ బోర దైవగతి యున్నటు లుండెడుఁ గాక పాండవుల్
మిక్కిలివారు నీతలఁపు మే గెలుపక వశమే మహీశ్వరా. 124

వ. మా కిరువురకుం దోడు కృపకర్ణకృతవర్మమద్రపతులు గల రెట్లును బొండవ
సైన్యంబు సమయింతు మూఱిడు మని వెండియు 125

తే. మమ్మ కాదు నీవెవ్వరి నమ్మ వెట్లు, నమ్మ కున్నను నే మగు నరవరేణ్య
ప్రతిబలంబులలోనికిఁ బసులనడుమ, సొచ్చుపులివోలెఁ జొచ్చెదఁ జూడుమన్న. 126

వ. నీచెప్పినపాంచాలురం బఱిపెదఁ దక్కినబలంబులం గలంచెదం గొంతేయులు
దారొక్కినను మారొక్కని నిలువరించెద నని పలికి తలకడచి నడచె నప్పుడు గడం
గినకవ్వడికి మించి పాంచాలకేకయప్రభృతిసేన లొక్కపెట్ట కవియుటయు నా
జెట్టిబిసుదు వివిధవిశిఖపరంపరలు వరఁగించిన బడలువడియును బలుదెసలం బా
ఱియు నబ్బలంబులు వికలంబు లైనఁ బసుండ్రురాజులు నిలు నిలు మనుచు బర
సంబు సేసిన వారల జమునిపశేంబు సేసి యేచినయయ్యాచార్యసుతుం జూచి

రోషావిష్టుం డై భృష్టద్యుమ్నుండు దాఁకి నీవు గొందఱ నిర్జించితి నని దుర్జయ
త్వం బెక్కిం చుకొనకు మేను జిమ్ము వచ్చినవాఁడ ననుటయు నతండు నిన్న కాదె
వెడకెద మద్బాణంబులకుఁ బ్రాణంబు లిత్తు గా కనవుడు నప్పాంచాలవరుం
డతని నుపలక్షించి 127

క. మీతండ్రికి నే మృత్యువ, నై తోఁచినవాఁడ నగుట యట్లుండె నినుం
జూత మట సనక డగ్గఱు, మా తలఁకక పలదు రిత్తమాటలు మనకున్. 128

వ అనియె న ట్లయ్యిరువురు నొండొరులం బరుసంబులు వలుకుచుం బలుదెఱం
గుల మెఱుంగుటమ్ముల నే ట్లాడి రట్టియెడ. 129

మ. ధనువుం గేతువుఁ ద్రుంచి సారథిని రథ్యవ్రాతముం గూల్చి యే
పునఁ బొంచాలతనూజు వెల్లొడుగుసొంపుం[1]బింపి గావించి యా
తనిపార్శ్వంబులఁ బోధవీరశతముం దన్మాన్యులఁ మువ్వురం
దునిమెఁ ద్రోణసుతుండు రాజు వొగడఁ దోర్గర్వదుర్వారుఁ డై. 130

వ. ఇవ్విధంబున వైరిపథం బాపాదించి సింహనాదంబు సేసినయశ్వత్థామకట్టెదుర
నిలువ లేక పాండవపాంచాలసైనికులు సెల్లాచెదరైనం గని ధర్మజసమీర
సూనులు ససైన్యంబుగా నతనిం బొదివినం గురుపతియును గురుసమేతుం డయి
సేనలతోడ నడరినఁ బలుకయ్యం బయ్యె నప్పుడు విజయుండును మన్నప్రజ
మీఁదఁ గవిసె నాసమయంబున సంబద్ధశిబివంగాది దేశంబులబలంబులు భీమ
సేనుచేత మ్రగ్గె నాసమయంబున మగధమద్రవంగాంబష్ఠాది దేశంబులబలంబుల
సవ్యసాచి సమయించినం గని కినిసి ద్రోణుండు వాయవ్యబాణంబునఁ [2]గాంతే
యుల మొనలఁ జొక్కాకులచందంబునం దూలం జేసిన. 131

సోమదత్తుఁడు సాత్యకితో యుద్ధంబుసేసి చచ్చుట.

క. అలిగి నరుఁడు భీముఁడు నిరు, గెలఁకుల నయ్యస్త్రగురునిఁ గెట్టి శరౌఘం
బులఁ దేల్చిన మగుడ ననికి, దలకొని వడి నురవడించెఁ దలైన్యంబుల్. 132

తే ఆధిపతియు నస్త్రగురుఁడుఁ బెరగ్గలికలఁ
దలుమఁ జతురంగములుఁ బేర్చి యుఱక వారి
మొనలతోఁ దాఁకి గాండీవముక్తవిశిఖ
శిఖలవేడిమి [3]కోటఱి చెదరి పఱచె 133

వ. అట్టియెడ సోమదత్తుండు సమరోల్లాసంబునం బొండవసైనికులు నిలునిలు మని
యదల్చుచు నిల్చినం గనుంగొని సాత్యకి యతనితోడం దలపడినం దత్సంగ్రా
మంబు భీమం బయ్యె నందు. 134

సీ. సాత్యకివి ల్లర్ధచంద్ర బాణంబున నఱికి యాబాహ్లికనందనుండు
ముప్పదేనమ్ముల నొప్పింప నతఁ డొండు విలుగొని యాతని నలుగుటమ్ము

1 వమ్ము గావించి. 2 గాంతేయభలంబుం; గాంతేయుల మేనుల, 3 కోటాఱి.

వైదింట నేసి మహారజతధ్వజం బిలఁ గూల్చి ధనువు సెక్కలుగఁ జేసెఁ
బిఱునవ్వుతో నాతఁ డుఱక వేఱొకవింట నేట్లాడఁగా భీముఁ జేసె నపుడు

తే. దాఁకి మీతండ్రిపై ఘటోత్కచుఁడు వైచె
బరిఘమును నది దునిమె నక్కురువరేణ్యుఁ
డపుడు హయసారథులఁ జంపి యతనియుసుఱు
గొనియె బలునారసమున నాశినివరుండు. 135

క. మారుతి యిమ్మెయి నక్కురువీరునిఁ జంపించి మోము వికసిల్లఁగఁ దాఁ
బోరెడు నెప్పటిమునుమము,హీరమణులమీఁదఁ దఱిమె నిభపురనాథా. 136

ఉ. చచ్చినసోమదత్తుఁ గని సాత్యకిపై మనవారు గ్రమ్మినం
జెచ్చెర ధర్మజుం డతనిఁ జేకొని వారలఁ దూలఁ దోలుడుక్
వచ్చి గుఱుండు విల్ నటికి వైచి సిడంబును డొల్లఁ జేసి మే
నుచ్చి చనంగ నేయ నతఁడుద్భటరోషమహోగ్రమూర్తి యై. 137

క. వే ఱొకవిలు గొని యెమ్ముల, గీఱి మెఱుఁగునారసములు గిటిగొలిపిన నో
టాటి మెయిం గ్రొన్నెత్తురు, వాఱి నతఁడు దేరిమీఁదఁ బడి మూర్ఛిల్లెన్. 138

వ కొండొకనేపునకు సేద దేఱి యక్కుంభసంభవుండు విజృంభించి వాయువైవ
త్యం బగుశరం బేయుటయు నాభూవిభుండుఁ దద్దేవతాకం బగుసాయకంబున
శమియింపం జేసి పెల్లేసినం గని కృష్ణుం డతని కిట్లనియె. 139

క. నినుఁ బట్టఁ గుంభజుండు ప్ర,తిన నేయు మెఱుంగు దతనిఁ దేకువ సెడి మా
ర్కొనఁ దగదు నీకు భీముం, డని నేయు మొగమునఁ బొదువు మక్కురుసేనన్.

తే. ఇతని వధియించుటకు జనియించె నెవ్వఁ
డతఁడ యీతనితోడఁ బోరాడుఁ గాక
యనుడు నొక్కింత యూహించి యూనృపాలుఁ
డరిగె ద్రోణుండు ద్రుపదుసైన్యమున కడరె. 141

వ. ఇట్లు సని యుధిష్ఠిరుండు దనతమ్మునకుఁ బెనుఁబ్రాపయ్యె నయ్యనిలసుతుండును
సాత్యకియు ధృష్టద్యుమ్ను ండును బరవసంబు నేసినఁ గృపకర్ణకలశభవులు గడంగి
రయ్యుభయసైనికోత్తములు సంరంభంబునం బేర్చిన సైన్యద్వయంబును రయం
బునం గలయఁ బెరసినం బెండుఱాళి యెగసి తఱితోఁ గవియుదెంచుతమంబున
కుం దోడుపడి చూడ్కులు నిగుడ నీ కున్నను దమకంబునం దమతమపేళ్లు బిరు
దులు నుగ్గడించుచు నగ్గలికసొంపునను సన్నల నుద్దేశంబుల నద్దెస నిద్దెస వీరులు
వోరుచుండ నంధకారం బతిసాంద్రం బై చిక్కువఱిచె నట్టియెడ బిట్టడరి పాం
డవు లుద్దండబాహాసంపదలు సూపిన నేపరి కౌరవబలంబులు గలంగి చీకాకుపడి
చీఁకటికతంబునం గూడుకొనం గానక పలుదెసలఁ దొలంగి పాలు పఱిన నయ్యా
చార్యుండు ధైర్యంబు మెఱయ దురోధనుం గూర్చికొని యుద్ధామసామర్థ్యం

బున సకలచతురంగంబులం [1]బూఁచున ట్లొనర్చి యొక్క–మోహారంబుగా నమర్చి యం దగ్రభాగంబునం దాను నిలిచి యిరుగెలంకుల నశ్వత్థామసౌబలుల నునిచి [2]నడుమొన శల్యు నిలిపి యన్న రేంద్రుండు వెన్నుదన్ని నిలుచునట్లు నేసె ననుటయు ధృతరాష్ట్రుండు సంజయునితో నిట్లెఱింగునం బన్ని బహులతిమిరంబున సమరం బెటు నేసి రని యడిగిన నతం డతని కిట్లను నాసమయంబున నక్కు–రు భూపాలుండు దమకాలుబలంబులనెల్ల నాయుధంబులు వెట్టి దివియలు పట్ట నియోగించిన. 142

క. మున్నాపని మానుసులం,గ్రన్నన పతి సంఘటింపఁగాఁ బనిచిన సం
పన్నంబుగ నొడఁగూర్చిన, నున్నతకరదీపనికర ముజ్జ్వలితముగాన్. 143

వ. చేసికొని యప్పదాతివర్గంబులు దివియలు దెచ్చిన నద్ధరణివరుండు రథంబున కైదును గరికి మూఁడును దురంగంబున కొండును నియతంబుగాఁ బట్టించి మఱి యు వానికెలంకులను గేతనంబులకును దగం బట్టునట్లు నేసి వెండియు మోహారంబు ముందటను బార్శ్వంబులను బిఱుందను బ్రభలు నిగుడం బొడవుగా నెత్తి పట్టం బనిచిన నవ్వెలుంగు నింగికి నేలకుం జాలి పొలిచె నట్టియెడ మణిభూషణంబులను రత్నకేతనంబులను వివిధాయుధంబులను బ్రతిప్రభలు ప్రజ్వరిల్ల శోభిల్లి నీసైన్యం బొప్పె నప్పుడు పాండవబలంబునను రథంబునకుం బదియును గరికేడును దురగంబునకు రెండును గాఁ దత్ప్రకారంబునం గరదీపికాలోకం బాలోకనీయం బయ్యె నయ్యవసరంబున నయ్యస్త్రగురుండు మధ్యందిన మార్తాండుపగిదిం బ్రదీప్తమూర్తి యై వెలుంగ నమ్మనుజపతి యనుజన్మలతో నిట్లనియె. 144

తే. శల్యకృతవర్మముఖయోధసమితిఁ గూర్చి
నొని మహోద్యోగమున మీరు కుంభజన్ము
చెంత కాద్రుపదాత్మజాఁ జేర కుండ
నాఁగుఁ డొరు లెల్లవారల నతఁడు గెలుచు. 145

పాండవకారవీరుల ద్వంద్వయుద్ధము.

వ. పదంపడి యాధృష్టద్యుమ్నుం బరిమార్చు గిరీటిం గర్ణుండును భీమసేనుని నేనును గెలుతు మని పలికి బలంబులకుఁ జేయి పీచి కడంగిన నెదిరిసేనయు నురవడింప నెన్నండును జూడ వినంబడనియట్టిబవరం బయ్యెఁ బాండవాగ్రజుండుఁ దనదోరల ద్రోణుమీఁదం గవియుం డని పనిచి తానును దఱిమిన నమ్మనుజపతి గృతవర్మయు సాత్యకిని భూరియు సహదేవు రాధేయుండును వాయుసూను సుయోధనుండును నకులుని శకునియు శిఖండిఁ గృపాచార్యుండును బ్రతివింధ్యుని దుశ్శాసనుండును ఘటోత్కచుని గురుపుత్రుండును బాంచాలవిభుని వృషసేనుండును మత్స్యరాజును మద్రేశ్వరుండును శతానీకునిఁ జిత్రసేనుండును నర్జునుని

1 కూడన ట్లొనర్చి. 2 నడుమన.

[1]హలాయుధుండునుం దలపడి రిట్లు గురుని సుంపను రక్షింపను బూని మఱియు ననేకు లనేకులఁ దార్కొ-నిరి సోమకసైన్యంబు సమయించు నక్కు-ంభసంభవుని ధృష్టద్యుమ్నుండు మార్కొ-నియె నట్టియెడ. 146

సీ. పాండవాగ్రజునిచాపము ద్రుంచెఁ గృతవర్మ
యతఁ డొండువిలు గొని యతని నొంచె
ధనువును దునిమి హస్తం బుచ్చి పో శక్తి
యడరింప వేఱ శరాసనంబు
గొని హయసూతులఁ గోదండమును బొడి
నేసి హార్దిక్యుండు సెలఁగి యేసె
నరనాయకుఁడు గృపాణము గొన్న నఱకెఁ దో
మరముఁ బూనిన రూపుమాపి మఱువుఁ

తే. బఱియలుగఁ జేసి తనువునఁ బఱపె నార,సంబు లి ట్లుగ్రహాబలుచటులవిక్ర
మంబు దుస్సహమగుడునగ్రహానవేంద్రుఁ, డనికిఁదోలఁగినగురుబల మలరెనధిప. 147

క. భూరియు శినివరుఁడు శరా,సారము లొండొరులమీఁద సరిఁ బఱపి పడిం
బోరునెడ భల్లమున నా,కౌరవువిలు ద్రుంచె సత్యకసుతుం డధిపా. 148

ఆ. త్రుంచి మేను గాఁడఁ దూపులు నిగిడింప, నాతఁ డొండువింట నతని నొంచి
ధనువు దునుమఁ గోప మినుమడియై శక్తి,దైర్ఘ్ల వైచె శినివరేణ్యుఁ డధిప. 149

వ. ఇట్లు సాత్యకిచేతం జచ్చినభూరిం జూచి భారద్వాజపుత్రుం డతనిపయిం గవియుటయు ఘటోత్క-చుండు నిలు నిలు మని యెలుంగు సూపి దొడ్డతూపు లడరించిన నతం డవి మగిడించి పెల్లేసిన నేదు వెఱఁగి న ట్లయ్యసురవరుండు దశవిశిఖంబులు రయంబున నురంబున గ్రుచ్చిన మూర్ఛ వచ్చి యమ్మేటిజోదు కేతు దండం బవలంబించి. 150

క. ఆలోనన తెలిసి మెఱుఁగు, వాలికనారసము దైత్యువక్షమున వెసం
గీలించిన నరదముపై, సోలి పడుడుఁ దేరు దొలఁగ సూతుఁడు దోలెన్. 151

క. భీముఁడుఁ గురుపతియు శర,స్తోమము లొండొరులమీఁదఁ దొరఁగించుచు ను
ద్దామాంభోదపిహితరవి, సోములచందమున నొప్పుచుం బోరునెడన్. 152

చ. ధనువు సిడంబుఁ ద్రుంచి సముదగ్రత భీముఁడు మేను నొంప న
మ్మనుజవిభుండు వేఱొకసమగ్రబలం బగుచాప మెత్తి యా
యనమెయిఁ గాఁడ విల్ విఱుగునట్లుగ నేసిన నొండు వింట న
య్యనిలజుఁ డేడునారసము లానృపుగాత్రమునందుఁ గ్రుచ్చియున్. 153

చ. విలు దునుమాడి వెండియును విండులు నా ల్గతఁ డెత్త నెత్త ను
త్తలముగఁ ద్రుంచి వైచె గదఁ దత్తురగంబుల సూతుఁ జావ న

1 నలంబునుండునుం.

గ్గల మగుభీతి రాజు దొలఁగఁగ వెస[1]దాఁటుడుఁ గాన కాతఁడుం
బొలిసెనకాఁ దలంచి మదిఁ బొంగి వృకోదరుఁ డార్చి నార్చినన్. 154

వ. మనమూఁకలు నట్లకాఁ దలంచి హాహాకారంబులతో నాకులతం బొందె నందలి జనంబులు ప్రమదంబునం జెలంగి రక్కొఁరవేంద్రుండు వేఱొక్కఁ తే రెక్కి తోఁ చినం గని యెల్ల వారును డిందుపడిరి కర్ణసహదేవులు సముదీర్ణవిక్రమంబు వెల యం చెనంగునప్పుడు. 155

క. అమ్మూర్ధ్రిసుతుఁ డేపునఁ, దొమ్మిదివాలమ్ము లొడలఁ దూర్చిన నతిరో
షమ్మునఁ గర్ణుండు దదం,గమ్ములు నొప్పించెఁ దీవ్రకాండశతమునన్. 156

వ. ఇట్లు సహదేవుం బొదివి రాధేయుండు. 157

చ. రయమున విల్లు ద్రుంచినఁ బరాక్రమ మొండొకవింటఁ జేయఁగా
హయముల సూతుఁ జంపుటయు నాతఁడు ఖడ్గము ఖేటకంబు ని
ర్భయముగఁ బుచ్చుకొన్న బహుబాణములం దునుమాడె నన్యదు
ర్జయ మగులాపునం గడు వెసఁ గద వైవ నడంచె నవ్వుచున్. 158

వ. దానం బెండువడక యప్పాండునందనుండు. 159

కర్ణుఁడు సహదేవుని వింటికోపునం బొడుచుచు నవమానించుట.

ఆ. శక్తి వైవ నిశితచక్రంబు నిగిడింప, వరుస నదియు నదియు వ్రయ్య లయ్యఁ
దునియ లయ్య నేలఁ దొరఁగంగఁ జేసి పె,ల్లేసి తెరలుటయును నెద్దె నతఁడు.

వ. ఇ ట్లెఱుంగునఁ గర్ణుండు గదిసి నిశ్చేష్టితుం డగుసహదేవు నాలోకించి కుంతీమా టలు దలంచి యొండు సేయ నొల్లక యల్లన వింటికోపునం గడపు వొడిచి నవ్వుచు నెక్కు డైనపగఱ నుక్కునం దలపడకు మల్లవాఁడె నరుండు గురు సేనతోడ బిరు వై పెనంగెడు నతనికడకుం బో మ్మని పలికి పోయె నక్కుమా రుండును నట్లు గర్ణునేటులను మాటలను గడు నొచ్చి తన బ్రదుకునకు రోయు చుం బోయి వేఱొక్కరథం బెక్కి మత్స్యమద్రేశ్వరులు జంభవాసవులచందం బున సమరంబు సేయుసమయంబున నాశల్యుండు. 161

క. హరులను సూతునిఁ జంపిన, విరటుఁడు బొలివోక వివిధవిశిఖచయంబుల్
గురియ శితానీకుఁడు శ,ల్యురథం బస్త్రములఁ బొదివె నుద్ధతభంగిన్. 162

వ. ఇట్లు మత్స్యానుజుండు దాఁకిన. 163

తే. అతనిఁ గూల్చె మద్రేశుఁ డయ్యరద మెక్కి
విరటుఁ డడలును గినుకయుఁ బిరిగొనంగ
ముట్టె నాతని నాతండు మూర్ఛ వోవ
నేయ సారథి దొలఁగంగ నెగచె రథము. 164

వ. ఇవ్విధంబున విరటుండు వికలుఁ డగుటయు నాచక్కటిసైన్యంబులు శల్యానుర

1 దాటుటఁ గానఁ డాతఁడుం.

వడికిం గాక తెరలినం దఱిమి ధనంజయుండు నిలువరించిన బలాధ్యుం డగు[1]హా
లాయుధుం డతనిమేన మార్గణంబులు గ్రుచ్చి వేర్చిన నప్పాండవమధ్యముండు.

ఉ. చాపముఁ గేతువుం దునిమి సారథి నశ్వములఁ వధింప ను
త్కోపవికారుఁ డై యసుర క్రూరకృపాణము గొన్న నేసె ను
ద్గ్రై పృథివీస్థలిం దొరఁగున ట్లలయించి చతుశ్శతిఁ సమా
టోపము సూప నాతఁడు గడుఁ వెసఁ బాతె భయా ర్తమూ ర్తి యై. 166

సీ. నకులనందనుఁడు నీనందనుతోఁ బోరునెడ నాశౌనీకుఁ డేచి యతని
కంకట మంగంబు గ్రక్కునఁ బాసి ఱోఁబడ నేసి విల్లును సిడముఁ ద్రుంపఁ
దలఁకక యొండుకోదండంబు గొని నీదుపుత్త్రుండు నొంప నాచిత్ర సేను
శరముల కోర్చి తత్తురగంబులను సూతు ధరఁ గూల్చె వెస భవత్పౌత్రుఁడపుడు

తే. గలఁక లేక యతండు శీఘ్రమున నిరువఁ, దేనుదూపుల నొంచిన నెసక మెసఁగఁ
గినుక నాతఁ డాధనువును దునుమ నక్కు, మారుఁ డేఁగె హార్దిక్యునితేరిపైకి 167

క. ద్రుపదుఁడు పృషసేనుండును, నుపమానాతీతఘోరయుద్ధంబున బా
ణపరీతశోణితప్లుత, వపురుజ్జ్వలు లైరి కౌరవక్షితినాథా. 168

వ. అట్టియెడ నాకర్ణపట్టిచేయి బెట్టిదం బయి వచ్చినం బాంచాలబలంబు నిజపతికిం
దలకడచి యతనిం బొదివి యాసైనికోత్తమునంపసోన కోటతో పఱచినం బ్రదీ
ప్తుం డై యతండు మెఱసె దుశ్శాసనుండును ధర్మనందననందనుండును బోరు
నెడ నప్పాండుపౌత్రుం డతనిఫాలంబున వాలికనారసంబులు మూఁడు నాఁటిం
చినం ద్రిశిఖరయుతశైలంబులీల నయ్యువరా జొప్పి యవ్వీరుం గ్రూరశరంబులం
గప్పి కేతుసారథిరథంబులఁ దిలప్రమాణశకలంబులు సేసిన. 169

క. వింధ్యాద్రివోలె నాప్రతి,వింధ్యుఁ డచలితోగ్రమూ ర్తి వెలయ నిలిచి ద
ర్పాంధ్యమతి నడరి దీప్తా,వంధ్యాస్త్రము లక్కుమారవరుపైఁ బఱపెన్. 170

ఆ. అలిగి వెడఁదవాతియమ్మున నాతని,ధనువుఁ దునియ నేసి తనువునందు
నిశితవిశిఖచయము నిగిడించె నీకొడు, కంతఁ దత్సహోదరాళి గదిసి. 171

వ. కయ్యంబు సేయనందు భీమసేననందనుం డగుశ్రుతసోమునరదం బయ్యుధిష్ఠిర
తనయుం డెక్కి యొక్కసముద్దండం బగుకోదండంబు వుచ్చికొని భండనంబు
సేసె మనవారు నయ్యువరాజున్న కడ్డంబు సొచ్చి పెనంగిరి నకులుండును శకు
నియు సమానవిక్రమంబుల సమరంబు సేయునెడ నాసౌబలుండు. 172

చ. ఒకబలుతూ పురంబు గొని యుచ్చి చనం గర మల్గి యేయుడుఁ
నకులుఁడు మార్చ వోవుటయు నాదము రోదసి నిండ నార్చె నం
తకుఁ దెలివొంది చాపముఁ బతాకయుఁ ద్రుంచి యతండు నీమఱుం
దికి నరసా వొనర్చె ఘనతీవ్రసముజ్జ్వలమార్గణంబులన్. 173

---

1 ఆలంబుసుం.

వ. ఇట్లు గాంధారపతి పడుటయుఁ దత్సారథి దేరు దొలంగఁ దోలుకొని పోయెఁ గృపాచార్యుతోడ రణక్రీడఁ జలుపుచుండ శిఖండికోదండంబు బిసకాండంబుగా ఖండించి యతండు శక్తి వైవ నదియును దునిమిన ఘనం బగుధనువు గొని తోరంపునారసంబున నతనిం దేరిపై సొగయ నేసి యగ్గౌతముండు గోపంబునం జంపఁ దలం పెత్తి వెండియు నేయ నిగుడునంతకు నద్దెసయోధులు పలువు రొక్కటఁ నుక్కున నురవడించిన మనదిక్కు సైనికులు శారద్వతుం గడచి కడిమి నెఱయఁ బోరిరి మఱియు ననేకద్వంద్వయుద్ధంబులు సెల్లుచుండ సంకులసమరం బయ్యె నయ్యవసరంబున. 174

సీ. వీఁచి ధృష్టద్యుమ్నుఁ డాచార్యునురమున వెస నాఁటె నైదునారసము లాతఁ డాతని నిరువదేనమ్ముల నొంచి విల్ దునిమిన నొండువిల్ గొని యతండు మంటలు గ్రమ్మెడుమహితాస్త్ర మేయుడుఁ గాలంబు గా కిది కలశేజునకు ననుచు నీవారు భయం బంద నేకాదశాస్త్రంబు లొకముష్టి నలవరించి

తే. యేసి కర్ణుండు దునియలునేసె నడుమ,నంతఁగురురాజు యువరాజునడరగురుసు తుండు శకునియు శల్యుండుఁ దోడుపడిరి, వార లేడ్వురతాఁకు నవ్వీరుఁ డొర్చె.

క. ద్రుమసేనుఁ డడరి పటు బ్రాణము లుద్ధతిఁ బఱపె సూతనందనుపైఁ గో పము గదిరి యతఁడు వానిశిరము గుండలదీప్తమై ధరం బడ నేసెన్. 176

వ. ఇట్లు ద్రుమసేనుండు సచ్చినం బోర్చినకోపంబునం గర్ణుకోదండంబు దునిమి ధృష్ట ద్యుమ్నుండు నఱమిన నొండుబలువింటం బెనంగునతనిం గూడుకొని కురు రాజు మొద లగునేగురురథికులు వెలుచ నేసి రాసమయంబున సాత్యకి సమద గతిం గవిసి నిలు నిలు మిని యదల్చి రాధేయుం దలపడియె నయ్యిరువుర యుక్కును నొక్కరూపున నక్కజం బై యుండె నట్టియెడ పృషసేనుండు వచ్చి శైనేయు నేయుటయు నతఁడు వాలమ్ములు నిగిడించి వానిం దేరిపయిం ద్రెళ్లి మూర్ఛిల్లం జేసినం బుత్రశోకపీడితుం డగునాసూతపుత్రుఁ డచ్యుతానుజు నానాస్త్రపీడితుం గావించె నంతకుం దెలిసి తనయుండునుం దోడుపడియె నట్ల డరునయ్యిద్దఱ నాశినివరుండు గినుక యెక్కినయేడ్తెఱం జిక్కువఱిచె నప్పుడు గాండీవగుణదేవదత్తమహారావంబును హాహాకారంబును వీతెంచిన సయ్యంగ రాజు రారాజున కిట్లనియె. 177

కర్ణదుర్యోధనులు దురాలోచన సేసి సాత్యకిం దలపడుట.

క. అదె పార్థుఁడు దనమునుమున, కొదవినసేనలఁ గలంచునులి వతఁ డితనిం గదియఁగ రా కుండకమును, బొదువుదమే సాత్యకిం బ్రభూతబలముతోన్. 178

వ. అ ట్లయిన వీఁ డభిమన్యుపోయినపోక బోవునది నీకు విజయంబునకుఁ గారణం బగు వీనిం బలువుగు సుట్టు ముట్టుట యెఱింగె నేని వివ్వచ్చుండు వచ్చు నతం డెఱుంగ కుండ నక్కడ నిలువరించి పోరం జాలుబల్లిదుల నట పుచ్చవలయు

నసుటయు నమ్మనుజనిభుం డిది లెస్స [1]కర్జం బని గాంధారపతిం గనుంగొని నీవు పదివే లేనుంగులు నన్నియదంబులుం గొని దుశ్శాసనసుబాహుసుప్రధర్షణ దుర్విషహులు దోడుగా: గ్రీడిపై నడచి కయ్యంబు నేయు మద్దిక్కునం దక్కిన పాండవులు నున్న వా రయ్యన్నదమ్ములం బొదివి గెలువుమనిన నతం డమ్మెయికిం జనియెఁ దదనంతరంబ. 179

క. చేయఁ గలరథికులును రా,ధేయుఁడు బలయుతము గాఁగఁ దెప్పదెరల శై
నేయుపయిఁ గవిసి బహువిధ, సాయకములు గురిసి రథికసంరంభమునన్. 180

వ. అతండునుం గోపాటోపంబున. 181

క. కరులకరంబులు హయములు, శిరములు రథసంచయంబు చెక్కలును సమి
ద్ధరఁ గప్పి క్రమ్మఱఁగ నె,త్తురు లేఱులు పఱపి వానిఁ దొలఁగం ద్రోచెన్. 182

క. శినివరునద్భుతవిక్రమ,మున కోర్వక కలఁగఁబడిన మొనఁ గనుఁగొని నీ
తనయుఁడు దనయదము నా,తనియదముమీఁద నత్యుదగ్రతఁ బఱపెన్. 183

వ. అయ్యిరువురు నక్కజం బగుకయ్యంబు నేయునెడ నాశై నేయుండు. 184

క. తురగముల సూతుఁ జంపిన, గురుపతి పొలివోక యతని [2]గురుసుత నేయం
గర మలిగి ధనువు దునుముకు, బరవస మఱి యొకని తేరిపైఁ కిం బోయెన్. 185

వ. ఇవ్విధంబున. 186

తే. [3]పతి గలంగ శై నేయుఁ డబ్బలము బాణ,నిహతిఁ దూలించె నక్కడ నీమఱంది
యడరియర్జునతోవిస్మయావహముగ, నాహవమునేసెఁదగుసహాయుంబుకలిమి. 187

చ. అతనిసుతుం డులూకుఁడు సుదగ్రతఁ గృష్ణునిమేన బార్థుపై
శితశరకోటి నించి విలసిల్లఁగ సౌబలసూతుఁ జంపి యు
ద్ధతిఁ దురగంబులం దునిమి తద్ధనుచాపము ద్రుంచె నన్నరుం
డతఁడు దనూజుతేరిపయి కాత్త చలింపఁగఁ బోయి వెండియున్. 188

తే వాఁడుఁ దోడ్పడఁ గడఁగి విశ్వచ్చు నేసె, నతఁడు వారల నేడ్పడునట్లు గాఁగఁ
గడఁక గలయోధవీరులు బడలువడఁగ, బలమునెడిపాఱఁ దనవింటిబలువుసూపె. 189

వ. ఇట్లు విశ్వచ్చుండు వేర్చినయాసమయంబున ధృష్టద్యుమ్నుండు 190

క. తఱిమి గురువింటిగొనయం, బఱిమురిఁ దునియంగ నేయ నతఁ డాతని నే
డ్రెఱు నొండువింట నేసిన, నుఱక తునిమె నాతఁ డమ్మహోగ్రశరంబుల్. 191

వ. వెండియు నాచార్యుం డేయుసాయకంబులు ద్రుంచుచు నంగంబులు నొంచుచు మిగిలి మార్గణజాలంబుల సైన్యంబు వైన్యంబు నొందించె నట్లు సాత్యకి సవ్య సాచిధృష్టద్యుమ్నులచేతం గలయం గలంగి కౌరవానీకంబు గాందిశీకం బగుటయుఁ బాంచజన్యదేవదత్తాదిశంఖరవంబులు సెలంగం బాండవబలంబులు గూడి కొని వెన్నడిం గవిసినం గని భీషణరోషాతిరేకవిధేయుం డయి రాధేయుండు.

---

1 తలం పని. 2 గురు సన; గురు సఱు. 3 పతి గలంచి సాత్యకి నీదుబలము.

మ. తలలుం జేతులుఁ గాళ్లునుం దనువులుఁ ధాత్రీస్థలిం బెక్కుతి
ట్టలు గావించి రథప్రతానములు ఘోటశ్రేణులుఁ వారణా
వలులుం గీడ్చెర నై వడం దటిమి దుర్వారైకదర్పోద్ధతిం
జలముం జేయఁగ జూచె నుద్భటభుజాసంరంభరౌద్రంబుగన్. 193

వ. ఇవ్విధంబున విజృంభించి నొంచినం బటిపటి యై పఱచునవ్వాహినుల వెనుకొను
నాసూతనందనుం జూచి తలంకి ధర్మతనయుం డర్జునునితో ని ట్లనియె. 194

క. నడురేయి తీవ్రభానుఁడు, పుడమి వెలసె ననుతలంపు పుట్టించుచు ను
గ్గడు వగుతేజంబున వెలిఁ, గెడుఁ గర్ణుఁడు భూరుచులు గిటికొన దెసలన్. 195

ఆ. ఇట్లు దటిమెనేని యిప్పుడ యీతఁ డి, ద్దిక్కువారి నెల్ల నొక్కయొత్తు
గాఁగఁ బిలుకుమార్చుఁ గావున నెమ్మెయి, నైనఁ బ్రతివిధాన మాచరింపు. 196

వ. అనిన విని యతం డచ్యుతు నాలోకించి రాధేయురభసంబున కిమ్మోహరం
బోహటించిన భూపతి భీతుం డయ్యె భారద్వాజుండును బైకొని యొక్కవలన
మొనలఁ దెరల్చెడి నే నదల్చి యిక్కర్ణు నుక్కడంచి యక్కుంభసంభవుసంర
భంబు వారించెదఁ దేరు నడపు మనుటయు నద్దనుజమర్దనుం డతని కిట్లనియె. 197

క. వినుము నిశాసమయంబున, దనుజులకుం బెర్చు బాహుదర్పము శౌర్యం
బును గావున నైహడింబుం, డనిఁ గర్ణుని నోర్చుఁ బనుత మతని నతనికిన్. 198

వ. అని వెండియు. 199

క. మన మంతకు వేఱొకది,క్కున నడతము భీమసుతునకును మాయలుఁ బెం
పొనరినదివ్యాస్త్రంబులు, ననేకములు గలపు వలవ దనుమానింపన్. 200

వ. అని చెప్పి ఘటోత్కచుం బిలిచిన నతండు సన్నాహసంరంభమూర్తిస్ఫూర్తి
మెఱయం జనుదెంచి పని యేమి యనుటయు. 201

ఉ. పాండవసైన్యముల్ సెదరి పాఱెడుఁ గర్ణునిచేత నొచ్చి యు
ద్దండత నీదుశౌర్యమును దర్పము నేర్పడ నిల్వరింపు మీ
తం డని రాత్రి నీకుఁ గడుఁదక్కువ దండ్రులకున్ జయంబు పు
త్రుం డొసఁగంగఁ గాన్పు మహిఁ రూఢికి నెక్కఁదె గెల్వు మీతనిన్. 202

అలంబుసుండు ఘటోత్కచునిచేతఁ జచ్చుట.

వ. అనియె ధనంజయుండును దదనురూపంబు లైనయాలాపంబుల ననుమతినేసినం
గడంగి ఘటోత్కచుండు గర్ణదెసకుం గవిసె నట్టియెడ జటాసురసుతుం డగు
నలంబుసుం డేతెంచి కురుపతిం గాంచి నాకుఁ బొండవులదెసం బూర్వవైరంబు
గలదు నీకును బ్రియంబుగా వారిని వారివారిని వధియించెద నని పలికి యతండు
ప్రీతుం డై యభినందింప నాసూతనందనుం గలసి తలకడచి హిడింబానందనుం
బాకిన దారుణరణం బయ్యె నయ్యిరువురును వివిధవిశిఖస్ఫురణంబుల నొండొరు

లఁ దెరల్పం జాలక రథికు లగుట యుడిగి మాయలకుం జొచ్చి మహోరగ గరుడాకారంబులను వారణకంఠీరవరూపంబులను రవిసైంహికేయాకృతులను మేఘమారుతమూర్తులను మఱియు బహువిధవికారాకారంబులను జూపుచుం బోరి యేపునం గదిసి బాహాబాహిం జెనంగునపుడు మేనులు చెరసిన నాభీమనంద నుండు. 203

క. పట్టి బలుపుగ జటాసురు,పట్టిం బడవైచి యురము పాదమునఁ గడుక్
బిట్టుగఁ ద్రొక్కి యతనితల, యట్టకుఁ బాయంగఁ జేసి యా ర్చెం చెలుచన్. 204

ఆ. ఆర్చి నెత్తు రుట్ట నమ్మస్తకము వట్టి,కొని యతం డుదాత్తఘోరభంగి
భ్రమరి వాఁటి కురునృపాలకునరదంబు,నందు వైచి యిట్టు లనియె నధిప. 205

క. కొను మిదె నీమిత్రునితల, విను మిట్టుల మాఱు లేనివిక్రమమునఁ గ
ర్ణునిఁ ద్రుంచెద వరుసం బొరి,గొనియెద విను భీమసేనుకొడుక నెఱుఁగవే. 206

వ. అని పలికి యసురవరుం డరుణం బగుతనయరదం బెక్కి గృధ్రకేతనంబు గ్రాల నీలోన్నతం బయినతనరూపంబున కనురూపం బైనదంష్ట్రాయుగళంబును బింగ ళో[1]ద్బద్ధజటాకేశకలాపంబును భీషణంబులుగాఁ గనకభూషణంబులకతంబునఁ దటిల్లతావికటం బగునంబుదంబుకైవడిఁ గర్ణుపయిం గవిసి ఘనశరంబు లేయ నతండును జండభంగి నెమరొక్కని నిశితనారాచంబులఁ గప్పె నిప్పరుసునం దలపడి యమ్మనుజదనుజులు మహాద్భుతకరం బగుసంగరంబు సేయునెడ వివిధాయుధ వ్యాపారఘోరవిచేష్టితవిగళితరక్తసిక్తంబు లగునంగంబులయచత్వంబున నైరిక గిరి ద్వయంబుచందంబున నొప్పిర క్లెక్కువదక్కువలు లేక పోరిపోరి రాధేయుం డొక్కదివ్యాస్త్రంబు ప్రయోగించిన నది భైమసేని ప్రత్యస్త్రంబున నడంచి [2]మాయసైన్యం బడఁగించిన నమ్మాయాసైన్యంబుసాయకశోలముద్గరాదిహేతి వ్రాతంబులను [3]బలలవర్షంబులనుం గురియం గురువాహిని గలంగి పాఱిన నాసూతసూనుం డొక్కరుండును నవష్టంభవిజృంభణంబు మెఱయ నిలిచి మహా నీయాస్త్రబలంబున నమ్మాయ మాయించుటయు నైహిడింబుండు చక్రంబు వైచి నం జక్కడిచె గద నిగిడించిన మగిడించె గగనంబున కరిగి తరుపాషాణపటలం బులు వరఁగించినం దునిమి ధరం దొరఁగించె మఱియు రథికత్వంబునం గడం గిన నద్యోధవరుండు దురగసారథిసహితంబుగా రథంబు శకలంబులు నేసి యతనితను వేదువెఱిగిన తెఱంగుగా మెఱుంగుటమ్ములు గిఱిగొల్పినం గెరలి యన్ని శాచరనాథుండు. 207

సీ. మాయాముఖంబున మార్గణజాలంబు ద్రావఁ గర్ణుం డది వ్రయ్య నేసి
చెలఁగినఁ గడుఁబెక్కుశిరములతోడి మహాకృతి గైకొన నదియుఁ దనుమఁ
జచ్చె వీఁ డని మనసైన్యంబు లుబ్బంగఁ బడియుండి వివిధరూపములు దాల్చి

1 ద్యలేక్కశజటాకలాపంబును. 2 మాయాసైన్యంబున సాయక. 3 నుపలవర్షంబులును.

[1]భంగించె నవియును ద్రుంగఁగ నేసినశైల మై తద్వజ్రసాయకమున
తే సమసి రథికుఁ డై తనచుట్టుఁ జాతురంగ,మైనబల మేచి తఱుమంగ నడరి దీ ప్త
భూరిశరముల నాసూతపుత్త్రు నొంచి, యెక్కు డై త్రుంచె నతనివి ల్లక్కజముగ.
వ. ఆసమయంబున బకునితోడంబుట్టు వగునలాయుధుం డనునసురేంద్రుండు వడ
ముడివలనివైరంబు పెద్దకాలం బేనియు మనం బెరియుఁపం దలఁ వేచికొనియుండి
యన్నిశాసంగ్రామంబునకు ససైన్యంబుగాఁ జనుదెంచి దుర్యోధనుం గని త
న్నెఱింగించుకొని యతనితో ని ట్లనియె. 209

ఆలాయుధాసురుండు ఘటోత్కచునితో యుద్ధంబు సేసి చచ్చుట.

క. భీమునిఁ దత్సోదరులను, భూమీశ్వర యిపుడ పట్టి పోరివుచ్చెద ను
ద్దామత మ్రింగెదఁ గృష్ణునితో మిత్రగణంబుతోఁ సుతులతోఁ గూడన్. 210
వ. నీకును నీవారికిం గయ్యంపుటలజడి గా కుండునట్లుగా నరిసేన సమయించెద
ననియె నప్పుడు ద్రోణద్రౌణికృపకృతవర్మద్రవతిప్రముఖయోధవీరులు వెఱఁగు
పడి చూచుచుండం బేర్చి హైడింబుండు గవిసినం గర్ణుదెస నఖలజనంబులును
నిరాశు లై రి సుయోధనుం డలాయుధు నాలోకించి. 211
తే. భీమతనయుండు మాయపుఁ బెనఁకువలను, గర్ణునొప్పించుచున్నాఁడు గడఁగివానిఁ
జాఁకి గెలువు నీ వనవుడు వైత్యవిభుఁ డు,దగ్రగతిఁ జని తాఁకె నావైత్యవిభుని.
క. అరదము మొదలైనసకల,పరికరములు రూపు నేపుఁ బ్రాయంబును న
య్యిరువురకు దనుజాధిపులకు, సరియై యొప్పారెఁ జూడ జగతీనాథా. 213
వ. ఇ ట్లిప్పు మెఱయ నిరువురం దలపడి పోరువారలం జూచి సూతసూనుండు
మరుత్సూనుపయిం గవిసిన నతండు దనసుతుం డలాయుధుచేత నొచ్చునో
యనుతలంపునఁ గర్ణునిం గ్రేడించి యమ్మేటిరక్కసునిమీఁద నాటోపంబున
నడరుటయుఁ దదనుచరు లగునిశాచరు లనేకు లొక్కమొగి నతనిం బొదివిన
నొదవిన కినుక నమ్ములగములు వఱపి యవ్వీరుండు వారిం బఱపిన. 214
తే. పోక నిలిచి యమ్మారుతపుత్త్రుఁ డేయు
సాయకంబునఁ గొన్నింటిఁ జంచదస్త్ర
కుంఠితంబులఁ గావించి కొన్ని యురము
నందు డిందంగ మెఱసె నయ్యసురవరుఁడు 215
క. భీముఁడు గద వై చిన ను,ద్దామగదా ప్రహతి నది యతండు సదిపి[2]ఱు
గ్రామేయవివిధవిశిఖ, స్తోమంబుల నతని నొంచె దుర్జయలీలన్. 216
వ. నిజబలంబులం బురికొల్పిన నవి పాంచాలసైన్యంబుల బడలువఱిచె నప్పుడు శౌరి
సవ్యసాచిం జూచి రాత్రియుద్ధంబున రాక్షసులు వేర్పిరి వీరి మరల్ప నకులసహదేవ
సాత్యకిప్రభృతుల నియోగింపుము కర్ణుదెసకు శిఖండిధృష్టద్యుమ్న ప్రముఖులం
బనుపుము గురునిప్రాపున నురవడించునరపతుల నీవు నిలువరింపు మనునెడ నలా

1 భంగించి యవియును ద్రుంగఁగ జేసిన. 2 మహా, భీమంబు లైనవిశిఖ.

యుధుం డనిలతనయధనువు దునిమి యతండు వే ఱొక్కవి ల్లెత్తికొనుసందున సారథిరథ్యంబుల సోలనేసినం బొలివోవక యబ్బలుమగండు గదాహస్తుండయి గొదకొని వాడును గదగొని మార్కొని ఘోరంబుగాఁ బోర గదలు దుము రగుటయు రథావయవంబులుఁ గరిదంతంబులు లోనుగా [1]దొరకొన్న వియ సాధ నంబులుగా నొండొరుల నొప్పింపం దొడంగిన. 217

క. కని హరి గర్ణునితోడం, బెనఁగుఘటోత్కచునిఁ బిలిచి భీముఁడు వల ది
ద్దనుజుని మర్దింపుము నీ, వన నాతం డతని విడిచి యతనికిఁ గవిసెన్. 218

క. నకులాగ్రులు నాదైత్య, ప్రకరంబుఁ దెరల్చి రేచి రాధేయుఁడు నే
లకుఁ గోలకుఁ దెచ్చెను సో,మకుల శిఖండ్యాదిరథికమర్దనుఁ డగుచున్. 219

వ. ఆవిక్రమంబు వీక్షించి సన్నద్ధుం డయి సమీరనందనుం డాసూతనందనుం దల పడినం దోడ్పడి నకులాదులు నానాస్త్రంబులు గురిసిరి కిరీటి పాంచాలురం గూర్చి కొని కుంభసంభవసైన్యంబుఁ బొదివి సమయించు చుండె నలాయుధుండు ఘటో త్కచునిం బరిఘపాతనంబున సోలం జేసిన నాలోనన తెలిసి యతండు. 220

క. గద ద్రిప్పి బెట్టు వైచిన, నది రథ్యంబులను సూతునరదము సిడమున్
జిదురుపలు సేయ నతఁ డం,బుదమై గర్జిల్లె నభము బూరటిలంగాన్. 221

వ ఇట్లు మాయ గైకొని నెత్తుససోనశోఁ బిఱుగులు వడం జేయ వాయుతనయ తనయుండును దివి కెగసి తనమాయ నమ్మాయ మాయించినఁ గ్రమ్మఱి బక భ్రాత భూచారి యయినఁ దోడన హైడింబుండును డిగ్గిన నయ్యిరువురకుం దరువులఁ బాషాణంబుల భీషణం బగురణంబు వాలిసుగ్రీవసమరసమం బై చెల్లె మఱుడ వివిధాయుధంబుల నాయోధు లాయోధనంబునేసి రట్టియెడఁ గరవాలంబు గొని మదంబునఁ గవిసినచోఁ ఘటోత్కచుం డలాయుధుం దలవట్టి బలువిడి నిలం బడఁ దిగిచి మెడ దెగవ్రేసి యార్చినం బేర్చినపాండవబలంబులఁ దూర్యనినదంబులు సింహనాదంబులుం జెలంగె నప్పుడు. 222

క. పటుగతిఁ జని కురుపతిముం,దట వైచెం జేత నున్న తల రౌద్రంబు
ద్భటముగ ఘటోత్కచుం డు,త్కటశోకము వొంది రతఁడుఁ దలైన్నికులున్.

క. మును బకుననుజునివలనం, దనతమ్ములు దాను బ్రదుకఁ దలఁచి యతఁడు స
చ్చిన విభుఁడు భీమసేను,ప్రతిన ప్పారం బెద్దు నని మదిం దలఁచె నృపా. 224

వ. అట్టియెడఁ గర్ణుండు కౌంతేయసైన్యసంతానంబు నానాస్త్రఘట్టనంబులఁ విఘటి తంబు సేయుచున్న నవ్వాయునందననందనుండు నిజస్యందనం బెక్కి యుక్కు మెఱియం దలపడియె నయ్యిద్దఱుం బెద్దసేపు శరపరంపరల సరియై సంగరంబు సేసిరి పదంపడి రాధేయుండు రథ్యంబులం జంపిన నథసమేతంబుగా నాఘటో త్కచుం డదృశ్యం డైన నీసైనికులు దల్లడిల్లి యొక్కఁడ వచ్చి యెవ్వరి నేమి

1 చే దొరకినవియ. 2 విఖండితంబు.

సేయునో యనుచు మేనులు వడంక నలుగడలుం గనుంగొనుచుండిరి హైడింబుం డును మహాంబుదంబుచందంబునఁ జదలం దోఁచి మెఱుముచు నుఱుముచు భీణ కృపాణముసలముద్గరకుంత తోమరాది హేతిప్రాతంబులు వర్షోపలపటలంబులుం దొరఁగింపం దోడిదానవులు మొగిళ్ళయి యొక్కమొగి నట్లచేయ నాసూతసుతు నకుం బ్రతివిధానం బొచరింప నలవిగామిఁ గౌరవబలంబున రథంబులు గజంబులుఁ దురంగంబులుఁ ద్రెళ్లను గూలను డొల్లను దొడంగె [1]నొండుగడకుం గడంగు తలంపులు దక్కి తలలు గుట్టికొని యుండి యోధులు భగ్నాపరభాగు లై పడం జొచ్చి రప్పు డిద్దెసవా రెల్ల నాఖండలప్రముఖబృందారకులు పాండునందనులకుం దోడ్పడి యిట్లు సేసెద రనువగ వెగడంది కలంగంబడి రయ్యవసరంబున 225

శా. ధీరత్వం బొకఁడుఁ సహాయముగ రాధేయుండు దివ్యాస్త్రసం
చారోల్లాసము సూపెఁ జూపుటయు రక్షస్సంచయానేకమా
యారూపావలి భాస్కరాంశుల నదృశ్యాకార మై పోవునీ
హారంబుం దలఁపించుచుఁ విరిసె [2]నేనాశ్చర్యముం బొందితిన్. 226

చ. మగుడఁగ దానవప్రవరుమాయ సమంచితదివ్యబాణశ
క్తి గుదియఁ జేసి తొంటితనతీవ్రత నైకొని నీదుసైన్యముల్
బెగడు వడఁ మదించి యతిభీమసముద్ధతి నింక నెమ్మెయిం
దెగఁ డనుభీతి యోధులమదిఁ జనియింపఁగ నాక్రమించినన్. 227

వ. వార లందఱు సూతనందనుం జూచి యాతండు గలంగమికి నచ్చెరు వందుచు నగ్గించి యతని నుద్దేశించి యిన్నిశాచరుం డిందఱ సమయింపకుండం గాచి కొనుము నీవును బ్రదుకు మాఖండలుండు గవచకుండలంబులు గొనుపప్పుడు నీకు నొసంగినమహాశక్తి యింక నెన్నఁటికి భీమార్జునులు నిన్నేమి సేసెద రిప్పుడు బ్రదికిన మజీ చూచికొంద మప్పరమసాధనంబు వీనిమీఁదం బ్రయోగింపు మనునెడ నారక్కసుం డామేటిమగని గీటడంచువాఁడై యాటోపంబునం గదిసి తదీయరథ్యంబులఁ బటుగదాపాతంబునం బొలియించె న ట్లవ్వీరుండు విరథుం డగుటయుం దటీమి యద్దనుజుండు గదాంతరపాతాభితాడితుం జేసిన [3]నోసరిలి యతం డాసైనికులయాలాపంబులు వాలించి తనకుఁ జావు దప్పించు కొన నది దప్ప నొండుపాయంబు లేమిం జేసి. 228

కర్ణుఁడు ఘంద్రదత్తం బైనశక్తిచేత ఘటోత్కచుని జంపుట.

ఉ వైరివినాశనక్రియకు వాసపుఁ డిచ్చిన నుంచి యున్న యా
ఘోరపుశక్తి నాలుకలు గ్రోయ మెఱుంగులు ప్రజ్వరిల్ల ఘుం
టారవ మభ్రవీథి నిగుడం దగఁ గేల నమర్చి వేర్చి య
వ్వైరికిఁ బూఁచినం దలఁకి వాఁడు మహోన్నతఘూర్ణితాకృతిన్. 229

---

1 నొండుగడంకలు. 2 నత్యాశ్చర్యముం బొందఁగాన్. 3 నోసరి; నోసి.

తే. తెరలిపాఱఁగఁదలఁచుచోదృష్టితోడఁ, గూడికొనుముష్టి మృత్యువుతోడఁబుట్టు
వనఁగఁజాలునద్దివ్యసాధనములై చె, గగనతలమున భూతసంఘములు మ్రోయ. 230

వ. ఇవ్విధంబున రాధేయుండు మహోగ్రంబుగా వైచిన. 231

క. మును మాయ మ్రింగి దనుజేం, ద్రునియురము వగిల్చికొనుచు దుర్భరగతి వీ
పున వెడలి శక్తి యెగసెను, [1]వినువీథికి నుడుగణంబు వెలుకం బాఱన్. 232

వ. అప్పుడు. 233

క. సోలుచు బోరగిలం బడి, నాలుక వెడలంగఁ బెట్టి నడుము గఱచుచుఁ
లాలలు గ్రమ్మఁగ రక్తము, పాలుఁడు వికృతాస్యుఁ డగుచుఁ బ్రాణము విడిచెన్ 234

వ. ఇట్లు ఘటోత్కచుండు వడిన మనసైన్యంబున శంఖభేరిస్వనసహితంబు లగు సింహనాదంబులు సెలంగె నీపుత్రుండు బంధుమిత్రసమేతంబుగాఁ బ్రమోదంబు నొంది సూతనందనుం గొఁగిలించి తనయరదం బెక్కించికొని యుల్లసిల్లె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 235

క. [2]బలుమాయాబలబాహు, బలములు గలవాఁడు భీముపట్టి వడిన న
గ్గల మగుశోకముఁ గోపము, [3]నలఁచుం బాండవుల నెట్లు లైరొకో వారల్. 236

వ. అని యడిగిన నమ్మహీపతికి నతం డిట్లను నట్లు మృతుం డైన హిడింబాసుతుం జూచి శాంతేయు లత్యంతదీనమానసు లై కన్నీరు గడలుకొన నడలునఁ గుందిరి గోవిందుండు ప్రమోదంబు నొంది సింహనాదంబు సేసి శంఖంబు వూరించి పగ్గంబులు నొగల ముడిచి మందమారుతాందోళితం బగుమందారంబుచందంబు దోఁప నర్తించుచు నరదంబునడిమి కరిగి కిరీటిం గౌఁగిలించికొని వీఁపప్పళించి వెండియు నార్చిన నాతం డయ్యో వేంద్ర నుపలక్షించి. 237

ఉ. చచ్చె ఘటోత్కచుండు మనసైన్యము లెల్లఁ గలంగి నల్లడ
న్విచ్చుటఁ జూచి యేము వగ నెక్కొన వందెద మిప్పు డెమ్మెయిన్
వచ్చెఁ బ్రమోద మెట్లు గరువంపుఁజరిత్రము దక్కి లాఘవం
బచ్చుపడం జెలంగెదు మహాపురుషా యిది యేమి సెప్పవే. 238

కృష్ణుండు ఘటోత్కచుండు పడఁ దాను సంతసించుటకు నిమిత్తం బర్జునుతోఁ జెప్పుట.

వ. అనుటయు నయ్యచ్యుతుం డతని కిట్లను నింద్రుండు గుండలంబులు కొనుచుండి కర్ణుని కిచ్చినశక్తి యతనికడ నున్నంతకాలంబును నిన్ను బ్రదికించుట దుష్కరంబని తలంచుచుండుటం జేఁడు హిడింబానందనమీఁద నది వోయినం బ్రమోదంబు నొందితి నాసూతనందనుం డది నేత నుండెనేనిఁ జక్రగాండీవధరుల మై మనమిరువురముం గవిసితి మేనియు జయించు నతండు దేవసన్నిభుండు దివిజపతివేడినఁ గవచకుండలంబులు వికృత్తంబులు సేసి యిచ్చుట వైకర్తనుం డనం

1 వినువీథిని నుడుగణంబు వెలువెలఁబాఱన్; వినువీథి నమర్త్యగణము వెలుకం బాఱన్.
2 బలమాయాబలబాహు. 3 నలఁపఁగఁ బాండుసుతు లెట్లు.

బరఁగె నీకై మీతండ్రి యిట్లు నేయఁ డయ్యెనేని వాని కెదు రెవ్వరు కవచ కుండలవిహీనుం డై మానవసామాన్యంబు నొందుటను శక్రదత్తసాధనంబు లేమిం జేసియు నింక నీకు గెలువ వచ్చు నిట్ల యేకలవ్యశిశుపాలజరాసంధాదుల నీక కా నొక్కొక్క తెఱంగునం బిలుకుమార్చితి నిత్తఱి వార లున్నఁ గౌరవ పతి వారలం దెచ్చుకొను నమ్మువ్వురుఁ గూడిన నెవ్వరికి నోర్వ రా కుండు ఘటోత్కచుండును గిమ్మీరబకహిడింబులతోడివాఁడ ధర్మద్వేషంబును రోషం బును గలిమిం జేసి యొక్కప్పు డొప్పమి వచ్చుం గావున నద్దానవులయట్ల వీని పాలిసిపోకయు నా కభిమతంబు వీఁడు రావణునట్టివాఁ డగుట నిపుడు సావ కుండెనేనిఁ బదంపడి నాకుం జంపవలయు నిది సంతోషకాలంబు గాని శోక సమయంబు గాదు మనమొనలు గలంగెఁ గురుబలంబు పైకొనియెడు నీవుఁ దెలిసి యుత్సాహంబు వాటింపుమనియె ననిచెప్పిన విని ధృతరాష్ట్రుండు సంజ యుదిక్కుఁ మొగం బై. 239

చ ఒకనిని జంపి యిట్లు సనునుజ్జ్వలశక్తి నెఱింగి కర్ణుఁ డే
టికి నరుమీఁద దాని నిగిడింపక యిన్ని దినంబు లప్రయో
జకముగఁ జేసెఁ గయ్యము భుజాబలశాలి నరుండు వడ్డఁ బో
రికి మఱే యుత్సహింపఁ గలరే పెఱవారలు సూతనందనా. 240

క. పిలిచికొని యైనఁ బార్థుం, బొలియింపఁడ శక్తి నతఁడు [1]పోరికి నెవ్వా
రలు రమ్మన్నను వ్రత మయి, తలకొని చనుఁ గర్ణుఁ డేల[2]తప్పం జేసెన్. 241

వ. అని వెండియు. 242

తే నాతనూజులు దుర్బుద్ధు లీ తెఱంగు, నీవుఁ దలఁపవ యాశక్తి నీరజాక్షుఁ [లె.
డొడిచికొనియె నె[3]మొఱకుచేనున్న తియ్య, పండు వెసనాఁచికొనిన నేర్పరియుఁబో

వ. అనిన నమ్మహీపతికి సంజయుం డి ట్లనియె. 244

తే. రాత్రులీపని కర్ణుతో రాజు ననుజసమితియును నేనుఁ దగఁ జెప్పుదుము నరేంద్ర యతఁడు లెస్సగ విని యెల్లి యక్కిరీటిసచ్చుఁ బటుశక్తి నని బాస యిచ్చుమాకు.

వ. ఏము వెండియు నాకర్ణునితో ని ట్లందుము వివ్వచ్చుండు సచ్చినం దక్కటిపాండ వులం దొక్కనిఁ బద్మనాభుండు పట్టంబు గట్టుం గావున ననర్థమూలం బగున మ్మాధవుండు దెగిన జగతీరాజ్యంబు మనకు దక్కు నింద్రదత్తం బయినశక్తి నతని సమయించుట కార్యంబు. 246

క. అని చెప్పినయమ్మాటలు, విని యెల్లవిధములఁ గృష్ణవిజయులలో నొ
క్కనిఁ బొరివుచ్చెదఁజూడుం,డనుచుఁ జనుఁ సూతసుతుఁ డహంకారముతోన్.

తే. వినుము వేగిన సంగ్రామమునకుఁ బోయి,నప్పు డక్కర్ణునకు మాకు నందఱికును దోఁప దాబుద్ధి వెండియుఁ దోఁచుమగిడి, వచ్చి శిబిరంబు సొరఁగ దైవంబుకతన.

వ. దైవం బన వే ఱొకండు గలదె కృష్ణుండ యది యె ట్లనిన న ట్లర్జునుని బోధించు

1 పాలిసెన యె. 2 తప్పెం బెడుమా. 3 శితువుచే.

నప్పుడు సాత్యకి శౌరితో నాసూతసుతుం డీశక్తి యిన్ని దినంబులు ధనంజయు మీఁదఁ బ్రయోగింపమికిఁ గారణం బేమి యని యడిగిన నతండు. 249

తే. వానివా రెల్లనీపని వాని కెపుడుఁ,గఱుపుదురు వాఁడుఁ బూన్కిఁ గడఁగి వచ్చుఁ దాఁకుదల నేను వార లందఱును మఱచు, నట్లు నేయుదు నరునకున్నై కుమార.

వ. అని పలికి ధృష్టద్యుమ్నాదులం బోరొక్కాని యాతనిం గలపిఱొని సాత్యకి నుద్దేశించి. 251

క. మీరును బ్రాణములుఁ ద్రిలో,కీరాజ్యము నాదుబుద్ధికిం బార్థక్రియం గూరిమికిం బాత్రంబులె, యీ రేయి గదా సుఖించి యే నిద్రింతున్. 252

వ. అని చెప్పె నట్లు గావున మనకుఁ బళ్ళాత్తాపంబు వలవ దనుటయు ధృతరాష్ట్రుండు మీరు దైవోపహతుల రమ్మహాశక్తి దృణీభూతుం డగుఘటోత్కచు నకుం గా వ మ్మయ్యె నింక మీ వా రెవ్వరు నెప్పగునున బ్రదికెదరు చేయునది లే దట మీఁదివృత్తాంతంబు నెప్పు మనవుడు నజ్జనపతికి సంజయుం డి ట్లనియె. 253

తే. భీమనందనుచావునఁ బ్రేముడించి, ధర్తతనయుండు బాష్పాంబుధార లడర మేను డిల్లంబుగాఁ దేరిమీఁద వివశుఁ,డగుచుఁ జనికిలఁబడుటయు నచ్యుతుండు

వ రయంబునం జని కరంబులం బొదివి యతని నాలోకించి. 255

క. ప్రకృతిజనునట్టు లిమ్మెయి, వికృతిం బొందంగఁ దగునె విను మిట్లయినం జకితం బగు నీసైన్యము, సకలము లె మ్ముత్సహింపు సమరంబునకున్. 256

వ. నీవు వహించుగురుభారంబు దలంపక యింతయలంత నొందిన జయంబు సేకుఱు నే యనిన నతండు గన్నీరు కరతలంబున నొత్తికొని మెత్తనిమాటల ఘటోత్కచగుణంబులు గణుతించి కామ్యకవనంబునను గంధమాదనయాత్రను దమకుం జేసినసాహాయ్యం బుగ్గడించె వాఁడు నాకు భక్తుం డేనును సహాదేవు కంటెను వానికిం గూర్తు నట్టిపట్టి లే కున్న నాకు శోకంబు గా కుండునే యని తత్ప్రతివీరునిదెసకు నెలసిన యంతరంగంబు రోషాక్రాంతం బగుటయు నిక్కు మారు నిట్లు నేసినయాపుర్జాతుండ కాఁడె మున్ను నభిమన్యువిల్లు నఱికి చిక్కు పఱచి యబ్బాలునిం బలువురచేతఁ జంపించె నప్పుడు దవ్వుల నున్న సైంధవుని సవ్యసాచి సమయించె నది దానికి మాఱుగా దీరెండు క్రూరకర్మంబులకుఁ గర్ణునిఁ గడికండలు సేయక శాంతిం బొంద నేర్తునే యని బిగువులెలుంగునం బలికి దిగ్గన లేచి యాద్రోహికి నిన్నయు నేఁడును దోడ్పడినద్రోణుం దెగటార్ప వలయు నప్పనికిఁ బోవని వోవు నే సూతసూనుం డున్నె డకుం బోయెద నని శంఖంబొత్తి చాపంబు వుచ్చికొని రథంబు నడప సూతు నియమించి చనుచుండె నప్పు డచ్యుతుండు దమతేరిపైకి వచ్చి విష్వక్సు నీఱించి. 257

క. తనచేతన సూతసుతుం, దునుముదుఁ గా కనుచు నలుకతోడ రయమునం
జనియెడు ధర్మసుతుం డీ,తని నూరక చూచు చునికి దగునే మనకున్. 258

ఆ. అని రథంబు పెలుచఁ జన నిచ్చె నట్లు క్రో,ధాంధవృత్తి నరుగునవ్విభునకు
సమ్ముఖంబు గాఁగ సత్యవతీసుతుఁ, డరుగుదెంచి కరుణ నాదరించి. 259

వ. అతండు ప్రణతుం డైన దీవించి యి ట్లనియె. 260

సీ. అనిమిషనాథుఁ డిచ్చినశ క్తి యర్జును సమయింపఁ గర్ణుండు సంగ్రహించె
నది యున్న దాన నయ్యాపద వాటిల్లె నేని నయ్యలఁత సహింప వశమె
యీఘటోత్కచునకు నింతియశాల మై యూనెపంబునఁ దెగటాతెఁ జూవె
యిట్లు మే లిది దైవ మిచ్చినదురితనిస్తారంబు [1]నీ కింత దలఁచి సీవు

ఆ. సంభ్రమంబు దక్కి సైన్యంబు దోడ్పడ, మనుజపతులఁ దమ్ములను సుహృజ్జ
నములఁ గూర్చికొని రణంబు సేయుము కురు, ప్రతతితోడ నీదుబలము మెఱయ.

క. కలఁక యుడిపి చిత్తము నిర్మలధర్మోదాత్తముగ నమర్చి నెగడు మె
వ్వలనఁ గలుగు ధర్మం బ, వ్వలనికి జయమంగళము లవశ్యముఁ గలుగున్. 262

వ. అని హితోపదేశంబు సేసి. 263

క. వినుఁ మే నగుదివసంబున, నినుఁ బొందు ననూనమేదినీరాజ్యశ్రీ
యనుమాన మేమియును లే, దని గ్రక్కున నమ్మునీంద్రు డరిగె నరేంద్రా. 264

వ. ఇ ట్లమ్మహాముని సనుటయు సావధానుం డై పాండవాగ్రజుండు ధృష్టద్యు
మ్నుం గనుంగొని గురునిపురోభాగంబునఁ గౌరవసేన భీమసేనుండు దాఁకి
తెరల్చుచున్న వాఁడు నీ వక్కుంభసంభవప్రసంరంభంబు మాన్పుము తద్వినాశం
బాచరించుటకయి యనలంబున జనియించినవాఁడవు శిఖండిప్రముఖ పాంచాల
కుమారులంగొని యరవాయి గొనక యడరు మని పలికి కైలంకుల నున్నసకుల
సహాదేవ ద్రుపదవిరాట ద్రౌపదేయశైనేయకేకయుల నాలోకించి మీరును
ఫల్గునపురస్సరంబుగా ద్రోణవధంబునకుం గడంగుఁ డనుటయు. 265

క. వారలు దమతమబలములుఁ, దారును గవియుటయు నత్యుదగ్రత గురుఁ డ
వ్వీరానీకము మార్కొ ని, పోరికిఁ దనసైన్యసమితిఁ బురికొల్పి తగన్. 266

వ. బరనసంబు వాటించెఁ గురువిభుండును గోల్తల నేసె నప్పు డిరుదెఱఁగులవాహి
నులును దగ యెత్తి తూలం బొచ్చె నీసైనికులు డప్పియు నిదురయుం గదిరి
మేను లలయం [2]గొందలంపడి రెల్లవారికి నాత్రియామ సహస్రయామ యయి
తోఁచె నక్కొన్నను నిజధర్మంబు [3]ప్రతిపాలింప నడరి పెనంగుచుండిరి నిద్రాపరవశ
త్వంబున దివియలవారును హీనప్రయత్నులైనం దమంబు గవియం దొడంగె
నట్టియెడం గునికి కునికి యాయుధంబులు వడ విడుచువారును వాహనంబులు

1 మీ కింత; మీఁ దింత. 2 మడందపడి. 3 ప్రతిపాలించునట్టిపెనఁకువం బెనఁగుచుండిరి.

వోయినట్లు పోవం దెరలువారును జొక్కునం దమవారిం దాము దొరిరి పొడుచువారును మఱియు ననేకప్రకారంబు లగువికలసంచారంబుల గాసియగు వారును నగుటయుం గని గాండీవి యిరువాఁగు నుద్దేశించి యిట్లుం గెత్తి. 267

క. అడరెడునిద్రాభరమునఁ, గడు డస్సితి రెల్లవారుఁ గలనను జాడ్యం
బెడలఁగఁ[1] జొక్కుమడుఁపుఁడి, స్పుడ చంద్రుఁడు వొడుచువెండిపోరుటయొప్పున్.

వ. అనిన విని మనవార లందఱు నట్లు మే లని కర్ణదుశ్శాసనియనుమతి వడసి విశ్ర మించిరి పాండవసైన్యంబును విశ్రామంబునొందె గగనంబున దేవగణంబు ధనం జయధర్మజ్ఞత్వంబు ప్రస్తుతించె నయ్యవసరంబున. 269

ఆ కరుణ గలవు మమ్ము గారవంబున సుఖాన్వితులఁ జేసి తనఘు నీకు సురలు
వరము లెపుడు నిచ్చువారు గావుత మనోరథముఁ బొందు మమరరాజతనయ.

క. అని యక్కారవసైన్యము, జనములు సంప్రీతి సవ్యసాచికిఁ బలుదీ
వన లిచ్చుచు నాతనిఁ గీ, ర్తన సేయుచు నిద్రవొందె ధరణీనాథా. 271

వ ఆసమయంబున సుభయబలంబులయందును. 272

క. తరుణులకుచములపై రతి, పరవశులై యొఱగుపతులపగిది సమరసం
భరితశ్రమమున నిద్రిం, చిరి కరికుంభములఁ జెంది చెన్నుగ జోదుల్. 273

క. తురగంబులపై నాశ్వికు, లరదంబులమీఁద రథికు లప్పుడు నిద్రం
బొరసిరి కొందఱు భూస్థలి, నిరవుగ సుఖనిద్రసేసి రిట్లున్నంతన్. 274

సీ. నలువ చెందొవలతేకులకు[2]ననువు వెట్టఁ గోరి కావించినగుళిక యనఁగ
నఖలద్విజశ్రేష్ఠమగుచకోరచయంబుతపమునుల్లసత్ఫల మనంగఁ
బిగురుజొంపము నునుజిగియొప్ప నుదయాద్రి బొలుపారునవకల్పభూజమనఁగఁ
బూర్వపయోరాశి పొంతఁ గెంజాయచె న్నొదవిన పవడంపుఁ [3]బొద యనంగ

తే. నరుణరుచిఁ దనమండల మతిశయిల్లఁ, బొడిచి దివిఁ బ్రాఁకి దీధితు లడరఁ జేసి
యంత కంతకు నెక్కుచుసంతమసముఁ, గాలుకొనసీకచంద్రుఁడు గ్రాలెనధిప. 275

వ. ఇట్లు ప్రొద్దుండై కామినీగండపాండుచ్ఛవిం దొట్టి కుముదంబులకు జగన్నేత్రంబు లకు నానందం బొపాదించుచుఁ జంద్రుఁడు మహేంద్రప్రముఖదిజ్ముఖంబు లలంక రింపఁ గౌరవపాండవబలంబులు మేలుకని యాలంబునకుఁ దొడంగె నప్పుడు కురు రాజు గురునికడకుఁ జని యతనియస్త్రవీర్యశౌర్యంబు లగ్గించి యిట్టివాఁడవు నీకు సరిగానివారిం బాండవులఁ బెద్దసేసికొని శిష్యత్వంబువాటించిపోటునకుం జొరక తిరుగుట నాభాగ్యంబుచందంబు గాక నేనేమి నేయవచ్చు ననవుడు నతండు గనలి యర్జునుండు శిష్యుం డని మన్నించియుఁ గాదె ఖాండవం బొఖండలుండు గోలు పోయె ఘోషయాత్రఁ జిత్రసేనాదిగంధర్వులు నిన్ను విడిచి వలియం బొతీరి నివాతకవచకాలకేయాసులు వొలిసి రిది యేల వలవనిపురుక్తు లనుటయు

1 జొక్కుడుపుఁ డిస్పు. 2 పన్నువ; పన్నువ. 3 బోదె యనఁగ.

నమ్మనుజపతి గోపించి సంరంభంబుగా నక్కుంభసంభవుతో నీవు సవ్యసాచికిఁ జాలవేనిం జూలన శాకనిలువుము కొంతసైన్యంబు గొని నీయోపినవారితోడం బెనంగు మేరును దుశ్శాసనశకునికర్ణులు నాకవ్వడిం గూల్చెద మనిన సవ్వి యవ్వీరుం డట్ల చేయుం డిది గర్జం బిత్తెఱంగునన గెలుతురు గాని పాం డని పలికి వెండియు. 276

క. కుడిచితి కట్టితి పెట్టితి, వుడమి సమస్తంబు నఖిలభోగంబుల నె
క్కుడుపేర్మి ననుభవించితి, తొడరుము వెఱపుడిగి పార్థతోడఁ గుమారా. 277

వ. అని యప్పాంచాలబలంబుదిక్కు వేరుక్కున నడచెఁ గౌరవపతియును బాండవుల వలనికి నురవడించె నిట్లు వేకువజామున సంగ్రామంబు సెల్లఁ బదంపడి తూర్పు నెట్టి నగుచు వచ్చె నప్పు డచ్యుతుం డర్జును నాలోకించి [1]రెండుమైల గండు మిగిలివచ్చి పోరెడునిమ్మూఁకల నన్నిటిని డాపట నిడి తఱుమవలయు ననియతం డొడంబడ నమ్మెయి నరదంబు నడపె భీముండును బరవసంపుమూటల భీభత్సునిం బురికొలిపె నివ్విధంబున గడంగినగాండీవిం బొదివి దుర్యోధన దుశ్శాసనశకుని కర్ణులు పెల్లేసిన నయోధ్యవరుం డందఱ కన్నిరూపు లై యేట్లాడ నిరువాఁగును జెరసి [2]తలలు వట్టికొని పోట్లాడెఁ దదనంతరంబ. 278

క. మొనలో నిలువక యుత్తర, మునకై చని యేకతంబ మొనసినగురునిం
గని పాండవసైన్యము పులిఁ, గనినహరిణకులమునట్లు కంపము నొందెన్. 279

వ. ఇత్తెఱంగున నెఱి గలిగి యద్దెసవారిం బిలిచిన నాసైనికు లచ్చెరువడువారును గోపించువారును గడంకలు దెచ్చుకొనువారును నివ్వెఱఁ గందువారును నయిరంపు విరాట్ద్రుపదులును ద్రుపదు[3]మనుమలలోన మువ్వురును గేకయపతులును సబలంబుగా బలువిడిం గవిసి యక్కుంభసంభవుం జుట్టుముట్టిన నతండు.

మ. ప్రజనెల్లం దునుమాడి యుగ్రముఖుఁ డై పాంచాలపౌత్రత్రయం
బు జముం జేరఁగఁ బుచ్చి కేకయుల కేపుం జేవయుం జూపి యం
బుజముల్ గోసినకైవడిం దలలు సంపుల్లాస్యభల్లంబు ల
క్కజ మై యసుండ నిగిడ్చి త్రుంచెఁ బటుదోర్గర్వం బఖర్వంబుగాన్. 281

విరాట్ద్రుపదులు ద్రోణునిచేతఁ జచ్చుట.

వ. వెండియు. 282

శా. చంచద్బాణపరంపరాప్రహతులక్ సైన్యంబుఁ గ్రూరోద్ధతిం
బించెం బించిన నింక నెన్నఁటికి నిస్సీ భూరిభావాబలం
బంచుం గూడి కడంగి నొంపఁ గుపితుం డై మత్స్యభూవల్లభుం
బాంచాలక్షితినాథునిం దునిమె దర్పస్ఫూర్తి శోభిల్లఁగన్. 283

వ. ఇవ్విధంబున విరాట్ద్రుపదులు వడిఁ జూచి ధృష్టద్యుమ్నుండు ద్రోణుం జంప నయితినేనిం గులాచారధర్మంబులకుం దప్పినవాఁడ నగుదునని పలువురు విన బాస

1 రెండు మొయిల. 2 యనికలం దలకొనిపోట్లాడెఁ. 3 గొడుకులలోన.

యిచ్చి పాంచాలసేనాసమన్వితుం డై యతనిపయిం గవిసినం గురుపతి గర్ణాదు
లుం దానును నడ్డపడి పెనంగెఁ బెనంగినం దవులంబడినయాద్రుపదనుదనుం గనుం
గొని యనిలతనయుం డదల్చి నన్నుఁ జూడు మనుచు నడరిన నప్పార్షతుండును
గూడికొనిన నక్కారవేశ్వరుండును బరవసంబు సేయుటయు నుభయబలంబులుం
బురికొని తలపడిన సంకులసమరం బయ్యె నంత. 284

క. విరియించి తామరలలో, నరుణాంశులు సొచ్చి సుభగ మగుసౌందర్య
స్ఫురణము నొందఁగఁ దోఁచెం, దరణి యుదయశిఖరిమీఁద ధరణీనాథా. 285

వ. అప్పుడు రెండుదెఱంగులజనంబులుం గాలోచితకృత్యంబులు సలిపి క్రమ్మఱఁ
గయ్యంబు సేయం దొడంగిరి ప్రొద్దెక్కిన నెండతాఁకును రేయింటియలజడియ
నప్పటియాఁకలియు నొడళ్లు డిల్లపడం జేసినను మొగంబులు వెడంగుపఱిచినను
బొలివోనిపారుషంబుల నయ్యిరువాఁగునుం గడంగి కలయఁ బెరసి పెనంగు
నారభసంబునం బెల్లెసఁగుధూళికతంబునం బోయినరాత్రి మగుడ వచ్చెననుబుద్ధి
యెల్లవారికిం బుట్టె నట్టియెడ ద్రోణధనంజయులు మిసిమింతులు గాక సేనలం
జీకాకుపడ నీక పొదివి పోరించిరి చెట్టిదంబు లగువివిధాస్త్రశస్త్రపాతంబులం గరి
తురగపదాతివ్రాతంబుల శరీరంబులం దొరంగురుధిరం బారేణువు నడంచినకొలఁది
నిలువక బహుళప్రవాహంబుల నుత్పాదించె నార్పులు బొబ్బలుం బోట్లనొఱలు
చప్పళ్లును జిందంబుల మ్రోఁతయు బెరసి పరఁగి నలుదిక్కులుం బిక్కటిల్లె నా
సమయంబున. 286

తే. పతియు యుపరాజుఁ గవలను బార్థగురుఁడు,భీముఁ గర్ణుండుఁ దాఁకి రుద్రామలీల
వారిరథబలాగతులు దుర్వారవిశిఖ, విసరణంబులు నద్భుతవిధము లయ్యె. 287

క. నకులుఁడు నృపతియు నొక్కఁ, డొకనిం జుట్టుకొని నచ్చునొప్పును బలుపుం
[1]బ్రకటీకృతశౌర్యమ్మును, సకలజనముఁ బ్రస్తుతించె జగతీనాథా. 288

క. విను సహదేవుఁడు దుశ్శా,సనసూతునిఁ దునుమ నతఁడు సారథికృత్యం
బును జలుపుచు నేయుచుఁ [2]గవి,సిన నాతఁడు నొంపఁ బఱచెఁ దురగంబుల్. 289

ఉ. భీముఁడుఁ గర్ణుఁడుం గదిసి భీమసముద్ధతి నేటు లాడి రు
ద్దామగదాభినిపాతనవిధంబులు నప్పుడు గల్గె నయ్యెడ
భీమునివాజులఁ రయముపెంపునఁ గర్ణుఁడు గూల్చె మార్గణ
స్తోమమునం గురుప్రతతిచూడ్కులకుం బ్రమదం బొనర్చుచున్. 290

ద్రోణార్జునులద్వంద్వయుద్ధము.

వ. పవననందనుండు నకులస్యందనం బెక్కి గురుండును గిరీటియు వివిధబాణాసారం
బుల నంబరంబు గప్పుచు సమరవిహారంబు సలిపి రట్టియెడ. 291

క. గురుఁ డేయ నరుఁడు ద్రుంపఁగ, నరుఁ డేయఁగ గురుఁడు ద్రుంప నానావిశిఖ

---

1 బ్రకటితశౌర్యముఁ గనుఁగొని. 2 గది, యన...నత్తురగంబుల్. 3 నిపాతములదల్పులుఁ జప్పుడుఁ గల్గి.

స్మరణపరిహరణముల క,చ్చెరు వందుచు నుండి రుభయసేనలజనముల్. 292

చ. దొరఁకొని దివ్యబాణములు ద్రోణుఁడు బల్విడి నైంద్ర మాదిగా
నరుపయి నేయ నాతఁడు మనంబునఁ గొంకక తత్తదస్త్రము
ల్వెరవున నేసి యేసి యఫలీకరణం బొనరించి వేర్చు ద
ద్వరశరజాలముఁ గురునివారిత మై యడఁగుం బొరిం బొరిన్. 293

వ. ఇట్లు సదృశంబు లగుశస్త్రబలబాహువీర్యశౌర్యంబు లసదృశంబుగాఁ బోరునగ్గురు
శిష్యుల నుపలక్షించి సురఖచరవిద్యాధరులు దమలోన. 294

క. హరుఁడు వినోదార్థముగా, నిరుమే నయి రణ మొనర్చె నింతియ కా కి
ప్పరుసున నక్కజ మగుసం,గర మొనరింపంగ నొరులఁ గంటిమె యెందున్. 295

వ. అను చుండి రప్పుడు. 296

మ. క్షితియుం బర్వతకోటియుఁ బడఁకై నగ్నిచ్ఛాయ లయ్యెఁ దిశ
ల్చతురంభోనిధులుం గలంగె భయలోలం బయ్యె దేవవ్రజం
బతిసంక్షోభము నొందె నొక్క-మొగి సైన్యద్వంద్వముఁ ద్రోణుఁ డు
ద్ధతి బ్రహ్మాస్త్రము మార్మితో నియతమంత్రస్ఫూర్తి సంధించినన్ 297

వ. ఇట్లు [1]సువిహితసంధానుం డై యతం డమ్మహాస్త్రంబు ప్రయోగించిన. 298

తే. అంతరంగంబునం దొక యింతయేని, యలుకు లేక తనర్చి బ్రహ్మాస్త్రమునన
వేడుకకుఁ[2]మరలించినవిధము దోఁప, నద్భుతంబుగ వారించె నర్జునుండు. 299

వ. ఇత్తెఱుంగున నెలు పోటమియు లేక యయ్యిరువురుఁ బోరుటయు నత్తఱిం గెరలిన
సందడికయ్యంబుకతంబున మాని యగ్గురుపార్థులు పాంచాలకౌరవబలంబులసై
దఱిమి రాసంకులసమరంబున దుశ్శాసనుండు ధృష్టద్యుమ్నుం దాఁకి యోర్వక
తోలంగె నతండు ద్రోణుమీఁదం గవిసినఁ గవలును దోఁప్పడం గృతవర్మ యడ్డ
పడి పెనంగె సుయోధనుండును సాత్యకియుఁ దారొక్కని తమశైశవక్రీడలు దలంచి
యుగ్గడించి రాజధర్మం బిట్టిద కాకయని తలంచి పోరం జొచ్చి రట్టియెడ నాశిని
పరుండు భూపరువిల్లు ద్రుంచిమేనునొంచిన నోహాటించి యోసరించి డప్పిదీర్చికొని
మగుడ నవ్వాధవానుజుం దలపడియెప్పటియట్ల కలంగంజొచ్చినంజూచి రాధేయుఁ
డయ్యోధవరు దెసకు నడరినం గని వడముడి యతని మార్కొని తూపులు నిగిడిం
చిన నవి నిలువరించి నవ్వుచు నాతం డవ్వీరుసారథి సొగయను శరాసనంబు దుని
యలై తొరఁగను జేసిన నాబల్లిదుండు బలుగద ద్రిప్పి బిట్టు వైచిన సూతుండు
రథంబును బొడియైననుం దెరలక సూతసుతుండు శరవ్రాతంబు నిగిడించె నపు
డనేకచతురంగంబు లెడసొచ్చె ధర్మతనయుండు మాత్స్యాదిబలంబులం బురి
కొల్పుకొని కుంభసంభవుదిక్కున కురవడించె నంత మధ్యాహ్నం బగుచు వచ్చె
నాసమయంబున నకులసహదేవసమీరనందను లర్జును నుద్దేశించి యెలుంగెత్తి 300

---

1 నియతసంధా. 2 శ్రమ మిచ్చినవిధము.

తే. కోలుమసఁగి గురుండు పాంచాలసేన, నేలకును గోలకును దెచ్చె నీవు గడఁగి
కౌరవులఁ బాయవఱపు మేకతమ యైన,నతనిఁ బరిమార్చు జోకొని యబ్బలంబు.

వ. అనుచు సయ్యాచార్యుఁడై గవిసి రిట్లు పెక్కుబలంబులు గ్రమ్మినఁ బటుప్రదర జాలంబులు వఱపి పొడి సేయునమ్మహాత్ము నాలోకించి ధర్మతనయభీమనేనమాద్రీ తనయులు గూడికొని తమలోన. 302

మ. కరులం గూల్చుచుఁ దేరులఁ నఱకుచుఁ గర్జిల్లి ఘోటమ్ములఁ
నరులఁ నెత్తుటఁ దేల్చుచుఁ దొలల నానారూపఖండంబు లై
తోరఁగం జేయుచుఁ గుంభజుండు విలసద్దోర్దండచండాకృతిం
దెరలం బై జను దెంచునేపు మనలం దీర్పంగ నోపుం దుదిన్. 303

వ. ఎవ్వరికేని నిలువరింప నలవిగాదు నరుండును ధర్మపరుండై యూర కున్న [1]వాఁడు దెగువకుఁ జొరం డనుచుఁ దలంకిరి వారితెఱంగు గనుంగొని కమలనాభుండు దమతేరు వారలకడకుం గొని పోయి కిరీటితో ని ట్లనియె. 304

చ. అనిమొన దేవదానవుల కైనను గెల్వ నశక్య మిమ్మహా
త్మునిఁ నొకమందు సెప్పెద [2]సుతుఁ హతుఁడయ్యె ననంగ విన్నయం
తన యితఁ డాయుధంబు దిగఁ ద్రావి యచేష్టతఁ బొందు నప్పు డీ
తనిఁ బరిమార్ప వచ్చు నిది దప్ప నుపాయము గల్ల దెమ్మెయిన్. 305

వ. కావున నశ్వత్థామ సచ్చె నని యొక్కరుం డతనికిఁ జెప్పుట గర్జం బనిన విని యచ్చటియందఱు నిదియ మే లని ధర్జునుండు దాని కొడంబడక యుండెఁ బాండ వాగ్రజుండు విషాదంబుతో విచారించెఁ దదనంతరంబ. 306

క. భీమునిచే నని నశ్వత్థామ యనం బరఁగుభద్రదంతి వడిన ను
ద్దామగతి నన్నెవమ్ముగ, నామారుతపుత్రుఁ డేగి యగ్గురుతోడన్. 307

వ. అశ్వత్థామ సచ్చె నని చెప్పుటయుఁ జిత్తంబు జల్లని చెదర బెదరియు నతండు దనకొడుకునస్త్రవీర్యాదిగుణంబులు గణుతించి యప్పలుకులు పెడచెవులం బెట్టి కలంక లేక ధృష్టద్యుమ్నుఁడై గవిసి పె ల్లేసి యతని కడ్డపడిన పాంచాలరథి కుల నిరువదివేవుర వధియించి మాత్సర్యబలంబున కుఱికి యేనూఱు రథంబులఁ బదివేలు మాతంగంబుల నన్నియ తురంగంబులం బొరిగొని తేజరిల్లి రాజుల గములకు నాది గొనునప్పుడు విశ్వామిత్ర జమదగ్ని భరద్వాజ గౌతమ కశ్యప వసిష్ఠాత్రిప్రభృతిమునివరప్రకరం బాతనిపాలి కేతెంచి భారద్వాజా నీవు బ్రాహ్మ ణుండవు వేదవేదాంగవిదుండవు నీకు సంగ్రామంబు సేయ ధర్మం బగునే యిం తకు మున్ను చేసి తేనియఁ జేసితి గాని కాలంబు పూర్ణం బయ్యెఁ గాన యింక నుడుగుట మేలు మామాటలు వట్టి యాఁయుధంబులు వెట్టి శాంతిఁ బొందు మని చెప్పి యంతర్ధానంబు సేసిన నవ్విప్రవరుండు వారలపలుకు లూహించి

1 వాఁ డనుచుం దలంచిరి. 2 సుతుండు మృతుండ యనంగ.

భీమసేనువచనంబులం దలంచి యగ్రభాగంబునకు వచ్చియున్న ధృష్టద్యుమ్నుం గనుంగొని వికలచిత్తుండును శోకాయత్తుండును నగుచు నిజపుత్రుండు సచ్చుట బ్రదుకుట యజాతశత్రువలన నున్నరూపు దెలియువాఁ డై యతని నడిగె నయ్యవసరంబున వాసుదేవుం డవ్వసుమతీపతి కి ట్లనియె. 308

తే. అడరి యీవిపసమున[1]పరాహ్ణమునను, ద్రోణుఁ డని సేసినక్షౌ ఘ్నఁ ద్రుంగిపోక
యుండ నేర్తురె యిక్కఁడియోధు లెవ్వ,రైన విను సుతిగాదు సత్యమ్ము సుమ్ము.

క. మము నీతని కొప్పింపక, సముచితముగఁ గాచికొను మసత్యవచనదో
షము లేదు ప్రాణరక్షణ,సమయంబున నతనికొడుకు సచ్చిన యనుమిా. 310

వ. అని పనిచె నట్టియెడ నయ్యుధిష్ఠిరుతో భీమసేనుం డే నప్పుడు కృష్ణుండు సెప్ప నయ్యోధవరు వధియించునుపాయంబు విని యదియ మనంబున నుండ మాళ వేంద్రుం డగునింద్రవర్మవారణం బశ్వత్థామ యనుపేరిటిది నాచేతఁ జచ్చె నది నెపంబుగ నతనికి నశ్వత్థామ సచ్చె ననిచెప్పితిఁ జెప్పిన నొక్కింత విచారించి యమ్మాట దెస ననాదరంబు సేసె నీకు విజయంబు గోరి హితం బుపదేశించు నీ గోవిందునివాక్యం బుల్లంఘింపక నీవు నట్ల చెప్పుము నీవచనమ్ము నమ్ము నమ్మి యతండు గయ్యంబు సేయఁ జే యాడక చెడు నని యొత్తి చెప్పుటయు. 311

ధర్మజుఁడు ద్రోణునితో నశ్వత్థామ సచ్చెనని యేనుఁగుసెపంబునఁ జెప్పుట.

క. మఱి నయ్యిరువురమాటలుఁ, బదిలంబుగఁ బట్టికొనుటఁ బట్టియు నెట్లుం
దుది నది యట్టుల కాఁగల,యదియై యుండుటను దాని కతఁ డొడఁబడియెన్. 313

వ. ఇట్లు సమ్మతించి. 313

క. [2]అనృతభయము నాజిజయముఁ,గొనియెడుతమకంబుపెంపు గుదియింపఁగఁ బాం
డునరేంద్రునగ్రతనయుం, డనుమానము వాయఁ బెట్టి యస్త్రగురునితోన్. 314

తే. వలయుఁగొలఁది నెలుంగెత్తి వర్ణసమితి, యచ్చుపడఁగ నశ్వత్థామ సచ్చెననియె
నని పదంపడి యల్లన యతనిచెవికి, వినఁగ రాకుండఁ గుంజరమనియె నధిప. 315

వ. ఇవ్విధంబునం బలుకుటయు. 316

క. నేలకు నల్లెఁడు పొడువునఁ, గ్రాలుచు మును మెఱయు గురుని రథచక్రము ల
క్కాలంబున సమరజయ,శ్రీలోపము దెలియ నంటసిలఁ బడియె నృపా. 317

వ. అప్పుడు. 318

క. తనుఁ బాండుతనయులకు ద్రో,హునిఁగా నక్కుంభజస్తుఁ డూహించుచు న
మ్మను లట్టుసెప్పి రటు గా,వునఁ గాకేమి యిది దగ వవుం బొ మ్మనుచున్. 319

శా. ధృష్టద్యుమ్ననిఁ జూచుచున్ రణసముద్రేకంబు బాహాబలా
వష్టంభంబును శౌర్యనిర్వహణగర్వస్ఫూర్తియుం దొంటియు
తక్కిష్టత్వంబును దక్కి స్రుక్కి వగ బుద్ధిం బీఱుమీఁ గాడఁగాఁ

1 పరాంశమునను. 2 అనృతంబున నాజి...గొనియెడు కతమునను బెంపు.

జేష్టాహీనతఁ బొంది యగ్గురుఁడు సంక్షిప్తాంగుఁ డై యున్నెడన్. 320

వ. అతనివధంబునకై హంచాలవిభునివేలిమిం బుట్టినవాఁ డగుట నప్పార్షతుండు దత్సమయజనితోత్సాహారోషవిశేషాయత్తచిత్తుం డగుచు నమ్మహీసురవరు మీఁదం గవిసి యేసిన ననికి నొల్లనియల్లంబునం బరునియుల్లాసంబు సహింప లేనితేజంబునం బురికొని యతండు వోరం దొడంగిన దివ్యాస్త్రంబులు ప్రతి భాసింపక యుండె న ట్లయినను మనసుబలిమికలిమిం బ్రకృతిబాణంబుల నాతని బాణబాణాసనరథధ్వజసూత కేతనంబులువొడి నేసె నాధృష్టద్యుమ్నుండు గద గొనినం దునియలు గావించెఁ బలకయు వాలుసుం గొని వచ్చి యవ్వీరుండు సారథితురంగంబులయంగంబుల వ్రయ్య నేయఁ దత్కరవాలఖేటపాటనంబు నేసి తనువునం జండకాండంబులు నించె నట్లు నించి నొంచినం గని శినివరుండు గృపకర్ణకృతవర్మలతోడం బెనంగు చుండియుఁ గ్రూరనారాచదశకం బయ్యా చార్యుమేన నిగిడించె నంత నత్యంతరయంబునం జను దెంచి యనిలనందనుండు ద్రుపదనందనుఁ గుంభసంభవుబారికిం దప్పించుకొని పోయినం బో పొమ్మని పలికి డెందం బెప్పటిచందం బగుటయు నిశ్చలభావం బొందె నివ్విధంబున నాలుగు దివసంబులు నొక్కరాత్రియు నే నగుదివసంబులో నిరువదిగడియలు [1]నిరువదివే లట్ట లాడ భండనంబు నేసి పాండవబలంబుల నుఱుమాడి వేరడవి గొని కాలి పొనుంగువడిన కార్చిచ్చుకైవడిం గుదిసి యమ్మహాత్ముండు. 321

సీ. సంగరంబునఁ దన్వి సని శాంతిఁ బొందిన చిత్తంబుతోఁ దమసేనదిక్కు
గనుఁగొని పెలుచ నోకర్ణ యోకృప యోసుయోధన పోర ననొ్నత్తియెపుడుఁ
జెప్పుదు రేను నాచే నయినంతయుఁ జేసితి నింక నిశ్చింతవృత్తి
సుగతికి జనఁ గోరి తగ నుజ్జగించెద బాణాసనంబును బాణములును

తే. దెలివి గలిగి మనుఁ డని పలికి శరశ,రాసనము లూడ్చి తేరిపై ననఘమూర్తి
యొప్పఁగూర్చుండిసంభృతయోగనిష్ఠ,నొంది తేజోమయాత్ముఁడై యుండెనధిప.

వ. అట్టియెడ ధృష్టద్యుమ్నుండు గృపాణపాణియుఁ బొదచారియు నై భారద్వాజు దెసకుం గవియుటయు నుభయసైన్యంబుల హాహాకారంబు లెసఁగె నంతం దనువు విడిచి యప్పుణ్యపురుషుండు ప్రకటజ్యోతీరూపంబున నెగసి పరమస్థా నంబునకుం జనియెఁ దత్తేజోమూర్తి యేను గంటిఁ గృష్ణార్జునధర్మనందనకృపా చార్యులును గనిరి దక్కటిమానవులు గానరు సురలు సూచి సంతసంబునం బొదలి రట్లడరినయాద్రుపదనందనుండు. 323

ధృష్టద్యుమ్నుఁడు మృతుం డైన ద్రోణునికంతంబు దునుముట.

చ. అరదముపైకి దాఁటి కుపితాత్మత ద్రోణుశవంబు కేశముల్
గరమునఁ బెట్టమర్చికొని ఖడ్గహతిన్ మెడ ద్రుంచి వైచె స

---

1 నిరువదియొక్క వే యట్టఁగాడ.

త్వరముగ మాను మాను మనువాక్యముతో నరుఁ డేఁగ[1]ఁ గప్పు సు
మ్ముర యని ధర్మజుండు దివిముట్టునెలుంగున బిట్టదల్పఁగన్. 324

వ. ఇ త్తెఱుంగునం దునిమి యతం డయ్యట్టయుం దలయును ధరణీతలగతంబు నేసె నిట్లు శతవృద్ధుం డగునయ్యస్త్రగురుండు నీదుర్మంత్రంబునఁ ద్రుంగి పోయినం బొంగి పాండవానీకంబు పైకొని తఱిమిన మనమొనలు వెఱచఱచి కనుకనిం బఱచెం బఱచిన మనంబు గలంగి యప్పుడు నీకొడుకు లేటమొగంబులు వడు దొరలతోడం గూడఁ దిరిగె నట్టియెడ దుర్యోధనదుశ్శాసనకృపకర్ణకృతవర్మ మద్రేశ్వరులు మాతంగంబులం దురంగంబుల ముందఱ పెట్టికొని కటకటా యనుచు నింత వుట్టునే యనుచు నింక నేమి గల దనుచు నెట్లు నేయం గలవార మనుచు నేది దుది యనుచు మరలి మరలి చూచుచుం జనుచుండఁ దక్కిన యలంతిమానుసు లెల్లను దలచీర వాటించుతలంపు లేక యొండొరుల నిలు నిలు మని పలుకుచుం గాలు నిలువక పలుదిక్కులకుం బాఱి ర త్తఱి నశ్వ త్థామ ము న్నొక్కఁ కెలసం గయ్యంబు నేయుచుండి నీసేన య ట్లగుటఁ గనుం గొని య క్కుఱపతికడకుం జని యతని కి ట్లనియె. 325

తే. బలము లిదియేమి నలుగడఁ బాఱఁ జొచ్చెఁ, గర్ణకృపముఖ్యు లేటికిఁ గలఁగిలేట
మొగము వడి రేల నీవును మున్ను వోలె,నిలువరింపంగఁదగియెడు నిలుపులేవ.

వ. అని యడిగిన నతం డతనిమొగంబు సూచి యాచార్యు తెగుట నెప్పం బోయి డగ్గుత్తిక వడి యూరకుండె శారద్వతుండు వెలువెలం బాఱుచు నెట్టకేలకు నెలఁ గు దెచ్చికొని. 327

సీ. పాంచాలపాండవప్రముఖసైన్యంబుల దోర్బలుండు బలువిడిఁ ద్రుంచు చుండ
నుక్కఱి పాండవు లొక్కచోటికి వచ్చి నిలువరింపఁగ లేక తలఁకుటయును
వాయుతనూజుఁ డశ్వత్థామ సచ్చెఁ జుమ్మని కుంభజునితోడ నాడుటయును
నమ్మాట గొనక ధర్మాత్మజు నవ్వార్త యాచార్యుఁ డేర్పడ నడుగుటయును

తే. భీముచేత నశ్వత్థామనామగజము
మున్ను చచ్చుటకతమున నన్న రాధి
పతియు నది నెపముగ నట్ల పలుకఁ జాల
నడలి యతఁ డాయుధంబులు విడుచుటయును. 328

వ. అప్పుడు. 328

క. గురుఁ డమలయోగనిష్ఠం, దిర మై యుండంగ వచ్చి ధృష్టద్యుమ్నుం
డరదముమీఁది కరిగి త,చ్ఛిరోజములు వట్టికొని యసిం దునుముటయున్. 329

వ. చెప్పి యప్పుడు ధర్మనందనధనంజయులు వారింప నతం డుడుగక యట్లు నేసె ననియు నెఱింగించి యిట్లు భారద్వాజుండు పడిన బలంబులు విఱిగె నేమును

1 నల్లు ముమ్మ ర.

నిరుత్సాహుల మయితి మేనుంగువేరినెపంబుగా నట్టిమాట వుట్టుట కృష్ణకృతం
బయినకపటోపాయంబు గానోపు నని యంతయు నేర్పడం బలికె ననుటయు
ధృతరాష్ట్రుండు సంజయుదిక్కు మొగం బై. 330

మ. వరదివ్యాస్త్రవిదుండు బాహుళునుఁ డశ్వత్థామ శ్రీరాముతో
సరి నేయందగువాఁడు దండ్రితల పాంచాలాత్మజుం డట్లు ని
ష్ఠురుఁ డై పట్టె ననంగఁ ద్రుంచె నన వించుఁ వారితోఁ గూడ నా
తుఁడ వై పోయెనొ పోక నిల్చి యలుకఁ దోర్దర్పముం జూపెనో. 331

క. తను నాధృష్టద్యుమ్నుం, దునుముటకై కోరి కనియె ద్రోణుఁడు పరమా
స్త్రనిరూఢిఁ బరశురాముఁ డ,తని కిచ్చినయంతవట్టు దన కతఁ డిచ్చెన్. 332

వ. అట్టిజనకు నాద్రుపదనందనుం డట్లు నేసిన నక్కొడు కెట్లు నేసెనో విన వలతుం
జెప్పు మనవుడు నమ్మహీపతి కతం డి ట్లనియె. 333

తే. కృపునిపలుకులు విని దట్టకెంపు గదుసు, గన్నుఁగవ నశ్రుజలములుగ్రమ్ముదేరఁ
బాణితలమున నొత్తి యాద్రోణతనయుఁ, డిట్టు లనుఁ దగఁ గౌరవాధీశుతోడ. 334

ఉ. చావులు లేవె యెందు ననిఁ జచ్చుట యొప్పదె యిట్లు లోకసం
భావితు నమ్మహాత్ముఁ దల వట్ట నొకం డనువాఁడిమాట య
మ్మై వడిఁ దాఁకి చిత్తమున కార్తి యొనర్ప సహింప రాదు గా
కే విన నున్కి వాఁ డెఱుఁగఁడే నను నిమ్మెయి భంగ పెట్టునే. 335

క నాదివ్యాస్త్రంబులు బా,హాదర్పము [1]నింకఁ గాల్పనా గురుఁ డాఁపిం
దా దిక్కుమాలి పగతుని,చే వైన్యముఁ బొందె ననెఁ యిసీ యేమందున్. 336

క. దీనికి మూలము ధర్మజుఁ, డా నిక్కము గల్గురాజు నని దండితుఁగా
నే నెట్లు నేసి పుత్తుకొ,నో నాచిత్తముకలంకయును నెవ్వగయున్. 337

ఆ. పుత్రుఁ గనుట యెల్ల శత్రునిచేఁ దల,వట్టి తాను దునుమఁబడుట కయ్యె
నస్త్రగురున కింక నన నేమి గలదు నా,యిచ్చుబాస కౌరవేంద్ర వినుము. 338

మ హరిఁకుం బాండవులుఁ మదీయపటుబాహాశక్తిదివ్యాస్త్రని
ర్భరసంతాపపరీతు లై యొడుఁగ ఘోరస్ఫారసంక్రీడఁ ద
త్తురగస్యందనవారణప్రకరముల్ ద్రుంగఁ విజృంభించెద
న్నురసంఘంబులు వచ్చి యడ్డపడిన ద్రుర్వారదర్పోద్ధతిన్. 339

క. తనుఁ దాన చెప్పికొను టొ,ప్పనిపని యగు నైనఁ దండ్రి పరిభవమునకుం
గనలు గదిరి యి ట్లంటిని, విను మే నే మనిన నేమి వృథ [2]వో దధిపా. 340

అశ్వత్థామపూన్కివలనఁ గౌరవయోధులు మరల ననికిఁ గడంగుట.

వ. అని పలికి మఱియు ని ట్లను మాతండ్రి నారాయణు నారాధించి యొక్కమహా
స్త్రంబు వడసె నది నాకు నిచ్చె నద్దివ్యసాధనంబు వధ్యు లవధ్యు లనువిభాగంబు

1 గాల్పు గాల్పుమన్నను. 2 గా దధిపా.

లేక విరోధివిధ్వంసనంబు నేయుఁ దత్ప్రయోగంబున జయంబు నొందుదుం
జూడు మనుటయు నమ్మహీపతియు ననుజులు సేనాపతులును శంఖంబులు
వూరించి సింహానాదంబులు సేసి మరలిన భేరీమృదంగాదితూర్యధ్వనులు నింగి
ముట్టఁ దురంగరింఖారథనేమిగజపదఘట్టనంబుల నిల గ్రక్కదల మనసైన్యం
బులు మరలి యురవడించె ననిన విని ధృతరాష్ట్రుండు. 341

ఆ. అట్లు గడఁగుకౌరవానీకములఁ గని, పాండుపుత్రు లేమిభంగివార
లై రెఱుంగఁ జెప్పు మనవుడు నమ్మహీశ్వరున కిట్టులనియె సంజయుండు. 342

వ. ఇత్తెఱంగునం గురుబలంబులు పురికొనినం గౌంతేయులుం గూడుకొని సైన్యంబు
సుసంగతంబుసేసికొని సంగరక్రీడకమరి రప్పుడు గ్రీడినాలోకించి ధర్మతనయుండు.

క. గురుఁడు వడిన నవ్విధమునఁ, బరమభయాకులతఁ బొంది పఱిచియు నట వే
తిరిగి కురుబలము పోరికిఁ, గర ముష్ఠతి నగ్గలింపఁ గత మెయ్యదియో. 344

క ఇలయును నింగియు నద్రునం, జెలఁగె మహారవము వారినేనల గురుచా
వలుక నొనర్చిన నక్కడ, బలరిపుఁ డేతెంచి తోడుపడి నడచెనొకో. 345

వ. అనిన విని యమ్మనుజపతికి నతం డి ట్లనియె. 346

ఆ. న్యస్తశస్త్రుఁ డైనయాచార్యుఁ జంపిన, నెవ్వరొక్కొ వారి కివ్విధంబు
బలిమి గలుగఁ జేసి రలుకమై ననుచు సం,దియముపడఁగ నేల తెలియ వినుము.

చ. జనకు నధర్మవృత్తిమెయిఁ జంపుటకై తల పట్టి నొక్కరుం
డన విని రిత్త వోవునె మహాద్భుతశౌర్యము నస్త్రవీర్యముఁ
[1]మనము జగంబుఁ గన్న యతిమానుషవిక్రమశాలి వీని నె
వ్వని కెదురంగ రా దనఁగ వ్రాలిన ద్రోణసుతుండు భూవరా. 348

తే. జన్మవేళన యాతఁ డుచ్చైశ్శ్రవంబు,భంగి హేషించెఁ బృథివి గంపంబు నొంద
నప్పు డతని కశ్వత్థామ యని యొనర్చెఁ, బేరు జనములు విన నశరీరవాణి. 349

వ. అతండు సూవె కౌరవసైన్యంబు నిప్పటిసంరంభంబునకుం గారణం బని చెప్పి
వెండియు. 350

ఆ. అనఘ నిన్ను శిష్యుఁడును ధార్తికుండు స,త్యవ్రతుండు నని మహాదరమున
నడిగె నీవు ధర్మహానికి నోర్చిన, గురుఁడు నిశ్చయించె గొడుకుచావు. 351

క. చలముకొని యిట్లు వడయఁగ, వలయునె రాజ్యంబు దీన వచ్చినకలిమిం
గలుగునె పెంపుం జెరును, వెలి రైతిమి లోకమునకు వేయును నేలా. 352

వ. అదియునుం గాక. 353

మ. వల ది క్లేశ మని యేను జెరెలుఁగునఁ వారించుచుం. బొఱిఁగాఁ
దల యి క్లేటికిఁ బట్టి త్రెవ్వ నడిచెఁ ధర్మప్రణాశం బెదం

1 మనము బలంబునుం గలయమానుష ; మనలు జగంబునుం గనునమానుష.

దలఁపం డాగ్రహావృత్తిఁ బార్షతుఁడు దద్దైన్యంబునం గ్రోధవి
హ్వలుఁ డై యీతనిపై వడిం బడక యశ్వత్థామ సైరించునే. 354

క. మనసేనల నొక్కెత్తునఁ, గొనఁ దలఁచి కడంగి వచ్చుగురుపుత్రుని మా
ర్కొన ధృష్టద్యుమ్ననిఁ గా,వను శక్యమె నీకు నిచటివారికి సధిపా. 355

వ. అనినం గోపించి యనిలనందనుం డాసంక్రందననందనునఁ గిట్లనియె. 356

చ. అడవుల నుండుతాపసులయట్టులు వల్కెదు రాజనీతి యి
ట్లొడఁబడి చేయ వచ్చి వధ కొల్లమి యొప్పునె ధర్మనిష్ఠ యె
క్కడఁ గల దాసభ ద్రుపదకన్యకపాటున కిట్టి వెన్నియుం
గడుఁకొని చేసిన మనలఁ గల్మష మొందఁగ నేర దర్జునా. 357

తే. అరులు మనమీఁద నురవడి నరుగుదేర,నేము సిడిముడిపడుచుండ నిట్టులనుట
యొప్పు దురిసినపుండుల నుప్పు [1]వెట్టె, దరయ దీనికి నిన్నునే మందుఁ బార్థ. 358

క. కురువీరు లెఱుఁగుదురు ననుఁ,గురువీరుల లెఱుఁగు నేనుఁ గొంత యెఱుఁగుదుఁ
శరపరిఘప్రహరణములఁ, బొరిగొనియెదఁ గాక వారిఁ బో నిచ్చెదనే. 359

వ. అని పలికె నప్పుడు ధృష్టద్యుమ్నుండు బీభత్సున కిట్లనియె. 360

చ. వెరవును లావు లేనిప్రజ వేయువిధంబుల దివ్యభూణవి
స్ఫురణము సూపి చూపి పొరివుచ్చె మహోగ్రత ధార్మికుండె య
గ్గురుఁ డది గాక యే నతనిఁ గూల్పన పుట్టినవాఁడ నింతవ
ట్టరయక నన్ను నిట్లు సెడ నాడుట పాడియె నీకు వాసవీ. 361

క. పితృసఖుఁ డగుభగదత్తునిఁ, బితామహుం డైనవృద్ధు భీష్ముని నీ వు
ద్ధతిఁ జంపుట పుణ్యంబే, ప్రతివీరునిఁ జంపు లేల పాపం బయ్యెన్. 362

క. భూనాథుఁడు బొంకఁడు విను, మేనును ధర్మంబు దప్ప నిది యేటికి మి
థ్యానింద శిష్యవంచకుఁ, డైనగురుఁడు సచ్చె గెలువు మరిసైన్యంబున్. 363

ఆ. అనియె ననుడు సంజయున కాంబికేయుఁ డి,ట్లను మునీంద్రజాతుఁ డైనద్రోణు
నట్లు నేసి యద్దురాత్ముఁ డమ్మెయిఁ బల్క, వినుచు నచటివారు గనల రెట్లు. 364

ద్రోణపరిభవంబునకుఁ గోపించి సాత్యకి ధృష్టద్యుమ్ను నాక్షేపించుట.

సీ. అనుటయు నాసూతతనయుఁ డవ్విభునకు నిట్లను సతని రూక్షోక్షణముల
నరుఁ డుపలక్షించి తొరఁగుకన్నీరితో నిట్టూర్పు నిగిడించి యిట్టిరోత
మాట లేటికి నన మాఱు వల్కక హరి ధర్మపుత్రాదులు దలలు వంప
నలిగి సాత్యకి ద్రుపదాత్మజుఁ గనుఁగొని నీజిహ్వ దునియదు నీశిరంబు

తే. వగుల దమ్మెయి గురునకుఁ బరిభవంబు, సేసియిమ్మెయిఁబలుకంగఁ జేయునదియుఁ
గలదె యీరాజసన్నిధిఁగాన బ్రదికి,తింకఁ బలికిన నోరు వ్రేయింతుఁ జుమ్ము. 365

1 వెట్టె, దరయ నతఁ డిందఱికు సెక్కుడయ్య ; వెట్టు, టరయ నిది నిన్ను నే మందునయ్య.

క. తనమాఱే యని గంగా,తనయు శిఖండియ వధించెఁ దత్కార్యం బా
తనికిఁ బ్రియమైనఁ బనిచెం, దనమనుమనిఁ బనుపు నేత దగదె నరనకున్. 366

వ. ఆశిఖండియు నీవు నుద్భవించి పాంచాలకులంబు గీర్తికిం బుణ్యలోకంబునకుం
బాపితి రనిన ధృష్టద్యుమ్నుండు నవ్వుచు నతని నవలోకించి. 367

క. సైరించిన నెఱుఁగవు నీ, చారిత్రము దలఁప నన్యశరకృత్తకరుఁ
భూరిశ్రవుఁ జంపి తదియు, వీరవ్యవహారమే వివేకవిహీనా. 368

తే. అతఁడు నీయొమ్ముద్రొక్కి-నయపు డొకండుఁ, జేయఁజాలవ యఁగ్గురుసాయకములఁ
బాండవానీకములు విచ్చిపాఱ నెన్ని,యెడల మారొక్కంటి వాతనినెఱుఁగ వెట్లు.

క. వలవని ప్రేలరిమాటల, నలిగింపకు నన్ను నేమి యాడిన నింకం
దల ద్రెవ్వ నేయుదుం గురు, బల మదె పురణించె బడలుపఱుతము రమ్మా. 370

వ. అని పలికిన శినివరుండు రోషారుణితలోచనుం డై కోదండంబు రథంబున నిడి
గద వుచ్చికొని మాటల నలిగెదేని వ్రేటున శిక్షించెద ననుచు ధరణికి లంఘించి
కవిసినం గని కేశవుండు పనుపం బవనతనయుండు రథంబు డిగ్గి రయంబునం
జని పట్టి యాఱుడుగులకొలఁది నిలువరించె నట్టియెడ సహదేవుం డాశై నేయు
నుద్దేశించి మిమ్మును బొంచాలుఁగ డచినబంధువులు మాకును మిమ్మును
మిమ్మును మిగిలినబాంధవు లాపాంచాలురకును వారలకంటె మాకంటె నెక్కుడు
సుహృజ్జనులు మీకును లే కునికి నెల్లం బిట్టిమీలో మీ రెరవుపడం దగునే
యలుక దక్కు మనునెడ నాధృష్టద్యుమ్నుండు పడముడితో నతనిం బట్టక విడు
వుము నాచేతం గాని నీచేత నిలువండు నే నొక్క చేతి భూరిశ్రవుండనే యేల
యడిచిపడియెడు ననవుడు నాభీమసేనుబాహువులలోనం దిరుగుడువడుచు సుర
గంబుచందంబున సాత్యకి రోజు చుఱ్ఱం గృష్ణయుధ్ధిష్ఠిరు లయ్యెఁవురం బ్రయ
త్నంబున వారించిరి తదనంతరంబ. 371

క. భేరీమృదంగశంఖమ,హారవములు సెలఁగఁ బొండవానీకంబుం
గౌరవసైన్యముఁ దాఁకెను, వారిధు లొండొంటిఁ దాకువడు వమరంగన్. 372

క. మును ద్రోణునిఁ బోలియించితి, మని పాండవబలము బలియు నశ్వత్థామం
గొని కురుసేనయు నత్తఱి, ననూనగర్వమున నుద్భటాటోపమునన్. 373

వ. పెనంగం దొడంగె నప్పుడు ద్రౌణి దుర్యోధనుం గనుంగొని. 374

క. అనృతంబు వలికి బ్రదికెద, మని చూచినరాజుమూఁక లన్నియు నె క్లి
యనిఁ బడియెడునో యెమ్మెయి, గనుకనిఁ బఱచెడునొ చూడు కన్నారంగన్. 375

వ. అని పలికి నియతుం డయి యతండు నారాయణాస్త్రంబు ప్రయోగించిన. 376

మ. ధరణీచక్రము దిర్దిరం దిరిగె మార్తాండుండు గుంఠిభవ
త్కిరణుం డయ్యె దిశావితానము వడంకెఁ మిన్నదిర్చెఁ మహీ

ధరసంతానము లోలి గ్రక్కదలె నుద్భ్రాంతంబు లై యంబుధు
ల్వారలెం గట్టలమీఁద బిట్టపిడుగు ల్రోసెఁ మహోదగ్రతన్. 377

వ. ఇట్లు భీకరాకారం బై దుర్వారంబయిన యద్దివ్యసాధనంబు మండలార్ధచంద్ర భల్లనారాచశూర్పప్రముఖంబులు ననలమయంబులు నగుననేకచేదీప్యమాన మూర్ధనమూర్తులు గైకొని కౌంతేయసైన్యసంతానం బంతయు నొక్కపాయ గాఁ గవిసినం గని తెంపుపెంపునం దత్తైన్యనికరంబులు వివిధవిశిఖంబుల నయ్యయిముఖంబుల మగిడించుచు బలువునం గడంగినం బొంగుచు నింగిని నేలను నడుమను నాభీలజ్వాలాజటిలంబుగాఁ బైపయి నడరి యమ్మహాస్త్రంబు చతురంగంబులం ద్రుంగించుచు నెదు రెంతెంత పెనంగె నంతంతియ పేర్చి యేర్చుచుం బఱవం దొడంగిన నమ్మొనలు పఱవం దొడంగె నప్పుడు నరుం డూర కునికి సూచి నారాయణుండును నతండును వినుచుండ ధర్మసూనుండు సాత్యకి ధృష్టద్యుమ్నుల నాలోకించి యి ట్లనియె. 378

సీ. ఆసభఁ బొంచాలి గాసిసేయఁగ నుపేక్షకుఁడయి చూచెఁ బెక్కండ్రఁ గూర్చి
కొని బాలు నభిమన్యుఁ గూల్చె నించుకవడి యాఁగిన నర్జునుఁ డగ్నిఁ జొచ్చు
ననువగ మనల నాతనికిఁ దోడ్పడఁ బోవ నీ కాఁగె నమ్మొయి నిట్టిధర్మ
పరుఁ డైనకలశసంభవుతోడ సరివచ్చు టుచితంబె యీవచ్చునుజ్జ్వలాగ్ని

తే. వలని కరిగెద మీరు మీవాహినులును, బాతి పొం డెక్కడేని నప్పార్థకోర్కి
యంత సఫలతఁ బొందెడు నచ్యుతుండు, నెట్లు దనకు రుచించెఁ దా నట్లు సేయు

వ. అనిన విని జనార్దనుండు సత్వరుం డై పెద్దయెలుంగున నెల్లవారును విన సైనికు లారా సామజహయరథంబులు డిగ్గి యాయుధంబులు వెట్టి నిలువుండు భూమి గతు లగునిరాయుధుల నిమ్మహాస్త్రం బేమియుం జేయ దది యె ట్లనిన ని ట్లగుట దీనికిఁ బ్రతివిధానంబుగా దీని నొసంగినమహాత్ముండు విధియించె ననుటయు సకలజనంబులు నమ్మాట కియ్యకొని యట్లు సేయం జూచినసమయంబున సమీర నందనుండు. 380

చ. డిగకుఁడు వాహనంబులు గడిందిమగంటిమి గోలుపోవ మీ
రు గడఁక దక్కి పెట్టకుఁడు రూపఱి నాయుధముల్ మహాస్త్ర శ
క్తి గెలుతు గోత్ర భిత్కులిశతీవ్రశరంబులవైభవంబు భూ
రిగదవిహారభంగియు నరిప్రకరంబులు పిచ్చలింపఁగన్. 381

వ. అని బరవసంబు సేసి శంఖం బొత్తి మల్ల చఱచి సింహనాదంబు సెలంగ నశ్వ త్థామకు మార్కొనుటయు నవ్వీరుం డదల్పుతో నన్నారాయణాస్త్రంబు నిగుడం జేసిన. 382

క. అనలశిఖాసదృశము లగు,ననేకబాణములు భీమునరదము వొదువం

గని యమ్మొనయోధులు వాహనములు వెస డిగ్గి పెట్టి రాయుధము లిలన్.

వ. పదాతిజనంబులుం గైదువులు వెట్టి రప్పు డద్దివ్యసాధనం బెవ్వరికి బాధకంబు గాక యాభీమసేను దెసకు మొగం బగుటయు. 384

క. నరుఁడు గని సత్వరంబుగ, వరుణాస్త్రం బేయుటయును వావిరి నది త
త్పరుషత మానెడునట్లుగఁ, బరఁగిన గురుసుతుఁడు పెద్ద ప్రబలం చేసెన్. 385

నారాయణాస్త్రపీడితుం డగుభీముఁ గృష్ణార్జునులు రథంబు డిగ్గఁ జేయుట.

వ. ఇవ్విధంబున నశ్వత్థామ యమ్మహాస్త్రంబు దీపింప జేసిన నది పేర్చి కార్చిచ్చు వో
దువుచందంబున సమీరనందనుం జుట్టు ముట్టె నట్లు సమరవిముఖు లై యేమి
యుం గాకున్న ధర్మనందనాదులను బలిమి వడలనిచలంబున ననలంబుచేతం బొ
దువం బడినవృకోదరునిం గని కృష్ణార్జునులు దేరు డిగ్గి రిత్తచేతులం బాతే వారు
ణాస్త్రంబుకతంబునం బెద్ద గాలక యున్న యాభీముని రథంబు డిగ్గఁ దోడ్వ
డిగక బిగిసిన నచ్యుతుం డతని కిట్లనియె. 386

తే. ఇమ్మహాస్త్రంబుఁ గడిమిమై గ్రమ్మఁజేప, నెవ్వరికి రామిఁజేసి కా కేము శక్య
మైన నూరక యుండుదు మయ్య వలవ, దుడుగు నాబుద్ధి విని డిగనుఱుకు తేరు. 387

వ. అనుచు నతని నిరాయుధుం జేసి యర్జునుండును దోడ్పడ నరదంబు డిగ్గఁ
దోడ్చె నిత్తెఱంగునఁ బాండవసైన్యం బంతయు దైన్యంబు నొందుటయు నా
రాయణాస్త్రంబు ప్రశాంతిం బొందఁ దదనంతరంబ. 388

క. హరి వనుప వారిబలములు, పురికొని వాహనవితానములు శస్త్రాస్త్రో
ద్ధురభంగి నొప్ప నడరెం, గురుసేనలమీఁదఁ దూర్యఘోషము సెలఁగన్. 389

వ. ఆసంరంభంబు సూచి సుయోధనుం డశ్వత్థామతో నింకను నమ్మహాస్త్రంబు
ప్రయోగింపు మనుటయు నతం డది పునఃప్రయోగంబున కర్హంబు గా ద
ట్లయినం బ్రయోగించినవారిన వధియించు ని ట్లగుట గురునకు వరదానకాలం
బునం గేశవుం డానతిచ్చెఁ జావోటములు రెండును నొక్కరూప కావున
నమ్మహనీయాస్త్రంబు పగతుర నోడించి యంతటితోడఁ దెగియెఁ గృష్ణుం డీ
యుపాయంబున నప్పరమసాధనంబు గడపి పుచ్చె మన మేమి సేయుద మనుచు
నిట్టూర్పు నిగిడించె ననవుడు నాంబికేయుండు సంజయున కిట్లనియె. 390

క. నారాయణాస్త్ర మిమ్మెయి, వైరిచమూసంచయంబు వధియింపక పో
రారాజును ద్రోణియుఁ బా, రేరూపున సంచరించి రెఱిఁగింపు తగన్. 391

వ. అని యడిగిన నమ్మనుజపతికి సూతసూనుం డిట్లనియె. 392

క. ఆమనుజపతికి నశ్వత్థామ యటులు సెప్పుటయు నతం డన్యాస్త్ర
స్తోమంబునఁ బాండవసేనామర్దన మాచరింపు నావుడుఁ గడిమిన్. 393

తే. ద్రోణి గెంతేయసేనపై బాణవితతిఁ, బరఁగఁ జేయుచు నాచార్యమరణ మంత
రంగసంతాప మొనరింప నక్కజముగఁ, బతిమి పాంచాలతనయునిఁ దాఁ గెనధిప.

తే. తాఁకి యిరువదేనమ్ము లుదగ్రవృత్తి, నతనితనువునఁ బఱపి రయంబు మెఱయ
మఱియు నిరువదిమూఁడుగ్రమార్గణములు,నిగుడఁజేసిన నాతండు వెగడుపడక
వ. నిశితనారాచంబుల నొప్పించినం గోపించి. 396

మ. గురుపుత్రుండు గడంగి సూతు హరులం గోదండముం గేతువుఁ
ధరణిం గూల్చినఁ జూచి సాత్యకి మదౌద్ధత్యంబునం దాఁకుడుఁ
శర మొక్కింటన మూర్ఛ వుచ్చి వెస భృష్టద్యుమ్ను ఘాలంబు ని
ష్ఠుర నారాచహతంబు సేయుటయు వాఁడుం దేరిపైఁ సోలినన్. 397

వ. కనుంగొని రోషవిషాదంబులు మనంబునం బెనంగొనం గిరీటియు భీమసేనుం
డును గవిసిన బాసట యై శిశుపాలపౌత్రుం డగుయువరాజును మాళవుం
డగు సుదర్శనుండును బౌరవుం డగువృద్ధక్షత్రుండునుం గూడికొని యయ్యే
వురు నయిదయిదుసాయకంబు లేయ నక్కుంభసంభవసంభవుండు వానిం
బంచవింశతికాండంబుల ఖండించె నిట్లు దొడంగి యందఱకు నన్ని రూపు లై
యేపునం బోరుచుండి ప్రచండభల్లత్రయంబున భుజంబులు శిరంబునుం దునిమి
సుదర్శనుఁ గృతాంతదర్శనంబున కనిచి పౌరవుతేరునుం దలయును నఱకి విశిఖ
శిఖలం జేదికుమారు మ్రందించి మదంబున సింహనాదంబు సేసి శంఖం బొత్తి
నం జిత్తంబులు గలంగి పాంచాలురుం [1]బొండవబలంబులుం జలం బెడలి
పాఱినం బోక నిలిచి భీమార్జును లమ్మొన మరల్చి రప్పుడు పాకశాసనతనయుం
డతని నిలు నిలు మని యదల్చి సంరంభవిజృంభితుం డై. 398

క. గురుసుత నీదుభుజావిస్ఫురణము దివ్యాస్త్రవీర్యమును గురుధరణీ
వరు దెసకూర్మియుఁ జూపితి, దెరలకుమీ యనుడు నతఁడు దీప్తాకృతి యై. 399

మ. నియతిం బావకబాణ మేయుడు మహాగ్ని జ్వాలికామాలిక
ల్లాయసందోహరథవ్రజద్విరదమాలాసద్భటశ్రేణికా
క్షయముం జేయుచు సర్వభూతభయదాకారంబునం బేర్చి య
త్యయకాలజ్వలనోద్ధతిం గవిసి యేకాక్షౌహిణిం ద్రుంపఁగన్. 400

క. కురుసేన యబ్బి యార్చుచు, నూరియు నరుఁడు మడియుదురు శరానలశిఖల్
సరి గలరే త్రిభువనముల, గురుసుతునకు ననఁగఁ దూర్యఘోషము లెసఁగెన్.

తే. ఎల్లదివ్యబాణంబులుఁ బొల్ల వోవఁ, జేయునట్లుగ బ్రహ్మ సృజించినట్టి
కీర్తనీయమహాస్త్రంబు గ్రీడి మంత్ర, నిష్ఠ యొప్పఁ బ్రయోగించె నృపవరేణ్య.

వ. ఆబ్రహ్మాస్త్రంబుచేత నద్భుతం బగునశ్వత్థామయాగ్నేయాస్త్రంబు సంక్షీణం బగు
టయుఁ గైటభాంతకుండును గిరీటియుం బాంచజన్యదేవదత్తంబులు పూరిం
చినఁ బొండవసైన్యంబున సింహనాదశంఖభేరీమహారావంబులు సెలంగెఁ గౌరవ

---

1 పవమానసూనుండు లోనుగాఁ గలపాండవబలంబులు చలం బెడలి పాఱినం బోక నిలిచి యప్పాకశాసనతనయుం డమ్మొనల మరల్చి యతని నిలు నిలు మని,

సేన లేటమొగంబు వడియె నప్పు డగ్గురునందనుండు. 403

ఆ. తెల్లమయ్యె నాకు దివ్యాస్త్రబలము లే, కునికి సిగ్గు మాలి యనికి నింకఁ
గడఁగ నేల దీని నుడిగెనఁ గా కని,యుల్లమునఁ దలంచి విల్లు వైచి. 404

వ. అరదంబు డిగ్గి తొలంగి పోవం బోన. 405

క. జిగి దొలఁకాడఁగ నేలకు, మొగి లేలొకొ డిగ్గె ననఁగ ముంచటఁ దోఁచెఁ
విగతదురితత్వభాసుం, డగువేదవ్యాసుఁ డమ్మహాపురుషునకున్. 406

ఆశ్వత్థామకు వ్యాసుఁడు కృష్ణార్జునులమహిమ సెప్పుట.

వ. తోఁచిన వినయసంభ్రమంబులతోడ వినతుం డై గద్గదకంఠుం డగుచు ముసీం
ద్రా మదీయం బగునాగ్నేయాస్త్రంబు పృథ యయ్యె నిది యేమిమాయయొ
యెఱుంగ సురాసురగంధర్వాదిజాతులకును దుస్సహం బయినయద్దివ్యసాధ
నంబు మనుష్య లగుకృష్ణార్జునుల దహింపఁ జాల దయ్యె ననవుడు నాతపోధన
వర్యుండు వినుము నీసంశయంబు వాపెద నని యతని కిట్లనియె. 407

ఆ ఆదిదేవుఁ డైనయవిష్ణుఁ డఖిలలో,కాభిరక్షణార్థ మై జనించి
మహితతపము సేసె మైనాకశైలంబు,నందుఁ బెద్దకాల మభవ్యగుటఁచి. 408

సీ. పవనాసనుఁడు నూర్ధ్వబాహుండు నగుచు నన్నారాయణుం డతిఘోరనిష్ఠఁ
జలుపునాతపమున సంతుష్టుఁ డై బొలశశిరేఖ నొప్పారుజడముడియును
శూలపినాకాదిసుమహాదాయుధముల వెలిఁగెడుచేతులు విలసదురగ
యజ్ఞోపవీతసమంచితవక్షంబు శోభిల్లఁగాఁ బొడసూపె శంభుఁ

తే డపుడు పద్మాక్షుఁ డవ్విరూపాక్షునకు ధ,రాతలము జానుపాణిశిరంబు లొంద
మ్రొక్కి నిలుచుండినుదుటిపై మోడ్చుగేలు,భక్తిగదియించియిట్లని ప్రస్తుతించె.

క. స్థావరములు జంగమములు, నీవలనం గలిగెఁ దద్వినిర్మలరక్షా
ప్రావీణ్యము దగఁ బ్రభువుల, కేవారల కైన నీవ యిత్తు మహేశా. 410

క. సుర లాదిగఁ గలజీవులు, పురుషార్థచతుష్టయంబుఁ బొందిసుఖత్వ
స్ఫురణము నొందుట నీ దగు,కరుణాతిశయంబు వడసి కాదె కపర్దీ. 411

క. వేదములు [1]ధర్మవాచక,వాదంబులుఁ దద్విలాసవంతం బగుధా
త్రీదేవోత్కరము భవ,త్ప్రీదుర్భావములు గావె బాలేందుధరా. 412

క నినుఁ దనుఁ గా నతినిర్మల, మనస్సమాధిప్రకర్షమగ్నతవలనం
గనుఁగొని తద్రూపభజన, మొనరించుమహాత్ముఁ డమృత మొందుఁ బశుపతీ. 413

వ. అని మఱియు ననేకభంగులం బ్రస్తుతించి దేవా నిన్ను భక్తి భజియించునాకు
ననన్యసులభప్రభావం బొసంగు మని యభ్యర్థించుటయు దేవముఖ్యుం డగువిష్ణు
దేవుం బ్రసన్నదృష్టి నాలోకించి యపరమేశ్వరుండు నీవు నరసురగంధర్వ
కిన్నరగరుడోరగాదిభూతంబుల నవలీల గెలిచి పరమతేజోవిరాజమానుండ వై

1 ధర్మవాక్ప్రియ.

వర్తింపుము నీకు నస్త్రంబుల శస్త్రంబుల నగ్నిజలంబుల నళిని నార్ద్రింబునను శుష్కంబునను స్థావరంబునను జంగమంబునను జావునొప్పులు లే కుండం గల యవి దొడరిన నన్నెన జయింపు మని వరం బిచ్చెం గావున ననన్నారాయణుం డవిజయ్యుం డై నెగడె నతనియంద జనియించిననరుండును నట్టివాఁ డై కూడి సంచరించు నరసఖుం డగునద్దేవుండు నిజమాయావిశేషంబుల జగన్మోహనుండై విహరించు నమ్మహాత్ము లిరువురును దానవుల వధియించుటకును ధర్మసంస్థాప నంబు నేయుటకు నై వలసిన యప్పుడెల్లను జననాదికృత్యంబులు నైకొని వినోదింతురు వారలు గదా యీకృష్ణార్జును లని చెప్పి కృష్ణద్వైపాయనుండు వెండియు ని ట్లనియె. 414

క. నీవుఁ దపస్తేజోవి,ద్యావిభవసమగ్రమూర్తి వగు నైనను నీ
కే వినిపించెదఁ దెలియం,గా వినువారలకు నీకుఁ గలయంతరముల్. 415

తే. శుభ్రమగునుర్వ్యుత్తిక సురుచిరంపుఁ, బ్రతిమఁగావించికొనియందుఁ బరమునావ
హించి పూజావిశేషంబు లెల్లఁ జేసి, నీవు దొలుమేనఁ గొలిచితి నిష్ఠతోడ. 416

క. వారలు లింగాధిష్ఠా, నారూఢుం గా నొనర్చి యర్చించిరి భ
వ్యారాధనపరు లై ముసు, గౌరీపతి నతులనియమకల్పన వెలయన్. 417

వ ఎట్టెఱుంగునం జేసినను బరమేశ్వరారాధనంబు సర్వార్థసాధనం బగు నందును లింగంబునందుఁ బూజించుట యర్చ్యయం దారాధించుకంటె ననేకగుణంబు లెక్కు డు గావున లింగార్చనపరు లగువారల నర్చారాధకుండ వగు నీకు నెట్లు జయింపవచ్చు మీమీపూర్వజన్మంబుల యర్చనంబులఫలంబులు దారతమ్యం బులతో ననుభవింపవలవదే యని తెలియం బలుకుటయు నశ్వత్థామ పులకి తాంగుండును సమాహితాంతరంగుండు నై రుద్రునిం దలంచి సమస్కరించి కేళవుం గొనియాడి పరాశరనందనున కభివందనంబు నేసిన నమ్మహాముని యంత ర్ధానంబు నేయఁ దానును మరలి వచ్చి నిజరథారూఢుం డై యరుణగభస్తి యస్తగిరిసమీపంబున కరుగుటఁ గనుంగొనుచుఁ గురుపతిపాలికిం జని యతనికిం గాలోచితం బెఱింగించినవాఁ డై బలంబులఁ దివియ నియమించె నట్లు దిరిగి దీనంబు లగునాననంబులతోడం గౌరవులు విడిదలకుం బోయిరి పాండవులు బహుతూర్యనినదంబులు సింహనాదంబులుం జెలంగం బొంగారినసముద్రంబు చందంబున నుల్లసిల్లుసైన్యంబు మగిడించికొని నిశ్చింతంబు లగునంతఁగకరణంబు లతోఁ గృష్ణోపలాలితు లగుచు నిజశిబిరంబులకుం జనిరి తదనంతరంబ ధనంజ యుండు. 418

వేదవ్యాసముసీంద్రుఁ డర్జునునకుఁ బరమేశ్వరుమహిమ సెప్పుట.

మ మహనీయాకృతి సంయమిప్రవరు ధర్మస్ఫూర్తిసంకీర్తనీ
యు వాతాగ్నిప్రతిమానతేజుఁ గరుణాయుక్తుం బ్రతీపాన్వయో
ద్భవు నాశ్చర్యకరప్రబోధనిధి వేదవ్యాసుఁ బుణ్యక్ జయా

వహుఁ డై వచ్చినవాని నాగమసుఖావాసాననాంభోరుహున్. 419

వ. అంతంతం గనుంగొని యత్యంతవినయసంభ్రమంబులతో దండప్రణామంబు
నేసి యాసనార్ఘ్యపాద్యాదిపూజనంబుల నారాధించి సమీపభూమిం గూర్చుండి
కృతాంజలి యై సుప్రసన్నం బగునమ్మహామునివదనంబు వీక్షించి. 420

తే. అవధరింపు మహాత్మ కయ్యమున నేను, శాత్రవుల నేయఁబూనుచో సరభసముగ
నడరి ముందటు నొకరుఁడు పుడమి నడుగు, లిడక పావకనిభమూ ర్తియెసక మెసఁగ.

చ. కిరణము లుల్లసిల్లఁ దనకేల నుదగ్రపుశూల ముండఁగాఁ
బొరిఁ బొరి నంపు ఘోరముగఁ బుట్టినశూలపరంపరల్ గరం
బరుదుగ వారి నెల్లఁ దెగటార్చఁగ నే వెనుకఁ శరంబులం
గురియుచుఁ జంపినాఁడ ననికొందు జయంబు సముద్భటంబుగన్. 422

క. అప్పురుషుఁ డెవ్వఁడో యని, యెప్పుడు మదిఁ దలఁతు నతని నేర్పడ నాకుం
జెప్ప వలయు ననియడిగిన, నప్పార్థున కిట్టు లనియె నమ్మునిప్రీతిన్. 423

వ. నీయడిగినయతండు. 424

ఉ. ఆదికినాది లోకముల కన్నిటికిం బ్రభుఁ డవ్యయుండు వే
దాదిపవిత్రవాచకసహస్రపరిస్ఫుటవాక్యరూపుఁ డం
భోదళనప్రకారకశుభోదయకారణదివ్యనామముఁ డం
బాదయితుండు దృఙ్మహితఫాలుఁడు లోలుఁడు భక్తియుక్తికిన్. 425

క. యోగీంద్రచిత్తకమలా, భోగమధుపవిభుఁడు ప్రకృతిపురుషాత్ముఁడు ని
ర్భోగస్వరూపుఁ డవ్యక్తాగోచరుఁ డధికసులభుఁ డమలాత్ములకున్. 426

ఉ. నీలగళుండు శంకరుఁడు నిత్యుఁడు సత్యసురూపుఁ డుజ్జ్వల
త్కాలమహానలప్రశమకప్రచురామృతవృష్టివిస్ఫుర
ద్బాలమృగాంకశేఖరుఁడు దైత్యకులప్రవిదారణక్రియా
లోలపరశ్వథుండు సకలుం డమలుండు ప్రియుండు శాంతికిన్. 427

వ. అని ప్రశంసించి కవ్వడి గనినవాఁడు రుద్రుం డగుటఁ దేటపఱచి దక్షమఖమథన
త్రిపురమర్దనాదు లగునద్దేవునిదివ్యలీల లుపన్యసించి మహాదేవపశుపతిశివప్ర
ముఖంబు లగుతదీయభవ్యనామంబులకుం బ్రవృత్తినిమిత్తంబు లగునర్థంబులు
దెలియ నిర్వచనంబు నేసి యట్టిపరమేశ్వరుండు నీకు వరదుం డయి సన్నిధి నేసె
నతనిం గని పెన్నిధిఁ గన్న వేదవోలెం గృతార్థుండ వై తయ్యంధకాసురభంజను
కతంబునం గడిందిపగ అడంగుదు రయ్యాదిమధనుర్ధరుం డివ్విధంబున వైరివధం
బాపాదింప నీకు నెలుపు గొనుట సుకరం బయ్యె నీతపంబు పెంపునం దొల్లి
సన్నిహితుం డై నీకుం బ్రియంబుగా దివ్యాస్త్రంబు లొసంగె నంతటం దనివి
సనక యిత్తెఱంగున భక్తపరాధీనత్వంబు ప్రకటించె నీవు పుణ్యాత్ముండ వప్పర

1 మగ్రపరిస్ఫుటగోచరుండు. 2 కుశలుండు గలం డఘతాపశాంతికిన్,

మాత్మ నాత్మ నిలిపి నమస్కరింపు మాసర్వలోకశరణ్యుని శరణంబు సొరు మక్కరుణాకరుండు శరణాగతులకు నాయురారోగ్యైశ్వర్యాదిసకలాభిమతం బులు నిత్యంబులుగాఁ బ్రసాదించు నని నిర్దేశించిన నయ్యర్జునుండు దండ ప్రణామపూర్వకంబుగా భక్తిరసాయత్తం బగుచిత్తంబునం జంద్రధరు నెలకొ లిపి సాంద్రానందం బనుభవించి సాత్యవతేయచరణంబుల కెఱంగిన నమ్మునీం ద్రుం డయ్యింద్రనందను నభినందించి సుఖివి గమ్మని దీవించి [1]విజయంచేసె నని యిట్లు సంజయుండు ధృతరాష్ట్రున కెఱింగించె నని జనమేజయునకు వైశం పాయనుండు సెప్పుటయు. 428

క. మునివర ద్రోణునివృత్తము, విని సంతుష్టుండ నైతి వినువేడుక నా
మనమునఁ దోడ్తో నొదవెడు, వినిపింపు దగంగ మీఁదివృత్తాంతంబున్. 429

వ. అని యడుగుటయు. 430

చ. అమరకిరీటకోటికలితారుణరత్న మరీచివీచికా
సముదయఖేలనోల్లసనచారుపదాంబుజకాంతిపూర దు
ర్దమ[2]దనుసూనుసంచయవిదారణ చిత్తవిహార బోధనా
గమహితవాదనిర్వహణకౌతుకమిశ్రిత రక్షితాశ్రితా. 431

క. జనవినుతబాదరాయణ, ముసీంద్రవాగమృతనిధిసముద్భూతాల్లో
దనకీర్తిసుధాకరణా, వినతాఖిలభద్రకరణ విశ్రుతచరణా. 432

మాలిని.—

అమృతమయవిలాసా యాగభోగోద్వికాసా
విమలహృదయరమ్యా వీతరాగాదిగమ్యా
కమలభవనమస్యా గౌరవాధిక్యశస్యా
శమదమపరితృప్తీ శాశ్వతానందమూర్తీ 433

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమదాంధ్రమహాభారతంబున ద్రోణపర్వం బునందు సర్వంబును బంచమాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి
ద్రోణపర్వము సంపూర్ణము.

---

1 నిజేచ్ఛం జనియె నని. 2 దనుజానుశాసన విధానకవిత్వవిహార.

మెన్నపూరిః వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1938.

ఆంధ్రగ్రంథములు.

	ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రభాగవతము, పోతనామాత్య ప్రణీతము, ఇదివఱకు ముద్రిత మైన ప్రతులకన్న అన్నివిధ ముల బాగుగనున్నది	5	8
,, అత్యుత్తమప్రతి, రెండు సంపుటములు	7	8
,, 3 సంపుటములు	9	0
ఆదిపర్వము మాత్రము, పెద్దచ్చు	1	8
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రిది	0	8
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామ శేషము, సాంబనిఘంటువు-టీకా నుక్రమణికాసహితము	0	12
డిటో కాలికోబైండు	1	0
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము	2	0
ఉత్తరహరివంశము, నాచన సోమ నాథకృతము	1	8
కళావూర్ణోదయము	2	4
కాశీఖండము, చక్కనికూర్పు	1	8
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము	0	8
గజేంద్రమోక్షము, సటీక	0	6
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనము మిక్కిలి సొంపు; పీకె అతివిపులము	7	8
చెన్నబసవపురాణము, పాపకవిది	1	2
దశకుమారచరిత్రము, పద్యకావ్యము, కేతనకవికృతము	1	8
దశావతారచరిత్ర, క్రొత్తకూర్పు	2	0
నలోపాఖ్యానము, సటీక	0	6
నలచరిత్ర, ద్విపద	0	14
నిర్వచనోత్తరరామాయణము	1	0
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తది	0	10
బసవపురాణము, పిడుపర్తి సోమనాథప్రణీతము	2	4
భాస్కరరామాయణము	4	0
మనుచరిత్ర, సటీక, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారివ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రించియున్నారము	2	0
భోగినీదండకము	0	1
మొల్లరామాయణము, చిన్నసైజు	0	10
రంగనాథరామాయణము, ద్విపద	3	0
రంగరాయచరిత్రము,	0	8
రాఘవపాండవీయము, సటీక	2	0
రుక్మిణీకల్యాణము, సటీక	0	6
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు లక్ష్మణకవికృతము	1	4
వసుచరిత్ర, సటీక, అనేకనూతనాంశములుగలచక్కనిక్రొత్తకూర్పు	4	0
వసుచరిత్రవిమర్శనము, శ్రీ చినసీతారామస్వామిశాస్త్రికృతము అత్యద్భుతములగుక్రొత్తవిషయము లనేకము లిందుగలవు	1	4
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండ వెంకమ్మది	1	0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

విషయసూచిక.

కర్ణపర్వము - ప్రథమాశ్వాసము.

విషయము.		పుట
సంజయుండు ధృతరాష్ట్రునకుఁ గర్ణునితెగటం బెప్పుట	...	1
ధృతరాష్ట్రుఁడు గర్ణుమరణంబు విని పలవించుట	...	3
దుర్యోధనుఁడు గర్ణునకు సర్వసేనాధిపత్యంబు గట్టుట	...	
కర్ణుని మొదటిరాఁటియుద్ధము	...	
ఋషభూర్తి యనురాజు భీమునితోఁ యుద్ధము సేసి చచ్చుట	...	
ప్రతివింధ్యుఁడు చిత్రుఁడనురాజుం జంపుట	..	
దుశ్శాసనుఁడు సహదేవునితోఁ యుద్ధంబు సేసి మూర్ఛిల్లుట	.	
కర్ణుఁడు నకులుని విరథుంజేసి యవమానించుట	.	
ధృష్టద్యుమ్నుఁడు కృపాచార్యునితోఁ దలపడి యోడిపోవుట	..	
దుర్యోధనుఁడు ధర్మజునితోఁ యుద్ధము సేసి విరథుఁడగుట	...	
దుర్యోధనుఁడు ధర్మజుతోఁ యుద్ధము సేసి మూర్ఛిల్లుట	...	22
కర్ణునిరెండవరాఁటియుద్ధము	...	24
దుర్యోధనుఁడు శల్యునిఁ గర్ణునకు సారథ్యంబు సేయుమని ప్రార్థించుట	...	27
దుర్యోధనుఁడు శల్యునకుఁ ద్రిపురాసురులవృత్తాంతంబు సెప్పుట	...	28
త్రిపురసంహారముకొఱకు బ్రహ్మాదులు రుద్రునిఁ బ్రార్థించుట	...	30
రుద్రుఁడు త్రిపురంబుల సంహరించి సురల సంతోషపఱచుట	...	33
శల్యుఁడు కర్ణునకు సారథ్యంబుసేయ నొడంబడుట	...	35

కర్ణపర్వము - ద్వితీయాశ్వాసము.

శల్యుఁడు కర్ణునాత్మాహంబునకు విఘ్నకరంబు లగువాక్యంబులు సెప్పుట	...	37
శల్యుఁడ డర్జునపరాక్రమం బుగ్గడించి కర్ణునిఁ దూలఁ బలుకుట	...	39
కర్ణుఁడు శల్యునిపైఁ గోపించి యతనిదురాచారంబు లుగ్గడించుట	...	42
కాకము హంసముతో సముద్రముమీఁదఁ బఱచి భంగపడుట	...	44
కర్ణుఁడు శల్యునితోఁ దనకుఁ గలిగినశాపంబులతెఱంగు సెప్పుట	...	46
కర్ణుఁడు హంసకాకీయోపాఖ్యానము విని కోసించి శల్యుని దూరుట	...	48
శల్యుఁడు కర్ణునితోఁ నప్పుడు దోచినత్సాతంబులు సెప్పుట	...	50
కర్ణుఁడు ధర్మజుపైఁ గవిసి విజృంభించుట	...	52
కర్ణుఁడు పాంచాలకుమారుల నసేకులం జంపుట	...	55
భీమసేనుఁడు కర్ణనందనుఁ డగు సత్యసేనుంజంపి విజృంభించుట	...	56
కర్ణుఁడు ధర్మరాజు నోప్పించి యవమానించుట	...	59
భీముఁడు కర్ణుని మూర్ఛిల్లుం జేసి నాలుక గోయంబూనుట	...	62
భీముఁడు శ్రుతవర్మాదికురుకుమారులఁ జెక్కుండ్రఁ జంపుట	...	,,
సంశప్తకు లందఱు నొక్కఁ బెట్ట యర్జునురథంబుపైఁ బడి యాఁగుట	...	65

విషయము.		పుట.
కృపాచార్యుండు సుకేతుం డనుపాంచాలకుమారునిం జంపుట	...	67
ధృష్టద్యుమ్నుండు దుర్యోధనుం డాఁకి విరథునిఁ జేయుట	...	69
అశ్వత్థామ యర్జునుం జేరొక్కాని మార్కొని సంగ్రామంబు సేయుట	...	71
దండధారుం డనురాజు వేదండంబుతోడ నర్జునుఁజేఁ జచ్చుట	...	73
మలయధ్వజుం డనుపాండ్యమహారా జశ్వత్థామచేతఁ జచ్చుట	...	75
కర్ణుండు పాంచాలసైన్యంబు సైన్యంబు నొందించి విజృంభించుట	...	78
దుర్యోధనుఁడు భీమసేనుం దలపడి పోరుట	...	80
అశ్వత్థామ యర్జునుం దలపడి మహాహవంబు సేయుట	...	81

కర్ణపర్వము - తృతీయాశ్వాసము.

ధర్మసుతులు ధర్మరాజుసేమం బరయ నంపనిశిబిరంబునకుఁ బోవుట	...	87
ఈ కర్ణుండు బ్రదికియున్నవాఁడని విని యర్జునుం గినిసి పలుకుట	...	89
తమ్ము ధర్మజుఁ డాక్షేపపలుకులకుఁ గోపించి యతనితలనఱుకఁ వాలు పెటికికొనుట.		91
బ్రతిజ్ఞాభంగంబు గాకుండ ధర్మజు దూఱునుని చెప్పుట	...	92
మునివాక్యంబులం గలంకజెంది ప్రసన్నుఁ డగుట	...	94
మునివాక్యంబులచేఁ గర్ణునివధ కుప్సహించుట	...	97
పరాక్రమగోరి విశోకునితోఁ విచారించుట	...	98
శకుని భీమసేనుం దలపడి మూర్ఛితుండై తనరథంబుమీఁదఁ గూలుట	...	100
కురుకురూరులు పదుగు రర్జునుం డాఁకి మృతు లగుట	...	103
దుశ్శాసనుఁడు భీమసేనునితోఁ బోరి చచ్చుట	...	105
భీమసేనుఁడు దుస్సహసేనునియురంబు ప్రచ్ఛి రక్తపానంబు సేయుట	...	106
అర్జునుఁడు పృషసేనుని మృతిఁ బొందించుట	...	109
కర్ణార్జునులద్వంద్వయుద్ధకాలమున బ్రహ్మరుద్రేంద్రులప్రశ్నోత్తరములు	...	110
అశ్వత్థామ దుర్యోధనునకు హితోపదేశంబు సేయుట	...	112
కర్ణార్జునులు లొండొరులమీఁద దివ్యబాణంబు లేయఁ బూనుట	...	113
దుర్యోధనుఁడు తనయోధుల నర్జునుం దలపడఁ బురికొలుపుట	...	116
సర్పముఖశరంబున నర్జునుకిరీటంబు భూమిపైఁ బడుట	...	117
బ్రాహ్మణశాపంబునఁ గర్ణురథచక్రంబు భూమిం గ్రుంగుట	...	119
అర్జునప్రయుక్తంబగు ఘోరశరంబున కర్ణుశిరంబు ద్రుంచుట	...	121
శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతో సరససల్లాపంబు సేయుట	...	124

శల్యపర్వము - ప్రథమాశ్వాసము.

కృపాచార్యుఁడు దుర్యోధనునకు హితోపదేశంబు చేయుట	...	131
దుర్యోధనుఁడు శిబిరంబు విడిచి సరస్వతీతీరంబు చేరుట	...	134
దుర్యోధనుఁడు శల్యుని సేనానాయకుంగాఁ జేయుట	...	136
కౌరవసైన్యంబు యుద్ధసన్నద్ధంబై వెడలుట	...	138
కురుపాండవులపదుగురిమిదవనాఁటియుద్ధప్రారంభము	...	140
కర్ణునొడ్డుకులు చిత్రసేన సత్యసేన సుశర్మలు నకులునిచేతఁ జచ్చుట	...	142
శల్యభీమసేనులగదాయుద్ధము	...	145
గదాయుద్ధమున మూర్ఛితుఁ డైనశల్యునిఁ గృపుఁడు తొలంగం గొనిపోవుట	...	146
ధర్మరాజు శల్యునిబాణంబులచేత మూర్ఛితుం డగుట	...	148

విషయము.		పుట.
సురథుఁడనుపాంచాలకుమారుఁడశ్వత్థామచేఁ జచ్చుట	...	150
శల్యధర్మనందనులద్వంద్వయుద్ధము	...	153
వీరథుఁడైనశల్యుని నశ్వత్థామ దనరథమునై నిడుకొని పోవుట	...	154
ధర్మరాజు శక్తిప్రయోగించి శల్యునిఁ జంపుట	...	158
శల్యుచుట్టంబు లొక్కపెట్ట ధర్మరాజుం బుట్టు ముట్టుట	...	159
ధృష్టద్యుమ్నసాత్యకులచేత సాశ్వఁడైనుంగుతోడఁ నీయుంగై పడుట	...	161
శకునిసహదేవు లాశ్వికసహాయం లై ఘోరంబుగాఁ బోరుట	...	163
దుర్యోధనుమూర్ఛ్యం బుద్దేశించి కృష్ణార్జునులు సంభాషించుట	...	164
దుర్విషహప్రభృతికురుకుమారులు భీమునిచేఁ జచ్చుట	...	166
ఉలూకుఁడు సహదేవుచేత మృతుఁడగుట	...	169

శల్యపర్వము - ద్వితీయాశ్వాసము

దుర్యోధనుఁడు ద్వైపాయనం బుపపాదింపఁగున డాఁగియుండుట	...	178
కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం గని సంభాషించుట	...	176
ధర్మరాజు మడుఁగున డాఁగి యున్నదుర్యోధనుని దూఱుటాడుట	...	178
దుర్యోధనుఁడు నీరిండ్లోన యుండి ధర్మజున కుత్తరం బిచ్చుట	...	179
దుర్యోధనుఁడు గదామండితుఁ డై హ్రదంబు వెడలి వచ్చుట	...	182
శ్రీకృష్ణుఁడు భీము నగ్గించి దుర్యోధనుతోడిగదాయుద్ధంబునకుఁ బనుచుట	...	184
భీమదుర్యోధనులగదాయుద్ధము చూడ బలరాముఁడు వచ్చుట	...	187
ప్రభాసతీర్థప్రభావవర్ణనము	...	188
మంకణమహాముని మాహాత్మ్యాభివర్ణనము	...	190
కుమారస్వామిప్రభావాభివర్ణనము	...	192
కుమారస్వామి తారకాసురుం జంపి దేవతలకు ముదంబు సేయుట	...	195
ప్రభావతి యనుమునికన్యకమహిమాభివర్ణనము	...	196
కురుక్షేత్రప్రభావాభివర్ణనము	...	198
పాండవదుర్యోధనాదులు ద్వైపాయనహ్రదంబు విడిచి పోలికలనికిఁ బోవుట	...	200
భీమసేనదుర్యోధనులగదాయుద్ధము	...	202
శ్రీకృష్ణుఁడు ఫల్గునుతో భీమదుర్యోధనుల తారతమ్యంబు చెప్పుట	...	203
దుర్యోధనుఁడు భీము గదాదండమునఁ దొడలు విఱిగి పడుట	...	206
శ్రీకృష్ణుఁడు బలరామునకుఁ గోపోపశమనంబు చేయుట	...	208
తొడలు విఱిగి పడినదుర్యోధనుఁడు కృష్ణు నాక్షేపించుట	...	211
పాండవులు కృష్ణసాత్యకులతోఁ గౌరవశిబిరంబునకుఁ బోవుట	...	213
అగ్నిదత్తం బైనయర్జునరథంబు కాలిపోవుట	...	214
శ్రీకృష్ణుఁడు గాంధారి నూఱడింపఁ గరిపురంబునకుఁ బోవుట	...	216
శ్రీకృష్ణుఁడు కరిపురంబుననుండి పాండవులయొద్దకు వచ్చుట	...	218
కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం జేరి విలపించుట	...	220

సౌప్తికపర్వము - ప్రథమాశ్వాసము.

అశ్వత్థామ యులూకంబు కాకంబులఁ జంపుట నాలోకించుట	...	226
కృపాచార్యుఁ డశ్వత్థామకు నీతివిశేషంబు లెఱింగించుట	...	227
అశ్వత్థామ కృపాచార్యకృతవర్మలతోఁ దనపూన్కి స్థిరీకరించుట	...	228

విషయము.		పుట.
కృపాచార్యుడు నిద్రాసక్తులఁ జంపఁ దగదని యశ్వత్థామకు హితవు చెప్పుట	...	232
అశ్వత్థామకు శివుఁడు భూతాకృతి నైతోఁచుట	...	233
అశ్వత్థామ శివున కాత్మోపహారం బొసఁగ నిశ్చయించుట	...	235
అశ్వత్థామకు శివుఁడు ప్రత్యక్షుఁడై ఖడ్గం బొసఁగుట	...	237
అశ్వత్థామ నిద్రాపరవశుఁ డగుధృష్టద్యుమ్నుం జంపుట	...	240
అశ్వత్థామ కరితురంగంబులపై కుఱికి నఱకుట	...	241
అశ్వత్థాము శిఖండిం బొదివి చంపుట	...	244
అశ్వత్థామ పాండవశిబిరంబు వెడలి కృపకృతవర్మలఁ గూడికొనుట	...	246
అశ్వత్థామాదిరథిక త్రయంబు దుర్యోధనుం గనుంగొనుట	...	247

సౌప్తికపర్వము - ద్వితీయాశ్వాసము.

ధర్మరాజు తనపుత్రు లశ్వత్థామచేఁ జచ్చుట విని పలవించుట	...	252
ద్రౌపది యశ్వత్థామం బిభవింప భీమసేను నియోగించుట	...	255
ధర్మజ ధనంజయ కృష్ణ లశ్వత్థామమీఁదికిఁ బోవుట	...	258
అశ్వత్థామార్జునుల బ్రహ్మశిరోనామకాస్త్రంబు లుండొంటిం దాఁకుట	...	259
శ్రీకృష్ణుఁ డుత్తరగర్భంబు దగ్ధంబు గాకుండఁ జేయ నిశ్చయించుట	...	261
భీమసేనుఁ డశ్వత్థామశిరోరత్నంబు ద్రౌపది కిచ్చుట	...	263
ధర్మరాజునకుఁ గృష్ణుఁడు శివప్రభావంబు చెప్పుట	...	264
రుద్రుఁడు దేవతలు చేయుయజ్ఞంబు సేయుట	...	266

స్త్రీపర్వము - ప్రథమాశ్వాసము.

విదురుఁడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు చేయుట	...	271
విదురుఁడు ధృతరాష్ట్రునకు సంసారగమనంబు తెఱం గెఱిఁగించుట	...	273
కృష్ణద్వైపాయనమునిఁ ధృతరాష్ట్రునకు దుఃఖోపశమంబు చేయుట	...	276
ధృతరాష్ట్రుఁడు సపరివారంబుగాఁ బొలికలనికిం బోవుట	...	279
కృపాచార్యుఁడు గాంధారి నూరార్చినప్రకారము	...	280
ధర్మరాజు దమ్ములతోడ ధృతరాష్ట్రకొద్దకుఁ బోవుట	...	282
ధర్మజుని శపింపఁ బూనినగాంధారిని వ్యాసుఁ డూరార్చుట	...	286
భీముఁడు గాంధారికిఁ గోపోపశమంబుగా నుత్తరంబు లిచ్చుట	...	,,
పాండవులు కుంతీదేవికడకు గాంధారిపురం బోవుట	...	283

స్త్రీపర్వము - ద్వితీయాశ్వాసము.

గాంధారి బాలికలుచూచి కృష్ణునితోఁ జెప్పి దుఃఖించుట	...	293
గాంధారి దుర్యోధనునికళేబరంబు చూచి పలవించుట	...	295
గాంధారి దుశ్శాసనునికళేబరంబు చూచి విలపించుట	...	297
గాంధారి యభిమన్యుకళేబరంబు గనుంగొని ప్రలాపించుట	...	299
గాంధారి సైంధవునికళేబరము చూచి వాపోవుట	...	301
గాంధారి శరతల్పగతుం డగుభీష్మునుద్దేశించి శోకించుట	...	303
గాంధారి శకునికళేబరము గాంచి యతనిచేత లుగ్గడించి శోకించుట	...	304
గాంధారి శ్రీకృష్ణునకు శాపం బిచ్చుట	...	308
కుంతి ధర్మజునకుఁ గర్ణుండు దనకొడుకగుట దెలుపుట	...	309

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

కర్ణపర్వము, ప్రథమాశ్వాసము.



పరిణామస్థితివి
ద్యాపారీణత్వకారితానిరతాపాం
గా పరమనైష్ఠికత్వ
వ్యాపారప[1]రానుషక్త హరిహరనాథా. 1

సంజయుఁడు ధృతరాష్ట్రునకుఁ గర్ణునిఁ జెఁగుటం జెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు మహాప్రాజ్ఞుం డగు సంజయుండు దండునసుండి హస్తిపురంబున కరుగుదెంచి ధృతరాష్ట్రుమంది రంబు ప్రవేశించి యంతఃపురంబున నున్నయన్నరనాథుం గనుంగొని కృత ప్రణాముం డగుటయు నతం డాదరించిన నాసీనుం డై. 2

క. బలవిక్రమములు వినుతం, బులుగా మనమొనలుఁ బొండుపుత్రానీకం
బులు రెండునాళ్లు వోరుట, దెలియంగాఁ జూచి వచ్చితిం గురునాథా. 3

వ. అని పలికి కర్ణునిం బ్రశంసించి. 4

చ. సుకుమారుండు పాండుసుతసైన్యనికాయము నించుకేనియుం
గరులు రథంబులుఁ హరులుఁ గాల్బలములఁ దనవీఁక విచ్ఛియుఁ
మురలియుఁ దూలియుం బిలుకుమాఱియు నల్లడఁ బాఱియుఁ వియ
చ్చరులకు వేడ్కసేయ భుజసారము శౌర్యముఁ జూపె నేపునన్. 5

వ. చూపి యక్కొంతేయులం గలంచి యాడి పదంపడి. 6

తే. తనకు [2]బిమ్మిటి గ్రైనయర్జునునిబాహా, లీల నెమ్మెయిఁ ద్రోవంగ లేక తెగియె
నధిప యాఁబోతు బెబ్బులికగ్గ మైన,పగిది [3]రై పాండవులకును బగ యడంగె.

వ. అనుచు శోకోపహతుం డై సూతసూనుండు నిట్టూర్పు నిగిడించి డగ్గుత్తిక వెట్టి యి ట్లనియె 8

చ. అది యొకఁ డేల కౌరవచయంబు జయాశ యడంగిపోవ బె
ట్టిదుఁ డగుభీమసేనుఁడు గడిందిమగంటిమి దుస్సహేనుఁడు

---

1 రానురక్త. 2 మిక్కుటమైన. 3 యయ్యోఁ బాండవులకుఁ బగ.

ర్మ్మద మడఁగించి పేరురము వ్రచ్చి మహోగ్రతఁ ద్రావె నెత్తు ర
య్యది దుది నింత వుట్టు నని యా ప్రజనంబులు మున్న చెప్పరే. 9

తే. కొడుకు లంతరాజ్యంబును గొనఁగశక్తులనుదురాశనువారలయవినయములు
నీ వుపేక్షింతు మానునే యావిరుద్ధకర్మమున ఫల మొందక కౌరవేంద్ర. 10

వ. అనిన విని యాంబికేయుండు దుర్యోధనుండును దెగియెనకాఁ దలంచి విహ్వ
లించి మూర్ఛిల్లినం దల్లడిల్లి యార్తనాదంబులతో వివశంబు లయి వనితా
జనంబులు గన్నీరు గ్రమ్మ వసుంధర నొఱిగిన నంతకు మున్న వచ్చి యున్న
విదురుండును నాసూతనందనుండును జేరి చేసేత శీతలజలసేచనమృదువ్యజన
వీజనంబుల నన్నరనాథుని నారీసముదయంబును సేదదేర్చిన నాసీనుం డై
యతండు దీర్ఘనిశ్వాసంబు లడరం జింతిల్లి యంతర్గతంబున వైవంబు గర్హించి
పాండవుల నగ్గించి తనబుద్ధియు శకునివెరవును నిందించి తన్నుం దాన యుపశ
మించుకొని ధైర్యంబు సిక్కఁబట్టి. 11

క. తెలియ విన నీవు సెప్పిన, పలుకులు దుర్యోధనుండు వడఁడు గదా వై
రులవిక్రమమున సంజయ, కలరూ పెఱుఁగంగఁ జెప్పు క్రమ్మఱ నాకున్. 12

చ. అనుటయు నాతఁ డి ట్లనియె నమ్మను జేంద్రున కాఁడి గర్ణుఁడుం
దనయులుఁ దమ్ములుం బడిరి దారుణవిక్రమకేలి సల్పి నె
ట్టన బలు పారఁ బట్టి వికటంబుగ వఱుము వ్రచ్చి దుస్సనే
సునిరుధిరంబు మారుతతనూజుఁడు ద్రావె మదం బెలర్వఁగన్. 13

క. అనిన విని [1]యంత కేమియు, నన కూరక యుండు సంజయా నీమాటల్
విన నేరదు విభ్రాంతిని, మునిఁగినయది చిత్త మని విమూఢాత్మకుఁ డై. 14

వ. ధృతరాష్ట్రుండు మ్రానుపడి యుండి కొండొకసేపునకు సేద దేఱి యాసూత
నందనున కి ట్లనియె. 15

క. నాదుర్నయమునఁ జేసియు, నాదురోధనునిబుద్ధి హానివలననుం
గాదె యిటు లగుట మత్స్వి, ఖేదన మగుశోక మింత పెల్లయి యున్నే. 16

వ. దుఃఖంబు నిస్తరింపనోపుదునొకో యని తలంచుచున్న నాదుసంశయంబు వాయ
నింతకు మున్ను కయ్యంబునం గడచెనినమనవారిని వారివారిని నేర్పడం జెప్పు
మనిన నతనికి సంజయుం డి ట్లను మనయందు భీష్మద్రోణకర్ణవికర్ణవృషసేన
దుశ్శాసన లక్ష్మణాదులునువారలలోనవిరాటశంఖో త్తర ద్రుపదఘటోత్కచాభి
మన్యుపాండ్యప్రముఖులను[2] బేరువేర నిట్టిట్టివారిచేత నిట్టిట్టివారు దెగి రనియే
ర్పడ నెఱిఁగించిన నమ్మహీపతి గురుసేన నింక నెవ్వరు గల రని యడుగుటయు
నతం డశ్వత్థామకృతవర్మశల్యశకునికృపాచార్యులం బేర్కొని బ్రదికినకురుకుమా

1 యంతకేనియు. 2 వేఱువేఱ యిట్టిట్టి.

రులను గర్ణుకొడుకులలో నున్న వారలను మఱియుం గలయోధులను జెప్పి వీర లంగొని యనికి నుత్సహించి పొనుఁగువడ్డయగ్గివేడిమివోనివాఁడిమితో దుర్యో ధనుండు ధైర్యం బవలంబించి జయార్థి యై యున్న వాఁ డనిన విని కొడుకు కడిమికి వెడవెడ యూఁఅడిల్లినయుల్లంబునం దనవారు వెక్కండ్రు వొలిసిన యలమట మునింగి యొక్కింతప్రొద్దూర కుండి రాధేయుఁడెగుట దలపోసి యమ్మనుజనాథుండు. 17

తే. ఆలలోనియాఁబోతునుబోలె నొప్పు, గురుబలంబులో నున్నమదద్విరదమూర్తి సింహసంహాననుండు నిస్సీమవిక్ర,మాభిరాముండు వోయెనే యక్కటకట.18

వ. అని తొడంగి హాహాకారంబు లెసంగ రోదనంబు సేయుచు. 19

క. సంజయ ముపభంజనుని ధ,నం జయునిం జీరికిం గొనఁడు కర్ణుండిం
ద్రుం జెనకియైన గెలుతు న,సుం జచ్చెనె యట్టివాఁడునుం గయ్యమునన్. 20

ధృతరాష్ట్రుఁడు కర్ణుమరణంబు విని పలవించుట.

సీ. పాండుసూనులతోడిపగ కోర్చె నెవ్వనియుత్సాహ మూఁది సుయోధనుండు వై దేహపాండ్రాదివసుధేశు లెవ్వనికడిమిసొంపున నరిగాఁపు లైరి మనమూఁక లెవ్వనివెనుఁబ్రాపు గాంచి గర్వితము లై సంగరక్రీడ సలుపు నద్భుతం బొనరించు నమరుల కెవ్వనియసమానవివిధదివ్యాస్త్రమహిమ

ఆ. యట్టికర్ణుఁ డీల్గె [1]నట్ట యిం కెక్కఁడి, బ్రదుకు మనకు నేటిభండనంబు దీని వినియు నాదుమానసం బేమియుఁ, గాదు వజ్రమయము గాఁగ నోపు.21

వ. అని విలాపించి మఱియును. 22

క. పొరి బంధుపుత్రమిత్రుల, పరిభవములు వించు నిట్లు ప్రాణముతో నె వ్వరు నుండుదు రే యే నొ,క్కరుఁడును దక్కంగ నింతకష్టం బగునే. 23

వ. అని పలికి మరణోద్యుక్తుం డై జలాగ్ని విషప్రాయోపవేశాదు లుగ్గడించిన విని సంజయుం డతని కిట్లనియె. 24

చ. కులమును శ్రీయుఁ దేజము నకుంఠితకీర్తియుఁ జూడఁ దొంటిరా జుల కెనవత్తు నీ విటులు శోకసమాకులచిత్తవృత్తివై గలఁగుట యొప్పునే శ్రుతము గౌరవముం బొగ డొందునట్లుగా నిలుపుము ధీరతాతిశయనిష్ఠఁ జలింపకయుండ భూవరా. 25

వ. అనుటయు నాంబికేయుండు సంజయున కిట్లనియె. 26

తే. శోకవారిధిపారంబు నాకుఁ బొంద, నేల వచ్చుఁ జిత్తంబునఁ గీలుకొని య
సహ్యమై కర్ణమరణోపజనిత మైన, పరిభవం బనుశల్య మాతురతఁ జేయ. 27

క. పౌరుష మేటికి దైవం, బేరూపునఁ జూడ ఫలదమే మందము దో
స్సారనిరాంతోజ్జ్వలుఁ డగు, నారాధేయుండు సచ్చె [2]నర్జునుచేతన్. 28

---

1 నంటి విం కెక్కఁడి, బ్రదుకు మాతఁ; 2 నటె యర్జునుచేన్.

క. అలఘుతశాయువు నాకుం, గల దది యెట్లనినఁ బోరఁ గర్ణునిపా శేఁ
దెలియ వినఁగ నాఁడెందము, పలువఱియలు గాక యున్న భంగి నెఱిఁగితిన్. 29

క. మును లోకముచే సత్కృతి, గని నెగడెడువాఁడ నాకుఁ గలవా రెల్లం
జన శోచ్యుఁడ నై దుర్దశ, నునికి మనికి యగునె దీని కోర్వఁగ వశమే. 30

సీ. దుగ్ధపరంపర [1]ద్రొక్కునఁ బెట్టె నాచిత్తంబు ననిమిషసింధుతనయు
పడుటయుఁ ద్రోణుండుపరలోకమునకేఁగుటయు సూతజునితెగుటయునువినియు
నందుఁ గర్ణుఁడు లేమి యత్యంతదుగ్ధంబు సేసె దుర్యోధనునాస మానె
నతఁ డేడుగడయును నై యుండు నతనికి నెవ్వరు గలరు ది క్కింకఁ జెపుమ

ఆ. మనబలంబుచేవయును వైరిసైన్యంబు, భయముఁ జెడఁగ రాధపట్టి గొంతి
పట్టిచేత సమసిపడి యున్న వాఁడె వా,సవునికడిమిఁ బడినజంభునట్లు. 31

క. విను [2]పిచ్చుకకుం టతిరయ,మునఁ బోకకుఁ బడుట వేదముదుకఁడు వేశ్యా
జనముం గోరుట దుర్యో,ధనుఁ డింక జయంబు గొనఁగఁ దలఁచుట యరయన్.

క. మనలోఁ గయ్యం బెటికి, నని ధర్మసుతుండు సెప్పె నది మీపతి నై
కొనఁ డయ్యె రోగి పథ్యా,శనమునకుం జొరనిభంగి సంజయ యెట్లున్ 33

సీ. శరతల్పమున నుండి శాంతనవుండు బీభత్సుదివ్యాస్త్రవైభవము దెలుపఁ
దివిరి జలం బట్లు దెప్పించికొని యప్డు పాండుసూనులతోడిబాంధవంబు
నడపుము సిరి పంచి కుడుచుట మే లింతతోఁ గయ్య ముడిగి శాంతుఁడవు గమ్ము
బ్రదుకుము నీవన్న పనుపు నేయఁడు సుయోధనుఁ డిప్డు శోకాబ్ధి మునుఁగకున్నె

ఆ. పడుచు లీక లూడ్చి పట్టి యాఁడెడునట్టి, పులుఁగుచంద మయ్యెఁ దలఁప నాయ
వస్థ యెందుఁ జొచ్చువాఁడ నీయఁమట, దీర్ప నెవ్వ రింక దిక్కు గలరు. 34

వ. అని పెక్కుభంగుల నివ్వటిలునెవ్వగలు బయలుపడం బలుమాట లాడి రాధేయు
తెగినతెఱంగు తెలియ వినం దలంచి యి ట్లనియె. 35

మ. విజయుం దాఁకి పెనంగుచో నతనిదోర్వీర్యంబు సైరించెనో
భుజదర్పోద్ధతిఁ జూప నోపెనొ చలంబుం జెవయ్ సైన్యము
గ్మజనంబులో వినుతింపఁ బేర్చెనొ తొలంగం బాఁతెనో పేరు న
క్కజపుం బెంపును ధీఱ డింపఁడు గదా కర్ణుండు దీనాకృతిన్. 36

క. తక్కటిసైనికు [3]లని న,య్యొక్కని దిగ విడిచి పాఱిరో లావుం బే
రుక్కును మెఱయఁగ దోడ్పడి,పెక్కండ్రురు వడిరొ చెరసుఁ బీనుంగులుగాన్.

వ. అని మఱియును. 38

క. ముందర శిఖండి నిడి సం,క్రందననందనుఁడు నేరి గంగాతనయున్
మ్రందించె గపటమున నా,చంద మొకటి కర్ణునందుఁ జర్చించిరొకో. 39

క. సామజము వడిన నశ్వ,త్థామ వడియె ననఁడె ధర్మతనయుఁడు గురునిం

---

1 ద్రొక్కునఁ బెట్టు; ద్రొక్కుడుపెట్టు. 2 పిచ్చుకంటి యతిరయ. 3 లాతని, నొక్కని.

దా మడియించుటకై య, క్టేమేని యొనర్చి రొక్కొ యితఁడు వడుటకున్. 40

క. మాయోపాయంబుల గాం, గేయుండును గురుఁడు ననిఁ దెగిర కాక రణ
న్యాయంబు దప్ప కుండఁగ, నాయిరువుర నోర్వ నెవరి కైనను వశమే. 41

సీ. పరశురాముని చేతఁ బడసినవాఁడు బ్రహ్మాస్త్రంబు సర్పముఖాస్త్ర మలఁతిఁ
బోవునె దివ్యాస్త్రములు పెక్కు మఱియును గలవు రాధేయున కలవు మెఱసి
యభిమన్యువిల్ దునుమాడఁడె నాగాయుతప్రాణు ననిలనందనుని బొడు
దలఁ బట్టి సహదేవుఁ జులుకన మర్దించి మందల విడువఁడే మాయలాని

తే. మేటిమగని ఘటోత్కచు గీటడఁపఁడె, యట్టిజెట్టికిఁ బోరిఁ జా వెట్టిభంగి
నయ్యెఁ దేరికి సూతున కంచితాస్త్రములకుఁ దై వోపహతిఁ జేటుమూఁడెనొక్కొ. 42

క. రథ మవితథ మైనను సా, రథి పని నెఱసిన మహాస్త్రరాజి విధికృతిఁ
వృథగా కున్నను గర్ణునిఁ, బ్రథనంబున గెల్వ దేవపతికిఁ వశమే. 43

ఉ. సారథి యెవ్వఁ డాతనికి శల్యుఁడు ద్రోణతనూభవుండు గాం
ధారవిభుండునుం గృపుఁడుఁ దత్సమయంబున నేమిభంగిఁ దో
డ్తెరి సుయోధనుండు హృదయంబునఁ దాఁ గృతవర్మదర్పము
స్ఫీరము నచ్చి యుండుఁ దగ నెయ్యము సూపెనె యాతఁ డత్తఱిన్. 44

క. వారలు గెలఁకుల నడవఁగ, రారాజుపిలుందఁ గదిసి రా నెబ్బంగిం
గారణము లేదు చావఁగ, నారాధేయునకుఁ బోద్య మయ్యెడుఁ దలఁపన్ 45

ఉ. పాండవకోటి సూతసుతుపై నడ తెంచినచంద మెట్టు లా
ఖండలసూతి సర్పముఖకాండముతాఁకున రూపుమాసి పో
కుండుట యెట్లు కల్గె సమరోద్ధతి దక్కటినల్వురందు నె
ట్లుండె బలద్వయంబు నెటు లోపి పెనంగె నిరద్వయంబునన్. 46

వ. అనిన విని సంజయుండు ధృతరాష్ట్రున కిట్లనియెఁ గయ్యంబు తెఱంగు మొదలు
గొనిచెప్పెద నాకర్ణింపుము ద్రోణుండు దెగిన నశ్వత్థామ దనయోపినంతసమరం
బు నేసి చాలించి నేనలఁ దివియించి మరలి వచ్చిన దుర్యోధనుం డప్పుడు గొలు
విచ్చియుండి నశ్వత్థామ లో నగుదోరలం గలయం గనుంగొని మనకు నిట
మీఁదఁ జేయం గలపని యెయ్యది యని యడుగుటయు నగ్గురుసుతుండు 47

క. విను మాదర ముత్సాహం, బనూనధార్ష్ట్యంబు నీతి యనుసదృణముల్
పని సఫలం బగునట్టుగ, జననాథ యొనర్చు దైవసాహాయ్యమునన్. 48

చ. తలఁపఁగ సద్గుణంబులకుఁ దావల మై పెను పొందునుజ్జ్వలా
త్ములు సని రైన [1]చేధరము దోఁపఁగ నీ దగుదొంటిశౌర్యముం
దలకొని నిర్వహింపు ముచితంబుగ దైవముతోడుపాటునుం

1 నేధరముఁ దోఁపఁగ నీక దొడంగి కార్యముం.

గలిగెడుఁ గాక యున్నరథికప్రవరుల్ దలపోయ నల్పులే. 49

క. మనము బలశౌర్యఘనుఁ గ,ర్ణుని సేనాముఖము నేసి నూల్కొని యరిమ
ర్దన మొనరింత మితనియం, దనూనతం బొల్పు సద్గుణావలియు నృపా. 50

క. వైవస్వతుచందంబున, నీ వీరుఁడు రిపుబలంబు నెల్ల నడంపం
గా వలఁతి దివ్యశరశి,క్షావైభవపరమనిష్ఠకలిమి నరేంద్రా. 51

వ. అని సూతపుత్రుం జూపిన భవత్పుత్రుండు ప్రీతుం డయి యతండు పాండవుల
జయించు ననునాస యగ్గలం బైనయంతరంగంబుతో నయ్యంగపతి కి ట్లనియె.

శా. నీవిక్రాంతియు నాపయిం గలయతిస్నేహంబుఁ బ్రఖ్యాతముల్
గావే భీష్ముఁడు ద్రోణుఁడుం దెగుట నీకౌరవ్యసైన్యంబులం
గావంగాఁ దగు నీకు వారలయుపేక్షం గాక యిన్నాళ్లు లే
లా వైరం బడఁగింప నీ వయిన లీలఁ గెల్తు కౌంతేయులన్. 53

వ. నీవు ప్రాజ్ఞుండవు ప్రబలుండవు విశేషించి నా కేడుగడయు నీవ కావున నీకును
మదీయహితం బవశ్యకర్తవ్యం బట్లుం గాక మన మాభీష్మద్రోణుల నవమానిం
తుము వారలు భండనంబునం బడిన నొడిగియుండనేర్తుమేక డంగుముపగతుకు
నీకడంక చీఁకటికి సూర్యుసుదయం బెట్టిదట్టి దయ్యెడుం గాక బృందారకసేన
సేనాని నడపినవైవడిం గౌరవసైన్యంబు నడిపి నన్ను గెలిపింపుము నిన్ను నీవ
సర్వసేనాధిపత్యంబునకుఁ బట్టంబు గట్టికొ మ్మనిసం బ్రీతుం డయి రాధేయుండు
గాంధారేయునకుం బ్రహర్షంబు గా భూవల్లభు లెల్ల నాకర్ణింప ని ట్లనియె.

మ. విను నీ కిచ్చినబాస యే మఱతునే వీరంబు బాహాబలం
బును శౌర్యంబును నస్త్రవీర్యమును నీభూలోకసంచారు లె
ల్లను గీర్తింపఁగఁ బాండుపుత్రులమదోల్లాసంబు మర్దింతు నీ
పనుమానింపక నిల్చి చూడుము మదీయం బైనసంగ్రామమున్. 55

దుర్యోధనుఁడు కర్ణునకు సర్వసేనాధిపత్యంబు గట్టుట.

వ. నన్ను సర్వసేనాధిపత్యంబునకుఁ బట్టంబు గట్టు మనవుడుఁ బొంగి రారాజు దగు
రాజులుం దానును శాతకుంభకుంభంబులం బవిత్రజలంబులు దెప్పించిమహనీయ
మణికుసుమౌషధిగంధాక్షతమంత్రకలనం బొచరించి సమున్న తౌదుంబరపీఠం
బునం బరమాస్తరణం బొనర్చి యంగపతి నందు నిలిపి పుణ్యాహఘోషంబులుఁ
దూర్యనినదంబులు వందిజనస్తుతులును జెలంగ నభిషేకించి యలంకరించి పట్టంబు
గట్టిన నతండు భూసురోత్తములకు నర్థిజనంబులకును వివిధార్థంబులు దాన
త్యాగరూపంబున నొసంగుచు వెలిం గె నప్పుడుబ్బినశూరయోధులజయజయ
శబ్దంబులును భూపతులయభినందనవాక్యంబులు ను గృష్ణసమేతులగుపాండవుల
గెలువు మని దీవన లిచ్చుమాగధులయెలుంగులును నింగి ముట్ట నవోదితుం

డైన భానుండునుంబోలె శోభిల్లునాకర్ణుండు సముదీర్ణుం డై యక్కురుపతియా
ననం బాఁకోకించి. 56

తే. బంధుమిత్రయుతంబుగఁ బార్థురూపు, మాపి యే నిత్తు నీకు సామ్రాజ్యలక్ష్మి
ధాత్రిఁ బాలింపు సుస్థితిఁ బుత్రపౌత్ర,గాఢభోగార్హ మగునట్లు గాఁగ నధిప.

క విను [1]సత్యధర్మరతుఁ డగు, మనుజునకుం గార్యసిద్ధి మసలక యగుచా
డ్పున శౌర్యబాహువిక్రమ,ఘనుఁ డగునా కాజి జయము గలుగుం జులుకన్.

న. అని పలికె నిత్తెఱంగున రాధేయు సర్వసైన్యముఖ్యుం జేసి యతని మంది
రంబునకు మహావిభవసమేతంబుగాఁ బుచ్చి సమస్తపరిజనంబులను నిజనివా
సంబులకుం బోవం బనిచి సంతోషం బంతరంగంబు నిండి వదనంబున వెల్లిగొన
నీకొడు కభ్యంతరావాసంబున కరిగె రాత్రియే నిట వచ్చి ద్రోణువృత్తాంతం
బంతయు నీకుం జెప్పి నీ వనుప మగిడి చని సూర్యోదయసమయంబున మనశిబి
రంబు ప్రవేశించితి నయ్యవసరంబున. 59

సీ. తళతళ మనియెడు[2]దంతప్రభలతోడ ఘనకేతువున హస్తికక్ష్య మెఱయ
హంసవర్ణము లైనహయముల పటుగతి నర్కప్రభం బగునరద మొప్ప
దీప్తకాంచనరసలిప్త మై చెలువొందుసజ్యకార్ముకము హస్తమున వెలుఁగ
వీటికి సమరసమాటోప మొదవ నాభీలశంఖము దనమ్రోల మ్రోయ

తే. రణసముత్సాహలక్ష్మి వక్త్రమున వింత, చెన్ను వెలయింప నాప్తులు నేరి రెండు
పక్కియలయందు బవరంపుఁబలుకు లెసఁగ,నడనసొంపాఱ కర్ణుండు వెడలెనధిప.

వ. అతండు పడవాళ్లం బనిచి వెడల నియమించిన నెల్లదొరలును దురంబునకు
వెడలి రిట్లు సకలబలంబులు నడవం దొడంగిన. 61

సీ. తురగరింఖాముఖో[3]ద్ధూతధూళీపటలములు నల్దిక్కు లలంకరించె
మాతంగకటిగళన్మదజలబహులప్రవాహవిలాసంబు వాని నడఁచె
బహువిధవాద్యత్రైరవారావంబు వెల్లంబరము పిక్కటిల్లఁ జేసె
శింజినీటంకారసింహనాదంబుల వెక్కువ యామ్రోతఁ [4]బిలుచుకొనియె

ఆ. రథికభూషణముల రశ్మిలఁ గేతన, చ్ఛత్రచామరోపసక్తమణుల
రుచుల సుభటహేతిరోచులఁ బవలింటి, దివియచంద మయ్యె దినకరుండు. 62

వ. అట్టియెడ. 63

క. జనములు భీష్మద్రోణులు, సనినవగలు డిగ్గఁ ద్రావి సంతోషము నె
క్కొ-నియెడుమనములతోఁ గ,ర్ణునిఁ గనుఁగొని రతివికాసరుచిరనయను లై. 64

కర్ణుని మొదటినాఁటియుద్ధము.

వ. ఇవ్విధంబున బలంబులకుం బ్రమోదం బెసంగనడచి రాధేయుండు దుస్సహం

---

1 మాతిశ్యరతుం డగు. 2 ధవళప్రభల. 3 ద్ధుతధూళిపటలంబు కలయుంగ దిక్కులఁ గప్పె
ను త్త, వాతంగ. 4 బీల్చుకొనియె.

బుగా మకరవ్యూహంబు సమకట్టునెడ నందుఁ దుండంబునఁ దాను నిలిచి నయనంబుల శకునియు నులూకుండును శిరంబున నశ్వత్థామయుఁ గంఠంబున దుర్యోధనానుజులును నుదరంబున దుర్యోధనుండును ముందట వామపాదంబున నారాయణగోపాలయుతుండై కృతవర్మయు దక్షిణపాదంబునఁ ద్రిగర్తదాక్షిణాత్యసంవృతుండై కృపాచార్యుండును వెనుక డాకాల నానాదేశనేనతో శల్యుండును వలకాల ననేకరథకరితురగసమేతుం డై సుషేణజననాథుండును బుచ్ఛంబున మహాసైన్యసమగ్రుం డయి చిత్రుండును నతనితమ్ముం డగు చిత్రసేనుండును నిలుచున ట్లొనర్చి తక్కినవారల నెడ నెడం బన్నించె నట మున్న యుధిష్ఠిరుం డుద్దామసామజాదిచతురంగోల్లాసభాసితుం డయి నడతెంచె నట్లు నడతెంచి యమ్మనుజవిభుండు మనమొనం జూచి సవ్యసాచి కిట్లనియె. 65

చ. కనుఁగొనఁ జుక్క నైనయది కౌరవసైన్యము గంచె సూతనం
దనుఁ డొకయొడ్డుగా నిలిపి తాను ముఖంబున నిల్చి కయ్య మె
ల్లను దనమీఁదఁ జెట్టికొని లావున బీరముఁ జూపఁ బూని యే
పున నతఁ డెక్క భవద్విశిఖపుంజములం దెగటార్పు మీతనిన్. 66

క. వనమునఁ బండ్రెండేఁడులు, మన [1]ముత్కటదుఃఖవార్ధిమగ్నుల మై యి
ట్లునికికిఁ దగ నితని భవ, త్సునిశితబాణాబ్ధి ముంపు దుర్దమలీలన్. 67

ఉ. [2]వీఁ డొకరుండె యింక బలవిక్రమసంపద గల్గి పోరిలో
వాఁడిమిసొంపుసూపఁ గలవాఁడు సుయోధనుపాలఁ బేర్చు నీ
వేఁడిమి సూపి రూ పడఁపు వీనిఁ బురందరపుత్ర యంతతోఁ
బోఁడిమి మాలు నాతఁడు ప్రభూతజయోన్నతి నిల్చు నీకడన్. 68

వ నీకుం బోలినమొగ్గరంబు గావింపు మనవుడు నర్జునుం డర్ధచంద్రవ్యూ[3]హ విధానంబున మోహరించి తాను మధ్యప్రదేశస్థుం డై వామదక్షిణశృంగంబుల భీమధృష్టద్యుమ్నుల నిలిపి యుధిష్ఠిరనకులసహదేవులం బింగలి గానొనర్చె నతనిచక్రరక్షకులగుయుధామన్యుండును నుత్తమౌజుండునుం గయ్యంపు వేడుక మొగంబులం జిగురొత్తఁ బొలిచిరి తక్కినయోధులుం దగినచోట్ల నిలిచి రిట్లిరువాఁగును బన్ని యున్నసమయంబున. 69

చ. హరియును బాండునందనులు నాజి నవశ్యము నేఁడు సూడఁ బో
దురు జము నంచు నాత్మఁ బరితోషముఁ బొందె భవత్తనూజుఁడుఁ
దురమునఁ గర్ణయుక్తముగఁ ద్రుంగు సుయోధనుఁ డక్తలంపుతోఁ
బరమసముద్యమస్ఫురణఁ బాండవముఖ్యుఁ డెలర్చె భూవరా. 70

ఆ. ఒకటి కొకటికంచె నుబ్బుచు వర్తించు, చాడ్పు దోఁప రెండుసైన్యములును

1 మొక్కటు; మాదట, 2 వీఁడొకరుండు దక్క...సుయోధనుపాలలేమి. 3వాహినీవిధానంబున,

[1]బొలిచె నపుడు సెలఁగె భూరిభేరీముఖ,తూర్యములు నభంబు దూఁటుకట్ట.71

వ. చిందంబులమ్రోఁతకు నిందు నందునుం దమకించి భటులు గెలంకులం దాఁకఁ దోడ్తో నెఱపినయగ్గలిక నొండొంటి బెరయ మొగ్గరంబు లురవడించిన. 72

సీ. నిబిడఘంటావళినిక్వణంబులతోడ భీషణబృంహితఘోషములును
ఘనభేమినిష్ఠురధ్వనులపొందులఁ గేతునిర్ఝరకింకిణీనినదములును
జటులఖుర వ్రాతపటురవంబులతోడ నాభీల హేషామహాస్వనములు
భూరిభుజాస్ఫాలనారావములతోడ మేదురతరసింహానాదములును

ఆ. బరఁగి దిక్తటములఁ బగిలింప ననిమిష, ఖచరసిద్ధయక్షగరుడగణము
లంతరంగములు నితాంతకౌతుకభరి,తములు గాఁగఁ జూడ్కి-[2]గములు వఱపె.

వ. ఇట్లు దలపడి యిరువాఁగును [3]బేరువాఁడిఁ బోరునెడ గరుడప్రకారంబులనొచ్చిన పంచాస్యపన్న గంబులంబోనిబాహుపులను గాంతత్వరుచిసారభంబుల పెంపున సంపూర్ణచంద్రార్కకమలంబులం గ్రేణి నేయునాననంబులను సంగ్రామరంగం బలంకృతం బయ్యె వాహనంబులమీఁద నుండి భూషణకిరణంబులు మెఱయ సైనికులు నేలం గూలునప్పుడు పుణ్యావసాన కాలంబున నాకలోకపరిభ్రష్టంబగు మహోత్సలోకంబుచందంబు దోఁచెఁ జతురంగంబులునుం దమతమజాతిచేతం బడుటయు నేనుంగు లడరిన నరదంబులు సదియుటయు నాశ్వికులు వొదివినం గరులు ధరం దొరంగుటయు భటు లురవడించినం దురంగంబులు గడికండంబు లగుటయు రథంబులు గవిసినం గాల్వురు దుము రగుటయుఁ గ్రందున నెల్ల తెఱంగులు నన్ని దెఱంగులం గలయబడలువఱచుటయు రౌద్రరసంబుఁ బెనిచె నాసమయంబున సాత్యకి ధృష్టద్యుమ్న చేకితాన ద్రౌపదేయులు ప్రభద్రక చేది పాండ్య చోళ మగధ వంగాదిదేశంబులబలంబుతోడ బరవసంబు సేసి తఱిమి రట్టియెడ. 74

ఉ. దంతిఘటల్ మహోగ్రసముదగ్రతతో నడతేర దర్పదు
ర్దాంతగజాధిరోహణనితాంతసముజ్జ్వలభంగిఁ బ్రౌఢవి
క్రాంతివిలాస మొప్పఁగ నఖండితపౌరుషుఁ డైనభీముఁ డ
త్యంతసముద్ధతిం గవిసె నస్మదనీకము సంచలింపఁగన్. 75

క. ఉదయాచలమున రుచిసం,పదఁ బొలుచుపతంగుపగిదిఁ బ్రసరత్తీవ్ర
ప్రదరములు నెఱయ మెఱయఁగ,మదావళిమీఁద వెలిఁగె మారుతి యధిపా.

తేమధూర్తి యనురాజు భీమునితో యుద్ధము సేసి చచ్చుట.

న. అమ్మహావీరు నాలోకించి కులూతదేశాధీశుం డయిన తేమధూర్తి నిజబలంబులం బుటకొల్పికొని యేచి త్రోచి యాహ్వానంబు సేసి తనకరటిం గొలిపిన నది గిరి

1 బొదలినట్లు సెలఁగెఁ జదల భేరీముఖ. 2 తగులుపటిచె. 3 బేరువాడి; బేరువాడ; బేరువాడుచు.

గిరిం దాఁకుతెఱంగున నతనిమాతంగంబునకు మార్కొనియె నయ్యిరువురు
నొండొరులపై దోమరస్తోమంబు లడరించి యార్చుచు నుద్దండపరాక్రమంబు
లగువేదండంబులపట్టుప్రచారంబులు చారుభీషణంబులుగా నొకళ్లొకళ్లం జుట్టు
కొని వచ్చుచుం బెనంగి. 77

క. కోదండంబులు గొని బా,హాదర్పము లెసఁగఁ బోరి యన్యోన్యధను
శ్చేదంబులఁ బోరిఁ బోరి నా,పాదించిరి రయము జనులు ప్రస్తుతి సేయన్. 78

వ. దానం గోపం బగ్గలించి. 79

తే. శక్తులను దోమరంబుల సరభసముగఁ, బోరుచో భీమసేనునిపేరురమున
జేమధూర్తి సముజ్జ్వలతోమరంబు, [1]లేడు నాటించె దర్పంబు రూఢి కెక్క.

చ. అనిలతనూభవుండు దవనాంశునిభం బగుతోమరంబు వై
చిన నడుమం గరూశపతి చిత్రముగాఁ దునుమాడి వీఁక నా
తనిఁ బటుషష్టికాండపరితాడితదేహునిఁ జేయ మేటివిల్
గొని యతఁ డక్కులూతపతికుంజరముఁ బెసఁ గప్పె నమ్ములన్. 81

వ. అట్లు భీమసేనుండు గరూశపతివిక్రమంబు సరకుసేయక యతనిదిక్కునుం జూడక
జేమధూర్తిసామజంబును సాయకమయంబుఁ జేసిన నది మొగతిరిగి పఱచినం
బోవ నీక యప్పావని వెనుకొనుటయు నక్కులూతపతి ప్రయత్నంబున నమ్మాతం
గంబు మరల్చి యతనియంగంబునకు దద్దజంబుశరీరంబునను నిశాతశరపరం
పరలు వఱపిన. 82

చ. ఉఱక సమీరసూనుఁడు దదుగ్రధనుర్ధళనం బొనర్చి యే
డ్తెఱఁ గరి నొంప నాతఁడు గడిందిమగంటిమి నొండువింట ను
న్నెఱుఁగులు [2]గ్రమ్ముకోల నతనిం గడునొంచి తదీయహస్తి పా
ల్పఱి మహి మ్రొగ్గనేసిన ధరాధిప నీబల మార్చె సుబ్బునన్. 83

మ. గద నేతం గొని దంతి డిగ్గి చని యాకొంతేయుఁ డవ్వీరుని
న్మదమాతంగముఁ గూల నేసినఁ గృపాణస్ఫారదోర్దండుఁ డై
కదియ వచ్చె నతండు నిస్సురగదాఘాతంబునం గూల్చె నే
పు దలిర్పఁ బెస నామరుత్తనయుఁ డాభూమీశు భూమీశ్వరా. 84

వ. ఇవ్విధంబున నేనుంగుపీనుంగుకడనపడిన జేమధూర్తివజ్రప్రహారంబునంగూలిన
కులశైలంబుసవిధాపంబున నిర్ఘాతపాతపతితంబయినకంఠీరవంబుకరణి నొప్పె
నతనిం గనుంగొని మనమొన వెఱచిచనిం బొండవబలంబులు వెనుకొనుటయు.

మ. పటుభేరీప్రకరంబు లంబరముఁ గప్పం గర్ణుఁ డానేఁ దాఁ
కుటయఁ సైన్యము దైన్యముం దొఱఁగి మార్కొన్నఁ భుజాసంపదు
త్కటగర్వోద్ధురభంగిఁ బొండుసుతులుఁ దర్పంబు సొం పేర్పరిం

---

1 రెండు...రెట్టిగాఁగ; లేడు...మాడి కెక్క. 2 గ్రమ్ముకో నతని మే ల్గడు.

చుటకుం బొచ్చినఁ బెర్చెఁ బో రనిమిషస్తోమాద్భుతాపాది యై. 86

వ. అందు. 87

క. సూతతనయనారాచ, స్యూతము లై వారణంబు లొఱలును సాగయ్
భూతలమునఁ బొరలు దెరలు, వే తూలును బిట్టఁ దిరుగు విచ్చుం జచ్చున్. 88

వ అప్పుడు నకులుం డతని మార్కొనియె భీమసేనుం డశ్వత్థామను సాత్యకి శై
కేయు లగువిందానువిందులను జిత్రసేనుం డనురాజు శ్రుతకర్మను బ్రతివిధ్యుం
డు చిత్రుం డనుమనుజనాథుని ధర్మపుత్రుండు దుర్యోధనుని ధనంజయుండు
సంశప్తకులను ధృష్టద్యుమ్నుండు గృపాచార్యుని శిఖండి గృతవర్మను శ్రుతకీర్తి
శల్యుని సహదేవుండు దుశ్శాసనునిం దలపడి రట్టియెడ. 89

సీ. శై నేయుతోడ విందానువిందలు మహాహవము సేయంగ నయ్యాదవోత్త
ముఁడు వేర్చి వారికార్ముకములు రెంటిని దునిమి యంగంబుల నినిచెఁ దూపు
లవ్వీరు లన్యశరాస[1]నోద్ధారు లై యతనిపైఁ బఱపిరి శితశరంబు
లతఁడును వారు ననోన్యచాపచ్ఛిదావైచిత్రి నొప్పారి రేచి దొడ్డ

తే. విల్లు గొని యతిరయమున భల్లనిహతి,నాతఁ డనువిందుతల ద్రుంప నది ప్రదీప్త
రత్నకుండలశోభిరామపతన,భంగిఁ దదనీకశోకసంపాది యయ్యె. 90

మ. కని విందుండు ప్రదీప్తచాపధరుఁ డై కాండప్రసారంబులన్
శినివీరుం గుసుమాఢ్యకింశుకసమున్ జేయంగ నయ్యోధుఁ డా
తనియంగంబులఁ బంచవింశతిశితాస్త్రంబుల్ వడిం గ్రుచ్చె నే
పున వా రొండొరుసూతులం దునిమి నిప్పల్ రాలుకన్దోయితోన్. 91

తే. ఒకళు లొకళులహయముల నుర్వీ గూల్చి
యొండొరులకార్ముకమ్ములు ఖండితములు
నేసి తేరులు డిగ్గి రుద్భాసితాసి
చర్మశోభితహస్తు లై సరభసముగ. 92

వ. ఇట్లు పాదచారు లై మండలప్రచారంబుల మెఱయుచు. 93

క. చేరి బహుచిత్రగతులం, బోరంగా నొడ్డనములఁ బొలిసెం బలకల్
నేరిమిమై [2]గెళవున శిని, వీరుం డిరువఱఁ దియ గాఁగ విందుని ప్రేసెన్. 94

వ. ఇత్తెఱంగున నయ్యిరువురం జంపి సాత్యకి యుథామన్యుతే రెక్కి యుక్కున
వేఁడొక్కరథంబు సన్నద్ధంబు గావించుకొని కైకేయబలంబులం బఱపెఁ జిత్ర
సేనుండును నీమనుమం డగుశ్రుతకర్మయుం బెనంగునెడ [3]నాశ్రుతకర్ముండు. 95

క. ఆరాజు నైదువాలిక, నారసముల నొంప నతఁడు నవశరముల న
క్కారవుని నేసి నొంచెను, సారథి నైదింట నధికసంరంభమునన్. 96

---

1 నోద్ధారులై; నధారులై. 2 గెఱవున; గెడవున. 3 నాశ్రుతకర్ముండు.

సీ. శ్రుతకర్మ గోపించి క్రూరనారాచ మజ్జననాథుజత్రుదేశమున నాటఁ
బడి మూర్ఛవోయినఁ బైపయి వెండియు నేయఁ దెప్పిఱి యతం డెసకమెసఁగ
నుక్కు-నఁ దనుమాడె నక్కు-మారునిశరాసన మతఁ డొండొకచాప మెత్తి
తఱిచుటమ్ముల నేదు వెఱిగినచందంబు నేసె రయంబునఁ జిత్రసేను

తే. నాతఁ డాతనియురమున శాతశరము
దూఱి నేయ నబ్బాలుండు దోఁచె వివిధ
[1]బాణజాల మన్నరపతిశోణితమున
భల్ల మొక్క-టఁ దల నేల డొల్ల నేసె. 97

ప్రతివింధ్యుఁడు చిత్రుఁ డనురాజుం జంపుట.

ఉ. ఏలినవానిపాటు గని యేఁ డ్తెఱఁ దద్బల మొక్క-పెట్ట యా
భీలతఁ జుట్టు ముట్టుటయుఁ బేర్చినయుద్ధతిఁ దీవ్రసాయక
జ్వాలల నేర్చి యుద్భటభుజావిభవం బలరంగ నల్లడం
దోలె నుదాత్తవిక్రమకుతూహలి నీమనుమండు భూవరా. 93

సీ. అప్పుడు ప్రతివింధ్యుఁ డైదుబాణములఁ జిత్రునిమేను నొంచి తత్సూతువఱ్ఱ
మునఁ గ్రూరశరములు మూఁడు నాటించి యొక్క-మ్మునఁ గేతు వల్లార్చి వేర్చి
యతఁడు దన్ను గ్రనవాస్త్రపీడితుఁ జేయ విలుద్రుంచి వెసఁ బంచవిశిఖనిహతుఁ
గావించి శక్తి యుగ్రమ్ముగ వైచినఁ బెలుచ నాలుగుదునియలుగఁ జేసె

తే. నలిగి యాతండు గద వైచి యక్కు-మారు
ఘోటకంబుల సూతునిఁ గూల్చె నదియ
పట్టుకొని వైచె మగుడ నప్పాండుపౌత్రు
చేయి వడి నుచ్చి పోవ నచ్చిత్రుఁ డధిప. 99

ఉ. బావఁపువు నొచ్చినం గినిసి భాసురతోమర మెత్తి కౌరవ
వ్యూహము సంచలింప నతఁ డుగ్రత వైచినఁ గాకటంబుఁ ద
ద్దేహము నుచ్చి పోవుటయుఁ దెల్లె నరేశ్వర యవ్విభుండు వ
జ్రాహతిఁ గూలుపర్వతమునాకృతి నుత్క-టవైకృతంబుగన్. 100

వ. ఇట్లు చిత్రుండు దెగటాతినం గనుంగొని మనయోధులు ప్రతివింధ్యుపై నడరి
యనేకాస్త్రశస్త్రంబులం బొదివినం బొలివోనికలితనంబున నేల కుఱికి యక్కు-
మారుండు గోదండటంకారంబున నంబరంబు పూరించుచు బాణాసారంబు
వరఁగింపఁ బాండవసైనికులు బెట్టిదంపుటురవడిం గదిసి యతనికిం దోడ్పడు
టయు మనవారలు వెన్నిచ్చి పఱచి రప్పు డశ్వత్థామభీమసేనులసంగ్రామంబు
భీమం బయి చెల్లె నందు. 101

క. గురుపుత్రుఁడు దొంబదిశిత, శరములఁ బావనిరథంబు సంవృతముగఁ జే

1 బాణముల నాసృపుని మించి శోణితమున.

సెరయం బారఁగ సాయక, పరంపరలు వఱపె నతనిపై నతఁడలుకన్. 102

వ. వాని మగిడించి. 103

క. అనిలజుఁడాలము గురునం,దసుఁడు పటుప్రదరకీలితము సేయుడు నా
తనినిటలంబున నతఁ డే,పున బాణత్రయము నాఁటి భూవరముఖ్యా. 104

వ. మఱియును. 105

చ. గురుసుతభీమసేను లతిఘోరవిధంబులఁ బోరి యొండొరుం
దెరలుప లేని[1]సామ్యమున దీపితు లై లయకాలవిస్ఫుర
త్ఫణియుగంబుఁ బోలె శరధామసమగ్రతఁ బ్రజ్వరిల్లి యొ
ప్పిరి రథచిత్రచారులఘుభీషణసంచరణంబు లొప్పఁగన్. 106

తే. వారి వీక్షించి ఖచరులు వోరు లెందుఁ, జూడఁ దీని కెనయని యాఁడగలదె
కలుగ వింకసు వీరలబలముఁ జలము,నలవు వెఱవు నిట్లుండునే యసుచునుండ.

ఉ. ఒండొరుకేతువుల్ దునిమి యొండొరుసూతుల నొంచి యేఱుమై
నొండొరుతేరివాహములయబ్బడఁగించి నిశాతవిస్ఫుర
త్కాండచయంబు లొండొరులకాయములఁ వడిఁగ్రుచ్చి వ్రాలి ర
ప్పాండుసుతుండుఁ గుంభజునిపట్టియు మూర్ఛలు దమ్ముఁ గ్రమ్మినన్. 108

వ. ఇట్లు రథంబులపై నొఱగి మూర్ఛిల్లిన. 109

క. అనిలజుసారథియును గురు,తనయునిరథచోదకుఁడు నతని నాతనినిం
[2]గొని యుల్లంబుల బలితపు, దునుకు సారఁగ ననికిఁదొలఁగఁ దోలిరిరథముల్.

ఉ. క్రీడితసూఁజు డైనశ్రుతకీర్తియు శల్యుఁడు నేచి నిక్కు ల
ల్లాడఁగఁ బోరిచో శరము లాఱయిదల్ శ్రుతకీర్తి శల్యుమై
గాడఁగ నేయ మూఁడుఁటికాండము లాతనిమేనఁ గ్రుచ్చి సం
తాడితుఁ జేసె సూతు నిశితప్రదరంబున నాతఁ డుద్ధతిన్. 111

చ. నరతనయుండు దత్తసువు నాటఁగఁ గొమ్మిదియమ్ము లేసి స
త్వరముగ సూతునంగమున వాలికతూపులు మూఁడు నాటి ని
ష్ఠురశరపంచకస్ఫురణ సూపినఁ గోప మెలర్ప నమ్మహీ
శ్వరుఁడు గడంగి విల్ దునిమి సప్తశరంబుల నొంచె నాతనిన్. 112

వ. అట్టియెడ. 113

సీ. వేఱొక్కవి ల్లెత్తి వివ్వచ్చుకొడు కఱువదినాలుగమ్ములు వఱపె మద్ర
పతిమేన నతఁడు దొంబదితూపు లడరించి యేసె నవ్వీరుశరాసనంబు
ఖండంబులుగ వాఁడు గం డడంగక గద వైచినఁ బొడిసేసి యేచి శక్తి
నిగిడింపఁ దనుమాఁ డనిశితభల్లంబునఁ ద్రుంచె దదీయసూతునిశిరంబు

ఆ. వాయుజవము లైనవాహంబు లప్పుడు, గలఁగి యరద మనికిఁ దొలఁగ నీడ్చెఁ

---

1 శౌర్యమున. 2 గనుగొని యుల్లంబుల బలుఁ, దునుకు.

దెఱపి గాంచి శల్యుఁ డతీమముతోఁ జొచ్చి క,లంచెఁ బాండుసుతుబలంబు నధిప.

సీ. కమలాకరములీలఁ గలఁచి యా డెడుగంధదంతావళముసమున్దండతయును
దఁ మిడిమ్మగసముత్కరము భూరంబుగా వధియించుకంఠీరవంబునేపు
నీరసారణ్యంబు నిర్భరాటోపతఁ గాల్చుదావాగ్నియుగ్రక్రమంబుఁ
బ్రకటవిక్రాంతిఁ బురత్రయంబును సమయించుఫాలాక్షునియే డ్తెఱయును

ఆ. బోల్పఁ బట్టు నయ్యె భుజగర్వశౌర్యప్ర,తాపదుర్దమప్రకోపములకు
మద్రవిభుఁడు గోలుమసఁగి శాత్రవసైన్య, హననకేలి సల్పునవసరమున. 115

దుశ్శాసనుఁడు సహదేవునితో యుద్ధంబు సేసి మూర్ఛిల్లుట.

ఉ. ధీరజనో త్తముండు సహదేవుఁడు [1]మైగలి దుస్సనేనుఁడుఁ
వీరులు పిచ్చలింపఁ బ్రజ విన్న ద్రువం బొరి నార్వ బోరుచో
వారక సాయకత్రయము వాఁడిమి నయ్యవరాజు నొంచె వి
స్తారమనోజ్ఞహారలసితం బగునాఘనబాహువక్షమున్. 116

చ. ధృతి వొగడొంద నేచి సహదేవుఁడు నీసుతు శాతదీప్తస
ప్తతిశరవిద్ధుఁ జేసి వడిఁ దద్రథచోదకు మార్గణత్రయా
హతుఁడుగఁ జేయ నల్గి వెస నాతనిచాపము ద్రుంచి యాతఁ డు
ద్ధతి యలరంగ డెబ్బదిశితప్రదరంబుల మేను నొంచినన్. 117

సీ. నకులానుజుఁడు గృపాణంబున వైచిన దుస్సనేనునివిల్లు దునియ లయ్యె
నెడ గని యవ్వీరుఁ డేచి బల్వింట మంటలు గ్రమ్మున మ్రేయుటయు నతండు
గడువెస నెత్తినకరవాలమునఁ ద్రుంచి యతనిమై లక్ష్యించి యదియ వైవ
నడుమన యాతండు నఱికిఁ బ్రస్ఫీతచాపంబు గొని చతుష్షష్టినిశిత

ఆ. కంకపత్త్రములను గడఁక నయ్యవరాజు, పరఁగఁ జేయుటయును బాండుతనయుఁ
డడఁచె నొక్కటొకటి నైదైదుతీవ్రశి,లీముఖముల బాహులీల మెఱయ 118

వ. ఇట్లు విక్రమవిజృంభితుం డై సహదేవుండు శతశాతశిలీముఖంబు లడరించిన.

చ. రయమున వాని నన్నిటి శరత్రితయంబునఁ ద్రుంచి సాయక
ద్వయమున నాతనిం బటునవప్రదరంబుల సారథిఁ భవ
త్ప్రియతనయుండు నొంచి దివి దీటుకొనంగఁ జెలంగి యార్వ న
త్యయసమవర్తిచాడ్పున నతం గుదితభ్రుకుటీవిలాసుఁ డై. 120

మ. పటునారాచముదీప్తిజాలము నభోభాగంబునం బర్వ ను
త్కటవేగంబున నేయఁ గంకటము వక్షఃపీఠముం దూఱి నె
త్తుటిపొం దేమియు లేక యుచ్చి చనినం దూగాడి యాతండు వ్రా
లుటయుం దేరు దొలంగ సూతుఁడు భయాలోలాకృతిం దోలినన్. 121

క. అమ్మాద్రీపుత్రుఁడు వా,లమ్ముల దుశ్శాసనునిమహాసైన్యము రా

---

1 ఈడుఁడు దుస్సనేనుఁడుఁ.

ద్రమ్ముగఁ గలంచె దివిజగ,ణమ్ము వినుతిసేయఁ దమమొనలు నలి నార్వన్. 122

చ. నకులుఁడు సూతపుత్రుఁడుఁ బెనంగునెడఁ నకులుఁడు సూతపు
త్రకునకు ని ట్లనుం దలఁచి దైవము నేఁడు నిజప్రసన్నదృ
ష్టికి ననుఁ బాత్రభూతుఁడుగఁ జేయుట గానఁగ వచ్చె నామహా
డ్కికి నిను గోచరంబుగ ఘటించినయాఁచతురత్వసంపదన్. 123

క. కౌరవపాండవులకు నీ, వైరము నీవలనఁ గాదె వచ్చెను నిను మ
ద్ధోరశరనిహతిఁ బడఁ గ,న్నారఁ గనుంగొనక కోప మూఁబునె యొంటన్. 124

చ. అనవుడు రాజసూతివి మహాస్త్రవిదుండవు నైన నీకు ని
ట్లనుట దలంప నర్హ మగు నైనను జెన్నటిపల్కు లేల నె
ట్టన భుజశక్తి మార్తురకడంక యడఁచినఁ బల్కు టొప్పుఁ గా
క నిలిచి చూపు నీచలముకల్మియుఁ జేతులబల్మియుం దగన్. 125

వ. అని పలికి కర్ణుండు. 126

సీ. ఉబ్బి మాద్రీసుతుఁ డెబ్బదిమూఁడుదూపులఁ గప్పుటయు నతఁ డలిగి యతని
[1]పైని శతనిశాతబాణంబు లేసిన నాసూతనందనుఁ డక్కుమారు
ధనువు నుగ్గుగఁ జేసి తనువున ముప్పది కాండముల్ సొనిపిన నొండువిల్లు
గొని డెబ్బదింట నాతని నొంచి మూఁడుమార్గణములు సూతునంగమునఁ బఱపి

తే. భల్లమున విల్లు దునుమాడి యెల్ల జనులు, నద్భుతం బందఁ ద్రిశతసాయకపరీతుఁ
జేసి నకులుండు నిష్ఠురహాసభాసి,తాననాంభోజుఁ డై పొలు పారె నధిప. 127

క. సూతసుతుఁడు బలువిలు గొని, [2]యాతనివక్షమున నాఁటు నై దమ్ములు ని
ర్ధూతసమస్తశరముల, నాతఁ డతని నొంచి విల్లు నటిముఱిఁ ద్రుంచెన్ 128

వ. మఱియు నొక్కమహనీయకార్ముకంబు గొని కర్ణుండు గడంగె నప్పు డయ్యిరు
వురు నొండొరులతూపులు ద్రుంచుచు నిజమార్గణంబుల నొకళ్లొకళ్ల నెత్తుట
ముంచుచుం జేర్చి వివిధవిశిఖజాలంబు లడరించిన నంబరంబు శలభఘటలసంవృ
తంబునుంబోలె నుండె నాసమయంబున నకులునగ్రభాగంబునకు వచ్చిన సోమ
కబలంబులు గర్ణక్రూరనారాచాచి బహుళబాణపాతంబులఁ బలాయితంబు
లయ్యెఁ గర్ణునకు బాసట యై తఱిమినకౌరవసైనికులు మాద్రేయురౌద్ర
విజృంభణంబున దూరవిఘటితు లైరట్లిరువాఁగును నెడ గలిగి చూచు చుండ
నారథికోత్తము లుదారఘోరాకారంబుల నుల్లసిల్లి భల్లప్రముఖప్రదరంబులఁ
బరస్పరాంగంబులం బొదివి యంబుదపిహితమార్తు లగుమార్తాండశశాంకుల
చందంబు నొంది యన్యోన్యదివ్యాస్త్ర తేజోవిలాసంబుల నయ్యెయస్త్రంబుల
వారించుచుం బోరి రట్టియెడ. 129

క. అలుక మొడమి కర్ణుండు న,కులుచాపము ద్రుంచి సూతుఁ గూల్చి తురంగం

1 పైని నతినిశిత; పైని నవనినిశాత. 2 యాతనియురస్థలమున.

బులఁ జంపి చక్రరక్షుల, తలలు నఱకి సిడము ద్రుంచి దరహాసముతోన్. 130

వ. మెఱసినం గుపితచిత్తుం డై. 131

చ పలకయు వాలునుం గొనియెఁ బాండుకుమారుఁడు పెక్కు చెక్కు లై
యిలఁ దొరఁగంగ నేసె గద యొత్తినఁ ద్రుంచె రథంబు డిగ్గి యు
జ్జ్వలపరిఘాభిరాముఁ డయి వచ్చిన నప్పరిఘుంబు రూపుమా
పి లసితలాఘవస్ఫురణఁ బెంపునఁ గర్ణుఁడు నొంచె నాతనిన్. 132

ఆ. మర్మభేదు లైన మార్గణంబుల కోహ,టించి సిగ్గుఁ జలము డిగ్గఁ ద్రావి
యెల్లజనులుఁ జూడఁ బొల్లఁడనంబున, కోర్చి యక్కుమారుఁ డోడి పాఱె. 133

కర్ణుఁడు నకులుని విరథుం జేసి యవమానించుట.

క. వెనుకొని రాధేయుఁడు నిజ, ధను వాతనికంధరమునఁ దగిలిచి నలిఁ బ
ట్టిన నింద్ర చాప[1]పరిగత, ఘనాకృతిని బొలిచె నతఁడు కౌరవనాథా. 134

వ. ఇట్లు పాండుతనయుఁ బొడుదలఁ బట్టి మందస్మితసుందరాననుం డై. 135

క. పలుకులు వృథగా నన్నుం, బలికితి ము న్నింక నెన్ని నలుక వలసినం
బలుకుము నీకేఁ దగ నా, యలవుఁ జలము నీ వెఱింగి తంతియ చాలున్. 136

క. అల వెఱిఁగి వెనఁగు వెనఁగం, దలఁచిన నది గాక సిగ్గు దలకొని యనికిం
దొలఁగుట యిం కిట దగు వి,చ్చలవిడి నర్జునునికడకుఁ జనుము కుమారా. 137

క. అని విడిచె నకులుఁ గుంతివ,చనములు దృష్టద్యుత్తి చిత్తసంకలితము లై
యనికిం గర్ణుం డతఁడును, జని ధర్మజునరద మెక్కె సవ్రీడముగన్. 138

వ. ఎక్కి నిట్టూర్పు నిగుడం గుంభనిష్ఠభుజంగంబుచందంబున నుండె నివ్విధం
బున మూర్ధ్నిపుత్రమానమథనవిజృంభితుం డగునవ్వీరుం డప్పుడు మధ్యందిన
గతం బైనమార్తాండబింబంబునకుం బ్రతిబింబంబునుంబోలెఁ బ్రదీప్తమూర్తి
యై వెలిఁగూవులును వెలిఁవడగయు నుల్లసిల్ల శోభిల్లుతనరథంబు రయంబున
దర్శనీయంబుగాఁ బొంచాలబలంబు దఱిసి పెక్కు లెఱుంగుల మెఱుంగుటమ్ముల
గములు గదియించి 139

సీ. సూతులఁ దెగటార్చి కేతనంబుల వీటకాటంబు నేసి రథ్యములఁ గూల్చి
చామరచ్ఛత్రభూషణములు పొడి నేసి [2]రథికజనములశిరములు ద్రుంచి
కొమ్ములు నఱకి యంకుశములు దునిమి తొండములుఖండించి కుంభములు వ్రచ్చి
జోదులతనువులు భేదించి మోరలు [3]గళ్యాలతోడఁ జెక్కలుగఁ జేసి

ఆ. [4]కందములు వగిల్చి కాళ్లులు ద్రెంచి యా,శ్వికులఁ జంపి చర్మవిశిఖకుంత
ముసలముద్గరప్రముఖసాధనములు భ,గ్నములు నేసి భటుల సమయఁ జూచి.

వ. బాహువిలాసంబు మెఱయ నెఱయం బొలిచె భవత్సుతుం డగుయయుత్సుండు

---

1 పరిపృత. 2 రథికశిరంబులఁ బృథివిఁ గూల్చి. 3 గళ్లెలుగూడఁ జెక్కలుగఁ; గళ్లెలు చెక్కలు గాఁగఁ; గళ్యాలు చెక్కలు గాఁగఁ. 4 కంధరములు దుల్చి.

పర్వతప్రతిముం డగునులూకుపయిం గవిసి కులిశనిభం బగువిశిఖంబుననొంచినఁ
గోపించి యాబల్లిదుండు విఱుగనేయుటయు నక్కుమారుండు. 141

తే. మేలువిలు గొని యఱువదినాలుగమ్ము
లతనిమెయిఁ గ్రుచ్చి సాయకత్రితయనిహతి
సూతు నొప్పించి మఱియు నిశాతశరచ
యమ్ము వరఁగించె నధికరయమ్ము మెఱయ. 142

వ. దానం గనలి. 143

క. బలుఁడిడి నులూకుఁ డిరువది, శీలీముఖము లొడలఁ జొనిపి సిడము రయమునై
నిలఁ గూల్చిన నీసుతుఁ డు,జ్జ్వలవిశిఖము లయిదు నాఁటె వానియురమునన్.

వ. నొచ్చి యాసౌబలనందనుండు రౌద్రంబు రూపంబు దాల్చినవిధంబున విజృం
భించి. 145

శా. భల్లం బొక్కటఁ ద్రుంచె సూతునిఁ జతుర్బాణాహతిన్ వాజులన్
డొల్లంజేసె నిశాతపంచవిశిఖాటోపంబునం జించె 1వీ
రోల్లాసంబు వికాసముం బొరయ మే ను క్కేది నీనందనుం
డెల్లం జూడఁగఁ బాఱి యొండొకరథం బెక్కెం గురుగ్రామణీ. 146

క. గెలుపున మెయి వొదలఁగ సౌబలసూనుఁడు రథము వఱపి పాంచాలబలం
బులుగులపడఁ బలుదెఱఁగుల, యలవుల విహరించె నుద్భటాటోపమునన్. 147

సీ. శ్రుతకర్మ నకులునిసుతుని శతానీకుఁ దాఁకి యశ్వంబుల ధరణిఁ గూల్చి
సూతునిఁ బరిమార్చె నాతఁడు గద వైచి రథవాహనముల సారథిని గేత
నముఁ బొలియించె భూరమణ యిమ్మెయినీదుతనయుండు నకులనందనుఁడువిరథు
లై యొండుదేరుల కరిగిరి 2సుతసోముఁ దలపడి కడిమి గాంధారనాథుఁ

తే. డతని యడరించు వివిధసాయకము లెల్లఁ
దునిమి బాణత్రయంబునఁ 3దనువు నొంచి
తురగముల నరదమ్ముఁ గేతువుఁ దిలప్ర
మాణశకలంబులుగఁ జేసె మద మెలర్ప. 148

మ. విరథుం డై పొలివోనిబీరమునఁ బృథ్వీభాగసంచారి యై
శరజాలంబుల భీమసేనసుతుఁ డాశ్చర్యంబుగా నీమఱుం
దిరథం బై డెబ్బఱఁ గప్పినం దునిమె సుత్రేకోగ్రుఁ డై యమ్మహీ
వరుఁ డబ్బాలునిచాపదండముభుజావష్టంభ మేపారఁగన్. 149

చ. అతఁడు ప్రదీప్తఖడ్గము రయంబుమెయిం గొని యాన్యపాఱఁ డు
ద్ధతిఁ బరఁగించుసాయకశతంబులు ద్రుంచుచు నుల్లసిల్ల న
ప్పతి పటుభల్లఖండితకృపాణునిఁ జేసిన నీడఁబోక చే

---

1 ధీ,రోల్లాసంబు. 2 శ్రుతసోముఁ. 3 ధనువు.

తితునియ బెట్టు వైచె జగతీవర యాతనివిల్లు రెండుగన్. 150

వ. ఇట్లు కోదండంబు దుండంబులు నేసి తొలంగి యక్కుమారుండు శ్రుతకీర్తి స్యందనం బెక్కె సొబలుండు వేఱొక్కవిల్లెత్తి య త్తెఱపి సురవణించి పాండవ రథికులం గలంచెఁ గృపాచార్యధృష్టద్యుమ్నులు పెనంగునెడ గౌతముండు పాంచాలవరుం బొదువునాటోహం బాలోకించి యక్కొంతేయసైనికులు దమ లోన. 151

ధృష్టద్యుమ్నుఁడు కృపాచార్యునితోఁ దలపడి యోడిపోవుట.

ఉ. ద్రోణుపరాభవం బధికరోషము నేయఁగ నున్నయాతఁ డ
క్షీణపరాక్రమంబు విలసిల్లఁగ నీద్రుపదాత్మజు గత
ప్రాణునిఁ జేయ కే లుడుగుఁ బైకొను నంతటఁ బోక విస్ఫుర
ద్బాణవిలాసముల్ నెఱపుఁ దా మనసైన్యము దల్లడిల్లఁగన్. 152

వ. అని వెండియు. 153

మ. వరదివ్యాస్త్రవిదుండు బాహుబలగర్వక్షేమనిర్వాహకుం
డరులం బీరికిఁ జేకొనం డితఁడు [1]క్రోధాత్తాత్ముఁ డై నేఁడు ని
ర్భరశౌర్యంబు నుదాత్తధైర్యము నుదగ్రస్ఫూర్తి శోభిల్ల దు
స్తరదర్పోద్ధతిఁ దేక యున్నె మనలం దా నేలకుం గోలకున్. 154

వ. ధృష్టద్యుమ్నుండును బెండువడి యున్న వాఁ డనుచు నుండి రట్టియెడ [2]బెట్టిదం బు లగుకృపాచార్యతూపులయేపు రథ్యంబులనొంచి సారథిక్రొవ్వడంచి యా ద్రుపదనందనుతనువు నెత్తుటం దోఁచి యుల్లంబు గలంచె నప్పు డాతనిసూతుం డతనితో ని ట్లనియె. 155

చ. వినుము కుమార విప్రుభుజవీర్య మవార్యతఁ దేజరిల్లెడుం
జనవు భవత్సమగ్రశరజాలము లీతనిమీఁద నైవసం
జనితము సువ్వె యియ్యెడరు సంగర మిట్టిద తొల్లి యెందు నా
కనినది లేదు తేరు దొలఁగం గొని పోవుట కార్య మిత్తఱిన్. 156

వ. నీయట్టివానివిక్రమంబునుం దిట్టినయట్లు సమయటంజేసి యిమ్మహాత్ముం డవ ధ్యుండని నిశ్చయించితి నామాట కియ్యకొను మనవుడు నాపృషతపౌత్రుం డిది యట్టిద యని నిశ్చయించి పలికి మఱియు హీనస్వరంబున ని ట్లనియె. 157

చ. చరణములుం గరంబులును సంచలభావము నొందఁ జొచ్చె మే
విరవిరఁ బోవు చున్నయది విహ్వల మయ్యె మనంబు నీతలం
పరయఁగ మేలు మారుతసురాధిపసూనులలోన నల్ల నొ
క్కరుదెసకై రథంబు దొలఁగం గొని [3]పో మ్మడిబీర మేటికిన్. 158

చ. అనవుడు సూతుఁ డెంతయు రయంబునఁ దేరు వృకోదరాంతికం
బున కెగవంగ శంఖరవముఁ గుణనిస్వనముఁ నిగిడ్చి యే

1 క్రోధావిష్టుఁ డై. 2 బెట్టిదంబు గాఁ గృపాచార్యుం డేపు సూపి రథ్యం. 3 పో మ్మొక బీర

పునఁ గృపుఁ డుజ్జ్వలప్రదరపుంజములం బరఁగంగఁ జేయుచున్
వెనుకొని పొల్చి నిల్చె గిరి వెన్కొని నిల్చినవజ్రికైవడిన్. 159

తే. కడఁగి కృతవర్మతోడ శిఖండి పెనఁగు, చుండి శరపంచకంబున సురము నొంప
నతని నయ్యాదవోత్తముఁ డలఘుషష్టి, విశిఖవిద్ధునిఁ జేసి విల్ విఱుగనేసె.

క. ఒండుశరాసన మెత్తి శి,ఖండి గురియునవతిసాయకమ్ములు పెలుచన్
ఖండించె నతఁడు తత్కో,దండం బాద్రుపదసృపతితనయుఁడు నఱకెన్. 161

క. ధనువు దునిమి కొమ్ములు మురి,సినసృషభముచంద మగుడు శీఘ్రస్ఫురణం
దనువున శితశరములు వడిఁ, జొనిపి యతం డతని గళితశోణితుఁ జేసెన్. 162

చ. అలుక మనంబునం గదిరి యాదవసత్తముఁ డొండువింట దో
ర్బల మెసఁగంగ డెబ్బదిశరంబుల[1]వాఁడిమి మేన రక్తధా
రలు దొరఁగించి పెక్కుప్రదరంబులు పైపయి నేయు చుండ న
గ్గలికఁ బెనంగె వెండియు శిఖండి విచిత్రరథప్రచారుఁ డై. 163

వ. ఆద్రుపదనందనుండు జత్రుదేశంబున నంబకత్రయంబు నాటించిన. 164

శా. క్రూరోల్లాసము పల్లవింపఁ గృతవర్త్మం డుగ్రదీప్తిస్ఫుర
న్నారాచంబులు పెక్కు లొక్కమొగి మేనం [2]గ్రువ్వ మూర్ఛిల్లె న
వ్వీరాగ్రేసరుఁ డప్డు సారథి భయావిర్భావదీనాత్ముఁ డై
తేరచ్ఛోటు దొలంగఁ దోలుటయు భీతిం బాతెఁ దత్సేనయున్. 165

వ. విశ్వచ్చువిక్రమవిహారంబున కోర్చి శిబిత్రిగర్తసాల్వసంశప్తకసైన్యనారాయణ
గోపాలోపేతుం డై సత్యసేన చంద్రదేవ మిత్రదేవ మిత్రవర్మ సౌశ్రుతి సువర్మ
సుశర్మాదు లగుసోదరసుతులు బాసటగాఁ ద్రిగర్తపతి పనంగునప్పుడు. 166

సీ. సత్యసేనుఁడు మూఁడుసాయకంబుల మిత్రదేవుండు షష్టిసంఖ్యప్తమార్గ
ణంబులఁ గ్రూరబాణంబులు మూఁటను జంద్రదేవుఁడు శరసప్తకమున
మిత్రవర్మఁడు గంకపత్రత్రిసప్తతి సౌశ్రుతి యేడునిశాతవిశిఖ
ములను శత్రుంజయుఁ డలఘువింశతికాండములను సుశర్మఁ డుజ్జ్వలనవాస్త్ర
తే. ములను గప్పి రప్పార్థు నాబలియుఁ డంబు,దములథారలు వోడువ నుదాత్తరేఖ
గరము పొలుపారు మేదినీధరముభంగిఁ, దలఁపఁ బట్టగుధీరతఁ బొలిచె నధిప.

వ. ఇట్లు సుస్థిరుం డై మిత్రదేవునంగంబునఁ గంకపత్రశతంబును సత్యసేనుతనువున
మార్గణత్రయంబును సుశర్మమిత్రవర్మలశరీరంబుల శల్యీముఖాష్టకనవకంబులను
బఱపి శత్రుంజయు శిలాశితశరంబులం బడ వైచి సౌశ్రుతిం బంచవింశతికాం
డంబుల గీటడంగించియుఁ జంద్రదేవుని సేనిమిదియమ్ములం దునిమి యుల్లసిల్లిన.

చ. కనకపుఁగామతోమరము గర్వ మెలర్పఁగ నెత్తి పద్మనా
భునిభుజశాఖ యుచ్చి చన భూరిబలుం డగుసత్యసేనుఁ డు

---

1 వాతని మేన. 2 గప్పు.

క్కున నిగిడింపఁ జేతిమునికోలయుఁ బగ్గములుక్ మహీతలం
బున నొగలందునుం బడిన భూవర పార్థుఁడు గ్రోధదీప్తుఁ డై. 169

క. హరిదెసఁ గన్గొని యాతని, యరదముఁ గదియంగ నడపు మరద మనుడుఁ జె
చ్చెర నొండొకమునికోలం, గర ముద్ధతి నడచె ఘోటకంబుల నతఁడున్. 170

క. తే రతనియరదమునకుం, జేరువ యగుటయును గ్రీడి శితబహ్వ్భల్ల
స్ఫారగతుల గాత్రశిరో, ధారణ మొనరించి యొప్పె దరహాసముతోన్. 171

వ. ఇట్లు సత్యసేనునిఁ జిత్రవధంబు చేసి. 172

చ. ఘనతరవత్సదంతశరఘాతమునం బడ వైచి మిత్రవ
ర్మని రథసూతు [1]నట్టి దొకక్రూరపుఁదూపున నుర్వీ గూల్చె నా
తని సముదీర్ణ మై పెలుచఁ దాఁకి త్రిగర్తబలంబు సుట్టు ము
ట్టిన వివిధోగ్రసాయక పటిష్ఠత నొప్పి కలంచె నేపునన్. 173

వ. వెండియు సుశర్మనిజ్ఞాతులు వోక పెనంగిన. 174

ఆ. వెండిపింజఁ బొలుచువెడఁదయమ్మున మిత్ర, సేన ధరణినాథుశిరముఁ ద్రుంచి
వాఁడినారసము [2]సువర్మనికునికిట, నాఁటు నయ్యమర్త్యనాథసుతుఁడు. 175

వ. అట్టియెడ సంశ్లిష్టకగణంబు లన్నియు నార్పులు నింగి ముట్ట నలుదిక్కులం గిట్టి
బెట్టిదంబు లగునస్త్రశస్త్రపరంపరలు గురిసిన నమ్మేటివిలుకాఁ డలుక నూనిన
యలంతినవ్వుచెలువంబు మొగంబునకు వింతచె న్నొసంగ విజృంభించి యైం
ద్రాస్త్రంబు ప్రయోగించిన నది ప్రదీప్తభల్లాంజలికప్రముఖంబులం బరఁగు
టయు. 176

సీ. తేరులచెక్కలు వారణంబులఖండములు భూషణంబుల పొడియు ఘోట
కంబులతునియలుఁ గరవాలతోమరశరపరిఘాదులశకలములును
రథికజనంబులవ్యయ్యలుఁ జామరచ్ఛత్రకేతువులయంశములు భటుల
తుమురునురోతులతుండంబులునుగంకటములభాగములుఁ జిందములనుఱునుఁ

తే. గలసి నెత్తుట మునిఁగి ప్రేవులఁ బెనంగి, మెదటబ్రుంగి వియచ్చరహృదయమునకు
నద్భుతంబు బీభత్సంబు నావహింప, సంగరాంగణ మతిఘోరభంగి యయ్యె. 177

వ. అప్పుడు. 178

క. కరిహయశవముల విఱిగిన, యరదంబుల విషమ మైనయాజిక్షితి నె
త్తురురొంపిలోన రథ్య,స్ఫురణకతనఁ దవులఁబడక శోభితగతి యై. 179

దుర్యోధనుఁడు ధర్మజునితో యుద్ధంబు సేసి విరథుఁ డగుట.

తే. నరుఁడు దీవ్యశరార్చులు వరఁగఁజేయఁ
గలఁగి హతశేషసంశ్లిష్టకవ్రజంబు
పలుగడల విచ్చుటయుఁ బొగ వాసి మెఱయు

---

1 వీట్టదురఁ గ్రూరపుఁ. 2 సువర్మనినఱుకట; సువర్మనికుత్తుక. 3 రావుతు తుండం.

నగ్నియనుబోలె వెలుఁగొందె నాతఁడధిప. 180

ఉ. కౌరవరాజు ధర్మజుఁడుఁ గయ్యము సేయనెడం గడంకయిం
గౌరవరాజు ధర్మజునికాయమునన్ నవసాయకంబులన్
సారథిమేన నొక్కపటుసాయకముల్ నిగిడింప నాతఁడు
ద్ధోరతరాటుఁ డై యతని నొంచెఁ ద్రయోదశసాయకాహతిన్. 181

వ. నొంచి తోడన. 182

తే. తునియలుగఁ జేసె హరులఁ జతుశ్శరముల
సూతుఁ బంచమమున ధునకేతుయష్టి
షష్ఠమునఁ జాపదండంబు సప్తమమున
నలిగి యొత్తినకరవాల మష్టమమున. 183

క. ఆలోనన యజ్జనపతి, వాలికనారసము లైదు పటుమున నడిం
గీలించి ధైర్యసారము, దూలించినఁ దొలఁగి నీసుతుఁ డిల కుఱికెన్. 184

చ. వికలరథప్రయత్నుఁ బృథివీపతిఁ గన్గొని ద్రోణపుత్రక
ర్ణకృపులుఁ దక్కునుం గలుగునాయకులున్ రయ మారఁ వచ్చి కూ
డికొనుట సూచి యెంతయు వడిం జనుదెంచిరి ధర్మసూనుపాం
తకు సముదగ్రు లై యతనితమ్ములు సంగరకౌతుకంబునన్ 185

వ. ఇత్తెఱంగున నపరాహ్ణంబున దొరలమొత్తంబు లొక్కదెసకుం దార్కొనిన
నుభయబలంబులు నురవడించి కలయఁ బెరసినం గ్రందుకయ్యం బయ్యె
నందుఁ జిందంబులమ్రోఁతయు నాప్పలయలివ్రుసు బాణకృపాణాదిహేతిసం
ఘట్టనంబునం బుట్టురణనంబును రథావయవాస్థికపాలభంజనంబున నెసంగు
నినదంబునుం గూడి పరఁగినదిక్కులు పిక్కటిల్లెఁ గరులకొమ్ములం జిక్కి వ్రేలు
తురంగంబులను సందుకొని చొచ్చినసుభటులు నెరివిన నొఱిగి కూలుశిం
డాలంబులును నాశ్వికులమొగంబునం బడి లులాయంబులు సొచ్చినసరోవరం
బులచందం బగుకాల్బలంబులును రథికులు వోక వెనంగిన నఱవఱ లయిన
యరదంబులును నెత్తురుకాలువలును గండలతిట్టలును బ్రేవులప్రోవులును నెమ్ము
లరాసులును నత్యంతరౌద్రంబు నావహించె ననుటయు నాంబికేయుండు. 186

చ. సమరము[1] పెంపు నెప్పెదవు సంజయ నెప్పుడు నీవు నీమహీ
రమణునిభంగి ధర్మజుశరంబులచే విరథత్వ మొంది మా
నముఁ జలముం దెగం దొఱఁగెనా మగుడం బురికొంట లేదె ని
క్కము నెపుమా తనూజుభుజగర్వవిహీనత నొంచెఁ జిత్తమున్. 187

వ. అనిన నాసూతనందనుం డమ్మానవపతి కిట్లనియె. 188

తే. విరథుఁ డయ్యెన కాని యవ్వీరుఁ డాహవంబు దక్కక యొండురథంబు వన్ని

---

1 భంగి; సొంపు.

కొని సముద్ధతి వచ్చి సక్రోధ మైన, మనముతో సూతునకు నిట్లు లనియె నధిప.

ఆ. [1]తెల్లసీవిలును వెల్లనిగొడుగు నై,యల్ల వాఁడె పాండవాగ్రజుండు
మెఱసియున్న వాఁడు వఱపు మచ్చోటికి,రథము ఘోటకములరయము మెఱయ.

వ. అసుటయు నతండు నట్లచేయ నయ్యధిష్ఠిరుండు నిజసారథి నాలోకించి యహి కేతుమహితం బై వచ్చుచున్న ధృతరాష్ట్రనందనస్యందనంబునకు సమ్ముఖంబుగా మనరథంబు నడపు మనుటయు నాతం డవిధ్వం బాచరింప నయ్యిరువు రతిరథు లకుఁ బ్రకటప్రథనం బయ్యె నట్టియెడ. 191

సీ. పాండవుచాపంబు ఖండించె నీకొడు కొండొకధను వెత్తి యఱుక యాతఁ డక్కురునాథువిల్ గ్రక్కునఁ దునుమాడె నతఁడు వేఱొకవింట నతని నేయ నయ్యధిష్ఠిరుఁడు నానాస్త్రంబు లేసిన నాచ్ఛాదితం బయ్యె నంబరంబు
వా రొండొరుల రక్తధారాప్లుతులఁ జేసి ఫుల్లకింశుకభంగిఁ బొలిచి రేచి

ఆ. ఘోరశక్తి వైచెఁ గౌరవపతి యది, నడుమఁ దునిమి ధర్మనందనుండు
నొంచె నిశితవిశిఖపంచకమ్మున నమ్మహీశునురము దర్ప మెసక మెసఁగ. 192

వ. ఇట్లు కాంతేయముఖ్యుచేత నొచ్చియు గాంధారీనందనుండు. 193

చ. బరవస మొప్పఁ గ్రూరనవభల్లవిదారితుఁ జేసె నమ్మహీ
శ్వరు నతఁ డల్లి బల్విడుగుచాడ్పు శిలీముఖ ముచ్చి పోవ న
క్కురుపతి నేయఁ గయ్యమునకుం దుది యప్పుడ చేయువాఁడు గా
నరదము డిగ్గె నాతఁడు గదా కలనోద్భటబాహుదండుఁ డై. 194

క. డిగి రయమునఁ గదిసిన నా, జగతీపతి యేచి యుగ్రశక్తి సురము బె
ట్టుగ వైచిన నీతనయుఁడు, మగుడఁగ రథ మెక్కి వింట మార్కొనువాఁడై.

దుర్యోధనుఁడు ధర్మజుతో యుద్ధముసేసి మూర్ఛిల్లుట.

కి. అత్తఱి గడుఁ బెల్లుగఁ గ్రొ, న్నెత్తురు నడియుటయు నతఁడు నిర్భరమూర్ఛా
యత్తుఁ డగుచుఁ గృతవర్మఁడు,దా త్తత నెడసొచ్చె బాహుదర్పము నెఱయన్.

ఉ. ఆతనిఁ దాఁకె వీక ననిలాత్మజుఁ డప్పు బలంబు మారుతో
ద్ధూతపయోధివోలె వడిఁ దోడ్పడియెం గృతవర్మ కంత ను
ద్యోతితభంగి వచ్చి విజయుండు వెసం దునుమాడె లీలమైఁ
జేతులతీఁట వోవ రథసింధురవాజిభటోత్కరంబులన్. 197

వ. అంత. 198

క. కురుపతి దెప్పిఱి బాహు, స్ఫురణంబు దలిర్ప నింద్రజుని మార్కొని ని
ష్ఠురవివిధవిశిఖవినిహత, శరీరుఁ జేయుటయు నతఁడు సక్రోధుం డై. 199

తే. కార్ముకముఁ గేతువును ఘోటకముల సూతు
వెడఁదబలుతూపు లేడింటఁ బుడమిఁ గూల్చి

---

1 తెల్లసైనసిడము తెల్లనిగొడుగు సై; తెల్లవ రుఁరథము తెల్లనిగొడుగు సై.

భల్ల మొక్కట నతని పెన్విల్లు దునిమి
ప్రాణముల్ గొనఁ జాలెడు బాణ మేసె. 200

క. కని యాఱుమ్ముల నెడ నది, దునియలు గావించె గురుసుతుం డాతనివి
ల్లును హారులఁ దునిమిపార్థుఁడు,దనుమారొక్కానుకృపునిచాపదండముద్రుంచెన్.

చ. వడిఁ గృతవర్మ దాఁకిన నవారణఁ దద్ధనువ్రక్ హయంబులక్
సిడమును రూపుమాపి విలసిల్లి యెదిర్చినదుస్సనేనువిల్
నడిమికిఁ ద్రుంచి గాండివగుణధ్వని దిక్కులు పిక్కటిల్ల నె
క్కుడుమద మొప్పఁ గర్ణుదెసకుం జన నారథికుం డుదగ్రుఁ డై. 202

క. అన్నరుని మూఁడుశరముల, వెన్నుని నిరుపదినిశాతవిశిఖముల వెసక్
భిన్నాంగులఁ జేసి విజయు, మున్నేసినయన్ని బాణముల [1]బిట్టేసెన్. 203

వ. అంతకు మున్ను సాత్యకితోడం బోరి పోరి యారాధేయుండు దనదెస కడరిన
కవ్వడిం గని యక్కడ మొగం బయి యిటు పరాక్రమించినం జూచి యేచి
యాసవ్యసాచి కడ్డపడి యక్కోశవానుజుండు. 204

తే. నవతిశరముల నవమార్గణముల శతశిలీముఖంబుల నేసి దోర్శిల మెఱయ
సారథిధ్వజహయరథసహితముగ ను,దీర్ణదర్పుఁ డై కప్పె నక్కర్ణుఁ డధిప.205

వ. అప్పుడు యుధామన్యుండును శిఖండియు ద్రౌపదేయులు నుత్తమౌజుండును
యుయుత్సుండును గవలును ధృష్టద్యుమ్నుండును జేకితానుండును బ్రభద్రక
చేది కరూశ మాత్స్య కేకయ వత్సబలసమేతంబుగా ధర్మనందనోత్సాహదీపి
తాటోపశోభితు లయి కవిసి వివిధాస్త్రశస్త్రవ్రాతము లాసూతసూనుపయి
నడరించిన నవ్వీరుండు. 206

మ. అవి వేగంబ మరల్చి భూరిపవనవ్యాపారనిర్ధ్వస్తా
టవులం బోలఁగఁ జేసి దంతిఘటఘోటస్యందనశ్రేణులక్
దివిజవ్రాతము పిచ్చలింప రభసోద్రేకంబు రౌద్రంబుఁ బెం
ప విజృంభించె ధనుర్గుణధ్వని నభోభాగంబు భేదింపఁగన్. 207

మ. కని గాండీవధరుండు దర్ప మెసఁగం గర్ణాస్త్రజాలంబు నీ
సున వారించి శిలీముఖార్చులు పరిస్ఫూర్జత్ప్రభం బర్వఁ బే
ర్చినఁ గార్చి చ్చుడరక్ మృగంబులు భయోద్రేకంబునం బాఱుచా
డ్పున నీమూఁకలు నల్లడం బఱచె [2]నుద్యూతభ్రమార్తంబు లై. 208

వ. అంత నంశుమంతుం డపరగిరియవులకుం జనుటయు ధరాధూళికిఁ దోడు సం
ధ్యారాగమిళితం బైనతిమిరంబు గవిసిన నెద్దియుం గాన రామిం బిత్తంబులు
గలంగ రాత్రియుద్ధంబునకు నోహటించుటంజేసి మనదోరలఁ బాండవసైని
కులు దఱిమినం దాల్మి వాటింపక తిరిగి పోయిరి జయంబు సేకొని వీరి నవ్వుచు

1 బెల్లేసెన్. 2 నిష్యూతాండజదాథంబు లై.

వారు గవ్వడిం గమలనాభునిం బ్రశంసించుచుం జని రివ్విధంబున నుభ యు సైన్యంబులు నిజశిబిరంబుల కరిగి విశ్రామంబు నొందె నని చెప్పుటయు సంజ యునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె. 209

ఉ: లెల్లము మిమ్ము నందఱు వధింపఁగ నయ్యమరేంద్రనందనుం
[1]డొల్లక పోక వాఁడు దనయుగ్రత సూపెద నన్న మీమహీ
వల్లభు[2]వారికేల యమవహ్నుల కైనను రూపుతోడఁ బో
[3]జెల్లదు గాన తద్భుజవిశేషము రూఢము గాదె సంజయా. 210

సీ. యాదవవీరచయంబునాటోపసముద్రేక ముడిపి సుభద్ర దెచ్చె
ఖాండవం బాహుతిగా లీల నొనరించి సప్తార్చి నత్యంతతృప్తుఁ జేసె
శబరవేషముఁ దాల్చి చనుదెంచి తొడరినశివునితోఁ బెనఁగి మెప్పించె నతని
గంధర్వుచే పడ్డకారవస త్తము విడిపించె లావును వెరవు మెఱయఁ

ఆ. గాలకేయకులముఁ గాలుని ప్రోలికి, ననిచె నఖలనృపుల ననికి నియ్య
కొలిపెఁ గ్రీడి జగము గొనియాడ నేకకో,దండచండవిలసితమునఁ గాదె. 211

వ. కాన్పున మనవారికి నోటమి యక్కిరీటివలనం గలిగె ననుకలుచ వారి గర్వాం పం దగ దట్టిజెట్టితోడం బెనంగుటఁ బ్రశంసకుం దగుదురు ఘదంపడి వాఁడేమి సేసి రనిన ధృతరాష్ట్రునకు సంజయుం డి ట్లనియె. 212

ఆ. [4]అట్లు దివిసి పోయి యాటుఁ బోటు నొడళ్లఁ,గలయఁ గలిగి డప్పి గదిరి సురియు
దొరలుఁ దాను నపుడు దుర్యోధనుఁడు విచా,రాభియుక్తిఁ నున్న యవసరమున.

వ. పాగ్దుదెసఁ బలుకు పుట్టినం గ్రోధంబున నూర్పులు సందడింపఁ గర్ణుండు భగ్న దంష్ట్రం బయి విషంబు లేనిభుజంగంబునుం బోల్పం దగి పరాజయంబు నొంది దీనదశకు వచ్చి యున్న యాధికవరులం గలయం గనుంగొని కౌరవేశ్వ రున కి ట్లనియె 214

ఆ. అలవు వెరవుఁ దలఁపఁ గలఁ డితం డన వాసి, కెక్కి-నట్టిరథికుఁ డక్కిరీటి
వలయు నెడల నతని వాసుదేవుండు బో,ధించు నెల్ల తెఱఁగుఁ దేటపడఁగ 215

క. అనిమిషనాథుం డిచ్చిన, ఘనశక్తికి నసుర నొడ్డి గాండివిఁ దొలఁగిం
చినహరివంచన పడఁడి, మన మెల్లను దెలియ వినమె మనుజాధీశా. 216

క. అగుఁ గాక యతని నాతని, మగఁటిమియును నేర్పు నెల్లి మాన్పెద నీకుం
బగ యనియెడుమాటయు ని,జ్జగమునఁ గలుగంగ నీను జగతీనాథా. 217

కర్ణని శెండవనాఁటి యుద్ధము.

వ. అనినం బ్రియం బంది నీనందనుం డతనిం దగువారలను నిజనివాసంబులకుం బోవం బనిచి తానును నభ్యంతరమందిరంబున కరిగె నారాత్రి సుఖనిద్ర సేసి

---

1 డొల్లక పోయె; డొల్లఁడు గాక. 2 వారికే శమనపహ్ను; ఁడే యెదిర్చు యమవహ్ను. 3 జెల్లుఁగె. 4 ఇట్లు...యేటుఁ బోటు లొడళ్లఁ.

రేపకడ సమస్తజనంబులు సంగ్రామంబునకు నడచి రంత నక్కడ నుక్కుమిగిలి పాండవబలంబులుం దోలెంచె ధర్మనందనుండు బృహస్పతిమతం బైనదుర్జయవ్యూహంబు వన్నించినం జూచి మనవారును దానికిం బ్రతిగా మోహరించుటకై రాధేయుశాకకు నెదురుచూచుచు నొకభంగిం బన్ని రనిన విని యాంబికేయుండు. 218

క. శీతార్తజనంబులు ప్ర,దోషతనునుదయంబు గోరుచున్నకరణి తా
నేతేఱఁ గోరుజనులకు, నాతఁడు నిజతేజమునఁ బ్రియం బొసఁగెనొకో. 219

ఉ. అమ్మెయి ధర్మనందనునియగ్గలికం దొలునాఁడు రాజు బ
న్నమ్ములపాటు సూచుచు రణంబుకడంక దొఱంగి చన్నబం
ధమ్మెయి నద్దినంబున నహీనపరాక్రమలీల సూపెనో
తమ్ము నెఱుంగ రేమియు నతండును నాతఁడు నేని నేయుదున్. 220

తే. కర్ణుఁ డట్టి కలనఁ గొంతేయనర్గంబుఁ, గృష్ణయుతముగాఁగ గెలువఁ జాల
నేని నెప్పఁగలదు మీమానవేంద్రుని, చిత్తమాంద్య మతనిఁ జెఱుపకున్నె. 221

క. సౌబలునీతియుఁ గర్ణుభుజాబలమును గూడి తనకు సామ్రాజ్యం బీ
గా బలసి వెలయువాఁ డై, యాజి లూఱడు మనంబునం దేప్రొద్దున్. 222

క. జూదంబునాఁడు మొలచిన, యాదుర్దశ పెరిఁగి సంజయా నిర్భరదుఃఖోదయపరంపరాసం,పాదిని నై మనసు నిట్లు పఱిగొనియెడినే. 223

క. దుర్యోధనుచేసినయన, కార్యంబున నచ్చినట్టికష్టంబులు దా
త్పర్యంబున వినియెదఁ బ్రతి,కార్యంబులు గామి మనసు గందుచు నుండన్.

క పాండునృపసుతులలో నొ,క్కొండై నను నొవ్వఁ డింతకును మును ననితా
మండలిచేరుఁ మెలఁగెడు, గండున మెఱసెదరు కురునికాయము 1నడుమన్.

వ. దైవంబు బలవంతం బనిన విని సంజయుం డజ్జననాథునితో దేవా వినుము వగచినం గృతపడినకార్యంబు గ్రమ్మఱం బొడమునే డెందము గుందు నంతియకాక యట్లుంగాక నీవు సేసినయడియ చూచె ఫలించె భండనంబు వలదని యెన్ని భంగులం జెప్పినం బొండవులకుం గీడు దలంచి యప్పలుకులు గొనవై తివి వారలవలన మున్న నేకపాపంబు లాచరించితి నీవలన జనక్షయంబు వాటిల్లెం గావున గడపంబడినదానికి వగవం బనిలేదు. దారుణం బైనరణంబు వినుమనుటయు నతండు కర్ణుం డట్లు దడసినకారణంబుఁ దొడంగి యెఱింగింపు మనుటయు నమ్మానవేశ్వరునకు నాసూతసూనుం డిట్లనియె. 226

క. రేపకడ సకలబలములు, భూపాలుర వెడలి నడవఁ బోరిఁడి బిదఁగ
సీపుత్రుఁడు వెడలెను సా,టోపతఁ దమ్ములును గర్ణుఁడును దో నడవన్. 227

వ. అయ్యవసరంబున 228

సీ. రథము రథమ్ముఁ జేరఁగఁ దెచ్చి యమ్మేనిసీశ్వరుతోఁ గర్ణుఁ డిట్లు ననియె

---

1 నెడురక ; ముడుమక.

నాకుఁ గృత్యంబు లనేకముల్ గలిగె ము న్నాధనంజయునకు నట్ల కాన
యీరసంబున మాకు నిద్దఱ కొండొరు విడువక పెనఁగఁ జొప్పడద యింకఁ
గలహా మొక్కఁ మొగంబు గావున నేఁ డేము దలపడి పోరుదు మలవుఁ జలము
ఆ. నుల్లసిల్ల నొక్క రొకరుని నొంపను, జంపఁ జూతు నూనిలింపనాథు
వలనఁ గన్నశ క్తి వొలియుట నామీఁద, నలుకు లేక తఱుము నాతఁ డధిప.
వ. అప్పుడు చే నెత్తురు గా కుండ నక్కిరీటి గీ టడంగించువిధం బూహింపుము.
చ. సరి యగు నాకు దివ్యశరజాలములం దలపోసి చూడ న
న్నరుఁడు దృఢత్వలాఘవగుణంబులఁ దక్కుఁగ దూరపాతవి
స్ఫురణఁ గరంబు [1]నట్రపడు భూవర సౌష్ఠవరేఖ నేమియుఁ
దోరయఁడు ధైర్యశౌర్యపటుదోర్విభవంబుల హీనుఁ డెంతయున్. 231
క. మును విశ్వకర్మ దేవేం,ద్రునకై నిర్మించె మహితరూపము విజయం
బనుచాపము దానన బహు, దనుజుల మర్దించె నతఁ డుదగ్రస్ఫూర్తిన్. 232
చ. పరిచయసక్తచిత్తుఁ డయి భార్గవరామున కాతఁ డిచ్చినం
బరుషపరాక్రమమ్మున నృపాలుర నెల్లను నిమ్మహీభుజుం
డిరువదియొక్కమాఱు సమయించె దదీయనితాంతశక్తి న
ప్పరమదయాసుఁ డొసఁగెఁ బార్థిన నా కది గూర్మిఁ బెంపునన్. 233
ఉ. ఆమహనీయచాపమున నగ్గునుదర్ప మడంచి నేఁడు సం
గ్రామము సుజ్జగించెద నకంటకసుస్థితి గల్ల మేటి నై
భూమి [2]యమర్చెదం గొనుము భూవర నీ దగుపుత్త్రపౌత్రులఁ
శ్రీమహిమఁ సమస్తజననేపథ్యమహోన్నతిఁ బొందునట్లుగన్. 234
వ. అని పలికి వెండియు ని ట్లను నావిజయంబును విజయగాండీవంబును నొక్క
రూప యతనికి నక్షయతూణీరంబులు నగ్ని దేవుం డిచ్చినయభేద్యరథంబును నవ
ధ్యరథ్యంబులుం గల వవి యొక్కఁ డయినను దాని కంతఁ జింతింప. 235
క. నారాచము లాదిగఁ గల, ఘోరప్రదరములు బండ్లఁ గొని వచ్చెద బల్
తేరులు దృఢహాజులు నా, తేరివెనుకఁ బె క్కమర్చి తెచ్చెద నధిపా. 236
వ. మఱియు నొక్కం డాకర్ణింపుము భువనప్రవర్తకుం డయినకృష్ణుండు సారథ్యం
బు నేయుట నప్పార్థపరాక్రమం బసాధ్యం బై యుండు న ట్లగుటఁ జేసి. 237
తే. భండనము నేర్పు మెయిఁగృష్ణుపాటియనఁగ,మహిఁ బొగడ్తకునెక్కినమద్రనాథు
నాకు సారథి గాఁగ నొనర్పవలయు, గెలుతు నట్లైన నన్నరు నలవు మెఱయ.
క. హరి కెక్కు డరయ మద్రే,శ్వరుఁ డశ్వజ్ఞానమున నసంశయ మే న
న్నరునకు మిక్కిలి బలవి,స్ఫురణంబునఁ గర్ణకుశలబుద్ధిఁ దలంపన్. 239
క. కావున నవ్వర మి మ్మటు, గావించుట యెల్లహితముఁ గావించినయ

1 దొట్రుపడు. 2 యొనర్చెదం.

ట్టి వెలయు నింత నేసి మ,హీవర ననుఁ జూడు పోర నె ట్లేచెదనో. 240

క. విను మిత్తెఱఁగున నే న,య్యనిమిషవర్గంబు నైన నాజి జయింతున్
మనుజులు పాండుతనూజులు, జననాయక నాకు నొక్కసరకే తలఁపన్. 241

వ. అనిన విని నీపుత్రుండు ప్రీతుం డయి రాధేయు నగ్గించి నీ కెల్లభంగిని శల్యు
సారథిం గావించెద నని పలికి యుత్సాహదీప్తుం డై 242

క. అమ్ములబండ్లును రథర,థ్యమ్ములునుం బెక్కు దెత్తు నవనీశులు నా
తమ్ములు నేనును నీపా,ర్శ్వమ్మున నడచెదము [1]బరవసం బుగ్రముగన్. 243

క. అని చెప్పి ప్రీతుఁ డగునా,తనిఁ దోడ్కొ ని నడచి సముచితంబుగ శల్యుం
గని భక్తిఁ బ్రణతుఁ డై యి,ట్లను దుర్యోధనుఁడు సవినయముగ నతనితోన్.

దుర్యోధనుఁడు శల్యునిఁ గర్ణునకు సారథ్యంబును సేయుం మని ప్రార్థించుట.

సీ. సత్యవ్రతంబును శాత్రవదుర్దశాపాదనంబును మహాభాగతయును
నీకు నై జంబులు నాకుఁ బెద్దయుఁ గూర్చు గావున ని న్నేను గారవించి
వినతుండ నై వేఁడికొనియెద రాజుల నడుమ నీ దగుసామనస్య మెఱిఁగి
యర్జును ననిఁ దెగటార్పఁగ వలయుట యూహించి సంభృతోత్సాహలీలఁ

ఆ. గావు మితని ననుచుఁ గర్ణునిఁ జూపి యీ,తనిరథంబు గడపు మనఘు యిట్టు
లైన నితఁడు వగఱఁ బో నీక పొడివి య,స్ఖలితగతుల నొంపఁ జంపఁ జాలు.

చ. గురుఁడును భీష్ముఁడుం జనినఁ గొంచెపుమూఁకలతోడ నేను సం
గరవిజయంబు గోరి భుజగర్వమునన్ సడి సన్న పాండుభూ
వరసుతుపర్వమం దొడరువాఁడన కా మది నిశ్చయించు టి
వ్వారిఁ గొని యింత నీ వెఱుఁగవా నినుఁ గర్ణునిఁ గాదె నమ్మితిన్. 246

క. ఇ మ్మిష్ట[2]మ్ము సార,థ్య మ్మితనికిఁ జేయు మిసున కరుణుఁడు సావ
య్య మ్మొనరించినట్లుగఁ దిమి,రమ్ముక్రియన్ రూపు సెడి యరాతు లడంగన్.

క. అనిన విని కెంపుసొంపునఁ, గనుఁగవ యుగ్రముగ బొమలు గడియఁగ ఫాల
మ్మునఁ జెమటవాడమ నీసుతుఁ,గనుఁగొని యిట్లనియె నతఁడు కటములదరఁగన్.

సీ. నను నింతనీచపుఁబనికిఁ బంపఁగ నీకుఁ దగునె భూవర పర్ణధర్షిధము
లెఱుఁగవే శూద్రుల కేనాఁటఁ బరిచర్య సేసిరి మూర్ధాభిషిక్తు లైన
రాజులు సూతజు రాధేయ దొరఁజేసికొని యేను సారథ్యమునకుఁ జొరఁగఁ
జాల నీతని బలశాలిఁగాఁ దలఁచెదు [3]నాకంటె నిట్టిబన్నఁబుఁ గలదె

ఆ. పగఅలోన నొకనిఁ బొల్పెట్టు మెట్టివా, డైన సమయఁజూచి యరుగువాఁడ
నట్టిభంగి సాల దంటేనిఁ దరవాయి, గొని పధింతు శత్రుకోటి నెల్ల. 249

---

1 బరవస ముద్యగ్రముగన్. 2 మితనికి సహ,జమ్ముగ నినునకు సనూరుసారథ్యదవో,యమ్మొదవి; మ్ము సారథ్యమ్మితనికిఁ జేయు మసతతయ యవ య,శ్వ మ్మొదవఁగలఁగతి. 3 నా కింతకంటె బన్నఁబు.

క. విను మేను విక్రమింపఁగఁ, గనుఁగొనియెడునంతవాఁడుఁ గలఁడే కులశై
లనికాయంబుల వగలుతు, వనినిధులు గలంతు ధరణి వ్రత్తుం గలయన్. 250

చ. నరనర చూడవే తెలియ నాదగుబాహులు మద్బలంబు నీ
వరయక పల్కి తే నొకని కక్కట సారథి నై రథిత్వవి
స్ఫురణము దక్క నోపుదునె సూతతనూజుఁడు పోడకాంశమున్
దొరయఁడు నాకు వాసవసుతుఁ మురమర్దనుఁ జీరికిం గొనన్. 251

ప. ఇట్లగు టయుంగక చెప్పితి వెఱింగియుం గర్ణపక్షపాతంబున నవమానించెదేని మాభూమికిం బోయి వచ్చెద ననిపలికి రాజమధ్యంబున నుండి వెడలిపోవం జూచినం గుపతి సప్రణయబహుమానంబునం జని నిలువరించి సాంతనస్వరంబున మధురాక్షరవిన్యాసంబుగా నతనితోఁ 1గర్ణుండ యేల తక్కు నీకెక్కు డయిన నధికుఁలుం గలరే కడిందిపగఅకు హృదయశల్యం బగుటఁగాదె నీకు శల్యుండను నభిధానం బయ్యె నాయభిప్రాయంబు వినుము ధనంజయునకు రథికగుణంబులం గర్ణుండు మిక్కిలి కృష్ణునకు నశ్వహృదయజ్ఞానంబున నీ పథికుండపు ధనంజయునకుఁ బ్రతివీరుంగా మనము కర్ణుం జూలించితి మది కృష్ణుండు సెల్లనీ కునికిం జేసి కృష్ణున ర్తనంబునకుఁ బ్రతివిధానం బొచరింప నిన్నుం గోరితి నింతఁ నీకుందక్క నొరులకు శక్యం బగునే య నిన విని ముదితహృదయుం డయి మద్రేశ్వరుండు.

క. ననుఁ గృష్ణకంటె నధికుం, డని యిమ్మను జేంద్రకోటి యాకర్ణింపం
గొనియాడితి విమలయశో,ఘనుఁ డగుకర్ణునకు రథము గడపెద నధిపా. 253

వ. అని యాసూతనందను నుద్దేశించి వెండియు ని ట్లనియె. 254

క. జనవల్లభ యొకసమయము, విను మీతనితోడ నేను విచ్చలవిడిఁ దో
చినమాట లెల్ల నాడుదు, ను నెగ్గులు 2వట్ట కుండినం బొం దొనరున్. 255

క. అనుటయు గౌరవమున నీ, తనయుండు రాధేయుఁ జూచి తగు ని ట్లగుఁ గా
కని పలికె శల్యునిం గనుఁ,గొని యిది గడుఁ లెస్స యనియెఁ గురువంశనిధీ. 256

వ. ఇ ట్లభినందించి యున్న యస్న రేంద్రుం డమ్మద్రపతిమనం బురియాడునో యని శంకించి యతనితో మఱియు ని ట్లను నివ్విధం బొచరించుటకు విచారంబు వల వదు తొల్లింటిపెద్దలవృత్తాంతంబు వినుము మాపుఁడేయమహాముని మా తండ్రికేసు విను చుండఁ జెప్పినయట్ల నీకుం జెప్పెద సురలతోడిదురంబున నసుర వధం డగుతారకుండు దెగినపిదప దదీయతనయులు విద్యున్మాలియుఁ దారకాక్షుండును గమలాక్షుండును ననువారలు వారిజాసను నుద్దేశించి. 257

దుర్యోధనుఁడు శల్యునకుఁ ద్రిపురాసురులవృత్తాంతంబు సెప్పుట.

క. దమమున నియమంబున ను, త్తమమును ఘోరంబు నైనతప మతినిష్ఠం
బ్రముదితు లై చేయఁగ న,క్కమలభవుఁడు దోఁచి పరమకారుణ్యమునన్. 258

---

1 గర్ణుండ యేలతక్కు నీకెక్కుడురథికులుం. 2 వట్టకుండినం.

వ. వరంబులు గోరికొండనవుడు వారందఱు నొక్కమాటయకా సకలభూతం బులవలనను సర్వకాలంబులయందును నవధ్యత్వంబు మాకు నీ వలయు నని యడుగుటయు నయ్యజుండు. 259

క. ఆచంద మొందఁ గల దది, గోచరమే 1యిచ్చుటకును గొనుటకుఁ దగుమై
సూచి యడుగుండు శుభదం, బై చెల్లెడునట్లుగాఁ బ్రియంబున నిత్తున్. 260

వ. అనవుడు నయ్యసుర లట్లేని మాకు ముప్పురకు మూఁడుపురంబు లెల్లసుఖం బులుం గలిగి కామగమనంబు లై దేవదానవయక్షోరగాదిజాతులకుం జెఱుక రాక విలసిల్లునట్లుగా నొసంగు మేము భవత్ప్రసాదంబునొంపున నిర్భయులమై వెం పొంది సంచరించెద మనుటయుఁ బద్మభవుం డిది లెస్స దీనికిం దఁడి యిట్టిద యని నుడివి యట్టిది గా కుండ నప్రమత్తుల వై వర్తిలుం డనిన నద్దను జేంద్రు లప్పురంబు లెప్పు డొక్కెఁడుం గూడె నప్పుడు బలియుం డగువాఁడు సెఱుపం దలంచినం జెడునదిగా నొడంబడితిమి త్రిపురంబులు సంగతంబులు గా కున్న నసాధ్యంబు లై వెలయ వలయు నని పల్కిన నద్దేవుండు మీరు పురత్రయంబును సంపాదించుకొనుం డేనమ్మహానుభావంబులం బొందునట్లు గా నిచ్చితి నని నిజస్థానంబునకుం జనియె నిత్తెఱంగున. 261

తే. వరము వడసినయాదైత్యవరులు దమకుఁ
బురము లొనరింప దానవపూజ్యు మయుని
వేఁడికొనుటయు నాతఁడు విపులతపము
కలిమి నొప్పారుపురవరమ్ములు ఘటించె. 262

వ. అవియుం బ్రాకారగోపురప్రాసాదప్రముఖవివిధావయవంబులు వసిండియు వెండియు నినుమును నై నాల్గుదిక్కులు నూతేసియోజనంబులు గలిగి యుండు నందుఁ బసిండిం జేసినయది దివంబునను వెండి నొనరించినయది యంతరిక్షం బను నినుమునం గావించినయది భూమిని సంచరింపను వడసిన వానికిం దార కాక్షుండును గమలాక్షుండును విద్యున్మాలియు రాజు లయి దివ్యంబు లగు నంబరంబులను నాభరణంబులను మాల్యానులేపనంబులను మఱియు ననేకవిభ వంబుల సుజ్జ్వలు లై 2నెగడుదు రిట్లు పురత్రయవిహారంబున జగత్త్రయంబును నాక్రమించి యసురత్రయం బప్రతిహతవిభూతిమై వర్తించు నమ్మువ్వురుం దన్ను నాశ్రయించుటంజేసి వారలయోగక్షేమంబు లరసికొని యెవ్వరికి నెయ్యగి యిష్టం బయ్యగి యెల్లం దనమాయాబలంబున మయుం డొదవించు చుండు నవ్విధంబునఁ బరమసౌఖ్యంబు లనుభవించు చుండ బహుకోటిసంవత్స రంబులు సనియె నట్టియెడ. 263

సీ. తారకాక్షున కొక్కతనయుండు హరి యన జనియించి వారిజాసనుగుఱించి

---

1 నిచ్చువరము గొనుఁడు దగవు మై. 2 నెగడి రట్లు.

తపము సేయంగఁ బ్రత్యక్షమై యద్దేవుఁ డడుగుము వర మన్న నతఁడు త్రిపుర
ములవార లాయుధంబులు దాఁకి చచ్చినఁ బీనుఁగుల్ నీరిలోఁ బెట్టి తడుప
నొక్కఁడు పదుగురై యొక్కుఁడులావును బీరంబు మెఱయ సంప్రీతి నుల్ల

ఆ. సిల్లునట్టిభావి చిరతరతోయ మై, మాపురములఁ బిత్రమహిమ వెలయ
నావహిల్ల వలయు ననిన నిచ్చితి నని, యమ్మహాత్ముఁ డరిగె నదియుఁ గలిగె.

వ. ఇట్లు మహాప్రభావంబైన [1]యబ్బావి వడసి యప్పురంబులవారు పోరికి శంకిం
పక నిర్జరభయంకరు లగుచు భువనంబు లన్నియు బాధించుచుం జెఱలిగి లోభ
మోహావశతం బొంది విచ్చలవిడిం దిరుగం దొడంగిన దేవపితృమునిజనస్థానం
బులకు హాని వుట్టినం బురందరుం డఖిలబృందారకులుఁ బరివేష్టింప నప్పురంబు
లపై నెత్తి చని పెనంగి భేదింపం జాలక విషణ్ణుం డయ్యె నంత నతండు దివి
జులుం దాను సంయమిసహితుండై చతురాననుపాలికిం బోయి ప్రణామపూర్వ
కంబుగా నద్దానవుల తెఱం గెఱింగించి తద్వధోపాయం బడిగిన నతండు వారల
కిట్లనియె. 265

ఉ ఏచిన యాపురత్రయము నేకశరంబున రూపు మాపఁగాఁ
జూచినఁ బోవ్రఁ గాని వెఱచొప్పనఁ బోవదు సంగరోన్ముఖుం
డై చనుదెంచెనేని మదనాంతకుచే నది సెల్లు నొండ్లకు
న్గోచర మగట్టె యింతలు పనుల్ సనుఁ డమ్మహితాత్మపాలికిన్. 266

ఆ అనిన నట్ల కాక యని దివ్యవర్షస,మాస్త్రకంబు వార లధికనిష్ఠ
నతులతపము నేసి యత్యంతశుద్ధాత్ము, లై మహేశకడకు నరుగునపుడు. 267

వ. అవ్విరించిం బ్రార్థించి పురస్సరుం జేసికొని యరిగి. 268

క. వరదు శరణ్యు శశాంక, స్ఫురితశిరోభాగు సర్వభూతేశ్వరు శం
కరు సాంఖ్యయోగనిష్ఠా, పరసులభు ననంగదమనుఁ బరమాత్ము శివున్. 269

త్రిపురసంహారముకొఱకు బ్రహ్మాదులు రుద్రునిం బ్రార్థించుట.

వ. కని ఫాలంబులు భూమి సోకం బ్రణమిల్లిన నద్దేవుండు మీరాకకుం గారణం
బేమి యనవుడు లేచి నిలిచి వారు కరకమలంబులు భక్తి మొగిడ్చి. 270

క. స్తుత్యానుభావనిర్మల, నిత్యానందస్వరూప నిగమవిరోధి
స్థిత్యపనయనోన్ముఖ చి,త్సత్యాత్మక భక్తలోక దౌర్గత్యహరా. 271

వ. అని మఱియు ననేకప్రకారంబులం బ్రస్తుతించినం బ్రసన్నుం డై భవుం డాద
రించి మీకు భయంబు వలవదు మీచెప్పినయట్ల చేసెద వలయుకార్యం
బెయ్యది యనిన దేవమునిసంఘంబులు ప్రహర్షంబు నొంది నరవిందభవుం
డప్పరమేశ్వరున కిట్లనియె. 272

---

1 యప్పురంబువడసి. 2 పెట్టు లింతలు పనుల్ సనుఁ డమ్ము; పెట్టగుం జనుఁడు గొబ్బునమ్ము.

సీ. ప్రజలకుఁ బతిగాఁగఁ బనిచితి నీవు నన్నట్లు పదస్థుండ నగుటఁజేసి
విచ్చలవిడి వరం బిచ్చితి నసురత్రయమునకు దుర్గత్రయంబు గలిగి
యిమ్ముప్పురును దారుణాక్రమమున భుప[1]నత్రయసంబాధనం బొనర్చు
చున్నారు వారల నొరులకు నుడుపఁ శక్యము గాదు నీవు శీఘ్రంబ చెఱుప

ఆ. వలయు మునులు దేవతలు నేను శరణు చొ,చ్చితిమి నిన్నుఁ గరుణఁ జేకొనంగ
వలదె మమ్ము నొరులు గలరె జగంబులు, గావ భూతనాథ నీవు దక్క. 273

వ. అనవుడు నద్దేవుం డయ్యసురులు సెఱుప వలయువా రగుదురు వారలు బలవం
తులే నొంటిమై నాపనికి నుత్సహింప నేర మదీయంబు లయినతేజోబలంబులం
దర్ధంబు వుచ్చికొని మీరందఱుం గూడి యాదుష్టదైత్యుల మర్దించుట కా
ర్యంబనిన నద్దివిజులు మాకందఱకుం గలతేజోబలంబులకు నద్దనుజులతేజోబ
లంబులు రెట్టి యయి యుండు నట్లగుటం జేసి మాచేతం జెడరు భవదీయతేజో
బలంబులు భరియింప మేము శక్తులము గాము మాయందఱతేజోబలంబులలో
సగంబు వుచ్చికొని నీవ యాశత్రుల సమయింపు మెల్ల భంగిని నీకు రక్షణీయుల
మగుమమ్ము రక్షింపు మనుటయు నజ్జగన్నాథుండు. 274

క. అమరులకు నసురులకు నే, సముఁడ శివం బఖలభూతజాలంబులకున్
సమత నొనరింప శివనా,మము నాకుం జెల్లు లోకమాన్యం బగుచున్. 275

వ. అయినను. 276

చ. అనయముఁ గ్రూరకర్మ లగునట్టివిమూఢులఁ బిల్కుమార్పఁ బూ
నన తగు ధర్మవర్తను లనం జనుమీయెడ ద్రోహు లైనయ
ద్దనుజులఁ ద్రుంచి మీకుఁ బ్రమదం బొనరించెదఁ దేజమున్ బలం
బును సగపాలు వెట్టి ననుఁ బొందఁగఁ జేయుఁడు మీర లందఱున్. 277

వ. అని మఱియు నొక్కటి సెప్పెద లోకంబుల కెల్లను బశుత్వంబును నాకుం బ
శుపతిత్వంబునుం గావలయు నట్లయినఁ బశుహాననంబునం బాపంబు లేకుండు.

క. ఒనరింపుఁడు దివ్యరథం,బును దచ్ఛోదకుని నశ్వముల విల్లును న
మ్మును నాకు నట్టు లైనను, దనుజులదుర్గములు వినిహతము లగు నాచేన్. 279

ఆ. అనిన విని పశుత్వమునకు శంకించి విషణ్ణులైనసురలచంద మెఱిఁగి
భయముగొనఁగవలదు పశుభావమోక్షణ,విధియుఁ గలదు దానివినుఁడు మీరు.

వ. అని పలికి హరుండు వారలతోఁ బాశుపతవ్రతాసుస్థానంబునం బశుత్వమో
క్షణం బగు నదియును ద్వాదశాబ్దంబులు నడప వలయు నిష్ఠానురూపంబుగా
సంవత్సరంబునఁ దదర్ధంబున ఋతువున మాసంబునఁ బండ్రెండుదినంబుల
మాత్రను ఫలించు ననుటయు నట్ల కాక యని వార లందఱును లోకంబు

---

1 నత్రయంబును బాధ నలఁచుచున్న, వారల నుడుప నెవ్వారికి శక్యంబు తఱిగాదు శీఘ్రంబ చెఱుప నిపుడ.

లకు లోకేశ్వరునకుఁ బశుత్వంబుఁ బశుపతిత్వంబు గలుగుటకు నొడంబడి యమ్మహాత్మునిఁ బశుపతి వని పేర్కొని నిజతేజోబలార్ధంబులు సమర్పించినం గైకొని యత్యధికబలుం డై తొల్లింటికంటె వెలిఁగె నప్పు డద్దేవునకు దేవతలు విభవం బెసఁగఁ బురహాననంబునకయి యభిషేకంబు సేసి త్వష్ట నాలోకించి మహాదేవునకు దివ్యరథంబును దగియెడుసాధనంబులను గల్పింపు మనఁ బుడుఁ దపఃప్రభావమహనీయుం డగువిశ్వకర్మ యవహితుం డై. 281

సీ. సామర్థ్య మొప్ప విశ్వంభరాచక్రంబు రథముగఁ జేసి చంద్రమునిఁ నుష్ణ
కరునిఁ జక్రంబులుగాఁ బెట్టి వారిధి నఱి మొనర్చి హిమావనీధ
రంబున విధ్వనగంబున నస్తాచలంబున నుదయశైలమున [1]బలుపు
టవయవంబులు దీర్చి యగ్నుల మూఁటఁ ద్రివేణుకరచరుఁ గావించి మేరు

ఆ. పర్వతమున నాతపత్రంబుఁ గల్పించి, హరులు వేదములు శరాసనంబు
నత్సరంబు శరము [2]వాసుదేవుండును, గాఁగ సంఘటించె గౌరవమున. 282

వ. ఇట్లు చరాచరాత్మకం బై తేజరిల్లున త్తేరు వీక్షించి ఫాలాక్షుండు గ్రహాం
డితకోమమండలం బుపాదానకారణంబుగా విశ్వకర్మ గావించినకవచంబు దొ
డిగి శరాసనంబు [3]ధరియించి శరంబు వుచ్చికొని దానవసంత్రాసనోత్సాహుం
డగుచు నారోహణంబు సేసి వృషభధ్వజంబునం బొలు పొందిం. 283

ఆ. అప్సరోగణంబు లాడుచుఁ బాడుచు, సంతసమునఁ జెలఁగ సకలమునులు
బహువిధములఁ దన్నుఁ బ్రస్తుతి సేయంగ, నమరవరులఁ జూచి యల్ల నగుచు.

క. సారథి యెవ్వం డనుటయు, వారలు నీచిత్తమునకు వచ్చినవానిం
గారుణ్యంబునఁ గైకొని, తేరునడపఁ బనుపు మనిరి ధీరవిచారా. 285

వ. అనవుడు నద్దేవుండు. 286

తే. అరయ నెవ్వాఁడు నాకంటె నధికుఁ డతని
మీఁద యిఱుకగి యెనరప్పుఁడు సారథిత్వ
మునకు నని చెప్పుటయు మహామునులఁ గూర్చి
కొని యమర్త్యులు సంభృతవినయు లగుచు. 287

వ. కమలాసనుకట్టెదిరికిం జని భక్తిం బ్రణమిల్లి దేవా నీవలన నీలగ్రీవుండు ప్రస
న్నుం డయ్యె భవదాజ్ఞ నే మితనికి రథంబుం దగుసాధనంబులు సమకట్టితిమి
సారథి దొరక కున్నవాఁ డవి యెట్లనిన సారథ్యం బొచరించుపురుషుండు బల
సత్త్వంబుల రథికున కధికుండు గావలసి యుండు రథంబు పృథ్వి రథ్యంబులు
వేదంబులు రథికుండు రుద్రుండు రథచోదకుండు సులభుం డగునే గుణాధికుండ
వగునీ విప్పనికిం బూనవలయు దానవభయభ్రాంతుల మైనమమ్ము రక్షింపుము

---

1 నవయవంబులు దీరిచి వర్ణత్రయమునఁ ద్రి. 2 వాసుసోమాగ్నులు. 3 ధరియించి విష్ణుసోమాగ్నిసంభవం బై వెలుంగుశరంబు.

మాకేడుగడయు నీవ భవదీయప్రసాదంబున బ్రదికెదమని చాఁగిలి మ్రొక్కినం
బరమాదరంబున నెత్తి యప్పరమేష్ఠి వారలఁ గారుణ్యంబునం గనుంగొని. 288

ఉ. మీరు నిజంబ చెప్పితిరి మిక్కిలినేర్పును లావు గల్గినఁ
సారథి వోరులఁ రథికస్తత్తముఁ దా గెలిపించు బుద్ధిదో
స్సారవిలాసభంగులకు శర్వుఁడు మెచ్చఁగ నాగమాత్తకో
దారహయంబులఁ నడపెడఁ దనుజుల్ వెఱఁగందునట్లుగన్. 289

వ. అని పలికి సురగణంబు ముదంబునం బొదలఁ దనచేతికమండలువొక్కెడ నిడిజడ
ముడి బిగియించి యజినపరిధానంబు దృఢంబుగా బంధించి ప్రణవంబునం ద్వష్ట
యొనర్చినమునికోల వుచ్చికొని నొగ లెక్కెఁ నిట్లు లోకపితామహుని సురలు
శంకరసారథ్యంబు సేయించి రని చెప్పి దుర్యోధనుండు వెండియు నిట్లనియె.

క. హరు లమ్మహత్తు లిరువుర, భరియించుట కోర్వలేక పడుటయు నెత్తెఁ
వెరవున [1]లావున వాగెలు, ధరియించుచుఁ బద్మభవుఁడు ధరణీనాథా. 291

వ. ఎత్తి యత్తురంగంబులకు వీర్యశౌర్యంబులు గలుగ ననుగ్రహించి రథంబు గడ
పం దత్కాశలంబు గొనియాడి కామదమనుం డాదనుజులదుర్గంబులదెసకు నర
దంబు వఱపుము నేఁడు జగంబులయఁలజడి మాన్పెద నాచేతిబలువు సూడు మని
పలికిన నప్పరమసారథి మనోమారుతజవస్తత్త్వంబులు గలుగునవ్వేదాశ్వంబు
లం బఱప నధర్వాంగిరసులు చక్రరక్షకు లయి చనుదేర నత్తే రాపురంబుల కడ
రిన నయ్యాదిమరథికుండు. 292

రుద్రుఁడు త్రిపురంబుల సంహరించి సురల సంతోషపఱచుట.

సీ. కోపసందీప్తుఁ డై చాపంబు సజ్యంబు గావించి మార్వి మార్గణముఁ గూర్చి
పాశుపతాస్త్రసంబద్ధంబుగాఁ జేసి పురములు మూఁటిని బుద్ధి నిలుప
నవి యొక్కచోటికి నప్పుడ కూడిన మునులును సురలును ముదముఁ బొంది
గెలు గెలు మంచు నగ్గింప నయ్యగ్రుండు దెగ వాపి యేసిన [2]దితిజయూతము

ఆ. గాఁ బురత్రయంబు గాలి నీతై పఱ్ఱి, మాఱ్ఱిఁ దొరఁగ నమ్మహాగ్ని లోక
ములు దహింపఁ జొచ్చెఁ బురహరుఁ డడి మాన్పె, సంతసిల్లె సకలజంతువులును.

వ. అప్పు డనిమిషమునిజనంబులు కృతకృత్యు లయి భూతనాథుం బ్రణుతించి య
తం డనుమతి సేయ నంబుజాసనుండు లోనుగా నందఱు నిజస్థానంబులకుం జని
రివ్విధంబున లోకహితార్థంబుగా నప్పరమేష్ఠి శివునకు సారథ్యం బనుష్ఠించె నీవు
నట్లపోలెఁ గౌరవరక్షణార్థంబుగా రాధేయురథంబు గడపు మిక్కర్ణునకు నక్కి
రీటికిఁ గృష్ణునకుఁ బలశౌర్యంబుల నెక్కుడయినవాఁడవు మదీయజీవితంబును
రాజ్యంబును భవదధీనంబులు వానిం గలిగింపను జయంబును సుఖంబును గావిం
పను నీవ యొడయుండ వికార్యం బాచరించి నన్ను రక్షింపు మని ప్రార్థించి

1 వాఱులవాగెలు 2 దివిజరిపుయూథము, తంబుగాఁ బురత్రయంబు సీతై.

నీపుత్రుండు మద్రపతికి మఱియు ని ట్లనియె. 294

సీ. ఇది యొక్కయితిహాస మే నొద్ద నుండ ధర్మప్రవీణుం డగు బ్రాహ్మణుండు
ధృతరాష్ట్రనసుమతీపతికిఁ జెప్పినయది విసుము భార్గవవంశమునఁ బ్రసిద్ధుఁ
డగుజమదగ్నికి నత్యంతనిర్మలమతి రాముఁ డుదయించె నతనిచేయు
తపమున హరుఁడు ప్రత్యక్షమై నిలిచిన నతఁడు దివ్యాస్త్రంబు లడుగుటయును
ఆ. నమ్మహాత్ముఁ డఱుచు లైనవారల నవి, నిగ్రహించుఁ గాన నీవు పరమ
శుచివి గమ్ము నీకుఁ జొప్పడు నఖిలమ,హాస్త్రవీర్య మనియె నాదరమున. 295

వ. అనిన విని జామదగ్న్యుండు వినతుం డై నా కెప్పుడు పాత్రత్వంబు గలిగె
నప్పుడు నీవ తలంచి దయసేతువు గాక నీకు శుశ్రూష సేయు చుండునట్లుగాఁ
బ్రసాదింపవలయు నని విన్న వించిన విని కరుణాయత్తచిత్తుం డగుభవుం డవ్వరం
బిచ్చిన నమ్మహాత్ముండు [1]నియమనిష్ఠాపరుం డై పూజోపహారప్రముఖవిధానం
బుల నద్దేవు నారాధించుచుండ ననేకసంవత్సరంబులు సన నొక్కనాఁడు పగమే
శ్వరుండు ప్రసాదలసితాననుం డై గౌరీదేవికి నతనిం జూపుచు. 296

క. రాముఁడు విమలవ్రతచ, ర్యామహితుఁడు నాకు భక్తుఁ డని పలుమాఱుం
దా ముద్దు సేసి మృదువచ,నామృతసంసిక్తుఁ జేయునాసమయమునన్. 297

వ. బలవంతు లగుదనుజులచేత బాధితు లయి బృందారకు లయ్యిందుధరుపాలికి
భయసంభ్రమంబులతో నరుగుదెంచి తమయలజడి యొజింగించిన. 298

ఆ. జామదగ్న్యుఁ జూచి చయ్యనఁ జని దాన,వుల వధించి దేవతలకుఁ బ్రీతి
యాచరింపుమనియె హరుఁడు దానికి మది,ముదముబొంది కేలు మొగిచియతఁడు.

క. అకృతాస్త్రుఁడ నగునాకుం, బ్రకటభుజాబలులు నస్త్రపారీణులు నై
సకలసురనికరసంభా,వకు లగుదానవుల గెలువఁ దరమే యనుడున్. 300

తే. అంబికానాథుఁ డిట్లను నతనితోడఁ
దలఁపు నీదెస నిలిపెద దానఁజేసి
పగఱ నిర్జింప నగుఁ బదంపడి మనోర
థంబు సిద్ధించు నరుగుము దడయ కనఘ. 301

చ. అనవుడు నట్ల కాక యని యాజమదగ్నిసుతుండు ధీరతం
జని సముద్యు లైనసురశత్రులఁ దీవ్రతరాయుధోత్కరం
బున వధియించి వారి బలుపోటుల నొచ్చినమేనితోడ వ
చ్చినఁ బురవైరి నిర్వ్రణునిఁ జేసెఁ గరంబున నంటి యాతనిన్. 302

వ. ఇవ్విధంబునం [2]బ్రకృతిస్థశరీరుం గావించి భర్గుం డాభార్గవుపయిం బ్రీతిశీతలం
బగు నాలోకం బొలయ నాతని కి ట్లనియె 303

---

1 యమనియమానుష్ఠానపరత్వంబు గలిగి పూజో. 2 కాశుగోత్కరం. 3 బ్రదీప్తశరీ

క. అనివర్తనమతిఁ గవయఁగ, ననీ దగుతనువు సునిశితాయుధములు [1]దాఁ
కిన నొవ్వదు శత్రులు వ,న్నిన నుడుపుము గర్వ మడఁచి నిర్మలచరితా. 304

వ. కావున వరప్రతిగ్రహంబునకు నిదియ సమయంబు. 305

క. కొను మని దివ్యం బగున,స్త్రనికాయము శస్త్రచయము దద్దయుదయ ని
చ్చిన నవి యాతఁడు సాష్టాం,గనమస్కారంబు సేసి కైకొనియెన్ నృపా. 306

వ. తదనంతరంబ లోకగురుం డగునాహారునిచేత ననుజ్ఞాతుం డై యతండు నిజ
స్థానంబునకుం జనియె నయ్యుత్తమోత్తమప్రకారం బిట్టిది యివ్విధంబున వివిధదుష్కర
సత్కర్మానుష్ఠానఫలంబులై వచ్చినసర్వదివ్యాస్త్రంబులు నారాముండు రాధేయు
నకుఁ బ్రీతచేతస్కుండై యొసంగె నట్టిమహాత్ములు హీనకులజాతుల నాదరింతురే
యప్పుణ్యపురుషుండు గయికొనుటఁ గర్ణుం డుత్కృష్టయోనిజాతుం డని తలం
చెద వదనవశోభాపహ్నుతప్రముఖాంగకంబులు సూడ దేవకుమారుండుంబోలె
నున్న వాఁడు ప్రకృతికాంత కుండలవజ్రకవచంబులతోడనాదిత్యసన్నిభుండగు
కొడుకుం గాంచునే సింగంబు లేడి కెట్లు పుట్టు నితనికి సూతసంవర్ధితుం డైన
కీడు దొడరె నింతియ కానోపు రుద్రశిష్యత్వంబున విశ్రుతుం డగుభార్గవరాము
నకుఁ బ్రియశిష్యుం డగునంగరాజు ననంగదమనుం బరిగ్రహించినవిరించిభంగిఁ
బరిగ్రహించి నీవు సారథ్యం బొచరింపు మఖిలగుణంబులను సారథి రథికున
కధికుండు గావలయు ననునీతి నీవు ప్రసన్నుండ వగుటం జేసి నాకు సిద్ధించె
ననుటయు. 307

తే. క్రుచ్చి మద్రవిభుండు సీకొడుకుఁ గోఁగి
లించి ప్రియ మాననమునఁ దలిర్ప నృపకు
మార నీవు నాకొలఁ డయి ట్లరయ నెఱుఁగు
దేని యిది లెస్స నీకోర్కి యేను దీర్తు. 308

వ. అని మఱియును. 309

శల్యుఁడు కర్ణునకు సారథ్యంబు సేయ నొడంబడుట.

క. వీనులకుం బలుకులు నే, డై నను జెప్పుదు హితంబు లగుకార్యంబుల్
దానికి నోర్వఁగ వలయుం, గాని యలుక వలదు నీకుఁ గర్ణున కధిపా. 310

ఆ. అనినఁ గర్ణుఁ డిట్టు లను మద్రపతితోడ, హరున కజుఁడు నరున కచ్యుతుండుఁ
బోలె హితుఁడ వగుము బుద్ధిపరాక్రమ,శాలి నాకు నీవు సంగరమున. 311

వ. అనవుడు నట్ల కాక యని శల్యుండు పెండియు. 312

క. తగువార లొరులు దెగడుట, పొగడుట యగుపలుకుపొంతఁ బోవరు హితకా
ర్యగతుల సెప్పఁగఁ [2]దెగ డగుఁ, బొగ డగు నెదు రోర్వ వలయు బుద్ధిగలిగినన్.

తే. శక్రుతేరైన నడపంగఁ జాలువాఁడ, నుఱవు సెప్పుదు రథికు నేమఱఁగ [3]సీను

---

1 దాఁకిన నొవ్వ కుండఁ జేసెద, వినుమానుషకర్మ మడఁచి విమలచరిత్రా. 2 దెగడఁగఁ, బొగడఁగ నెదు. 3 నీక.

గృష్ణసారథ్యఘనుఁ డగుక్రీడి గెలువఁ, దలఁచునీ కేను గడపుట దగు రథంబు.

చ. అన విని భూవిభుండు ప్రియ మారఁగఁ గర్ణునిఁ జూచి దేవకీ
తనయుఁడు మద్రనాథునకుఁ దక్కువ నూతలియుం దలంప నీ
తని కెన రాఁడు భాగ్యముకతంబున సారథి యయ్యె నీకు నీ
యనఁ గొని నీవు పార్థనియహంకృతి మాన్పుము ధీరహానసా. 315

క. అని యతఁడు శల్యుఁ గనుఁగొని, వినతుం డై నీవు లావు వెఱవుపను మెరమం
దనుఁ గావ నంగపతి య,ర్జునుఁ గలన జయించువాఁడు రూఢిగ ననుడున్. 316

వ. అ ట్లయ్యెడుం గాక యని పలికి మద్రేశ్వరుండు సారథ్యంబున కనురూపం బగు
సన్నాహంబు పాటించినం బ్రీతుం డగుచు సూతనందనుండు దనసూతు నాలో
కించి తగురథంబునకుం గల్పన యొనర్పు మని సత్వరంబుగాఁ బనిచిన వాఁడును
రయంబున దృఢసుందరం బగుస్యందనంబు సుకల్పితంబునేసి తెచ్చి దీవించి యి
చ్చిన నయ్యరదంబుఁ బూజింపఁ బురోహితు నియమించి తదీయమంగళవిధానా
నంతరంబ తాను నర్చించి కృతప్రదక్షిణుండై ప్రణమిల్లి భాస్కరోపస్థానం బా
చరించి సవినయంబున శల్యు నారోహణంబు సేయు మనుటయు నతం డచల
తటంబునకు లంఘించుసింగంబుచందంబున నొగ లెక్కిన. 317

ఆ. మెఱుఁగుతోడిలలితమేఘుంబుమీఁదికిఁ, బోయి వెలుఁగుభానుపొలుపు దోఁప
మద్రరాజసహిత మహిత మై యొప్పున, త్తేరు కర్ణుఁ డెక్కి తేజరిల్లె. 318

వ. అని యిట్లు కర్ణసారథిత్వంబు శల్యుండు మెయికొనుట సంజయుండు ధృత
రాష్ట్రునకుం జెప్పె ననిన విని యటమీఁదివృత్తాంతం బెఱిఁగింపు మనుటయు.

చ. అవిరళదర్శనస్థిరమహామునిమానస[1]వాసఖేలనో
త్సవరసికా రసాత్మక నితాంతకృపాకరదివ్యచిత్త స
త్త్వవిభవసంభృతైక్యసుఖతామయదేహ నిరామయా ఘన
ర్భవపరిహార[2]హారిపదపద్మయుగస్తవహృద్యసంస్తవా. 320

క. కమలవనసదృశదృగ్రుచి, సముదయశమితార్తిభక్తసంఘా లక్ష్మీ
రమణత్వశివాప్రియతా,సమవాయాలంబ్యమాన సౌందర్యనిధీ. 321

మాలిని. అనుభవశమరమ్యా హంసభావైకగమ్యా
వినమదఘవిదారీ విశ్వలోకోపకారీ
దినకరశశినేత్రా ధీపరిస్పందచిత్రా
దనుజమథనలీలా ధర్మతత్త్వానుకూలా. 322

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున కర్ణపర్వంబునందుఁ బ్రథ
మాశ్వాసము.

---

1 శేలనోజ్జ్వలోత్సవ. 2 సారపద. 3 సంధృతలక్ష్మీ.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

కర్ణపర్వము, ద్వితీయాశ్వాసము.



నిష్పాదననిపుణకృ
పానిరతిశయార్ద్రభావ భావాతీతా
భానుసహస్రప్రభ ర
మ్యానంతవపుర్గిప్రకాశ హరిహరనాథా. 1

శల్యుఁడు గర్ణునుత్సాహంబునకు విఘ్నకరంబు లగుచాక్యంబులు చెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు దనసుతుండు సూతసుతు
కోర్కి దీర్పంబూని యతిప్రయత్నంబు సేయుట యాకర్ణించి యాంబికేయుండు

ఆ. ఎట్లు ప్రియ మొనర్చె నట్లు సంప్రార్థితుం, డైన మద్రనాథుఁ [1]డంతఁ గోరి
తేరు గడప నతని తెచ్చికొన్నట్టియ, వ్వీరుఁ డేమిభంగి విక్రమించె. 3

వ. అని యడిగిన సంజయుం డి ట్లనియె నట్లు రథికసారథులు విలసిల్లి వంచిమా
గధప్రస్థాయమానులగుచుఁ దనబలనను గౌరవంబునం గనుంగొనుటయుఁ
గురురా జయ్యంగరాజు నుద్దేశించి. 4

చ. గురుఁడును భీష్ముఁడుఁ గరునకుఁ బకవైరికి నగ్గలంబు వీ
రిరువురు వారి నిద్దఱ సహీనపరాక్రమలీల గీటడం
తురు ద్రువ మంచు నాత్మఁ బరితోషముఁ బొందుదు నట్లు గాక ని
ర్భరబలశౌర్యముల్ మెఱయ గ్రక్కున నాపని నిర్వహింపుమీ. 5

తే. బాడుధ్వల నొండెఁ బట్టుము పాంశుతనయ
ముఖ్యు వీపు వా రన నేల మునుము పట్టి
వైరివర్గంబు నెల్లను బారి సమరి
సైన్యయుతముగ నద్భుత జయము గొనుము. 6

1 నంత గోరి, తేరు నడప.

వ. నడవు మసుటయు నమ్మాటఁ గైకొని కర్ణుండు శల్యునిం దేరు నడపు మనిన నతం డట్ల చేసె నప్పుడు శంఖభేరీప్రముఖతూర్యనాదంబులు రోదసీగహ్వరంబు విహ్వలంబు గావించె నివ్విధంబునం జని చని గరాగ్రహవిధేయుం డగు రాధేయుం డమ్మద్రపతి కిట్లనియె. 7

శా. నారాచాదిమహోగ్రబాణపటలీనానావిధోల్లాసముల్
సైరింపఁ ధృతి లేక పాండుతనయుల్ సంభ్రాంతి నొందంగ వి
స్ఫారం బై ఖచరవ్రజంబు వొగడఁ మెచ్చంగ నీచూడ్కి దు
ర్వారోదగ్రత నేఁడు సూపెద భుజావష్టంభసంరంభి నై. 8

సీ. అన విని మద్రరా జాతని కిట్లను సత్యపరాక్రముల్ శౌర్యఘనులు
భుజవీర్యమహితులు భూరితేజోధను లఖలాస్త్రవిత్తము లార్య లమర
పతి కైన రణమున భయము పుట్టింపంగ నోపుదు రప్పాండుభూపతనయు
లేల వారల నింత దూలపోఁ బలికెద విప్పుడు వల్క రాదెట్లు నీకు

తే. గాండివజ్యానినాదమ్ము గ్రమ్మి కర్ణ
విదళనము సేసినను భీముగదమెఱుంగు
లొలసి చూడ్కులు మిఱుమిట్లు గొలిపినను భ
యంబు పెల్లున నపుడు వా యడఁగుఁ గాక. 9

వ. అని వెండియు. 10

చ. నరునిశరంబులఁ రథగణంబులు గూలఁగ భీమునుల్లస
త్పరిఘమునఁ గజవ్రజము భగ్నము గాఁ బెఱితమ్ములుఁ యుధి
ష్ఠిరుఁడును దాఁకినఁ జలము డింపి దొరల్ గలఁగంగఁ జూచియుం
దిర మయి నీవు నాలుకకుఁ దెచ్చినమాట గదా వినం దగున్. 11

క. అనుపలుకులు వినియుం దా, వినినిచెవులు సేసి మద్రవిభుతో రాధా
[1]తనయుఁడు నాచేతిబరువు, గనుఁగొనియెద విపుడ యనియె గం డమరంగన్.

వ. ఇట్లు సంగరోత్సాహదీప్తుం డై నడతెంచునతని నుపలక్షించి. 13

చ. కురుబల ముబ్బి యార్చెఁ బటుఘోటకహేషితనిస్వనంబులుం
గరివరబృంహితధ్వనులు గాఢము లై విలసిల్లె నెత్తురుల్
గురిసె నభంబు మ్రోయఁ బిడుగుల్ మొరసెం బొరి సుల్క లెల్లెడం
దొరఁగెఁ బ్రదీప్తమారుతము ధూళిఁ గడుఁ బడిఁ జల్లె భూవరా. 14

వ. మఱియు బహువిధోత్పాతంబులు గౌరవులకు నాశంబగుటం దెలుపుచుం దోఁ
చెఁ దోఁచిన నవి యెల్ల సరకుగొనక వారు దైవమోహితులు గావున శల్యసహి
తుం డైనకర్ణుం గనుంగొని కుంతీనందను లతనిచే నిర్జింపఁబడుదుర కాఁ దలంచి

---

1 తనయుండు మాట లేటికిఁ.

సంతోషించి రతండు భీష్మద్రోణులదోర్వీర్యంబులు పాండుతనయులచేతఁ గోలు
పోయెనని మనంబున వారల మెచ్చుక ముంగలి యై మెఱసి నడచు చుండి పార్థ
పరాక్రమస్మరణంబునం గ్రోధంబు జనియించి యూర్పులు సందడింప మూన
దర్పోన్మాదంబున మద్రపతి కి ట్లనియె. 15

మ. అరదం బెక్కి శరాసనంబు గొని కైం పారంగ నే నేచి సం
గరసంక్రీడకుఁ జొచ్చినం దృణసముం గాఁ గొందు నద్దేవతా
వరు నైనఁ గురు నాపగాతనయుఁ జావం జూచుటఁ వైరు I లే
తురు చెండాడెద నుగ్రతం దలలు నాదోర్దర్పముం జూడుమీ 16

వ. అని పలికి యనంతరంబ గాంగేయకుంభసంభవులంతటిమానిసులు నిట్లు రిత్త
సాపు సత్తురే యని యుగ్గడించి మఱియు ని ట్లనియె. 17

ఉ. వారల లోకవీరుల నవధ్యుల గీటడఁగించి ఫల్గువర్
వారలయట్ల యెందు ననివార్య లనం జనుమేదినీశులం
బోర వధించి రౌద్రమునఁ బొంగి క్రమాగతమృత్యువాకొ్క నాఁ
గా రణకేళికిం గడఁగుగాండివి నేన యెదిర్చి మోర్చెదన్. 18

ఉ. పాండునృపాగ్రనందనుఁడుఁ బావనియుం గవలుం జలంబుమై
నొండొరు మూదలించుకొని యొక్కటఁ దాఁకినఁ దీవ్రవిస్ఫుర
త్కాండవిదారితాంగకులఁగా నొనరించి యలంచి లీలమై
గం డడఁగింతుఁ బోక పెనఁగం గలచంద మెఱింగి చెండుదున్. 19

వ. 2అని వెండియు ని ట్లను భీష్ముఁడు దెగినను ద్రోణుదోర్వీలాసంబునాస గలిగి
యుండె. 20

సీ. ద్రోణుండు బహుదివ్యబాణదీప్తుఁడు భుజాబలశాలి శౌర్యసంపన్నహృదయుఁ
డక్షీణవిక్రముఁ డతిరథశ్రేష్ఠుఁ డవ్వీరుండు పాఁగుచేఁ బోరఁ బడిన
ధార్తరాష్ట్రులయేపు దఱిఁగెఁ దదాప్తసైనికులు గం డడఁగిరి నీ వెఱుంగ
నైనను రాముకృపాతిశయంబునఁ గనినయీరథమును గార్ముకాది

ఆ. దారుణాస్త్రశస్త్రతతులును గలిమి నే, నతనిఁ దొడరి దివిజు లడ్డపడినఁ
గూల్తు నెల్లభంగిఁ గురురాజుమన్నన, యప్పు దీర్తుఁ బ్రాణ మూసకడక. 21

శల్యుఁ డర్జునుపరాక్రమం బుగ్గడించి కర్ణునిఁ దూలం బలుకుట.

వ. అనిన విని శల్యుండు గర్ణున కి ట్లనియె. 22

చ. వినినజనంబు లీతఁ డవివేకి యనఁ వల దింతరజ్జు ల
ర్జునుబలశౌర్యసంపదలు సూచి యెఱుంగమె మున్ను నిన్ను నా
తనిఁ గలనఁ జగం బెఱుఁగదా యతఁ డప్రతిక్రమోజ్జ్వలుం
డెనయుదె నీవు పౌరుషవిహీనుఁడ వద్దివిజేంద్రనందనున్. 23

---

1 లేఁతురు. 2 'క. అనిపలికి వెండియును ని,ట్లను భీష్ముఁడు దెగిన ద్రోణు నతులతేదివ్యా,
స్త్రనిచయము దోర్వీలాసం,బును జాలం గలిగి యుండె భూనుత మగుచున్.'

సీ. రా త్రిమైఁ దాఁకి క్రూరతఁ బోరి మగఁటిమి వాసినయంగారపర్ణకంబె
ఘోషయా త్రావిధిఁ గురురాజుఁ జెఱపట్టి మాన మేదినచిత్ర సేనుకంబె
ఖాండవో ద్యానంబుఁ గావ నేఱక సిగ్గు వడి చన్న నిర్జరప్రభునికంబెఁ
గ్రీడాకిరాతుఁ డై క్రోడంబునకుఁ గాఁగఁ బెనఁగి చిక్కి నత్రిలోచనునికంబె
ఆ. నెక్కు డైసవీరుఁ డే నర్జునునితోడఁ, బొడుతు నొడుతు ననినఁ బోలుఁ గాక
వినుము సూతతనయ మనబోఁటు లాతనిఁ, జెఱుతు మనుట నోరిచేటు గాదె

చ. నృపుఁడును భీష్ముఁడుం గృపుఁడు నీవు గురుండును దత్సుతుండు ను
గ్రపుబల మేచి తో నడవఁగా [1]చెనుఁదాడిగఁ బోయి మత్స్యనా
థుపసులఁ బట్టి యద్దొరలతోఁ జెడి పాఱితి కర్ణ యప్పు క
య్యిపుబలు పాడె దిప్పు మనయర్జునునమ్ములు దుప్పు వట్టెనే. 25

ఉ. ముందరియట్లు గాదు జనముల్ దెగడఁ జెఱఁ బాఱ నేడు సం
క్రందనసూతి మార్కొని తిరం బయి పోరెద దాఁపఁ బ్రాణముల్
నిందకుఁ జాల నింక ననునిక్కపుఁబల్కులు వల్కఁ టొప్పు దా
నం దుదిఁ జచ్చినం జను మొనఁ నరుఁ దాఁకుట రిత్త వోవునే. 26

వ. అనవుడు నలుక వొడమిన నడంచికొని రాధేయుండు మద్రపతి కిట్లనియె. 27

చ. నరునకుఁ బూని పల్కితి వినం జవి మాలినదొడ్డపల్కు లే
[2]నరగలి లేక బె ట్టడరినప్పుడు సూడుము నన్ను నాతనిం
దిర మయి బాహుశక్తియును ధీరతయుఁ బెరవ్రం జలంబు నె
వ్వారిదెసఁ గాంచి తెక్కుడుగ వారి నుతింపుము మాను మంతకున్. 28

వ. అనుటయు నట్ల చేసెద నని పలికి శల్యుం డూర కుండెఁ దేరు వోని మ్మని
రాధేయుండు దఱిమి పలికిన నమ్మద్రేశ్వరుండును దురంగంబుల సత్వరంబుగా
నడపె నివ్విధంబునం జని మనమొన సొచ్చి సైనికులు సంతసిల్ల వారలం
గలయం గనుంగొని కర్ణుం డి ట్లనియె. 29

సీ. వలను శోభిల్ల నెవ్వాఁ డైన వీఁడె యర్జునుఁ డని నాకిప్పు డూహ పెనేనిఁ
బసదనం బే నిచ్చుభంగి యందఱకును వివరించి చెప్పెద వినుఁడు మీరు
వొగడంగఁ దగురథ్యములతోడిసౌవర్ణరథములు వలసిన రయము లావుఁ
బొలుపును గలుగుకాంభోజహయంబుల వలసిన [3]బెర్చుసత్త్వంబునందుఁ
తే. బరిణతము లగుసుందరకరివరముల, వలసినను జారులావణ్యవతుల వలసి
నను మహాగ్రామములు వలసినను గోర్కి, కెక్కుడమ్మేటిమగనికే నిచ్చువాఁడ.
ఈ. మఱియొక్కటి సెప్పెద నిద్దఱు కృష్ణులఁ జంపి వారిధనములు నా కి
త్తఱిఁ దద్రథ మిడియే యని, యెఱిఁగించినయతని కిత్తు నేను ముదమునన్. 31
వ. అని పలికి శంఖం బొ త్తిన దురోదరుండు డనుజసహితంబుగాఁ బ్రమోదంబు

1 చెఱ దాడిగ. 2 నరవయి లేక. 3 బెక్కు శ్రవంబులందు.

నొందెనప్పుడు నిస్సాణాదితూర్యనిస్వనంబులు దిక్కులం బిక్కటిల్లె మనయోధ
వరులును వరూథినియు నుబ్బునఁ బేర్చి యార్చిన నినదంబులు నింగి ముట్టె
నయ్యెడఁ బ్రహసభాసురముఖుం డై మద్రవిభుండు రాధేయున కిట్లనియె. 32

ఉ. ఎవ్వరు సూప నేల నరు నిప్పుడ కాంచెదు రిత్తవారికిం
గ్రొవ్వున సుజ్జ్వలార్థములు గొం డని యీవల దిట్టు లిచ్చినన్
నవ్వు జనంబు మిక్కిలి ధనంబులు గల్గినఁ జేయ రాదె నీ
కెవ్విధి నైన [1]సద్వ్యయము లెందు నపాత్రపుటీవి యొప్పనే. 33

వ. అని యంత నిలువక. 34

క. కొలఁది యెఱుంగక కృష్ణులఁ, గలన గెలుతు ననియె దీవ్ర గంటిమె సింగం
బుల నెత్తటి నైనను నే, పొలమున నేనియును నక్క పోరి గెలువఁగన్. 35

ఉ. అగ్ని సొరం దలంచునటు లర్జును నెక్కటి దాఁకఁ గోర్కి నీ
కెగ్గిది మాను [2]మీపలుకు లెవ్వరుఁ జెప్పఁగ లేరు రూ పఱి
న్నగ్గిగఁగ గాల మయ్యెనొకో నావచనంబు లోకింత కర్ణము
ల్డగ్గఱ నిచ్చి యోధులు బలంబులుఁ దోడుగఁ బోరు [3]టొప్పగున్. 36

ఆ. ఏను ధార్తరాష్ట్రహిత మాచరించుట, కై పెనంగి చెవుల కప్రియంబు
లైన నిన్నిమాట లాడితి నాబుద్ధి, విని దురాగ్రహంబు విడువ వలయు. 37

చ. అనవుడు నల్గి సూతసుతుఁ డాతని కిట్లను మద్బలంబు న
మ్మిన ననుఁ నిట్లౌఁగునకు మేకొన కుండఁగ మాన్ప వజ్రహ
స్తునకు వశంబు గా దనినఁ జొప్పడునే నినుబోఁటి [4]కాష్ఠిఁ జె
ప్పిన క్రియఁ జెప్పి నీవు వెఱపించిన నే వెఱ వెక్కువాఁడ నే. 38

వ. అనుటయు నతని నగ్గలంబు కోపింపం జేయుటకై శల్యుండు మఱేయు
ని ట్లనియె. 39

తే. ఇప్పుడే నీకు బుద్ధులు చెప్ప నేల, నరుఁడు గాండీవగుణనిక్వణంబు సెలఁగఁ
గడిసి నీమెయి బలుతూపుగములు నిగుడఁ, జేసి నిను బుద్ధిమంతునిఁ జేయుఁగాక. 40

వ. అని యంతం దనివోక యతండు. 41

సీ. రోషమహాటోపభీషణహరితోడ సమరంబునకు హరిణము గడంగి
దానధారాభీలదంతావళముతోడ సంగ్రామమునకు శశంబు గడఁగి
చండస్వభావోగ్రపుండరీకముతోడ నాజికి సారమేయంబు గడఁగి
దారుణతుండాతిఘోరగృధ్రముతోడఁ గలహంబునకు సూరగంబు గడఁగి

ఆ. యడరునట్లు గాదె యస్త్రకౌశము, జ్జ్వలుఁడు పార్థుతోడ సంగరమున
కీవు గడఁగి యడరు టెల్ల రాధేయ నీ, కేటిబలము నమ్మ నెందుఁ గలదు. 42

---

1 సద్వ్యయమా. 2 మున్నలుకు. 3 కొఱుగున్; కొప్పుదున్. 4 కాష్ఠ చెప్పిన.

వ. అనియె నివ్విధంబున నధిక్షేపింపంబడి కర్ణుండు గోపించి కెంపారుకన్నుల నా శల్యు నాలోకించి. 43

క. గుణవంతులగుణములు నిర్గుణుఁ డెఱుఁగమి దెల్ల మీవు గుణహీనుఁడ వీ
గుణ మితనియందుఁ గల దని, గణుతింపఁగ [1]నైపుణంబు గలదే నీకున్. 44

సీ. అర్జును నస్త్రవిద్యాప్రమాణంబు నాయెఱిఁగినయంత నీవెఱుఁగ వతని
కొలఁదియు వనమాలికొలఁదియుఁగాంచి నాకొలఁదియు నెఱిఁగి వారల మదీయ
దివ్యాస్త్రబలమునఁ దెగటార్ప నగు నని యే నిశ్చయించితి నెట్టు లనినఁ
గడుఁబెద్దకాలంబు గంధపుష్పాదుల నర్చించు చున్నాఁడ ననుదినంబు
ఆ. చొనఁ గరంబు భక్తి నునిచిన నున్న ది, యహిమయంబు దారుణాస్త్ర మింత
యంత యనక యెదిరి నాహుతి గొనుదాన, జిష్ణు నోర్తు నొండెఁ గృష్ణు నోర్తు.

వ. భార్గవాస్త్రంబున నొక్కనిం బొరివ్రుత్తు నట్లుఁ గాక యాదవపాండవనివహం బులోనం గృష్ణార్జునులయందు లక్ష్మీవిజయంబులు సుప్రతిష్ఠితంబు లై యుండు నయ్యిరువుర బోదివి పెనంగం గనుటకంటె మేలునుం గలదే వారల గరుడ కపిధ్వజంబులుఁ జక్రగాండీవంబులు బెండుమానుసులకు భీషణంబులు నాకుఁ బరితోషణంబులు వేవురుగోవిందులుఁ బదివేవురుపార్థులుఁ బన్నినం బోరెద నీవు మహాయుద్ధకోవిదుండవు గామిం జేసి వెఱచుటి కాఱు లఱచెద వక్క-డి పక్షపాతంబునఁ బ్రేలెదవో యెఱుంగ నింక నిట్టిమాట లాడితేని ప్రాణం బుల కొఱ యెల్ల వని పలికి వెండియు. 46

కర్ణుఁడు శల్యునిపైఁ గోపించి యతని దురాచారంబు లుగ్గడించుట.

సీ. విను పాపదేశసంజనితుండ [2]వగునీకు దుర్బుద్ధి గాక సద్బుద్ధి గలదె
క్షత్త్రియాధమ నీచ కలదు లోకంబున నాబాలగోపాల మైన వాక్య
మతికుటిలుండు సంగతుఁడుగాఁ డేమిటఁ జెలికిఁ గీ డొనరించుఁ జెట్ట వలుకు
దుష్టాత్మకుఁడు గడుఁ గష్టుఁడు మద్రకుం డనునంతపట్టుఁ బ్రత్యక్ష మయ్యె
ఆ. వావి లేక యెల్లవనితలుఁ బురుషులుఁ, గలయ మీకు నెగ్గు గాక యుండు
మున్ను గల్లు పిదపఁ జన్నుఁబా లై పెరుఁ, గుదురు నెప్ప నేల గుణము లింక.

క. పలువురకుఁ బుట్టి నిచ్చలుఁ, గలు ద్రావుచుఁ జెరిఁగి [3]యెట్లు గఱతురు శీలం
బులు సుచితము లగుభాషణ,ములు నీ విమ్మాట లుడిగి పొదపొద మనికిన్. 48

చ. మఱియొకఁ డేను జెప్పెద నమానుషవిక్రమలీల నల్లడం
బఱపియుఁ జంపియున్ రిపునృపాలకసైన్యము రూ పడంచి మై
దొఱఁగుట యొప్పదే తనువు దూఁటులు గాఁ [4]బెఱవారి గెల్పుకో

---

1 నైపుణము. 2 వగుట దుర్బుద్ధియుఁ గాక సద్బుద్ధిగలవె. 3 యిట్లుగడుదుశ్శీలం,బులు నను చితభాషణములుఁ, బలుమఱుఁ బలుకంగ నేల పద పద మనికిన్. 4 బలువారి గెల్వఁగానుఱదొ,

టుఱ దోళొ నాదుపెం పుడుప నోపుదురే నినుబోఁటు లెమ్మెయిన్. 49

వ. కినియించి గదం దల వగుల వ్రేటుఁడక యూరక తేరు వోని మ్మనవుడు మద్ర పతి యతని నవలోకించి. 50

ఆ. హితము సెప్పఁ దగనె యే నీకు నధియును, గాక నీరథంబు గడపు చుండి కౌరవాధినాథ కార్యార్థి నగునాకు, నున్న రూపు సెప్పకుండ నగునె. 51

ఉ. సారథి దక్షుఁడై రథికసారము రథ్యబలంబు నాయుధో దారత మానముఁ రణవిధంబు నిమిత్తశుభాశుభత్వని ర్ధారణముఁ మదిం గని హితం బెఱిఁగించుట నీతి గాన నీ వీరస మెత్తి నోఁ బలికి తేనియుఁ జెప్పుదు సూతనందనా. 52

వ. ఏ నేమితప్పు నేసిన గదం దల వగులవ్రేసెదవు నీ వి ట్లంటివి గదా యని హితోపదేశంబు మాననేర్తునే యిది యొకదృష్టాంతంబు వివరించెద వినుము విని నీవు నాచెప్పినట్ల చేసి తేనియ మేలు నేయ కుండినం గడుమే లని యి ట్లనియె. 53

సీ. అంబుధిలో నొక్కయలఘుతరద్వీపమున ధర్మవర్తి నాఁ జనునరేంద్రు పురమున నొకవైశ్యవరుఁ డధ్వరాదిసత్కర్మఠుఁడును శాంతిదాంతియుతుఁడుఁ గరుణాపరుఁడు దాననిరతుండు ధనధాన్యశోభియు బహుపుత్రలాభవిలసి తుండు నై వర్తించు చుండఁగ నిలు నేరె నొకకాకి యతనిపుత్రకులు దాని

తే. కెంగిళులు వెట్టి కొనియాడ నెలమిఁ బెరిఁగి
క్రొవ్వి కడు మీఱి యెట్టిపక్షులును దన్నుఁ
బోల వనియెడుదుర్మానమునఁ దృణీక
రించి యది పెక్కుభంగుల ఁ గ్రీడ సలుపు. 54

వ. ఇట్లు విహరించు చుండ నొక్కనాఁడు గొన్నిహంసంబులు పక్షబలంబున సుప ర్ణుతో [1]సరిసేయం దగునట్టివి సముద్రంబుచేరువఁ జనం గని యాకోమటి కొడుకు లక్కాకంబునకు వానిం జూపి యి ట్లనిరి. 55

క. పులుఁగులలో నీ వెక్కుడు, విలసద్గతి నంచ లిట్లు వినువీథిఁ గరం
బెలమిం జనియెడు వీనిం, గలసి పఱిచి గెలువ వలదె [2]గతులబహులతన్. 56

వ అని తారతమ్యజ్ఞానహీను లగునయ్యల్పబుద్ధులు సెప్పిన నుచ్ఛిష్టదర్పితం బగు నదియును మౌర్ఖ్యంబునం దా నంతటిదాన నని తలంచి వానిదెసకుం జని మనంబున వీనిలో మేటి యెయ్యదియో యనుచుం జేరి తనచూడ్కికి వచ్చిన యంచం బురుడించి పఱతము ర మ్మని పిలిచిన నయ్యంచ లన్నియు నిలిచి బెలుచ నవ్వి యవ్వాయసంబున కి ట్లనియె. 57

క. మానససరసీ వసింతు మహీనబలముఁ జవముఁ బక్షు లెల్లను బొగడం

---

1 కొరయనట్టివి. 2 గతిబహుగతులన్.

గా నెందుఁ దిరుగుదుము ద, వై ష్ణవను ఖేదంబు లేదు హంసల మగుటన్. 58

వ. ఇట్టిమాయందును. 59

క. బలశాలి యైనహంసముఁ, బిలిచితి పురుడించి పాఱ [1]బేలతనమునన్
గలవే యింతకు మును హం,సలతోఁ బురుడించువాయసంబులు జగతిన్. 60

సీ. అనుటయుఁ గాక మిట్టలను హంసములతోడ గతులు నూటొక్కటి గలవు వాన
నొక్కటొక్కట శతయోజనవ్యాప్తి నేమెఱయుదుఁ బొడవుగా మీఁదికెగసి
చనుట యచ్చటనుండి చక్కఁ నేలకుఁ జోడు పట్టి డిగ్గుట దూరపాతభంగి
[2]సంగతి పరువడి చారులీలాగతి వక్రయానము వలయక్రమంబు

ఆ. లోసు గాఁగ నెట్టు లైనను మీకోరి, నట్ల పఱచి మేటియించ యైన
దాని నిపుడ గెలుతుఁ దక్కటియంచలు, భయము వొందఁ గాకపడవు వొంగ.

కాకము హంసముతో సముద్రము మీఁదఁ బఱచి భంగపడుట.

వ. అనుటయు విని మున్నాహూతం బైనహంసం బక్కాకంబు నాలోకించి. 62

ఆ. నూఱుగతుల నీవు వాఱు దే నన్నియు, నెఱుఁగఁ బలుఁగు లెల్ల నెట్లు వాఱు
నడరి యాకసమున [3]నిడుబొట నట్ల పా,ఱుదము రమ్ము జలధిచదల ననిన. 63

వ. అయ్యెడం గూడినకాకంబు లఘహసించి శీతప్రకారగతి యగుదీనితో నేకయాన
పర్యవసానహీనసముత్సాహదోహలి వగునీ వెట్లు మచ్చరించెదవు పఱచి భంగ
పడియెదవు గాక యనుటయు నమ్మరాళం బాగమిం బాసి పఱవఁ దొడంగినం
దోన యవ్వాయసంబునుం బఱచె నిట్లు రెండును మున్నీటిపై మిన్ను దఱిసి
పాఱునట్టియెడ. 64

క. రాయంచ మందగతిఁ జను, వాయస మతితీవ్రభంగి వలను మెఱసి లీ
[4]లాయితము లొప్ప బహుగమ,నాయాసము నొంది పఱచు నగ్గలికమెయిన్.

ఆ. ఎలమిఁ గడచి పోవుఁ బిలుచుఁ గ్రమ్మఱి వచ్చి
ముక్కు ముక్కుమీఁద మోపు జుట్టు
నేచి తిరుగు నీక లీకలతో రాయు
నొరయుఁ జిత్రగతుల మరియు నవ్వు. 66

వ. ఇవ్విధంబునం గాక బనేకప్రకారప్రసరణచతురం బై సంచరించుటం జూచి
ముదితంబు లైనవాయసంబు లధికస్వరంబుల మెఱయుచు హంసంబుల గేలి
గొని నవ్వుచుఁ దరువులపయిం ద్రుళ్లి త్రుళ్లి యాడుచు మరాళంబు పరాభ
వంబుఁ బొందెడుఁ జూడుం డని పెద్దయెలుంగునం బలుకు చుండఁ దదీయ
కలకలం బాలించి హంసంబు భరితోత్సాహం బై. 67

క. పొడవునకు నెగసి యెప్పటి, పడమటిదెస నిగిడి పెలుచఁ బఱచినఁ గూడం

1 బేలుఁదనమునన్. 2 సంగడిఁ బరువిడి. 3 నిడుబాఱు. 4 లాయితము నొప్పు.

గడురయమునఁ జని యంచం, [1]గడవం గా [2]కీలకఱచి కాకము పాఱున్. 68

వ. పాఱి పాఱి డయ్యుటయు నయ్యంచ యుదంచితత్వరితగమనకళావైదగ్ధ్యంబు మెఱయం బఱచిన బీఱువడి కాకం బాకులాంతరంగంబును వికలాంగంబును నై యి ట్లని వితర్కించు 69

క. నేరక తొడరితిఁ గాల్కొన, భూరుహములు లతలు గిరులుఁ బొదలేమియు లే
వారయ బహుసత్త్వమయము, వారిధి డిగి సోకినపుడ వలయుం బొలియన్.

వ. అనుచు దీనమానసం బయి భయంబునం గలంగి డప్పి సొగసి యవశత నంత కంతకు డిగుచు చున్న యక్కాకిం గనుంగొని కలహంసం బి ట్లనియె. 71

ఆ. నీ వనేకగతులు నే ర్తిది యేగతిఁ, జనుట చెప్పుమ వాయసంబ యేసు
గడవ నరిగి పిలుచఁ గా నేల తడసెద, వెఱుక లేటి కిట్టు లెడల విడువ. 72

వ. అనియె నట్టియెడ. 73

క. తలకొని జిలములు పఱిం,బులు దుండము దోఁక సోక బొరిఁబొరి నెగయఁ
బలమఱి మెయి దిగఁబడఁగా, సొలసి యెగయలేక వాయసుఁడు వెగడొందెన్.

వ. ఇట్లు మున్నీటినీటిపయిం బడి [3]యగ్గలం బగుదురవస్థకు బెగ్గలంబు నొందుకాకంబు నాలోకించి పలుక నగుం గాక పలికినట్ల యెవ్వరికిఁ జేయఁ దీరుఁ బని తీరెం గదా యనిన రాయంచకు నక్కాకం బి ట్లనియె. 75

క. ఎంగిళులు గుడిచి క్రొవ్వునఁ, బొంగినమెయితోడ గర్వమునఁ దిరుగుచు నా
కుం గలదె యెందు నెదురు వి,హంగమపతి నైన గెలుతు ననిమును దలఁతున్.

క. నాకొలఁది యిప్పు డెఱిఁగితి, నీకరుణాలోకనంబు నిగిడించి శర
ణ్యా కావు నన్ను మగుడం, గాకులలోఁ గలుపఁ [4]దగవు గాదే నీకున్. 77

వ. అని యి ట్లెఱుంగున. 78

క. ఆకులతఁ బొంది పలుకుచుఁ, గా కా యని చంచు దెఱుపగా నఱచుచు నీ
రాకరమున మునిఁగెడున, క్కాకిం గలహంస పరమకారుణ్యమునన్. 79

క. వెరపునఁ దత్తనువుం దన, చరణంబుల నిఱికి యొత్తి చా వుడిపి బల
స్ఫురణంబు మెఱయ వీఁపున, ధరియించుచు నచ్చెఁ బక్షితతులు నుతింపన్. 80

వ. ఇవ్విధంబునం దెచ్చి యొప్పటినెలవున డించి రాయంచ యక్కాకి దెప్పిఱేని దానితో నచ్చటికాకులు విన నింక నిట్టియవినయంబు లెన్నండును జేయకు మని పలికి నిజసహచరంబు లగుమరాళంబులుం దానును వలయుచోటికిం జనియె నీవు నాకోమటికొడుకులయెంగిలికూటం బెరిఁగినయక్కాకంబుచందంబునఁ గురుకుమారులయెంగిళులు గుడిచి క్రొవ్వి యెక్కుడువారల ధిక్కరించెదవు నీకొలఁది యెఱుంగవు దీనం జేటు వాటిల్లు గాన తేటపడ నెఱింగించెద

---

1 గడవఁగఁ జనుకినుక నేచి. 2 కీలుకఱచి. 3 యగ్గలం బగు దురవస్థకు బెగ్గడిలునక్కాకంబు. 4 దరము గాదే.

నాకర్ణింపుము. 81

చ. విరటునిగోవులఁ మరల వెల్చి మదంబున నీసుతమ్మునిం
బొరిగొనఁ బార్థుఁ డాఁక కెట పోయితి నాఁ డలఘూపయాత్రలోఁ
గురుపతి డించి క్రీడి కృపకుం దగుపాత్రము నేసి యొక్కఁడ
సురఁగితి చెప్పుమా నిజము సూతతనూభవ నాకు నేర్పడన్. 82

వ. అని వెండియు 83

చ పనివడి జామదగ్న్యుఁడు సభఁ వినిపింపఁడె మీకు నెల్ల న
ర్జునుభుజవైభవంబు మధుసూదను వెంపును నాఁడ ద్రోణశాం
తనవులుఁ జెప్పరే బహువిధంబుల వారల గెల్వ రామి [1]ముఁ
వినమె యెఱింగియుఁ మఱియు వీఱిడిమాటలు వేయు నేటికిన్. 84

క. ఒంటిమెయిఁ డాఁక నాము,క్కంటికి వళ మగునె కృష్ణగాండీవుల ని
ట్లుంట యుడిగి తగురథికుల, జంటగొని రణమ్ము సలుపు శత్రులు దలఁకన్. 85

తే. గొంతిగొడుకును దేవకిగొడుకు మనము
గనియెదము దినకరనిశాకరులుఁ బోలె
వెలుఁగ నయ్యెడ ఖద్యోతవిలసితంబు
తోడి దగుఁ గాక నీవెంపు దోఁపఁ గలదె. 86

వ. అనిన విని కర్ణుండు గమలనాభునివెంపును భార్థబలిమియు నెఱుంగక యేనేల వారిఁ దొడరెద నెట్లు చెప్పినను దొడరుదుఁ దొడరి వారొండె నే నొండె నగుదు నింతియ నీవు వెడమాట లాడక యడుగు మని పలికి యచ్చటిమహీపతులు విన నమ్మద్రపతి కిట్లనియె.

కర్ణుఁడు శల్యునితోఁ దనకుఁ గలిగినశాపంబులతెఱంగు సెప్పుట.

సీ తలఁచిన నెదకు సంతాపంబుసేయంగఁ జాలెడునట్టివి జామదగ్న్య
కోపంబు బ్రాహ్మణశాపంబు గాక యే సరకు గొందునె ముకహారుఁ గిరీటిఁ
జెప్పెద వినుమ మస్త్రశిక్షార్థి నై మహేంద్రనగంబునకు జమదగ్నిసుతునిఁ
గోరి పోయినఁ గృపాంభోరాశి యగునమ్మహాముని గులము నన్నడుగుటయును

తే బొంకునకు నోర్చి బ్రహ్మాస్త్రమునకుఁ గాఁగ
బ్రాహ్మణుఁడ నని చెప్పి తత్పాదభక్తి
గలిగి మెలఁగంగ శిక్షించె నలఘుబహుని
ధాస్త్రశస్త్రసంవేదిఁ గా నతఁడు నన్ను. 88

వ. భార్గవాభిధానం బగుమహాస్త్రంబు లోనుగా ననేకదివ్యాస్త్రంబు లిచ్చెఁ బదం
పడి బ్రాహ్మం బగునస్త్రంబు నొసంగె నొసంగి సమరంబున నాపత్సమయంబున
దీనిం బ్రయోగింపు మని యానతిచ్చె మఱునాఁ డత్తపోధనసత్తముండు మదీ

1 మీ, వినమి యెఱుంగుదుఁ...మాటలు ఱుద్ధిఁ జెప్పెదన్.

యాంకతలంబున నొఱగి నిద్రించు చుండ నొక్కఁజంతువు నాక్రిందితొడఁ
దొలిచిన నమ్మహాత్మునకు నిద్రాభంగం బయ్యెడు నని కదల కుండితిఁ దదనంత
రంబ మేలుకని యతండు నెత్తుటివెల్లువఁ గని తత్ప్రకారం బడిగి యేను జెప్ప
విని మద్ధైర్యంబున కచ్చెరువడి నీవు బ్రాహ్మణుండవు గా వెవ్వఁడ వని యొత్తి
యడుగుటయు వెఱచి సూతసుతుండ నని చెప్పితిఁ జెప్పునప్పు డక్కీటకంబు
నాలోకించిన నది యదృష్టపూర్వవికృతాకారం బై యుండె నర్జునహితంబు
గోరి యింద్రుం డమ్మునీంద్రునకు నన్నుఁ దేటపఱచి యతనిం గోపింప జేయు
వాఁడై కీటతనువుదాల్చి యట్లు సేసెం గానోపు నాసంయమి గోపించి కపటం
బున బ్రహ్మాస్త్రంబుఁ బరిగ్రహించి తది నీకు వలయుకాలంబున దోఁపమియు
మృత్యువాసన్నం బైనం దోఁచుటయు నాపద ముట్టినయొడ భార్గవాస్త్రంబు
దోఁపకుండుటయుం గలిగెడు మని శపించె నిది జామదగ్న్యకోపంబు తెఱంగు
బ్రాహ్మణ శాపంబు తెఱుం గెఱింగించెద నాకర్ణింపుము. 89

సీ. [1]శ్రమమున్నకైయేను సకలాంబకములు నెక్కుఁడువెస నేయ నయ్యెడకు నొక్క
యాఁబెయ్య యుఱికి నాయజ్ఞానమున నంపతాఁకునఁ గూలుడు దానిఁ గలుగు
బ్రాహ్మణుం డధికకోపంబున నిది హోమ[2]ధేనువత్సం బిట్లు దీని శల్య
నిహతంబుఁ జేసితి నీవు నానచనశల్యంబున నిహతుండ వగుము నీకు

తే. సమర మేకాగ్రనిర్భరోత్సాహవృత్తి, నడవ నరదంబుచక్రంబు పుడమిఁ గ్రుంగ
వలయు నెప్పీరుమార్కొనిగెలువఁగోరి, శ్రమముసేసెద వతనిచేఁ జావుమీవు.

చ. అనుటయు భీతి వేడికొని యాఁవులు వేయును నెడ్ల నాఱుసూ
ఱును రథముల్ శతంబును మెఱుంగుల మొత్తముఁ బోనియంగనా
జనశతకంబు దంతిశతసప్తకముం గొని శాంతిఁ బొందవే
యనినను మాన దయ్యె వసుధామరకోపము తీవ్రరూపమై 91

వ. మానక యున్న మఱియును. 92

క. నాకుఁ గలసొమ్ము లెల్లను, నీ కిచ్చెద ననుఁ బ్రసాదనిరతకటాక్షా
లోకితుఁ జేయు మనుఁడు నతఁ, డీకాఱులు మాను మనుచు నేఁగెం బెలుచన్.

వ. ఇ ట్లరుగుచు నలుకవెంపునం గన్నుల నిప్పులు రాల మరలి కనుంగొని
నాపలుకులకు బొంకునుం గలదే నీ కీదుష్కర్మంబు పరలోకంబునకు బాధకంబు
గాకుండ నిదియ ప్రాయశ్చిత్తం బయ్యెడుంగాక పొమ్ము సూతనందనా యే
నెట్లంటి నట్లగుట దప్పదరుగు మనియెం గావున నాజామదగ్న్యబ్రాహ్మణులశాపం
బులకు వెఱతు సత్యంబ పలికితి నీయున్న రాజులును నాతోడిసుఖదుఃఖంబు
లకుం గలవా రగుటంజేసి కృష్ణార్జునులకు నే వెఱవ నింద్రయమవరుణకుబే

---

1 శ్రమమున్నకైయేను వివిధాంబకంబుల నెక్కుఁడువెస నేయ నొక్కఁబిఱుత, యాఁబెయ్య.
2 ధేనువుపత్సంబు దీని నిట్లు, నిహతంబు.

రులు వజ్రదండపాశగదాహస్తు లై చెట్టు ముట్టినను బెదర నని యుండుదుఁ దక్కినవారిం జెప్పనేల యిప్పుడు బ్రహ్మాస్త్రంబునుం దోఁచుచున్నది యన్నరుని యున్నెడకు మనరథంబునడపుము పుడమిజనంబులు మదీయకోదండపాండిత్యం బొండొరులకుం జెప్పికొని యచ్చెరు వందు చుండునట్లు సేసెద నమ్మేటిమగని మృత్యునివాసంబు నొందించెద. 94

సీ. కాండమహాతరంగముల వైరుల ముంచువిజయాంబురాశికి వేల నగుదు
బాణశస్త్రులఁ బరిపంథులఁ బొదివెడు నర్జునాదిత్యున కభ్ర మగుదు
విశిఖోగ్రశిఖల విద్విషుల నేర్చుకిరీటిహిమోరదావాగ్ని కాసార మగుదుఁ
బ్రదరవేగమున నరాతులఁ గూల్చుపార్థివాయువునకు నచల మగుదు
తే. విల్లు వట్టుడువారికి నెల్ల నెక్కు,డనఁగ నెగడినగాండీవి నాహవమునఁ
దొడరఁ బ్రాణంబులకు నాసపడులఘుప్ర,కాశులకు వచ్చునే నాకుఁ గాక శల్య.

వ. అని పలికిన విని యమ్మద్రపతి వీనియంతరంగంబు గలంగఁ దా నర్జునుచేతం జచ్చుట నిర్ణయించె నె ట్లనిన నిట్టియప్పుడు జనులు దనమీఁదం జాలమి వెట్టకుండుటకుం గాదె జామదగ్న్యబ్రాహ్మణులశాపంబులు భూపాలురు విన నుగ్గడించె నిక్కలంక యే నీరజ్జులానికి నర్జునుగుణవిశేషంబు లెఱింగించి మదం బడంచినకతంబునం గలిగెఁ గౌంతేయాగ్రజునకు నాయిచ్చినవరంబు సఫలం బయ్యె నని మనంబునం దలంచె మనుజేశ్వర వినుమా శల్యుండు సెప్పిన యాఖ్యానంబునం జిత్తం బెరియు చునికించేసి యాసూతనందనుం డతనితో మఱియు ని ట్లనియె. 96

కర్ణుఁడు హంసకాకీయోపాఖ్యానము విని కోపించి శల్యుని దూఱుట.

క. దృష్టాంతము సెప్పెద నని, కష్టాత్మా నీవు నన్నుఁ గాకము నరు ను
త్కృష్టమరాళము గాఁగ ని,కృష్టపుఁగథఁ జెప్పి తిది సఖిత్వము తెఱఁగే. 97

ఆ. నీచులకు బలంబు నెట్టన పరుసని, కాఱు లఱచు చున్కి గాన యిట్లు
వలికి లింతఁజేసి భయ మయ్యెనే నాకు, నట్టిమాట లింక నాడ కుడుగు. 98

క. అడిగితినే నిను నాక,వ్యడీభుజబల మెట్టిదని యవారణ నీ వి
ప్పుడు నృపు లెల్లను విన వా, విడిచి పోగడె దిట్లు వందివిధమున నతనిన్. 99

చ. అనిమొన శత్రులం బొగడు టారయ మూర్ఖత గాదె యిట్టిదు
ర్జనుల సహింతురే వెలుచఁ జంపక సైరణ సేయుకాల మై
నినుఁ దెగఁ జూడ నైతి ధరణీపతి కయ్యముపై భరంబునఁ
గొనకొని సూతకృత్యమునకుం దగఁ బంచినవాఁడు గావునన్. 100

వ. అని యెండియు. 101

తే. అకుటిలుం డగునాకు నత్యంతకుటిల
వృత్తి సహితంబు సేసెద వి త్తెఱంగు

మిత్రవంచన మారయ మైత్రి సప్త
పదకృతోద్భూతి యనియెడుపలుకు వినవె. 102

క. జను లెట్టిది మిత్రవిధం, బని చెప్పదు రట్టిచంద మఖిలము దురో
ధనునందుఁ గలదు నాయెడ, మన మాఱుఱియుండు నా కమందప్రీతిన్. 103

క. జను లెట్టిది శత్రువిధం, బని చెప్పదు రట్టిచంద మారయఁగా దు
ర్జనుఁడ వగునీకు నాయెడ, వినుము కలిగె దీన మనసు విచ్చెం గుటిలా. 104

ఉ. కావున నీకు నప్రియముఁ గౌరవరాజునకుం బ్రియంబునుం
గా విధి మెచ్చ బాహుబలగర్వ మఖర్వము గాఁగ లక్ష్మికిం
జేవయుఁ గీర్తి కున్న తవిజృంభణముం గలుగఁ ముకుందగాం
డీవులఁ దాఁకి గెల్చెదఁ గడిందిమగంటిమి యుల్లసిల్లఁగన్. 105

వ. అని పలికి మఱియును. 106

తే. భండనంబునఁ బార్థుచేఁ బడక నేఁడు, మేలుచే యైతినేనియు మృత్యువునకు
నెన్నఁడును నగపడ నాకు నివ్విధంబు, సందియము లేక చిత్తంబునందుఁ దోఁచె.

చ. వినుతమహాస్త్రములఁ బఱపి విక్రమసంపద నాకుఁ జూపున
ర్జునుభుజలీల కోర్చెద వసుంధరఁ జక్రము గ్రుంగి నారథం
బునకు నవార్య మై యెడరు పుట్టక తక్కిన శల్య చూడుమీ
నను విశిఖావలీవిలసనంబున నాతనియేపు మాపెదన్. 108

వ. నీకు వెఱపింప నయ్యెడుకొలందివారిని వెఱపింపుము కర్ణుండు విక్రమంబునకుం
గీర్తికి నాస్పదం బగుటకు జనియించినవాఁడు గాని భయంబు గొనుటకుం గాదు
కురుపతిసన్నిధి నీవు సారథ్యంబునకుం బూను చుండి పలికికొన్న బాసకతంబున
బ్రదికిపోయి తనిన విని శల్యుం డీయనర్థప్రలాపంబులం బ్రయోజనం బేమి
వినుము కర్ణ కర్ణులు వేవురైనం గిరీటిని గెలువం జాలుదురే యనుటయు నతండు
గినుక నెట్టనైనకన్నుంగవతోడి నవ్వునవ్వుచు నిట్లను ధృతరాష్ట్రసన్నిధి నుత్తమ
ద్విజులగోష్ఠి నఖిలదేశాచారవిదుం డైనవృద్ధబ్రాహ్మణుండు సెప్ప వింటి బా
హ్లీకదేశంబున వారు గోమాంసంబు నంజికొని మద్యపానంబు నేసి నగ్నులై
యసంగతదురాలాపంబులతోఁ దిరుగుదు రని తొడంగి యనేకప్రకారంబుల
బాహ్లీకదేశనిందోపన్యాసంబుసేసె నట్టిబాహ్లీకుల కొడయుండవు తత్కృతంబు
లగుపుణ్యపాపంబున నాఱవపాలు నిన్నుం జేరు నట్లుం గాక వారియనాచారం
బులు వారింపమిం జేసి యాకల్మషంబు లెల్లను నిన్నుం బొందు బాహ్లీకులకంటె
మద్రదేశజాతు లవినీతు లని యార్యులు సెప్పుదురు ని న్నేమి సెప్పం గల దింత
నట్టు నెఱింగి నాలుక యడంచి యుండు మనవుడు నమ్మద్రేశ్వరుండు. 109

క. లావులు [1]రథ్యతిరథసం,ఖ్యావేళం దెలియఁజెప్పెఁ గాదే భీష్మం

1 రథాతిరథసం,ఖ్యా.

డావచనమ్ములు మనమున, భావింపుము క్రోధమేల బలియుండ నీకున్. 110

తే. విడుతు రాప్తుల బంధుల వెలలు గన్న, నమ్ముదురు కులకాంతల నంగదేశ
జనితు లగువారు విభుండ వజ్జనుల [1]కిట్టు, లేలొకో నొడ్లచరితంబు లెన్న నీకు.

క. పరదోషము సెప్పఁగ నే, ర్తురు గా కాత్మీయ మైనదోషంబు మదిం
బరికింపఁగ నధములు నే, ర్తురె తలఁపక యుంటి వలుకతో నుండకుమీ. 112

వ. అని యుల్లసం బొడి మఱియును. 113

ఆ సకలదేశములను సన్మార్గవర్తులుఁ, గలరు దుష్టతతియుఁ గలిగియుండు
మది నెఱుంగ నేర్చుమధ్యస్థు లదియును, నదియు నుగ్గడింతు రెదురు మెచ్చ.

వ. ఒకదేశంబు దాఁ గీడయగుట కలుగునే యట్లుంగాక సదాచారదురాచారంబు లు దైవం బెఱిఁగెడు [2]నీ వనాత్మజ్ఞుండ వూరకుండు మనియె న ట్లయ్యిరువురు వివాదంబునేయుట యాలించి చేరి కౌరవపతి సఖిభావం బుపన్యసించి రాధేయు రాజత్వగౌరవంబు గొనియాడి మద్రవిభుని వారించిన నాసూతనందనుండు నగుచు శల్యు నుద్దేశించి పొద పొద రథమ్ము పో నిమ్ము పో నిమ్మని పలికె నట్లరిగి శల్యుండు సస్మితుం డగుచు వెండియు నర్జును నుగ్గడించి కృష్ణుండు సారథియును గాండీవంబు సాధనంబును నై యప్రతిహతమనోరథుం డగునారథికుతోడం బెనంగ నోపితేని నీవ మాకెల్లను రాజ వమ్మేటిమగనియరదంబు మనమొగ్గ రంబు సొచ్చి చిక్కువఱుచుట గలుగు నని యెఱుంగ నయ్యెడు మన మేమఱక యుండ వలయు నీతోఁచుదుర్నిమిత్తంబు లనుసంధింపుము. 115

శల్యుఁడు కర్ణునితో నప్పుడు దోఁచుశకునంబులు సెప్పుట.

క. వఱిళులు మనచేరువఁ బె, ల్లఱచుట బెబ్బెదురు గాలి యడరుట గ్రద్దల్
తఱి చయి యాడుట వికృతపు, టఱుపులతో రేగి కాకు లఱచుట గంటే. 116

వ. అని వెండియు. 117

ఆ. సిడముకామ సూడు వడఁకెడు మనతేరి, చుట్టు మెఱయఁ గట్టినట్టిచిఱుత
పడగలందుఁ గంకు వెడలెడు మంట లు, గ్రంబు గాఁగ నోపు రణము నేఁడు.

వ. అనియె నప్పుడు రాధేయుండు ధృష్టద్యుమ్నాభిరక్షితం బయినధర్మతనయ వ్యూహంబు గనుంగొని రథికవరులం దగినయెడల నమర్చి తనమోహరం బాయితంబు సేసికొని యురవడింప నమ్మద్రపతి య ట్లెత్తి యాలోకించి. 119

ఉ. అల్లదె యర్జున ధ్వజవిహారము గానఁగ నయ్యెడుం గపీం
ద్రోల్లసనంబునఁ మెఱసి యుద్ధటు లై నత్రిగర్త లేపు శో
భిల్లఁగ వారె యన్నరుని బెట్టుగఁ దాఁకి రతండు నంపవె
న్వెల్లి నిగిడ్చి ముంచె నదె నింగి గుణధ్వని వొంగ వారలన్. 120

ఆ. అనిన గర్ణుఁ డిట్టు లనియె సంశ్లిష్టక, బలముచేతఁ బొదువఁబడి కిరీటి

1 కెల్ల, నొడ్లచరితంబు తెన్న నీ పుచిత మగునె. 2 నీవు నాత్మజ్ఞుండవు.

మేఘుపిహితుఁ డైనమిహిరునిచాడ్పున, వాఁడి లేక యున్న వాఁడు గంఁకు.121

వ. అనుటయు శల్యుండు. 122

చ. వరుణుఁడు నీళ్ల చేఁ జెఱునె వాయుసఖుండు మహేంధనోత్కర
స్ఫురణ నడంగునే నరుఁడు వోరుల నేపఱు కేల కల్గు నె
వ్వరికిని వానిఁ గీడ్పఱుప వచ్చునె గాలిఁ బరాభవింపఁగా
[1]దొరఁగొనినం జలంబుమెయిఁ దోయధి యంతయుఁ ద్రావ వచ్చినన్. 123

ఆ. దేవతలకు నైన దేవేంద్రపుత్రుని, నాహవమున గెలువ నలవి గాదు
మనము గెలుతు మిట్టిమాట లాతనిఁ జేర, జనక యాడి దీన సంతసింపు 124

ఉ. మేరువువోలె నొప్పినసమీరణపుత్రునిపేర్మియుఁ మహో
దారుఁడు ధర్మనందనుఁడు దాత్తతయుఁ విజయానుజస్తు లే
పారఁగ నున్నసొంపును నహంకృతి యేర్పడ ద్రౌపదీసుతు
[2]ల్వీరల మాఱే పొల్పెసఁగులీలయుఁ జూడుము సూతనందనా. 125

వ. పాండవులు ధర్మపరు లెవ్వలన ధర్మంబు గలుగు నవ్వలనికి జయంబు గలుగుట
దప్ప దనుసమయంబున సంశప్తకకులంబుం గనుంగొని మనసైన్యంబును సవ్య
సాచిం జూచి వారిసేనయును గడంగి యొండొంటితోఁ దాఁకిన గంగాయమున
లసంపాతంబుచందంబు దోఁచె నట్టియెడం గురురాజు రాధేయుని మద్రరా
జుం దగురాజులను సాదరావలోకనంబున సంభావించి యి ట్లనియె. 126

ఆ. ఎద్ది ప్రియము సేయు నేపారుశూరుల
చిత్తములకు నది యుదాత్తభంగి
నొదవె మీకు బావమదమునఁ గొనియాడుఁ
డుగ్రశౌర్యమహిమ యుల్లసిల్ల. 127

క. బలు పెసఁగఁ బొండుపుత్రులఁ, బొలియించిన నతులరాజ్యభోగంబును వా
రలచేతం బొలిసిన సు,జ్జ్వలనాకసుఖంబు గలుగు వ్రాలుఁడు పోరన్. 128

వ. అనిన వార లందఱు నుబ్బి సింహనాదంబులు సేయఁ దూర్యనినదంబులు
సెలంగ సైన్యంబులు సంతసంబునం బొదలె నప్పు డశ్వత్థామ రథికజనంబుల
మనంబులం బ్రమదం బెసంగ ని ట్లనియె. 129

క. ఆయుధము విడిచి యుండఁగ, సాయకగురు మీరు సూడఁ జంపినకష్టో
పాయుని ధృష్టద్యుమ్నుని, మాయించియ కాని తోడినమఱు వే నూడ్పన్.

క. కడువడి వడముడియును గ,వ్వడియు నతనిఁ గావఁ బూని వచ్చిరఁజేసిం
జెడుదురు మచ్చాపంబున, వెడలువివిధవిశిఖశిఖలవేఁడిమిచేతన్. 131

చ. అన విని యవ్వరిష్ఠరథికావలి వెల్లుగఁ బొండుపుత్ర యో
ధనులపయిఁ వెసం గవియుదర్పము వార లుదగ్రవృత్తి మా

---

1 దొ ఁగొనిన చలం...ద్రావ వచ్చునే. 2 ల్వీరుల.

రొ్కొనినపుహోగ్రభంగియును ఘోరపులీలల విస్మయం బొన
ర్చె ననిమిషాంతరంగములఁ జెల్లె రణంబు సుదీర్ణరౌద్ర మై. 132

క. జనసంక్షయంబు పె ల్లే, మన వచ్చుం బ్రళయకాల మయ్యెనొ కా కెం
దును నిట్టివి గలవే యని, మనమునఁ దలపోయ వలసె మముబోఁటులకున్.

వ. అట్టియెడ. 134

ఉ. ప్రీతి యెలర్ప వీరుల వరించుటకుం జనుదెంచి యప్సరో
వ్రాతము గంధపుష్పపరివర్షణకేళి యొనర్ప సౌరభం
బాతఱి సంచరించులలితానిలుఁ డెక్కుడు నేసి వీచె సం
జాతనవీనఘర్మజలజాలకసైనికలాలనీయుఁ డై. 135

ఉ. ఆసమయంబునం గురుకులాగ్రణి భీమునిఁ దాఁకె వైరిసం
త్రాసనమత్తవారణకదంబసముద్భటుఁ డై యతండునుం
జేసె రణంబు దత్ప్రిబలసేన దలంకెడునట్లుగా సము
ద్భాసితదుర్ని వార్యబహుబాణవిసారణదారుణోద్ధతిన్. 136

క. పదపడి రాధేయుం డు,న్మదవృత్తిం గవిసె గుణనినాదంబును బె
ట్టిద మగురథనిస్వనముం, జదల నిగుడఁ బొండవాగ్రజస్తుని దెసకున్. 137

వ. ఇట్లు గవిసిన మనసైనికు లిట్లని రివ్విథంబున ధర్మనందనుం గదియ నడరిన
నరుండు వచ్చి యడ్డంబు సొచ్చునపుడు 138

చ. నరునకు సూతసూతికి రణం బగు నేఁ డతి ఘోరభంగి నం
దరయ నితండు గీ టడఁచు నాతని నన్నటు లున్న వాఁడు దు
ర్భరరిపుబాధ దక్కి కురురాజు సుఖత్వముఁ బొందు నిట్టి రం
డరదము నేరి యీతనిమహాస్త్రవిలాసము సూత మేర్పడన్. 139

క. గెలు వెల్లభంగి నితనికిఁ, గలుగు ననుతలంపు వుట్టఁ గా నిపుడు మనం
బుల జనియించు మనోరథ, మలవడుటయుఁ బోర విఱుఁగనయ్యెడునదియున్.

వ. అనుచుఁ గూడుకొని రథకరితురగసమ్మర్దనిర్దళితభూభాగంబు గా నురవడింప రా
ధేయుం డతిభీషణం బగురథంబున. 141

తే. మిగిలి యప్పాండవాగ్రజు మగఁటిమియును
జలముఁ గోల్పుచ్చి తూలఁ బోఁ బలికి మెఱసె
నధిప యతనికి వీఁకమై నడ్డపడఁగఁ
గడఁగు నద్దెస యోధులగర్వ మడఁచి. 142

కర్ణుఁడు ధర్మజుపైఁ గవిసి విజృంభించుట.

వ. అనిన విని సంజ్ఞయునకు ధృతరాష్ట్రుం డిట్లనియెఁ గర్ణుండు దనమొన యొ
ట్లాయితంబు నేసెఁ గొంతేయముఖ్యసైన్యసన్నాహం బెట్టి దతం డతనిం

బొదివినయప్పుడు గవ్వడి యెవ్వలన నుండె నవ్వీరుం డన్నకడ నున్న నాసూత నందనున కట్లు సేయ వశం బగునే వాసవుండు సకలసురగణంబులతోఁ బన్ని యన్నరునిపై వచ్చి ఖాండవంబు గాల్ప కుండఁ గావం జాలెనే బ్రదుకునకాస పడుమగల కతని పూర్కొన వచ్చునే రాధేయునకు వచ్చుంగాక యనుటయు.

తే. ఇట్టు లను సంజయుం డమ్మహీశ్వరునకు
నంగపతిమోహరంబు తెఱంగు ధర్మ
సుతునియొడ్డువిధంబు నర్జునుఁడు వారి
పోరునెడ లేమియును మీఁదిపోరు వినుము. 144

వ. కృపాచార్యుండును గృతవర్మయు మాగధులు వలపట శకునియు నులూకుం డును గుట్టపుదడంబులతో వారికెలనను సంశప్తకగణం బిరువదినాలుగువేలు ముఖ్యరథంబు లగ్గలిక నుల్లసిల్లి దాపటను నీకొడుకులందుఁ గొందఱుకాంభోజ శకయవనసైన్యసమేతంబుగా వారియవులను బహుబలభాసితుం డై దుశ్శాస నుండు వెనుకసుం గతిపయసోదరపరివృతుం డై కురురాజు పిఱుందను నశ్వ త్థామప్రముఖయోధులు గరినికరకృతసన్నాహు లై యన్నరపతి నియోగింప నతనిపజ్జ నిలువ నిజపుత్రులుఁ దనచుట్టునుం గదిసి యెసక మెసఁగుబరవసంబున మెఱయ సూతసూనుండు సేనాముఖంబునకుం దిలకం బై నిలిచి పొలిచె నట్లు మోహరించి మదకలమాతంగంబులతఱచుకతంబున మొయిళ్ల మొత్తంబుల కైవడిం గాఱుకొనుసమైన నురవడి నడపించునాకర్ణునిం గనుంగొని కాంతే యాగ్రజుండు గాండీవి రావించి యి ట్లనియె. 145

ఉ. సూతతనూజుమోహరము సూచితె యెంతయు గట్టి యై సము
ద్యోతితభంగిఁ దోఁచె నది యుక్కునఁ బై పడి యబ్బలంబు ని
ర్ధూతము సేయ కుండఁగ నెదుర్కొని యెమ్మెయి నిల్వరింత మ
న్మీతి విధింపుమా బలుపు నేర్పును దజ్జులు పిచ్చలింపఁగన్. 146

వ. అనుటయు సంక్రందననందనుండు. 147

తే. సారవంత మై కర్ణునిసైన్య మురవ
ణించుఁ గా కేమి దీనికి నృపవరేణ్య
వూని చేయంగవలయుఁ బ్రథానకార్య
మతని సమయించుటయ నాకు నది భరంబె. 148

వ. అనిన విని యమ్మనుజపతి యతని కి ట్లను నట్లైని నీవు రాధేయుని గెలువుము భీమసేనుండు సుయోధనుని నకులుండు వృషసేనుని సహదేవుండు సౌబలుని శతానీకుండు దుశ్శాసనుని సాత్యకి గృతవర్మను ధృష్టద్యుమ్నుండు ద్రోణ పుత్రుని ద్రౌపదేయులు శిఖండియుం దారును దక్కటిథార్తరాష్ట్రులం దల పడువా రేను గృపునితోడం బెనంగెద ననుటయు నట్ల కాక యని యతండు

మున్ను దననిలిచిన నెలవునకుం జను నెడ నయ్యుధిష్ఠిరుపనుపు లెఱుంగు వారలంద ఱకు నెఱింగించె నతండు వలపటివలన సైన్యాగ్రవర్తి యయ్యును వృకోద రుండు వామపార్శ్వవర్తి యయ్యును శైనేయద్రౌపదేయసమేతంబుగా నప్పాం డవాగ్రజుండు మధ్యభాగస్థుం డయ్యు నున్న యమ్మోహారం బాసూతనందను మొనయురవణి సరకుగొనక మార్కొనియె ననవుడు నాంబికేయుండు. 149

మ. నరుఁ డమ్మై విని వచ్చె నన్నరునకు న్సంశ్లిష్టకశ్రేణికి
న్దుర మత్యుద్భటభంగిఁ జెల్లుటయు ము న్నూచించి తీ వయ్యుధి
ష్ఠిరునిం గర్ణుఁడు దాఁకి యోర్చె ననియుం జెప్పంగ వింటిక రణం
బరయం జిత్రము సెప్పు మత్తెఱఁగు సువ్యక్తంబుగా సంజయా. 150

వ. అని యడిగిన సంజయుం డమ్మానవపతి కి ట్లను నట్లు ధర్మజుండు సెప్పిన కానియయ్యిరువాఁగుం గదిసినప్పు డన్నియమంబు నడవక [1]కయ్యంపుటొచి త్యంబున నొండుదెఱంగు సెల్లె నది యెటేఁగించెద నవధరింపు మవ్విధంబున మొనలు రెండును నొండొంటిం దార్కొనుసమయంబున సవ్యసాచి గర్ణు నడ చుచక్కటికి నడరం గడంగినఁ గ్రాలుకపికేతనంబు గనుంగొని తెంపుపెంపునఁ బొంపిరివోవుచుఁ ద్రిగర్తాదిసంశ్లిష్తకులు సరభసంబుగా నడ్డపడి పైకొని తఱిమి పొంగినపయోనిధిం బోలిన నబ్బలియుండు సెలియలికట్టం బోలి నిలువరించి మాతంగప్రముఖసేనాంగసకలాంగశకలంబుల నిలాతలంబు గప్పు చుండ నొం డొండ వేర్చి యాబలం బాబలమర్దననందనునరదంబు ముంచికొనిన నవ్వీ రుండు విజృంభితవిక్రముండై బడబాగ్నికీలాకలాపంబుచందం బగుసాయకనికా యంబు నిగిడించుచు నెక్కుడుమదంబున నమ్మోఘకలం ద్రెక్కొను చుండఁ దత్ప్రకారం బాలోకించి రాధేయునకు శల్యుండు. 151

ఉ. అల్లదె యర్జునధ్వజవిహారము గానఁగ నయ్యెడుం గపీం
ద్రోల్లసనంబునఁ మెఱసి యుద్భటు లైనత్రిగర్త లేపు శో
భిల్లఁగ వారె యన్నరుని బెట్టుగఁ దాఁకి రతండు నంపఁ బె
న్వెల్లి నిగిడ్చి ముంచె నదె నింగి గుణధ్వని వొంగ వారలన్. 152

వ. అని చెప్పిచూపఁ బదంపడి భారద్వాజపుత్రునిబరవసంపుమాటల నాటోపంబు మిగిలి మనరథికులు గవిసిన దారుణరణం బయ్యె ననియాకర్ణించి తది యేర్పడ వినుము వివరించెద. 153

సీ. కృపుఁడు సౌబలుఁడును గృతవర్మయును నలిఁ
జెలఁగుమూఁకలతోడ బెలుచఁ గవిసి
కాశ కైకయ మాత్స్య కోసల పాండ్యాది
బలములఁ దాఁకి రగ్గలిక మెఱయ

---

1 కయ్యంపుటొచితంబున.

నారెండువాఁగుల నాయుధంబులొడ
మంటలుఁ బొళ్లును మింటఁ బుడమిఁ
జూడ నక్కజముగ శోణితధామము
ప్రచురధూళితిమిరముల నడఁప
తే. భగ్నరథములు నిపతితేభములు నిహత
హయములును మృతభటులును రయమునకు వి
ఘూత మొనరింప నున్మదగమనభంగు
లందు బలుపెర వొలయఁ బోరాడి రధిప. 154
వ. ఆలోన. 155

కర్ణుఁడు పాంచాలకుమారుల నసేకులం జంపుట.

ఉ. మేలిమదావళంబులును మేటిహయంబులుఁ దమ్ముపిండు నా
భీలతఁ జుట్టి రాఁగ రథబృందముతోఁ గురురాజు కర్ణుదో
ర్లీలకుఁ దోడ్పడం గడఁగె రేణు వుదీర్ణముగా నతండు పాం
చాలబలంబుపై నడరె శౌర్యసముద్భటబాహువీర్యుఁ డై. 156
వ. అబ్బలంబునకు బాసట యై చేదిసైన్యంబును బెనుఁబ్రా పై పాండవానీకంబు
నుం దఱిమినఁ బెఱిగినదర్పంబునం బ్రదీప్తుం డయి యక్కర్ణుం డాగట్టిమూఁ
కలం దఱిసి మెఱుంగువాలమ్ములు వఱప నవి పీనుంగుపెంట లగుచుండ నుఱక
యుక్కునం బొదివినబలుమగలకుం గీర్తియు స్వర్గంబును నొసంగి తమవారి
కంపెఁ బ్రమోదభరితులం జేయుచు సాయకాసారంబులు వరఁగించుచు బవ
విధరథప్రచారంబు లుల్లసిల్ల నానేనలును గృపకృతవర్మాదియోధబృందంబు
లతోఁ బెనంగుమొనలును నొక్కటిగాఁ గలంచి యందు శోణితజలంబును
మాంసమజ్జాస్థిపక్కకర్దమంబులను బతితాతపత్రహంసంబులనుం బొలుచు
నట్టినదీప్రవాహంబులు వఱపె ననుటయు ధృతరాష్ట్రుండు ధర్మనందనుం
గర్ణుండు గదియునప్పు డతని కక్కడ నడ్డపడుట కెవ్వరు గడంగి రిక్కడ నితనికిఁ
దోడ్పడ నెవ్వారు గలిగి రనుటయు సంజయుం డవ్విభున కిట్లనియె. 157
తే. ఇవ్విధంబున సేనల క్రొవ్వడంచి
సూతసూనుండు ధర్మజుకేతనంబు
దెసకు నడర ధృష్టద్యుమ్నుఁ డెసక మెసఁగ
బంధులును దాను వడి నడ్డపడియె నధిప. 158
క. వారలఁ గడచి ప్రభద్రకు, లారాధేయుపయిఁ గవియ నాతండు మహో
దారుల నేడ్వుర భద్రా, కారుల నారాచసప్తకంబునఁ గూల్చెన్. 159
క. కని పాంచాలురు గోపం, బును దర్పము నెఱయ మెఱయుఁ బొదివిన రాధా

1 రొఱమంటలుఁ బొగలును. 2 ధారలు.

తనయుం డిరునదియేవురఁ, దునిమె నిరువదేనువెడఁదతూపులఁ బెలుచన్. 160

క. వెండియు నేపునఁ బైకొని, చండశరప్రకరములు వెసం గురియఁగ సు
ద్దండతఁ బొంచాలురఁ గ,ర్ణుం డేవురఁ జంపె నైదు క్రూరా స్త్రములన్. 161

వ. ఇట్లు భానుదేవ చిత్రసేన సేనాబిందు తపన శూరసేనులం గీటడంచి యాటో పదీపితుం డయి చక్రరక్షకు లగుసుషేణసత్యసేనులు వెనుక బలసి వచ్చువృష సేనుండు నిష్ణువ్వురుగొడుకులుఁ గడిమి రూఢి కెక్కం దనకు రణక్రీడకుం దో డుపడియెడునుల్లాసంబున నుల్లంబు పల్లవింపం బొండవబలంబులం గలంచున య్యంగపతిమీఁద ధృష్టద్యుమ్న శిఖండి జనమేజయప్రముఖపాంచాలకుమా రులును సాత్యకినకులసహదేవద్రౌపదేయులును గేకయమాత్స్యయోధవీరవ్రా తంబును భీమసేనపురస్సరంబుగాఁ దోలెంచిన బహుళజలధరంబులు ధరణీధ రంబుపయిం గురియు వెనుసోనచందంబు దోఁప వివిధాస్త్రశస్త్రంబు లతనిపయిం దొరఁగింపం గనుంగొని కౌరవేశ్వరుండు దుశ్శాసనశకునితదీయతనయులు దన కెలంకులం దఱుమం గరిఘటలతోడం గడంగి యప్పడముడిని మార్కొని.

క. తానును వారును దూపుల, వాన పయిం గురియ నతఁడు వారించి గళ
ద్దానాంబులోలమధుకర, మైనగజవ్రజముఁ బటుశరాస్త్రులఁ బొదివెన్. 163

క. పొదివెడునప్పుడు శౌర్యో,న్మదుఁ డగునయ్యనిలతనయు మార్గణములు బె
ట్టిదముగఁ గవియుడు నోటఁ, దెదురుప లేరైరి కురుకులేంద్రుఁడు వారున్.

మ. బలుగాలిక్ నలుదిక్కులం జెదరునభ్రశ్రేణిమాడ్కిక్ సము
జ్జ్వలసూర్యాంశులచేత విచ్చునిబిడధ్వాంతంబుచందంబుఁ జూ
డ్కులకుం దోఁచెఁ బ్రచండసంగరపటిష్ఠుం డైనయాభీముతూ
పులమొత్తం బడరం గరిప్రకర ముద్భూతార్తి యై తూలినన్. 165

వ. అట్టియెడం గృపప్రముఖరథికులు రాధానందనభవన్నందనులకుం దలకడచి పన
నందనుపార్శ్వంబులం దఱుము ధృష్టద్యుమ్నాదియోధులం దలపడిరి దుశ్శా
సనప్రభృతులును వారిం గూడికొనిరి కర్ణనందను లక్కుమ్మారమర్దనుం డాకి
రందు సుషేణుండు. 166

క. ఖరభల్లంబున నాతని, శరాసనము ద్రుంచి నారసములు రయముమై
నురమున నేడు సొనిపి నిష్ఠురనినదం బెసఁగ నార్చె సురలు నుతింపన్. 167

భీమసేనుఁడు కర్ణనందనుఁ డగుసత్యసేనుం జంపి విజృంభించుట.

సీ. కనలి యొండొకవిల్లు గొని కీచకాంతకుఁ డక్కుమారునిచాపయష్టి విఱుగ
నేసి మై బల్దూపు లీరేడు నాటించి తన్నష్టు దొడరురాధాతనూజు
నుబ్బు వాలమ్ములు డెబ్బదిమూఁట వారించి తత్సుతుఁడు దోర్శీల మెఱయఁ
జేరిన నాసత్యసేనురథ్యంబుల సూతుఁ గార్ముకమును గేతనంబు

తే. నేడు తూపులఁ దునుమాడి యేచి మూఁడు
నారసము లంగమునఁ గ్రుచ్చి నాళమునకు
వికసితాంభోరుహాముఁ బొపు వెరవు దోఁపఁ
దునిమె వెసఁ గత్తివాతియమ్మున శిరంబు. 168

వ. తునిమి దోస్సారంబు దుర్వారంబుగా నుక్కునం తక్కటిరథికజనంబులయి నడరి [1]కృపకృతవర్మాదిరథికవరులకోదండంబులు దుండంబులు నేసి వారిం గ్రూర మార్గణంబుల మర్దించి దుశ్శాసనుని సాయకత్రయంబునను సొబలునిఁ దద్ధ్వ గుణబాణంబులను స్రుక్కించి యులూకుని నతనితమ్ముని నొక్కుమ్మడి విరథులం గావించి కర్ణకోడుకుం గని యోరిసుమేణా పొలిసితి పొమ్మనుచు బలునారసంబు నిగిడించిన నది నడుమన కర్ణుండు నఱకి మెఱుంగుటమ్ములు మూఁడు మేనం బఱప నుఱక మఱియు నట్టిమార్గణం బక్కుమారు నుపలక్షించి యేసిన నా సూతనందనుం డదియునుం ద్రుంచి యవ్వడముడిమీఁదఁ ద్రిసప్తతితీవ్రప్రహరం బులు వరఁగించె నప్పుడు నకులుండు గవిసిన. 169

ఆ. చిత్రచాపముక్తశితశరపంచకా, హతశరీరుఁ జేసె నాసుమేణుఁ
డేచి నకులుఁ డతని నిరువదియమ్ముల, నొంచి కర్ణుమనము నొవ్వ నార్చె. 170

చ. అలిగి సుమేణుఁ డెంతయు రయంబునఁ దొమ్మిది దొడ్డవాఁడితూ
పులు మెయిఁ జొన్ని విల్ దునిమి పొంగిన నొండొకదీప్తచాప మ
గ్గలిక దలిర్ప నెత్తి వెసఁ గార్ముకదండము ద్రుంచి నొంచె దో
ర్బలవిభవం బుదాత్తముగఁ బార్థనితమ్ముఁడు సూతు నాతనిన్. 171

ఆ. అన్యచాపలసితహస్తుఁ డై కడఁగి సుమేణుఁ డతని షష్టిబాణగాఢ
నిహతదేహుఁ జేసె సహదేవుఁ డడరిన, మేటితూపు లేదు మేనఁ గ్రుచ్చె. 172

క. అయ్యిరువుర యబ్బాలుని, కయ్య మమరఁ దైత్యరణముకరణి మహోగ్రం
బయ్యె వృషసేనుఁ డత్తఱి, నియ్యని సాత్యకి నెదిర్చె నిషుచయ మడరన్. 173

సీ. సాత్యకి వృషసేను సప్తసప్తతిమార్గణంబులఁ బొదివి బాణత్రయంబు
సూతుమైఁ బఱపిన నాతఁ డాతని పెనుఁ[2]గడఁతవాలికయమ్ము గాఁడ నేయఁ
గోపించి మూఁడుబల్దూపుల సారథి నొకభల్లమున విల్లు నుజ్జ్వలాస్త్ర
సప్తకనిహతి నశ్వంబుల నేకకాండస్ఫార్తిఁ గేతుదండంబుఁ దునిమి

ఆ. శినిపరుండు వఱిమున మూఁడుశరములు, నాట సొగసి కర్ణనందనుండు
దెలిసి కనలి వాలు బలుకయుఁ గొని తేరు, [3]డిగ్గ నవియ నతఁడు నుగ్గుసేసె.

వ. ఇవ్విధంబున విరథుండును నిరాయుధుండును నగునక్కుమారుం గనుంగొని దుశ్శాసనుండు రయంబున నెయిది నిజరథంబుమీఁదికిం దిగిచికొని తొలంగం గొనిపోయిన నతండు వేఱొక్కయరదం బెక్కి యెప్పటియట్ల తండ్రితేరివెనుక

1 కృపకృతవర్మలోదం. 2 గణంత వాలమ్మున. 3 డిగ్గి కవియ నవియు నుగ్గు.

వ ర్తించె నయ్యంగపతి దొమ్మిదియమ్ము లడరించి శై నేయసూతాశ్వచాపంబులు
రూపడంచి యతనిఫాలమ్మున మూఁడువాలికయమ్ములు నాటించె నాసత్యక
నందనుం డన్యస్యందనారూఢుం డయి కవిసి కర్ణునకుఁ దోడుపడుబలంబులం
గలంచి యతనితనువున నేడునారసంబులు నిగిడించెఁ గూడికొని శతానీకుం
డన్ని యశరంబు లేసె నప్పు డురవడించి తక్కటి ద్రౌపదేయులు డెబ్బదిమూఁడును
ధృష్టద్యుమ్నుండును శిఖండియుం బదిపదియు భీమసేనుం డఱువదినాల్గును
సహదేవుం డేడును నకులుండు ముప్పదియును యుయుధానుం డేడును బొండ
వాగ్రజుండు నూఱును బాణంబు లాసూతపుత్రుపయిం గుప్పించి నొప్పించిన.

క. ముదమున నతఁ డందఱఁ బది, పదితూపుల నే పడంచి బహువిధగతులం
దదనీకంబునఁ దే రొ,ప్పిదముగ వడి సంచరింపఁ బెద్దయు మెఱసెన్. 176

శా. శై నేయుండును భీమసేనుఁడును ధృష్టద్యుమ్నుఁడున్ ద్రౌపదీ
సూనుల్ మున్నడరంగఁ గిట్టి విశిఖస్తోమంబు లొక్కుమ్మడిన్
మేనం గ్రువ్వ శిఖండియున్ భుజబలోన్మేషంబు సూపన్ వెసం
దా నయ్యోధుల సూతసూతి [1]విరథత్వస్తబ్ధులం జేసినన్. 177

ఉ. వియచ్చరులు వెఱఁ గందిరి వెండియు నవ్వీరుండు వారల నందఱ నస్త్రధారలం
బొదువుచు నేడ్తెఱుం బెఱవారిని బాణాంధకారంబున గప్పినం ద్రిప్పికొని
యును దొలంగియుఁ దెరలియు మరలియు నారథికసంఘంబు దైన్యంబు
నొందె నంత ధర్మనందనుని బాధింపఁ [2]దలం పెయ్యిన. 178

క. ఆరాధేయుం డాతని, పైరయమునఁ గవియు ఘోరభంగిఁ గని మహో
దారంబుగఁ జేదిబలము, బోరన నెడసొచ్చెఁ దూర్యములు మొరయంగన్. 179

ఉ. సూతతనూజుఁ డబ్బలము సొచ్చి శతత్రయయోధవీరులం
జేతులతీఁట వో నుఱుము నేసి విశృంఖలదర్పదుర్దమం
బై తఱుమంగఁ గల్పితరథాక్రమ మొప్పఁగ వచ్చి ధర్మజుం
బ్రీతునిఁ జేయుచుం గడిమిఁ బేర్చిరి సాత్యకియున్ శిఖండిఁయున్. 180

క. వారికిఁ దోడ్పడి యక్కడి,వీరులు గొందఱు గడంగి వివిధోగ్రశరా
సారము లంగాధీశ్వరు, పైరయమునఁ గురిసి రుగ్రభంగిఁ జెలఁగుచున్. 181

క. కురుపతి యోధులును స,త్వరు లై యారథికవరులఁ దాఁకి భుజావి
స్ఫురణము సూపిన నద్భుత, కర మయ్యెఁ దదవసరంబు కయ్యం బధిపా. 182

వ. ఆసంకులసమరంబునందు. 183

శా. బాణజ్వాలలు పెట్టు పర్వ గగనప్రక్షోభణజ్యాలతా
క్వాణస్ఫూర్తి ఘటచ్ఛటారవముగాఁ గర్ణోగ్రదావాగ్ని య
క్షీణోద్యత్ప్రతి వైరిసైన్యవనభస్మీభావనిర్వాహపా

---

1 విరథధ్వస్తాంగులం. 2 దలఁపెత్తిన.

రీణం బై వెలుఁగొందె నిర్జరులు వర్ణింపంగ నే ముబ్బఁగన్. 184

వ. అమ్మహోగ్రవిజృంభణంబున. 185

క. ఆటోప [1]మడఁగి యచ్చటి, మేటిమగలు వీచ్చవడిరి మెయిగలి గర్వం
డేటలవికిఁ గవిసె ధను,ర్జ్యాటంకృతి సెలఁగఁ బాండవాగ్రజుఁ బెలుచన్. 186

వ. ఇత్తెఱంగునం గవిసిన నతనిమీఁద నమ్మేదినీనాయకుండు సాయకజాలంబులు వరఁగించిన నతం డుఱక యతిరయంబున నవి వారించి. 187

సీ. నవ్వుచుఁ జాపంబు నడిమికిఁ ద్రుంచి మైమఱువుఁ దొంబదిశితమార్గణముల
భేదింప రత్నప్రభాదీప్త మగునది సౌదామనీచారుజలద మంబు
జాప్తునితనువున కడ్డ మై యుండి వాతాహతం బై పాయునట్లువోలెఁ
బడుటయు మణిమయాభరణసుందర మైనయతనిగాత్రము సతాంబరంబుఁ

తే. బోలి యప్పుడ యాసూతపుత్రుచేత, రక్తమయ మైనపల్లవోద్రిక్తకల్ప
తరువుచందంబు నొందె నతండు రాజ, ధర్మ మూఁది చలింప కదల్చె నధిప. 188

వ. ఇ ట్లదల్చుచు. 189

క. చదల మెఱుంగులు పర్వం, గొదమపిడుగునట్ల నిగుడఁ గుంతీసుతుఁ డు
బ్బు దలిర్ప శ క్తి వైచిన, నది కర్ణుఁడు స ప్తభల్లహతి నెడఁ దునిమెన్. 190

సీ. పాండవాగ్రజుఁడు దర్పంబును వేగంబు నొప్ప నవ్వీరునియురమునందుఁ
గరముల ఘాలభాగంబున నాల్గుతోమరములు సొనిపి నెత్తురులు వఱపి
యార్చినఁ బెర్చినయగ్గలికంబున నాసూతనందనుఁ డతనిసూతుఁ
జంపి కేతువుఁ ద్రుంచి శాతశరంబుల నంగంబు నొప్పించె నపుడు సాత్య

తే. కియు శిఖండియు నెడ సొచ్చి రయము బలువు
మెఱయ రాధాతనూజునిమేన నమ్ము
లొక్క మొగి నింప నయ్యోధుఁ డుఱుక వారి
విరథులుగఁ జేసి విండులు విఱుగ నేసి. 191

క. తనువులఁ బటుబాణంబులు, నినిచి వెగడుపఱచి కడచి నిరతిశయరయం
బునఁ గదిసి ధర్మనందను, ననేకసాయకపరిక్షతాంగుం జేసెన్. 192

వ. ఇవ్విధంబున రాధేయుండు నొప్పించినం దదీయసంరంభంబు సైరింపం జాలక యమ్మహీపతి హతసారథికం బగురథంబు దొలంగం దోలుకొని పోయినం దోడన తవిలి నిలువరించి హాసభాసితుం 'డగుచు నయ్యంగపతి యతనితో ని ట్లనియె.

కర్ణుండు ధర్మరాజు నొప్పించి యవమానించుట.

సీ. క్షత్రియకులమున జన్మించి యిది ధర్మ మిది యధర్మం బని యెల్ల నెఱిఁగి
నట్టిసి [2]కిట్టిమహాహవమునఁ బ్రాణములు డాఁచికొన శాత్రవులకుఁ దొలఁగి
పోవుట దగునె నీబుద్ధి గానఁగ నయ్యె నృపనీతి యెఱుఁగవు నీవు బ్రాహ్మ

1 మడిగి యక్కఁడి. 2 కిట్లు మహా.

ణాచారవేదివి యాగాధ్యయనముల వర్తింపు కయ్యంబు వలవ దుడుగు
తే. మింక ననుబోఁటిఁ దొడరిన నింతకంఁటె, నెడరు వాటిల్లు వేగ పో మ్మింటికడకు
హరియుఁ బార్థుఁడు నున్నెడకైన నరుగు, మేను దెగ నీదుప్రాణాన కింత నిజము
వ. అని పలికి గొంతివచనంబులు మనంబున నునికిం జేసి వధియింప నొల్లనివాఁ డై
యప్పాండవాగ్రజు విడిచి యాపురుషస త్తముండు తదీయసేనాసముదయంబు
నానాస్త్రనిహతంబు సేసె లజ్జాకులమానసుం డగునమ్మానవపతియును దత్ప్ర
దేశంబున నిలువక తో లంగి పోయెం బోవుటయు. 195
క. విను మతనియోధజనములు, మొనయుఁ దిరిగె నట్లు సమరమున విముఖం బై
చనునబ్బలముం గని వెను,కొనియెం గర్ణుండు నీదుకొడుకులుఁ దానున్. 196
క. పటుసింహనాదతూర్యో,త్కటరవగుణనిస్వనములు గలసి యఖిలది
క్తటదారణకేలిసము,ద్భటము లగుచుఁ గురుబలమునఁ బరఁగె నరేంద్రా. 197
ఉ. ఇమ్మెయి సూతనందనునియే డ్తెఱ కోడినయోధవీరసం
ఘమ్ములఁ బాండవాగ్రజుఁడు గన్గొని వేర్కొని వేరెలుంగునం
గ్రమ్మఱు దెంచుకౌరవనికాయముగర్వ మడంపుఁ డన్న ధై
ర్య మ్మిగురొ త్త వే తిరిగి రారథికుల్ మరలెఁ బలంబులున్. 198
వ. ఇవ్విధంబున వృకోదరపురస్సరంబుగాఁ బాండవబలంబులు మార్కొనిన మన
మూఁకలుం గూడికొని తిరం బై త్రోచి తలపడుటయు నయ్యిరువాఁగునందు.
మ. కరిబృందంబులు డ్రెళ్లిఁ బెల్లుగఁ దురంగస్తోమముల్ పెక్కు గూ
లె రథానీకము లగ్గలంబు గెడసెఁ లెక్కింప బె ళ్ళైనకా
ల్వురమొ త్తంబులు రూపడంగె సిడము ల్నుగ్గయ్యె నన్నేల నె
త్తురువెల్లిఁ మునిఁగెఁ మరుత్ఖచరపంక్తుల్ వెక్కసం బందఁగన్. 200
వ. అట్టిసందడిగయ్యంబున భీమసేనుండును శై నేయుండును బెట్టిదంపుటురవడిం
గవిసిన ధృష్టద్యుమ్నా దిరథిక ప్రకరంబును బరవసంబు సేయం గురుబలంబు వెఱ
చఱచి పఱచినఁ గర్ణుం డదల్చి కరతలం బె త్తి నిలు నిలు మనిపలికిన నమ్మోహా
రంబు నిలువదయ్యె నవష్టంభవిజృంభితుం డై నయాసూతసూనుండు వెండియుం
గౌరవుల [1]వేఱువేఱ పురికొల్పి మరల్చిన నమ్మొనయును మొగకట్టి నిలిచె నంతం
బవమానసూనుం దాను మార్కొన నగ్గలించె నతం డతని నాలోకించి యంతకు
మున్న శ్రుతకీ ర్తిస్యందనం బెక్కి యున్నతమయన్న వలను సాత్యకి ధృష్టద్యు
మ్ను లకుం జూపి వారలతో ని ట్లనియె. 201
ఉ. ఈతఁడు దుర్దశం బొరసె నేను గసుంగొనఁ గర్ణుఁ డేచి దు
ర్నీతిపరుఁ సుయోధనునిఁ బ్రీతునిఁ జేయుటకై కడంగె మీ
చేలికి నిచ్చి [2]యి ట్లురువు సేసెద నిన్నరనాథు నాకు నా

1 పేరువాటి. 2 యిల్ల డమ; యి ట్లెరవు.

సూతతనూభవుఁ సమయఁ జూడక పోదు విషాద మెమ్మెయిన్. 202

క. ఏ నొండె నతనిచే నా, చే నొండె నతండు దెగుట సిద్ధముగ మదిం
బూని కడంగెద మీ రీ, భూనాథునిఁ గాచికొనియ పోరు నడపుఁడీ. 203

చ అని పటుసింహనాదమున నంబరముం బగిలించి తేరు క
ర్ణునిదెసఁ బోవ నిచ్చినఁ గనుంగొని శల్యుఁడు కర్ణుతోడ ని
ట్లను మనమీఁద వచ్చుననినిలాత్మజుఁ జూచితె యంతరంగ మే
ర్పునలుక కామిషం [1]బిడఁగఁ జూచినచందము గాన నయ్యెడున్. 204

చ. అలిగిన మూఁడులోకముల నైనను జీరికిఁ జేకొనం డితం
డలఘుపరాక్రమస్ఫురణుఁ డర్జునసూనుఁడు నాత్మపుత్రుఁడుం
బొలిసిర కాని కోపమునఁ బొంగఁడు [2]నాఁడును నాఁడు నింత దో
ర్బలమును శౌర్యసారమునుఁ దిరం బయి చూపఱు మెచ్చఁ జూపుమీ. 205

చ. అనవుడు భీముఁ జూచి యతఁ డాతని కిట్లను నట్టివాఁడ కా
కనిలజుఁ డల్పుఁ డెట్లు సమరాగ్రమునఁ భవదుక్తియట్ల [3]యిం
తను వగునే కిరీటిఁ దెగటార్పఁగ నీతని నొంపఁ జంపఁ దాఁ
గని వెస వచ్చునాతఁ డధికం బగుమద్బల మిప్డు సూడుమీ 206

చ. తర మిడి చంపెఁ గీచకశతంబు నితం డది యేల యొల్లెడఁ
బిరు దనఁగా బలాఢ్యుఁ డనఁ బెద్దయుఁ బేర్చినవాఁ డగుఁ బృథో
దరుఁ డటు లైన నీతనిమదం బడఁగించుట లీల నాకు నీ
వరదము సమ్ముఖంబుగ రయంబునఁ బోవఁగ నిమ్ము భూవరా. 207

ఉ. నావుడుఁ దేరు మద్రనరనాథుఁడు భీముని దిక్కుఁదగ్గ తం
బోవఁగ నిచ్చెఁ దూర్యరవముల్ సెలఁగెఁ దివి పిక్కటిల్ల న
ప్పావని నవ్వుచుఁ బలమువాయ వడం గడు బెట్టు గిట్టినం
జేవ దలిర్ప నారథికసింహుఁడు గర్ణుఁడు గప్పెఁ దూపులన్. 208

వ. కప్పి యాలోన. 209

క. వెస నతనియురము బలునా, రసమున నొంచుటయు నతఁడు రాధేయతను
ప్రసరన్నవనారాచో, ల్లసితుం డై మెఱసెఁ గురుబలంబు దలంకన్. 210

ఉ. సూతతనూభవుం డనిలసూనునిచాపము ద్రుంచి యేచి యు
ద్యోతితమార్గణంబు మెయి నుచ్చి చనఁ నిగిడింప నొండువి
ల్లాతఁడు ధైర్యసారము రయంబును జూపఱు మెచ్చ నెత్తి సం
స్ఫీతశరోత్కరం బతనిపేరుర మాడఁగ నేసి యార్చినన్. 211

తే ఈడఁబోక రాధాసుతుఁ డేసె నిరువ, దేసునా ంచములు పవమానతనయు
కత్తళము దూఱి యంగంబు గాఁడి పాఱి, నిలువ కటచని మేదినీతలముసొరఁగ.

---

1 బడుగఁ. 2 నాఁడు నితండు నింత. 3 యిం,తనఁ దగునే.

మ. అలుకం గెంపు గనుంగవం గదురఁ గా నప్పాండవుం డేసినం
గులిశంబో యనఁ బ్రజ్వరిల్లి నిగిడెఁ ఘోరంపుభల్లం బుర
స్థ్సలి భేదిల్లఁగఁ దేరిమీఁదఁ బడి మూర్ఛం బొంది కర్ణుండు ని
శ్చలతం జచ్చినయట్టులుండె వెఱఁ దత్సైన్యంబుఁ దూలెం గడున్. 213

భీముండు కర్ణుని మూర్ఛిల్లుం జేసి నాలుక గోయం బూనుట.

వ. అప్పు డయ్యనిలతనయుండు దనయరదంబు గదియం దెచ్చి యా సూతనంద
నుం గనుంగొని యిన్నిచునాలుక గోసెద ననుచుం గట్టినయలుఁగు వెఱికి
యతనియరదంబుమీఁది కరుగ నుత్సహించినం జూచి మద్రవిభుండు వారించి
యిది మూర్ఛ గాని మరణంబు గా దీయవస్థ నాలుక గోసినం జచ్చు నితనిం
జంపుటకుఁ బార్థుండు ప్రతిన పట్టినవాఁడు నీవు సంపిన నతండు సెవ్వగం
బొందు ననిన విని యవ్వీరుండు వీఁ డిప్పుడు పాండవాగ్రజుని బాధించినం
గ్రోధాంధుండ నై యది మఱచితిం గాని చావు గామియు నిట్టియెడ నాలుక
[1]గోయం దడవఁ జచ్చుటయు నెఱుంగుదు ని త్తెఱంగు నీవు దలంపించి లెస్స
చేసి తిద్దురాత్ముండు సభలోన నసభ్యంబు లగుమాటలు ద్రౌపది నుద్దేశించి
యాడిన నుద్దీపించినకోపం బజాతశత్రునకుఁ బ్రియంబుగా నడంచికొని యుం
డితి నేఁడు తద్వైదన వెలార్పం జూచితి నట్ల చేసితినేని మానధనుం డైన
ధనంజయుండు దనచేసినపూనిక నెఱపంగానక మనంబునం [2]గుంది మడియుఁ
గృష్ణయుధిష్ఠిరులు నాతనితోడివార యింతప్రమాదంబు నీవు గలిమిం దెలిసితి
మే లయ్యె మాతులా నీయాజ్ఞ యుల్లంఘింప ననిపలికి నిలిచె శల్యుండును
సంతసిల్లి తేరు దొలంగించె ననుటయు నాంబికేయుండు సంజయున కిట్లనియె.

క. పాండవుల నాజి నోర్చు నితం డని మీరాజు సూతతనయునిఁ బొగడుఁ
గం డడఁచె భీముఁ డిట్టిమ,గంఁడుఁ గలఁడె పిదప నెట్లు గయ్యను సెల్లెన్. 215

భీముఁడు శ్రుతవర్మాదికురుకుమారులఁ బెక్కండ్రఁ జంపుట.

వ. అనవుడు సంజయుం డాంబికేయున కిట్లను నట్లు బాధితుం డయినరాధేయుం
గనుంగొని కురుపతి దమ్ములతో భీమసేనుచేత సూతసూనుండు గడు నొచ్చెం
గావలయు వేగం బెయిదుఁ డనుటయు శ్రుతవర్మాదికుమారులు గొందఱు పటు
గతిం గవిసి యకొంతేయుం జుట్టు ముట్టిన నతండుఁ దదనుచరుల నేనూట
యేఁబండ్రువీరరథికులం బిలుకునూర్చి శ్రుతవర్మశిరంబు భల్లంబునం ద్రుంచిన
నది ముఖకాంతి మెఱయం జంద్రమండలంబు మహిం గెఱఁగు తెఱంగు దోఁపం
బడియెఁ బటుబాణద్వయంబున వికటుని సమునిఁ బెట్టేసిన బెడిదంపుగాలిం దూలు
తరువులకరణి ధరణిం ద్రెళ్లిరి తదనంతరంబ తీవ్రనారాచంబునఁ గ్రాథుం కూ
ల్చి నందోపనందుల నొక్కపెట్ట పెక్కమ్ములంబొరిపుచ్చెనిట్ల నీకొడుకులార్వురుం

1 గోయ రామియు, నెఱుంగుదు. 2 గుందు మడియుఁ.

దెగినఁ దక్కటివారు విచ్చి వైన్యంబు నొందిన సైన్యంబు గలంగె నంతకుఁ
దెప్పిలి యెప్పటిబరవసంబు శోభిల్లం గర్ణుండు గడంగి డగ్గలి. 216

చ అనిలజుమీఁద నేయ నతఁ డాశరముల్ దునుమాడి సప్తకాం
డనిహతుఁ జేసె నాతని దృఢప్రదరంబులఁ గప్పె నాతఁడున్
వినుము సముజ్జ్వలప్రదరవిద్ధునిఁ గా నొనరించి యమ్మరు
త్తనయుఁడు వేర్చి యార్వ వసుధావర యారథికుం డుదగ్రుఁ డై. 217

మ. పదిబాణంబులు నొంచి విల్లు దునుమం బ్రస్ఫీతదీప్తజ్వాల
ద్గద వైచెం బవనాత్మజుం డది యొడ్డ ఖండించె నవ్వీరుఁ డు
న్మదుఁ డై పాండవుఁ డొండువిల్లు గొని నానాకంకపత్త్రంబులం
బొదువం గర్ణుఁడు నొంచెఁ దత్తను వతిస్ఫూర్జద్దశాస్త్రంబులన్. 218

వ. దానం గోపించి. 219

చ. పటుతర మైననారసము పాండుసృపాత్మజుఁ డుగ్రుఁ డై యుర
స్తటమున బెట్టు గ్రన్నన సుగతం బయి వీఁపున నుచ్చి పోవ ను
త్కటధరణీప్రకంపచలితం బగుశైలముఁ బోలి తాల్మి మి
క్కుటముగ రోషరంజితముఖుం డయి కర్ణుఁడు ఘూర్ణితాకృతిన్. 220

చ. రయమునఁ బంచవింశతిశరంబులు మేన నిగిడ్చి భల్లసం
చయహతి విల్లు సక్కడఁచి సస్మితవక్త్రసహస్రపత్త్రల
క్ష్మీ యతిశయిల్ల రథ్యములఁ జెండిన మారుతి యేచి విస్ఫుర
ద్భయదగదారుచిస్ఫురితబాహువిలాసవిభాసమానుఁ డై. 221

వ. అరదంబు డిగ్గ నుఱికి కర్ణునిదెసం గవియం గురుపతి సేనం గలయేసుంగులం
బదియేడింటిం బురికొల్పిన నవి దివాకరుఁ బొదువునంబుదంబులచందంబున
నాజెట్టిమగనిం గిట్టిన నతండు బోదులతోడం గూడ నగ్గజంబులం జదుపుట
యు సౌబలునిఘోటకంబు లాటోపంబున మూఁడువే లొక్కట నురవడించిన
వానిప్రాపున నరదంబులుం గాలుబలంబులుం గవిసి కూడికొని పొదివిన మదం
బొదవి యమ్మహాబలనందనుండు దారుణరణవిహారంబున నొండొండవేర్చినయ
బ్బలం బుజ్జ్వలానలంబున వైచినచర్మంబుచాడ్పున ముడింగి యొదిఁగె నప్పు
డాశకునియోధులు పంచశతరథికులు రభసంబున నడరిన వారల సూతాశ్వ
కేతుస్యందనసమేతంబుగా నటముటి నుఱుమాడి యగ్గలిక మెఱసినం గని య
గ్గాంధారరాజు వనుపం గడంగినయవనదేశీయు లగునాశ్వికులం ద్రిసహస్రసం
ఖ్యుల నవ్వడముడి పొడిసేయుచప్పుళ్లు గార్చిచ్చువెదురుటడవి నేర్చు తెఱంగునం
దోఁచె నిట్లుగదపండువు సేసి యొండురథం బెక్కి యక్కాంతేయుండు భండనం
బు సేయ రాధేయుండు పాండవేయాగ్రజుం దాఁకి తీవ్రప్రకాండంబులం గప్పి

సారథి సమయించినఁ దేరు తురంగంబులు దొలంగ సీడ్చికొని పాఱిన వెను
కొను నయ్యంగపతిం గనుంగొని. 222

ఉ. భీముఁ డదల్చుచుఁ రథము భీమగతిం గవియింప నాతఁ డు
ద్దామత మాఱుకొన్న వివిధస్ఫురదస్త్రపరంపరాద్వయ
శ్రీమొన లప్పు డచ్చెరువుఁ జెంది నుతించె ముఠాంతకానుజుం
డామరుదాత్మజుం గడచి యంగపతిఁ వెసఁ దాఁకెఁ దాఁకినన్. 223

క. ఆయిరువురనిబిడకన, త్సాయకపటలములు నిగుడ సరి మధ్యాహ్న
స్నాయత్ప్రభాభ్యుఁ డయ్యుం, దోయజబాంధవుఁడు మింటఁ దోఁపకయుండెన్.

వ. వారొండొరులశరపరంపర లడఁగించి రాసమయంబున. 225

చ. తనకరములఁ నిగిడ్చి [1]యుచితంపుమెయిం గొనియాడి యంతటం
దనియక లీలఁ జేరి సముదంబుగఁ బద్మినిఁ బొందె భాస్కరుం
డనుటకుఁ దావలం బయి జనాధిప చూడ శమంతపంచకం
బున విరిదమ్మితేనియలఁ బొల్పెసఁగెం బ్రతిబింబ మెంతయున్. 226

వ. అప్పుడు కృప సౌబల కృతవర్మాశ్వత్థామలయుద్దామ[2]సాహాయ్యంబున సమధి
కోత్సాహుం డగునాసూతనందనుని సంరంభంబునం గౌరవానీకంబు దర్పో
ద్రేకంబునం గడంగినం బొండవబలంబునుం బొంగె నివ్విధంబున నిరువాఁగును
గలయఁ బెరసిన నార్పుల నదల్పులం బొగడుటలం దెగడుటల నెసఁగు
నుగ్రవ తూర్యరవంబుల గెలువ నమ్మేదిని నెత్తుటఁ జొత్తిల్లి కెంజాయరంజిల్లు
పుట్టంబు ముసుంగు వెట్టినయంగనచందంబు నొందె మస్తకప్రముఖావయ
వంబులను గోదండాద్యాయుధంబులును మకుటప్రభృతిభూషణంబులును
నాతపత్రధ్వజచామరంబులుం దునిసిపడి భీమాభిరామంబులుగాఁ గరిహయ
నరసమూహంబులు రక్తసిక్తంబు లైన నకాలబాలాతపలీల యావహిల్లం
దక్కినసేనాంగంబుల మిగిలినమాతంగంబులు పెనంగినకనకలిప్తకాండంబు
[3]లుండుకొనం దాఁకిన నెకగళ్లు వోవకొండలకైవడిం బొలుచునవియును నస్త్ర
శస్త్రపాతంబులం గ్రమ్మురుధిరమ్ములఁ గైరికనిష్కరంబులతోడి ధరాధరంబుల నను
కరించునవియును మెయిమఱువు లఱువు ల్మొ నానానిశితశరంబులు నోనాటినం
జేష్టలు దక్కి తొక్కలు దెగియున్నకైలంబులం బోలునవియును నగుచుండఁ
జెలంగి చతురంగంబులును బెరయఁ బెనంగునుల్లాసంబున శోణితం బడంగ
మట్టవిసి రేణువు లెగసినం జూడ్కులు నిగుడ కున్ననుం దఱియ నుఱికి
నిజాభిధానంబులను జననీజనకనామంబుల బిరుదాంకంబులం దా మ్మెఱింగించి
కొనుచు వీరులు వోరుచక్కటికిం జొచ్చి ప్రాపై [4]వేరువాడు తదీయబంధు
మిత్రులం బొగడునమరులయెలుంగులు నింగి నిండం బెల్లు దొరఁగుకీలాలం

1 యుచితంబు మెయిం 2 సహాయంబున. 3 లూఁదికొనం. 4 వీరువాడి.

బాధూళి నడంచినకొలంది నిలువక యేఱు లయి పాఱ నుబ్బి భూతభేతాళ
క్రవ్యాదంబు లోలలాడుచుం ద్రావుచు మదించి నృత్తంబులు సేయ నంబ
రంబున నట్ట లాడ వెక్కసపా టొనర్పం జాలునాసమయంబున మనంబు
లెప్పటితమకంబున ననిం దనివి సనమిం గవిసి కయ్యంబు సేయుసైనికో త్త
ములసింహనాదంబులు దిక్కులం బిక్కటిల్ల నాకలనికెలన నట మున్న తన్నుఁ
బొదివిన త్రిగర్తకోసల నారాయణగోపాలబలంబుల నబ్బలసూదనసూనుండు
గాండీవారావం బొకసంబు వగిలింప నొప్పించి. 227

చ. తఱిమి సుశర్మఁ దాఁకిన నతండుఁ దదంగమునఁ దశాస్త్రములో
వఱపి మురాసురాంతకునిబాహువునం బటుమార్గణత్రయం
బటమునఁ జొన్పి బల్వెడఁదయమ్మున నుజ్జ్వలకేతుదండ మే
డ్తెఱఁ జలియింప నేసిన నుదీర్ణతఁ దక్కఁ పి యార్చె నార్చినన్. 228

సంశప్తకు లందఱు నొక్కఁ బెట్ట యర్జునరథంబుపైఁ బడి యూఁగుట.

సీ. వెగడునఁ [1]జె య్వేది వేగంబ తేఱి సంశప్తకు లర్జునుసాయకముల
కోహటింపక సముత్సాహంబు వదల కందఱు నొక్కఁ బెట్ట త్రద్రథము వొదివి
హరులతో గాడియు హరికేలు నొగలును [2]బలుగాఁడియును గండ్లుబట్టిమెలఁగ
మిడుక రా కుండ నమ్మేటివిల్కానిమేనును నిగ్రహించుట గనుఁగొనంగ
తే. నద్భుతం బయ్యె నఘుడు సేయార్చి శౌరి
లీలఁ గొందఱు మత్తశుండాలభంగి
మెఱయఁ దూలించెఁ గాలను గుఱుచతూపు
గములఁ బార్థుండు పలువుర సమయఁ జేసె. 229

వ. అంతఁ గొంతయూరుపు వోయినం జిఱునవ్వు నవ్వి కవ్వడి కమలనాభున
కి ట్లనియె. 230

ఆ. తేరు గదల నీక వైరులు బలువిడిఁ, బొదివి పట్ట రాచపొల్ల నైన
యేను దక్క నృపతిసూనుఁ డి ట్లొరుఁడు స,హించు నెట్లు విక్రమించుఁగాక.

క. అని పలికి చూడుమీ న, న్ననుచు భుజంగాస్త్ర మేయ నది యరులకు గ్ర
క్కునఁ బాదబంధ మొనరిం,చిన ముంచె నతండు వారి శితవిశిఖములన్. 232

వ. ఇవ్విధంబున. 233

ఆ నాగపాశబంధనంబుల గుదివడి, వాపు వివిధబాణదారితాంగు
లై రథంబు విడిచి రప్పు డాసంశప్తకవ్రజంబు గని త్రిగర్తవిభుఁడు. 234

క. గరుడాస్త్రం బేసిన న,చ్చెరువుగ గరుడములు గవిసి చీరెం జంచు
స్ఫురణము మెఱయఁగ వెస న,య్యురగాత్తకబంధ మూడ నుర్వీనాథా. 235

క. తనకడిమి బంధమోక్షము, గనినరథికకోటి గడఁగి గాండివిపయి నే

1 జేడ్వడి. 2 బలుబండి కండ్లును బట్టి తొలఁగ.

పునఁ దూపులు దొరఁగింపఁగ, ఘనభుజుఁడు సుశర్మఁ డేసెఁ గనదస్త్రమునన్.

చ. అది [1]నరుడెంద మాడుటయు నాతఁడు మూర్ఛ మునింగి తేరిపైఁ
జనికిలఁ బడ్డ నుబ్బి యదె చచ్చె సుశర్మనియేటు దాఁకి బ
ల్లిదుఁ డగుపార్థుఁ డంచు మదలీలల నార్చిరి సీదుసైనికుల్
సదలను దిక్కులం బరఁగె శంఖముఖోద్భటతూర్యనాదముల్. 237

సీ. అంతఁ దెప్పిఱి విలయాంతకుకైవడిఁ గన్వడి యేచి పూర్ణచయంబు
పెల్లడరించిన బీఱువోయె సుశర్మ యానేనమీఁద నైంద్రాస్త్ర మక్కి-
రీటి నవ్వుచు నేయ నాటోపమున నది వివిధబాణాకృతిఁ గవిసి నుఱుము
గావింపఁగాఁ బడి వేవురు సంశప్తకాగ్రేసరులు దెగటూఱి రప్పు
ఆ. డుక్కు దక్కి తలరి తక్కటియోధులు, చేష్టితంబు లెడలఁ జిత్రరూపు
లట్లు లైరి ధూమ మడఁగిన వెలుఁగొందు, ననలుచంద మయ్యె నన్నరుండు 238

వ. హతశేషులైనసంశప్తకులు చతుర్దశసహస్రయోధముఖ్యులవిజయువిజయంబు
సహింపక యొండొరులం బురికొల్పికొని బలంబుఁ తోడం గడంగిన నతం డతి
దారుణ బగురణంబు నేయఁ దక్కటిపాండవులదెసఁ బోరుకౌరవబలంబు
దద్బలశౌర్యంబు లోర్వక భీతిఁ గలంగి ఱఁచినం గృతవర్మకృపగురుపుత్ర
కర్ణులు సులూకసౌబలసుయోధనులు దుశ్శాసనాదికుమారులును బరవసంబు
నేసి యాసైన్యంబు సైన్యంబు వాయ విక్రమించి రట్టియెడఁ గృపునియపరిమిత
శరజాలంబు పాంచాలపుంజంబుం బొదివినం గనలి శిఖండి యమ్మహీసుర
వరుని మార్కొనియె నయ్యిరువురసమరంబు రామరావణులరణంబుకరణి నొప్పె
నట్లు వోరి పోరి శారద్వతుండు. 239

చ హయములను సూతుఁ జంపిన సుదగ్రత నాద్రుపదాత్మజుండు వి
స్ఫురితకృపాణచర్మపరిశోభితుఁ డై యరదంబు డిగ్గి స
త్వరముగ నేగుదేర శరవాహిని పై నిగిడించె నాతఁ [2]డ
య్యరి వెఱఁ గందుచుఁ నిలుచునట్లుగ జోదులు పిచ్చలింపఁగన్. 240

వ. అల్లేచినకృపాచార్యుపై సురవడించినధృష్టద్యుమ్నుం గృతవర్మయు ధర్మతనయ
ద్రౌపదేయుల నశ్వత్థామయుఁ గవలం గురుపతియును వృకోదరుం గర్ణుండునుం
దలపడి నిలువరించి రగ్గౌతముండు శిఖండిపలక పఱియలు సేసిన నతండు దెరలక
కేవలకరవాలంబున విక్రమింపం గడంగిన నయ్యతిరథుండు. 241

క. వాలికతూపులు మేనం, గీలుకొలిపి నొంపఁ గని సుకేతుఁడు బాణ
జ్వాలలు నిగుడ నడరి యా,భీలత నాకృపునితోడఁ బెనఁగె నరేంద్రా. 242

తే. తనకు నెడ సొచ్చి యిట్టు లతండు పెనఁగ
ద్రుపదనందనుఁ డల్లన తొలఁగి పోయె

---

1 నరుమేన నాటుటయుం. 2 డయ్యర.

నాసుకేతుండు గృపునిమై నాడ నిరువ
దాఱుశరములు వఱపి రయంబు మెఱయ. 243

వ ధనువు దునిమి యొండుకోదండం బెత్తిన నదియును ఖండించి. 244

క. తోడన హయసూతులనోఁ, గాడఁగ నేయుటయు నతఁడు గనలుచు బలువిల్
క్రీడయపోలెం గొని మే, న్గాఁడఁగ నిగిడించెఁ ద్రిదశనాథాచంబుల్. 245

కృపాచార్యుండు సుకేతుం డనుపాంచాలకుమారునిం జంపుట.

తే. అట్టు నొప్పింపఁ దూగాడునాసుకేతు
కంధరము మెఱుఁగారెడు కర్తివాతి
దొడ్డతూపున నేపునఁ ద్రుంచుటయును
శిరము ధర డొల్లెఁ గుండలస్ఫురణ మెఱయ. 246

వ. ఇట్లు సుకేతుండు సచ్చిన నతనిమూఁకలు విచ్చె ధృష్టద్యుమ్నుండు గృతవర్మ
యుం బోరునెడ ధృష్టద్యుమ్నుండు గృతవర్మవక్షస్థ్సలంబు విశిఖనవకంబున
నొప్పించుటయు నప్పాంచాలసరు నతండు సూతకేతుహయస్యందనసమేతంబు
గా నిబిడశరజాలంబునం బొదివిన నవ్వీరుండు బలాహకపిహితమూర్తి యగు
మార్తాండు ననుకరించి తాను సైంధవవధదినంబునం బొరావతవర్ణంబు లగు
రథ్యంబు లగ్గురునరుణాశ్వంబులక్ బెరయం బఱపిన లెఱుంగున. 247

తే. అలిగి నొగ నొగతోఁ దాఁకి నతిరయమునఁ
దేరు వఱపి కృపాణప్రదీప్తపాణి
యగుడు గద వుచ్చికొనియను నఱుము లేక
చలము డిగఁ ద్రావి కృతవర్మ యిలకు దాఁటె. 248

వ. అక్కుంభసంభవుచందంబు గాక పంచకుం డై యప్పరుసున నబ్బలుమగండు
దొలంగిన నయ్యరదంబుమీఁదికి లంఘించి యాధృష్టద్యుమ్నుండు. 249

క. ఆరథికు నచటఁ గానక, సారథితల దునుముటయును సంతసమునఁ బొం
గారి తనశబ్ద మిచ్చి మ, హారవమున నిక్క డిక్క డనియె నతండున్. 250

చ. విని కృతవర్మ గాంచి పటువిక్రమ కేలి యొనర్పఁ నాత్మవా
హనమున కేఁగి యేచి ద్రుపదాత్మజుఁ డాతఁడు లోను గాఁగ న
మ్మొనఁ గలమేటిజోదులసముద్ధతి యే డ్తెఱ నిల్వరింప వి
ల్లొనఁ బటుశౌర్యశోభితబలుం డగునయ్యదుముఖ్యుఁ డొక్కఁడున్. 251

వ. అట్టియెడ నొక్కరథికుండు రయంబున నిజరథంబుమీఁదికిఁ గృతవర్మం దిగిచి
కొని యనికిం దొలంగం గొనిపోయెఁ బొంచాలోత్తముండును దనమనుము
బలంబు గలంగం బరాక్రమించు చుండె. 252

సీ ధర్మపుత్రుఁడు గురుతనయుతోఁ బెనఁగుచో బాసట యై శినిపౌత్రుఁ డడరె

నాయిద్దఱును ద్రౌపదేయులు వెఱఁగందునట్లు వారలను సైన్యంబుఁ బొదివి
బహుళాంధకార మాపాదించి యమ్మేటివిలుకానిసాయకవితతి నింగి
ఘనమయంబుగఁ బర్వ జననాథ వా రల్లి యొక్కొక్కరుం డనేకోగ్ర బాణ
ఆ. నిహతుఁ జేయ నతఁడు ప్రహసితవదనుఁ డై,యొకని నొకని బహుసముజ్జ్వలాస్త్ర
విద్ధుఁ జేసి కడఁగి వివ్వచ్చుకొడుకుచా,పంబు దునిమెఁ గ్రూరభల్లనిహతి. 253
క. ధృతి నొండువిల్లు గొని యా, శ్రుతకీర్తి దదీయతనువు సొనిపెం బ్రదర
త్రితయంబుఁ గనలి యాతం, డతనిం దత్పార్శ్వచరుల నమ్ములు ముంచెన్. 254
క. ముంచుమహోద్ధతి యాలో,కించి తనదుచూడ్కి దట్టకెం పెసఁగం గో
పించి శరనికరములు గు,ప్పించుచు ధర్మజుఁడు గవిసె భీషణభంగిన్. 255
చ. కదిసిన నమ్మహాభుజుఁడు గార్ముకముం దునుమాడి మూఁడు బె
ట్టిదపు మెఱుంగుతూపులఁ బటిష్ఠత సూపిన నాన్యపాలుఁ డు
న్మదుఁ డయి మేటివింట బలుమార్గణముల్ వెస నేసె మూఁడు న
ర్వదియును నద్ధరామరునిపై శినివంశవరుండు దోడ్పడన్. 256
వ. ఇట్లు ప్రాపై కడంగి. 257
ఆ. అర్ధచంద్రబాణహతి గురుపుత్రుని, ధనువు శినివరుండు దునుముటయును
శక్తి వైచి యతఁడు సారథిఁ గూల్చి బల్,వింటఁ గురిసె బహుళవిశిఖవృష్టి.
క. సారథి లేమిని సాత్యకి, తే రీడ్చెఁ దురంగమములు దే రటు వాఱఁ
భూరమణ ధర్మనందను, వారు వొదివి రంపగముల వడి గురుతనయున్. 259
క. భీమాస్త్రశిఖల నశ్వ,త్థామాగ్ని దహించె ధర్మతనయానుచర
స్తోమాటవి నొకవ్రేల్మిడి, నా మెయి జనవిస్మయావహం బయ్యె నృపా. 260
వ. అప్పుడు కురురాజు పాండవుల నాచార్యనందనుచేతం దెగినవారలంగాఁదలంచె
నంతఁ దఱిమి యుధిష్ఠిరుండు ప్రచండకాండంబుల నవ్విప్రవరుం బీడితుం జేసి.
సీ. అలవును వెరవును గలవు కృతాస్త్రుండ వని నిన్ను నెఱుఁగుదు నైన నెల్ల
సొంపు పార్షతునకుఁ జూప నోపినఁ దెల్ల మగు నది య ట్లుండె నరయ నీకు
నెయ్యంబు వాటించునేర్పు గృతజ్ఞత యనునివి లేవు బ్రాహ్మణుఁడు దపము
దమమును గల్గువర్తనమున నుండుఁ గా కని సేయునే యెంత యడిచిపడినఁ
ఆ. బడితి గాని యడ్డపడ లేవు కౌరవ, కులము నెల్లభంగి గెలుతు మేము
నీవ చూడ నసుడు నావీరుఁ డేమియు, ననక నగుచుఁ బఱపె నంపవెల్లి. 262
వ. ఆవెల్లికినోర్వలేక యంభోవిభుండు దొలంగె నిట్లంతటిమానిసిం గెలిచినవాఁడై
నిలిచి నిజపార్శ్వంబులమూఁకలం గనుంగొని గురుపుత్రుండు గ్రూరవిహారం
బునకు నమరి మెఱసె మారుతితోడం బోరుకర్ణుండు దదనుచరంబు లగుకరూశ
చేదిసృంజయపుంజంబులుం దన్నుం బొదివిన నబ్బలంబునకు బాహుబలంబు
సూపు చుండ నతని విడిచి యాభీమసేనుండు గౌరవసేనపయిం గవిసి కనుపుగొ

క్టెనారాధేయవృకోదరులమునుములు ధనంజయుమునుముభంగిం బ్రజాక్షయం
బగు చుండె నీమర్మంత్రంబున ననేకులకుం బొలియ వలసె నయ్యవసరంబున.

సీ. కవలతోఁ బెనఁగెడుకౌరవనాథుఁ డన్నకులునంగంబున నవశరములు
సొనిపి యాసహదేవు కనకపుసిడము ద్రుంచిన వార లిరువురు నెనిమిదింటఁ
బదితూపులను నొంపఁ బతిరెండువిండులుఁ దునుమాడుటయు నన్యధనువు లెత్తి
యన్నయుఁ దమ్ముండుఁ దన్నుఁ బెక్కమ్ములఁ బొదివినఁ గనలి యాభూవిభుండు

తే. వారి దివ్యాస్త్రములఁ గప్పుఘోరభంగి
గాంచి జను లక్కుమారులు గాలవశతఁ
బొందుదుర కాఁ దలంప నప్పుడు గడంగి
యడ్డపడియె ధృష్టద్యుమ్నుఁ డతిరయమున. 264

వ. ఇట్లు పాండవసేనాపతి భూనాథుం దాఁకి యేసిన నతండు. 265

ధృష్టద్యుమ్నుఁడు దుర్యోధనుం దాఁకి విరథునిఁ జేయుట.

ఆ. ఇరువదేనునిశితశరముల నొప్పింప, నలిగి యాతఁ డతనియంగకముల
నిరువదేనుతూపు లడరింప నటుకె న, క్కొరవేశ్వరుండు గార్ముకంబు. 266

మ. బలువి ల్లుగ్రత నెత్తి యొక్కమొగి నప్పాంచాలవర్యుండు దీ
ప్తులు గ్రమ్మం బదియేనుమార్గణము లాభూమీశుపై నేసినం
గలయం బూచినకింశుకంబుచెలు వంగం బొందఁ దచ్చాపముం
బెలుచం ద్రుంచి యతండు ఫాలమున గుప్పించెఁ దశోగ్రాస్త్రముల్. 267

క. కాలాయసనారాచము, లోలి నుదుట నాటి యున్న నొప్పారెం బాం
చాలవరుముఖము మధుకర, మాలిక చేఁ బొలుచుతమ్మిమాడ్కిం జూడన్. 268

సీ. కనలి యవ్వీరుండు గార్ముకాంతరమునఁ గ్రూరభల్లంబుల ఘోటకముల
సారథిఁ జాపంబుఁ దేరును గొడుగును దునుమాడఁగా భవత్పుత్రుఁ డేపు
గుందక శక్తి [1]నిగుడ్చఁగఁ ద్రుంచె నేడ్తెఱఁ గృపాణము గొన నుఱుముసేసె
గద యెత్తఁ బటీయలు గావించె నుబ్బి రత్నమయాహికేతువు నటకి వైచె

తే. నిట్లు హయసూతకోదండపీను దళిత, రథుని విగతాతపత్రు నిర్భగ్నశక్తి
ఖడ్గముద్గరకేతువిఖండితాపి, థానుఁ జేసె నప్పార్షతుం డానరేంద్ర. 269

తే. వికలసాధనుఁ డైనయవ్విభుని నత్తని
తమ్ముఁ డగుదండధారుండు దనదుతేరి
మీఁద నిడుకొని శత్రుసమీపభూమి
వాయఁ గొనిపోయెఁ జూచి రాధేయుఁ డడ్డపడుచు. 270

క. శినివంశవరునితోడం, బెనఁగి పెనఁగి యతని విడిచి పెలుచ ద్రుపదనం
దనునిరథమునకు నెదురుగఁ, దనయరదము సనఁగ నిచ్చె ధరణీనాథా 271

---

1 'నిగుడ్చిన' అనియే పెక్కుప్రతులు నున్నది.

వ. సాత్యకియును శరంబులు గురియుచుఁ దోన తవిలె సుభయసేనాపతు లగు నాసూతనందనధృష్టద్యుమ్ను లట్లు దార్కొనిన నయ్యిరువాగునందు నొక్క రుండైన నోల మాసగొనక కడంగినం బోరు ఘోరంబయ్యె నట్టియెడఁ బాం చాలకుమారులు వ్యాఘ్రకేతు సుశర్మశుక్ల చిత్రోగ్రాయుధులును జయ రోచ మాన సింహసేనులును బలుదేరుల మొత్తంబులతోఁ దన్నుం గవిసినం గర్ణుం డయ్యెనమండ్రువీరుల నెనిమిదిభల్లంబులం దునిమి తత్సహచరుల బవా సహస్రరథికుల సమయించినం జేదిరథికప్రవరులు జిష్ణు జిష్ణుకర్మ దేవాపి భద్ర్ర లును దండ చిత్ర చిత్రాయుధులును హరి సింహ కేతు రోచమాన శలభులును సబలంబుగాఁ దలపడిన [1]నాపదునొక్కండ్ర నొక్కపెట్ట బెట్టిదంపుటంపఱ పాలుచేసి మఱియును బిసుకు లయి పయిం బడినవారలను వారిపరివారంబులను వసుధం గూల్చియు నలంచియుఁ గలంచియుం గడిమి మెఱయుచు నిట్టిచందంబు భీష్మద్రోణులయందుఁ జూడ మని జనంబులు వెక్కసపడ వివిధసమరవిహారంబు సలిపి వెండియు. 272

సీ. సింహంబుభారిఁ జొచ్చినగజంబులభంగిఁ బులి కగ్గ మైనజింకలవిధమున
జ్వలనంబుఁ గిట్టినశలభంబులట్లుఁ బాంచాలయోధులుఁ జేదిసైనికులును
దనుఁ దాఁకి పాలియ రాథాతనూభవుఁ డనిఁ దనివోక ధర్మనందనునియన్న
చక్కటి కడర ధృష్టద్యుమ్నుఁడును ద్రౌపదీపుత్రులును సహదేవుఁడును శి
తే. ఖండియును సాత్యకియు నకులుండుఁ జేయఁ
గలమహీశులుఁ బొదివి రక్కర్ణు నతఁడు
వెక్కపాములు వొదివినఁ బెనఁగుగరుడు
ననువు దోఁపఁగఁ బోరాడె మనుజనాథ. 273

వ. ఆసమయంబున భీమసేనుబారిం బడినకౌరవసైన్యంబునం బ్రబలచతురంగంబు లొక్కమొగిఁ బడలువడి రణాంగణంబు [2]మూసికొనియెం బెఱమూఁకలు వెఱఁగునం జెయ్వోది కర ల్లడంగినమున్నీటియ ట్లుండె గాండీవి సంశప్తకుల నసేకుల మేటిమగల గీటడంచి హతశేషం బగుబలంబు విచ్చుటయు వాసుదేవు నాలోకించి. 274

ఆ. అమరులకు నజయ్యు లగునట్టసంశప్తకులు మదీయ బాణఘోరభంగి
కోహటించి పాఱు చున్నారు భీముని, మునుము కౌ వులును మొనయ లేరు.

క. కర్ణుం డొక్కఁడుఁడును సము,ద్దీర్ణుం డై సిడము మెఱయఁ దిరిగి బలువిడిఁ
ఘూర్ణితము సేసె మనసై న్యార్ణవమున మంథనగము నను వమరంగన్. 276

చ. అరదము వోవ నిమ్ము రయ మారఁగ నాతనికిక్కు నావుడు

---

1 నాపదునొక్కళ్ల. 2 ముసురుకొనియెఁ; ముసుంగువడియె.

న్దరహసితంబుతో నలిననాభుఁడు భీమునిచేతఁ బోదు నీ
శరములవేడిఁ గౌరవులసంగరవాంఛ యడంపు మన్న న
న్నరుఁడును నియ్యకొన్నఁ గురునాథునియోధులు చెగ్గడిల్లఁగన్. 277

ఆ. అమ్ముకారిధవళహయములు మెఱయ న, ద్దిక్కు సత్వరముగఁ దేరు వోవ
నిచ్చుటయును జూచి విచ్చె నబ్బలము సిం,గంబుఁ గనినలేడిగమియుఁబోలె

వ. అప్పుడు నీకొడుకు సంశప్తకులం బురికొల్పిన రెండువేలరథంబులును మున్నూ
ఱేనుంగులును జతుర్దశసహస్రతురంగంబులును లక్షద్వయపదాతులును నప్పా
ర్థుపయిం గవిసిన నతండు శింజినీటంకారంబునం బటుశరాసారంబున నించినించి
పదివేవు రుద్భటక్షత్త్రియులం బొలియించి యక్కెలనం గాంభోజబలంబు దోఁ
చిన నం దుఱికి తదీయసైనికులకరంబులు శిరంబులు నఱికిన నది మహావాత
నిహతవిటపం బైనయూరామంబుచందం బయ్యె నట్టియెడ. 279

క అడరి సుదక్షిణుతమ్ముఁడు, గడుపడి నేయుటయు నతనికరశాఖలు గ
వ్వడి యర్ధచంద్రశరముల, వెడందతూపున శిరంబు ద్రెళ్ళిడిఁ ద్రుంచెన్. 280

క. యవనశకసైన్యములు పై, గవిసినఁ దద్రుధిరజలము గాలుప పై పా
అ వెసం బఱవెను వివిధా,స్త్రవితానము లక్కిరీటి ధరణీనాథా. 281

మ. కని సంశప్తకు లేచి యొక్కమొగి నాకాంతేయునిం జుట్టు ము
ట్టిన నేనాంగచతుష్టయాంగములు ఖండీభూతముల్ నేసె నా
తనిబాణోత్కరవేగ ముత్కటమరుత్సంక్రీడజీమూతపా
టనముం జేసినభంగిఁ జిత్రబలగాఢస్ఫూర్తి శోభిల్లఁగన్. 282

క. హరి వెరవున ధవళాశ్వ, స్ఫురణమున రథంబు మెఱయఁ బొలుపారెడున
న్నరునత్యద్భుతవిక్రమ, పరిణతి సూడఁ గసుదోయి పదివేల్ వలయున్. 283

క. ననుబోటుల మనములు మె,చ్చునఁ గరఁగె ననంగ నేల సురతతి గృష్ణా
ర్జునులం గని దుందుభిని,స్వనములతోఁ గురిసె విరులవాన వొగడుచున్. 284

వ. అయ్యవసరంబున నశరీరవాణి యయ్యిరువుర నుద్దేశించి యఖిలజనంబులు నా
కర్ణింప వీరు చంద్రార్కులం గడచినకాంతిదీప్తుల నుల్లసిల్లెదరు తొల్లి యేకరథ
స్థు లైనబ్రహ్మేశానులవిధంబున వెలింగెదరు గంటిరే వీరలు పరమమును లగు
నారాయణుండును నరుండును జుండీ యనియె నిట్లు మహనీయాశ్చర్యంబులు
గనియును వినియును మాత్సర్యధుర్యం డగునాచార్యనందనుఁ డరిగి యమ్మ
హత్తుల మార్కొని మార్గణోజ్జ్వలం బగుదక్షిణకరంబున నాఫల్గునుఁ బిలిచి
హసభాసితముఖుం డగుచుఁ గుపితుం డగునతని కిట్లనియె. 285

ఆశ్వత్థామ యర్జునుం జేర్కొని మార్కొని సంగ్రామంబు సేయుట.

క. ననుఁ దగియెడునతిథిం గా, మనంబునఁ దలంచి నీవు మన్నించెదవే
నిని వచ్చెద నీపాలికి, ననఘా సంగ్రామ మొసఁగు మాతిథ్యముగన్. 286

ఆ. అనినఁ గృష్ణుఁ జూచి యర్జునుఁ డాచార్య,తనయు గెలువ కునికి దైన్య మిపుడు
సమయఁ జూడ వలయు సంశ్ర్తకులను నీ, మనసువచ్చుపనికిఁ బనుపు మనుడు.

ఉ. తేరు మురారి ద్రోణసుతుదిక్కునకుం జన నిచ్చి మేలుమేల్
[1]పోరు ఋణంబు దీర్పు కురుభూపతికిఁ నరబాహులీలకు
నై నరణ గల్గి నిల్వ మనినఁ విని యట్టుల కాక యంచు న
వ్వీరుఁడు షష్టిబాణముల వెన్నుని నేసె నుదగ్రుఁ డై వెసన్. 288

ఉ. అమ్ములు మూఁడు పార్థతను వాడఁగ నేసినఁ ద్రుంచి వైచె జా
పమ్మతఁ డమ్మహాద్విజుఁడు భారవహ మ్మగునొండువిల్లు శీ
ఘ్రమ్మున నెత్తి చేతులను గాళ్లను మోమున వింటికొమ్మునం
గ్రమ్మినభంగిగా [2]శితశర ప్రతతుల్ వడి నించెఁ బైపయిన్. 289

క. కడుఁ బెక్కు వేలు దూపుల, వడిఁ గృష్ణార్జునుల సరథవాహంబుగ నె
క్కుడుమదమునఁ బొదివినఁ జె, య్వాడలి వెఱఁగుపడిరి వారలిద్దఱు నధిపా.

వ. ఇవ్విధంబున వివిధవిశిఖజాలంబులఁ గాలుసే యాచ్ఛరా కుండఁ గప్పి యార్చి న నప్పార్థుం డతనిచేతఁ దనవిక్రమం బపహృతం బయ్యె నని తలంపఁ దత్తై న్యంబున హాహాకారంబు లెసంగం జారణసిద్ధగణంబు లట్లు నిశ్చేష్టితు లైన యాలోకరక్షకుల నాలోకించి లోకంబులకు బ్రదుకు గలుగునో యని పలుక నప్పద్మనాభుండు గనలి యక్కవ్వడి నుద్దేశించి.

క. గురుసుతుఁడు నిన్ను మిగులుట, గర మాశ్చర్యంబు ముష్టి గాండీవము దాఁ
దిర మయి యుండదో బాహుల, వెరవుబలువు గుందెనో వివేకింపు మెడన్.

క. గురునికొడు కనుతలంపునఁ, బరుసదనంబునకుఁ జొరక భంగపడితో యు
ద్ధరతఁ గడుఁ జెడియె ననవుడు, [3]సరోషసంరంభుఁ డై విజయుఁ డాతనితోన్.

క. వెసఁ బెక్కమ్ములు మనపై, ముసుఁగువడం బఱపి యతఁడు మురభంజన సం
తస మందెడు నింతన యేఁ, గసి మసఁగెదఁ జూడు నన్ను గాండీవంబున్. 294

మ. అని భల్లప్రకరంబులన్ గురుతనూజాస్త్రప్రతానంబుఁ ద
ద్ధనువుం గేతువు నాతపత్రమును జిత్రస్ఫూర్తిఁ దున్మాడి గ్ర
క్కున నవ్విప్రుఁడు శక్తియున్ గదయు నుక్కుం దాల్మియుం దోఁప నె
త్తినఁ దోడ్తో నవి ద్రుంచి వైచె సమరస్థేమాభిరామాకృతిన్. 295

ఆ. ఇట్లు ద్రోణసుతునియేపు పార్థుఁడు దహి,నంబుఁ జెలుచునిసువిధంబు మెఱయఁ
జెలుచె నంతఁ బొదివె నుఱక యారథికు సం,శ్ర్తకవ్రజంబు సరభసముగ. 296

క. ఎందఱు వొదివిరి వారల, కందఱకును దమక తమక యర్జునచటుల
స్యందన మెదు రైనట్లు మ,దిం దోఁచెఁ దదీయబాణతీవ్రబలులతన్. 297

---

1 పోర ఋణంబు. 2 శితశరంబులు వే నిగిడించెఁ బై. 3 పరోషుఁ డై క్రీడి యనియెఁ జక్రాయుధుతోన్.

క. అప్పుడు గురుతనయాద్రిం, గప్పఁగ వజ్రోపమాన కాండములు వెసం
గుప్పనఁగూర్చ వఱిపి నరుఁ, [1]డప్పరుసఁదనమున కోర్చి యతఁడుఁ బెనంగెన్.

వ. అ ట్లశ్వత్థామ పెనంగు చుండ సంశ్ప్తక[2] వ్రజంబునందు. 299

క. చేతులు దలలును బహువిధ, హేతులఁ దునియలుగఁ జేసి యిలఁ దొరఁగించెం
జేతులకసి వోవంగ న, రాతులు బెగ్గిలఁగఁ గ్రీడి ప్రకటస్ఫురణన్. 300

క. తురగద్విపరథతూర్యా, భరణధ్వజచామరాతపత్రశకలముల్
వొరిఁ బొరి ధరఁ గప్పఁగ నె, త్తుపటీఱులు వానిఁ దొలఁగఁద్రోచుచు వచ్చెన్.

వ. అట్టియెడ. 302

తే. అంగవంగనిషాకళింగబలము, లర్జునునిమీఁదఁ బెల్లుగ నడరుటయును
గురుతనూభవుఁ డతనిని మురవిరోధి, నంపపెనువెల్లి ముంచి బెట్టార్చి వేర్చి.

వ. అవ్విక్రమవిశేషంబునకు రోషంబు నొంది. 304

క. అవీర్యరుం డవ్విఫ్రుని, క్రొవ్వును నాసైన్యసమితి క్రూరోద్ధతియుఁ
నివ్వటిల నీక ఖచరులు, నివ్వెఱపడ సమరకేళి నిపుణత మెఱసెన్. 305

వ. మెఱసిన నెఱసినరోషంబున మఱియును. 306

మ. గురుపుత్రుం డసురాంతకుఁ విజయునిం గ్రూరాస్త్రసంతానని
ష్ఠురపాతంబున నొంప నాహరి దదాటోపంబు సైరింప క
న్నరుతో నౌషధ మూఁది చేసి తెవులు న్మర్దింప కున్నం దుది
న్నఱ మై యుండదె యే షడంఫుము రిపు న్సంరంభివై నావుడున్. 307

వ. అతండు విజృంభించి గుణంబు సారించి. 308

చ. శిరమునఁ గంఠదేశమునఁ జేతులయందు సురస్థలంబునం
జరణములఁ శరంబులు వెసఁ నిబిడంబుగఁ గీలుకొల్పుచుఁ
వెరవునఁ బగ్గముల్ దునుమ వేగమ యీడ్చెఁ దురంగమంబు ల
గ్గురుసుతుతేరు గయ్యమునకుం గడుదవ్వు దొలంగ భూవరా. 309

వ. ఆభూదేవుండును భగ్నోత్సాహుం డై యల్లన సూతనందనుసమీపంబునకుం జనియె నప్పుడు శౌరి సంశ్ప్తకసైన్యంబు దెసకుం దేరు నడపుచుం దమసేన దిక్కు కోలాహలం బాకర్ణించి చూడ్కి యట నిగిడించి యర్జును నుద్దేశించి వేదండాహార్యుం డైనదండధారుండు మనబలంబులం గలంచుచున్న వాఁ డమ్మగధోత్తముండు భగదత్తునంతవాఁడ యతని మడియించి మఱిచేయం గలఁడని సూచికొండ మని పలికిన నక్కవ్వడి యొడంబడ నక్కడ కరదంబు వోవ నిచ్చె నట్టియెడ. 310

దండధారుం డనురాజు వేదండంబుతోడ నర్జునుచేఁ జచ్చుట.

క. పాండవసైన్యంబుల వే,దండంబుల ఘోటముల రథంబుల భటులం

---

1 డప్పరునన కోర్చి యప్పు డతఁడు. 2 సైన్యంబునందు.

జండగతి నుగధపతి నిజ, శుండాలముఁ బఱపి యేపుఁ జూపి తెరల్చెన్. 311

వ. అవ్విక్రమవిహారంబు వీక్షించి. 312

తే. మాగధునికో ల్తలకుఁ గాక మనబలంబు
విఱిగెఁ బొద పొద మని తాను దఱిమెఁ దేరు
హరియుఁ బఱపంగ నర్జునుం డడ్డపడియెఁ
జండచేష్టితోద్దండవేదండమునకు. 313

క. అగ్గలిక దండధారుఁడు, దిగ్గజనిభనిజగజంబుఁ [1]దీవ్రత మెఱయ
డగ్గఱఁగఁ బఱపి హయముల, నగ్గరుడధ్వజుని నరుని నమ్ములఁ గప్పెన్. 314

చ. అలిగి కిరీటి మాగధధరాధిపుబాహులు ద్రెంచి గ్రక్కునం
దలయును ద్రుంచి యేనుఁగు నుదగ్రతఁ బీనుఁగుఁ జేసె నప్పు గొం
దల మొకయింత లే కతనితమ్ముఁడు దండుఁడు దాఁకి తోమరం
బులు వరఁగింపఁ గేలు శిరముం గరటిం దునుమాడె నుగ్రతన్. 315

క. తదనీకంబుగజంబులు, వొదివిన బలుగాలి మేఘములఁ దీవ్రగతిం
జెదరించుఁగిది నరుఁ డున్నదుఁ డై నలుదెసలఁ దోలె మనుజాధీశా. 316

వ. ఇవ్విధంబున మగధసైన్యంబు మర్దించి సంశ్లిష్టకసైన్యంబుపైఁ గవిసి కపికేత నంబుమెఱుంగులు మెఱయ మధుమథనువెరవున వెలిమావులగతు లక్కజంబు గా నుక్కున బార్థుం భల్లనారాచప్రముఖప్రదరపరంపరలసొంపును బాహు వీర్యధైర్యంబులపెంపును నిలింపనికరంబు వర్ణింప నందు మహార్ణవంబునం దిరుగుమందరనగంబుచందంబున నిజస్యందనం బొప్ప నప్పటప్పటి కెక్కుడొదవు మదంబునం ద్రిగర్తాదు లగునమ్మార్తురు పైపయిం గ్రమ్మి కురియునస్త్రశస్త్రంబులు విదళితచ్ఛిన్నచూర్ణితంబులు సేయుచుఁ దదీయగాత్రంబులుం గరటిఘోటక తనువులుం దునియ లయ్యును నుగ్గు లయ్యును బటీయ లయ్యును గుదులయ్యు ను ధరం దొరఁగఁ దామరబావిం గేలి సల్పుసామజంబుచాడ్పున విహరించి యవి హతధృతివ్రతహితు లగునహితుల నత్యుత్తమలోకంబులకుం బుచ్చినం గొంచెపుమాఁక విచ్చినం బెద్ద వెనుకొనక యరదంబు మరల్చి వచ్చునెడ నచ్యుతుం డర్జును నుద్దేశించి భవద్విక్రమవిహారస్థలంబు సూచితే యని పలికి వివిధాయుధఖండంబులను వేదండాశ్వరథపదాతిశకలంబులను భూషణాతపత్ర కేతుచామరాంశంబులను జక్రుశ్చమత్కరణపరిణతం బగురణస్థలంబు సూపె నప్పుడు గొఱప్రాణంబులతో నొఱలునరతురగద్విరదంబులను గొందఱు దమ వారిం గానక [2]కన్నీళ్లు నించుచు నాలింగనరోదనప్రముఖంబు లైనకరుణాభాష ణంబు లగునవస్థావిశేషంబులం బొందువారలం గృపాళు లై యాలోకించుచు నయ్యిరువురుఁ దమమోహారంబున నెసంగుకలకలంబు విని యుదీర్ణగమనంబు

1 దీవ్రరయమునన్. 2 నీళ్లిచ్చుచు.

నం జనుదెంచు చుండిరట మున్న కౌరవ్యులమొనయును గర్ణునిమొగ్గరం
బును రెండుముఖంబులం బెనంగు చుండికయ్యంపు[1]టుచితత్వంబునం గలసె
నట్టియెడ రారాజు పురికొల్ప రాధేయునకుఁ బ్రాపయి పులిందబాహ్లికకేంక
ణాంధ్రభోజాసీకంబు గవిసినం గొంతేయబలంబునకు భరం బగుటయు. 317

మలయధ్వజుం డనుపాండ్యమహారా జశ్వత్థామచేతఁ జచ్చుట.

సీ. పాండ్యుఁ డాసేనలపై బెట్టిదంబుగ నడరి బాహాబల మక్కజముగఁ
[2]బేరిచి పీనుంగు పెంటగాఁ జతురంగముల రూపుమాపె నయ్యలఘుభుజుఁడు
ద్రోణభీష్ములు దనతోఁబాటి యనుపలుకున కోర్వఁ డచ్యుతార్జునులు దనకు
నెక్కుడు నా విన్న నేవగించుచు నుండు నవ్వీరుఁ డమ్మెయి నాక్రమింపఁ
ఆ. గని కడంగి యెదురు చని గురుతనయుండు
నగుచుఁ బగఱి నీవు మృగకులంబు
గలఁచుహరియుఁబోలెఁ గలఁచెదు నాదిక్కు-
మొగము సేసి యనికి మొనయు మనియె. 318

చ. అన విని మేను వొంగ మలయధ్వజుఁ డుగ్రపునారసంబుఁ ద
త్తనువునఁ గ్రుచ్చి మారినినదంబు నభంబునఁ బర్వ నంపవె
ల్లి నిగుడఁ జెయఁ దొమ్మిదిశిలీముఖముల్ వెస నమ్మహీశుపై
ననిమిషవర్ణనీయగతి నగ్గురునందనుఁ డేసె నేసినన్. 319

వ. అత్తొమ్మిదింటిలోన. 320

క. ప్రతిశరములు పాండ్యమహీ,పతియును [3]బరఁగింప నైదు భగ్నము లయ్యెన్
గతి సెడక నిగిడి రథ్య,ప్రతతి ధరం గూల్చె నాల్గుబాణము లధిపా. 321

తే. మఱియు గురుపుత్రుఁ డేయ నమ్మలయకేతుఁ
డాశరంబులుఁ దద్ధనుర్జ్యాలతయును
దునిమెఁ దునిమిన నతిరయంబున నతండు
నారి సంధించి యమ్ముల నభముఁ గప్పె. 322

వ. అప్పాండ్యమహీపతి పరివారసామర్థ్యంబున రథ్యవంతుం డయి వాయవ్యా
స్త్రంబున నయ్యంపపరంపరఁ బ్రతిహతంబు సేసి తదీయచక్రరక్షకులం దెగ
టార్చి యార్చినం గెరలి యగ్గురునందనుం దత్సహచరుల నుఱుమాడి రత్న
మయాగురుచందనసుందరం బైనమలయగిరిప్రకారంబునం బొలుచుకేతనంబు
గూల్చి గుట్టంబుల గీటడంగించి సూతుప్రాణంబులు గొని చాపంబు త్రుంచి
తేరు దుమురు సేసి యతండు వొలి వోనిపౌరుషంబునం బ్రయోగించునస్త్ర
శస్త్రంబుల నుఱుక నఱకి యగ్గ మై యున్నను గయ్యంబువలనివేడుక నతని
సమయింప నొల్లక యరవాయి గొనినయాలోనఁ బతితయోధం బైనసుకల్పిత

1 టుచితంబునం. 2 బేర్చినఁ బీనుంగు పెంట లై...రూపుమాసె. 3 నడరింప నేసె.

మాతంగంబు నెక్కి గిరిశిఖరంబు నలంకరించుకేసరియ ట్లొప్పి యాద్రవిడే శ్వరుండు సామజంబు నుద్దామగతిం దటీమి భీమాభిరామం బైనతోమరంబు వైచిన మణిగణోజ్జ్వలం బైనయాద్రౌణిశిరోభూషణంబు ధరణింబడినఁ ద్రొక్కంబడినభుజంగంబుపోలికం గనలి యబ్బలుమగండు తత్పార్శ్వవర్తులనారూఢ రథికవరులఁ దద్వేదండంబుతుండంబును జరణచతుష్టయంబును నమ్మేదినీపతి పాదంబులుఁ గరంబులు శిరంబును నతితీవ్రభల్లంబులం దునుమాడిన నద్దిక్కు మూఁకలు విచ్చెం గురుభూవరుం డమ్మహీసురవరుం జేరం జని యగ్గించెనప్పుడు.

క. నిలు నిలు మని తమమూఁకల, నిలిపి వృకోదరుఁడు గవిసె నీబలములపైఁ
దలకొని ధృష్టద్యుమ్నా,దులు సంరంభోద్భటముగఁ దోడ్పడి రధిపా. 324

క. [1]వారలవడి కోర్వక య,క్కారవసైన్యంబు దెరలఁ గర్ణుఁడు దర్పస్ఫారత నదల్చి నిల్చి యు,దారగతిఁ వైరిరథికతతి మార్కొనియెన్. 325

వ. అతనికి బాసట యై యడరినయశ్వత్థామచేతం బలుపురు పుంచాలురు వొలిసిరి కృష్ణుండు గ్రీడికిం బాండ్యమహీపతి సమయుట సూపి సమీరనందనకర్ణాదులగునిరువాఁగురథికులపరాక్రమంబును వేఱువేఱ నిరూపించి చూపిన నతండును రథంబు మనసేనలోనికిం బోవ నిమ్మనిన నతం డట్ల చేయ సుబ్బినపాండవానీకంబునకును రాధేయగురుపుత్రులరభసంబునం బెర్చినమనమొనకును సంకుల సమరం బయ్యె నం దాకర్ణునకు ధృష్టద్యుమ్ననకుం బరస్పరశరకర్తనంబును నితరేతరచ్ఛత్రకేతుఖండనంబునునన్యోన్యవర్మవిదారణంబును మిథశ్శరీర[2]పాతనంబును నగుసంగ్రామంబు సెల్లె నట్టియెడ నాసూతనందనునకుం దలకడచి గురునందనుండు ద్రుపదనందనుం గవిసి బ్రహ్మఘ్ను నిలు నిలు మేను గలుగ నెట్లు బ్రదికెద వని పలికి వెండియు. 326

క. మాతండ్రియెడం జేసిన, పాతకము గతంబు గాఁగఁ బొంచాలనికృ
ష్ణా తునిమెద నిను నరుఁ డిట, యే తేరక యున్నఁ బాఱి కీవు నిలిచినన్. 327

వ. అన విని ధృష్టద్యుమ్నుం డతని కిట్లనియె. 328

క. మీతండ్రి [3]కుటిలకి నటికిన, హేతియ నీకొఱకు నునిచి తిపుడ నఱుకుదుఁ
నీతులుపపలుకులకు నీ,వై తోఁచినయుత్తరంబు నదియె దురాత్మా. 329

వ. అని యంత నిలుపక. 330

తే. వినుము బ్రహ్మఘ్నుఁ డన నీకుఁ జనునె బ్రాహ్మ
ణబ్రువఘ్నుఁడ వై సమున్నతి వహించు
నన్నుఁ గిల్బిషపరుఁ డనునిన్ను జనకు
కడకుఁ బుచ్చెద వేగిరపడక నిలుము. 331

---

1 వారలయురవడి కోర్వక, కారవ. 2 శాంతనంబును. 3 కోర్కి నటికిన, హేతియ నీ కోరికియును నిపుడ నఱుకుఁ ; హేతిన నీవైనకోర్కి నిపుడ నఱుకుదుఁ.

వ. అనియె న ట్లయ్యిరువురు నొండొరులం బరుషంబులు వలికి తలపడి వియ
త్తలంబు విశిఖశిఖాకలాపంబులం గప్పిరి రాధేయుండు యుధామన్యుసుత్త
మౌజో ద్రౌపదేయశైనేయులనుమతీయుం జేయంగలపాండవపాంచాలయోధు
లను బొదివి భండనంబు సేయుచుండె నాధృష్టద్యుమ్నుండు గురుపుత్రకోదం
డంబు దుండంబులు సేసినం గుపితుం డై యొండువిల్లు గొని యవ్వీరుండు. 332

క. సూతతురంగస్యందన, కేతనచాపములు నఱికి కేలిమెయిఁ ను
గ్రై తొరఁగ నేసెఁ దోడ్తో, నాతతశక్తియును గదయు నతఁ డెత్తంగన్. 333

వ. అప్పాంచాలోత్తముండు వాలునుం బలకయుం గొని కవియం గడంగిన నవి
ఘ్నును దుమురు సేసి పె ల్లేసి పడ కున్న నశ్వత్థామ వేగిరపడి వెఱఁ గందుచు
చేతిబాణాసనంబు విడిచి కృపాణంబు గొని భుజంగంబుదెస కడరువిహంగపతి
విధంబునఁ జనుట సూచి సవ్యసాచితో శౌరి ధృష్టద్యుమ్నుండు గురుపుత్రుబా
రిం బడియెం గావ వలయు ననుచు నద్దిక్కు-సూపిన నతండు సత్వరుండై యవ్వీ
రుం డాద్రుపదపుత్రుం గవిసినకొలందిఁ గ్రూరంబు లగునారాచంబులు గుప్పిం
చుచు నొప్పించిన నమ్మహీసురవరుం డయ్యుత్సాహంబు వదలి మరలి యరదం
బున కరుగ సహదేవుండు దనతేరిసైకి నప్పార్షతుం దిగిచికొని తొలంగం గొని
పోయె నక్కు-ంభసంభవసంభవుం డగ్గాండీవి మార్కొ-ని వెనంగి చెట్టిదంబుగాఁ
గనుకనిం దాఁకి యతండు నాటినసునిశితశరంబున సోలె సారథి రథం బొండు
వలనికిం దోలె నర్జునుం డట్లు నిజసేనానాథు రక్షించి ద్రౌణిమదం బడంగించుట
గనుంగొని కౌంతేయసైనికులు సింహనాదంబులు సేయ నక్కడ నిస్సాణాదుల
నాదం బెసంగి నింగి నిండిన. 334

తే. సూతసుతుఁడు ధనంజయుఁ జూచి రోష
కలుషితాత్ముఁ డై తలపడఁ దలఁచె నపుడు
తత్క్షణమున సంశప్తకతతియుఁ దోఁచె
రెండుఁగని యిట్టు లనియె నాకీడి హరికి. 335

వ. కర్ణుండు మనల మార్కొ-నం గడంగెడు సంశప్తకులు గ్రమ్మఱి[1]ం బొదివిరి కర్ణు
చేతం దగులువడితిమేని సంశప్తకుల కోహటించినవారమగుదుము వారలదిక్కు-
దేరు వోవ నిమ్ము. 336

చ. అన విని యట్ల చేసె నతఁ డర్జునుఁ డారిపుకోటి ముట్టి యే
పున నుఱుమాడు చుండెఁ గురుభూవర యప్పుడు ధర్మసూతనం
దనులు సముద్ధతిం గడఁగ దండడి క్రొత్తగ వారిసేనయుఁ
మనమొనయుం బెనంగె సుపమారహితం బగువిక్రమంబునన్. 337

ఉ. సంగర మేను బెక్కు-దివసంబులు సూచితిఁ గాని యెప్డు నా

1 ననికిఁ బొడమిరి కర్ణు.

భంగి మునుంగ దచ్చెరువుపాటునఁ జిత్తము వోరు చున్కి-యో
త్రుంగుచు నున్కి-యో [1]యెఱుఁగఁ దూఁక పైపయిఁ గ్రమ్ముఁ గూలు నే
నాంగము లందు నిండుఁ గలహాంబుమహోగ్రత యేమి సెప్పుదున్. 338

కర్ణుఁడు పాంచాలసైన్యంబు దైన్యంబు నొందించి విజృంభించుట.

తే. అందుఁ బాంచాలవీరుల నశ్వసూత, రథసమేతంబుగా నంగరాజు దర్ప
మెసఁగ నేపురఁ బదుపుర నేడ్వురను మ, హాస్యమార్గణములఁ దునుమాడెనధిప.

క. పదపడి పాండవయోధు, లొ్వదివినఁ బెనుఁదుంగమడువులో గజపతి యు
న్మదవృత్తిఁ గేలి సలుపుప,గిది నాతఁడు [2]వోలె సురలు గీర్తన సేయన్. 340

వ. అట్టియెడ. 341

చ. ద్రుపదతనూజులుం గవలు ద్రోవదిపుత్రులు శౌరితమ్ముఁడుం
గుపితమనస్కు-లై బలుపుఁ గోల్తలఁ దాఁకి రతం డదల్చి యు
గ్రపురభసంబునఁ శరపరంపరలం బరఁగించెఁ గౌరవా
ధిపుహృదయంబు మోదమునఁ దేలఁగ నందఱియంగకంబులన్. 342

వ. వారలపైనక్కు-రుభూనాథుం డేనుఁగుశయ్యంబునకు వెరవు గలకళింగవంగాంగ
మగధసుహ్మపాండ్రాదిదేశంబునబలంబులం గవియించిన నవి తదీయచతురంగ
బలంబుల మట్టి మల్లాడి చిత్రవధవిహారంబు సలుప నగ్గజప్రధాననేన లగ్గలికం
జించి చెండాడుచు నాదండిమగలును జేకితానప్రభద్రకులును రౌద్రసంబునం
బెనఁచినం గనుంగొని మదంబునం బొదలి యుత్తరించి యుఱవడించిన. 343

శా. వంగాధీశుఁ గరీంద్రుతో [3]నడఁగ గర్వస్ఫూర్తి శైనేయుఁ డే
యం గేలీగతి మాద్రిలేఁగొడుకు పాండ్రాధీశ్వరుం గిట్టి యా
భంగిం గూల్పఁ దదగ్రజుం డటుల దర్పం బొప్ప సుహ్మాధినా
థుం గోపంబునఁ ద్రుంప నేచెఁ గరటిస్తోమంబు లంతంతకున్. 344

క. వినుమ క్లేచి నకులుఁ బొది,వె నుదగ్రధ్వని ననేకవేదండము లం
దెనిమిదిటిఁ గూల్చె ప్రాణము, లెనిమిదియెనిమిదులఁ దమ్ముఁ డే డ్తెఱ నధిపా.

క. ఆధృష్టద్యుమ్నాదులు, గ్రోధాంధత నడరి యేనుఁగుల నస్త్రహతిఁ
వ్యాధూతములుగఁ జేయుచు, రాధేయుం గదియ సంగరము వేర్చె నృపా.

వ. ఆసమయంబున శోణితంబు పెల్లున ము న్నెగసినరేణు వడంగిన నిరువాగు
సైనికులును దమతమయడియాలంబులతోడిగొడుగులును సిడంబులును బెద్ద
యు మెఱసి పెనంగుచుండ సంశప్తకసంచయంబు గించిదవశిష్టంబుగా నష్టంబు
సేసిన సవ్యసాచికి శౌరి యక్కా-రసపాండవబలంబులపోరు సూపి యప్పుడు దు
ర్యోధనుండు దనయందుఁ జేయంగలవారును బానును ధర్మనందనుం బట్టు
తలంపున బెట్టు పొదువుటయు నమృతంబున కాసపడి యడరునసుసుల మరల్చు

1 యనఁగఁ. 2 డోలె. 3 నడవ.

శక్రాగ్నులచందంబున భీమసేనుండును సాత్యకియుం బ్రతిహతులం జేయుట
యు నంత నిలువక యక్కుఱవిభుండును గర్ణకృపాశ్వత్థామలును నుద్దా
మగతి నయ్యిరువురశరజాలంబుల నమ్ముల జడియుచుం గదిసి యక్కాంతే
యాగ్రజుకంకటంబు ద్రుంచివైచుటయుఁ గర్ణునుత్సాహంబునం గడంగుథా
ర్తరాష్ట్రులసింహనాదంబులకుం దెరలక మరుత్సుతుండు మండలప్రచారుం
డగుటయు నాసూతనందనుండు మొద లగునమ్మేటిమగలమార్గణమ్ము లమ్మనుజ
పతిపైఁ బరఁగుటయు నకులసహదేవసాత్యకిధృష్టద్యుమ్న ద్రౌపదేయప్రభృతు
లైనపాండవేయపాంచాలాదియోధులం గలంచి యక్కర్ణుండు కిమలాకరంబు
నం గేలిసలుపుశుండాలంబులీల నటించుటయు నవ్వీరుం డగ్గలిక నక్కవ్వడిరాక
గోరి కపికేతనం బాలోకించుటయుం గలిగినయప్పరిపాటి యంతయు నేర్పడం
జెప్పి యారాధేయురభసం బుగ్గడించి మఱియు ని ట్లనియె. 347

క. నినుఁ దలపడఁ జూచినయీ,తనియేఁ డైఅ మంట సొరఁగఁ దలఁచుమిడుతయు
బ్బున కెన యై నాకుం దోఁ,చినయది ప్రుంటింపు మితని శితవిశిఖములన్. 348

వ. అని పలికి యతని కప్పుడు దోడ్పడ నుత్సహించుభవత్సుతు నుపలక్షించి భీభ
త్సునకుం జూపి. 349

ఉ. ఇత్తఱిఁ ద్రుళ్లు సూపి నిను నేపున మార్కొని గెల్తు నఁ తలం
పెత్తి సుయోధనుం డదె యపీనబలంబులఁ గూర్చెఁ గర్ణుతో
మత్తగజంబులీల నెలమామిడిఁ గూల్చినభంగిఁ బొండుపు
త్తోత్తమ వీనిఁ గూల్పు మతఁ డొంటిగ రాజ్యము నీకుఁ జేకుగున్. 350

వ. అనునవసరంబున. 351

మ. సమదాటోపత వాయునందనుఁడు ధృష్టద్యుమ్నశైనేయు లే
కమనోవృత్తిఁ గడంగి తో నడర దోర్గర్వంబు శోభిల్ల శౌ
ర్యము సొంపార నిలింపకోటి వొగడఁ రారాజుసైన్యంబు లో
కొ్కమొగిం బెల్లగిలంగ బెట్టడరె సక్రోధాంతరంగంబుతోన్. 352

క. అడరి పటుబాణజాలం, బడరింపఁగ వారిబలము లధికరయము నె
క్కుడుమనము నొలయఁ బైకొని, బడలువడఁగఁ జేసె నీపుబలముల నధిపా.

క. వడిఁ బొదివి భీముఁ డార్చినఁ, జెడ విఱిగినసేన నేమి సెప్పదుఁ దనదొం
దడిఁ దాన చదిసె వెనుకొను, కడిఁదిమగలచేత గాసి గాదె నరేంద్రా. 354

ఉ. మ్రొగ్గెడువాహనంబులును మోములు వాడఁగ వాహనంబుల
న్డిగ్గి తలంగుసైనికులు నేలకుఁ గప్పలుఁబొప్పు సొప్పడం
ద్రగ్గుసిడంబులుం గులముఁ దన్నుఁ దలంచి యెదిర్చి యొంటిమై
మ్రగ్గెడువాఁడు నై కురుధరావరుసైన్యము రూపు మాయఁగన్. 355

ఆ పానికి నిషాదపతినందనుఁడు మాఱు,కొనిన నాతఁ డతనికుంజరంబు కరముతోఁ దదీయకరములు శిరమును, నఱకె శితశరములు నాలుగింట. 356

క. మూఁడఱొహిణు లిమ్మెయిఁ, బోఁడిమి సెడి పాఱఁ బవనపుత్రునియెదురన్ వేఁడిమి సూపఁగ నొకఁడు, న్వాఁడిమగఁడు లేఁడ యే మనం గల దధిపా. 357

వ. ఇవ్విధంబున విక్రమించినభీమసేనుబరసంబును దదీయసైనికులసంరంభంబు నుం బద్మనాభుండు ఫల్గునునకుం జూపి చెప్పె ననిన విని సంజయునకు ధృత రాష్ట్రుం డి ట్లనియె. 358

క. నీచెప్పెడుమెయి సూడఁగ, నీచత వాటిల్లె మనయనీకమునకుఁ దా రేచేటు సెడిరొ కౌరవు, లాచరిత ముపన్యసింపు మంతయుఁ దెలియన్. 359

క. అనవుడు నతఁ డిట్లను న,మ్మనుజపతికి హితులు సెప్ప మానక నీచే సినదుర్నయమునఁ జేటొం,దెను వగవక రణము వినుము ధీరవిచారా. 360

వ. ఇట్లు భీముకడంక గని కవ్వడి దనమునుముకొంచెపుమూఁకలం దోలి మగిడి మనసేనల మర్దించుటకుం దమవారిఁ జేరం జనఁ గౌరవపతి యమ్మారుతి మార్కొ.ని. 361

దుర్యోధనుండు భీమసేనుం దలపడి పోరుట.

తే. ఎందు వచ్చెదు నిలు నిలు మేను గలుగఁ, గడిమి సెల్లునె నీకు నీక్షణమ నిన్ను నంతకునిపాలి కనిచెద ననుచు రోష, రక్తలోచనరుచుల శరములు వఱపె.362

క. రాధేయుండు సుదీర్ణ, క్రోధుం డై గర్జతోడిగుణరవము నభో 1బాధం బొనర్పఁగా నిజ, యోధులఁ బురికొల్పికొని సముద్ధతిఁ గడఁగెన్.363

వ. అ ట్లయ్యిరువురు నుత్సాహంబు వాటించి నిజానీకంబు నిలువరించిన నది ఫురి కొని పోరికి నమసటయుఁ బొండనబలంబును దిరం బయి పెనంగం దొడంగె నట్టియెడ నక్కడ నిక్కడఁ జేయం గలదొరలు దలపడి యుక్కున నక్కజం బగుసమరక్రీడ సలిపి రందు. 364

సీ. కర్ణుఁ డేపారి శిఖండిరథ్యముల సారథిఁ గేతువును గూల్చి రయము మెఱయ విగతాయుధుఁడు బొణవిహతాంగుఁడునుగానుదగ్గుఁ డై తఱుమనతండుదొలఁగ బాఱె దుశ్శాసనపార్శ్వ తు లొండొరు తనువులు నొంచుచు ననిమిషులకు నచ్చెరు వగునట్టియని నేయ వారలయనుచరు లెడసొచ్చి పెనఁగి రంగ

తే. రాజసూయుఁడ దత్పుత్రసారథిశిరంబు, నకులుఁ డొకభల్లమునఁ ద్రుంపఁ జకితమైక లంగునచ్చటిమూఁకఁ జలంబు మెఱయ, నిలిచె నాసూతసూనుండు నృపవరేణ్య.

వ. అట్లు సారథిరహితుం డై నృపసేనుండు వేఱొక్కసూతు నమర్చికొని తండ్రి కిం జక్రరక్షకుం డై నిలిచె నకులుండు నొండుదెస కడరె సహదేవుం డులూ కుని విరథుం జేసి పఱపె సాత్యకిసొబలు లన్యోన్యకేతుపాతనంబును బరస్పర

1 వేథి యగుచు నిగుడఁగ నిజ; వీథిఁ బొలుపారఁగా నిజ.

కంటకర్తనంబునుం జేసి రాశైనేయుండు దురంగంబులం జదిపిన నరదంబు డిగ్గ
నుటకి దోసరించునగ్గాంధారవిభుం గని యులూకుండు. 366

క. మును సహదేవుం డెగవం, జనినప్పుడ యొండుదేరు సవరించుకొనం
గనుట నది వేర్చి యతనిం, గొనిపోయెను సంగరమునకుం దొలఁగంగన్. 367

ఉ. అచ్చటిమూఁక నల్లడల నాతురతం జెడి పాఱి భీముచేఁ
జచ్చెఁ గురుక్షితీశ్వరునిసారథి గూలె హయాళి నుగ్గు గాఁ
జొచ్చె రథం బతండు వెఱ సొచ్చి ధరిత్రికి డాటి పోయి వె
న్నిచ్చిన నీదుమోహవరు లేడ్తెఱ మార్కొని రమ్మరుత్సుతున్. 368

వ. యుధామన్యుండుగృపాచార్యధనువ్రదునిమిన నమ్మహాత్ముండు వేఱొక్కవిల్లెత్తి.

ఆ. కేతనంబు గూల్చి యాతపత్రము దును,మాడి సూతుఁ జంప నధికభయము
గదిరి తేరు దాన కయ్యంబునకుఁ దొలఁగఁగఁదోలె నతఁడు కౌరవేంద్ర. 370

క. శితశరము లుత్తమాజుఁడు, గృతవర్మనిమేన నింతఁ గినుక గదిరి మూ
ర్ఛితుఁడుగఁ జేసె నతఁడు వెస, నతనిం దత్సూతుఁ డెగచె నరదముఁ దొలఁగన్.

అశ్వత్థామ యర్జునుం దలపడి మహాహవంబు సేయుట.

చ. గురుతనయుం డనేకరథికులో దనపార్శ్వములం దుదగ్రులై
దురముకడంకమైఁ దఱుమ దోర్బలశౌర్యము లుల్లసిల్ల ని
ష్ఠురశరవృష్టి ముంచె మధుసూదను మధ్యమపాండవుఁ వియ
చ్చరులు ప్రశంస సేయఁగ నిజధ్వజినీనయనోత్సవంబుగన్. 372

క. అలిగి నరుఁ డైంద్ర మాదిగఁ, గలదివ్యాస్త్రంబు లేయఁ గా నయ్యెయు
జ్జ్వలమార్గణంబులను న,క్కలశభవసుతుండు మాన్పెఁ గౌరవముఖ్యా. 373

వ. ఇవ్విధంబున వివిధాస్త్రంబులం బోరి పోరి. 374

సీ. ఉఱక యశ్వత్థామ యుగ్ర బాణంబులు విజయునిదక్షిణభుజము దూఱ
మూఁడేయ నొచ్చియుఁ బోడిమి సెడక యబ్బలియుం డదల్చెఁ దత్పార్శ్వవర్తు
లగు పెనుమూకల నమ్ములవెల్లిఁ బోరల్క నక్కుంభజునాత్మజుండు
రథ్యచయంబు నారాయణు వానరధ్వజము నవ్వీరుగాత్రమును బొదివె

తే. మెఱుఁగువాలంపగముల నమ్మెయి నరుండు,ద్రోణితోడ భరంపడి రణమొనర్పు
చుండ నట మున్న ధర్మజుఁ డురవడించి,చిత్రసేనుని నమ్ములఁ బిక్కు వఱిచి.375

క. తఱిమి తనమనుముసైన్యము,నుఱుమాడఁగఁ గని సుయోధనుఁడు మున్ను గనే
డ్తెఱ నీయోధులు మార్కొని, యటిముటి నొప్పించి పట్ట నమరి పొదివినన్.

ఉ. పావని మున్ను గాఁ గవలుఁ బార్థుతుఁడుఁ వెస వారిఁ దాఁకినం
జేవ దలిర్ప నచ్చటికిఁ జెచ్చెరఁ గర్ణుఁడు వచ్చి తీవ్రబా
ణావృతమూర్తిఁ జేసె మనుజాధిప యారథికావలిఁ ధను

జ్యావితతస్వనంబున [1]వియద్వివరంబు ప్రపూరితంబుగన్. 377

క. అట్టియెడ [2]మాద్రిపిదపటి, పట్టి కురునృపాలు రెండుపదు లమ్ములు దా
బెట్టుగ నేసిన వేదన, ముట్టుడుఁ జేడ్పడియె నతఁడు మొనయును దలఁకెన్.

మ. కని రాధేయుఁడు దివ్యబాణనిహతిం గొంతేయసైన్యంబు నె
ల్లను నొప్పించిన బీఱువోయె నది యుల్లాసోగ్రుఁ డై ధర్మనం
దను నమ్మేటిమగండు గిట్టుటయు నాతం డల్లి పె ల్లేసినఁ
విను మందస్మితసుందరుం డగుచు నవ్వీగుండు ధీరోద్ధతిన్. 379

వ. అనేకచండకాండంబు [3]లంగంబునం గీలించి. 380

ఆ. వలుఁదనారసంబు వఱుంబుఁ దూఱంగ, నేయుటయును బొండవేయుఁ డార్తిఁ
గూరి నిలువ లేక కూర్చుండఁబడి సూతు, నరద మెగవ తోలఁగ ననియె నధిప.

వ. అనుటయు వాఁ డట్ల చేయం గౌరవులు గడంగి పో నీక పొదువుం డనునెలుం
గులతో నక్కొంతేయాగ్రజుపె న్నాడి కవిసినం గేకయపాంచాలబలంబు లడ్డ
పడి పెనంగె భీమసేనుండు సుయోధను నిలు నిలు మని యదల్చి యమ్ములం
గప్పె నప్పుడు రాధేయుండు రభసంబున. 382

క. పాంచాలురఁ గేకయుల ను,దంచితగర్వమున వాలురమ్ములవెల్లిఁ
ముంచిన నోటఁ యరికరి, పంచాననమూర్తి భీముపజ్జ కొడిఁగినన్. 383

వ. అక్కర్ణుండు నిజరథంబుమెఱయ ధర్మనందను వెనుకొనియె నతండు విశిఖవేదనం
జేడ్పడినచిత్తంబుతో శిబిరంబున కల్ల నల్లన పోవు చుండియుఁ దన్ను నాసూత
నందనుండు మూఁడుదూపుల నేసిన మఱలి యమ్మేటిమగనిమేనం బలుమార్గణం
బులు సొనిపి తత్సారథి సాయకత్రయంబునను హయంబుల శరచతుష్టయంబు
ననుఁ స్రుక్కించె నట్టియెడ. 384

క. ఇరుదెసల నున్నకవ ల,న్నరపతిదురవస్థ సూచి నారాచపరం
పరలు వరఁగించుచును జె,చ్చెరఁ గర్ణునిఁ దాఁకి రతఁడు చిఱున వ్వాలయన్.

తే. వాఁ డిరువుర నుగ్రంపునారసములఁ
గప్పి దంతవర్ణములును గాలవాల
సుందరంబులు నగుధర్మనందనునితు
రంగమంబులఁ బడ నేసి రయము మెఱయ. 386

క. అతనిశిరస్త్రాణంబును, శితవిశిఖనిపాతితంబు నేసి యుదారో
ద్ధతి నకులుకార్ముకము హయ,తతియుం దునుమాడుటయు [4]నతండునునతఁడున్.

క. సహదేవునితే రెక్కి-న, నహితాంతకుఁ డై నకర్ణుఁ డమ్ములవ్వర సం
పిహితశరీరులఁ జేసెను, బహువిధబాణములఁ జలము బలమును మెఱయన్.

చ. కనుఁగొని శల్యుఁ డి ట్లనియెఁ గర్ణునితో నిదియేల ధర్మనం

1 వియత్తలమెల్లఁ బ్రభూ. 2 మాద్రిపదపటి. 3 లొడలంగీలించి. 4 నతఁడు నాతండునున్.

దనుపయి నాగ్రహించెదు హితం బగుకార్యమె యిమ్మహీశు నీ
వనిఁ దెగటార్చిన ట్లయిన నర్జునుఁ డుత్కటశోకరోషముల్
వెనఁగొన నిన్నుఁ గౌరవులఁ బీనుఁగు పెంటలు సేయకుండునే. 389

తే.ఇతఁడుఁ దెగటాఁ తెనేనియు నేమిఫలము,గలదునరుఁబొలియించుటయలఘుశౌర్య
మది కురుక్షితిపాలున కఖిలరాజ్య, సిద్ధియును జేయు నింక నాబుద్ధి వినుము.

వ. అదియునుం గాక 391

క. వాఁడె కురుక్షితిపాలుఁడు, పోఁడిమి నెడి భీముచేతఁ బొదువఁబడియె న
వ్వాఁడిమగని కడ్డము నీ, వేఁడిమి దక్కుంగఁ గలదె వే ఱొకఁ డరయన్. 392

క. పవనసుతుచేత నాభూ,ధవుఁ డీల్గినయేని నీవు ధర్మతనయునిం
గవలఁ గయించుట దలఁప వృథాస్మరణంబు గాదె పరబలభేదీ. 393

క. అనవిని యత్తెత్తి భవ, త్తనయునిదెసఁ జూచి వాయుతనయునిచే నా
తనిపొదువఁబడుట యేర్పడఁ, గని రాధాతనయుఁ డతనిఁ గావఁగఁ జనియెన్.

క. చనుటయు నజాతశత్రుఁడు, దనశిబిరంబునకుఁ బిన్నతమ్మునియరదం
బున నతని నతనియన్నను, గొనిచనియెను సత్వరముగఁ గురుకులముఖ్యా.395

వ. అని యిట్లు సంజయుండు ధృతరాష్ట్రునకు ధర్మనందనుపలాయనం బెఱిఁగించె
ననుటయు. 396

ఆ. మొదలిరాజు సభయముగ నిట్లు సమరంబు, దొఱఁగి చనియె నట్టె పెఱబలంబు
దొరలు నిలిచి పోరు టరిది యనంతర, వర్తనంబు విప్రవర్య చెపుమ. 397

వ. అని యడుగుటయు. 398

చ. అనిమిషవంద్యమాన ఘనసాదరశీలసుధాయమాన స
త్ప్రసవనలినగంధరూప విబుధద్విషదంతకర ప్రతాప సం
జనితనిరస్తకామ మునిసంఘమహార్ణవపూర్ణసోమ వే
దనికరసంవిధేయనిజతత్త్వపరిష్కృత నిత్యనిష్కృతా. 399

క. ప్రమితివిదూరా సుమన, స్సమితిసమారాధనప్రసన్నా కారా
గమనాగమననిరసనా, శమన దమనసాధ్యపరమసారోల్లసనా: 400

మాలిని. ద్విజపతిపృషభాంకోదీర్ణ కారుణ్యపూర్ణా
భజననిరతరక్షాప్రౌఢ నిర్భేదగూఢా
గజదురితసముత్సేకఘ్ను హృత్పద్మనిష్ణా
యజనవిధిఫలత్వావ్యాప్త నిత్యప్రదీప్తా. 401

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున కర్ణపర్వంబునందు ద్వితీ
యాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

కర్ణపర్వము, తృతీయాశ్వాసము.



మచ్చరణాంబుజయుగ
ళీమధుమూర్తిప్రభా[1]విలీనవిమలచే
తోమత్తభృంగభక్తజ
నామృతసరసీస్వరూప హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు కర్ణుండు గొంతేయా గ్రజు విడిచి దుర్యోధనసంరక్షణంబునకుం జనుట విని ధృతరాష్ట్రుండు దన మనంబున. 2

క. అనిలజునకుఁ జాలఁడె నా, తనయుఁడు మోసంబుగాక ధర్మజుఁ డట్లం
బినఁ బో నిచ్చుట రాథా, తనయునకున్ బుద్ధి[2]యగునె తప్పెం దప్పెన్. 3

వ. అని వగచి యుధిష్ఠిరుండు సనినపిదప నెత్తెఱంగున సంగరంబు సెల్లె నని యడి గిన సంజయుం డతని కిట్లనియె నట్లు సని యాధర్మతనయుండు రథావతరణంబు సేసి మందిరంబు ప్రవేశించి సెజ్జ నొడలు సేర్చి నాటియున్న యమ్ములు వెతికించుకొని హృదయంబున నమ్మెయి నున్న పరిభవంబు పీడ యొనర్ప విషాదవివర్ణం డగుచుఁ గవలం గనుంగొని మీరు సమీరనందనుకడకుం జనుం డని చెప్పెనట మున్న నకులుం డొక్కయరదం బొయితంబు సేసికొని యుండుట నయ్యిరువు రుఁ ద్వరితగతిం జని యంబుదంబుచందంబున గర్జిల్లుచుఁ గౌరవులతోడం గయ్యంబు సేయుచున్న భీమసేనుఁ [3]జేరం జని యవష్టంభవిజృంభణంబునం బొలిచి రంత నప్పాండవాగ్రజుతెఱం గేమియు నెఱుంగక నరుండు ద్రోణతోడ భరంపడి రణం బొనర్చుచుండి. 4

క. నెఱి దగఁ దేజిత మై గమి, మెఱుఁగు లడరునారసమున మిక్కిలివడి నే

---

1 భిలీన. 2 యఱుకె. 3 సేనం బొచ్చి.

డ్డెఱి మెఱియ నురము నొంచిన, నుఱ కవ్విఱ్ఱుండు వైచె నుగ్రంపుగదన్. 5
వ. వైచిన నవ్వీరుండు. 6
చ. అది దునుమాడి మేనఁ బదియమ్ములు గ్రమ్మఱఁ గ్రుచ్చి సూతు బె
ట్టిద మగుళోలఁ గూల్చినఁ గడింది మగంటిమి దాన రథ్యసం
పదయును నూలుకొల్పికొని పార్థునిఁ గృష్ణుని నొంచె విస్మయం
బొదవఁగ దేవకోటికి నృపోత్తమ యగ్గురుపుత్రుఁ డుగ్రుఁ డై. 7
వ. అట్లద్భుతవిక్రమంబున నశ్వత్థామ విజృంభించిన సహింపక. 8
చ. హయములు పగ్గముల్ వెడఁదయమ్మున నుగ్గుగఁ గ్రీడి యేయుడున్
రయమున నీడ్చెఁ దే రటు దురంబునకుం దొలఁగంగ నెంతయున్
భరమున నీమొనల్ గలఁగి పాఱె నరేశ్వర వారిసైన్యసం
చయ మెగవఁ మహీతలము సంభృతకంపము గాఁగ నల్లడన్ 9
ఉ. పాఱినఁ జూచి కౌరవనృపాలుఁడు సూతతనూజుతోడ నీ
కాఱియ మద్బలంబునకుఁ గాఁ దగునే వివిధాస్త్రసంపదన్
మీఱిన నీవె సూడఁగ నమేయపరాక్రమ నీకుఁ బాండవు
[1]ల్మాఱె తలంప నీదగుబలంబును జేవయుఁ జూపు మిత్తఱిన్. 10
వ. అనిన విని యబ్బలుమగండు మదోద్రేకంబున మద్రపతి నాలోకించి యిట్లనియె.
చ. కనుఁగొను మిప్పు డేను మురభుస్మరుఁ బార్థుని భీమసేనునిం
దునిమెద నస్త్రసంపదయు దోర్విభవంబును శౌర్యసారము
జ్జనులకు నెల్లఁ దెల్లముగ నా దగుపూనిక పార మెద్ది మే
దినిఁ గురునాథుఁ డొక్కఁడె యతిస్థిరసౌఖ్యత నేలునట్లుగన్ 12
వ. రథరథ్యగతులు నెఱయ మెఱయ బలయుం జూస్మీ యని పలికి విజయంబు వీ
ఱించి గుణంబు సారించి గాండీవంబు నీ కెదు రే యని యగ్గించి యప్పుడు వై
పయి నురవడించుపరసైనికులం జే యొత్తి యదల్చి భార్గవాస్త్రంబు ప్రయోగిం
చిన నస్మహనీయసాధనంబు 13
శా. ఘూరాసేకశరాకృతిం బరఁగి సంక్షోభంబు గావించుచుం
దేరుల్ [2]ద్రుంగఁగ వారణంబులు ధరం ద్రెళ్లంగ నశ్వాలి ను
ద్దీర క్తంబునఁ దేలఁగా భటచయం బత్యంతచూర్ణీకృతా
కారత్వంబు భజింపఁ గేళి సలిపెఁ గౌంతేయసైన్యంబునన్. 14
వ. ఇప్పరుసున భార్గవాస్త్రబాధితం బై యప్పాండవబలంబు వెఱచుఱుచి మరల
పఱచిన మనమూఁకలు వెన్నడిం దఱుమ నాసూతనందనుం డల్లేచి యార్చి
[3]యంటుం దాఁకి విశిఖశిఖలు నిగిడించుచుఁ బొగ లేనిమంట పగిదిఁ బ్రదీపుం
డయినఁ దదుత్సాహంబున కోటువడి యాసైన్యంబును జనంబులు హాహాకా
రంబు లెసఁగ దీనదశం బొంది ముకుందపురందరనందనులం బెరొక్కొని యా

1 మాఱు మనంగ నీ. 2 వ్రక్కఁగ. 3 యదరంటం దాఁక.

క్రందించి రట్టియెడ. 15

ఉ. గాండివి శౌరి కిట్టు లనుఁ గర్ణునిఁ జూచితె యేకవిక్రమో
ద్దండతఁ దెంపు సేసి పటుదర్పము సూపుచుఁ దేఱి చూడ రా
కుండెడునట్లుగా నలుక నుగ్రత మండెడు నిష్ఠు నేర్పుమై
నుండక యీసునం దొడరి యోటమి దెచ్చికొనంగ నేటికిన్. 16

క. వచ్చిన మఱి గెల్పు గొనఁ, బచ్చునె తనయెడలు గలుగ వైరుల గెలువఁ
వచ్చుం దఱి వచ్చిన నది, మెచ్చుజయార్థులకు [1]మకుదమిత్రధ్వంసీ. 17

తే. పట్టపగలింటిసూర్యునిపగిదిఁ గర్ణుఁ, డుగ్రమూ ర్తియై వెలుఁగుచు నున్న వాఁడు
మనరథం బిప్డు మాధవ మరల నిమ్ము, బ్రదికియుండిన శుభములు వడయవచ్చు.

వ. అనిన విని వాసుదేవుండు వడముడిదిక్కు విలోకించునెడ నతండు కర్ణునకు మార్కొని పరాక్రమించి పాండవసైన్యంబు నిలువరించి ధృష్టద్యుమ్నశిఖండిసాత్యకిద్రౌపదేయాదిరథికు లారథికునిం దలపడఁ దానును గౌరవులపయిం గడంగె నట్లమ్మేటిమగనియాటోపం బప్పటికి వైరినివారణంబునకుఁ జాలియునికి యనుసంధించి రాధేయుం డొరులలో డయ్యం బొరుటయుఁ బార్థుండు డప్పి దీర్చికొనుటయు మేల కాక యని యూహించి యమ్ముారి దేరక్కురు సేనాధిపతి సంగ్రామంబు సేయుచక్కటి కెడ గలుగం గొని చని యన్నరుని తో మన మశ్వత్థామతోడిపెనంకునం జిక్కినసమయంబున ధర్మనందనుండు సూతనందనున కగ్గమై యుండె నాతం డతనియమ్ముల నొచ్చెనో యని తలం చెద నయ్యవనీశునవస్థ యెఱింగి మఱి నీ వయ్యంగరాజు సమయింపం గల వాఁడ వనుటయు. 19

ఆ. అన్న నొచ్చె నన్నయమ్మాట చిత్తంబు, గలఁప నిజబలంబుఁ గలయఁ జూచి
యన్న రేంద్రుఁ గాన కనిలనందనుకడ, కేగి యడిగె నతఁడు నిట్టు లనియె. 20

ఉ. కౌరవకోటి నేఁ బొదివి క్రందుగఁ గయ్యము సేయఁ గర్ణుఁ డా
భూరమణుఁ వడిం గదిసి భూరిశరంబులు మేన నింప నో
వ్వారుటయుం దొలంగె నతఁ డాహవరంగమునందు లేఁడు నీ
వారయు మింత కెట్లగునొ యచ్యుతుఁ డుండఁగ నట్టులే లగున్. 21

వ. అనిన వివ్వచ్చుండు వృకోదరున కిట్లనియె. 22

క. క్రూరము లగుసూతసుతుని, నారాచము లొడలఁ బెక్కునాటినఁ జేత
స్సారము సెడి శిబిరమునకు, నారా జేఁగెనఁ గొ యకట యటు గా నోపున్. 23

క. ద్రోణాచార్యునియుగ్రపు, బాణంబుల కోర్చి యతఁడు వడునంతకు న
క్షీణధృతి నసమసమర, క్షోణి నిలిచి కర్ణుచేతఁ [2]గోల్పోయెఁ గదే. 24

వ. అని పలికి యనిలనందను నాలోకించి యన్నరుం డానృపాలుతెఱుం గెఱుంగు

---

1 నం ద్రమిత్రధ్వంసీ. 2 గోల్పడియెఁగదే.

టకు నీ వరుగు మేను సేనమొగంబున నిలిచెద ననిన విని యవ్వీరుం డవ్వి
ధంపునడవడి నీకుఁ జనుం గాని జనంబులు నన్నయినం బోరి కోహటించి
పోయె నని యాడుదు రని చెప్పిన నప్పార్థుండు. 25

ఆ. సరభసముగ నన్ను సంశప్తకులు వీరె, తోడనె చున్న వారు దొలఁగి నాకు
నరుగ నెట్లు వచ్చునని చూపె నతనికి, నపుడు గడఁగి వచ్చు నబ్బలముల. 26

క. చూపుటయు నగ్గలం బగు, నేపునఁ గిమ్మీరవైరి యేన కలఁచెదఁ
రూపు సెడఁగ నిమ్మొనలను, భూపతి నరయంగ నీవ పొమ్మనియె నృపా. 27

కృష్ణార్జునులు ధర్మరాజు సేమం బరయ నతనిశిబిరంబునకుఁ బోవుట.

వ. అనిన నట్ల కాక యని యర్జునుం డచ్యుతు నాలోకించి యామహీపాలుం
గనునంతకు నామనంబు గలంగెడు రథంబు రయంబునం బోవ ని మ్మని పలుకు
టయు నతండు భీముం జూచి యేము మీయన్న సేమం బరయుట వలయు
పని గావునం జనియెదము నీవు కురుసైన్యంబుల జయించుట యరుదె గెలుపు
గొను మని యగ్గించుతెఱంగున దీవన లిచ్చి తురంగమంబులం ద్వరితగతి
నడపె నివ్విధంబున మాధవధనంజయులు సమరంబునకు సమీరనందనుం
జాలించి శిబిరంబున కరిగి ధర్మనందనుమందిరంబు ప్రవేశించి యేకతంబ
శయ్యాతలంబున నున్నయన్నరపతిం గని యాతండు గుశలి యయి యునికికి
ముదంబు నొందుచుం దదీయచరణంబులకుఁ బ్రణతులయి రాధరణీనాథుండు
వారలు రాధేయు వధించి వచ్చిరకాఁ దలంచి డెందం బలర మందస్మితఁబు
తో నభినందించి వారలవదనంబులు వీక్షించి యి ట్లనియె. 28

మ. సుర లైనం జల మెత్తి కర్ణుని రణక్షోణిఁ జయింపంగ నే
ర్తురె యవ్వీరుఁడు జామదగ్న్యకలితాస్త్రుం డిద్ధతేజంబునఁ
దొర సప్తార్చికి లావునం బఱనుతోఁ దుల్యుం[1]డు కల్యుండు సం
గరసంక్రీడలయందుఁ బేర్కొనఁ దగుఁ గాంభీర్యధైర్యంబులన్. 29

తే. అట్టిబల్లిదు ననిఁ దెగటార్చి మీర, లేమియును గాక వచ్చితి రింతసంత
సంబు దొరకొనునే [2]నామనంబుచింత, వంత యెల్లను జెడ నరవర్యులార. 30

చ. అతనికి నాకునుం గలిగె నాహవ మింతకు ముంద రందుఁ బా
ర్థుతుఁడును సత్యకాత్మజుఁడు శాంతనవాంతకరుండు ద్రౌపదీ
సుతులును జూడఁగా నతఁడు సూతహయధ్వజపాతనంబు నే
సి తనువు దీవ్రకాండములఁ జెండఁగ నే వెగ డంతితం గడున్. 31

వ. అప్పుడు దుర్యోధనప్రభృతిధార్తరాష్ట్రులకు భీమసేనుప్రభావంబున బ్రదుక
రానియంత వుట్టిన నన్ను విడిచి యాతం డట పోవ నేనిట వచ్చితి నని చెప్పి
వెండియు గాండీవి నుద్దేశించి. 32

1 డు శల్యుండు. 2 మానసంబుచింత.

సీ. పదుమూఁడువర్షముల్ పగలును రేలును గర్ణుదర్పం బెట్లు గడతు నాఁ కొ-
యనుచింతఁ జేసి యాహారనిద్రలు లేక పరితాప మందితిఁ బశువుఁ జేయ
విప్రులు పట్ట రా వెఱ సొచ్చి యొదిఁగెడు గవయంబుచాడ్పునఁ గర్ణభీతి
నుల్లల నుడుకుచు నుండుదుఁ [1]గర్ణుండు విడువక మోమున వ్రేలు నాకు
తే. సురనదీసుతుచేతను గురునిచేతఁ, బడనిపరిభవమున వాఁడువఱిచె నన్ను
నంతయుఁగు నీఁగఁ గాంచి నీయట్టియనుజు,వలనఁ జేజంబు వడసితి నలఘుచరిత.

చ. వెరవును లావు దివ్యశరవీర్యము శౌర్యముఁ గల్గుకర్ణు నె
ప్పరుసునఁ జంపి తీ వతని బంధులు మిత్రులుఁ బుత్రులుఁ సము
ద్ధురబలు లాజికేలినిరతుల్ ధృతరాష్ట్రనిపుత్రు లెల్లఁ ద
త్పరిజను లెట్టు లట్టు లనిఁ బ్రాణము లిత్తురు వాని కడ్డ మై. 34

చ. అరు దిది నీవు నొవ్వక మహాబలుఁ గర్ణు వధించి తాతఁ డ
క్కురుపతి సంతసింప నరుఁ గూల్చెద సంగరభూమి నేన యొ
క్కరుఁడును వీఁకఁ దాఁకి యనుగర్వపుమాట సనంగ నీక నే
టిరణములోన నిట్లు ప్రకటింతె భవద్భుజవీర్యశౌర్యముల్. 35

చ. పలికిన నేమి బీరములు వల్కుట సేవకనీతి యాసభం
బలుకునె యట్లు జూదపునెపంబున ద్రౌపది నింతకాల ము
ప్పలుకు లలంచు చుండె మదిఁ బాయవు గీజినయమ్ము లట్ల దో
ర్బలదృఢలీల నిప్పు డవి వాపితి తీర్చి తలంత యంతయున్. 36

క. అతిగర్వాసమున్న త మగు, నతనిశిరము వానివార లందఱు బాహ్యో
ద్ధతితోఁ జూడఁగ సమర, ఖ్యాతి డొల్లెనె విజయ నీదుశితభల్లమునన్. 37

క. ఈరసమునఁ గదిసి శ రా,సారము వై గురియ నీవు సక్రోధుఁడ వై
వేరురమున వెస నాటిన, తోరం బగునారసమునఁ ద్రుల్లి కెడసెనే. 38

వ. అనిన ధర్మనందనునకుఁ బురందరనందనుం డి ట్లను నేను సంశప్తకులతోడఁ
బెనంగు చుండ ననేకరథపమూహసమేతుం డయి యశ్వత్థామ వచ్చి నన్నుం
బొదివిన. 39

క. ఏనూఱురథంబులు వెసఁ, బీనుఁగుపెంటలుగఁ జేసి వేర్చినఁ గుపితుం
డై నిప్పు లురులుకన్నుల,తో నక్కొదండగురుసుతుఁడు నామీఁదన్. 40

క. ఉఱక యడరి మెఱసినయే, డ్తెఱ నెఱయఁగ గుడుసువడి యతిస్ఫురితరుచిఁ
మెఱసి ధను వనలవలయము, తెఱఁగున జతుర్గతిప్రతిహతిం జేసెన్. 41

క. స్వాతిగతుం డగుశుక్రుం, డే తెఱఁగునఁ బరఁగఁ జేయు నెసకపువర్షం
బా తెఱఁగున సాయకవ,ర్షాతిశయం బావహించె నతఁడు నరేంద్రా. 42

క. తనయరదం బెడ్డెసఁ జూ,చిన మొగఁసున వ్రేల దీప్తశితవిశిఖములఁ

---

1 దన్మూర్తి. 2 సమున్నతుఁ డగు.

ననుఁ గృష్ణుం గప్పిన నే, ననఘా కెల నరయఁజాల నైతి వెగడునన్. 43

క. పదపడి యొకభంగి నతని, మద మడఁచినఁ దొలఁగఁ బాతె మానముదూలం
దదనంతరంబ నిన్నున్, న్వెదకితి నరనాథ మనయనీకములోనన్. 44

క. ఆలోఁ గర్ణునిచేతఁ, దూలనిచతురంగములను దొరలను ధరణీ
పాల మనమొనల గానను, వ్రాలినదర్పమున మెఱయువడముడిఁ దక్కన్. 45

క. ఆతనిచే నీ విక్కడ, [1]కేతెంచుట వింటి నేమ మెఱుఁగుతలఁపు మై
నే తెంచితి నవ్వీరుని, చేతులలా వస్తదీయసేన నిలుపుటన్ 46

క. మనుజేంద్ర కుశలి వగునినుఁ, గని నామన మూఱడిల్లెఁ గావున మగుడం
జనియెదఁ గొనియెద రాధా,తనయునితల సలము నెఱయ దర్పము మెఱయన్.

క. ననుఁ జూడుము వేడుకకుం, జనుదెంచి భవద్బలంబు సంతస మందం
దునిమెదఁ గర్ణుని దుర్యో,ధనుకోర్కియు నీమనంబు తాపముఁ దీఱన్ 48

మ. ధనురాచార్యునిచావు సూచి తగ రాధానందనుం డాసుయో
ధనునిం దమ్ముల వారిసైన్యములనుం దాఁ గాచువాఁ డై రణం
బునకుం బూనుట నింత సేయ వలదే భూపాల యే పారి మం
డునె యాఱుం గలదీపమ ట్లతఁడు మండుం గాక యే నార్చెదన్. 49

చ. నరవర పంపు మేను బ్రథనంబున కేఁగిన సూతసూనుఁ డు
ద్ధురత నెగిర్చెనేనిఁ దల ద్రుంపక తక్కిన విప్రుతోడ ని
ప్పురసున నిచ్చువాఁడ నని పల్కి పదంపడి యీక తక్కుఁ దు
ష్పురుషునిఁ జూచుచూడ్కి ననుఁ జూడుఁడు నీవును వాసుదేవుఁడున్. 50

వ. భీమసేనునకు సేనాముఖంబునఁ దాన నిలుచుట భరం బయి యుండు నేను నుం దడయుట గర్జంబు గాదు పోయెద ననిన విని యమ్మనుజపతి గర్ణుండు కుశలి యై యుండుట యెఱింగి యతనిబాణంబుల నొచ్చినవాఁ డగుట నలుక గదిరి యక్కిరీటితోఁ ని ట్లనియె.

ధర్మరాజు గర్ణుండు బ్రదికియున్నవాఁ డని యర్జునుం గినిసి పలుకుట.

క. అనిలోఁ దెరలుట దొలఁగుట, యనునివి ననుఁ గాక నొచ్చియైనను గల నె
ల్లను వెడలఁ జనునె యే న,ట్లును గా కిట వచ్చుటం జులుక నైతిఁ గడున్. 52

క. విను కర్ణున కే నోడితి, నన నేటికి నీవు నోడి తనిలజమార్ద్రీ
తనయులు మున్నే యోడిరి, మనతోఁ గూడంగఁ గంస[2]మర్దియు నోడెన్. 53

క. కావున మన మిఁక ననికిం, బోవం బని లేదు విపినభూమికిఁ జని య
చ్చో వెఱపు దక్కి తపసుల, మై విచ్చలవిడిఁ జరింత మందఱముఁ దగన్. 54

క. కాదేని బిరుదు లాడక, సాదుల మై వినయ మొప్పఁ జని కురునాథుం
డేది పనిచినను జేసి ద,యాదృష్టి నతండు సూచునట్లుండఁ దగున్. 55

---

1 యేతెంచుట. 2 మర్దనుఁ డోడెన్.

వ. అని కెంజాయ రంజిల్లుకన్నుల నన్నరు నాలోకించి. 56

ఉ. నీ తెఱఁ గిట్టిదేని రణనిష్ఠకుఁ బూనక కార్యవాది వై
దై వ్రతవనంబునందఁ సముదగ్రభుజాబలదుర్జయుండు రా
థాతనయుండు వాని ననిఁ దాఁక నశక్యము నాకు నన్న నే
నీ తెరు వేల వత్తు మహిఁ యేల నశక్తుఁడు గాఁక నేయునే. 57

తే. అని వధించెదఁ గర్ణు నే నని ప్రతిజ్ఞ, నేసి యిటు దెచ్చి న న్నిట్లు నేసి తింత
కెట్లు నేర్చితి పొడవుగా నెత్తి [1]నేల, వైవ నోర్చితి ననుఁ బగవారినడుమ. 58

ఉ. పంకజనాభుఁడుఁ వినఁగఁ బల్కినయప్పలు కిమ్మెయిం దుదిఁ
బొం కగు టోర్చి తిట్టినినుఁ బుట్టినయప్పు నుతించెఁ బోరికిఁ
శంక గొనండు గెల్చుఁ గురుసంఘము నీతఁడు పుణ్యుఁ డన్న యా
బొంకరి దివ్యవాణియుఁ దపోధనులుఁ మము ని ట్లలంతు రే 59

క. ఏను మప్పలుకులు పాటిగఁ, గొని దుర్యోధనునితోడఁ గొంటిని బగ ము
న్ను నిజంబుగ నెఱుఁగను వీఁ, డని రాధేయునకు వెఱచు నని యే నిన్నున్.

సీ. దేవత లిచ్చినతేరు నశ్వంబులుఁ గపికేతనంబును గలవు దైవి
కంబుచే నున్నది గాండీవ మనఁ దాటిమంతవి ల్లది గాక హరి రథంబు
గడపెడు నట పరికర మిట్టి దై యుండ నెట్లు కర్ణున కోడి యిట్టు వలియఁ
బాఱు తెంచితి నీవు భండనంబునఁ గర్ణుఁ గని పాఱు దని సుయోధనుఁడు నెప్పె

తే. నది నిజంబుగఁ గొనక బేలైతి నాదు, [2]బేలతనమునఁ గాదె పాంచాలమాత్స్య
పాండ్యాలాదిగఁ గలిగినబంధుమిత్ర,జనులు దెగటాఁజే రప్రయోజనముగాఁగ.

వ. అని పలికి కృష్ణునానతం బాలోకించి కర్ణు నిగ్రహించుట యశక్యం బయ్యె సుయోధనాదికారవులు గనుంగొన వానిచేతం బరిభవింపఁబడి యేను జీవంబు తో నునికిం గడచినకష్టంబునుం గలదే యదియ ట్లుండె నేను జావుదప్పివచ్చుట వడముడికతంబునం గలిగె నతం డొక్కరుండును బ్రాణంబులు డాఁపక పర బలంబులు బడలువడం బోరు చున్నవాఁడు. 62

క. అని పార్థఁడు జూచి యతఁ డి, ట్లను నేఁ డభిమన్యుఁ డొండె హైడింబుం డొం
డెను గలిగిన ని ట్లగునే, విను మును చేసినది యనుభవింపఁగ వలదే 63

ఆ. నిన్నుఁ దృణముఁ జేసి నన్నాదురాత్ముండు, బంధుహీనుఁబోలె బఱుప నెడరు
దోఁచి నప్పు డొదవి తొలఁగించువానిఁ గా, కన్యు నేల బంధుఁ డంద్రజనులు.

చ. హరి గలుగంగ నేటికి భయంబున వచ్చితి నీదుగాండివం
బెరవుగ నిచ్చి నీవు నొగ లెక్కి హరిఁ రథిఁ జేయఁ గన్న ని
ష్ఠురభుజవిక్రమోగ్రుఁ డగు సూతతనూభవుఁ దత్సహాయులం
బొరిగొనఁడే సుయోధనునిబోడిమి [3]దూలఁగ నొక్కమాత్రలోన్. 65

---

1 బయలవైవ నేర్చితి 2 బేలుఁదనమున. 3 మాలఁగ.

ఆ. గొంతికడుపునందుఁ గొడుకుఁజూలై నీవు, దోఁప కుండ వైతి తోఁచినట్టి
పిండ మెడలి యైనఁ బిదప దిగంబడ, దయ్యె నింత పుట్ట దట్టు లైన. 66

{ అర్జునుఁడు దన్ను ధర్మజుఁ డాడినపలుకులకుఁ గోపించి యతనిశత్రు నఱుక వాలు వెడలికొనుట. }

సీ. అనినఁ గృపాణంబు గొని సవ్యసాచి యవ్విభు వ్రేయఁ దలఁచిన విష్ణుఁ డెఱిఁగి
వాలు గేల నమర్ప [1]వలసినకత మేమి, కౌరవు లియ్యెడ లేరు మనము
ధరణీశ్వరునిసేమ మరయంగ వచ్చితి మీతనికుశల మి ట్లేర్పడంగఁ
గంటిమి సంతోషకాలంబు గా కిది క్రోధకోలమె వధ్యకోటి యిచట
ఆ. నేఁడు గాఁగ నలిగి తీ వని పలికిన, రూఢిభంగి యగుకటాక్షదృష్టి
యానరేంద్రమీఁద నడరంగ నర్జునుఁ, డమ్మురారి కిట్టు లనియె నధిప. 67
క. విను మొరులకు గాండివ మి, మ్మని న న్నెవ్వండు వలికె నతనిశిరము గ్ర
క్కున బగులవ్రేయుటకుఁ జే,సినవాఁడఁ బ్రతిజ్ఞ నాదుచిత్తములోనన్. 68
తే. ఇట్టికష్టపుఁగేలికై యిట్లు సేయఁ
బ్రతిన వట్టుట దగదె యిప్పలుకు నీవు
వినఁగ నితఁ డాడ నిమ్మహీవిభుఁడు ధర్మ
వంతుఁ డగుఁ గాక చంపనవలయుఁ గృష్ణ. 69
వ. చంపి పాలితప్రతిజ్ఞుండ నైననాకు నసత్యంబు రా కుండఁ బరిహరించెద దీనికి
నీ వేమి సెప్పెదవు సెప్పుము జగత్కృత్యసాకల్యవేదివి నీ చెప్పినట్ల చేయం గల
వాఁడ ననుటయు నచ్యుతుండు పోపొమ్మెక్కడివాఁడ వని యదల్చి వెండియు
ని ట్లనియె. 70
ఆ. నీకు వృద్ధసేవ లే కున్కి యెఱుఁగంగ, నయ్యె రిత్త యిట్టు లడిచిపడుటఁ
బట్టి ధర్మవిధివిభాగజ్ఞు లైనవా, రేల చేయఁ జూత్తు రిట్టిదాని. 71
క. చేయంగ వలయువానిం, జేయుట యిట్టివియె కొన్ని చేయ కునికి ధ
ర్మాయత్తచిత్తుఁ డై నా,నాయోగ్యస్థలము లెఱిఁగి నడవఁగ వలదే. 72
క. సత్యంబు నహింసయు ననుఁ, నత్యుత్తమధర్మయుగళ మందు నహింసన్
సత్యము గాచుట ధర్మ మ,సత్యమున నహింసఁ గావఁ జను నండ్రు బుధుల్. 73
ఆ. కర్మసూక్ష్మభంగి గానక యిమ్మెయి, సత్యరక్షణంబు సలుపుపొంకె
భ్రాంత ధర్మపరుఁడు రా జిమ్మహాత్ముఁ జం,పఁగఁ దలఁచుట ధర్మపథముగాదు. 74
క. విను పిన్ననాఁడు నీ వీ, యసుచిత మగువ్రతము వట్టి తది గాకయు బె
ట్టనృతము సూనృతమును నీ,కనియెడు చందంబు బుధులు గయికొనరెందున్. 75
వ. అది యెట్లంకేని. 76
ఆ. ప్రాణహాని వచ్చుపట్టున సర్వధ,నాపహారవేళయందు నడపు
సత్య మనృత మం డ్రసత్యంబు సూనృత, మని పరిగ్రహింతు రార్యజనులు. 77

1 వలసినపనియేమి.

వ. వినుఁ బెద్దయు వినికి లేనివాఁడు కౌశికుం డనునొక్కవిప్రుం డొక్కవిశిష్టగ్రా
మంబున కనతిదూరంబున సరిత్సంగమపుణ్యక్షేత్రంబున వసియించి సత్యంబ
పలుకువాఁడ నని వ్రతంబు వట్టి సత్యవాది యనం బ్రసిద్ధుం డయి తపంబు
సేయు చుండ నొక్కనాఁడు మ్రుచ్చులం గని వెఱచి పఱతెంచినజనులు
గొంత అయ్యాశ్రమంబుచేరువఁ బొదలఁ దూఱి రంత వెనుతగిలివచ్చుమ్రుచ్చు
లత్తపోధనునికడ కేతెంచి యిప్పు డిట వచ్చినవార లెట వోయి రని యడిగిన
నతండు సత్యవిభాగవిధిజ్ఞుండు గామిఁజేసి తన కసత్యంబు వాటిల్లు ననుశంక
నీగుల్మలతాగహనంబు సొచ్చి రని చూపి చెప్పిన నత్తెక్కలికాఱు వారలం
జంపి ధనమ్ము గొని రమ్మని తద్వచనదోషంబున నరకప్రాప్తుం డయ్యె ననుఁ నితి
హాసంబు విందుము హింసాకరం బగుసత్యంబు ధర్మంబు గాదు తొల్లిత వినిన
దానిన పట్టి మూఢుండు పెద్దల నడిగి తెలిసికొనక వర్తించి దుర్గతిం బొందు
నింతవట్టు విచారించి యజాతశత్రుండు వధ్యుం డవుం గాఁ డని నిశ్చయింపు
మనుటయు నర్జునుం డిట్లనియె. 78

తే. తల్లిదండ్రులమాఱ్కి హితంబుసెప్పి, నన్ను ననుచితకృత్యంబునకుఁ దొలంగఁ
ద్రోచితివి లోకమున నీకు గోచరంబు, గానిధర్మ [1]నిబోధంబు గలదె కృష్ణ. 79

క. జనములు నృథాప్రతిజ్ఞుం, డని నను నిందింప కుండ నగ్రజుఁడు సుఖం
బునికియుఁ గలిగెడునట్లుగ, ననుగ్రహముఁ జేసి చేయునది పనుపు దగన్. 80

వ. అనిన నతం డతని కిట్లనియె. 81

కృష్ణుఁ డర్జునుఁ బ్రతిజ్ఞాభంగంబు గాకుండ ధర్మజు దూఱు మని చెప్పుట.

చ. అతిశితకర్ణబాణహతి నంగము నొచ్చినచాన నల్గి యి
ప్పతి నిను నొవ్వఁ బల్కుటిది ప్రాభవ మింతియె కాక నీయెడ
మతిఁ బటుకోపముం గలదె మారుతసూనుఁడు నీవుఁ దమ్ములం
జతురవినీతి నీతనివశంబునఁ గాదె చరింతు రెప్పుడున్ 82

క. కావునఁ బ్రభుత్వసంపద, నీవిభుఁ డొడినది యెల్ల నెగ్గుగొనక నా
చే వినుము నీదుప్రతినకు, నేవిధి నేయ నగు దాని నేర్పడ ననఘా. 83

క. నీ విట్టివాఁడ వని ధర,ణీవిభునిం బలుకు మదియ నీచంపుట సం
భావించి పిదపఁ బ్రణతుఁడ, వై వినయము సేయు చిత్త మలర నతనికిన్ 84

వ. అట్లయిన నసత్యదోషంబునకు గురువధపాతకంబునకుం దొలంగి సమాహి
తుండ వగుదు తదనంతరంబ కర్ణుని సమయింపఁ జనుటకు నమ్మనుజపతి యను
మతి వడయుద మనుటయు నప్పలుకుల కభినందించి పురందరనందనుండు ధర్మ
నందను నుద్దేశించి. 85

మ. కనదస్రంబుల నుజ్జ్వలోద్భటగదాఘాతంబులం గాఱఁ గే
లను విద్విట్చతురంగసంఘములు గూలం గేలి సల్పంగఁ జా

---

1 విచారంబు గలదె.

లినయూభీముఁడు వల్కుఁగాక నను దోర్లీలాసమగ్రుండ వై
యనిలో నిల్వఁగ [1]లేనినీ విటుల కీ డాడంగ నగ్గొండవే. 86

క. న న్నెఱిఁగి యెఱిఁగి యిట్లనఁ, జన్నే నీజిహ్వ వెక్కుశకలము లై పో
కున్నది యేలొకో రణమున, నెన్నఁడు నీ వేమి సేసి తింత యనుటకున్. 87

క. నకులుఁడు సహదేవుండును, బ్రకటభుజాస్ఫురణమున నరాతిబలము నే
లకుఁ గోలకుఁ దెత్తురు నో, రికి వచ్చినయట్టు లాడిరే యిబ్భంగిన్. 88

సీ. నీవు జూదం బాడఁగా వైరబంధంబు గౌరవజాతితోఁ గలిగె మనకు
రాజ్యనాశంబు నరణ్యవాసంబును దాస్యదైన్యంబు నత్యంతదుఃఖ
ములుఁ దెచ్చికొంటి సి గ్గొలయదు నీమనంబున నించుకేనియు ననికిఁ జాల
కున్న వానికిఁ దాల్మి యొప్పుఁగాక ప్రల్లదములు వలికినలాఘవంబు

తే. నెందు మున్నేమి సేసినఁ జెసి తింక
నైన దుర్బుద్ధితనములు మాని తగిన
పౌరుషము లేము నేయఁగ నూప కుండు
మిడుమ వడువాసు సైఁతురే యింతపట్టు. 89

వ. అని యగ్రజు నప్రియంబు వలికి యంతరంగంబు సంతాపంబు వొంద నిట్టూర్పు
నిగిడించి యంతకము న్నొఱఁబెట్టినవాలు వెఱికినం గనుంగొని పద్మనాభుండు
గ్రమ్మఱ నిది యేమి యని యడిగిన నతం డే నిన్నరనాథు నో నాడిన పలుకు
లకుఁ బ్రాయశ్చిత్తంబు [2]దలద్రెంచుకొనుటయకా నిశ్చయించితి ననుటయు
నమ్మహాత్ముఁ డాత్మప్రశంస సేయు మది మరణం బని పెద్దలు సెప్పుదు రను
టయు నీచెప్పినట్ల చేయ కునికింగడచినయధర్మంబును గలదె యిట్లు సేయు
వాఁడన కాక యని యూధనంజయుండు ధనుర్ధరుండై ధర్మనందనున కిట్లనియె.

ఆ. హరుఁడు దక్కఁ జాపధరుఁ డొరుఁ డెన నాకుఁ
ద్రిభువనముల లేఁడు దిశలు గెలిచి
తెచ్చి నీకుఁ బ్రీతి నిచ్చితిఁ చెసుపాఱు
ధనము రాజసూయదక్షిణలకు. 91

వ. దీప్తప్రతాపం బగుసంశప్తకసంచయంబు నడఁగించి కించిదవశిష్టంబుగా నష్టంబు
సేసితి గురుసేన నాచేతం గూలి యెట్లున్నదియో యటు సూడు మని పలికి
మొగంబు బిగువుడిపికొని సవినయంబుగా దండప్రణామంబుసేసి నిలిచి చేతులు
మొగిడ్చి యజాతశత్రున కిప్పురహూతపుత్రుం డి ట్లనియె. 92

క. నను సుప్రసాదదృష్టిం, గనుఁగొను మే నిపుడు గొన్ని కాలు లఱిచితిఁ
మనుజేంద్ర వానిఁ బెడచెవ్వ,లను బెట్టుము వేఱుగాఁ దలంపక దయతోన్.

తే. విసుము సత్యంబ పలికెదఁ దనువుఁ బ్రాణ
ములును నీసొమ్ముగా మదిఁ దలఁతు నేను

---

1 లేక నీ విటుల. 2 దలగోసికొనుటయు.

నాదున్న త్తంబు భవదధీనం బనంగ
నేల పనుపుము నను భీముపాలి కధిప. 94

క. ఓపి యతనిరణభారము, వా పెదఁ గౌరవ్యసేన బడలుపఱిచి సా
టోపతఁ గర్ణునిఁ దునిమెద, మా పెదఁ గురురాజుదురభిమానము బలమున్. 95

వ. ఎల్లభంగుల నేఁడు రాథం బుత్త్రరహితం జేసెదఁ గాదేని గొంతి యైన నట్టిద
యగుం గాక. 96

చ. అన విని యమ్మహీరమణుఁ డాతని కిట్లను మీకు నాకతం
బున బహుదుఃఖముల్ గలిగె భూరికులంబున కప్రియం బొన
ర్చినయవినీతుఁ బాపపరు ప్రేయఁ దగుం దల ద్రెవ్వ నీమనం
బునఁ గృప పుట్టి కాచినను బోయెద నిప్పుడ యేను గానకున్. 97

క. ననుఁ దొఱఁగి నీవు సౌఖ్యం,బున నుండుము సమరభీతు భుజబలహీనున్
జనపతిఁ గాఁ జేయుట యొ,ప్పునె కట్టుము పట్ట మనిలపుత్త్రునిఁ బ్రీతిన్ 98

వ. అని వలికి సెజ్జ డిగ్గి ననవాసగమనోన్ముఖుం డయినం గసుంగొని కమలనాభుం
డాభూపతిచరణంబులకుం బ్రణతుం డై యిట్లనియె. 99

సీ. నరునిప్రతిజ్ఞ భూవర ము న్నెఱుంగని యింతియ [1]కా దేను నితఁడు నిప్పు
డాడినమాటలు నంతరంగంబునఁ బట్టవు వేర్చుకోపమున నీకుఁ
దను నెవ్వఁ డుఱక యన్యునకు గాండీవ మిమ్మని ధిక్కరించె నాతని వధింపఁ
బ్రతిన [2]పట్టినవాఁడు భావ్యంబు గానియప్పలు కీవు వలికితి పరమధర్మ

ఆ. మైనసత్యనిష్ఠవానిఁ బొందుట కోర్వ, కునికిఁ జూచి యేన యుల్లమునఁ ద
లంచి యట్లు వలుకఁ బంచితి గురునిఁ గీ, డాడుటయ వధించుటగుటఁ జేసి 100

క. శరణము వేఁడెదను భవ,చ్చరణంబులు వట్టికొని నిసర్గదయాని
ర్భరబుద్ధిని గావుము మ, మ్మిరువుర నీతప్పు సైఁపు మెల్లవిధములన్. 101

క. సూతసుతునిమెడ నెత్తురు, భూతలమున నివురు నేఁడు భూనాయక నీ
వాతనికి నలిగినప్పుడ, చూ తెగియెం బూని [3]యేన చుమ్ము పలికెదన్. 102

క. విను సత్యం బాడెదఁ బా,ర్థునిచే నేఁ డెల్లభంగిఁ దనుమం బడుక
ర్ణునిదెసఁ జింతయు వంతయు, మనుజేశ్వర విడువు పంపు మమ్ముఁ దెలివితోన్.

ధర్మరాజు గృష్ణునివాక్యంబులంగలంక జేటి ప్రసన్నుఁ డగుట.

వ. అనుటయు ధర్మసూనుండు ససంభ్రమంబుగాఁ గృష్ణు నెత్తి యతండు ప్రాంజలి
యై యుండ నతని కిట్లనియె. 104

క. ఇది యట్టిద మోసంబునఁ, బడిలుఁడఁ గా కేను మున్ను పదరినకతనన్
హృదయము గలఁగిన నా కె,య్యెడియును దోఁపమి వికారి నైతి మహాత్మా.

ఆ. ఇట్టి నన్ను ననునయించి బోధించితి, కరుణ పేర్మిఁ జేసి గారవమున

1 కాదు నిస్మృతఁ డిట్లు. 2 పట్టినవాని. 3 యేను సుమ్ము.

నజ్ఞు లైనమమ్ము నాపత్సయోనిధి, మునుఁగ కుండఁ గాచి తనఘుమూర్తి. 106

వ. అనియె నప్పుడు విచర్ణం బగువదనంబు వాంచి యున్న వాసవిం జూచి వాసు దేవుండు నీ విట్లు విషణ్ణుండ వగుట గర్జంబు గా దిమ్మెనీపతిముఖప్రసాదం బభినందించి యనుమతి వడసి చని రాధేయవధవిహారంబున నితనికిం బ్రియం బాపాదింతు గాక యింకఁ దడయ నేల యని వల్కి హెండియు. 107

ఉ. ఈతని నొవ్వఁ బల్కుటన యీదురవస్థకు వచ్చి తక్కటా
శాతమహాసి నీనృపతిఁ జంపిన నెట్లగుదో విపత్తికిం
బాతకఘోరవృత్తికిని బాసితి వైవ మనుగ్రహించుటన్
నీతెలి వాప్తబంధుజననిర్మితపుణ్యవిపాక మర్జునా. 103

వ అనిన నతండు గన్నీ రొలుక నన్న పాదంబులపైఁ బడిన నప్పాండవాగ్రజుం డును బాష్పాప్లావితముఖుం డగుచు నతనిమీఁద నొఱగె ని ట్లయ్యిరువురు నొండొరులం బట్టికొని యేడ్చి రచ్యుతుం డుపసపుడిగి తత్కాలోపగతసము చిత పరిజనానీతజలంబుల ముఖప్రక్షాళనంబు సేసికొనిరి తదనంతరంబ ధర్మ నందనుండు దమ్మునిం గౌఁగిలించుకొని మూర్ధాఘ్రాణంబు సేసి చిఱునవ్వుతో మనల నింత వఱుచునే కర్ణుం డని పలికి మఱియును. 109

ఆ. ఎల్లఁ జూడ సిడము విల్లు నశ్వంబుల, సూతుఁ దునిమి నన్ను నాతఁ డలవు
నెఱయ గెలిచె నతని నీ విప్డు సంపక, యున్న నాకు బ్రదికి యుండఁ దగునె

చ. అనవుడు నమ్మహీపతికి నర్జునుఁ డి ట్లను నేఁడు కర్ణు నే
ననిఁ బడ వైతు నీయడుగు లాన తదీయసుహృద్గణంబుతో
విను మటు సేయ కే మగిడి వెల్వెలఁ బాఱెదమో ముతోడ వ
త్తునె యిట కృష్ణసారథియుఁ దూలునె మానవిహీనవృత్తిలై. 111

వ. అని గోపాలదేవు నాలోకించి నీమనంబునం గర్ణుండు దెగటాఱి వలయు ననియించుక దలంపుము దాన నే నతని వధియింతు ననిన నమ్మహాత్ముం డట్టిపనికిం జాలుదు వని యుత్సాహదీప్తుం డై పలుకుటయుఁ బార్థుండు నిజరథంబు సవిశేషకల్పితంబు సేయించి రథ్యంబుల జలపానఖాద్యఖాదనంబులం బ్రబలంబులఁ గావించి వూన్పించి యగ్రజు వీడ్కొని గమనోన్ముఖుం డగుటయు నచ్యుతుం డవ్విభు నీక్షించి నీతమ్మునిం గారుణ్యార్ద్రికటాక్షంబుల నిరీక్షింపుము దీవన యిచ్చి పనుపు మని చెప్పిన నన్నరవరుండు గిరీటిం దిగిచి బిగియారు కౌఁగిటం జేర్చి నీవు కృష్ణోపనుపునం దగుమాట లాడి తత్తెఱంగు నేనునుం దెలిసితి నాయెఱుంగమి నిన్నుం బలికినపలుకులకు నుమ్మలింపకుమీ యనుటయు నతండు వికసితవదనుం డగుచుఁ దత్పాదద్వయంబు ఫాలంబు సోకం బ్రణతుం డయిన నమ్మానవపతి యెత్తి పునఃపునరాలింగనంబు సేసి

కర్ణుని గెలువు విజయ నీకు విజయంబు శాశ్వతం బయ్యెడు మని దీవించిన నమ్మేటి మగండు నాటోపంబుగా దేవ నిన్ను నొప్పించినయప్పాపకర్మ మత్కార్ముకముక్తశిలీముఖంబులం బొలివుచ్చి యిదె వచ్చెద ననుచు నంజలి పుటంబు నిటలంబునఁ గదియించి వీడ్కొనియెఁ దదనంతరంబ దామోదరుం డును నన్నరుండును నరదం బెక్కి యలరునుల్లంబులతో నరిగి శుభప్రదంబు లగునిమిత్తంబులకుం బ్రమోదంబు నొందిరి పదంపడి రాధేయవధప్రకార చింతాక్రాంతుం డైనగాండీవితనువునం బ్రస్వేదకణమ్ములు గ్రమ్మినం గనుం గొని కమలనాభుం డతని కిట్లనియె. 112

ఆ. అమరులకు నజయ్యు లగువారిఁ బెక్కండ్ర, గెలిచి తీవు నీకుఁ గలయుదా త్త
దివ్యబాణములు సుదీర్ణధనుర్వేద, కౌశలంబు బలముఁ గలదె యెందు. 113

చ. అమరనదీతనూభవుఁడు నస్త్రగురుండు భవన్మహాస్త్రది
వ్యమహిమలో నడంగిరి జయద్రథుచా వధికాద్భుతంబు ము
ర్ధ్యమునన కాదు లోకముల నన్నిట నీ కెదు రెవ్వ రేల చి
త్తమునఁ గలంక యూఁఉడుము దర్పము నెక్కెడు నంతకంతకున్. 114

క. బలమును శౌర్యముఁ దేజముఁ, గల దని కౌరవులు నమ్మి కర్ణుని నీతోఁ
దలపెట్టిరి నీబాణం,బులఁ గూలెడు నతఁడు కీర్తివొందెడు నిన్నున్. 115

క. కురుపతి యాశలు [1]మాలఁగ, దురమున రాధాతనూజుఁ దునుమాడి జయ
స్ఫురణంబునఁ గృతకృత్యతఁ, బొరయుము నీవారు మోదమునఁ దేలంగన్.

వ. అని వెండియు. 117

ఉ. కౌరవసైన్య మగ్గలము గాదె కడుఁ భవదీయసేన క
వ్వారణకోటు లాతురగసంగర్దము లారథసంచయంబు లా
వీరభటావళుల్ బహుళవిక్రమకౌతుకి వైనసీశరా
సారములఁ బడల్పడఁ గృశిం బగు టిప్పుడు నీకుఁ దోఁపదే. 118

క. కురుసేనలకుం బతి యై, సరిత్సుతుఁడు పదినములు సమరము సేసెఁ
శరమహిమ నతఁడు నీచేఁ, బరిపాటితుఁ డైనసైన్యపాలు మిగిలెనే. 119

చ అతని శిఖండిబాణముల కల్లన నేసితి ద్రోణునిం జమూ
పతియుఁగఁ జేసెఁ గౌరవనృపాలకుఁ డగ్గురుఁడుఁ భవచ్ఛమూ
పతి నడఁగించెనే దివసపంచక మమ్మెయిఁ బోరి తావకా
ప్రతిహతబాహురక్షు యిరువాఁగును జూడదె పాండవోత్తమా. 120

క. భీమనిశథవిదారణ ము,ద్దామం బగు బెల్ల నీదుదర్పంబునఁ గా
దే మాఱు లేనిభవద,స్త్రామేయబలంబు దెలియు నంతయు నాకున్. 121

వ. కృపాశ్వత్థామకృతవర్మకర్ణశల్యులు నీచేతం బోయెడువారు కృపాశ్వత్థామల
దెసం గృప నేసితేనియుం జంపక గెలిచి విడుము చుట్టం బని యరవాయి

---

1 మూలఁగ.

గొనుట కర్జంబు గాదు కృతవర్మను సమయింపుము శల్యుండు మేనమామ యై
నను బగవారిం గూడి పరాక్రమించు చున్న వాఁడు గావున నతని వధించుట
పాపం బని తలంపవలదు కర్ణుండు జతుగృహదాహంబును గపటద్యూతో త్సా
హంబును లోనుగాఁ గలదురోధనుదుర్న యంబులకు మూలం బట్లుఁ గాక జూ
దంబునప్పు డాసభలోన ద్రౌపది నుద్దేశించి యప్పాపాత్ముండు 122

క లే రిచట మగలు సీకును, వీరలు జూదమున నోడి విడిచిరి నిన్నుఁ
వారిజలోచన నీపైఁ, గూరిమి గలమగని వెదకి కొను మెరు ననఁడే. 123

తే ఏను సంధికిఁ బోయినఁ దాను ధార్తరాష్ట్రమానసములఁ బగ రాజఁ బెట్టి
నన్నుఁ బట్టింపఁ జూడఁడె యెన్నఁడైన, నాదికారణ మతఁడ మీయాపదలకు.

చ. వినుము సుభద్రపట్టి బలువిల్ ముసు వంచన వాఁడు డాసి త్రుం
చిన మతి కాదె యందఱును జేరి వధించుట యాపరాభవం
బనలమపోలె నున్నది యహార్నిశముం బరితాపకారియై
మనమున నస్త్రవృష్టి నది మాన్పము బంధులు మోద మందఁగన్. 125

క. ఆసభ నాదుష్టాత్ముఁడు, నేసినదుర్న యము సూచి చిత్తమునఁ గడుఁ
[1]నోసినబంధులు వానిని, గాసిన గ్రద్ధగమి దొలువఁ గనుఁగొన వలదే. 126

వ. వాఁడు వడినం దక్కటిరాజులుం గౌరవులు నీకు మొనకట్ట రని చెప్పె నిట్లు
సెప్పుచు సమరస్థలంబున కనతిదూరంబుగాఁ జని యట్టెత్తి చూచి కర్ణుండు
సంగరంబు సేయుసంరంభం బుగ్గడించి యగ్గాండీవికిం జూపి పుండరీకాక్షుండు.

క. కేతనము రథముఁ దురగ, వ్రాతముఁ బొడిచేసి నీశరంబులఁ గర్ణుఁ
వే తునిమినఁ గని శల్యుఁడు, వాతెఱ యెండంగఁ బాఱవలదె కిరీటీ. 128

వ. వూనిక నెఱపి శోకం బుజ్జగించి లోకంబు సంస్తుతింప సుఖవి గమ్మనినం బ్రము
దితహృదయుం డై. 129

శా. సీతోడ్పాటున నేఁ ద్రివిష్టపముల నైల్వంగ నూఁకింతు నా
చేతం గర్ణుఁడు రూపు మాలి చసు మెచ్చింతుఁ నినుం జూడుమీ
దై తేయాంతక యంచు శేషనిభహస్తం బుద్ధతిం జూచి ని
ర్ధూతారాతిబలుండు వుచ్చికొనియెఁ దుర్దాంతకోదండమున్. 130

ఆర్జునుఁడు కృష్ణనివాక్యంబులచేఁ గర్ణునివధ కుత్సహించుట.

వ. ఇట్లు గాండీవం బెత్తి యెక్కు వెట్టి యన్నరుండు నేడు నాబాణంబులు బాణాస
నంబును నరదంబునుం జూచి సుయోధనుండు శకునియడ్డసాల్లును బలకయు
నమ్మండపంబును దలంప వలయుఁ దననమ్మినబంటై నకర్ణుండు నేనేయుతూపుల
తాకున రూ పడంగినం గని యవ్వేంగలి జూను విదురబుద్ధి వినమికి వగం
బొందవలయు ధృతరాష్ట్రుండు దనకుం గార్యదర్శనంబు లేమి యుగ్గడించి తన్ను

1 మోసిన ; మ్రోసిన.

నిందించుకొనవలయు నతండు గొడుకులదెసను వారు రాజ్యంబుదెసను విగతా
శులు గావలయు నని పలికి మఱియును. 131

ఆ. రాజరాజుఁ బాసి రాజ్యసంపద ధర్మ,తనయుఁ జేరుపెంపు దారు దెలియఁ
గాంచి సాత్యకియును గవలును భీముండు, గారవించువారు గాక నన్ను. 132

క. సురగరుడోరగవిద్యా,ధరాదిభూతములు సూతతనయుని నేఁ డే
బొరి వచ్చిన ననుఁ బొగడుచు, నరుగుం గా కునిపట్ల కంబుజనాభా. 133

వ. అని యిట్లు సల్లాపంబు సేయుచుం గృష్ణార్జునులు నిజసేనఁ జేరి రంతకు మున్న
యిరువాఁగునం జేయం గలదొరలు దలపడినం బోరు ఘోరం బయ్యె నందు.

సీ. కర్ణసూనులలో నొకం డుత్తమౌజునిచేతఁ జచ్చుటయు శోకాతురుండుఁ
గ్రోధదీప్తుండు నగుచుఁ గర్ణుఁ డాతని తురగకేతనములఁ దునుమ నాతఁ
డడిదంబు సేకొని యరదంబు డిగి కృపాచార్యరథ్యంబులఁ జంపి భీష్మ
వైరి తే రెక్కి నాశాగదర్వతుం డట్లు విరథుఁ డయ్యును బలువిడిఁ గడంగ

ఆ. నతఁడు పాదచారి యని యాశిఖండి య,విప్రు నేయఁ డయ్యె వేగ మెద్దు
ద్రాణి యతనిఁ దనరథంబుపై నిడికొని, యనికిఁ దొలఁగి చనియె మనుజనాథ. 136

వ. అట్టియెడ. 136

చ. అనిలసుతుండు దీప్రవిశిఖంబులు పర్వఁగ నేచి యంబరం
బునడుమఁ దేజరిల్లురనిఁ బోలెడువేడిమి కోహటించి నీ
మొన దెరలంగ నారథికముఖ్యుఁడు పార్థుఁ దలంచి సారథిం
గనుఁగొని మానసంబు దలఁకంగ రణోగ్రత దక్కి యిట్లనున్. 137

క. నరుఁ డన్నవర్తనము తెఱఁ, గరయుట కై మది గలంగ నట చనినాఁ డ
న్నరపతిదుర్దశ గని దు,స్తరశోకం బడరి తానుఁ దదవస్థుఁ డగున్. 138

తే. అయ్యిరువ్వురకు నొకటి యై నట్టిదైన, మనము కౌరవసంఘంబు మ్రగ్గఁ జేసి
గెలుపుగొంటిమయేనియు ఫలముదాన, నేమి గలదనువగఁ జిత్తమెరియఁజొచ్చె.

భీముఁ డర్జునుఁడాక గోరి వినోకునితో విచారించుట.

క. ఐనను నిప్పటిపగఖము, మానింపఁగ మనకు నొండు మం దెయ్యది యీ
సేనల దొరలను గౌరవ, భూనాథుని సమయఁ జూచి పోవుట దక్కున్ 140

వ. అని పలికి యవ్విశోకునకు మనదిక్కుసిడంబులు సూపి యవి యెవ్వ రెవ్వరి
చిహ్నంబు లేర్పడం జూచికొనుము మనశరంబులకొలంది యెట్లున్న దరయు
మనవుడు నతండు వీ రెవ్వరై రేమి నీ వలిగినఁ బడక పాఱక నిలువం జాలువాఁ
డిం దెవ్వం డస్త్రశస్త్రంబులసంపద యడుగ వలదు నేఁడు దెచ్చినవానిలోన
నాతెఱ్ఱులవ్రేఁగుపడి వూని వచ్చుబండి యొక్కటి యించుకయు వెలితిగాకయున్న
యది గాక యున్న నేమి భవద్బాహుదండంబునకు మూలధనం బైనగదా
దండం [1]బెల్లపనికిఁ జాలు నని చెప్పినఁ బవమానసూతి యాసూతుచేత

1 బెల్లపనులకుం జాలు.

నప్పళించి. 141

ఉ. వేడుకఁ జూడు మేను బటువిక్రమకౌతుకలీఁ బెర్చి చెం
డాడెద వైరులఁ విదురుఁ డప్పుడు సెప్పఁడె జూడ మిట్లు గా
నాడెనె రాజరా జకట యాప్రతినల్ గడతేర్చుఁ గాక బొం
కాడునె ధర్మజావరజుఁ డంచుఁ దదాప్తులు వంత బొందగన్. 142

వ. అని వెండియు. 143

ఉ. ఉత్తమకర్మ మిట్టి దని యొక్కరుఁడుం దగఁ జెప్పలేఁడ నా
కిత్తఱి నేన పోలుతెఱఁ గెల్లను జేసెద నట్లుఁ గాక నా
చిత్తము మార్గవర్తియుఁగ శిక్షక మయ్యెడు దైవ మంచు న.
ట్లెత్తి భవద్బలంబుపయి నెల్లను జూ పడరించె నేపునన్. 144

వ. ఇట్లు గలయం గనుంగొని యద్దిక్కు గలగుండు గొనుట యెఱింగి విశోకునితోఁ గౌరవసైన్యంబు మనము దఱుముకయ తాన కలంగెఁ గెలనం గవ్వడి గదిసెనొ కాక యనుటయు వాఁడు నిపుణంబుగా నిరూపించి ముదంబునం బొదలుచు.

క. నరుఁ డడె కంటే కౌరవ, కరిసేనం గవిసెఁ గేతుకపిరుచు లంభో
ధరబృందముపైఁ గలయం, బరఁగుతటిల్లతలఁ దలఁపఁ బట్టయి నిగుడన్. 146

క. హరిమేనికాంతియును నరు, కిరీటరత్నాంశువులును గిఱిగొన రథర
థ్యరుచులు బెరసి విచిత్ర, స్ఫురణంబునఁ దేజరిల్లెఁ జూడు కుమారా. 147

వ. అనిన విని యంతరంగంబు సంతోషమయంబు గా నంగంబు వొంగ నేర్పడ నాలోకించి విశోకునకు వృకోదరుం డి ట్లనియె. 148

తే వరవృషుల నూఱ్వురను మేలివాజి లిరువ,దింటి నూళులు పదునాల్గు నిత్తు నీకుఁ
బసదనము నీవు నాకు బీభత్సుఁ గాక, సూపి ముద మొనరించితి సూతపర్య.149

వ. అనియె నప్పుడు వారణఘటావిదారణంబు సేసి వాసవి వాసుదేవుతో మనతేరు భీమసేనుఁ జేరం బోవ నిమ్మనుటయు. 150

క. అతఁడు హరులఁ దఱుమఁగ ను,ద్ధతిఁ జనునెడ మనబలంబు దర్పమహోగ్ర
కృతిఁ బొదివినఁ జతురంగ,ప్రతతుల నన్నరుఁడు నేలపాలుగఁ జేసెన్. 151

ఆ. మందరంబుచేత మథిత మై దిరుగుసా,గరమునులివు గెలిచె ధరణినాథ
పార్థు డురవణింపఁ బలువడిఁ [1]గ్రఱ్ఱఁగెడు, కౌరవేంద్రసేన [2]కలకలంబు. 152

వ. కేతుచామరాతపత్రభూషణశకలంబుల నాశౌర్యభూషణుండు రణక్షోణికి విభూషణం బొచరించె నట్లు కర్ణుధంబునకు వేగిరపడి తఱుమ నుఱక మన మొన వెండియు నొండొండ పయిం గ్రమ్మిన నమ్మేటిమగండు. 153

క. వేరు గలరథికముఖ్యుల, సారథిరథరథ్యకేతుసహితంబుగ దు
ర్వారవిశిఖవిస్ఫురణవి,హారంబున శేతచతుష్టయము పొడి చేసెన్. 154

---

1 గడఁగెడు. 2 కళవళంబు. 3 విస్ఫురణ.

వ. అవ్వేఁడిమికి వెఱచఱచి యచ్చటిమూఁక విచ్చుటయుఁ గర్ణముందటిమోహరం బుత్సాహతీవ్రం బయి యురవణించినం గని యన్నరుం డురగనికరంబునకుఁ గవియుగరుడునిచ్చవడి నద్దెస కడరె న ట్లడరుట యాలోకించి తనకట్టిదుటి మొన చెట్టు దాఁకి. 155

తే. వాయుసత్త్వుండు వాయుజప్రదీప్తి, తనుఁడు వాయుతనూజుఁ డుదగ్రవృత్తి
నేచి బాహాసముల్లాస మెసకమెసఁగఁ, గనుపు గొట్టె వాలమ్ములఁ గౌరవేంద్ర.

వ. అవ్వీరునాటోపంబు సూచి కురుభూపతి ప్రధానసైనికులకుం జూపి యితండు సమసిన నక్కడ సకలంబు సమయు మీ రొక్కుమ్మడిం బొడవి పొరివుచ్చుం డనిన వారును వారణాదిచతురంగంబులయగ్గలిక మెఱయ నతనిం జుట్టు ముట్టి యస్త్రశస్త్రంబులం బొదువుటయు నతండు 157

ఆ. వానినెల్లఁ ద్రుంచి వల వ్రచ్చికొని లీల, నిగుడుచోఁఅవోలె వెగడువడక
తటిమి రక్తనదులు వఱపె మస్తకకూర్మ, హస్తభుజగతతుల నతిశయిల్ల. 158

క. కుపవిభుఁడు సూచి శకునిఁ, బురికొల్పిన నాతఁ డుగ్రముగ మార్కొని పే
రురమున నారాచంబులు, గురిసినఁ బవనజుఁడు సరకుగొన కారథికున్. 159

క. బలునారసమున నేసిన, నలఘులఘుత మెఱయ నాతఁ డది యిరుమూఁడ
మ్ములఁ దునియలు సేయుఁ నతఁ, డలిగి యతనిధనువు దునిమె నల్లన నగుచున్.

ఉ. ఒండొకవిల్లు వుచ్చికొని యుజ్జ్వలపోడశశల్లముల్ సము
ద్దండత నేసె నీమఱఁది తత్తను వాడఁగఁ జూపకేతువుల్
ఖండము లై పడంగఁ దురగంబులు నొవ్వఁగ సూతుమేనఁ బెఁ
గండలు నెత్తురుల్ దొరఁగఁ గౌరవపుంగవుఁ డిచ్చ మెచ్చఁగన్. 161

తే. అలిగిజమునాలుకయుఁబోనియతులశక్తి, వాయుపుత్రుఁడారథికుపైవై చెనతఁడు
వెరవుమైఁ బట్టి దాన నవ్వీరుబాహాఁ, వుచ్చిపోవైవ మనమొన యుబ్బియార్చె.

శకుని భీమసేనుం దలపడి మూర్ఛితుం డై తనరథంబుమీఁదఁ గూలుట.

చ. అనిలజుఁ డట్లు పె ల్లెసఁగు నార్పులు సైఁపక మేటివిల్లు వే
కొని కనుదోయి గెంపుగ నకుంఠితవిక్రమ మొప్పఁ ద్రుంచె నా
తనిఘనకార్ముకంబు నిశితప్రదరంబులు మేన నించె నిం
చిన నతఁ డుర్వి గూలె గురుసేనకు బెగ్గల మగ్గలంబుగన్ 163

తే. కూలి మూర్ఛ మునింగినఁ గురువిభుండు
దనరథంబుపై నిడికొని యనికిఁ దొలఁగఁ
బోవుటయుఁ జూచి తమతమపోరు మాని
దొరలు దెరలిన మూఁకలు మరలి పఱచె. 164

వ. ఇట్లు 1వెఱచఱచి యవిసినకలంబుజనంబులు దీవి సేరిన యట్లు కర్ణుం జేరి కాలు దన్ని నిలిచె నన విని ధృతరాష్ట్రుండు సంజయున కి ట్లనియె. 165

---

1 వఱచి యవిసిన.

తే. అట్టియెడఁ గృతవర్మద్రోణాత్మజుండుఁ
గృపుఁడు నృపతియుఁ గర్ణుండుఁ గినియఁ జాల
[1]రయిరె కిమ్మీరవైరికయ్యంబుకడఁక
యిట్టు లుండునె పదపడి యెట్టు లయ్యె. 166

వ. అనిన సంజయుం డమ్మహీపతి కిట్లనియె నప్పుడు కరూశపాంచాలచేదిసైన్యం బులఁ దఱుముటయుం గని కర్ణుండు గడంగిన మనమూఁకలుం బురికొని పవన తనయుతోడం బోరె నప్పాండవసేనాసముదయంబు రభసంబున నాకాధేయుం బొదివిన. 167

క. అతఁడు వివిధోగ్రవిశిఖ,ప్రతతులు నిగిడించి భూరిభంగి నుదారో
ద్ధతి సూపినఁ జెడ్డపడి త,చ్చతురంగంబులును గలఁగె జగతీనాథా. 168

చ కనుఁగొని భీమసేనుఁడు శిఖండియు సైన్యవిభుండు ద్రౌపదీ
తనయులుఁ గేశవానుజుఁడుఁ దాఁకిన నందఱి కన్ని రూపు లై
తనువులు సించుచుఁ హాయవితానము నొంచుచుఁ గేతుదండఖం
డన మొనరించుచుం బెనఁగె డయ్యక క్రుయ్య కతండు గండునన్. 169

క. నకులసహదేవులును వా,రికిఁ దోడ్పడి నిశితశరపరీతునిఁ జేయం
బ్రకటితబలశౌర్యుఁడు సూ,తకులోద్వహుఁ డేచి వారిఁ దలఁకం జేసెన్. 170

క. పెక్కండ్రతోడఁ గర్ణుం, డొక్కఁడ పోరాడి యెక్కు డుక్కున వారిం
జిక్కువడం జేయుట గడు, నక్కజ మై యుండెఁ గౌరవాధిప చూడన్. 171

వ. ఇవ్విధంబున నద్దెసఁ జేయంగలమగల వెగ డంపించినం బోక పొదువుపాంచా లచేదిమాత్స్యదివర్గంబులపై నతం డనర్గళప్రసారంబు లగుశరాసారంబులు నిగిడించినం గరిరథ భూటకభటావయవఖండంబులును వివిధాస్త్రశస్త్రశకలంబు లును జామరచ్ఛత్రకేతుభూషణభాగంబులును భూభాగంబునం దొరఁగం బెరిఁగి నెత్తురుటేఱులు వాఱ మఱియుం బొండవమోధవరులు వరుసం బోరి పోరి యంత కంతకు నివ్వటిల్లునాకర్ణాకృష్టకోదండనినిర్ముక్తనవీనశరుండు గోవులం దోలుకొల్పులికైవడిఁ గొంతియబలంబులం బఱపఁ బొంచాలురు వెండియు నండితనంబున నతనిం దలపడిన నాతండు పంచవింశతిరథికులం దునిమి వైవస్వతుచందంబునం జెర్చినం దూర్యరవంబులు సెలంగం దత్పుత్రులసు దురోధనకృపదుశ్శాసనులు నశ్వత్థామశకునికృతవర్మలుం బైకొని యాధర్మ నందనుసైన్యంబు సమయింప నది విచ్చిన నెఱుం గిచ్చి పో నీక నిలిపి భీమ నకుల సహదేవ ధృష్టద్యుమ్న శిఖండి ద్రౌపదేయులు గడంగి కౌరవసైనికులం గనుపుగొట్టం దొడంగినం బోరు ఘోరం బయ్యె నిత్తెఱంగున రెండుదెఱం గుల మూఁకలు దెగటాఱు చుండ గాండీవి దమమోహారంబున కుత్సాహం బెసంగ నొక్కవలన మనమొనల నెత్తుటం దోఁచుచుం గదిసి దలయెత్తిజూచి

---

1 రయిరె కిమ్మీర.

శౌరి సుద్దేశించి. 172

సీ. కర్ణునికేతువు గ్రాలెడుఁ జూచితే భీమాదు లైనయుద్దామరథిక
జసులు పెక్కండ్రతోననిసేయుచున్న వాఁడితనిప్రాపునగురుసుతుఁడుఁగృపుఁడుఁ
గృతవర్మయును గురుపతి సురక్షితుఁ జేసికొని వీఁకఁ బాంచాలకోటి బడలు
వఱిచెద రురవడి దఱిమి యూరాధేయు గీటడఁగింతము ఘోటకములఁ
తే. బటురయమునఁ బోనిమ్మని పలుకుటయును, శౌరి యట్లులుసేయంగ శల్యుఁడమ్మ
హోగ్రరథవేగమును నరునుజ్జ్వలంపు, లేపుఁ గని సూతపుత్రుతో నిట్టులనియె.
క. కేతనకపిభయదం బై, తోఁతెఱఁగఁ జక్రధరచతురసారథ్య
ద్యోతితపల్లనచారు, శ్వేతహరులు మెఱయ వచ్చు వీరునిఁ గంటే. 174
వ. అని మఱియును. 175
సీ. నవ్వెడుతలలను గ్రొవ్వారుచేతుల బిరుదులు వెట్టిన చరణములను
వాతులు దెఱచిన వాజిమస్తకముల గిరిశృంగములఁ బోని కరిశిరముల
నవయవభేదంబు లడఁగెడునట్లుగఁ దుము లై నబహుగాత్రసముదయముల
భయదంబు లై మహిఁ బడువిమానములట్ల యఱవఱ లైనట్టి యరదములను
తే. నేలఁ గప్పుచుఁ దనబాణజాల మడర, నెవ్వ రడ్డము సొచ్చిన నించుకయును
దవులఁబడక సముద్ధతిఁ దివిరి మనల, దేఱి చూచుచుఁ బార్థుఁ డీదిక్కు గవిసె.
క. తోడ్తె డాపట వలపటఁ, గూడి తఱుముచారు లేరు కోపంబున నీ
తోడిబవరమున కడరెడుఁ, గ్రీడి మనతలంపు గూడె గెలుపుము గడఁకన్. 177
ఆ. పాయ వడియె నేన బరవస మలరంగ, మూర్ఖనంగ మేటిమగఁ డొకండుఁ
గలుగ నోపఁ డేపు దలకొన మనమ యి, బ్బలియుఁ దలపడంగ వలయుఁ గర్ణ.
న. అనిన విని కర్ణుండు గర్వాడిబాహాబలంబును శౌర్యసారంబును దపఃప్రభావం
బును మక్కంటితోడ నెక్కటి పోరుటయును బాశుపతాదివ్యాస్త్రంబులు
వడయుటయును బురందరప్రముఖబృందారకులకు నజయ్యు లగుకాలకేయుల
నిర్జించుటయు విరాటుపసులం [1]బట్టించుకొనుటయు లోనుగాఁ గలవిశేషంబు
లుగ్గడించి కృష్ణమాహాత్మ్యంబు వొగడి యిట్టివారల నే నొక్కరుండన మా
ర్కొని మదం బడఁగించెద మద్రనాయక మనతేరు వారియరదంబునకు సమ్ముఖం
బుగాఁ జనని మ్మనిన నతం డట్లచేయఁ గనుంగొని కురుపతి పురికొలుపఁ గృపకృత
వర్మగురుపుత్రగాంధారవిభులును గొందఱు కుమారులును విక్రమాటోపంబు
దీపింప నయ్యంగరాజుం గడచి యడరి యాఘల్లునుం బొదివిన నమ్మహాభుజుండు
హరిణకులంబు గనినసింగంబువిధమున విజృంభించి యారథికులపైఁ గలయ
వివిధవిశిఖంబులు నిగిడించి ధనువులు దనిమియు ఘోటకంబులఁ గూల్చియు
సారథుల సమయించియుఁ దత్సేనాచతురంగంబుల బడలువఱిచియు నబ్బలు
మగలం దెరల్చి యొత్తరించి కెలనన దురంబు నేయునమ్మరుత్తనయుం జేరం

1 బెట్టించుకొనుటయుఁ.

జని బహువిరోధిజనపయోధిమగ్నుం డగుచున్నయతని నుద్ధరించి సంప్రీతుం డగునతనికి నగ్రజుకుశలం బెఱింగించి సంతోషసాగరంబునం దేల్చి నీ విఁక డప్పి యార్చి కొమ్మని పలికి రాధేయరభసోత్సాహసహితం బగునీబలంబు మీఁదం గవిసిన. 179

కురుకుమారులు పదుగురఁ దునుమి కర్ణుఁడు దాఁకి మృతు లగుట.

చ. తొడరి భవత్తనూజులు పదుండ్రు సముద్భటసింహనాదు లై
వడిఁ దనుఁ జుట్టు ముట్టుటయు వారలసూతహయధ్వజంబులం
బొడి పొడి సేసి యాతఁడు రిపుల్ వెగ డంద వెడందతూపులన్
మెడలు దెగంగ నేసి రణమేదినికిం బలిసేసె నత్తలన్. 180

వ. అట్టియెడ. 181

తే. నవతికౌరవరథికులు గవిసి కడిమిఁ
బొదువుటయు నన్నిశరముల భూరిరయము
మెఱయ నందఱ దెగటార్చి తఱుమునతనిఁ
దాఁకె వేయుమున్నూఱుదంతావళములు. 182

వ. ఇట్లు దాఁకిన యాభీరాదిమ్లేచ్ఛనికరంబుల నతం డనేకవిధవిశిఖంబుల విరియింపం బైపైఁ గరితురగసుభటరథసమూహమ్ములు గ్రమ్మినం గని కడంగిన వడముడితోడ్పాటునం జెడ్డపడియు నవి వోక పోదివి పెరంగిన గద గొని యరదంబు డిగ్గి యగ్గలిక నప్పవనతనయుండు దారుణరణవిహారంబున నెఱయ మెఱయం దఱుచుగా మెఱుంగువాలంపగములు గాండీవి గుప్పింప నప్పు డమ్ముఖంబు చతురంగంబులయం దొక్కఁడేనియు రక్తంబునం దోఁగనియట్టిది లేక యుండె నట్లు గార్చిచ్చు వొదివినకాననంబు చందం బయి యాసైన్యంబు భూపఱి విఱిగి 'కర్ణ కర్ణ కావు కావు' మను నెలుంగులతో నతనివెనుక కొదిఁగిన నీకొడుకు లబ్బలుమగని బలసి నిలువ నావీరుండు దీవ్రకైవడి సమరార్ణవంబున మునుంగ నీక యమ్మోహరంబు నుద్ధరించి మాఁవ్వేఁ బాటించి కిరీటి దెసకు నడరె నంతకు మున్న యరదం బెక్కి యనీతనయుం డాధనంజయునింగూడుకొనిన నయ్యిరువురకుం దలకడచి పాంచాలు రాసూతనందనుం దలపడుటయు. 183

తే. ద్రౌపదీనందనులును సాత్యకియు, లోను
గాఁగ బాండవసైనికోత్కరము గవిసి
కూడికొనియెఁ బాంచాలురఁ గురువరేణ్య
యందఱకు నన్నిరూపు లై యతఁడు వెనఁగె. 184

వ. అప్పుడు. 185

సీ. జనమేజయునిసూతుఁ డనిమి రథ్యంబున నో నేసి భీమతనూజనకుల

---

1 నివహంబుల...,విదళింపం బైపైఁ.

సుతులచాపములు ఖండితములు నేసి ధృష్టద్యుమ్ను మావుల సమయఁ జూచి
మెయి వెంచి సాత్యకిహయములఁ గూల్చి కేకయకుమారుని జముకడకు ననుపఁ
దజ్జనకుం డల్గి తన్ను నొప్పించి [1]ప్రసేనునిఁ దాఁ జూడఁ జెలఁగి చంపు
తే. టయును బుత్రశోకంబు గిన్కయు మనంబు
నందుఁ బిరిగొన రాధేయుఁ డతని నఱకె
శినివరుం డొండువాజులఁ దనరథమునఁ
బూన్చికొని వచ్చి తత్సుతుఁ బొదివె నధిప. 186

వ. ఇట్లు సూతపౌత్రుం డగుసుషేణుం బొదివి శినిపౌత్రుండు. 187

చ. హయములఁ జంపి ముప్పదిశితాస్త్రములం దెగటార్చి జూచి తం
డ్రి యమునిచంద మై [2]తెగితిరే శినివీరుఁడ యంచు నేయుడు
న్బయదమహోగ్రత నిగుడునారసముఁ నడుమఁ శిలీముఖ
త్రయమునఁ ద్రుంచి మేనఁ బ్రదరత్రితయంబు శిఖండి గ్రుచ్చినన్. 188

తే. కనలి యాసూతపుత్రుఁ డాతనిసిడంబు
ధనువుఁ దునుమాడి పార్షతతనయుఁ డగుసు
దేవుఁ దండ్రులు గనుఁగొనం గా వధించి
యేసె సుతసోముఁ డడరిన నేపు దఱుఁగ. 189

వ. వెండియుఁ బొంచాలరథికసంఘంబులు రాధేయుమీఁద నురవణింప సమీరణ
సుతసహాయుం డగుసవ్యసాచి వానిం గడచి యక్కర్ణ నరదంబున కడరె నట్టి
యెడ నుత్తమౌజుండును జనమేజయుండును యుధామన్యుండును శిఖండియు
ధృష్టద్యుమ్నుండును నతనిం దలమిగిలి యబ్బలుమగనిం బొదివి యింద్రియం
బులు దృఢాత్మునిం గలంపం జాలనిచందంబున నాసూతనందనుఁ [3]దెలర్పం
జాలరైరి వారలకేతుచ్ఛత్రసూతతురగధనుస్తూణీరంబులు రేణువులు నేసి
బహుబాణంబులఁ దనువులు నో నేసి సింహనాదంబు నేసిన యయ్యంగపతిపై
సుసంగతు లై ద్రౌపదికొడుకులు గవిసిరి వారిం గూడికొని శినివరుం డాసేనా
పతి వారి నేయుసాయకంబులు ద్రుంచి యాతనికిం దోడ్పడుటకుం గడంగిన
కౌరవపతియంగంబున నెనిమిదిసునిశితవిశిఖంబులు గ్రుచ్చి వేర్చిన. 190

క. అలిగినయన్నరనాథుని, కెలఁకుల వెసఁ దఱిమి కర్ణకృపకృతవర్మల్
బలుతూపుల నేయఁగ నన్నలుపుర స్రుక్కించె నతఁడు నారాచములన్. 191

తే. దోరలఁ గడఁచి బలంబు లుద్ధురత నిగుడ
వారిమొనలు నెఱిర్చిన ఘోరతుములి
సంగరం బయ్యె నయ్యవసరమునందుఁ
దాఁకె దుశ్శాసనుఁడు వాయుతనయుతోడ. 192

---

1 సుదేవునిఁ దాఁ జూడఁ గా వధించు. 2 తెగితిరే. 3 గదల్పలేరైరి.

దుశ్శాసనుఁడు భీమసేనునితోఁ బోరి చచ్చుట.

తే. సారథులయుబ్బువాజులచటులతయును, మెఱయనొప్పారుతేరులమీఁదఁ బొలిచి
రపుడు గయ్యంపువేడుక నాతఁడును న,తండుఁ జూపఱకన్ను లపండు వగుచు.
క. ఒండొరులమీఁద నుజ్జ్వల, కాండము లడరించు చట్లు గదిసినయెడ భీ
ముండు ప్రమోదభరితచి,త్తుం డయి తగనిట్టు లనియె దుశ్శాసనుతోన్. 194
ఉ. ఆసభలోనఁ గొన్న ఋణ మంతయు నీఁగఁగఁ గంటి వడ్డితో
బాస కొకింతయుం దొలఁగఁ బాఱకు తీర్చెద నిప్డు నేఁడు నా
చేసినపుణ్య మెవ్వరును జేయరు ని న్నిటు నేరఁ దెచ్చుటం
జేసి విధాత నాకుఁ గృప సేయుట గానఁగ వచ్చెఁ దమ్ముఁడా. 195
వ. అనిన విని యతఁ డతని కిట్లనియె. 196
సీ. ఎఱుఁగుదు మఱచితి నే లక్క-యింటఁ బిచ్చిడి మిమ్ముఁ బఱచినయిడుమలవియుఁ
[1]గాకయు నమ్మెయి గాంధారరాజు మాయన్న తో వెడజూదమార్చి రాజ్య
లక్ష్మిఁ జేకొని కానలకుఁ బోవ నడిచితి మందుఁ బెక్కా-పద లనుభవించి
యజ్ఞాతవాసార్థ మవ్విరాటునిప్రోలి కిరిగి యత్యంతదైన్యంబు నొంది
ఆ. యట్ల మీర లునికి య,ప్రసిద్ధమె యివి, యేల రిత్తమాట లేటు పోటు
తలకు వచ్చి యనుడు దరహాసమునఁ గెంపు,గదురఁ బవనసుతుఁడు గడఁగిడాసి.
క. భల్లములు మూఁట సిడమును, విల్లు నటికి సూతకంతవిదళనమున శో
భిల్లి నిటలమునఁ బటుద,ర్పోల్లసితుం డగుచు నాఁటి నొకనారసమున్. 198
వ. దాన బీఱు వోవక దుశ్శాసనుండు. 199
క. తురగములఁ దాన నడపుచు, వెరపు రయము మెఱయ నొండువిలు గొని గాఢ
స్ఫురణమున భీముతనువునఁ, బరఁగించె మెఱుంగు లడరఁ బండ్రెం డమ్ములో.
క. తోడన కోదండము దును,మూడెను సూతు మెయిఁ గ్రుచ్చె నాఅమ్ములు సం
క్రీడయపోలెను ముప్పది, యాడించెను మఱియుఁ దూపు లనిలజుమేనన్.201
మ. ధను వొండుగ్రత నెత్తి యేఁబదిశితాస్త్రంబుల్ మరుత్సూనుఁ డా
తనిగాత్రంబునఁ గ్రుచ్చినం గినుకమై ధైర్యంబు శౌర్యంబు నొ
ప్ప నతం డుజ్జ్వలభల్లయుగ్మయుగళస్ఫారాహతిన్ హాజులం
దునిమెం జూపఱు పిచ్చలింప విలసద్దోర్దర్పదుర్వారుఁ డై. 202
వ. ఇట్లు విరథుం డై వృకోదరుండు మెయివెంచి. 203
మ. గదలీలం గొని తేరు డిగ్గి మెఱుఁగుల్ గ్రమ్మంగ సారించి యు
న్మదయానంబునఁ గిట్టి ఘోటకములన్ ద్రుంచి బాహాబలం
బు దలిర్పన్ భటదీయసూనుసరదంబుం ద్రెళ్లఁ ద్రోసంగ బె
ట్టిదపుందోమర మెత్తికొం చతఁడు దాఁటెన్ నేలకున్ గ్రక్కునన్. 204

1 గాక యే మమ్మెయి. 2 మాడి రాజ్య.

వ. అట్లు దాఁటి బెట్టు వైచినయత్తోమరం బురం బాడ నేచి యక్కీచకారాతి పదుమూఁడుసత్సరంబులు దమఁడినపాట్లును బ్రతినచందంబును డెందమున నావహిల్ల నుద్దండగదాదండంబున దుశ్శాసను వైవ నతండు నెత్తురు దొరఁగ ధరణిం బడిన బెబ్బులి లేడికొదమం బొదువుపోలికం బొదివి మెడ ద్రొక్కి యొక్కుడుమదంబున నక్కుమారునితో ని ట్లనియె. 205

క. మును సభఁ బలికినదానం, దని వోవక యిచ్చటికి వెదకి వచ్చితి యే
మునియె దనుము నీమాటలు, వినుటకు నాకినుక సాల వేడ్కఁ బడియెడున్.206

వ. అని యమ్మహాబలనందనుండు మహోగ్రలోచనప్రభలు నిగుడ మనబలంబులం జూచిన. 207

కం. నిగుడుదవాగ్ని జ్వాలల, వెగడందినమృగకులంబువిధమున నతిభీ
తి గదిరి నలుగడ విచ్చిన, జగతీశ్వర యతఁడు మెఱసెఁ జక్కనిబయలన్. 208

వ. అప్పుడు నీయందుఁ జేయంగల సైనికులుసూచి తత్తేజోవిశేషంబునం జూడ్కులు మిఱుమిట్లు గొన వెఱచఱచి యంతంత వీచ్చవడియుండ. 209

శా. లీలం గేల నమర్చి మత్తగజకేళీసుందరోల్లాస మా
భీలత్వం బలరింపఁ ద్రిప్పుఁ జదలం బృథ్వీస్థలిఁ వైచు ముం
గాలం ద్రోచు మొగంబు వ్రేయు దెస లుగ్రస్ఫూర్తి వీక్షించు మో
కా లూఁదుం బయిఁ గ్రమ్మఱింగ మెడ [1]చిక్కం ద్రొక్కి నిల్చుఁ నగున్.210

వ. ఇవ్విధంబున ఘోరవిహారంబు సలిపి భీమవిక్రముం డగునాభీమసేనుం డయ్యువ రాజునాననం బాలోకించి. 211

క. ఏ నురము వ్రచ్చి నెత్తురు, దేనియ [2]యిదె ద్రావెదం గదిసి ననుఁ గడిమిఁ
మానుప దిక్కుగలిగిన, న్నాని [3]మ్మెలుఁగింపు మీమొనం గలవారిన్. 212

వ. అని పెలుచం బలికి కఠారంబు వెఱికి యతనిమొగంబుమీఁద జలిపించి. 213

భీమసేనుఁడు దుష్ప సేనుని యురంబుప్రచ్చి రక్తపానంబు సేయుట.

మ. నరసింహుం డసురేంద్ర వ్రచ్చుకరణి న్రౌద్రం బుదగ్రంబు గా
నుర మత్యుగ్రతఁ జీరి క్రమ్మరుధిర మ్ముల్లాసి యై దోయిట
న్వెర వారం గొని త్రావు మెచ్చుఁ జవికి న్మేనుఁ మొగంబుఁ భయం
కర రేఖం బొరయంగఁ బల్లికొను నక్కారవ్యుఁ జూచుం బొరిన్. 214

వ. ఇట్లు దారుణభంగిం బ్రతిజ్ఞాకరణపూరణం బొచరించి. 215

తే. తల్లి చన్నులపా లేను ద్రావ నెట్టు, లాననే పలు తెఱఁగుల తేనియలును
ఖండశర్కరతోడిదుగ్ధంబు లనుభ,వింపఁబడవే యవియు నింతయింపు గావు.

చ. అని యెలుఁ గెత్తి పల్కు నలి నాడు మహోద్ధతిఁ ద్రుళ్లి నార్చుఁ బె
ల్చున భుజ మప్పళించుఁ దమసై నికులుఁ మనవారు రక్కసుం

1 బక్కం ద్రొక్కు. 2 వలెఁ ద్రావెదం. 3 మ్మెలీఁగింపు.

డని వెఱఁగందువారు గళితాయుధు లయ్యెడువారు భీతి మూ
ర్ఛను బడువారు నై రణవిరామముఁ బొంద మదోత్కటాకృతిన్. 217

వ. పదంపడి. 218

మ. గద సేతం గొని యంత్యకాలయమరేఖం బేర్చి రక్తంబుచా
య దల్పీరం దను వుగ్రసుందరముగా నవ్వీరుఁ డేతెంచి యు
న్మదమాతంగములీల దోఁప మనసేనం బొల్పలం దోలి వే
పొదివెం గ్రమ్మఱ దుస్ససేను వికటస్ఫూర్తిస్ఫురన్మూర్తి యై. 219

వ. చలంబు నెఱయ నతనికాలు గేల నమర్చి మొగంబు గనుంగొనుచు నక్కి
మ్మీరవైరి యి ట్లనియె. 220

క. ఏమిర పసు లని యార్వవు, నీమాటలు నిలుపఁబడియెనే పసరమ మి
మ్మేము మగుడ నిదె యార్చెద, మీమాటకు మాఱు పల్క రెవ్వరుఁ గంటే.

ఉ. నెట్టన యల్గినం దగునె నీళ్లను ద్రోచుటయుఁ విషాన్నముం
బెట్టుటయుఁ మహాభుజగభీషణదంష్ట్రలపాలు సేతయుం
జుట్టలుఁ బెద్దలుం జెలులుఁ జూడ సభక్ నెఱి మాలి యమ్మెయిం
దిట్టున కోర్చు టందుఁ గలదే వినుఁ గెల్వరె జూద మెవ్వరున్. 222

క. అని పలికి క్రమ్మఱఁగ మన, మొనమీఁదఁ బ్రమరివాఱి ముద్గరలలితం
బునఁ గేలు మెఱయఁ జని తన, కన [1]లడఁగక దుస్ససేనుఁ గనుఁగొని పలుకున్

ఉ. ప్రైవడి పోయెఁ గాన ధృతిరాష్ట్రుఁడు గన్నది యేమి యాసభం
దా వల దన్నఁ గీ డుడుగదా పతి లేఁ డనఁబడ్డకాంత నే
డీవు గనుంగొనంగఁ బతియే డ్తెఱ నొప్పెఁ బతుల్ విజృంభిత
శ్రీ విలసిల్లుకామినులు సేడ్పడి రి ట్లపతిత్వదీనతన్. 224

క. వినుఁ మేను జేయఁ బూనిన, పనులం దొకటి గడతేఱెఁ బాపాత్ము సుయో
ధనుఁ బొరిగొని తల దన్నుదు, నను రెండవపనియుఁ దీర్ప నరిగెద నెలమిన్

చ. అని యెలుఁ గెత్తి చెప్పి యతఁ డాతనిగీ టడగించి యార్చెఁ గ
ర్ణునకును లోను గా మనవరూథినియోధులకుఁ మహాభయం
బున మనముల్ గలంగఁబడి పోరికి నూల్కొన నీనిటిచ్చపా
టున సకలాంగకంబులు గడుఁ శిథిలంబులుగా మహోగ్రుఁ డై. 226

క. జనపతియుఁ గృపప్రముఖులుఁ, గనుఁగొన ని ట్లనిలసుతుఁడు [2]గ్రౌర్య మొడల్ గై
కొనినట్లు పేర్చి దుశ్శాసనుఁ జంపుటఁ జూచి రోషసంరంభమునన్. 227

వ. నీకొడుకులు కవచియు నిషంగియుఁ బాశియు దండధారుండును ధనుర్ధరుం
డును నలోలుపుండును సహుండును షండుండును వాతవేగుండును సువర్చసుం
డును గూడి కవిసి వివిధవిశిఖంబుల నతనిం బొదివిన నంతకుమున్న దుశ్శాసన

---

1 లడరఁగ. 2 క్రౌర్యాద్రేకం బనఁ బేర్చినట్లు.

ర క్తపానకౌతుకాధీనసమానసుం డైనయాభీమసేను పై నెప్పరు గడంగుదురో యని క న్నిడి యుండి యతం డప్రతిహతంబుగాఁ బ్రతిన [1]దీర్చుటకుఁ బ్రీత చిత్తుం డగుఫల్గునుండు భల్లదశకంబున నక్కుమారదశకంబుశిరంబులు దును మాడె [2]నట్టిభీమార్జునుల యాటోపంబున కోటజీ నీసైన్యంబు సమరవిముఖం బయ్యె నాసూతనందసుండును భీతుం డై వదనంబు వెలవెలఁ బొఁ అ నూర కుండె నప్పుడు శల్యుం డతని నాలోకించి యి ట్లనియె. 228

తే. ఉగ్రుఁ డై దుస్సనేనుని యురము వ్రచ్చి
రుధిర ముగ్రతఁ ద్రావుమరు త్తనూజుఁ
జూచి చేడ్పడి చె య్వోదెఁ జూచితే సు
యోధనుని నీవు న ట్లైన నొప్పు నెట్లు. 229

క. బలియు రగురాజులును గాల్, నిలువక తెరలంగ వీరె నీ ప్రాపున శ
త్రులఁ దాఁకఁ దలంచి కృపా,దులు నిలిచిరి కూర్చికొను మతులధైర్యమునన్.

చ. కడు వెగ డంది యున్న నినుఁ గన్గొని [3]పేఁడె యుదారధైర్య మే
ర్పడ వృషసేనుఁ డొక్కరుఁడుఁ బొండుతనూజుల మార్కొనంగఁ బో
యెడు నను నీవు దాఁటి వలదే రణభారము నీభుజంబునం
దిడియె సమస్తముం గురున రేంద్రుఁడు చానిఁ దలంపు మిత్తఱిన్. 231

వ. అనిన విని యతండు సమరోన్ముఖుం డయ్యె వృషసేనుండు భీమసేనుపై నురవణింప నకులుండడ్డపడి యక్కుమారునిసిడంబును గొడుగును గోదండంబును ఖండించిన.

చ. అలిగి యతండు వేటొకశరాసన మెత్తి రథమ్ము భూటక
మ్ముల నిలఁ గూల నేయఁ బొలివోవనిధైర్యము పేర్మి వాలునుం
బలుకయుఁ గొంచు మాద్రితొలుపట్టి ధరిత్రికి దాఁటి బెట్టుగో
ల్లలఁ జని తత్సహాయభట దారణకేలి యొనర్చి పేర్చినన్. 233

ఆ. కర్ణసుతుఁడు పలక ఖండించి కృష్ణస,ర్పంబుఁ బోనిపటు కృపాణ ముఱుక
నఱకి నారసములు నాటించె నయ్యర్జు, నానుజస్తమేన నల్ల నగుచు. 234

వ. అప్పుడు ధృష్టద్యుమ్నుండును యుధామన్యుండును త్తమౌజుండును శిఖండియు జనమేజయుండును సాత్యకియు ద్రౌపదేయులును రౌద్రంబు శోభిల్ల రుద్రుల వైవడి వృషసేనుపయిం గవిసినఁ గృతవర్మకృపద్రౌణిదుర్యోధనులును శకు నియుఁ దత్సోదరులు గొందఱును గ్రందం దఱిమి దుర్వారవిశిఖవర్షంబుల వారలం గప్పినం గని గజసాధను లగుకళింగు లురవణించి. 235

క. కృతవర్మ సిక్కువడ భూ,పతి నేడ్పడ శకుని వెగడుపడఁ దదవరజ
ద్వితయము ధరఁ బడఁ దీవ్రో, [4]ద్ధతిఁ బోరిరి చాపటంకృతంబులు సెలఁగన్.

---

1 దీర్చుటకు ఫల్గునుండు ప్రీతచిత్తుండై యుండె నంతభీముండు భల్ల. 2 నట్టిభీముని యాటో పంబున. 3 పెండి. 4 ద్ధుతి...టంకృతులు సెలఁగంగన్.

వ. ఇత్తెఱంగునం బోరినం గనలి కడంగి 237

క. ఆమువ్వురుఁ జలమున ను,ద్దామద్విపసహితచిత్రదళనంబున సం
గ్రామతలము రక్తాక్తం, బై మెఱయ బలాధిపత్రయముఁ బొరిగొనినన్. 238

క. తక్కటిరథికజనులు పే,రుక్కున నయ్యిభచయంబు నొడిఁగించియునుం
జిక్కనతేచియుం దునిమియు, నెక్కుడుమద మొప్ప మెఱసి రిభపురనాథా.

వ. మెఱసినం జూచి. 240

ఆ. అరద మెక్కి తతేమె ననిలతనూజుఁ డ,స్వ్రుతోన పాండవేయసేనఁ
జేయఁ గలుగుదొరలు శితశరాసారంబు, లడర వారిమీఁద నడరుటయును.

వ. రణంబు దారుణం బయ్యె నందు. 242

సీ. కర్ణునియగ్రభాగంబునఁ గరిఘటల్ దునుమాడునకులనందసునిఁ గిట్టి
వృషసేనుఁ డమ్ములపెల్లిపై బరఁగించి శితభల్లమున సూతుశిరము ద్రుంపఁ
గనుఁగొని యక్కర్ణతనయునిమీఁద బొ౯థాదులు గవిసిన నతఁడు పార్థు
ననిలజు మూఁడుమూఁ డమ్ముల నొప్పించి యాశతాసీకుని నట్లు చేసి

తే. నకులుతసువునబాణసస్తకము సొనిపి, శార్ఙ్గధరుమేనఁ బండ్రెండు సాయకములు
వఱపి పేర్చినఁ గౌరవప్రతతిమెచ్చి, పార్థవేడిమి యూహించి భయముఁబొందె

చ. కెలఁకులయోధులం గడచి క్రీడి వడిఁ వృషసేనుమీఁద న
మ్ములు నిగిడింప నారథికముఖ్యనిమూఁపున నక్కుమారుఁ డే
పలరఁగ వాఁడితూపులు రయంబుమెయిం బది బెట్టు గ్రుచ్చి య
గ్గలిక ముకుందు నేసె నవకాండములఁ దివి ముట్ట నార్చుచున్. 244

వ. ఇట్లు విజృంభించిన. 245

అర్జునుఁడు వృషసేనుని మృతిఁబొందించుట.

మ. భ్రుకుటిస్ఫూర్జితఫాలభాగుఁ డగుచుం బొంగారి యాసూతపౌ
త్రకుకోదండము బాహదండములుఁ జిత్రస్ఫూర్తిఁ దున్మాడి మ
స్తక ముగ్రోద్ధతిఁ గ్రూరభల్లవిలసద్ధారాహతిం ద్రుంచె బా
ణకళాదుర్దమఁ డన్నరుండు పతియు న్రాధేయుఁడుం జూడఁగన్. 246

వ. ఇవ్విధంబున వృషసేను సమయించుటం జూచి కర్ణుండు శోకవ్యాకులచిత్తుండై
కన్నీ రొలుకం గోపాటోపంబున 'నుద్భటుం డగుచు నమ్మహారథునితేరికి సమ్ము
ఖంబు గాఁ దనయరదంబు వఱపించి యర్జున యర్జున యని యాహ్వానంబు
సేసిన నతనిమను సవిశేషోత్సాహంబునం బొదలి యడరె నట్టియెడ దురంబు
దక్కి యిరువాఁగునుం బరమకౌతుకంబునం గనుంగొను చుండ నయ్యిరువురు
రామసన్నిభంబులు నాదిత్యసంకాశంబులుఁ ద్రినయనప్రతిమంబులు నగునాకా
రంబుల నుల్లసిల్లిరి వారలయొక్కటికయ్యం బాలోకించు కుతూహలంబున
సుర పితృ విద్యాధర సంయమిసంఘంబులును శచీపతి ప్రజాపతి పశుపతులును

లోనుగా ననేకదివ్య లేతెంచి నభోభాగంబున నిలిచి రప్పుడు బ్రహ్మ రుద్రున కి ట్లనియె. 247

కర్ణార్జునులద్వంద్వయుద్ధకాలమున బ్రహ్మరుద్రేంద్రులప్రశ్నోత్తరములు.

క. ఇరువురు నతిపథులు సమ,స్ఫురణులు విక్రాంతిపరులు శూరులు వీ రొం
డొరులతోఁ జెనఁగఁగ న,శ్వర మగు జగ ముడుపరాదె సమరం బనఘా. 248

క. అన విని యాదేవుం డ,వ్వనజభవున కిట్టు లను నవార్యోద్ధతు లీ
ఘనభుజులు వీరిరణ మె,ట్లును జెల్లుం దప్ప దప్పలుకు విడు మింకన్. 249

వ. అని యి ట్లమ్మహాత్ములు సల్లాపంబులు సేయ నాకర్ణించి పాకశాసనుండు సప్రణ యంబుగా బ్రహ్మ కి ట్లనియె. 250

చ. తపము నుదాత్తశౌర్యము నుదగ్రబలంబును గల్గుక్రీడిక
య్యపువెర వెక్కు డై గెలుచునట్లు గ నీవు దలంపవే పురా
ణపురుషు లైనకృష్ణుల రణంబున శాత్రవు లాక్రమించుటం
గుపితమనస్కు లైన నిలకుఁ బ్రదు కెమ్మెయిఁ గల్గనేర్చునే. 251

వ. నరనారాయణులకు నెందును జయంబు ధ్రువం బని తొల్లియుం జెప్పితి రిమ్మహా త్ములు జయించుట లోకహితంబు గర్ణుండు ద్రోణభీష్మప్రాప్తంబైనపుణ్యలోకం బు వడయుఁ గిరీటి చిరకాలం బిడుమలం బడినవాఁడు గావున రాజ్యసుఖంబు లనుభవించుం గాక యనిన నప్పరమేష్ఠి వీరలజయాపజయంబులు నిశ్చయించి పలుక నేల యనుటయు నీశానుం డతని నాలోకించి నిశ్చయించుట మేలకాక యె ద్దేమి నిశ్చయింత మని కలిసికొని యతండునుం దానును వాసవుపలను విలోకించి కృష్ణార్జునుల నుద్దేశించి. 252

తే. మహితమును లగువీ రెందుమాఱు లేక,మెలఁగువా రయి కాదె జన్మించినారు వినుము నీచెప్పినట్టుల వీరి నొరులు, ధిక్కరించుట లోకహితంబు గాదు. 253

వ. వీరికి జయంబు ధ్రువం బని పలికి యంత నిలువక వీరిజయంబులు ధ్రువంబయ్యెడు మనవుడు నయ్యమరవిభుండు సురమునిప్రభృతులం గలయం గనుంగొని దేవదేవు లిరువురు నేకమతంబు గా నిశ్చయించిన లోకహితం బగునానతి యాకర్ణించితిరే మిాచిత్తంబు లిత్తెఱంగున కనుకూలంబులు గావలయు ననిన నందఱు నది యిట్టిద కాక యెం డగునే యని రనిమిషులు గుసుమవర్షంబులు గురియించుచు దివ్యదుందుభిధ్వానంబులు సెఱంగించి రయ్యవసరంబున నఖిల భూతంబులును విస్మయోత్ఫుల్లనయనంబు లగుచు నమ్మహాద్వంద్వయుద్ధంబు వీక్షించువేడుక నొండుదలంపులు దక్కి యుండె నట్లు దార్కొనినమహనీయ రథంబులు రెంటియందును సన్నాహసముజ్జ్వలు లై యొప్పు వాసుదేవార్జును లును గర్ణశల్యులును దమతమశంఖంబు లొత్తి రప్పుడు. 254

తే. రెండుసేనలశంఖభేరీముఖంబు, లైనబహుతూర్యములపటుధ్వాన మడరి

నింగి [1]వొంగారె నత్యంతనిశ్చలంబు, లయ్యె సైనికనికరంబు లస్మృతముగ.

సీ. కపికేతనము హాస్తికక్ష్యయు నమ్మహాబలు లిద్దఱును దపోబలమువలనఁ
గన్నవి యై బుద్ధి గల్గి శోభిల్లు సుర్వీశ యప్పుడు కపి యెఱఁగి హాస్తి
కక్ష్యపై నడరినఁ గయ్య మారెంటికిఁ గలిగె నం దాహాస్తికక్ష్య దెరలె
నంబుజాక్షుండు మద్రాధినాథుండును దృక్కులహంబునఁ దేజరిల్లి

తే. రర్జునుండును గర్ణుండుఁ దర్జనంబు, లైనచూడ్కు లొండొరువులయాననములఁ
బఱపి రాకృష్ణపార్థులబలుపు శల్య, కర్ణచిత్తదౌర్బల్యముల్ గానవచ్చె 256

వ. అట్టియెడ నాసూతనందనుండు మద్రపతి నాలోకించి. 257

తే. అర్జునుఁడు నన్ను నోర్చిన యట్టులైన, నెట్లు సెప్పుమ యసుఁడు మద్రేశుఁ డేను
గృష్ణు లిద్దఱ నొక్కటఁ గిట్టి తీవ్ర, బహుళశరజాలములపాలుఁజఱుతు ననియె. 258

ఆ. అట్ల సవ్యసాచి యడిగిన మురవైరి, నగుచు నిటుఁడు గూలినను ధరిత్రి
పఱియలైన మేరు వొఱగినఁ గర్ణుచే, నీవు గోలుపోవు టేల కలుగు. 259

వ. అని వెండియు. 260

ఉ. [2]అట్టిద లోకపర్యవస మాదురవస్థకు స్రుక్కనేర్తునే
కిట్టుదుఁ గర్ణశల్యు లనుకీటములం గరతాడనంబులం
బెట్టుదు నేలఁ గౌరవులఁ బీనుఁగుపెంటలు గాఁగ ధర్మజుం
గట్టుదుఁ బట్ట మన్న నగి గాండివి యద్దనుజారి కిట్లనున్. 261

ఉ. నవ్వుల కంటిఁ గాక యని నాకు నశక్యమె కర్ణశల్యులం
గొవ్వడఁగించుటే ద్రుపదకూఁతురు గొల్వునఁ బడ్డపాటునఁ
నెవ్వగఁ బొందుచుఁ సమయనిష్ఠ నడంగితిఁ గాని యింక నా
మువ్వురుఁ బూని వచ్చినను ముట్టెదఁ గర్ణుని నేలఁ బెట్టెదన్. 262

మ. అరదంబుఁ సిడముఁ హయవ్రజము శల్యాంగంబులుం జామ్ము
గరకాండంబులుఁ బెక్కుభల్లముల సుగ్రస్ఫార్తిఁ దున్మాడి ని
ష్ఠురభల్లం బొకటఁ సుయోధనునిచూడ్కుల్ నీఱుగా నిప్డ యు
ద్ధురగర్వోన్నత మైనకర్ణుతలఁ ద్రుంతుం జూడుమీ వేడుఁగన్. 263

ఆ. కర్ణమద్రపతులకాంతల విధవలఁ, జేయువాఁడ నీవు సెన్ను మిగిలి
నగుచు నేఁడు ద్రుపదనందనవీనుల, ధర్మసుతునిచెవులఁ దనివు నిపుఁడు 264

క. సంతసపువార్త వచ్చుము, కుంతికి నే దంతి దరువుఁ గూల్చినక్రియ దు
ర్దాంతగతిఁ గర్ణుఁ గూల్చుట, యంతయుఁ గన్నారఁ జూచి యచ్యుత యెలమిన్

వ. అని పలికె నాసమయంబున సుభయసైన్యంబులజనంబులకు నంబరంబున సున్న
దివ్యసమూహంబులు నందు గీతనృత్తంబుల నుల్లసిల్లునప్సరోగణంబులుం గాన
నైన నద్భుతంబున వారు ననిమిషులైయుండి రప్పు డొకనిశ్చయు లగుకర్ణుం

1 వొంగారె. 2 ఇట్టిద లోకపర్యవస మే దురవస్థకు.

డును దుర్యోధనుండును నచ్చెరువాటునం బొరయక దురంబుమీఁది భరం
బునం బొలిచి రిరువాఁగుసైనికులు గిరీటికిఁ గర్ణునకు నభిముఖంబుగాఁ దల
మిగులఁ దగ దనుబుద్ధిని భయంబునను దద్రథంబులు రెంటిని బలసి నిలిచి
రమ్మహావీరులు ధనుర్ధ్వతులను బాణప్రభలను దీవ్రతేజంబులును బ్రదీప్తు లై
కల్పాంతసూర్యులచందం బగుచు నొండొరుల నోర్చుకడంకలఁ బేర్చి రయ్యవ
సరంబున నశ్వత్థామ గురుపతిఁ జేరం జని కరంబు సేతం దెమల్చి సాంత్వన
[1]స్వరంబున ని ట్లనియె. 266

ఆశ్వత్థామ దుర్యోధనునకు హితోపదేశంబు సేయుట.

చ. కలన గురుండు భీష్ముఁడును గాండివిచేఁ బడి రంగరాజు వా
రల కధికుండె యాతని దురంబున నోర్వఁ గలండె పూని యే
వల దని బుద్ధి సెప్పిన నవశ్యము నాతఁడు నిల్చు నీతనిఁ
నిలుపుము నీవు ధర్మసుతునిం దగుమాటలఁ దేర్పఁ జొప్పడున్. 267

వ. తెలిపిన దామోదరుండునుం దెలివి నొందు. 268

క. భీముఁడుఁ గవలును ధర్మజు,చే మరలెడువార లేను జెప్పెడిపలుకుల్
భూమీశ కురుకులమునకు, నీమొనరాజులకుఁ బ్రజకు హిత మూహింపన్. 269

చ. నలవదు నన్నునుం గృపు నవధ్యులఁగాఁ గొని క్రీడి గెల్వ శ
క్తు లని తలంప భీష్ముఁడును ద్రోణుఁడు లోక మెఱుంగఁగా నవ
ధ్యుల హరికల్మి నారథికు దోర్బలలీల నడంగి [2]పోరె య
చ్చలమొ ఫలంబొ యిం కయిన సంధి యొనర్చుట మేలు వారితోన్. 270

చ. హరి సనుదెంచినపు మన మమ్మెయిఁ బల్కితి మింక సంధికి
న్వెర వగు టేల గల్గు నని నీవు దలంపకు మాంబికేయు భూ
వరుఁడుగఁ జేయు ధర్మజుఁ డవశ్యముఁ బొండునృపాలుపాల యే
పురకు నమర్చుఁ గాని చనవుఁ వెలిమెచ్చును నొల్లఁ డేమియున్. 271

తే. పాండవులయట్ల రాధాసుతుండు నాదు
పలుకులకు నియ్యకొను నీవు బ్రదుకు తెరువు
వట్టు బ్రటికిన నెల్లశుభములుఁ గలుగు
నీసు మానుము నచ్చిన నేమి గలదు. 272

క. వెడతలఁపు లుడిగి సంధికి, నొడఁబడు మిది లెస్స దీని కొడఁబడమి గడుం
జెడుతెరు విప్పటి [3]పదనుఁ, గడవఁబడుట ద్రాటఁ దప్పకరణియ చుమ్మీ. 273

చ. అన విని యమ్మహీరమణుఁ డాతని కి ట్లను నిట్లు దుస్సనే
సునిపని దీర్చి మారుతతనూభవుఁ డాడినమాట యేర్పడ
న్వినియును సంధి సేయుటకు నీ వభిలాషము సేఁత యొప్పనే

---

1 పూర్వంబున. 2 పోవకే చలసెమొ. 3 పదనం, గడవఁబడుట.

పెనఁకువ కర్ణుఁ డే లుడుగు బెలవె మానుము ద్రోణనందనా. 274

శా. శ్రాంతిం బొందినవాఁడు పార్థుఁ డపరిశ్రాంతుండు గర్ణుండు దు
ర్దాంతోదగ్రత నేఁడు గీటడఁచు నీతం డాతనిఁ బ్రహ్మాస్త్ర
త్యంతంబుఁ శిశిరత్వ మొందినను గోత్రాళుల్ వడం కాడినం
గుంతీసూనునిచేతఁ గర్ణున కనిం గోల్పాటు వాటిల్లునే. 275

వ. అని పలికి యజ్ఞనపతి తనసైనికుల నాలోకించి సమరసముత్సాహాపోషణంబు లగుభాషణంబుల ముఖరుం డగుటయు నఖిలతూర్యంబు లొండొండ మ్రోసెఁ బొండనబలంబునను భేరీపణవాదులరణనంబులు నిగిడె నప్పుడు కర్ణుండును నగ్గనుండును. 276

క. కరి కరి గిరి గిరి నంభో,ధర మంభోధరముఁ బెలుచఁ బాఁకిన క్రియఁ దాఁ
కిరి కడఁగి గగనతటియును, ధరణియు మ్రోయుచు పడంక ధరణీనాథా. 277

క. మెఱయ వెలమావులును గడు,మెఱుఁగారెడునరదములును మింటను మంటల్
వఱువెడు వాలమ్ములుఁ జూ,పఱ నత్యంతాకు లగుచుపడఁ జేసె నృపా. 278

వ. ఇవ్విధంబున నవ్వీరోత్తము లుదాత్తభంగిం దలపడి పెనంగం దొడంగిన నుభయసేనలవారలు నాప్పులు నింగి ముట్టఁ జెలంగి రట్టియెడ. 279

మ. భరితోత్సాహతఁ బేర్చి దీప్తి లడరఁ భల్లమ్ములొక్కుమ్మడిం
బరఁగం జేయుము కర్ణగాత్రములలోఁ బార్థుండ వే త్రుంపు మి
క్కుటభూపాలకురాజ్యకాంక్ష దొరయే కోదండపాండిత్యవి
స్ఫుటణం గగ్గఁడు నీకు నీబలుపు నేపుం జూపు మత్యుగ్రతన్. 280

వ. అని పాంచాలురు పార్థజయార్థసంభాషణంబులు నేసిరి కౌరవులును గర్ణుడగ్గఱి. 281

చ. కడఁగుము నీదుబాణములఁ గవ్వడి గూలినఁ జాలు నంతతోఁ
జెడుదురు పాండవుల్ రణము సేయనుదగ్గత యెల్లఁ దక్కి పే
రడవుల కేగి సాధుమును లై చరియింతురు కౌరవేంద్రుఁ డీ
పుడమి సమస్తముం బొగడు పొంపిరి వోవఁగ నేలు లీలతోన్. 282

వ. అని తఱిమిరి ప్రొద్దునుం జాల వ్రాలెఁ గాలాంతకప్రతిము లగునప్పార్థకర్ణు లన్యోన్యజయార్థు లై పెనంగునప్పుడు. 283

కర్ణార్జును లొండొరులమీఁద దివ్యబాణంబు లేయఁబూనుట.

సీ. కర్ణుండు పదిచండకాండంబు లర్జునుతనువునఁ జొనుప నర్జునుఁడు దీప్త
ఘనబాణము లుదునెనిమిది కర్ణు మైఁ బరఁగింప నయ్యంగపతి దశో[1]గ్ర
చక్రమార్గణముల సరభసంబున నొంచె నన్నరు నాతండు నట్టి వన్ని
శరములు రాధేయు[1]నురమున నాటించె నతఁడు దొమ్మిదివాలుఱమ్ము లతని

తే. నడుమునఁ గ్రుచ్చి సాయకద్వయముశౌరి, మేననిగిడింప బీభత్సుఁడేను మెఱుఁగు

1 నురము వాడించిన.

తూపు లాసూతపుత్రు నెత్తుట ముసుంగ, నేసె బాహాసముల్లాస మెసక మెసఁగ.

చ. అలిగి కడంగి సూతసుతుఁ డచ్యుతపార్థులఁ దీవ్ర బాణపం
క్తులఁ బొదువం బరాక్రమకుతూహలి యవ్విజయుండు పిన్న వ
య్వాలసి ముఖాంబుజంబునకు నొప్పగఁ దద్రథరథ్య కేతుసూ
తులను దదీయగాత్రమును దూపులవెల్లి ముసుంగఁ జేసినన్. 235

క. ఆతఁడును దురగసారథి, కేతుయుతము గాఁగ ముంచెఁ గ్రీడయపోలెఁ
శాతశరవృష్టి నన్నరు, నీతెఱఁగున మతియుఁ బెనఁగి 1రిద్దఱుఁ గడఁకన్. 236

శా. ఆయుగ్రాహవకేలి నిట్లు నిపుణుం డై యొప్ప నప్పార్థుఁ డా
గ్నేయాస్త్రం బరివోసి దారుణమహాగ్ని జ్వాలికల్ భీషణ
స్థాయద్భంగి నభస్థలిఁ నిగుడ దర్పస్ఫూర్తి శోభిల్ల రా
ధేయాంగోర్దహనాభిలాష మెడఁదఁ దీపింప బె ట్టేసినన్ 237

ఉ అంతకకోపవహ్ని విపులాకృతి గైకొని వచ్చినట్లు మి
న్నంతయుఁ దాన యై కవియునవ్విశిఖంబు మనంబులోన నా
వంతయు శంక లేక సముదగ్రత వారుణమార్గణాహతిఁ
శాంతముఁ జేసె విక్రమవిశాలుఁడు గర్ణుఁడు మాకు నుబ్బుగన్. 238

ఆ. ఫల్గునుండు మేఘుబాణ మేసిన భూన,భోంతరంబు సంభృతాంధకార
మయ్యె సూతసూనుఁ డనిలాస్త్ర మేయుఁడు, నాతమంబు విరిసె నాతఁణంబ.239

ఉ. అర్జునుఁ డైంద్రబాణము సమంచితభక్తిఁ బరించి మంత్రవి
స్ఫూర్జితగాండివుం డయి రిపుప్రకరంబులు సంచలింప న
త్యుర్జితశక్తి నేయుడు మహోగ్రబలప్రదరప్రకారతా
దుర్జయలీల నిక్మథనదోహలి యై యది కర్ణుఁ గిట్టినన్. 290

క. అతఁ డభిమంత్రితబాణ,ప్రతతిఁ బదుద్రేక మడఁచి పార్థునిమేన్
శితశరములు నినిచిన మా,రుతపుత్రుఁడు గనలి యన్నరున కిట్లనియెన్. 291

ఉ సూతసుతుండు నీయెదుర స్రుక్కక నిల్చుట కాక నీశర
వ్రాతము నిల్వరించి యనివారణ నొంపఁ దొడంగె ఖాండవం
బేలెలి వొంది కాల్చితి మహేంద్రుఁడు నివ్వెఱఁ గంది యుండఁగా
నాతెలి వాత్మ నూల్కొలిపి యగ్గలికం దెగటార్పు మీతనిన్. 292

చ. తెగి మన కగ్గ మై యరుగుదెంచినవాఁ డితఁ డల్క యింక నొం
డుగడకుఁ బోవ కుండఁగఁ గడుఁ వెస డగ్గఱి యేఁ గపాలముం
బగులఁతునో గదానిహతిఁ బార్థ భవత్ప్రికటప్రతిజ్ఞకై
తగ దని మాన్చె దేని నిశితప్రదరంబులఁ ద్రుంపు కంఠమున్. 293

వ. అని పలికె నప్పుడు. 294

---

1 రిద్దఱును దగన్. 2 దలంచి.

సీ. పుండరీకాక్షుండు గాండీవితో నీదుదివ్యబాణములు రాధేయుచేతఁ
దూలపోవుటయు బల్ దూపుల నాతండు నిను నొంచి యిట్లు పేర్చినవిధంబు
నుత్సాహ మెడలి నీ పునికియుఁ గని కురుసంతతి యార్వఁ బొంచాలకోటి
పిఱుసని పోవంగ నెఱుఁగవో యెఱిఁగియుఁ దగఁజేయునది లేక వెగడుపడితో

తే. చక్ర మిచ్చెద నతని మస్తకము దనుము, మనిన నగుచుఁ గిరీటి బ్రహ్మాస్త్రమధిక
నిష్ఠ మై నేయ నది బహు నిష్ఠురప్ర,దీప్తశరమూర్తిఁ గర్ణునిదెసకు నడచె. 295

క. ఆరథికుఁడు దలకక నియ,మారూఢప్రౌఢభావ్రఁ డగుచుఁ దదస్త్రో
దారతరబాణమునన త,ద్దారుణసంరంభ ముడిపె ధరణీనాథా. 296

తే. ఉడిపి తోడన కవ్వడి యొడలఁ గృష్ణు
మేన మూఁడుమూఁ డడరించె మెఱుఁగుఁదూపు
లన్నరుఁడు కర్ణుతనువు శల్యాంగకములుఁ
జించెఁ దొమ్మిదితోమ్మది శితశరముల. 297

ఆ. మొనసి క్రీడి మఱియు మూఁడు నెనిమిదియు, రెండు నాల్గు పదియుఁ జండమార్గ
ణములు గ్రుచ్చె సూతనందనుమై నతఁ, డుఱక యతనిమార్వి యూడనేసె. 298

వ. ఏసి మఱియు శితశరంబులం బొదువం బొలి వోవక పార్థుం డాగుణంబు సమూ
హితంబు నేసి పె ల్లేసిన రయంబున రాధేయుం డతనిశింజిని శిథిలంబు గాద
కాక యని తలంచె నాధనంజయుం డతనినింటినారి వికలంబుఁ గాఁ జేసి. 299

క. చిఱునగవుతోడ మైమఱు, వఱువుల్లొగఁ జేసి యతనియంగము దోఁగం
బఱపె రుధిరంబు బెడిదపు, మెఱుఁగుఁదొడఁదయంపగమి నమిత్రులు దలకన్.

చ. తెరలక కర్ణుఁ డవ్విజయుఁ దీవ్రశరత్రయవిద్ధుఁ జేసి మం
దరధరు నస్త్రపంచకనితాంతహతిం గడు నొంచె నాశరో
త్కరము [1]వరప్రభావకలితం బగుటఁ మగుడంగ వచ్చె ని
ష్ఠురరభసం బెలర్ప మధుసూదనుఁ గ్రమ్మఱ నేసె నాతఁడున్. 301

క. అలఘుపటుభల్లపంచక,ముల రెంటం గ్రీడి చిత్రముగ నయ్యస్త్ర
మ్ములు మూఁడు మూఁడు శకల,మ్ములుగాఁ దునుమాడెజనులుపొగడ నరేంద్రా.

క. కర్ణునిమెయి నాలోనన, కర్ణాంతాకృష్టచండకాండము లధికో
దీర్ణక్రోధంబున న,భ్యర్ణగతుం డగుచుఁ గ్రుచ్చె నతఁ డే పలరన్. 303

చ. మఱియు నరుండు సూతసుతు మర్మవిభేదన మాచరించిన
న్నెఱుఁగులు గ్రమ్మనమ్ముల వినిశ్చలధైర్యముపేర్మి నాతఁ డు
క్కఱుక పెనంగె దానఁ గన లగ్గల మై వెస నమ్మహాభుజుం
డఱిముఱిఁ జీకటుల్ గవియ నట్లుగ రోదసి నించెఁ దూపులన్. 304

తే. వెగడుపడి చక్రరక్షకుల్ వెనుక దిక్కు,గాచురథికులుఁ బార్శ్వసంగతులుఁ దమ్ము
విడువఁ జాలక లజ్జ వో విడిచి రపుడు, కర్ణువారలు వాఱుట గని విభుండు.

---

1 వరప్రసాదకలితం.

క. ఆదిక్కు వారు భీముం, డాదిగ నని నేయ కుండు నన్ని యతియెడం
దా దైన్య మొంది తప్పం, గా దని యూహింప నీని కలఁకకతమునన్ 306

దుర్యోధనుఁడు, తనయోహుల నర్జునుం దలపడఁ బురికొలుపుట.

వ. ఇసుగెలంకులమూఁకలం గలయం గసుంగొని యెలుం గెత్తి. 307

క. తొడరుఁడు పొడువుం డేయుఁడు, పొడువుఁడు బీభత్సుఁ బ్రిదిలి పో నీకవెసం
బడ వైవుం డొక్కుఁడు, గడఁగి యనుచుఁ జేయి వీచెఁ గౌరవనాథా. 308

క. విను మతఁ డిమ్మెయిఁ బురికొలి,పిన రథ కరితురగసుభటబృందములు రయం
బున నురవణించె నయ్యగ్గునుపైఁ దగువారు నిలిచి చూచుచు నుండన్. 309

వ. ఎదిరి సైన్యంబు సమరంబు దొఱఁగి యుండుట యెఱింగి కడంగుట పాడి
గా దని దొరలు దురంబునకుం జొర కుండిరి గాండీవి కోదండగుణ[1]రణనభరి
తభూనభోంతరుం డగుచు వివిధవిశిఖజ్వాలాకలాపంబులవేడిమి సూపిన నే
పటి వెఱచి యమ్మూఁకలు వఱచిన నక్కురునాథుం డద్దొరల నుద్దేశించి. 310

క. బీరమును లావు గల్గిన, మీ రందఱుఁ గర్ణ నొకనిమీఁదన యిమ్మే
బో రెల్లఁ ద్రొచి ఫల్గును, జేర కునికి యాయుధోపజీవుల కెఱుఁగే 311

వ. అనిన విని యుల్లంబుల లేనియుత్సాహంబు దెచ్చికొని వా రొక్కుఁమ్మడి నుర
వడించిన. 312

మ భరితక్రోధమహోగ్రవృత్తి సిడములో భంజించుచుఁ సూతుల
న్ధరణిం గూల్చుచుఁ జాపముల్ నఱకుచు స్రక్త్యంబులం జంపుచుఁ
నరుఁ డాభీలపరాక్రముం డగుచు దైన్యం బంది వె న్నిచ్చి వి
చ్చిరి వా రందఱు దివ్యసంఘము నుతించెం జూచి యవ్వీరునిన్. 313

చ. కురుపతి వెండియుం దఱుమఁ గోల్తలు నేయఁగ క్రమ్మఱింగ నె
వ్వరు నతిభీతి నిట్లు మనవా రెడ గాఁ జని చూచు చుండి ర
ప్పురుసున నాసమిద్ధరణభీగము శూన్యతఁ బొందఁ గర్ణుఁ డ
న్నరుఁ దలపడ్డ నప్పటిరణంబు మహాద్భుత మయ్యె భూనరా. 314

చ శ్రమమున సోలు చుండియుఁ బరాక్రమసంపదసొంపు మీఱు దు
ర్దమవివిధాస్త్రజాలతిమిసంబుల నొండొరుఁ గప్పి కప్పి శౌ
ర్యములును బాహువీర్యములు రంజుల నచ్చెపు వందఁ జేయ ను
గ్రముగఁ బెనంగి రయ్యమరరాజతనూజుఁడు సూతసూనుఁడున్. 315

వ. అట్టియెడఁ దఱుకునపత్యం బై తత్సోదరుం డగునైరావతుండు పెనిచి యుప
లాలింప నుల్లసిల్లినయశ్వసేనాభిధానుం డగునాగకుమారుండు సర్పముఖశరా
కారంబుగైకొని తనయొద్ద నుండఁ దాను బసిండియెఱుం బెట్టి యనుదినంబును
గంధపుష్పంబుల నఱుతంబుల నర్చించుచు నయ్యర్జునుమీఁదం బ్రయోగించు
వాఁడై [2]యున్న యట్టియమ్మహనీయాస్త్రంబు రోషావేశవివశుం డగుచుఁ బుచ్చి

1 రవధరిత 2 యునిచి నటియమ్మ.

కొని తలదెగ వ్రేయుటకై యక్కర్ణుండు సముదీర్ణజ్వాలాజాలంబు లంబరంబు నం బర్వఁ జూచి హాహాకారంబులు సేయం గాస్త్రకృణంబున సంధించి తెగ వాపినం గని [1]యారథికుచూపు కంతంబుచక్కటికిం గాక తప్పి యపాంగ ప్రదేశంబునొలంచి యగుటంజేసి యది నెపంబుగా శల్యుం డతనికిఁ జిత్తవైక ల్యం బాపాడింపం దలంచి యాసంధానంబు మెడ డనుముట కనుగుణంబు గాదు నిపుణంబుగా నిరూపించి యొండుభంగి సంధింపు మనినఁ గర్ణుండు గన లునఁ గసుఁగవఁ గెంపు గడలుకొన నమ్మద్రపతిం జూచుచుఁ జూచి. 316

క. ననుబోఁటిజోదునుం గా, దని పలుకఁగ నేర్పు నీకు నంత గలదె య
ట్లును గాక వినుము కర్ణుం, డిసుమా యొకశరము దొడుగునే పరులు నగన్.

వ. అని పలికి కలుషం బగుచిత్తంబుతో నెలుం గెత్తి ఫల్గున ఫల్గున పొలిసి తం చు నేసిన. 318

క. పలుదెస మంటలు ప్రబ్బఁగ, నలఘుస్ఫురణమున నిగుడు నయ్యస్త్రంబుఁ
జలజాతుఁడు గని పంచాం,గుళమాత్రము రథము ధరణిఁ గ్రుంగనదుముచున్

క. సురగరుడఖచరవిద్యా,ధరఖేచరు లంబరం బుదాత్తధ్వనిసం
భరితముగఁ బొగడి రమ్మర,హరు దివ్యప్రసవవిరచితార్చనతోడన్. 320

సర్పముఖశరంబున నర్జునుకిరీటంబు భూమిపైఁ బడుట.

మ. కురువంశోత్తమ వారిదిక్కు ప్రజ సంక్షోభింప నప్పాపతూ
పు రయం బుగ్రము గాఁగ బిట్టడరి దంభోళిప్రభగ్నక్షమా
ధరశృంగాకృతి గా హరించె బహురత్నస్ఫీతరశ్మిచ్ఛటా
స్ఫురితం బైనకిరీటముఁ విజయునొప్పుం దేజముం గుందఁగన్. 321

తే. జనులు విహ్వలు లగునట్టి ఘనరవంబు, దిశలయందు నాకసమున దీటుకొనఁగఁ
గర్ణుఁ డట్లు భేదించె దిక్పితులచేత, నైనఁ జెడనికిరీట మయ్యహిశరమున. 322

క. సురపతి దపంబు సేసినఁ, బరమేష్ఠి ప్రియంబుఁ బొంది బహుమానపుర
స్సరముగ నిచ్చినయది య, క్కిరీట మరిభీషణత్వకీర్తిదము నృపా. 323

ఆ. వనధివాసు లగునివాతకవచు లను, దనుజు లంపురందరుని కజయ్యు
లైన నతఁడు పనుప నర్జునుఁ డోర్చిన, మెచ్చి యక్కిరీటు మిచ్చె నధిప. 324

చ. వినుము నరేంద్ర చూడ విన విస్మయ మిట్టిది [2]పాపరమ్మువా
త నెగయు ఘోరరూపభయదప్రథమానవిషాగ్ని జిహ్వికల్
దనికిఁ బెల్చు మండుచు నిలాస్థలి డొల్లె నినుండు పశ్చిమాం
బునిధి నితాంతదృశ్యరుచి పొల్వెసఁగం బడుభంగి దోఁపఁగన్. 325

వ అప్పుడు. 326

ఉ. శృంగము లేనినీలగిరి చెల్లునఁ గ్రీడి కిరీటహీనుఁ డ

---

1 యాపాఁపభూపశరంబు. 2 పామరమ్ము; పామటమ్ము.

య్యుం గనుపట్టె నెల్లతల యొల్లియ మాళి దృష్ఠంబు గా నమ
ర్చెం గురునాథ పూర్ణశశిచెన్నుఁ బూర్వమహీధరంబు కాం
తిం గడచన్నయందము ప్రతీతము గాఁగ నటించు చాడ్పునన్. 327

వ. అట్లు రాధేయకరప్రముక్తం బై కిరీటంబు నిర్దహించి నేలం గలపినయమ్మహో
రగంబు గ్రమ్మఱం గవిసినం గని కమలనాభుండు గర్వితో మనమీఁద మగు
డ నిమ్మహాసర్పంబు సనుదెంచు చున్నయది యనిన నతం డిది యెక్కఁడిపా
మిట్లు వచ్చుటకుఁ గతం బేమి యని యడిగిన దీని నెఱుంగవే ఖాండవం బేర్చు
నప్పుడు దనతల్లిని రక్షించికొని యనలంబునకుఁ దప్పిపోవం బోవ నీక నీ వేసిన
నన్నా గాంగన మృతిం బొందె నప్పగ వాటించికొని కర్ణుకడ నమ్మెయి నున్న
యశ్వసేనాభిధానభుజంగంబు 328

తే. ఆతఁ డేయఁ గిరీటంబు నపహరించి
దానఁ గోపంబు వోవక తాన కడఁగి
నిన్నుఁ బరిమార్పఁ గడఁగెడు నన్న నెఱిఁగి
యాఱుపటుభల్లములఁ దునుమాడె నతఁడు. 329

వ. అ ట్లైఱుగున. 330

సీ. ఉరగంబుఁ దునిమి వే మరలి కర్ణునిమీఁదఁబడియుఁ బండ్రెండుసు బటుశరములు
నిగిడించి యుజ్జ్వలం బగుదొడ్డనారసం బేసిన నది రుధిరాసవంబు
పానంబు సేయుచు మే నుచ్చి చనిన దండాహతం బై నమహాహివోలె
నాసూతనందనుఁ డత్యుద్ధతం డయ్యె నంతకుమును [1]పాఁపరమ్ముచేత

తే. నర్జునుఁడు సావమికి నెఱుఁగంది యాతఁ, డటులుగెరలి పండ్రెండువాలమ్ములేసి
పద్మనాభుని నొప్పించి పార్థు నొకటి,కొఱతగా నూఱుశరములనుఱకనొంచె.

క. వెండియు బలువిడి నయ్యా,ఖండలసుతుఁనురము గ్రూరకాండంబుల నొం
డొండ కడు నొవ్వ నేసి య,తం డుబ్బున నార్చె గగనతల మద్రువంగన్. 332

ఆ. ఆర్చి పెలుచ నట్టహాసంబు సేసిన, నలిగి యతఁడు భల్లములఁ దదీయ
భూరికంకటంబు పొలు ఫఱ నఱికి యు,ల్లసితమకుటకుండలములు డులిచె. 333

వ. డులిచిన నబ్బలుమగండు. 334

క. శిరమునఁ గర్ణంబుల నె,త్తు రొలుక బరిమేనితోడఁ దూలక బాహా
స్ఫురణంబు మెఱయ సాయక,పరంపరలు నరనిమీఁదఁ బఱపెం బెలుచన్. 335

తే. వానిఁ దునుమాడి యాపాండుసూనుఁ డలఘు
శరచతుశ్శతిఁ బొదివి నెత్తురులు మేనఁ
బఱప నైరికనిర్ఝరప్రకరశోభి

---

1 పాఁపరమ్ము, పామటమ్ము

తాచలము వోలి పొలిచె నయ్యంగరాజు. 336

ఉ. అమ్మెయి నుగ్రుఁడై మఱియు నర్జునుఁడుజ్జ్వలచత్పదంతకాం
డమ్ములు వెక్కు సత్వరదృఢస్ఫురణం బలరంగ నేసి ర
థ్యమ్ముల సూతుఁ గేతనము నాతనితేరును గూడఁ గప్పె మే
ఘమ్ములు గ్రమ్మి భూధరము గప్పినభంగిఁ దలంపఁ బట్టుగన్. 337

వ. ఇవ్విధంబున విక్రమకుతూహలి యైు విజృంభించె నప్పుడు. 338

ఉ. నెత్తుటఁ దోఁగి మేను కమనీయరుచిం గొమరార బొణసం
పత్తి యుదగ్రత మెఱయ భాస్వరుఁడై యరదంబుమీఁద భూ
పోత్తమ కర్ణుఁ డొప్పె నరుణోజ్జ్వలమండలకాంతిపూరము
న్నొత్తపుదీప్తులుం దగ నినుం డపరాద్రి వెలుంగుచాడ్పునన్. 339

వ. ఇట్లు సూతనందనుండు నొచ్చియుఁ బొలివోనిబంటుతనంబున జంట మెఱుం
గులు చదలం బరఁగ శరంబు లడరించుచు బహుబాణంబులు వేణుప్రలు గాఁ
జేయు చుండ సవ్యసాచిదివ్యాస్త్రవిలాసంబు భాసమానం బయ్యె నయ్యనసరం
బునఁ గాలుం డదృశ్యాకారంబున. 340

బ్రాహ్మణశాపంబునఁ గర్ణరథచక్రంబు భూమిఁ గ్రుంగుట.

క. భూసురశాపంబున నిదె, యీసూతజురథముచక్ర మిలఁ గ్రుంగెడు వీ
తాసుఁ డగు నీతఁ డని నే,నాసముదయయుగ్మకము వినం బలికె నృపా. 341

వ. పరశురాముదత్తం బయినభార్గవాస్త్రం బనువేరిటిమహనీయసాధనం బప్పుడు
రాధేయునకుం బ్రతిభాసింప కుండె డాపటికల్లు [1]గ్రుంగినఁ దేరు ఘూర్ణిల్లె
నట్లు జామదగ్న్యమహీసురులశాపంబు లస్త్రబలంబునకు రథంబునకు వైకల్యం
బాపాదించి చిక్కువఱచుటయును సర్పముఖశరం బాభంగి నిష్ఫలప్రయత్నం
బగుటయును దనమనంబున నొవ్వఁడరి యక్కర్ణుండు గరంబులు విసుఱ్ఱ్చు.

తే. ధర్మవాదులు ధర్మతత్త్వప్రధాన, చిత్తు లగువారిఁ బూని రక్షించు ధర్మ
మందు రది బొంకుఁ గావించె నతులధర్మ,శీలుఁ డగునన్ను ధర్మవుసెలవు లేద.

క. అని ధర్మంబును దూఱఁగఁ, దను నర్జునుబాణవితతి [2]దద్దయు వడిఁ దా
కినఁ గర్ణుండు విషాదం,బున వెండియుఁ బెద్ద దూఱు భూవరముఖ్యా. 344

క. కన లధిక మైన లావె,క్కినయయ్యంగపతి నొంచెఁ గృష్ణార్జునులన్
సునిశితశరములు మఱియుం, జొనిపెను దనధైర్యమహిమ సుర [3]లగ్గింపన్.

వ. అలిగి యర్జునుం డాశీవిషంబులుం బోనివిశిఖంబు లాఱు కర్ణుమే నుచ్చి చన
నేసినం గ్రోధభాసితుం డై యతండు బ్రహ్మాస్త్రంబు ప్రయోగించుటయు నప్పా
ర్థుం డైంద్రాస్త్రంబు ప్రయోగించిన. 346

క. అమితబలం బగుబ్రహ్మా,స్త్రముచే నయ్యస్త్ర మపహృతం బగుటయుఁ జి

---

1 డిందిన; డించిన, 2 దాఁకిన నొవ్వా, రివఁ గర్ణుండు. 3 లు నుతింపఁ.

త్తమున విషాదము దనుకఁగఁ, గమలాక్షుఁడు గారవమున గాండివితోడన్.

వ. నీయస్త్రం బిప్పుడు కర్ణాస్త్రంబుచే విధ్వస్తం బయ్యె నిట్లు గా నేల యన వుడుఁ గవ్వడి బ్రహ్మాస్త్రప్రయోగంబున నస్మహానీయసాధనంబు బాధితంబు సేసి రాధేయాంగంబు బాణజాలంబులం బొదివి నొప్పించిన నమ్మేటిమగండు గాండీవంబు మగార్వికోటిఁ బాసి పో నేసిన నాసవ్యసాచి మగుడ నమర్చి మార్గణంబులు నిగిడించిన రయంబున నాసూతపుత్రుచూడ్కి కమ్మార్వి యూడుట దోఁప కుండె నవ్వీరుండు వివ్వచ్చువిశిఖంబులు వారించి యతని నొంచిన వెండియుఁ బుండరీకాక్షుండు సహస్రాక్షనందను నుద్దేశించి. 348

క. నిను నొంచువాఁడె కర్ణుం, డనితరసులభప్రకారమగుభుజవీర్యం
బున నసమానోజ్జ్వలశ్రీ,లనమునఁ దెగటార్పు శరవిలాసనిరూఢా. 349

వ. అనునప్పుడు విషవిస్ఫురద్భుజంగభంగికం బైనబాణంబు రౌద్రమంత్రసహితంబు సేసి కర్ణుండు పార్థప్రాణంబులు గొన నప్పళించి సంధింప మున్ను కొండొకక్రుంగినచక్రంబు[2]కుండ ముసుంగం దిగఁబడిన నొడ్డగెడ వై యుర దం బేటునకు నసు వీక తక్కిన సుక్కఁటీయక్కర్ణుం డప్రతీకారంబు లగురోష విషాదంబులఁ గన్నీ రొలుక రథంబు డిగ్గి కవ్వడిదెసఁ గనుంగొనుచు నిట్లనియె. 350

సీ. అరదంబుచక్రంబు ధరఁ జాలఁ గ్రుంగిన నెత్తెద నంతకు నేయ కుండు
మేను భూమిస్థుఁడ వీవు రథస్థుండ వియ్యెడఁ దగ వగు నేయ కునికి
విరిదలవానిని విరథుని నాయుధం బిడినవానిని శూరు లేయ రెందు
మహిని శూరుఁడ వనుమా త్రఁగా దు త్తమకులుఁడవు రణధర్మకోవిదుండ

ఆ విట్టి నీవు దగినయట్టిభంగిన యని, నేయ వలయు నిట్లు నెప్పు చెల్ల
బాడి యేర్పడంగఁ బలుకుట గాని గో, విందునకును నీకు నెఱుచి కాదు. 351

వ. అనిన విని యచ్యుతుం డతని కి ట్లనియె. 352

క. ఏమీ తగవును ధర్మము, సీమనమున నేఁడ పుట్టెనే గర్వము ను
ద్దామదురభిమానము నే,లా మఱచితి కర్ణ యాచలం బెట వోయెన్. 353

ఆ. పరమధర్మపరులు పాండుభూవల్లభ, సుతులు వారి నతులశుభము లొందు
ధర్మహీను లైనధార్తరాష్ట్రులకుఁ బా,టిల్లు నివ్విధమున నెల్లచేటు. 354

వ. దీనికి నీవు కటకటంబడినం బోవునే యని పలికి వెండియు. 355

సీ. గొంతియు నందఱుగొడుకులు సుప్తులై యుండంగ లక్కయిల్ మండఁ జేసి
కపటంపుజూదంబు ఘటియించి ధర్మాత్ముఁ డగుధర్మసుతుసిరి యపహరించి
యంతఁ బోవక ద్రుపదాత్మజ దెచ్చి సభాస్థలి నమ్మెయి భంగపఱిచి
యమ్మహాత్ముఁడ జంప నడవికి ఘోషయాత్రావిధినెపమున దాడి వెట్టి

---

1 నిరూఢిన్. 2 కుండు; గుండు.

తే. బాలు నభిమన్యు నొక్కని బహురథికులఁ
బనిచి చంపించె మీసు యోధనుఁడు దలఁపఁ
గాని యిప్పాపముల కాదికర్త వీవ
యిన్ని యెడలను నీపాడి యెందుఁ బోయె. 356

వ. అని యిట్లు కృష్ణుండు గర్ణుతో నాడుమాటలఁ దోడ్తోడం బెరిఁగినయద్ధనంజయు మనంబు రోషానలంబు రోమకూపంబులఁ బటుజ్వాలారూపంబులవెడలుట యతివిస్మయప్రదంబై యుండె నయ్యుగ్రమూర్తి సముద్యతపరాక్రమంబునం గురియుపటుబాణాసారంబు వారించి యవ్వీరునంగంబున నయ్యంగపతి నిశితాస్త్రంబులు నిగిడించుట మహాద్భుతం బయ్యె నత్తెఱంగున నీడంబోక పెనంగునతండతికయంబున నన్నరునిం బడిదొడ్డనాసంబుల నొప్పించిన నత్తెఱంగుం డాజ్యధారాచ్ఛటానేకంబున నుద్రేకంబు నొందినహుతవహుండునుం బోలె మండిశత్రుసంత్రాసనంబును మిత్రోల్లాసనంబును బ్రగుణమణిజాంబూనదమయంబును జనప్రస్తుతిపాత్రంబును హస్తికక్ష్యోత్తకంబును నగునతనికేతనంబుగనకపుంఖప్రభాభాసితం బై నభల్లంబునఁ బడనేసినం గౌరవులు నిజయశోబలదర్పప్రియంబుల మొత్తంబులు వడుటగాఁ దలంచుచు హాహాకారంబులతో నారాధేయుని దెస నిరాశులై రట్లు ప్రస్ఫీతకేతుపాతనం బొచరించిన దానం గనలి కర్ణుండతినిశితక్రూరనారాచజాలంబులు గృష్ణార్జునులమీఁదం గురిసి వెగడుపఱచి యరదంబుపీఠకీందికొమ్ముక్రిందికి మూఁపు సొనిపి లావున నెత్తిన రథచక్రంబు విడువక భూమి గులపర్వతకాననసముద్రసహితం బొఱంగుళంబు లెగసె నట్లు కర్ణుండు రథంబు నిలిపి మీఁదికిం జని యెప్పటిబాణంబు సంధింప వెండియుఁ జక్రంబు క్రుంగినఁ గ్రమ్మఱ రథంబు డిగ్గి యెత్త నమరె నయ్యవసరంబునఁ గృష్ణపనుపునం గ్రీడి దోడన. 357

మ. కులిశప్రస్ఫుర[1]ణాపహాసనవిభాగుచ్ఛంబులం గల్గి యాఁ
కలిమై వచ్చుకృతాంతవక్త్ర మన సుగ్రం బై మురారాతిరు
ద్రులచక్రంబును శూలముం దెగడుచుం గ్రూరంపు టొప్పారు నం
జలికం బైనమహాస్త్రముం దొడివి కర్ణం బుబ్బునం జేయుచున్. 358

క. ఏను దపశ్చరణంబున, దానంబున గురుజనాభితర్పణమున ని
త్యానూనవ్రతశీలుఁడ, నేనియుఁ గర్ణుతలఁ ద్రెంచు నీశర మనియెన్. 359

క. అని తెగ నిండఁ దిగిచి యే,సిన నయ్యస్త్రంబు రోదసీకుహరంబుం
దనమెఱుఁగుల నించుచు నిరు, మొనలజనుల గాఢమూర్ఛముంచుచు నిగిడెన్.

అర్జునప్రయుక్తం బగుఘోరశరంబు గర్ణుశిరంబు ద్రుంచుట.

చ నినదసముద్భటస్ఫురణ నింగి వగుల్పఁగ సర్వభూతకం
పన మగు చమ్మెయిన్ నిగిడి పార్థివసత్తమ యేమి సెప్పుదుం

---

1 ణాపహాసివిభా.

దునిమె శిరంబు ర క్తమునఁ దోఁగుచుఁ గర్ణునియట్ట వ జ్రఘో
రనిహతిఁ గూలుగైరికధరాధరముం [1]దలఁపింప బట్టుగన్. 361

క. చరమగిరినుండి పడియెడు, తరణికరణి సూతపుత్రుతల వడఁ గాంతి
స్ఫురణోజ్జ్వలంబు నతిసుం,దరమును నగుకాయ మట్లు ధరణిం బడియెన్. 362

తే. అధిప యంతన గను విచ్చి యఖిలజనులు
గనుఁగొనంగ నయ్యుజ్జ్వలతనువు విడిచి
చని సముద్దీప్త మైనతేజంబు వారి
జా ప్తబింబంబు సొచ్చె నత్యద్భుతముగ. 363

వ. అట్టియెడ. 364

క. వినుము మహీసురుశాపము, మనుజేంద్రా సూతపుత్రుమరణాంతం బై
యునికినొ రథచక్రము మే,దినిఁ గ్రుంగుట లేక తొంటితెఱఁగున నుండెన్.

తే. దారుణా స్త్ర జాలాంశులవైరిసైన్య, తాప మొనరించి యాసూతతనయతరణి
పార్థదు స్తరకాలవైభవము గడవ, ననువు లేమి నవ్విధమున న స్తనించె. 366

క. సూతతనూజుఁడు వడినం, బ్రీతిం బొంచాలు రార్వఁ బెల్లుగఁ దూర్య
వ్రాతంబు సెలఁగ సమ్మో,దాతిశయము వొందెఁ బాండవానీకంబుల్. 367

క. నిడుఁగేలుక్ బలుతొడలు, న్వెడఁదయురము నై రణావనిం గర్ణునొడల్
పడి యున్నఁ గని విషాదం, బడరి తొలఁగుమాడ్కిఁ గ్రుంకె నర్కుఁ డంతన్.

తే. నిర్గతప్రాణు రాధేయు నిజకరములఁ, గరుణ పెంపున నంటుట కారణముగఁ
బావనస్నాన మొనరింప బోవుసట్టు, లపగజలనిధిలోనికి నరిగె నినుఁడు. 369

వ. అప్పుడు. 370

తే. కామఁ బొసినకమలంబుకరణిఁ బొలుచు
కర్ణతల యిఁడ బడియు నుదీర్ణ కాంతి
నొప్పునట్టిచుఁ జూచి శల్యుండు సీడము
డైస్ని మో డైనమురదంబు ద్రిప్పె నధిప. 371

క. బలితపుసైస నాభోఁతుం, బులిగొనినం బసులు వాఁటుపోలికిఁ గ్రోధో
జ్జ్వలుఁ డగుపార్థుఁడు గర్ణునిఁ, బొలియించిన నీదుసైన్యములు వెఱఁ బఱచెన్.

తే. దీనవృత్తి శల్యుండు నీసేనజనులు, నట్లు పాంచాలు రుబ్బున నార్వ సిగ్గు
వడక పాండవమధ్యముసిడము మరలి, మరలి చూచుచుఁ బాఱిరి మనుజనాథ.

ఉ. గాండివము క్తబాణమునఁ గర్ణుఁడు గూలుటయుం దలంకి శ
ల్యుం డరదంబు దోలుటయు నొక్క మొగిన్ భవదీయసేన లొం
డొండ [2]కలంగి పాఱుటయు నుల్లసితుం డయి చూచి వాయుపు

---

1 దలపింపునట్లుగన్. 2 కలంగఁ బాఱుటయు.

త్రుండు మహావిరావమున రోదసి పిక్కటిలంగ నార్చినన్. 374

క. ఆనినదంబునఁ బాండవ, సైనికహృదయములు సౌఖ్యసంపద నొందెన్
మానవనాథ భవత్సుత, మానసములు శోకఘూర్ణమానము లయ్యెన్. 375

వ. ఇవ్విధంబున నదంబు దోలికొని యరిగి యమ్మద్రపతి బాష్పాకులలోచనుం డును దీనాననుండును నుదీర్ణతనిశ్వాసుండును నై యున్న కౌరవేశ్వరుం జేరం జని యతనితో ని ట్లనియె. 376

చ. నరవర యెందుఁ జూడ మె రణంబులు కిర్ణుఁడు నర్జునుండు సం
గర మొనరింతురే యిటులు క్రౌర్యనిరూఢికి దివ్య లొంది ర
చ్చెరు వది యట్టు లుండె విను చెప్పెద నెంతయు భీతిఁ బొంది రా
హరియు నరుండుఁ గర్ణువడి [1]కంత విధాతృఁడు దప్పె వానికిన్. 377

వ. అని వెండియు. 378

మ. ధరణీచక్రము సీస యేలుటకు సుత్సాహంబు వాటించి పో
రిరి ప్రాణంబులు డాఁపమిం బడిరి వీరిం జూడు మంచుం దురం
గరథేభంబులు చుట్టుఁ గూలి వికటాకారంబు లై యుండ నొ
ప్పి రణోర్వీం బడి యున్న భూపతులఁ జూపెం జూపి యారాజుతోన్. 379

వ. మఱియు నమ్మద్రపతి యింద్రయమవరుణకుబేరులఁ బోల్పందగిన [2]యింతలింతలు మేటిమగలు మనకార్యంబునకై శౌర్యంబును బాహువీర్యంబును మెఱయించి ధైర్యంబు వొగడొందం బెనంగుట విఫలంబగుట విధికృతంబు దీనికి వగవం బనిలేదని చెప్పి ధనుర్గుణఖండంబుల నాయుధశకలంబులఁ గేతనాతపత్ర చామరగజ ఘంటాతురంగకింకిణులతునియలం గంకణకేయూరహారమకుటంబులతుమ్ములు నభిరామభీషణం బగురణాంగణంబు సూపి నీకయి పెనంగి సమసినసైన్యంబు నాలోకింపు మనునప్పు డసురాంతకపార్థులు పాంచజన్యదేవదత్తంబులు పూరించిన నింగి వగుల్చునమ్మహారవంబున గుండెయ లవిసి కుఱుబలంబు లత్యంతవికలంబు లయి వినిపాతితరావణనందనుఁ డగుసుమిత్రానందనుసింహనాదంబున భయం బంది పఱచుదానవసేనలచందంబున నీకొడు కున్న నెలవు విడిచి పలియం బాఱిన వెలువెలంబోవు నక్కురపతితో నాశల్యుండు సంధ్యాసమయం బయ్యె నేటికిఁ గయ్యంబు సాలింపుము వేగుటయుఁ జేయవలయుకర్జంబు సూచికొంద మనియె నట్టియెడఁ గృపాశ్వత్థామకృతవర్మశకునిసుశర్మప్రభృతు లగుదొరలు పాండవజయంబునకు దైన్యంబునొందినయాననంబులతో నిశ్వాసంబులు నిగుడ నక్కురపతిఁ జేరం జనుదెంచిన నతండు మూఁకల మరల్ప రామియు దొరల యుత్సాహవైకల్యంబును శల్యమాటలతెఱంగు నూహించి మరలి కర్ణుం జేర్కొని విలాపంబు సేయుచు హాకర్ణ హాకర్ణ యనునెలంగులతో బలంబులఁ

1 నంత. 2 యంతలంతలు.

దివియ నియమించినం దివిసి కౌరవులు దోడం జనుదేర నిజశిబిరంబునకుంబోయె
నప్పోవ్రట జూదంబున నోడి పాండునృపకుమారులు పురంబు వెడలి యడవికిం
బోవునప్పటిభంగి యై యుండె నయ్యవసరంబున. 380

చ. తనువులఁ గర్ణ బాణము లుదా త్తగతిం జెలువొందఁ గౌరవుల్
కనుకనిఁ బాఱ శౌరియును గవ్వడియుఁ వెలుఁగొంది రొక్కఁడ
న్వీసుతమరీచు లై పొడిచి నిర్భరసంతమసంబు నల్లడం
జన నభిరామమూర్తు లగుచంద్రుని సూర్యునిఁ బోల్పఁ బట్టుగన్. 381

వ. ఇ ట్లొప్పి యమ్మెఱుంగుటమ్ములు వెఱఁకి వైచి యొండొరులయానతంబు లాలో
కించి రాత్రిముఖం బయ్యె విరోధుల వెసుకొనుటకు సమయంబు గాదని సంభా
షణంబులు సేసి తమసేనలం దివియ నియమించి. 382

తే. బలునిఁ దెగటార్చి మరలుగోపతియు హరియుఁ
బోలెఁ గర్ణుని సమయించి లీల మెఱయ
మరలి రత్యంతమోదసంభరితు లగుచుఁ
గవ్వడియుఁ గృష్ణుఁడును బంధుగణము లలర. 383

వ. అప్పుడు దివ్య లన్నరనారాయణుల నసేకప్రకారంబులం బ్రశంసించుచు నిజ
నివాసంబులకుం జనిరి పాండవసేనాజనంబులు సంతసంబునం దేలుచు ధనం
జయుం జెలంగి పొగడుచుం బోయి రివ్విధంబున జయంబునం బొంపిరివోవు
చుఁ బాండవులు విడిదల కరిగి ధర్మనందసునగిరిమొగసాలఁ జొచ్చి రట్టియెడ.

క. చెన్నునఁ బొంచాలురు ముసు, ము న్నాసృపుకిడకు నేఁగి ముదితాత్ముం డై
యున్నయతనిఁ గని దీవన,ల న్నతులను సమ్మదానులాపములఁ దగన్. 385

వ. గారవించిరి విప్పచ్చుండు వేగంబ యరదంబు డిగ్గి చని యజ్జనపతిచరణంబులకుఁ
బ్రణతుం డైన నతం డెత్తి యాలింగనంబును మూర్ధఘ్రాణంబును జేసె భీమ
నకులసహదేవు లన్నరదేవో త్తమునకుఁ బ్రణమిల్లి పార్థుం గౌఁగిలించిరి కృష్ణ
సాత్యకు లప్పాండవాగ్రజునకు సవినయప్రణామంబు లాచరించిన నమ్మహీపరుం
డభినందించె నప్పుడు కృష్ణుం డతని కి ట్లనియె. 386

శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతో సరససల్లాపంబు చేయుట.

క. భువనము లన్నియు నొక్కట, గవిసియుఁ గర్ణుఁ బరిమార్పఁగా నోపునె భూ
ధవ భవదీయక్రోధా,గ్ని విహతుఁ డై క్రాఁగెఁ గాక నిక్కం బరయన్. 387

ఆ రథికవర్యుఁ డైనరాధేయుపొలిసిన, యపుడ యెల్ల బొలిసె నని తలంపు
కౌరవుల కడంగె వైరంబు నీ కింక, నెదురులేదు ప్రీతిఁ బొదలు మధిప. 388

చ. అన విని యమ్మురాంతకున కానృపుఁ డి ట్లను నీవు చక్కఁ జూ
చిన సులభంబు శోభనము శ్రీధర నీదగుకూర్మికేను భా

జనమలి నాకు దుష్కరమె శత్రుజయంబు భవత్ప్రసాదజీ
వనులము మాకు సంపదలు వచ్చు నవశ్యము నింత నమ్ముదున్. 389

ఆ. అఖిలరక్షకుండ వగునీకు భక్తుల, మైనమమ్ముఁ గాచు టపుదె తలఁప
భయము నెవ్వగయును బాసి నాకంటికి, నిమురఁ వచ్చు నేఁడు నీరజాక్ష. 390

వ. అనవుడు నచ్యుతుండు. 391

చ. మనమునఁ గూర్చు గాన తగుమాటల నాకుఁ బ్రియం బొనర్చు టొ
ప్పును విను మీజయంబునకు భూవర యేను నిమిత్తమాత్ర మీ
యనుజులు నీమఱఁదులు మహాద్భుతవిక్రమశీలు రిట్టిని
స్ను నొకఁడు పోర మార్కొనఁగ సూల్కొని రూపఱు కుండ నేర్చునే. 392

వ. అని యిట్లు మధురసల్లాపసౌఖ్యంబు నొంది ధర్మనందనుండు పొలికలను సూచు
వేడుక దనకుం బుట్టినఁ గృష్ణునితోడం జెప్పి యతం డనుమతిసేయం గాలవా
లంబులు దంతవర్ణంబులు నగుశ్వంబులఁ దనరథంబునఁ బూన్పించి యాఁరో
హణంబు సేసి కరదీపికాసహస్రంబులు వెలుంగ సమస్తబంధుమిత్రసోదరపరి
వృతుం డై యరుగునప్పుడు కృష్ణు నాలోకించి. 393

ఆ. సకలధరణిపలయసామ్రాజ్యమునకు నేఁ, డేను భర్త నైతి నెల్ల పెంపు
గలిగి నీదుకరుణఁ గడిఁదిమగం డగు, పగతుఁ డశ్రమమునఁ దెగుటఁ జేసి. 394

క. అని కీర్తించుచు నరుఁ గసుఁగొని యగ్గించుచు ముదంబు గూరినమతితోఁ
జని కర్ణనిశిరమును ద, త్తనయులగాత్రములుఁ జూచె ధరణీనాథా. 395

వ. చూచి తన్నప్పుడు గ్రమ్మఱ జన్మించినవానిఁ గాఁ దలంచి యాపదలకుం బాసి
సంపదలకు భాజనంబ నైతి నని యాఱడిల్లి యుల్లాసంబున మరలె నిట్లు కర్ణ
సాగరంబు గడవ నీఁది పాండునందనులు పరమానందంబు నొంది రని సంజయుం
డు ధృతరాష్ట్రునకుం జెప్పనని జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 396

చ. అనలుఁడు భాస్కరుండును సుధాంశుఁడు నధ్వరసంప్రవర్తకుల్
వినుము నరేంద్ర యీక్రతువు విష్ణుమయం బిది నిర్వహించి ర
ర్జునుఁడును గర్ణుఁడుఁ సమరరూపమునం దగ నీప్రబంధ మిం
పొనరఁ బఠించినఁ వినిన నొందు నరుం జిరసౌఖ్యసంపదల్. 397

వ. అనుటయు. 398

చ. ప్రకటమవార్థసారభపరాశరనందనవాక్యనుంజరీ
ప్రకరసమర్చితా పరమపావననామ జగత్త్రయీవిధా
యకపరిరక్షక ప్రతిసమాహృతికారకచిత్తవృత్తిభా
వక భవబంధమోచన దివాకరచంద్రకృశానులోచనా. 399

క. వినతదురితనిరసనశు[1]భ, జననకలాకల్యచరణసంభావనపా
వనతటినీమాల్య సమ, స్తనిగమసంవేద్య పరమసంయమిహృద్యా. 400

మాలిని —

కరణఫలపరిత్యాగవ్రతోదాత్తచేతః
పరిణతసుఖపీఠభ్రాజమానా నతాంహో
నిరసనచరణాబ్జోన్నిద్రతారాజమానా
నిరవధిపరిణాహా నిశ్చలానందదేహా 401

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధన విరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబునం గర్ణపర్వంబునందు
సర్వంబును దృతీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి
కర్ణపర్వము సమాప్తము.

1 దివ్యచరణసుసంభా, వనతటిని.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః

శ్రీమదాంధ్రమహాభారతము

శల్యపర్వము, ప్రథమాశ్వాసము.



గిరిజాసమవాయమ
హాగురుతరశుభగసంపదాలంబసదా
యోగిజనహేమసమీ
హాగర్భితదివ్యచిత్త హరిహరనాథా. 1

క. దేవా జనమేజయథా, త్రీశల్లభుఁ డుత్సుకత్వరేఖాసాహ్య
శ్రీవిలసితుఁ డై యి ట్లనుఁ, డా వైశంపాయనున కుదాత్తవినీతిన్. 2

క దురమున నమ్మెయిఁ గన్నఁడు, పరిమార్పంబడిన నల్పపరిజనుఁ డై యు
క్కుపతి యజయ్యు లగున,య్యరులయెడం బిదప నెట్టు లయ్యె ముసీంద్రా. 3

తే. ఏను మును విన్న యక్కొఁరవేంద్రపాండు
విభుతనూజులచరితంబు వేడ్కఁ జెంచెఁ
జెవులతియ్యంబు దళుకొత్తఁ జెప్పు మనఘ
వారి దైనయనంతరవర్తనంబు. 4

వ. అని యడిగిన వైశంపాయనుం డమ్మహీనాయకున కిట్లనియె నట్లు కర్ణుండు చెగిన దురోద్యోధనుండు హతావశిష్టసుధాచరులు పరివేష్టింపఁ గొంచెపుమూఁకల తోడ విడిదలకుం జని సుహృజ్జనంబులు దేర్చ విషాదం బుడిగి సముత్సాహ దోహలి యై శల్యునిం దనకు సేనాపతిఁ గావించి వేగుటకుఁ బలుపు బొలుపును వెలయఁ బొలికలనికి నడచెఁ బాండవేయులును బలంబుతోడం బన్ని యేతెంచిన నయ్యిరువాఁగునకు సుగాసుకసమరంబునుం బోనిసంగ్రామం బయ్యె నంత మధ్యాహ్నంబున సమ్మద్రపతి యుధిష్ఠిరుపరాక్రమంబునం జెగియొఁ బదంపడి భటులుం జెలులుఁ జుట్టంబులును సమసిన నుక్కుదక్కి యక్కురు విభుం డనిపని సాలించి వెఱఁ బొందెడుఁదెందంబుతో నొక్కరుండు దొలంగం బాఱి యొక్కమడువు సొచ్చి దాఁగి యుండె నట గెలుపునుబ్బునం బొంపిరి

వోవుపాండవేయు లతం డం దునికి యెఱింగి యయ్యెడకు నరిగి నలిచేఁగి చుట్టు ముట్టి పిలిచిన వెడలి వడముడితోడి వెనంకువం బెద్దయుంబ్రొద్దు వెనంగి యా భూనాథుండును బ్రొద్దు సాల వాలినప్పుడు [1]భీముగదాఘాతంబునఁ దొడలు విఱిగి పడియె నంత నిశాసమయంబున నశ్వత్థామ గృపకృతవర్మలు దనకుం దోడుగా ధర్మనందనస్కంధావారంబుఁ బొదివి పాంచాలప్రభద్రకమాత్స్య ప్రభృతిశేషసైన్యంబుల సమయించె మఱునాఁడు సంజయుండు కురుక్షేత్రం బునం దుండి పూర్వాహ్ణంబునఁ గరినగరంబున కరుగుదెంచి. 5

చ పొరిఁబొరి మోము బాష్పజలపూరము గ్రమ్మఁగ సూర్ధ్వబాహుఁ డై
చరణయుగంబు దొట్రువడ సంభృతశోకత రాజవీథి నే
వ్వరిఁ గని యైన హామహితవైభవ వాధృతరాష్ట్రపుత్ర వా
కరిపురనాథ యం చెలుఁగు గద్దదికం దగులంగ నేడ్చుచున్. 6

క. జననయనచకోరానం,దనుఁ డగునృపచంద్రుఁ డనుచితం బయినవిధం
బున నస్తమించె నంచుం, [2]దనుడోలనభరితభూరిదైన్యం డగుచున్. 7

వ. చని ధృతరాష్ట్రమందిరంబు ప్రవేశించి లోపలికొలువున గాంధారియుం గోడం డ్రును విదురుండును మఱియును దగుచుట్టంబులునుం బరివేష్టింపఁ గర్ణులేమికిఁ బ్రేముడించుఁలుకులు సెల్ల నుల్లంబు దురపిల్ల నున్నయన్నరనాథుం గని డగ్గుత్తిక పెట్టుచుఁ దనపేరు సెప్పికొని చేరి పాదప్రణామం బాచరించి యేడ్పు బెరయునెలుంగుతో నిట్లనియె. 8

సీ. జననాథ శల్యుండు సమసె సౌబలుఁడు గీటడఁగె నులూకుండు మడిసె సకల
సంశప్తకులు గడచనిరి కాంభోజశకాతానీకములు దెగటాఁజె యవన
పార్వతీయమ్లేచ్ఛబలములు ద్రుంగె నల్దిక్కుల మన్నీలుఁ దక్కుగలుగు
నరనాయకులును జచ్చిరి కుమారులు గలయందఱుఁ దెగిరి కర్ణాత్మజులును
తే. బొలిసి రయ్య వృకోదరుపలుకు దప్ప,కుండఁ దద్గదాదండప్రచండనిహతి
రెండుదొడలును విఱిగి ధరిత్రిఁ బెలుచఁ,గూలి రూపఱి రారాజు ధూళిబ్రుంగె.

వ. మఱియు ధృష్టద్యుమ్నుండును శిఖండియు సుత్తమౌజుండును యుధామన్యుం డును లోనుగాఁ గలపాంచాలురును జేదిమాత్స్యప్రభద్రకప్రభృతిబలంబులు లోనుగా నవశిష్టజనంబులును నీమనుమ లైనప్రతివింధ్యాదిద్రౌపదేయులును సకలరథసామజఘోటకసుభటసమేతంబుగా మృతిఁ బొంది రిట్లు కౌరవశిబి రంబును బాండవస్కంధావారంబును విధిశంబున శివనిశావశేషంబు లయ్యె నిందుఁ గృపకృతవర్మలు నశ్వత్థామయుఁగా ముప్వురును నందుఁ బాండవు లేవురునుగృష్ణసాత్యకులుగా నేడ్వురును భవత్సుతుండయినయయుయుత్సుండును

---

1 తాను బడియె నంత; తాను వ్రాలె నంత. 2 తనలోననభరిత; తనుదోహలభరిత. 3 నిరవ శేషంబు లయ్యె.

శేషించి రివ్విధంబునఁ బదునొకండు నేడఁజౌహిణులు నఖలక్షోణికి దుర్యోధను నధిపుఁ గావింపనుం జంపనుం బూను కాలం బగుటయు నాలంబున నిశ్శేషత్వం బు నొందె నని చెప్పుటయు నమ్మహీపతి మూర్ఛిల్లె విదురుండును వివశుం డై యొఱగె గాంధారియుఁ గోడండ్రును జె య్యేది పుడమిం బడిరి తక్కటిచుట్టం బులు మొగంబులు మొగుడం జిత్రరూపంబు చందం బైరి సంజయప్రయత్నం బున నందఱుం గ్రమంబునం దేఱి రప్పుడు మేను వడంక నమ్మానవనాథుండు నలువిక్కులకు మొగంబు ద్రిప్పి విదురు నుద్దేశించి పుత్రహీనుండ ననాథుండ నగుట యెఱింగితిఁ దమ్ముండ యిటమీఁద నీవ నాకు గతి యగు మనుచు మగుడ నిగుడుమూర్ఛాశయంబునం బరనశుం డయిన నతండును నారీజనం బును శీతాంబుసేచనంబులను లలితవ్యజనవీజనంబులను గొండొకనేపునకు నేద దేర్చినం గూర్చుండి యక్కురువిభుండు గుంభనిష్ప్రభుజంగంబుచందంబున నిశ్వాసంబు నిగుడ్చుచు నూర కున్నం గనుంగొని యక్కాంతాసముదయం బును సంజయుండును రోదనంబు నేసిరి పదంపడి యవ్విచిత్రవీర్యనందనుండు.

ఆ. అనఘ వశము గాదు మనసు గోడండ్ర మీ, వదినెఁ జుట్టములను సదనములకుఁ
బుచ్చు మనియెఁ [1]బలుకు లచ్చుపా టడఁచుగ, ద్దదిక దైన్యమెసఁగ విదురతోడ.

క. అనుటయు నాతం డందఱి, కును మెలపునఁ జెప్ప వగలఁ గుందుచు నల్ల
ల్లన తమనిలయంబులకును, జనిరి మఱియు నేడ్చుచుండె సంజయుఁ డలఁతన్.

వ. అమ్మేదినీశ్వరుం డేది గతి యని దుర్గిఖాతిశయంబునఁ జేతులు విదిర్చి యాసూత నందనునిక్కు మొగం బయి. 13

క. చావకు నొవ్వకు పాండవు, లేవురు నని నీవు చెప్ప నిప్పలుకులు దుర్గి
ఖావేశకరము లై చే, తోవృత్తి దహింపఁ జొచ్చె దుర్భరభంగిన్. 14

క. తనయు లని నందఱుం బడి, గనఁగా విని వెక్కుపఱతెయ లై పోవక యి
ట్లునికి యరయ వజ్రమయం, బని తలఁపఁగఁ దగుమదీయ మగుహృదయంబున్.

ఉ. కన్నులు చీకు లై సుతనికాయము బాలవిహారలీలలుం
జె న్నగుప్రాయ మొంది విలసిల్లుతెఱంగును జూడఁ గాన కి
ట్లున్నను బంధుకోటి సమయోచితలాలనఁ బల్కుపల్కులన్
విన్నవి వీను లిప్పు గొఱవిం దముఁ జూడినయట్ల పొక్కెడిన్. 16

వ. అని దుర్యోధను నుద్దేశించి. 17

సీ. ఇట రమ్ము నన్నుఁ గౌఁగిటఁ జేర్పు కొడుక మాయమ్మనూరార్పరావయ్య వృద్ధు
లగుమమ్ము విడుచుట దగునె యేగతిఁ బోవువారము సెప్పుము కౌరవేంద్ర
యంధత్వవికలుల నరయక యి ట్లుపేక్షించితి నామీఁదఁ గృపయుఁ బ్రియము
నెక్కడ వోయె భూమీశులు గొలువంగ నుండు [2]దీ వ ట్లొంటి నున్న వాఁడ

---

1 బలుకు నచ్చుపా., 2 నీ వొంటి యె ట్లున్న; నీ వె ట్లొంటి నున్న.

తే. వధికబలదుర్ని వారుండ వైననీకుఁ, బాండుపుత్రులచేత నప్పాటఁ జావు
వచ్చె నిచ్చలు భ క్తిమై వచ్చి కొలిచి, గారవింప నిం కెవ్వరు గలరు నాకు.18
వ. కయ్యంపుమూట పుట్టినయప్పుడు నీవు నాతోడ. 19
శా. చాపాచార్యుఁడు భీష్ముఁడుం గృపుఁడు నశ్వత్థామయుం గల్గ నా
కీపాండుక్షితిపాలపుత్రు లెదు రిం దెవ్వాఁడు దృష్యద్యుజా
వ్యాపారుం డనిఁ గర్ణుఁ డొక్కరుఁడు మాయాం జేయు మద్బాణవి
ద్యాపారీణత గెల్తు నొక్కఁడన యే నయ్యేవుర్ల్ వ్రేల్మిడిన్. 20
తే. మున్ను చెప్పినవారు గా కెన్నఁ గలరు, సుమ్ము బాహ్లీకభగదత్తసోమదత్త
శకునిభూరిశ్రవశ్శలశల్యసింధు, రాజవిందానువిందాదిరథికవరులు. 21
క. ఏనును గర్ణుఁడుఁ దమ్ములు, నా నలువురు వీరు లైన నటు సూడు పృథా
సూనుల నెట్లి జయించెద, నో నమ్ముము నాబలంబును గలితనంబున్. 22
క. అని యూఅడిల్లఁ బలికిన, విని భవదీయానివార్యవిక్రమమునఁ బాం
డునరేంద్రసుతులు దెగుదురు, యని తలఁచితి నీవె తెగితె యవ్వీరులచేన్. 23
క. అమరనదీతనయుఁడు సిం,హము గాక నరుండె పార్థుఁ డట్టిమహాత్ము
సమయించె నట్లు జంబుక,సమునిశిఖండిఁ గొని నిధి కసాధ్యము గలదే. 24
చ. శరగురుఁ డట్టియోధుఁ డలు చచ్చె ననిన్ దొర గానివానిచే
వెరవున లావునన్ జనులు వెక్కస మందఁగఁ జేయుసింధుభూ
వరుఁ డలు రిత్త వోయె ననివార్యుల బాహ్లీకసోమదత్తులం
బరు లవలీలఁ జంపి రలు పల్కుదు నే మని యేను దైవమున్. 25
క. నీనమ్మినభూరిశ్రవు, డేనికలా వతఁడు నెందు నెన లేనిమగం
డైనభగదత్తుఁడును న, మ్మైనలెఱుం గట్ట యేని యందుఁ గుమారా. 26
ఉ. నచ్చినకర్ణువిక్రమమునం బరవీరులయం దొకండునుం
జచ్చుట లేదు దుర్దమము శల్యభుజావిభవంబు లోకముల్
మెచ్చినయట్టి దందు నొక మేలు వినంబడ దమ్మహాత్ములన్
మ్రుచ్చులఁ జంపినట్టులు పసుల్ దెగటార్చిరి దైవ మిచ్చినన్. 27
తే. కొడుక తమ్ములుదోడ్పడఁగడఁగి శత్రు,నరుల గెలిచెద నంటివొక్కరుఁడుదక్క
కుండ నీతమ్ముఁగుట్టల నూచముట్టు, గొనియెనే విధి యేగతిఁ జనుదుఁ జెపుమ.
క. కదిసి పవనజుఁడు బెట్టుగ, గద వ్రేసినఁ దొడలు వితిగి కయ్యపునేల
మద మణఁ పడినప్పుడు నీ, మది నే మని తలఁచితో కుమార యెఱుంగన్. 29
వ. అని పెక్కుభంగుల విలపించి. 30
చ. తలఁపఁగ భాగ్యవంతుల కుదాత్తశుభం బగుఁ గాక పుణ్యహీ
నుల కది గల్గ నేర్చునె తనూభవు లాఅడిఁ బోయి రింకఁ గా

నలఁ జరియింపఁ బోవుటయ నా కుచితం బటు గాక చండి నై
నిలిచితి నేని మాటలనె నిచ్చలు భీముఁడు చూడు చుండఁడే. 31

క. విను దుర్యోధనదుశ్శాసనులఁ బలికి పలికి నిచ్చ చావుగ నప్పా
వని యలఁచుఁ గాన నడవికిఁ, జనుటయ మే లైనలెఱుఁగు సంజయ నాకున్. 32

వ. అని పలికి యత్యంతదుర్గతదూషితస్వాంతుం డగుచు నమ్మహీకాంతుండు
నిట్టూర్పు నిగిడించి యాసూతనందనున కి ట్లనియె. 33

క. సురసరిదాత్మజుఁడును శర,గురుఁడును గర్ణుండుఁ దెగుటకుం దలఁకక యె
వ్వరిబాహుబలము గొని యే,మరి కో ల్తల సేసి రొక్కొ మనవా రనికిన్. 34

వ. అని తనకొడుకుచలం బూహించి. 35

చ. మును విదురుండు నెప్పె నతిమూర్ఖమనోగతి యైనయీసుయో
ధనుచరితంబు గీ డఖిలధాత్రిజనంబులకుం బొనర్చు నా
శన మని దానిఁ గోంద ఱవిచారులు పాటిగఁ బట్ట నైరి నా
కును మది వారికె ట్లటుల కుత్సిత మయ్యె విధాత ప్రేరణన్. 36

క. అప్పు డటు లతఁడు నెప్పఁగఁ, దప్పఁ దలంచినఫలంబు దగఁ గుడువక పోఁ
జొప్పడునె సూతనందన, చెప్పు మనికి నెవ్వఁ డమరు సేనాపతి యై. 37

చ. దురమున నర్జునప్రకటదోర్విభవంబు నెదుర్వ జాలను
ద్ధురుఁ డొకరుండు గల్గెనె విధూతవిరోధిబలుండు శౌర్యుఁ డె
వ్వరిభుజశక్తిఁ జిక్కె గురుసర్గము సంశయ మట్లు సెల్ల దు
స్తరబలభాసిభీమునిగదం బడియెుం గురుముఖ్యుఁ డెమ్మెయిన్. 38

వ. కృపకృతవర్మాశ్వత్థామ లెబ్బంగి బ్రతికిరి ధృష్టద్యుమ్నశిఖండిప్రముఖపాంచాలు
రును జేదిమాత్స్యప్రభద్రకప్రభృతిబలంబులును నామనుమ లైనప్రతి
వింధ్యాదిద్రౌపదేయులును దక్కునుం గలుగుయోధవీరులు నెవ్విధంబున
మృతిఁ బొందిరి పాండవు లేవురును బద్మనాభసాత్యకులును యుయుత్సుండును
నెల్తెఱుంగునఁ దెగటారక తప్పి రింతయుఁ బరిపాటిఁ దేటపడం జెప్పు మనిన
విని సంజయుండు ధృతరాష్ట్రున కి ట్లనియె. 39

ఉ. సూతసుతుండుఁ జేయఁ గలశూరులు దర్పసమగ్రభూపతి
వ్రాతముఁ బెక్కుదంతిరథవాజిభటావలులఁ భుజాబల
స్ఫీతులు పాండునందనులచేఁ దెగటారిన నోడి పీటికిఁ
నీతనయుండు హీనరథినీయుతుఁ డై యటు లేగి నెవ్వగన్. 40

కృపాచార్యుఁడు దుర్యోధనునకు హితోపదేశంబు చేయుట.

వ. మందిరంబుఁ బ్రవేశింపక యొక్కబయల నిఖిలబంధుమిత్రపరిజనపరివృతుం డై
నిలిచె నయ్యవసరంబునఁ గృపార్ద్రచిత్తుం డై కృపాచార్యుం డన్న రేంద్రున
కి ట్లనియె. 41

క. సమరము మిముబోంట్లకు ను, త్తమధర్మం బిదియ తొంటితాత్రీశులు కృ
త్యముగఁ గొని యాచరించిరి, తమకు సుగతి గోరి కీర్తితస్ఫురణమెయిన్. 42

క. [1]ఐనను నొకపలు కడ్డము, గా నొడివెద దాని లెస్స గా విని యది మే
లైనను జేసెదు గాదే, న్నానెద నేర్పడఁగ వినుము మనుజాధీశా. 43

చ. అమరనదీతనూభవుఁడు నస్త్రగురుండును గర్ణుఁడుం బరా
క్రమమహనీయు లాహవధురంధరు లట్టిర తక్కుఁ గల్గుభూ
రమణులు బంధుమిత్రులు దురంబున నందఱుఁ బొందునందనుల్
సమయఁగఁ జేసి రట్లు భుజశక్తిను వైభవలంబు నెక్కుఁ డై. 44

చ. వెలవులు లావుసుం గలుగువీరులు పోరులఁ బడ్డ హీనతం
బొందిరి మస్త్రశస్త్రహతి భూవర చిక్కినవారు నొల్లఁ బో
యిరి విను పాండురాజసుతు లేవురు గంటికి రెప్పచంద మై
హరి తముఁ గావఁ గా వెలసి రక్షితదేహవిలాససంపదన్. 45

క. శ్వేతాశ్వపాటవం బు, ద్దీప్తత మై మెఱయఁగాఁ జతుర్దంతరుచి
స్ఫీత మగుగజము క్రియ నుఁ, డాతతకుసుమైన్యసరసియందుఁ జరించున్. 46

క. జ్యారవము నాదముగ నతి, ఘోరత వైరు లసుకరటికోటికి రయము
ర్వారం బగునర్జునకం, ఠీరవము శతాస్త్ర నఖపటిష్ఠతఁ జూపున్. 47

తే. అర్జునోద్దగ్రదవశిఖి హరిమహాని, లంబు ప్రేరేప వైరిబలప్రకీర్ణ
గహనదహనవిహార ముగ్రముగఁ జలుపఁ, దేటిచూడను రాకున్కి దెల్ల మధిప.

ఉ. ద్రోణుఁడు సూతనందనుఁడు ద్రోణతనూజుఁడు నేను శల్యుఁడుం
ద్రాణపరాయణత్వమున దర్పము సూపఁగ నీవుఁ దమ్ములుఁ
బాణపరంపరల్ గురియ ఫల్గునుఁ డందఱి మీఱి సైంధవ
ప్రాణము నాచికోలు నరపాల తలంపఁగ మర్త్యకృత్యమే. 49

ఉ. ఇంతకమున్ను సెల్లెఁ బదియేడుదినంబులసంగరం బటి
శ్రాంతతఁ [2]గుంది రిందుఁ గలసైనికు లద్దెసఁ గల్గుమోహు లా
క్రాంతవిరోధిదగ్ధుఁడు పురందరనందనుబల్మికల్మి ని
శ్చింతత నుల్లసిల్లెదరు చెక్కు చెమర్పక కౌరవేశ్వరా. 50

క. బలవిక్రమఘను లగుదొర, లిలిగిన మనసేన మేదినీశ్వర వినుక
న్నులు సెడిన ట్లున్నది యీ, కొలఁదిం బొరిగొనుట నరునకుఁ సుకర మగున్.

వ. అని చెప్పి కృతవర్మశల్యగురుపుత్రులను దన్ను నెన్ని. 52

క. దామోదరుతమ్ముండును, భీముఁడు నిరుగెలఁకులందుఁ బెర్చి తఱుమ ను
ద్దామగతి నడరుకవ్వడి, కే మిందఱుఁ దలఁప నొక్కఁ డొత్తు కుమారా. 53

చ. అనిలసుతుండు వూన్కి బలుపారఁగఁ గొండొక దీర్చి నేపు నొం

---

1 ఏ నొకపలు కడ్డముగా, వే నొడివెద దాని లెస్స విని మది యది. 2 బొందిం.

దినభుజసంపదం గొఱఁత దీర్పఁగ నింకఁ గడంగ కుండునే
మనకు నజాతశత్రునిసమంచితమార్దవ మూఁది సంధి నే
య నుచిత మైనకాల మిది యాగ్రహముం జొరనీకు చిత్తమున్. 54

క. సమరము నిష్కారణమై,రమునం బాటిల్లె నెల్లరాజులు భరతో
త్తములును మడిసిరి విడు కో,పము దీర్ఘక్రోధుఁ డైనపతి కీ డొందున్. 55

క. తమకు బలం బెక్కినతఱి, సముచిత మగు విగ్రహంబు శత్రుల కుత్సా
హము మీఱినపుడు గర్త,వ్యము సంధి యనంగ విందు మార్యులచేతన్. 56

క. కలవా రెల్లను దెగి నీ, తలన నిలిచె గార్య మధిప తగ నొడఁబడు మి
ట్టల మగునాత్మవినాశము, కలఁగుట యది విపులపాతకం బండ్రు బుధుల్. 57

క. తనకై కాదే మది నె,ల్లసు గోరుట విసుము దాఁ బ్రళయ మొందెనయే
నిని వారనియుద్యోగం,బునకు ఫలం బేమి రాజపుంగన చెపుమా 58

క. నిసుఁ గాచికొనుము నీ వు,న్నసు సర్వము గల్గు ధర్మనందనునిఁ దగం
గను మతఁడు రాజ నని తన, మనమున నెక్కించుకొనఁడు మదగర్వంబుల్.59

తే. రాజ్యభాగంబు దగ ధృతరాష్ట్రునకును,నీకు నున్నదమ్ములకు నానృపతి యొసఁగు
నాతఁడెపుఁ డుశీనప్రోషసేయంగఁగోరు, గురుజనములకుఁ గావునఁగూడుటొప్పు.60

చ హరియును గా దనండు గరుణాన్వితు లై తగ నమ్మహాత్ము లె
ప్పరుసునఁ గార్యనిశ్చయము వల్కినఁ గీచకవైరియుం బురం
దరతనయుండునుం గవలు దానికి మా ర్పలుకంగ నెమ్మెయిం
జొర రగు సంధి యెట్లు ననసూయత నూల్కొని చేయు మిత్తఱిన్. 61

ఆ. ఇఁత చెప్పు టనికి నే నోడి ప్రాణర,ణము సేసికొనుట గాదు నీకుఁ
బథ్య మనియుఁ దఱిమి పల్కితి విను విన, వేని నొచ్చి తలఁచె దిట్టు లగుట.

వ. అని యగ్గౌతముండు శోకాయత్తచిత్తుం డగుచుం దనకు హితోపదేశంబు
నేసిన విని దుర్యోధనుండు వేఁడినిట్టూర్పు నిగిడించి యొక్కింతసేపు చింతా
క్రాంతుండై యూర కుండి వ్రాల్చినకనుదోయి విచ్చి యవ్విప్రవరు మొగంబు
సూచి యి ట్లనియె. 63

చ. చెడుటకు నోర్వ కీ వితులు చెప్పితి నాకు హితంబు నెయ్య మె
క్కుడు గలయట్టిచుట్టమునకున్, నయశీఁ దగుం గదా భరం
పడి బవరంబులం బెనఁగుభంగిని గార్యము దెల్పఁ జాలిన
ప్పుడు నిసు రక్షణార్థి వని భూసురసత్తమ యే నెఱుంగుదున్. 64

వ. నీకూర్మి వేర్మిం జేసి కీడు దొలఁగింపం జూచి సంధి కర్తవ్యం బని పలికితివి గాని
య్యులుకులు నాకు రుచియింప వె ట్లంటేని. 65

సీ కపటంపుజూదంబు ఘటియించి రాజ్యంబు గొని ధర్మజునిమది గుందఁ జేసి
సభ కేకవస్త్ర రజస్వల నమ్మెయిఁ బాంచాలి ముందల వట్టి యీడ్చి

సంధి నేయఁగఁ బూని శౌరి యే తెంచిన నవ్విధంబున క ప్రియం బొనర్చి
పలుపురు గూడి సౌభద్రు నొక్కఁ ని బాలుఁ గిట్టి య త్తెఱఁగునఁ గీ టడంచి

తే. నేఁడు దుశ్శాసనునిఱొమ్ము నెత్తురనిల,సుతుఁడుమదమునఁ ద్రావుటసూచికొఱఁత
ప్రతినదీర్చునతండని భయముఁ బొంది,పాందుగోరిన నదిచేయ పాసఁగుఁజెపుమ.

ఉ. రాజులు భక్తిఁ గొల్వఁగ ధరావలయం బఖిలంబు దర్పవి
భ్రాజితవృత్తి నేలి యనురక్తులఁ బ్రోచుచు శత్రుకోటికి
న్దేజము [1]దప్పఁ జేయుచు [2]నతిప్రమదంబున నున్న నాకు నిం
కాజియె కాక యొక్కనిదయం గనురాజ్యసుఖంబు లేటికిన్. 67

వ. నిశ్చయం బిట్టిద యగుటంజేసి. 68

ఆ. పాడుతు నెట్లు పాండుపుత్రులతోఁ గయ్య, మేను నీవు దీని కియ్యకొనుము
పలుకు వినమి గాఁగఁ దలఁపకు ముచితంబు, లెఱుఁగు ధీరజనుల కెఱుఁగరాదె.

చ. విభవమునుం బ్రతాపమును విశ్రుతకీర్తియు మాయ ధర్మపు
త్రభటసమానవృత్తమున ధైర్యము నొందుట కోర్వ రాదు వీ
తభయతఁ బోరఁ బెరొక్కని యుదాత్తపదంబున కేఁగి భీష్ముకుం
భభవజయద్రథాదు లగుబంధుల మిత్రులఁ గూడు టొప్పగున్. 70

వ. అంత వలవ దిమ్మాట మగపాడి కాడితిం గాని. 71

ఆ. ఏను దెంపు చేసి యీయున్న రథికజ,నంబుతోడఁ గడఁగి నడవ బెట్టు
దటమి పాండురాజతనయుల మర్దింతు, ననఘ నీవు మెచ్చునట్లు గాఁగ. 72

చ. అన విని చుట్టు నున్న నృపు లందఱు సంతస మంది యన్న రేం
ద్రుని వినుతించి యోటమికి రోయుట నొందినచింత వంత యె
ల్లను దిగఁద్రోచి సైన్యనమఁలక రణకౌతుక మావహిల్లునా
ననములు దోఁప దర్పవచనంబుల సేనకు ను బ్బొనర్చుచున్. 73

దుర్యోధనుఁడు శిబిరంబు విడిచి సరస్వతీతీరంబు చేరుట.

వ. చెలంగి కృపకృతవర్మాశ్వత్థామశకునిశల్యులు గార్యంబు విచారించి కౌరవే
శ్వరు నాలోకించి మన మీరాత్రి శిబిరంబున నిద్రించుట యొప్ప దెట్లనినఁ
గర్ణుం దెగటార్చుటంజేసి వేర్చినయబ్బునఁ బాండవులు పైకొని పరాక్రమింప
నప్పళింపఁ గలఁగుఁ బో యని తలంచెదము. వినుము వంచనఁ దొలంగియుండి
మనకుం గలచతురంగంబుల నాయితంబు సేసికొని పెనఁకువం బన్ని వారికి
పైఱఁ గనునట్టిబెట్టిదంపుటురవడిం గడిసి రణంబు సేయుద మ ట్లైన జయంబు
గొన వచ్చు నని చెప్పిన నవ్వసుమతీపతి ప్రీతుం డై యది లెస్సవెర వట్ల
చేయుద మని సముచితభంగిం దనువారల కెఱింగించి కదలి యచటికి రెండా
మడ యగుసరస్వతిపాంతం బయలికి బలంబులం గొని చని సకలజనవాహన

---

1 దప్పు చేయుచు. 2 ననింద్యపరాక్రమలీల నున్నవా కాజియె.

సహితంబుగా నమ్మహానదియం దిచ్ఛానుకూపస్నానపానంబు లాచరించి వలయు లెఱుంగున వెనుక నడతెంచిన వివిధాహారంబులం దుష్టిఁ బొంది యిట్లా లాపంబులు సెల్లుచుండ నున్నసమయంబు మున్నాకర్ణింబు నడపినదొరలును జిత్ర సేనాదిభవత్కుమారులును గర్ణుకొడుకు సత్యసేనుండును లోనైనయాప్త జనంబు లమ్మనుజనాథున కిట్లనిరి. 74

చ. వెరవును లావుసుం గలిగి విక్రమసంపద సొంపు మీఱి భూ
వర భవదీయ మైనబలవర్గము నొడ్డన మేర్పు వీక మైఁ
బురికొలుపంగ నిశ్చయతఁ బోలెడునట్లుగఁ దాను [1]ముంద రై
తిరముగఁ జేయఁ జాలు నొకధీరు నొనర్పుము సైన్యనాథుఁ గన్. 75

వ. అనిన విని వృషస్కంధుండును బీనదీర్ఘభుజార్గళుండును భర్గనరలబ్ధజస్తుండును దివ్యాస్త్రవేదియు నవ్యాహతవిక్రమోద్దాముండును నగునశ్వత్థామ నాలో కించి యాదరభరితుం డగుచు నాధరణీవరుం డతని కిట్లనియె. 76

ఆ. అనఘ నీవు నాకు నాచార్యునట్టుల, నేడుగడయుఁ గాన హితము సెప్పఁ
దగు బలాధినాథుఁడుగఁ జేయ నర్హుఁడ, నెల్ల వినఁగ నిశ్చయింపఁ దలఁపు. 77

చ. అనుటయు నాతఁ డిట్టు లను నజ్జనపాలున కాజినైపుణం
బును మహనీయశౌర్యమును భూరిబలంబును [2]సర్వసత్త్వవే
ధనముఁ బరాక్రమోద్ధతియు ధైర్యసమగ్రతయుం గలండు శ
ల్యుని రథినీపతిత్వమహిమోజ్జ్వలుఁ జేయము కారవేశ్వరా. 78

క. నినుఁబట్టి పాండుపుత్రులఁ, దనమేనల్లురఁ దొరంగె ధరణీశ్వర యీ
తనిఁ గడచినపరమహితులు, మనకుఁ గలరె యితఁడు లోకమాన్యుఁడు గాఁడే. 79

తే. కార్తికేయుం డధీశుఁడుగా నమర్త్యు, లెలమిఁ బురికొని దైత్యుల గెలుచుకరణి
మద్రవిభుఁ డగ్రణిగ నేచి మనము నడచి, కడిఁదిపగఱ జయింతము కారవేంద్ర. 80

వ. అనిన విని సమస్తజగతీశులును జయజయశబ్దంబులతో శల్యుం బరివేష్టించి సంగరోత్సాహంబునం బొంగిరి కురునాథుండు గద్దియ డిగి [3]వినయంబున నమ్మద్రవిభున కభిముఖుం డై యిట్లనియె 81

ఉ. పొచ్చెము లేనినెయ్యమునఁ బూని విపద్దశ నొంద కుండఁగా
నెచ్చెలిఁ గావఁ జూచుమహనీయుని కిట్టిద కాల మిప్పు డీ
వచ్చుపడంగ నీభుజబలాతిశయంబున నద్భుతంపు గె
ల్పిచ్చి కృతార్థుఁ జేయు నను నే నినుఁ జెందియుఁ దూలఁ బోదునే. 82

క. పూనుము చమూపతిత్వము, నానమ్మినవారు నేను నరపతిబలసం
తానంబుతోడఁ బరిజన, మై నడచెద మాక్రమింపు మరివర్గంబున్. 83

చ. అన విని శల్యుఁ డిట్లనియె నమ్మనుజేంద్రున కిప్పు డింతప్రా

---

1 ముంగ రై. 2 సర్వశస్త్రవేదనము. 3 సగౌరవంబుగా నమ్మ.

ర్థన మొనరింప నేల వసుధావర యే నినుఁ జేరినట్టి నా
ధనమును బ్రాణముఁ బలవితానము నీకు సమర్పణంబు సే
సినయవి గాఁ నీపనుపు సేసెదఁ గౌరవసేనఁ గాచెదన్. 84

మ భుజవీర్యంబున నచ్యుతార్జునులు నఁ బోలంగ లే రల్క వ
చ్చి జయింపంగఁ గడంగినఁ సురలు నాచే నొత్తు రే నేచి య
క్కజపుం జేవయు లావు [1]జూపుమడికిం గొంతేయు[2]లే దోర్తు రా
ప్రజయుఁ నీప్రజయుం గలంగఁ జెలఁగం బాటింతు నాటోపమున్. 85

చ. అతిమతి బాణజాలముల నక్కడిసై నికులం దెరల్చెదఁ
గుఱుకొని నాకు మాఱుకొని కో ల్తలఁ జేసినవీరవర్గముఁ
నటి కెదఁ జూచుఖేచరగణంబుల కచ్చెరుపా టొనర్చెదఁ
బఱపెదఁ బొండునందనులఁ బాఱక నిల్చిన రూ పడంచెదన్. 86

శా. గంగానందనుపోటు మెచ్చక గురుం గా దంచు రాధాతనూ
జుం గీ డాడుచు నీతఁ డెవ్వఁ డొకొ యంచుఁ శల్యుఁడే యిట్టివా
నిం గయ్యంబుల మున్ను గాన మనుచు న్వేభంగులం జూప తె
ల్లం గీ ర్తింప ధనుర్ధరశ్రానిపుణలీలాఖేలతఁ జూపెదన్. 87

దుర్యోధనుఁడు శల్యుని సేనానాయకుంగాఁ జేయుట.

వ. అని పలికిన నీసుతుండు ప్రీతుండై కనకకలశంబుల సరస్వతీజలంబులు దెప్పించి శాస్త్రోక్తప్రకారంబునఁ దగురాజులుం దానును సేనామధ్యంబున భద్రవిధానోపేతంబు గా నమ్మద్రవిభు నభిషేకించి బలాధిపత్యపట్టబంధంబు నిర్వర్తించిన శంఖభేరీప్రముఖమంగళతూర్యరవంబులు సెలంగ సైనికసింహ నాదంబు లుల్లసిల్ల నప్పు డాశల్యు సుద్దేశించి దీవనలం బొగడ్తల నఖలజనం బులును ముఖరు లయి రిట్లు సంతసిల్లి సపరివారంబుగాఁ గురుభూమీశ్వ రుండు విశ్రామంబు నొందె నట్టియెడ మున్ను సమరజయంబునం బ్రమోదభరి తుఁ డగుచు నిజశిబిరంబునకుం జనినపాండవాగ్రజుండు బంధుమిత్రపరిజనంబు లఁ దమతమవిడిదలకుం బోవం బనుపఁక యుచితప్రదేశంబునఁ బెరోలగం బుండి మనవారివలనివిశేషంబు లరయఁ జారులం బనిచినవాఁ డై వారలు మగిడి వచ్చునంతకు నే మేని వినోదంబులం బ్రొద్దు వుచ్చి యక్కడియుత్సాహంబు తెఱం గంతయు విని యచ్యుతునానన బాలోకించి యి ట్లనియె. 88

చ. కురుపతి మద్రరాజుఁ దనకుఁ బలముఖ్యునిఁగా నొనర్చి సం
గరమునఁ కుత్సహించె నధికప్రమదంబున వారిసేనయుం
దిర మయి పేర్చి యున్న యది దీనికి నెయ్యది సేయువార మీ
వరయుము కార్యవృత్తి హృదయంబునఁ బొండవరక్షణోత్సకా. 89

1 జూపినను నా. 2 లెట్లోర్తు రా.

వ. నీ వెట్లు నిశ్చయించి పలికెదట్ల చేయుదు ననిన నమ్మహీకాంతునకు మురాంతకుం డిట్లనియె. 90

సీ. శల్యు నెలుంగుదు శౌర్యధైర్యంబు లగ్గల మాతనికి బాహుబలఘనుండు
గాంగేయకుంభజకర్ణుల మిగిలెడుఁ గాదేని సముఁ డగుఁ గాని [1]యసదు
గాఁ దలంపఁగరాదు కౌరవపతి మాన్యుఁ జేయుట నధికవిజృంభణంబుఁ
జూపు భీమునకు నర్జునునకు [2]నెనయంగ రాదు సాత్యకి కోర్వరాదు పార్ష

తే. తునకుఁ దత్సోదరులను మార్కొని పెనంగి, బ్రదుకరాదు నీవీట నాబల్లిదునకు
నెదురుథికునిఁ గాన నసేకహేతి, నిపుణశార్దూలవిక్రమ నీవు దక్క. 91

క. ఒకు లయినఁ బెక్కు [3]దినములఁ, బొరిగొను సీబలము నెల్లఁ బొరివోవ నతం
డరిభంజన నీవైనం, బరమోత్సాహమున నెల్లి పడ వై తతనిన్. 92

ఆ. అతఁడు మేనమామ యనుకృప దక్కుము, రాజధర్మమును బురస్కరించి
యతులవిక్రమక్రియాపాటవంబున, నవ్విరోధినామ మడఁప వలయు. 93

క. గాంగేయుని గుంభజుఁ గ,ర్ణుం గడచితి మింక నుద్ధురుం డగుమద్రే
శుం గూల్పు మంతతోడఁ దె,గుం గురుపతిపని జయంబు గొనుము కడంకన్. 94

వ. అనిన విని యుధిష్ఠిరుం డతని కిట్లనియె. 95

ఆ. అనఘ నీవు చెప్పినట్లులు నేసెద, ముస్ను పలికినాఁడ నన్న రేంద్ర
కడిమి నాకుఁ బొలు గాఁ బూని యుద్యోగ,వేళయందు నెల్ల వినుచు నుండ.

వ. సదనంబునకుం జని సుఖనిద్ర నేయు మని పలికి పద్మనాభునిఁ దనతమ్ము
లను ధృష్టద్యుమ్ను శిఖండిసాత్యకిప్రముఖులను దక్కటిపరిజనంబులను నిజమం
దిరంబులకుం బోవం బనిచి వీతశల్యం బైనమాతంగంబుచందంబున శయ్యాత
లంబు సేరె బలం బంతయు నత్యంతసంతుష్టం బై విశ్రాంతి నొందె నారాత్రి
యే నిట వచ్చి నీకుఁ గర్ణవృత్తాంతంబు సెప్పి నీవు వనుప మగిడి చని తెల
తెల వేగునప్పుడు కౌరవసేనాసన్ని వేశంబు సేరితి నాసమయంబున. 97

క. కుపతి పడవాళ్లం దగు, దొరలకడకు సత్వరముగ దురమునకు భటో
త్కరము ననువు సేయుటకై, బరవసము దలిర్పఁ బనిచెఁ బార్థివముఖ్యా. 98

వ. పనిచిన నెల్ల వారు నుల్లంబుల నుత్సాహంబు లుల్లసిల్లఁ దమతమచతురంగం
బులకు సవరణలు సంఘటింపం దొడంగినఁ దూర్యంబులు సెలంగ నొండొ
రులఁ బిలుచునెలుంగులు నింగి ముట్ట రథనేమిగజపదతురంగఖురపుటభటచరణ
సంఘట్టితం బనుధరణీతలం బద్రువ బహుళం బగునులివ్వ చంద్రోదయసమయ
ఘూర్ణమానం బగుమహార్ణవంబునినదంబు ననుకరించె నట్లాయింత నై శల్య
శకునికృపకృతవర్మాశ్వత్థామలును దక్కునుం గలయోధవరులును నొక్కెడనను
జసహితుండై యున్న మనుజపతిసన్నిధిఁగూడి యతండు వినఁ దమలో నిట్లనిరి.

1 యసుడు. 2 నెనయంగ. 3 విధములు.

క. ఒకఁ డొకఁడ పాండవులఁ దాఁకక సైన్యోపేతగాఢగతి నందఱు నొ
క్కొకతల గాఁ దలపడి వా,రికడంక యుడుపఁగవలయుఁ గ్రీడయ పోలెన్.

వ. మన మొకల్లొకల్లకుఁ బ్రా పగుచు నేపారి పోరినం జుల్కఁన గెల్పుగొన వచ్చు
నిత్తెఱంగు మనకు సమయంబు సుఁడీ యట్లు గాక యొంటి పెనంగెడి
వాఁడును బెనఁగెడివానిఁ గని కూడుకొనినవాఁడును బంచవిధపాపంబుల
నొందఁ గలవాఁ డని యొండొరులకుం జెప్పికొని కదలి యుద్ధామసామర్థ్యం
బున నమ్మద్రపతి ముంగలి యై నడవం జను నప్పుడు. 101

కారవసైన్యంబు యుద్ధసన్నద్ధం బై వెడలుట.

సీ. చంచరీకావళిఝంకృతు[1]ల్ గల్పించు కర్ణ ఝళంఝళాకలనములును
ధరణీపరాగసంతానంబు గబళించు కరశీకరచ్ఛటాస్ఫురణములును
ఘంటికాటంకృతికాంతి సంభావించు నిర్ఝరబృంహితనిస్వనములు
నంబరభాగంబు నల్పంబు గావించు నున్నతగాత్రసముద్ధతులును

తే. జారుభీషణరేఖలు భూరిమదభ, రాభిరామయానంబులు నాహవోచి
తోగ్రకల్పనాభంగులు నుల్లసిల్లఁ, గరులు ధాత్రితలంబు గ్రక్కదల నడచె.

చ. గతిబహుతాలసత్తురవిఘట్టితమేదిని జీవితేశక
ల్పితనఖరేఖలం జెలువు పెంపు వహించుపురంధ్రి బోల ను
ద్ధతముఖబంధురాంగలలితంబులు నూర్జితకింకిణీరణ
త్కృతికిటు హేషలుం దగ నుదీర్ణము లై నడచెం దురంగముల్. 103

సీ. మీఱినయుబ్బున [2]మీఁదికిఁ గాళ్ళులు సాఁచురథ్యంబుల చటులతయును
లలి చెండ్లికినిఁ బోవుచెలువున విలసిల్లు సూతజనంబు విస్ఫూర్జితంబు
జతనంబుమేలిమిఁ జారుఘోరము లగు నవయవంబులవిభవాతిశయము
బిరుదుల నుద్భటస్ఫురణంబు లై క్రాలు కేతనంబులసముద్యోతితంబు

తే. సొంపు మిగులంగ జోడుల యంపపొదుల, దీప్తులును లేతనవ్వులదీధితులును
[3]హరిరథ్యులుఁ గీడ్చెర నగుచు వెలుఁగఁ, దేరు లరిగె నుద్దామతఁ గౌరవేంద్ర.

చ. కడఁకయు లావునుం గరఁగి గట్టిగఁ గూర్చి యొనర్చినట్టిపే
రొడళులఁ దాల్మియుం గడిమియుం గలయం బరికించి యందు నే
ర్పిడుకొని గాఢభంగి రచియించినచందము నెమ్మనంబులం
గడుఁ జెలు వొంద నుబ్బి వడిఁ గాల్బల మేఁగెఁ గరం బుదగ్రతన్. 105

వ. ఇట్లు కురుబలంబు సమరతలంబు చేరం బోవునంతం బాండవబలంబును జను
దెంచె ననిన విని యాంబికేయుండు సంజయున కి ట్లనియె. 106

తే. సురనదీసుతుచావును గురునిచావుఁ, గర్ణుచావును వినిననాకర్ణములకు
శల్యుచావు దుర్యోధనుచావుఁ జెప్పి, యధికతరముగ సంతోష మావహింపు.

---

1 లల్పించు. 2 మింటికి. 3 హరిరథ్యులు.

క. అమ్మద్రవిభుని ధర్మజుఁ, డెమ్మెయిఁ బరిమార్చెఁ గౌరవేంద్రుని భీముం
డెమ్మెయిఁ గీటడఁచె రణం, బెమ్మెయిఁ బరిపాటిఁ జెల్లె నేర్పడఁ జెపుమా. 108

వ. అనుటయు సంజయుం డమ్మనుజపతి కిట్లను నగచుకొలంది కడచనియె ధీరుండ
వై వార్త లవధరింపుము. 109

క. గంగాసుతగురుకర్ణుల, సంగరమునఁ బొండుసుతులు సంపుట గన్నా
రం గనియు నీతనయు లా,సం గూరిరి వారిఁ జంపు శల్యుం డనుచున్. 110

వ. దుర్యోధనుండు దిక్కు మాలి యుండియు నడియాసంజేసి తన్ను సంపన్ను నిం
గాఁ దలంచుచు 111

చ. అనుజొలుఁ దాను శల్యునిఁ బ్రియాతిశయంబునఁ జేరఁ బోవ నా
యన మును కర్ణుఁ డర్జునశరాహతిఁ గూలిన నుబ్బి భీముఁ డా
ర్చిన నడ లొంది తల్లడిలుచిత్తము లూఁటల నొంద వారలం
గనుఁగొని పల్కులన్ శ్రుతిసుఖం బొనరించె నుదగ్రమూర్తి యై. 112

వ. ఇట్లు సమరోత్సాహసమగ్రుం డయినమద్రపతి సర్వతోభద్రవ్యూహంబు
వన్నించె నందు ముఖంబున మద్రపతి గర్ణపుత్రప్రముఖపరివృతుం డై
తాను నిలిచె వలపట శకయవనసమేతుం డై కృపాచార్యుండును దాఁపటఁ
ద్రిగర్తసహితుం డై కృతవర్మయు వెనుకఁ గాంభోజసహాయుం డై యశ్వ
త్థామయు నడుమఁ గురువీరపరిరక్షితుం డయి కౌరవేశ్వరుండును నతనిముం
దటఁ గరిఘటాగ్రభాగవర్తి యై బహులచతురంగబలతోడ శకునియు నిలుచు
నట్లుగా నొనర్చి పేర్చి యురవణించె నంతకమున్ను పాండవులు మూఁడు
మొగంబులుగా మోహరించిరి ధృష్టద్యుమ్ను శిఖండిసాత్యకు లగ్రేసరులు గా
భీమార్జును లగ్రజునగ్రభాగంబున శోభిల్లి సీతారూపవిద్యోతితం బై నశల్య
కేతనంబు సూచి త్రోచి నడచి రనిన విని ధృతరాష్ట్రుం డప్పటికి మనకుఁ
బొండవులకుం గలసేనాంగంబులకొలంది యెఱింగింపు మనవుడు సంజయుం
డాజనపతి కిట్లను మనకుఁ బదునొకండువేలు రథంబులును బదివేలు నేడు
నూఱు గజంబులును రెండులక్షలుహయంబులును మూఁడుకోట్లు పదాతు
లును వారికి నాఱువేలు రథంబులును మూఁడువే లేనుంగులును లక్షగుఱ్ఱంబు
లును గోటికాల్బలంబులును గలిగియుండె నయ్యొడ్డనంబు లొండొంటి గెలుచు
నగ్గలిక డగ్గఱియె నట్టియెడ 113

ఉ. ఒండొరులన్ జయించుమతి నుద్భటలీలలఁ జాల నొప్పి య
ప్పాండవకౌరవుల్ వెనఁగుభంగిఁ గనుంగొనువేడ్క నొక్కొ యీ
తండు మహాద్రి నెక్కి నను దద్ధయుఁ జెన్నగుబింబకాంతి న
ర్కుం డభిరాముఁ డై పొడుపు గొండపయిన్ వెలుఁ గొందెఁ జూడఁగన్. 114

చ. అరసి యనాగతం బెఱుఁగునట్టిమనంబులు గల్గుపాండుభూ

వరసుతబంధుమిత్రకురువర్గసుహృజ్జనకోటు లత్తఱిం
బొరసె నతిప్రమోదమును భూరివిషాదము నాఁగ నంబుధో
త్కరము వికాస మయ్యెఁ గుముదంబులు మ్లానత మొందె నెంతయున్. 115

సీ కుంజరనికురుంబకుంభస్థలీసంగసిందూరరుచులతోఁ జెలిమి చేసి
కేతనవ్రాతసంకీలితమాణిక్యరశ్ములఁ గెడ విహారంబు సలిపి
సైనికనికరపక్షస్థలపరిల్లత్కాశ్మీర[1]దీప్తులఁ గౌఁగిలించి
దండనాథోత్కరచండభావోద్వృత్తచక్షుర్విప్రభలుఁ జారు సరస మాడి
తే యంశుజాలంబు లుభయసైన్యంబులందుఁ
బరఁగి బహువిధశస్త్రాస్త్రకిరణతతుల
చెరసి [2]పరభాగలక్ష్మి దీపించి మెఱయ
బాల్యరమణీయుఁ డగుచిత్రభానుఁ డొప్పె. 116

కురుపాండవుల పదునెనిమిదవనాఁటియుద్ధప్రారంభము

వ. ఇట్లు పూర్వసంధ్యాసమయంబునఁ దారొక్కని భేరీప్రముఖతూర్యనిస్వనంబులు
నింగి వొంగం జెలంగ. 117

క. ఒండొంటిఁ దాఁకి హేతులు, మండఁగఁ దచ్ఛూర్ణతతులు మహి రాలఁగ ను
ద్దండతఁ గలయం బెరసెను, రెండు మొనలుఁ గ్రూరతరపరిస్ఫురణము లై. 118

వ. ఇ ట్లెఱుంగునఁ దలపడి. 119

క. అరదంబులు నరదంబులఁ, గరులు గరుల హరులు హరులఁ గాల్వురు మఱి గా
ల్వురఁ దాఁకి [3]పెనఁగెఁ గడుభీ,కరభంగులు మెచ్చుదేర గగనచరులకున్. 120

చ. పెనుపును నాకసం బవియుబ్బుంహితముల్ దము నుగ్రగర్జిత
స్వనములలోడిమేఘములచందము గా నొనరింప మీఁదియో
ధనికర మేయుసాయకవితానము భీషణవృష్టి గా రయం
బునఁ బయికొన్న యేనుఁగులపోరునఁ దేలు దేలె నెత్తుటన్. 121

తే. కరులగమి వొందివి [4]రథముల్ గాలుకొనఁగ, నీక మరలి నఘోటకానీకములను
బిరుదుమగల మొత్తములను బిండిపీచు, నేయుబలితంపు నేర్పు లచ్చెరువుఁ బెనుప.

క. పటురయమున నాశ్వికు లొ,క్కటఁ బెక్కుం డ్రొక్కి రథనికరములు ఝడితి
త్రుటితాకృతులు గ విహరిం,చుట యొక్కుడు వేడ్క సేయ సురగణమునకున్.

క. పలువురనొక్కఁడు నొక్కని,బలువురుఁ దెగటార్చుటయును బలుదెఱఁగులమూఁ
కలు పలుదెఱఁగులఁదలపడి, బొలియించుట పొలియుటయునుబొరిసు గ్రముగన్.

క. చలమునఁ బోక పెనఁగుకా, ల్బలముపయిం దురగమును నిభంబులు నరదం
బులుఁ గూడి కవిసి యింతిం,తలు దనియలు సేత యనుచిత్రక్రౌర్యముగాన్.

క. తెల్లనిసవరణ మెఱయ స,ముల్లసితము లగుతురంగముల మొత్తము చం

1 దీధితుల్. 2 ప్రాగ్భాగలక్ష్మి. 3 పెనంగెడుభీక...మెచ్చుదేర. 4 రథికుల్.

చల్లలితపటీములు శో,భిల్లుగతుల నొప్పునంచపిండుం బోలన్. 126
వ. అయ్యిరువాఁగును జెరు వాడునప్పుడు. 127
క. గుణనినదము రణనేమి,క్వణనంబుం దురగఖురరవముఁ గరిఘుంటా
రణనమును హేతిసంఘ,ర్షణనాదముఁ దూర్యఘోషసంపదఁ గడచెన్. 128
సీ. నెత్తుటఁ దోఁగియు నిగిడి పోరెనువీరు లలరిన నడ[1]మోదుగులవిధంబు
గ్రక్కునఁ దెగిపడి కదలెడుబాహాదండములు మహాభుజంగములభంగి
యవని రక్తాక్తంబు లై యున్న [2]యట్టిబల్‌దలలు గెందామరకొలనిపగిది
దఱచుగా నెఱే దప్ప నొఱగినగజములు గులిశభగ్నాచలకులమునట్లు
తే. దునిసి తొఱఁగినబోదులతోడలు సామ
జములకరములు నొండొంటిచందములు గ
సుంగొనఁగ వింత లగుటను సంగరాంగ
ణంబు రమణీయమును భీషణంబు నయ్యె. 129
తే ఏమి చెప్పుదు [3]రౌద్రంపు టసకమందుఁ
దఱచుమెదళ్లులు ఱొంపులు నుఱుము లైన
యెమ్ము లిసుకయు సితచామరమ్ము లంచ
లయ్యె రుధిరంపుటేఱుల కప్పు డధిప. 130
క. విను మయ్యేఱులలో వా,హనములె యోడలుగఁ జూడ నక్కజ మగును
క్కున నుద్దామవిహారం, బొనరించిరి వీరయోధు లర్వీనాథా. 131
వ. ఇవ్విధంబునం బోరు ఘోరం బై చెల్లుచుండ నుల్లసితవిక్రమవిజృంభితు
లగుభీమపార్థులు నలిరేఁగి నారాచప్రముఖనానావిశిఖంబుల మనమొనఁ
గనుపు గొట్టిన నది బెగ డొంది మగిడిన నమ్మేటిమగ లుబ్బి పొండ్రదేవద త్తం
బుల నొత్తుటయు ధృష్టద్యుమ్నుండును శిఖండియుఁ గొంతెయాగ్రజు ము న్నిడి
కొని తఱుమఁ దోడన కనలును గడంగి ర ట్లాటోపదీపితు లైనపాండవేయుల
యురవడికి నో టఱే నీబలంబు హాహాకారంబులతోఁ బలుదెసలఁ బఱవం దొ
డంగినం గనుంగొని శల్యుండు సారథి కి ట్లనియె. 132
ఉ. అ ల్లదె కంటె పాండుతనయాగ్రణితేరు సితాశ్వయుక్త మై
తెల్లనియెల్లి నొప్పినది తీవ్రత మారొక్కొ ని యానృపాలశో
భిల్లుట మాన్పఁగా వలయు భీషణభంగి రథంబు వోవ ని
మ్మెల్లజనంబు నాకడిమి యేర్పడ నేఁ డెఱుఁగంగఁ జేసెదన్. 133
ఆ. సురలనైన గెలుతు దురమున విను నాకుఁ,బొండుపుత్రు లెదురె భండనమున
నేర్పుబలుపుఁ జూపి నిన్ను మెప్పింతు నా,చేతిబరువు సూడు సూతవర్య. 134
వ. అనుటయు వాఁడు పాండవబలంబుల కెదురు గా నరదంబు సముచితరయం

---

1 మ్రోదుపుల. 2 పట్టుపుల్ దలలు. 3 రౌద్రంపుసెసక.

బున నడప నమ్మద్రపతి సముద్రసముద్రేకంబుచందం బై నయాసై న్యంబు సరభసత్వంబు చెలియలికట్టయుం బోలి యుడుపుట యచ్చెరు వై యుండె నట్లు శౌర్యధైర్యంబుల నుల్లసిల్లుశల్యుం జూచి మనమూఁకలును మగుడ నిగిడిన సంగ్రామంబు భీమం బయ్యె నందు నకులుండును గర్ణపుత్రుం డగుచిత్ర సేనుండును దలపడి యొండొరువులకుఁ గృతాస్త్రత్వంబును సమరవిశారదత్వం బును జూపుచుం బెనఁగునెడ నాసూతపుత్రుండు. 135

కర్ణకొడుకులు చిత్ర సేనసత్యసేనసుశర్మలు నకులునిచేతఁ జచ్చుట.

చ. నకులునిచాపదండము ఘనప్రదరంబునఁ దున్మి భాస్వరాం
బకములు మూఁడు దీవ్రగతి ఫాలతలంబున నాటి త్రుంచె భూ
టకములఁ గేతనం బిలఁ బడఁ విదళించి వధించె సూతు ఖే
టకమును ఖడ్గముం గొని కడంగఁ బయిం బరఁగించె భల్లముల్. 136

క. ఆనిశితభల్లములు దన, మేనికి రాకుండఁ బలుక మెఱయ జడియుచుఁ
వే నిగిడి కదిసె మాద్రీ, సూనుం 1డాసూతసూతిసూనునరదమున్. 137

తే. కదిసి మీఁదికి లంఘించి మద మెలర్ప, గళము దునిమిన నమ్మస్తకంబు డొల్లఁ
గర్ణపూరకిరీటసంకలితవివిధ, రత్నరోచులు మెఱయ ధరాతలమున. 138

వ. ఇట్లు చిత్రసేనుండు వడినం గనుంగొని కౌంతేయసైనికు లార్చినం బేర్చినశోక రోషంబులు మనంబుల ముప్పిరి గొన వానిసోదరులు సత్యసేనుండును సుశర్ముండును నప్పాండుపుత్రులపైఁ గవిసిన నతండు వేయొక్కతేరెక్కి బలువిల్లెత్తి దండధరప్రచండమూర్తియై మార్కొనిన నబ్బిరుదుమగ లయ్యరదంబు భల్లంబుల నఱకం దొడంగిన నుఱక చిఱునవ్వు నవ్వి. 139

చ. కడువడి సత్యసేనుతురగంబులఁ గూల్చి శరాసనంబుఁ జ
క్కడిచిన నొండుతేరికి రయంబుమెయిం జని యన్యచాప మె
క్కిడుటయు నక్కుమారునిశితేషుయుగంబున నొంచి నొంచెఁ గ
వ్వడియనుజన్ముఁ డుగ్రుఁ డయి వానిసహోదరు రెండుతూపులన్. 140

తే. అతనిధను వాసుశర్ముఁ డుద్ధతి దలిర్పఁ
ద్రుంచుటయు నొండువింట బల్దూపు లొడలఁ
బఱపి వానిశిరంబును నఱకి సత్య
సేనువిలు త్రుంచె నాపాండుసూనుఁ డధిప. 141

శా. ఆరాధేయతనూజుఁ డన్యధను వుగ్రాకారుఁ డై యొత్తి దు
ర్వారప్రక్రియ నేసె నావిశిఖముల్ వారించి యాతం డతి
క్రూరస్ఫారశరత్రయం బతనివక్షోభిత్తిఁ గీలించి వే
నారాచంబులు రెండు దమ్మునిమెయిన్ నాలుం గడున్ చెట్టుగన్. 142

క. 2వా రలిగి యొక్కయుమ్మడి, సారథిఁ దెగటార్చి యార్చి చాపము దునియం

1 డాసూతసూనుసుతునరదంబున్. 2 వారిరువురు నొక్కమ్మడి.

దేరు వికలము గ మేను వి,దారితముగ నేసి రత్యుదగ్రస్ఫురణన్. 143

వ. ఇవ్విధంబున. 144

మ. విరథుండున్ వినికృత్తచాపుఁడు శరావిద్ధుండు నై మేదినీ
వర నీపుత్రుఁడు చంచదుగ్రతరజిహ్వాం బైనచండాహి నాఁ
గర మాభీలతఁ బొల్చుశక్తిఁ గొని యల్కన్ సత్వకుం డయ్యె సు
స్థిరసంరంభత సత్యసేనుఁ బడవై చెం జూప ఉగ్గింపఁగన్. 145

ఆ. అన్న పాటు సూచి యసుజుఁ డుల్లంబున, నడలు కనలుఁ గదుర నంపవానఁ
గప్పె నకులు నంతఁగాంచి భీముకుమారుఁ, డెయిదె నతనియురద మెక్కెనతఁడు

న. ఇట్లు ద్రౌపదేయుం డగుశ్రుతసోమునియురదం బెక్కి బలువిల్లు గొని యక్ష
మారుండును దోడుపడ నాసుశర్మని బటుశరపరంపరలం బొదివినఁ బొలి
వోక యతండు 147

తే. వాఁడితూపులు నకులుమై మూఁడు నాఁటి
యిరువదింటఁ దత్పుత్రునియురము నొంప
నర్ధచంద్రబాణాహతి నవ్విరోధి
శిరము దునిమె నప్పాండుభూవరసుతుండు. 148

శా. మాద్రీపుత్రునిచేతఁ గర్ణసుతు లీమాడ్కిం బడం జూచి వీ
రోద్రేకం బెడలంగ నీసుతుబలం బొక్కుమ్మడిన్ విచ్ఛిన
న్నద్రాధీశుఁడు సింహనాదము రణన్మోర్వీసముల్లాసమున్
రౌద్రప్రక్రమసూచకంబులు గ సంరంభస్ఫురస్మూర్తి యై. 149

తే. హస్తతల మెత్తి నిలునిలు మని యదల్చ,బోకతిరిగి యమ్మూకలు పోరి కమరెఁ
బొండవేయుల మొనలు నుద్దండవృత్తి, నురవణించిన సంగర ముగ్ర మయ్యె.

చ. అడరి ధనంజయాదు లగునక్కడివీరులు విక్రమింప ని
క్కడ భవదీయనందనముఖప్రభవోద్భటయోధవర్గము
ల్వడిఁ దఱుమంగ నప్పుడు బలద్వయముల్ విశిఖాగ్ని వేర్చి యె
క్కుడయినభీతి నొందె రణఘోరత భూవర యేమి సెప్పుదున్. 151

వ. ఇట్లు మథితం బయ్యెను బొరుషంబుపెంపున నిరువాగును వేగంబు గుందక
వింతచందంబునం బెక్కుక్రందు గగనచరులకుఁ గన్నులపండువు గా బృంహిత
ధ్వనులను ఘంటానినదంబులను నేమినిస్వనంబులను గేతుకింకిణీక్వణనంబులను
రింఖారవంబులను హేషాఘోషంబులను భుజాస్ఫాలనంబులను సింహనాదం
బులను దిక్తటభేదనం బొనర్ప నద్భుతోత్సాహంబున నాహవక్రీడ సలుపు
చుండఁ బుండరీకాక్షరక్షితు లగు పాండుపుత్రులబలశౌర్యసంపదలసొంపునం
బెంపొదవు ధృష్టద్యుమ్న శిఖండసాత్యకిప్రముఖు లైనదండిమగలు గూడికొని

తఱుమ దారుణనైపుణంబున బాహాటోపంబు సూపినఁ గార్చిచ్చు గవిసినం
గలంగు మృగకులంబుకైవడిం గౌరవసైన్యంబు దైన్యంబు నొందిన. 152

క. పెనురొంపిలోఁపలను బ్రుం,గిన ధేనువు నెత్తుపోలికిని శల్యుం డ
మ్మొనఁ దనభుజబలమునఁ గలఁ,గనియట్లుగ నిలిపె శౌర్యగర్వము మెఱయన్.

వ. నిలిపి పేర్చినసమయంబున మనదిక్కున నుల్కాపాతప్రముఖంబు లగుదుర్నిమి
త్తంబులు వొడమిన నీకొడుకులు గూడికొని చేయం గలసైనికులం గూర్చికొని
తిరం బయి పెనంగి రట్లు పెనంగునెడఁ గడంగి తలకడచి మిగిలి మద్రపతి
మార్గణాసారంబు వరఁగించుచుఁ బొండవాగ్రజునగ్రభాగంబున నున్న భీమ
సేనసాత్యకిధృష్టద్యుమ్నశిఖండిద్రౌపదేయమాద్రేయులఁ దాఁకి పదిపదిప్రద
రంబుల నొప్పించి కడసి యన్నరపతికిని బదితూపుల వేడిమి సూపి మల
సినఁ బొంచాలప్రభద్రకబలంబు లాజెట్టిబిరుదుచుట్టు ముట్టిన. 154

ఉ. వాలి యతండు బాహ్యవిభవం బలరించినఁ బేర్చి రౌద్రతం
గూలుగజంబులుం గెడయుగుజ్జుపుతండముఁ ద్రెళ్లుతేరులుం
గీ లెడలించినట్ల పడుకేతువితానము నుగ్గునూచ మై
రాలుపదాతివర్గములు రక్తపుటేఱులుఁ ద్రేవుప్రోవులున్. 155

వ. మఱియును 156

క. ఏరూపు లయిన రూపఱు, ఘోరాశనులట్ల శల్యక్రూరాస్త్రంబుల్
కౌరవులు వొంగఁ బాండుకు,మారులసేనపయిఁ దోరఁగె మనుజాధీశా. 157

వ. అట్లు దొరఁగుదారుణమార్గణాసారంబున వెగడుపడి యాబలంబు పాండ
వాగ్రజువెనుక కొదిఁగిన నమ్మహీపతి పురికొలిపికొని శల్యు మార్కొని నిశిత
విశిఖవర్షంబునం బొదివిన నమ్మద్రవిభుండు క్రూరనారాచం బతనిమే నుచ్చి
వో నేయ నాధర్మనందనునకుఁ దలకడచి యే డమ్ముల నవ్వడముడియు సహ
దేవుం డయిదుతూపులను నకులుండు నవశరంబులను బ్రతివింధ్యాదిద్రౌపదే
యులు బహుబాణపరంపరలను నవ్వీరు నేయ నప్పుడు కృపాచార్యుండును
కృతవర్మయు శకునియుఁ దత్సుతుం డులూకుండును నీకొడుకులుం గవిసిరి గురు
పుత్రుండు మందహాసంబుతో నమందగతి వచ్చి వారిఁ గూడికొనియె నక్కడి
సైనికులును రభసంబున నారథికవరులఁ జాఁకి రట్టియెడ. 158

క. కృపుఁడును ధృష్టద్యుమ్నుఁడు, నుపమాతీతాతిఘోరయుద్ధంబున బా
హుపటుత్వమ్ములు సూపి ర,థిప యొండొరులకు[1]సమత్వదీప్తకృతు లై. 159

క. ఒకని నొకనిఁ బదిపదిసా,యకముల నొప్పించె వీరు లగుపాండుకుమా
రకు లేవుర నంతట ద్రో,ణకుమారుఁడు మోము చిఱుతనగవుగ నొప్పన్. 160

ఆ. వాయుతనయు [2]బుశ్యవర్ణాశ్వముల మద్ర,పతి ధరిత్రిఁ గూల్చె నతఁడు దేరు

1 సమగ్రదీప్తా. 2 చిత్రవర్ణా.

డిగ్గి నిజగదాపటిష్ఠతఁ జూపెఁ గౌరవ్యసైన్యమునకు రాజముఖ్య. 161

క. అనిలజునియశ్వములఁ గూల్చినయప్పుడు శల్యునిం గలితనము మెఱయం
దనయంపవెల్లిచే ముం,చె నకులుతమ్ముండు నీదుసేన దలంకన్. 162

తే. అతనిహయములు నమ్మద్రపతిశరములఁ
బడిన నప్పాండవునిఁ దలకడచి బలము
పొదివె నయోధ్యాధముఖ్యుఁ దత్పుత్రుఁ డపుడు
గదిసె నాసహాదేవుపైఁ గడిమి మెఱయ. 163

చ కవిసిన దట్టకెం పడరుకస్నులతోడఁ గృపాణపాణి యై
యవనికి డాఁటి యాతనిశిరావలి ద్రుంచుచుఁ గిట్టి తేరిపై
కి వడిఁ జలంబుమై నరిగి కేళియపోలె శిరంబు ద్రుంచి పో
యె వెసఁ బొగడ్త కెక్క ధరణీశ్వర యొండురథంబుమీఁదికిన్. 164

వ. ఇవ్విధంబున. 165

క. సుతుఁ డీల్గిన మద్రమహీ, పతి శోకక్రోధవేగభరితాత్మకుఁ డై
శితశరపరంపరల ను,ద్ధతిఁ బాండవసైనికులమదం బడఁగించెన్. 166

శల్యభీమసేనులగదాయుద్ధము.

క. ఉరవడి రథికజనంబులఁ, దెరలిచి యేపారుతనదుతేరు మెఱయ ను
ద్ధురగతిఁ గౌంతేయాగ్రజు, నరదమునకుఁ గవిసె వాలుఱమ్ములు నిగుడన్. 167

సీ. కసుఁగొని భీముండు గన్నులనిప్పులు రాల శుండాలకీలాలరంజి
తంబును రిపుసైన్యదైన్యప్రదంబును నాత్మీయవాహినీహర్షకరము
నై శితధారామహాభుజగక్షమాధరశృంగసమత నుదగ్ర మగుచు
నెనిమిదియంచుల నెసఁగుమెఱుంగుల దారుణం బగుగదాదండ ముగ్ర

తే. రేఖ సారించి రౌద్ర ముద్రేక మంద, గదిసి మద్రాధిపునితురంగములఁ జదిచి
[1]మోఁదె నాతండు దోమరమునఁ దదీయ, విపులనఖుంబు భేదించె నృపవరేణ్య

క. ఉరమున నాటినఘనతో,మరమును డాచేతఁ బెఱికి మారుతి మద్రే
శ్వరసూతు వైచె దానన, ధరణిని బోరగిలఁబడ నుదగ్రస్ఫురణన్

మ. విరథుం డై పొలివోనిదర్పమున నవ్వీరుండు ఘోరంపుము
ద్గరముం గేల నమర్చి తేరు డిగి దుర్దాంతాకృతిన్ వజ్రభా
సురశక్రుండును దండచండయముఁడున్ శూలోగ్రపాణి
సరి సేయం దగువారు గాఁగఁ బొలిచెన్ సంగ

వ ఇ ట్లుపష్టంభవిజృంభితుం డైనయాసేనాధి
రభసంబున నతనికి సమ్ముఖంబు గా నడరి
సెలంగె నప్పు డయ్యిరువాఁగు నిరువు

1 మ్రోఁద. 2 వీరమున నప్పివుండు.

గొనుచు గదారణంబునకు శల్యుండు దక్క మారుతి మార్కొనఁ జాలుమేటి
మగలు నివ్వడముడి వెలి గా నిమ్మద్రపతిమీఁదఁ గవియునట్టిజెట్టిబిరుదులుం
గలశే యనుచు నచ్చెరు వొందు చుండ. 171

ఆ. మండలప్రచారమహితాకృతులు గర్జ,నలుగఁ బొలిచి మాఱుమలసి అంకె
లెసఁగఁ బోరి కమరి యే పారువృషభయు,గంబునట్లు వారు గవిసి రధిప. 172

చ. మదమున నిమ్మెయిం గదిసి మద్రవిభుండును భీమసేనుఁడుఁ
గదలమెఱుంగు లాకసము గ్రమ్మఁగ నుద్భటభంగిఁ ద్రిప్పి వె
ట్టిదముగ వ్రేయ నిప్పులు వడిం దొరఁగించె సమగ్రవిస్మయ
[1]ప్రదరభంగు లై యవి పరస్పరఘోరవిఘట్టనంబునన్. 173

వ. ఇట్లు దొడంగి. 174

క. ధిక్కారంబులు చరణద,భక్కారంబులును మెఱయ బలువు వెరవు వే
రుక్కును నెక్కుడు వేగము, నక్కజములు గా నుదీర్ణ లై పోరునెడన్. 175

చ. వెరవున నంగముల్ నుసుల వ్రేటులు వమ్ముగఁ [2]దాఁకినప్పు డి
క్కరిరదనప్రహారములఁ గంపము నొందకయుండుమేదినీ
ధరములఁ బోల్పఁ బట్టగునుదగ్రపుమూర్తుల కిద్ద ఱందు ని
ష్ఠురరభసంబు శౌర్యము పటుత్వము ద్రాసునఁ బెట్టిన ట్లగున్. 176

వ. ఒక్కొక్కమాఱు ఱుబ్బున. 177

ఎనిమిదియడుగులకొలఁదిని, వెనువెనుకకుఁ బోయి నిగిడి వేగంబునఁ గి
ట్టినతగళులకైవడిఁ దా,కునగంబులభంగి దోఁచుఁ గురుకులముఖ్యా. 178

వెత్తెఱఁగునఁ బెనంగి నెత్తుట జొత్తిల్లినయంగంబులు పుష్పితకింశుకంబులఁ
బోలఁ బరిశ్రమంబు నొందియుఁ బొలివోవనిదర్పంబున. 179

గదాయుద్ధమున మూర్ఛితుఁడై నశల్యునిఁ గృపుఁడు తొలంగం గొనిపోవుట.

ఱువురును సందు సూడక, వెర వెడలినయూగ్రహముల వ్రేసినగద లొం
మెడలకెలకుల బ, ల్లరములు దాఁకుటయు వారిలం బడి రధిపా. 180

నమ్మహావీరులు మూర్ఛిల్లుటయు నుభయసైన్యజనంబులును
ఖరు లై రట్టియెడఁ గృపాచార్యుండు శల్యుకడకుఁ దనరథంబు
ఱుపించి. 181

డిఁదిమగని గ్రుచ్చి యెత్తి గారవమున నం
కమునఁ దెప్పిలోయె నంత వసుధాధీశా. 182

ద్రపతిం బెరుకొని యుద్దండగదాదండ
రతి సహింపఁజాలక సింహనాదంబుతోడఁ

---

[1] ట్టినయెడఁ దగరులు వడిఁ దా.

దూర్యస్వనంబులు సెలంగఁ గురుభూవరుముందరిసైనికులు రభసంబుగా నతఁ డునుఁ గూడికొని తఱుమఁ గవిసినం గౌంతేయాగ్రజునగ్రభాగంబున రథికులు చేకితానపురస్సరు లై యూర్పులు నింగి ముట్ట నయ్యనిలతనయుఁ దలకడచి వారిం దలపడి పెనంగి రప్పుడు. 183

శా ఆకౌరవ్యవిభుండు వజ్రకఠినం బై యొప్పుప్రాసంబు దీ
ప్తాకారోజ్జ్వలపృత్తి నెత్తి నిజసైన్యం బుబ్బునం గ్రాలఁ గే
లీకల్పంబు గ మింట జంటమెఱుఁగు ల్నిండం బ్రదీప్తక్రమ
శ్రీకాంతుం డగుచేకితానుఁ బడవై చెం జూప ఉగ్గింపఁగన్. 184

వ. ఇట్లు చేకితానుండు వీతాసుం డైనం గని కౌంతేయులు గోపాటోపంబున సైన్యప్రేతగతిం గడంగి కౌరవసైన్యంబుపైఁ బటుబాణంబులు గురియుచు నడరిన శల్యుండు ధర్మపుత్రుని దుర్యోధనుండు ధృష్టద్యుమ్ను నమ్మహీపతి పసుప నశ్వత్థామకృపద్రస్తులు మూఁడువేలరథంబులవారు వివ్వచ్చుని మహోత్సాహంబున మార్కొనిరి తక్కటియోధులు సేనయు నవ్విరోధివరూథిని గలయం బెరయుటయు నక్కజం బయ్యె నప్పుడు పెందూళియొగసి చూడ్కులు నిగుడ కున్నను సైనికుల సింహనాదంబులు సెలంగం జేయుటయు బిరుదులు ప్రకటించుటయు బోధకంబుగాఁ బోరిన బోరనఁ దోరఁగుశోణితం బారేణువు నడంచినఁ బ్రియం బంది యిపువాఁగును వ్రేయుండు పొడువుం డనునెలుం గులు నింగి ముట్టఁ బెనంగు నట్టియెడ. 185

చ. బరవస మొప్ప మద్రపతి పాండవముఖ్యునిమీఁదఁ గాండముల్
గురిసిన నానృపాలుఁడు నకుంఠితుఁ డై పదునాల్గుతూపు ల
న్నరపతిమేనఁ గ్రుచ్చి యెలనవ్వున నొప్పిన నమ్మహీశుపే
రురమున నాఱు నారథికుఁ డొక్కసముజ్జ్వలబాణ మేఁ డ్తెఱున్. 186

వ. నాటినం గనలి యమ్మనుజేంద్రుండు చంద్రసేనుం డనుతదీయచక్రరక్షకుం దునిమి నవనారాచంబులు సారథిమేన నిగిడించె. 187

ఆ. అపుడు శినిపరుండు ననిలపుత్రుఁడుఁ జేది,బలము శల్యుఁ దీవ్రభంగిఁ బొదువ
నాతఁ డాధనంజయాగ్రణిఁ బటుతర, పంచమార్గణముల నొంచె నధిప. 188

క. వినుఁ మిరుపదియేడమ్ముల, శినిమనుమనియు బ్బడించెఁ జేదిరథికులం
దునిమెం దీవ్రశరోత్కర,ముల నిరుపదియేవురఁ సముద్భటభంగిన్ 189

క. కవలు తనమీఁద రయమునఁ, గవిసిన నిశితతరసాయకములను మార్వి
రవము సెలంగఁగ వారల, యవయవముల నినిచె నతఁ డహంకృతి మెఱయన్.

చ. కనుఁగొని ధర్మసూతి భుజగర్వ మెలర్పఁగ బెట్టు గిట్టి శ
ల్యునిమెయిఁ దీవ్రమార్గణసముత్కరముం బరఁగించి కేతువుం

దునిమిన నాతఁ డాపతికిఁ దూపులవేడిమి సూపి వాయసూ
సునిఁ గవల శినిప్రవరు నొంచె వడిం బదియేసి యమ్ములన్. 191

ఉ. నొంచి మఱించి ఖేచర[1]మనోహరుఁ డై వడి ధర్మపుత్రు స్రు
క్కించి మహోగ్ర[2]బాణపరికీలితదేహునిఁ జేసె దానఁ గో
పించి శితాస్త్రములో గవలు భీముఁడు సాత్యకియుం గడంక గు
ప్పించిన వానిఁ ద్రుంచి శరపీడితదేహులఁ జేసె వారలన్. 192

వ. చేసి యొండొక భాసితధ్వజం బెత్తించి మెఱసిన. 193

సీ. భీముఁ డాతనిమెయి బెడిదంపునారసం బడరించి వెండియు నట్టి వేడు
వఱి సాత్యకి శతబాణంబు లతనిపై బెట్టేసె మాద్రితొల్పట్టి యైదు
తీవ్రాస్త్రముల సహదేవుండు పదునాలు గమ్ముల నవ్వీరునంగకములఁ
బరఁగించి రమ్మద్రపతి భీమసేనాదు లైనయన్నలుపుర నతిరయమున

తే. వరుస డెబ్బదిమూఁటను నిరువదేను, హాఁడితూపుల నేనింట మూఁడుమార్గ
ణములఁ బీడితులుగఁ జేసి నఱకె భల్ల,నిహతి సహదేవుచాపంబు నృపవరేణ్య.

శా. ఆమాద్రీసుతుఁ డన్యచాపధరుఁ డై యత్యుగ్రబాణంబుల
మామా యెక్కడఁ బోయె దంచు వెస నమ్మద్రేశు నేయుంగ ను
ద్దామోదగ్రత భీమసాత్యకులు శాతప్రస్ఫురన్నారణ
స్తోమంబుల్ గురియంగ ధర్మసుతుఁడుం దూపుల్ మెయిం [3]గ్రువ్వఁగన్. 195

చ. కనయఁగ నెత్తురుల్ దోరఁగ గైరికనిర్ఝరజాలరంజితా
చలమును బోలి పొల్పెసఁగి శల్యుఁడు వారల నస్త్రపంచకం
బుల వెస నొంచి త్రుంచె గురుభూవర ధర్మజుచాప [4]మమ్ముతో
బలమును శౌర్యముఁ సురలు ప్రస్తుతి సేయ మహోగ్రమూర్తి యై. 196

ఉ. వేఱొకచాప మెత్తి పృథివీవర ధర్మతనూజుఁ డింతతోఁ
దీఱఁగఁ జేయుదుం బగ యతిప్రకటంబు గ నంచు సూతుమైఁ
దూఱఁ దురంగమాంగములు దూఁటులు వోవఁగ శల్యునెమ్ములఁ
గీఱి సిడంబు గాఁడఁ బరఁగించె సముజ్జ్వలచండకాండముల్. 197

వ. ఇవ్విధంబున విజృంభించిన. 198

క. కోపించి యతఁడు దర్పా,టోప ముదగ్రముగ దశపటుప్రదరము లా
భూపాలుమేనఁ జొనిపిన, భూపాలక యాతఁ డొల్లఁబోవుటయు వెసన్. 199

ధర్మరాజు శల్యునిబాణంబులచేత మూర్ఛితుం డగుట.

క. శై నేయుఁ డడరి యుజ్జ్వల, నానావిశిఖముల మద్రనరపతిఁ బొదువ ం
దా నలిగి విల్లు దునియలు, గా నొకభల్లమున నేసె గరోద్ధతుఁ డై. 200

క. ఆరథికవరుని నకులుని, మారుతి సహదేవు మూఁడుమార్గణముల నే
పారఁగ బలుపారఁగ రయ,మారఁగ నొప్పించె నమ్మహాభుజుఁ డధిపా. 201

---

1 మనోహరుఁ డై. 2 బాణచయకీలిత. 3 గప్పఁగన్. 4 మమ్ముడా.

వ. అంతం దెలిసి యక్కాంతేయాగ్రజుండు మద్రపతి ముద్గరంబున నేయ నవ్వీరో
ధిపై సాత్యకి దోమరంబును వృకోదరుండు భల్లంబును నకులుండు శక్తియు సహ
దేవుండు గదయును బ్రయోగించిన నయ్యోధవరుండు వాని నన్నింటిని మింట
మెఱుంగు లడరువెడదయమ్ములు వరఁగించి త్రుంచి యార్చినం బేర్చినరోషం
బున నాకృష్ణానుజుండు సారథి మూఁడువాఁడితూపుల నవ్వీరోధి రెండుబాణం
బుల బె ట్టేసినఁ గ్రోధదీప్తుం డై ప్రచండకాండంబుల నయ్యేవురను స్రుక్కిం
చిన నీపుత్రుం డతనిచేతఁ బొండుపుత్రులు పొలయుదు రని తలంచె నట్లు
భాసమానుం డైన సేనాపతిం గని భీమసేనుండు సహింపఁజాక కైవున ఱెట్టు గిట్టిన

క. శినిమనుమఁడు గవలను దో,డన యురవడి నడరి పొదువుటయు నగ్గలికం
బెనఁగె నతం డానలుపుర, కనలుఁ గడంకయును సరకు గాఁ గొన కధిపా.203

వ. ఇట్లు పెనంగుచుండఁ బొండవాగ్రజుండు ముస్ను దనచేతఁ జచ్చినచంద్ర
సేనుతోడివాని ద్యునుత్సేనుఁ దల ద్రెవ్వ నేసినఁ జక్రరక్షకహీనుం డయ్యును
బొలివోనికనలున శల్యుండు సటలు వెడలికినం గోపంచుసింగంబుచందం బై
సమీరణసుతాదు లగుబోదులనలువురయంగంబులఁ దురంగనికరశరీరసారథి
నికాయసహితంబుగా బహువిధవిశిఖంబులు వరఁగించి నెత్తురులు దొరఁగిం
చినం గని యాధర్మనందనుండు విషాదంబు నొంది నిజాంతర్గతంబున. 204

క. హరివచనంబు లసత్యతఁ, బొరయఁగ నేర్చు నొకొ మద్రభూపతిబాహు
స్ఫురణము భీమాదిరథిక,నరు లోర్వని యట్లు గాఁగ వ్రాలెడిఁ దోడ్తోన్. 205

వ. అని తలపోసి తనబలంబునకుఁ జేయి వీచినఁ దోయధివీచివితానవిలాసంబు
చందంబునఁ జతురంగంబులు శల్యుపైఁ గవిసిన నాధైర్యధౌరేయుండు మందర
నగంబులీలఁ గైకొని వారలం గలంచి పాంచాలపుత్రప్రభృతియోధప్రకరంబు
లను బొండవాగ్రజునిం బరమసాంద్రతీవ్రశరాంధకారంబునఁ గప్పి సింహ
నాదంబు చేసిన. 206

క. దివిజగరుడఖచరాదులు, వివిధవచనరచన లెసఁగ వినుతించిరి శౌ
త్రవభీకరుఁ డగునమ్మ,ద్రవిభునిరణవిహరణములు ధరణీనాథా. 207

వ. ఆసమయంబున. 208

తే. గురుసుతుఁడు పెనుబ్బాపుగా నరునిఁబొదివి,యధిపసంశ్లిష్టకులువివిధాస్త్రతతులఁ
గప్పి రతఁ డందఱను జండకాండవిదళి,తాంగులుగఁ జేసె దోర్బీల యతిశయిల్ల.

చ. తెరలక వారు పైపయి సుదీర్ణసముద్ధతిఁ గ్రమ్మి వాజులఁ
హరిని సిడంబుపైఁ గదియ నాతఁడు నేడ్పడ బాణవర్షముం
గురిసిరి కౌరవేంద్రు మొనకుం బ్రమదం బగుఘోరభంగి న
ప్పురుషపరాక్రమస్ఫురణ పార్థివసత్తమ కాన మెయ్యెడన్. 210

వ. ఇట్లు సవ్యసాచికిఁ జేయార్పఁ రాకుండ దర్పంబు సూపిన నాభూవరకుమార

వర్యుండు వీరాగ్రహారేశంబున విజృంభించి భల్లార్ధచంద్రక్షురికాముఖనా
రాచప్రముఖవిశిఖపరంపరలు వరఁగింప నవి యాసై నికులరథ్యంబులం గూల్చి
యుఁ గేతనంబులు ద్రుంచియుఁ బాణంబులు నఱకియు బాణాసనంబులు విఱి
చియు సూతుల గీటడంచియు నరదంబులఁ జెక్కి-యు మైమఱువులు పొళ్లు సేసి
యుఁ జామరంబులు దునిమియు నాతపత్రంబులు రూపుమాపియు నెత్తురు లుఱి
లించియుఁ గండలు దొరఁగించియు నెమ్ములు పగిలించియుఁ గాళ్లు ద్రుంచియుఁ
జేతులు దునిమియు వ్రయ్యలుగా వఱుంబులు సీఱియు మర్మంబులఁ జొచ్చియు
మకుటంబులు డుల్చియుఁ దలలు రాల్చిఁయుఁ బ్రాణంబులు వీల్చియు రౌద్రం
బావహించిన లయకాలరుద్రనిసంక్రీడనంబుచందంబు దోఁచె నప్పుడు రథిక
వరసహస్రద్వితయంబు దెగటారె నవ్వాఁడిమగండు వేరడవి దహించుదావ
పావకునిచందంబున వెలింగెఁ దదీయతేజోమహిమ సహింపక యుద్దామగతి
నశ్వత్థామ గదిసి యక్క-వ్వడిం దొడరి దురం బొనర్చె నందు. 211

సీ. అతఁడు పండ్రెండువాలమ్ము లాబీభత్సుమెయిఁ గ్రుచ్చి కృష్ణునిమేనియందుఁ
బదివాడితూపులు వఱపిన మదిలోన నగ్గించి యవ్వీరుఁ డలఁతినగవు
తోడ రథ్యముల సూతునిఁ గూల్చి యాతనితనువున నెఱ తెగగొనక నాఁటె
మూఁడుమార్గణములు ముసలంబు పరిఘంబు నాతఁడు నిగిడింప నదియు నదియు
తే. నన్నరుఁడు దోడుతోడ నై దాఱునిశిత
కాండములఁ ద్రుంచి షటుసాయకత్రయంబు
సొనిపె నవ్వీఫ్రమేన మూర్కొ-నియె నపుడు
గడఁగి యప్పార్థు సంశ్ప్తకవ్రజంబు 212
వ ఇ ట్లెఱంగున. 213

సురథుఁ డనుపాంచాలకుమారుం డశ్వత్థామ చేఁ జచ్చుట.

క. సురథుఁడు గురుసుతుపైఁ దన,యరదము వఱపించి యేయ నప్పాంచాలో
త్తరు నొకనారసమునకును, నెర నేసె నతండు గినుక యెసకం బెసఁగన్. 214
వ. ఇ ట్లెఱుంగున. 215
ఆ. సురథుఁ గూల్చి యతనియరదంబుపైకి ను,ద్ధురత నరిగి గురుసుతుండు చండ
కాండసమితి నిగుడ గాండివిఁ దాఁకి సం,శ్ప్తకులకు సంతసం బొనర్చె. 216
వ. అయ్యవసరంబున. 217
క. కురుపతి ధృష్టద్యుమ్నుని, యురపడి గద నిలువరించి యుద్ధతి మెఱయ
శరపంచకమున నొంచెను,బరఁగించెను మఱియు నతిభీణము లొడలన్. 218
తే. అతఁడు డెబ్బదియమ్ముల నతని నొంప, నన్న రేం ద్రుండుఁ జేడ్పడ ననుజసమితి
బలయుతంబుగ నడరి యబ్బలియుమీఁదఁ, గురిసి రస్త్రశస్త్రంబులు నరవరేణ్య.
క. ఆపాంచాలో త్తముఁ డు,ద్దీపితకోపుఁ డయి వారిఁ దీవ్రతరశరా

టోపంబునఁ గలఁచె రయం, బెపారఁగ నాత్మసేన కేడ్తెఱ మెఱయన్. 220

చ. కృపకృతవర్మలం గడిమిఁ గిట్టి శిఖండిప్రభద్రకుల్ మహో
గ్రపువడి దోడ్పడంగ భుజగర్వము సూపిన నాబలాఢ్యులుం
గుపితమనస్కు లై బలుపుఁగోల్తలఁ బేర్చినలాఘ వేవ క
య్యపువెర వేపు దాల్మి సరి నచ్చెరుపాటున ముంచెఁ జూపఱన్. 221

వ. అప్పుడు శల్యుండు యుధిష్ఠిరభీమసేననకులసహదేవసాత్యకిప్రముఖులపైఁ బటు
బాణంబులు గుప్పించి నొప్పించిన. 222

క. నకులుఁడు రభసంబున సా,యకదశక మతనియురంబునందుఁ జొనుప స
భ్రుకుటి యగుచు నయ్యల్లునిఁ,ద్రి ఖండముల నొంచి యతఁడు దీపించె నృపా.

క. తక్కటినలువురు వొదివిన, నొక్కొకనిశరీరమున మహోగ్రాస్త్రంబుల్
పెక్కులు వెసఁ బఱపి మదం, బెక్కి నకులుధనువు దునిమె నిషుసహితముగన్.

వ. ఇట్లు శల్యుండు విజృంభించినఁ గోపించి. 225

మ. నకులుం డొండొక చాప మెత్తి పటుబాణశ్రేణిఁ బర్వింపఁ గీ
చకవిధ్వంసి నిగిడ్చె షష్టిశరముల్ శై నేయుఁ డుద్దీప్తసా
యకముల్ దొమ్మిది యేయ ధర్మసుతుఁ డీరైదమ్ము లమ్మద్రనా
యకుపై నన్నియుఁ బిన్నతమ్ముఁడును దోడై నాట నాకొం గడున్. 226

తే. అతఁడు వెస నవస్థతి [1]శితశిలీముఖముల సాత్యకి నొంచి మార్గణముతోడ
ధనువు ద్రుంచి రథ్యస్థులధరణిఁ గూల్చి,పదిపదుల్ బలుఁదూపులు వఱపె మేన.

క. ఇవ్విధమున శినివీరుని, క్రొవ్వు చెఱచి పాండుపుత్రకులబాణంబుల్
నివ్వటిలనీక నలువుర, నవ్వీరుఁడు నొవ్వ నేసె నద్భుతభంగిన్. 228

ఉ. పాండవు లట్లు మద్రపతిబాణములం దెరలంగఁ జూచి శా
నొండొకతేరికిం జని సముద్ధతి సాత్యకి దాఁకె నాతనిం
జండతరప్రచారణవిశారదుఁ డై వెస వారు గూడి యు
ద్దండత సూపి రక్కజపుదర్ప మెలర్పఁ బెనంగె నాతఁడున్. 229

ఉ. ఏవురతోడ నట్లొకఁడ యేచి పెనంగుటఁ గౌరవేంద్ర యో
ధావళి చూచి కూడికొని యారథికోత్తముగాఢవిక్రమ
శ్రీవిలసిల్ల నంపవెనుఁదీకటి యాకస మెల్లఁ గప్పఁగాఁ
జేవయు లావుఁ జూపుటయుఁ జేడ్పడి రాప్రతివీరు లందఱున్. 230

వ. సేనయు నొక్కుమ్మడి నద్దిక్కు దఱిమినం గని కృష్ణార్జునులు నిజసైన్యంబు సమ
స్తంబు నేకముఖంబు సేసి మార్కొని రాసమయంబునఁ గిరీటి కృపకృతవర్మ
లను సహదేవుండు సౌబలుని ద్రౌపదేయులు గొందఱు రాజులను శిఖండి యశ్వ

1 శితశరములఁ, గడిమి సాత్యకి.

త్థామను భీమసేనుండు సుయోధనునిఁ దాఁకఁ బొండవాగ్రజుండు దనకు నకు
లుండు బాసట గా శల్యు నిలువరించెఁ దక్కుసుం గలయోధులుం దక్కటి
సైనికులుం దలపడి క్రమంబున నెల్లబలంబులును గలయం బెరసె నిట్లు నూ
ల్కొని యంతకంతకు రణంబు సమ్మర్దదారుణం బయ్యె న త్తఱి నమ్మద్రపతి
రౌద్రంబు రూపు దాల్చిన తెఱంగునం బొంగి పాంచాలయాదవాదిరథికవరుల
కును బొండుకుమారులకును వారింపఁ గొలఁది గాక రథచిత్రగతుల మెఱయ
నెక్కడఁ జూచినం దాన యై నానావిధవిశిఖవితానంబుల నంబరభాగంబు సం
పిహితంబుసేసిన మధ్యందినగతం బయ్యును మార్తాండబింబంబు దోఁపక
యుండె నట్టియెడ. 231

సీ. కరులఁ ద్రుంచెడువేళ గిరులఁ దున్మాడుసం
క్రందనుఁ గైవడి గానవచ్చు
నరదములో దెరలించునప్పుడు పఱి మొగుల్
విరియించుబలుగాడ్పువిధము మెఱయు
హయములఁ జెండాడ నరుగుచోట్లను లేళ్ల
గమిఁ గిట్టుకోల్పులికరణి యొలయు
భటులకు నరుగుచోఁ బసలేనిపెనుఁ గాన
దరికొనుచిచ్చుచందంబు గలుగుఁ

తే. గసి మసంగినయంతకుకరణి యంత్య
కాలరుద్రునిదర్ప మకాండమృత్యు
ముఖము నుగ్రభావము దోఁచుమొనయు వీర
సమితిఁ దెగటార్చునప్పు డాశల్యునందు. 232

వ. ఇట్లు విజృంభించి యత్యద్భుతవిక్రమంబున నుల్లసిల్లునమ్మద్రమహీపతి నుభయ
సైన్యంబులజనంబులు ప్రశంసించి రంత కంతకు నగ్గలం బగునగ్గలికఁ జెలంగి
యతండు భల్లాదికాండపరంపరలు పటురయంబునఁ బరఁగించుపరమాభీల
భంగికి మోహటించి ధర్మజుమోహారంబు దెరలి మరలి పఱవం దొడంగిన
నన్నరవరుం డదల్చి కరతలం బొత్తి నిలునిలు మని నివారింప నిలువ దయ్యె
నయ్యుధిష్ఠిరుండు పౌరుషంబు పెంపునఁ దెంపు సేసి మామా యని వే రెలుం
గెత్తి యాశల్యుని దాఁకి దర్పంబు సూపినం జూచి మగుడ నిగిడి సేన పోరికిం
బురికొనియె నప్పుడు పాండవాగ్రజుండు దమ్ములను దొరలను దనపాలికిఁ బిలు
వం బంచి వారలతో ని ట్లనియె. 233

చ. అమరనదీసుతాదు లగునక్కడివీరుల మీర లందఱుం
గ్రమమునఁ బిల్కమార్చి భుజగర్వము సూపితి రేను శత్రుసై
న్యమథనకల్యశల్యుఁ దెగటార్చెద నా కిది కృత్య మీసము
ద్యమ మనివార్య మై నెగడునట్టితెఱంగు వినుండు చెప్పెదన్. 234

వ. నాతేరికి నకులుఁడును సాత్యకియు వలపటను సహదేవుండును ధృష్టద్యుమ్నుండును డాపటను గావలి యై రావలయు వెనుకం గదిసి వివ్వచ్చుండును ముందటి కెలన మొనసి వడముడియును నడచునది యింత యేమిటి కన వలదు నన్నొండె నతం డతని నొండె నేను సమయించుట యవశ్యంబు[1]ను గలుగం జూచితి నిట్లు తెంపు చేసి యమ్మద్రపతి మార్కొనునాకు దుర్దమప్రయత్నంబు కర్తవ్యంబు కృపకృతవర్మాశ్వత్థామసౌబలసుయోధను లయోధముఖ్యు రణిం పం జేయుపరాక్రమంబునకు మీరు ప్రతివిక్రమం బొచరించుచుండ నుదీర్ణం బగుమదీయబాహుపాటవంబున నమ్మేటిమగని గీటడఁగించువాఁడ నని పలికిన నారథికవరులును దక్కునుగలవార లమ్మానవపతివూనికి నగ్గించి యతనిరథంబు సవిశేషకల్పితంబు నేసి యతండు సెప్పినతెఱంగున సన్నద్ధు లై సముద్ధతిం దేజరిల్లుటయుఁ దత్సైన్యం బుత్సాహదీప్తం బై కడంగినఁ గరిఘంటారవంబు లును రథనేమినిస్వనంబులును దురంగకింకిణీక్వణనంబులును సుభటసింహనాదం బులును నిస్సాణాదితూర్యనినదంబులును చెరసి యంబరంబు పిక్కటిల్లఁ జేసె నివ్విధంబున యుధిష్ఠిరుం డుద్భటుం డై యురవడించిన. 235

శల్యధర్మనందనులద్వంద్వయుద్ధము.

క. కురువిభుఁడు దనదు[2]మొనలకు, బరపస మొప్పంగ మద్రపతి మును శౌర్యో
ద్ధురుఁ డయి కడఁగ నడరి య, వ్వరూథినిం డాఁకె ధరణి వడవడ వడఁకన్. 236

వ అట్టియెడ. 237

క ఫలులు దలపడినయబ్బును, బలఘను దోఁపంగ మద్రపతిధర్మసుతుల్
తలపడి యొండొరులపై, నలఘుప్రదరములు వఱపి రధికరయమునన్. 238

వ. వారి నాలోకించి యుభయసైన్యంబులు విజృంభించి సంరంభంబునం గలయం బెరసినఁ గ్రంచుకయ్యం బయ్యె నందు. 239

ఉ. నీతనయుండు సింహకమనీయతరం బగుభీమునుల్లస
త్కేతన మర్ధచంద్రశరతీవ్రహతిన్ మణికింకిణీనినా
దాతిశయంబుతోడఁ బడునట్లుగ నేసి శరాసనంబు బల్
వాతిశరంబునం దునిమె వారివరూథిని యే పడంగఁగన్. 240

చ. అతఁడు ప్రదీప్తకోపముఖుఁ డై పటుశక్తి సురంబు వైచినం
బతి యరదంబుపైఁ బడియె బల్వగుమూర్ఛ మునింగి యప్పు డా
యతధను వెత్తి సూతుతల యక్కురుఘుస్మరుఁ డేసె డొల్ల వే
గతొలఁగ నీడ్చెఁ దేరు దురగంబులు మూఁక గలంగి సోం పఱన్. 241

క. కని యశ్వత్థామయుఁ గృపుఁడును గృతవర్మఁడును నెక్కుడుబరవసమునన్
మననేనకుఁ దలమిగిలిన, మసుజేశ్వర కవిసెఁ గ్రీడి మద మెలరారన్. 242

---

1 విచారించితి. 2 మొనకును, బరవస మొసఁగంగ.

క. అమ్ముఖమున సమరము రౌ,ద్రమ్ము పెనిచె మద్రవిభునిఁ దలకడచి యసీ
కమ్ము బహ్వలాస్త్రశస్త్రచ,యమ్ముల ధర్మజునిఁ బొదివె నత్యుగ్రము గన్. 243

వ పొదివిన నయ్యధిష్ఠిరుండు 244

చ. అరదము చిత్రసంచరణ మక్కఁజ మై విలసిల్లఁ దేరులుం
గరులును ఘోటకంబులును గాల్బలముం దనచేతఁ గూలఁగాఁ
బొరలఁగ మేదినిం దునియ ప్రోవులు గా రుధిరంపురొంపి బ్రుం
గ రణవిహారమున్ జలిపెఁ గౌరవనాథ యనేకభంగులన్. 245

క. నరులు [1]మృదు వితఁ డనంగాఁ, బరఁగుయుధిష్ఠిరుఁడు శత్రుబలముల కతిని
ష్ఠురుఁ [2]డయ్యె నపుడు సుర ల,చ్చెరు వందిరి చూచి ద్రోణశిక్షఁ బొగడుచున్.

క. మునుము బయ లైన నలిఁ బే,ర్చినయమ్మను జేంద్రమిాఁద శితవిశిఖము లే
ఘన నిగిడించుచు శల్యుఁడు, దనరుభుజాబలముతోడఁ దతిమెం బెలుచన్ 247

క. అవ్వీరునివాలంపఱ, క్రొవ్వు నడఁచి తనదునంపకోల లడరఁగా
నవ్వసుధాధిపుఁ [3]డల్లని, న వ్వొలయఁగ మాఱుకొనె ఘృణారహితుం డై.

వ. ఇవ్విధంబున మార్కొని ధర్మజమద్రపతులు నిజశంఖంబులు పూరించిరి భేరీ ప్రముఖతూర్యస్వనంబులు నింగి వొంగారఁజెలంగె నయ్యిరువురు నొండొరువు లపైఁ జండకాండపరంపరలు వరఁగించి తనువులనెత్తురు లురిలించి పూచినబూ రువులపొలుపు దాల్చి రట్టియెడఁ గనుంగొనుజనంబులు. 249

చ. వెరవును లావుఁ జేవయును వీరల కారయ నొక్కరూప దు
స్తరభుజశక్తి ధర్మజుఁడు శల్యునిరూ పడఁగించి యివ్వసుం
ధర గొను నొక్కొ నేఁ డితనిఁ దా సమయించి సమస్తమేదినీ
శ్వరుఁడు గఁ జేయ నోపు నొకొ శల్యుఁడు గౌరవరాజనందనున్. 250

వ అని సందేహాడోలాయమానమానసు లై రప్పుడు. 251

తే. మద్రపతి ధర్మజునివిల్లు రౌద్ర మెసఁగఁ
ద్రుంచి నూఱమ్ము లేసి యుద్ధురతఁ బేర్చి
నతఁడు వేఱొక్కధను వెత్తి యతనిధనువుఁ
దునిమి వెస నేసె మున్నూఱు తూపు లధిప. 252

విరథుఁ డయినశల్యుని నశ్వత్థామ దనరథముపై నిడుకొని పోవుట.

ఉ. తోడనె తేరివాహములఁ ద్రుంచి మదంబున సూతుప్రాణముల్
క్రీడయపోలె బుచ్చికొని కేతువుఁ గూల్చిన సేన విచ్చేఁ జే
యాడక యున్నశల్యుని రయంబున నాత్మరథస్థుఁ జేసి వె
న్నీడునఁ బొంద కుండఁ దొలఁగించెను ద్రోణసుతుండు భూవరా. 253

వ. ఇట్లు శల్యుండు సమరవైకల్యంబు నొందుటయు ధర్మనందనుం డార్చి పేర్చి

---

1 మృదుఁ డితఁడు. 2 డని సుర లచ్చెరువం, దిరి ద్రోణనిశిక్ష సన్నుతించుచు నధిపా.
3 డెల్లని, నవ్వా.

తద్బలంబుఁ దఱిమె నంత నమ్మద్రపతి యొండురథంబు గల్పించుకొని కడంగి యాశాంతేయాగ్రజుపైఁ గంకపత్త్రంబులు నిగిడించుచు నిగిడినం గని యద్దెసఁ జేయఁ గలసైనికోత్తములు సరభసంబున నయ్యోధవరు నెదుర్కొని రప్పు డతండు సాత్యకిఁ బదిసాయకంబులను భీమసేననకులసహదేవుల శరత్రయంబులను స్రుక్కించి యొక్కఁడుమదంబునం బొదలినయంగంబులతో నలిరేఁగి మఱియు నప్పుడు పొగడం దగి యుండె నాకర్ణింపుము. 254

సీ. కమలాకరము లీలఁ గలఁచి యాడెడుగంధదంతావళము సముద్దండతయును
దరమిడి మృగసమూత్కరము ఘోరంబు గా వధియించుకంఠీరవంబునేపు
నీరసారణ్యంబు నిర్భరాటోపతఁ గాల్చుదావాగ్ని యుగ్రక్రమంబు
ప్రకటవిక్రాంతిఁ బురత్రయంబును సమయించుఫాలాక్షుని యేడ్డెఱయును
ఆ. [1]బోల్పఁ బట్టు లయ్యె భుజగర్వశౌర్యప్ర, తాపదుర్దమప్రకోపములకు
మద్రవిభుఁడు గోలుమనఁగి శాత్రవసైన్య, హనన కేళి సలుపునవసరమున. 255

వ. ధర్మనందనుం దల మిగిలినచతురంగంబుల నివ్విధంబున వినిహితంబులు సేసి యమ్మహీపతిపైఁ గవిసినం గని కవలును శైనేయుండును భీమసేనుండును దోడ నడువ నతం డమ్మేటిమగని మారొక్కని పటుమార్గణంబు లురంబున నించి నొంచె నప్పుడు కురువిభుండు వసుప మనసైనికులు దల మిగిలి శల్యునికిఁ బ్రాపయి యప్పననతనయప్రభృతులతోడఁ బెనంగి రతం డాపాండవాగ్రజు మేనఁ జండకాండసప్తకంబు నినిచిన నజ్జననాథుండు నవనిశితనారాచంబు లవ్వీరునంగంబుల నాటించె నిట్లు దలపడి కోలుపులులపోలికఁ బోరేనుంగుల తెఱంగున బలుసింగంబులచందంబునం బోరి యొండొరుల నొప్పించి రప్పుడు.

సీ. శల్యుండు బలునారసము పాండవాగ్రజునురమున నాట నత్యుగ్రదీప్త
ఘోరనారాచ మాకుంతీసుతుం డేయ నతఁడు మార్చిల్లిన నలరె [2]నధిపుఁ
డమ్మద్రపతి తేఱి యలుకఁ గెంపారెడుకనుఁగవతోఁ జండకాండ మొకట
నయ్యుధిష్ఠిరు నొంప నాతండు పసిఁడిమై మఱు వాఱుతూపుల నటకి వైచి
తే. వాలురమ్ములు దొమ్మిది వక్షమున ని
గుడ్పఁ నయ్యోధవరుఁ డతిక్రూరభల్ల
యుగళఖండితచాపుఁ జేయుడును నొండు
ధనువు గొని యవ్విభుండు దత్తనువు సించె. 257

క. బాసట యై భీముఁడు పె, ల్లేసెను మద్రపతి నాతఁ డిరువురతోడం
జేసెం గయ్యము గృపును,ద్భాసితవిక్రమముతోడుపాటు గలుగఁగన్. 258

వ. అట్టియెడఁ గంకటాంతరంబు ధరియించి కడంగి. 259

ఆ. మద్రవిభుఁడు ధర్మమారుతసుతుల మై, మఱువు లుఱుక నటకి మార్గణములు

---

1 బోల్పఁ బట్టుగాఁగ. 2 నధిప, యమ్మద్ర.

దొమ్మిదింట రెంటఁ దూఁటులు నేసె దో,ర్దండములు ప్రదీప్తదర్పుఁ డగుచు.

క. ఆలో ధర్మజుసారథిఁ, గూలఁగఁ గృపుఁ డేయ మద్రకుంజరుఁడు భుజా
లీల మెఱయంగ హయము, ల్నాలుగు నొకవ్రేల్మిడిని నిలం బడవైచెన్. 261

వ. ఇవ్విధంబున విరథుం డై యమ్మహీకాంతుం డంతర్గతంబున. 262

క. గెలువుము శల్యుని నీ వని, పలికి ముకుందుండు నన్నుఁ బనిచినవాఁ డ
ప్పలుకులకు నసత్యత్వము, గలుగఁగ నేర్చు నొకొ దైవఘటనబలమునన్. 263

వ. అని శంకించియుఁ గొంకుపోవక యజ్జగన్నాథువచనంబునకు నన్యథాత్వం బేల
గలుగునని యుద్దేవునిం దలంచి యామాట యమోఘంబు గావలయు నని ప్రా
ర్థించి వెండియు. 264

చ. స్ఫురితషడర్ధ నేత్రునిఁ ద్రిశూలసముజ్జ్వలు నిర్గుణాఖ్య గుణా
దరసముపాత్తమూర్తిఁ గలితప్రభవస్థితిసంహృతిక్రియా
నిరతివివర్తితత్రిభవనీమహనీయుని [1]దైత్యమర్ది న
ప్పురుషవరుం జతుర్ముఖు విభుత్వమహోన్నతు నాశ్రయించెదన్. 265

తే. భండనమునేయునరుణగ్రభంగమునఁ బ్రచండశూలోగ్రహస్తుఁడై శత్రుకోటి
గీటడంచుచు నేఁ జూడఁ గేలి సలుపు, దేవు జయసిద్ధికై సన్నుతింతు భక్తి. 266

వ. అనుచుఁ బురుషోత్తమునిఁ జిత్తమున నిలిపి యున్నతం బైనపూర్వకాయంబు
తో మందప్రకారంబున మార్గణంబు లమ్మద్రపతిదెస నిగిడింప నతఁడు బెండు
వడుట గాఁ దలంచి తటేమి యటేమిశరంబులు గురియుటయు నప్పుడు.267

చ. పవనసుతుండు విల్ నఱికి బాణయుగంబున మేను నొంచి శా
త్రవులు దలంక నార్తికురథ్యములఁ ధరిఁ గూల్చి సూతుకఁ
దవిదళనం బొనర్చి ప్రకటస్ఫురణంబునఁ గంకటంబు భ
ల్లవితతి ఘోరసంహతి నిలం బడ నేసె రయం బెలర్పఁగన్. 268

వ. ఇవ్విధంబున. 269

క. విభుండు నచాపుఁడు వ,స్త్రరహితగాత్రుండు నైన మద్రవిభుఁడు భా
సురఖడ్గచర్మశోభిత,కరుఁ డై తేరు డిగి కన్నుఁగవఁ గెంపారన్. 270

మ జముచందంబున నేచి ధర్మసుతుపై సంరంభదుర్దాంతద
ర్పమునఁ వే కవియంగఁ జండబలదుర్వారుండు భీముండు ద్రుం
చె మదం బారఁగ వాలునుఁ బలకయుఁ శీఘ్రత్వసందీప్తుఁ డై
తమది క్కారులుఁ దూర్యనాదములు నత్యంతంబు శోభిల్లఁగన్. 271

వ. అమ్మద్రపతి నేర్పును జేవయుం గలపరిజనంబులు చేర్వఁ గంకటగదాదండం
బులు ధరియించి యుధిష్ఠిరుమీఁద సురవడి నడరె నప్పు డప్పాండవాగ్ర
జునకు బాసట యై సాత్యకిధృష్టద్యుమ్న శిఖండిద్రౌపదేయమాద్రేయు లేయు

---

1 దైత్యమర్దనుం, పురుషవరుం.

సాయకంబులు సరకుగొనక గదం జిత్రంబు గా జడియుచు నడముడివిక్రమం
బునఁ దవులంబడక నిగిడె నశ్వసూతరహితం బగురథంబుపై నున్నయన్న
రేంద్రుండు తనదెసకు సింహచ-క్రిమణత్వసుందరుం డై పచ్చునవ్వీరు నాలో
కించి సక్రోధం బైనయవష్టంభంబున ద్దీపితుం డై. 272

క. ఇతని సమయింప నయ్య,చ్యుతుఁడు ననుం బనిచె నాకు నొనరించినపా
లితఁ డని తలంచి మొగ ము,గ్రత నొందఁగ శక్తిమీఁదఁ గనుదోయెలయన్. 274

వ. హృషీకేశు నుద్దేశించి. 274

ఉ. నీ దెస నాదుచిత్తమున నెక్కొనియుండెడుభక్తి భద్రసం
పాదిని గావు టచ్చెరువె భక్తజనాభిమతప్రదానవి
ద్యాదయితత్వ మేర్పడ జయం బొడఁగూర్పుము దేవ సంశ్రితాం
హోదళనంబు నీకు వ్రత ముల్లము నాపయి నిల్పు మిత్తఱిన్. 275

వ. అని హృదయంబునఁ బ్రార్థించి యప్పార్థివోత్తముండు. 276

ఉ. అచ్చపుభక్తికిఁ మదిఁ బ్రియంబున నొందినఫాలలోచనుం
డిచ్చినప్రీతియోగమున నెక్కుడుభక్తియు నావహిల్లఁగా
నిచ్చలు గంధపుష్పముల నిష్ఠ మెయిం బరిశోభితార్చనం
బిచ్చుచుఁ దాను గొల్వ నుతి కెక్కినయమ్మహనీయశక్తికిన్. 277

మ. ప్రణతుం డై రభసోదయాభినవదర్పస్ఫూర్తి [1]శోభిల్లుచు
న్మణిదండద్యుతిమంజరీస్ఫురణము న్సంశోభిఘంటాపటు
క్వణనంబుల్ రిపుసైనికప్రకరదృక్కర్ణవ్యథం జేయ భీ
షణరేఖం [2]బగుదానిఁ బుచ్చుకొని చంచన్మృష్టిదృష్ట్యుద్ధతిన్. 278

వ. అభిగామభీమాకారుం డై. 279

తే. నెరయుకినుకఁ బెన్వెడఁద యై నిప్పు లురులు
కన్నులఁగవ శల్యుఁ జూచిన నున్న యునికి
నతఁడు నీఱు గాకుండుట యరిది యయ్యె
మాకుఁ జూడంగ నప్పుడు మనుజనాథ. 230

వ. ఇట్లు రౌద్రోద్రేకంబునఁ బురత్రయదాహదోహళి యగుశూలాయుధుల్లీల
దోఁప దుర్నిరీక్షుం డై. 281

ఉ. ఘోరతరప్రకాశ మగుకుంచితభీషణవిలాస మొప్ప వి
స్తారము వింత యౌనురము సాంతరంబుగఁ జూచి వజ్రధా
రారుచిసన్నిభప్రచురరశ్మిలు పర్వఁగ బిట్టు వైచె న
ద్దారుణశక్తి నవ్విభుఁ డుదాత్తసమిత్కృతికల్యు శల్యునిన్. 282

తే. అట్లు పాండుభూపాలకు నగ్రసుతుఁడు, మద్రనాథుని వైచినరౌద్ర మెసఁగఁ

1 శోభిల్లుచు, స్ఫణిరత్నద్యుతిమంజరీస్ఫురణముల్. 2 బగుపాణిఁ.

గంకటముదూఁశే వఱుంబు గడచి వెన్ను, వెడలిచని యమ్మహాశ క్తిపుడమిఁ జొ చ్చె

ధర్మరాజు శక్తి ప్రయోగించి శల్యునిం జంపుట.

వ. ఇట్లు శ క్తి చెడిదంపుటురవడి నుచ్చిపోయిన. 284

చ. ఋతమున ముక్కునం జెవులఁ గన్నుల నొల్కెడురక్త మంగ మా
ప్లుతముగఁ జేయఁగా నతఁడు బోరగిలం బడియొక్క ధరం గర
ద్వితయము సాఁచి ధర్మజునిపిక్కు శిరంబుగ వజ్రదారుణా
హతిఁ బడు భూరిభూధరమహా త్తరశృంగముభంగి భూవరా. 285

ఆ. భూమిమీఁద నిట్లు బోరగిలం బడి, మద్రనాథుఁ డొ ప్పె మానవేంద్ర
లేమయురమునందు లీలమై వ్రాలిన, ప్రాణనాథుఁ 1బోల్పఁ బట్టు గాఁగ. 286

ఆ. ధర్మసంగరమున ధర్మజుచేఁ జచ్చి, పోలిచెఁ జూడ మద్రభూవిభుండు
విధియుతంబు గాఁగ వేలిచి విడిచిన, నాఱే యున్న యగ్ని ననుకరించి. 287

మ. కని శల్యానుజుఁ డేచి ధర్మసుతు నుగ్రస్ఫూర్తి శోభిల్లఁ దాఁ
కిస నాభూపతి చిత్రచాపధరుఁ డై కేళీసమప్రక్రియ
ధనువుం గేతువుఁ ద్రుంచి తోడన సముద్యద్దీప్తభల్లాహతిం
దునిమెం గుండలకాంత మైనశిరముఁ దుర్దాంతదర్పంబునన్. 288

వ. ఇట్లు శల్యుండు సోదరసహితంబు గాఁ బడినఁ బాండవసైన్యంబు జనంబులు వృత్రవధం బొనరించుపాకశాసనుఁ బ్రశంసించుబృందారకు లట్ల ధర్మనందను నభినందించి రమ్మొగ్గరంబునం దూర్యనినదంబులు సింహనాదంబులుఁ జెలంగఁ గలంగి కురుసేన విజృంభించిన బోసీక పొదువ్రం డనుచు సాత్యకి వెను కొనుటయుఁ గనుంగొని కృతవర్మండు మారొ్కనియె నయ్యాదవసింహాల రణంబు దారుణం బయ్యె నందు. 289

సీ. కృతవర్మ సాత్యకి నతిశితశరదశకమున నొంచి తురంగములుశియుబ్బ
నుడిపి విల్దునుముటయును నొండువింట నబ్బలియుఁ డాతనిమేనఁ బదిమెఱుంగు
టమ్ములు వఱపి రథ్యమ్ముల నరదంబు సూతుని నఱకినఁ జూచి కృష్ణుఁడు
దనతేరిపైఁ బెట్టుకొని తోలఁగించె నన్వీరుపోరికి మూఁక వెఱచి పఱచెఁ

తే. గడఁగి వెనుకొన్న పాండవోత్కరమునొకఁడ,నిలుపరించెనుద్దండుఁడై నీతనూజు
డంత వేఱొక్కతే రెక్కి యరుగుదెంచి, తాఁకె హార్దిక్యుఁ డరిసేన తల్లడిల్ల.

వ. ఇ ట్లెదిర్చి పేర్చినయలుకఁ బొండవాగ్రజుండు కృతవర్మనిహోటకంబులను గీ టడంగించినఁ గురునందనుం డాహృదికనందనుని నిజస్యందనంబున నిడుకొని యవ్వలికిం గొనిపోయె నప్పుడు కృపాచార్యుండు గదిసిన నయ్యధిష్ఠిరుం డాఱు మ్ము లెమ్ములం గీలింప నతండు పదాఱుతూపుల నాభూపాలునిఁ దదీయతురంగం బుల నేసె నాసమయంబున. 291

---

1 దలఁపఁ. 2 యుబ్బు, దంచి విల్ వెనఁ ద్రుంచుటయుం.

తే. భద్రకరి నెక్కి చామరప్రకరవీజ
నములు ధవళాతపత్రవిభ్రమసమృద్ధి
యతిశయిల్ల సైన్యోత్సాహ మావహిల్లఁ
బొలిచె నెంతయు భవదీయపుత్రుఁ డధిప. 292

శల్యుచుట్టంబు లొక్క-పెట్ట ధర్మరాజు జుట్టు ముట్టుట.

ఉ. అమ్మను జేంద్రుముందటికి నార్పులతోఁ జనుచెంచి శల్యుచు
ట్టమ్ములు సత్వరమ్ముగఁ గడంగి యనేకులు వీరమోధు లు
గ్రమ్ముగ వీఁకఁ దేరులు పొగడ్తకు నెక్కఁగ దీప్త మైనకో
పమ్మున నేచి పాండవులపై నడరం గని పేరెలుంగునన్. 293

వ. అన్నరనాథుండు. 294

తే. మీర లేర్పడ వడిఁదలమిగిలిచనఁగ, వలదు నామ్రోల బలుపారి నిలువుఁడనియె
వారు నిలువక పాండవబలము చేర, దఱుగఁ జొచ్చి యుధిష్ఠిరుఁ దాఁకి రధిప.

వ. ఇట్లు చలంబున నవ్విభుం దలపడి వివిధాస్త్రంబుల నొప్పించినఁ గవ్వడియును
వడముడియుఁ గవలును ద్రౌపదికొడుకు లేవురును గోవిందతమ్ముండును ధృష్ట
ద్యుమ్నుండును శిఖండియును జండరయంబున నుద్దండచతురంగసమేతు లై
యారథికులఁ బొదువుటయును వారు వీరోద్రేకంబున సైన్యసాగరంబున
నున్మదమకరప్రకరంబులవిధంబున విహరించి రట్లు పాండవసేనాసంక్షోభ
సంపాదు లగునాజోదులయాటోపంబు విలోకించి గాంధారపతి గాంధా
రేయునాలోకించి. 296

తే. మద్రవిభువారినమ్మెయిమార్తురాఁగి,కొనఁగ మనకు నుపేక్షింపఁజనునె యనుడు
నతఁడు నామాట వినక వారరిగి రేమి, సేయువారము చెప్పు మాచిత్య మనియె

వ. అని నన్ను నాపరివారంబును రక్షింపను దగ వెఱంగింపను నర్హుండ వీవ
కావె యనుమాట లాడిన నతండు ప్రీతుం డై బలపరిపాలనంబును గర్జంబు
సెప్పుటయును దనపనిఁగా మనంబునం బూని యవి దోఁచునట్టియుచితవచనం
బుల నవ్వసుమతీపతికిఁ బ్రియం బొపాదించి. 298

చ. వినుము నరేంద్ర సైనికులు విక్రమలీల నరాతిసేన సొ
చ్చినఁ బతి గావ కున్న నుపజీవులు మెత్తురె యన్నఁ గాతుఁ గా
కని బహుతూర్యనాదములు నార్పులునుం జెలఁగంగఁ ద్రోచి య
జ్జనపతి వీఁకమై నడరె సైన్యయుతంబుగ సత్వరంబుగన్. 299

క. అంత ధనంజయకిమ్మీ,రాంతకముఖమోధవరమహాస్త్రప్రకరం
బంతకుకడ కనిచెఁ బరి, శ్రాంతం బగుమద్రనాథురథికచయంబున్. 300

వ. ఇవ్విధంబున. 301

మ. అరులం గీ టడఁగించి పాండుసుతసైన్యం బుబ్బి పైఁ గ్రమ్మినం
గురుభూనాయకుసేన నొచ్చి కలయం గూలెఁ ధరఁ గుంపు లై
తిరుగం బాఱఁగఁ జొచ్చె విచ్చె మరలఁ దిగ్భ్రాంతి వాటిల్ల స
త్వరతఁ నల్లడఁ బాతె నవ్విభుఁడు గర్వం బేది వెల్వెల్లఁగన్. 302

క. మనవారి కపుడు భీష్ముని, చనుటయుఁ గోదండగురునిసమయుటయును గ
ర్ణునిపాలియుటయును గ్రొత్తై,మనమున [1]వెనుఁబాటు గదిరె మనుజాధీశా.303

వ. అప్పు డద్దిక్కుజనంబులు. 304

చ. ధరణికి నింక నాయకుఁడు [2]ధర్మతనూజుఁడు నేఁ డవశ్యముం
గురుపతి గూలు నెవ్వగలకుం గుదు రయ్యెడు నాంబికేయుఁ డు
ద్ధురు లగుపాండునందనుల దుర్దమభంగి యెఱింగి ధర్మత
త్పరులకు గెల్పు బ్రాఁతె హరిభక్తులఁ బొందవె భూరిసంపదల్. 305

వ. అని రట్టియెడ నీకొడుకు నిజసారథిం జూచి ,మనబలం బాహవంబున కోహ
టించి పాతెడు నిత్తఱి నేను బరవసంబు సేసినఁ గాని నిలువ దవ్విధంబునకు
రథంబనువై యుండఁ జేసి చేరఁ దెమ్మనిన వాఁ డట్ల చేయ నతం డేనుంగు
డిగ్గి రథంబెక్కి యెక్కుడుమగఁటిమిం బొంగునంగంబులతో సైనికుల కడ్డంబు
సని యెలుం గెత్తి. 306

ఉ. ఎక్కడఁ బోవ వచ్చు గిరు లేనియుఁ గాననభూము లైనఁ దో
నెక్కియుఁ జొచ్చియుం బగతు రేడ్తెఱఁ గిట్టి చలంబునం దలల్
ద్రొక్కక తిక్క రట్లయిన దుర్గతి వాటిలుఁ బోక నిల్చి పే
రుక్కునఁ బోరినఁ సుగతి [3]యొండెను సంపద యొండెఁ జొప్పడున్. 307

వ. అట్లుం గాక. 308

క. పాండవబల మల్పం బై, యుండం గృష్ణుఁడు ధనంజయుండును డప్పిం
బెండువడఁగఁ గని మనకును, గం డడఁగఁగ నేల గెలుపు గైకొన వచ్చున్.

వ. అని పలికి కరతలం బెత్తి నిలు నిలు మనిన నబ్బలం బతని నగ్గించుచు మరలె
నమ్మేటిమగండు ముంగలి యయి నిలిచి పొంగారం గవియుకొంతేయసేనా
సముద్రంబునకుఁ జెలియలికట్ట యయ్యె నయ్యవసరంబునందు మునుకొని
వడి దఱుముపడముడిం బొదివి మనపదాతిప్రకరంబు దర్పంబున నార్పులు
బొబ్బలుం జెలంగ బహువిధశస్త్రాస్త్రంబులు వరఁగించినం బెరిఁగినమదాతి
రేకంబున గదాదండంబు ధరియించి ఘోరాకారుం డగుచుఁ దేరు డిగ్గి
పేరడవిఁ గూల్చుపెనుగాలికైవడి నతం డేకవింశతిసహస్రసంఖ్యసుభటుల నేల
పాలు సేసె నప్పుడు. 310

క. కరిహయరథబృందం బు,ద్ధురత నడరెఁ బాండునృపసుతులమూకలపై

---

1 వెనుఁబాటు. 2 ధర్మసుతుం డగు నేఁ. 3 యొండె జయంబును గొండెఁ.

నరుఁ డబ్బలంబునకు నిష్ఠురగాండివము క్తశరపటుత్వము సూపెన్. 311

క. నకులసహదేవులును సా,త్యకియును రభసమున వాలురమ్ములు నిగుడ్
శకునిపయిఁ గవిసి రతఁడును, బ్రకటస్ఫురణంబునం దిరం బై పోరెన్. 312

చ. సమదగజాధిరూఢుఁ డయి సాల్వుఁడు పాండవసేనఁ జొచ్చి ఘో
టములఁ గలంచుచుఁ గజఘటల్ విరియించుచుఁ గాల్బలంబుఁ జి
త్రముగ వధించుచుఁ రథకదంబములఁ సమయించుచున్ మహో
గ్రముగఁ జరించువిస్ఫురణఁ గన్గొని కోపసముద్భటాకృతిన్. 313

ధృష్టద్యుమ్నుఁ సాత్యకులచేత సాల్వుఁ డేనుంగుతోడఁ బీనుంగై పడుట.

వ. ధృష్టద్యుమ్నుం డెదురొక్కినఁ నతనిఁ ద్రొక్కించువాఁ డై యవ్వీరుండు వార
ణపతిఁ 1గొల్పిన నతండు. 314

మ. పటునారాచచయంబు కుంభయుగళీభాగంబునఁ బెట్టు నా
టుటయుం గ్రొ వ్వఱి పాఱె నగ్గజము సాటోపంబుగాఁ గ్రమ్మఱిం
చుటకుఁ సాల్వుని మెచ్చెఁ గన్గొనుజనస్తోమంబు కోపోద్గమో
ద్భటవేగంబున వచ్చి పట్టె నది యాపాంచాలుతే రుగ్ర మై. 315

క. ఆతఁడు గద చేతం గొని, భీతి గదురుమనముతోడఁ బృథ్వికి దాఁటన్
సూతాశ్వసమేతంబుగ, నాతే రయ్యేనుఁ గెత్తె నాకసమునకున్. 316

ఆ. ఎత్తి త్రిప్పి యాఁడి యిలతోడ వ్రేసి పా,దములఁ జదుపఁ జూచి దారుణాస్త్ర
తతులు నిగుడఁ బవనతనయశిఖండిసా,త్యకులు సాల్వు దాఁకి రతిరయమున.

క. అతఁ డందఱి బాణంబులు, వితథంబులు సేసి యస్త్రవిద్యాపారీ
ణత సూపె నవ్విధం బ,ద్భుతము 2నినిచె గగనచరతతులచిత్తములన్. 318

వ. అప్పుడు. 319

తే 3అజ్జపాటించి మదివెఱ యుజ్జగించి,రయము మెఱయ నప్పాంచాలరాజసుతుఁడు
గదిసి యెగసి కుంభస్థలిగదఁ బగుల్చ, గొండ గూలిన ట్లక్కఱి గూలె నధిప.

క. ఆలోనన శినివరుఁడు వి,శాలాస్యప్రదరనిహతి సాల్వునిశిర మా
భీలముగఁ ద్రుంప నాతఁడు, గూలిన మనమూఁక విచ్చెఁ గురువంశనిధీ. 321

ఉ. వాలి యెలుంగు సూపి కృతవర్మఁడు సైన్యము నిల్పరించి యు
న్మీలితవిక్రముం డగుడు మేమెయి నాతనిఁ దాఁకె నస్త్రవి
చ్ఛాలసితుండు సాత్యకి యుదగ్రత వారలు పోర వారిదో
ర్లీలలు సూచి రోటువడి రెండుబలంబులయోధవీరులున్. 322

వ. ఇట్లు వెనంగు చుండి. 323

క. కృతవర్మ నొంచె నెనిమిది, శితశరముల శినివరుండు శినివరుచాపం
బతఁడు దునిమె బలువిలుగొని, యతనిహయంబులను సూతు నాతఁడుగూల్చెన్.

---

1 డీకొలిపిన నతండు. 2 బెనిచె. 3 లజ్జ...వెఱ ఋజ్జగించి.

మ. విరథుం డై యభిమాన్యుమూలమున నవ్వీరుండు శైనేయు వై
చె రయం బార నతండు భల్లమునఁ ద్రుంచెం బెక్కుతుండంబు లై
తో రుఁగం జూచి విషాది నై నిజరథస్థుం జేసి తద్బాణగో
చరతాదుర్దశ [1]కావృథోద్యముఁ గృపాచార్యుండు దప్పించినన్. 325

క. మనసేన వితీగె నృప నీ, తనయుం డొక్కఁ డుదగ్రతరముగఁ గుంతీ
తనయుల నద్దెసఁ గలయో,ధనికాయముఁ బొదివె బాణధారలఁ బెలుచన్. 326

మ. పతి యిమ్మై సముదీర్ణవిక్రమకళాపారీణుఁ డై విద్విష
చ్చతురంగంబులయందు నొక్కటియు విస్ఫారోల్లసన్మార్గణా
హతికిం దప్పక యుండునట్లుగ సమగ్రాశ్చర్యసంపాదకో
ద్ధతబాహావిభవంబు సూపె సురబృందస్తోత్రపా[2]త్రోర్ధతిన్. 327

వ. అప్పుడు రెండువీర్ల నతనిపాటిమేటిమగలు లే రనుబుద్ధి నాకుం బొడమెఁ బదం
పడి పాండవులును జేయఁగలవారలును నవ్వీరుం బొదివిన నతం డందఱ కన్ని
రూపులై ధర్మసుతుని శతశరంబులను భీమసేను డెబ్బదిసాయకంబులను సహ
దేవుని నైదింటను నకులు నఱువదినాల్గింటను ధృష్టద్యుమ్ను ని ష్టమార్గణం
బులను ద్రౌపదేయుల నైదైదుతూపులను సాత్యకి మూఁడుకాండంబుల
నొప్పించి సహదేవుధనువు దునిమిన నక్కుమారుండు వేఱొక్కవిలు గొని
చలంబున నక్కురువిభుం గదిసినఁ దక్కటిరథికులుం గూడికొని యొక్కొక్క
రుండు పెక్కమ్ములు పైఁ గురియఁ గేలిచందంబున వాని నన్నింటి వారించుచుఁ
ద త్తనువుల శోణితంబు వూరించుచు నాజెట్టిజోదు చెట్టిదుం డై పెనంగ మన
యోధులుం బురికొని యద్దొరల మార్కొనిరి మనసైన్యంబు సైన్యంబు విడిచి
మరలి వారిబలంబులఁ దలపడియె నట్టియెడ. 328

క. భీముఁడు గురుతనయుఁడు ను,ద్దామభుజావీర్యశౌర్యధైర్యములు జన
స్తోమము లగ్గింపఁగ సం,గ్రామ మొనర్చిరి నితాంతగాఢస్ఫూర్తిన్. 329

చ. పరుషపరాక్రమస్ఫురణఁ బొండవమఖ్యనివాజులం జతు
శ్శరహతిఁ గూల్చె సౌబలుఁడు సత్వరుఁ డై సహదేవుఁ డమ్మహీ
శ్వరుఁ దనతేరిమీఁద నిడి సంగరమధ్యము వాసె నాతఁ డొం
డరదముమీఁదికిం జని రయంబున నయ్యరిఁ దాఁకె నుద్ధతిన్. 330

క. శరములఁ బొదివిన నాతఁడు, దిర మై యేయంగ రణము దివిజగరుడఖే
చరసిద్ధప్రకరాద్భుత,కర ప్రకారమున నొప్పెఁ గౌరవనాథా. 331

సీ శకునినందనుఁడును నకులుండు నొండొరులకుఁ జండబాహాబలంబు సూపి
రతులశౌర్యమున సాత్యకికృతవర్మలు పోరిరి విలు ద్రుంచి కౌరవేంద్రుఁ
డేసె ధృష్టద్యుమ్ను నేచి యొండొకవింట నతని నాతఁడు నొంప నక్కజంపుఁ

---

1 కావృథోద్యముఁ. 2 త్రస్థితిన్. 3 మేటివిలుకాఁడు లేఁడని నాకుఁ దోఁచెఁ బధంబడి.

గయ్య మయ్యిరువుర కయ్యె ద్రౌపదిపుత్రు లేవురు పతిఁ గిట్టి యింద్రియములు
తే. బాలశశునిఁ జిక్కువఱచినపగిదిఁ దలరఁ, జెయ నతఁ డీడఁబోవక సాయకములు
పెక్కు రయమున నిగిడించి యక్కుమార,వితతిఁగలఁడుఁ దత్సంగర మతిశయిల్లె.
వ మఱియు ననేకు లనేకులం బొడవి పోరాడ నంతకంతకుఁ బేర్చినయుగ్గలిక మొగ్గ
రంబులు రెండుసు గలయం బెరసినం బేర్చినపెందూళి భానుబింబంబు గప్పి
యప్పుడు దొరుఁగునరతురంగమాతంగరుధిరధారల నడంగిన నధికం బైనసం
గరంబునకుం గడంగిన కౌంతేయులయురపడికి నోహాటించి మన మోహారంబు
దొరలు మరలిన మరల నీక నీకొడుకు పురికొలుపుకొని తఱిమినం గనలి ధర్మ
సుతుండు. 333
తే. మూఁడునారాచములఁ గృపు వాఁడి చెఱచి
వాలి కృతవర్మహయముల నాలుగింటఁ
గూల్చి దనతేరిపై నిడి గురుసుతుండు
దొలఁగఁ గొంపోయె నవ్వీరధుని నృపాల. 334
చ. కురుపతి చూచి చిత్తమునఁ గోపము పెంపెసలార నేడునూ
ఱరదము లాతనిం బొదువునట్లుగఁ బంచిన నొక్కపెట్ట బం
ధురతరవారివాహములు తోయజబాంధవుఁ గప్పుచాడ్పు దో
ప రయముమైఁ గడంగి యవి పైకొని యవ్విభుతోఁ బెనంగఁగన్. 335
క. కనుఁగొని శిఖండిముఖమో,ధనికాయం బడరి యారథప్రకరంబుల్
సునిశితశరప్రకరములఁ, దునుమాడెఁ రౌద్రరసము దొలకాడంగన్. 336
వ. ఆసమయంబున మనదెస నుల్కాపాతశర్కరావర్షాదు లగునుత్పాతంబులు గలి
గె వానికి శంకింపక శకుని గడంగి యోధవరులతో మీరుకోల్తల నేయుండేను
[1]బెడముట్టునఁ దాఁకి ధర్మనందనాదులను సమయించెద నంచు సముద్ధతిం గదిసె
నప్పుడు మద్రేశబలపురస్సరం బైనయమ్మోహారంబు రభసంబునం దఱిమి
పాండవసేనాసంరంభంబున కోర్వక తిరిగిన నాసుబలసూనుండు ప్రబలతురంగ
దశసహస్రంబులతో వేగంబు మెఱయ వైరిసేనవెనుకఁ గిట్టి యేను గలుగ
మీకు భయం బేల యని యక్కోరవసైనికులం బేరుకొని యదల్చి యార్చిన
నాకౌంతేయీవాహిని కలంగిన ధర్మనందనుండు సహదేవు నాలోకించి. 337

శకునిసహదేవు లాశ్వికసహాయం లై ఘోరంబుగాఁ బోరుట.

ఆ. వేగ తాఁకు మైదువేలగుఱ్ఱంబులు, ద్రౌపదీతనూజతతియు నీవు
శకుని నసుడు నతఁడు సంరంభజృంభియై, యట్ల చేయ ఘోరమయ్యెఁ బోరు.
వ. అట్టియెడ. 339
సీ. లీలఁ గట్టియతోడఁ గూలంగ వైచియు డొంకెనపోటులఁ బొంక మడఁచి
పడఁద్రోచియును వాలఁ గడికండములుగ వ్రేసియుఁ గఠారంబులఁ జీరి చెఱచి

1 బెడముట్టునఁ. 2 వాలునఁ గడికండలుగను వ్రేసియుఁ.

గీటడంగించియుఁ గిట్టి యొండొరుఁబట్టికొని మల్లుచందంబు ననికిఁ జొచ్చి
నేలకు వంచియుఁ గేలిమై [1]గళముపై నెక్కియుఁ బెక్కండ్రు రొక్కమొగిన
ఆ. యెక్కుటయు సహించి యుక్కునఁ బెనఁగియు, నుఱక వివిధగతుల నుబ్బిచెలఁగి
బొమ్మలాడినట్లు [2]పోరి యూరావుతు, లధిప నెరయ మెఱసి రందు నిందు 340
వ. మఱియు ననేకప్రకారంబుల భండనంబు సేసిరి పదంపడి యమ్మాద్రీకుమారుని
వీరోద్రేకంబునకు సోహటించి గాంధారీసోదరుం డాఱువేలతురంగంబులతో
డం దిరిగె నతండును ద్రిసహస్రహయశేషసేనాసమేతుం డై యన్నకడ కరిగె
నాసౌబలుండును జుట్టి వచ్చి ధృష్టద్యుమ్ను నిమొనపైఁ బడిన నతండు సైన్య
సముద్దండసంరంభం బెసంగ విక్రమాటోపంబు సూపినయపుడు పంచసహ
స్రత్రిశతహయంబులు వడిన రౌద్రంబు రూపు దాల్చిన ట్లాయుధఖండనాస్థి
భంజనశబ్దశ్రవణంబునను రక్తమాంసమేదోస్థిమస్తిష్కమజ్జాసమ్మేళనదారుణ
రణతలదర్శనంబునను దదీయవిస్రగంధాఘ్రాణంబునను యోధులు వీతచేత
స్కు లై రి తెగినతల యొకచేతను నెత్తుటజొత్తిల్లినకరవాలం బొకకరంబునను
బట్టుకొని యట్టలాడినట్లు పెనంగి యాశకుని హతావశిష్టంబు లైనశతాశ్వం
బులతోడఁ దొలంగి యచ్చటిజనంబులతోఁ గురుపతి యెచ్చట నున్న వాఁ
డనిన వారి ట్లనిరి. 341
ఉ. అల్లదె కంటె పూర్ణశశియట్లు కడుం జెలువొందెఁ జూడఁ బే
రెల్లి రథప్రతాన మదె యేపున సంగరకేలిఁ జాల శో
భిల్లెడు నయ్యెడఁ రిపువిభీషణవిక్రమణప్రకారగా
ఢ్యోల్లసనుండు భూపతిమహోన్నతి నొప్పెడుఁ బొమ్ము చెచ్చెరన్. 342
వ. అనిన విని తల యెత్తి చూచి తత్ప్రదేశంబున కరిగి యద్ధరణీశుం గని యతని
కి ట్లనియె. 343
క. పొలియించితి నే గుట్టం,బులఁ దేరుల కుతీకి యింక భూరిరయమునఁ
బొలియింప వలయుఁ బ్రాణం,బులు డాఁచిన వశమె పాండుపుత్రుల గెలువన్.
వ. రథంబులు గజంబులు దెగినం గాని కాలుబలంబుల సమయించుట పని గా దని
న మ్మాటకు సైనికులు సంతసం బంది బరవసంబు సేయ నమ్మహీనాయకుండు
సముత్సాహదోహలి యై తఱిమిన మూఁకలు కడంక యెలర్పి దర్పస్ఫురితం
బు లగుచు నురవణించినం గని గాండీవి గోవిందున కి ట్లనియె. 345
క. మొనసి చనుదెంచుదుర్యో,ధనసేనాసముదయంబుఁ దఱియ నురవడిం
జననిమ్ము మనరథము నా, సునిశితబాణముల సమయఁ జూచెద దీనిన్. 346

దుర్యోధనుమూర్ఖ్యం బుద్దేశించి కృష్ణార్జునులు సంభాషించుట.

వ. అనుచు నమ్మొన యాలోకించి నిరూపించి. 347
క. పెనఁకువ యొడఁ త్రెవ్వక పదు,నెనిమిదిదివసములు సెల్లె నేఁ బెనఁగంగా

1 దళమునపై. 2 పాలియం నారావుతు.

వనధిం బోలెడుకురుబల, మనఘూ కనుఁగొనఁగ గోప్పదాకృతి యయ్యెన్. 348

ఆ. దైవ మిట్లు గలఁచునే వీరి మదిమది, నుండి ఘోర మైన యుద్ధమునకుఁ
దొడఁగ వలయునట్టితొడరువు కావించి, కొనిరి చీకురాజుకొడుకు లేచి. 349

చ అమరనదీసుతుండు వడినప్పుడు వీరలబుద్ధి సంధికా
ర్యమునకుఁ జొచ్చు నింక నని యాత్మఁ దలంచితి నమ్మహాత్ముఁడు
న్నముచితవాక్యవృత్తిఁ గురునాయకుఁ దేర్పఁగఁ జూచెఁ జిత్తదో
షమహిమ నద్దురాత్ముఁడు ప్రశాంతత నొందఁడ యెన్ని భంగులన్. 350

క. గంగాతనయుఁడు దెగినను, సంగరమున కుత్సహింపఁ జనునే తమకుఁ
బెంగలు లని యప్పుడు దెలి,యంగా నెఱిఁగితి సుయోధనాదులఁ గృష్ణా. 351

ఉ. దంతియుఁ బాను నాజి భగదత్తుఁడు గూలఁగఁ జూచి సింధుభూ
కాంతునిచావు దెల్లముగఁ గన్గొ ని యాతనిఁ గావఁ బూని య
ట్లంతలు రాజు లెల్ల సమయం గని ద్రోణునిపాటు గాంచి యా
పంతయు నాత్మలోనఁ దెలియండు సుయోధనుఁ డెంతమూర్ఖుఁడో. 352

క. తనయనుజు లకట దుశ్శా,సనుఁడును లోనైనవారు సమసినచందం
బును బంధుసహితముఁగఁ గ,ర్ణుని గీటడఁచినవిధంబునుం జూడఁ డొకో. 353

క. అది యెల్ల నేల చెప్పఁగఁ, దుది శల్యునిపాటు గనియుఁ దోఁప దితఁడు బ
ల్లిదుఁ డని ధర్మజుదెసఁ దలఁ, పిది కురుపతి బుద్ధికొలఁది యేటికి వగవన్. 354

క. ద్రోణీరాజ్యార్థము దన,ప్రాణము గలుగంగ నీఁడు రారాజు జగ
త్త్రాణపరాయణకరణధు,రీణుం డగుపాండుసుతగరిష్ఠున కెట్లున్. 355

వ. కావునఁ గొఅంతయును దీర్పవలసియున్న దనిన విష్ణుండు జిష్ణున కి ట్లనియె

ఉ. అక్కడ సంధికిం జనినయప్పుడు నవ్వినదురుండు కృష్ణ నీ
విక్కడ కేల వచ్చితి విహీనవివేకుఁడు [1]దుర్మదాంధ్యముం
దక్కునె సంగరంబ యుచితం బగుకృత్యముగాక యిమ్మెయి
స్తుక్కున నూర్పు గల్గఁ గుజనుండు సుయోధనుఁ డుర్వి యిచ్చునే. 357

వ. అని బోధించె నదియునుం గాక దురోదరుండు జనియించినప్పుడు మును
లిప్పాపాత్ముండు నిఖలక్షత్రియక్షయహేతు వగునని యాదేశించిరి గాదే
యనిన నర్జునుం డతని కి ట్లనియె. 358

తే. అమ్మహాత్ములు సెప్పినయట్ల యయ్యె, నున్న వారలఁ బొలియించి తన్ను విడిచి
కాని విడువండు ధృతరాష్ట్రసూనుఁ డుర్వి, ధర్మసూనున కిది నిశ్చితంబు గృష్ణ.

క. దుర్బల మగునమ్మూఁకను, దోర్బల మెసఁగంగ నిపుడ త్రుంచెద [2]నాదు
ర్నిర్బంధపరుఁడు దన దగు, దౌర్బల్యము గనుచు మదము దక్కి కనుఁగొనన్.

వ. రయంబున రథంబు గడపు మనుడు నుత్తుంగమాతంగమహీరుహాశోభితంబును

---

1 దుర్మదాంధతన్. 2 సేనా, నిర్బంధ.

సాంద్రస్యందనగుల్మగహనంబును బహుశీఘ్రాయకక్రోకీర్ణంబును సముద్భటసుభ
టలక్షాలసితంబును నైనసుయోధనుసేనాకాననంబునందు మాధవమహావా
యువు ధనంజయదారుణానలంబు దరికొల్పిన. 361

క. ఆకృష్ణనర్జు డుజ్జ్వల, భీకరశరజిహ్వ లడరఁ బేర్చిన నధిక
వ్యాకులత నొందె రోదసి, నాకౌకస్సమితి మెచ్చునం బొదలంగన్. 362

వ. ఇట్లు దారుణరణవిహారణంబు సలిపి సవ్యసాచి యాసైన్యంబు నిపతితవిఘటిత
భ్రాంతపలాయితంబు నేసినఁ దెరలక నిలిచి కురుపతి కరతలం బెత్తి నిలు నిలు
మని యెలుంగు సూపిన నది మగుడఁ బురికొని నిగిడి నేమినినదఘంటాక్వణన
కింకిణీనిక్వాణంబులు సెలంగఁ బొండవబలంబుఁ దాఁకిన ధృష్టద్యుమ్న శిఖండి
శతానీకు లమ్యునీకంబు ననేకవిధసాయకనికాయంబులం గప్పి రప్పుడు ధృష్ట
ద్యుమ్నుఁ నగదంబుచక్కటికి సంరంభంబున. 363

ఉ భూపతి మించి యాద్రుపదభూపతనూజనురంబు నిర్భరా
టోపత యుల్లసిల్లఁగఁ బటుప్రదరంబుల నొంప నాతఁ డు
ద్దీపితకోపుఁ డై హరులు ద్రెళ్లఁగ సారథి డొల్ల నేయఁగా
నే పఱి తేరు డిగ్గి యతఁ డెక్కె హయోత్తముఁ గౌరవేశ్వరా. 364

వ. ఎక్కి కొండొక తోలంగి మాతంగఘటలం బురికొల్పిన నవి పురందరనందను
నరదంబుఁ బొదివిన నవ్వీరుండు ఘోరనారాచధారల నవ్వారణంబులపైఁ
గురియం గని గదాహస్తుం డై యరదంబు డిగ్గి యనిలపుత్రుండు గవిసినఁ
దుండంబు లవిసియు దంతంబులు దునిసియుఁ గుంభంబులు వగిలియుఁ
బ్రక్కలు చదిసియు వెన్నులు విఱిగియు నగ్గజంబు లొఱలుచు నెత్తురులు
గ్రక్కుచుఁ దెరలుచు సుడివడుచుండ వెండియుం బైపైనురవణించుకరులంగసుం
గొని ధర్మజనకులసహదేవులును ధృష్టద్యుమ్నాదియోధులు నద్దిక్కు తఱిమి
రట్టియెడ నశ్వత్థామకృతవర్మకృపాచార్యులు దుర్యోధనుఁ దేరిగములలోనం
గానక కలనం బడియెనో యని యనుమానించుచు నచ్చటిమానవపతులం
గురుపతి యెచ్చటనున్న వాఁ డని యడిగినఁ గొందఱు శకునిదెసఁ [1]దొలంగె
ననఁ దక్కటిహా రతని వెదక నేల బ్రదికియుండె నేనియుఁ గనికొందము పాండ
వులమీఁద నుఱికి [2]పొడుతము గాక యనిన విని యట్ల చేయ నారథికత్రయం
బును దదనీకంబును వెడలి సాబలుఁ డున్న చక్కటికిం జనియె నిట్లు దిక్కుమా
లినయఁ మైన చుట్టు ముట్టి. 365

దుర్యోధనాప్రభృతికురుకుమారులు భీమునిచేఁ జచ్చుట.

క. పాంచాలకుమారాదు లు,దంచితభుజబలము మెఱయ నమ్ములవెల్లిఁ
ముంచిరి నిజకరిహారిరథ, సంచయసంరంభ మెసఁగ జగతీనాథా. 366

---

1 గలంగె. | 2 పోట్లాడుదము.

వ. అప్పుడేను ధృష్టద్యుమ్ను నిబారి కొకభంగిఁ దొలంగి తప్పియు నద్దెస నుద్దామ గతి చతుశ్శతస్యందనములతో నడరుసాత్యకిచేతఁ బట్టువడితి నట్టియెడ వడముడి కుంజరప్రకరభంజనవిహారణపారీణతం బేర్చి యార్చినం జూచి నీకొడుకులు దుర్విషహుఁడప్పుదర్శనప్రముఖులు శితవిశిఖంబులు గురియుచుం గవిసి యబ్బలుమగనిం బొదివిన నతండు రథం బెక్కి యొక్కుడుమదంబున భల్లనారా చాదిబాణంబులఁ బ్రాణంబులు గొనినం గనుంగొని హతశేషం బైనభవదీయ బలంబు క్రోధశోకావేశంబున నవ్వీరుఁ జుట్టుముట్టిన నాజెట్టిజోడు పంచశత రథంబులును దంతిశతస్పృకంబును దురంగాష్టశతంబును బదాతిదశసహస్రం బును దనసాయకసముదయంబులవేగంబున సమయునట్లుగా సంక్రీడనంబు సూపినం దక్కటివారు దేఱిచూడసుం జాల కంతంత నిలువ భవత్కుమార మారణం బప్రతిహతం బై చెల్లుటకు నుల్లంబు వికసిల్ల శిష్టైకసోదరుం డైన సుయోధనునిఁ దెగినవానినకాఁ గొని తన్ను నప్పుడు కృతార్థునిఁగాఁ దలంచు చు మల్లచఱచినం గించిదవశిష్టం బైనయాకారవైన్యంబు వగ డంది యేచ్చ వడియె నయ్యవసరంబున గుజ్జుపుఁదండంబులతో సుదర్శనుండును దాను నున్న సుయోధను నాలోకించి గోపాలదేవుండు దేవేంద్రపుత్రున కిట్లనియె. 367

సీ. అరు లడంగిరి యాధిష్ఠిరుఁ డాది యగుభవదభ్రాతలు నీపరిపాలనమున
నుల్లసిల్లిరి సంజయునిబొడుదల వట్టికొని వచ్చి సాత్యకి వినుతి కెక్కె-
నెలమి ధృష్టద్యుమ్నుఁ డెంతయు నొప్పె నిప్పుడ కూడి తఱుము మీప్రోవుగట్టి
నిలిచినహయములం బోలియింపలయు నిందున్నాఁడు చూచితె యొడ్డుచక్కఁ
తే. గా నమర్చుచుఁ జూడ్కులుగలయదెసల,బొరినిగుడ్చుచు ధృతరాష్ట్రపుత్రుఁడల్ల
వాఁడె తెల్లనిగొడుగుతో వాఁడి దక్కి, నివ్వఱు గప్పిన [1]నొప్పు నిప్పవోలె. 368

క. ఇతనిని భవదీయోజ్జ్వల, శితనారాచప్రసారశీఘ్రుఁడిలో
ద్ధతి గతజీవితుఁ జేయము, గృతకృత్యుఁడ వగుదు జగము గీర్తింపంగన్ 369

క. వినుము ధృతరాష్ట్రనందను, లనిలతనయుచేతఁ బొలిసి రందఱు నిం కొ
క్కనుజుండు నితండును ని,ల్చినవా రయ్యిరువు రిపుడు చెల్లెద రెట్లున్. 370

వ. అనిన విని సవ్యసాచి సవినయంబుగా నయ్యంబుజాక్షు వీక్షించి. 371

చ. అమరనదీతనూభవుని నస్త్రకళాగురుఁ గర్ణునిఁ మహా
సమరమునం దనేకబలసంఘములఁ బలవన్నృపాలవ
ర్గములను మద్రరాజు దుదిగాఁ దెగటార్చె భవత్ప్రసాదది
వ్యమహిమ యింక నల్పతరవైరిసమూహము దాని కడ్డమే. 372

వ. ఇన్నూఱురథంబులు నూతేనుంగులు రెండువేలకాలుమానిసియు సొబలుని తోడియేనూఱుగుఱ్ఱంబులు నింతియ కాదె యీసేన యిది కృపాశ్వత్థామకృత

---

1 నొప్పెడు నిప్పవోలె.

వర్మలు గలసి నిలుప నిలిచినయది యేను దఱిమి యఱుముట కలిగెనే నింత వట్టును బరిమార్చెద నిమ్మోఁక పడియును బొఱియుం దనచుట్టు బయ లైన సుయోధనుం డెట్లయ్యెడినో యటు సూడుము మార్కొనియె నేని మదీయ మార్గణాగ్నికి నాహుతి నేసి కపటద్యూతంబున నపహృతంబు లైనసకలధనం బులు నలుఁగు మొన మరల్చినవాఁడ నై పాండవాగ్రజునిచింతవంత యంతయుఁ బుచ్చివై చెద నేఁ డెల్లపనులు సక్క నయ్యెడుఁ గరిపురపురంధ్రీజనులు తమ పతులుఁ బుత్రులుం బొలియుట విని పాండవు లుద్దండబాహువీర్యశౌర్య సమగ్రు లని యెఱిఁగెదరుగాక యనుటయు నన్నరుమాటకు మెచ్చుచు నతండు.

చ. అరదము గౌరవేంద్రు దెసకై నడపంగఁ గెలంకులం గడం
గిరి నకులాసుజస్తుఁడును గీచకవైరియుఁ గౌరవేశ్వరుం
బొరిగొన నుత్సహించి వడి భూవర వారి కెదిర్చె సాబలుం
డరిబలముం దదీయరథికావలియుఁ విసుతింప నుగ్రుఁ డై. 374

వ తక్కటివారు నుక్కెక్కి పురికొని రాశకునియు సుశర్ముండును సవ్యసాచిని సుద
ర్శనుండు సమీరనందనుని నీయగ్రనందనుండు సహదేవునిం దలపడి రట్టియెడ.

క. వడముడిఁ దలమిగిలి రయం, బడరఁగ సహదేవుఁ డత్యుదగ్రత మెఱయం
దొడరి భవత్సుతు మార్కొని, నిడుదవెడఁగతూపు లేసి నెఱిఁ దూలించెన్.

ఉ. కట్టియ వైచె నెన్నెదురు గాఁడ భవత్తనయుండు మాద్రిలేఁ
బట్టి నతండు సోలియును బాహిరపోవక తేఱి యావిభుం
గిట్టి నిశాతబాణచయకీలితదేహుని జేసె రావుతుల్
కట్టుపకాసు లై నరునిఁ గప్పిరి శక్తులఁ దోమరంబులన్. 377

వ. గాంధారదేశీయు లగునాశ్వికు లట్లు పొదివిన నొదవినకినుకఁ గ్రూరభల్లంబుల
శిరంబులు ధరం దొరిఁగించినఁ ద్రిగర్తస్యందనసందోహం బడరి గోవిందపురం
దరపుత్రులపైఁ బటుప్రదరపరంపరలు వరఁగించి విజృంభించిన నవ్విజయుండు.

సీ. సత్యకర్మునితల చామరకుండలపరిస్ఫురితత్వ మొందుచు ధరణి డొల్ల
నేసి మృగంబుపై కెరఁగుసింగమపోలెఁ గిట్టి సత్యేషుని గీ టడంచి
బహుదినసంచితప్రకటకోపానలజ్వాలలు సాకారలీలఁ బర్వ
తెఱఁగున నరుణదృగ్నీ ప్తిజాలంబు సుశర్మపై నిగిడించి సాయకత్ర

తే. యం బొడలనాటుటయుఁ దద్రథంబులొక్క, పెట్టఁగవిసిననన్నిటిఁ బిలుకుమార్చి
రథ్యములఁగూల్చి యతనియురంబు ఘోర,భల్లమున వ్రచ్చి నిర్జితప్రాణుఁ జేసె.

వ. ఇవ్విధంబునఁ ద్రిగర్తపతిం బ్రేతపతిపాలి కనిచి మనదెసజనంబులు ఖేదంబుం
దమవాసు మోదంబు నొంద నతనినందనుల నేడ్వుర నెనమండ్ర ముప్ప
దుండ్ర మూఁడుమూఁడుగోలలం దలలు నఱికెఁ దదైన్యశేషంబు బారి
సుమరె భీమసేనుబారిం బడినసుదర్శనుండు దదీయశరజాలంబుల నదర్శనగతుం

డై పడంబడి తచ్ఛరవిఖండితకంఠుం డైనఁ గోపంబు దీపింప వగ మిగుల నక్కుమారుమూఁక యమ్మారుతసుతుఁ జుట్టు ముట్టిన నతండు బెట్టిదంబు లగు తూపుల నది రూ పడంగున ఖ్లేపున విహరింపఁ గనుంగొని సహింపక మహీపతి ముందటిబలంబు బరవసంబునం గవిసిన నక్కాంతేయసైన్యంబును సరభసం బున నెదిర్చి వేర్చినసమయంబున సౌబలుండును సహదేవుం డాఁకినం డత్సుతుం డులూకుండు బాసట యై యడరె వడముడియుఁ బిన్న తమ్మునికి బాసట యయ్యె నాశకుని మాద్రీతనయునిఁ బ్రదీప్తభల్లత్రయంబున నొప్పించి పదినారాచంబు లతనిమేన గుప్పించినం గోపించుచు నయ్యురువురు సాయకనికాయంబు నిగి డించిన నాగాంధారరాజు మొగ్గరంబునఁ గత్తళంబులు గరవాలంబులు పల్యాణంబులు మోరలు గంఠంబులు చరణంబులు గరంబులు శిరంబులు దునియలై రోరిగిన ధాత్రి చిత్రాకారం బై యుండె నిట్లు దనతురగసముద యంబు సమయుటయుఁ జలం బెడపక నీమఱుంది యన్నకులానుజుం గిట్టి. 380

క. వెనుగడఁత దొడ్డయత్తళ,మునవైచిన నతఁడు మూర్ఛమునిఁగి రథముమీఁ
దన పడినఁ గనలి యప్పా,ను పొదివెను గౌరవేంద్రవాహినిఁ గడఁకన్ 381

వ. పొదివినయప్పీరునారాచంబులతాఁకున. 382

క. అది గొంత పుడమిఁ బడ ను,న్నది పాఱినఁ గని యదల్చి యవనీశుఁడు బె
ట్టిదముగ నెలుంగు సూపెను, మద మారఁగ నబ్బలంబు మగుడువిధమునన్.

వ. ఇవ్విధంబున [1]దొర యఱిమి తఱిమి యమ్మొన కుత్సాహంబుగాఁ జటుల వాహం బగురథం బెక్కి శకునిఁ గూడుకొని కవిసిన. 384

తే. పాండవులసైన్యమును సముద్దండలీల,మాఱుకొనె నంతలోమూర్ఛదేఱి నకులు
తమ్ముఁ డమ్మామపైఁ బదియమ్ము లొక్క, పెట్టఁ గ్రుచ్చి యాతనివిలుబెట్టుద్రుంచె.

ఉలూకుఁడు సహదేవచేత మృతుం డగుట.

సీ. ఆసౌబలుండు శరాసనాంతరదీప్తుఁ డగుటయు నకులుఁడు ననిలసుతుఁడు
డాఁకిన వారి నతండు పెక్కమ్ముల నొప్పింప నతనితసూజుఁ డనిల
సుతసహదేవుల సునిశితశరవర్షమునఁ గప్ప నయ్యులూకుని ననేక
సాయకంబుల నొంచి శకునిమై నఱుగదియమ్ములు నాటించి యనుచరులను

తే. బెగడు పఱిచె నాభిముండు బెట్టులూకుఁ
డడరి యన్నకులానుజు నంపవెల్లి
ముంప నతఁ డేచి పటుభల్లమున శిరంబు
ద్రుంచె నన్నలయెడలు సంతోష మొంద. 386

క. తనయుఁడు వడ శకుని కనుం,గొని శోకం బాత్మ నారఁ గూరఁగ నశ్రుల్
కనుఁగొనలయందు నినిచె,న్ననుజేశ్వర విదురుభాషణంబులుఁ దలఁచెన్. 387

---

1 రొయ్యిది మగిడి తఱుమ నమ్మొన.

న. అ ట్లడలుచు నిట్టూర్పు నిగుడ సహదేవుపై నడరి మూఁడునారాచంబులు నిగి
డించిన. 388

చ. అవి వెసఁ ద్రుంచి యాతనిశరాసనముం దునుమాడె నక్కుమా
రవరుఁ డతం డనింద్యపరాక్రముఁడై పటుఖడ్గయష్టిదీ
ప్తవిపులముద్గరంబున విభాసితశక్తిని వైవఁ దోడుతో
నవియు ననేకబాణముల నానృపసూనుఁడు నుగ్గు సేసినన్. 389

క. కనుఁగొని పార్శ్వచరులు వి,చ్చిన శకునియుఁ బాఱె నుల్లసిల్లిరి కుంతీ
తనయులు దదీయసేనా, జను లార్చిరి కురువిభుఁడు విషాదము నొందెన్. 390

వ. ఇట్లు పాఱిన. 391

చ. అరదము సత్వరంబుగ శరావళి వెల్లుగఁ బర్వఁ బొండవా
వరజుఁడు పోవ నీక పొదువ వడిఁ బింగలివారు పోరికిం
బురికొని త్రోచినఁ బలపుత్త్రుఁడు దత్తురగన్నజంబుతో
బరవస మొప్పఁగా నతనిపైఁ గవిసెం గృతనిశ్చయాత్ముఁ డై. 392

వ. కవిసినం గని గుణంబు సారించి శరాసారం బడరించి యాసహదేవుం డిట్లనియె.

చ. తలఁకుట యొప్పనే నృపతిధర్మము నూఁది యెదిర్చి మేమెయిఁ
నిలుచుట యొప్పుఁ గాక మహనీయుల ధర్తనూభవాదులం
బలికితి వీవు జూదపునెపంబునఁ దత్పల మందె దిష్టి మా
చలము బలంబు నేర్పడియెఁ జచ్చిరి మీమాయవివేకు లందఱున్. 394

వ. మమ్ము నపహసించినవారిలోఁ గురుకులదాహకుం డొక్కరుండ తక్కి నద్దురా
త్ముండు సూచుచుండ భవదీయశిరంబుఁ దాలఫలంబు లగుడంబునం బడవైచు
పగిదిఁ బటుభల్లంబున డొల్ల నేసెద మామా పాఱక నిలువుమీ యని యట్లు
బహుభంగులం బలికి యతం డేయుసాయకంబుల వారించి దశమార్గణంబులు
మేనఁ జొనిపి. 395

క. తురగములు సిడము గొడుగును, శరాసనముఁ దునిమి యార్వసాహసమున ని
ష్ఠురశక్తిఁ బూన్చె నాతని, యురఃస్థలము వైవ శకుని యుర్వీనాథా. 396

మ. సహదేవుం డది శాతభల్లమున నుత్సాహోగ్రుఁ డై త్రుంచి దు
స్సహభల్లద్వితయంబునం గరయుగస్వైరచ్ఛిదాకేళి స
ల్పి హసద్వక్త్రవిలాస మొప్పెసఁగ నాభీలద్యుతిస్ఫారభ
ల్లహతిం గంఠము ద్రుంప మస్తకము డొల్లఁ డొల్లె మేనఁ మహిన్. 397

వ. ఇట్లు కౌరవులదుర్నయంబునకు మూలం బగుశకునిఁ దెగటార్చి పేర్చియార్చిన
యనుజస్తు నాలోకించి ధర్తనయప్రముఖులు పరమప్రమోదభరితాంతఃకరణు
లై నిజశంఖంబులు వూరింప శౌరియుఁ బాంచజన్యరావంబున రోదసి నింప
సుయోధనుసేన చెదర బెదరక నిలిచి యాసాబలుసైన్యంబు సహదేవునిపై ననే

కాస్త్రశస్త్రంబులు గురియుచుఁ గవిసినం గవ్వడియు వడముడియు నవి యన్ని
యు మోఘుంబు లగునట్లుచేసి యమ్మూఁక బడలువడ నేసి యుల్లాసభాసితు
లైనం గని జనపతి శోకాక్రాంతమతి యై హతశేషు లైననిజసైనికులం బురి
కొల్పిన వారలు రక్షకరహితు లయ్యును దెంపుపెంపున శంకింపక యాసవ్య
సాచిం బొదివి తదస్త్రశిఖాసందోహంబున మ్రందిపోయి రక్కురురాజు దనచు
ట్టును బయ లగుటఁ గలయం జూచి కట్టెదురఁ జెలంగునాకాంతేయులం గనుం
గొని తొలంగి పోవం దలంచె ననుటయు నాంబికేయుండు సంజయుదిక్కు
మొగంబై. 398

తే. అట్లు మనసైన్యములు దెగటారినపుడు, కుంతికొడుకులలో బల మెంత గలిగె
నకట నాకొడు కెట్టివాఁడయ్యెఁ జెపుమ, యనుడు నతఁడిట్లు లనియెనమ్మనుజపతికి.

వ. అట్టియెడ రెండువేలురథంబు లేడునూఱుగజంబు లైదువేలుగుఱ్ఱంబులు పది
వేలు కాలుమానిసియుఁ దానును ధృష్టద్యుమ్నుండు సంగరాంగణంబున
మెఱసి యుండె. 400

క. పలపలనిమూఁకలోఁ గాల్, నిలువక గుఱ్ఱంబు డిగ్గి నీకొడుకు గదా
కలితభుజుం డై యొక్కఁడుఁ, దొలఁగి చనియె నేమి చెప్పుదుం గురునాథా.

వ. అని ధృతరాష్ట్రనకు సంజయుండు దుర్యోధనుపలాయనం బెఱిఁగించె నని
చెప్పిన విని యటమీఁదివృత్తాంతం బె ట్లయ్యె నని యడుగుటయును. 402

ఉ. [1]సంగవిదూరతాకలితశాంతరసస్ఫుటరోహదిద్ధబో
ధాంగసమూహ్యతాపదుదయజ్వలనప్రశమప్రవర్తకా
పాంగమరీచిరూపవితతామృతపీచివివారవాసవో
త్సంగతలోపలాల్యపద[2]సంసృతివారణ దైత్యదారణా. 403

క. ఆశ్చర్యకరణకరుణా, నిశ్చలశుచిహృదయభావనీయవిహరణా
పశ్చిమనాడీసరణ పురశ్చరణధ్యేయ భక్తరమణవిధేయా. 404

మాలిని. ప్రణవమయగరిష్ఠోపాయ సంవేద్యభూమా
భణనమననదూరస్ఫారవిస్తారసీమా
[3]గుణవిభవనిరాసా కుంతితోల్లాసధామా
గణనరహితలీలా కల్పనిత్యాభిరామా. 405

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర, కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమదాంధ్రమహాభారతంబున శల్యపర్వంబు
నందుఁ బ్రథమాశ్వాసము.

---

1 సంగవిదూరతా...రసస్ఫుట (బోధయిద్ధ) బోమదిద్ధబో, ధాంగ. 2 సంస్మృతివారణ.
3 గుణభవనినిరాసా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శల్యపర్వము, ద్వితీయాశ్వాసము.



కరణనిపుణపదప
ద్మా కేవలసత్త్వసద్మమాయాన్యవధూ
త్యే కాయనగమ్యా మధు
రాకృతి[1]సర్వత్వరమ్య హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు నిజపుత్రుండు పరా
జయంబు నొందుట యాకర్ణించి యాంబికేయుండు. 2

క. మద మడఁగి యొక్కరుండును, గద చేకొని రాజరాజు కాల్నడ నెట వో
మదిఁ దలఁచి తొలఁగెనొకో యా,పద లిట్టివి కలవె మనుజపతులకు నెందున్.3

వ. అనంతరవర్తనంబు లెఱుఁగఁగోరి మనుటయు నజ్జననాథునకు సంజయుం
డి ట్లనియె. 4

సీ. ఏకాదశాక్షౌహిణీశుఁ డై పెంపునఁ బొంపిరివోవునప్పుడమి యేలుఁడు
వెనుక నొక్కఁడును జన లేక యేకాకి యై పోయె నచటికి ననతిదూర
మై యుత్తరము ముట్టినట్టితూర్పున నొక్కమడు వున్న దానిలో నడఁగియుండు
వాఁడుగా నట్లు లవ్వలనికిఁ జని చని విడువనిమాటలు మదిఁ దలంచి

ఆ. యధిక మతినృపాలు ననుజుండు సెప్పె న, ట్లకట దానిఁ గొనన యనుచు శోక
తప్తచిత్తుఁ డయ్యె నై వమెవ్వరి నెట్లు, చేయఁ జాల దేమి సెప్పఁ గలదు. 5

వ. అట్టియెడ సుడిసి చిక్కిన మూఁకలు వీఁకమై నెదిర్చినం బొదివి నిరవశేషంబుగా
సమయించి కృష్ణసారథికంబును ధవళహయంబును గపికేతనంబును నగునుజ్జ్వల
స్యందనంబున నప్పురందరనందనుండు బంధుమిత్రాభినందితుం డై యొప్పె
నప్పుడు పాలికలన నీబలం బఖిలంబును బెనుగాలిం బడిన వేరడవిపగిదిం
గానంబడు చుండె నందుఁ గృపాశ్వత్థామకృతవర్మలు మువ్వురు బ్రదికి పోయి

1 సర్వత్రరమ్య.

రాసమయంబున ధృష్టద్యుమ్నుండు నన్నుఁ గనుంగొని నగుచు సాత్యకి నుద్దేశించి. 6

తే. వీని నేటికిఁ బట్టితి వీఁడు బ్రదికి, [1]యిచట వర్తించి మనకు నెగ్గేమి సేయు
నప్రయోజన మిది విడు మనిన నేల, విడుతు నీద్రోహితల దెగనడుతు ననుచు.

వ. ఆశైనేయుండు వాలుఁజెఱికి [2]వ్రేయం జూచునంతఁ గృష్ణద్వైపాయనుండు సన్నిధిచేసి యతని వారించి సంజయుం జంపుట యనుచితంబు ముందల విడువు మని యానతిచ్చిన నతండును వినతుం డై యట్ల కాక యని పలికి నన్ను విడిచెఁ గృష్ణద్వైపాయనుండు మదీయాననం బాలోకించి బ్రదికిపోయి తెక్కడకైనం బొమ్మనుటయు నమ్మనీండ్రు వీడొక్కంటి నంత నతఁ డంతర్ధానంబు నేసె నేను దత్పదేశంబు వాసి నీసుతుండు సనినచక్కటికిఁ గ్రోశమాత్రంబు వోయి ద్వైపాయనం బనం బ్రసిద్ధం బైనయమ్మడువుసమీపంబున. 8

తే. అతనిఁ గాంచితి నతఁ డశ్రు లడర నడలు
చూడ్కి నామోము చక్కఁగాఁ జూడ కోర
వోవఁ జూచుచు దీనతఁ బొంది యునికి
గని మనంబున శోకంబు గదుర నేను. 9

వ. ఒక్కింతసేపు పలుకు వెలువరింపఁ జాలక యూరకుండి యెట్టకేల కెలుంగు దెచ్చుకొని పారాశర్యప్రసాదంబున బ్రదికినతెఱంగు సెప్పిన నమ్మహీకాంతుండును గొంతప్రొద్దు నిశ్చేష్టితుం డై యుండి పదంపడి నాదెసఁ జూచి మన దెస బ్రదికినవారు గలరే యనినఁ గృపాచార్యాదిరథికత్రయంబును బోఁకొని వారలు బ్రతికిపోయిరి త కొఱుండును బ్రదుకుట లే దని యెఱిఁగించిన నిట్టూర్పు నిగిడించుచు నామూఁపుపైఁ జే యిడి యన్నరనాథుండు నన్ను నీకడ కనుపం దలంచి నాతో ని ట్లనియె. 10

తే. మాఱుమాటాడి లేకుండ మడిసి రెల్ల, వారు నీదెసఁ బొండుభూవరతనూజ
లాప్తులుం దాము నున్న వారాహవమునఁ, బడకతొలఁగితిఁబోటులఁబడియు నేను. 12

వ. అని.

క. కౌంతేయులబారిం బడ, నింతియ సిరి చాలు రాజ్య మెల్లను దారై
పొంత ననుఁ జెట్టుకొని యొక, కొంత యొసఁగిరేని నట్టికూ డేమిటికిన్. 13

క. అనుజులఁ దనుజుల మత్పరి, జనులను సమయించి వారు సమరోల్లాసం
బున మెఱయఁ జూడ నేర్తునె, జననాథున కింతవట్టు సంజయ చెపుమా. 14

దుర్యోధనుఁడు ద్వైపాయనం బనుమడుఁగున డాఁగియుండుట.

క. ఇమ్మడువులోన డాఁగెద, నిమ్ముల నెచ్చటికి నైన నేఁగెదఁ దగుపృ
థ్వమ్మునఁ దొలఁగి నిలిచి మఱి, యెమ్మెయి నేనియును దీర్తు నే బగయ సుమీ.

1 యొచట వర్తించు. 2 తెగవ్రేయం బూనినఁ గృష్ణ.

వ. అని చెప్పి యమ్మడువు సొచ్చి మాయావిశేషంబున జలంబులు శరీరంబు సోక కుండ సం స్తంభనంబు సేసికొని యుండె నంత రథ్యంబులు పరి శ్రాంతి నొంది తూఁగాడ నస్త్రశస్త్రాదిక్షతంబు లగునవయవంబులతోడ రాజదర్శనవిషణ్ణు లగుచుఁ గృపకృతవర్మాశ్వత్థామ లచ్చట మెలంగి డబ్బాటు గా నన్నుం గని సంజయా బ్రదికితే యని పలికి కురుపతి ప్రాణంబులం గలఁ డే యని యడిగిన నజ్జననాథుఁ డొక్కండును బాఁటు తెంచి నీరిలో డాఁగియున్న తెఱం గెఱిఁగించి యాహ్రదంబు సూపి చేయి మిరుపురము నొండొరులతో నాడినమాటలు దేటపడం జెప్పిన వార లత్యంతవిషాదంబు నొంది. 16

చ. నరవరుఁ డేము సంగరముసం బడ కున్కి యొఱుంగఁ డక్కటా
బరనస మేది వచ్చెఁ బిదపఁ వినియఁ మముఁ గూర్చికోలు దు
స్తర మనుబుద్ధి నిప్పటికి శత్రులక న్మొఱఁగం దలంచి యీ
వెరవున డాఁగె సర్వపృథివీపతి దుర్దశ నిట్లు పొందునే. 17

వ. అవ్విభుండు పెనుఁబ్రాపై నిలిచిన నేము పగతురతోడం బెనంగం జాలుదు మనుసమయంబున విజయవిజృంభితు లగుపాండవులు సబలంబుగా నచ్చోరువ నడతెంచిన నారథికులు దా రచ్చోట నిలుచుట కార్యంబు గా దని తలంచి ననుఁ గృపాచార్యరథంబుమీఁద నిడికొని మనశిబిరంబున కరిగి రందు. 18

చ. కలగొనఁ బాఱుచుఁ సతులు గన్నుల నశ్రుజలంబు లొల్కఁ వీఁ
పులపయి [1]పెన్నెఱుల్ విరియఁ బొడ్డఁగ లాలలు రోదనధ్వనుల్
సెలఁగఁగ మోములుం దలలుఁ జేతులుఁ గెంపుగ మోదికొంచు భ
ర్తల సహజస్థలఁ సుతుల దండ్రులఁ బేరొక్కని యూ ర్తి నొందుచున్. 19

వ. హతశేషు లైనపతాకాతపత్రచామరభృదాదిజనంబులవలన సకలజనసంక్ష యంబు వినుచు నేలం బడి పొరలుచు లేచు చునికి యత్యంతకరుణం బై యుండె నప్పుడు మాన్యవనితాజనంబులకావలివారునుం గడంగి వారలం దగినవాహనంబులపై నిడికొని యిక్కడకు వచ్చిరి తక్కినభీతజనంబులు పలు దెసలం బాఱి రట్టియెడ నీకొడుకు యుయుత్సుండు శోకసంతప్తచిత్తుం డై. 20

శా. గంగానందనుఁ డాది గాఁగఁ గురుసంఘం బెల్ల సంగ్రామధా
త్రిం గూలెం బతి యొక్కరుండు పటుకౌంతేయప్రతాపంబుపే
ర్మిం గీడ్పాటున కోర్చి పాఱె విధి నామేఁ బ్రాణముల్ నిల్పె నా
కుం గాంతాజనులం దగంగఁ బురికిం గొం చేఁగు టర్హం బగున్. 21

వ. ఏకాదశాక్షౌహిణీభర్త మన్నించుమానవతులు గాసి యగుదు రే యని మనం బునం దలపోసి రథంబు డిగి యత్తెఱంగు శౌరికి నజాతశత్రునకు నెఱిఁగిం చిన నప్పాండవాగ్రజుండు పరమకృపాపరుండు గావునఁ బ్రీతుం డై శౌరి యాననం బాలోకించి యది మేల కాదె యని పలికి యతం డనుమతి సేయ

---

1 వేనలుల్.

నవై వ్యాఖ్యాపుత్రుఁ బరిరంభణంబు సేసి లెస్స తలంపు తలంచి తని సంభావించి వీడుకొలిపిన నతండు రథారూఢుం డై రథ్యంబులఁ ద్వరితగతి నడపి భూపతి ప్రేయసీజనంబుల కథ్యతు లగువృద్ధకంచుకులం గలసి వారును దానును వారల నుచితప్రకారంబులఁ దేర్చి పురంబు ప్రవేశించునప్పు డెదుర విదురుం గాంచి. 22

చ అతఁ డడుగంగ శల్యసుబలాత్మజులుం బల మంతయుఁ గ్రణ
క్షితిఁ బడు టేర్పడం బలికి చెప్పె దురంగము డిగ్గి మేదినీ
పతి యొకరుండు పాఱుటయుఁ బొండపముఖ్యుఁడు ప్రీతిఁ బంపఁగా
నతివల నిల్లు సేర్చుటకు నై యిట రాకయు మానవేశ్వరా. 23

వ. అనిన విని యతండు శోకవ్యాకులుం డగుచు నవై వ్యాఖ్యపుత్రుం బొగడి కాలో చితకృత్యం బాచరించి లెస్సచేసి తని పలికి మఱియు ని ట్లనియె. 24

తే. ఎప్పుడును సంజయుఁడు వచ్చి యెఱుఁగఁ జెప్పుఁ
బతికి సమరవిశేషంబు లతఁడు నేఁటి
తెఱఁగు చెప్పెడిఁ గాక యే తెంచి మున్న
మనము వినిపింపఁగాఁ దగ దనఘు దీని. 25

వ ఖండముఖంబున నివ్వార్త నగరు సొరకుండునట్లు గా సంవిధానంబు సేయ వలయు నీవు దుర్యోధనుప్రియాజనంబులను దద్రక్షకులను దోడ్కొని భవ దీయమందిరంబునకుం జనుము తక్కటివారి నంతంత నడఁకువతో నిలువ నియమింపవలయు ననిపలికి తానును యుయుత్సుండును సావధానప్రయ త్నంబున నవ్విధానంబు సంఘటించి నీతమ్ముండు పెద్దమొగసాలం జాలుమా నుసులం గావలివెట్టి యభ్యంతరంబు ప్రవేశించి యుండె నక్కడఁ గౌరవసేనా సన్నివేశం బత్యంతవిరళజనం బయ్యె మున్ను మాతంగతురంగసుభటబృంహి తహేషితభాషణంబులవలన శబ్దాంతరంబు గర్ణగోచరంబు గానియట్టియాశాభి రంబు నిశ్శబ్దం బయి యుండె ననిన విని యాంబికేయుం డి ట్లనియె. 26

క. సూతసుత యిట్లు పగతుర, చేత మనబలంబు రాజసింహులు బంధు
వ్రాతమ్మును సమసినఁ దుది, నే తెఱఁగున నడచితిరి నరేంద్రుఁడు మీరున్. 27

వ. అనుటయు నమ్మహీకాంతునకు సంజయుం డి ట్లనియె నంత నయ్యెడకుఁ గౌంతేయులు సైన్యంబును దారును సుయోధనాన్వేషణపరు లయి రయం బున నరుగుదెంచుకలకలంబు వీతెంచిన. 28

క. కృతవర్మయుఁగృపుఁడును గురుసుతుఁడును గనుఁగొనుచు నొండుచోటికిఁజనిర
ట్లుతిరభసంబునఁ గుంతీ, సుతు లచటికి వచ్చి సీదుసుతుఁ బలుగడలన్. 29

వ. అన్వేషించి కానమికి విషాదంబు నొందుచు మరలి చనిరి చనునప్పు డజాత శత్రుండు నీపుత్రనగరిలోనిజనంబులఁ గృపతోడం గనుంగొని యెఱవకుండు,

డని పలికి చనియె నట్లు వారు నిజశిబిరంబునకుం జనుటయు మనయోధులు నేను మనంబున నడలు గదుర నమ్మడువుకడకుం బోయితిమి కృపాదు లగు మువ్వురు దమరాక యెఱిఁగించి యమ్మనుజపతి కి ట్లనిరి. 30

కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం గని సంభాషించుట.

క. లెమ్ము కురునాథ కడఁగుము, మమ్ముం గొని పాండుపుత్రమథనమునకు సై
న్య మ్మధియును నీచేతఁ గృశ మ్మయ్యెడుఁ జుమ్ము వలదు శంకింపంగన్. 31

వ. అట్లు కాక గెలిచి భూమి యేలుట యొండెఁ జచ్చి నాకలోకసుఖం బనుభ
వించుట యొండెం గాని నీయట్టివాని కిట్టిఱెఱుంగు కర్తవ్యంబు గా దని పలి
కిన విని యవ్విభుండు వారల కి ట్లనియె. 32

చ. తనుపు ఘనాస్త్రశస్త్రములతాఁకున నొప్పిని డప్పి పుట్టె నా
మనము వశంబు గా కెడలె మాటలచందము సూడ మీరు డ
స్సినయటు లున్న వార లనుజీవులు లేరు తొలంగి నేఁటిమా
త్ర నిలువుఁ డెల్లి పైకొని యరాతుల గెల్తము లావు వచ్చినన్. 33

వ. అనవుడు నగ్గురునందనుండు. 34

ఉ. ఏ లనుమాన మేను సమయించెద వైరము నేటితోడఁ బాం
చాలుర నెల్లఁ దీవ్రశరజాలములం బొలియించి కాని భూ
పాలక పుచ్చుఁ గత్తళము పాటిగఁ బట్టుము నాదుమాట లి
య్యాలితనంబు వాపెదఁ బ్రియం బొనరించెద నీకుఁ దండ్రికిన్. 35

వ. అనియె నప్పు డనిలసుతునివేటకాఱులు మాంసభారంబులతోడఁ బరిశ్రాంతు
లై జలపానార్థం బమ్మడువునకు వచ్చి రంతకమున్ను ధర్మనందనుం డొక్క-
బోయం బొడఁగని దుర్యోధనుండు దొలఁగెం జెట్టుచేమల నడంగి యుండునో
మీరు మెలంగునెడల నరయ వలయు ననిన వాఁడును వృకోదరునిమృగయుల
లోనివాఁ డగుటఁ దమవారికి నెదురు వోయి యమ్మాట లెఱుం గెఱిఁగించు
టంజేసి యప్పని మనంబులం దున్నట్టియాబోయ లట్లు కెలన నేమరి సల్లాపం
బులు నేయు చున్న యన్నరనాథునియారథికవరులవచనంబులు విని వూర్వా
భ్యాసంబువలన నయ్యు క్తిప్రత్యుక్తులపరిపాటి దేటపడిన నన్నీటిలో నీకొడుకు
డాఁగి యుంట నిశ్చయించి తమలో మెల్లన యి ట్లనిరి. 36

క. ఈరథికులు తను నిమ్మెయిఁ, బోరికిఁ దఱుమంగఁ దాను బురికొన కిచటం
గౌరవపతి డాఁగినగతి, బోరనఁ జని చెప్పవలయు భూనాథునకున్. 37

తే. అతఁడు పసదన మొసఁగు మారుతతనయుని
మున్ను గని మెచ్చు వడయుద మన్న రేంద్ర
నతఁడ కాన్పించు మనల రయమునఁ బోవ
వలయు మాంసభారంబులు వలదు లెండు. 38

వ. అని మోపులు డిగవిడిచి వెసం బాఱి రయ్యవసరంబునఁ బాండునందనులు సీనందను వెదక ననేక చారులం బొలికలని కెలంకులకుం బుచ్చి యాతండు తమ కగపడమికిఁ జింతాక్రాంతు లై యుండ నాబోయలు భీమునిపణిమారులఁ ద్రోచికొనుచుం దన్మందిరంబు దఱియం జొచ్చి యతనిం గాంచి యమ్మడువున నమ్మహీపతి డాఁగి యునికి యెఱింగించి. 39

క. తమవిన్న మాట లన్నియుఁ, గ్రమమునఁ జెప్పిన నతండు గడుఁబ్రియమున న
ర్థము లొసఁగె వారికి ననే,కములు వహింపంగఁ గొలఁదిగా కుండంగన్. 40

వ. ఒసంగి యాలుబ్ధకుల నగ్రజుఁ గానిపించి దేవా దురోదరుండు ద్వైపాయన హ్రదంబున నొక్కఁ డుద్రవిద్యంజేసి జలంబులు నిజశరీరంబు సోఁక కుండు నట్లుగాఁ జేసికొని డాఁగియున్న వాఁడు వీరెఱింగి వచ్చిరని యతనికి విన్నపించి యాసుయోధనగుసనందనాదులసల్లాపంబు లెఱిఁగించిన నతండు పరమహర్షం బున నాబోయలకు బహువిధంబు లగుపసదనంబు లిచ్చి తక్కినతమ్ములకును గృష్ణునకుఁ జెప్పికొని వారును సకలబంధుమిత్రపరిజనంబులును దోడన చను దేర నుద్దామగమనంబున. 41

తే. తురగఖురపుటరథనేమికరిపదాతి, ఘట్టనంబుల నేల గ్రక్కదల శంఖ
పణవనిస్సాణకాహళరణన మెల్ల, దెసలఁ బరఁగంగ వచ్చె నద్దైసకు నధిప. 42

వ. అట్లు ధర్మనందనుం డేతెంచుకలకలం బాలకించి యంతకమున్ను రణోత్సా హంబునఁ జై రాజు నిర్బంధించు చున్నయగ్గురుపుత్రకృపకృతవర్మ లతనితో ని ట్లనిరి. 43

మ ధరణీనాయక పాండుపుత్రులు సముద్దామోద్ధతిఁ వీరె వ
చ్చిరి వీరిఁ వడిఁ గిట్టి తాఁకుదమె నీచిత్తంబు పోరాటకుం
జొరదే నిప్పటికిం దొలంగి చని యెచ్చోనైన నే ముండి చె
చ్చెర కూపించినవేళఁ జెప్పినెడకుం జేరంగ నేతెంతుమో. 44

ఆ. అనుడు నానృపాలుఁ డయ్యోధవరులతో, నిప్పు డనికి నుత్సహింప కెచటి
కేనిఁ దొలఁగిపోయి యిచటికి మగుడంగ, రండు పగలు సనిన రాత్రి యగుడు.

వ. వారు వారణపురంబున కనివారణఁ బోయెదరు వోదురుగాక యిచ్చేరువఁ బో యిరేనియు నిమ్మడువున నాయునికి యెఱుంగలే రట్లు గాక యెఱింగిరేనియు నన్నుఁ జేరరాదు మదీయవిద్యావిశేషసంస్తంభితాంభోదుర్గంబున నిర్భయుండ నై యుండెదఁ బొం డనినం బొగులుమనంబులతోడ నారథికజనంబులు వోవం బతి జలంబులు శిలాసదృశంబులు గాఁ బరిస్తంభించె నేనును బాండుసూనుల చాపు లెల్లకడల మెలంగుటంజేసి రాజు నప్పుడు వెలువరించుట కర్జంబు గా దనియు నతనితోయస్తంభనవైదగ్ధ్యం బెఱుంగుట నొలసినయూఱటను ముం దటియట్ల వారలతోడం జని చని చిత్తంబు గలంగినం జనం జాలక యరదంబు

డిగ్గి యచ్చట నొక్కయెడ నొడిగి నిలిచెద ననిి వారలకుం జెప్పి యమ్మహువు నఱుత నొక్కపఱపు గలపాదయూఅమిం దూఆ పాంచియుండితి వారలు దూరంబు సని యొక్కవిపులవటంబుపాంత విశ్రాంతి నొంది నీనందనువలనికిం జనిన హృదయంబులతోఁ దదీయకార్యచింతాభరంబు పట్టుకొనఁ దదనుబంధసంభాషణంబులు సేయు చుండి రక్కడ. 46

క. కలకల నవ్వుచుఁ జెలుచం, బలుకుచుఁ దమకెలఁకులందుఁ బొంచాలకుమా
రులు సనుదేరఁగఁ బొండుసు,తులు వచ్చిరి సంతసంబుతో మడువునకున్. 47

వ. ఇట్లు వచ్చి ధర్మతనయుండు [1]భవత్తనయమాయాస్తంభితం బైనయాజలాశయంబు నిరూపించి తత్ప్రకారం బెఱింగించి యచ్యుతునితో నల్లన నిట్లనియె.

క. చోర రాదు మనుజులకు నె,వ్వరికిని నిజ్జలము కౌరవక్షితిపతి ని
ర్భరమాయాసంరక్షి, [2]భరితం బై కాన భీతభయుఁ డాతండున్. 49

ధర్మరాజు మడుగున డాఁగియున్నదుర్యోధనుని దూఱినాడుట.

క. అని వెండియు నాపతి గురు, జననాథుగుఱించి పలుకు శక్రుఁడు దో ష్టై
చనుదెంచెనేని పో వ,చ్చునె నాచేఁ దప్పి యిందుఁ జొచ్చినఁ దనకున్. 50

వ. అనిన విని యచ్యుతుం డతనికి నల్పస్వరంబున నిట్లనియె 51

ఉ. మాయలు గల్గుదుష్టులకు మాయపుభంగులె మందు గాక ని
ర్మాయత నుల్లసిల్లెడుపరాక్రమలీలలు గొల్చు నెట్లు ష్టై
తేయులు దొల్లి మాయల నతిప్రబలాత్మకు లైనఁ దద్వధో
పాయములఁ జయింపరె నృపాలక విష్ణుఁడు నింద్రుఁడుం దగన్. 52

వ హిరణ్యకశిపు వృత్రవధప్రకారంబులు వినమె రావణుండు హోమాదిమాయాక్రియావిఘాతంబునఁ గాదె రాముచేత నిర్జింపంబడె నరకాసురు నేను బరిమార్చినతెఱుం గెఱుంగవే వీఁ డగపడునట్టివిధంబు సూచికొ మ్మనిన విని యప్పాండవాగ్రజుండు జలాంతర్గతుం డై యున్నభవన్నందను ద్దేశించి యి ట్లనియె. 53

చ. ఇటు తగునే సుయోధన మహీవలయంబున నిట్టిదైన్య మె
చ్చట వినఁ జూడఁ గల్గెనె యసంఖ్యులు రాజులు నీకుఁ గాఁగఁ జ
చ్చటయును బంధుమిత్రులు విశుద్ధచరిత్రులు పోర నట్లు త్రుం
గుటయును జూచి తేమిటికిఁ గ్రుంకితి నీళ్లను జావు దప్పనే. 54

ఉ. శూరుఁడ వండ్రు నిఁ మడువు సొచ్చుట శౌర్యముచొప్పె మాన మే
యూరికిఁ బోయె నాజి నృపు లోడుదురే నృపుఁ డన్న మాత్రయే
కౌరవవంశజాతుఁడవు గట్టపుఁజచ్చుట దెచ్చుకొంటి నీ
పేరును బెంపు మాలి యరిబృందము నవ్వఁగ నిట్లు సేయుదే 55

1 భవత్తనయుమాయాస్తంభి. 2 పరిణత మై ; పరీత మై.

తే. ఉత్తరధర్మంబు విడిచినఁ గలదె యిహముఁ
బరముఁ బేరోలగంబునఁ బలుకుపలుకు
లెల్ల మఱచితె విను మవి పొల్లు లైనఁ
గష్టపాటు గాకును తేల గావ వచ్చు. 56

చ. కొడుకులు దమ్ములుం గలన ఘోరభుజాబలు లైనవా రొయి
ట్లొడఁబడె నీదుబుద్ధి యొడ లోముట కై నిను రాజరాజ యి
మ్మడువున కీడ్చి తెచ్చె విధి మానము ప్రాణముకంటెఁ జాల నె
క్కుడగుట నెప్పఁగా వినవొకో కడునీచతఁ బొంది తక్కటా. 57

శా. అంభోగర్భము సొచ్చి పాండుసుతభీమాగర్వమున్వారసం
రంభం బోర్వక డాఁగి [1]యుండె నట రారా జిస్సిరో చచ్చుచో
గాంభీర్యంబును ధైర్యముఁ విడిచి దోర్గర్వంబు బెం డయ్యెనే
శుంభన్మానము దూలె గా కని జనస్తోమంబు నిందింపదే. 58

తే. కర్ణశకునిదుశ్శాసనుల్ ఘనులు గాఁగఁ,దలఁచి వారలఁగొనిమమ్ముఁగెలుచువాఁడ
వై మనంబున శంకింప కట్లు కీడు, చేసి తాపూఁపు దప్పిన గాసి యైతి. 59

వ. నీకొలంది గంటి మగఁడితి వింక నెందుఁ బోవచ్చు నని మఱియు నిట్లనియె. 60

మ. భయముం బాయఁగఁ ద్రోచి వీరగుణముం బాటించి సంగ్రామని
శ్చయబుద్ధిం దలకొల్పి పౌరుషముమైఁ జా వొండె గెల్పొండెఁ గా
క యధీరత్వము నాకు నీడె యని వీఁకం బేర్చి వే తాఁకు మెం
తయుఁ బే రయ్యెడు రమ్ము లె మ్మొదిఁగినఁ దైన్యమ్ము వచ్చుం జుమీ. 61

చ. అని మము నోర్చినం బృథివి యంతయు నేలఁగ వచ్చు లేక చ
చ్చిన సురసద్మసౌఖ్యములు చేకుఱు రెండుదెఱంగులందు నొ
ప్పనియది లేదు డాఁగ నగుఁబాటును ప్రాణముచేటుఁ దెచ్చుకో
విను మము నీ వెదుర్వఁ దగు వేయువిధంబులఁ జాటి చెప్పెదన్. 62

వ. తెంపు చేసి మామీఁద నుఱుకుట నీకు ధాత నిర్మించినపరమధర్మంబు పురు
షుండ వై తేని దీని ననుష్ఠింపు మనిన విని యవ్వసుమతీశునకు సుయోధనుం
డి ట్లనియె. 63

దుర్యోధనుఁడు నీరిలోన యుండి ధర్మజున కుత్తరం బిచ్చుట.

సీ. నరుఁడు ప్రాణభయంబుఁ బొరయుట యరు దయ్య
వినుము తెల్లంబుగా మనుజనాథ
రథవాహసారథిరహితుండ నగుటను
[2]బాణాదిహేతిసంపదలు లేమిఁ
బరివారశూన్యత వాటిల్లుటను బంధు
మిత్రసహాయులు మిడి యడంగఁ

1 పోయెనఁ. 2 బాణాదిమహితసం. 3 లమ్మెయి నడంగ.

జచ్చుటఁ బోటుల నొచ్చి మేనును డప్పి
గూరి చి త్తంబును బోరి కెలయ
తే. కునికిఁజేసియుఁ దొలఁగితి నొడిఁగి నేఁడ, దేర్చుకొని రణమునకు నుదీర్ణవృ త్తి
వచ్చువాఁడను నీవు మీవారు విశ్ర,మింపుఁ డంతకు మఱిరండు సొంపు సూప. 64
వ. అని పలికినఁ బొండవాగ్రజుండు. 65
క. ఇందాఁక విశ్రమించితి, మిందు నినుం దడవి కంటి మిప్పు డిచట నీ
కుం దేతె డప్పి కురుపతి, నందన ర మ్మింక రణమునకు నాయిత మై 66
వ. అనుటయు. 67
తే. ఎవ్వరికిఁ గాఁగ రాజ్యంబు నెల్లభోగ,ములును గోరుదు రక్క-మారులును నాదు
తమ్ములును లేరు తురగరథద్విపప్ర,హీన యయ్యె నీక్షోణియు నేల పెనఁగ
చ. ద్రుపదతనూజులఁ గెలిచి దోర్బలసంపద నుల్లసిల్లి మి
మ్మపజితదర్పహీను లగునట్లుగఁ జేసి సమ స్తభూపతి
త్వపదము గంటినేనియు 1వృథారభసం బది యింపు గాదు క
ర్ణపడుట భీష్ములేమిని గురుండు మృతుం డగుటఁ ధరాధిపా. 69
క. తనవారుఁ దానుఁ గూడఁగ, ననుభవసుఖ మందఁడేని యది రాజ్యమె రా
జునకు భవత్పరిజనములు, ననుజస్తులు బ్రదికి రేలు మఖిలధరిత్రిన్. 70
క. ఏ నింక సమర మొల్ల మ,హీనాయక నీక యుర్వి నిచ్చితి శాంతిం
గానకుఁ జని వల్క-లపరి,ధానుఁడ నై తప మొనర్చెదను మునులకడన్. 71
ఆ. ఓడి వచ్చినాఁడ నుద్ధతి నా కేల, యుడుకు మాని నీవ యుర్వి యేలు
గుట్టములును నేనుఁగులు లేనిబయలు నీ, తలనె కట్టికొనుము ధర్మతనయ. 72
చ అన విని యన్న రేశ్వరుఁడు హాసముతో నతనింగుఱించి యి
ట్లనుఁ దనుజానుజన్మసుహృదా ప్తసహాయులు సన్నఁ గాదె శ
ల్యునిఁ గొని మమ్ము గెల్చి సకలోర్వియు నేలుట కుత్సహించి తీ
పనువుట లేల మాను మిది పాటిగఁ బట్టుము లెమ్ము పోరికిన్. 73
సీ. నీయిూగి నేను భూనాయకుఁ డగు టొల్ల రాజకోటికిఁ బరిగ్రహము సనునె
నిను ననిం దెగటార్చి నేలఁ బాలించెద ననుఁ నోర్చితేని పెంపున సుఖంపు
మేమిటివాఁడ వై యిచ్చితి పుడమి నీ కనియెడుమాట యిట్లాడె డిపుడు
నీవు ధరిత్రి యీనేర్చినఁ గురుకులంబునకు ని ట్లాఁడిఁ బోవ నేల
తే. శాంతి నొందుటకై ధర్మసంవిభాగ,కరణ మొనరింప వచ్చినకమలనాభు
వాక్యవృత్తిఁ బాటింపక వాఁడిసూది, మోపినంతైన నుర్వి యీనోప నంటి.
క ఏమివిధంబునఁ బొరలియు, భూమి కురునృపాల నీకుఁ బుచ్చుకొనఁగ రా

1 వృథారభసంబున నుబ్బు లేదు. 2 సంవిభ్రాన.

కీమెయి దైన్యపడితినా, కేమార్గము వట్టి యిచ్చె దేర్పడఁ జెపుమా. 75

క. అరులకు సిరి యిచ్చెద నను, వెరవిడియుం గలఁడె దీని విడువుము నాకుఁ
ధర యిచ్చి తేనియును నిను, బొరిగొన కే విడువ నతిమి పోరుట యొప్పున్.

క. నాచే నీప్రాణంబులు, నీచే నాజీవితంబు నిజ మున్నవి యి
న్నీచత యవశాకృము రా, జోచితక ర్మకృతనిశ్చయుఁడ వగుము నృపా. 77

వ. అని వెండియు నిట్లను జతుగృహంబు దహించితి పాములం గఱపించితి నీటం
ద్రోయించితి విషాన్నంబు పెట్టించితి పెన్నికపటోపాయంబులు సేసినను నీచేతఁ
జెడక యునికి యెఱుఁగవే యింక నట్ల యమ్మాయలం బ్రయోజనంబు లేదు.

క. లే లెమ్ము బిరుద వై ర, మ్మాలమునకు నీవు నెఱుఁగు దవ్విధము కడుఁ
[1]మే లొందుతెఱవు లే దిం, కేల యొడిఁగి కష్టపడ నరేశ్వర చెపుమా. 79

వ. అని యివ్విధంబున నమ్మనుజేంద్రుండు మఱియుం బలుకఁ బెఱవారు నట్ల పలికి
రనిన విని ధృతరాష్ట్రుండు. 80

తే. ఇట్లుజంకింపఁబడి మఱియేమి సేసె, నాతనూజుండు [2]మున్ను నెన్నఁడును జంకఁ
బడినవాఁడుగాఁడక్కటపుడమినాల్గు, నెఱఁగులును వెఱఁదనపంపుసేయ బ్రదికె.81

క. పరిజనహీనత దీనత, బొరసినయెడ ముట్టుకొని రిపుప్రకరము ని
ష్ఠురవాక్యమ్ముల నమ్మెయిఁ, బరితాపము సేయ నేమిభంగి నిలిచెనో. 82

వ. అనుటయు సంజయుం డమ్మనుజపతి కి ట్లనియె నట్లు ధర్మతనయుండును
దమ్ములుఁ గొడుకులును ద్రుపదపుత్రులును బొదువుకొని పలుకుపలుకులకుఁ
జిత్తం బుత్తలపడ నాననంబు పల్లటిల్లఁ గరంబులు విదిర్చి దురం బొనర్చువాఁ
డై యప్పాండవాగ్రజుని కి ట్లనియె. 83

సీ. మీ రేవురును బరివారబాంధవమిత్రసహితుల రథికాస్త్రశస్త్రవంతు
లరు కరిస్యందనతురగసమేతుల రే నొకరుండ విహీనసహాచ
రత్వంబు విగతాయుధత్వంబు వాహనహీనత నొందితి నేవిధమున
నని యెనర్పఁగ వచ్చు నది గాక పోటుల డస్సితిఁ గడు మీకు డప్పి లేదు

తే. వరుసఁ దగ నొక్కఁడొక్కఁడ వచ్చి పోరుఁ
డిపుడ వెడలి మిమ్మందఱ నెల్ల చెలులఁ
జుట్టముల రూపుమాపెదఁ జుట్టుముట్టి
పలువు రొక్కనితోఁ బోరఁ బాడి యగునె. 84

వ. అట్లు మీరు సాలరేని. 85

ఉ. తమ్ముల నిన్నుఁ గేశవునితమ్ముని ద్రౌపదియన్నదమ్ములం
గ్రమ్మన గీ టడంచెద నొకండన యే నిదె వచ్చి బాహుద
ర్పమ్ముల నిర్ల్వారమును భానుఁడు దోఁచి సముజ్జ్వలాత్మతే
జమ్మున రూపుమాపుక్రియ సజ్జత నిల్వుము సుస్థిరుండ వై. 86

---

1 మే లొందుతెఱఁగు నీకింకేల. 2 ముందటనున్నఁడును. 3 రొకనితోఁ బెనఁగంగఁ బాడి.

తే. వినుము నీకుఁ గృష్ణునకును వెఱచి కాదు, ముంద రేనట్లు లాడుట యెందుఁజెల్లు
సమరధ ర్మంబు తెఱఁగు దెల్లముగ నెల్ల, వారలకుఁ దెల్పుటకుఁగాని వసుమతీశ.

వ. నేఁడు మిమ్ముందఱు సమయించి భీష్మద్రోణకర్ణభగద త్తబాహ్లీకజయద్రథశకుని శల్యాదు లగుబంధుమిత్రసహాయులఋణంబు దీర్చెద నని పలికినం బాండ వాగ్రజుం డి ట్లనియె. 88

చ. సమరముపాడి నీ వెఱఁగి శత్రుల గెల్వఁగ నుత్సహించు టొ
ప్పు మనుజనాథ యొక్కఁడును బూని మహాద్భుతబాహాసంపదఁ
మము వడిఁ దాఁకెదం బిలుకుమా ర్చెద నంట యుదా త్త మైనధై
ర్యమహిమ గాదె యి ట్లనినయంతన యే నటు లేల చేసెదన్. 89

చ. వలసినయస్త్రశస్త్రములు వాహనముం గొను మొక్కరుండ నిఁ
గలన జయించువాఁ డతనిగర్వము నీ వడఁ గించితేని యీ
యిల సకలంబు నైకొని వహింపుము రాజ్యవిభూతి వాఁడు నిఁ
దలపడి పోరుఁ జుట్టలును దక్కటివారలు నిల్చి చూడఁగన్. 90

వ. అనిన విని భవన్నందనుండు ధర్మనందనున కి ట్లనియె. 91

చ అరదము లెక్కి ఘోరవివిధాస్త్రచయంబుల మున్ను పోరమే
నరవర క్రొత్తచందమురణంబు కరంబు ప్రియంబు నేయు ని
ష్ఠురగదలం బడాతు లయి శూరతయుఁ మహనీయధీరతా
స్ఫురణమునుం బొగడ్త వడఁ బోరుట మే లని నిశ్చయించితిన్. 92

తే. వింతకూరలు గుడుపున వేడ్క సేయు
భంగి సంగ్రామమున నూత్నభంగు లెడఁదఁ
గౌతుకము సేయుఁ గావున గద ధరించి
నిను సహోదరులను యోధులను జయింతు. 93

చ. అనుటయుఁ బొంగి ధర్మసుతుఁ డాతనితో గద నొక్కరుండ నేఁ
గొనియెద నీదు ప్రాణము లకుంఠితబాహువిలాసభాస నై
యనవుడుఁ బుట్టలోపలి మహాభుజగేంద్రుఁడు రోఁ జనట్లు రోఁ
జె నధిప యవ్విభుండు దనచిత్తము నప్పలుకుల్ గలంచినన్. 94

దుర్యోధనుఁడు గదాయుద్ధంబు కై ప్రకటించుట.

వ. అట్లు నిశ్వాసంబు నిగుడ నొడలు పొంగఁ బటుకశాఘాతంబునం గెరలుశోక లాశ్వంబుచందంబునఁ గెరలి జలస్తంభం బుడిపికొని మడువు సంక్షోభింప నప వాసితశిలాసారోదారంబును గనకపట్టికామండితంబును నైనగదాదండంబువిపు లాంసపీఠంబున ననుర్చుకొని వెడలె నట్లు సంరంభవిజృంభితుం డై. 95

తే. గదయుఁ దానును రుచిరశృంగమువఁ బొల్చు
పర్వతము గ్రేణి సేయునీపట్టిఁ జూచి

కాలదండంబు చేకొని లీలఁ బొల్చు
జమునిఁ గా మదిఁ దలఁచిరి జనము లెల్ల. 96

వ. అతనిఁ గనుంగొని పాంచాలురును బొండవులును. 97

తే. చిఱుతనగవుతో నొండొరుచేతు లప్ప
ళించి నిర్భరసంతోషలీల నొప్పి
రమ్మహీనాథుఁ డయ్యుపహాస మెఱిఁగి
బొమలు ముడివడఁ గనుఁగవఁ బొడమఁ గెంపు. 98

వ. కోపావేశంబు నొంది యుద్వృత్తతారకంబుల వారల నెల్ల నాలోకించి. 99

క. ఈ గెలి వే లార్చెద బా,హాగర్వము మెఱయ మిమ్ము నందఱను మహీ
భాగమునఁ గూల్చి నెఱపెద, నాగదబలు పెట్టు లైన నగుఁ డందాఁకన్ 100

తే. అనుచుఁ బోటులఁ దొరుఁగురక్తాంబుధార
లంగ మెల్లను గప్పిన నప్పు డొప్పెఁ
గావిసెలయేఱు లెల్లెడఁ గలయఁ బర్వఁ
బొలుచుకులపర్వతంబుచాడ్పున నతండు. 101

వ. అట్లు ఘోరాకారుం డై నిలిచి నీకొడుకు పాండురాజుకొడుకులు బంధుమిత్ర
పరివారసమేతంబుగా నడరి యొక్కపెట్ట తస్కుం బొదువ్రదు రని శంకించి
పాండవాగ్రజుదెసఁ గనుంగొని. 102

ఉ. రం డిట యొక్కఁ డొక్కఁడ దురం బొనరింపఁగ మీరు పల్వు రొ
క్కండను నేను హేతిహతకాయత డస్సినవాఁడ నన్న నా
తం డభిమన్యు బాలుని నధర్మతఁ బ్రాణ లనేకయోధు లొ
క్కం డన కెట్లు చంపి రటు గాఁ గొను మిబ్బరంబు నావుడున్. 103

వ. నిరుత్తరుం డై యున్నభవత్తనయున కాధర్మతనయుం డి ట్లనియె. 104

క ఏ నట్లు సూపి చెప్పితిఁ, గాని యది రణంబుపాడి గామి యెఱుఁగుదుర్
రా నీను నీదుపయి మ,త్తై నికులను వెఱవ కాయితము గమ్ము నృపా. 105

క. తల సక్క ముడిచికొని ద్రిం, డలవడ బంధించి పోరి కమరి నిలువ నీ
వలచిన యట్టివ యిచ్చెద, నలఘుశిరస్త్రాణకంకటాదులు నెమ్మిన్. 106

వ. మఱియు నొక్క తెఱంగు నీమనంబున మెచ్చును నచ్చెరువును నెఱికొనం బలి
కెద నాకర్ణింపుము. 107

తే. ఏఱికొనుమీవునొకనిమాయేవురందు, వాఁడు నీతోడఁదగఁబోరువాఁడువానిఁ
జంపి మహి యేలు వానిచేఁజచ్చి త్రిదివ, సౌఖ్యమొందుము చేసితి సమయమేను.

వ. అని పలికి యుజ్జ్వలవివిధవస్త్రంబు లాతనిముందటం బెట్టించి. 109

క. విను జీవముతో నిన్నుం, జననిచ్చుట యొండు దక్క సమరంబునఁ గో
రినయది నీ కొసఁగెద నిం,తన చెడితొనె యకట యన్న దమ్ములకూర్మిన్. 110

వ. అనిన విని నీతనయుం డట్లు కాక నీవు నా కలిగెదవే యని కనకచిత్రితంబు లగుశిరస్త్రాణకంకటంబులు గైకొని ధరియించి కాంచనాచలంబు ననుకరించుచు గద చేత నమర్చి పాండవాగ్రజుం గనుంగొని. 111

సీ. కవలలో నొకఁ డొండె గాండివి యొండె పృథోదరుఁ డొండె నీవొండెఁ జేత
గద గొని యొక్కటికయ్యంబునకుఁ బూని యేర్పడ నిలిచిన నీక్షణంబ
సమయంగఁజూచెదఁ గ్రమమున మీ రెల్లనొకఁడొక్కఁ డేతేరఁ బ్రకటబాహు
దర్పంబు వొగ డొంద ధరఁ గూల వ్రేయుచు వచ్చెద మటేయు నీవారిలోన
తే. నలిగి యెవ్వఁడు దాఁకిన నట్ల నాదు
గదకు నెర నేసి వేర్చెదఁ గడు గదార
ణంబు నాతోడఁ జేయ మన్మథహరుండు
గడఁగ లేఁడు మీ కెందుఁ బోఁ గలదు నేఁడు. 112

వ. ఇవ్విధంబున దుర్యోధనుం డుద్ధతుం డై మటేయుం బెద్దయెలుంగునఁ బలుకుచుండ నతండు విన కుండఁ బద్మనాభుండు పాండవాగ్రజున కిట్లనియె. 113

చ. ఇతఁడు గదారణంబునకు నీకొలఁదిగ నినుఁ బిల్చినఁ మరు
త్పతిసుతుఁ గోరినం జిఱుతతమ్ములలో నొకనిఁ వరించినఁ
మతి సెడి రొక్కొ వీర లనుమాటకుఁ బాత్రము గాదె సాహసం
బుతఱియె మేదినీశ యిది బుద్ధి దొఱంగి తనుగ్రహంబునన్. 114

చ ఒకరునిఁ జంపి లేని సకలోర్వియుఁ గైకొను మంట నీవు ము
శికునికి మాయజూదమున సంపద లెల్లఁ ద్రయోదశాబ్దభో
గ్యకృతి నమర్చి యొడ్డినటు లైనది పండెపుఁ గయ్య మయ్యె శ
త్రుకులము నెల్ల దుగ్ధపడి త్రుంచుట దాఁ దుదిఁ బండె మాడనే. 115

చ. నరవర యొక్కటొక్కటి పెనంగఁగ భీముని నైనఁ బన్నఁ గా
దరయఁగ భీముకంటె గదయందలికౌశల మెక్కు డీమహీ
శ్వరునకు భీమసేన బలసంపద మిక్కిలి దానఁ బోవునే
వెరవునఁ గోలుపోదె భుజవీర్యము పోరుల నెందుఁ జూడమే. 116

వ. అనిన విని మహాబలనందనుండు వసుదేవనందనున కిట్లనియె. 117

శ్రీకృష్ణుఁడు భీము నగ్గించి దుర్యోధనుతోడిగదాయుద్ధమునకుఁ బనుచుట.

మ. గద నాచేతికి వచ్చినప్పుడు మహోగ్రక్రీడమై లోకము
ల్భదునాల్గుఁ సమయింతుఁ బొ మ్మనుసముల్లాసంబు న న్నొంపు దు
ర్మదసంరంభ[1]వికత్థనుం డయినకౌరవ్యాధముం జెట్లు నా
కెదు నై ప్రాణముతోడఁ బోవు నృపు నిక్లే లొ త్తె దీమాత్రకున్. 118

తే. వానిగద[2]భారమునకు నొవ్వకయు నాదు,పటుగదాదండ ముద్దండబాహుదర్ప

1 వికర్తనుం; వికర్కనుం. 2 భార మనుమాట పలదు నాదు.

లీల విలసిల్ల వ్రేయుడు నేలఁ గూల, సంతసముతోడి మెచ్చు పుట్టింతు నీకు.119

వ. అనుటయు నచ్యుతుండు ప్రియం బెసంగ నాకిమ్మీరమర్దనుమొగంబునఁ జూడ్కి నిలిపి. 120

మ. బకవిధ్వంసన మాచరించితి హిడింబప్రాణముల్ గొంటి కీ
చకనిర్మూలనకేలి సల్పితి జరాసంధాంగకస్వైరభం
జకలీల విలసిల్లి తీ వని మనుష్యస్ఫూర్తిమాత్రంబులే
యొకమర్త్యుం డెదు రెట్టు నీకు మదిలో నూహింప కిట్లాడితిన్. 121

క. కాళింగాదిక్షోణీ,పాలుర నున్మదమవాద్విపప్రకరములన్
నేల నిడి కాల జమరితి, వాలినకుమునృపకుమారవర్గంబులతోన్. 122

వ. అని పలికి కురుపతిదెసఁ గటాక్షవీక్షణంబు నిగుడ వెండియు. 123

తే. వాలిదుశ్శాసనునిఱొమ్ము వ్రయ్యఁ జీరి,నీవు నెత్తురు ద్రావఁగ నిన్ను నతఁడు
సూచుచుండియు వెఱసొచ్చిపాఱెక్కఁగాక, కవియఁజాలె నెనీపయిఁ బగనతనయ.

చ. అగపడి కచ్చువెట్టి యితఁ డాడినమాటల కిప్డు బల్లిదుం
డుగఁ గొని యేను బల్వీరుఁ గడుఁ బడి నీతనిఁ జంపకుండ నే
మిగ సమయంబు నేసి తిది మేలొకొ యంటి నృపాలుతోడ నీ
మగఁటిమిచందముల్ దలఁచి మారుతనందన యూఱడిల్లితిన్. 125

చ తులువతనంబునన్ సభకు ద్రోవది ముందల వట్టి యీడ్చి య
ట్లలఁపఁగఁ జూచి నీవు దగ నాడినరెండు దెఱంగులందుఁ బెం
పొలయఁగ దుస్సనేనుపని యొక్కటి దీర్చితి తీర్పు మింక బా
హులకసి వోవ వీనిపనియుం ద్వరితక్రమవిక్రమంబునన్. 126

తే. పరజయము నొంది కట్టుము పట్ట మఖిల,ధరణిరాజ్యంబునకు ధర్మతనయుఁ బ్రీతి
బంధులకు నెల్లఁగన్ను లపండువగుచు, నీవుఁ దమ్ములు సుఖవృత్తినెలవుకొనుఁడు.

వ. అని మఱియును. 128

చ. బరవస మొప్ప నీవు గదపండువు సేయఁ దలంచి తాఁకినం
గురుపతి నిర్జితుం డగుటకుం బవనాత్మజ యేను బూట పో
టరితన మెల్లఁ జూపుము కడంగుము నీ వని యేలిమాటమై
నరవర ధర్మసూనుఁడు వినఁ విజయం బొసఁగెఁ మఱింకికిన్. 129

వ. ఇవ్విధంబున వృకోదరునకు జయప్రదంబులగుమాటలాడి దుర్యోధనుండు దండి
మగండు శ్రమంబునుంజాలఁగలఁడునీవతిప్రయత్నంబునఁ జెనంగవలయుఁజుమ్మీ
యనిపలికె నప్పుడు సాత్యకి యాసమీరనందనునగ్గించెఁ బాంచాలురఁదక్కునుం
గలుగుధరణీశులు నబ్బలుమగనిఁ బ్రశంసించి రతం డగ్రజునాననంబాలోకించి.

చ. వినుము నరేంద్ర యేను బలవిక్రమముల్ వొగడొంద నిక్కుల
ఘ్నునిపయి నామనంబు నతికోపము పార్థుఁడు ఖాండవంబునం

దనలము పర్వఁ జేసినటు లగ్గలికఁ నిగిడించెదఁ గదం
గొనియెదఁ బ్రాణముల్ మహిం యకుంఠితశౌ స్తిగ నేలు మంతయున్. 131

ఆ మహితకీ ర్తి పుష్పవాలికఁ బూన్చెద, నిన్నుఁ జీకురాజు నేఁడు వనరుఁ
గాక శకునిబుద్ధికతమునఁ దమ కింత, పుట్టె నని తనూజుపాలియు నెఱిఁగి. 132

వ. అని పలికి సన్నాహంబు శోభిల్లు చుండ గదాదండంబుఁ గేల నమర్చి వృత్రున
కభిముఖుం డగువాసవుండునుంబోలె దుర్యోధనుదిక్కు మొగం బై నిర్వ్యా
హం బై నశుండాలంబుచందంబున నున్న యన్నరపతిఁ గనుంగొని తమయన్న
యుఁ దమ్ములు నెమ్మనంబుల సంతసిల్లఁ దాను సమరోల్లాసభాసితుం డగుచు
నతని కిట్లనియె. 133

ఉ. ఇ ట్టిది క్రూరకర్మ మని యించుక కొంకక లక్క_యింటఁ జి
చ్చొట్టితి మాయజూదమున నుత్తము ధర్మజుఁ [1]దూలఁ బుచ్చి తా
చుట్టలుఁ బెద్దలుం జెలులుఁ జూడఁగ ద్రోవది భంగపెట్టి తి
ట్టట్టన కింకఁ దత్ఫలము లన్నిటి నొందుము చేరి తగ్గ మై. 134

సీ. గాంగేయకుంభజకర్ణశల్యాదులు నీకుఁ గాఁ బెనఁగి యనేకబంధు
మిత్రులు మడిసిరి ధాత్రీపతులఁ దోడు తెచ్చితి పలువురఁ జచ్చి రంత
వట్టువారును దోడఁబుట్టువు లెల్లను గూలి రంతటికిని మూల మైన
శకుని గీటడఁగె నింకొకరుఁడ వీ వున్న వాఁడవు విను నిన్ను నేఁడు నాదు
తే గదకు నెరనేసి లోకంబు కల్మషంబు, లేను బాపెద నీరజ్జు లేల నాకుఁ
జక్క_నై రమ్ము మద్భుజా స్తంభశుంభ, దుగ్రకేళికిఁ బాత్ర మై యోట దక్కి..

చ. అనుడు నెదిర్చి నీతనయుఁ డాతని కిట్లను నేల రిత్తగ
ర్జనములు గానవే పటుభుజాకలితోగ్రగదాసముద్భట్కు
నను నిటు రమ్ము సూపుము రణంబున నీదుబలంబుఁ జేవయుఁ
మన మిటు చేరి నిల్చి వెడమాటల నాడుచు నున్కి_ యొప్పనే. 136

క. వినుము గదారణమున నసుఁ, జెనయఁగ వాసవున కైనఁ జెల్లదు[2]నీ వీ
యనిఁ బాడి దప్పఁ కుండఁగఁ, బెనఁగుము ప్రాణంబుతోడఁ బ్రిదిలెదు భీమా.

వ. అనిన విని పాంచాలురుం దక్కి_నజనపాలురుం బ్రశంసించి మత్తమాతంగంబుఁ
దలశబ్దంబుల నుబ్బం జేయునోజ రారాజుఁ బ్రహర్షంబు నొందించిరి గజ
బృంహితంబులు హయహేషితంబులును జెలంగె నాయుధంబు లెక్కుడుమె
ఱుంగులఁ బొలిచెఁ దదనంతరంబ యెల్లవారును నెడగలుగఁ గూర్చుండి రమ్ము
హావీరులు దలపడువారై వీరోద్రేకంబునం జేసి యతిలోకం బగునవష్టంభం
బున విజృంభించి యొండొరుల నవలోకించి రట్టియెడ. 138

1 గోలుపుచ్చి. 2 నీవే, యనిపాడి ; నీవే, యెనపాడి.

భీముడుర్యోధనులగదాయుద్ధము సూడ బలరాముఁడు వచ్చుట.

సీ. యదుకులదీపకుం డగురాముఁ డవ్వార్త యంతకమును విని యక్కుమారు
లాత్మశిష్యులు గాన నాహవ మొత్తుంపఁ దీవ్రయానమున నేతెంచి దృష్టి
గోచరుం డగుటయుఁ గురునాథ తగ నెల్లవారు నెదుర్కొని గారవమునఁ
బ్రణమిల్లిన నతండు ప్రత్యభివందన మాచరింపంగ ధర్మాత్మజుండు
తే. సమ్మదంబునఁ బరిరంభణమ్ము నేసె, నరుఁడుఁ గవలును ద్రౌపదీనందనులును
వందనం బొనరించిరి వారి నాతఁ, డర్భళంగి భాషణముల నాదరించె. 139

క. హరియును సాత్యకియు వినయ, భరితాంతఃకరణు లగుచుఁ బ్రణతు లయిన న
య్యిరువురును గ్రుచ్చి బెరయం, బరిరంభణ మాచరించెఁ బరమప్రీతిన్. 140

వ. ఇత్తెఱంగున నెల్లవారలు నాబలదేవునిఁ గాంచి కుశలసంప్రశ్నంబు నేసి రయ్యాదవపుంగవుండు సదుత్తరం బిచ్చి యేను బోయి పెక్కుదినంబు లయ్యె నని యుగ్గడించి మిమ్ము నిందఱను జూచుటకును నాశిష్యులగదాయుద్ధం బను సంధించుటకును వచ్చితి ననియె నమ్మరుత్తుతుండును భవత్సుతుండును గదలు నేతులన యుండ నతనిఁ జేరి భక్తిం బ్రణామంబు లాచరించిన నతం డాదరించె నంతఁ గొంతేయాగ్రజుండు రౌహిణేయుతో నన్న దమ్ములయిరువురయొక్కటి పోరు సూడు మని పలికి వారట్లు ద్వంద్వయుద్ధంబునకు సన్నద్ధులైన తెఱం గెఱిం గించిన నతండు లెస్స కాక యని యనుమతి నేసె ననిసంజయుండు ధృతరాష్ట్రు నకు రామునాగమనంబు సెప్పె ననిన విని తదీయప్రవర్తనశ్రవణకుతూహలా యత్తచిత్తుం డైనజనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 141

తే. ఉభయవాహినిసంగరోద్యోగసమయ
మున హలాయుధుఁ డేతెంచి మురహరుండు
పాండు రాజసూనులయెడఁ బక్షపాతి
యని విరాటాదిబంధులు వినఁగఁ బలికి. 142

క. హరి యెఱుఁగనిచక్కటియును, బురుషార్థము నా కెఱుంగఁ బోలునె యీని
ష్ఠురత వినఁ జూడఁ జాలక, సరస్వతీతీర్థమునకుఁ జనియెడుబుద్ధిన్. 143

వ. మీ కెఱింగించి పో వచ్చితిఁ బోయి వచ్చెదనని వాసుదేవధర్మజు లొడఁబడి యనుపఁ జనియె ననిన వింటి బలదేవుండు తీర్థయాత్ర నిర్వర్తించిన తెఱంగును భీమసుయోధనులగదాయుద్ధంబు చెల్లినభంగియు నతనికాలోన నచటి కేఁగు దేర సమకూఱినవిధంబును వివరించి చెప్పు మనిన జనమేజయునకు వైశంపా యనుం డిట్లనియె. 144

సీ. వినుము నరేంద్ర యవ్విధమునఁ జని యమ్మహాత్ముండు గోసువర్ణాదు లైన
దానార్హబహుపదార్థంబులు దనయగ్నిహోత్రంబు దెచ్చుట కుచితజనులఁ
బుచ్చె ననేకవిప్రుల నాప్తసచివుల వలయురథద్విపాశ్వములగముల

రావించెఁ దండులప్రముఖభోజనసాధనములు సంపన్నహృద్యములు గాఁగఁ

ఆ. దేరఁ బనిచె నిట్లు తీర్థయాత్రాసంవి,ధాన మాచరించి మాననీయ
మగుసరస్వతీమహాంభోధిసంగమ,స్థానమునకుఁ జనియె సవినయముగ. 145

వ. అది ప్రభాసం బనుపేరం బరఁగు నట్లందులకుఁ జని తీర్థసేవనం బనుష్ఠించి యంతనుండియుఁ బథిశ్రాంతిప్రయాణంబుల సరస్వతిచేరువ నడచి తదీయసకల తీర్థంబు లాడుచు నన్న పానంబుల నాసనశయనయానంబులను ధేనుకనక రత్నాంబరాభరణాదిద్రవ్యంబులను విప్రుల నతిప్రీతులఁ జేయుచు బాలవృద్ధ వనితావికలాంగదుర్బలప్రాయులఁ బరిశ్రాంతు లైనయెడలం దడిమికొనియథేష్ట ప్రకారంబుల శరీరస్థితి నడపింపఁ దగువారి నియోగించి మఱియు నన్యేకధర్మంబు లాచరించుచుఁ గురుక్షేత్రంబునకు వచ్చె ననుటయు జనమేజయుం డాతీర్థ విశేషంబులు విపరించి చెప్ప మనుడు వైశంపాయనుం డి ట్లనియె 146

క. ముసు చనియెఁ బ్రభాసమునకు, నని చెప్పితి నతని నది మహత్తరతీర్థ
మ్ము నరేంద్ర యందుఁ జంద్రుఁడు, [1]దనయక్ష్మం దీర్చుకొని గతవ్యథుఁ డయ్యెన్

ప్రభాసతీర్థప్రభావవర్ణనము.

వ. అత్తెఱం గెఱింగించెద దక్షకన్యకల నశ్వినీన్యాదు లగుసప్తవింశతిసంఖ్యలఁ జంద్రుండు వివాహం బయ్యె నందు రోహిణి రూపాతిశయవతి యగుటం జేసి తదాసక్తుం డైనఁ దక్కటివారు వగ నొంది తండ్రికడకుం జని చంద్రుని యన్యాయం బెఱింగించిన నాప్రజాపతి చంద్రునితోఁ నుగ్గడించి యది చాల నధర్మం బింక నిట్లు సేసి తేని శపింతుఁ జుమ్మీ సముఁడవై వర్తింపు మనుటయు నమ్మాటదెస ననాదరంబు సేసి యతండు వెండియుఁ దొంటియట్ల వర్తించిన నెఱింగి యమ్మహాత్ముండు గోపించి [2]యఱుదెవులు గొను మని శాపం బిచ్చిన నయ్యోషధినాథుండు నానాఁటికిఁ గృశుం డయ్యె న ట్లాతెవులుచేత నతండు పోఁడిమి మాలిన నోషధులు పసచెడియె దానఁ బ్రజలు డయ్యం జొచ్చి రది చంద్రక్షయహేతుకం బగుట యనుసంధించి. 148

క. దేవత లమృతాంశునితో, నీ వేటికిఁ గృశుఁడ వైతి నిక్కము చెపుమా
నావుడుఁ దనతెఱుఁ గేర్పడఁ, గా వారికి నతఁడు సెప్పెఁ గౌరవముఖ్యా. 149

క. విని వార లతనిఁ దోడ్కొని, చని ప్రార్థించుటయుఁ దగఁ బ్రసన్నుం డై యి
ట్లను దక్షుఁ డఖలభార్యా,జనులయెడఁ నడవవలయు శశి సమగ్రతిన్. 150

వ. అట్లు నడచుచు సరస్వతీజలనిధిసంగమకలితం బైనతీర్థంబుజలంబుల నిమగ్నుం డై వృద్ధిఁ బొందు వరుసన పదియేనుపదియేనుదినంబులు సంతోషంబును బ్రవర్ధ నంబు నొందం గలవాఁ డని చెప్పి వెండియు. 151

క. అమవస నమవస నాతీ,ర్థమునఁ గృతస్నానుఁ డై సుధాకరుఁడు ప్రవృ

---

1 దనుఁయము. 2 యఱుగుఁదెవులు.

ద్ధిమహితతనుఁ డగు నని యతఁ, డమరుల వీడ్కొల్పి యామృగాంకునితోడన్.

వ. పనితలకు విప్రులకు నవమానంబు సేయకుమీ యని పలికి వీడ్కొలిపె నట్లు శాపమోక్షంబు గని చంద్రుం డాతీర్థంబునకుఁ జని [1]తదీయజలస్నానంబున నాప్యాయితశరీరుం డై లోకప్రభాసుం డయ్యె నవి.గారణంబుగా నాతీర్థంబు ప్రభాసం బనుపేరం బ్రసిద్ధి నొందె నం దుండి యారోహిణీనందనుం డరిగి చమసోద్భేదనం బనుతీర్థంబున నొకరాత్రి వసియించి యుదపానంబునకుం బోయె చానివిశేషం బాకర్ణింపుము. 153

క. త్రితుఁ డనఁగా ద్వితుఁ డన నేకతుఁ డనఁగఁ దపస్విసుతులు గల రావిప్ర
త్రితయము భూపాలురకును, గ్రతుదీక్ష లొనర్చి ధేనుగణముం బడసెన్. 154

వ. వడసి యొక్కట నేతెంచునెడ నయ్యేకతద్వితులు నిజభ్రాత యగుత్రితుని వంచించి తా రాగోవులఁ దొలంగ నడిచి కొనిపోవువారుగాఁ బాపబుద్ధి కుత్స హించి రాసమయంబునఁ దెరువున నొక్కవృకం బున్నఁ దద్భయంబునం దొలంగం బోయి ప్రమాదంబునఁ ద్రితుండు నూతం బడిన నయ్యిరువురు నతని నుపేక్షించి ధేనువులం గొనిపోయి రమ్మునికుమారుండు నిర్జలం బైనయయ్యుద పానంబున నుండి సోమపానంబు సేసినం గాని యీదురితంబు వాయ దని తలంచి యజ్ఞసాధనంబునకుఁ బ్రతివిధులు సంకల్పరూపంబున సంపాదించికొని క్రతువొనరించిన దేవతలు సన్నిధి సేసి హవిర్భాగంబులు గైకొనిరి సరస్వతీ జలంబు తత్కూపంబున నుద్గతం బై యాసవనపతి నుద్ధరించె నయ్యమరులు వరం బడుగు మనిన నమ్మహాద్విజుండు. 155

తే. వినుఁ డుపస్పర్శ మిందుఁ జేసినయతండు
వడయువాఁడు మహితసోమపానఫలము
వరము నా కిది యనుటయు వార లట్లు
లవుట సంప్రీతిమై నిచ్చి దివికిఁ జనిరి. 156

వ అట్టియయ్యుదపానంబును సేవించి వినశనంబునకుఁ జనియెఁ దత్తీర్థంబు హీన జాతులకుఁ బొడసూపక నశించుఁ గావున వినశనం బనం బరఁగె మఱియు భూమికంబునకుఁ బోయె నది యప్సరోగీతనృత్యవివారభూమి యగుట భూమి కం బనఁ బ్రసిద్ధం బయ్యెఁ బదంపడి గంధర్వతీర్థంబునకు నేఁగె నది విశ్వావసు ప్రభృతిగంధర్వతపస్సిద్ధిస్థానం బం దుండి గర్గస్రోతంబునకుఁ జనియె నందు గర్గుండు సన్మునిసేవితుం డై చిరకాలంబు వసించె నచ్చోటు గదలి యాబల భద్రుండు. 157

ఆ. వినుము శంఖతీర్థమునకు నై సర్గిక,మునకు నాగధన్వమునకు వరుసఁ
జనియె నాగధన్వ మునునది వాసుకి, స్థాన మచటఁ దొల్లి సకలసురులు. 158

---

1 తదీయజలంబుల స్నాతుండై భూతశరీరంబున లోకప్రభాసుం డయ్యె.

వ. నాగేంద్రత్వమునకు వాసుకి నభిమేకించి రందుండి యానీలాంబరుండు నైమి శంబున కరిగె నయ్యెడం దొల్లి [1]సరస్వతి యనునేఱు దూరంబై యుండ నై మిశారణ్యవాసు లగుమునులు గ్రతువు సేయం దొడంగిన నాసరస్వతి వారల సంభావించుటకు మలంగి పాతేనకతంబునం దటసమీపం బయ్యె నవ్విశే షంబు విని విస్మితుం డగుచు నాహలాయుధుం డాతీర్థంబుఁ గొనియాడి స ప్తసారస్వతంబునకుం బోయె నచ్చట మంకణుం డనుమహాముని వసించుఁ దొల్లి నలినభవుసత్రంబున నైమిశారణ్యమునులయాగంబున గయుని క్రతువున సుద్దాలకునధ్వరంబున వసిష్ఠసప్తతంతువున గురునిసవనంబున నెండియు నొక మఱి యాపరమేష్ఠియజ్ఞంబున హిమవత్పుష్కరాదు లైనతత్తత్ప్రదేశంబు లకు సుప్రభయుఁ గనకాక్షియు విశాలయు సురతన్వయు సోమమాలయు సువేణియు విమలోదకయు ననునామంబుల నారీవేషయుక్త యై సరస్వతి చని యజమానసకలదేవమునిసంభావన వడసె నట్టిసప్తాకారంబుల నాసంయమియా శ్రమంబునఁ బ్రవర్తించుట నది సప్తసారస్వతం బనం బరఁగె నమ్మంకణునిచరి తంబులు మఱియును గల వాశ్చర్యకరంబులు వినుము. 159

మంకణమహాముని మాహాత్మ్యాభివర్ణనము.

సీ. అతఁడు సరస్వతి నవగాహనము సేయు చుండి యాచేరువ నోర్తు తడుపు గట్టక సీళ్లాడఁగాఁ జూడఁ దనదుశుక్లము నిర్గమించిన ఘటసురఖీ తము సేయ సప్తభేదము లొంది యది సత్పురుషు లైరి వారు మరుద్గణంబు నకు సంజననకారణం బైరి విను మొక్కనాఁ డత్తపస్వి వ్రేల్మాటి దర్భ

ఆ. గంటిఁ గూరయసరు గాఱిన నర్తించె, నతఁడు తపమునిష్ఠ కాత్మఁ బొంగి జగము లెల్ల దాన సంక్షోభ మొందె ని,ర్జరులు భీతిఁ జనిరి శంభుఁ గాన. 160

వ. కని యంతయు నెఱింగించిన నద్దేవోత్తముం డాభూదేవోత్తముపాలి కరిగి యిది యెంతటివిశేషంబు దపంబు లిట్టివే నర్తించుట మాను మని పలికి తన యంగుటంబు వ్రేలం గీఱిన నందు భస్మంబు గాఱిన నాసంయమి సిగ్గు వడి దండప్రణామంబు సేసి. 161

ఆ. దైవ మెల్లఁ దలఁప నీవ సమస్తజ,గంబులకును నేఁడుగడయు నీవ కర్మఫలదుఁడవును గర్మప్రదుండవు, నీవ కరుణ నన్నుఁ గావు మభవ. 162

వ. అని వెండియు ననేకప్రకారంబులం బ్రశంసించినం బ్రసన్నుం డై పశుపతి యతనికిఁ దపఃప్రభావం బక్షీణంబు గా వరం బిచ్చి చనియె నమ్మహాముని నృత్యంబు మానిన జగంబులసంక్షోభంబు శాంతం బయ్యె నట్టియమ్మహా త్ముననివాసం బైనస ప్తసారస్వతంబుననుండి యాసీరి యాకాశనంబునకుం బోయె వినుము తొల్లి రఘురాముని చేతఁ జచ్చినమహోదరుం డనునసురతలపునుక

1 యమ్యేటికి దూరం బై యుండునైమి.

యొక్కతపస్వికాలఁ దగిలి పుచ్చ రా కున్న నతండు వేదనం బొందుచుండం గని యాచ్యులు సరస్వతి నౌశనం బనుతీర్థంబు శుక్రుండు దపంబుసేసినచో టందుఁ బొమ్ము నీదురితంబు వాయు ననిన మహోదరనామధేయుం డగు నా సంయమి యచ్చటికిం జనినఁ గపాలంబు ముక్తం బయ్యె దానంజేసి యది కపాల మోచనం బనం బరఁగు నచ్చోటు పదలి పృథూదకంబునకుం జనియెఁ దదీయ విశేషంబు వినుము గాధియనుమహారాజుకొడుకు విశ్వామిత్రుం డనునతండు.

ఆ తండ్రియట్ల సకలధాత్రీశుఁ డై యుండి, దనుజమథనమునకు దండు వెడలి యరుగునెడ వసిష్ఠునాశ్రమంబునపాంత, విడియఁ బరిజనములు వినయ మెడలి.

వ. అందు దుర్నయంబు లాచరించిన నమ్మని కోపించి నిజహోమధేనువు నాలో కించి నీబలంబు పనుపు మనిన నది దనమాహాత్మ్యంబున నచట నావహిల్లినఘోరాకారు లగువీరులఁ బనుప వార లారాజువరూథిని మడియించిన శేషించినజనంబులు పలుగడలం బాఱి రట్లు దురవస్థ బొందునాసేనం జూచి యగ్గాధినందనుం డెల్లశక్తులకంఱె దపశ్శక్తి యొక్కు డగుట యెఱింగి యాపృథూదకంబునఁ దపంబు సేయుచుండ దానికి దేవపతి విఘ్నంబు సేయ మఱియు నియమనిష్ఠుం డై బ్రహ్మచేత బ్రాహ్మణ్యంబును బడసె నత్తీర్థంబుననుండి బల భద్రుండు బకాశ్రమంబున కరిగె నయ్యెడ బకుం డనుమునీంద్రుండు తోల్లి.

క. ధృతరాష్ట్రుం డనుధరణీ, పతి దన్ను నధఃకరించి పలికినఁ గోపా
న్వితుఁ డై హోమ మొనర్చెను, ఘృతనరమాంసముల నతనికిం గీ డొదవన్.

ఆ. నలుకఁబడినయడవి తెఱఁగున నతనిరా, ష్ట్రంబు సకలజంతుసముదయములు
నుడియ విన్ననయ్య నులికి యాభూపతి, యత్తపస్వికాలి కరుగుదెంచి. 167

వ. దండప్రణామం బాచరించి పెక్కుభంగులఁ దేలించి మున్ను ధేనునిమిత్తం బగుదుర్భాషణంబుల నింత పుట్టుటం జేసి యాసంయమికి ననేకధేనువుల నొసంగి దురితోపశాంతి యొనర్చె నట్టిబకాశ్రమంబుననుండి రేవతీరమణుండు యయాతంబునకుం బోయె నందు యయాతియజ్ఞంబున భోజనసమయంబున ఘృతదుగ్ధాదులయందు విప్రుం డెయ్యది గోరిన నది యెల్ల సరస్వతి సంపూర్ణమనోరథంబు గా నొసంగుచు వచ్చె నయ్యెడ గదలి వసిష్ఠావగాహంబునకు వచ్చేఁ దత్పుణ్యదేశంబు, దొల్లి విశ్వామిత్రునాశ్రమం బతండు వసిష్ఠునెడఁ దపోవిషయమత్సరంబునఁ గుపితుం డై. 168

సీ. అతని వధించుటకై సరస్వతి మఱి దలఁచిన నానది తత్క్షణంబ
సౌమ్యవేషంబునఁ జనుదెంచి నిభృత యై పనియేమి యనిన నమ్మని వసిష్ఠుఁ
గొనిరమ్ము నాకడ కని పంచెఁ బంచిన వార లిద్దఱతోపోవై భవంబు
నకు భయ మందుచు నరనాథ యరిగి వసిష్ఠున కప్పని సెప్పేఁ దెలియ

తే. నాతఁ డవ్వాహినికి నిట్టు లనియె నన్ను, నీవు గొనిపోక తక్కిన నీకు శాప

మిచ్చు నగ్గాధిసుతుఁడు దదిచ్ఛ సలుపు, మించుకేనియుఁ గొంకక యెప్పుడైన.

వ. అని యనుజ్ఞ యిచ్చిన సరస్వతి యత్తపస్వి తనచేరువ నొకప్పుడు జపయుక్తుం డై యుండం గూలాపహరణంబు సేసి వఱుత నమ్మహాత్ముం గొనిపోయిన నతం డాంగిరసమంత్రంబుల నత్తరంగిణిం బ్రణుతించె నదియు సంప్రీత యగుచు నమ్మని విశ్వామిత్రునకు సన్నిహితుం జేసిన నతని నగ్గాధిసూనుండు వధియింప సాధనం బన్వేషించునాలోన వంచించి యాప్రవాహం బన్వసిష్ఠుఁ దొలంగించినఁ గోపించి విశ్వామిత్రుండు శోణితవాహిని వగుమని శపించిన నొక్కసంవత్సరం బత్తటిని దైత్యసేవిత యై యుండె నత్తీర్థంబునకుఁ గొందఱుమును లేతెంచి యాదురవస్థ యాలోకించి. 170

తే. అమ్మహానది నడిగి వా రత్తెఱంగు, దెలిసి నిజయత్న బలమునఁ దీర్పఁ దీఱె
నట్టిదురవస్థ వారలు నాత్మఁ బ్రీతి, యూనఁ జలిపిరి పావనస్నానవిధులు. 171

వ. అప్పుడు గొందఱు బ్రహ్మరాక్షసు లమ్మునులకుఁ బ్రణమిల్లి తమచేసినవి ప్రద్వేషగురుజనావమానదుష్టాన్నభక్షణంబు లగుపాతకంబులు వేఱువేఱ యుపన్యసించి యే మియ్యెడ వసియించి యున్న వారము మాకు నిష్కృతి యనుగ్రహింపవలయు ననుటయు వార లాపనికి సరస్వతిం బ్రార్థించిన నమ్మహానది యరుణానదివలన నట్టితెఱం గగు నెఱుంగుం గావున నిగూఢంబుగా నరుణం దనలోనికిఁ దెచ్చి దీన మజ్జనంబు సేయుఁ డని యనుమతి నేసిన. 172

ఆ అజ్జలమునఁ గ్రుంకి యాబ్రహ్మరాక్షసుల్, తనువు లచట విడిచి ధర్మపరుల
గతికిఁ బోయి రట్టు లతిగూఢ మై యున్న ,యరుణ తెఱఁ గెఱిఁగి యమరపతియు.

వ. తాను సఖ్యంబు సేసి నమ్మించి నముచిఁ జంపినపాపంబు తదీయస్నానంబునం బాపికొనియె నట్టిపుణ్యస్థానంబునుండి యుత్తాలధ్వజుండు సోమతీర్థంబునకుం జనియె నది సోముండు రాజసూయంబు చేసినచోటయ్యెడ ననిమిషులు షణ్ముఖునకు నిర్జరసేనాధిపత్యంబునకు నభిషేకంబు సేసి రతండు తారకాదులైనయసురులం దెగటార్చె నతనిజననాదివృత్తాంతంబు కౌరవవంశజాతుండ వగునీకు వినఁ దగుఁ జెప్పెద నాకర్ణింపుము. 174

కుమారస్వామిప్రభావాభివర్ణనము.

ఆ హరుఁడు దనదువీర్య మగ్నియం దిడిన వ,హింపఁజాల కజున కెఱుఁగఁజెప్పి
యతఁడు వనుప దాని నగ్ని గంగాగర్భ,భూతముగ నొనర్చె భూపవర్య. 175

వ. తేజోమయం బైనయాగర్భంబు గంగ హిమవన్నగంబుమీఁద సముత్సృష్టంబు సేసినఁ గనకమయం బైనశరస్తంబంబున నగ్నిసన్నిభుం డగుకుమారుం డై యొప్పె నయ్యెడ మెలంగుకృత్తిక లక్కుమారుం గని పుత్రార్థిను లై యందఱు నొక్కపెట్ట వీడు మాకొడు కని పలుకుచుఁ గరతలంబుల నెత్త నప్పుడయ్యగ్నిఅచన్నులుం జేఁపిన నద్దారకుండు చంద్రనిభంబులైనయాననంబు

లాఱు దాల్చి సప్తమాతృస్తన్యపానం బాచరించిన విస్మయప్రమోదభరిత లై వారలాశిశువు నెప్పటియెడన యునిచి రట్లయ్యగ్నిభవుండు గాంగేయుండును శరజన్ముండును గార్తికేయుండును నయ్యో నయ్యోడకు బృహస్పతి యే తెంచి జాతకర్మాద్యనుష్ఠానంబుల నిర్వర్తించి పోయెఁ దత్ప్రదేశంబు దనమహాను భావంబున జాతరూపమయం బై యుండు. 176

క. వినుమక్కుమారుఁడు త్తమ, మనఁ దగియెడుతపము దనవిహారముగా వ
ర్ధన మొందెథాత్రిథాత్రిగ, ధనురాగమమును శ్రుతులునుదనుఁగొలువంగన్.

వ. ఒక్కనాఁ డక్కుమారుం జూచువేడుక శివుండు శైలకన్యకయుం దానుఁ బ్రకృష్టబలపరాక్రమంబులు నానాప్రకారవదనశరీరంబులు గలుగుప్రమథ గణంబు గొలువ నయ్యోడకుఁ జనుదెంచె నప్పుడు బ్రహ్మవిష్ణులును నింద్రాది దిక్పాలురును రుద్రాదిత్యమరుద్వసుప్రభృతిసకలసురులును గరుడగంధర్వ కిన్నరకింపురుషసిద్ధవిద్యాధరయక్షాదిదివ్యులును మునులును మఱియుఁ బితృ దేవతలును ననుచరసమేతు లై యే తెంచిరి మూర్తిమంతంబు లై యోషధి సరిత్సముద్రపర్వతంబులు నరుదెంచె నిట్లు నిజదర్శనకౌతుకంబున వచ్చిన యమ్మహాసమూహంబున కభిముఖుం డై యోగబలాన్వితుఁ డగునబ్బాలుండు రా ననీల్లగ్రీవుండు నిరీక్షించి యంతర్గతంబున. 178

తే. ఉమయు నగ్నియు గంగయు నుండ నన్ను, గారవంబున నధికునిఁగాఁ దలంచి
చక్క నాపాలి కే తెంచునొక్కొ వీఁడు, సంభృతస్నేహభక్తివిస్రంభుఁ డగుచు.

క. అనుచుండఁగ నమ్మువ్వురు, తనతనచిత్తమున నట్ల తలఁపఁగ నది యె
ల్లను దివ్యబోధమునఁ గని, కొని యబ్బాలుండు యోగకుశలత వెలయన్.

వ. మూర్తిచతుష్టయంబు దాల్చి యన్నలువురయొద్దకు నేకకాలంబున జనినం గని యెల్లవారు నద్భుతమగ్నమానసు లై రక్కుమారుండు పదంపడి యొక్క రుం డై పొలిచి నిలిచె నప్పుడు. 181

చ. హరుఁడును గంగయుఁ శిఖియు నంబికయుం బ్రణిపాతపూర్వని
ర్భరవినయంబుతోడఁ దగఁ బద్మజుఁ జేరి మహత్త్వయిక్కుమా
రురుచిరమూర్తికిఁ గుణగురుత్వవిభూతికి నీడు గాఁగ ని
స్మరసి యుదాత్తమైనపద మన్న నతండు ప్రియం బెలర్పఁగన్. 182

వ. దేవహితపరుం డగుటంజేసి చిత్తంబునఁ దలపోసి వీఁడు దేవసేనకుం బతియగుం గాక యని నిశ్చయించి వారల వీక్షించి యవ్విధ మెల్లవారును వినం దెలియఁ బలికి శక్రవరదానాదులగుమేటివేల్పుల నబ్బాలునకుం జూపి వీరునీకు రక్షణీయు లని యప్పగించె నయ్యమరవరు లక్కుమారు నభిషేకంబు సేయుద మని వారి జాసనుం బురస్కరించుకొని యెల్లవారును దోడన యరుగుదేర సరస్వతీసమీ పంబునకుం జని సకలరత్నమయం బైనదివ్యపీఠంబు హిమవంతుండు వెట్ట నం

దాభూతపతిపుత్రునిచి బృహస్పతిహోమకార్యంబు నిర్వర్తింపనీశానవిష్ణువిధి కౌశికులు లోనుగా నమరముఖ్యు లభిషేకద్రవ్యంబులు సారస్వతజలపూర్ణమణి కనకకలశంబులు ధరియించి గంధర్వాప్సరోగణంబులు సంగీతమంగళం బాచరింప మహాముని ప్రకరపుణ్యాహఘోషంబులు సెలంగ నుమాశ్రీసరస్వతీశచీప్రముఖ లైనపుణ్యాంగనలు దీవనలతో నేసలొలుక నభిషేకించి సమ్మోదంబున నేనాధి పత్యంబునకుం బట్టంబు గట్టి లొల్లి తత్పదేశంబున దేవతలు జలాధిపత్యంబు నకు వరుణు నభిషిక్తుం జేసి రవ్వరుణాభిషేకంబుకంటెఁ గుమారాభిషేకం బొ ప్పె నప్పావకసంభవునకుఁ గామదమనకమలభవశార్జ్గిశతమఖప్రముఖు లగు సకలప్రభువ్రులు దమతమయనుచరులయందు రూపగుణబలపరాక్రమాధికు లైన వారి నేఱి భీమఘంటాకర్ణసంక్రమదండధరసహితు లగునానేకవీరుల నొసంగి వారల బెరసి వర్తించుటకుఁ దగిననేనాంగసముదయంబు నమ్మహితాత్మునకు మూలబలంబుగా నొనర్చి రబ్బలంబులఁ జిత్రాభరణవర్మాయుధధరులును వివిధ ప్రకారాకారులు నగుగజకర్ణనికుంభకుముదాదు లైనసైనికులు మెఱసి యుల్ల సిల్లి రమ్మూకలతో శత్రుభయంకరంబులగుచు మాతృకాగణంబులు ప్రభాసినీ విశాలాక్షీపాలితాపురస్సరంబు లై పొలిచె నట్టియెడ. 183

సీ. శంకరుఁ డుదితభాస్కరనిభధ్వజమును వాసవుఁ డసురవిధ్వంసకరణ
పరిణతశక్తియు హరి బలవర్ధవి యగువనమాలయు నగజ యొప్పుడు
మాయనివెలిపట్టుదోయిని గంగ యుజ్జ్వలసుధామయకమండలువు గురుఁడు
దీప్తదండము నైనతేయుండు మహితమయూరంబు వరుణుం డుదారరూప
తే. మైనతామ్రచూడంబును నర్కవిభుఁడు, దర్పితచ్ఛాగమును శతదళభవుండు
లసితకృష్ణాజినంబును నసమసమర, జయము నొసఁగిరి ప్రీతి నాషణ్ముఖునకు. 184

వ. ఇట్లు సిద్ధస్వరూపదీపితుం డైనయతని నాపోపక చూచుచు శంకరుండు వీని కీవిభవంబునకు ననాయాసంబున నమరవిరోధినాశంబు గావించుటకు వల యు నని తలంచి భూతమయం బగుమహాసైన్యంబు సమర్పించె నప్పు డింద్రాది బృందారకులు నిజబలసందోహంబులతో నాబర్హిర్వాహసుఁ బరివేష్టించిరి శంఖ భేరీపణవగోముఖప్రముఖతూర్యంబులు దిక్కులు పిక్కటిల్లఁ జెలంగె నట్లు మహతి యగుదేవసేనకుఁ బతి యై యమ్మహాసేనుండు సురముఖ్యులఁ జూచి మీ కెవ్వరినేనియుం జంపను జెఱుపను వలసియున్నది యట్టిబల్లిదంపుబగఱిం బరిమార్చెదనని వరం బిచ్చిన వారలు బహుప్రమోదంబు నొందిరి సేన యార్చినఁ ద్రిలోకంబులు నాదమయంబు లయ్యె నవ్విధంబున విశాఖుని నుత్తమపదస్థునిఁ గావించి విరించి వైకుంఠశ్రీకంఠులు నిజేచ్ఛఁ జనిరి పదంపడి యగ్గుహుండు దేవతలు దారకాసురునివలన నలంగి యునికి యొఱిఁగి. 185

క బలయుతముగ నడచిన న, బ్బలియుండు ననేకదైత్యబలములతో న

గ్గలిక నెదురు నడచెను డ,డ్బలయుగమున కక్క-జంపుభండన మయ్యెన్. 186

కుమారస్వామి తారకాతుం జంపి దేవతలకు ముదంబు సేయుట.

వ. అట్టియెడ. 187

క. తనదోరలుఁ దాను దాపక, దనుజేంద్రుఁడు గార్తికేయుఁ దాఁకిన నమృతా
శనగణసమ్మదసంపా,దనుఁ డగుచును శక్తి యతఁడు ధరియించె నృపా. 188

వ. అమ్మహానీయసాధనంబున ననేకకోటిశక్తు లుద్భవించి నానాదానవప్రకరంబుల బడలువడం జేసి యుల్కాసహస్రంబుల పిడుగులతండంబుల మ్రోఁతచందం బున వికారం బావహిల్ల నది ప్రయోగించి యమ్మహాత్ముండు మహిమత్రిపాద భృతోదరు లనుదనుజసేనాపతులం బొలియింప నిలింపసైన్యంబులు సంరం భంబున దైత్యబలంబులం దెగటార్చె నక్కుమారుండు ప్రయోగింప నాశక్తి పగతురం బిలుకుమార్చి క్రమ్మఱఁ గరతలంబునకు వచ్చు చుండె నత్తారకుం డట్లు దమవారు సమసిన సక్రోధుం డై యగ్గహానిఁ గిట్టి బెట్టిదం బగునతని శక్త్యస్త్రంబులతాఁకునం బడియె నిట్లు జయంబు నేకొని యకార్తికేయుండు వెలిం గె విబుధులు ప్రమోదంబు నొందిరి పదంపడి. 189

క. బలికొడుకు బాణుఁ డనియెడు, బలవదసురవల్లభుండు బాధించు నమ
ర్త్యులఁ గ్రౌంచపర్వతాశ్రయ,బలిష్ఠుఁ డయి జగములెల్ల భయముం బొందన్. 191

వ దాని విని యమ్మహాసేనుండు. 191

మ. కడిమిం బోయి మహోగ్రశక్తినిహతిం గ్రౌంచంబు భేదించి యొ
క్కుఁడుగర్వంబున వచ్చి మారొక్కనిన రణోన్మాథుఁ దత్సైన్యముం
గడువేగంబున రూపుమాపి మునిసంఘంబుల్ ప్రశంసింపఁ బె
ల్లడరఁ నిర్జరదుందుభిధ్వనులు పుష్పాసార మొప్పారఁగన్. 192

వ. త్రిభువనానందకరుం డై విజయవిభవాతిశయంబున నొప్పె ని ట్లుఖలలోక సంభావనీయం బగుషణ్ముఖచరితంబు లాకర్ణించి కృతార్థుండవైతి కౌరవాన్వయ పావన యాబలదేవవృత్తాంతంబుకొఱంత వినుమతం డత్తీర్థంబునఁ బ్రతి ష్ఠితుం డైనకుమారునకుఁ బ్రదక్షిణప్రణామంబు లాచరించి యందలిపెద్దలు కుమారాభిషేకంబు సెప్పఁ జెవులపండువు సేసి. 193

ఆ. అగ్నితీర్థమునకు నరిగె నయ్యెడఁ దొల్లి, యగ్ని డాఁగియున్న నమరు లచటి
కేఁగుదెంచి కాంచి రిద్ధశమీగర్భ, లీనుఁ డైనయతని మానవేంద్ర. 194

వ. భృగుశాపంబునం బ్రాపించుసర్వభక్షకత్వంబునకుఁ జాలక దొలంగినయగ్ని దేవు నట్లు గని బ్రహ్మాదిదేవత లమ్మునివచనం బమోఘంబు గావున నీవు సర్వ భక్షణుం డయ్యు మాలో నగ్రపూజ్యుండ వని యొడంబఱిచి నిజస్థానంబు లకుం జనునప్పు డత్తీర్థంబు పరమపావనం బని తజ్జలంబులఁ గృతస్నానుఁ డైరి

యందుండి యాసీరి కౌబేరతీర్థంబునకుం జనియె నది కుబేరుండు దపంబు నేసి ధనాధిపత్యంబు మొద లైనవరంబులు వడసినచో టయ్యెడ గదలి యతండు.

ప్రభావతి యనుమునికన్యకమహిమాభివర్ణనము.

సీ. బదరిపాచననామ పరమతీర్థమునకుఁ జనియె భరద్వాజతనయ తొల్లి
యచటఁ బ్రభావతి యనునది యింద్రుండు పతిగాఁగఁ గోరి తపంబు నేయ
నతఁడు వసిష్ఠునాకృతి దాల్చి వచ్చిన నయ్యింతి యర్ఘ్యపాద్యాదు లిచ్చి
భక్తితోఁ జేరి మత్పాణి శక్రున కిచ్చు దాన నవ్వూనిక మానఁ గాని

తే. వలయుపనిఁ బంపుఁ డన్న నవ్వాలయ నమ్మ
హత్తుఁ డది యట్ల యగుఁ గాని యతివ వీనిఁ
బక్వములు సేయు మని కొన్ని బదరిఫలము
లానితంబినిచే నిచ్చి యవ్వల నుండ. 196

వ. అదియును గృతస్నానయుఁ గలితధౌతపరిధానయు నై ప్రొయి నగ్ని రాఁజఁ బెట్టి యాఘలంబులు జలంబులతోడఁ గూడ నెక్కించి వండుచుండ నవి పాకం బునకు రాకయుండ వెండియుఁ దనసవరించినకాష్ఠంబులు గ్రమంబున నిడి యనలంబు ప్రబలంబు సేయఁ గాష్ఠంబులు సమసెఁ గాని యం దేఁగుబండ్లురియ వయ్యెఁ గాష్ఠంబులు గలయెడకుం బోయి తెచ్చునంత కగ్ని యాతెనేని దుష్పాకం బగు నని యామగువ తనకా లింధనంబుగా నిడి పాకంబు నేయఁ గనుంగొని పాకశాసనుం డచ్చెరు వొంది ప్రత్యక్షుం బై శుభాంగి నీచునిష్ఠా తిశయంబునకు మెచ్చితి భవదభిమతం బిచ్చితి నీతనువు విడిచి త్రిదివమ్మునకు రమ్ము సర్వపాపహరం బై యీతీర్థంబు లోకత్రయప్రఖ్యాతం బయ్యెడు మనియె నమ్మహాభాగయు నాసుమనోవిభునకు మనోరమ యై వెలసె నట్టిబదరి పాచనంబుననుండి. 197

ఆ. ఇంద్రతీర్థమునకు నేఁగె నాబలభద్రుఁ, డచట నూఱుక్రతువు లాచరించి
యనిమిషేశ్వరుండు గనియె శతక్రతుఁ, డనుప్రసిద్ధితోడ నతులపదము. 198

వ. అచ్చోటు గదలి హలాయుధుండు రామతీర్థంబునకుం బోయెఁ బలుమాఱు రాజుల నెల్లను బొరిగొని పరశురాముం డతృప్తుం డై ప్రాయశ్చిత్తంబుగా నయ్యెడఁ గశ్యపునుపదర్శనంబున రాజసూయంబులు నశ్వమేధంబులు వాజిపే యంబులు ననేకంబు లొనర్చి యమ్మునీంద్రునకు దక్షిణ సమస్తక్షోణియు నొ సంగె నందుండి యయ్యేకకుండలుండు యామునంబునకుఁ జనియె నది వరు ణుండు రాజసూయంబులు సేసినప ట్టయ్యధ్వరంబునవసానంబున దేవాసురు లకు సకలభూతసంక్షయకరం బగుచున్న సంగరంబు ప్రవర్తించె. 199

ఆ. అచటు గదలి యాతఁ డాదిత్యతీర్థసం,సేవనమున కరిగె ధీవిశాల
యందుఁ గ్రతు వొనర్చి యాదిత్యుఁ డుజ్జ్వల, జ్యోతిషాధిపత్యశోభి యయ్యె.

న. పైలపాయనుండును శుకుండును గృష్ణుండును జైమినియు మఱియును దేవల జైగీషవ్యాదు లగునైష్ఠికు లనేకు లయ్యెడ నద్భుతయోగసిద్ధిం బొందిరి. 201

తే. అచటనుండి సారస్వత మనువసిష్ఠ, తీర్థమున కేఁగె నాబలదేవుఁ డధిప
యందుఁ దొల్లి నిష్ఠాతిశయంబుమై ద,ధీచి యనుముని నియమంబు లాచరించె.

వ. ఆనియమాచరణంబునకు నింద్రుండు శంకించి తద్విఘ్నకరణంబునకు నలంబుస యనునప్సరోవనితం బుత్తేంచినఁ దదీయదర్శనంబున నమ్మునివీర్యంబు స్ఖలించిన దాని సరస్వతి గర్భంబుగా ధరియించి పుత్త్రుం గాంచి తపస్వీజనగోష్ఠి నున్న య త్తపోధనుకడకుఁ దెచ్చి వీడు నీకొడుకు భవత్తేజంబు వృథ వోనీక యేను వహించి కాంచితి వీనిం గైకొను మనిన నతండు వాని నెత్తికొని యాలింగనం బును మూర్ధఘ్రాణంబును జేసి యాసరిద్వర నాలోకించి నీవు బ్రహ్మసరస్సున జనియించితి పుణ్యనదులయందు మేటి వని సంస్తుతించి నీజలంబులం దర్ప ణంబు సేసిన విశ్వేదేవతలుఁ బితరులు గంధర్వులుఁ దృప్తు లౌదు రని యను గ్రహించి యిక్కుమారుండు నీవేర సారస్వతుం డనంబరఁగుఁ బదంపడి పండ్రె డేం డ్లనావృష్టి యైన నయ్యాపదఁ బొంద కుండఁ జెక్కుండ్రుమునుల రక్షించి వేదాధ్యయనంబులు సేయించు నని చెప్పి యొప్పగించిన సరస్వతి ప్రీత యై తనయుం గొని చనియె నాశాలంబున. 203

క. అమరులకు నసురులకుఁ గల,హము గలిగిన బలవిరోధి యాయుధనికురుం
బము సవరించుమహోద్యో,గమునఁ బ్రవర్తించె వీరకౌతుక మలరన్ 204

వ. అట్లుద్యోగించి. 205

చ. జగముల నెందునుం బడయఁ జాల కతండు దధీచియస్థులం
దగియెడునాయుధంబు లగుఁ దత్పరతం జని వేఁడ నాతఁ డి
చ్చు గురుతరాతి యోజ్జ్వలయశోనిరతుం డని పంపఁగా నిలిం
పగణము వోయి వేఁడిన నృపాలక యిచ్చె నతండు ప్రీతితోన్. 206

వ. ఇచ్చి యతం డవ్యయలోకంబున కరిగె నమరవరుండును దదస్థుల వజ్రా యుధంబు నొనర్చి పేర్చె నంత నాసారస్వతుండు ద్వాదశవార్షికం బగు ననావృష్టిదురితంబునఁ దన్నుం జేరి పిన్న యనక విద్యావిశేషకలితం బైనగౌర వంబున శిష్యత్వంబు భజియించినయమునదివేవురు మునుల సరస్వతీప్రభావ జనితం బగునన్నంబున రక్షించుచు వేదంబుఁ జదివించె నాసారస్వతతీర్థంబున సుండి యాసంకర్షణుండు వృద్ధకన్యాశ్రమంబునకుం బోయె నయ్యెడ గర్గవంశ వర్ధ్యం డగుశుని యనుతపోధనుండు. 207

తే. పరమతపమున నొకకన్య బడసి పెంచి, దివమునకు నేఁగె నది తపస్థినిరతఁబూని
పతి వరింపంగ నొల్లక బ్రహ్మచర్య,మున వెలింగి యయ్యాశ్రమమున వసించె.

వ. పదంపడి యత్యంతవృద్ధయై పరలోకగమనంబు గోరె నప్పుడు యదృచ్ఛాసన్ని

హితుం డైననారదుం డక్కన్యక కి ట్లనియె. 209

క. విను పాణిగ్రహణము నే,యనివనితకుఁ బుణ్యలోక మప్రాప్యము గా
వున నేయుపాయమున నై,నను దగియెడువరు వరింపు నలినదళాక్షీ. 210

ఆ. అనిన నిజతపంబునర్ధంబు లంచంబు, గాఁగ నిచ్చి యదియు గాలవాత్మ
జుని వరించె నతఁడు సుదతితో సమయంబు, పలికికొనియె ధరణిపాలవర్య. 211

వ. సమయంబు నేకరాత్రసహావాససమ్మతికలితం బట్లు పాణిగ్రహణసంస్కారవతి యై యావృద్ధకన్యక దైవయోగంబున నారాత్రి మనోహరయౌవనయుఁ బరమానులేపనమాల్యాంబరభూషణాభిరామయు నయ్యె నమ్మునియుఁ బ్రీతుండై యన్నాతిసంగతి నన్నిసి గడపెఁ బ్రభాతంబున నన్నితంబిని యతని కిట్లనియె.

తే. ఒక్కరేయి నీపాల నాయనికి గాఁగఁ, బలికికొన్నార మది నెల్లె నలఘుచరిత
పోయి వచ్చెద నని దివంబునకుఁ బోవ, నుత్సహించె నమ్మని మది నుమ్మలింప.

వ. ఇట్లుత్సహించి యిత్తీరంబున దేవఋషిపితృతర్పణపరుం డై యొక్కనాఁ డుప వసించినవాఁడు పంచాశద్వత్సరపరిపూరణీయం బగునైష్ఠికబ్రహ్మచర్యఫలంబు పడయువాఁ డని పలికి తనువు విడిచి దివంబున కరిగెఁ గురువంశోత్తమా యయ్యెడ నారేవతీపతి శల్యుండు రణంబునఁ బాండవులచేత నిహతుండగుట విని వగచుచు నచ్చటికిఁ జేరువ యగుశమంతపంచకంబునకుం జని యందులమునులఁ గురుక్షేత్రవిశేషంబు లడిగిన వార లతనికి నది ప్రజాపతియు త్తరవేది యనియు ను సమస్తదేవతలు నందు వరిష్ఠంబు లగుసత్రంబు లాచరించి రనియును దాని గురుం డనురాజు దున్నుటంజేసి దానికిఁ గురుక్షేత్రం బనునామంబు గలిగె ననియు నెఱింగించిన నయ్యేకకుండలుం డాభూమీశ్వరుఁ డేమిప్రయోజనంబు నకు దున్నె ననుటయు నాతపోధను లి ట్లనిరి. 214

కురుక్షేత్రప్రభావాభివర్ణనము.

సీ. ఇందుఁ బుట్టినజను లెల్లను దుదిఁ ద్రిదివంబున కరుగంగ వలయు ననిమ
నంబునఁ గోరి యన్నరపతి దున్నంగ నింద్రుఁడు సనుదెంచి యేల యిచటఁ
దునియెద వనిన నమ్మనుజాధిపతి తనకోర్కి సెప్పిన గేలిగొనుచుఁ జనియెఁ
బలుమఱు నద్దేవపతి వచ్చి పెండియు నుల్లసమాడుచు నుండు [1] నతని

ఆ. నతఁడు నిష్ఠ గుంద కనిశంబు దున్నంగ, వరముఁ బ్రీతి నొసఁగువాఁడు గాఁగ
నమరు లెఱుఁగ నిశ్చయము సేసి యాశక్రుఁ, డచటి కేగుదెంచి యతనితోడ.

వ. ఈపుణ్యక్షేత్రంబున నిరాహారు లై దేహంబు విడిచినవారలకును నిందు సమరంబు సేసి సమ్యక్ప్రకారంబున మృతిఁ బొందినసమస్తజంతువులకును సురలోకప్రాప్తి గలిగెడు మని వల్కి [2]నిజస్థానంబునకుం జనియె నట్లు చను చుండి యాశతమఖుఁడు సంభావనాతిశయంబున. 216

---

1 నతఁడుఁ, దనదునిష్ఠ. 2 దివికిం జనియె.

క. గాలిఁ గురుక్షేత్రంబున, ధూలి తనువుఁ జెంది నరునిదుష్కర్మములం
దోలి యతనికి ధరిత్రిం, దూలి [1]మధురలీల మై నతులగతి యొసఁగున్. 217

వ. అని నిర్దేశించినఁ గురునృపాలుండును గృతకృత్యుం డై సంతోషించె నని చెప్పుటయు నా ప్రలంబవైరి ప్రమోదభరితుం డగుచు మెలంగి యశ్వత్థమధూ
కామ్రబిల్వాదిభూరుహోపశోభితం బైననిజపూర్వాశ్రమంబుఁ గనుంగొని
యిది యెవ్వరియాశ్రమం బని యడిగిన నమ్మును లియ్యెడఁ దొల్లి విష్ణుదేవుండు
దపంబు సేసినచోటు మఱియు శాండిల్యప్రభృతు లిందు యోగసిద్ధిం బొందిరనిన
విని యయ్యాశ్రమంబుఁ గొనియాడి తత్ప్రదేశంబున బహిఃపరివారంబునెల్ల
వీడుకొల్పి యొక్కపుణ్యాచలం బెక్కి దానితటంబున సమస్తలంబున మునిజన
సహితంబుగ నాసీనుం డయ్యె నాసమయంబున నిచ్చటికి జటామండలకలితుం
డును గుశచీరచ్ఛాయాసుందరుండును గలహప్రియుండును నగునారదుండు
హేమదండంబును మణికమండలువును గచ్ఛపవీణయుం బొలుపుమిగుల నేతెం
చిన నెల్లవారలుం ప్రత్యుత్థానప్రణామంబు లాచరించి సుఖోపవిష్టుం జేసి
పరివేష్టించి రాదేవమునిం గొల్చియుండి యబ్బలదేవుండు. 218

క. కురువృత్తాంతం బడిగినఁ, గర మేర్పడఁ జెప్పె నతఁడు గాంగేయుండున్
గురుఁడును గర్ణుఁడు శల్యుఁడు, వరుస ననిం దెగుట కౌరవక్షితినాథా. 219

వ. మఱియును మృతు లైననృపకుమారాదియోధవీరులం జెప్పి పదునెనిమిదివ
సంబులఁ జెల్లినసంగరంబు తెఱుంగును సంక్షేపరూపంబునఁ దెలియఁ బలికి
దుర్యోధనసైన్యం బంతయు సమయుటయు నందుఁ గృపాశ్వత్థామకృతవర్మలు
బ్రదికిపోవుటయు నన్నరపాలుఁ డోడి పాఱి ద్వైపాయనహ్రదంబు సొచ్చి
జలంబుల సంస్తంభించి డాఁగుటయు నది పాండవు లెఱింగి సపరివారంబుగఁ
జనుదెంచి యమ్మడువుఁ జుట్టుముట్టి బెట్టిదంపుమాట లాడుటయు దానం గనలి
యమ్మనుజవరుండు మడువు వెడలి వచ్చుటయు నెఱింగించి చిరుదుమగ లగుప
గతురు పెక్కండ్రు పొదివికొని యుండం గురుపతియు నుక్కు దక్కక యున్న
వాఁ డద్దండితనంబుఁ జూచిన మెత్తు మీ వని యుగ్గడించి. 220

చ అతనికి భీమసేనునకు నాహవ మయ్యెడు నొంటిమై మహా
ద్భుతబలశౌర్య [2]ధైర్యములఁ బొల్చుభవత్ప్రియశిష్యులఁ సుశి
క్షితులఁ గనుంగొనం దలఁపు చిత్తమునఁ మొలతెంచునేనిఁ బొ
మ్మతులగదాకృతోజ్జ్వలవిహార ముదారనిరూఢి నొప్పెడున్. 221

వ. అనిన విని యమ్మునీంద్రునిం దక్కటిమునులను వీడ్కొని యచలంబు డిగ్గి
యభ్యంతరపరిజనంబుల నిజపురంబున కనిచి యన్నీలాంబరుం డరదంబు సమీ
పంబునకుఁ జని సరస్వతి నాలోకించి. 222

---

1 యమరలీలమై. 2 ధుర్యులనఁ.

చ. అరయఁగ మేటిపుణ్యనదులందు సరస్వతి సౌఖ్యసంపదల్
నరులకుఁ గల్గు నిజ్జగమునం బరలోకమునందు నీసరి
ద్వర నొకనాఁడు నేరినను వాసుదముఖ్యసమస్తదేవతా
వరులును నిందు మేల్ వడయవత్తురు సంస్మృతి సాలు సిద్ధికిన్. 223

తే. అనుచుఁ బలుమాఱు చూచుచు నధికభక్తి
మోడ్పుఁగేలు శిరంబున మోపికొనుచుఁ
బుణ్యతమనిజమూర్తి విస్ఫూర్తి మెఱయ
నమ్మురారాతిపూర్వజుఁ డరద మెక్కి. 224

వ అతిత్వరితగమనంబున ద్వైపాయనహ్రదంబునకుఁ జనుదెంచె నయ్యెడ. 225

తే ధర్మపుత్రాదులును సుయోధనుఁడు నతని
గన్న తెఱఁ గాంబికేయుండు విన్న తెఱఁగు
నధిప మును చెప్పినాఁడ న ట్లన్న రేంద్ర
కుంజరుఁడు విని యి ట్లను సంజయునకు. 226

పాండవదుర్యోధనులు ద్వైపాయనహ్రదంబు విడిచి పాలికలనికిఁ బోవుట.

క. బలభద్రుఁడు సనుదెంచిన, నలఘుగదాస్ఫురితభుజసహాయత్వసము
జ్జ్వలుఁ డగుమత్పుత్రునకుం, దెలివి మిగులకున్నె రణము తెఱఁ గెట్లయ్యెన్.

క. అనుటయు నతఁ డి ట్లను న,జ్జనపతికి హలాయుధుండు సనుదెంచిన నె
మ్మనము దెలివొందె మూఁపులు, దనరె మొగం బలరె నీదుతనయున కధిపా.

వ. ఇట్లు ప్రీతుం డై యాతండు ధర్మనందనుం జూచి శమంతపంచకంబు ప్రజా
పతియుత్తరవేది యనఁ బ్రసిద్ధం బైనపుణ్యస్థలం బయ్యెడం బ్రథనంబున నిధ
నంబు నొందినవారికి సద్గతి యగుట ధ్రువం బని విందు మెప్పటిపాలికలనికిం
బోవుద మనిన నతం డాద్వైపాయనహ్రదం బాసీమలోనిది గామి యెఱుంగుం
గావున నమ్మాట కియ్యకొని తదభిముఖుం డై పోవ నాదుర్యోధనుండును గదా
కలనంబున నంసపీఠంబు పాలుపార మత్తగజేంద్రయానంబున నమరప్రస్తు
యమానుం డగుచుఁ జన శంఖభేరీప్రముఖతూర్యస్వనంబులు సెలంగె నిట్లు
పాండవపరివృతుం డై యచటికి నీకొడుకు నడచి యమర్షసముజ్జ్వలుం డై.

క. నిలిచిన సకలజనులు నెడ, గలసి బలసి నిలిచి రఘుడు గదయుఁ బసిఁడిగ
త్తళము మెఱయ నతనియెదురఁ, జెలువొందె బకారి హేమశిఖరియుఁబోలెన్.

చ. కనుఁగొని దర్పమంథరము గా నతఁ డి ట్లనుఁ బొండవాగ్రజ
స్తనకు వడిం బెనంగఁగ ననుం బవనాత్మజుఁ జూచు వేడ్క ని
జ్జనతతి యంతకంత కిటు సందడి గాఁ దనయిచ్చఁ గ్రమ్మఁ దెం
చునొ యుపవేశనిశ్చలతఁ జూచిన మే లఖిలప్రియంబుగన్. 231

వ. అని భూపాలుర నెల్ల నాలోకించినం బొంచాలాదు లగునయ్యందఱను ధర్మ
నందనుండు గూర్చుండ నియోగించి బలదేవవాసుదేవసహితంబుగఁ దాను
నాసీనుం డయ్యె నమ్మహీనాథమండలంబున సితప్రభుం డైనయన్నీలాంబరుండు

తారకామధ్యవర్తి యై మెఱయుమృగాంకు ననుకరించె నట్టియెడ భీమసేనుం
డును దుర్యోధనుండును. 232

సీ. ఆభీలగర్జనశోభితదేహు లై యుద్భటవృషములయొప్పుఁ దాల్చి
రోషమహావిషభీషణవదను లై చండోరగంబులచంద మొంది
మదసముజ్జృంభితమండితాకారు లై భద్రద్విపంబులపగిదిఁ బొల్చి
చారుగదాశృంగసందీప్తమూర్తు లై మహితపర్వతములమాడ్కి మెఱసి

ఆ. వాసుదేవయుగము వరుణద్వయంబు వై,శ్రవణయుగ్మకంబు రామయమము
వోలె దర్శనీయలీల వహించి యం,భోధియుగళ మనఁగఁ బొంగు మిగిలి. 233

వ. ఒండొరులం జుఱుచుఱుం జూచుచుఁ బరస్పరహృదయవిదారణంబు లగు
దారుణభాషణంబు లెసఁగ శుంభదవష్టంభంబునం బొలిచి నిలిచి రనిన విని
యాంబికేయుండు. 234

క తనుఁ బదునొకఁ డక్షౌహిణు, లనూనవిభవమునఁ గొలువ నఖిలనృపులుఁ బం
చినఁ దని నేయ నెగడునా,తనయుం డేకాకియుం బదాతియు నయ్యెన్. 235

తే. సకలధరణికి నాథుఁ డై సంపదలకు, నెల్ల భాజన మగుకౌరవేంద్రుఁ డనద
తనముదోఁపఁగఁదఁ జేతఁ గొని వినిశ్చ,యమునఁబోరికినను రెనే యక్కటకట. 236

వ. ఏ మనం గలదు సంజయా యై వంబ నేర్చుం గాక యని పనివి యూరకుండె
న ట్లున్న యమ్మానవపతికి సూతసూనుం డి ట్లనియె. 237

క. నీసుతుఁడు సమరవిష యో,ల్లాసంబున నంగకంబులం బొం గారం
గా సుస్వరమున నాకుం,తీసూనునిఁ బిలిచెనుద్ధతిఁ రణమునకున్. 238

వ. అయ్యవసరంబున. 239

క. ఉర్వీవలయము వడఁకెను, బర్వము గాకయును రావ భానునిఁ బట్టెం
బర్వతము లురిలె వఱళలు, సర్వదిశల నఱచె నభము శర్కర గురిసెన్. 240

వ. మఱియు నిర్ఘాతపాతప్రభృతిమహోత్పాతంబులు గలిగె వాని నెల్ల నను
సంధించి గంధవహానందనుండు గాంధారీనందనుం జూపి ధర్మనందనున కి
ట్లనియె. 241

సీ. అశ్రమంబున నెల్ల నగు నాకుఁ జూపఱు గొనియాడఁ బోరాడి కూల్చి తొడలు
పొడిసేసి యిన్నిచుఁ బొలియింతు మద్గదాదండసముద్దండతావిభూతి
యవధరింపుము వీనియాయువు దెగటాతె నిక్కులపాంసను నిట్టు లేను
గదిసియుఁ గ్రమ్మఱఁ గరిపురంబునకుఁ బో నిత్తునే ధృతరాష్ట్రుఁ డింక వగలఁ

ఆ. బొగులువాఁడు గాక పోడిమితో నుండు, వాఁడె వీఁడు మనల వాలి పఱుపఁ
దొల్లి పడినపాటు లెల్ల వెలారింతు, నధిప నీమనమున హర్ష మెసఁగ. 242

వ. అని పలికి దుర్యోధనాభిముఖుం డై. 243

క. నెఱి మాలి వీరి నీతఁడు, పఱుచినపాటులకుఁ దగినఫల మగు నని యి

తెఱఁగునకు నియ్యకొని చూ,పఱు వొగడఁగ నిన్ను నిపుడ పడవైచుటకున్.
తే. అమరి యున్నాఁడ నాఁబారి కగ్గ మైతి, పడుదుగా కింక నీకు నెక్కఁడకుఁ బోవ
వచ్చు ననవుడు నిది యేల పెచ్చుపెరిఁగి,యూల మెడనేసి యనిలజ ప్రేలె దిట్లు.
వ. అని కురువిభుండు వెండియు ని ట్లనియె. 246
క. పలుకుల వెఱపించెద వా, కొలఁదియె దుర్యోధనుం డకుంఠితబాహా
బలుఁ డిదె యవలీల నినుం, బొలియించెడిఁ బలుకు లుడిగి పోరాడు ధృతిన్.
శా. వ్యూహాభావము సూచి న[1]న్నసదుగా నూహించెదో భీమ మ
ద్బాహాచండిమసారదుర్దమగదాదండంబు దృప్తద్ధన
ద్దేహోల్లాసము నెట్టు దీనదశకుం దే నోపునో చూడుమీ
యాహా పుట్టుడు లాతిచూపఱకు హాహా పుట్టు మీవారికిన్. 248
ఉ. నా కెదురై పినాకియుఁ బినాకము వట్టక యుద్ధతిఁ గదా
భీకరవృత్తి చూపుటకుఁ బేర్చిన నెక్కుడు వేర్చి చీరికిం
గైకొన కే పడంచి భుజగర్వసమున్నతి నిర్వహింతు నీ
కేకడ డాఁగ వచ్చు గద నే నని నేయుటకుం గడంగినన్. 249
వ. అని మఱియును. 250
క. గదఁ గయ్య మెన్నఁడొకొ చే,యుదు భీమునితోడ ననుచు నుల్లంబునఁ గో
రుదు నెప్పుడు నిప్పుడు నా, కది యొదవెఁ విధికృతిం గృతార్థుఁడ నైతిన్.
వ. నీ విట చక్క నయి రమ్ము. 252
చ. అన విని యెల్లవారు భవదాత్మజు మెచ్చి నుతించి రయ్యశో
ధనుఁ డరివీరు లట్లు ప్రథితంబుగఁ దఁ బొగడం బ్రమోది యై
వినుచుఁ బ్రవర్ధితం బయినవీరగుణంబున నుల్లసిల్లె నా
తనిపయి భీముఁ డుద్యతగదాస్ఫురణ నడచెఁ నరేశ్వరా. 253
వ. అప్పుడు కుంజరబృంహితంబులును హయహేషలునుం జెలంగె నిట్లు తన
మీఁద నడచువడముడిం జూచి నీకొడు కదల్చుచు గదాసముల్లాసంబు భా స
మానంబుగ వీఁక నెదుర్కొని తాఁకిన. 254

భీమసేనదుర్యోధనులగదాయుద్ధము.

సీ. చండగదాపరస్పరఘట్టనంబుల మింటఁ బె ల్లడరెడుమంటగములఁ
బరమఘోరము లగుపదతాడనంబుల నొలయుభసుంధరాచలనములను
సుద్భటక్రోధసముద్రేకములఁ జూడ్కి లం దుల్లసిల్లెడునరుణరుచుల
దారుణధ్వను లగుతర్జనలీలలఁ బరఁగుపర్వతగుహాప్రతిరవముల
తే. ననిమిషులదృష్టి మిఱుమిట్లు గొనఁగ భుజగ
పతియుఁ గూర్మంబు సంకటపడఁగఁ దరణి

---

1 న్నసదుగా.

కిరణములు వెల్కఁ బొఱి దిక్కరులు బెదర
నొప్పె నత్తోలితాకు మహోగ్ర మగుచు. 255

వ. ఇట్లు తలపడి మండలప్రచారవివిధప్రకారంబులం బుడమికిం జిత్రగదాసారణ బహుభంగుల నింగికిం గ్రొత్తయొ ప్పాలయం దమలాఘవును వేగంబును నేర్పును దర్పంబును జూఱఁకు వెఱఁగుఁ బుట్టింప నంతకంతకు నెక్కు డగు మదంబులం బొదలెడు బాహుదండంబుల బలనైపుణంబు లగ్గింపం బెర్చు బీరంబుల నొండొరులసంరంభంబుల సరకుగొనక యక్కురుపాండవపుంగవులు జంభవాసవులచందంబునం బెనంగినం బలుదెఱంగు లైనగదాప్రహతులం దునియలుఁ బఱియలుఁ దుముళ్లు నై సీసకంబులు కత్తళంబులు ధరాతలంబు నం దొఱంగె నట్టియెడ. 256

మ. ఒకడి కుక్షిద్వితిఁ బూన్చి యొండుదెస వ్రేయుఁ మేను వంచించి వ్రే
తకుఁ దప్పఁ వడివ్రేయు నొడ్డనమునం దప్పించి వేగంబు గుం
దక నొప్పించుఁ జలం బెలర్పఁగ గదాదండంబు దూలించుఁ బాం
డుకుమారుం డుఱ కట్లు కౌరవవిభుండుం గేలి సల్పుం దగన్. 257

వ. మఱియును శిక్షావిశేషంబులు వెలయ నుల్లసిల్లి. 258

మ. గదతోడఁ గద చుట్టి రాఁ దిగుచుచుఁ గం డొప్ప లంఘించి మా
ఱుదెసల్ గైకొనుచుం గడంగి పలుమాఱుం దాఁకుచుం బాయుచుం
బదబాహాకటిమధ్యవక్షముల సంభావ్యత్వరాచిత్రితో
న్మదనానాగతరేఖలఁ మెఱయు భీమత్వత్సుతుల్ దీప్తు లై. 259

ఉ. తప్పినయప్పు వ్రేటు దముఁ దాఁకినయప్పు డనేకభంగు లై
యొప్పులు బల్పులఁ మెఱయ నుల్లములఁ సకలాంగకంబులం
[1]గప్పఁ దలిర్పుకోపములఁ గ్రమ్మెడుశక్తములఁ సురవ్రజం
బప్పటి కప్డు వింత యగునచ్చెరు వొందఁగఁ బోరి రేపునన్. 260

వ. ఆసమయంబున. 261

సీ. వితతవీరాగ్రహావేశాదిదర్పితచిత్తు లై యొండొరు నొత్తరించు
నుగ్రమహోద్ధతి సుద్భటాటోపతీవ్రము లగుసమరవిభ్రమము లంగ
సంగతంబులు గాఁగ జయవాంఛ నాత్మరక్షణములవలనినైపుణము లెడలు
టయు ననర్గళనిరూఢప్రహారంబు లందంద [2]బెట్టిరువురయందు సూడు

తే. పడఁగఁ దాఁకిన శోణితప్రసరణంబు, నిరతిశయ మైన వెడ సోలి నిలిచి గదలు
వామకరములనూఁదియు వారు మగుడఁ, బోరి కెలయుట నిర్భరాద్భుతమునేసె.

వ. ఇట్లు ధైర్యధుర్యోత్సాహంబులం బొదలి. 263

శా. రౌద్రోల్లాసము మూర్తిసంకలనఘోరం బై పొరిం బెర్చె నా

---

1 గప్పు దలిర్చు. 2 బెట్టిరువురు సందు సూడు.

సుద్రిక్తం బగునూత్నరక్తమున మగ్నోన్మగ్నతం బొల్చి త
ర్జద్రూపోగ్రగదాయుగంబు విసరత్సంధ్యాంబుదద్వంద్వభా
స్వద్రేఖాలలితంబు చెన్నువడసెఁ వారిద్దఱుం బోరఁగన్. 264

క. సుర లచ్చెరువును మెచ్చును, బిరికొనుచిత్తములతోడఁ బెద్దయుఁ బ్రొద్ద
య్యిరువుర గెలుపోటమి లెఱుఁ, గరసి నిరూపింప నేరరైరి నరేంద్రా. 265

తే. అప్పు డప్పుడ తలపడినట్టు లప్పు, డేచి విలసిల్లు మేనులయెట్టిచెలువు
గలయఁ బూచిననడ మ్రోదువులఁదలంపఁ,బట్టుగా నొప్పె నధిప నీపట్టిదోయి.

వ. ఇవ్విధంబున నొండొరులకు వట్రపడక యమ్మేటిమగలు సాటోపసంరంభం
బులం బెనంగి రందు గాంధారీనందనుండు వలపలించి చుట్టుకొని రా నది
సరకుసేయక బకవైరి దాపలించి తిరిగినం బెరిఁగినయూరసంబున నుల్లసి
తుం డై యాభూవల్లభుం డతనిబరియెముక లగల వ్రేసిన నవ్వీరుం డక్కో-
రవపతికరంబుతో నగ్గద బీఱువోవ వ్రేయం బాయక మగుడం బూన్చి
సారించినం దోరంపు మెఱుంగు లెసఁగం జెలంగుశబ్దంబులు నింగి ముట్ట బె
ట్టిదంబు గఁ దా వెరవునం దిరిగి యద్ధరణీశుండు శిరస్తాడనంబు సేసెఁ జేసినం
గౌంతేయుండు గంపింపమి యక్కజం బై యుండె నంత నగ్గలం బగునలుక
నవ్వడముడి పుడమిఱేనివెడఁదయురం బుపలక్షించి లాఘవఘోరంబుగ
గదాదండంబు ద్రిప్పి వైవ నాతం డది మేనిసుసులునం దప్పింప నది యిల
చలింపం బడిన నన్నుసులు తెఱపిన యుఱికి యద్భుతవేగుం డగునవ్వాయు
పుత్రుండు గద పుచ్చుకొని తిరుగుసందున దుర్యోధనుండు తదీయవక్షఃస్థలం
బు దారుణప్రహారంబున నొప్పించిన నతండు పాండవపాంచాలురచిత్తంబులు
దూలసోలియు నాలోనన తెలివొంది బలవిక్రమంబులు మెఱయ నమ్మేనిపతి
పార్శ్వభాగంబు బెట్టడిచిన మ్రోకరిలంబడియును వీఁక చెడక యొగసి య
జ్జగతిపతి తన్ను నగుచు నార్చుపగతురు సిగ్గువడ నగ్గలికసొంపు పొంపిరివోవఁ
బవనతనయుఫాలకర్ణమధ్యప్రదేశంబు పటుప్రహతిం బగిల్చిన నొల్లంబోయి
శీఘ్రంబునం దేఱి యమ్మహాబలనందనుండు గండతలంబునం దొరఁగునెత్తు రను
మదంబున మత్తకరి నసుకరించుచుఁ దుండంబుచందంబునం జెలు వొందుగద
యల్లార్చి పేర్చి వ్రేటుగొనిన మెడకెలను దాఁకి నీరొడుకు మహాపవనపతితం
బగుసాలంబుపోలికిం గూలినం గని ధర్మపుత్రప్రముఖులు ప్రమోదంబు నొం
దిరి గ్రక్కున లేచి కాలాకారుం డై ధాత్రీనాథుఁడు చిత్రభ్రమణంబుల
వెగడుపఱిచి పలువ్రేటుల నొప్పించినం గిమ్మీరవైరి వసుధం ద్రెళ్లుటయు నది
సావుగాఁ గొని యక్కురుసింహుండుసింహనాదంబు సేయ నవ్వాయుసుతుండు
సావమి యెఱింగి యాభూపతిపెనంగుభంగియుఁ గనుంగొని మెచ్చి సురప్రకరం
బులు పుష్పవర్షంబు గురియం బరులకు భయం బొలసె నంతం దెలిసి భీమ

సేనుం డుద్వృత్తలోచనుం డై వీరావష్టంభంబునం బొలిచె నప్పుడు సాత్యకి ధృష్టద్యుమ్ననకులసహదేవు లే మేమి యని సుయోధను సంగ్రామంబునకుం బిలిచిన విని యావృకోదరుండు వారల వల దని వారించి విగతఖేదుం డగుచు నాకేశుండు నముచిం దాకిన లెఱుంగున రారాజుం దలపడి బహుచిత్రగతు లం జరింపం జూచి సవ్యసాచి జనార్దనున కి ట్లనియె. 267

శ్రీకృష్ణుఁ డర్జునుతో భీమదుర్యోధనులతారతమ్యంబు చెప్పుట.

క. భీమని సుయోధనునిసం, గ్రామంబు లెఱుంగఁ జూడఁ గా నెవ్వరియం
1దేమే నధికతఁ దోఁచెడి, నీమది నున్నట్లు చెప్పు నీరజనాభా. 268

చ. అన విని శౌరి యిట్లనియె నర్జునుతోడ గురూపదేశసం
జనితసమన్వయంబు సదృశంబ తలంపఁగ నిద్దఱుండుఁ బా
వనమెయి లావు పెద్ద కురువల్లభుఁ డారయఁ గౌశలంబు పెం
పున నధికుండు దత్పరతఁ బూని 2శ్రమం బధికంబు సేయుటన్. 269

ఆ. లావు 3గలిగి మొక్కలమ్మునఁ గీచకా, రాతి సొచ్చి ధార్తరాష్ట్రు వెరవు
వలన నొచ్చుచున్న వాఁడు గావున ధర్మ, సంగరమున నరిది జయము గొనుట.

వ. అన్యాయంబునం జంపువాఁ డింతియ మాయలు గలపగఱి మాయాప్రకా రంబులం బరిమార్చుటయ తగు నింద్రునిపుత్రవధవ్యాపారంబు వినమె జూదంబునప్పు డనిలసుతుండు సుయోధనుతోడలు విఱుగ నడుచువాఁడ నని ప్రతిన పట్టినవాఁ డది యట్లుండె గదాయుద్ధంబు నాభికి దిగువ యైనశరీర భాగంబు నొప్పించుట ధర్మంబుగా దది యొండుమైఁ 4గండడఁచి మఱి పరిభవ రూపంబుగ నూరుభంగంబునేసి ప్రతిజ్ఞ నెఱపువాఁ డిది తలంపునం బెట్టక పెనంగెనేని ధర్మసందనునకు వైన్యంబు దెచ్చు నట్లగుటఁ బూనికిపేర నూరులు భంజించి వధియించుట తప్ప నొం డుపాయంబు లేదు ధర్మనందనునివలన మనకు భయం బావహిల్లె నెట్లనిన భీష్మద్రోణప్రముఖబలవద రాతులం బొలియిం చుటంజేసి జయంబును యశంబునుం జేకుఱే యున్న యెడ నవి సందిగ్ధంబు లైనయట్లు గా నొకని జయించి సామ్రాజ్యంబు గొను మని దుర్యోధనుతోడం బలికి యతనితోడ గదాసమరంబునకు భీమసేనుం జొనిపె నింతనిర్బుద్ధి యగునె హతబంధుమిత్రపరివారుం డై రాజ్యంబునం దాస విడిచి మడువు సొచ్చిన వాని వెదకి వెలార్చి యొక్కటికయ్యంబునకుఁ బిలుతురే పదుమూఁడువత్సరం బులు మత్స్యాధికుం డగునగ్గాంధారేయుండు భీము జయించుట కయిగదా 5పరిశ్రమం బాచరించె సూర్ధ్వతిర్యగ్గతిసముల్లాసంబున మెఱయుచున్న వాఁ డీ భీమునకుం బెద్దకాలం బెని శ్రమంబు లే దిమ్మహాభాగుండు ధర్మంబు దొఱంగి

1 దేమెయి నధికతఁ దోఁచెను. 2 శ్రవం. 3 గలిమి. 4 గదసారించి పరిభవ. 5 పరిశ్రవం.

యైన నిక్కులపాంసనునిం బిలుకుమార్పు కున్న నింక నించుకసేపునకుఁ దాన తెగుఁ దెగిన మీకు నెల్ల నిప్పాపాత్ముండు రాజగుట కోర్వనచ్చునే యనుటయు.

క. విని క్రీడి యపుడు మారుత,తనయుఁడు దనుఁ జూడ నూరుతలము కరతలం
బున నప్పళించె నతఁడును, గనికొనియెను సన్న యగుటఁ గౌరవముఖ్యా.272

వ. కనికొని యధర్మం బైన నూరుభంగంబు సేయు మని కృష్ణానుమతి భిష్ముండు వనిచె నాకఁ, నొండుమెయి నెట్లునుం బగతుపాటు లేక తక్కినే నవ్విధం బాచరింతున కాక యని మనంబున నిశ్చయించి వివిధగతులఁ జరి యింపం గురుపతియు బావాచిత్రప్రచారంబుల నుల్లసిల్లఁ దత్సంగ్రామం బామిషార్థిగరుడద్వయసమరంబున దర్శనీయం బై యుండె నట్టియెడ. 273

ఆ. పాండురాజసుతుఁడు పటుతరోల్లాసి యై, వైచుటయును ధరణివల్లభుండు
[1]తొలఁగ దాఁటె రయముదలకొనిగదఁబుచ్చి,కొనియె నాబకాంతకుండు నుటకి.

దుర్యోధనుఁడు భీముగదాదండమునఁ దొడలు విఱిగి పడుట.

క. ఆలోనం గురుధరణీ,పాలుఁ [2]డడరి వ్రేయుటయును బవనసుతునిమై
సోలె నది గానఁ డాపతి, కేలీవిభ్రమము దోఁపఁ గ్రేళ్లుఱికె నృపా. 275

చ. ఉఱికినఁ దేఱి పై కుఱికి యుగ్రత భీముఁడు వ్రేయ నవ్విభుం
డుఱక మహాద్భుతస్ఫురణ నూర్ధ్వపరిభ్రమణంబు సేసినం
దెఱపి యతండు గాంచి సముదీర్ణరయంబున వైచె బెన్దొడల్
విఱిగి నగాగ్ర ముద్భటపవిత్రహతిం బడుచాడ్పునం బడన్. 276

వ. అప్పుడు మహోల్కాపాతంబులును బాంసుమాంసరక్తవర్షంబులును వికృ తంబు లగుకరితురగబృంహితహేషాఘోషంబులును మఱియు ననేకోత్పా తంబులును గలిగిన నట్లు కౌరవపతి పడుటకు నుబ్బునం బొదలినపాంచాలురుం బాండవులు నుద్విగ్నచిత్తు లైరి వియత్తలం బంతయు నొక్క మ్రోతగా నగ్గదాయుద్ధవిశేషంబు లగ్గించుచు సురగరుడఖచరాదులు నిజస్థానంబు లకుం జని రిట్లు తనగదతాఁకునఁ దొడలు విఱిగి సింగంబుచేతం గూలిన గంధశుండాలంబుచందంబునం బడి యున్న సీకొడుకుం జేరం జని భీమసేనుండు.

తే. ఏకవస్త్రఁ బాంచాలి నట్లీడ్చి తేఱఁ
బనిచి సభలోనఁ బఱిచినపాపఫలము
ననుభవింపుము దుష్టాత్మ యనుచు వామ
చరణమున బెట్టిదము గాఁగ శిరము దన్నె. 278

వ. తన్ని యలుక మలుగక యతనియాననం బాలోకించి. 279

క. పసు లని యార్చుచు మము ను,ల్లస మాడినధర్మహీనులను నృపధర్మం
బెసఁగఁగ [3]నే మిదె యిప్పుడు, పసు లని యార్చెదము మగుడ బంధుద్రోహీ.

---

1 తలఁగ దాఁటె రయము దలకొనిత్త గద. 2 డు గదవ్రే. 3 నే మిచ్చట నిదె, పసు లని.

క. వినుమేను [1]కల్లసారెలు, గొని కపటపునెత్త మాడుకుశలతఁ గా దొ
ప్పనివారు నే పడంచుట, ఘనబాహుస్వీకరేలిఁ గాని దురాత్మా. 281
వ అని పలికి పెలుచ నవ్వి ధర్మనందనగోవిందపాంచాలప్రకరపార్థసాత్యకినకుల
సహదేవుల నాలోకించి. 282
ఆ. శంక లేక కడఁగి సభ కట్లు పొంచాలి, నంట రానిదాని నొంటి వీర
తోన యున్న సాధ్వి వేనలి వట్టి యీ,డ్పించి నతనిఁ జూడుఁ డంచుఁ బొదలి. 283
వ పొంచాలి నేసినతపంబు పెంపున నీశోభనంబు సమకూఁతె ననిన విని వాఁప
ప్రమోదంబు నొంద మిక్కిలి సూతసంబునం దేలి యక్కురుఘస్మరుండు
నర్తించుచెన్నుదోఁపఁ జెలంగి. 284
చ. మును మము గొడ్డువోయి రని ముష్కరతం జెడనాడినట్టిదు
ర్జనుల ననిం గడంగి ధృతరాష్ట్రతనూజుల బంధువర్గమి
త్రనికరసైన్యకోటిసహితంబుగఁ గీటడఁగింపఁ గంటి మిం
క నమరలోక మైన నరకం బయినఁ సరి మా కు నారయన్. 285
క. అని గదఁ జేకొని నృప నీతనయునిమెడ వట్టి యగిమి తల గ్రమ్మఱఁ ద
న్నినఁ గని మును దన్నుట నెమ్మన మెరియుతదగ్రజుం డమర్షముతోడన్. 286
వ. హర్షావేశలఘుచారిత్రుం డగునమ్మహితపుత్రున కిట్లనియె. 287
చ. తల యది యేల తన్నెద వధర్మము నొందుట కాత్మ రోయఁగా
వలవదె రాజరా జనుజవర్గముఁ దక్కినబంధుకోటియుం
గలపరివారముం దెగిన గౌరవ మేదకఁ బోరి సంగర
స్థలమునఁ బడ్డ నీతులువచందముచేత జనంబు మెచ్చునే. 288
క. మును లోకము ధర్మపరుం, డనఁ బరఁగినవాఁడ విట్టు లనుచితకృత్యం
బునకుఁ జనఁ దగునె దీనం, గనియెడుఫల మేమి దూష్యగర్వా బేలా. 289
వ. అని దూఱి దురోదనుం జూచి బాష్పాకులలోచనుం డై. 290
సీ. విధి ప్రతికూలుఁ డై వేరంబు పుట్టించి మాకు నీవును మేము నీకు నలిగి
యితరేతరద్రోహమతిఁ దెగి యింతలు సేయుట గావించె నీ యధర్మ
పరతయు లోభంబు బాల్యంబు మదమును నిన్ను నింతకు దెచ్చె నీకతమున
నాకు బాంధవకులనాశంబు వాటిల్లె ధృతరాష్ట్రకోడండ్రు తీవ్రశోక
తే కారి యయినవైధవ్యంబు కారణముగ
నన్ను నిందింతు రనువచనములు మొదలు
గాఁగ బహువిలాపంబులఁ గరుణ మీవ
ల్లె దురపిల్లె నుల్లంబు దల్లడిల్ల. 291
వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె 292

1 కల్లసాళ్లం.

చ. అనిలసుతుం డధర్మమున నమ్మెయిఁ గౌరవమేదినీశ్వరుం
దనయెదురఁ వధింపఁగ గదాసమరాఖిలధర్మవేది నాఁ
జనినహలాయుధుండు గని సంజయ యే మని పల్కె నంత వాఁ
డనుజులకుఁ మఱందులకు నట్టియెడ న్మొగమోడ నేర్చునే. 293

చ. అనవుడు నాతఁ డిట్టు లను నమ్మనుజేంద్రున కప్డు రోహిణీ
తనయుఁడు కోపవేగమునఁ దామ్రముఖుం డయి లేచి బాహు లె
త్తి నృపతులార చూచితిరె తెల్లముగా బకవైరివిక్రమం
బున లేఱఁ గిట్టివాని మనభూములఁ గంటిమె యెన్నఁ డేనియున్. 294

వ. గదాయుద్ధంబున నాభికి దిగువ యగుశరీరభాగంబు నొప్పించుట ధర్మంబు గా
దనుశాస్త్రోక్తి వినమె వీఁడు విచ్చలవిడిఁ దెంపు సేసె నని పలుకునమ్మహాత్ముని
మనంబున రోషానలంబు సముత్థితం బగుటయు నప్పుడు. 295

క. నిజరథముమీఁదిహాలమును, భుజశిఖరమునం దమర్చి భూమి యద్రువ వా
యుఁ దెసకు నడచె నుద్భట, గజరిపుచంక్రమణరేఖ గతియం దొలయన్. 296

శ్రీకృష్ణుఁడు బలరామునకుఁ గోపోపశమనంబు చేయుట.

వ. దానికిం బరమానసూనుండు సోదరభుజబలనిజబలంబు లేకముఖత్వంబున
నెప్పుడుం గలుగుమనోబలంబువలనం జలింప కుండె నట్టియెడ వేగంబ విన
యవనతుం డగుచు నచ్యుతుం డడ్డంబు సొచ్చి దీర్ఘవృత్తపీనంబు లగుబాహు
ఫుల హలాయుధుఁ బట్టి కైలాసశైలంబు గదిసినయంజనమహీధరంబుమాడ్కి
నొప్పి యనూనస్వరంబున నతని కి ట్లనియె. 297

క. తనవృద్ధియు మిత్రునివ,ర్ధనమును దత్సుఖసమృద్ధి ప్రబలుటయును శ
త్రునిదెస నిన్నియుఁ జెడుటయు, ననుపడ్విధములను దన్ను నతిశుభ మొందున్.

వ. ఏతత్ప్రకారంబు విపరీతం బగుట యొప్ప దట్లు గావున మిత్రునకుం గీడువాటిల్లి
నెడ నేర్పు గలుగునేని మైత్రిపరం డయినపౌరుషశాలి యది శమింపం జేయు
సత్యపరాక్రము లగుపాండవులు మనకుఁ బరమమిత్రులు విశేషించి మన
మేన త్తకొడుకు లనీతిపరులచేతం బరిభవింపంబడినవారు గావున వీరల కభ్యుద
యంబు గలిగించుట నీకుం గర్తవ్యంబు. 299

తే. ప్రతిన నెఱపుట నృపులకుఁ బరమధర్మ
మగుట మనమునఁ జర్చింపు మనిలసుతుఁడు
గద సుయోధనుతొడలు భగ్నములు సేయు
వాఁడు గా సభఁ బూనినవాఁడు గాఁడె. 300

ఖ. అట్లు గాక మైత్రేయమహామునిశాపంబున దుర్యోధనుతొడలు భీమసేనుగదా
ఘాతంబున భగ్నంబులు గాఁగలయవి యై యుండె నిప్పు డట్లయ్యెం గావున

దీన దోషంబు దోఁపదు క్రోధం బుపసంహరింపుము కుంతీనందనులయభివృద్ధి మనకు సమృద్ధిఁ జేయు ననిన నతనికి హాలాయుధుం డిట్లనియె. 301

తే. ఓపి ధర్మార్థకామంబు లొకటి నొకటి, నాశ మొందింప కుండంగ నడపవలయుఁ గాక ధర్మంబు సెడ నర్థకామములను, గోరుపురుషుండు నిందకుఁ గుదురుగాఁడె.

క. మునిశాపంబును బ్రతినయు, నని చెప్పితి గలుగుఁ గాక యని వినుధర్మం బునవానిఁ నెఱుక యి, ట్లనిలసుతుఁడు గలఁచె గాదె యన్నెఱి యొల్లన్. 303

చ అన విని కృష్ణుఁ డిట్టు లను నాతనికిఁ నిను నిజ్జగంబు ధ
ర్మనిరతమానసుండు మధురత్వనిరూఢుఁడు రోషదూరుఁ డం
చనిశము సంస్తుతించును మహోత్త యడంపుము క్రోధ మీతఁడుం
దనదుప్రతిజ్ఞ సైరిపు గదాహతుఁ జేసె నధర్మ మే లగున్. 304

వ అదియును నిలిచి మార్కొన్నయప్పుడును నడచు నెడనుగాదు పొడవెగసి సై కుతీకినఁ దన్నుం గాచికొనుటయుం బ్రతిన నెఱపుటయును గారణముగా దొర కొనిన నాభికి దిగువ గదా యని యుడిగి చాల వచ్చునే గద నూరుభంగంబు నేయుదు ననుభీమసేనువానికి పదుమూఁడువత్సరంబులేని [1]వేఁచినయది యక్కులపాంసనుం డేల తలంప కుండె మఱచెనేనిం జెడుఁ గాక మనీకేమి కలియుగంబుచొరవ యాసన్నం బయ్యె నివ్విధంబులు ధర్మంబు సై చెల్ల కుండునే యట్లుం గాక పుట్టినంతనుండియుం గపటంబున నపకారంబులు నేయు చున్న వీనిఁ గపటప్రకారంబునఁ బడవైచుట ధర్మవాని యై తోఁపదు వీఁడు పాండవయాదవవంశవర్ధనుం డగుసుభద్రానందనుం దెగటార్చిన తెఱం గెఱుం గమే యనిన నాబలదేవుండు బలుమొగంబుతో నిట్టిచెనఁటిగెలుపు గెలిచిన భీముండు వొగడు వడయుం గాక రణధర్మంబు దప్పక పెనంగినట్టిధర్మాత్ముం డైనదుర్యోధనున కుత్తమలోకం బయ్యెడు మనుచు నతనికిం జెప్పి రథాధి రూఢుం డై పాండవేయపాంచాలయదుప్రవరులు చిన్నంబోవ నిజపురంబున కరిగెఁ దదనంతరంబ వాసుదేవుండు ధర్మపుత్రు నాలోకించునెడ నతండు దీనాననంబుతోడ మానసంబు విషాదంబు నొంద నూర కున్న నారాయణుం డతని కిట్లనియె. 305

ఆ. బంధునాశకుండు పాపాత్ముఁ డీసుయో,ధనుఁడు వీని సమరధరణిఁ గూల్చి
శిరము దన్నె భీముఁ డురయంగ నది యధ,ర్మంబె నీకు నేల మఱుఁగఁ జెఱుమ.

వ. తలఁ దన్నువాఁడ ననుప్రతిజ్ఞయుఁ గీచకారాతికిం గలదు గాదె యనిన విని కుంతీనందనుండు దేవకీనందనున కిట్లనియె. 307

క. కురుకులము పొలియుటకు మది, యెఱతెయంగా సున్న నాకు నితఁ డీరాజ్య
శిర ముఱక తన్ని యిమ్మెయిఁ, బరిభవ మొందింప వగపు పాటిల కున్నే. 308

---

1 వూఁచినయది.

తే. ఇతఁడు వఱిచినపాటులు హృదయకీలి,తంబు లై భీమసేనుండు తగవు మాలె
నేమి సేయంగవచ్చు బోనిమ్ము పుణ్య,పాపచింత యిం కేటికిఁ బద్మనాభ. 309

వ. అనుటయు నట్ల కాక దీని నింత గొనియాఁడ నేల యని యతండు భీమసేనపక్ష
పాతంబున నతనిచింత గీటునంబుచ్చె వివ్వచ్చుండు నెఱయం బ్రియం బందని
డెందంబుతోఁ గీడు మే లాడక యూర కుండె నమ్మారుతి మోదం బెసఁగ
మోడ్పుఁగేలు ఫాలతలంబున మోపికొనుచు నుత్ఫుల్లంబు లగులోచనంబుల
నొప్పి నిజాగ్రజుం జేరం జని యి ట్లనియె. 310

చ. పరిభవకారి యైనకులపాంసనుఁ డాహవభూమిఁ గూలెఁ ద
త్పరమతి వైరముం బెనిచి పాపవినిశ్చయకారకత్వని
ష్ఠురు లగుదుస్ససేనుఁడును సూతసుతుండును సౌబలుండుఁ ద్రుం
గి రితనికంఱె మున్ను మహిం కిం బతి వీవ భరింపు మున్నతిన్. 311

వ. అనిన విని ధర్మతనయుం డతని కి ట్లనియె. 312

క. హరితలఁపు గూడఁ గుపతిఁ, బరినూర్చితి ప్రతినతోడఁ బగ దీర్చితి నీ
కరయంగ దైవబలవి,స్ఫురితభుజాబలము లింత చొప్పడి యున్నే. 313

వ. అనీ సంభావించె ననిన విని యాంబికేయుండు సంజయు నుద్దేశించి. 314

తే. అట్లు వడియున్న యక్కౌరవాధినాథుఁ, జూచి పాండుతనూజులు సోమకులును
నేమి సేసిరి నా కది యెఱుఁగఁ జెప్పు, మనుడు నతఁ డిట్టులనియె నమ్మనుజపతికి. 316

వ. దేవా యేమి సెప్పుదుఁ బొండవులును బాంచాలురుం దక్కటిభూపతులునుం
గృష్ణసహితంబు గా నుబ్బునం బొంగి చీరలు వీచువారును విండులు విసరు
వారును గుణధ్వని సేయువారును శంఖంబు లూత్తువారును భేరీపణవాదులు
మ్రోయించువారును బెలుచ నార్చువారును నయి వేర్చినం బృథివికి వ్రేఁ
గగున ట్లుండె ని త్తెఱంగునం జెలంగి మారుతిసూరెలం జేరి యి ట్లనిరి. 316

మ. గదనే ర్పెక్కుడు గల్గుదర్పఘనుఁ డీకౌరవ్యరాజన్యుఁ డు
న్మదలీలం బయి నట్లు బి ట్టుఱికిన న్వంచించి పో కిట్లు నే
యుదె నీవాటునఁ బె న్డొడల్ విఱిగి వీఁ డుర్విం బడెఁ మాకు నొ
ప్పు దలిర్పం బులకాంకురంబు లెసఁగం బో విప్పుడుం జూడుమీ. 317

ఆ. పరులచేతఁ గాని పని యైనవృత్రవ,ధంబుఁ బోనియరివధంబు నిర్వ
హించి యున్న నిన్ను నే మిం ద్రుఁ గొనియాడు, నమరులట్ల పొగడెదము సెలంగి.

క. అవమానంబులు నేసిన, యవినీతుల దుస్ససేనుఁ డాడిగఁ గలవా
రి వధించి యడుగు పగతుని, యవ్వుదల నిడి తింతవార లవనిం గలరే. 319

వ. అని మఱియు ననేకప్రకారంబులం బ్రశంసించిరి భీముచేసినగదాసమర
ధర్మవిరోధంబు లాతిరాజులమనంబుల నుండునో యని శంకించి కృష్ణుం
డెల్లరాజులం గలయం గనుంగొని యి ట్లనియె. 320

ఉ. చక్కటి లేనియాలమునఁ జంపె ననన్ వల దీదురాత్మకుం
డక్కటికంబు లేక సతి నంతలు సేసిననుం గృపారతిం
దక్కక తండ్రిపా లడిగె ధర్మజుఁ డన్నెఱి సేయఁ డయ్యె వీఁ
డుక్కిఱుఁ డిట్టిచావునకు యుక్తుఁ డగుం దలపోసి చూడఁగన్. 321

క. విదురాదులు నెప్పఁగ ను,న్మదుఁ డై యీఁడయ్యెఁ దగినమాత్రయు భూసం
పద వీఁడు పాండవుల కిది, యది యగునె బకారి ప్రతిన కర్గం బైనన్. 322

ఆ. నేలఁ గూలి మ్రానువోలె ని ట్లున్నయి, ప్పాపకర్ము గుఱిచి పాడి లెఱుఁగు
తేటపడఁగ మాట లాట దా నేల మీ, రెక్కుఁ డరదముల మహీశులార.

వ. అని యిట్లు పుండరీకాక్షుండు దన్ను నాక్షేపించుట యాకర్ణించి కౌరవేశ్వ
రుండు గోపాయత్తచిత్తుం డై పిఱుందు మోవ లేచి చేతుల భూతలం బూఁది
కొని బొమముడితోడిచూడ్కి- యతనిపయిం బఱపె నప్పు డపరభాగంబు
విఱుగ వ్రేటు వడి యలిగి తలయెత్తి చూచుమహానాగంబుచందంబు దోఁచె
నట్లు ప్రాణాంతకరణం బైనవేదనాభరంబు దలంపక కూర్చుండి ము న్నాకృ
ష్ణుండు జిష్ణుతోడ సంభాషించుటయు నతం డూరుతలంబుఁ గరపుటంబున
నప్పళించుటయు వెడవెడ గనుటంజేసి భీమువాటునం దొడలు విఱిగి పడినప్పు
డప్పటిబుడిబుడిమాటలు నాసన్నయు దీనికిం గాకేమి యని యూహించి చేయు
నది లేక యవుడు గఱుచుచున్నవాఁ డగుట నగ్గోపాలదేవుతో ని ట్లనియె.324

తొడలు విఱిగిపడినదుర్యోధనుఁడు కృష్ణు నాక్షేపించుట.

సీ. కంసదాసునిపుత్ర కావున నీదురాచారంబుఁ గృపయు లజ్జయును లేక
ప్రేలెదు నీవు నెప్పినఁ బార్థుఁజేసినసన్న నైకొని గదాసంగరంబు
పాడి దొఱంగి యిప్పాపకర్ముఁడు వైచెఁ గాక చక్కటితోడికయ్య మైన
లీల మిమ్మందఱ నేలపాలుగఁ జేయనే శిఖండి గడంగి యేసె ననఁగ

తే. నర్జునుఁడు శాంతనవుఁ గూల్చునట్లు చేసి
తస్త్రగురుచావునకుఁ బాండవాగ్రజస్తు
బొంకు మని పంచి తరదంబు పుడమిఁ గ్రుంగఁ
గర్ణుఁ జంపించి తే మనఁ గలదు నిన్ను. 325

క. భూరిశ్రవుఁ డొక్కనితోఁ, బోరఁగ నేయించి తట్లు పొడిచీఁకటి నం
ఘోరహితు సైంధవుని నరు, బారిఁజేసి తిట్టినీకుఁ బల్కులు సనునే. 326

క. నను భీష్ము గురుని సూతసు,తుని భూరిశ్రవు జయద్రథుం జక్కటి ది
ప్పనియనిఁ గోల్పుచ్చఁగ వ,చ్చునె నీకుం గపటశూర సుచరితదూరా. 327

వ. అనిన విని యచ్యుతుం డతని నవలోకించి నీవు భీముని బాలునిఁ బాములం
గఱిపించియు విషం బిడియు నీటం ద్రోచియుం బలుమాఱుం జంప దెగితివి
గొంతియుఁ గొడుకు లేవురును నిద్రించుసమయంబున జతుగృహంబు దహించి

తివి ధర్మోత్తరచిత్రం డగునజాతశత్రుసంపదలఁ గపటద్యూతంబున నప హరించి తంతఁ దనివిం బోక యాజ్ఞసేని నేకవస్త్ర రజస్వలం గొలువు లోపల భంగపెట్టి తాప్రౌద్ధ నిన్ను నిట్టిదురవస్థకుఁ దేరం దగి యుండ నట్లు పోయి సమయంబు నడపి నీచేసినసకలదుష్కృతంబులు సహించిన యిప్పాండవాగ్రజుండు వనుప నేను బుడమిపా లడుగ వచ్చిన నీ నేరవైతి నీనేరమి ని ష్టైతి భవదీయం బగులోభంబునం బాపనిశ్చయంబున మదంబున శాంతచిత్తు లగుశాంతనవద్రోణులకుం బ్రాణహాని వాటిల్లె వినుము ద్రుప దునితపోయజ్ఞప్రభావంబుల నదియ పనిగా జనియించినశిఖండిధృష్టద్యుమ్ను లాభీష్మగురులమరణంబులకుం గారణంబులు గాక తక్కుదురే పెక్కండ్ర తోడం బోరి డస్సినసాత్యకిం జంపువాఁ డైనభూరిశ్రవుం జంప కుందుమే యనేకప్రౌఢయోధు లొక్కరుని బాలు సౌభద్రుం బొడివి చంపినఁ బూనినపూన్కి నిఖలోపాయంబుల నెఱుక పుణ్యాత్ము యైనపాంచాలి నర ణ్యంబునం బరిభవించినపాపాత్ముని సైంధవుని బ్రదికి పో విడిచి యర్జునుం డగ్నిం బ్రవేశించునే యిన్నీతిపరులచరిత్రంబులు నిర్మలంబులు ఘోషయాత్ర నిన్ను గంధర్వులు పట్టుకొని పోవునప్పుడు నీవారెల్లం బాఱిన నర్జునుండు నిన్ను విడిపించుట యెఱుంగవే గాంగేయకుంభజకర్ణాశ్వత్థామకృపు లుద్దామ సమగ్రసైన్యంబులతోడ నడవ నీవు వికటునిగోవులం బట్టికొని పోవుచోట మీ రందఱుఁ దనసమ్మోహనాస్త్రంబున మూర్ఛితు లైన సమయంబున నర్జునుండు నిన్నుం గాచుట యెఱుంగ రాదె నీ వాపాదించిన పాపంబుల కెల్ల మూలం బైనకర్ణనరదంబు ధరణిం గ్రుంగినఁ గవ్వడి వాని నేయ కేల కాచి కొని యుండు నుండె నేనియు భూసురశాపంబున న ష్టైనరథంబునకు నిష్కృతి గలుగునే కావున నన్నీచు సమయించుట సముచితంబు యుధిష్ఠిరుండు శల్యుం డెగటార్చినతెఱం గొప్పు నొప్ప దని యుగ్గడింపక మేలునేసితి పాండునందనులు పుట్టినంతనుండి నేఁడు దుదిగా నీయెడ ధర్మవిరోధం బాచరింపరు కురుకులంబు నకు గుద్దలి గొని దుర్ధ్యూతంబు నీవ తొడరితి దాన నింతలు వుట్టెఁ బవనతన యుండు వట్టినప్రతిన యెఱుంగవె గద నూరుభంగంబు సేయుదు నని పలికి పిడికిటం బొడుచునే యవియెల్లను వృథాజల్పంబు లూరకుండు మనుటయు నజ్జననాథుండు జనార్దనున కిట్లనియె. 328

చ. చదివితి నెల్ల వేదములు జన్నము లొప్పఁగ జేసితిఁ రమా
స్పద మగువృత్తిఁ బొల్చి నరపాలకు లెల్లను గొల్వఁ గంటి దు
ర్మదరిపుగాఢగర్వపరిమర్దనకేళి యొనర్చితిం దగం
బడి నని మిత్రబాంధవులతోఁ ద్రిదివంబున కేగు టొప్పదే. 329

వ. నీకుం జూడ నెట్టివాఁడ నైనను నాకేమి మీరింకఁ బళ్ళాత్తాపదుర్గతులు లగుచు నుందురు గాక యనియె నప్పు డతనిపైఁ బుష్పవర్షంబులు గురిసె దేవదుందు భులు మొరసె దిశలు దెలివొందె మృదుసమీరణంబు సుగంధి యై వీతెంచె నంతయు ననుసంధించి యక్కాంతేయులు దారు ధర్మంబు దొఱంగి గాంగేయ ద్రోణకర్ణశల్యదుర్యోధనాదుల వధించుట యత్తఱిం గ్రొత్త యై తోఁచినఁ జిత్తంబుల వగయు లజ్జయు మిగులం బొడమి మొగంబులఁ దోఁప విన్నవై యున్నం జూచి వెన్నుండు తత్సమీపంబునకుం జని వారలతో నిట్లనియె.

సీ. గాంగేయగురుకర్ణ కౌరవపతులఁ జక్కటి యనిఁ బరిమార్పఁ గాన మైతి
మని మీరు వగవకుఁ డద్దొర లుగ్రాస్త్రవేదులు ప్రస్ఫుటవిక్రమమున
నడరి వారల గెల్చు టరిది గావున నేను బహువిధోపాయముల్ పన్ని యిట్లు
దీర్చితిఁ గాక యత్తీవ్రపరాక్రము లలఁతులఁ బోదురే యట్లుఁ గాక
తే. వారి విధి యివ్విధమునఁ జావంగఁ జేసె, దైవఘటనలు దప్పింప మీవశంబె
సురలు దనుజుల గెల్చినచొప్పు లిట్ల, సంతసపుసమయంబున వంత లేల. 331

పాండవులు కృష్ణసాత్యకులతోఁ గౌరవశిబిరంబునకుం బోవుట.

వ. కృతకృత్యుల మైతిమి ప్రొద్దునుం జాల వ్రాలె నేనయు సైనికవరులును విశ్రమింప వలయు బోదము లెండనిన బాండవులు దెలివొందఁ బాంచాలురునుం దక్కినభూపాలురునుం బ్రమోదంబు నొంది రప్పుడు కృష్ణుండు పాంచజన్యంబు పూరించిన నర్జునుండు దేవదత్తంబును యుధిష్ఠిరుం డనంతవిజయంబును భీమసేనుండు పౌండ్రంబును నకులసహదేవులు సుఘోషమణిపుష్పకంబులును బూరించిరి సకలరథికోత్తములును దమతమశంఖంబు లూత్తిరి భేరీపణవాదితూర్యంబులు మ్రోసె నాసముత్థితనినాదంబులు నింగి నిండె నిఖిలజనంబులుం బాండవేయులం బొగడునులీవు దిక్కుల దీటుకొనియె నిట్లుబ్బునం జెలంగుచు వార లందఱు నచ్చోటు గదలిరి కౌంతేయులుఁ గౌరవశిబిరంబునకుం జనిన సాత్యకి యనుగమనంబు సేసె ధృష్టద్యుమ్నప్రముఖు లైనద్రుపదజ్ఞాతులును ద్రౌపదేయులునుం దక్కినధరణీశులును దమవిడిదలలం గాని విశ్రమంబునకు వెరవుగా దని తలంచి తా రందఱు బోయి నాటిరాత్రి నిలిచి శేషకడగరిపురప్రయాణంబున కొదవం జనుదెంచువారుగా విన్నవించి ధర్మతనయు ననుమతి వడసి సైన్యసమేతంబుగాఁ బోయి రట్లు వార లటు వోవ నప్పాండునందనులు సని సంగీతప్రవర్తకసంఘంబులు విరిసి చనిన రిత్తయై యున్న రంగస్థలంబుచందంబునం బాడరి యున్న యాశిబిరంబుఁ బ్రవేశించి సీనందనునగరు సొచ్చిన నచ్చట నున్నపరిచారకులును దత్సహవాసులును మణికనకాదివస్తుసంచయాధ్యక్షులును నయ్యుధిష్ఠిరుం గాంచి యాదరణంబు వడసి రక్కుంతీనందనులు రథంబులు డిగ్గునవసరంబున వాసుదేవుండు వాసవి నాలోకించి. 332

క కవదొనలును గాండీసము, నవల నిడం బనుపు ముంద రరదము డిగు మే
[1]న విదప డిగియెద శుభకర, మవు నివ్విధ మట్లు సేయు మనుడు నతండున్.
తే. ధనువు తూణీరయుగళంబుఁ గొనుచు రథము
డిగుడు శౌరి పగ్గంబుల నొగల ముడిచి
డిగియెఁ గేతనకపియు భూతగణయుతము
గాఁ దొలంగె న త్తేరు తత్క్షణమ మండె. 334

ఆగ్నిదత్తం బైన యర్జునరథంబు గాలిపోవుట.

క. తురగంబులతోఁ గూడఁగ, నరదము సకలంబు నుజ్జ్వలానలశిఖలం
జొరచురఁ బోయినఁ గని య,న్నరుఁ డచ్చెరువంది కృష్ణునకు నభిముఖుఁ డై 335
వ. వినయంబుతోడ మోడ్పుఁగేలు ఫాలతలంబునఁ గదియించి వినతుం డై దేవా
యిట్టియాశ్చర్యంబుం గలదె యీరథంబు దగ్ధం బగుటకుఁ గారణం బేమి
నాకు వినం దగునేని యానతి మ్మనిన మురారాతి యతని కి ట్లనియె. 336
క. గురుకర్ణులయస్త్రాగ్ను ల, నెరిసినయది మున్ను దీని నిటు గా కుండం
భరపడి రక్షించితి సం,గరము దెగినఁ దొలఁగి యిపుడు గాల విడిచితిన్. 337
వ. అని చెప్పి యప్పు డద్భుతరసమగ్ను లగు చున్నతక్కటిపాండవులం గనుం
గొని యలరుమొగంబున నలంతినవ్వు కాంతి దళుకొత్తఁ గొంతేయాగ్రజుం
గౌఁగిలించికొని యే నుపప్లావ్యంబునకు వచ్చి నిన్నుఁ గనిన నీవు నాకు మధు
పర్కం బిచ్చి వివ్వచ్చుఁ జూపి వీడు నీకు రక్షణీయుండు సుమీ యని యప్ప
గించి తేనును నియ్యకొంటి నట్ల నాసఖుండును సురక్షితుం డై వీరక్షయకరం
బగుమహాసంగరంబు భవద్భీమనకులసహాదేవసహితంబుగ ని స్తరించి జయంబు
నైకొనియె నిట మీఁదం జేయ వలయు కార్యంబులు నడపు మనవుడు నతం
డచ్యుతున కి ట్లనియె. 338
తే. ద్రోణకర్ణదివ్యాస్త్రముల్ క్రూరభంగిఁ, గవియునప్పుడు మము నీవు గావకున్న
బ్రదుకు టెంతద వ్యధికశుభంబులకు భ,వత్ప్రసాదంబు గని కాదె వాసుదేవ.
వ. అని వెండియు. 340
క మునిపతి కృష్ణద్వైపా,యనుఁడు ప్రబోధించె నన్ను నచ్యుతుఁ డేది
క్కున నుండు నెమ్మి నాది,క్కునకు జయము గల్గు నని యకుంఠితకరుణన్. 341
వ. అనుటయు మాధవుం డమ్మనుజేంద్రున కి ట్లనియె. 342
క. మనకుం గౌరవులకుఁ బదు, నెనిమిది యక్షౌహిణులు మహీశ్వర కల వ
ప్పెను మొన లన్నిటిలో న,ర్జునునకుఁ బాటి యని యొక్కరునిఁ బేర్కొనుమా.
తే ఈశ్వరుఁడు క్రీడి కస్త్రంబు లిచ్చుచోట, మత్సముండవు గమ్మని వత్సలత్వ
గౌరవంబున బల్కె నిక్కముగ నంత,వాఁడు గాఁడె నీతమ్ముఁడు వసుమతీశ.

1 ను విదప.

చ. కరుణ జనించి శాత్రవుల గాండివి సంపఁగ నొల్లఁ డయ్యె నేఁ
బరువడిఁ దెల్పి యైక్యపరిభావనిరూఢము గాఁగఁ జేసినం
దిర మయి పోరికిం గృతమతిఁ మఱి చొచ్చి సరిత్సుతాదులఁ
దెరవున గీ టడంచెఁ దనవిక్రమ మెందుఁ బ్రసిద్ధి కెక్కఁగన్. 345

క. అచ్చెరువు సంపుటకుఁ దన, యిచ్చఁ జొరక కేలి సలిపె నిన్నాళ్లును వి
వ్వచ్చుఁడు హిత మేఁ జెప్పినఁ, బొచ్చెము లే కంతరంగమున నిల్పోఁ దగన్.

క. ఏ నుపదేశించితి ననఁ, గా నొకపెం పెంచినాఁడు గాని తలంపఁ
మానవనాథ సురేశ్వర, సూనుఁడు నాయట్టివాఁడ చు మ్మేపనికిన్. 347

క. నిమిషార్ధంబునఁ ద్రైలో,క్యమును సురాసురయుతంబు గా నోర్చుం గో
పము పొడమినఁ గవ్వడి క,య్యమునం గురుబలము గెలుచు టరుదే తలఁపన్.

వ. అని పలికె నిట్లు సల్లాపసౌఖ్యం బనుభవించి వాహనమోచనం బొచరించిరి తదనంతరంబ కౌంతేయులు గమనీయాభరణంబులుం గనకరాసులును రత్న సంచయంబులు మొదలుగా మహనీయవస్తువిస్తారంబునం బ్రస్తుతిపాత్రంబైన నీపుత్రభాండాగారంబుఁ జేకొని నాఁడు పొలిగలనికిం బోవక యున్న రథరథ్య మాతంగతురంగంబులం జూచికొని దాసదాసీకుబ్జవామనగణంబులం గైకొని యధికప్రమదసమదచేష్టితంబుల నుల్లసిల్లిరి కొండొకనేపునకు శౌరి వారలతో ని ట్లనియె. 349

అ. వీడు పాడు గాన విశ్రాంతి కియ్యెడ, మనము మసలవద్దు మంగళార్థ
ముగ శుచిప్రదేశమున కేఁగి యచ్చోట, నుచితవర్తనముల నుండవలయు.

క. అని చెప్పి పాండునృపనం,దనులం దనతమ్మునిఁ ముదం బెసఁగఁగఁ దో
డ్కొని పోయెను వసుదేవుని, తనయుఁడు శిబిరంబు వెడలి ధరణినాథా. 351

వ. ఇట్లు వోవునప్పుడు శౌరిసారథియైనదారుకుండు మున్నెప్పుడును విడిదలం దమ తేరు నశ్వంబులనుం [1]బరికించి యుండెడువాఁడు బోయలు నీకొడుకు మడువున డాఁగినయునికి జెప్పిన నయ్యెడకు వచ్చుకౌంతేయులతోఁ వీ డెల్ల నొక్కతలగా వెడలి వేఁటకఁ జూడం జనుదేరఁ దాను నయ్యెరదంబున శైబ్యసుగ్రీవ మేఘపుష్పవలాహకంబులం బూన్చికొని వచ్చుటంజేసి తా నప్పుడు కౌరవ శిబిరంబునకుఁ దోడన యరుగుదెంచెం గావున నొదవి సుకల్పితస్యందనుం డై యద్దామోదరదృష్టిపథంబు నిల్చి ధర్మనందనుండును దమ్ములును సాత్యకి యును సముచితవాహనంబులు దెప్పించుకొని యారోహణంబు సేయ నన్నా రాయణుండు నిజరథారూఢుం డై యత్తెఱంగునం బోయి. 352

తే. ఓఘవతి యనఁ బరఁగినయొక్కపుణ్య,తటిని చేరువఁ గల్గిన దానితీర

---

1 బరికల్పించి; ఱూన్చికొని.

భూమియం దర్వా మగుతలమున వసించి, రమ్మహాత్ములు చి త్తంబు లలర నధిప.

వ. అని యిట్లు సంజయుండు ధృతరాష్ట్రునకుఁ బాండవులవిజయంబు తెఱంగుఁ జెప్పె నని వైశంపాయనుండు. 354

క. జనమేజయునకు ని ట్లను, విను మప్పుడు ధర్మసుతుఁడు విష్ణునివదనం
బునఁ జూడ్కి నిలిపి కరిపుర,మునకుం బోవలయు నీకుఁ బురుషార్థనిధీ. 355

వ. అని ప్రార్థించె ననుటయు నమ్మనుజపతి యమ్మహీసురవరున కి ట్లనియె. 356

చ. అని ధృతరాష్ట్రనందనుల నందఱ గీ టడఁగించి వేఁడి యా
యనకడ కచ్యుతుం బనుపునంతటికార్యవిశేష మేమి గ
ల్గెనొ మునినాథ యానృపతికిఁ మది నాకు వినంగ వేడ్క పు
ట్టినయది య త్తెఱంగు ప్రకటింపు పరిస్ఫుటవాక్యసంపదన్. 357

వ. అనవుడు నాసంయమి యి ట్లనియె. 358

ఉ. కౌరవముఖ్యు ధర్మగతి గానితెఱంగునఁ గ్రీడి పంపఁగా
మారుతి గూల్చె న ట్లగుట మాన్యచరిత్రుఁడు ధర్మసూతి గాం
ధారి శపించు దీని విని తమ్ముని యాత్మఁ గలంచి యిమ్మెయిం
గూరినభీతి నవ్వనితకుం దగుభంగి శమం బొనర్పఁగన్. 359

శ్రీకృష్ణుఁడు గాంధారి మొఱఁగిడంపఁ గరిపురంబునకుఁ బోవుట.

వ. పనిచెం గాని ధృతరాష్ట్రు నుద్దేశించి కా దట యచ్యుతుం డరిగి యప్పటి కుచి
తం బగువిధంబునఁ గార్యంబు నడపె నాకర్ణింపు మట్లు దన్నుఁ బ్రార్థించిన న
ప్పురుషో త్తముండు పనితెఱం గడిగి బాండవాగ్రజుండు సెప్ప విని రథారూ
ఢుండై యతిరయంబునఁ గరినగరంబున కరిగి మొగసాల నిలిచి యాంబికేయు
నకుఁ దనరాక యెఱిఁగించి పుచ్చి తగం జొచ్చి యంతకమున్న గాంధారీదివ్యది
యం డై కొడుకులదెస నగలం బొగులు చున్న యమ్మహీకాంతునివలనికారు
ణ్యంబున నతనికడకుం జనుదెంచి యున్న కృష్ణద్వైపాయనమహాముని గని
వినయసంభ్రమంబులు దలకొనఁ దత్పాదంబునకుఁ బ్రణమిల్లి యక్కురురాజు
నకు గాంధారరాజనందనకు నమస్కరించి కులపతిసన్నిధి యగుట నిలాతలం
బునం గూర్చున్న యజ్జననాథసమీపంబున నాసీనుం డై. 360

ఆ. అన్న రేంద్రుపాణి యల్లన తనకరాబ్జమునఁ గీలుకొల్పి బహుళబాష్ప
కలితవదనుఁ డగుచు గళమున నెలుఁ గురి,యాడ వగచి యమ్మురారాంతకుండు.

వ. తత్పృదేశంబున నున్న కనకకలశజలంబుల ముఖప్రక్షాళనంబు సేసి యెలుంగు
నూలుకొనం జేసి యి ట్లనియె. 362

చ. అకట కులం బకారణమ యంతయు నాశము నొందె నిట్టిదా
నికిఁ జొర నొల్ల రైరి మహనీయచరిత్రులు నాఁడు పాండవు
ల్సకలము నీ వెఱుంగుదు చలంబును నీసును దక్కి నన్ను సం

ధికి నిట రా నొనర్చుట మదిం దలపోయు మ దెట్టిశాంతియో. 363

వ. అని యంత నిలువక. 364

క. గెలువరె జూదము లెందును, గలదే తలఁ బట్టి పుణ్యకాంతఁ గొలువులో
పలి కీడ్చి తెచ్చి వలువల, నొలుచుట యే మనఁగ వచ్చు నుర్వీనాథా. 365

క. దానికి నొచ్చినమనములతో నడవికిఁ బోయి బహుళదుఃఖంబుల న
ట్లూని విరాటుపురిం బడఁ, గానియిడుమ వడియు వారు గనలర కంటే. 366

ఉ ఏవుర కుండ నొక్కొకటి యి మ్మని యూళులు వేఁడి కాన రై
రే వల దన్న నీకొడుకు లెమ్మెయి మానర లోభగర్వముల్
నీవును నట్ల కాక మహనీయమతుల్ విదురాదిబాంధవుల్
వేవురు నెప్పరే యధిప వించు తగం బలు కొక్కఁ డేనియున్. 367

క. కాలోపహతమనస్కుఁడు, మేలు తెరువు వట్టు నెట్లు మెయికొని యది యిం
కేల తలపోయ నుడుపం, జాలుదురే నరులు దైవసంపాదితముల్. 368

వ. అని వెండియు నిట్లనియెఁ బాండవులు గల్మషాయత్తచిత్తులు గామియు మీరు
నెఱిలేమియు విచారింపు మేను మ్రొక్కి వేఁడికొనియెద వారలదెసఁ గోపంబు
లేకుండ వలయు నట్లుం గాక నీకును గాంధారికిని వలయుపరలోకక్రియాకలా
పంబులు వారియంద నిలిచెం గావున వారికి శుభంబు గోరుట లెస్స మీ
చిత్తంబు నొప్పించితి నని యెప్పాట దురపిల్లెడునో ధర్మజుతెఱం గెఱింగెదు
గాక యని పల్కి గాంధారరాజనందన నుద్దేశించి. 369

ఉ. నీ కెన వచ్చురాజరమణిక్ ధర నెందును గంటి మే నృపా
నీకము వించు నుండ సుతునిం దగుపల్కుల నంత యొత్తుదే
నా కది [1]సిక్కెఁ జిత్తమున నాఁటిప్రియం బగుచుండు నిప్పుడుక్
లోకవిరుద్ధవృత్తిచపలుం [2]డతఁ డి మ్మెఱుఁగండ యేమియున్. 370

క. నీమాటకు దుర్యోధనుఁ, డా మెయిఁ దా ద్రుల్లి పడక యవ్వఁ గా కని నాఁ
డే మేనిఁ గొంతయక్కట, భూమి యొసఁగె నేని యింత వుట్టదు సుమ్మీ. 371

వ. కీడు వుట్టునని నీవు సెప్పితి చెప్పినమాటయుం దలకూడెఁ బాండవులవలనం
దప్పు లే దని యెఱుంగుదు గాదె వారలకలుగ కుండునది నీ వలిగి చూచినం
ద్రిలోకంబులు భస్మీభూతంబు లగునట్టితపఃప్రభావంబునం బ్రసిద్ధవు గావున
నిన్నుం బ్రార్థించెద నని పల్కిన నద్దేవి యది యంతయు నీచెప్పినట్టిద యని
వెండియు. 372

చ. విపులవిషాదతాపమున వేదన నొందుమదీయబుద్ధికుం
దపగత మయ్యె నీదువచనామృతసేచనఁజేసి యిట్టిచో
నపరిమితప్రభావ వినుమంధుఁడు దీనుఁడు వృద్ధు నైనయీ

1 చిక్క...సెల్వుడుక్. 2 డెఱుఁగం డవివేకగర్వి మై.

నృపు నరయంగఁ బొండవులు నీవును [1]యుక్తులు గారె యెమ్మెయిన్. 373

వ. అని పయిచీరఁ జెఱంగు మొగంబున నదిమికొని యేడ్చినఁ గృష్ణుండు వివిధ వాక్యంబుల నద్దేవిం దేర్చి ధృతరాష్ట్రునకు మనస్తాపోపశమనంబుగాఁ బలికె నట్టియెడ నశ్వత్థామయుఁ తాఁ నహం బమ్మహాత్మునకు హృదయగోచరం బగుటయు దిగ్గన లేచి పారాశర్యచరణంబులకు వినతుం డై యవ్విభునకుం బ్రణమిల్లి యతనితో ని ట్లనియె. 374

క. గురుసుతుఁడు పాండవులకుం, గర మల్లును వారిఁ బొదువఁ గా నతఁ డీప్రా
ద్దురవడిఁ గదియును బోయెద, దురపిల్లకుమయ్య మది విధూతకళంకా. 375

చ. అన విని రాజు దేవులు మురారికి ని ట్లని రెంతయుఁ బ్రయం
బునఁ జనుమయ్య పాండునృపపుత్త్రుల నెమ్మెయి నైనఁ గాచికోల్
వినుతి గదయ్య నీకు నిను వేయివిధంబుల నాశ్రయించు లె
ల్లను ఫల మొందఁ జేయఁగఁ దలంచుట పెంపు సుమయ్య కేశవా. 376

శ్రీకృష్ణుండు కరిపురంబునుండి పాండవులయొద్దకు వచ్చుట.

వ. పొమ్ము పునర్దర్శన మయ్యెడు మని వీడ్కొల్పిన వాసుదేవుండు వెడలెం దద నంతరంబ వేదవ్యాసమునీశ్వరుండు వారలతో మీకు శోకోపశమనంబుగ నిప్పుడు శౌరి సెప్పినవచనంబు లాదరణీయంబులు సుండీ యని యుపదేశించి వెండియు వలయువాక్యంబుల వారికి నాశ్వాసంబు గావించి యంతర్ధానంబు నేసి నిత్తెఱంగు గోవిందుండు కృతకృత్యుం డై వెలువడి యరదం బెక్కి యతిత్వరితగతి నోఘవతీతీరంబున కరిగి పాండవులం గని తాను ధృతరాష్ట్ర సన్నిధి గాంధారిం గనుటయు వారలకు దుర్యోధనుండు దెగియె నని నెట్టనం జెప్పక [2]చెరసుంబల్కులుగా నయ్యాంబికేయుని యుపేక్షనుం గొడుకుల కీడు నం దత్కులంబునకు సంక్షయంబు వాటిల్లుట యుగ్గడించుటయు నాసందునఁ బొండవులవలనఁ బాపంబు లేమి దెల్పుటయును నారాజును దేవులును వారిం గోపింపకుండం బ్రార్థించుటయు సుపచారవచనంబులచందంబున వార లావృద్ధు లకు నిస్తారకు లని పలుకుటయు విశేషించి గాంధారికి సుచితభాషణంబుల నత్యంతోపశాంతి గలిగించుటయు నప్పలుకు లన్నింటను దుది నయ్యిరువురు దనచేసినది సామాన్యంబున ననుష్ఠించిన యాపత్సమయసమాగమంబుగాఁ గొనినమాత్రయ కాని యొం డెఱుంగక యునికియు నగ్గాంధారరాజనం దన దనకు మగని నప్పగించుటయు నెఱిఁగించి యంతక మున్న వచ్చి యావిచి త్రవీర్యపుత్త్రకడం బారాశర్యం డున్న వాఁ డమ్మహాత్ముండే నిట వచ్చినపిదప నాదంపతులకు నాయొనర్చినయుపదేశంబు దృఢం బగునట్టిమాట లాడ నోపు ననియు నతనియునికి యట్లు గాఁ దనపోయినపని సఫలం బగుటయుఁ బొండు

1 యుక్తులు గారె. 2 చరసపుంబల్కులు గా.

నందనులకుం దెలియఁ జెప్పెనని వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

క. విను మోఘవతీతీరంబున కమ్మెయిఁ బాండురాజపుత్రులు ప్రీతిం
జనిన తెఱఁగు సంజయుచే, విని ధృతరాష్ట్రుండు శోకవిహ్వలుఁ డగుచున్. 378

వ. అతని కిట్లనియె. 379

ఆ. తొడలు విఱిగి నేలఁబడియుండఁ దలదన్ని, నట్టిభీమసేనుఁ డగ్రజుండు
ననుజచయముఁ దాను నరిగినపిమ్మట, [1]నెట్టు లయ్యె నమ్మహీశ్వరుండు. 380

వ. అని యడిగిన నమ్మానవపతికి నాసూతసూనుం డిట్లను నేను బొదలోనుండి యుధిష్ఠిరుండు యుద్ధసమయంబును నిశ్చయించిన నీరొడుకు పొలిగలనికి నడచునప్పుడు వెడలి పాండవపరిజనంబులం గలసి వారు నన్ను డాసినదృష్టిం గనుంగొన నక్కురుపతికిం బొడసూపక చని గదాదారణం బనుసంధించి యునికిం జేసి యక్కొంతేయు లరిగినయనంతరంబ యమ్మహీకాంతునికడకుం బొగులుచుఁ బోయితిఁ బోయిన నతండు ధూళి పొదివినవదనంబుపై నెఱసినవెండ్రుకలు వాయం ద్రోచికొని నామొగంబుఁ జూచి ధర్మనందను నిందించుచు నవుడుగఱచి కన్నీరు గ్రమ్మ నిట్టూర్పు నిగిడించి. 381

తే. నేల నాలుగు నెఱఁగులు నేలి భీష్మ, గురుకృపాదులపైఁ గార్యభరము నిల్పి
యున్న వానికిఁ దుది నిట్టు లుండవలసెఁ, గాలసంప్రాప్త మేరికిఁ గడప వచ్చు. 382

క. ననుఁ బదునొకఁ డక్షౌహిణు, లనూనవిభవమునఁ గొల్వ నఖలనృపులు పం
చినపని నేసి మెలఁగి ర, ట్లునికి గనిననీవ యిట్టులునికియుఁ గంటే. 383

ఆ. వాయునందనుఁడు గదాయుద్ధధర్మంబు, నుజ్జగించి నింద కోర్చి యిట్లు
నేసె ని త్తెఱంగు సెప్పుమీ సంజయ, మనకు నిపుడు గల్గుజనుల కెల్ల. 384

చ. అనిమిషవాహినీతనయు నస్త్రకళాగురు సోమదత్తిఁ గ
ర్ణుని రణధర్మహీనతకు రోయక చంపినభంగులుఁ మరు
త్తనయుఁడు నేఁడు నేసినవిధంబును లోకులు పాండురాజనం
దనతతిఁ బ్రువ్వఁ దిట్టఁ రె వృథావిజయం బిది యెంత యొప్పెడున్. 385

క. అనిలజుఁడుఁబోలెఁ గపటపు, టనువునఁ బగవారి నోర్చి హర్షంబునఁ దే
లునె తూలపోనిమగఁటిమి, దనకుఁ గలుగునట్టికీర్తితప్పరుఁ డెందున్. 386

చ. మఱియు నొకండు వింటు పవమానతనూజునిచెయ్దుఁ బెన్దొడల్
విఱిగి ధరిత్రిఁ బడ్డయెడ వేగమె వచ్చి శిరంబుఁ దన్ని నే
డెఱి గలయప్పు శత్రు నవధీరితుఁ జేయుట యొప్పుఁ గాక యే
పఱినఁ బరాభవించిన జనావళి నవ్వదె నొవ్వదే మదిన్. 387

క. మనరాజును దేవులు భం,డనముతగవు నేర్పరించుటకు నేర్తురు భీ
మునిచేసినయది సంజయ, వినిపింపుము వారలకు సవిస్తారముగన్. 388

---

1 నమ్మహీశుఁ డెట్టు లయ్యెఁ దెపుమ.

వ. మఱియును. 389

మ. చెలులం జుట్టలఁ ద్రోచి యర్థిజనులఁ శ్రీమంతులఁ జేసి వి
ప్రుల భవ్యస్థితి మన్ని యాగములు వేరుం బెంపు శోభిల్ల ని
ట్లలపుండ్యాగము దానమున్ నడపి నిష్ఠం చెక్కు సెల్లించి యు
జ్జ్వలతేజంబున నిద్ధభూతి భుజగర్వస్ఫూర్తిఁ బొల్పారితిన్. 390

క. పగవారి నాశ్రయింపక, మగటిమియును బ్రాభవంబు మానము నెందుం
బొగడొంద నుల్లసిల్లితిఁ, దెగునంతకు లక్ష్మితోఁ బ్రదీప్తుఁడ నైతిన్. 391

క. సమరము శమంతపంచక, సమీపమున ధర్మవృత్తిఁ జలుపఁగ నత్యు
త్తమలోకము సమకూఁతెను, విమలాత్ముఁడ నైతి నొండువేయును నేలా. 392

తే. ఎవిరి వెనగంగఁ జాలక నిదురవోవ, నొంచు తెఱఁగున విషము వెట్టించుపగిది
నింటఁ జిచ్చిడుచాడ్పున నిట్లు సేసి, పడయుదురుగాక రాజ్య మప్పాండుసుతులు.

వ. అని యంత నిలువక. 394

ఆ. పాపకర్మ లయినపాండుతనూజులు, సమరధర్మ మెడలి జయము గొనుట
గురుసుతునకుఁ గృపునకుం గృతవర్మకుఁ, దేటపఱుపు నాదుమాట గాఁగ. 395

క. దేవవ్రతగురుకర్ణుల, దేవసములఁ బాడి దొఱఁగి దెగటార్చుటయున్
నీవు దలఁపించి వారల,తో వెండియు నిట్టు లనుము దుర్జనదూరా. 396

ఆ. కపటధర్మకంచుకంబున వెలసిరి, గాని సత్యపురుషకారపరులు
గారు పాండుసుతులు వారల నమ్మంగఁ, గాదు సేత గుండెకాయ యిడిన. 397

వ. ఇది నామాట గాఁ జెప్పు మని పలికె నప్పు డచ్చేరువపల్లెలవారు దన్నుం జూడ వచ్చిన నజ్జనంబులఁ గలయం గనుంగొని గాంగేయుండును గుంభసంభవుం డును మొద లైనబంధుమిత్రులను లక్షణుండు లోనుఁగాఁ గలకుమారులను బేరుకొని వారు మున్ను సనుటం జెప్పి వారు సనినలోకంబ తనకుఁ బాటిల్లుట యుగ్గడించి తన దేవులును దుస్సలయు నాదిగాఁ గలయబలలు దాను లేనిపిమ్మ టఁ బొందుదురవస్థలు వాక్రుచ్చి పనివిన విని వారలు గన్నీ రొలుక నుమ్మలి కంబు గూరుసుల్లంబులతోఁ జని రందుఁ గొందఱశ్వత్థామప్రముఖరథికత్రయం బయ్యెడ మెలంగుట యెఱింగి వారలకు రాజరాజువార్త సెప్పిన వారలు సత్వ రంబున నచ్చటి కరుగుదెంచి యరదంబులు డిగ్గి. 398

కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం జేరి విలపించుట.

సీ. కడుబెట్టిదం బగుగాలిచేఁ గూలిన మహనీయసాలభూరుహముపోల్కిఁ
బ్రబలకిరాతమార్గణములఁ ద్రెల్లిన రాజితపన్యవారణముమాడ్కిఁ
గల్పాంతవాయుసఖస్ఫురణంబున నివిరి పోయినమహార్ణవముకరణిఁ
గాలపర్యయమునఁ దూలి మేదినిమీఁద బడినపూర్ణేందుబింబంబుపగిది

తే. [1]దుఃస్థుఁ డై యుండియును నొప్పు దొరుఁగకున్న
యన్న రేశ్వరుఁ గనుఁగొని యడలునెడల
తోడ మేనులు దూలఁగఁ దొట్రుపడుచుఁ
జేరి యాతనిచుట్టు నాసీను లైరి. 399

వ. ఆసీను లైనయెడ నగ్గురుసుతుండు. 400

ఉ. అక్కట యెప్డుఁ బల్వురు ధరాధిపతుల్ గొలువంగ నుండునీ
వొక్కరుఁ డున్న వాఁడవు మహోన్నతపీఠ మలంకరించునిఁ
దెక్కలిఁ దాఁకి థాత యిలఁ ద్రెళ్లెడునట్లుగఁ జేసె నీబలం
[2]బెక్కడఁ బోయె సైన్యపతు లేలొకొ యిక్కడ రారు భూవరా. 401

తే. కడలుకొనఁ జుట్టుఁ బట్టెడుగొడుగు లెవ్వి, యెసక మెసఁగంగ సీవురు లేల పట్ట
రంగమున నానానంబున నవనిధూళి, గదిరె జలక మే లాడవు కౌరవేంద్ర. 402

చ. అనిమిషవాహినీతనయుఁ డస్త్రగురుండును నీకు నెప్పుడుం
గనువెలుఁ గై చరింతురు వికర్ణుఁడుఁ గర్ణుఁడు దుస్సహుఁడుఁ
నిను నొకయప్డు బాయ రవినీతు లొకో నృప వార లెల్ల నె
మ్మనమున శంక లేక యొకమాటును నిక్కడఁ జేర రెవ్వరున్. 403

క. నీయెడఁ జంచల యయ్యెను, శ్రీ యెవ్వరి నచలవృత్తిఁ జెందెడు విధి యి
ట్టి యున్న వారి నిట్టులు, సేయఁడె యే నింక నేమి సేయుదు నధిపా. 404

తే. అని విలాపంబు సేసిన విని విభుండు, గన్నుఁగవ నశ్రులురులంగఁ గరపుటములఁ
దుడిచికొనుచు డగ్గుత్తికదొడరు నెలుఁగు, నెట్టకేలకు నూల్కొల్పి యిట్టులనియె.

క. మనుజులకు నిట్టిచందము, మును థాత సృజించినది ప్రమోదము ఖేదం
బును వచ్చును బర్యాయం,బున దీని నెఱుంగవలదె పురుషుం డనఘా. 406

వ. అని యారథికవరుల నాలోకించి. 407

సీ. పయిపయి నెంత లాపదలు వచ్చిన నైన నుత్సాహ మెడలక యుద్ధ మరులు
సేడ్పడునట్లుగాఁ జేసెడిబంధులు మిత్రులు సోదరుల్ పుత్ర లట్లు
బలసమేతంబుగా భండనంబునఁ ద్రుంగ నొక్కఁడు నిల్చుట యెప్పు నెట్లు
మచ్చాభవీర్యంబు మహితధైర్యంబును దలమున్క లైన సధర్మవృత్తి
తే సంగరము సేయఁ జాలక శత్రు లిట్లు
నొంప సద్గతి వడయుట సొంపు గాదె
యదియుఁ గాక విద్విషులచే నాజిఁ బడక
యుండ మిముఁ గాంచునమ్మేలు నొడవె నాకు. 408

చ. వినుఁడు మహానుభావుఁ డగువిష్ణు నెఱింగి యెఱింగి యే మిముం

---

1 ధరణిఁ బడి యుం...దఱుగకున్న. 2 బెక్కడవోయె.

గొని వెఱి వేది కాదె పగకుం దలకొంటి జయంబు గోరి మీ
రును బలశౌర్యసంపదనురూపముగాఁ బొగ డొందుభంగులం
బెనఁగితి రేమి సేయుదురు బెట్టిదుఁ డై విధి తప్పఁ జూచినన్. 409

వ. నగవ కుండుం డని యేఁ బొదలోనం బొంచి యున్నది మొదలుగ గదాయు
ద్ధంబుపాడి విడిచి వడముడి పుడమిజేనిం బడవైచి తలదన్నుట తుదిగానైన
వృత్తాంతం బెల్ల నప్పు డారథికవరులకుఁ దేటపడం బలికిన విని పాండవులదెస
నీసును రోసంబు నెత్తి గురునందనుం డరుణాననుం డగుచు నవ్వడు గఱచి
కఠినాటోపకలితంబు గా నక్కారవేశ్వరున కిట్లనియె. 410

ఉ. పాండవు లట్లు మజ్జనకుఁ బాపవిధిం దెగఁ జూచినప్పుడుం
జండతరప్రకోపము నసహ్యపుశోకము నిట్లు చిత్త మొం
డొండఁ గలంప వే నిపుడ యొక్కఁడుఁ దక్కక యుండ నారి ను
ద్దండమదస్త్రవహ్నిఁ బరిదగ్ధులఁ జేయక యొట్టు లుండుదున్. 411

తే. వినుము సత్యంబు వల్కెద మనుజనాథ
యడరి యందఱుఁ బొంచాలు రాది గాఁగఁ
గలుగుబాంధవమిత్రసంఘములతోడఁ
గూడ నేఁ డిదె కృష్ణుండు సూడఁ డ్రుంతు. 412

వ. పసుపు మనిన హృష్టుం డై యజ్ఞపతి గృపాచార్యుం గనుంగొని యొక్క
కలశంబున జలంబు నినిచికొని రమ్మనుటయు నమ్మహీసురవరుండు దమ్ముం
జూడ వచ్చి యచ్చట నున్న సమీపాశ్రమమునికుమారులం బ్రార్థించి యొక్క
కలశంబు దెప్పించి దానిం దోయపూర్ణంబుఁ గావించి తెచ్చిన. 413

చ. అతనికి నెమ్మి ని ట్లనియె నమ్మనుజేంద్రుఁడు నీవు వేగ మం
చితముగ ద్రోణపుత్రు నభిషిక్తునిఁ జేయము ప్రీతి మచ్చమూ
పతియుఁగ భూసురుండు నృపుపంపునఁ గయ్యమునేత లోకవి
శ్రుత మగుధర్మ మట్లగుటఁ జూవె యొనర్చెద నవ్విశేషమున్. 414

వ. అనవుడు నతండు సంప్రీతుం డై యగ్గురునందనునకు సేనాధిపత్యాభిషేకం
బాచరించిన. 415

ఉ. ఆరథికోత్తముం డధికహర్షముఁ బొందుచు నమ్మహీశ్వరు
గారవ మొప్ప గ్రుచ్చి యిఱిగౌఁగిటఁ జేర్చి యుదాత్తసింహనా
దారవ ముల్లసిల్లఁగ బ్రియంబుమెయిం గృపయాదవోత్తముల్
సేరి కెలంకులం జనఁగ జెచ్చెర నేఁగె నుదగ్రమూర్తి యై. 416

వ. ఇ ట్లశ్వత్థామకృపకృతవర్మలును మహోద్యోగంబున. 417

క. అరినిరవశేషనిరసన, పరమానందప్రచరితపాండవపుత్రో
త్కరబాంధవనికరపరి,స్ఫురణాధ్యతదీయశిబిరమున కభిముఖు లై. 418

వ. చని రని యట్లు ధృతరాష్ట్రునకు సంజయుం డశ్వత్థామోత్సాహంబు తెఱం
గెఱింగించె నని వైశంపాయనుండు సెప్పిన విని జనమేజయుం డటమీఁదివృ
త్తాంతం బెఱింగింపు మని యడుగుటయు. 419

మ. శ్రుతివాక్యార్థమయప్రభావమునిసంస్తుత్యానుభావా శచీ
పతిముఖ్యానిమిషాభివాద్య 1నిరసద్భావైకవేద్యా మహో
న్నతహేతుత్వవిరాజమానచరణా నమ్రాపదుత్తారణా
సతతోన్నిద్ర 2విదైకభక్తసులభా సంవిత్ప్రభావల్లభా. 420

క. సితనీలాదికవర్ణా, హితవైకృతదూరమాననేజ్యాధారా
శతదళభవసత్యవతీ, 3సుతాదిబుధమతిలతాప్రసూనాకారా. 421

మాలిని.—

భరితవికసనాంతఃపద్మనిశ్రేణికాసం
చరణపరిణతత్వల్లాఘనీయక్రమోద్య
న్నరుదుపగమలీలామథ్యమానేందుబింబ
క్షీరదమృతవికారోత్సారణానందరూపా. 422

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్రకొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున శల్యపర్వంబునందు
సర్వంబును ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి శల్యపర్వము
సమాప్తము.

1 నిరవంభావైకవేద్యా. 2 వివేకభక్తి. 3 సుకవిబుధమతిప్రసూనసుగుణాధారా. 4 పద్మ
నీశ్రేణికా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

సౌప్తికపర్వము, ప్రథమాశ్వాసము.



మతొక్కాస్తుభరత్నో
ద్దామారుణరశ్మిభూతిధవళమరీచి
స్తోమపరభాగరమ్య మ
హా[1]మహితస్ఫురితవటు హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. సంజయునిచేత గురుసుతోత్సాహ మట్లు
వినిధృతరాష్ట్రుఁ డిట్లను వీరవర్యుఁ
డనఁగఁ జాలునశ్వత్థామయును సహాయ
రథికులును విక్రమించినక్రమము సెపుమ. 3

వ. అనుటయు నమ్మానవపతి కాసూతసూనుం డిట్లను నవ్విధంబునఁ గురుపతి యశ్వత్థామ కభిషేకంబు నేయించిన నాకృపాచార్యుండును గృతవర్మయు గురుపుత్రునుత్సాహంబున కుపోద్బలకం బగునుద్యోగంబునం బొదలి రమ్ము వ్వారు మహీపాలుండు పాండవులం బరిమార్చుటకుం బనిచిన నట్లు వ్వాని దఱిఁ ణంబు ముట్టి పడమట నున్న పాండవశిబిరంబున కభిముఖు లై చని రత్తెఱం గున నవ్వీటికెలని కనతిదూరంబుగాఁ జని యారథికవరు లాలించి. 4

ఉ. అందలివార లెల్లను జయంబునఁ బొంగుచుఁ బేరెలుంగు లం
దంద చెలంగఁ గాఁ బలుక నార్వఁగ నొత్తిలి నవ్వ నాకసం
బందినయట్టిమ్రోత విని యక్కడ వోవఁగ నుల్క రప్డు ద
మ్ము దడవఁ వడిఁ వెడలు మూఁకలు మ్రోయుటగాఁ దలంచుచున్. 5

వ. ఉలికి యట వోవు టుడిగి యొచ్చటి కేనియుం దొలంగి నిలిచి మఱి కర్జంబుఁ జూచికొనువా లై యారథికవరులు మగిడి తూర్పుదెస కొంతద వ్వరిగి రనిన

---

1 మహితస్ఫురిత.

నమ్మాటలు వెడవెడ వినుచుం దనకుం బొటిల్లినదురవస్థ చింతించుచు నాంబి
కేయుం డిట్లనియె. 6

సీ. సంజయ కురురాజు సమయునే యిట్లు భీమునిచేత బలశౌర్యముల నజయ్యుఁ
డని నమ్మియుండితిఁ దనయులు నూర్వురు మడియుట వినియు నామనము వెక్కు-
పఱియలై పోవనిభంగిఁ జూడఁగ జూత నొనరించినది గాఁగ నోపు నింక
నడియరితనమున నప్పాండవుల నాశ్రయింపఁగఁ జాల నే నెక్కఁడేనిఁ
ఆ. బోదుఁ గాక యట్టిభూపాలుతండ్రినై, ప్రాభవమునఁ బేర్చి పరమదైన్య
వృత్తి కోర్వఁ దగునె విన వశమే మాట, లామరుత్తనూజుఁ డాడ నాకు 7

వ. అని పలికి యశ్వత్థామప్రభృతు లేమి నేసి రనుటయు నజ్జనపతికి సంజయుం డి
ట్లనియె. 8

క. ఇమ్మెయి నారథికవరులు, గ్రమ్మఱి చని యడవి సొచ్చి కని రొకమడు వం
దిమ్ముల సూతజనులు ర,థ్యమ్ముల సీళ్లకును దిగువ నప్పుడు దారున్. 9

వ. రథంబులు డిగ్గి యంబుపానంబు నేసి యామ్రోఁతదెస నాలించు చుండిరి. 10

తే. అంతఁ బశ్చిమధరణీధరాగ్రపశ్చి,మంబునకుఁ బోయె మార్తాండమండలంబు
సాంధ్యసమయకృత్యంబులు సలిపి రపుడు, రథికవర్యులు మువ్వురు రాజముఖ్య. 11

వ. సలిపి వా రొక్కవటవిటపిసమీపంబున నాసీను లై రాసమయంబున. 12

తే. వారిముఖమండలములతో వారిజములు
మొగిడె శోకతమంబుతో నిగిడెఁ దిమిర
పటలి బహువిచారములతో బరఁగఁ బొల్చె
భూతభేతాళగణములు భూపవర్య. 13

క. కలుగు గురుసుతున కెట్లుం, గలహం బని చూడ నమరగణ మధికకుతూ
హలమున వచ్చెనొ యనఁ జు,క్కలు దోఁచెఁ గగనవీథిఁ గౌరవనాథా. 14

న. ఇట్లు రాత్రి యగుట దివాచరంబు లైనజంతువు లుపశాంతవర్తనంబు లయ్యె
రాత్రిచరంబు లైనవి సంచరింపం దొడంగె నప్పు డమ్మువ్వురు నెవ్వగలఁ
గూరినమనంబులతోఁ గురుబలం బకారణంబ పొలియుట యుగ్గడించి తత్సం
బంధకలితంబు లైనభాషణంబులు చెల్లుచుండ నుండి డప్పి గూరి కొండొక
నేపునకు మహీతలంబున మేనులు వైచి వందురుచుండి రందుఁ గృపకృతవర్మలు
నిద్రవొందిరి గురునందనుండు క్రోధాతిశయంబునం జేసి నిదురవోవక వటవిట
పంబు గలయం గనుంగొనువాఁడు తదీయశాఖోపశాఖల నానాకాకంబులు నిలీ
నంబు లై నిద్రించుచుండ నాలోకించె నయ్యవసరంబున. 15

సీ. మిడుఁగుఱుగములు గ్రమ్మినయట్లు నిగిడెడు రోచులు గలమిడిగ్రుడ్లు దనర
మెఱుఁగారుకెంజాయ మెఱసినయొఱకల మోపున నెసఁగు వెఁ మ్రోఁతతోడఁ

[1]గాళులభీషణాకారత వేళ్లతో లీలమై నెగసినశైల మునఁగఁ
గరము గ్రమగుమొగ మిరుదెసమురియించి యామిషంబులయిక్కలరసికొనుచు
తే. నచటిబయ లెల్లఁ దానయై యక్కజంపుఁ
జందమును ఘోర మైననిస్వనముఁ జండ
గతియు భూతవితానభీకరముగా ను
లూక మొక్కటి వచ్చె భూలోకనాథ. 16

అశ్వత్థామ యులూకంబు కాకంబులఁ జంపుట నాలోకించుట.

వ. వచ్చి యవ్విటపివిటపంబు నూఁది యక్కాకంబుల నాలోకించి యంగంబుల యుద్భటత్వం బుడిపికొని గమనంబు తిన్నఁదనంబు దలకొనఁ జొచ్చి వాని నాక్రమించి 17

ఉ. కొన్నిటికంఠముల్ నులుపుఁ గొన్నిటికాళులు ద్రుంచు ను గ్రతం
గొన్నిటిపక్షముల్ నఱుకుఁ గొన్నిటిపొట్టలు వ్రచ్చులీలమైఁ
గొన్నిటి నప్పళించుకొని కోలెముకల్ నుఱుమాడు నిట్టు ల
య్యన్నిటి నయ్యులూకము రయం బెసఁగఁ వధియించె భూవరా. 18

వ. ఇవ్విధంబున నిద్రావివశంబు లైనయవ్వాయసంబుల వివిధంబు లగువధంబుల గీటడఁగించి యాకౌశికంబు శత్రువులం బొదివి సమయించినమేటిమగని మాడ్కి మోదంబు నొందినం గని యగ్గురునందనుం డాచందం బొనర్చుటకు డెందంబున నుత్సాహంబు వొడమి పొంగి తనలోన. 19

తే. ఇవ్విహంగమ ముపదేశ మిచ్చె నాకు, నిద్రవోవంగ శత్రుల నిగ్రహింతు
నింతలె స్సగునే ముందరేమి తెఱఁగు, గానవైతిని నావూనుకార్యమునకు.20

వ. అని యెండియు. 21

ఉ. పాండున రేంద్రనందనుల బాంధవపుత్రయుతంబు గాఁగ ను
ద్దండత నే వధింతు నని దర్ప మెలర్పఁగఁ గౌరవాధినా
థుండు వినంగఁ బల్కితిని దుర్దమదోర్బలు లమ్మహాత్మకుల్
గండున చెట్టు పైఁ బడుట కార్యము గాదు దలంచి చూడఁగన్. 22

క. అరవాయి గొనక చెట్టుగఁ, బరిగొని యక్కడిదిమగలపై నడరుట యు
ద్ధురగతి నగ్ని జ్వాలో,త్కరముపయిఁ మిడుత యుఱుకుకరణియ కాదే. 23

వ. పాండవులం బరిమార్చుపని నేఁడ చేయక మఱిచేసినరాత్రాజునిర్గతప్రాణుండైన నాకెలసం బెవ్వరి కెక్కడుఁ జక్కటితోడిబవరంబున నబ్బలుమగల గెలువరా దని యిట్లురియాడునాచిత్తంబుచింతాపరంపర వాయ నీపఱీవిచేష్టితంబు లోచనగోచరంబయ్యెఁ బగతురఁ దెగటార్చునెడ ననన్యాయం బనక యుపాయంబె య్యది దొరకొనిన దాన నుత్సహింపవలయుట శాస్త్రసిద్ధంబ కాదే యొట్లనిన.

1 గాలవిభీషణాకారత వేళ్లతో నెగసినతుంగశైలేంద్రమునఁగ.

తే. ఎత్తినప్పుడు విడియుచో నిఱుకటంపుఁ, దెరువునందు నడపు సెడి తిరుగఁబడిన
యట్టియెడ నిద్రవోయెడునవసరమున, శాత్రవుల బెట్టు సైఁబడి చంపవలయు.
వ. అనుసీతివాక్యంబులు విందు నంగీకృతక్షత్రధర్ముం డగువానికి నిట్టివి కర్త
వ్యంబు లట్లుఁ గాక పాండవేయులు పితామహగురు లైనభీష్మద్రోణులఁ దెగ
టార్చునెడం జక్కటి గలతెఱంగున సంగరంబు చేసిరె యంగరాజును రా
జును బరిమార్చినభంగులఁ దలంపం గూడునె కావునఁ గల్మషోపాయు లగుకౌం
తేయుల నిద్రాసమయంబున గొబ్బున నిగ్రహించుట నీతియ కాని నింద్యంబు
గాదని నిశ్చయించె నట్లు క్రూరవ్యవసాయుం డగునగ్గురుసుతుండు దనమామను
గృతవర్మను మేలుకొల్పి యిట్టిసమయంబున నిద్రించితి మని లజ్జించు చున్న
యారథికవరులతోఁ ని ట్లనియె. 26
క. మొగదప్పితిమి రణమున మన మకట మువ్వురము రారాజు నొక్కరునిఁ బాండు
తనయులు దమవారుఁ దారును బెక్కండ్రు గూడి చుట్టును ముట్టి గుల్లపఱచి
రే కాదశాక్షౌహిణీశ్వరుఁ డట్లొంటిమెయిఁ జిక్కి పోరుచుండియును బొడి
దప్పఁ డవ్విభుని నధర్మవిక్రమమునఁ బాపాత్ముకుం డగుబకవిరోధి
ఆ. గూల్చె నంతఁ బోక కురుదేశరాజ్యాభిషిక్తమైనయతనిశిరము దన్నెఁ
బరిభవంబు నొంచెఁ బ్రాణాంతకరవేద,నాతిశయముకంటె నన్న రేంద్రు. 27
లావును వెరవును గలుగుమ,హీవిరు లనేకు లట్లు లన్ని దినము లా
[1]భూవిభునకై పెనఁగి జయ, మీ వలఁతులు గాక పోయి రే మన వచ్చున్.
ఆ. ఎవ్వ రెంతఁ జేసిరేనియు విధి యొండు, దలఁప [2]నాఫలంబు దలఁగ కేల
యుండు నిట్లు గాఁగ నున్నది గాకేమి, యెసక మెసఁగుకొరవేంద్రుమనుపు. 29
వ. అని పలుమాట లాడి మీమది కలంగకున్న దేని యీమహావ్యసనంబునకుఁ గర్త
వ్యం బెద్ది చెప్పవలయు ననినఁ గృపాచార్యుండు ధనురాచార్యనందను మొగం
బు గనుంగొని నీవు చెప్పఁ దలఁచినయంతవట్టునుం జెప్పి కార్యం బడిగితేని
నాకుఁ దోచినదానిం జెప్పెద విను మని యి ట్లనియె. 30

కృపాచార్యుఁడశ్వత్థామకు నీతివిశేషంబు లెఱిఁగించుట.

సీ. ప్రారంభముల కెల్ల బీరుపమ్మును దైవమును సాధనమ్ములు వినుము వాని
లోన నొక్కటిచేతఁ గానేర దనఘ తత్ఫలసిద్ధు లెట్లన్నఁ దఱచు వాన
కారుపాలంబునఁ గల్గినేనియుఁ గొల్చు గావింప నేర్చునే యేవిధమున
వల నేర్పడఁగ దున్నఁ బొలములో నైనవర్షంబు లే కున్న ధాన్యంబు లగునె
ఆ. కాఁపు లావు వెరవు గల్గి కర్షనము సే,యంగ వృష్టి దగినయట్లు గలుగ
ఫలము గల్గునట్లు పౌరుషంబునకు ధై,వంబుతోడుపాటు వలయు నెందు. 31
వ. అదియునుం గాక. 32
క. తగుపని కుద్యోగించుచుఁ, దగవెఱిఁగెడుహితుల కనుమతంబుగఁ జేయఁ

---

1 భూవిభునకై...జయం, బీవలఁతులఁ గనకపోయి. 2 దళ్ళలంబు దలఁగకేల.

జగతీసురవరకార్యము, లగు వారికిఁ గలుగు విధిసహాయత్వంబున్. 33

క. ధర్మము దప్పక నయగతిఁ, గర్మాచరణంబు నడపఁగా [1]ఫలసిద్ధిక్
నిర్మలయశ మగుఁ దప్పినఁ, బేర్మి సెడదె నింద రా నభేద్యోత్సాహా. 34

ఉ. నీతి దొఱంగి కార్యముల నెట్టన యాగ్రహవృత్తిఁ జేసినం
బ్రీతిగ సిద్ధిఁ బొందినను భీతియుఁ గుత్సయుఁ బుట్టు భూజను
ల్వేతురు చేటు నేఁతలు ఫలింపక తక్కిన మున్న వచ్చు న
త్యాతురతాస్పదంబు లగునాపద లిద్ధవివేకవైభవా. 35

ఉ. క్రోధము లోభముఁ భయముఁ గూరినచిత్తముతోడ దుష్క్రియా
సాధనవృత్తి దుర్జనుఁడు సజ్జను లాఁగఁగఁ జేయుకార్యముల్
బాధలఁ బెట్టకున్నె సిరి పాయఁగ జేయక యున్నె వానిఁ దీ
వ్రాధినితాంతదుఃఖహృదయత్వము దేరక యున్నె వానికిన్. 36

చ. విసుము కురుక్షితీశుఁడు వివేకవిదూరుఁడు క్రోధలోభముల్
మనమునఁ బేర్చినఁ దురభిమానమునఁ హితు లెంత చెప్పిన
న్వినక బహుప్రకారముల నిందకు నోర్చి పరాభవించె స
జ్జను లగుపాండుపుత్రుల నసత్పథవృత్తికిఁ జేటు దప్పనే. 37

వ. అని పలికి యతండు మీమది గలఁగకయున్న దేని కర్తవ్యంబుఁ జెప్పవలయు ననియడిగినమాట లుగ్గడించి. 38

క. జగ మెఱుఁగఁగ దుశ్శీలుం, డగుభూనాథుండు వోయినట్టులె పోఁగాఁ
దెగడుం జేటుఁ గలిగి వగ, మిగులను మది గఁగదే యమిత్రధ్వంసీ. 39

వ. అది య ట్లుండె మన కిప్పు డిది కర్తవ్యం బని నిశ్చయింప మనమేమి నేర్తుము తగవు తెఱుం గెఱిఁగించెద నాకర్ణింపుము. 40

క మన మందఱమును ధృతరా, ష్ట్రునికడకుం బోయి కార్యసూత్ర మతనిచే
వినవలయు నాతఁ డెయ్యది, గని పలికిన నదియ మనకుఁ గర్తవ్య మగున్. 41

వ. అమ్మహీకాంతుండు. 42

క. తానును గాంధారియు నె, ద్దానిం గార్యంబు గాఁగఁ దలఁచి పనిచినఁ
దానికిఁ గా దన వలవదు, వూని యనుష్ఠిత మదియ పొగ డొందించున్. 43

వ. వారలకడ విదురుండు నుండు నమ్ముప్పురు విచారించి చెప్పినకార్యంబునకు నింద గలుగ దట్లుం గాక యెట్లు పొరలినను దైవోపహతంబు లగుకార్యంబులు సిద్ధిఁ బొందునె యడిచిపడ వలవదు విచారించిపొంద మనవుడు శోకదందహ్యమానమానసుం డగుచు నగ్గురుపుత్రుండు కృతవర్మను నతని నాలోకించి. 44

అశ్వత్థామ కృపాచార్యకృతవర్మలతోఁ దనపూనిక స్థిరీకరించుట.

సీ. వెర వి ట్టి తెఱుఁ గిది వెంగలితన మని యెల్ల వాఁడును దనయెఱిఁగినట్టి

---

1 ఫలసిద్ధుల్. 2 జాగరూకయుఁ బుట్టు... చేయుఁ చేఁకలు.

లెఱుఁగున నిజకార్య[1]దృష్టియ కయిఁగొను నొరులనేర్పులు పట్ట నొల్లఁ డాత్మ
బుద్ధియ మే లని పొగడు నన్యులచిత్తవృత్తుల నిందించు వివిధగతులఁ
జెందెడునాత్మీయచేతఁగ్రవర్తన మరయఁడు దాన బాల్యమునఁ దఱచు
ఆ. తఱఁపు గీడు చేసి యెలప్రాయమున నొండు, తలఁపునందుఁ బట్టుకొలుపుఁబ్రీతి
ముదిమి వచ్చినతఱి నదియును విడిచి య,న్యంబు లైననేర్పు లాచరించు 45
క. ఆపదఁ బడి యొక్కఁడు స,ద్వ్యాపారము గాఁగఁ జూచి [2]దాని నడపు శ్రీ
ప్రాపించిన నరుఁ డొండొక, చూపున వర్తించు నది విశుద్ధపదముగన్. 46
క. తగు నని మరణాదులకై, తెగువ దెసక మానవుండు దృఢనిశ్చయతం
దగిలినయది పరమహితం,బుగ వదలక నపుడు నన్యబుద్ధులు గొనమిన్. 47
వ. మీ రెఱుంగనియది లేదు నాకుం దోఁచినకర్జంబు మన కందఱికును శోక
నాశం బగునట్టిది దాని వినుండు చెప్పెదఁ బ్రజాపతి ప్రజల సృజించి
విప్రునకు దమంబును క్షత్రియునకుఁ దేజంబును వైశ్యునకు దక్షత్వంబును
శూద్రునకుఁ ద్రివర్ణానుకూలతయు వలయుగుణంబులుగా విధించెం గావున
శాంతుండు గానివిప్రుండును దేజస్వి గానిరాజును దక్షుండుగానివైశ్యుండును
ద్రివర్ణానుకూలుండు గానిశూద్రుండును నిందం బడుదు రది యట్లుండె నేనును
విప్రకులంబునందు జనపూజితం బైనవంశంబునందు జనియించి భాగ్యహీనత
వలన రాజోచితధర్మం బనుష్ఠించితి నడుమ నానిష్ఠ వదలి విప్రధర్మంబు
మహనీయంబైన నది యాచరించువాఁడ నగుట నామదికిం జూడ మే లైయుండ
దదియుం గాక. 48
తే. మేటివిల్లును దివ్యాస్త్రకోటియును ధ,రించి మెఱయంగ నాజి వధిం చెఁ దండ్రి
నొకఁడువాఁడునురూపుతోనుండునట్లు,యెట్లుతలయెత్తి మెలఁగుదు నేనుజెప్పుఁడ.
క. వాఁడు మొదలు గాఁ బగతుర, వాఁడి గలుగుతూపుగములవలను మెఱసి యే
నేఁడు వధింతును నెవ్వగ, వేఁడిమిఁ బడఁజాల కొక్క వెరపు దలఁచితిన్. 50
క. లే దింకం బగ యని ధను,రాదులదెస వాహనములయందును సంత్య
క్తాదరు లై పగతురు నేఁ, డాదమఱచి నిద్రవోదు రది తఱి పొడువన్. 51
ఆ. ఓడిపోయి డప్పి నూని గట్టును జెట్టుఁ, జేరి యొదిఁగి యున్న వారి గాఁగ
[3]మనలఁ దలఁతు రరులు మనముల నావంత, శంక లేదు సంతసంబు ఘనము. 52
చ. మదమునఁ దేలి యేమఱినమార్తుర దాడిగఁ బోయి చెట్టు ము
క్కైద శరజాలసత్వరపటిష్ఠతఁ బల్వురఁ ద్రుంతుఁ గొందఱుం
జదుపుదు నుల్లసత్పరిఘసంహననంబునఁ గొన్ని కంఠముల్
చిదుముదు నేల రక్షపరిషిక్తము గాఁ గరవాలలీలలన్. 53
తే. గెలుపునూఱట [4]నొదవునగ్గలపునిద్ర

---

1 దృష్టిఁ గనుంగొను. 2 దాన నపుడు. 3 దలఁతు రరులు నాదుతలఁపున నావంత. 4 నగ్గల మొదవునిద్ర.

బీనుఁగులుఁబోలె నున్న యాబిరుదుమగలఁ
జంపి పీనుంగుఁ బెంట గావింపవలయు
శిబిర మెల్లను భూతముల్ నెలఁగుచుండ. 54

వ. అని పెండియు. 55

క కరిహయనరశవముల భ,గ్నరథంబుల నెరసి ద్రుపదనందనగాత్రో
త్కరము పడి యుండఁ జూడక, పరిభవతాపోపశాంతి వడయఁగ నగునే. 56

శా.ధృష్టద్యుమ్ను ని ముట్టి పట్టుదు మదోద్రేకం బడంగింతు ను
త్కృష్టాస్త్రంబులఁ జంప నల్క పళుభంగిం జంపినం గానిపో
దిష్టావాప్తి యనంగ నా కిదియె భూయిష్ఠంబు గౌంతేయులఁ
గష్టస్వీరవిధాభియోగమృతులం గావింతు నుగ్రాకృతిన్. 57

క. అలిగినపినాకిచందం, బలవడ శిబిరంబుఁ జొచ్చి యందఱఁ బగఱిం
బొలియింతుఁను శుద్ధుఁడఁ గా, వలదే జనకునకు నాదువల నేర్పడఁగన్. 58

క. పాండవులం బొంచాలురఁ, జండభుజావిభవ మెసఁగ సమయించి కృతా
ర్థుండ నయి పెంపుఁ దేజము, గండును దఱొక్కుండు లేదు కార్యము దలఁపన్. 59

వ. అనవుఁడుఁ గృపాచార్యుం డి ట్లనియె. 60

సీ. పఱిచినవారికిఁ బగ మాఱు [1]పఱుపంగ నుత్సహించుట కడునొప్పు గాదె
దైవయోగంబునఁ దగినయుద్యోగంబు నీమానసంబున నెలవుకొనియె
మాకు నీవూన్కి సమ్మత మేము దీనికి నీతోడివారము నీవు డస్సి
యున్న వాఁడవు నిద్రయును లేక యున్న [2]నీ వెడగరపడియె దీ యడవిలోన
ఆ. నెమ్మి డప్పిదేఱు నిద్రించి వేగినఁ, దెలివితోడ నత్యుదీర్ణవృత్తిఁ
గడఁగి యేము దోడ నడతేర నడరిన, నరిగణంబు గెలుతు వశ్రమమున. 61

మ. వరదివ్యాస్త్రవిదుండు భీష్ముఁడు డశ్వత్థామ పైఁ బోవ మ
ద్ధురలీలం గృతవర్మయుం గృపుఁడు సుద్యోగస్ఫురస్ఫూర్తు లై
వెరవుం జేవయుఁ జూపి తో నడవ దోర్వీర్యోద్ధతిఁ మార్కొన
న్నరయోధావళి గాదు దేవతతికి న్రా దెమ్మెయిం జూడఁగన్. 62

వ. అని మఱియును. 63

చ. వినుఁ కృతవర్మ దివ్యశరవేది బలాఢ్యుఁడు శౌర్యశాలి యే
నును సమరోద్యమంబునకు నూల్కొనఁ జాలుట నీ వెఱుంగు ది
ట్లని గణుతింప రాదు గురునట్టిడ యీతఁ డనంగవచ్చు ని
న్నఘచరిత్ర యిట్టిరథికావలి వైరుల నెట్లుఁ జేయదే. 64

వ. కావునఁ గోదండంబు నెక్కుఁడించి కంకటం బూడ్చి నిద్రింపు మేము నిద్రాగమ
నంబున జడుల మై యున్న వారము ప్రభాతం బగుటయు నెల్లవారలకు నుల్లంబు

---

1 నలుపంగ. 2 ది, వేగిరపడియెద వేల యింక.

దెలివొందు నప్పుడు గడంగి యోధులం బొదివి పేరువాడి పొలియింతము మనము పంచాలసహితంబుగా బొండవులం దెగటార్చుటయొండె వారిచేతం దెగుటయొండె నయ్యెడుం గాక రిత్త మరలుదుమే యనిన మామకు నశ్వత్థామ యి ట్లనియె. 65

[1]తే.అలుక యొత్తినవానికి నర్థచింత,కునకు నాతురునకుఁ గామగోచరాత్తు నికిని వచ్చునే వినునిద్ర నీవు నెఱుఁగు, దెఱిఁగియుండి యి ట్లేటికి నేఁపనన్ను.

క. ఎన్నఁబడి జను లెఱిఁగిన, యిన్నాలుగులెఱుఁగులందు నెయ్యది యైనఁ గన్ను మొగుడ నీదఱె నా, కిన్నియుఁ గలుగంగ నిద్ర యేటికి వచ్చున్. 67

చ. గురుదెసవంత నాతురతఁ గూరెద వైరిఁ దలంచి కోపసం భరితుఁడ నయ్యెదఁ సమరభంగినిరూపణచింత నొందెదం గురుపతికిం బ్రియం బెసఁగఁ గోరుట నుత్తలపాటు సెందెదం బురుషవరేణ్య యే నిదుర వోవఁగ నెమ్మెయి నేర్తుఁ జెప్పుమా. 68

శా.సారాచారనిరూఢుఁ డైనధనురాచార్యుఁ వధింపంగఁ గన్నారం జూచితి వీవుఁ దత్పరిభవం బట్లుండె భగ్నోరుఁ డై రారా జెంతయు దీనవృత్తిఁ జెవులారం బల్కఁగా విన్న యే నీరే యూరక నిద్రవోదునఱె యిట్లేలంటి వీరో త్తమా 69

ఆ. మనము వినఁగ రాజు పనివినభంగి కే, క్రూరచిత్తుఁ డైనఁ గుందకున్నె కరుణ లేక యున్నపురుషున కేనిఁ గ,న్నీరు దొరుఁగకుండునే మహాత్మ. 70

చ. అతఁడు మదీయసఖ్యపరుఁ డక్కట యేఁ గసుగంద కుండ నా కృతిపతి యిమ్మెయిం బరులచేతఁ బరాభవ మొందె దానిఁ జూ చితి మును లోకు లవ్విభునిచేటును బొండుతనూజకోటియు న్నతియును జెప్ప వింటి నది నామది సూఁడెడు నిద్ర వచ్చునే. 71

వ. అదియునుంగాక. 72

ఉ. కవ్వడియుఁ ముకుందుఁడును గావలిగా భయ మేది యున్న వీ డెవ్వరి కైన ముట్టుకొని యే నని పేర్చి జయింప వచ్చునే యెవ్విధి నైననుం బగఱయే పడఁగించుట పౌరుషంబ యే నొవ్వక గెల్తు రాత్రి మెయి నూల్కొని తాఁకితినేని మాతులా. 73

ఆ. ఇట్లు నిశ్చయించి యెసకంపుఁగడఁకతో, నున్న వాఁడ నిట్టినన్ను మాన్ప రామి యెఱుఁగ కంటి రారాజుమన్నన, వమ్ము చేసి మరలవచ్చు నెట్లు. 74

క. సమయింతుఁ బొదివి సౌప్తిక, సమయంబున నెల్లభంగిఁ జతురంగసమే తము గాఁగఁ బొండునృపసుత, సముదయమును ద్రుపదభూపసంతానంబున్.

వ. సమయించి మఱి విశ్రమించియు నిద్రించియు సుఖించెద నీవు నిద్ర పేరు సెప్పి

---

1 "ఆ. అలుకవొడమువాని కర్థచింతునకును, నాతురునకు మున్నతార్తునకును, నిద్రవచ్చు నెట్లు నీవును దీనిని, నెఱిఁగి యుండి యేటి కేఁప నన్ను."

యుద్యోగంబు మాన్పి మరల్పఁ జూచెద విది తగ వగునే యనిన గురునంద
నునకు గౌతముం డి ట్లనియె. 76

కృపాచార్యుఁడు నిద్రాసక్తులఁ జంపఁ దగ దని యశ్వత్థామకు హితవు చెప్పుట.

చ. అలుక మనంబునం గదిరి నాతఁడు దాను నెఱుంగఁ డొడ్లఁజేఁ
దెలియఁడు కార్యతంత్రములు ధీమహితుం డగువాని కైనసుం
జెలులును జుట్టలుం దగిలి చెప్పఁగఁ జొప్పడుఁగాక తక్కునిం
ర్మల మగునీతితంత్రము దిరం బయి చిత్తమునందు నిల్చునే. 77

ఉ. మతి నెప్పుడుఁ దా ధర్మ,స్థితి నూహించుచును హితులు సెప్పెడివెర వు
ద్ధతి దక్కి యాచరించుచు, జితేంద్రియత గలిగి నడవఁ జెందు శుభంబుల్.

తే. దుష్పథంబులఁ జొరనీక తొలఁగఁ దివుతు
రా ప్తజనములు దగ వశ్యు లయినవార
లందుఁ బుణ్యంబు దొలఁగనియతఁడు దొలఁగు
దొలఁగ నేరఁడు భాగ్యంబు దొలఁగువాఁడు. 79

క. మతిమంతు లైనవారికి, హితు లగువెరవుగలవార లెఱిఁగింతురు దు
స్థితి గాకుండఁగఁ గార్యము,గతి[1]యొ త్తియుఁదప్పలిడియుఁ గడవఁబలికియున్.

క. నాపలుకువట్టి యాగ్రహ, దీపితుఁ డగు టుడిగి మదికిఁ దిన్న దనము నీ
వాపాదింపుము సలమును, గోపముఁ గ్రౌర్యంబు విడువు గుణరత్ననిధీ. 81

వ. అ ష్టైనం బశ్వత్థాపంబునం బడవు నిద్రించినవానిని నాయుధంబులు విడిచిన
వానిని వాహనవైకల్యంబు నొందినవానిని శరణుసొచ్చినవానిని దలవీడిన
వానిని వధియించుట ధర్మంబుగా దీసమయంబున సమస్తసైన్యంబును బాండవ
పాంచాలురు నిద్రవోవుదురు నిదుర సావునట్టిదకాదె పీనుంగులుంబోలెఁ బడి
యున్న వారిం బొడిచి పాపంబు గట్టుకొని నరకంబునఁ బడుట మేలె మహాస్త్ర
విదు లగురథికముఖ్యులయందు మేటియనం బరఁగి యింతకు మున్నే మిటం గల్గ
పంబు లేనినీయట్టివాని కిట్టిదుష్కర్మంబు గర్తవ్యం బగునే యిది మడుఁగుఁజీర
యందు మసిదాఁకిన ట్లయ్యెడు సూర్యసంకాశుండ వగునీవు సూర్యోదయసమ
యంబునఁ [2]బ్రకాశప్రకారం బైనపరాక్రమంబున కుపక్రమింపు మనవుడు
నశ్వత్థామ గృపాచార్యున కి ట్లనియె. 82

సీ. నీచెప్పినది యెల్ల నిజము శాసింపంగఁ దగువాఁడ వై హితం బగుదెఱుంగు
నా కెఱిఁగించితి నీ కేను జెప్పెద నేర్పడ వినుమయ్య నెల్లనృపులు
గనుఁగొనుచుండ మజ్జనకుని సన్న్యస్తశస్త్రుని నట్లు పాంచాలరాజ
సుతుఁడు ధృష్టద్యుమ్నుఁ డతిపాతకం బని కొంకక తల పట్టుకొని వధించె

ఆ. భీష్ము నాశిఖండిపేరఁ గృత్తిమసమ,రమున నర్జునుండు సమయఁజూచె
నరద ముర్వీ గ్రుంగి యనువు దప్పిన డిగ్గి, యెత్తుచుండఁ గర్ణు నేసె నరుఁడు.

ఆ. చేయి నరుఁడు దునుమఁ బ్రాయోపవేశ,ప్రవృత్తిమైఁ బ్రశాంతచిత్తుఁ డై

1 యొంతయు నొ త్తి నొడివి కడవఁ. 2 బ్రకాశం బైనప్రకాపంబున.

పుణ్యపురుషు నట్టిభూరిశ్రవునిఁ గృష్ణు, ననుజుఁ డట్లు సంపె నాగ్రహమున.

చ. పలువురు గూడి కౌరవనృపాలకు నొక్కరుఁ జుట్టుముట్టి వి
చ్చలవిడిఁ బాపకర్మ మనుశంక యొకించుకయేని లేక యూ
రులు గద నుగ్గు సేయఁగ మరుత్సుతునిం బురికొల్పి రిన్ని భం
గుల మును వారె కాదె చెడఁగొచ్చిరి సంగరధర్మసేతువున్. 85

వ. వారి నెట్లు నిందింపవు మమ్ము నెట్లు వారించెద వాలింపుము. 86

ఆ. తొడలు విఱిగి నేలఁ బడియుండి ననుఁ గని, మా నవేంద్రుఁ డట్లు దీనవృత్తి
నాడెఁ గొన్ని మాట లవి యంతరంగంబు, నందుఁ జిక్కి కినుక యలఁత నేనె. 87

వ. వాని వెలార్పనలయు మజ్జనకహాననసంతుష్టుం డగుధృష్టద్యుమ్నుండు లో
నైనయప్పాపాత్ములఁ బాపంబు తెరువున రూపుమాపెద దీనఁజేసి కీటజన్మంబు
పాటిల్లినను మేల కాని యీకడంక మాన నేర నన్ను వారింప నెవ్వరివశంబగు
నని దిగ్గన లేచి యగ్గురుతనయుండు రథం బెక్కినం గనుంగొని యగ్గౌతముం
డును గృతవర్ముండు. 88

ఆ. ఏకనిశ్చయమున నిట యేఁగుదెంచితి, మనఘు నీవు నేము నధిపుపనికి
నిట్టిమమ్ము వేఱు పెట్టి యొక్కటికార్య, మాచరించువాఁడ వగుట దగునె. 89

చ. అనవుడు నాతఁ డిట్టు లను నమ్మహితాత్ముల కే నవశ్యముం
జని ద్రుపదాత్మజుం బొడివి చుం పెద దుర్గతిఁ బోవుచావుగా
ఘనభుజశక్తిశౌర్యము నకంపితధైర్యమునుఁ బెలుంగ మీ
రును దెనివొంది [1]కూడికొన రూఢికి నెక్కుద మెల్లభంగులన్. 90

ఆ. ఒండుతలఁపు లుడిగి రం డని పోవ నా, రథికవరులు గడగి రథము లెక్కి
మొనసి చనిరి వారు మువ్వురు నగ్నిత్ర,యంబుఁ బోలి యొప్పి యప్పు డధిప. 91

వ. అట్లు చని నిద్రావివశం బైనపాండవశిబిరంబుఁ డగ్గఱి రనిన విని ధృతరాష్ట్రుండు
సంజయున కి ట్లనియె. 92

ఆ. రాజు గూల్చి జయముఁ దేజంబుఁ బొందిన, యత్యుదగ్రవిభవు లైనయరుల
శిబిర మాక్రమింపఁ జిత్తంబులందుఁ దెం, పొదవి మువ్వు రట్లు గదియు టరిది. 93

వ. వారు చేసినవిధంబు వివరింపు మనిన నాసూతసుతుండు విచిత్రవీర్యనందనున
కి ట్లనియె నట్లు శిబిరద్వారప్రదేశంబునకు నడచి సహాయులం గడచి యశ్వ
త్థామ యుద్ధామరభసంబునం జన నుత్సహించె నట్టియెడ. 94

అశ్వత్థామకు శివుఁడు భూతాకృతి యై తోఁచుట.

సీ. ఝరితశోణిత మగుశార్దూలచర్మంబు పరిధానకరణి విభాసితముగ
నురగాత్మకము లైనయుపవీతములు హారములు నంగదంబులు పొలుపుమిగుల
వివృతవిశాలాస్యవివరంబు నిశితదంష్ట్రానికరంబు ఘోరంబు గాఁగ
నాసురకాంతివికాసంబు లగులోచనంబులు బహుసహస్రంబు లొప్ప

---

[1] నెట్లు ని... ననను... నెక్కుడు నెల్లభంగులన్.

తే. నుగ్రమును సుందరంబును నుజ్జ్వలంబు, నై మహాకార మద్భుత మావహింప
భూత మొక్కటి భీషణస్ఫురణ మెసక, మెసఁగ నగ్గురుపుత్రుక్రొవ్వెదుర నిలిచె.
క. విను మాభూతం బిట్టిది, యని కలరూ పేర్పఁజేంప నమరులకు వశం
బె నరేంద్ర తదాకృతి గనుఁగొనినఁ భేదిల్లవలయుఁ గొండకు నైనన్. 96
వ: ఇ ట్లతనియగ్రభాగంబున నావిర్భూతం బైనయమ్మహాభూతంబు నాస్యకుహరం
బున నాసికావివరంబులఁ జెవులఁ గన్నుల నన్నింట మంటలు వెడలి మింట
నడరఁ దదీయతనుతేజోమరీచిసంఘంబుల శంఖచక్రగదాహస్తులై హృషీకేశు
లనేకులు వెడలి రి ట్లఖలభూతభయంకరం బగునమ్మహాభూతంబు నాలోకించి
యవ్వీరవరుండు. 97
చ. హృదయమునం గలంక మొకయించుకయేనియు లేక పీరసం
పద యలరంగ భల్లముఖబాణతతుల్ నిగిడింపఁ బెద్దగా
వదనము విచ్చి భూత మనివార్యవిధంబునఁ ద్రావె బాడబం
బుదధిజలంబు ద్రాగెడుమహోగ్రసముద్ధతి వాని నన్నిటిన్. 98
చ. అతులశరంబు లట్లు వృథ యైనఁ గనుంగొని ద్రౌణి రశ్మిమం
డితమహనీయశక్తి నిగిడించిన భూతముఁ దాఁకి యంత్యకా
లతిమిరవైరిమండలవిలగ్నమహోల్కయుఁ బోలెఁ బిన్నపి
న్నతునియ లై యడంగె నరనాథ యతండు విషాద మందఁగన్. 99
చ. అలఘుతరాత్మసారుఁ డగునగ్గురుపుత్రుఁడు ఘోరఖడ్గముం
బిలగతసర్వముం దిగిచి భీషణరేఖ నటించుభంగి న
గ్గలపురయంబునం బెనఁకి గాఢవిముక్తము గాఁగ వైచినం
బొలుపతి పోయె దూదిక్రియ భూతశరీరసమాగమంబునన్. 100
తే. సరభసంబుగఁ దోమరసమితిఁ జక్ర,వితతిఁ బరఁగించి వేర్చె నవ్వీరవర్యుఁ
డదియు నదియును దోడ్తోడ నల్ల నగుచు, మ్రింగె నమ్మహాభూతంబు మేదినీశ.
క. అలిగి యతండు నితాంతో,జ్జ్వలగద వైచుటయు నదియు సత్వరలీల
జలచర మామిషముంగొను, పొలుపు నెఱయ మెఱయ మ్రింగె భూతం బధిపా.
ఆ. ఇవ్విధమున సకలహేతులు వమ్మయి, పోవ నతివిషణ్ణుఁడగుచు
[illegible] 103
[illegible]
ఉ. భీకరవిష్ణురూపములు [illegible] లోకట్ట దోఁప తీవ్రతా
పాకులమానసుం డగుచు నగ్గురుసూనుఁడు దుర్మదంబునం
జేకొన నైతి నట్లు కృపుచెప్పినసత్యహితోపదేశముల్
నా కిది పెద్దయే యని మనంబున నిట్లని పల్కె వెండియున్. 104
మహితశాస్త్రకలితమార్గంబు విడిచి ని,జేచ్ఛ బగఱ గెలువ నెవ్వఁ డరుగు
వాని నయ్యధర్మవర్తనశ్రేయమ, యెవ్విధమునఁ జెఱుచు నింత నిజము. 105

సీ. గోవు బ్రాహ్మణు బాలకుని వృద్ధు నంధుని సఖుఁ దోడఁబుట్టువు జడుఁ బ్రమత్తు
మత్తుని గురుని నున్మత్తుని సుప్తుని [1]నంగన భీతుని నస్త్రశస్త్ర
నిహతి నొప్పించుట విహితంబు గా దని యార్యులు సెప్పుదు రట్టిధర్మ
మార్గంబు దొఱఁగి దుర్మంత్రంబుమైఁ బగ యడఁగింపఁ గడఁగిన నసురవృత్తిఁ
ఆ. జేట కాక కార్యసిద్ధి గా నేర్చునే, పెద్ద యెత్తికొనిన భీతి మగుడఁ
బడుట కష్టసరణి బలిమి దయ్యముతోడఁ, జెల్ల దింక నేమి సేయువాఁడ. 106

ఉ. అక్రమవృత్తి గీడు తెరు వై ఫలియింపఁ దె ద్రోణసూతి దు
ర్విక్రమనింద కర్హుఁడె సవిస్మయ మైనమనంబు భూతవృ
త్తిక్రమవేది గాదు గణుతింపఁగ నేమియొ యిమ్మహాద్భుత
ప్రక్రియ కాదికారణము పాపనిరూఢుఁడు నీతిఁ గాంచునే. 107

వ. అని పెక్కుభంగుల వగచి పల్లటిల్లినచిత్తంబుఁ బట్టుకొల్పి యిట్లని నిశ్చయించె.

శా. భావం బేకముఖంబుఁ జేసికొని యాపద్ధ్వాంతభానుఁ మహా
దేవుం బర్వతకన్యకాప్రియు దయార్ద్రీభూతచేతస్కు లో
కావిర్భావవివర్ధనాలయకృతివ్యాపారపారంగతుఁ
దే వేంద్రప్రముఖామరార్చితుని భక్తిప్రౌఢతం గొల్చెదన్. 109

ఆ. అఖలదేవతామయాత్ముఁ డద్దేవుఁ డ, ట్లగుట నిఖలధీవికాపదుదయ
నిరసనం బొనర్చు నియతి నప్పరమేశుఁ, గొలిచి యిపుడ కీడు దొలఁగఁ ద్రోతు.

వ. అని యిట్లు నిశ్చయించి నియతుం డై రథంబు డిగ్గి ధరణీతలంబునం గూర్చుండి భావంబున భూతనాథు నెలకొలిపి యక్కుంభసంభవుండు. 111

అశ్వత్థామ శివున కాత్మోపహారం బొసంగ నిశ్చయించుట.

సీ. స్థాణు నుగ్రుని శివు శర్వు నీశానుని భద్రప్రదుని శంభు రుద్రు గిరిశు
నవ్యయు శ్రీకంఠు హరుఁ బరమేశ్వరుఁ బురహరు నజుని శంకరుఁ ద్రినేత్రు
బహురూపు విశ్వరూపత్వసంవ్యాప్తుని నంబికాహృదయేశు నమరవంద్యు
గణనాథు విభు శూలఖట్వాంగధరు జటామండలాలంకృతమౌళి నభవు
ఆ. నాశ్రయించి యతని కాత్మోపహార మ,ర్పించువాఁడఁ గాక పెక్కుతలఁపు
లేల నాకు [2]నమ్మహేశ్వరేశ్వరుఁ డెట్టి, గతి యొసర్చె నది సుఖంబ కాదె. 112

వ. అని తలంచి భూతకృత్యం బైనపరాక్రమప్రతిబంధరూపం బుగ్గడించి. 113

క. ఏ నీయాపదఁ గడచిన, నానాభూతోపహారనవ్యార్చన నీ
శానునిఁ బ్రీతుం జేసెదఁ, బూని ప్రమథగణము నన్నుఁ బొగడునటులుగన్.

చ. అని హృదయంబునం బలుకునమ్మహనీయచరిత్రు ముందటం
గనకపువేది దోఁచె నధికద్యుతిజాలము లుల్లసిల్ల నం
దనలము విస్ఫురత్పటుశిఖావలి నొప్పి వెలింగె దానికి

---

1 నంగనాభీరతుని. 2 నమ్మహేశుఁడు దా నెట్టిగతి.

స్మనము దలిర్ప నిశ్చయమునం దెలివొందె నతండు నెంతయున్. 115

వ. అప్పుడు ప్రదీప్తవదనులుఁ బ్రజ్వలితనేత్రులు నేకపాదులుఁ గరితురంగసింహ సూకరాననసమానముఖులును దివ్యదంష్ట్రాకరాళాస్యులును మఱియు ననేక ప్రకారంబు లగువక్త్రంబులం బొలుచువారును వక్రాంగులు దీర్ఘదేహులు హ్రస్వశరీరులు నతిస్థూలకాయులుఁ గృశమూర్తులుఁ బింగళగాత్రులు నీలతనులు మఱి నానావర్ణంబులు గలుగువారును [1]బంచశిఖులును జటాధారులును గపాలధరులును మఱియు బహుభంగికంబు లైనమౌళితలంబులం బొలుపొందువారును లోనుగా వివిధవిశేషకృతస్వరూపు లగుననసంఖ్యాతప్రమథులు చిత్రాంబరమాల్యాంగరాగంబులు రత్నకనకమయభుజగాస్థిమాలాభూషణంబులును ధనుస్తూణకృపాణముసలముద్గరపరశుభిండివాల స్థూలప్రభృతిస్ఫార ప్రహరణంబులు మెఱయ మృదంగపణవడమరుఘుంటాగోముఖాదితూర్యంబులు మొరయ విస్ఫురద్ధ్వజపతాకాకుంచికలు శోభిల్ల బాడుచు నాడుచు నార్చుచు బొబ్బలిడుచు నవుడు గఱచుచుఁ ద్రుళ్లుచు గురువులు వాఱుచుఁ గరటిబృంహితంబులుఁ గంఠీరవగర్జితంబులు శంఖరవంబులు భేరీధ్వనులుం బోనియెలుంగులు సెలంగ బెట్టిదంబు లగుపలుదెఱంగులపలుకు లెసంగ బ్రహ్మద్వేషు లగువారిమాంసరుధిరంబులఁ బూర్ణంబు లగుకపాలంబులు గరతలంబులం గొని యాభీలంబు లగుభక్షణపానంబు లాచరించుచు సోమపానశమదమతపోబ్రహ్మచర్యక్షమముఖంబు లగుతమవిశిష్టకర్మంబులకు భవుండు విస్మయంబు నొందుంగాని యష్టగుణం బగునైశ్వర్యంబు నొందియుఁ దారు విస్మితులు గానియట్టిమహానుభావు లద్దేవునకు గౌరికి గజముఖషణ్ముఖులకంటె నర్మిలికిం బట్టగుభవ్యులు దివ్యజనస్తవ్య లయ్యస్త్ర గురుతనూభవు లెం పెఱుంగుటకు సాత్త్వికవ్యాపారఘోరత్వంబుఁ గనుంగొని వినోదించుటకు వచ్చి యతనిచిత్తంబునకు బెదరు పుట్టించువారై భీషణాకారంబుల నుల్లసిల్లిన నాధైర్యధుర్యుండు. 116

మ. వెఱ పావంతయు లేక వారిఁ గలయఁ వీక్షించి నెమ్మోమునం
జిఱునవ్వుఁ మదిఁ దెంపుసొంపు వెలయం జెల్వంబు రెట్టింప నం
దఱుఁ గీర్తింప రథంబుమీఁదిధనకోదండంబు చే నంది చి
చ్చుఱుకుం జేరె నుదాత్తభంగి మహనీయోత్సాహసందీప్తుఁ డై. 117

ఆ. ఇవ్విధమునఁ జేరి యవ్వేదిలోపల, భాసమానుఁ డైనపావకునకు
దేహ మొక్కయాహుతిగఁ జేయుటకుఁ దగు, నంత లేకయులికి నతఁడు సూచి.

క. తనయరదముమీఁదం గల, ధనుర్విశాలము లసత్ప్రదరజాలములం
గొనివచ్చి వేదియం దిం,ధనములుగాఁ బేర్చి తెంపు దలకొనుమదిలోన్. 119

వ. పేర్చి యప్పరమేశ్వరు నుద్దేశించి. 120

క. తెఱఁ గెట్టిదియో నామది, నెఱుఁగ మదాత్మోపహార మిచ్చెద నీకుం

---

1 బంచశిరస్కులును.

గఅకంఠ వరము నాకుఁ బ,గఱఁ బరిమార్పంగ శక్తి గలుగుటయ చుమీ.

వ. అని ప్రార్థించి. 122

క. ఆంగిరసకులజనిత మీ, యంగము శిఖియందు దీని నాహుతిగాఁ జే
యం గంటి భవద్భక్తి సు,సంగతమతితోఁ గృతార్థజన్ముఁడ నైతిన్. 123

క. అని పలుకుచుఁ బరమేశ్వరు, మనమున నిడి యూర్ధ్వబాహుమహితాకారుం
డును ఘనసమాధి యగుచున్, వినుముఁ జెకొను గురుసుతుంకు వేఱొక్కపైకిన్. 124

ఆ. ఉఱకి మంటలోన నుల్లంబు తెలి వొక, యింతయేనిఁ గుంద కిద్ధమూర్తిఁ
దేజరిల్ల నున్న ధీరవర్యునకుఁ బ్రత్యక్ష మయ్యె శివుఁడు దయ దలిర్ప. 125

ఆశ్వత్థామకు శివుఁడు ప్రత్యక్షం బై ఖడ్గం బొసంగుట.

వ. ఇ ట్లెదుర నిల్చినభక్తవత్సలుం డగుభవానీవిభుండు దరహసితముఖుం డగుచు
దివ్యావలోకనామృతంబు వెల్లిగొల్పిన నవ్వేదియందుఁ గమలాకరంబులో ను
న్నచందంబునఁ బ్రమోదంబు నొంది యున్నయన్నరోత్తమునకు నారాయణ
ప్రియుం డి ట్లనియె. 126

క. ఇమ్మెయి నీ దగుసత్క,ర్మ్ము విశేషమునఁజేసి మానస మత్యం
తమ్ము ప్రియమందె నీకు వ,ర మ్మొసఁగఁగ వచ్చితిఁ ధరాసురవర్యా. 127

వ. అనవుడు. 128

తే. తనువు పులకలప్రోవు గా మనము గాఢ
సంభృతానందముగ శరాచార్యసుతుఁడు
వితతసంభ్రముఁ డై వేది వెడలి సాఁగి
మ్రొక్కి లేచి ఫాలంబున మొగిచెఁ గేలు. 129

వ. అప్పుడు. 130

చ. అతని మొగంబుమీఁద నొలయఁ మధురం బగుచూడ్కి పార్వతీ
పతి మృదురీతి నిట్టు లను భవ్యము లైనతపంబు సత్యము
స్థితియును శౌచముం గలిగి నిశ్చలభక్తి యొనర్చు గృష్ణుఁ డ
ప్రతిమసపర్య నాకు ననురక్తుఁడ నేనును నమ్ముకారికిన్. 131

క. అతనికి స్నానము సే,యుతలంపున భూతరూపయుక్తుఁడ నై వ
చ్చితి నినుఁ బొంచాలురపై, నతిస్ఫురణఁ బోవ నీక యడ్డం బైతిన్ 132

తే. తెల్లముగ నీదుచిత్తంబు తెఱఁగొఱుంగ, వలసి నే నిట్లనేకమాయలు పొనర్చి
యస్త్రశస్త్రనిరాసంబు నాచరించి, కేలి సలిపితి వేయును నేల చెపుమ. 133

వ. కృష్ణసన్నానంబును గృతం బయ్యెఁ బొంచాలురకుఁ గాలంబు డగ్గఱియె నేఁడు
దెగుదురు నీవు నాయనుగ్రహంబు వడసి తనియొక్కమహనీయఖడ్గం బవ్విప్రు
నిచేతి కిచ్చుచు నతం డెఱుంగ కుండఁ దేజోరూపంబున నతనితనువున నావేశిం
చె నిట్లు రుద్రుం డొలసినయగ్గురునందనుం డమందహర్షమయమూర్తి యై

యతులప్రభ నొప్పె మున్ను భూతంబుచేత నపహృతంబు లైనయస్త్రశస్త్రం
బులును బిదప వేదియం డిడినయాయుధంబులు నమ్మహావీరునితేరిపైఁ బూర్వ
ప్రకారంబున నుండె నప్పుడు ప్రమథగణంబు లదృష్టాకారంబులై యమ్మహాత్మునిఁ
బరమాత్ముఁ గొలుచుచందంబున బలసి రా రథారూఢుం డై పాండవశిబిరం
బునకు నాతండు నడవఁ దోడన కృపకృతవర్మలు నడచి రనిన విని ధృత
రాష్ట్రుండు సంజయున కిట్లనియె. 134

చ. అతఁ డటు లేపునం జనఁగ నాకృపుఁడుం గృతవర్మయుఁ మహో
న్నతవరలాభగర్వితమనస్కుఁడు ద్రోణసుతుండు వోవఁగా
నితనిక్రియఁ 1బలోద్ధతి సహిష్ణుత గల్గునె యొడ్డ కంచు సం
భృతభయచిత్తవృత్తు లయి పెంపఱఁ బోరు గదా పిఱిందికిన్. 135

వ. మఱియును. 136

మ. పటువేగంబున ముట్టి ద్రోణసుతుఁ డప్పాంచాలలోకంబుఁ ద
క్కటిభూపాలుర ద్రౌపదీతనయవర్గంబుఁ భుజాఖేలనో
ద్భటఖడ్గోల్లసనంబుపా ల్పఱిచి తద్ధాత్రీతలం బెల్ల నె
త్తుట జొత్తిల్లఁగఁ జేసెనే రిపుచమూదుర్వారభూరాకృతిన్. 137

క. పాండవశిబిరముఁ జొచ్చి య,ఖండితపౌరుషము వెలయఁ గాఁ గలశోజపు
త్రుం డది యంతయు మత్పు,త్రుం డరిగెడి తెరువునం దరుగఁ జేసెఁ గదే.138

వ. సమరప్రకారం బంతయు సవిస్తరంబుగా నెఱిఁగింపు మనుటయు నతం డి
ట్లనియె. 139

తే. ఇవ్విధంబున గురుసుతుఁ డేపుమిగిలి,చనఁగఁగృపుడునుగృతవర్మయును దలిర్చు
కడఁక నతనితో నడచిరి గాని వారి,వలన నించుకయును నరవాయి లేదు.140

వ. ఇట్లు తనకెలంకుల నడచునవ్వీరుల నాలోకించి యాచార్యసుతుండు సంతో
షించి. 141

ఉ. మీరును దెంపు సొం పెసఁగ మిక్కిలి బీరము లావు చూపఁగాఁ
గోరి కడంగి పైఁబడుటకుం దగి యుండదు వీడు మీబలో
దారతప్రాపునం జని యుదగ్రభుజావిభవంబు పెంపు సొం
పారఁగ నవ్వీరోధినిచయంబు సమస్తము నేన త్రుంచెదన్. 142

వ. అని యిట్లు వారి నగ్గించి వాకిట నిలిపి మహనీయబాణబాణాసనంబులు
వహించి సుప్రసుప్తసకలజనం బైనయాశిబిరంబుఁజొచ్చి తాను మున్న గతా
గతజనంబులవలనఁ బ్రసంగాధీనతం జేసి యవ్విడిదలఁ దెఱంగును నిట్టిట్టివి వారి
సన్నివేశంబు లిచ్చ టిచ్చట నని సాభిజ్ఞానంబుగా విని యనికేతంబున నరసి
కొని పోవ నేర్చి తొలుత ధృష్టద్యుమ్ను సదనంబునకు నరిగి బాణబాణాసన
సహితం బై యున్న రథంబు డిగి రుద్రు నుద్దేశించి మానసంబున. 143

---

1 బరోద్ధతి.

క. ధూనితి నిష్ఠమెయి న్నిను, నానాభూతోపహారనవ్యార్చన నీ
కే నొనరించెద నది యీ,శానా శైకొనుము సుప్రసన్నుఁడ వగుమీ. 144

వ. అనుచు నరిగి. 145

తే. అచటిజనములు పగలింటి యాహవమున, శ్రమముబొందియు నిశ్శేషశత్రునాశ
నమున నూఱటఁ జేసియు నమితనిద్ర, నొంది యత్యంతవివశులై యుండ నతఁడు.

వ. మందగతిం బ్రవేశించి యన్వేషించి. 147

చ. తెరయును మేలుకట్లుఁ దగు దీవియలుం జెలు వొంద మేటిచ
ప్పరమునఁ జాలహృద్య మగుపాన్పున నూఱడి నిద్రవోవున
గ్గురువధకారి గాంచి కడుఁ గ్రోధము మోదము సందడింప సు
స్థిరతఁ బదప్రహారమునఁ [1]దెల్పెఁ దృణీకరణాభిరాముఁడై. 148

వ. తెలిపినఁ గను విచ్చి తన్నుం జూచి యెఱింగిఁతుఁ గలంగక రణదుర్మదుం డైన
యాద్రుపదనందనుఁడు దిగ్గన లేచినం దనచేతివిల్లు విడిచి యతనితలఁ బట్టు
కొని పెడ మఱిలఁ దిగిచి యబ్బలియుండు. 149

ఉ. నేలపయిం బడం దిగిచి నిష్ఠురభంగి నురగిష్ఠలంబు మ్రోఁ
కాల నొగిల్చి యేపున మొగం బతిదారుణముష్టి నొంచె ని
ద్రాలసవృత్తి నంగములయందు బలంబును బుద్ధినేర్పునుం
జాలనియవ్విరోధి వివశత్వముఁ బొందఁగఁ జేసె వ్రేల్మిడిన్. 150

వ. ఇవ్విధంబున నతనిచేత ధృష్టద్యుమ్నుండు. 151

చ. వివశత భీతిఁ బొంది కడువిహ్వలుఁ డై తనుఁ జూడ ద్రోణసం
భవుఁడు వెసఁ శరాసనము వాపి గుణంబు తదీయకంఠమం
దవులఁగఁ జేర్చి వాగురవిధం బొడఁగూర్చి మనంబు విక్రమో
త్సవమున నుబ్బఁగాఁ బశువు జంపెడుచాడ్పునఁ జంపువేడుకన్. 152

వ. ఉరంబును మెడయు నిఱుగాలం ద్రొక్కినఁ ద్రోచియు ధైర్యంబు దోఁప
గోళ్ల గీఱియు నిస్తరింప లేక యెలుంగు వెడల కున్న నెట్టకేలకు మూట వెడ
వెడ యెఱుంగ వచ్చు తెఱంగునఁ బాంచాలవరుం డమ్మహీసురవరున కిట్లనియె.

క. గురుపుత్ర శస్త్రనిహతిం, బొరిపుచ్చుము తడయ నేల పుణ్యగతికిఁ జె
చ్చెరఁ బోవునట్లు సేయుట, పరికింపఁగ మేల కాదె పగతుఁడ కైనన్. 154

వ. అనిన విని యశ్వత్థామ యతనిమొగంబు చూచి. 155

క. వినుము గురుద్రోహికిఁ గ,ల్గునె యుత్తమగతి నితాంతకుత్సితభంగిం
దునిమితివి నీవు గురు నే,నును దుర్విధకరణమున నినుం దెగఁజూతున్. 156

ఆ. అనుచుఁ బెలుచ నొంప నచ్చటిజనములు
గలఁగి యుపుడు మేలుకాంచి నూచి

---

1 దెల్పెను ద్రాణి రణాభిరాముఁ డై.

భయము దోఁపఁ గడిఁదిబలుగామునుగాఁ దమ
యుల్లములఁ దలంచి యొయ్యిఁగి యుండ. 157

ఆశ్వత్థామ నిద్రాపరవశుం డగుధృష్టద్యుమ్నుం జంపుట.

ఉ. కాలను గేలనుం జదిపి గంధకరిం దెగటార్చు సింహముం
బోలుచుఁ బేర్చి యాద్రుపదభూపసుతుఁ సమయించె వేదనఁ
బోలఁగ రోఁజఁగా బలుమఱుం బొరలంబడి లాల గ్రక్క న
వ్వాలుమగండు వాక్పరిభవంబుఁ దలంచుచుఁ [1]గైర్యధుర్యుఁ డై. 158

క. ధృష్టద్యుమ్నుని నిట్లతి, కష్టవిధిప్రాప్తమరణుఁ గావించి మహా
వష్టంభోజ్జ్వలుఁడును సం,హృష్టాత్ముఁడు నగుచు వింట నిడియొ గుణంబున్.

వ. ఇట్లు సజ్యం బయినచాపంబు ముష్టి నమర్చి యాచార్యనందనుండు. 160

ఆ. చప్పరంబు వెడలి చనుదెంచి [2]యల్లని, సగవు నెఱయ సూతుమొగమునందుఁ
జూడ్కి వాలయ రత్నసుందరం బగునిజ, స్యందనంబుపైకిఁ జనియెు నధిప.161

మ. అరదం బిమ్మెయి నెక్కి యుబ్బి శిబిరం బాప్రొద్ద నిశ్శేషతం
బొరయం జేయుకుతూహలంబు మది నుప్పొంగఁ లసన్నేమిని
ష్ఫురనాదంబు ప్రమోదముం బెనుపరక్షోభూతచిత్తంబులం
బరవీరావలియిండ్లకందువ లెడం [3]బాటించుచుం బోయినన్. 162

తే. పీనుఁ గై యున్న పాంచాలసూనుఁ జూచి,రక్షకులును దదీయపురంధ్రులును స
మగ్రశోకాంధకారనిమగ్నచిత్త, వృత్తులై యేడ్చి రెలుఁగులు మిన్ను ముట్ట.

క. ఆకలకలమున మేల్కని, యాకెలఁకులయిండ్లరాజు లది యేమనుచుఁ
వే కదియం గని యాజను, లాకులరవ మెసఁగ నిట్టు లనిరి నరేంద్రా. 164

క. రక్కసుఁడో మానిసియో, నిక్కఁ మెఱుంగము వధించె నృపసూనుని వీఁ
డొక్కరుఁ డుదగ్రుఁడై రథ, మెక్కి యరిగెడుఁ దురాత్మునెయిదుఁడుకడఁకన్.

వ. అనిన విని యన్నరపతులు తల లెత్తి చూచి పోనీక పొదువుం డనుచు సపరి
వారంబుగా నడరి యశ్వత్థామం బొదివిన నుద్దామప్రకారంబునం దిరిగి
మూఁపులు పెరుఁగ గొనయంబు సారించి. 166

మ. ఖరనారాచపరంపరావిహరణక్రౌర్యంబునఁ శాతని
స్థిరభల్లప్రవిసారదారుణతరక్షోణీశులం దద్బలో
త్కరముం గేలియవోలె గీటడఁచె దోర్గర్వం బఖర్వంబుగా
వెరవుం జేపయు భూతముల్ వొగడ నవ్వీరుండు ధీరోద్ధతిన్. 167

వ. తదనంతరంబ యు త్తమాజునిలోఁగిలి చొచ్చి కృపాణపాణి యై యరదంబు డిగ్గి
యసికొని యతనియభ్యంతరమందిరంబుఁ బ్రవేశించి. 168

సీ. అలికిడి మేల్కనుసతని ధృష్టద్యుమ్ను బట్టిన క్రియఁ దలబట్టి యీడ్చి

1 కార్యధుర్యుఁ. 2 యొయ్యని. 3 భావించుచుం.

యాతనిఁ జంపినయట్లులు పశుమరణాతికౌతుకమున నవనిఁ బెట్టి
చంప నచ్చేరువఁ జప్పరంబున శయనించు యుధామన్యుఁ డెఱిఁగి కడఁగి
చనుదెంచి రాత్రిసుఁ డని తలంచియుఁ గొంకు పెట్టక పెనుగద బెట్టు వ్రేయ
ఆ. వ్రేటు వడి చలింప కాటోపదీపితుఁ, డగుచు గుపితనూజుఁ డక్కుమారు
నగ్రజస్తుఁ బోలె నుగ్రత వధియించెఁ, గాని ఖడ్గలీల గలుగదయ్యె. 169
వ. ఇట్లు ద్రుపదపుత్రుల నొక్కుమ్మడి నిరువుర గీటడంచి యబ్బలుమగండు. 170
శా. కాలాకారతఁ బేర్చి దోర్లసితఖడ్గస్ఫారసాంద్రప్రభా
జాలం బొప్పఁగ నిట్లు సొచ్చి లఘుసంచారంబు శోభిల్ల బాం
చాలవ్రాతముఁ గ్రీడమై దునిమె రక్షశ్శ్రేణి మాంసంబుఁ గీ
లాలంబుం గబళించి క్రొవ్వి మదలీలాలోలతం గ్రాలఁగన్. 171
వ అట్టియెడ. 172
శా. నిద్రాసక్తునిఁ గొంతమేల్కనినవానిఁ సుప్రబుద్ధాత్ముఁ డై
యుద్రేకంబును శౌర్యసారమును బాహాబల్లాసముం జూపఁ జం
చద్రోషం దిర మైనవానిఁ దను నుత్సాహోగ్రతం దాఁకి యు
న్నిద్రస్వైరసముద్ధతిఁ మెఱయువానిం దున్మె నేకాకృతిన్. 173
వ. మఱియు నతండు. 174

అశ్వత్థామ కరితురంగంబులపై కుటికి నడుచుట.

స్రగ్ధర. తుండంబుల్ నుగ్గునుగ్గై తొరుఁగఁగఁగ జులుకండ్రుంచుఁ గుంభస్థలంబు
ల్ఖండించుఁ మౌక్తికంబు ల్గలయఁగఁ జెదరం గాయముల్ ప్రేవుఁ బ్రోవుల్
చండంబుల్ సాంద్రరక్తస్రవమున బెరయఁ జాల్వడఁ వ్రేయు నిమ్మై
తుండాలశ్రేణి మాయించుచు వెలిఁగి హయస్తోమశాలాగతుం డై. 175
ఉ. కొన్నిటిపాదముల్ నటుకుఁ గొన్నిటిమోరలు నెక్కఁ లీలమైఁ
గొన్నిటికంఠముల్ దునుముఁ గొన్నిటివీఁపులు ప్రచ్చ నుబ్బునం
గొన్నిటిసర్వగాత్రములు క్రూరవిచేష్టితవిభ్రమంబు దో
పన్ను మహాబలాశితభయారిభుజావిహరుఁ డై. 176
వ. ఇబ్భంగిఁ బీనుంగు పెంట లైనపాంచాలురవిడిదల వెడలి విజయోద్దాముండగున
శ్వత్థామ చల్లడము దట్టి మొదలయినపరికరంబులు పాటించియున్న గనపలోఁగిళ్ల
కుం జని తొలుత దొరలం దునుముచుఁ బరిజనమాతంగతురంగమండలంబుల
మట్టి విదళనవినోదంబులు సలుపుచు నొక్కొక్కయెడ మార్తురు మేల్కని
పన్ని మార్కొనిన మారి మసంగినట్లు మృత్యుదేవత గెరలినచాడ్పునజముండు
నలిఁగేగినకరణిఁ గనుపుగొట్టి కాలుకాలం బెనంగినపీనుంగులను గనకరత్న
వలయంబులఁ జెలువందుచేతులను దునిసిపడినకరికరంబులతో సరసమాడు
చెలువునం జలనంబు నొందుచరణంబులను నావ్రలించుతలలను వేదండదంత

ఖండంబులను ఘూోటకముఖలేశంబులను రథావయవశకలంబులను మడుపులు గట్టునెత్తురులను గుప్పలు గొనుకండలను బెనంగొను ప్రేవులను బెనుతిట్ట లగు నెమ్ములను మూ ర్తిమంతంబు లయినట్టియద్భుతంబునకు భయానకంబునకు బీభ త్సంబునకు నన్నేల నెలవగునట్లుగాఁ జేయుచుఁ జెలంగి చెలంగి మలంగి మలంగి తనకరవాలలీలలు భూతబేతాళంబులకుఁ బ్రీతిఁ బెనుపఁ జతురంగంబులం బాఱి నను బీఱువోయినను దెరలినను గలంగినను దొలంగినను దఱిమినను నఱిమినను గిట్టినను ముట్టినను దాను వానిం బొదివి పొలియించుచు బలువిడియు నుబ్బును వెరవును బరుసదనంబు నొక్కచందంబునఁ జెల్ల నం దొక్కటినైనను దక్కనీక యంతకంతకు నెక్కుడగుకోపంబున నాటోపంబుదీపింప వాదరఁజిక్కినయెముక తునుకలు గోఱదొడలకైవడి గలిగి రుధిరానులేపనంబున నాభీలం బగుననిపట్టిక ఘోరాకారయైనరాక్షసి పగతుర గీటడంగించుటకుఁదనకుఁ దోడువచ్చినతెఱం గున మెఱయఁ జేదిసైన్యసన్నివేశంబు లోనుగాఁగలపలుచోట్ల గమలాకరంబు సొచ్చినఘనులులాయంబు రేఖయుఁగేలివనంబుఁదఱిసినమత్తశుండాలంబుపోల్కి యును గాంతారంబు దరికొనుదావపావకువిధంబును దోఁప విహరించుచు వల యుతఱి రథం బెక్కుచుఁ బాదచారి యై విక్రమించుచు వెరవు దొరకొనినయ ప్పుడు డిగ్గుచు నగ్గలికమైబెరయఁ బెనంగి పగతురరక్తంబునసిక్తంబై నశరీరంబు దారుణప్రకారంబున నుల్లసిల్లఁ దన్ను సకలజనులు దానవుం డని తలంపఁ బెం పారుభీషణోద్ధతిఁ బ్రవర్తిల్లుపరాక్రమక్రీడ నతిశయిల్లి రాజమందిరంబు సొర నప్పళించుచుఁ దద్ద్వారంబున కభిముఖుం డై యరిగె నట్టియెడ. 177

సీ. కలయంగ వీడు మేల్కాని యమ్మహావీరుఁ డొక్కఁడ మెలఁగుటయును నతండు
దొలుత ధృష్టద్యుమ్నుఁ ద్రుంచి తద్బంధుసంతతి గీటడంచి యోధదంతితురగ
చయముల నెల్లను సమయంగఁ జూచుచు రాకయుఁ గర్ణపరంపరావ
గతమున సన్నాహగాఢమై యొక్కడెక్కడ యని నడఁగి శిఖండి ద్రోప

తే. దేయులను దానుఁ బన్ని యుద్వృత్తశౌర్య
[1]మానతుంగప్రభద్రకమాత్స్యతతులుఁ
దోడ బలువిడిఁ దఱుమంగ ద్రోణతనయు
ముట్టి శస్త్రాస్త్రచయముల ముంచుటయును. 178

వ. వారల నేర్పడ నాలోకించి. 179

ఉ. అగ్గురునందనుండు హరిణావలిఁ గాంచి కుభృత్తటంబు వే
డిగ్గుమృగేంద్రచాడ్పునఁ గడిందిమగంటిమి యుల్లసిల్లఁగా
డిగ్గి గథంబు చోద్యపునడిం [2]గలయఁ బెరసెం గరంబులం
దగ్గల మైనఖేటకము నద్భుతఖడ్గముఁ దేజరిల్లఁగన్. 180

---

1 భంగి ద్రుపదప్రభద్రకబలవితతులు. 2 గవిసెం గినుకం.

మహాస్రగ్ధర. చతురంగచ్ఛేదకేళీసరభసకలనాశ్చర్యధారేయనానా
గతులం దన్నెల్లవారుం గడిదియసుర నాఁగా నతిక్రూరచేష్టో
ద్ధతి యొప్పం జొచ్చి సైన్యాస్త్రముల నతనియస్త్రంబులం ద్రుంచి వీఁకం
బ్రతివింధ్యుం గిట్టి రెండై పడఁగఁ దునిమెఁ దద్భాసమానాంగయష్టిన్. 181

వ. ఇవ్విధంబున ధర్మతనయనందనుని నడుము దెగ నడిచి యార్చి వేర్చిన. 182

మహాస్రగ్ధర. అతిశోకక్రోధవేగవ్యథితహృదయుఁ డై యశ్వసాదిత్వవీరో
ద్ధతిఁ బ్రౌఢస్ఫూర్తి సెల్వొందఁగ సబళముఁ దద్గాత్రముం జొప్పెఁ బూఁచె
స్ఫీతసోమం డల్లఁ బట్టన్గురుసుతుఁ డదియఁ[1]స్రుక్కఁ జెన్నార నల్క-
స్థితఖడ్గుం డైనఁ జేయు న్నిరముఁ దురగము న్వ్రేల్మిడిం ద్రుంచి వైచెన్. 183

వ. ఇవ్విధంబునఁ జిత్రవధంబునకు గోచరుండై నకీచకాంతకతనయుం గనుంగొని 184

మహాస్రగ్ధర. నినుఁ గూడఁ బీడె వచ్చెఁ నృపుఁ డనుచు శతానీకుఁ డాభీలచక్రం
బున నశ్వత్థామవక్షంబునను రుధిరముం బొంగఁగాఁ జేయ నప్పా
టున నీడంబోక బల్వేటున నిలఁబడ నాటోపముం జూపి యంతం
దనివో కాదుర్జయుం డాతనిశిరమును దద్గాత్రముం బాపె లీలన్. 185

వ. ఇట్లు నకులసూనుండు సమసిన. 186

మహాస్రగ్ధర. శ్రుతసేనుం డడ్డు కోపస్ఫురదరుణమరీచుల్ దలిర్పంగఁ జతు
ర్దివ్రతయం[2]బుం గెంపునం బొందినచెలువము సందీప్తఘోరంబుగా బె
ట్టతనిం జంచద్గదఁ ద్రైయఁగ నుఱక తదాస్యచ్ఛిదాస్ఫారకేళీ
చతురుండై యక్కుమారుఁ జమురకడ కనిచెం జండదోర్దర్ప మొప్పన్. 187

వ. ఇ త్తెఱంగున విక్రతాననుం డై పడి మృతుం డైనసహాదేవసుతుం జూచి రోషం
బునం బేర్చి. 188

మహాస్రగ్ధర వితతజ్యానాద మాశాపితతి నినిచి దోర్వీర్య మేపార బాణ
ప్రతతిం దస్తంప వీఁకం బలక జడియుచుఁ బల్విడిం బేర్చి చంచ
ద్గతిఁ గ్రీడం దంతిహేలాదళనరతమృగేంద్రస్ఫురస్ఫూర్తి దోఁపఁ
శ్రుతకీర్తిం గిట్టి కంఠత్రుటనవిలసనారూఢి నవ్వీఱ్ఱు డొప్పెన్ 189

వ. ఇట్లు ద్రౌపదీతనయపంచకంబు పంచత్వంబు నొందినఁ గ్రోధాతిరేకంబునఁ బ్ర
భద్రకులును శాంతనవాంతకుండును ధృష్టద్యుమ్నాంతకుఁ జుట్టు ముట్టి. 190

చ. శరములఁ దోమరంబులను జక్రములఁ వెసఁ గప్పి బెట్టు ము
ద్గరకరవాలకుంతముఖదారుణహేతుల నొంప నాతఁ డు
ద్ధురగతులం బ్రభద్రకులఁ ద్రుంచుచుఁ గేళి యొనర్పఁ గా శిఖం
డి రుచిరమార్గణంబు భ్రుకుటిస్థలి నొంచె సముద్భటోన్నతిన్. 191

---

1 సుగ్గఁగాఁ జేయ. 2 బుగ్రంబునం బొంది. 3 క్రమస్ఫూర్తి దోఁపఁ.

అశ్వత్థామ శిఖండిం బొడివి చంపుట.

క. గురుసుతుఁడు క్రోధమయ మగు, బరవసమున నప్పు డాద్రుపదనందను మే
నిరువతియ గాఁగ నేసెను, [1]శిరము నుదగ్రతఁ గృపాణశిక్షు మెఱయఁగన్.192

వ. ఇవ్విధంబున దొరలు దెగినను బొంచాలప్రభద్రకమత్స్యసైన్యశేషంబులు వో క వెనంగిన నతండు మాతంగవితానవిదళనం బప్పుడు సలిపినకంఠీరవంబు తనమీఁద హరిణకులంబు గవిసిన నెట్టి దగు నట్టివాఁ డగుచుఁ బేర్చి యా ర్చి న త్తెఱంగుతుములంబునఁ బొడగానమిఁ బొండునందనులు కృష్ణసాత్యకులును నాశిబిరమున లేక యునికియొఱింగె నప్పుడు గనుంగొనుజనంబులకు నితం డశ్వ త్థామ యనుబుద్ధి వొడమె నది యెట్లనినఁ గురుపాండవులు భండనంబుఁ జేయం దొడంగినయది మొదలుగా రా త్రు లచ్చటిజనులు నీలతనువును రక్తాస్యనయ నయు రక్తాంబరధరయు రక్తమాల్యానులేపనయు నగు లేమ యొక్క-తి దమవీటి వారు నిద్రపోవుచుండఁ దలలు వీడ మేనులు వికృతంబులై ప్రేలం బాశంబులఁ గరితురగసహితంబుగా బంధించి ఘోరసంరంభంబునం దెచ్చి తెచ్చి యశ్వ త్థామయగ్రభాగంబునం బెట్ట నుగ్రభావంబున నతండు దునుముచు నార్చు చునికిఁ గలలుగాంతు రట్లగుటం జేసి నిద్రాసక్తులఁ జంపుటయు నవ్విధంబునా ర్పును నేర్పడ ననుసంధించి యక్కలలఫలంబు గాకేమి యని తలంచి చొచ్చి పోటునకు నయ్యరాతి రాత్రిమై వచ్చుట నిశ్చయించి యశ్వత్థామఁగా నెఱింగి రవ్వీరుండు మెఱుంగు మెఱిచినట్లు వివిధగతులఁ జరించినం జెండాడినం జూచియు నీడంబోక రణక్రీడ సల్పిన నబ్బలుమగండు సముద్దండబాహుదండవిలాసుండై.

మహాస్రగ్ధర. తలలఁ హస్తమ్ములం బొదములఁ దనువులం దత్ప్రదేశంబుఁ గప్పుం
దొలఁగించుఁ వానిఁ గ్రొన్నెత్తురు వఱపి హయస్తోమదంతిప్రతానం
బుల మేదోమాంసఖండంబుల దనుజమహాభోజనం బావహించు
[2]న్మలఁగం బాఱుం జెలంగు న్నలి నెసఁగు జయోన్మత్తుఁ డై మానవేంద్రా.194

తే. అట్లు విహరించి హతశేషు లైనజనులు
పాఱఁ గనుఁగొని రథ మెక్కి పటురయమున
వారి వెనుకొని మెఱుఁగువాలారుతూపు
గములు వరఁగించి యందఱ సమయఁ జూచి. 195

క. [3]ఆకలన నట్లు సేసి మ,హోకులజనతతులు గాఁగ నన్యస్థలులుల్
భీకరరథగతుల నుద,గ్రాకృతి యై మెఱసి యమ్ము లడరింపంగన్. 196

వ. ఇ ట్లెసఁగుబహుళకోలాహలంబున హయంబులు నిభంబులుఁ గట్లు దెంచుకొని కలయంబాఱెఁ బాఱుటయు గోడిగలకై దంతపాతకలహంబులం గెరలుగుండ్ల క్రందునను నొండొంటిమదగంధంబులు సహింపక మార్కొని పోరాడు

1 శిరంబు మున్నగఁ. 2 న్మలఁగి బాడుఁ లీల నవ్వు న్నలి. 3 ఆకదన మట్లు.

సామజంబులసమ్మర్దంబునను గాళ్లు దునిసియుఁ జేతులు నలిసియు నురంబు లవిసియు వెన్నులు విఱిగియుఁ బ్రక్కలు నొగిలియుఁ దలలు పగిలియుఁ జూఁపకట్టు వడి చదిసియుఁ గ్రంతల నిఱుకటంపుఁజోట్ల మానవకోట్లు పీనుంగుతిట్ట లగు చుండఁ బలకయు వాలునుం గొని యవ్వాలుమగండు వేడుకం దేరు డిగ్గి యగ్గ జంబులను ఘోటకంబులను బొదివి పాటవాటోపం బొప్ప విపాటనవినోదంబు సలిపె నప్పుడు గొందఱు నెఱయ మేల్కనని భ్రమను భయంబునను బాదం బులు గుదివడఁ బాఱ లేక నెల వెడలినయెలుంగుల నస్తవ్యస్తపుమాట లాడఁ గొందఱు జనకసహోదరాదు లగుబంధువులఁ బెగువేరం బిలుచుచుం దిరిగి కను దిరిగి తమవారు గానివారలచెట్టలు వట్టుకొని చనఁ గొందఱు కైదువులు గొని కదిసి నిదురకన్నులం బొదువుచెలఁకలను జుట్టంబులను బగఱ యని సమయింపఁ గొంద ఱెదురుగాఁ జనుదెంచినవా రిది యేమి యని యడుగ నశ్వత్థామ సొచ్చి పొడుచుచున్న వాఁ డనిన వానుదేవార్జునులు శిబిరంబున లేమి నప్పాపాత్ముని కిట్లు సేయ వచ్చెం గాక వారున్నఁ దన్ను గాసి సేయరే యని పలుకఁ గొంద ఱు బీభత్సం డిట్టిపరాక్రమంబు సేసినం జూచి మనంబున రోయ కుండు నే యతం డెన్నఁడేనియు వాహనవికలుఁడైనవానినిఁ జేత నాయుధంబులు లేనివా నిని దల వీడినవానిని వెఱచినవానిని వెఱఁగుపడినవానిని నిద్రించువానిని నొం చునే యనియర్జును నగ్గింపనయ్యందఱ నగ్గురునందనుండు గురుతరం బయినకురు రాజుపరిభవంబు నప్పటప్పటికిఁ దలంపఁ బెంపారుదారుణక్రూరత్వంబునఁ గోలు మసంగి యించుకయరవాయి గొనక చెండియుం ద్రుంచియుం ఱించియుఁ దుంగ మడుగుఁ బొచ్చినమాతంగంబుపగిది బడలువడం జేసె నాసమయంబున. 197

సీ. ఆయోధవరుబారి కగ్గంబు గాక దవ్వుల భీతిఁ దలలచీరలును వీడఁ
బాదంబు లట దొట్రువడఁ బాఱి కొందఱు మానవాధీశులు సైనికులును
విడిదల వాకిట వెడలుచోఁ గృపకృతవర్మలఁ గని వఱువట్లు వట్టు
పెదవులు దడుపుచు సదయతఁ గావరే యనుచు మ్రొక్కఁగ నమ్మహాత్ముఁడు
తే రాఁకసావేశసంభృతశౌర్యులగుట, నధిప యాత్మీయమానుషమని దలఁప
లేక వారలఁ బొదివి యనేకభల్ల, చారితులఁ జేసి రందఱఁ దరతరంబ. 198

క. ధరణి నెఱి దప్ప నొఱగిన,కరిహయనరచయము లొఱలఁ గాఁ గరుణము భూ
వర యొరసె శిబిరమునఁ దన, కరయఁగఁ జేరుగడ లేమి నది వృథ యయ్యెన్.

వ. అట్టియెడ. 200

మహాస్రగ్ధర. దనుజవ్రాతంబు కాంతాతతియును బ్రజలుం దారు నానావిధోగ్ర
ధ్వను లాకాశావకీర్ణత్వమహిమమ బొరయం దంష్ట్ర లత్యంతఘోర
త్వనిరూఢిం బొంద నార్చుం దఱుచుగ నగు నుత్తారసల్లాపముల్ సే
యు నలిం గ్రందారఁ బైపై నురవడిఁ గవియుఁ హుంకృతాభీలభంగిన్. 201

వ. ఇవ్విధంబున వివిధవికారాననంబులు బహుభంగికకరపాదంబులు గలుగునపరిమితక్రవ్యాదులు గవిసి మేదోమాంసమస్తిష్కమజ్జంబు లానుచుం జవి యైన వానిఁ బుత్రమిత్రకళత్రాదుల కొసంగుచు నన్యకోటి భెరసినయెడఁ ద్రోద్రోపులాడి యవియుఁ గైకొనుచుం గీలాలపానంబునమత్తిల్లి నృత్యంబులునేయుచు మఱియు ననేకప్రకారంబుల విహారంబు సలుపుచు నుల్లసిల్లిరి పదంపడి యఱుబీనుఁగు లొఱలుటయును దానవగణంబుకలకలంబును డిందువడియె నప్పుడు జగంబులు గొని కాలినకాలాగ్నియుంబోలెఁ బొండవశిబిరంబు నిరవశేషంబుగా సమయించి శమియించి చాపాచార్యనందనుండు మేనెత్తుట జొత్తిల్లి మోహాంధ్యంబుతోఁ గలసి యునికిం జేసి సాంద్రతరకృక్తిక్తంబు లైనబాహుఖడ్గంబు లేక ద్రవ్యంబుచందంబు నొంద మరలి తాను బ్రవేశించుతఱి నెట్లుండెనట్ల నిశ్శబ్దు లైనయవ్విడిదల వెడలుచుండఁ దెలతెల వేగె నిట్లు ప్రతినెఱపి కృపకృతవర్మలపాలికిం జనుదెంచి వారలతోఁ నిట్లనియె. 202

అశ్వత్థామ పాండవశిబిరంబు వెడలి కృపకృతవర్మలఁ గూడికొనుట.

సీ. సకలపాంచాలురు సమసిరి పాంచాలికొడుకు లందఱు జముకడకుఁ జనిరి
చేదిమాత్స్యప్రభద్రాదిబలంబులు నిరవశేషంబుగా నేలఁ గలిసె
మాటలు పెక్కేల మానిసి గుఱ్ఱ మేనుం గనుపే రెల్లఁ ద్రుంగెఁ బొండు
భూవరనందను లేవురుఁ గృష్ణుఁడు సాత్యకియును నెందుఁ జనిరొ కాని

తే. తండ్రియును నేలినాతఁడు దైన్యపడిన, దాని కరులపై వచ్చి యీశానువరము
గాంచి మీరలు పెనుఁబ్రాపుగాఁగవీడు,దటీయుటకు నెంతదగునంతపఱుఁగంటి.

వ. అని చెప్పిన వినుచు మున్ను రాత్రిసావేశంబునం జేసి నీచపరాక్రమంబు లాచరించి తదనంతరంబ తెలిసి యారథికవరులు వగం బొగులుచున్న వారు గావున నగ్గురునందను నగ్గింపం దలంపక యూరకుండి తమమనోవిక్లబ యతం డెఱుంగకమున్న తలలు వంచుకొని తగుతెఱంగునఁ బొగడిన నతండు. 204

తే. పాండుతనయులునాచేతఁబట్టువడుట, తెగుటగలిగిననసుఁగొంతపొగడఁదగును
జలము మైరిత్తవాండ్రను జంపుటరయ, మీరు గొనియాడునంతటిపౌరుషంబె.

వ. అనిన విని వారలు ధృష్టద్యుమ్న ప్రముఖపాంచాలురను బ్రతివింధ్యాదిద్రౌపదేయులను బేరుకొని వారివారిబలంబులను మాత్స్యనీకప్రభృతిసైన్యంబులను నొక్కరూపేనియుఁ ద్రిక్కకుండ నొక్కరుండవ రెండుజాములలో నేలం గలిపితి కరం బచ్చెరువు గాదె యని యతనిం గొగిలించుకొని రసుటయు సంజయునకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 206

క. కురుపతికి జయము గోరెడు, గురుపుత్రుఁడు మున్న యేలొకో యిటు తఱికిం
[1]జొరక యెడమడిసినను మఱి, వెరవుం జేవయును జూప వేడుకపడియెన్. 207

1 జొరయక మడిసినచో మఱి.

వ. అనిన యమ్మహీపతి కతండిట్లనియె. 208

ఉ. పాండునృపాలనందనుల బాహుబలంబున కోడి యాతఁడు
ద్దండతఁ గుంది యుండి వసుధావరునూరులు నుగ్గునేసి భీ
ముండు దదుత్తమాంగము సముద్ధతిఁ దన్నిన దాన శోకముం
జండతరప్రకోపము నసహ్యపువేదన నేయ నత్తఱిన్. 209

ఆ. గురునిచావు తెఱఁగు క్రొత్తయై మనమున, నావహిల్లుటయు మహాగ్రహమున
బాసయిచ్చి రాజుపనుపు బడసి యు,దగ్రవృత్తి నరిగి యట్లు సేసె. 210

ఉ. తా వెసఁ బోవునప్డు బలదర్పసమగ్రులు పాండుపుత్రుల
చ్చో వసియింపకున్కిఁ దన[1]చూచినకార్య మతం డొనర్చె దే
వావలికైన నత్తెఱఁగు నాక్రమలీలలు సెల్ల నేర్చునే
భూవర వార లున్న విధిపోకలఁ బోవుట గాక యంతయున్. 211

వ. అని చెప్పి విను మట్లు కృపకృతవర్మలచేత సంభావితుండై కుంభసంభవసంభవుండు వారలతో మన మిఁక మనుజపతికడకుఁ దడయక పోవలయుఁ బుణ్యంబున మనము వోవునంతకుం బ్రాణంబులు గలిగియుండెనేని యిత్తెఱం గెఱిఁగింత మనుటయు వార లట్ల కాక యని యచ్చోటు గదలి యమ్మువ్వురునుభూవల్లభసల్లాపకుతూహలంబున రయంబునం జనుదెంచి. 212

ఆశ్వత్థామాదిరథికత్రయంబు దుర్యోధనుం గనుంగొనుట.

తే. రక్తసంసిక్త మైనధరాతలమున, నార్తిఁ బొరలుచు నూర్పు లందంద సంద
డింప జీవంబు వెడల సుంకింపఁ జేష్ట,లొయ్యనొయ్యన యడఁగంగ నున్న యధిపు.

మహాస్రగ్ధర. కని శోకం బాత్మలం దగ్గలముగ రథముల్ గ్రక్కునఁ డిగ్గి భూమిఁ
దనువుల్ వో వైచి బాష్పోద్గమము వొదువుపగ్క్రంబులఁ విప్రలాపం
బును దైన్యం బావహిల్లం బొరలుచుఁ బొరి నాభూవిభుఁ శాంతదృష్టిం
గనుఁగొంచుం జేరి కేలంగముపయి నిడుచుం గొఁగిటం జేర్చికొంచున్. 214

చ. పురపురఁ బొక్కి యానృపతిపుంగవచుట్టును నుండి యక్కటా
ధరణి సమస్తము భవదుదారమహాజ్ఞకు లోను నేసి యి
ప్పరుసున నీవు దీనతకు భాజన మైతి విధాత కెందు దు
ష్కర మగుకార్యముం గలదె కౌరవనాయక మమ్మెఱుంగుదే. 215

క. అన నప్పలుకులు వెడవెడ, విని యావిభుఁ డల్లఁ గన్ను విచ్చిన వదనం
బునఁ జూడ్కి నిలిపి కలశజ, తనయుం డిట్లనియె గద్దదగళుం డగుచున్. 216

చ. అమితబలంబు దర్పమును నద్భుత[2]ధీరతయుఁ గదాపరి
శ్రమముఁ బొగడ్త కెక్కునినుఁ జక్క నెదుర్చుట గాక పోర రం
ధ్రము గని యొక్కఁ డుద్ధతి గదం దెగటార్చుట గల్లె నట్టి యిం

1 ఈరీత నాతఁ డొనర్చెఁ గాక దే. 2 విక్రమముఁ.

క మగల కెట్టివారలకుఁ గల్ల దపాయము దైవ మల్గినన్. 217

చ. దురమునఁ బెంపుఁ జేయయును దుర్దమలీల వెలుంగుచుండ సు
స్థిరత శమంతపంచకవిశిష్టతలంబునఁ బోరి సర్గతిఁ
బొరసెదు నీకు నై వగపు వుట్టదు బంధులు రాజు దేవులుం
దిరియుదు రింక వారి దగుదీనత కోర్వక యుమ్మలించెదన్. 218

ఉ. సీరి యనాగతంబుఁ దనశిష్యులలోపల నెల్ల నిన్ను దు
ర్వారపరాక్రమాఢ్యుఁ డని వర్ణన సేయుట గేలి చేసి యా
మారుతికిఁ జయం బొసఁగె మాలవిధాతృఁడు వానిగెల్పుకో
లేరికి సమ్మతం బగునె యిట్టిది దీనను బెంపు గల్గునే. 219

చ. కురువర సీమగంటిమియుఁ గోల్తలయుఁ బలముం జలంబు దు
స్తరగతిఁ బేర్చి భీమునకుఁ జాలక పోవఁగ రానియట్టి దై
నము చెదరించి కేశవుమనంబు గలంచి యధర్మవృత్తికిం
జొరుఁ డని పంచె దీని దివిజుల్ గని రిం కిట వేయు నేటికిన్. 220

ఉ. ధర్మము మాని యూరులు గదం బొడి సేసినయంతఁ బోక దు
ష్కర్ముఁడు వాయుజుం డెడమకాల శిరం బటు దన్నెఁ జూచి యా
ధర్మసుతుండు శాస్తి దగ దానికిఁ జేయఁడ యాతఁ [1]డెప్పు నం
తర్మదదుష్టుఁ డీగెలుపు ధైన్యము సేయదె కీర్తి మాయదే. 221

క. కౌరవనాయక నీదుగ,దారణగౌరవము సకలధరణీజనచే
తోరంజన మై నిర్మల, సారయశోధనము నీకు సంపాదించెన్. 222

వ. అని పలికి తనమానుషంబు తెఱంగూహించి. 223

చ కుడువఁగఁ గట్ట బంధులకుఁ గోటివిధంబులఁ బెట్ట జన్నము
ల్నడుప నసేకధర్మవిధులం బొగ డొందఁగఁ జాలునట్టియొ
క్కఁడుసిరి యిచ్చి వేర్మి నొకకొండగ మన్నినసీవు సావఁగా
నొడ లిటు లోమితిం గురుకులోత్తమ యే నొకసేవకుండనే. 224

వ. అని తన్ను దాన నిందించుకొనుచు మఱియు. 225

ఉ న్యాయము దప్పకుండఁగ రణం బొనరించి దివంబు గైకొనం
బోయెద వందు రాఁ దగినపుణ్యము సేయుట లేదు గాని మా
చేయు మనంబునుం దనియఁ జెందఁగఁ బడ్డవిరోధివర్గముఁ
నీయెడ కిం పొనర్పఁగ గణింపఁగ భాగ్యము గల్గె భూవరా. 226

ఆ. పుణ్యలోకమునకుఁ బోయినయప్పుడు, ద్రోణుఁ గాంచి నీకు స్నేహి యైన
జనవినింద్యచరితుఁ జంపె ధృష్టద్యుమ్నుఁ, నసఘు నీతనూజుఁ డనుము తొలుత.

వ. అని నామాఱుగా నమస్కరించి కౌగిలించికొనుము మఱియు వలయుసల్లాపం

---

1 డెప్పుడుఁ, ధర్మతురుష్కుఁ డీగెలుపు.

బులు సేయుము బాహ్లికసోమదత్తభూరిశ్రవసైన్ధవప్రముఖభవదీయబాం
ధవజనంబులతో నాచేసిన కుశలప్రశ్నంబుగా సంభావింపు మది యట్లుండె
రేయింటికిఱుం గెఱింగించెద. 228

సీ. అమృతంబునింపు కర్ణములకు నొసఁగెడుమాట లాకర్ణింపు మనుజనాథ
శాత్రవశిబిరంబు సౌప్తికవేళఁ బ్రవేశించి నీచుఁ గిల్బిషమయాత్ముఁ
డొలుత ధృష్టద్యుమ్నుఁ ద్రుంచితిఁ బశుమరణంబుగాఁ దదనంతరంబ కవిసి
వానిబంధుల నెల్ల వరుస గీటడఁగించి ద్రౌపదీసుతుల నందఱను బొడివి

తే. మిడుకమిడుకంగఁజంపి యప్పుడమియొల్లఁ,దునియ పెంటగఁగరివాజిమనుజతతుల
నెల్లనఱికితిఁ బాండవులేపురును ము,రారియును సాత్యకియును నాబారిఁ బడరు. 230

వ. అని చెప్పి.

ఉ. ఏ మటు పోక శౌరి మది నేర్పడ ముఁ గని డాఁగురించెనో
యేమిటి కెందుఁ బోయిరొ నరేంద్ర యెఱుంగను ధర్మదూష్యసం
గ్రామవిధంబులం జయము గల్గియు వారికి దక్క దయ్యె వా
రే మయిరేమి మాకెలస మెక్కి నెఱుంగుము మమ్ము మువ్వురన్. 231

వ. అని కలిపికొని పలికి కృపకృతవర్మలవలనుం జూపి. 232

క. వీరి పెనుభ్రాపు వడసినఁ, గౌరవకులనాథ యేన కా దరయంగాఁ
జీరికిఁ బోపనివారును, వైరుల సమయంగఁ జేయ వలఁతుల కారే. 233

వ. అనిన నమ్మాటలు మనగ్రియంబు లై నాలుకకు లావిచ్చిన నాభూవరుం డమ్మ
హీసురవరున కిట్లనియె. 234

క. నీవును నీయోధవరులు, నావైరులఁ బఱిచినంత యాచార్యుండుఁ
దేవవ్రతుండుఁ బఱిచిరె, భావింపఁగ దుష్కరంపుఁబని యిది యనఘా. 235

ఆ. కర్ణ మనము పెద్దగాఁ గొనియాడుదు, మతనికంటె శల్యుఁ డధికుఁ డందు
రతఁడు నతఁడు నిట్టియాక్రమంబున నాకుఁ, బ్రియము సేయఁజాలిరే మహాత్మ.

వ. అని యమ్మువ్వురమొగంబులు గలయం గనుంగొని మీరు కృతకృత్యులరు సు
ఖుల రైయుండుఁడు పునర్దర్శనంబు త్రిదివంబున నయ్యెడుఁగాక వగలు మాని
పొం డని పల్కి ప్రాణంబులు విడిచిన వార లవ్వసుమతీపతిఁ గొఁగిలించుకొని
వలగొని వచ్చి మరలి మరలి చూచుచు నరదంబు లెక్కి యరిగి రంత నుదయ
గిరిశిఖరంబు ఖరకరుండు వచ్చె నేను నిత్తెఱంగు నీ కెఱింగింప వచ్చితి నా
హవప్రకారం బంతయు నీకు వినిపించుటకు నాఁడు మునీశ్వరుండు నన్నుఁ బనిచి
యొసంగినదివ్యదర్శనత్వంబు నీకొడుకుతోడిద యయ్యెనని యిట్లు సంజయుండు
ధృతరాష్ట్రునకు నశ్వత్థామాదిరథికత్రయవ్యాపారకథనపూర్వకంబుగా దుర్యో
ధనులోకాంతరగమనంబు సెప్పె ననిన విని యటమీఁదఁ బాండునందను
లెవ్విధంబునం బ్రవర్తించి రని యడుగుటయు. 237

మహాస్రగ్ధర.—

పరమజ్ఞేయస్వభావా భవభయహరణప్రౌఢనామానుభావా
కరఖేలచ్చక్రశూలా కలుషహృదయసాంగత్యవైముఖ్యశీలా
కరుణాయత్తాంతరంగా కమలభవమనగ్గకంజసంవాసభృంగా
దురితధ్వాంతప్రదీపాతులనిరసనసంస్తుత్యనిర్భాసరూపా. 238

క. పరిణామగమ్య నిగమా, పరనిష్ఠాసంపదచలభావనగమ్యా
నిరుపమసౌందర్య తప,శ్చరణనిరతహృదయకమలసముదితసూర్యా. 239

మాలిని.—

చరణయుగళకాంతిస్ఫారలీలానిరూఢా
దరసుఖమయయుక్తా ధర్మశీలానురక్తా
సురసముదయరక్తా సువ్రతాసంగహేలా
కరమహిమకటాక్షా గాఢసర్వానుపేక్షా. 240

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున సౌప్తికపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

సౌప్తికపర్వము, ద్వితీయాశ్వాసము.



శాశ్వతత్వకరణక
లాశాలిదయావినిర్మలజ్ఞానమయా
నాశోత్పత్తిరహిత శు
ద్ధాశయసంభజనమహిత హరిహరనాథా. 1

వ దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు సూర్యోదయం బైన యాసమయంబున సమీరనంవనాదిసోదరులును శౌరిసాత్యకులుం బరివేష్టింప నున్న ధర్మతనయుపాలికిఁ బఱతెంచి ధృష్టద్యుమ్ననిసారథి సాష్టాంగదండ ప్రణామంబు సేసి కరకమలంబులు మొగిడ్చి. 2

సీ. నరవర మనవీడు నడిరేయి కృతవర్మయును గృపాచార్యుండుఁ దనకుఁ దోడు గా వచ్చి జనులు నిద్రావివశాత్ము లై యుండ నశ్వత్థామ యొకఁడు సొచ్చి తొలుత ధృష్టద్యుమ్నుఁ ద్రుంచి తత్సోదరతనయాదిపాంచాలతతుల ముట్టి యన్యాయవిధిని నింద్యం బైనవిక్రమలీలాతిశయమున నేలఁ గలిపి

ఆ. చేదిబలము నెల్లఁ జెండి మాత్స్యప్రభద్రకులు మేలుకాంచి ద్రౌపదేయు లను శిఖండిఁ గూర్చికొని తన్నుఁ దాఁకిన, బెట్టు చంపె నంతవట్టునారి. 3

వ. మఱియును. 4

స్రగ్ధర. వీ డెల్లం దల్లడిల్లన్ వివిధగతులమై విక్రమోల్లాస మొందం
గ్రీడాకల్పంబుగా నాకృతిఁ గని ప్రజ శంకించి దైత్యుం డనం జెం
డాడెన్ శీర్షవ్రజంబుల్ హరులగముల వేటాడె నేనుంగులం దు
న్నాడెం గాల్యహేలాభ్యసనలసితబాహార్గళాభీషణుం డై. 5

తే. అడవి దరమిడి నలుకంగ నందుఁ గలవి
హంగమంబులు గలగొన నఱచు లెఱఁగు

దోఁచె నాతఁడు యోధులఁ దునుమఁ గలఁగి
యన్యజనము లాక్రందించునప్పు డధిప. 6

క. అఱచినఁ బఱచిన వ్రేళ్ళులు, గఱచిన నతఁ డించుకయును గరుణింపక యం
దఱ నుఱుముసేసె గుంపుల, కుఱికి యుఱికి ఖడ్గధారణోల్లసనములన్. 7

వ. ఆసమయంబున. 8

మహాస్రగ్ధర. కృపుఁడుఁ హార్దిక్యుఁడుఁ వాకిటనిలిచిభయాతీ ప్తయోధప్రజంబుఁ
నృపులుఁ వే నిర్గమింప న్వివిధశరముల న్వేదినిం గూల్చుచుఁ ఘో
రపుసంరంభంబు దుర్వారముగఁ గెరలి రౌద్రంబురూపంబు దాల్పం
గుపితక్రవ్యాదులో నాఁ గుచరితనిరతిం గ్రూరతాధుర్య లైనన్. 9

వ. తత్ప్రదేశంబు నవ్వీటిలోనుంబోలెఁ బీనుంగుపెంట యయ్యె నట్లు శిబిరంబునం
గలకరితురగనరనికరంబులు నిశ్శేషత్వంబు నొందె నాయుశ్శేషంబుకతంబునం
గృతవర్మచేతం బట్టువడి యతండు మందల విడువ నిట వచ్చితి నని చెప్పినం
బొండవాగ్రజుండు. 10

తే. శోకవేగసంతప్తుఁ డై సొలసి వ్రాల, సంభ్రమమ్మునఁ బట్టిరి సాత్యకియును
గవలు భీమసేనుండును గరతలముల, నుమ్మలికము నెమ్మనముఁలఁ గ్రమ్ముదేర. 11

వ. కొండొకసేపునకు మూర్ఛ దేఱి యన్నరపాలుం డెలుంగు రాల్పడ ని ట్లనియె.

ధర్మరాజు తనపుత్రు లశ్వత్థామచేఁ జచ్చుట విని పలవించుట.

సీ. ఎట్టివారలకైన నెఱుఁగంగ నగునె [1]కార్యంబులగతు లుపాయంబు బలుపు
వెలయంగ నట్లు శత్రుల బంధుమిత్రపుత్రామాత్యయుతముగ నాహవమున
నందఱ నేఁ దెగటార్చినవాఁడ నై విజయంబు సేకొని విభవ మెసఁగఁ
నిట యేఁగుదెంచితి నట బంధుమిత్రపుత్రామాత్యయుతముగ నస్మదీయ

తే. బలము నెల్లను ముట్టి శత్రులు నితాంత, ఘోరముగఁ దెగటార్చిరికుత్సితంపు
విధమువాటిల్లె నస్థిరవిజయమునఁ బ, [2]రాజయమ యాడు నింక ధరాజనంబు.13

స్రగ్ధర. బాణజ్వాలానితాంతప్రసరణముల శుంభద్ధ్విషత్సాంద్రసైన్య
శ్రేణీకాంతారముల్ చూర్ణితములు గఁ బటుక్రీడమైఁ దేజరిల్లెఁ
ద్రోణాచార్యాగ్ని వేఁడిం దొడరక మెఱసెఁ దోర్వీలాసంబు వైరుల్
ప్రాణంబుల్ [3]నాఁచిరోల్ దప్పదు తుది విధి యబ్బాలురం ద్రెళ్లవైచెన్. 14

మహాస్రగ్ధర. శరదంష్ట్రాభీషణం బై చటులరిపుమృగసై న్యవిధ్వంసలీలా
స్ఫురణ శోభిల్లురాథాసుతుఁ డనుపులివిస్ఫూర్జితంబుఁ సహింఁప
వెరవుఁ దర్పంబుఁ గల్గెఁ వికలరిపులచే వీటిఁబోయెం గుమారో
త్కర మిం కేమందు నాపత్పరికలన ప్రమాదంబునం గాక యున్నే. 15

స్రగ్ధర. శాతాస్త్రస్ఫారవీచీసముదయరభసాశ్చర్యసంపాదిహేలా

---

1 కార్యములమేలును నపాయంబు బలిమి. 2 రాజయము సమమండ్రు ధరాజనములు.
3 దోఁచిరోల్; దాఁచిరోల్.

స్థితం బై క్రమ్ముదేరఁ బెదరక కలఁచెఁ భీష్మవారాశిఁ దుచ్ఛా
రాతివ్యాపారదుర్వారతఁ దెగియెఁ గుమారవ్రజం బక్కటా ని
[1]ద్రాతంద్రావ్యాప్తి నక్రూరతఁ బొరసి భుజాప్రౌఢి వమ్మయ్యెఁ జుమ్మీ. 16

ఆ. అధికబలము గెల్చి యవనీపతులు గొంద, అతివిహీనరిపులయాక్రమమున
మడిసి రకట జలధివెడలి సన్నపుఁ గ్రయ్య, మునిఁగి రూపడంగుజనులమాడ్కి.

చ. జనకుఁడు లేమికిం గడువిషాదము నొందెడికృష్ణ యిమ్మెయిం
దనయులు భ్రాతలుం దెగుట దా విని మూర్ఛ మునుంగుసైమ్మనం
బును నవశంపుమేను నయి భూస్థలిఁ ద్రెళ్లక యున్నె తేటనే
నిని బటుశోకవేగమున నిర్భరవేదనఁ జెంద కుండునే. 18

క. ము న్నిట్టితెఱఁగుశోకం, బెన్నఁడు దా ననుభవించి యెఱుఁగ దకట నేఁ
డన్నెలఁత యలఁత పెల్లున, నెన్నియవస్థలకు వచ్చి యె ట్లయ్యెడినో. 19

వ. అని వగలం బొగిలి పాంచాలి రాపింపం దలంచి తనపసుపున నవ్వెలంది ద్రుపద
విరాటులు చచ్చినమఱునాఁడు తదీయపత్నులకు శోకాపనోదంబు సేయుటకై
సుభద్రయు నుత్తరయును దోనరుగ విడిదలనుండి విరాటపురంబున కరిగి
ద్రుపదుండును గొడుకులు నవ్వీటికి వచ్చునాఁడు దోడన వచ్చి కోడండ్రును
దానును నంద యున్నయాద్రుపదుపత్నిం గాంచి సదంపడి సుభద్ర యర్జును నను
మతి వడసి ద్వారవతికింబోవ నమ్మత్స్యపురంబున నునికింజేసి యన్నరనాథుండు
నకులుం గనుంగొని యతిత్వరితగమనంబునకుం దగురథంబునం జటులంబు
లైనరథ్యంబులం బూన్చికొని యుపప్లావ్యంబునకుం జని ద్రుపదనందనను దక్కి
ను మనదెసం గలుగునంగనలను ద్రుపదమత్స్యపతిపటుంబుభామలను దోడ్కొని
యవ్విడిదలకుం జను దెమ్మని చెప్పి రేమును నయ్యెడకుం జనుదెంచెద మనుటయు
నతండు తదుక్తప్రకారంబునం జనియె నజ్జనవల్లభుండుతక్కటితమ్ములునుదామో
దరసాత్యకులును నడలుచుఁ దన్నుం బొదివికొని చనఁ గౌరవశిబిరంబునం గల
జనంబులు గొల్చి వోవ నేడ్చుచు నిజశిబిరంబునకుం బోయి తత్ప్రదేశంబున.

మహాస్రగ్ధర. స్ఫురదశ్వత్థామచంచద్భుజలసదసివిస్ఫూర్జితక్రూరధారా
పరికృత్తావ్యక్తగాత్రప్రకరుల సఖులఁ బంధులం బుత్రులం దాఁ
గరణిం బుప్పొంగ నార్తిం గనుఁగొని వికలాంగత్వముం బొంది మూర్ఛా
పరతంత్రుం డై ధరిత్రిం బడినఁ బడిరి తద్భ్రాతలుం గేశవుండున్. 21

వ. ఇట్లు పడి సాత్యకిప్రయత్నంబున నందఱుం దెలిసిరి ధర్మనందనుండు వెడవెడ
దెలిసియు మగుడ నిగుడునడలున మనంబు ముసుంగ వెగడొంది నందనుల
తనువులమీఁద వదనంబు బొప్పొంబుథారాక్రాంతంబుగాఁబ్రకటాక్రందనంబు
సేయుచుఁ బలవించు చుండెఁ గృష్ణార్జునులు సముచితభాషణంబుల బోధించిరి

---

1 ద్రాకంత్రవ్యాప్తి.

తక్కటివారును దగుమాటల నుపచరించిరి కొండొకసేపునకు నవ్విభుండు రోదనంబు దక్కి. 22

తే. పుత్రులకు బాంధవులకును మిత్రతతికి
నగ్ని కార్యంబు వొగులుచు నాచరించి
యొక్కచోట నాసీనుఁ డై యుండె ద్రుపద
తనయ వచ్చుట వార్చి నెమ్మనము దలర. 23

వ. అద్దేవియు నకులునిచేత నుపప్లావ్యంబున సుతసోదరమరణప్రకారంబు వినుటం జేసి. 24

క. అఁతఁ గదిరి నో రెండఁగఁ, బలవించుచుఁ దోడుతోడ బాష్పజలం బ
గ్గల మై క్రమ్మఁగ నొలయుచుఁ, దెలియుచు నాతనికి నడలు దీపింపంగన్. 25

వ. అరుగుదెంచి యంతంత నవనీకాంతుఁ గాంచి యధికశోకాక్రాంత యై యూర్తిం గూరి యాక్రందనంబు సేయ నమ్మహీపుత్త్రుం డొయ్యన యయ్యంగన నరదంబు డించె నుచితవాహనంబుల నెక్కి తోడన వచ్చిననతిరాజనంబు లవతరణంబు సేసి వనట నంధురుచుఁ బరివేష్టించి రప్పు డావధూరత్నంబు. 26

క. పెనుమంచునఁ జెలు వేదిన, వనజంబునుబోలె నశ్రువారిపరీతా
ననము చెలువెడలఁ గొడుకులఁ, బనువుచుఁ జరణములు తొట్రుపడ దీనగతిన్.

వ. కొన్ని యడుగులు వచ్చి వసుధాతలంబున వ్రాలిన వేగంబ వాయునందనుం డా ద్రుపదనందనఁ గ్రుచ్చి యె త్తి ధర్మసూనుసమీపంబునకుఁ దెచ్చిన నమ్మగువ మగుడ నిలం బడి యమ్మహీపతియాననం బాలోకించి యెలుంగు రాలుపడ దైవమానుషంబులు సుసంగతంబు లై యుండుటయు నతనికి సామ్రాజ్యంబు చొప్పడుటయు సుగ్గడించి. 28

చ. కలిమికి నొప్పు గాఁగ బలఁగం బయి నీకడ నాతనూభవుల్
మెలఁగఁగఁ జూడఁ గానన యమేయభుజాబలశాలి విక్రమో
జ్జ్వలుఁడు సుభద్రపట్టియును వ మ్మయి పోయి ననూనభోగముల్
గలిగెనయేనియుఁ మఱువఁగా వశమే మన కాకుమారులన్. 29

వ. అని యప్పు డశ్వత్థామోద్దామరణకారణస్మరణంబు దనచిత్తం బుత్తలపెట్టఁ గోపంబు దీపింప నాసీన యై. 30

క. భూరమణ గాఢనిద్రం, గూరినసమయమున ముట్టికొని నాసుతులం
గ్రూరతఁ దెగటార్చెను బా,పారంభుఁడు గురుతనూజుఁ డక్రమలీలన్. 31

క. అది యాఁటనిపెనుఁబి చ్చై, మదిఁ గాల్పఁ దొడంగె దీని మాన్పఁ నుపాయం
బు దలంప నొండు లే ద,య్యుదయుని ముట్టుకొని నామ మడఁచుట దక్కన్.

క. వాయుసుతుఁ బనిచి నేఁ డటు, సేయింపక తక్కితేనిఁ జెప్పెద విను మే
బ్రాయోపవేశమున నీ, కాయ ముపేక్షింతుఁ జుమ్ము కౌరవనాథా. 33

వ. అనుటయు నమ్మనుజపతి యమ్మానిని కిట్లనియె. 34

క. క్షితిపతితనయులు పోర, స్మృతిఁ బొందుట తగున కాదె నీసోదరులుక్
సుతులు నతిపుణ్యపురుషో,చితసుగతులు గనిరి వగలఁ జేడ్పడ నేలా. 35

వ. మనస్విని వైనసీ కుపశమించుట గర్తవ్యంబు శోకంబు దక్కు మశ్వత్థామ యొనర్చినపరాభవంబునఁ బుట్టినయలుక వాని సమయింపక పో దని చెప్పుటయ కాదు నాతలంపును నిట్ల వాఁ డడవిం గలసినవాఁడు గానోపు సమయించుట నీ కెట్లెఱుంగ నగుఁ జెప్పు మనిన నప్పాలఁతి యప్పాపాత్మునకు సహజం బైనశిరో మణి గలదు దానిం దెచ్చి యిచ్చిన జూచి జీవంబుతో నుండెద నని తలంచితినని పరుషాక్షరంబుగాఁ బలికి యప్పవమానతనయుఁ దనపాణితలంబున సంస్పర్శించి. 36

ఆ. క్షత్రధర్మ మాత్మ నైకొని రయమున, నరిగి పాపకర్ముఁ డైనకుంభ
జన్మతనయు మట్టి చంపుము నామది, కనలు నడలు నుడిపి కాపు నన్ను. 37

వ. వెండియు. 38

ద్రౌపది యశ్వత్థామం బరిభవింప భీమసేను నియోగించుట.

సీ. జతుగృహదాహావసరమునఁ జేసినసముద్దీర్ణతరపౌరుషంబుతోడ
నత్యుగ్రుఁ డగుహిడింబాసురువచ్చినచోటఁ గైకొన్ననిష్ఠురతతోడ
యతులు పొదివిన యపుడు వాటించినయాభీలదోర్బలవ్యాప్తితోడ
సమధికబలుఁడు గీచకునియేఁచినయెడఁ బూనినవిక్రమస్ఫూర్తితోడఁ

ఆ గూడ నిన్ను జనులు గొనియాడునట్లుగఁ, జనుము నీదుబలముఁ జలముమెఱయ
గీటడంపు మనల గెలిచితి నని గర్వ,మునఁ దనప్రద్రోణతనయు నెట్లు. 39

వ. అనిన విని యగ్గురుపుత్రు దెసం బొడమినయమర్షంబున మేను వొంగఁ బరమాన సూనుండు ద్రుపదనందనతో ధర్మనందనుండాడినమాట లశ్వత్థామపైఁబోవుట కనుమతిగా నంతరంగంబున నంగీకరించి 40

మహాస్రగ్ధర. కనకప్రస్ఫీతరత్నోత్కరపరివిసరత్కాంతిరాజన్నిజస్యం
దనముం బన్నంగ నత్యాదరమున నకులుం డానియోగించె నాతం
డును దీప్తోత్సాహుఁ డై గండున సబలరయాటోపరథ్యాదిసత్సా
ధనయోగం బొప్ప సారథ్యమునకు నమరెం దన్మనోవృత్తియుక్తిన్. 41

వ. ఇట్లు సహదేవపూర్వజుం దనకు సారథిం జేసికొని సమీరనందనుండు కోదండ గదాదండాదిహేతిసంపన్నుం బైనయారథంబెక్కి శిబిరంబు వేగంబవెడలి గురు తనయాదియోధులయరదంబులచొప్పువట్టికొని యతిత్వరితగతిం జని కురుక్షేత్ర సంచారిజనంబులంగని యశ్వత్థామ యెక్కడమెలంగెనో యెఱుఁగుదురే యని యడిగిన వార లతండు కృపకృతవర్మలతోడం గరినగరంబుదెసకు నరిగి మగిడి భాగీరథితీరంబున కరుగుదెంచి యయ్యెడ నయ్యిరువురుం బాసి యొక్కచలని కరుగం దానును కృష్ణద్వైపాయనమహామునియాశ్రమంబునకై తొలఁగి

తత్ప్రదేశంబున వసియించె నని చెప్పుటయు నద్దిక్కు లేఁగు నడప నియోగించి నట్టిరెడ ధర్మనందనునకు వసుదేవనందనుం డి ట్లనియె. 42

చ. అనిలసుతుండు శోకమును నల్కయుఁ జిత్తమునం గరంబు వే
ర్చిన గురుపుత్రు ముట్టికొనఁ జెచ్చెరఁ బోయెడు నీతఁ డొంటి యా
తనిపయిఁ బోవ భూరమణ తప్పదె కార్యము పెద్దగూర్తు వీ
వనుజులలోన నాతనికి నందఱుఁ బోవుట మేలు పోరికిన్. 43

వ. వినుము సకలపృథివియు దహింపఁ జాలునట్టి బ్రహ్మశిరోనామకం బనుదివ్యాస్త్రం బశ్వత్థామకు ద్రోణుం డిచ్చెఁ బ్రియాతిశయంబున విశ్వచ్చునకు నొసంగె నశ్వత్థామ విశ్వచ్చుతోడిమత్సరంబునఁ దదీయబలనైపుణంబునకు నసహ్యంబు వడుఁ బదంపడి యెఱింగి పాండవులపై వీఁడు దీనిం బ్రయోగింపకుండవలయునని తలంచి యస్మహనీయసాధనంబు మనుష్యులపైఁ బ్రయోగించుకోలఁది గాకునికి యుం గలదు గావున సర్వధర్మవిదుం డైనయగ్గురుం డొక్కనాఁ డస్త్రవిషయ సంభాషణసమయంబున నతనితోఁ ని ట్లనియె. 44

క. మనుజులపై బ్రహ్మశిరం, బనునస్త్రం బేసితేని నశుభం బొలయుఁ
విను మెన్నియాపదలు వ,చ్చిన నపరోపాయములన చెఱుపుము పుత్రా. 45

వ. అని చెప్పి మనోగతం బవశంబై నాలుకకు వచ్చిన వీఁ డెట్లును సజ్జనులవృత్తం బునఁ బ్రవర్తిల్లెడునే యని యతండు విన నుగ్గడించె దానికి నశ్వత్థామ విషా దంబునఁ గుందియుండుఁ గాని యగ్గురునిచెప్పినట్లు సదుపదేశకరణనిష్ణుండుగాఁ డతనికి దురభిమానంబును గలదు వినుము చెప్పెదఁ జిరజీవిత్వంబును భర్గవర ప్రసాదజనకకారణంబును గలిగి యుండు ననియును దివ్యాస్త్రశస్త్రవిద్యారహ స్యంబునకు మూలం బైనయగస్త్యుచేత ద్రోణుండు వడసిన బ్రహ్మశిరోనామ కంబు దనకుం గల దనియును దత్ప్రభావంబు దేవమనుజదనుజలోకంబులు భస్మీభూతంబులు సేయు నని యుండుం గావున మున్ను మీరు వనవాసులరై యున్న తఱిఁ దాను మాపురంబునకు వచ్చి యాదవకుమారులతోడివినోదంబు లం దగిలి యుండి యొక్కనాఁ డే నొంటిమై నుండ నాకడకుం జనుదెంచి నగుచు ని ట్లనియె. 46

తే. విను మగస్త్యుఁడు మాతండ్రి వినుతతపము
పేర్మి కెంతయు నాత్మలోఁ బ్రీతిఁ బొంగి
బ్రహ్మశిర మనుదివ్యాస్త్రరత్న మొసఁగె
నగ్గురుండు నా కిచ్చె నత్యాదరమున. 47

వ. ఆదివ్యాస్త్రంబు నీ కిచ్చెద నీవు నాకుఁ జక్రం బొసంగ వలయు నని పలికిన నే నద్దురభిమాని నాయెడం బరమస్పర్ధ గలిగి య ట్లగుట యెఱింగియు నొం

డనక యతనికి మదీయచక్రధనుర్గదాఖడ్గంబులు సూపి వీనిలోన నీకు [1]ధరింపఁ బ్రయోగింప శక్యం బైనదాని ధరింపు మని చెప్పి నీవు నీయస్త్రంబు నాకు నీవలవదు మిత్రునికోరినయది యిచ్చుచుండి దానికి మాఱుగా నొకటి పుచ్చు కొనుట పురుషార్థంబు తెరువే యనుటయు నతండు సుదర్శనంబు వరియించినఁ బుచ్చుకొమ్మంటి నమ్మాటకు ముదితుం డగుచు నమ్మూఢుండు దనవామకరం బునఁ జక్రం బవలంబించి యొత్తం జాలక దక్షిణపాణిం బట్టి యెట్లు గదలఁ దివియ శక్తుండుగాక యుభయహస్తంబులను లావు సేసి తివిసినను నది కదల కుండె నాతండు డస్సి నిలిచి విషణ్ణుండై యున్న నతని నాలోకించి యి ట్లంటి.

తే. అధికనిష్ఠమై బ్రహ్మచర్యవ్రతంబు
తోడ రుక్మిణీయుతముగాఁ దుహినశైల
తటమునందుఁ బండ్రెండువత్సరము లుగ్ర
తప మొనర్చి యిమ్మహితసాధనము వడసి. 47

వ. దివిజదానవగంధర్వాదిసమస్తభూతంబులు నాతోడి యెత్తు రాకుండెడునట్టిదో ర్వీర్యంబునవెలసి వర్తిల్లుదు నట్టిది దీనిమహత్త్వంబు నన్నీచక్రం బింతకమున్ను బలభద్రప్రద్యుమ్న సాంబాదియాదవశ్రేష్ఠు లెవ్వరునడుగరు గాండీవి శ్వేతాశ్వ కపిధ్వజంబులు దపోబలంబునఁ బడసి యొక్కటికయ్యంబున రుద్రు మెప్పించి పాశుపతంబు గొనియెఁ బ్రాణంబులకంటె నే నతనికిం గూర్తు నద్దేవసమునకు నొసంగఁ దగనిది యెద్దియు లే దట్టియర్జునుండును దీని నడిగినేఁ భరతవంశా చార్యపుత్రుండవు సకలజనమాన్యుండవు నీ విచ్చెఱుఁగక యడుగుదె దీని నెవ్వరితోడ రణంబుసేయఁ దలంచి యడిగి తనిన నగ్గురునందనుం డిట్లనియె.48

చ. సకలజనప్రసిద్ధ మగుచక్రము నీ వొసఁగంగ నిచ్చు వు
చ్చికొని భవత్పదాంబురుహసేవ ఫలంపడి చేసి యైనఁ బో
రికి నిను నియ్యకొల్పి మదిఁ బ్రీతి యెలర్పఁ బెనంగి నీకు నో
డక విలసిల్లి యెల్లఁ బొగడం బెనుపొందఁగఁ గోరి వేఁడితిన్. 49

వ ఈచక్రంబు నీక ధరియింపం దగియుండు గాక నా కిది లేకున్న నేమి యగు నెట్లును నీతోడ సంగరంబు సేయం గలవాఁడ ననియె నేను నవ్వుచు నట్ల కాక యనిద్రోణాచార్యపుత్రత్వబహుమానంబున మాననీయరథ్యంబులు నభిరామ రత్నాంబరాభరణంబులు నిచ్చి పుచ్చినం జనియె నట్టిమహాహంకారంబునకుఁ గారణంబైనబ్రహ్మశిరోనామకం బనుదివ్యాస్త్రంబు నవ్యాహతసంరంభుండును నసదృశ్యాపకారంభుండును గ్రూరదర్శనుండును నగునశ్వత్థామచేత భీముండు బాధితుండు గాకుండ వలయు నని పలికి పద్మనాభుండు సాత్యకిసహాదేవులం

1 ధరింప శక్యం బైనవి ధరియింపు.

జూచి మీరు శిబిరంబున నిలువుం డని నియోగించి. 50

ధర్మ జధనంజయకృష్ణు లశ్వత్థామమీఁదికిఁ బోవుట.

సీ. ప్రద్యోతితానేకరత్న శోభితమును సంభృతాయుధవరిష్ఠంబు నైన
మాన్యరథమ్మున సైన్యసుగ్రీవంబులను మేఘపుష్పవలాహకములఁ
బూన్పించి యాభీలభుజగారికేతనం బెత్తించి వే నొగ లెక్కుటయును
గాండీవధరణోద్భటుండును దూణీరయుగళసన్నాహసముజ్జ్వలుండు

ఆ. నై ధనంజయుఁడు రథారోహణము నేసె, నగ్రజుండు నెక్కె ననికి నమరి
యొప్పి రమ్మురారియును వారు నప్పుడు, బలహరుండు నశ్వినులును బోలె. 51

వ. ఇట్లు సన్నద్ధం బైనయారథంబు భాసురప్రతోదంబు పుచ్చుకొని యద్దామోదరుండు వఱుప నయ్యుత్తమరథ్యంబులరయాతిశయంబున సమీరనందనస్యందనంబు గొండొకనేపునకుం గూడె నప్పుడు భాగీరథీతీరంబునఁ గ్రోధాయత్తచిత్తుండగుచు నశ్వత్థామ యున్నయెడ రోయుచుఁ బోవునప్పవని నమ్మువ్వురు వారించి రట్లు వారించిన నిలువక వారిముందటం జని యతండు సూడ్కియట నిగిడించి. 52

చ. సలిలసమీపదేశమున సంయమిసంఘము గొల్వఁగా సము
జ్జ్వలమహనీయమూర్తి యగుసాత్యవతేయుఁడు[1] తారకాగణం
బులనడుమం బ్రదీప్తుఁ డగుపూర్ణసుధాంశునియట్లు లుండ న
వ్వలనికిఁ బోక భక్తినభివాదనముక్ మదిలోనఁ జేయుచున్. 53

వ. కెలంకులు గలయం బరికించి యొక్కెడ. 54

ఆ. మేన భసిత మలఁది మౌనసీయతపఃప్రయుక్తి నాదరించి యున్న ద్రోణ
తనయుఁ గాంచి చాపదండంబు సజ్యంబు, నేసి మహితశరముచే నమర్చి. 55

వ. భ్రుకుటితవికటఫాలభాగుం డై. 56

తే. ఓరి థాత్రీసురాధమ క్రూరకర్మ, కపటధార్మిక యత్యంతకల్మషాభి
యుక్తిఁ బోయినరేయి మహోగ్రవృత్తిఁ, దగిలి తెంతవేగిరమునఁ దపసి వైతి.

వ. ఇట్లు లోదిఁగినఁ జూవు దప్పనే లేలెమ్ము తపమ్ము సాలు రణమ్మునకు రమ్మని కఠినాక్షరంబులుగాఁ బలికె నటు వలుకునాభీమసేనుం గనుంగొని యతనివెనుకఁ గదియ నడచినసవ్యసాచిధర్మజులం జూచి సవ్యథం బగునంతఁగకరణంబుతో నగ్గురునందనుండు వారలదివ్యాస్త్రవేదిత్వం బూహించి దుస్సహంబగునమ్మహాదురితంబునకుఁ దలంకి బ్రహ్మశిరోనామకం బనుదివ్యాస్త్రంబు దలంచి యొక్కయీషీకంబు వుచ్చికొని యం దయ్యస్త్రంబు నావహించి యపాండవం బయ్యెడు మని దారుణభాషణంబులతోడ రోషప్రదీప్తుం డగుచుఁ బ్రయోగించిన. 58

---

1 దుదారతారకంబులనడుమ.....సుధాకరుఁ బోలియుండ,

స్రగ్ధర. ఆదివ్యాస్త్రంబునం దుద్యత మయి ఘనఘోరాగ్నియర్చిర్వితానం
బేదిక్కుం దాన యై పె ల్లెసఁగుచు భువనం బెల్ల భస్మంబుగా నా
పాదింపం బేర్చుమాడ్కిం బరఁగి పెరిఁగినం బార్థునిం జూచి తద్బా
హాదర్పజ్ఞానముద్రాన్యపగతభయుఁ డై యంబుజాక్షుండు వల్కున్. 59

వ. అర్జున యర్జున యిది బ్రహ్మశిరోనామకం బనుదివ్యాస్త్రంబు దీని నొం డస్త్రంబు
ప్రతిహతంబుఁ జేయం జాలదు బ్రహ్మశిరంబు నీవునుం బ్రయోగించి దీని
నుడిపి నిన్నును నీసోదరులను గాచికొనుము సత్వరుండవు గమ్ము. 60

క. అనవుడు నవ్వీరుఁడు స,య్యన నరదము డిగ్గి నియతుఁ డై ధనురాచా
ర్యుని సంస్మరించి చాపము, గొని మంత్రముతోడ శరము గుణమునఁ గూర్చెన్.

అశ్వత్థామార్జునుల బ్రహ్మశిరోనామకాస్త్రంబు లొండొంటిం దాఁకుట.

వ. కూర్చి తొలుత గురునందనునకుం గీడు వొందకుండ వలయు నని ప్రార్థించి పదం
పడి నాకును సోదరులకును శుభం బయ్యెడు మని పలికి యస్త్రదేవతలకు నమ
స్కరించి యస్త్ర మస్త్రంబునన శమియించుఁ గావుత మని శివంబుఁ జింతించు
చుం బ్రయోగించిన నాదివ్యాస్త్రంబు కల్పాంతజ్వలనంబునుంబోలె నాభీలజ్వా
లామాలాకరాళం బై యుప్పరం బెల్లను దనమయంబుగా నిగిడి యశ్వత్థామా
స్త్రంబు గ్రమ్మఱింప నుత్సహించిన నది క్రమ్మఱక పెరిఁగి [1]సముద్ధామథామం
బగుటయు నయ్యస్త్రద్వితయంబునాటోపంబున. 62

మహాస్రగ్ధర. జలధుల్ ఘూర్ణిల్లె సుల్కాశతములు వడియెం జండభానుండు మాసెం
గులశైలంబుల్ వడం కెం గురిసె సురవడిన్ ఘోరపాషాణధారా
వలి నాకాశంబు ధాత్రీవలయముఁ దిరిగెన్ వజ్రనిర్ఘోష మెందుం
జెలఁగం జొచ్చెన్ జనం బచ్చెరువును భయమున్ జెంది నిశ్చేష్ట మయ్యెన్. 63

వ. ధర్మాత్ముం డగునారదుం డప్పుడు సాత్యవతేయునకు సన్ని హితుం డయ్యె నతం
డును భరతకులోద్వహుం డగునప్పారాశర్యుండును గూడి యిట్లు జగద్భయం
కరప్రక్రమోద్దాము లగునయ్యర్జునాశ్వత్థామల నుపశమింపం జేయుటకై
నడుమ నిలిచి యయ్యిరువురు నాకర్ణింప ని ట్లనిరి. 64

క. పలువురు మహాస్త్రవిత్తము, లలఘుభుజావీర్యశౌర్య లవనిఁ జనిరి వా
రలు దీనిఁ బ్రయోగించుట, గలిగెనె మానవులపై నకల్మషులారా. 65

వ. అనిన విని సవ్యసాచి దివ్యాస్త్రజ్వలాకలాపమధ్యంబున నిస్సంభ్రము లై యు
న్నసర్వధర్మరక్షణసర్వలోకహితాచరణపరిణతు లగునప్పరమమునులం గనుం
గొని తత్కాలోచితానుష్ఠానంబు నూహించి యమ్మహాత్ములతో ని ట్లనియె. 66

తే. అస్త్ర మస్త్రముతో శాంత మగుటఁ గోరి
సొలవ [2]కిట్లు ప్రయోగింపవలసెఁ గాని

---

1 యుద్ధామం బగుటయు. 2 కిట్లేను సేయంగవలసెఁ.

యొండుదలఁపునఁ గా దది యుడుపవలయు
నేని యుడిపెదఁ బరమమునీంద్రులార. 67

క. ఏను మదస్త్రం బుడుపఁ, గా నీపాపాత్ముఁ డస్త్రఘనదహనమునం
దా నేర్చు నందఱును మీ, మానసములఁ దలఁప వలయు మానేమంబుల్. 68

తే. అనుచుఁ జయ్యన యస్త్రవిద్యాప్రవీణ, మానసుం డగునరుఁ డయ్యహీనరూప
సాధనము నశ్రేమంబున సంహరించె, మెచ్చి యమ్మహామును లెదఁ బిచ్చలింప.

చ. తపమును బ్రహ్మచర్యమును దానము సత్యము గల్గునాసురా
ధిపతనయుండు దక్క సముదీర్ణముగా నిగిడించి యమ్మహో
గ్రపుమహితాస్త్ర మొండ్లకును రాదు మగుడ్వఁగ నట్టిభంగి భూ
మిపతుల కాదు దేవతలు మేకొనఁ జాలరు కౌరవేశ్వరా. 70

వ. బ్రహ్మశిరోనామకం బగునమ్మహాస్త్రంబు దలంచి బ్రహ్మతేజోమయం బగుటం
జేసి యిట్లు ప్రయోగించి వారింప శక్యంబు గాకుండు వారించిరేని వారించిన
వారిన తలద్రించు గురుభక్తియు వ్రతయుక్తియు నెక్కుడు గలుగుట నక్కొ
రవశ్రేష్ఠుండు నివారణపటిష్ఠుం డయ్యె నవ్విధంబునఁ గవ్వడి యాదుర్ని వార
సాధనంబు వారించుట నాలోకించి యమ్మునీశ్వరు లమ్మాహాత్మ్యం బూహించి
రశ్వత్థామనిజాస్త్రసంహారంబు నేయం జూచి యది శక్యంబు గాకుండుటయు
దీనమానసుం డగుచు మాననీయోపాయుం డగుసాత్యవతేయున కిట్లనియె.

తే. చంపెఁ గురువిభు నాకు లజ్జాకరముగ, భీముఁ డదియు నధర్మసంగ్రామవృత్తి
నంతఁ బోవక వచ్చి ప్రాణాపహార, మాచరింపఁగఁ బూని న న్నాక్రమించె. 72

చ. పరిభవజాతరోషమునఁ బ్రాణభయంబునఁ జేసి యిమ్మహా
శరము వివేకవర్జితవిచారుఁడ నై యిటు లేసితిఁ ముసీ
శ్వర యిది పాండుభూపసుతవర్గము[1]నంతటి నేర్చుఁ గాని యె
ప్పరుసున మాన దివ్విధము పాపమ యేనియు దాని కోర్చితిన్. 73

వ. అనిన విని యమ్మునిపతి యతనియాననంబునఁ జూడ్కి నిలిపి మీతండ్రి యిప్పాం
డవమధ్యమునకు వాత్సల్యంబున నీయస్త్రం బొసంగె నీయోధవరుండు నీకుఁ
గీడు దలంపఁడు భవదస్త్రం బుపశమించుటకు నైన నిజాస్త్రంబు ప్రయోగించె
మేము వలవ దన్న నుపసంహరించె ని ట్లస్త్రవిద్యావైదగ్ధ్యంబునసడిసన్నకవ్వడి
వధింప నీకు వశం బగునే నీయస్త్రం బితనియస్త్రంబుచేత నివారితం బయ్యెడు
నది య ట్లుండె విను మమ్మహాస్త్రంబు మనుష్యవిషయంబుగాఁ బ్రయోగించు
వానికి నశుభం బగు నొకనిచేతఁ బ్రయోగింపఁబడి యన్యునస్త్రం బుపశమించె
నేని యద్దేశంబునకుఁ బండ్రెండేం డ్లనావృష్టిదురితం బగుం గావునఁ బాండవు

1 నంతటి నేర్చుఁ.

లను నిన్నును నిద్దేశంబును రక్షించుటకుం జెప్పితి మెప్పాట నయిన దీని నుపసం హరింపనలయుఁ దపంబునకుఁ జొచ్చినవాఁడవు రోషంబునకుఁ దొలంగి సుఖవి గమ్ము ధర్మంబున జయంబుఁ గొన నొల్లనియిప్పార్థుండును బ్రీతుం డై చన వలయు భవదీయశిరోమణి యీతని కిమ్మట్లయిన నితండ కాఁడు పాండవు లంద అును నీ దగుజీవనంబు నపహరించినంతయ సంతసిల్లుదు రిది సమీచీనం బయిన సంధిప్రకారం బిట్లు సేయుట మే లసుటయు నుమ్మలికంబుతో నగ్గురునందనుండు పరాశరనందనున కిట్లనియె. 74

సీ. పాండునందనులకుఁ బ్రాఁతె రత్నంబులు కౌరవనాథుభండార మెల్లఁ
గైకొన్న వారు నాగభయంబుఁ దస్కరభయమును దానవభయము దేవ
భయమును బొరయవు బాధింప దాఁకలి తృష నిద్ర రోగంబు దీనికతన
నిట్టిరత్నము వీరి కీఁ జాలుదునె మునినాయక నీవచనం బలంఘ్యు
ఆ. మగుట దీని నీకు నర్పించితిని మన,స్త్రంబు పాండవేయరాగపాత్ర
గర్భములకు హానిఁ గావించి సంతృప్తిఁ, బొంది తాఁ బ్రశాంతిఁ బొందుఁగాత. 75

క. అన విని కృష్ణద్వైపా,యనుఁ డట్లులు నేయు మొంటి కాస పడకుమీ
యని పలుక నప్పలుకునం, గనియెను దనపలుకు తప్పుగా నతఁడు మదిన్. 76

వ. కని పాండవేయరాగపాత్రగర్భంబు లని తత్సంతానసంజాతగర్భంబుల నెల్లనుగ్ర డించినవాఁడనయితి నది పారాశర్యుండు పాండవేయభార్యాగర్భంబులన పేరు గొనుటగాఁ జేసి యొంటి కాస పడకుమీ యనియె దీని నెఱిఁగినవాఁడఁ గానేల యిది యనుమతిగా భావించి సకలగర్భవిధ్వంసనంబు గావించెదం గాక యని నిశ్చయించి యమ్మునీంద్రునితో నట్ల చేయువాఁడ నని పలికె నారలసంవాద ప్రకారంబు హృషీకేశుం డెఱింగి వీడు సంయమివరుమాట గీటునం బుచ్చి తన వలసినట్లు సేయువాఁ డయ్యె నిప్పాపాత్మునుపక్రమంబునకు నడ్డపడి చూచెదఁ గాకున్నఁ దుది నాచేయు తెఱం గున్నదియ కాదె యని వితర్కించె నప్పు డశ్వ త్థామచేతోవృత్తి సాత్యవతేయుం డెఱిఁగియుం గృష్ణుం డెఱుంగుటయు నతం డతనితో సల్లాపంబు సేయం దలంచుటయుఁ గనుంగొని యూర కుండె. 77

శ్రీకృష్ణుఁ డుత్తరగర్భంబు దగ్ధంబు గాకుండఁ జేయ నిశ్చయించుట.

క. వనజాతుఁడు ద్రౌణికి ని, ట్లనుఁ దునిమితి పాండుపౌత్ర లందఱఁ బాపం
బునఁ బోయితి గర్భంబులఁ, దునిమెద వం దొకటియైనఁ దొలఁగింపఁ దగున్.
క. ఏ నొక్కనిఁ బాండవసం,తానార్థము గాఁగ నిత్తు ధర్మముల మహా
దానంబులఁ గ్రతువుల జన,తానందితుఁ డగుచుఁ బెంపుఁ దలకొనువానిన్. 79
తే. అట్టిగర్భంబు నిలుపు తక్కిన్ని గర్భ
ములును భవదస్త్రమున దగ్ధములుగఁ జేయు

మనుడు సంరంభజృంభితుఁ డగుచు ద్రోణ
తనయుఁ డి ట్లను నమ్ముశాంతకునితోడ. 80

వ. పక్షపాతంబున నీ విట్లు పలికిన నే న ట్లేల చేయుదు మదస్త్రంబునకు లక్ష్యం బులుగా.గర్భంబు లొండు గలుగు లేకుండు నదియట్లుండె విరాటనందన యగు ను త్తరగర్భంబు రక్షించెద నని చూచె దప్పనికిఁ బూనితేనియు నాయస్త్రం బున నశేష్యం బదియును విధ్వంసంబు గావింతు నని పలికినఁ బద్మనాభుండు.81

క. అనఘుఁ డభిమన్యుతేజం, బనూన మై మాత్స్యపుత్రియం దున్నది నీ
తునుముట గలిగిననుం ద, త్తనయున కే నాయు విచ్చెదను దీర్ఘముగన్. 82

క అనిన విని నగుచుఁ గుంభజ,తనయుం డి ట్లనియె న స్త్రదగ్ధుని బ్రతికిం
చిన మేల కాదె నీవి,న్న నువు నెఱింగెదము కాక నరసఖ దీనన్. 83

వ. అని పలికి పరమాదరణీయు లగుసాత్యకితేయ దేపకీనందనులవాక్యంబు లాద రింపక పాండవసంతానసకలగర్భవిషయంబుగా నస్త్రప్రమోచనంబు నేసిన నుపలక్షించి వాసుదేవుం డతనితో ని ట్లనుఁ ద్రికాలవేది యగునొక్కబ్రాహ్మ ణుం డుపప్లావ్యంబునకు వచ్చి యు త్తరను జూచి నీపుణ్యంబునఁ బ్రాణంబులు పరిక్షీణంబు లైనపుత్రుండు జనియింపం గలవాఁ డది కారణంబుగా భవదీయ గర్భస్థునకుఁ బరిక్షీన్నామధేయం బగు నని పలికె నమ్మహాత్మునివచనం బన్యథంబు గానేరదు[1]భవత్కృత్యం బకృతసమంబ యబ్బాలకుండు పాండవవంశకరుండగు నని చెప్పి తనచిత్తంబున రోషం బావహిల్లుటయు బాలఘాతి వగునీకు నశ నంబు దుర్లభం బై సహాయరహితుండ వై దుర్గంధరక్తంబున నంగంబు దిగ్ధం బగుచుండ మూఁడువేలేండ్లు దిరుగుము నాచేత రక్షితుండై యక్కుమారుండు గృపాచార్యవలన ధనుర్వేదవిదుం డై సర్వశస్త్రాస్త్రంబులు వడసి బవుసంవ త్సరంబులు వసుధ బాలింపంగలవాఁడు వానికి జనమేజయుం డనుమహారాజు ప్రభవించి నీవు సూచుచుండ సుజ్జ్వలుం డై ప్రవర్తించు మదీయంబు లగుతప స్సత్యంబులమహనీయప్రభావంబులు సూడు మని యాడె నప్పుడు కృష్ణద్వై పాయనుండు గురునందనున కి ట్లనియె. 84

తే. బ్రాహ్మణుఁడ వయ్యు నిట్లు క్రూరతకు రోయ, కస్మదీయవాక్యంబుల నాదరంబు సేయ కీపాపకర్మంబు సేసినాఁడ, వచ్యుతుఁడు వల్కనట్టుల యగుము నీవు. 85

వ. అని యిట్లు శపియించి నీచకర్ముండ పో మ్మనిన విని యశ్వత్థామ యమ్మహాత్ముని యాననం బాలోకించి మునీంద్రా నీవు మనుజులలోన యుండువాఁడ వని ప్రతి శాపం బిచ్చి నీకడన యేను వర్తిల్లఁగలవాఁడ నీవును శౌరియు సత్యవాదు లగు దురుగాక యని తనశిరోమణి పాండవుల కిచ్చి తపోవనంబునకుం జనియెఁ బాండ వులును గృష్ణుండును నమ్మునీంద్రునకు నమస్కరించి వీడ్కొని యతిత్వరిత

1 భవత్కృతసమయం బబ్బాలకునిం బొంద దకండు పాండవ.

గతి నరుగుదెంచి. 86

క. అరదములు డిగ్గి వగలం, బరితాపముఁ బొందు చున్న పాంచాలిం గాం
చిరి తమచేతోవృత్తులఁ, గరుణము మగుడంగఁ బొడమఁ గౌరవనాథా. 87

వ. అట్లు గాంచి యక్కాంతచుట్టు నాసీను లై రప్పు డగ్రజుండు పనుపఁ బవన
తనయుం డమ్మణి యుద్దేవికి సమర్పించి. 88

భీమసేనుఁ డశ్వత్థామశిరోరత్నంబు ద్రౌపది కిచ్చుట.

క. పగతుపని సక్కనయ్యెఁ, బగ మానుము రాజధర్మవైశిష్ట్యము పెం
పుగ నాదరించి నీతా,ల్మి గదా భూపాలునుమ్మలికముం బాచున్. 89

చ. జనపతి పంపఁ గేశవుఁడు సంధికిఁ బోయెడునప్పు డీవు సె
ప్పినగరువంపురాజసపుఁజెట్టిదపుందగుమాట లెల్ల నె
మ్మనమున నెక్కొనఁ నిలుపుమా పగవం బని యేమి సంగరం
బునఁ బగవాఁ పేర్చి పొరివుచ్చక పువ్వులకోల సాఁతురే. 90

క. వినుము ధృతరాష్ట్రవంశం,బున మగపీఁచంబు నెల్లఁ బొలియించితిఁ గృ
ష్ణునికారుణ్యము జిష్ణుని, పెనుఁబ్రాపును గలుగ నేను విగతభయుఁడ నై. 91

ఉ. ద్రౌపతి దుస్ససేనురుధిరం బుర ముగ్రతఁ జీఱి వ్రచ్చి క్రీ
డావిధి వానియగ్రజుతొడల్ వడి నుగ్గుగఁ జేసి యార్చి యా
భూవరుమాళిఁ దన్నితి నృపుల్ గని సంతస మంద నింత హ
ర్షావసరంబు శోకసమయంబుగఁ జేయుట నీకు నర్హమే. 92

క. గురుతనయుఁ డగుటఁ బ్రాణము, హరియింపఁగఁ జొరక విజయుఁ డశ్వత్థామం
బరిభూతుఁ జేసి యాయుధ, పరిగ్రహముతోడ [1]లజ్జఁ బాయఁ జేసెన్. 93

వ. చూడామణి గోలుపోవుటం జేసి యాకుంభసంభవసంభవుకీర్తిశరీరంబు వడియె
ముఱికిఁబొంది యున్న దింతియ యిటువైరంబు [2]పేరు లేకుండఁ దీర్చుట యె
వ్వరికిం జను నేమియుం గీడాడఁ దెఱపి లేక ధర్మతనయుండు నిర్మలకీర్తికి భా
జనంబై యుల్లసిల్లెడు నూఱడిల్లుము. 94

తే. అనినఁ గొండొక తెలివొందునాననంబు,తోడ నుత్థిత యైనయాతోయజాక్షి
ప్రభలు పర్వంగ నొప్పునాపద్మరాగ,రత్న మఱిచేత నిడికొని రాజుఁ జూచి.95

వ. భీమసేను నుద్దేశించి 96

ఉ. నామన మూర దీనిఁ [3]గని నందముఁ బొందితి నింత సాలు నా
కీమహనీయరత్నము సహింపఁగ నర్హుఁ డితండ యంచు నా
భూమిపుచేతఁ బెట్టుటయు భూవర యాతఁడు ద్రౌణి గౌరవ
శ్రీమది భక్తిఁ బెంపఁగ ధరించె శిరంబున దానిఁ బ్రీతుఁ డై. 97

1 మణియుఁ. 2 వేఱులేకుండ. 3 గనినప్పుడె సంతస మయ్యెఁ జాలు నా.

వ. ఇవ్విధంబున. 98

తే. విలసితం బగునమ్మణి చెలువు మిగుల
[1]మాలియందు ధరించి యమ్మనుజనాథుఁ
డుదయరాగనితాంతసముజ్జ్వలేందు
బింబమునఁ బొల్చుపూర్వశైలంబు వోలె. 99

వ. ఇ ట్లెఱుంగునం బొండవాగ్రజుండు పాంచాలికిఁ బ్రియం బాచరించి తత్పృథ్వీ
కాంతలును సహదేవప్రముఖపురుషులును వినఁ బవనతనయుం డశ్వత్థామఁ
బొడఁగనుట మొద లై గురునందనుండు చూడామణి యిచ్చుట తుది యైన
వృత్తాంతం బంతయుఁ జెప్ప నాభూవల్లభుండు లోనుగా నెల్లవారును నపత్య
బాధకం బైనయాబ్రహ్మశిరంబుప్రభావం బూహించి కృష్ణునిప్రతివిధానంబు
గలుగుట నూఱడిల్లియు నెట్లగునో యనుశంక నుండి రత్తఱి ను త్తరకుం
దక్కఁ బొండవేయవంశవధూజనంబులకు గర్భంబులు లేక యుండె నయ్యస్త్రో
త్తమం బవ్వీరాటపుత్రియుదరంబున నున్న పిండంబు బాధితంబు సేయుట గనుం
గొని యప్పుండరీకాక్షుండు ద్రౌణితో సల్లాపంబు సేయునవసరంబున నయ్య
స్త్రశిఖాతవేదన లేకుండఁ దనచిత్తవృత్తిన యుడిపెంగాన నవ్విశేషం బయ్య
భిమన్యువల్లభయాదిగా నెవ్వరు నెఱుంగ రది య ట్లుండెఁ బుత్రులదెస వగ
దొఱఁగకున్న యాధర్మనందనుండు దేవకీనందనున కి ట్లనియె. 100

చ. బలమున శౌర్యసంపద నభంగపరాక్రములైన ద్రౌపదే
యుల నొకరుండ ముట్టికొని యుద్భటవిక్రమ ముల్లసిల్ల దు
ర్బలుల వధించుచాడ్పునఁ గృపాణకళాలలితంబు లొప్ప వి
చ్చలవిడిఁ ద్రుంచె నట్టె గురుసంభవుఁ డంతకు నెట్టు సాలెనో. 101

శా. ఉద్యోగస్ఫురితుం డజయ్యభుజవీర్యుం డిద్ధవిక్రాంతసం
పద్యోగప్రథితుండు శక్రసుతసంభావ్యక్రమోద్యద్ధను
ర్విద్యావైభవశాలి సంగరకళావిస్తారసంవేది ధృ
ష్టద్యుమ్నుం డతఁ డోర్వకున్కి యెటు లశ్వత్థామయుద్రేకమున్. 102

క. తక్కు.ను గలపాంచాలుర, నొక్కఁడ శిబిరంబు సొచ్చి యుక్కు దలిర్పం
బెక్కండ్రఁ దునిమెనఁటె యిది, యక్కజ మగు నేమికతన నధికుం డయ్యెన్.

వ. అనిన నమ్మహీకాంతునకు మురాంతకుం డి ట్లనియె. 104

ధర్మరాజునకుఁ గృష్ణుఁడు శివప్రభావంబు చెప్పుట.

చ. హరుఁ [3]బరమేశ్వరేశ్వరుఁ గృపాతిశయార్ద్రు నమేయమూర్తి శం
కరు నచలైకభక్తిరసగమ్యుని నవ్యయు నిందుమౌళిఁ ద
త్పరమతి నాశ్రయించి యనపాయబలోద్భటశౌర్యసంపదఁ

1 మూళి ధరియించి పొల్చె నమ్మను. 2 జాత. 3 బరమేశుఁనీశ్వరుఁగృపాతిశయాదరమూర్తిరుద్రుఁ.

గురుతనయుండు గాంచి యధికుం డగుటం బగదీర్చె నమ్మెయిన్. 105

చ. శివుఁడు ప్రసన్నుఁ డైన నఱ చేయునె యెవ్వరి కైన రాజపుం
గవ యమరత్వ మైన బలఘుస్మరు గెల్వఁగ నోపునట్టిద
ర్పవిభవ మైన నిచ్చుఁ బరిపంథు లనేకుల నొక్కఁరుండు బా
హువిలసనంబు ఘోరముగ నోర్వఁగఁ జాలుట యీగి చోద్య మే. 106

ఉ. తెల్లమి గాఁగ నేను శివదేవు నెఱుంగుదు భూతసంచయం
బెల్ల జనింప నిల్వఁగ లయింపఁగఁ జేయు నతండె యవ్విభుం
డుల్లమునం దలంప భువనోత్కరవిశ్వవిధానయుక్తి వ
ర్తిల్లుచు నుండు భక్తికి విధేయుఁ డమేయుఁడు కారవేశ్వరా. 107

వ. అమ్మహాదేవునిదివ్యలీలలు నెవ్వెద నాకర్ణింపుము. 108

సీ. భూతసంచయసృష్టి బుద్ధిఁ దలంచి యప్పరమేశ్వుఁ గానఁగ బ్రహ్మ యరిగి
[1]తనదుమనోవృత్తి దగ నెఱింగించిన నమ్మహాత్ముండు తదభిమతంబు
గావింపఁ బూని తపోవిభవం బేమిపనులకు నైనను బ్రథమసాధ
నం బని యూహించి యంబుసమ్మార్జితనిజమూర్తి యై తపోనిష్ఠ నుండె

తే. నావిరించియు నద్దేవదేవుకాక, [2]బహుసహస్రవర్షంబులు వార్చియుండి
నిజతపఃప్రభావంబున నిపుణచిత్తు, దక్షుఁ డనువాని సృజియించె ధరణినాథ. 109

వ. ఇట్లు సృజియించి యవ్విరించి యతని నాలోకించి ప్రజల సృజియింపు మని పంచిన
నతండు పెద్దవా రొండ్లు లేరై రేనియు సృజియించెద ననిన నప్పరమేష్ఠి
పరమేశ్వరుండు జలనిమగ్నుండై యున్నవాఁ డేను నిన్ను నియోగించెద నింక
సృజియించు పెద్ద లెవ్వరును లేరు సృజియింతువుగాక యనవుడు నమ్మహాత్ముండు
దేవాసురమనుష్యతిర్యగాత్మకభూతంబుల సృజియించిన నాఁకొని యవి దక్ష
ప్రజాపతి భక్షింపం గవిసిన. 110

ఆ. అతఁడు బ్రహ్మపాలి కతిరయంబునఁ బాఱి, భూతతతులు నన్నుఁ బొదువకుండ
నాఁగవలయు వాని కాహారములు గల్పితములు నేయవలయుఁ దగ మహాత్మ.

వ. అనిన విని యాజగత్కర్త యోషధులును ఫలమూలాదిభక్ష్యసంపదుపకా
రంబులుగా వృక్షలతాగుల్మంబులును గల్పించి యాభూతంబులకు వాని నాహా
రంబులుగా సమర్పించి మఱియును బలిష్ఠభూతంబులకు దుర్బలభూతంబులు
భక్ష్యం బగుం గాక యనియు నాదేశించె నంత నాభూతంబులు ప్రీతంబు లై
చని తత్ప్రకారంబున వృద్ధినొందీ సంతానరూపంబున సమృద్ధంబు లగుచు
నుండెఁ బెద్దకాలంబునకు బాలేందుధరుండు జలంబులు వెడలి వచ్చి భూతకోట్ల
నాలోకించి కోపించి నిజలింగంబుఁ బుచ్చి నేల నిడినం గని యానీరజాసనుండు
భవునిం బ్రశమనవాక్యంబుల ననునయించుచుఁ జేర నరిగి లింగంబు నిక్షేపచేసి
తనుటయు నద్దేవుండు. 112

---

1 తనమనోవృత్తంబు. 2 బహుసహస్రాబ్దముల కోర్చి భక్తినుండి.

క. భూతంబుల సృజియించుట, కై తోయములందు మునిఁగి యత్యుగ్రతపః
స్థితుఁడ నై వచ్చితి నొరు, చేత సృజన మగుట నిట్లు నేసితి దీనిన్. 113

వ. భూతంబుల సృజియించుటకుం గాక లింగంబు [1]దన కేల యని పలికి సంరంభ
విజృంభితుం డగుచు మాల్యవంతంబునకుఁ జని మహాతపంబు సేయుచుండ. 114

క. ఆసమయంబున లింగము, భాసురగతిఁ జూడ నొప్పె బ్రహ్మాదులకుం
జేసిరి పూజలు వారలు, వాసవముఖ్యామరాదివర్గముఁ దారున్. 115

వ. అంతం బెద్దకాలంబునకు. 116

క. సుర లోకమహాధ్వర మ్మా,చరింపఁగఁ దలంచి ద్రవ్యసంపద మిగులం
దొరకొల్పి భాగయోగ్యా,మరుల నిరూపించి యతిసమాహితమతులై. 117

వ. తొడంగి యనుష్ఠానప్రపంచప్రవర్తకు లగు చుండిరిగాని రుద్రునిమహానుభావం
బెఱుంగమిం జేసి యయ్యోగమూర్తికి భాగకల్పనం బొనర్పవైరి దాని నెఱింగి.

రుద్రుఁడు దేవతలు సేయుయజ్ఞంబు నేయఁట.

సీ. అతులతపోమయం బయి యద్భుతావహం బయిన దైర్ఘ్యంబున నతిశయిల్లి
బాలార్కసన్నిభప్రభఁ దేజరిల్లెడునట్లుగా నొక్కశరాసనంబు
సృజియించి దానికి శింజినీప్రముఖంబు లగునంగకములు యజ్ఞాంగకల్పి
తములు గావించి యుద్దామకోపానలజ్వాలలు సాకారలీల నిగుడఁ
ఆ. గేలియం దమర్చి కృత్తివాసుఁడు సుర,శ్రేణి క్రతువు నియతిఁ జేయునెడకు
నరుగుదెంచె సత్వరాభీల హేలావి,కాసభాసి యగుచుఁ గౌరవేంద్ర. 119

మ. ధరణీచక్రము దిర్దిరం దిరిగెఁ బాతాళంబు ఘూర్ణిల్లె భూ
ధరముల్ పెల్లగిలెన్ దిశావలయ ముత్కంపంబు నొందెన్ దివా
కరచంద్రాగ్నులదీప్తి మాసె సురలోకం బాకులం బయ్యె న
ప్పరమేశుం డటు తా మరుత్కృతుపరిభ్రంశార్థి యై వచ్చినన్ 120

చ. అనిమిషసంఘమెల్లను భయంబునఁ జేష్టలు దక్కి యధ్వరం
బు నడప నేర్పు లేది కుపభూవర చిత్రగతప్రకార మ
య్యె నడరి యేసె నాక్రతువు నీశుఁడు డెందము గాఁడఁ బాటి పో
యె నది మృగంబుచందము వహించి హుతాశనసంయుతంబుగన్. 121

వ. ఇవ్విధంబున యజ్ఞం [2]బపక్రాంతం బగుటయు నిర్జరులు [3]నిశ్చేతను లై రందు
సవిత్రనిబాహువులును బూషునిదంతంబులును భగునిలోచనంబులును త్రిలో
చనుండు గోదండాగ్రంబునఁ దునియను డొల్లను బగులను బొడిచె నప్పుడు
దలరి దివిజులు యజ్ఞాంగంబులతోడం గూడఁ బలుగడలం బాఱిం దొడంగిన.

క. ఆదేవుఁడు వారందఱు, నేదిక్కులఁ బోవ కుండ నెయిది భయం బా
పాదించుచు నలి నాఁగెం, గోదండమునారి సాఁచి గుమురులు గొనఁగన్. 123

---

1 దక్కిల. 2 ఱు ప్రకాంతం. 3 నిశ్చేష్టితులై రందు.

తే. ఏయ నొల్లక యమరుల నివ్విధమునఁ
బొదివికొని యీశ్వరుఁడు దూల పుచ్చ వార
లొక్కమొగి వింటిగొనయంబు పెక్కుదునియ
లయ్యెడుమ యనవుడు నది యట్ల యయ్యె. 124

వ. ఆలోన. 125

క. సుర లాక్రతువుం దారును, శరణం బనుపలుకుతోడఁ జరణానతు లై
కరుణకుఁ బాత్రము లగుటయు, శరణాగతవత్సలుఁడుఁ బ్రసన్నతఁ బొందెన్. 126

వ. ఇట్లు ప్రసన్నుం డై. 127

తే. ఆత్మకోపంబు పుచ్చి జలాశయమున, వైచి బాలేందుధరుఁడు దేవతల నాద
రమున వీక్షించె నమ్మహోగ్రంపురోష, మనలరూప మై యిగిరించె నజ్జలముల.

వ. ఇత్తెఱంగునఁ గృపాయత్తచిత్తుం డై సర్వేశ్వరేశ్వరుండు సవితృనకుఁ బూషనకు భగునకుఁ గరంబులును దంతంబులును నయనంబులును నొసంగి యజ్ఞం బెప్పటియట్ల ప్రవర్తిల్ల ననుగ్రహార్ద్రభావంబునం బనిచిన. 129

క. అమరులు భక్తిం గ్రతుభా,గము నప్పరమేశ్వరునకుఁ గల్పించి రతం
డు మనంబున ప్రీతుం డై, సమాహితుం డయ్యె జగము సంతోషించెన్. 130

వ. అట్టివి యద్దేవదేవునిదివ్యలీల లతండు కోపించిన భువనంబు లస్వాస్థ్యంబును బ్రసన్నుండైన సుఖత్వంబును గను నాభూతనాథుండు గురుసుతునకు సన్నిహితుండయ్యెఁ గావున నయోధ్యవరుం డొక్కరుండ శిబిరంబు ప్రవేశించి యిత్తెఱంగుపరాక్రమం బాచరించెఁ గాని యివ్విశేషం బారథికవరునిశక్తి నైనది గా దది చిత్తంబున నిడం బనిలేదు భీష్మద్రోణకర్ణశల్యాదు లైనమహావీరులం బోరఁ బరిమార్ప దొరకొనుటకును దర్పదుర్దము లైనధృతరాష్ట్రనందనాగ్రేసరు లైన దుశ్శాసనదుర్యోధనులఁ జలంబు నెరయ వక్షోరక్తపానంబున నూరుభంజనంబునం బరిమార్చుటం జేసి ప్రతిజ్ఞాపూరణాచరణశోభనంబు నొంద సంభావించుటకును గారణం బైనభవదీయదైవమానుషయోగంబునకుఁ బరమానందంబు నొందు మని యిట్లు గోవిందుఁడు ధర్మనందనునకు నాశ్వాసం బొనరించె నని జనమేజయునకు వైశంపాయనుండు సెప్పుటయు. 131

స్రగ్ధర. సాయంప్రాతర్ధృతప్రజ్వలితహుతవహాసైరనిర్ధూతజాడ్య
స్థాయచ్ఛేతఃప్రసాదప్రసృమరవిమలప్రౌఢబోధానుమోదీ
మాయావ్యాపారదూరా మఖతతిహృతినిర్మాణసంపాద్యమానా
శ్రేయోరాజ్ఞిలోకాశ్రితజనదురితక్షేపలీలావిలాసా. 132

క. సురనికరానందకరా, సురారికాంతావిలాసశోభాహరా
కరుణాసక్తమనస్కా-, సరిద్వరాబర్హిబర్హచారుశిరస్కా-. 133

---

1 దాస్పదవిమలతర...వ్యాపారదూరా.

మా లిని.—

అకలుషహృదయాభివ్యక్తసరోపయుక్తా
సకలనిగమవేద్యా స్వాస్థ్యవిద్యోపపాద్యా
ప్రకృతివికృతిభావప్రాప్త సాంఖ్యప్రదీప్తా
సుకృతమయవిలాసా సుస్థిరానందభాసా. 134

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున సౌప్తికపర్వంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి సౌప్తికపర్వము
స మా ప్త ము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

స్త్రీపర్వము, ప్రథమాశ్వాసము.



సాంగత్యవిధాయివి
కాసోల్లాసితకటాక్ష కరుణామయమూ
ర్తి సారబోధభరిత
వ్యాసాదిమనోనివాస హరిహరనాథా. 1

క. దేవా జనమేజయజగ,తీవరుఁడు గుతూహలము మదిఁ మొలతేరం
గా వైశంపాయనవద, నావేశితదృగ్విలాసుఁ డై యిట్లనియెన్. 2

వ. తనసుతుండును సైన్యంబును బొండుసుతులచేత నట్లగుట సంజయువలన విని
ధృతరాష్ట్రుం డెబ్బంగి వర్తించె నశ్వత్థామకృపకృతవర్మ లారాత్రి తమచేసిన
పరాక్రమంబు తెఱంగు దుర్యోధనున కెఱిఁగించి పోయి రని వింటిఁ బదంపడి
కరినగరంబుదెస కరిగి మగిడి రనియు నాకర్ణించితి వార లట యెప్పులనికిం జని
రేల మగిడి రశ్వత్థామ కృష్ణద్వైపాయనాశ్రమంబునకుం బోవం దక్కినయిరు
వురు నెక్కడ వోయి రవ్విధంబున విజయంబు నొందినధర్మనందనుం డేమి
యాచరించె నంతయుం బరిపాటిం దేటపడం జెప్పుమనిన నమ్మునివరుం డిట్లనియె.

తరల. ధరణినాయక యట్లు పుత్రశతంబు వైరికులంబుచే
నిరవశేషత నొందుటఁ మహనీయగౌరవహీనతం
బొరసి కొమ్ములు దున్న మ్రోడ్పడుభూరుహంబును బోలె ని
ర్భరవిపద్వికలాత్ముఁ డై ధృతరాష్ట్రుఁ డుల్లము వెమ్మఁగన్. 4

వ. చింతాభరంబున నూరక యున్నం జూచి సంజయుం డతని కిట్లనియె. 5

ఆ. నీకు నితరులట్ల శోకింపఁ దగునె యొ,వ్వరిఁ దలంచి యింక వనరువాఁడ
వీవు శోకమునకు నెయ్యది తుది యిఁక, వలవ దుడుగు వినుము వసుమతీశ. 6

వ పదునెనిమిదియక్షౌహిణులు సమసెఁ బితామహాపితృభ్రాతృపుత్రపౌత్రసఖ
సుహృత్సహాయులుం దెగి రందు వగపునకుం బని గానివారలు గలరే యేది

కొలందిగా వగచె దందఱకు నగ్ని కార్యంబు నిర్వర్తింపను దగినవారలకుం
దిలోదకప్రదానంబులు సేయను వలయుఁ బొలిగలనికి వేఁచేయు మనుటయు.

క. విపులార్తి గూరి మనుజా,ధిప యాభూవల్లభుండు ధృతి లేమిం జం
డపవనపతితం బగుపా,దపంబుచందంబు దోఁప ధరణిం బడియెన్. 8

వ. పడి యుండి తల దోర్చికొనుచు ని ట్లనియె. 9

వసంతతిలకావృత్తము. హాపుత్రవర్గ మిటు లాఱడిఁ బోవ దీప్త
వ్యాపార మేది మది వందుచు దీనవృత్తిం
బ్రాపించి యన్యులకృపం బరికింప నిం కే
నోపఁ భవం బెడలి యుండఁగ జీవితోడన్. 10

క. ఎఱకలు విఱిగినగరుడుని,లెఱుఁగునఁ దేజంబు నెడినదినకరుగతి నం
దఱు బంధులు దెగి విభవం, బటఁ వెలువెలఁబోఁయు చునికి యది బ్రదుకగునే.

సీ. సంధికిఁ గృష్ణుండు సనుదెంచి పెక్కు-భంగులఁ జెప్ప భీష్ముండు గుంభజుండు
నట్లు హితార్థ లై యంతలంతలు మాట లాడిరి జామదగ్న్యుఁ డు లైన
మునివరు లవ్విధంబున నొ త్తి చెప్పి రాబుద్ధులన్నియును దుర్బుద్ధి నగుటఁ
బాటింప నైతి లోభమునఁ బాండునృపాలుపాలు తత్సుతులకుఁ బంచి [1]యీని

తే. నాకతంబునఁ బొలిసిరి నందనులును
జెలులుఁ జుట్టంబులును సహాయులును ధైర్య
మెట్లు కలుగు వైదికముల కెట్లు మనసు
గొలుపుఁ బ్రాణంబుతో నెట్లు నిలువ వచ్చు. 12

క. నాకీడు దలఁప నేరక, [2]శ్రీకి నెడపి పాడి యింతసేయక పుత్రా
నీకసుహృద్బాంధవులం, బోకార్చితి బ్రదుకు టింకఁ బొసఁగునె చెపుమా. 13

వ. దైవంబు దుఃఖభాజనత్వం బొనర్చుటం బూర్వజన్మాచరితం బైనసుకృతంబు
లేమి గాన నయ్యెడు వయఃపరిణామంబునఁ బంచభూతక్షయంబును దుర్వినయ
పరిపాకంబున సకలబంధునాశంబును సమయసంప్రాప్తంబు లయ్యె నింక బ్రహ్మ
పదప్రాప్తియ తగునదియై యున్నది యది యాచరించుట సంశితవ్రతపరాయణు
లైనపాండుసుతులు చూతురు గాక యనిన విని యజ్జనపతిశోకంబు శాంతంబు
సేయుటకు సంజయుం డి ట్లనియె. 14

క. శ్రుతులును శాస్త్రములు బహు, శ్రుతులపలన వింటి శాంతి చొప్పడ వలదే
మృతికి నృపు లడలుదురె ధీ,యుతు లీవిధమునకు రోయ కుండుదురె నృపా.

వ. తొల్లి సృంజయుండు పుత్రశోకార్తుం డైన నమరమునిసత్తముం డగునారదుం
డుపన్యసించినయితివాసం బభిమన్యుమరణశోకసంతప్తుం డైనధర్మతనయునకుం

---

1 యీన. 2 శ్రీకి నడపి పాడి; శ్రీకై తగుపాడి.

బరాశరతనయుండు సెప్పినచొప్పునన యేనును జెప్ప నాకర్ణించితి గాదె యట్లు
ను గాక సుహృజ్జనంబు లుపదేశించినమాటలు విన నైతి నని నీవ చెప్పె దుష్ప
లింపం బని యేమి నీకును నీకొడుకునకు మంత్రులు దుశ్శాసనుండును గర్ణుం
డును శకునియు నటె యేమి సెప్పఁ గల దవధరింపుము. 16

ఆ. కొఱత నుఱుకుఁగాని కొడుకెన్నఁడును గార్య,తంత్రమునకుఁజొరఁడుదానినీవు
మాన్పనొల్ల వతనిమగఁటిమియును లావు, నచ్చి లోభ మెదఁ బెనంగొనంగ.

క. ఆర్యులు దఱితోఁ దగియెడు, కార్య మనుష్ఠింతు రట్లు గా కప్పని మా
త్సర్యమునఁ దిగిచి పట్టి య,నార్యులు దుడిఁ దూర వగతు రాపద లైనన్. 18

ఆ. జున్ను డెప్పరంపుఁజో ట్లైనచఱి నున్నఁ, జూచి విఱుగఁబడుటఁ జూడ కాత్మ
దీపుఁ గోరి యుఱుకుతిండికాఁడును బోలె, నయితి వగచు టింక నసుచితంబు.

క. వగచినఁ బోయినకార్యము, మగుడునె వగవంగ లోకమాన్యుం డగునే
వగ పుణ్యగతికి మూలమె, వగ పెల్లవిధముల నుడుగవలయు నరేంద్రా. 20

మత్తకోకిల. తాన చుట్టుఁ దగిల్చి యగ్ని యుదగ్రతం దరికొన్నఁ దా
పానుభూతికి నోర్వఁ జాలక యప్రయోజనవాక్యసం
తానశోషితవక్త్రుఁ డై యతిదైన్య మొందెడువానియ
ట్లైనదీవిలాప మస్యుల [1]కాడఁ బట్టగు భూవరా. 21

ఆ. నీవుఁ గొడుకుఁ బలుకునిష్ఠురవచనంబు, లనుసమీరగతుల నతిశయిల్లు
పార్థరోషవహ్ని పాల్పడి రధిప నీ,వార లెల్ల నింక వగవఁ దగునె. 22

వ. అని యనేకభంగులం బలికిన సంజయుపలుకులకుం జెవియొడ్డి ధైర్యంబు చిక్కఁ
బట్టి యంకిలి దేటినయవ్విభు నాలోకించి యేల నేలం బడి పొరలెదు లెమ్మని
పలికి విదురుం డిట్లనియె. 23

విదురుఁడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు చేయుట.

క. పెరుగుట స్రగ్గఁగ [2]రుచులం, బొరయుట యరుచంబు గాఁగఁ బుట్టుట సావం
బెరయుట పాయఁ బదార్థో, త్కరములనైజ మది యెట్లు దప్పింప నగున్. 24

సీ. బిరుదుల నైనను బిఱికివాండ్రను నైనఁ జంపుచోఁ గడపఁడు జముఁడు నేర్పు
లావును మర్త్యునిచావు మాన్పఁగ లేవు రణ మొనర్చినఁ గాని రాదె మరణ
మెయ్యది యవధి యిందెల్లవారును దెగు వార కాకది గడవంగ నశ్వము
గా దింత యుమ్మలికం బేల యట్లునుఁ గాక నీసుతులు సంగ్రామకేళి

తే. సలిపి యింద్రుని కతిథు లై చనిరి యజ్ఞ, దానవిద్యాతపోలబ్ధమాననీయ
గతులు సమరానివర్తనమృతులయరుగు, నట్టిగతులకుఁ బాటిగావండ్రు బుధులు.

వ. కావున వారికి వగవంబని లేదదియట్లుండె సంసారంబునమాతృపితృసోదరదార
పుత్రసహస్రంబు లనుభవగోచరంబు లయ్యె నం దెవ్వరికివగ చెదఁగని పెండియు.

1 కాటప ట్టగు. 2 చవులం. 3 యెట్లుంటేని.

తే. యీవనంబును రూపంబు జీవితంబు, ద్రవ్యసంచయములు ననిత్యములు గావె
పీనిహానికి వగ పవివేక మగుటఁ, బండితులు వగఁ గూరరు పౌరవేంద్ర. 27

వ. పాండిత్యసంపన్నుండ వగునీవు బంధుజీవహానికి వగవం దగునె వగవ కూర
కునికి మే లాకర్ణింపుము. 28

ఇంద్రవజ్ర. చింతాపరత్వంబునఁ జెందు దుగ్ధా
క్రాంతత్వ ముర్వీశ్వర కానఁ గీడుం
[1]జింతింపఁ డార్యాత్ముఁ డచింతనుం డై
యంతగపరితాపము నార్పఁ జాలున్. 29

క. ప్రియవస్తు వెడలుటయు న,ప్రియంబు వాటిల్లుటయుఁ బరిజ్ఞానవిని
శ్చయహీను లైనయల్పా,శయులకు దుగ్ధంబుఁ జేయు జగతీనాథా. 30

వ. పండితుల నవి గలంపం జాల వనిన విని ధృతరాష్ట్రుం డతనిదిక్కు మొగంబు
గాఁగఁ గూర్చుండి నీసుభాషితంబులకతంబున శోకంబు డిందు పడియెఁ బండి
తులు ప్రియాప్రియవస్తువియోగసంయోగంబులవలన జనించుమానసదుగ్ధం
బుల నేమిటఁ జేసి పారయ కుండుదు రది నెప్పు మనుటయు నమ్మనుజపతి కతం
డి ట్లనియె. 31

క. ఈలోకము నిస్సారం, బాలోకింపంగ ననఁటియట్టుల యని తా
లోలతఁ బొందనిపురుషుం, డేలా నెవ్వగలఁ జెందనిచ్చు మనంబున్. 32

తే. అరయవచ్చినఁ దనమేను నెరవ తనకు, నొండురూపులు దక్కక యునికి యరుదె
యనుతలంపు ద్రువంబుగ నలవరించి, బుధజనంబులు శోకంబుఁ బొరయ రధిప.

సీ. ఒకయింటనుండి వేఱొకయింటి కరిగిన విధమును వస్త్రంబు విడిచి యొండు
వస్త్రంబు గట్టినపడువును నైయుండు నొడలు దొఱంగి యొండొక్కయొడలు
గైకొంట నృప విను కడవకు సారెపై నమర మృత్తిక యిడునపుడు విరియు
టయు వెరవానఁ బట్టఁగ రాక చెడుటయు వానియెత్తెడునెడ వ్రయ్యుటయును

తే. నెత్తి యొకచోట డించిన నెడలుటయును
నెండి యవియుటయును నావ మిడినఁ బగిలి
పోవుటయు వాడుజనులచేఁ బొలియుటయును
గలుగుగతి మేని కెట్లును గలుగుఁ జేటు. 34

వ. అది యె ట్లంటేని గర్భాధానవేళయందును బిండావస్థయందును ప్రసూతిమా
త్రంబున బాల్యంబునను యౌవనంబునం బ్రౌఢత్వసమయంబునను వార్ధకంబు
నం గర్మానురూపం బగునాశ్రయంబు శరీరంబునకు సంప్రాప్తంబగు నిదికొఱంది యని
యెఱుంగ రా దట్లగుటం దమతమసుకృతదుష్కృతంబుల తెరువులఁ బోయిన నీ
తనయాదులవలనివగలం బొగులఁ బ్రయోజనంబు లేదు ప్రాజ్ఞులు వివేకంబునసం

1 జింతింప కార్యుండు విచింతనుం డై.

సారంబు దుఃఖబహుళం బని యెఱింగి తద్రూపగహనంబు గడచి శాశ్వత సుఖంబుఁ బడయుదు రనిన విని యాంబికేయుండు సంసారదుఃఖబహుళతయును దద్దహనత్వంబును నెఱింగింపు మనుటయు నవ్విభునకు విదురుం డిట్లనియె. 35

తే. కలసి శుక్లశోణితములు కరుడుగట్టి, విను మమేధ్యమధ్యమునఁ బ్రవృద్ధిఁబొంది
కాలవశత నప్పిండ మంగంబు లెల్లఁ, గలిగి శిశు వయి మారుతగతి యెలర్ప.36

క. వెడలునెడ గాఢపీడం, బడి సుడివడి యోని నొత్తువడి యొకభంగిఁ
వెడలఁగ గ్రహభూతము ల,ప్పుడు దొడఁగి యనేకదురితములు గల్పించున్. 37

వ. ఇట్లు జనియించి మనుజుండు. 38

క. బాలత్వంబున నవివే,కాలోలత శుచియు నశుచి యైనదియు సమం
బై లీల జుగుప్సితవిధి, శీలత నొందంగ దుర్విచేష్టలఁ దిరుగున్. 39

క. యౌవనమున విషయపర,త్వావేశము దుఃఖకారియై యలఁపఁగ నా
నావిధదుర్వినయములకుఁ, దావల మై మెలఁగు నిందితప్రక్రియలన్. 40

మత్తకోకిల. నృద్ధుఁ డైనతఱిఁ బలంబును వీఁకయుం దఱుగంగ దు
ర్బుద్ధి వాటిల మ్రగ్గి యింద్రియముల్ విశేషతఁ బొంద దో
షోద్ధతిఁ రుజ లుద్భవింపఁగ నొండురూ పగుపాశసం
బద్ధుఁ జేసి జముండు దివ్వఁగఁ బాయు నబ్భవముం దుదిన్. 41

వ. కావున సంసారంబు దుఃఖబహుళం బగుట విస్పష్టం బది యట్లుండె లోభక్రోధ మదోన్మత్తు లై దుర్మతు లింద రమింతు రిందలిసుఖలేశంబున కై యెండో రుఁ జెఱుపను జంపను జొచ్చి ధర్మపథంబు దప్పి యమకింకరులచేతం బడుదు రిత్తెఱంగు బుధులపలనఁ దెలియ విని విమలస్వాంతులు సన్మార్గంబున వర్తిల్లి నిత్యానందస్వరూపు లగుదురు దీనిగహనత్వంబు పెద్దలచేత వినఁ దెఱంగు సెప్పెద నాకర్ణింపు. 42

విదురుఁడు ధృతరాష్ట్రునకు సంసారగహనఁబు తెఱుం గెఱింగించుట.

తరువోజ. అతిదుర్గ మగునరణ్యప్రదేశమున [1]నవనీసురుం డొకఁ డరుగుచునుండ
మితిలేనిఘోరంపుమృగములు శరభమృగపతిప్రముఖముల్ మిక్కిలిభయము
మతి గావహించుచు మార్గంబునందు మల్లడిగొనుడు నున్మార్గయానమున
ధృతి దూలఁ జన నవి తిరిగె [2]వెన్వెనుకఁ దెక్కలికాఁడు దోఁ తెంచి రాతనికి.43

వ. అట్టియెడ. 44

తోటకము. గగుపాటుఁగ మేను ప్రకంపమునం
బొరిఁ దొట్రు వడం బదముల్ దొలఁగం
జొర నెచ్చోటు లేమి నసువ్యయభీ
భర మొందినఁ జేడ్పడుభావముతోన్. 45

---

1 నవనీశ యొకనరుఁ డరుగఁ. 2 వెన్వెంటఁ దెక్కలికాండ్రుఁ దోఁ తెంచి.

తే. దెసలు గలయంగఁ జూచుచు దిక్కు దనకు
నెవ్వరును లేమి వెగడందు నెంతదవ్వు
సనిన నడవికిఁ గడ లేమియును మృగవ్ర
జంబు పొదువుటయును గొందలంబు సేయు. 46

వ. అప్పు డాభీషణారణ్యంబున నేదిక్కు సూచినను దఱుచుగా నొడ్డినయురులు దోఁచె ఘోరాకార యగునొక్కయువిద యతనిం గౌఁగిలించుకొనియెఁ బం చశిరంబులును నగనిభంబులు నగునాగంబు లనేకంబు లవ్వనంబునం గ్రందు కొనం దిరుగుచుండెఁ దత్ప్రదేశంబున నొక్కయుదపానంబు వల్లీవితానంబు చేత సంవృతం బై మీఁదఁ దృణంబులు వరఁగి నిగూఢం బై యున్న నప్పురు షుం డానూతం బడి యొక్కబలుదీఁగం దవిలి తలక్రిందై వ్రేలుచుఁ గొమ్మ నున్న పనసపంటిచందంబున నుండె న ట్లయ్యవస్థ నొందియు నక్కూపంబులో నొక్క భీమభుజంగంబు నాలుకలు గ్రోయ నాఱుదలలును బండ్రెండు కాళ్లును గృష్ణశబలవర్ణంబును గలమహాగజం బానూతిదరి నున్న తరువు జేరం జనుదేర నందు శాఖోపశాఖల నానావర్ణంబు లగుమధుకరంబులు మధుసంచయనం బాచరించి వ ర్తింప సితాసితంబు లగుమూషికంబు లమ్మహీసుహంబుమూలంబు నఱుకుచుండ. 47

ఉత్సాహవృత్తము. ధరణినాథ వినుము మధువుధార లెల్లప్రొద్దునుం
దొరుఁగుచుండ నతఁడు వాని దోహలమున నానుచుం
బొరయఁ డెప్పుఁ దృప్తి [1]వగలప్రోక యైనయట్టిదు
స్తరపుటున్కి కొల్లఁ బాటుఁ దన్కఁ డించుకేనియున్. 48

వ. ఇట్లున్న యతనికి నాబహువ్యాళంబులం దెక్కలికాఱులయురులవలనను నయ్య గ్రకామినీకారణంబుననును బంచశిరస్కంబు లగుసామజంబుల సందడి నాకూ పంబులో నున్న యద్దారుణదర్వీకరంబుకతంబునను నూతిదరిం జరించునగ్గజంబు ఘోరత్వంబునం జేసియు మూషికంబులతరుఖనహేతుభావంబుననును నాచంచల చంచరీకంబులకారించుటనుం జేతోవృత్తంబు వికలతాయత్తం బై యుండ నతండు జీవితాశయు విడువం డనిన విని విదురునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె.

క. మనమునఁ గృప వుట్టెడు న, ట్లనయముఁ గీ డైనయునికి కాతం డెమ్మే
గనియెను విడుమర దాని, విన వలతుం జెప్పవే వివేకనికూఢా. 50

కవిరాజవిరాజితము. అనవుడు నిట్లను నన్నరపాలున కాతఁడు మోక్షము నర్థి జగ
జ్జనులకుఁ బెట్టుట సన్మతిఁ గోరి విశారదు లాదరసంభృతు లై
యనఘ సుపుస్తర మైనభవంబున కచ్చుగునీయితిహాసము బో
ధనమహనీయవిధంబునఁ జెప్పి రుదాత్తగుణాశ్రయతామహితా. 51

వ. కావున నేతత్స్వరూపం బభివ్యక్తంబుగా వివరింప వలసి యుండు వినుము

1 గీడు ప్రోక.

చెప్పెద నాదుర్గంబు సంసారగహనంబు వాలుమృగంబులుఁ దెక్కలికా ఱురులు రోగంబులు కామిని జర పంచశిరస్కంబు లగుగజంబు లింద్రియప్రపంచంబు లాకూపంబున నున్న నాగం బంతకుండు తీఁగ జీవితాశ కూపంబునుపాంతంబున నున్న యనీరుహం బాయువు దానిదెస నడచుసామజంబు సంవత్సరంబు తదీయశిరంబు లాఱును ఋతువులు తత్పాదంబులు పండ్రెండు మాసంబులు తరుమూలంబు నఱుకునెలుక లహోరాత్రంబులు మధుకరంబులు కామంబులు మధుధారలు కామరసంబులు మధుసంచయనం బాయువు వానిపలన మానవు లాసక్తు లగుదు రిట్టిసంసారచక్రంబు పరివర్తనంబు బుధు లెఱుంగుదురు వారు దీనిపాశంబులు ద్రెంపఁజాలుదు రనిన విని యాంబికేయుండు విదురున కిట్లనియె. 52

క. హిత ముపదేశించితి వీ, వతినిర్మలచిత్తవృత్తి వగుట సుజనసం
స్తుతగుణ యింకను జెప్పుము, ధృతికారకవచనపద్ధతిఁ విశదముగన్. 53

వ. అనుటయు విదురుం డవ్విభున కిట్లనియె. 54

కవిరాజవిరాజితము. అనయము లోలతమైవిషయప్రచయంబనుదుస్తరపంకమునఁ
మునుఁగుచుఁ దేలుచు నుండఁగఁ గాలము ముట్టి రుజఁ జర నెవ్వగ పై
కొన దొరకొల్పి క్రమంబున నంగము క్రొవ్వును జెల్వును బాపి ప్రయో
జనరహితంబుగఁ జేసి యపాత్రపుఁజా వొనరించుఁ గురుప్రవరా. 55

వ. అని మఱియును. 56

క. తేరు శరీరము దానికి, సారథి సత్త్వంబు తురగచయ మింద్రియముల్
దారుణతరుబుద్ధివ్యా,[1]పారము లొనరంగ గనపపగ్గము లధిపా. 57

క. నరవర యేర్పడ వినుమ,త్తురగంబులపటురయంబుతో [2]ననుసరతం
దిరుగుపురుషుండు సంసృతిఁ, బరువడి భ్రమియించు నవశభావవ్యాప్తిన్. 58

క. వానిఁ దమయిచ్ఛ నెందుం, బోనీ కుండంగ నాఁగుపురుషుఁడు సంసా
రానేకదుఃఖభాజన, తానిరసనమునకు నేర్చు ధరణీనాథా. 59

క. యమునియధీనం బిది దుఃఖముల ననేకములఁ జేయఁగా నోపు నృపో
త్తమ యీరథ మది యడఁతురు, విమలవివేకౌషధమున వినుమార్యజనుల్.

వ. ఆపగ్గంబులు శీలం బనువెరవుతో బలవరించి తద్రథవేగంబొర్యు లుడుపుదురు వారలు జననమరణాదులవలనిభయంబు నుజ్జగించి పరమసుఖంబు నొందుదు రింతయు నెఱింగి శాంతి నొంది పుత్రాదిజ్ఞాతులకు నార్ద్వదైహికంబులు సేయించి సుఖివి గమ్మనిన వినియమ్మాట లన్నియుం బోవిడిచి తుదిం జెవి సూడినట్టి దయినఁ బుత్రపరలోకక్రియావిషయంబగుమాటకు శోకంబతిశయిల్ల మూర్ఛిల్లి నట్టిసమయంబునం గృష్ణద్వైపాయనముసీంద్రుఁ డయ్యెడకు విజయంచేసిన

1 పారంబులు దనరు జనుపగ్గ. 2 నను నటుతరం

విదురసంజయాదులు సంభ్రమంబున నెదురువచ్చి ప్రణతులై ధృతరాష్ట్రునకు
శిశిరజలసేచనలలితవ్యజనవీజనంబుల నాచరించిన నతండు సేదదేఱుటయు నతని
కమ్మహాత్మునిరాక యెఱింగించిన నమ్మహీపతి యతనికి దండనమస్కారంబు సేసి
గద్గదిక నెలుంగు రాలుఁడ ని ట్లనియె. 61

దోధకవృత్తము. మానుషజన్మము మాన్యవివేకా
మానసదుఃఖసమాజము నెల్లం
దాన ఘటించుచు దైన్యము దెచ్చుం
గాన భవం బిది గాల్పనె తండ్రీ. 62

మంజుభాషిణీవృత్తము. ధన మంతయుం బోలియ దారుణంబుగాఁ
దనయవ్రజంబు దెగ సైన్య మారఁగాఁ
దనబంధు లందఱు మృతంబుఁ బొంద నె
వ్వని నైన శోక మనువహిం గాల్పదే. 63

ఉపజాతివృత్తము. మునీంద్ర నిర్భాగ్యత ముట్టి చావుం
గా నేర దయ్యెం గడుగట్టిచిత్తం
బనూనమూర్ఛం దెగటాఱియుం దా
రా నేర్చె నిమ్మేనికిఁ గ్రమ్మఱంగన్. 64

కృష్ణద్వైపాయనముని ధృతరాష్ట్రునకు దుఃఖోపశమంబు సేయుట.

వ. ఇంక నేమి సేయువాఁడ నని పలికి యూర కున్న యన్నరనాథునకు మునినాథుం
డి ట్లనియె. 65

ఉత్సాహవృత్తము. నీవు ధర్మభంగి నెఱుఁగనేర్తు నీతికౌశలం
బావహిల్లు నీదుమనమునందుఁ గాన నేను శో
కావిలత్వ ముడుపఁ బూని యరుగుదెంచితిఁ సుతా
భావజనితదుఃఖవార్ధిపార మెద్దు పుత్రకా. 66

క. భూతము లనిత్యములు నీ, వీ తెలుపు [1]వెప్పుడును విం దహీనధృతిఁ నీ
చేతోగతి నలవఱుపుము, భూతానిత్యత్వ మదియ పుచ్చును వగలన్. 67

ఆ. అరయ జీవలోక మధ్రువ మన నను, నొడలిబ్రదుకుఁ జావుఁ గడవ దనఁగ
వినియు నెల్లఁ గనియు వీతవివేకతఁ, బుత్రమరణమునకుఁ బొగుల నగునె. 68

వ. అదియునుంగాక. 69

సీ. నీ వెఱుంగకయుండఁగా వచ్చెనే వైరబంధంబు కౌరవపాండవులకు
నీపుత్రకుండ దీనికిఁ గారణం బిది విధినిర్మితం బైనవిధము సువ్వె
కౌరవజాతిసంక్షయ మవశ్యంబుగాఁ గలయది యై చెల్లెఁ గాక క్రొత్త
యైనదియే బంధు లాజివిహారతత్పరత మై సద్గతిఁ బడసినారు

1 వెప్పుడును విడువహీనధృతి మెయిం, జేతోగతి.

ఆ. వారి కేల యింతవగవ నట్లును గాక, విమలబుద్ధి యైనవిదురుఁ డిట్టు
లగుట యెఱిఁగి బుద్ధి తగఁ జెప్పె నీకు జూ,దంబుసమయమునన దాని వినన.

[1]దోదకవృత్తము దేవకృతంబులు ధీరులకైన
భూవర మాన్పఁగఁ బోలునె యెట్లుం
గావున శోకము గాతీయ దల్గం
గా వలదే తుది గౌరవ మొప్పన్. 71

వ. దేవతలకుం గృత్యం బయినదానిఁ దత్ప్రతీత్యకుంబున వింటి నది నీకు మేలు గోరి చెప్పెద నాకర్ణింపు మే నశ్రమంబున నెం దయినఁ జరింతు నొక్కనాఁడు దేవసభకుం బోయితి నందుఁ బురందరప్రముఖబృందారకులను నారదాదిమునిబృందములనుం గాంచి సుఖగోష్ఠి నున్నసమయంబున భూదేవి యచ్చటికి వచ్చి యవ్విబుధులతో ని ట్లనియె. 72

క. మీరలు బ్రహ్మసభను మ,ద్భారము మాన్పుటకు నలిని బనిఁ బూనితి రె
క్కారణమునఁ దడసితి రొకో, యేరూపునఁ దలుఁగుదాన నేను భరంబున్. 73

వ. అనిన విని సర్వలోకనమస్కృతుం డగునారాయణుండు నవ్వుచు నవ్వేలంది కి ట్లనియె. 74

తే. వినుము ధృతరాష్ట్రు డనురాజు తనుజశతము
బడయు దుర్యోధనుం డనఁ బరఁగు పెద్ద
కొడుకు నీభార మంతయు నుడుపు నతఁడు
తడయ కయ్యెడు నది వగఁ దక్కు మబల. 75

వ. ఏ ట్లనిన. 76

క. వానిం జంపను గావం, బూని సకలరాజలోకమును నీసుమెయిన్
సేనాసముదయములునుం, దానుఁ గురుక్షేత్రసమరదారుణతఁ దెగున్. 77

వ సోదరసముదయసహితంబుగా నతండును మృతుం డగు దానంజేసి భవదీయ భారంబు వాయు నిశ్చింతంబునం జనుము భూతధారణం బాచరింపుము పొమ్మని పలికి యద్దేవిని వీడుకొలిపెఁ బదంపడి సకలప్రజాసంహారకారణం బై కల్యం శంబున దుర్యోధనుండు జనియించె నక్కుమారుండు. 78

తే ఒరులయున్నతి సయిరింపనోపఁ డధిక, బలుఁడు క్రోధి శూరత్వసంపన్న బుద్ధి
బుద్ధి నెప్పిన వినియెడుప్రోడ గాఁడు, [2]గాన వైరంబు విడువఁడు కౌరవేంద్ర.

క. తమ్ముఁడు శకునియుఁ గర్ణుఁడు, నమ్మానవపతికిఁ దగినయనుచరు లతనిన్
సమ్మదమునఁ గలసినృపు, లమ్మెయి వారలు వినాశమగు టే లుడుగున్. 80

తోదకవృత్తము. తమతమతప్పులఁ దా రెరియంగా

---

1 ద్రుగ్వతీవృత్తము. దేవకృతంబుల్ ధీరులకైన, భూవర మాన్పంబోలునె యెట్లుం, గావున నీశోకంబు ధరింగం, గావలదే నీగౌరవమొప్పన్. 2 కండగరువంబు.

విమలమతీ యిటు వీరికి నై శో
కమున దహింపఁగఁ గాదు మనంబున్
సముచిత మి త్తఱి శాంతము సుమ్మా. 81

వ. అని చెప్పిన నవ్విభుండు దనకుం బొండవా గ్రజుం డవమానం బొచరించు నను శంక నూని యునికి యమ్మహామునిదివ్యబోధంబునం దేటపడి యుండుం గావున నత్తాపసో త్తముండు వెండియు ని ట్లనియె. 82

క. పాండవులవలనికీ డొ,కొ్కండును లే దధిప నీదుకొడుకులు ధరణీ
మండల మంతయు మ్రింగిరి, పాండునృపతిభాగమునకుఁ బాపిరి వారిన్. 83

వ. దానం జేసి యిట్లు సకలకౌరవ్యులకు నఖలభూపతులకు నిఖిలప్రజలకును బొలియ వలసె నిది యంతయు మున్న యొఱుంగుదుఁ గావున. 84

ఉత్సాహావృత్తము. వినుము నారదుండు దీని వినఁగఁ జెప్పె ధర్మనం
దనున కతనిమనము కరుణ దవిలి యున్కి హింసకుఁ
గొనకొనంగఁ బొరమి నతఁడు కురుకులంబుతోడిపాం
దునక పడఁడె జగము మెచ్చఁ దొడఁగి పెక్కుభంగులన్. 85

తే ఏను నతనికిఁ జెప్పితిం గాన నాతఁ, డధికయత్నంబు సేసెఁ దా నంతవడియు
వైర మెమ్మెయి వాన్పంగనేరఁ డయ్యె, నియతిఁ దప్పింప నేరికి నేర నగునె.86

క. ఏ నిది యంతయు నెఱుఁగుదుఁ, గాన వృథాశోకవహ్నిఁ గాలమికిని నీ
మానసమునఁ గృప కలిమికిఁ, గా నొడివితి దేవగుహ్యగతియుఁ దెలిపితిన్. 87

భుజంగప్రయాతవృత్తము. వినీతుండ వై ధర్మవేదిత్వబుద్ధిం
దన రొ్పంచునీ విట్లు వైన్యాతిరేకం
బునం బొంది శోకాగ్నిఁ బొక్కంగఁ గుంతీ
తనూజాగ్రజుం డాత్మఁ దాఁ గుంద కున్నే. 88

క. డెందము తిర్యగ్యోనుల, యందఁను గరుణాసమగ్రమై యుండు భవ
న్నందనుఁ డజాతశత్రున,కుం దచ్చరితంబు నీవుఁ గొంత యెఱుఁగవే. 89

మానినీవృత్తము. కావున నీదెస నాతనికిఁ బరాఙ్ముఖత్వము గల్గదు భక్తిమెయిం
దా వినయం బెనయం గొనియాడుట దప్పదు కాంచెద వాతనిపై
నీవును నెయ్యముఁ గారుణికత్వము నెక్కొనఁ దమ్ములు నవ్విభుఁడు
న్వేవుర పెట్టుగ సంతతికిల్మియ నీమది నిల్పుము పెం పొలయన్. 90

తే దైవకృతము నాపంపు చిత్తమునఁ బెట్టి
పుత్రశోకంబు విడు పాండుపుత్రు లధిప
తగరె నినుఁ గొనియాడి పుత్రత్వవృత్తిఁ
బరఁగ నది కీర్తిధర్మసంపాది గాదె. 91

వ. వనట యనియెడునగ్ని నెఱుక యనియెడునీట నార్పుము ప్రాణంబులు ధరి
యింపుము సముచితవృత్తిఁ జరియింపు మనిన విని చింతా క్రాంతుండై కొండొక
సే పూరకుండి ధృతరాష్ట్రుండు తేజోధనుం డగునత్తాపసో త్తమున కిట్లనియె.

క. మును శోకానలతాపం,బున బొగులుట నొం డెఱుంగఁ బోలక దుగ్ధం
బున మునుఁగ వలసె నీదువ,చనములు విని మునిసరేణ్య శాంతుఁడ నైతిన్.

క. ధరియించెదఁ బ్రాణము మది, నెరియక యుండంగ శోక మేఁ దొఱఁగెద ని
ర్భరబాంధవంబు నొందెదఁ, బురుషో త్తము లైనపాండుపుత్త్రకులదెసన్. 94

వ. అనుటయు నమ్మహాత్ముం డట్లగుట మే లని పలికి యంతర్ధానంబుఁ జేసె నిట్లు
ప్రబోధితుం డై యాంబికేయుండు గొండొకప్రొద్దూరకుండి సంజయుం బేరు
కొని పయనం బాయితంబు సేయు మనిచెప్పి విదురుతో నీవు గాంధారినిగుంతి
నిం దక్కుఁగలకౌరవవధూవర్గంబును దోడ్కొ ని రావలయు మనము పొలిగల
నికిం బోవుచున్న వార మని యెఱిఁగించి వెలువరింపు మనిన నయ్యిరువురు నట్ల
చేసిన. 95

ధృతరాష్ట్రుఁడు సపరివారంబుగాఁ బొలికలనికిం బోవుట.

క. ఆరం గూరినశోకము, భారంబున మేను దూలఁ బరవశగతి గాం
ధారి చనుదెంచె నవ్వసు,ధారమణునికడకు జనవిధానము వొగులన్. 96

వ. కుంతీప్రముఖం బైనకురువృద్ధనారీజనంబును బరివారవనితాజనసహితంబుగాఁ
దరతరంబ యరుగుదెంచె నట్టియెడ. 97

సీ. చేతులు నడుదలసేర్చు టుత్కటశోక మాకారములు దాల్చినట్లు లుండ
విరిసినవేనలుల్ వెన్నుఁడఁ బ్రక్కల నెఱసి చూపఱదృష్టి నీఱు సేయ
నందంద దొరఁగెడు నశ్రుజలంబుల పెంపున మోములు ముంపఁబడఁగ
నేమియుఁ దోడవులు లేమిఁ బాడటెయున్న యంగంబులందు దైన్యంబు నెరయఁ

తే. బతుల నన్నలఁ దమ్ముల సుతుల హితులఁ, బేరుకొని వాతు లెండంగఁ బ్రేముడించి
పనవుపలుకులు వినువారి వనటఁ దేల్పఁ, గురుకులామరనారీజనకోటి వచ్చె 98

క. చెలు లైనఁ జూడఁ బయ్యెద, దొలఁగుటకును సిగ్గు వడువధూజనతతి య
త్తలయెదుర నేకవస్త్రం,బులతో నంగమును వికృతిఁ బొందఁగ నడచెన్. 99

క. కొండొకవగపున కేనియు, నొండొరువులఁ దెల్చునట్టి యువిదలు చిత్తం
బొండొండ వనట మునుఁగఁగ, నొం డెవ్వరుఁ [1]దెలుపలేక యుండిరవశ లై.100

వ. అట్టియెడఁ బురంబున నచ్చ టచ్చట 101

తే. విపులహార్మ్యతలంబులు వెడలునట్టి
వెలఁదిమొత్తములో వొల్చి బల్వీటకాఱు
పతులఁ జంపిన గిరిగుహాప్రతతి వెడలఁ

---

1 దలఁపలేక.

బాఱుసింగంపుఁబెంట్లకుఁ బాటియగుచు. 102

క. మున్నెన్నఁడు నెవ్వరికిం, గన్ను లెదురఁ బడనియట్టికాంతలు జను లె
ల్లన్నిలిచి చూడ వెడలిరి, కన్నులు గమరఁ సుహృన్నికాయంబులకున్. 103

వ. అప్పుడు కురుపీరాగారంబులయందు మహాకారంబు లెసంగె నిట్లు వనితాజ
నవ్రాతం బేలెంచి ధృతరాష్ట్రసూరెల నాక్రందనధ్వనులు నెలంగ నిలిచె విదు
రుండు డగ్గుత్తికపడుచు నయ్యువిదల నూరార్చుచుఁ దగువారల నుచితవాహా
నంబులపై నిడియె నద్ధరణీనాథుండు నిజయోగ్యయానంబునఁ జనఁ దోడన
యాతమ్ముండును గాంధారీప్రభృతులం దోడుకొని సంజయసహితంబుగాఁ జని
యెఁ బిన్నలు పెద్ద లనక సకల పౌరలోకంబునకు శోకం బావహిల్లినం బెల్లైన
రోదనప్రణాదంబుల దిక్కులు పిక్కటిల్లెఁ బ్రళయకాలజ్వలనజ్వాలలం బొదు
వంబడు జంతువు లాక్రోశించుచందంబు దోఁచెఁ బురిఁ గలవైశ్యశూద్రశిల్పి
కర్మారతక్షకౌరకస్వర్ణకారకరజకాదు లమ్మహీపతి బలసి చని రివ్విధంబునం
గ్రోశమాత్రంబు చని రాసమయంబున. 104

సీ. ఆచార్యసుతుఁడుఁ గృపాచార్యుఁడును గృతవర్మయు నెదురుగా వచ్చి రథము
లంతంత డిగ్గి శోకార్తి నంగంబులు దూల బాష్పంబులు దొరుఁగుచుండఁ
గా ధృతరాష్ట్రునిఁ గాంచి గద్గదకంఠు లగుచు నాతని కిట్టు లనిరి సీదు
తనయుండు భుజబలదర్పంబు దుర్వారశౌర్యంబు మెఱయంగ సంగరంబు

తే. నేసి యింద్రాదిసురల మెచ్చించి వారి, కతిథి యై చని పరమసుఖానుభవము
దగిలె నేము ముప్పురమును దక్క నమ్మహీశుతోడన సైన్యంబు లెల్లఁ జనియె.

వ. అనినఁ దదనంతరంబ. 106

కృపాచార్యుఁడు గాంధారి నూరార్చినప్రకారము.

తే. తనుజశోకార్త యైనగాంధారిఁ జూచి, యడలు తనదుచిత్తంబున నతిశయిల్ల
నఁతఁ దేర్పంగఁ దలఁచి తా నల్లఁ జేరి, యమ్మహాదేవితోడనిట్లనియెఁ గృపుఁడు.

మణిమాలావృత్తము. భవదీయసూను లరిసైన్యపక్షికిఁ గొని కాల్చి రెల్లఁ బొగడఁ
వివిధాస్త్రశస్త్రమయసాంద్రనృష్టిఁ దెగటాఁటి పెంపు మిగులఁ
దివి కేగి యందు మహనీయతేజ మెసఁగంగ హృద్యబలభో
గ్ధ్రువసౌఖ్యసంపదలు గాంచి సంతోషమునఁ దేలి రేల వగవన్. 108

స్వాగతవృత్తము అం దొకండును రణావనిభీతిం, బొందకేటులను బోటుల డప్పిం
బొంది యైనఁ బొలివోవఁడ దానం, బొంది రూర్ధ్వగతిఁ బుణ్యచరిత్రా. 109

వనమయూరవృత్తము. పోక నొడ లస్త్రపరిపూతముగ ధీకో
దారతఁ బితేండికిఁ బదం బిడక దృప్త
వైరితతి నొంచి తెగువా రగుట మే లు

ర్వీరమణకోటి కని వేదములు సెప్పన్. 110

క. దానాద్యుత్తమకర్మవి,ధానంబులఁ బడయుగతు లుదాత్తరణమునం
జా నేర్చువానిచనియెడు, మానితగతిఁ బోల వండ్రు మహనీయాత్ములో. 111

వ. కావునం గురుకుమారులమరణంబు సంభావనీయం బది దా నట్లుండెఁ బాండు కుమారులు గెలిచితి [1]మని సంతసింప లే దది యె ట్లనిన. 112

నర్కుటవృత్తము. వినుము మరుత్తనూభవుఁడు విశ్రుతధర్మగతిం
జనక కురుక్షితీశ్వరునిఁ జంపె గదాసమరం
బున నది యే మెఱింగి చని పోయిన రేయి గడుం
గనలున ముట్టి మువ్వురముఁ గ్రౌర్య ముదగ్రముగన్. 113

వ. పాండవశిబిరంబున. 114

బంధురవృ. సకలరథములను నఖిలగజములుఁ సర్వహయంబులతో చెరయఁ
శకలములుగ భటనికరమఖిలముం జావఁగ ద్రౌపదిపుత్రులలో
నొకఁడును బ్రదుకక పొడిపొడియుఁగ నయ్యుర్వికి వారలమామలమ
స్తకములు కడమ వడక వడి బలిగా సంతస మందఁ బిశాచతతుల్. 115

వ. సమరంబు సేసితి మట్లగుట నప్పాండవులవిజయంబు వితథం బయ్యె నిట యేము సేయం దలంచినదాని నెఱింగించెద నాకర్ణింపు మే మట్టిసమయంబున వార లాశిబిరంబున లేమిం జేసి యాభంగిపరాక్రమం బావరింప నోపితిమి గాని యమ్మహాబలుల మార్కొన శక్తులము గా మవ్వీరు లట్లు దమతనయులు మా లెగువం దెగటాఁబుట విని శోకక్రోధాక్రాంతంబు లగునంతరంగంబులతో మమ్ము వెనుకొనుట దప్పదు వారలబారికిం దప్పి పో వలయుం బోయెద మది తలం పనుజ్ఞ యిమ్ము నీవు నుమ్మలింప కుండు మని పలికి ధృతరాష్ట్రునుద్దేశించి దేవా ధర్మపుత్రాదులబారిం బడక తొలంగుట భీతు లగుమాకుం గర్తవ్యంబై యున్న యది మీచేత ననుజ్ఞాతులమ నీ వింక దైవకృతం బలంఘనీయం బగుటఁ దలంచి వగ పుడుగు మని యచ్చట నాకృపకృతవర్మాశ్వత్థామ లా రాజునకును నద్దేవికిం బ్రదక్షిణంబు గా వచ్చి మరలి మరలి వారలం జూచుచుఁ దేరు లెక్కి భయంబున రయంబున నరదంబులు దోలుకొని గంగాతీరంబున కరిగి యచ్చట ననోన్యామంత్రణంబుసేసి పాసి రందుఁ గృపాచార్యుఁడు గరి పురి కేతెంచెఁ గృతవర్మ నిజపురంబునకుఁ జనియె నశ్వత్థామ కృష్ణద్వైపాయ నాశ్రమంబు నాశ్రయించి గ్రక్కునం దపస్వి యయ్యెఁ దదనంతరంబ ధర్మజ భీమార్జునులు దాడిమైవచ్చి యతని మట్టుకొని రావృత్తాంతం బంతయు నీవిన్న యదియ తరువాతికథసె ప్పెద విను మవ్విధంబునఁ గృపప్రముఖరథికులు మువ్వు రుం దన్ను విడిచి చనిన నాంబికేయుండు గ్రొత్త యైన నెవ్వగ వెల్లునఁ జిత్తంబు విషాదవేదనాయత్తం బగుచుండ నెడనెడ నిలుచుచుఁ జనుచుండె నక్కడ

1 మను సంతసంబు లే దది.

నయ్యజాతశత్రుండు గురునందనుశిరోరత్నంబు దెచ్చి యిచ్చి యట్లు పాంచాలి
నూరార్చి యున్నంత నట వోయినజనంబులవలన వైచిత్రవీర్యుండు పొలిగల
నికి వచ్చుచున్న వాఁ డని విని తదభిగమనోత్సుఖుం డై. 116

ధర్మరాజు దమ్ములతోడ భృతరాష్ట్రునొద్దకుఁ బోవుట.

తే. తనయు లందఱుఁ బొలియుట వినినయడలు
మానసంబు దహింప నమ్మనుజవిభుఁడు
వొగులుచును వచ్చె ననుతలపోఁతఁ జేసి
యుల్ల మక్కటికమున జొ త్తిల్లుచుండ 117

క. వదనమున విన్నఁదనమును, గదురఁగ హరిఁ జూచి రాజుఁ గాన వలయు నా
కది యెట్లు నుడుగ వచ్చునె, కదలుం డని పలికి చనియెఁ గలనివలనికిన్. 118

ద్రుతవిలంబితవృత్తము. చనఁగ నాతఁడు సాత్యకి వాయునం
దనుఁడు గాండివి ధర్మ్ములు సూరెలం
జనిరి ద్రౌపది సంభృతశోక యై
చనియెఁ జుట్టపుఁజానలు సుట్టరాన్. 119

వ. ఇట్లు మాత్స్యపాంచాలభామలు నరిగిరి తోలునాఁడు దుర్యోధనుండు మన్నించు
మానవతులం గరినగరంబునకుం గొని చని యారాత్రి యందు నిలిచి భృత
రాష్ట్రుం బొడగానక రేపకడ మగిడి వచ్చి యున్న యయుత్సుండును నమ్మానవ
పతితోన చనియె నట్లు ధర్మసూనుండు సని సమరతలంబు దఱియనంతకు
నయ్యెడకు నాంబికేయుండు సనుదెంచె నతనిముందటికలనివనితాజనంబు
లక్కాంతేయాగ్రజుం గనుంగొని కరంబు లెత్తి యేడ్చుచు నెదురొక్కాని. 120

సీ. ధర్మవేదిత్వ మీధరణీశ్వరునకు నెక్కడియది కృప యెందుఁ గలదు తలఁప
దండ్రుల మామల దాతల గొడుకుల దోడఁబుట్టువులను ద్రుంచివై చె
గ్రూఁకత మెఱయంగ గురుజనంబుల గూల్చె సఖులసంబంధుల జంపె నదయుఁ
డని పల్కుదురు కొంద ఱప్పార్థుఁ జేరి గాంగేయుని ద్రోణునిఁ గెడయఁబొదువఁ
ఆ. బనుప నెట్లు నేర్చి తని పల్కుదురు గొంద
ఱకట సింధురాజు ననుజమగనిఁ
దునిమి తేటిరాజ్య మిని పల్కుదురు గొంద
ఱతఁడు మోము వాంచి యరుగు చుండ. 121

వ మఱియుం గొందఱు. 122

క. ఇందఱుఁ జంపితి ననియు,బ్బం దీఱద ద్రుపదతనయపట్టుల నభిమ
న్యుం దెగటార్చితి మఱఁదుల, నందఱ మ్రింగితి విభూతి యన సీ కెద్దీ. 123

వ. అని పలుకుదు రిట్లు బహుప్రకారంబులం బలుకుచుండం బలుకు వెలువరింపక

పుత్రశోకార్తుఁ డగునప్పాండురాజపుత్రుండు పుత్రశోకార్తిం బొగులు విచిత్ర
వీర్యపుత్రకడకుం జని తత్పార్శ్వవర్తులచేత నావేదితుం డగుచు నాభూవల్లభు
పాదంబులకుం బ్రణతుం డగుటయు. 124

శుద్ధవిరాటివృత్తము. ఉల్లం బప్రియ మొందఁ గ్రొత్త సం
ధిల్లఁ నెవ్వగ దీనవక్త్రుఁ డై
యొల్లంబోవుచు నుచ్చె నవ్విభుం
డల్లం గౌఁగిట నానృపాలకున్. 125

వ. ఇవ్విధంబున నాలింగనంబు సేసి సాంత్వవచనంబుల నుపచరించెఁ దదనంత
రంబ భీమార్జుననకులసహదేవులు సేరిన నతనియొద్దివారు వారిం బేరు వేర
నెఱింగించిన. 126

తే. భీముఁ డనుమాట విని యతిభీమ మైన
యలుక యనువహ్ని యవ్వీరుఁ డనువనంబు
దరికొనంగ నుంకింప నధర్మవిధికి
నాయితం బగునయ్యాంబికేయుఁ జూచి. 127

క. మన సెఱిఁగి హృషీకేశుఁడు, దనమనమున నిద్దురాత్తుతలఁ బాప్ప దిసీ
యనుచుం బవనజు నద్దెసఁ, జన కుండఁగఁ బట్టి వీతసంభ్రమలీలన్. 128

వ. ధృతరాష్ట్రుం డిట్టివాఁడు గాఁగలవాఁ డని తొల్లి యెఱింగి త్రికాలవేది యైన
కృష్ణుం డయోమయంబుగా భీమప్రతిరూపంబు సేయించి సంగ్రహించి నిగూఢ
ప్రకారంబునం దత్ప్రదేశంబునకుఁ దెప్పించినవాఁడు గావున గ్రక్కునఁ నయ్యి
నుపరూఢ పజ్జగతీశ్వరుం జేర నిలిపె నిలిపిన నది భీమసేనుండ కాఁ దలంచి. 129

క. కోపం బుత్కటఁ మై యా, రూపము నిరుగేలఁ బట్టి [1]రూఢత భూరా
టోపం బెసక మెసఁగ నా, భూపతి వెసఁ గౌఁగిలించి పొలు పఱి విఱిచెన్.

లయవిభాతి. పెరుఁగఁగ నిజాంగములు సరభసపరిస్ఫురణ
మరుదుగ జనావలులు నిరుపమవిధం బి
న్నరపతిబలం బనఁగఁ గరయుగముతో లవియ
నురము సడియం బెలుచఁ దొరుఁగఁగఁ బొరిఁ నె
త్తురులు ముఖరంధ్రములఁ బరవశత మానసము
బొరయుటకుఁ జొచ్చియును 'సరి గొనఁగఁ గంటిఁ
[2]వరసుతున కిప్పు డనుపరమపదవిఁ మగుడఁ
గురునృపతి యాప్రతిమఁ బొరి నిటులు ఫుచ్చెన్. 131

వ. ఇ ట్లెఱుంగున దశసహస్రసామజసమానబలుం డగునయ్యంధనృపతి గంధవహానం
దనప్రతిరూపంబు భగ్నంబు సేసి పెంపున నెడఁద నిర్భరహర్షంబు నొందియు

1 క్రూరత. 2 వరసుతుల కిప్పు డగుఁ బరమ మగువిం దనుచుఁ గురునృపతి.

మెఱమెచ్చున నై భీమునిం బేర్కొని హాహాకారంబు లెసంగ రోదనంబు నేసినఁ
బిఱ్ఱునవ్వునం దనవదనకమలం బొప్పం గమలనాభుం డతని కిట్లనియె. 132

తే. అడల నేటికి నీచేతఁ బడఁడు భీముఁ, డిపుడు భంజింపఁబడినది యినుపరూపు
వినుము నీకోప మెఱిఁగియ వెనుక కతనిఁ, దిగిచి యేను నీముందట దీని నిడితి.

క. బలమున నీతో దొరయఁగ, నిల నెవ్వఁడు గలఁడు నీమహితభుజశాఖల్
తలఁపఁగఁ బ్రళయాంతకుదం, ష్ట్రలు వీనిం దగిలి వశమె చా కుండంగన్. 134

వ. కావున. 135

ఉపేంద్రవజ్రావృత్తము. మరు త్తనూజుం బొరిమాన్పఁ జూచుం
బరిస్ఫురత్కోపనిబద్ధుఁ డై యి
ద్ధరావిభుం డం చిదితల్ల నే సం
స్మరించి [1]యీకోపు నమర్చికొంటిన్. 136

తే. తనయశోకాతురుండ వై ధర్మ మెడలి, యనిలసుతుఁ దెగటార్చెద నని తలంచి
[2]తట్టిపని నీదుచే నేల యగు విధాతృ, లీలఁ బరికింప నేరక బేల వైతి. 137

వ. అదియునుం గాక. 138

క. విను మొకని నేల భవదను,జునిపుత్రుల నెల్లఁ జంపఁ జొప్పడినను నీ
తనయులు మగుడఁగ వత్తురె, యనయము పాపంబు నేసి తా ఱడిఁబోవన్. 139

స్రగ్విణీవృత్తము. ఏము నీపుత్రుచే నెన్ని యేఁ భంగులన్
వేమఱుం బాటు నీవెంట భావించుచున్
సామసంపాది వై సైఁపు మాతప్పులన్
ధీమహత్త్వంబు సంధిల్లు నీ కిమ్మెయిన్. 140

వ. అని చెప్పెనప్పుడు ధృతరాష్ట్రపరిచారకు లతనియవయవంబులరుధిరంబు ప్రక్షా
ళనంబున నఖనయింపం దలంచి జలంబులు దెచ్చి యొఱంగించిన నజ్జనపతి యప్పని
యాచరించె నప్పుండరీకాక్షుండు వెండియు నవ్విభున కిట్లనియె. 141

సీ. జగతీశ వేదముల్ సదివితి శాస్త్రముల్ వింటి వ ర్తిల్లితి వృద్ధగోష్ఠి
నఖలపురాణపర్యాలోచనము నేసి తెల్లధర్మంబులు నెఱుఁగు దిట్లు
నీతప్పు దలఁపక నెవ్వగఁ బొందెదు కనలేద వేను శంతనుసుతుండు
గురుఁడును విదురుండుఁ గూర్కొని కూర్కొని చెపులఁ బోయమె సవిశేషకార్య

తే వచనములు సంజయుఁడు పెక్కు వరుస లుభయ
బలవిధంబులు దెలియఁగఁ బలుకఁ డెట్లు
నీకు నాబద్ధు లన్నియు నెమ్మనమునఁ
జేర్వఁ బోలవ యిం కేమి సేయ వచ్చు. 142

క. భీమార్జునులక్షణసము, ద్దామత్వం బెఱిఁగి యెఱిఁగి తగునే తొడరం

---

1 యీరూపు. 2 తట్టిపని యేల నీచేత నగు.

గా మనుజుల కవ్వీరుల, నేమఁ గల దింక నేల యీచందంబుల్. 143

క. తనమేలుఁ గీడుఁ దా మది, గనుచు హితులు సెప్పుబుద్ధిఁ గైకొని శుభముం
గొనకొని నడపుపతికి వ,చ్చునె పశ్చాత్తాప మెట్టిచోట నరేంద్రా. 144

ప్రణవవృత్తము. నీయుల్లం బొకనియతిం గార్యం
బాయ త్తంబుగ ననుసంధింపం
జేయం జాలవు చెడు తెవ్వం బోఁ
బాయంద్రోవవు బలిమిం బుత్రున్. 145

తే. ద్యూతమున [1]గెల్పునెపమున నుతికి పుణ్య
కాంతఁ దల వట్టికొని సభాభ్యంతరమున
కీడ్చి [2]వలువ లొలుచుటయు నెఱిఁగి సుతులఁ
జంపె ననిభీముఁ జంపఁ దలంప నగునె. 146

వ. నీయవినీతియుం గొడుకులదుశ్చరిత్రంబునుం దలంచి శోకరోషంబులు విడిచి
శాంతుండ వై యుండు మనిన నుపేంద్రునకు నన్న రేంద్రుం డి ట్లనియె. 147

జలధరవృత్తము. నీపలు కెల్ల నిక్కమ యనింద్యగుణా
మీపురుషార్థహాని సుతు లీల్గుటకుం
దాపముఁ బొంది తాల్మి దిగఁద్రావి మహా
కోపుఁడ నైనఁ బాటిలేఁ దగుం గినియన్. 148

క. తెలిసితి నీమాటలఁ బు,త్రులదెస నెన్నగల నెల్లఁ దొఱఁగి యనుజపు
త్రుల నాకుఁ బ్రియ మొనర్పం, గలవారుగ నడచువాఁడఁ గంసారాతీ. 149

వ. అనుటయు నమ్మహాత్ముండు భీమార్జుననకులసహదేవులం గానిపించినఁ గ్రమం
బున నమ్మానవపతి వారలం గౌఁగిలించుకొని దీవించె నప్పు డాశ్రితవత్సలుం
డగుశ్రీవత్సలాంఛనుండు యుయుత్సునకుఁ దదీయసందర్శనంబు సముచితప్ర
కారంబున నడపె నట్లు గాంచినవణిక్కన్యాజాతునెడం బొడమినవాత్స
ల్యంబున వైచిత్రవీర్యుం డతనిఁ దిగిచికొని యక్కునం జేర్చికొనియెఁ దదనం
తరంబ యద్ధరణీవిభుండు ధర్మపుత్రప్రభృతు లగునయ్యేవుర నుద్దేశించి మీరు
గాంధారిం గనుం డని పంచిన నప్పాండవేయులు పద్మనాభపురస్సరం
బుగాఁ జని వినయంబున వినతు లైన నద్దేవి దీవింప నొల్లక యుల్లంబు
నిజతనూజులమరణంబునకుం దాపంబు నొంద శాపం బిచ్చునది యై యజాతశ
త్రు నుద్దేశించిన నత్తెఱఁగు సకలప్రాణిచిత్తవృత్తంబులు దనదివ్యబోధంబునం
దేటపడం గనియెడువాఁడును మనోజవుండును సర్వలోకసంపూజ్యుండును నగు
సత్యవతీసూనుం డెఱింగి తత్క్షణంబ సన్నిహితుం డయ్యు నఖిలజనంబు లభివం
దనంబుసేయం గైకొనుచు నక్కోడలిం జేరి యోహో శపింపకు శమింపు

1 గెల్పు నేపున. 2 వలువల నొలుచుట యెఱిఁగి.

మని పలికి మఱియు ని ట్లనియె. 150

ధర్మజుని శపింపఁ బూనినగాంధారిని వ్యాసుఁ డూరార్చుట.

సీ. పాండవేయాగ్రజుపై నల్క మానుము రాజసం బేల యీరాజు ధర్మ
పరుఁడు నీ వించుక పాటించి వినవమ్మ చెప్పెదఁ గౌరవశ్రేష్ఠుఁ డనికి
జనుచుండి తల్లి దీవన యిమ్ము జయముగా నాకని పలికిన నాకుమారు
తోడ నీపేర్మికి నీడుగాఁ [1]గొడుక యెక్కఁడనుండు ధర్మ మక్కఁడకు జయము
ఆ. నేరు ననవె భూరిఘోరయుద్ధంబున, గెలుపు గొనిరి గాన తలఁప ధర్మ
పరుల కాఁగవలయుఁ బొండుతనూజు ల,సూయ లేనిబుద్ధిఁ జూడు మెట్లు. 151

మేదినీవృత్తము. వినుమిటు లేటికిం జనినవృత్త మూఁది యల్ల
జనము నుతించు నీదుగురుసారధీరబుద్ధి
నిను నతిశాంతచిత్త యని నిక్క మేనుఁ గందు
మనమున నిట్టి నీ కగునె మత్సరంబు వత్సా. 152

వ ధర్మంబు పరిగ్రహించి నీకొడుకు లగుపాండవులదెస రోషంబు నిగ్రహింపు
మనిన గంధవతీనందనునకు గాంధారరాజనందన యి ట్లనియె. 153

సీ. ఏ నసూయాగ్రస్థఁ గాను వీరలఁ జెడఁ దలఁతునె యెట్టు లుమ్మలికఁ జేసి
కలఁగితిఁ గాక యిక్కొంతేయవర్గంబు గొంతి కె ట్లట్ల నాకును భరింప
వలదె దుర్యోధనుతులువతనంబున శకునియుఁ గర్ణదుశ్శాసనులును
దుష్టాత్ము లగుటను ద్రుంగెఁ గౌరవకుల మడరి పాండవులు గయ్యంబుపాడిఁ
తే. జంపి రందఱ నది మది నొంపఁజాల, దచ్యుతుఁడుసూడఁ గురుపతి ననిలసుతుఁడు
దగునె గదపోర నాభికి దిగువ నొంచి, చంప నత్తెఱఁ గుల్లంబు నొంప కున్నె.
క. విడుతురె శూరులు రణమునఁ, బడునట్టియవస్థ తమకుఁ బాటిల్లిననుం
బుడమి సమస్తజనంబులు, నడపెడు తెఱఁ గలుక తప్పనకు రాకున్నే. 155

వ. అనిన భీముండు భీతికంపితుండగుచు గాంధారికి వినతుండై వినయంబున నిట్లనియె.

భీముఁడు గాంధారికిఁ గోపోపశమంబుగా నుత్తరంబు లిచ్చుట.

సీ. తలపోసి చూడంగ ధర్మ మయ్యె నధర్మ మయ్యె నేఁ బ్రాణభయంబుకతన
నట్లు సేసితిఁ గృపయుఁ ర సైరింపుము నీదుపుత్రుఁడు లావు నేర్పుఁ గలఁడు
గావున [2]నమ్మెయిఁగాని యోర్వంగ రా దది యట్టులుండె ధర్మాత్మజునకుఁ
బాడితో వచ్చెనే పరిభవం బలనిచే ద్రౌపది యేకవస్త్రయు రజస్వ
ఆ. లయనుగాదె యపుడు దయమాలి కోలుపున, కీడ్చి తేరఁబంచి యేమియనియె
నతఁడు వినవె యూరు లప్పుణ్యశాంతకుఁ, జూపు లెఱుఁగవే విశుద్ధచరిత. 157
వ. తత్కాలోద్దీపితం బైనకోపంబున నెసంగుమనస్సుతాపంబు చాల్మి దహిం
చిన దదూరుభంగంబు గదాదండంబునం జేయం గలవాఁడ నని యప్పేరో

1 కొడుక గలుగును ధర్మ మక్కఁడకు. 2 నమ్మెయ.

లగంబునఁ బ్రతిన్న వట్టితి ను త్తమక్ష త్రధర్మజ్ఞులు ప్రతిజ్ఞాహాని నిందింతురు గాన పూనిక నెఱపితి విను మాసభలో నప్పుడ తొడలు పొడిసేసి యతనిం దెగఁ జూడఁ దగియుండ నజాతశత్రునాజ్ఞ మిగుల రామించేసి యమ్మహాత్ము చేసినసమయంబు దప్పింపక యవ్విధంబున విపినంబున కరిగి యనేకదుఃఖం బులం బడి మగిడి యజ్ఞనపతి సంధి గోరి శౌరిం గౌరవసభకుం బు త్తెంచు టకుం దగుమాట లాడునవసరంబున నేనును. 158

తే. అన్నదమ్ముల మై యుండి యకట మనల
నొరులు దల లె త్తి చూడ నొండొరులతోడఁ
బెనఁగ నేటికి [1]నీ సేల పెద్దవారి
బుద్ధి విని పంచి కుడుచుట పోల [2]దొక్కా. 159

వ. అని నీకొడుకునకుఁ జెప్పి పు త్తెంచితి దానను శాంతిం బొందక యద్దురాచా రుండు చలంబున వైరంబుఁ బెనిచె న ట్లగుట నవశ్యంబును ధర్మ రాజునకు రాజ్యంబు నేకొనుటయు నాకుఁ బ్రతిజ్ఞ దీర్చుటయుం గ ర్తవ్యంబు లయ్యెం గావున నేమిభంగినైనం బగ దీర్పవలనె నీవును సువిచార వింతయు విచారింపు మనవుడు నద్దేవి యతని కిట్లనియె. 160

క. ఆచావు సావఁ దగు న, స్నీచునకుఁ వానివలన నిక్కం బరయఁ
నీచెప్పినయన్నియుఁ గల, వాచెల్లియుఁ దగవ నీకు నది య ట్లుండెన్. 161

తే. వైరి ననిఁ జంపుదురు గాక వ్రచ్చి నెత్తు
రె త్తికొని క్రోలుక్రూరాత్ము లెచట నైన
నెన్నఁ డేనియుఁ గలిగిరే యీవు దక్క
నది వృకోదర వృకవిధ మసురభంగి. 162

వ. అనవుడు ననిలపుత్రుండు సుబలరాజపుత్రి కి ట్లనియె. 163

జలధరవృత్తము. ఆసభలోని కట్లు ద్రుపదాత్మజఁ దాఁ
[3]గాసిగ నీడ్చి వల్వాలువఁ గాఁ గినుకం
జేసినబాసకై పెదవిఁ జేర్చితి దు
శ్శాసనుశోణితం బిది నిజం బరయన్. 164

వ. అదియునుం గాక వినుమతని నేఁ బొడివినప్పుడు. 165

క్రౌంచపదవృ. కౌరవసేనావీరులు లావుం గడిమియుఁ జలమును గడఁక యెలర్పఁ
ధీరతసొంపుం గ్రూరత పెంపుం దెగువయు నెఱపఁగఁ దెరలక వీఁకఁ
బోరనఁ ద్రోవంగా రభసం బేపును గలితనమును బొలుపు వహింపఁ
వారు భయంబుం గూరుటకుం గా వలసెను రుధిరము వదనము నేర్పన్. 166

వ. ఆరెండుపనులకై యట్లు ద్రావుట గా నటించితిం గాని. 167

---

1 నీ సేలఁ బెద్ద. 2 దొండు 3 బైసిగ యీడ్చి వల్వ లొలువం గినుకం.

తే. అన్యజనములశోణిత మైనఁ ద్రావు, టధికపాతక మని యిందు ననుజుర క్త
మాన నే నంత నిట్టినే యంతపాప, కర్ముఁడనె తల్లి యంత నిష్కరుణమతినె.
వ. అనుటయు. 169

తే. అంధులకు నూఁతకోలగా నకట యొకని, నైన నిలుపక నూర్వార నదయచృత్తి
మ్రింగి తం దెవ్వఁ డేనియు మీకు నెగ్గు, లాచరింపనిహాఁడు లేఁడయ్యెనయ్య.
క. ఒక్కరుని నీవు సంపక, తక్కిన నంతటనె ప్రతిన దప్పునె విభవం
బొక్కఁగ మీయన్న నతం, డెక్కటి రాజ్యంబు సేయ నీఁడె కుమారా. 171
వ. అని పలికి ధర్మనందనుడెస మనసు నిగుడం బుత్రపౌత్రవధసంపీడితస్వాంత
యగునగ్గాంధారి క్రోధపరుషాక్షరంబుల నమ్మహారా జెచట సున్నవాఁ డనిన
నాభూపతి భయకంపితగాత్రుం డగుచుం జేతులు మొగిచి సవినయంబుగా
మె త్తనిమా టల నిదె నచ్చితిదేవీ యేను బొండవా గ్రజుండననుచుం జేరంబోయి.
క. నీపుత్రులఁ జంపించిన, పాపాత్మునిఁ గ్రూరచిత్తు బరివాదార్హ్వా
శాపంబునఁ బొలియింపుము, భూపాలకవల్లభాభిపూజితచరణా. 173
క. ధరణిం గలరాజులకుం, బరివారమ్మునకుఁ జావు పాటిల్లుటకై
పరుషత నైకొన్న యుధి, ష్ఠిరు దారుణదండకలితుఁ జేయం దగదే. 174
మత్తకోకిల. జీవ మేటికి రాజ్య మేటికిఁ [1]జెల్లుఁ జుట్టల బిడ్డలం
జావఁ జూచినయట్టిద్రోహికి సర్వభోగము లేటికిఁ
నావుడుఁ మఱుమాట లాడఁగ నాలు కాడక యుండి య
ద్దేవి యూర్పు నిగిడ్చె నుష్ణము దీర్ఘముం బరుషంబుగన్. 175
వ. ఇట్లాధృతరాష్ట్రమహిషి యతనియుచితవచనంబులు విని యూరకయుండె నతం
డంజలిపుటంబు ఫాలంబున మోపి యానతుం డయ్యో బట్టావృతనయన యగు
నప్పతివ్రతదృష్టి పట్టంబునంచుసందునం జని యజ్జనపతిపదనఖంబులం జెందిన
నవి గందినం జూచి సవ్యసాచి జనార్దనునెనుకకుం జనియె సమీరసుతుండును
మాద్రీసుతులునుం దిరుగుడువడి రప్పుడు గాంధారరాజనందన క్రోధంబు దక్కి
ధర్మపుత్రాదులదెస మాతృభావం బలవడ సాంత్వనస్వరంబునం గుంతీసందర్శ
నంబు సేయరన్నా యని పలికిన నప్పురుషసత్తములు చిత్తంబులకలంక డిందు
వడ నందఱు నొక్కటఁ గుంతి యున్న దెసకుఁ జన నక్కుంతిభోజనందన వారిం
గలయం గనుంగొని. 176

పాండవులు కుంతీదేవికడకు గాంధారిపంపునం బోవుట.

అంబురుహవృత్తము. పెద్దయుఁగాలము వారలఁజూడఁగఁబ్రేముడించుచు దుర్భరా
పద్దశ [2]నొందుట నమ్మహితాత్ములపట్టు లందఱుఁ ద్రుంగుటం
దద్దయు శోకమునం బొరి నశ్రులధార లొల్క వగర్పుతో

1 జెలులఁ. 2 నుండుట.

నద్దురవస్థ తెఱంగు గనుంగొని యంతకంటెను నార్తు లై. 177

వ. చరణంబులు దొట్రిల్లం జని తచ్చరణంబులమీఁద వ్రాలి. 178

తే. ఏడ్వ నందఱుఁ బైఁ జేతు లిడుచుఁ బెలుచ, నేడ్చి యద్దేవి వారల నెత్తి వేఱు
వేఱ మేనులు నివురుచు వివిధదారు,ణా స్త్రశస్త్రవ్రణప్రచయములు గాంచి.179

క. అచ్చోటు లంటి చూచుచు, వెచ్చనియూర్పులు నిగుడ్చు వేగుచుఁ బొగులుం
గ్రుచ్చి కవుంగిటఁ జేర్చును, వచ్చితిరే నృపకుమారవరులార యనున్. 180

సీ. ఆసమయంబున నప్పాండుభూపాలపత్నికి శోకాగ్ని ప్రజ్వరిల్లఁ
దత్సమీపమునకు ద్రౌపది విన్ననిమోముపైఁ గన్నీరు ముసుఁగు వడఁగఁ
బదముల నట దొట్రుపాటు వాటిల్లంగ దైన్య మాకారంబు దాల్చినట్టి
తెఱఁగునఁ జనుదెంచి దేవి సౌభద్రుఁ డై ననీమనుమ లెం దరిగి రెంత

తే. యేనిఁ గాలంబు నిసుఁ జూడ రిప్పు డిచటి, కేల రా రంచు నడుగులమ్రోలనేల
వ్రాలె వికలాంగి యై తెంచి వైవ నెండ, దాఁకి [1]వందినతీఁగచందంబు దోఁప.

వ. ఇట్లు మేదినింబడి రోదనంబు నేయునయ్యుగ్మలిమీఁద నొఱగి తానునుం బెద్ద
యెలుఁగున నేడ్చి గ్రుచ్చి యెత్తి యక్కునం జేర్చి యూరార్చి యత్తన్వియుం
దనయులుం దోడన చనుదేరఁ గుంతి గాంధారికడకుం జనియె నప్పుడు ద్రౌపది
యాధృతరాష్ట్రపత్ని పాదంబులకు మ్రొక్కి యడలున వెక్కుచున్న నద్దేవి
యిమ్ముద్దియ నుద్దేశించి. 182

మత్తకోకిల. పుత్రి యిట్లగునమ్మ శోకముఁ బొంది కుందుచు నున్న నీ
గాత్ర మొండొకకీడు పాటిలి కందుఁ బాండుతనూభవుల్
పుత్రవర్గము గన్న చో నెద భూరితాపముఁ బొందుడుం
బౌత్రహీనతఁ బడ్డగొంతికిఁ బాయ నేర్చునె నెవ్వగల్. 183

క. నిను నే ని ట్లూరార్చెద, నను నీ వూరార్ప వలదె నానీ తెఱఁగుల్
విను మొక్కరూప మన కే,మనఁ గలదు విధాత క్రూరుఁ డై పఱుపంగన్. 184

ప్రహరణకలితవృత్తము. ఇది యిటు లగు ట ల్లజోగి పలికె నా
విదురుఁడు సభ గోవిదులు వొగడఁగా
నది వినియును నే నడఁపన దురితం
బొదవెఁ[2]గలఁక నే టొలయ కుడుగు నే. 185

వ. ఇట్లనియెదం గాక నాచేతఁ బోవునే యెవ్వరు నేమి సేయుదురు కాలవశంబున
నవశ్యభావి యైనది యయ్యె నుపశమింపు మని పలికె నని యిట్లు పాండవులు
ధృతరాష్ట్రుని గాంధారిని ననునయించిన తెఱం గెఱింగించిన నాభంగి నుపశ
మిత క్రోధ యైనగాంధారరాజనందన పదంపడి యెవ్విధంబున వర్తించె ధర్మ
తనయుననంతరవర్తనం బెప్పాటఁ జెల్లె నని యడుగుటయును. 186

---

1 వ్రందిన. 2 నకట నే టొలయ.

శిఖరిణీవృత్తము.—

తపస్స్వాధ్యాయాదిక్షపితమలచిత్తప్రకలితా
విపజ్జాలజ్వాలావిరమణసుధావృష్టిలలితా
జపాపుష్పక్షీరచ్ఛవికిరణసంసర్జనధురా
సపర్యానిర్వాహప్రచురకలనస్థైర్యమధురా. 187

క. సాత్యవతేయాదిమహా, మత్యవగమ్యప్రకారమధురపిలాసా
సత్యత్వానంతత్వని, రత్యయశుభసారమయసమగ్రవికాసా 188

మాలిని.—

సదసదనభిషిక్తా సంభృతానందభక్తా
విదళితదురితాలీ విశ్వనిర్వాహశాలీ
మదవదసురభేదీ మానసాసుప్రమోదీ
వదనజనితవిప్రా వైభవానందదీప్రా. 189

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున స్త్రీపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

స్త్రీపర్వము, ద్వితీయాశ్వాసము.



మత్కీర్తిమదత్యభి
రామాకృతిసద్గుణాభిరతిమత్పుణ్య
గ్రామాకృతి [1]మత్సంప
త్ప్యామోదితభక్తలోక హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు ఫాంచాలి నూఱడం బలికినయనంతరంబ పతివ్రతాశిరోమణియు మహాభాగయు సత్యవచనయు నగునయ్యాంబికేయుభార్యకుం బాకాశార్యమునీంద్రవరప్రదానంబునం బ్రాప్తం బై తాత్కాలికం బయినదివ్యదృష్టివిభవంబున నిజవ్రతహాని లేనితెఱంగున సంగరతలం బఖిలంబును నధికవిస్తారదూరప్రాప్తం బయ్యు నాలోకనగోచరం బగుటయు. 2

మణిగణనికరము. గొడుగులషఱీయలు గుఱుకులు గొనుటక్
సిడములతునియలు సెదరి యునికిఁ బెం
[2]దడిగలుఁ బడగలు దఱచు మురియ లై
పుడమిఁ గలయుటకుఁ బొగు లొలయ మదిన్. 3

క. నఱు మైనకాల్బలంబులు, నఱవఱ లయి యున్నయట్టియరదంబులుఁ బెం
దఱ చ్ఛగుసూతాంగకములు, నొఱగిన రథ్యములగములు నుల్ల మలంపన్. 4

లయగ్రాహి. రావుతులతుండములు, మావఁతులనుగ్గుఁ దుర
గావలిశవంబులు గజావయవరాశీ
భావభయదస్థలులుఁ బ్రేవులును గండలును
బ్రోవు లయి పెన్నెదడుపై విరిసి రక్త
స్రావమునఁ బెల్లయినశేవమునఁ జూడఁ గడు
నేవ మగుపట్ల మృతభావగతు లయ్యెన్

---

1 సుత్సవవ,క్ష్యామోదిత. 2 దడఁబడి పడగలు.

జీవములఁ బాయరొకొ నా వికచవక్త్రముల
తో వఱులురాజులు మనోవికృతి సేయన్. 5

లయగ్రాహి. హారరుచులుఁ హృదయహారితరమూర్తి లగు
వారు హరినీలమణిభారవిలసత్కే-
యూరబాహులాంశుచయచారుతరరేఖి లగు
వారు నవవజ్రరుచిరోరుఘృణిమతోఁ-
టీరరమణీయు లగువారు గరుడాశ్మమయ
భూరికటకద్యుతివిహారపరిశోభా
స్ఫారు లగువారలును బోరఁ బడి నెత్తురులఁ
గూరుటఁ గరం బెడఁద కారటము సేయన్. 6

లయగ్రాహి. అమ్ములును విండ్లుఁ బరిఘమ్ములును దోమరచ
యమ్ములును గుంతనికరమ్ములుఁ గనత్ఖ
డ్గమ్ములు నహీనముసలమ్ములును జక్రనివ
హమ్ములును లోనగునసమ్మతమహో గ్ర
స్త్రమ్ములును గండలును నెమ్ములుఁ గపాలములు
సమ్మిళితరూపశకలమ్ము లయి సంగ్రా
మ మ్మతులదారుణవిధ మ్మగుటఁ దెల్పు టధి
క మ్మగుకలంక హృదయమ్మున కొనర్పన్. 7

లయగ్రాహి. కుత్తుకలబంటి యగునెత్తురులు దోయిళుల
నెత్తి చవి గ్రోలుచును జిత్తములు దృప్తిఁ
జూ త్తిలి నితాంతమదమత్తములుగాఁ జటుల
నృత్తములు సేయుచుఁ జలత్తసువికారో
ద్వృత్తకటుహాసముల రిత్త లగుదుర్వచన
వృత్తులను నొండొరుల నెత్తికొని మాంసం
బ త్తి లినుటఁ వికటవృత్తు లగురాక్షసుల
మొత్తము పరిక్షుభితచిత్తత యొనర్పన్. 8

సీ. ప్రేవులు గండలు పెఱికి పేటాడి యంగదఁ గొని మెదళు లగల్చికొనుచు
రాగిలి రక్తంబు ద్రావుచు లోచనగుళికల నొలిచి మ్రింగుచును గుండె
కాయ లాదటమెయిఁ గబళించుచును గ్రొవ్వు దెమలిచినములుచు నెముకయూట
చవి గొని యానుచుఁ జావకయున్న రూపులు సచ్చుటకుఁగాఁగఁ బెలుచఁ దన్ని
తే. కొనిన వెఱఁ బాయఁ బాఱుచుఁ జెనకి తొడరి
కాటు లాడుచు నున్న సృగాలములను

గాకములు రాఁబులుఁగులును గ్రద్దలును వృ
కంబులును మానసము వికలంబు సేయ. 9

వ. అగ్గాంధార రాజనందన కేలను గలయంగనుంగొనియెఁదదవసరంబున సాత్యవతేయుండు కౌంతేయుల రావించి బంధుశోకంబులకుఁ [1]గాలోచితాచారసహితంబుగా నగ్నిసంస్కారంబు సేయుండని పనిచి యంతర్ధానంబు నేసె వారు ధృతరాష్ట్రుం బొదివికొని వాసుదేవపురస్సరు లయి యప్పనికిం జనుచుఁ గౌరవకాంతలఁ దత్పరిదేశంబునకు నడపించిన నప్పడఁతులు పతులును సుతులును సోదరులును బుత్రులును మిత్రులును గుణంబులై పడియున్నఁ జూచి చెయ్వోది మేదినినొఱగువారును వావిడిచి యఱచువారును బురపురంబొక్కువారును బడి పొరలుచుఁ బొగులువారును వేనలులు వీడి వెన్నుల విరియం దిరుగువారును బలవించువారును జెరొక్కాని యగ్గించువారును మ్రాన్పడువారును మోములుం దలలును మోఁదుకొనువారును నై రప్పు డాదుర్యోధనజనని జనార్దనుం జెరొక్కాని చేరం బిలిచి పరమశోకార్త యగుచు నతని కిట్లనియె. 10

గాంధారి పాలికలను చూచి కృష్ణునితోఁ జెప్పి దుఃఖించుట.

సీ. చూడుము ధృతరాష్ట్రకోడండ్రఁ గన్నార వీరెక కన్నీరు పై వెల్లిగొనఁగ
దీనతఁ బొందెడునాననంబుల విప్రలాపంబు లైనసల్లాపములను
నడలు చొండొరులకు నన్న లఁ దమ్ముల రూపించి వేర్వేఱఁ జూపుటయును
బొరిమొగంబులు సూచి పురపురఁబొక్కుచుఁ దలలల్లఁదూలంగ నిలుచుటలును

తే. గలిగి [2]యలిగెడువారికన్నులకుఁ బండు,నగుచునున్నారు కాకులు మగలతనువు
లెక్కియున్నను చేష్టలు దక్కి కొంద, ఱిడువఁ జేయాడ కున్న వారంబుజాక్షి.

మానిని. కూలియుఁ గాంతి యిగుర్పగఁ దేజము గుందక వహ్నులు గ్రూరశిఖా
జాల మడంగియుఁ జాయ వెలింగెడుచందము నొందిరి శౌల్యుఁడుఁ బౌం
చాలుఁడుఁ గర్ణుఁడుఁ జాపగురుండును శాంతనవుండు నిజంబున కీ
బాలుఁడు వీరిప్రభం గడచెం గుణభద్రునిఁ గంచె సుభద్రసుతున్. 12

ఆ. ప్రభువు లంతనంత రాజిల్ల నెడనెడ, వీరయోధతతులు వెలుఁగుచుండ
గ్రహచయమునఁ దారకప్రకరంబునఁ, బొలుచుగగనతలము బోలెఁ గలను.13

సీ అర్జునభీష్మచాపాచార్యభీమకర్ణాదులమహితదివ్యాస్త్రవితతు
లాడిన నొండొకకీడు రా నేరమి వీతవికార మై వీరయోధ
చారుశరీరసంచయ ముండఁగా దీనిఁ గంకశివాగృధ్రకాకకులము
లాదిగాఁ గలుగుక్రవ్యాదముల్ పీకుపీఁ కాడుట నెంగిలి యయ్యె నకట

తే. హంసతూలికాతల్పములందుఁ బొందు
భోగిజనములమృదుగాత్రములు ముకుంద

1 గాలోచితోపచారంబుగా. 2 యల్లెడ.

కంఱెఁ బరుసనిధరణిభాగమునఁ గూలి
యున్నయవి సూచువారలయుల్ల ముడుక. 14

క. చెవిని సొగియించువీణా, రవమును గానంబు వేణురావము నిత్యో
త్సవముగ వినురాజులకడ, [1]శివారుతము చెలఁగుచునికి చిత్త మలం చెన్. 15

తే. సారచందనహృద్యకస్తూరికాది, [2]లేపనాలిప్తి నుండెడు భూపవర్య
లకట శోణితపంకదిగ్ధాంగు లగుటఁ, గనుట కోర్వ రాదయ్యెడుఁ గమలనాభ.

క. వనితలు మేలపుమెయి మెలు,పునఁ దిగిచిన నొప్పహారములు మొదలగుప్ర
న్ననితొడవులు గ్రద్దలు దివి,యనరేంద్రులు గొంద అునికి యచ్యుత కంటే.

క. ప్రాణంబులు విడిచియును గృ,పాణాదులు విడువ కున్న భటు లారయ స
ప్రాణులపోలెం బ్రథన,క్షోణికిఁ దొడ వగుచు నున్కి చూడుము కృష్ణా. 18

క. సూరెలను వందిజను లిం,పారఁగ నుతియింప నొప్పనట్టిమహీశుల్
నారీజనములు సుట్టుం, జేరి పనువ్రచుండ నునికిసేసె నలంతన్. 19

తే. కూరు మొన పెట్టినట్టులు గొంద అుజ్జ్వ
లాయుధములు గంకటములు నమర నున్నఁ
జూచి చావనివా రని చూడు చేర
నరుగ కున్నవి కంకగృధ్రాదు లనికి. 20

వ. ఇది యంతయు నీచే సాధితం బైనకార్యం బని పలికి పెండియు. 21

సీ. అట్టలకడ ను త్తమాంగముల్ గానక యలమట నలుగడ లరయువారుఁ
దలలు చేతులఁ గొని తనువు ల త్తలమునఁ దఱచు పీనుఁగులలోఁ దడవువారు
శిరములు మేనులఁ జేర్చి భావించి నిజాస్యముల్ వ్రేసికొం చఱచువారు
తునియలుపెకైక్కినఁ బనివడిగూర్చి రూపులుగనుంగొని మూర్ఛమునుఁగువారు

తే. నైనకారవపాంచాల మానినీజ,నముల నచ్యుత చూడుము నాథజనక
పుత్రసోదరశవముల పొంత కేఁగి, పెక్కుదురవస్థ లొందెద రక్క టకట. 22

తే. అవయవములు రూపఱుగఁ గ్రవ్యాదభతీ
తంబు లై యున్కిఁ గొన్నిశవంబు లువిద
లెంత సూచియు నవి గొంద తెఱుఁగఁజాల
రయ్యెదరు సూడు తమబంధు లగుటఁ గృష్ణ. 23

క. ఇట్టివి యెల్లను గనుఁగొను, కట్టఁడితన మొందునట్లుగా నేమొకొ తో
ల్పుట్టువునం జేసితి నీ, చుట్టల నిటు సూడకుండఁ జొప్పడ దయ్యెన్. 24

క. అని పలుకునపుడు ధర్మ్యో,ధనునికళేబరము దృగ్గతం బగుటయు న
వ్వనిత యిలఁ ద్రెళ్లి నటికిన, యనఁటి క్రియఁ మూర్ఛఁ జిత్త మవశం బైనన్.

---

1 శివారుతము లెసఁగుచునికి. 2 లేపనాలిప్త మొందెదు.

గాంధారి దుర్యోధనునికళేబరంబు చూచి పలవించుట.

వ. ఇట్లు మూర్ఛిల్లి కొండొకసేపునకుం దెలిసి గాంధారి పరిచారిక లూఁదికొని పోవ నప్పుత్రశోవంబుకడకుఁ బోయి. 26

తరల. విపులవక్షముమీఁద నశ్రులు వెల్లిగొల్పుచు వ్రాలి యో
నృపతికుంజర కౌరవేశ్వర నేల నిమ్మెయి నీయుదా
త్తపుశరీరముఁ బొందఁ బాడియె తల్లి వచ్చిన భక్తితో
సుపచరింపక లాఁతి వై యిటు లూరకుండుట యుక్తమే. 27

వ. అని మఱియు ననేకప్రకారంబులం బలవించుచు హాహాకారంబు లెసంగ రోద నంబు చేసి యాసుబలనందన తనసమీపంబునకుఁ జనుదెంచియున్న యుపేం ద్రున కిట్లనియె. 28

మంగళమహాశ్రీవృత్తము.

ఈతఁడు రణంబునకు నెత్తి చనుచుండియును నెంతయును భక్తిఁ గని నాకుం
బ్రీతియెసఁగం బలికి బ్రేమ మొలయం బొగడి పెద్దయు వినీతినిరతుం డై
చేతులు మొగిడ్చి జయసిద్ధియుఁగ దీవన విశిష్టదయ నిమ్మనిన ధర్మం
బేతల ననూన మగునిద్ధజయ మాతలకు నె ట్లయిన సిద్ధ మగు నంటిన్. 29

వ. ఇ ట్లన నేల యుంటేని. 30

మానినీవృత్తము. జూదమునప్పుడు సర్వజనంబులు చూచి భయంపడి యిప్పని యి
మ్మేదిని సేనలకుం గురుకోటికి మృత్యువు గాని నిజం బలఁతి
బో దని యాడరె యమ్మెయి నాదగుబుద్ధికిఁ దోఁచినసత్యము దా
మోదర పాటిలదే కొడుకంచుఁ బ్రియోక్తులు వల్కిన చెంపు సెడున్. 31

వ. వినుము దీవనకుం బొరక మధ్యస్థపుమాట లాడుటయ కాదు మఱి నే నప్పు డతనితోడ. 32

తే. ఆహవంబునయందు నీ వోహటించి, పోవ సడి వచ్చు సడికంచెఁ జావు మేలు
శస్త్రజీవితఁ బరలోకసౌఖ్య మనుభ,వింపు మమరత్వసంపద వెలయు మంటి. 33

క. అని చెప్పి యుంటి నాచె,ప్పినయట్లులు సేసి యితఁడు పేరును చెంపుం
గని యుండఁగ ని ట్లడలున, మునుఁగు టరయ గడుపుశోకమున పెంపుసుమీ.

ఆ. అరివిభుర్ది యితనికై వగ పేటికిఁ, బుణ్యలోకమునకుఁ బోయె ననుచు
నుండ నోపె నేని నుల్లంబు ధృతరాష్ట్ర, దిక్కు లేమిఁ దలఁచి పొక్కకున్నె. 35

వ. అని వెండియు. 36

సరసిజవృ. శ్రీరమ్యత్వం బారఁగఁ జెంపూర్జితముగ మణివిరచితమకుటములుం
దారుం జూడఁ సారవిభూతిఁ ధరణిపు లనిమిషధవనిభు లగుచుఁ
భూరిప్రీతిఁ సూరులఁ గొల్వఁ భువనవినుత మగుపాలుపు వెలయ ము
న్నీరా జుండుఁ దారుణదైవం బిటువఱచునె తుది నితనిఁ గటకటా. 37

తే. కనకబహుచిరత్న మయపీఠమున మృగాతు, లాలవట్టంబు లిడఁ జెలు వమరునట్టి
కౌరవేంద్రుండు పెనునేలఁ గంకపక్ష, పవనహతుఁ డయ్యెఁ జూచి తెపద్మనాభ.

క. ఈరాజు భీమసేనును, దారోగ్రపరాక్రమమున ధరణి నొఱిగి దు
ర్వారమదవారణము కం,ఠీరవమువిహారమునఁ బడినగతిఁ బొలిచెన్. 39

క. విదురుఁడుఁ దండ్రియుఁ దనకుం, బదివేలవిధములఁ జెప్పఁ బాటింపఁడు దు
ర్మదమునఁ దగియెడుబుద్ధులు, విధి మూఁడినమర్త్యుఁ డేల వినుఁ నుచితోక్తుల్.

క. పదునొకఁ డక్షౌహిణు లే, [1]పాదవఁగ నలిఁ గొలువ నొప్పు నుర్వీశ్వరుఁడే
తుది నిష్పరివారుం డై, గదఁ జేకొని యొంటి పోరి కలనిం బడియెన్. 41

తే. ధరణిగజఘోటకములొప్పఁ ధార్తరాష్ట్రు, లెల్లఁబొలుపారఁగాఁగంటినిప్పుడవి
నాశ మొందినఁ బొడఱి నలినగాభ, యది పరాధీనముగఁ జూచునట్టిదయ్యె.42

వ. అని దుర్యోధనవల్లభ [2]నిరీక్షించి మాధవు నుద్దేశించి యి ట్లనియె. 43

ఆ. కొడుకుచావుకంటెఁ గోడలియడలునఁ, బెరిఁగి శోకవహ్ని దరికొనంగ
నంతరంగ మిప్పు డగ్గల మెరియంగఁ, దొడఁగె దీని కేదితుది యుపేంద్ర. 44

సీ చూడు మిమ్ముద్దియసుతుఁ జూచి వదన మ్లాన్చుచుఁ బ్రాణేశునాననంబు
పైఁ జూడ్కి యడరించి పాణితలంబున నందంద నెత్తెమొగ మడిచికొనుచు
మరలఁ బుత్రునిదెస కరిగినమనసు పేరడలున మునుఁగంగ నతనిచెన్ను
మోమునఁ దనమోము మోపి మూర్ఛిల్లుచుఁ దెలిసివల్లభునురఃస్థలముఁ గ్రుమ్ము

తే. నుడుకుఁగన్నీరఁ దడియంగ నొఱిగుచును వి
చేష్ట యై యూర కుండుచుఁ జెలులతోడఁ
దిరిగి పొగులంగ వేనలి విరియ మేన
నవులఁ దిరుగుచు నున్నది యక్కటకట. 45

వ. అని వెండియు. 46

సీ ఈసుమధ్యమ యిమ్మహీశ్వరుబాహుతలంబున లలితోపలాలనంబు
నొంది రాగిల్లెడునుల్లంబుతో నుండు నింకిట నిమ్ముగ్ధ నెట్లు సూడ
వచ్చుఁ గనుంగొన వశము గా దిది యిట్టికొడుకును మనుమండుఁ బుడమి నిట్లు
పడియుండఁ జూచెడుపాపజాతికి నిప్పు డవియక నిగ్గడి గైనయినుప

తే. గుండియకుఁ జేటు పా టింకఁ బుండరీక,నయన యెన్నఁడు లేమి నిర్ణయముగాదె
యింత కోర్చెడునట్టివా రెన్నఁడేని, నుర్వి నెందేనిగలుగుదురొక్కొ యొరులు.

క. జననియు భార్యయు నే మైన నేమి వేదములు బొంకునకుఁ జొరమి నిజం
బని పుణ్యలోక మగు నని, తనకార్యము సూచె నిట్లు తగునె యితనికిన్. 48

వ. అని యనేకభంగుల విలాపంబు సేసి తక్కటితనయులదెస నాలోకించి విష్ణు
దేవునితో ని ట్లనియె. 49

---

1 పొదవఁబొదువ దొప్పనట్టియుర్వీ. 2 యగు భానుమతి.

భాస్కరవిలసితవృ. కౌరవనృపతితనూజశతంబుం గంచు పవనసుతుపటుభుజలీలా
ఘోరతఁ దడఁబడ మేదినిమీఁదం గూలె వికటముఖకరచరణత్వం
బేరి కయినఁ గనుఁగొన్న విషాదం బెంతయు మది నొలయఁగఁ బ్రియకాంతల్
చేరి విలపనము దద్దయు నార్తిం జేయఁగ నునికి వనట [1]తిరిఁ బెట్టన్. 49

తే. చందనార్ద్రకుట్టిమములఁ జరణతలము, [2]లొందుటకు నేవగించునయ్యవిదలిపుడు
నెత్తుకుల శేవ మెక్కిన నేఁ బొరలు, చున్న వా రేమి సెప్పుదు నుడుకుపేర్మి. 50

క. బాలలుఁ దరుణులుఁ బ్రౌఢలుఁ, దూలెడువికలాంగకములతోఁ డెందములఁ
వాలినవిరహానలముల, పా లై వందురెద రొక్కభంగిన యకటా. 51

క. బలదర్పధైర్యశౌర్యో,జ్జ్వలు లగుధృతరాష్ట్రసుతుల సతులకు ని ట్లా
కులతమయి వనట పెల్లునఁ, దలరవలసె దిక్కుమాలి దైవముచెయిదిన్. 52

క. నిజభూషణాతపత్ర, ధ్వజకంకటఖండవేష్టితము లైనకురు
ప్రజగాత్రశకలములు వా,రిజనాభ కనుంగొనంగ రెట్టించె వగల్. 53

క. జననియుఁ దండ్రియుఁ [3]దోలుబా,మునఁ జేసినపాపకర్మమునఁ గాక సుయో
ధనుఁడు మొద లయిననూర్వర, ననఘుఁడు ధర్మజుఁడు నామమడఁపఁగఁదగునే.

గాంధారి దుశ్శాసనునికళేబరంబు చూచి విలపించుట.

సీ. అచ్యుత వీఁడె మహాభీలభుజుఁ డగు భీముగదాహతి భూమిఁ గూలి
యాతనిచేత సర్వాంగంబులందును గలుగు క్రొన్నెత్తురు కాంక్షఁ ద్రావఁ
బడి మఱి తెగటారి పడియున్న వాఁడు దుశ్శాసనుఁ డీతండు సభకు ద్రుపద
పుత్రి నీడిచి తెచ్చి పాలుపతనమ్మునఁ బతులసన్నిధి గురుతీతివిధనకుఁ

తే. గర్ణునకుఁ జిత్తసంప్రీతి గాఁగఁ దూల,పుచ్చెఁ బెక్కువిధంబుల నొచ్చి యామృ
గాక్షి యప్పుడు మారుతి యంతరంగ, మేర్పఁ దలఁపించుదానన యింత పుట్ట.

క. ఆసభ నమ్మెయి నీదు,శ్శాసనుఁ డప్పాండుపుత్రసతిఁ గ్రూరాత్ముం
డై [4]సంక లేక పెద్దయుఁ, గాసిం బెట్టంగ నెఱిఁగి కలఁగినమదితోన్. 56

వ. ఏను దుర్యోధనునితో ని ట్లంటి. 57

తరువోజ. [5]హరిచేత రక్షిత యైనపాంచాలి కగునయ్య యిమ్మెయి నత్యంతనీచ
పరిభవదుర్గఖంబుపాల్ నేఁత మీఁదు పరికింప కున్నఁ గీడ్పాటిల్ల కున్నె
యరికంజకుంజరుఁ డగుభీముఁ బల్కు లనుబరిగోలల నలఁచుట మేలె
వెరవిడి వేవేగ విడువుము గారవింపు మీవంశపవిత్ర నోపుత్ర. 58

క. క్రూరాత్ముఁడు నీచుఁడు గాం,ధారవిభునిఁ దొఱఁగు పాండుతనయులఁ బుణ్య
ప్రారంభులఁ గూడి మనుము, కౌరవకులమెల్ల బ్రదుకఁగాఁ బొగ డొందన్. 59

క. అని యెన్ని భంగులను జె,ప్పినఁ దా నప్పలుకు లెల్లఁ బెడచెవులం బె

---

1 యిగిరించెఁ. 2 సోఁపుటకు. 3 బ్రియలును, మును సేసిన. 4 సంకటపడఁ బెద్ద. 5 అర యక సభలోన నత్తోయజాక్షి నమ్మెయి దయమాలి యత్యంత.

ట్టె నుదగ్రుఁడు దగుకార్యము, గనునె వశం బగునె దైవగతిఁ దప్పింపన్. 60

తే. నాఁటిమాట లుల్లంబున నాటియుండ, నొవ్వుతోఁ దఱి వేచి నేఁ డివ్విధమునఁ
బఱిచె భీముండునొప్పింపఁబడినత్రాఁచు,పాముపగసాటి తెగటార్చుభంగిఁ గృష్ణ.

క. తగుఁ బగ దీర్చుట యిమ్మెఁ, దగ వగునే నెత్తు రెత్తి త్రావుట భీముం
డు గడుఁ ఘోరము నేసెను, మగల కతిక్రూ ద్రవృత్తమా పొగ డొసఁగున్

తరల. కరములుం జరణంబులుఁ 1విరి గల్లి సాఁగి వికీర్ణ మై
యురము నిర్భరవైకృతంబుగ నుర్వి దైల్లి సుతుండు గే
సరినఖంబుల వ్రవ్వఁబడ్డగజంబుచాడ్పున నుండఁగాఁ
గరుణ మాత్మకు నింత మిక్కిలి గాక యున్నె జనార్దనా. 63

సీ. వీఁడె వికర్ణుండు వాఁడిమెఱుంగు మేఘంబులగములమధ్యంబునందుఁ
దేజరిల్లెడుమాడ్కి రాజిలుచున్న వాఁ డతిసాంద్రహస్తికాయములలోనఁ
గార్ముకజ్యాకిణకఠిన మై యున్న యిబ్బాలునిముంజేయి బాలగృధ్ర
మోపదు కబళించియును జంచుపుటమునఁ జీరంగఁ జూచితే శౌరి యతని

తే. రమణి పొరిఁబొరిఁ గన్నీరు గ్రమ్మ జుట్టు, మెఱఁగి కాకుల గ్రద్దలఁ దొలఁగనడుచు
చున్న యది పాసి యవివోవకున్న నిట్లు, సూతు రే తల్లు లెందును సుతుల నకట.

క. మాఱుతనందనుఁ గ్రపు, నా రాచము లొడల నాటినం జచ్చియు న
వ్వీరకుమారుం డుజ్జ్వల, చారుత్వముఁ బొయ కున్న చందముఁ గంటే 65

క. అనిమొన నెవ్వరికిని మా,ర్కొన రానిఘనుండు దుర్ముఖుఁడు భీమునిచే
వినిపాతితుఁ డై భూరజ,మున బ్రుంగుడునడ్డవాఁడు మురహర కంటే. 66

తే. నక్కతోఁడెలు వీనియాననముసగము, దిన్న యవి యట్టులయ్యెనునున్న యొప్పు
దొరసి సప్తమినాఁటిచందురునిఁ 2బోలె, చూడు భావించి దీపితశూరవంశ. 67

మత్తకోకిల. శూరసేనుఁడు భీమసేననిషూదితుం డయి చుట్టు నం
భోరుహానన లార్తి మూర్తతఁ బొందిన ట్లతికూజితా
హారవంబులతోడఁ గుమ్మర నల్ల వాఁడె వికారితా
కారుఁ డై పడియున్న వాఁడు వృకంబుఁ బక్షులు జించినన్. 68

సీ. అంగంబు కోమల మంతరంగంబు చాతుర్యనిరూఢంబు శౌర్యఘనుఁడు
వీఁడె గోవింద వివింశతి యీతండు సొబగుండు మెలఁతలు సుట్టు నెపుడు
నప్సరోగణ మమరాధిపుఁ గొలిచెడు చాడ్పునఁ బాయక సమ్మదంబు
చిగురొత్త నుండుదు రగరుకస్తూరికాచందనాద్యనులేపశాలి యిపుడు

తే. గ్రద్దలును గాకులునుజుట్టుఁ గదిసియుండఁ,దఱిచునెత్తుటఁ దోఁగినతనువుఁదాను
నున్న వాఁడు గానాకర్ణనోత్సుకుండు, నక్క లఱిచెడుచేరువ నక్కటకట. 69

తే. కనకపుంఖశరావృతగాత్రుఁ డైన

---

1 బరి. 2 భోలి.

దుష్ప్రేహుఁడు చచ్చి యుండియుఁ దోయజాక్ష
వికచనవకర్ణికారసంవేష్టనంబు
గలుగుశైలంబు లెఱుఁగునఁ బోలిచెఁ జూడు. 70

గాంధారి యభిమన్యుకళేబరంబు గనుంగొని ప్రలాపించుట.

వ. అని మఱియు ని ట్లనియె. 71

లయవిభాతి. అరయ నిది పెద్ద యని పరులమొనఁ జిత్తమున
సరకుగొన కుగ్ర మగుబరవస మెలర్పం
ద్వరితగతిఁ జొచ్చి కురువరుఁడు దలరం గవిసి
కరితతులుఁ దేరులనికరములుఁ దురంగో
త్కరములును గాల్బలము [1]నెరవులునుఁ గీటడఁగ
శరగురుఁడుఁ గర్ణుఁడును గురుసుతుఁడు మద్రే
శ్వరుఁడుఁ గృపుఁడుం బరవఁ బరఁగి దివిజుల్ వొగడ
ధరఁ బడి ముకుంద మననరతనయుఁ డొప్పెన్. 72

ఆ. పాడి మాలి తన్నుఁ బలుపురు పొదివినఁ, బోరి తద్ద డప్పిఁ గూరి నిదుర
పోయెనొక్కొ సుభద్రపుత్రుండు మృతుఁడైనఁ, జెలువ మింతయేల కలుగ నేర్చు.

సీ. ఉత్తర యిక్కుమారోత్తమునురమున వ్రాలి మోమునఁ దనవదనకమల
మందంద నేర్చుచున్న ది మున్ను గన్నంత మెలఁగంగ నేరక చెలులమాటు
గొను సిగ్గు పెంపున వనట ని ట్లయ్యె నిప్పుడు మాటిమాటికిఁ బొలఁతి ప్రియునిఁ
గనుఁగొని బిగియారఁ గౌఁగిలించుచు శిర మూరుతలంబున నునిచి పాణి

తే. పల్లవంబున నానన మల్లనల్ల, దొడయుచును నిన్నుఁ జూచుచుఁ దోడుతోడఁ
బొడమ[3] పెల్లునఁ గన్నీరు దుడిచికొనుచు, నలఁత పెనువెల్లి దేలెడునంబుజాక్ష.

వ. వింటె యవ్వనితవిలాపంబు. 75

సీ. భద్రచారిత్ర సుభద్రను నిర్జరప్రతిమాను లగుపాండురాజసుతులఁ
బాసి యెం దరిగితి పార్థనిపట్టి నచ్యుతునియల్లుని సమరోర్వీ జెనసి
పరిమార్పఁ [4]జాలి రెవ్వరు పెక్కుభంగుల మాటలాడఁగ మఱుమాట లేల
యాడవు నాతోడ నస్త్రగురుండుఁ దత్తనయుండుఁ గృపుఁడు రాధాసుతుండుఁ

తే. బాడిమానసులండ్రునిన్బాలు నొకనిఁ,బొదివి రిస్సిరొ పెక్కండ్రుప్రోడలిదియు
మగఁటిమియె క్రించుపనికిట్లు దెగినయప్ప,డుల్లములువారలకునెట్టులుండెనొక్కో.

క. పాండవులును బాంచాలురు, దండిమగలుఁ వారు సూడఁ దలఁకక నిన్నుఁ
భండనమునఁ బడ వైవఁగ, గండు గలుగు టద్భుతంబు గాదె తలంపన్. 77

క. తనలేనిచోటఁ బలుపురు, నినుఁ జుట్టును ముట్టి యొక్కఁ డిరి వధిం
చినవంచనకు ధనంజయు,ఁడున మెచ్చియి నురియునొక్కొ మన్మథమూర్తీ. 78

---

1 నరవరులుఁ గీడ్వడఁగ. 2 బఱుపడఁ. 3 పెల్లగు కన్నీరు. 4 జాల రెవ్వరుఁ బెక్కు.

తరల. అరుల నెల్లను గెల్చి మేదిని యంతయుం గొని తేజమ్ము
సిరియుఁ బెంపును గీ ర్తియుఁ విలసిల్లఁగా మనుచుండియుం
బురుషసింహులు పాండుభూవగపుత్రు లక్కట మోదముం
బొరయ నేర్తురె నిన్నుఁ గోల్పడిపోయి పుష్కరలోచనా. 79

క నీమూ ర్తియందుఁ బ్రాణము, లేమిఁ దెలిసి యుండఁ జంచలింపక జీవం
బేమికతంబునఁ గలిగియె, నామేను దొఱఁగి పోదు నాథ యెఱుంగన్. 80

సీ. దేవలోకంబున నీవిప్పు డెవ్వతఁ దీపారుపలుకులఁ దేర్చి కురులు
పుడుకుచుఁ దగ నన్న పోలె లోలాత్మఁగాఁ జేయుచున్నాఁడవు చెలువు నేర్పు
మెఱయంగ నచ్చరతెఱవలమనములు గలఁచి యాడుదు గాక యలఁతిఁ బోదె
యంగనాగోష్ఠి సున్నపుడు నానడవడి బుద్ధిఁ దలంతె ని న్నొండఁ గాంచి

ఆ. యీఱునెలలు వోయె నంతియ యింతియ, కాని లేదె తొంటిమేనఁ జేసి
నట్టి మేలు మోహనాకార యభిమన్యు, వీర నిర్వికార వినుతసార. 81

వ. అను చున్నది యిట్లు పలవింప విరాటనందనం దదీయజననీప్రముఖబాంధవ స్త్రీజనంబు లచ్చటు వాయం దిగిచి పొగులుచుం గొనిపోయిరి వారలం గనుం గొనుము. 82

కవిరాజవిరాజితము. గురునిశరంబులు దాఁకిన మేదినిఁ గూలి విరాటుఁడు పేరిననె
త్తురుల మునింగిన మేనును దానును ధూళి సమారుఁడు మోముపయిం
బొరిఁబొరిఁ జల్లఁగ నున్కి గనుంగొని పొడ్డఁగ నశ్రులు హా యనుచుం
బురపురఁ బొక్కెద లెమ్మెయిఁ జోపినఁ బోవక మూఁగెడుఁ బక్షితతుల్. 83

క. అకటకట యుత్తరుఁడు గొం,డొకకాంభోజుండునుం గడుఁ బొలుఁడు వా
లికకైదువు లాడిన నే,ల కొఱగి యొప్పి రభిమన్యులక్ష్మణుల క్రియన్. 84

సీ. పాండుపుత్రులభుజాబలమున కులుకక యెవ్వీరుప్రాపున నెదురు నడచె
దుర్యోధనుఁడుగొంతితొలుచూలికెవ్వఁడు హృదయశల్యంబయినిదుర సెఱుచు
నట్టికర్ణుండు మదాంధసింధురము బలోద్ధతద్విరదమహోగ్రవిక్ర
మమునఁ గీటడఁగినమాడ్కి నర్జునుబలుగడిమిచేఁ దెగటార్పఁబడియె వీని

ఆ. బాహువిలసనమునఁ బడిన మహోద్యోధ, వరు లనేకు లితఁ డవార్యరోష
దూషితాత్ముండు పరుషభాషణశీలుండు, ధైర్యధనుఁడు దాన శౌర్యశాలి. 85

వ. వినుమవ్వీరోత్తముండు 86

క. పిఱుఁదం గురుధరణీపతి, నఱచేతం బ్రాణములు ఘనారాతిబలం
బఱనితెగువ ముందటఁ బె,న్గొఱుత చిత్తమునఁ బెట్టికొని విహరించెన్. 87

తే. ఇతనిచుట్టును గలకలమెసఁగ రోద,నంబు సేయుపత్నీనివహంబులోనఁ
గంటె వృషసేనుతల్లి యగ్గలపుటడలు, మూర్తి యైనతెఱంగున నార్తిఁ దూలె. 88

వ. ఈరమణీరత్నంబు ధరణీతలంబునం బొరలుచు. 89

తే. పరశురాముని శాపంబు బాణశక్తి, గ్రాపు బ్రాహ్మణశాపంబు రథము సిక్కు
వఱుప గాండీవధరుచేతి మెఱుఁగుటమ్ము, మన్ని గొనియెనె యోకర్ణ మగలరాజ.
వ. అని మఱియుం బలుదెఱంగులం బలవించి యుత్థిత యై యాలోకించి. 91
తే. కాకులును గ్రద్దలును దిన్నఁ [1]గడును ద్రెస్సి
యపరపక్షచతుర్దశి యమృతకరుని
కరణి నొప్పెడుకర్ణు మొగంబుమీఁద
వనిత యందంద మోపెడుఁ దనమొగంబు. 92
ఉత్సాహవృత్తము. వాఁడిమగఁడు నిద్రపోవు వాలుమృగముఁ బోలె నై
వీఁడె బాహ్లికుండు వృష్ణివీర చూడు చచ్చియుం
బోఁడి దొఱఁగ కున్న యట్టిపొల్పునఁ బెలింగె వె
న్నీఁ డితండు [2]బలము లెన్ని యేనిఁ బెల్లు ద్రోచినన్.
తే. మేనఁ బ్రాణము వాసినమీఁద మొగము
బొఱసి యుండునె యెందు నిత్తెఱఁగుకాంతి
తోడఁ బున్న మనాఁటిచందురునిచంద
మమరెఁ జూడు మిక్కురుపృథ్వునాననంబు.

గాంధారి సైంధవునికళేబరము చూచి వాపోవుట.

సీ. పల్కుతప్పమి నెఱపంగఁ దలంచి యుత్సాహంబు వాటించి సవ్యసాచి
దురోదనుండును దొరలు ననేకసైన్యంబులు నంతంత నడ్డపడఁగఁ
దెరలిచి వడి మెడద్రెవ్వ నేసినఁ బడి యున్నాఁడు సైంధవుఁ డుఱక ద్రుపద
తనయఁగాననమునఁ గొనిచన్న నాఁడ తాఁదెగినాఁడు గాఁడె కౌంతేయు లపుడు.
తే. దయ దలిర్పంగ దుస్సలఁ దలఁచి యలుక, గ్రాఁచి మందల విడిచిరిగాక వైవ
కృతము దప్పింప రాకున్కికతన నిపుడు, వారు విడిచి రిమ్ముద్దియ వలనికరుణ.
తే. హృదయమున వగ లేనియట్టిట్టు నట్టుఁ, దిరుగుచున్న ది దుస్సల నరునిశిరముఁ
గాన కీకూతు నిమ్మెయిఁ గనుటకంటె, దలఁప నెక్కుడుదుగిఖంబుగలదె కృష్ణ.
వ. నాఁటిరాత్రి యరులు చేసికొనినప్రతిజ్ఞ వేగులవారిచేత దుస్సల విని సైంధ
వునికి బుద్ధి చెప్పిన తెఱంగు లవి వినుము. 97
సీ. విజయుప్రతిజ్ఞకుఁ ద్రిజగంబులోపల నడ్డంబు లేదు సు మ్మధికుఁ డంటిఁ
గురురాజుసైన్యంబుబిరుదునమ్మకుమంటి గురుఁడు పార్థునకు మార్కొనఁడయంటి
నరు డాయ నొకనికైనను బుద్ధిగొన దంటి సమరంబు నీకు నసాధ్య మంటి
ధర్మపుత్రుఁడు నిన్ను దయఁగాచుఁ బొ మ్మంటి నామాట వినఁగదె నాథ యంటి
ఆ. రాజతిలక రాజరాజకంఠీరవ, రాజరత్న దివసరాజతేజ
రాజరాజ యనుచు రాజన్య సైంధవ, రాజుఁ బనువుచుండె నాజిలోన. 98
తే. తోడఁబుట్టువు విధవ యై తొలఁగి యునికి

1 గడమద్రెస్సి. 2 రిపుబలంబు లెన్నియేనిఁ ద్రోచినన్.

కోర్చి చలమునఁ బతిఁ దెగటార్చి సంత
సించితిరె తండ్రులార మీరంచుఁ బొండు
పుత్రకుల దూఱుచున్న ది పొలఁతి వించె. 99

ఉత్సాహవృత్తము. తనయుఁ గాచుపనికిఁ బూని ధర్మపుత్రవాయునం
దనులుఁ గవలుఁ జేయఁ గలుగు దండిమగలు సేనలం
గొని వడిం గడంగ సరకు గొనక నిల్చి యొక్కఁడుం
బెనఁగి యాఁగె సైంధవుండు బిరుదు దక్కుఁడుం గదే. 100

తే. తప్పు సైంధవుపైఁ బెట్టఁ దగునొ తగదొ
పార్థుప్రతినకు నొక్కండ పాత్ర మయ్యెఁ
దాన యందఱి నాఁగుట తప్పు గాదె
యదియ సౌభద్రమృతిహేతు వగుట లేదె. 101

తే. బోరగిలఁ బడ్డవాఁడు గపోల మొకటి
పుడమి మోచినయది మోము పొలుపు సెడదు
వీఁడె చూచితె శల్యుండు వెడలి యున్న
జిహ్వ దినియెడు వాయసశ్రేణి కృష్ణ. 102

క. ఇట్టపుసె మాద్రితోడం, [1]బుట్టె ననక యితని ధర్మపుత్రునకుఁ గడుం
బెట్టిదుఁ డై చంపవలసెఁ, జుట్టపుఁదన మేల రాజసుతులకుఁ గలుగున్. 103

క. సెల్లుఁడు యమతనయునితో, నెల్లగుణంబులను జాల నెనయుదు నని తా
నుల్లమున నిశ్చయించుం, జెల్లం బో పోఁ బగఱ చే నిట్లయ్యెన్. 104

వ. అమ్మహీవిభుండు. 105

భుజంగప్రయాతము. కురుక్షోణినాథుండు గోరంగ మైత్రిన్
ధురం దాల్చి తా నేర్పుతో సారథిత్వం
బరిశ్రేణిసంత్రాసి యై పూని కర్ణం
బరిక్షోభితుం జేసె భాషాస్త్రపఙ్క్తిన్. 106

ఆ. అధిక పంక పతిత మై యున్న యాఁబోతుఁ, బొదివి యున్న మొదవుకడుపువోలె
సున్న వారు సూడు ముపిదలు దైన్య మా,స్యముల నెలవుకొనఁగ శల్యు బలసి.

మత్తకోకిల. చూచితే భగదత్తు నీతఁడు శూరతామహిమన్ నరుఁ
వీచిసన్నిభబాణపఙ్క్తుల [2]వెట్టఁ జేసె మహేంద్రుతో
నేచి పోరుబలుండువోలె సహింప కీతని నిట్లు గాఁ
జూచి తాతనిమీఁదినెయ్యముసొంపునన్ మురమర్దనా. 108

క. పులుఁగులును మెకంబులునుం, దొలిచి తినిన [3]నెలవు దప్పి తొలఁగియుఁ గంటే
తల నున్న కనకదామము, పొలుపు దెగం బాయ దీనృపుం గమలాక్షుఁ. 109

---

1 బుట్టుననక. 2 వేఁడఁ జేసి. 3 చెలువు నెలవు దొంకియుఁ.

గాంధారి శరతల్పగతుం డగుభీష్ముఁడ్డేఁకించి శోకింపుట.

సీ. బలశౌర్యములఁ దనపాటిగా నెందును మానవు నొరుఁ జూప లేనియట్టి
శంతనుపుత్రుఁడే శత్రులబాహుదర్పంబున రణభూమిఁ బడియెఁ దన్ను
వాలాయమును గెల్వ వచ్చునే చంపికొం డని పాండుసుతులపై నగ్గలంపుఁ
గరుణ మర్మము సెప్పఁగాక యెమ్మెయి నైన నతనిష్ఠ యెప్పుడు నతనియందుఁ
ఆ. గలదు గాఁదె తండ్రి కార్యంబునకుఁ గాఁగ, రాజ్య ముడిగి పూనె బ్రహ్మచర్య
మితనిఁ జెప్పి చెప్పనితరుండు పౌరుష, కలితసంభవుండు గలఁడె కృష్ణ. 110
క. కురువంశ మెడల వచ్చినఁ, బరమోపాయమున మగుడఁ బడసెఁ బడిసెం
గురునికరముతోడన యి,ప్పురుషుఁడు పురుషార్థసారభూషణుఁడు గదే. 111
క. దేవుఁడు గా కితఁడు నరుఁడు, నా వచ్చునె నిష్ఠ పెంపునం బ్రాణంబుల్
తా వలసినపుడ విడువం, గా వేడుక నునిచినాఁడు గాఁదె తనువునన్. 112
ఆ. తీవ్ర బాణజాల దీప్తులు పరఁగించి, పాండుతనయసైన్యబహుళతమము
లీలఁ బదిదినములు నోలి వినోదించి, యకట భీష్మభానుఁ డస్తమించె. 113
క. శరవణమునందుఁ బొలుపుం, బొరసినగాంగేయతోడఁ బోల్పఁగ ననుఁ వై 114
శరతల్పంబునఁ జేఁజో, భరితుఁడు గాంగేయుఁ డొప్పెఁ బంకజనాభా.
తే. అర్జునుఁడు వెట్టి నీతని కంపపాన్పు,నకుఁ దగంగ నిశాతబాణముల మూఁట
నలవరించినతలగడ యస్త్రజనిత, వారిఁ దృప్తునిఁ జేసె నవీరవరుఁడు 115
క. వీరశయనమున గంగకు,మారుఁడు కల్పక్రియమున మార్తాండుఁడుం సం
చార మెడలి ధరఁ బడి యొ,ప్పారెడుచందమున వెలిఁగె నంబురుహాక్షా. 116
క. దేవవ్రతుండు గీర్వా,ణావాసంబునకుఁ జనినయట కురునికరం
బీవాని నడిగి తెలియు నొ,కో విశ్రుతధర్మసంప్రయోగవిధంబుల్. 117
సీ. పగవారిమొన లను[1]పల్లెరులం గాల్చి మడిసెఁ గుంభజుఁ డనియెడుదవాగ్ని
యెన్నియస్త్రము లింద్రుఁ డెఱుఁగు నన్నింటను బరిణతుం డీతండు భార్గవునకు
నె ట్లట్ల సువిధేయ మిమ్మహాత్మునకు ధనుర్వేద మితనికి సర్వవేద
ములుఁ బరిచితము లియ్యలఘుతేజునిశిక్షఁ గాదె పార్థుఁడు గార్ష్ణకమున మేటి
ఆ. యయ్యెఁ దక్కు-కౌరవాన్వయజాతులు, సాత్యకియును నివ్విశాలబుద్ధి
నాశ్రయించుటను మహాస్త్రవిత్తము లైరి, యోధు లింతవార లుర్వి గలరె.
క. వివిధమహాస్త్రంబులు గా, లవశతఁ జెడెఁ గాక శౌర్యలంపటు నియ్యా
ధవరునిఁ బగవారికిఁ జే,ర వశం బగు నెట్లు సంగరంబునఁ గృష్ణా. 119
తే. గురుని మున్నిడుకొని కాదె కురుకుమారు, లనికిఁ బిలిచిరి ధర్మపుత్రాదులయిన
వాలుమగల నట్లంతటివాఁడుఁ బగఱు, నఱికివైచినఁ బడియున్న నెఱుఁగు గంఱె.
తోటకము. సతతంబును శిష్యులు సద్వినయా

1 బల్ల్-ననము గాల్చి.

న్వితు లై ప్రణమిల్లెడు వీరిపద
ద్వితయంబు గడుం జెడఁ దిన్నవి సూ
చితె నక్కలు దైవముచెప్పుఁ గటా. 121

ఆ. ద్రుపదతనయుఁ డక్టె ద్రోణునితలఁ గోయు, వాఁడు విధికి నెట్టివారి నెట్టి
తెఱఁగు సేయ రాదు దీనికి నే మను,వార మిది యసంభవంబు గాదె. 122

సీ. కృపునితోఁబుట్టువు కృపి తనభ ర్తద్రోణాచార్యపాల దైన్యంబు [1]విపుల
వేణియు మొగమునవెంట ముసుంగు వడంగ రాల్పడినయెలుంగుతోడఁ
బలవించి పలవించి బహుశిష్య లయ్యతిరథవర్యు నస్త్రశస్త్రములు రథము
నవయవంబులును జితాకలనంబు నేయుచు సామగానసంయుక్తవదను

ఆ. లగుట సూచి సామ మతికరుణంబుగాఁ, దాను బొడఁ జొచ్చె మానితాగ్ని
సొద నమర్చి యవ్విశుద్ధాత్ము నొండొక, యగ్ని వోలెఁ బెట్టి రందుఁ గృష్ణ.123

క కృపి మున్నుగ శిష్యులు సొద, యపసవ్యముగాఁగఁ దిరిగి యరిగిరి శోకా
ర్తపుటొడళులతో గంగకు, నపగతశరవిద్య యయ్యె నవని కటకటా. 124

ఆ. సోమదత్తసుతునిఁ జూడుము సాత్యకి, దూష్యభంగి శిరముఁ దునుమ నొఱగి
యున్న వాఁడు గ్రద్ద లొలిచి తినంగ నీ, సుకృతపరుని నిట్లు సూడ వలసె.125

వ. సోమదత్తుండు పుత్రశోకాయత్తచిత్తుం డై యుండి తన్ను సాత్యకి గవిసినప్పుడు
తనకొడుకునెడ నతండు సేసినయధర్మం బుగ్గడించి గర్హించినవిధంబు మృతుం
డైనను మొగంబునం దోఁచుచున్న ది భూరిశ్రవుతల్లి యది [2]యతనిని వల్లభుని
బొరిందొరిం గనుంగొనుచు గద్గదకంఠంబుతో నాసోమదత్తు నుద్దేశించి. 126

సీ. ఓరాజ కల్పక్షయోపమానం బగుకౌరవజాతిసంక్షయము చూడ
కున్నాఁడ వధికదానోజ్జ్వలు బహుమహాధ్వరకర్త భూరిశ్రవసుఁడు నీదు
గారాబుపట్టి సంక్రందననందను దుర్విక్రమంబునఁ దునుమఁబడిన
బాహువు సాత్యకి పాపకర్మంబున సంఛిన్న మైనమస్తకము నై మ

ఆ. హీతలమునఁ బడియె నిష్పుణ్యసంతతి, దిక్కు సూడ వేల యొక్కమాటు
కొడుకుచుట్టు నేర్చుకోడండ్ర యలమట, యరయ విట్లు దగునె యధిప నీకు.

క. వీ రేవు రొంటి చీరలుఁ, దారును విరిదలలతోడఁ దద్దయు నడలుం
గూరి పల్మఱించెదరు నిను, సారసికలభీతిరుతులచందము దోఁపన్. 128

ఆ. ఆలమునకు వెడలునప్పు డిచ్చితి నీదు, పసిఁడిగొడుగు సుతుఁడు లసితవిభవుఁ
డగుట కది నివృత్త మై పడి యున్న ది, యక్కుమారురథమునందుఁ జూడు.

క. అని పనుపుచున్న యడి య,వ్వనితను గోడండ్రఁ జూడ వశమే ఘనుఁ డ
ర్జునుఁ డిట్టినీచకర్మం,బున కెట్టులు సొచ్చెనో కుపురుషుఁడపోలెన్. 130

కవిరాజవిరాజితము. వినుమది సాత్యకి చచ్చుట కోర్వక వీరవరుండగుపార్థుఁడు నే

1 గడుర, వేణియుఁ. 2 యతని వల్లభుఁడు.

సినతగ వైనను నయ్యె నతం డటు చే నఱుక మని యైనమహా
త్మునిఁ గని యుబ్బుచు సాత్యకి యే మని త్రుంచె శిరంబు కడంగి జగం
బున నొరు లింత నికృష్టపుఁగర్మముపొంతను బోదురె చక్రధరా. 131

క. ఇక్కు-రువరునాఁడ్రులలో, నొక్క-త యతిరమ్యమూ ర్తి యుత్సంగమునం
దక్క-ర మిడికొని పనివెడు, నెక్కు-డువగ నూనె యదె మహీధర కంటే. 132

సీ. మెలుపారఁగాఁ బట్టి మొలనూలిమణులు గదల్చుచుఁ దిగుచుచుఁ దగులొనర్చుఁ
జనుఁగవమీఁది కల్లన వచ్చి లలితవిమర్దనంబున లజ్జ మరలఁ ద్రోచు
నాభి యూపులు జఘనము మెత్తమెత్తనయొత్తి ముదంబున నుల్ల [1]మాన్చు
ననయంబుఁ దిన్న నియనువున గనయంబు ప్రిదులంగ మెలఁగి సొక్కొదవఁ జేయు

ఆ. నిక్క-రంబు నెయ్య మెక్కింప నేరంగఁ, దగిలి [2]సంతతంబుఁ దలఁచునట్టి
భంగి మెఱయ గీడువఱుపంగఁ గొనియాఁడ, వలఁతి నీఱు సేయవలసె దీని. 133

ఆ. ఒరునితోడఁ బోర హరి సూడ సి గ్గతి, యేసె విజయుఁ డతనియేటు సభల
నమ్ముకుందుఁ [3]డెట్టు లగ్గించు నట్టివి,వ్వచ్చుఁ డేమిభంగి మెచ్చుఁ దన్ను. 134

వ. అని యిట్లు విలాపంబు జేసి యూఁక కున్న దిన్నాతిం దక్క-టియొలనాగ లేలిన
దానిఁ బోలెఁ బొదివికొని యున్న వా రాలోకింపుము. 135

గాంధారి శకునిశరీరంబు గాంచి యతనిచేత లుగ్గడించి శోకించుట.

సీ. మేనల్లుఁ డగునకుఁలానుజు నేటులఁ బడియుండి శకునులపాలు వడ్డ
శకునిఁ జూచితె ముసంహార యితఁడు మాయాజాలములకు నాఁ డోజ సకల
మాయలు నీచేత మడిసె దుర్ద్యూతంబు నొనరించి రాజ్యంబు గొనియె ధర్మ
తనయునిచే నిర్దు దనచెద్దు ఫలియించె నని యనుజూదంబునందుఁ బ్రాణ

ఆ. మోటుపడియె నెత్తమాటకు నీతండు, గఱచు పెల్ల గురునికాయనాశ
మునకు నయ్యె సీనృపుఁడ కాఁడె పాండునం,దనులతోడివైరమునకుఁ గర్త.

క. హిత మొనరించెద నంచుఁ, ధృతరాష్ట్రతనూభవునకుఁ దెక్కలికాఁ డై
మృతియొనరించెం దానును, మృతుఁ డయ్యెను భ్రాతృపుత్రమిత్రయుతముగన్.

మత్తకోకిల. వార లస్త్రహతాంగు లై యనవద్యలోకము గాంచి రీ
వైర కర్తయు నట్లు గాంచెను వారి నల్పవిచారులం
బోరి కెత్తెడునట్లుగాఁ దగఁ బొంది వెట్టులఁ జేసె నీ
క్రూరుఁ డందును నన్నదమ్ములకుఁ విరోధము సేయఁడే. 138

క. రుచిరాంగదు నస్త్రనిచయ, నిచితాంగకునిం గలింగనృపుఁ గంటి సమి
ద్విచరణవిహరణమున నిత, డచలితధృతి యగుటయొఱుఁగ నయ్యెడుఁ గృష్ణా.

ఆ. ఇతని చుట్టునున్న యెలనాగ లడలునఁ, గూరి వందియును ముకుంద యొప్పు

1 మాన్చు. 2 సంతసంబు. 3 డట్టు లగ్గించుటెట్టి విద్య.

వాయ కున్న వారు బలితంపువడఁ బడ్డ,పుప్పదామకములపాలుపు దోఁప. 140

ఉత్సాహవృత్తము. మానినీజనంబు సేరి మగధనాథుఁ డగుజయ
త్సేనుచుట్టు సేడ్వ నధికదీననాదములకు నా
మానసంబు సాంద్రకరుణమయతఁ బొందె మోహనం
బైనయిట్టియేడ్పు లెందు నంబుజాక్ష వింటిమే. 141

సీ. కోసలనాథుండు భాసురమూర్తి బృహద్బలుచుట్టుఁ బ్రియాంగనాజ
నంబులు సేరి కంపంబుతోడఁ జెమర్చు కరముల నభిమన్యుకరవిముక్త
శరములఁ జెఱుకుచు బొరిమూర్ఛ బొరయుచు నప్పటికప్పటి కథనిముఖముఁ
దేతే చూచుచు విధిఁ దిట్టుచు శోకాగ్ని నుల్లంబు లెరియంగ నున్న వారు

ఆ. తునిమి వైవ నెండఁ దనికినఁ బెద్దయు, వంది చూడ్కి దిగువ వలను కలిమి
దొఱఁగ కున్నయట్టితోయజంబులచంద, మయ్యో జూడ వీరియాననములు.142

వ. ద్రోణబాణపరిపీడితప్రాణు లై పడియున్న వారు ధృష్టద్యుమ్ననందనులు. 143

మత్తకోకిల. అంగదంబులుఁ గంకణంబులు హారవల్లులు నాదిగా
నంగకంబులభూషణంబులు హరికాంతి వెలుంగఁగా
సంగరాంగణభూమికిం దమచారుభావ మలంక్రియా
సంగతిం గలిగింప నొప్పిరి శౌరి చూచిలె వీరలన్. 144

నర్కుటము. త్వరితరథాశ్వమారుత[1]గతస్ఫురితాకృతి యై
శరబహుళార్చిరుద్ధమవిశాలతఁ బొల్చుధను
ర్ధరుఁ డనుచిచ్చుపై శలభకోటిగతిం బడి ప్రమ
దిరిఁ గనుఁగొంచె యేచ్ఛర నుదీర్ణులఁ గేకయులన్. 145

క. పంచాననంబుచేతం, బంచత్వముఁ బొంది యున్న బంధురకరిఁ బో
లించుటకుం దగి యొప్పెం, బొంచాలుఁడు ద్రోణుకడిమిఁ బడి కంసారీ. 146

క. ద్రుపదనృపాలునిధవళా,తపత్ర మస్త్రంబు లెచ్చోటు దాకక జిగి యా
రిపాలిచె శారదచంద్రుం, డుపమాపాత్రంబు గాఁగ నుర్వి యనుదివిన్. 147

తే. వల్లభులును గోడండ్రు నీవసుమతీశ్వరునకు నగ్నిసంస్కారంబు నొనరఁ జేసి
యుష్మల్లికమునఁ దద్దయు వెమ్మునంత,రంగములతోడ నరిగిరి గంగదెసకు. 148

క. ద్రోణుఁడు దలరం దలపడి, బాణకళావేది చేదిపతి యుజ్జ్వలత
ద్బాణమతిఁ గూలి సమర, క్షోణిపరిష్కార మగుచు శోభిల్లెఁ గడున్. 149

తే. తలయుఁ గాళ్ళులుఁ దమయూరుతలములందు
బెట్టికొని వీనిభార్యలు బెట్టిదంపు
టడలుతాఁకునఁ [2]గడు బెగ డారఁ గూరు
నుల్లములతోడఁ బలవించు చున్న వారు. 150

---

1 జవస్ఫురి. 2 బలు బెగ డార; గడు వగ వార.

క. మానవనాథు లనేకులు, వీనిభుజావిక్రమంబు వేడిఁ బడిరి నీ
మేనమఱఁది శిశుపాలుని, సూనుం డీధృష్టకేతుఁ జూచితె కృష్ణా. 151

ఉత్సాహవృత్తము. అతనినందనుఁడు సుకేతుఁ డల్లవాఁడె ద్రోణపా
తితుఁడు వీనిఁ జూడఁగా మదిఁ సుయోధనుండుఁ ద
త్సుతుఁడు దోఁచు చున్నవారు శోకవహ్ని తాప మూ
ర్ఛితము గాఁగ బంధుజనులచిత్త మెంత గుందునో. 152

తే. అల్ల వారె యపంతీశు లధికబాహు, బలులు విందానువిందులు బహుళభూష
ణోజ్జ్వలులు పడియున్న వా రుగ్రవాయు, పతితకుసుమితనవసాలభంగి దోఁప. 153

వ. అని చూపి యి ట్లనియె. 154

సీ. శాంతనవుండు నాచార్యుండుఁ గర్ణుండు భూరిశ్రవుఁడు గురుపుత్రకుండుఁ
గృపుఁడు సైంధవుఁడును గృతవర్మయును గురురాజు నమానుషరథికవరులుఁ
గలయంగ నెన్నెడుంకొలఁదులవారె వా రలిగినఁ జెడుదు రయ్యమరు లైన
నట్టివీరుల బారి కగపడి యుండియు నేమియుఁ గా రైతి రీవుఁ బాండు

తే. తనయు లందఱు నీకూర్మితమ్ముఁడును మ
హాద్భుత మ్మిది దలఁప భీష్మాదు లైన
వారి నఱు పోర నిర్జింప వచ్చు నెట్టి
పనియు భరమె దైవమునకుఁ బద్మనాభ. 155

వ. దైవంబు దుర్యోధనాదు లగునూర్వురకు నొక్కెత్తున నిట్లగునే యనియెండియు.

తరువోజ. కురురాజు మొదలైనకొడుకులనెల్లఁ గోలొప్పు టిప్పుడు గోవింద కలిగె
నరిగితి సంధి సేయఁగ రాక 1యున్న నట యప్డు నీ చెప్ప లైనది కాదె
పరమహితంబుగఁ బలికిరి గంగపట్టియు విదురుండు పాటించి పెక్కు
వెరవుల నొత్తిన విన నైతి నావిపేకుల 2చూపేల వృథ వోవ నేర్చు. 157

వ. అని పలికి పళ్చాత్తాపదుఃఖంబు పెల్లున నొల్లంబోయి తెలిసి చిత్తస్థాయి యైన పుత్రశోకం బడరి యలఁతి గానియలఁతఁ బెట్టనూర కుండి యక్కారవరాజ పత్ని పద్మనాభుదెసఁ గనుంగొని కోపోద్దీపిత యై. 158

సీ. ధృతరాష్ట్రపాండుభూపతులకుమారులు తమలోన నీసున సమరమునకుఁ
దొడఁగిన నీ వడ్డపడ వైతి తగుచాలు మానిసుల్ గలిగియు మాననీయ
వాక్యుండ వయ్యును శక్యసమస్తకార్యుం డనఁ బేరొక్కనియును నుపేక్ష
చేసితి కురురాజుఁ జెఱుపన తిరిగితి నిఖలరాజులఁ బదనీకములను

ఆ. నామ మడఁచి తెల్ల భూములుఁ బాడయ్యె, నంతవట్టు ఫలము ననుభవింపు
మే పడంగ నిన్ను శాపానలజ్వాల, దగ్ధమూర్తిఁ జేయుదాన వినుము. 159

---

1 మునుప న ట్లొప్ప కీవప్పు డనినట్లకాదు. 2 మాటేల.

గాంధారి శ్రీకృష్ణునకు శాపం బిచ్చుట.

సీ. వూని పాతివ్రత్యపుణ్యఫలంబున సంపాదితం బైనసార[1]తపము
బలిమి సాధనముగాఁ బలికెద ను త్తమజ్ఞాతులఁ దమలోన సంగరమునఁ
బొలియఁ జేసితి గాన పొలియుదు రన్యోన్యభూతుకులై భవజ్జాతిజనులు
నీవును దప్పక నేఁ డాదిగా ముప్ప[2]దా బగునేఁ డైన యద్దినమున
తే. నరయ ది క్కెవ్వరును లేనియగ్గలంపుఁ, గుత్సితంపుఁదెఱంగునఁ గూలువాఁడ
విట్లు మీవధూజనములు నేడ్చువారు, పతుల సుతులను బంధులఁ బనివి పనివి.
క. అని ఘోరంబుగఁ బలికిన, విని విపులమనస్కుఁ డైనవిష్ణుఁడు చిఱున
వ్వున నానన మొప్పఁగ న,న్వనితకు ని ట్లనియె గౌరవస్తుత్యముగన్. 161
తే మున్న కాదె యాదవులకు మునివ రేణ్య, కలితదారుణశాపంబు గలదు నీకు
నేల చర్వితచర్వణ మిట్లు సేయ, దీన నీ వేమి త్రవ్వితి దానిఁ జెపుమ. 162
క. యదువంశజాతులకుఁ ద,ప్పదు నాశము వారి సురలుఁ బరిమార్పఁగ లే
రది కారణంబు గాఁగఁ దె,గుదు రొండొరుచేత రణము ఘోరత్వమునన్. 163
తే. అనినపలుకులు విని పాండుతనయు లెదలు, వెఱపు పెంపునఁ గంపింప విహ్వలించి
యాత్మజీవితములదెస నాస లఱుడు, వదల విడిచిరి కౌరవవంశవర్య. 164
వ. ఇట్లు పలికినయచ్యుతుం డద్దేవి నుద్దేశించి లేవమ్మా మృతు లైనసకలబంధు
మిత్రులకు నగ్నికార్యంబులు సేయింప వలయు నని వెండియు. 165
సీ. వినుము గాంధారి నీతనయుండు చేయుదుర్నయము లెఱుంగవె నాకు నీకు
శాంతనవునకు నాచార్యునకును బాహ్లికునకుఁ దండ్రికి మాన్యఁ గొలఁదిగాని
[3]దుర్హానమున నట్లు దొడరి యి ట్లయ్యె మీయపరాధమున వచ్చినట్టికీడు
నకు నింతనొవ్వంగ ననుబల్కఁదగునె యుమ్మలికంబు ధృతిఁబట్టి మాన్పుమింకఁ
తే. జేటునకుఁ జావునకు వగఁ జెందుజనుల
కిసుమడింపదె మానసమున నలంత
రాచకూఁతుండ్రు సుతుల సంగ్రామనిరత
హృదయు లగువారిఁ గాంచఁ గోరుదుర కాదె. 166
వ. అని చెవి సూఁడినట్లు పలికిన విని నిరు త్తరయై గాంధారి యూరకుండె నట్టియెడ
ధృతరాష్ట్రుండు ధర్మనందనుతో నీవు మనమొనలం గలజనులకొలంది రొఱుం
గుదు చచ్చినవారిలెక్క దలంతేని నా కెఱింగింపు మని పల్కిన విను మెఱుక
పడ్డవా [4]రు త్తమజనంబులు డెబ్బదియాఱుకోట్లు నిరువదివేలును మ్రుక్కఁడి
మూఁక యిరువదినాలుగువేలు ముస్నూటయిరువండ్రుఁ దెగి రని చెప్పిన
నమ్మనుజపతి వీ రిందఱు నేగతికిఁ బోదు రనుటయు. 167
తే. ఎవ్వ రాత్మదేహములు సమిద్ధ మైన
యస్త్రవహ్ని వేలిచిరి వా రమరలోక

---

1 ఫలము. 2 దాఱపయేఁడగు నద్దినమున. 3 దుర్హానియట్టులు. 4 ముప్పరంబులు.

మునకుఁ జని [1]నిర్జరాంగనాజనవిలసితుఁ
డైనయమరేంద్రునకుఁ బూజ్యు లగుదు రధిప. 168

క. తఱుచుగ శస్త్రాస్త్రంబులు, నెఱుకలు దూఱినఁ జలించి నిజధైర్యంబుల్
మఱచి తెరలి చచ్చిరి కొందఱు గుహ్యకగతికిఁ బోవఁదగుదురు వారల్. 169

క. సమరమున నెత్తెఱుంగున, సమసినను గీడు తెరువు చన [2]రుత్తమలో
కమునకు పోదురు జనములు, ప్రముదితు లై యండ్రు బుధులు పౌరవముఖ్యా.

క. అనిన విని నాథవంతులు, ననాథులును నైనవీరి కందఱకుఁ గృపా
ధనలోల చేయఁగా వ,చ్చున కాదే యగ్ని కార్యశోభనముఁ దగన్. 171

వ. అని పలుకుటయు ధర్మనందనుం డి ట్లను నీయఖిలజనంబులు నాహితాగ్నుల యట్ల యట్లుం గాక వీర లిందఱు కుదకదహనక్రియాకరణయోగ్యులును లేరు మన మేది కొలఁదిగా నిప్పని సేయుద మని పలికి తా రజ్ఞాతవాసంబు నిర్వహించి సముచితప్రకారంబున విరాటాదులచేతం బరిజ్ఞాతు లైనసమయంబున సంగతుం డై యది మొదలుగాఁ జెల్లెఁడుశాంతికపౌష్టికాదిశ్రౌతస్మార్తక్రియాకలాపంబులు నడపుచుం దమయొద్ద నున్న ధౌమ్యు నాలోకించి విదురుని సంజయునిఁ గనుంగొని మీరు భరతకులులకుం దక్కు ననాథవంతు లైనవారలకు విధ్యుక్తంబుగా నగ్నిసంస్కారంబు సేయుం డని పనిచి యత్తెఱుంగునకుం దోడుపడుటకై సూతజనంబులను దత్కాలసమాగతు లైనకరిపురజనంబులోనం దగువారి నిరూపించి మున్న తెప్పించినచందనాగురుఖండక్షౌమవసనకస్తూరికాకుంకుమఘృతతైలప్రభృతు లగువలయువస్తువు లాధ్యాయ్యముఖ్యుల కొప్పించి నవా రయ్యవసరంబునం గూడికొనినబహుబ్రాహ్మణసంఘంబులతోఁ జని దురోదనదుశ్శాసనకర్ణశల్యాదులకు నభిమన్యుఘటోత్కచవిరాటధృష్టకేతు ప్రముఖులకును దక్కును బేరెఱుకపడునానాదేశాధీశులకుం బ్రచురకాష్ఠసంచయంబులను భగ్నరథావయవధ్వజధనుశ్శరకంతాదులను సొదలు వేర్పించి పితృమేధక్రియలు నడపి చిచ్చునం జొనిపి యనాథవంతు లైనభూకాంతుల ననేకసహస్రసంఖ్యులం బ్రోవులుగాఁ బెట్టించి సమగ్రదారుసముదయంబులమర్చి యగ్నియిచ్చి రప్పుడు ఋగ్యజుర్గపతనరవంబులును సామగానాదంబులును రమణీరోదనధ్వనులును రోదసీకుహరంబు నిండె ధూమంబున దిక్కులు పిక్కటిల్లెఁ జేతనభూతంబుల క్కెల్ల విపులవిషాదం బావహిల్లెనవ్విధంబునం దగవు నడపించి. 172

కుంతి ధర్మజునకుఁ గర్ణుఁడు దనకొడు కగుట దెలుపుట.

సీ. భూవర కురువంశపుంగవ్రం డగుధర్మతనయుండు ధృతరాష్ట్ర వినయ మొప్ప
మున్నిడుకొని యాఁడు మొత్తంబు దోడ్కొని బాంధుజనంబులు బలసి రాఁగ
నరిగి గంగాస్నాన మాచరించి తిలోదకప్రదానము సర్వకారవులకు

---

1 నిర్జరాదరంబుగ విలసితు. 2 దుమరుల్లో, కమునక.

నయ్యాంబికేయుఁడు నక్కురుభార్యలు ననుజులుఁ దానును నధికనిష్ఠఁ
ఆ. జేసి రతనికడకు నాసమయంబున, నడలు నెమ్మనమున నడరి కృష్ణ.
కన్ననీరు మొగము గప్పంగఁ జని కుంతి, యెల్ల వారు వినఁగ నిట్టు లనియె.
తరల. మిమును కౌరవకోటికిం దనవిల్లు పెట్టనికోటగా
నని యొనర్చి భవద్బలంబుల నన్నిటిన్ మిము నేపురం
దనిపి యంబరచారు లెల్లను దన్ను మెచ్చి నుతింపఁ బా
ర్థనిమహాస్త్రము బల్విడిం దలద్రుంపఁ గూలినకర్ణునిన్. 174
క. జను లెల్లను రాధేయుం, డనుటను మీరలును వాని నట్టులకా నె
మ్మనమునఁ దలంతు రటు గా, దనఘ మదీయాత్మజన్మ మాతం డౌటన్. 175
ఆ. మీకు నగ్రజుండు నాకు భాస్కరుదయ, లలితకవచకుండలములతోడఁ
బుట్టినాఁడు గానఁ బోయంగవలయుఁ ది,లోదకంబు లమ్మహోన్నతునకు. 176
వ. అని తదీయజన్మప్రకారంబును దివాకరప్రసాదభావంబును జెప్పుటయు దుస్స
హంబు లగునమ్మాటలు చెవులు సూఁడిన ట్లయినఁ బాండవులు పరమదుఃఖా
వేశంబు నొంది రందు భీమాదులు నివ్వెఱపడి యుండ ధర్మనందనుండు దల్లడి
ల్లుచుం దల్లితో ని ట్లనియె. 177
సీ. అనిలజార్జునుల మారొక్కఁ డేర్చె నెవ్వనియుత్సాహమూఁది సుయోధనుండు
వై దేహపాండ్రాదివసుధేశు లెవ్వనికడిమిసొంపున నరిగాఁపు లైరి
మనసైన్యకోటి యెవ్వనిబాహువీర్యసంపద కోడి యంతంత నొదుఁగుచుండు
నద్భుతం బొనరించె నమరుల కెవ్వనియసమానవివిధదివ్యాస్త్రమహిమ
తే. మమ్ము నందఱ నెవ్వనిమహితశక్తి, యొక్కఁడై సంగరంబునఁ జిక్కుపఱిచె
నట్టికర్ణునిఁ గొంగున నగ్ని డాఁచి, నట్టు లెమ్మెయి డాఁచి తోయమ్మ చెపుమ.
క. అర్జునుఁ డొకరుఁడు దక్క ను,పార్జితశౌర్యమున నమ్మహాబాహుని వి
స్ఫూర్జితరథమున కెదు రై, గర్జిల్లఁగ రథికుఁ డెందుఁ గలుగునె జననీ. 179
తే. కర్ణుఁ డొలుచూలుగా నేల కంటి తల్లి, నీచమంత్రంబు పరమవిషాదకారి
యయ్యె మాకెల్ల [1]నట్టిమహాబలైక,గణ్యబ్రుంగుడుపఱచుట కారణమున. 180
తరువోజ. భానుపుత్రునిచావు బంధుల నెల్లఁ బరమసంతాపంబు పాల్పడఁ జేసె
మానితబలుఁ డభిమన్యుండు పోర మడిసినప్పుడు నిట్టిమఱుకువ నాత్మ
సూనుఁడు ద్రౌపదేయులనాశమునకు నుడుకు దివ్విధమున నుల్లంబు ద్రుపద
సూనులు ధృతరాష్ట్రసుతులును ద్రుంగుచొప్పున కిమ్మెయిఁ జొర డడల్ జాల.
ఆ. అతఁడు మాకు నన్న యని మున్న [2]యెఱుఁగంగఁ
గన్నఁ గురుకులంబు గలఁగఁబడక
[3]మనుజు మట్టు లైన మనుజులోకమునకుఁ

1 నట్టి బలైకగణ్యఁ, గర్జబ్రుంగుడు. 2 యెఱుఁగుట, గలఁగునేని కులము గలఁగఁ.
3 మనుజులోకమునన.

[1]గలుగ దడలు మాకుఁ గలుగ దడలు. 182

వ. అని విలాపంబు సేసి విషాదశిథిలనర్ణంబులతో గోత్రనామంబు లుగ్గ డించుచు నమ్మహార్తాండనందనునకుం దిలోదకప్రదానంబు సేసె నదనంత రంబ భీమార్జుననకులసహదేవులుం జేరి రట్లు కర్ణుండు పాండ్వాగ్రజుం డగుట యెఱింగి కురువధూజనంబు లార్తనాదంబు లెసఁగ నాక్రందించిరి ధృతరా ష్ట్రుండును గాంధారీకుంతీపూర్వకంబుగా నతనికి నుదకకర్మంబాచరించె నత్యు జాతశత్రుండాదినేఁ పుత్రునిఁగలనిసౌభ్రాత్రంబువలనఁబరిచారికాసమేతంబుగాఁ దద్భార్యల రావించి గారవించి యతనికై యనేకవిధపుణ్యకర్మంబులు భూరి దక్షిణంబులుగా ననుష్ఠించి కృతకృత్యతానందంబునొంది సకలబంధుసహితం బుగా గంగాసముత్తరణం బాచరించె ననియి ట్లఖిలజనాభినందితుండగుధర్మ నందనుండు గర్ణం దమయన్న యని యెఱింగినతెఱఁగు వైశంపాయనుండు జనమేజయున కెఱింగించిన నజ్జనపతి కురువంశం డగునయ్యుధిష్ఠిరుఁడవర్తనం బటమీఁద నెట్లునెల్లె ననియడుగుటయు. 183

మంజుభాషాక్రాంతము. వీణానాద ప్రతిమనిగమావిర్భవత్సారపుణ్య
శ్రేణీసంపాదిత [2]విమలతాస్థేమనిర్లేపచిత్త
త్రాణక్రీడాకలనసతతోత్సాహవద్విశ్వభావా
ప్రాణాపానాహరణనిపుణప్రావణీయానుభావా. 184

క త్వంతాహంతానిరసన, శాంతాంతఃకరణయోగిజనవిజ్ఞేయా
చింతాసాగరమగ్న, భ్రాంతజనాధ్యేయ పరమభక్తివిధేయా 185

మాలిని. భరితనియమచేతఃపద్మవిజ్ఞానకేలీ
పరిమళపరిపాకప్రౌఢసంపర్కశాలీ
వరణతికృతదూష్యద్భంగిభూతాళిమేలా
కరణభృతిజగత్సంస్కర్తృతానందశీలా. 186

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కన సోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున స్త్రీపర్వంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి స్త్రీపర్వము సమాప్తము.

---

1 శాదు మఱియు నొందుఁ గలదె యడలు. 2 సువిమలశ్లేమనిర్లేపచిత్తా. 3 త్సంక్రాంతతానంద.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1936.

పద్య కావ్యములు

	ప్రతి 1-కి రూ.	అ.
అచ్చతెనుఁగురామాయణము	1	4
డిటో కాలికోబైండు	1	10
అధ్యాత్మరామాయణము, పద్యము	1	8
అనంతునిఛందము, ఛందోదర్పణం	0	14
అనిరుద్ధచరిత్రము	0	8
డిటో కాలికోబైండు	0	14
అప్పకవీయము, శ్రీగిడుగురామమూర్తిపంతులుగారి విమర్శతో చక్కగ ముద్రితము	2	8
ఆముక్తమాల్యద, సటీక	4	0
ఆంధ్రభాగవతము, చక్కనిప్రతి	5	8
డిటో అత్యుత్తమప్రతి 2-సం.	7	8
ఆంధ్రభారతము, 7 సంపుటములు	14	0
డిటో 3 సంపుటములప్రతి	13	0
ఆది, సభాపర్వములుగలసంపుటం	2	0
ఆరణ్యపర్వము ,,	2	0
విరాటోద్యోగపర్వములు ,,	2	0
భీష్మద్రోణపర్వములు ,,	2	0
కర్ణశల్యసౌప్తిక స్త్రీపర్వములు	2	0
శాంతిపర్వము	2	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మూసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	2	0
ఆసపంచకము, పద్యకావ్యము	5	8
యుద్ధపంచకము ,,	3	12
శాంతిసప్తకము ,,	3	12
ఆంధ్రభారతవిమర్శనము	0	8
ఆదిపర్వము, పెద్దచ్చు చిన్నసైజు	1	8
ఆనందరంగరాట్ఛందము	1	8

	ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రచంద్రాలోకము, సటీక	0	8
ఆంధ్రశ్రీమద్రామాయణము, శ్రీజనమంచి శేషాద్రిశర్మకృతము, 3-సంపుటములు	12	0
డిటో 7 సంపుటములు	14	0
ఆంధ్రభాషాభూషణము	0	4
ఆంధ్రనామసంగ్రహము వగైరా	0	12
డిటో కాలికోబైండు	1	0
ఆంధ్రభాషార్ణవము	0	12
డిటో కాలికోబైండు	1	2
ఉత్తరరామాయణము	2	0
ఉత్తరహరివంశము	1	8
కవికర్ణరసాయనము	1	8
కవిసంశయవిచ్ఛేదము	0	6
కళాపూర్ణోదయము	2	4
కాశీఖండము, క్రొత్తకూర్పు	1	8
డిటో కాలికోబైండు	1	12
కృష్ణరాయవిజయము	0	8
గోపీనాథరామాయణము, 2-సం	7	8
చాటుపద్యమణిమంజరి, 1-వభాగ.	1	4
చెన్నబసవపురాణము	1	2
గయోపాఖ్యానము, ప్రాచీనకవి	0	8
చిత్రభారతము, చరిగొండ ధర్మన	1	4
యయాతిచరిత్రము, పొన్నగంటి తెలగనార్యప్రణీతము	0	12
విష్ణుపురాణము, వెన్నెలకంటి సూరనార్యప్రణీతము, లఘుటిప్పణీసహితము క్రొత్తకూర్పు	2	8
శేషధర్మము, తామరపల్లి తమ్మయ్య	0	12

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

202, ఎస్ప్లనేడ్, చెన్నపురి.